
రామాయణం

వాల్మీకి రామాయణము-కిష్కింద కాండ



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org

సదాశివ సమారంభాం


గురు దక్షిణామూర్తి


గురు వేదవ్యాస మహర్షి



గురు శుక మహర్షి


గురు నారద మహర్షి


గురు వాల్మీకి మహర్షి


గురు శ్రీకృష్ణ

శంకరాచార్య మధ్యమాం


గురు దత్తాత్రేయ


గురు బాబాజి


గురు గౌతమ బుద్ధ


గురు ఆదిశంకరాచార్య


గురు రామానుజాచార్యులు


గురు జ్ఞానేశ్వర్


గురు రవిదాస్


గురు కబీర్ దాస్


గురు చైతన్య మహా ప్రభువు



గురు నానక్


గురు రాఘవేంద్ర స్వామి


గురు వీరబ్రహ్మేంద్ర స్వామి


యోగి వేమన

అస్మదాచార్య పర్యంతాం


గురు త్రైలింగ స్వామి


గురు లాహిరి మహాశయ


గురు రామకృష్ణ పరమహంస


అమ్మ శారదా దేవి


గురు వివేకానంద


గురు సాయిబాబా


గురు అరబిందో


గురు రమణ మహర్షి


గురు యోగానంద


గురు భక్తివేదాంత ప్రభుపాద


గురు మళయాళ స్వామి


గురు విద్యాప్రకాశానందగిరి


గురు చంద్రశేఖర పరమాచార్య

వందే గురుపరంపరాం..





Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని జళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజూ పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీరామాయ నమః

శ్రీ మద్వాల్మీకి మహర్షి ప్రణీత

శ్రీమద్రామాయణము

కిష్కింధాకాండము

ఆచార్య శ్రీ పుల్లెల శ్రీరామచంద్రుడుగారు రచించిన

బాలానందినీ వ్యాఖ్యతో కూడినది

ప్రచురణ

ఆర్ష విజ్ఞాన ట్రస్టు

హైదరాబాదు

1993

ట్రస్టుబోర్డు సభ్యులు

శ్రీ	పాత్తూరి వెంకటేశ్వరరావు చీఫ్ ఎడిటర్, ఉదయం, హైదరాబాదు.	అధ్యక్షులు
శ్రీ	పల్లెంపాటి వెంకటేశ్వర్లు కాకతీయ సిమెంట్స్ లిమిటెడ్, హైదరాబాదు.	సభ్యులు
శ్రీ	ఆకెళ్ల సత్యనారాయణమూర్తి హైదరాబాదు	"
శ్రీ	నీలంరాజు మురళీధర హైదరాబాదు	"
డా.	ముక్తినూతలపాటి గురునాథ్ విజయవాడ	కోశాధ్యక్షులు
శ్రీ	పమిడిఘంటం శ్రీరఘురామ్ హైదరాబాదు	కార్యదర్శి

ఆర్ష విజ్ఞాన ట్రస్టు
శ్రీరామసదనము
ప్లాట్ నం. 1361, రోడ్ నం. 45,
జూబ్లీ హిల్స్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ,
హైదరాబాదు-500 034.

ముందుమాట

రామాయణం లేని ఊరూ, 'రామా' అని పలకని నోరూ ఆంధ్రదేశంలో లేవు. మన ఆంధ్రదేశ మనేమిటి, మనదేశంలోనే లేవనటం అతిశయోక్తి కాదు. రామాయణానికీ భారతీయ జన జీవితానికీ మధ్య అనుబంధం అటువంటిది. వివిధ భారతీయభాషలలో వందలసంఖ్యలో రామాయణాలు వెలువడ్డాయి. రామాయణం నుంచి ఒక సూక్తో, రామకథాసంబంధమైన ఒక సామెతో వినపడని ప్రసంగాలూ, సంభాషణలూ అరుదు. పండితుడైనా సందర్భోచింతగా రామకథా ప్రస్తావన చేయకుండా రోజు గడపలేడు.

రామాయణాన్ని మహాకావ్య మనే అన్నారు. ఉత్తమ కావ్య లక్షణాలన్నీ అందులో ఉన్నాయి. కావ్య మనుకొన్నప్పటికీ రామాయణంలో ఎంత ఆధ్యాత్మిక సంపద ఉన్నదో అంత లౌకికజ్ఞానం ఉంది. ఎంత తవ్వినా తరగని గని రామాయణం. ఆదర్శ దాంపత్యానికి సీతారాములు అంటాము. తండ్రి ఆజ్ఞను పాలించడంలో రాముడినే ఆదర్శంగా చెపుతుంటాము. తిరుగులేకపోవట వనే భావం ప్రకటించడానికి రామబాణం అంటాము. ప్రజలు సుఖశాంతులతో గడిపే పరిపాలన ఉన్నప్పుడు రామరాజ్యం అంటాము.

ఎన్ని భాషలలో రామాయణం ఎన్ని విధాలుగా ప్రచురణ పొందినప్పటికీ వాల్మీకి రామాయణం వాల్మీకి రామాయణమే. రామాయణంలో ఆ మహర్షి రచించిన ప్రతిశ్లోకమూ ఒక మహాకావ్యమే. కనుకనే వాల్మీకి రచించిన శ్లోకాలను, వాటికి అర్థతాత్పర్యాలనూ విశేషవ్యాఖ్యతో ప్రచురించాలని 'ఆర్ష విజ్ఞాన ట్రస్టు' సంకల్పించింది. ప్రయత్నం మొదలై పదకొండు సంవత్సరాలైనా తొలిసంపుటం 'బాలకాండము' 1987లో వెలువడింది.

ట్రస్టు వ్యవస్థాపకులైన మాన్యులు న్యాయమూర్తి శ్రీ పమిడిఘంటం కోదండరామ య్యగారి సంకల్పబలం, కంచిపీఠం పరమాచార్యులు శ్రీ చంద్రశేఖరేంద్రసరస్వతీస్వామి ఆశీర్వాద మహిమవల్లా, ఎందరో వదాన్యుల ఔదార్యం వల్లా ఆర్ష విజ్ఞాన ట్రస్టు ఇప్పటికి రామాయణ ప్రచురణ కార్యక్రమంలో పదింట ఆరువంతుల భాగాన్ని నిర్వహించగలిగింది. బాలకాండము, అయోధ్యాకాండము (రెండు సంపుటాలు), సుందరకాండ ఇదివరకే వెలువడ్డాయి. ఇప్పుడు ఆరణ్య, కిష్కింధాకాండములు వెలువడుతున్నాయి. అచిరభవిష్యత్తులో దైవానుగ్రహం వల్ల యుద్ధకాండము రెండు

సంపుటాలుగానూ, ఉత్తరకాండము రెండు సంపుటాలుగానూ ప్రచురించగలమని ట్రస్టు విశ్వసిస్తున్నది.

ఇంతవరకు వెలువడిన సంపుటుల పద్ధతిలోనే ఇప్పుడు అరణ్య, కిష్కింధా కాండములుకూడా వెలువడ్డాయి. ఆచార్య పుల్లెల శ్రీరామచంద్రుడుగారి బాలానందినీ వ్యాఖ్య అటు పండితుల ప్రశంసలనూ, ఇటు పామరుల అభిమానాన్నీ చూరగొన్నది. విశేషంగా అధ్యయనం చేసి, శ్రమకోర్చి శ్రీ రామచంద్రుడుగారు అందిస్తున్న ఈ రచన ఆంధ్ర పాఠకలోకానికి వరప్రసాద మనిపిస్తున్నది.

నీలంరాజు వెంకట శేషయ్యగారూ, ఆచార్య దివాకర్ల వెంకటావధానిగారూ, శ్రీదేవులపల్లి రామానుజరావుగారూ ఈ సంస్థకు చేదోడు వాదోడుగా ఉండి దీని అభివృద్ధికి దోహదం చేశారు. వారు చూపిన మార్గంలోనే ఈ సంస్థ పురోగమిస్తున్నది.

అరణ్యకాండములోనూ, కిష్కింధాకాండములోనూ అద్భుతమైన కావ్యాంశాలు మాత్రమేగాక నిత్యజీవితానికి ఉపయోగపడే అనేకానేక సూక్తులూ, ప్రవర్తనలను తీర్చి దిద్దుకొనడానికి దోహదం చేసే ఘట్టాలూ ఉన్నాయి. ఉదాహరణకు లక్ష్మణుడు వదినెగారి ఆభరణాలను గుర్తుపట్టడానికి వచ్చినప్పుడు కాలి కడియాలను మాత్రమే గుర్తుపడతా నంటాడు-

'నాహం జానామి కేయూరే నాహం జానామి కుండలే,
నూపురే త్వభిజానామి నిత్యం పాదాభివందనాత్.'

"బాహువులకు పెట్టుకునే కేయూరాలు నాకు తెలియదు. చెవులకు పెట్టుకునే కుండలాలు ఎలా ఉంటాయో కూడ నాకు తెలియదు. కాని నిత్యం ఆ తల్లిపాదాలకు మొక్కుతుంటాను గనుక మంజీరాలను మాత్రం గుర్తుపడతాను" అంటాడు లక్ష్మణుడు. వదినెగారిపట్ల లక్ష్మణునికి ఉన్న మాతృభావనను ఇంతకంటె సమర్థవంతంగా వ్యక్తం చేయడానికి మార్గం ఉన్నదా? లేదు. ఇలా ఎన్ని ఉదాహరణలైనా చెప్పవచ్చు, స్థలాభావం ప్రతిబంధకం కాకపోతే.

ఇంతకు మునుపు వెలువడిన సంపుటాలను అభిమానించినట్లే ఇప్పుడు వెలువడుతున్న అరణ్య, కిష్కింధాకాండములను కూడా ఆంధ్రపాఠకజనులు సమాదరించుదురుగాక.

భద్రమస్తు

పాత్తూరి వెంకటేశ్వరరావు

కిష్కింధాకాండ విషయసూచిక

సర్గ.	విషయము	పుట.
1.	పంపను చూడగానే రాముడు వ్యాకులత్వము చెందుట. రాముడు పంపాసరఃశోభను లక్ష్మణునకు వర్ణించి చెప్పుట. లక్ష్మణుడు సీతావిరహముతో బాధపడుచున్న రాముని ఓదార్చుట. ఋష్యమూకపర్వతమునకు వచ్చుచున్న రామలక్ష్మణులను చూచి సుగ్రీవుడు, అతని అనుచరులు భయపడుట.	1
2.	రామలక్ష్మణులను చూచి సుగ్రీవాదులు శంకించుట. హనుమంతుడు వాళ్ళ శంకను తొలగించుట. రామలక్ష్మణులను గూర్చి తెలుసుకొనుటకై సుగ్రీవుడు హనుమంతుని పంపుట.	40
3.	'మీరు ఈ అరణ్యమునకు ఎందుకు వచ్చినారు?' అని హనుమంతుడు రామలక్ష్మణులను ప్రశ్నించుట. తనను గూర్చి, సుగ్రీవుని గూర్చి వారికి చెప్పుట. లక్ష్మణుడు రాముని పక్షాన బదులు చెప్పుట. హనుమంతుడు సంతోషించుట.	49
4.	లక్ష్మణుడు హనుమంతునకు రాముని వనవాసకారణమును, సీతాపహరణవృత్తాంతమును చెప్పి, సీతను అన్వేషించుటలో సుగ్రీవుని సాహాయ్యము కావలెనని కోరగా హనుమంతుడు వారిద్దరికి నమ్మిక కలగజేసి తనతో వారిని తీసికొని వెళ్ళుట.	61
5.	రామసుగ్రీవులమైత్రి, వాలిని సంహరించెదనని రాముడు సుగ్రీవునకు మాట ఇచ్చుట.	72
6.	సుగ్రీవుడు సీత జారవిడచిన అలంకారములను రామునకు చూపుట. రాముడు శోక, రోషములతో పలికిన మాటలు.	81
7.	సుగ్రీవుడు రాముణ్ణి ఓదార్చుట. రాముడు 'నీ కార్యము సాధించెద'నని సుగ్రీవునితో చెప్పుట.	89
8.	సుగ్రీవుడు తన దుఃఖమునకు కారణమును రామునకు చెప్పుట. రాముడు అతనిని ఓదార్చి 'మీ సోదరు లిరువురికీ వైరము ఎందుకు వచ్చినది?' అని ప్రశ్నించుట.	97

9. వాలితో తనకు వైరము కలుగుటకు కారణమును సుగ్రీవుడు రామునకు తెలుపుట. 110

10. 'వాలిని అనుగ్రహింపచేసికొనుటకై నేనెంత ప్రయత్నించినా కూడా అతడు అంగీకరించక రాజ్యమునుండి బహిష్కరించెను.' అని సుగ్రీవుడు చెప్పుట. 118

11. వాలి దుందుభిని చంపి అతని శవమును మతంగమహర్షి ఆశ్రమము లోనికి విసరివేయుట. మతంగమహర్షి వాలిని శపించుట. రాముడు దుందుభి అస్థిపంజరమును దూరముగా విసరుట. సాలవృక్షములను భేదింపుమని సుగ్రీవుడు రాముణ్ణి కోరుట. 128

12. రాముడు ఏడు సాలవృక్షములను భేదించుట. సుగ్రీవుడు కిష్కింధకు వెళ్ళి వాలిని యుద్ధానికి పిలచుట. యుద్ధములో ఓడిపోయి సుగ్రీవుడు మతంగవనమునకు పారిపోవుట. రాముడు అతనిని ఓదార్చి, అతని మెడలో గుర్తుకోసమై గజపుష్పమాలను కట్టించి, మరల అతనిని యుద్ధమునకు పంపుట. 155

13. మార్గములో అనేకవృక్షములను, సరస్సులను, సప్తజనాశ్రమమును చూచుచు శ్రీరామాదులు కిష్కింధ చేరుట. 167

14. వాలిని చంపెదనని రాముడు సుగ్రీవునకు మరల మాట ఇచ్చుట. సుగ్రీవుడు ఘోరముగా గర్జించుట. 176

15. సుగ్రీవుని అరపులు విని, వాలి యుద్ధానికై బయలుదేరి వచ్చుచుండగా తార అతనిని నివారించుట. 183

16. తార మాటలను లెక్కచేయక వాలి బైటకు వచ్చి సుగ్రీవునితో ఘోర యుద్ధము చేయుట. రాముని బాణము వక్షస్థలమును భేదించగా నేలపై కూలుట. 192

17. వక్షఃస్థలము చీల్చబడినను ఇంద్రుడిచ్చిన బంగారుమాల ప్రభావముచేత ప్రాణములు పోకుండా పడియున్న వాలి రాముని నిందించుట. 204

18. రాముడు వాలి మాటలకు సమాధానము చెప్పుచు తాను వాలికిచ్చిన దండము యుక్తమే అని సమర్థించుట. వాలి తన అపరాధమును మన్నింపుమని కోరుచు అంగదుని రక్షించుచుండు మని రాముని ప్రార్థించుట. రాముని ఓదార్చుట. 220

19. వానరులు పారిపోవుచుండగా తార వారితో మాటలాడి అంగదునితో కూడ వాలివద్దకు వచ్చి, అతని స్థితిని చూచి దుఃఖించుట. 240

20.	తార విలపించుట.	249
21.	హనుమంతుడు తారను ఓదార్చుట. తార భర్తతో సహగమనము చేయవలెనని నిశ్చయించుట.	258
22.	వాలి సుగ్రీవాంగదులకు తన మనస్సులోని అభిప్రాయము తెలిపి ప్రాణములను విడచుట.	264
23.	తారావిలాపము	274
24.	శోకపీడితుడైన సుగ్రీవుడు ప్రాణములు విడచుటకు రాముని అనుమతిని కోరుట. నన్నుకూడ చంపివేయమని తార రాముని ప్రార్థించుట. రాముడు ఆమెకు బోధించుట.	282
25.	రాముడు తారాసుగ్రీవాదులకు బోధించి వాలికి దాహసంస్కారము చేయమని వారిని ఆదేశించుట. అంగదుడు వాలికి దాహసంస్కారాదులు చేయుట.	302
26.	సుగ్రీవుని రాజ్యాభిషేకనిమిత్తము కిష్కింధలోనికి రావలెనని హనుమంతుడు రాముని ప్రార్థించుట. నేను నగరములో ప్రవేశించను అని చెప్పి, రాముడు సుగ్రీవుని రాజ్యాభిషేకమునకు అనుమతి ఇచ్చుట. సుగ్రీవాంగదుల అభిషేకము.	317
27.	ప్రస్రవణగిరిమీద నివసించుచున్న రామలక్ష్మణులు మాటలాడుకొనుట.	329
28.	రాముడు వర్షఋతువును వర్ణించుట.	343
29.	హనుమంతుడు బోధించగా సుగ్రీవుడు నీలుని పిలిపించి వానరసైన్యములను సమకూర్చవలెనని ఆదేశించుట.	364
30.	శరదృతువర్ణనము. సుగ్రీవుని వద్దకు వెళ్ళుమని లక్ష్మణుని రాముడు ఆజ్ఞాపించుట.	374
31.	సుగ్రీవునిపై లక్ష్మణునకు కలిగిన కోపమును రాముడు శాంతింప చేయుట, లక్ష్మణుడు కిష్కింధాద్వారము సమీపించి అంగదుని సుగ్రీవుని వద్దకు పంపుట. వానరులు భయము చెందుట. ప్లక్షుడు, ప్రభావుడు సుగ్రీవునకు కర్తవ్యమును ఉపదేశించుట.	403
32.	హనుమంతుడు చింతతో వ్యాకులుడైన సుగ్రీవునకు బోధించుట.	419

33. లక్ష్మణుడు కిష్కింధశోభను చూచుచు సుగ్రీవుని గృహములో ప్రవేశించుట. అక్కడ కోపముతో ధనుష్టంకారము చేయుట. భయపడిన సుగ్రీవుడు అతని కోపమును శాంతింపజేయుటకై తారను పంపగా ఆమె లక్ష్మణుని అనునయించి అంతఃపురము లోనికి తీసికొనివచ్చుట. 426

34. సుగ్రీవుడు లక్ష్మణుని వద్దకు వెళ్ళుట. లక్ష్మణుడు అతనిని భయపెట్టుట. 446

35. తార యుక్తియుక్తములైన మాటలను చెప్పి లక్ష్మణుని శాంతింప జేయుట. 452

36. తన అల్పత్వమును, రాముని గొప్పతనమును ప్రతిపాదించుచు సుగ్రీవుడు లక్ష్మణుని క్షమింపుమని వేడుట. లక్ష్మణుడు అతనిని ప్రశంసించుచూ తనతో రమ్మని ఆదేశించుట. 460

37. వానరసైన్యమును పిలిపించుటకు మరల దూతలను పంపమని సుగ్రీవుడు హనుమంతుని ఆజ్ఞాపించుట. రాజాజ్ఞ విని వాన రులందరు కిష్కింధకు బయలుదేరుట. తిరిగివచ్చిన దూతలు సుగ్రీవునకు కానుకలు సమర్పించి వానరులు వచ్చినారని తెలుపుట. 466

38. సుగ్రీవుడు లక్ష్మణునితో కలసి రాముని వద్దకు వెళ్లి అతని పాద ములకు నమస్కరించుట, రాముడు అతనితో మంచి మాటలు పలుకుట. సుగ్రీవుడు సైన్యమును సంపాదించుటకై తన ప్రయత్న మును చెప్పుట. రాముడు అది విని సంతోషించుట. 476

39. రాముడు సుగ్రీవునకు తన కృతజ్ఞతను తెలుపుట. వానరసేనా నాయకులు తమ తమ సేనలతో వచ్చి చేరుట. 486

40. రాముని ఆజ్ఞచేత సుగ్రీవుడు వానరులను సీతాన్వేషణార్థము తూర్పు దిక్కుకు పంపుచు అక్కడ ఉన్న ప్రదేశములను వర్ణించి చెప్పుట. 498

41. దక్షిణదిక్కునందున్న ప్రదేశములను వర్ణించి చెప్పి సుగ్రీవుడు వానరవీరులను ఆ దిక్కుకు పంపుట. 517

42. సుగ్రీవుడు, సుషేణుడు మొదలగువారిని పశ్చిమదిక్కునకు పంపుట. 531

43. సుగ్రీవుడు సీతాన్వేషణకొరకు శతబలుడు మొదలగు వానరులను ఉత్తరదిక్కునకు పంపుట. 546

44. రాముడు దక్షిణదిక్కుకు వెళ్లుచున్న హనుమంతునికి ముద్రికను ఇచ్చుట. 564

45. ఆ యా దిక్కులకు వెళ్ళుచున్న వానరులు సుగ్రీవుని సమక్షమున తమ ఉత్సాహమును ప్రదర్శించు మాటలు చెప్పుట. 570

46. సుగ్రీవుడు తాను భూమండలము నంతను తిరిగినట్లు రామునితో చెప్పుట. 575

47. తూర్పు, ఉత్తరము, పడమర దిక్కులకు వెళ్ళిన వానరులు నిరాశతో తిరిగి వచ్చుట. 582

48. దక్షిణదిక్కునకు వెళ్లిన వానరులు సీతాన్వేషణను ప్రారంభించుట. 587

49. అంగదుడు, గంధమాదనుడు ఓదార్పుగా వానరులు మరల ఉత్సాహముతో సీతాన్వేషణము ప్రారంభించుట. 594

50. ఆకలిదప్పులతో బాధపడుచున్న వానరులు ఒక గుహలో ప్రవేశించుట. అక్కడ వారు దివ్యములైన వృక్షములను, సరోవరమును, భవనములను, ఒక వృద్ధురాలగు తాపసిని చూచుట. హనుమంతుడు ఆమెను గూర్చి ప్రశ్నించుట. 600

51. హనుమంతుడు ప్రశ్నించగా ఆ తపసి తననుగూర్చి, ఆ ప్రదేశమును గూర్చి చెప్పి, వానరులను భోజనమునకు నిమంత్రించుట. 612

52. స్వయంప్రభ ప్రశ్నించగా వానరులు తమ వృత్తాంతము ఆమెకు తెలుపుట. ఆమె ప్రభావముచేత వారు గుహనుండి బయటకు వచ్చి సముద్రతీరము చేరుట. 618

53. సుగ్రీవు డిచ్చిన గడువు పూర్తియైనను తాము కార్యము సాధించ లేకపోవుటచే సుగ్రీవునకు భయపడుచూ అంగదుడు మొదలైన వానరులు ప్రాయోపవేశము చేసి ప్రాణములను విడచుటకు నిశ్చయించుకొనుట. 627

54. హనుమంతుడు వానరులను భేదోపాయముచేత తనవైపు తిప్పుకొని, తనతో రావలసినదిగా అంగదునికి బోధించుట. 635

55. అంగదాది వానరులు ప్రాయోపవేశము చేయుట. 642

56. సంపాతిని చూచి వానరులు భయపడుట. జటాయువు మరణించినట్లు వానరుల నుండి విని సంపాతి దుఃఖించుట. తనను క్రిందికి దింపుడని అతడు వానరులను ప్రార్థించుట. 649

57. అంగదుడు సంపాతిని పర్వతమునుండి క్రిందికి దింపి రాముని వనప్రదేశము మొదలు తమ ప్రాయోపవేశమువరకు జరిగిన వృత్తాంతమును తెలుపుట. 656

58. సంపాతి తన రెక్కలు కాలిపోయిన వృత్తాంతమును చెప్పుట. రావణుని నివాసస్థానమును గూర్చి తెలుపుట. వానరుల సహాయముతో సముద్రతీరమునకు వెళ్లి సోదరునకు తర్పణము లిచ్చుట. 662

59. సంపాతి తన పుత్రుడైన సుపార్శ్వుడు చెప్పగా వినిన సీతారావణులను అతడు చూచిన సంఘటనను చెప్పుట. 673

60. సంపాతి తన వృత్తాంతమును చెప్పుట. 681

61. సంపాతి తన రెక్కలు కాలిపోవుటకు కారణమును నిశాకరునకు చెప్పుట. 688

62. నిశాకరుడు సంపాతిని ఓదార్చి భవిష్యత్తులో రామునకు సాహాయ్యము చేయుటకు ప్రాణములు ధరించుము అని ఆదేశించుట. 693

63. సంపాతికి కొత్తరెక్కలు పుట్టుట, అతడు వానరులను ప్రోత్సహించి ఎగిరి వెళ్ళిపోవుట, వానరులు అక్కడనుండి దక్షిణమువైపు ప్రయాణమగుట. 698

64. సముద్రవైశాల్యమును చూచి దిగులు చెందిన వానరులకు ధైర్యము చెప్పుచు అంగదుడు సముద్రమును దాటుటకై ఎవరికి ఎంత శక్తి యున్నదో ప్రశ్నించుట. 704

65. వానరులు వరుసగా తమకు ఎగురుటకు ఉన్న శక్తిని గూర్చి చెప్పుట. జాంబవదంగదులు మాటలాడుకొనుట. జాంబవంతుడు హనుమంతుని ప్రేరేపించుటకై అతని దగ్గరకు వెళ్లుట. 711

66. జాంబవంతుడు హనుమంతునకు అతని జన్మవృత్తాంతమును తెలిపి సముద్రమును లంఘించుటకై ప్రోత్సహించుట. 721

67. సముద్రమును దాటుటకు హనుమంతుడు ఉత్సాహమును చూపుట. జాంబవంతుడు అతనిని ప్రశంసించుట. వేగముగా ఎగురుటకై హనుమంతుడు మహేంద్రపర్వతమును ఎక్కుట. 732

శ్రీః

శ్రీరామచన్ద్రాపరబ్రహ్మణే నమః

బాలానన్దినీసహిత మగు

శ్రీమద్రామాయణము - కిష్కిన్ధాకాండము

అథ ప్రథమః సర్గః

[పంపను చూడగానే రాముడు వ్యాకులత్వము చెందుట. రాముడు పంపాసరఃశోభను లక్ష్మణునకు వర్ణించి చెప్పుట. లక్ష్మణుడు సీతావిరహముతో బాధపడుచున్న రాముని ఓదార్చుట. ఋష్యమూకపర్వతమునకు వచ్చుచున్న రామలక్ష్మణులను చూచి సుగ్రీవుడు, ఆతని అనుచరులు భయపడుట]

మూ. స తాం పుష్కరిణీం గత్వా పద్మోత్పలరుషాకులామ్,
రామః సౌమిత్రిసహితో విలలాపాకులేన్ద్రియః. 1

ప్ర. అ. సౌమిత్రిసహితః=లక్ష్మణునితో కూడిన, సః= ఆ, రామః= రాముడు, పద్మోత్పలరుషాకులామ్= పద్మములతోను, కలువలతోను మత్స్యముల తోను వ్యాకులమైన, పుష్కరిణీమ్=పద్మసరస్సును, గత్వా= పొంది, ఆకులేన్ద్రియః =వ్యాకులములైన ఇంద్రియములు కలవాడై, విలాప= విలపించెను.

తా. లక్ష్మణసమేతుడైన ఆ రాముడు పద్మములతోను, కలవలతోను, మత్స్యములతోను వ్యాకులమైన ఆ పంపాసరస్సును చేరి, ఇంద్రియములు వ్యాకులములు కాగా విలపించెను. 1

మూ. తత్ర దృష్ట్వైవ తాం హర్షాదిన్ద్రియాణి చకమ్పిరే,
స కామవశ మాపన్నః సౌమిత్రిమిదమబ్రవీత్.

ప్ర. అ. తత్ర= అక్కడ, తామ్= ఆ పంపాసరస్సును, దృష్ట్వా =చూడగానే, హర్షాత్= ఆనందమువలన, ఇన్ద్రియాణి= ఇంద్రియములు, చకమ్పి =కంపించినవి. సః= ఆ రాముడు, కామవశమ్= కామముయొక్క వశమును, ఆపన్నః= పొందినవాడై, సౌమిత్రిమ్= లక్ష్మణుని గూర్చి, ఇదమ్= ఈ వాక్యమును, అబ్రవీత్= పలికెను.

తా. ఆ పంపాసరస్సును చూడగానే ఆనందముచేత రాముని ఇంద్రియములు చలించెను. మన్మథునికి వశుడై ఆ రాముడు లక్ష్మణునితో ఇట్లు పలికెను. 2

మూ. సౌమిత్రే శోభతే పమ్పా వైదూర్యవిమలోదకా,
ఫుల్లపద్మోత్పలవతీ శోభితా వివిధైర్ద్రుమైః. 3

ప్ర.అ. సౌమిత్రే= లక్ష్మణా! వైదూర్యవిమలోదకా= వైదూర్యమణి వలె నిర్మలమైన ఉదకము గలది, ఫుల్లపద్మోత్పలవతీ= వికసించిన పద్మములు కలవులు కలది, వివిధైః= అనేకవిధములైన, ద్రుమైః= వృక్షములచేత, శోభితా= శోభింప చేయబడినది అయిన, పమ్పా=పంపాసరస్సు, శోభతే= ప్రకాశించుచున్నది.

తా. లక్ష్మణా! ఈ పంపాసరస్సు చాల అందముగా ఉన్నది. దీనిలోని జలము వైదూర్యమణి వలె నిర్మలముగా ఉన్నది. ఇది పద్మాలతోను, కలవలతోను నిండి ఉన్నది. దీనిని అనేకవృక్షములు శోభింపచేయుచున్నవి. 3

మూ. సౌమిత్రే! పశ్య పమ్పాయాః కాననం శుభదర్శనమ్,
యత్ర రాజన్తి శైలా వా ద్రుమాః పశిఖరా ఇవ. 4

ప్ర.అ.సౌమిత్రే!= లక్ష్మణా! పమ్పాయాః=పంపయొక్క, శుభదర్శనమ్= మంగళకరమైన దర్శనము గల, కాననమ్= అడవిని, పశ్య=చూడుము. యత్ర=ఎక్కడ, ద్రుమాః=వృక్షములు, సశిఖరాః=శిఖరములతో కూడిన, శైలాః ఇవ=పర్వతములు వలె, రాజన్తి=ప్రకాశించుచున్నవో.

తా. లక్ష్మణా! చూచేవారికి మంగళకరమైన పంపాతీరవనమును చూడుము. దానిలోని చెట్లు శిఖరాలతో కూడిన పర్వతముల వలె ఉన్నది. 4

మూ. మాం తు శోకాభిసంతప్తమాధయః పీడయన్తి వై,
భరతస్య చ దుఃఖేన వైదేహ్యా హరణేన చ. 5

ప్ర.అ. భరతస్య=భరతునియొక్క, దుఃఖేన=దుఃఖముచేతను, వైదేహ్యాః=సీత యొక్క, హరణేన=హరణముచేతను, శోకాభిసంతప్తమ్=దుఃఖముచేత తపింపచేయు బడిన, మాం తు=నన్నైతే, ఆధయః=మనోవ్యథలు, పీడయన్తి=పీడించుచున్నవి.

తా. భరతుని దుఃఖముచేత, సీతాపహరణముచేత దుఃఖముతో బాధపడుచున్న నన్ను మనోవ్యథలు పీడించుచున్నవి. 5

మూ. శోకార్తస్యాపి మే పమ్పా శోభతే చిత్రకాననా,
వ్యవకీర్ణా బహువిధైః పుష్పైః శీతోదకా శివా. 6

ప్ర.అ. చిత్రకాననా=చిత్రమైన అడవులు కలది, బహువిధైః= అనేకవిధములైన, పుష్పైః=పుష్పములచేత, వ్యవకీర్ణా=చిమ్మబడినది, శీతోదకా=చల్లని నీరు గలది శివా=మంగళప్రదమైన, పమ్పా=పంపాసరస్సు, శోకార్తస్యాపి=శోకము

చేత పీడింపబడినవాడనైనా, మే=నాకు,శోభతే=శోభించుచున్నది. (అందముగా కనబడుచున్నది.)

తా. ఈ పంప చుట్టూ అనేకవిధములైన అడవు లున్నవి. దీనిమీద అనేకవిధములైన పుష్పములు రాలి ఉన్నవి. నీరు చల్లగా ఉన్నది. ఈ విధముగా మంగళప్రదముగా ఉన్న ఈ పంపాసరస్సు నేను శోకార్తుడ నైనా అందముగా కనబడుచున్నది. 6

మూ. నలినైరపి సంఛన్నా హ్యత్యర్థశుభదర్శనా,
పర్ణవ్యాలానుచరితా మృగద్విజసమాకులా. 7

ప్ర. అ. నలినైః=పద్మములచేత, సంఛన్నా=కప్పబడినది, అత్యర్థశుభద ర్శనా=మిక్కిలి మంగళకరమైన దర్శనము కలది, పర్ణవ్యాలానుచరితా=పర్ణములచేత ఏనుగులచేత సంచరించబడినది, మృగద్విజసమాకులా=లేళ్లతోను, పక్షులతోను వ్యాకు లమైనది.

తా. ఈ పంపాసరస్సు పద్మములతో కప్పబడినదై చూచుటకు మంగళ ప్రదముగా ఉన్నది. లేళ్ళతోను, పక్షులతోను వ్యాప్తమైన దీని ప్రాంతమునందు పర్ణములు, ఏనుగులు సంచరించుచున్నవి. 7

మూ. అధికం ప్రవిభాత్యేతన్నీలపీతం తు శాద్వలమ్,
ద్రుమాణాం వివిధైః పుష్పైః పరిస్తోమై రివార్పితమ్. 8

ప్ర. అ. ద్రుమాణామ్=వృక్షములయొక్క, వివిధైఃఅనేకవిధములైన, పుష్పైఃపుష్పములతో, పరిస్తోమైరివ=కంబళులతో వలె, అర్పితమ్=కప్పబడిన, ఏతత్=ఈ, నీలపీతమ్=నీలము గాను పచ్చగాను ఉన్న, శాద్వలమ్=పచ్చికబీడు, అధికమ్=అధికముగా, ప్రవిభాతి=ప్రకాశించుచున్నది.

తా. చెట్లనుండి అనేకవిధములైన పుష్పములు రాలి కంబళ్లు పర చినట్లుండుటచే, నల్లగాను, పచ్చగాను ఉన్న ఈ పచ్చికబీడు అధికముగా ప్రకాశించుచున్నది. 8

మూ. పుష్పభారసమృద్ధాని శిఖరాణి సమన్తతః,
లతాభిః పుష్పితాగ్రాభి రుపగూఢాని సర్వతః. 9

ప్ర. అ. సమన్తతఃఅంతటా, పుష్పభారసమృద్ధాని=పుష్పముల భారముతో నిండిన, శిఖరాణి=వృక్షశిఖరములు, పుష్పితాగ్రాభిఃపుష్పించిన అగ్రభాగములు గల, లతాభిఃలతలచేత, సర్వతఃఅంతటా, ఉపగూఢాని=కౌగలించుకొనబడినవి.

తా. పువ్వుల భారముతో నిండిన చెట్ల అగ్రభాగములను, అగ్రభాగములలో బాగా పుష్పించిన లతలు కౌగలించుకొని ఉన్నవి (పెనవేసుకొని ఉన్నవి.)

మూ. సుఖానిలోఽయం సౌమిత్రే కాలః ప్రచురమన్మథః,
గన్ధవాన్ సురభి ర్మాసో జాతపుష్పఫలద్రుమః. 10

ప్ర. అ. సౌమిత్రే=లక్ష్మణా! సుఖానిలః=సుఖకరమైన వాయువుగల, అయం కాలః=ఈ కాలము, ప్రచురమన్మథః=అధికమైన మన్మథుడు కలది, జాతపుష్పఫలద్రుమః=పుట్టిన పుష్పఫలములు గల వృక్షములు గల, మాసః=ఈ మాసము, సురభిః=పరిమళించుచున్నది. గన్ధవాన్= గర్వము గలది.

తా. లక్ష్మణా! ఈ కాలమునందు గాలి సుఖకరముగా ఉండును. మన్మథుని ప్రభావము అధికముగా ఉండును. ఈ మాసమునందు చెట్లు పువ్వులతోను, ఫలములతోను నిండి యుండుటచే ఈ మాసము పరిమళించుచు, గర్వముతో ఉన్నదా అన్నట్లుండును. 10

మూ. పశ్య రూపాణి సౌమిత్రే వనానాం పుష్పశాలినామ్,
సృజతాం పుష్పవర్షాణి వర్షం తోయముచామివ. 11

ప్ర. అ. సౌమిత్రే=లక్ష్మణా! పుష్పవర్షాణి=పుష్పవర్షములను, సృజతామ్=విడచుచున్న, పుష్పశాలినామ్=పుష్పములతో ప్రకాశించుచున్న, వనానామ్= వనముల యొక్క, వర్షమ్=వర్షమును వర్షించుచున్న, తోయముచామివ=మేఘములయొక్క వలె, రూపాణి= రూపములను, పశ్య=చూడుము.

తా. లక్ష్మణా! పుష్పములతో ప్రకాశించుచున్న ఈ వనముల రూపములు ఉదకము వర్షించుచున్న మేఘముల రూపముల వలె ఉన్నవి ; చూడుము.

మూ. ప్రస్థరేషు చ రమ్యేషు వివిధాః కాననద్రుమాః,
వాయువేగప్రచలితాః పుష్పైరవకిరన్తి గామ్. 12

ప్ర. అ. రమ్యేషు=సుందరములైన, ప్రస్థరేషు=చరియలయందు, వివిధాః= అనేక విధములైన, కాననద్రుమాః=అరణ్యవృక్షములు, వాయువేగప్రచలితాః=వాయువేగముచేత కదల్చబడినవై, పుష్పైః= పుష్పములచేత, గామ్=భూమిని, అవకిరన్తి=చల్లుచున్నవి.

తా. రమ్యములైన చరియలమీద నున్న అరణ్యవృక్షములు వాయువేగముచేత కదలి, నేలమీద పుష్పములు చల్లుచున్నవి. 12

మూ. పతితైః పతమానైశ్చ పాదపస్థైశ్చ మారుతః,
కుసుమైః పశ్య సౌమిత్రే క్రీడతీవ సమన్తతః. 13

ప్ర. అ. సౌమిత్రే=లక్ష్మణా! పతితైః=రాలినవి, పతమానైశ్చ= రాలుచున్నవి, పాదపస్థైశ్చ=వృక్షముల మీద ఉన్నవీ అయిన, కుసుమైః= పుష్పములతో, మారుతః=వాయువు, సమన్తతః=అంతటా, క్రీడతీవ=ఆడుకొనుచున్నట్లున్నది.

పశ్య=చూడుము.

తా. లక్ష్మణా! వాయుదేవుడు నలుమూలలా, రాలిన పువ్వులతోను, రాలుతున్న పువ్వులతోను, చెట్ల మీద ఉన్న పువ్వులతోను ఆడుకొనుచున్నాడా అన్నట్లున్నాడు. 13

మూ. విక్షిపన్ వివిధాః శాఖా నగానాం కుసుమోత్కటాః,
మారుతశ్చలితస్థానైః షట్పదైరనుగీయతే. 14

ప్ర. అ. నగానామ్=వృక్షములయొక్క, కుసుమోత్కటాః=వృక్షములతో నిండిన, వివిధాః=అనేకవిధములైన, శాఖాః=కొమ్మలను, విక్షిపన్=ఎక్కువగా కదల్చుచున్న, మారుతః=వాయువు, చలితస్థానైః=చలించిన స్థానములు గల, షట్పదైః=తుమ్మెదలచేత, అనుగీయతే=అనుసరించి గానము చేయబడుచున్నది.

తా. పుష్పములతో నిండిన అనేకవిధములైన వృక్షములను వాయువు అధికముగా కదల్చివేయుటచే తుమ్మెదలు తమ స్థానములనుండి కదలి, ఆ గాలి వైపు ఎగురుచు గానము చేయుచున్నవి. 14

మూ. మత్తకోకిలసంనాదైర్నర్తయన్నివ పాదపాన్,
శైలకన్దరనిష్క్రాన్తః ప్రగీత ఇవ చానిలః. 15

ప్ర. అ. శైలకన్దరనిష్క్రాన్తః=పర్వతగుహలనుండి బయల్వెడలిన, అనిలః=వాయువు, మత్తకోకిలసంనాదైః=మదించిన కోకిలల ధ్వనులచేత, పాదపాన్=వృక్షములను, నర్తయన్నివ=నాట్యము చేయించుచున్నది వలె, ప్రగీత ఇవ చ=గానము చేయ ప్రారంభించినది వలె ఉన్నది.

తా. పర్వతముల గుహలనుండి బయల్వెడలిన వాయువు మదించిన కోకిలల ధ్వనులచేత, వృక్షాలను నాట్యము చేయించుచు తాను పాట పాడుటకు ఉపక్రమించుచున్నట్లు ఉన్నది. 15

మూ. తేన విక్షిపతాత్యర్థం పవనేన సమన్తతః,
అమీ సంసక్తశాఖాగ్రా గ్రథితా ఇవ పాదపాః. 16

ప్ర. అ. సమంతతః=అంతటా, అత్యర్థమ్=మిక్కిలి, విక్షిపతా= కదల్చుచున్న, తేన పవనేన=ఆ వాయువుచేత, సంసక్తశాఖాగ్రాః= కలపబడిన శాఖాగ్రములు గల, అమీ=ఈ, పాదపాః=వృక్షములు, గ్రథితా ఇవ=ఒకదానితో ఒకటి కలిపి కట్టబడినట్లున్నవి.

తా. అంతటా ప్రసరించుచు వాయువు వృక్షముల కొమ్మలను ఎక్కువగా కదల్చి కలుపుటచేత, ఈ వృక్షము లన్నీ ఒకదానితో ఒకటి చేర్చి కట్టబడిన ట్లున్నవి. 16

మూ. స ఏవ సుఖసంస్పర్శో వాతి చన్దనశీతలః,
గన్ధమభ్యవహన్ పుణ్యం శ్రమాపవయనోఽనిలః. 17

ప్ర. అ. సః ఏవ అనిలఃఆ వాయువే, సుఖసంస్పర్శఃసుఖకర మైన స్పర్శగలదై, చన్దనశీతలఃచందనము వలె చల్లనిదై, పుణ్యమ్= ఉత్తమమైన, గన్ధమ్గంధమును, అభ్యవహన్వహించుచు, శ్రమాపనయనఃశ్రమను పోగొట్టుచు, వాతి= వీచుచున్నది.

తా. మంచి సువాసనను నలుమూలలా వ్యాపింపచేయుచున్న వాయువు, చందనమువలె చల్లగా ఉన్నది. శరీరమునకు సుఖకరమైన స్పర్శను ఇచ్చుచు శ్రమను తొలగించుచున్నది. 17

మూ. అమీ పవనవిక్షిప్తా వినన్దన్తీవ పాదపాః,
షట్పదైరనుకూజద్భిర్వనేషు మధుగన్ధిషు. 18

ప్ర. అ. మధుగన్ధిషుతేనెయొక్క సువాసన గల, వనేషువనములయందు, పవనవిక్షిప్తాఃగాలిచేత అధికముగా కదల్చబడిన, అమీఈ, పాదపాఃవృక్ష ములు, అనుకూజద్భిఃఅనుసరించి కూయుచున్న, షట్పదైఃతుమ్మెదలచేత, వినన్దన్తీవఆనందించుచున్నట్లు ఉన్నవి.

తా. మకరందము సువాసనతో నిండిన ఈ వనములలోని వృక్షములను వాయువు గట్టిగా కదుపివేయుచున్నది. అట్టి వృక్షములు ప్రక్కనే ఎగురుచు గానము చేయుచున్న తుమ్మెదల గానానికి సంతోషించుచున్నవా అన్నట్లున్నవి.

మూ. గిరిప్రస్థేషు రమ్యేషు పుష్పవద్భిర్మనోరమైఃి,
సంపక్తశిఖరాఃి శైలా విరాజన్తి మహాద్రుమైఃి. 19

ప్ర. అ. రమ్యేషురమ్యములైన, గిరిప్రస్థేషుపర్వతముల చరియలయందు, పుష్పవద్భిఃపుష్పములు గల, మనోరమైఃిమనోహరములైన, మహాద్రుమైఃిపెద్ద వృక్షములతో, సంపక్తశిఖరాఃికూడిన శిఖరములు గల, శైలాఃిపర్వతములు, విరాజన్తిప్రకాశించుచున్నవి.

తా. సుందరములైన పర్వతముల చరియలమీద ఉన్న, పుష్పించిన, మనోహరములైన మహావృక్షములు పర్వతశిఖరములను తాకుచున్నవి. అట్టి శిఖరములతో పర్వతములు ప్రకాశించుచున్నవి. 19

మూ. పుష్పసంచన్నశిఖరా మారుతోత్క్షేపచఞ్చలాఃి,
అమీ మధుకరోత్తంసాఃి ప్రగీతా ఇవ పాదపాఃి. 20

ప్ర. అ. పుష్పసంచన్నశిఖరాఃిపుష్పములచేత కప్పబడిన శిఖరములు గలవి, మారుతోత్క్షేపచఞ్చలాఃిగాలి కదల్చుటచేత చంచలములు, మధుకరోత్తంసాఃి=

తుమ్మెదలు శిరోభూషణములుగా గల, అమీ=ఈ, పాదపాఃవృక్షములు, ప్రగీతాఃఇవ=సంగీతనాట్యములను ప్రారంభించుచున్నట్లున్నవి.

తా. వృక్షములు గాలికి కదలుచున్నవి. వాటి పైభాగములు పుష్పములతో నిండి ఉన్నవి. వాటిపై ఉన్న తుమ్మెదలు పాడుచున్నవి. అందుచే ఈ వృక్షములు సంగీతనాట్యములు ప్రారంభించుచున్నట్లున్నవి. 20

మూ. సుపుష్పితాంస్తు పశ్యైతాన్ కర్ణికారాన్ సమన్తతః,
హాటకప్రతిసంఛన్నాన్నరాన్ పీతామ్బరానివ. 21

ప్ర. అ. సమన్తతఃఅంతటా, సుపుష్పితాన్=బాగా పుష్పించిన, హాటకప్రతిసంఛన్నాన్=బంగారముచేత కప్పబడిన, పీతామ్బరాన్= పచ్చని వస్త్రములు గల, నరానివ=మనుష్యుల వలె ఉన్న, ఏతాన్=ఈ, కర్ణికారాన్=కర్ణికారవృక్షములను, పశ్య=చూడుము.

తా. అంతటా పుష్పించిన ఈ కర్ణికారవృక్షములు, బంగారు ఆభరణములు అనేకములు ధరించి, పీతాంబరములు కట్టుకొన్న మనుష్యుల వలె ఉన్నవి. చూడుము. 21

మూ. అయం వసన్తఃసౌమిత్రే నానావిహగనాదితః,
సీతయా విప్రహీణస్య శోకసందీపనో మమ. 22

ప్ర. అ. సౌమిత్రేలక్ష్మణా! నానావిహగనాదితఃఅనేకవిధములైన పక్షులచేత ధ్వనింపచేయబడిన, అయం వసన్తఃఈ వసంతము, సీతయాసీతతో, విప్రహీణస్యవిహీనుడనైన, మమనాకు, శోకసందీపనఃశోకమును వృద్ధిచేయునదిగా ఉన్నది.

తా. లక్ష్మణా! అనేకవిధములైన పక్షుల ధ్వనులతో నిండిన ఈ వసంతము సీతావిరహముతో బాధపడుచున్న నా దుఃఖమును అధికము చేయుచున్నది. 22

మూ. మాం హి శోకసమాక్రాన్తం సంతాపయతి మన్మథఃహృష్టం ప్రవదమానశ్చ సమాహ్వయతి కోకిలఃహృష్టం ప్రవదమానశ్చ సమాహ్వయతి కోకిలః. 23

ప్ర. అ. శోకసమాక్రాన్తమ్=దుఃఖముచేత ఆక్రమించబడిన, మామ్= నన్ను, మన్మథఃమన్మథుడు, సంతాపయతి=బాధపెట్టుచున్నాడు. హృష్టమ్=ఆనందపూర్వకముగా, ప్రవదమానఃపలుకుచున్న, కోకిలఃకోకిల, సమాహ్వయతి=పిలచుచున్నది.

తా. దుఃఖాక్రాంతుడనైన నన్ను మన్మథుడు బాధపెట్టుచున్నాడు. ఆనందముతో కూయుచున్న ఈ కోకిల నన్ను పిలచుచున్నట్లున్నది. 23

మూ. ఏష దాత్యూహకో హృష్టో రమ్యే మాం వనన్తిష్ఠరే,
ప్రణదన్మన్మథావిష్టం శోచయిష్యతి లక్ష్మణ. 24

ప్ర. అ. లక్ష్మణ=లక్ష్మణా! రమ్యే=రమ్యమైన, వనన్థిర్థరే= వనమునందలి సెలయేరులో, హృష్టః=సంతోషించిన, ప్రణదన్= కూయుచున్న, ఏషః=ఈ, దాత్యూహకః=దాత్యూహకము, మన్మథావిష్టమ్=మన్మథునిచేత ఆవేశింపబడిన, మామ్=నన్ను, శోచయిష్యతి= దుఃఖింపచేయగలదు.

తా. లక్ష్మణా! రమ్యమైన ఈ అరణ్యములోని కొండకాలువలో సంతోషముతో కూయుచున్న ఈ దాత్యూహపక్షి మన్మథునిచేత పీడితుడనైన నాకు ఇంకా దుఃఖము కలిగించుచున్నది. 24

మూ. శ్రుత్వైతస్య పురా శబ్దమాశ్రమస్థా మమ ప్రియా,
మామాహూయ ప్రముదితా పరమం ప్రత్యనన్దత. 25

ప్ర. అ. పురా=పూర్వము, ఆశ్రమస్థా=ఆశ్రమములో ఉన్న, మమ ప్రియా=నా ప్రియురాలు, ఏతస్య=దీనియొక్క, శబ్దమ్= కూతను, శ్రుత్వా=విని, ప్రముదితా=సంతోషించుచున్నదై, మామ్=నన్ను, ఆహూయ=పిలచి, పరమమ్=మిక్కిలి, ప్రత్యనన్దత=ఆనందించెను.

తా. పూర్వము నా ప్రియురాలైన సీత దీని కూత విని సంతోషించుచు, నన్ను పిలచి, దీని కూత ఎంత బాగున్నదో వింటివా అని పలుకుచు ఆనందించెడిది.

మూ. ఏవం విచిత్రాః పతగా నానారావవిరావిణః,
వృక్షగుల్మలతాః పశ్య సంపతన్తి సమన్తతః. 26

ప్ర. అ. ఏవమ్=ఇట్లు, విచిత్రాః=విచిత్రములైన, నానారావవిరావిణః= అనేకవిధములైన ధ్వనులతో కూయుచున్న, పతగాః=పక్షులు, సమన్తతః= నలు వైపులా, వృక్షగుల్మలతాః=వృక్షములను, పొదలను, లతలను గూర్చి, సంపతన్తి=ఎగురుచున్నవి; పశ్య=చూడుము.

తా. ఈ విధముగా అనేకవిధములైన స్వరములతో కూయుచు ఈ విచిత్రములైన పక్షులు అన్ని వైపులా చెట్లమీద పొదలమీద, లతలమీద ఎగురుచున్నవి; చూడుము. 26

మూ. విమిశ్రా విహగాః పుమ్భిరాత్మవ్యూహాభినన్దితాః,
భృఙ్గరాజప్రముదితాః సౌమిత్రే మధురస్వరాః. 27

ప్ర. అ. విహగాః=ఆడపక్షులు, పుమ్భిః=మగపక్షులతో, విమిశ్రాః= కలసినవై, ఆత్మవ్యూహాభినన్దితాః=తమ గుంపులచేత అభినందింపబడుచున్నవై, భృఙ్గరాజప్రముదితాః=శ్రేష్ఠమైన తుమ్మెదలతో సంతోషించుచున్నవై, మధురస్వరాః=మధురస్వరములు గలవై, (కూయుచున్నవి.)

తా. ఆడపక్షులు తమకు తగిన మగపక్షులతో కలిసి ఉన్నవి. తగిన మగపక్షులతో కూడినందుకు వాటిని వాటి సజాతీయములైన పక్షులు అభినందిం

చుచున్నవి. అట్టి పక్షులు తుమ్మెదలతో పాటు సంతోషముతో, మధురస్వరములతో కూయుచున్నవి. 27

మూ. అస్యాఃకూలే ప్రముదితాఃసంఘుశఃశకునాస్త్విహ,
దాత్యూహరతివిక్రన్దైఃపుంస్కోకిలరుతైరపి, 28
స్వనన్తి పాదపాశ్చేమే మమానఙ్గప్రదీపకాఃం.

ప్ర.అ. ఇహ=ఇక్కడ, అస్యాఃఈ పంపాసరస్సుయొక్క, తీరే= తీరమునందు, సంఘుశఃగుంపులుగా ఉన్న, శకునాఃపక్షులు, ప్రముదితాఃఆనందించుచున్నవి. ఇమే=ఈ, పాదపాశ్చ= వృక్షములు కూడ, దాత్యూహరతివిక్రన్దైఃదాత్యూహపక్షుల రతి ధ్వనులచేతను, పుంస్కోకిలరుతైరపి=మగ కోకిలల ధ్వనులచేతను, మమ=నాయొక్క, అనఙ్గప్రదీపకాఃమన్మథుని ఉద్దీపింపచేయుచున్నవై, స్వనన్తి=ధ్వనిచేయుచున్నవి.

తా. ఈ పంపానది తీరమునందు పక్షులు గుంపులు గుంపులుగా ఎగురుచు ఆనందించుచున్నవి. దాత్యూహపక్షుల రతికూజితములతోను, పుంస్కోకిలల కూతలతోను ప్రతిధ్వనించుచున్న ఈ వృక్షములు నాకు మన్మథోద్రేకమును కలిగించుచున్నవి. 28

మూ. అశోకస్తబకాఙ్గారఃషట్పదస్వననిస్వనఃం, 29
మాం హి పల్లవతామ్రార్చిర్వసన్తాగ్నిఃప్రధక్ష్యతి.

ప్ర. అ. అశోకస్తబకాఙ్గారఃఅశోకపుష్పముల గుత్తు లనే కణ కణలాడుచున్న నిప్పులు గలది, షట్పదస్వననిస్వనఃతుమ్మెదల ధ్వని అనే మంటల ధ్వని కలది, పల్లవతామ్రార్చిఃపల్లవములనే ఎఱ్ఱని మంటలు గలది, అయిన, వసన్తాగ్నిఃవసంత మనే అగ్ని, మామ్=నన్ను, ప్రధక్ష్యతి హి= కాల్చివేయును గదా.

తా. అశోకపుష్పముల గుత్తు లనే కణకణలాడుచున్న నిప్పులు, తుమ్మెదల ఝుంకారమనే ధ్వని, చిగుళ్లనే ఎఱ్ఱని మంటలు ఉన్న ఈ వసంత మనే అగ్ని నన్ను కాల్చి వేయగలదు. (వేయుచున్నది) 29

మూ. న హి తాం సూక్ష్మపక్ష్మాక్షీం సుకేశీం మృదుభాషిణీమ్, 30
అపశ్యతో మే సౌమిత్రే జీవితేఽస్తి ప్రయోజనమ్.

ప్ర. అ. సౌమిత్రే=లక్ష్మణా! సూక్ష్మపక్ష్మాక్షీమ్=సన్న రెప్పలు గల నేత్రములు గలది, సుకేశీమ్=అందమైన కేశములు గలది, మృదుభాషిణీమ్=మృదువుగా మాటలాడేది, అయిన, తామ్=ఆ సీతను, అపశ్యతఃచూడని, మే=నాకు, జీవితే=జీవితమునందు, ప్రయోజనమ్=ప్రయోజనము, నాస్తి హి=లేదు కదా!

తా. సూక్ష్మమైన రెప్పలు గల నేత్రములు, అందమైన కేశములు గల, మృదువుగా మాటలాడే ఆ సీతను చూడకపోయినచో నా కీ జీవితముతో ప్రయోజనము లేదు. 30

మూ. అయం హి దయితస్తస్యాః కాలో రుచిరకాననః, 31
కోకిలాకులసీమాన్తో దయితాయా మమానఘ.

ప్ర. అ. అనఘ=దోషములు లేనివాడా! మమ=నాయొక్క, దయితాయాః =ప్రియురాలైన, తస్యాః=ఆ సీతకు, రుచిరకాననః=అందమైన అడవులు గలది, కోకిలాకులసీమాన్తః=కోకిలలచేత వ్యాకులమైన సీమాంతములు (సరిహద్దులు) కలది అయిన, అయమ్=ఈ, కాలః=కాలము, దయితః=ఇష్టమైనది కదా.

తా. లక్ష్మణా! అందమైన అడవులతో, కోకిలల ధ్వనులతో నిండిన సీమాంతములతో అందముగా నున్న ఈ కాలము నా ప్రియురాలైన సీతకు చాల ఇష్టమైనది కదా!

మూ. మన్మథాయాససంభూతో వసన్తగుణవర్ధితః, 32
అయం మాం ధక్ష్యతి క్షిప్రం శోకాగ్నిర్నచిరాదివ.

ప్ర. అ. మన్మథాయాససంభూతః=మన్మథబాధవలన పుట్టిన, అయమ్=ఈ, శోకాగ్నిః=దుఃఖాగ్ని, వసన్తగుణవర్ధితః=వసంతర్తువు గుణములచేత వృద్ధిపొందిం చబడినదై, మామ్=నన్ను, క్షిప్రమ్= శీఘ్రముగా, నచిరాదివ=అచిరకాలములో, ధక్ష్యతి=కాల్చివేయగలదు.

తా. మన్మథబాధవలన పుట్టిన ఈ శోకాగ్ని వసంతర్తువుగుణములచేత వృద్ధి పొందింపబడినదై శీఘ్రముగా నన్ను అచిరకాలములో కాల్చివేయగలదు.

మూ. అపశ్యతస్తాం వనితాం పశ్యతో రుచిరద్రుమాన్, 33
మమాయమాత్మప్రభవో భూయస్త్వముపయాస్యతి.

ప్ర. అ. తాం వనితామ్=ఆ స్త్రీని, అపశ్యతః=చూడనివాడను, రుచి రద్రుమాన్=సుందరములైన వృక్షములను, పశ్యతః= చూచుచున్నవాడను అయిన, మమ=నాయొక్క, అయమ్=ఈ, ఆత్మప్రభవః=మన్మథుడు, భూయస్త్వమ్=అధిక త్వమును, ఉపయాస్యతి=పొందగలడు.

తా. నాకు సీత కనబడుటలేదు. అట్టి నాకు ఈ సుందరములైన వృక్షములను చూచుచుండుటచేత మన్మథుడు అధికముగా బాధ కలిగించుచున్నాడు.

మూ. అదృశ్యమానా వైదేహీ శోకం వర్ధయతీహ మే, 34
దృశ్యమానో వసన్తశ్చ స్వేదసంసర్గదూషకః.

ప్ర. అ. ఇహ=ఇక్కడ, అదృశ్యమానా=చూడబడని,వైదేహీ=సీత, మే=నాయొక్క, శోకమ్=శోకమును, వర్ధయతి= వృద్ధి పొందించుచున్నది. స్వేదసంస ర్గదూషకః= చెమటయొక్క సంబంధమును తొలగించు, దృశ్యమానః=చూడబడుచున్న, వసన్తశ్చ=వసంతము కూడ, వృద్ధిపొందించుచున్నది.

తా. నాకు ఇప్పుడు సీత కనబడకుండుట చేతను, మలయమారుతము వీచుచుండుటచే చెమటను పోగొట్టు వసంతము కనబడుటచేతను శోకము వృద్ధి పొందుచున్నది. 34

మూ. మామద్య మృగశాబాక్షీచింతాశోకబలాత్కృతమ్, 35
సంతాపయతి సౌమిత్రే క్రూరశ్చైత్రవనానిలః.

ప్ర. అ. సౌమిత్రే=లక్ష్మణా! మృగశాబాక్షీచింతాశోకబలాత్కృతమ్=సీతను గూర్చిన చింతచేత, శోకముచేత బలాత్కరింపబడిన, మామ్=నన్ను, క్రూరః=క్రూరమైన, చైత్రవనానిలః=చైత్రమాసమునకు సంబంధించిన వనవాయువు, అద్య=ఇప్పుడు, సంతాపయతి=తపింపచేయుచున్నది.

తా. లక్ష్మణా! సీతను గూర్చిన చింత, శోకము నన్ను బలాత్కారముగా బాధపెట్టుచుండగా, ఇపుడు ఈ చైత్రమాసమునకు సంబంధించిన వనవాయువు కూడ పీడించుచున్నది. 35

మూ. అమీ మయూరాః శోభన్తే ప్రనృత్యన్త స్తతస్తతః, 36
స్వైః పక్షైః పవనోద్ధూతైర్గవాక్షైః స్ఫాటికైరివ.

ప్ర. అ. తతస్తతః=అక్కడక్కడ, ప్రనృత్యన్తః=నృత్యముచేయుచున్న, అమీ=ఈ, మయూరాః=నెమళ్లు, పవనోద్ధూతైః=గాలికి కదల్చబడిన, స్ఫాటికైః=స్ఫటికవికారమైన, గవాక్షైరివ=కిటికీల వలె ఉన్న, స్వైః=తమ, పక్షైః=రెక్కలతో, శోభన్తే= ప్రకాశించుచున్నవి.

తా. అక్కడక్కడ నృత్యము చేయుచున్న ఈ నెమళ్లు, స్ఫటికమాణిక్యవికారములైన కిటికీల వలె ఉన్న పింఛములతో ప్రకాశించుచున్నవి. 36

మూ. శిఖినీభిః పరివృతాస్త ఏతే మదమూర్ఛితాః, 37
మన్మథాభిపరీతస్య మమ మన్మథవర్ధనాః.

ప్ర. అ. శిఖినీభిః=ఆడనెమళ్లతో, పరివృతాః=కూడిన, మదమూర్ఛితాః=మదముతో వ్యాప్తమైన, తే ఏతే=అట్టి ఈ నెమళ్లు, మన్మథాభిపరీతస్య= మన్మథునితో కూడిన, మమ=నాయొక్క, మన్మథవర్ధనాః=మన్మథుని వృద్ధిపొందించుచున్నవి.

తా. ఆడ నెమళ్లతో కూడినవై బాగా మత్తెక్కి ఉన్న ఈ నెమళ్లు మన్మథునిచే పీడింపబడిన నాకు ఎక్కువ బాధ కలిగించుచున్నవి. 37

మూ. పశ్య లక్ష్మణ నృత్యన్తం మయూరముపనృత్యతి, 38
శిఖినీ మన్మథార్తైషా భర్తారం గిరిసానుని.

ప్ర. అ. లక్ష్మణ=లక్ష్మణా! గిరిసానుని=పర్వతము చరియయందు, మన్మథార్తా=మన్మథునిచేత పీడింపబడిన, ఏషా=ఈ, శిఖినీ= ఆడు నెమలి,

నృత్యన్తమ్=నాట్యము చేయుచున్న, భర్తారమ్= భర్తయైన,మయూరమ్=నెమలిని, ఉపనృత్యతి=సమీపించి నృత్యము చేయుచున్నది. పశ్య=చూడుము.

తా. లక్ష్మణా! ఆ పర్వతము చరియమీద ఈ ఆడునెమలి, నృత్యము చేయుచున్న తన భర్తయైన మగనెమలిని అనుసరించి నృత్యము చేయుచున్నది. చూడుము. 38

మూ. తామేవ మనసా రామాం మయూరోఽప్యనుధావతి, 39
వితత్య రుచిరౌ పక్షౌ రుతైరుపహసన్నివ.

ప్ర. అ. మయూరోఽపి=నెమలి కూడ, రుచిరౌ=అందమైన, పక్షౌ=రెక్కలను, వితత్య=విస్తరింపచేసి, రుతైఃr= ధ్వనులచేత, ఉపహసన్నివ=పరిహసించుచున్నది వలె, మనసా=మనస్సుచేత (ప్రేమతో), తామ్=ఆ,రామామ్ ఏవ=స్త్రీనే, అనుధావతి= అనుసరించి పరుగెత్తుచున్నది.

తా. ఈ మగనెమలి కూడ తన అందమైన రెక్కలు విస్తరింపచేయుచు, ధ్వనులచేత నవ్వుచున్నదా అన్నట్లు అనురాగముతో ఆ ఆడనెమలినే అనుసరించుచున్నది. 39

మూ. మయూరస్య వనే నూనం రక్షసా న హృతా ప్రియా, 40
తస్మాన్నృత్యతి రమ్యేషు వనేషు సహ కాన్తయా.

ప్ర. అ. మయూరస్య=నెమలియొక్క, ప్రియా=ప్రియురాలు, వనే= వనము నందు, రక్షసా=రాక్షసునిచేత, న హృతా=హరించబడలేదు. నూనమ్=నిశ్చయము. తస్మాత్=అందువలననే, కాన్తయా సహ=ప్రియురాలితో కూడ, రమ్యేషు=రమ్యములైన, వనేషు= వనములయందు, నృత్యతి=నృత్యము చేయుచున్నది.

తా. ఈ మయూరము ప్రియురాలిని వనములో రాక్షసుడు అపహరించలేదు; నిజము. అందుచేతనే ఇది ప్రియురాలితో రమ్యములైన వనాలలో నృత్యము చేయుచున్నది. 40

మూ. మమ త్వయం వినా వాసః పుష్పమాసే సుదుఃసహః, 41
పశ్య లక్ష్మణ సంరాగస్తిర్యగ్యోనిగతేష్వపి.
అధునా శిఖినీ కామాద్భర్తారమభివర్తతే. 42

ప్ర. అ. పుష్పమాసే=ఈ చైత్రమాసమునందు, వినా=సీత లేకుండా, అయమ్=ఈ, వాసఃr=నివాసము, మమ తు=నాకైతే, సుదుస్సహఃr=చాల సహింప శక్యము కానిది. లక్ష్మణ=లక్ష్మణా! పశ్య=చూడుము. తిర్యగ్యోనిగతేష్వపి=తిర్యగ్జాతులలో కూడ, సంరాగఃr= అనురాగ మున్నది. అధునా=ఇప్పుడు, శిఖినీ=ఆడనెమలి, కామాత్=కామమువలన, భర్తారమ్=భర్తను, అభివర్తతే= చేరుచున్నది.

తా. ఈ పుష్పాలతో నిండిన చైత్రమాసములో సీత లేకుండా నివసించుట నాకు చాల భరింపశక్యము కానిదిగా ఉన్నది. లక్ష్మణా! చూడుము; తిర్యగ్జంతువులలో కూడా ఏ విధముగా అనురాగ మున్నదో! ఇప్పుడు ఈ ఆడ నెమలి, కామమువలన, తన భర్తను సమీపించుచున్నది. 41, 42

మూ. మామప్యేవం విశాలాక్షీ జానకీ జాతసంభ్రమా,
మదనేనాభివర్తేత యది నాపహృతా భవేత్. 43

ప్ర. అ. విశాలాక్షీ=విశాలములైన నేత్రములు గల, జానకీ=జానకి, అపహృతా=అపహరించబడినది, న భవేత్ యది= కాకపోయినచో, మద నేన=మన్మథునిచేత, జాతసంభ్రమా=పుట్టిన తొందర కలదై, ఏవమ్=ఇట్లే, మామపి=నన్నుకూడా, అభివర్తేత=సమీపించును.

తా. విశాలాక్షి యైన ఆ సీతను రాక్షసుడు అపహరించుకొనిపోకున్నచో ఆమె కూడ మన్మథోద్రేకముతో నన్ను సమీపించి ఉండేది. 43

మూ. పశ్య లక్ష్మణ పుష్పాణి నిష్ఫలాని భవన్తి మే,
పుష్పభారసమృద్ధానాం వనానాం శిశిరాత్యయే. 44

ప్ర. అ. లక్ష్మణ=లక్ష్మణా! పశ్య=చూడుము. శిశిరాత్యయే= వసంత ఋతువునందు, పుష్పభారసమృద్ధానామ్=పుష్పముల భారముతో సమృద్ధములైన, వనానామ్=వనములయొక్క, పుష్పాణి= పుష్పములు, మే=నా విషయమునందు, నిష్ఫలాని= వ్యర్థములు, భవన్తి=అగుచున్నవి.

తా. లక్ష్మణా! చూడుము; వసంతఋతువులో పుష్పముల భారముతో సమృద్ధములైన వనములలోని పుష్పములు నా విషయమున ఎట్లు వ్యర్థమగుచున్నవో!

మూ. రుచిరాణ్యపి పుష్పాణి పాదపానామతిశ్రియా,
నిష్ఫలాని మహీం యాన్తి సమం మధుకరోత్కరైః. 45

ప్ర. అ. పాదపానామ్=వృక్షములయొక్క, పుష్పాణి=పుష్పములు, అతి శ్రియా=అధికమైన శోభచేత, రుచిరాణ్యపి=సుందరమైనను, నిష్ఫలాని =వ్యర్థములై, మధుకరోత్కరైః సమమ్=తుమ్మెదల సముదాయములతోకూడ, మహీమ్=భూమిని, యాన్తి=పొందుచున్నవి.

తా. అత్యధికమైన శోభతో అందముగా ఉన్నా ఈ పుష్పములు వ్యర్థముగా, తుమ్మెదలతో కూడ చెట్లనుండి నేలపై రాలిపోవుచున్నవి. 45

మూ. నదన్తి కామం శకునా ముదితాః సఙ్ఘశః కలమ్,
ఆహ్వాయన్త ఇవాన్యోన్యం కామోన్మాదకరా మమ. 46

ప్ర.అ. ముదితాఃసంతోషించిన, శకునాఃపక్షులు, మమ=నాకు, కామోన్మా

దకరాఃకామోన్మాదమును కలిగించుచున్నవై, అన్యోన్యమ్= పరస్పరము, ఆహ్వాయన్తఃఇవ=పిలచుచున్నవివలె, సఙ్ఘశఃగుంపులు గుంపులుగా, కలమ్=మధురముగా, కామమ్=స్వేచ్ఛగా, నదన్తి=కూయుచున్నవి.

తా. పక్షులు సంతోషముతో గుంపులుగా ఏర్పడి, పరస్పరము పిలుచుకొనుచున్నవా అన్నట్లు స్వేచ్ఛగా, మధురముగా కూయుచు నాకు కామోన్మాదమును కలిగించుచున్నవి. 46

మూ. వసన్తో యది తత్రాపి యత్ర మే వసతి ప్రియా,
నూనం పరవశా సీతా సాపి శోచత్యహం యథా. 47

ప్ర. అ. మే ప్రియా=నా ప్రియురాలైన, సీతా=సీత, యత్ర=ఎక్కడ, వసతి=నివసించుచున్నదో, తత్రాపి=అక్కడ కూడ, వసన్తఃయది=వసంతర్తువు ఉన్నట్లయితే, సాపి=ఆమె కూడ, పరవశా= పరవశురాలై, అహం యథా=నేను వలె, శోచతి=దుఃఖించుచున్నది. నూనమ్=నిశ్చయము.

తా. నా ప్రియురాలైన సీత నివసించుచున్న ప్రదేశమునందు కూడ వసంతఋతువు ఉన్నచో ఆమె కూడ పరవశురాలై నావలెనే దుఃఖించుచుండును.

మూ. నూనం న తు వసన్తస్తం దేశం స్పృశతి యత్ర సా,
కథం హ్యసితపద్మాక్షీ వర్తయేత్సా మయా వినా. 48

ప్ర.అ. సా=ఆమె, యత్ర=ఎక్కడ ఉన్నదో, తం దేశమ్=ఆ దేశమును, వసన్తఃవసంతము, న స్పృశతి=స్పృశించదు. నూనమ్=నిజము. అసితపద్మాక్షీ=నల్లని పద్మములవంటి నేత్రములు గల, సా=ఆమె, మయా వినా=నేను లేకుండగా, కథమ్=ఎట్లు, వర్తయేత్=గడుపును?

తా. సీత ఉన్న చోట ఈ వసంతఋతువు ఉండదు. నిజము. నల్లని పద్మముల వంటి నేత్రములు గల ఆమె నేను లేకుండగా ఎట్లు గడపగలదు? 48

మూ. అథవా వర్తతే తత్ర వసన్తో యత్ర మే ప్రియా,
కిం కరిష్యతి సుశ్రోణీ సా తు నిర్భర్త్సితా పరైఃః. 49

ప్ర. అ. అథవా=లేదా, మే=నాయొక్క, ప్రియా=ప్రియురాలు, యత్ర=ఎక్కడ, వర్తతే=ఉంటూన్నదో, తత్ర=అక్కడ, వసన్తఃవసంతము, వర్తతే=ఉన్ననూ, పరైఃపరులచేత, నిర్భర్త్సితా=భయపెట్టబడిన, సా=ఆ, సుశ్రోణీ=అందమైన కటిప్రదేశముగల సీత, కిం కరిష్యతి=ఏమి చేయగలదు?

తా. లేదా, నా ప్రియురాలున్న చోట కూడ వసంతఋతువు ఉండవచ్చును. అయినను పరులచేత భయపెట్టబడుచున్న ఆ అందమైన కటి

ప్రదేశము గల సీత ఏమి చేయగలదు? 49

మూ. శ్యామా పద్మపలాశాక్షీ మృదుభాషా చ మే ప్రియా,
నూనం వసన్తమాసాద్య పరిత్యక్ష్యతి జీవితమ్. 50

ప్ర. అ. శ్యామా=యౌవనమధ్యమునం దున్నది, పద్మపలాశాక్షీ= పద్మపత్రముల వంటి నేత్రములు గలది, మృదుభాషా చ=మృదువైన మాటలు గల, మే ప్రియా=నా ప్రియురాలు, వసన్తమ్=వసంతమును, ఆసాద్య=పొంది, నూనమ్=తప్పక, జీవితమ్=జీవితమును, త్యక్ష్యతి=విడువగలదు.

తా. యౌవనమధ్యస్థురాలు, పద్మపత్రములవంటి నేత్రములు గలది, మృదువుగా మాటలాడేదీ అయిన నా ప్రియురాలు వసంతము రాగానే జీవితమును విడువగలదు; తప్పదు. 50

మూ. దృఢం హి హృదయే బుద్ధిర్మమ సంపరివర్తతే,
నాలం వర్తయితుం సీతా సాధ్వీ మద్విరహం గతా. 51

ప్ర.అ. హృదయే=హృదయమునందు, మమ=నాయొక్క, బుద్ధిః= బుద్ధి, దృఢమ్= అధికముగా, సంపరివర్తతే=తిరుగుచున్నది. మద్విరహమ్=నా విరహమును, గతా=పొందిన, సాధ్వీ= పతివ్రతయైన, సీతా=సీత, వర్తయితుమ్=జీవించుటకు, నాలమ్= సమర్థురాలు కాదు.

తా. నా విరహముతో బాధపడుచున్న పతివ్రతయైన సీత జీవింపజాలదని నా మనస్సులో నిశ్చితమైన ఆలోచన కలుగుచున్నది. 51

మూ. మయి భావో హి వైదేహ్యాస్తత్త్వతో వినివేశితః,
మమాపి భావః సీతాయాం పర్వథా వినివేశితః. 52

ప్ర. అ. వైదేహ్యాః=సీతయొక్క, భావః=భావము, మయి=నాయందు, తత్త్వతః=యథార్థముగా, వినివేశితః=ఉంచబడినది. మమ= నాయొక్క, భావః అపి=భావము కూడా, పర్వథా=అన్ని విధములా, సీతాయామ్=సీతయందు, వినివేశితః=ఉంచబడినది.

తా. సీత తన మనస్సును పూర్తిగా నా మీద నిలిపి ఉన్నది. నా మనస్సు కూడ అన్ని విధాలా సీతపైననే నిలపబడి ఉన్నది. 52

మూ. ఏష పుష్పవహో వాయుః సుఖస్పర్శో హిమావహః,
తాం విచిన్తయతః కాన్తాం పావకప్రతిమో మమ. 53

ప్ర. అ. పుష్పవహః=పుష్పములను మోసికొని వచ్చుచున్నది, సుఖ స్పర్శః= సుఖకరమైన స్పర్శ కలది, హిమావహః=మంచును వ్యాపింపచేయునది అయిన, ఏషః=ఈ, వాయుః=వాయువు, తాం కాన్తామ్=ఆ ప్రియురాలిని,

విచిన్తయతః=వెదకుచున్న, మమ=నాకు, పావకప్రతిమః=అగ్నితో సమానముగా ఉన్నది.

తా. పుష్పములను మోసికొని వచ్చుచు, మంచును వ్యాపింపచేయుచు, సుఖమైన స్పర్శ నిచ్చుచున్న ఈ వాయువు నా ప్రియురాలిని వెదకుచున్న నాకు అగ్నివలె ఉన్నది. 53

మూ. సదా సుఖమహం మన్యే యం పురా సహ సీతయా,
మారుతః స వినా సీతాం శోకసంజననో మమ. 54

ప్ర. అ. పురా=పూర్వము, సీతయా సహ=సీతతో కలిసి ఉన్న, అహమ్=నేను, యమ్=ఏ వాయువును, సదా=ఎల్లప్పుడు, సుఖమ్=సుఖకరమైనదానినిగా, మన్యే=తలచెడివాడనో, సః మారుతః=ఆ వాయువే,సీతాం వినా=సీత లేకపోవుటచే, మమ= నాకు, శోకసంజననః=శోకమును కలిగించుచున్నది.

తా. ఇంతకు పూర్వము సీతతో కలిసి ఉన్నప్పుడు ఏ వాయువు ఎల్లప్పుడు సుఖకరముగానే ఉండు నని నేను భావించేవాడనో ఆ వాయువే ఇప్పుడు సీతావియుక్తుడనైన నాకు దుఃఖమును కలిగించుచున్నది. 54

మూ. తాం వినాథ విహఙ్గోఽసౌ పక్షీ ప్రణదితస్తదా,
వాయసః పాదపగతః ప్రహృష్టమభికూజతి. 55

ప్ర. అ. తదా=అప్పుడు, విహఙ్గః=ఆకాశమును చేరినదై, ప్రణదితః= అరచిన, పక్షీ=పక్షియైన, అసౌ వాయసః=ఈ కాకి, అథ= పిమ్మట (ఇప్పుడు), తాం వినా= ఆమె లేకుండగా (లేనప్పుడు), పాదపగతః= వృక్షమును చేరినదై, ప్రహృష్టమ్=ఆనందముగా, అభికూజతి= కూయుచున్నది.

తా. అప్పుడు సీతావియోగమును సూచించుచు ఆకాశముపైకి ఎగిరి అరచిన కాకియే ఇప్పుడు సీతావియోగము కలిగిన తరువాత, వృక్షముపై కూర్చుండి సంతోషముతో అరచుచు, మరల సీత లభించ నున్న దని సూచించుచున్నది. 55

మూ. ఏష వై తత్ర వైదేహ్యా విహగః ప్రతిహారకః,
పక్షీ మాం తు విశాలాక్ష్యాః సమీపముపనేష్యతి. 56

ప్ర. అ. తత్ర=అప్పుడు, విహగః=ఆకాశమున ఎగురుచు, వైదేహ్యాః=సీతకు, ప్రతిహారకః=అపహారకమైన (అపహరింపచేసిన), ఏషః పక్షీ= ఈ పక్షి, మామ్=నన్ను, విశాలాక్ష్యాః=విశాలములైన నేత్రములు గల సీతయొక్క, సమీపమ్=సమీపమును, ఉపనేష్యతి= చేర్చగలదు.

తా. ఆనాడు ఆకాశముమీద ఎగురుచు అరచి సీతాహరణమును

సూచించుట ద్వారా ఆమె అపహరణమునకు నిమిత్తమైన ఈ కాకియే నన్ను సీత దగ్గరకు తీసికొని వెళ్లగలదు. (సీత లభించునని సూచించుచు కూయుచున్న దని భావము.) 56

మూ. పశ్య లక్ష్మణ సంనాదం వనే మదవివర్ధనమ్,
పుష్పితాగ్రేషు వృక్షేషు ద్విజానామవకూజతామ్. 57

ప్ర. అ. లక్ష్మణ=లక్ష్మణా! వనే=వనమునందు, పుష్పితాగ్రేషు= పుష్పించిన అగ్రభాగములు గల, వృక్షేషు=వృక్షములమీద, అవకూజతామ్=కూయుచున్న, ద్విజానామ్=పక్షులయొక్క, మదవివర్ధనమ్=మదమును వృద్ధి పొందించునట్లు ఎట్లు కూయుచున్నవో చూడుము.

తా. లక్ష్మణా! పక్షులు వనములో అగ్రభాగములు పుష్పించిన చెట్లపై కూర్చుండి మదమును వృద్ధి పొందించునట్లు ఎట్లు కూయుచున్నవో చూడుము.

మూ. విక్షిప్తాం పవనేనైతామసౌ తిలకమఞ్జరీమ్,
షట్పదః సహసాభ్యేతి మదోద్ధూతామివ ప్రియామ్. 58

ప్ర. అ. అసౌ=ఈ, షట్పదః=తుమ్మెద, పవనేన=వాయువుచేత, విక్షిప్తామ్=కదల్చబడిన, తిలకమఞ్జరీమ్=తిలకపుష్పముల గుత్తుని, మదోద్ధూతామ్=మదము చేత ఊపివేయబడిన, ప్రియామివ=ప్రియురాలిని వలె, సహసా=శీఘ్రముగా, అభ్యేతి=చేరుచున్నది.

తా. ఈ తుమ్మెద గాలికి కదలుచున్న తిలకపుష్పాల గుత్తిని, మదముచేత ఊగుచున్న ప్రియురాలిని చేరి నట్లు చేరుచున్నది. 58

మూ. కామినామయమత్యన్తమశోకః శోకవర్ధనః,
స్తబకైః పవనోత్క్షిప్తైస్తర్జయన్నివ మాం స్థితః. 59

ప్ర. అ. కామినామ్=కాముకులకు, అత్యన్తమ్=మిక్కిలి, శోకవర్ధనః=శోకమును వృద్ధిపొందించు, అయమ్ అశోకః=ఈ అశోకవృక్షము, పవనోత్క్షిప్తైః=గాలిచేత కదల్చబడిన, స్తబకైః=గుత్తులచేత, మామ్=నన్ను, తర్జయన్నివ=భయపెట్టుచున్నది వలె, స్థితః= ఉన్నది.

తా. కాముకుల శోకమును మిక్కిలి వృద్ధిపొందింపచేయు ఈ అశోకవృక్షము గాలికి ఎగురుచున్న పూలగుత్తులతో నన్ను జళిపించుచున్నట్లున్నది. 59

మూ. అమీ లక్ష్మణ దృశ్యన్తే చూతాః కుసుమశాలినః,
విభ్రమోత్క్షిప్తమనసః సాజ్గరాగా నరా ఇవ. 60

ప్ర. అ. లక్ష్మణ=లక్ష్మణా! కుసుమశాలినః=పుష్పములతో ప్రకాశించుచున్న, అమీ= ఈ, చూతాః=చూతవృక్షములు, విభ్రమోత్క్షిప్తమనసః=విలాసముచేత గర్వించిన

మనస్సు గల, సాఙ్గరాగాఃఅంగరాగముతో కూడిన, నరా ఇవమానవుల వలె, దృశ్యన్తేకనబడుచున్నని.

తా. లక్ష్మణా! పుష్పములతో ప్రకాశించుచున్న ఈ చూతవృక్షములు విలాసలచేత గర్వించిన మనస్సులు గల, శరీరములకు అంగరాగము పూసికొన్న మనుష్యుల వలె ఉన్నవి. 60

మూ. సౌమిత్రే పశ్య పమ్పాయాశ్చిత్రాసు వనరాజిషు,
కింనరా నరశార్దూల విచరన్తి తతస్తతః. 61

ప్ర. అ. నరశార్దూలనరులలో శ్రేష్ఠుడా! సౌమిత్రేలక్ష్మణా! పమ్పాయాఃపంపాసరస్సుయొక్క, చిత్రాసుచిత్రములైన, వనరాజిషువనపంక్తులలో, కింనరాఃకింనరులు, తతస్తతఃఅక్కడక్కడ, విచరన్తిసంచరించుచున్నారు. పశ్యచూడుము.

తా. పురుషశ్రేష్ఠుడవైన లక్ష్మణా! పంపాతీరమునం దున్న చిత్రములైన వనపంక్తులలో కింనరులు అక్కడక్కడ సంచరించుచున్నారు. చూడుము. 61

మూ. ఇమాని శుభగన్ధీని పశ్య లక్ష్మణ సర్వశః,
నలినాని ప్రకాశన్తే జలే తరుణసూర్యవత్. 62

ప్ర. అ. లక్ష్మణలక్ష్మణా! శుభగన్ధీనిమంచి వాసన గల, ఇమానిఈ, నలినానిపద్మములు, జలేజలమునందు, సర్వశఃఅంతటా, తరుణసూర్యవత్లేత సూర్యుల వలె, ప్రకాశన్తేప్రకాశించుచున్నవి; పశ్యచూడుము.

తా. లక్ష్మణా! చూడుము; మంచి వాసన గల ఈ పద్మములు నీటిలో అంతటా లేత సూర్యుల వలె ప్రకాశించుచున్నవి. 62

మూ. ఏషా ప్రసన్నసలిలా పద్మనీలోత్పలాయుతా,
హంసకారణ్డవాకీర్ణా పమ్పా సౌగన్ధికాయుతా. 63

ప్ర. అ. ప్రసన్నసలిలానిర్మలమైన ఉదకము గలది, పద్మనీలోత్పలాయుతాపద్మములతోను, నల్లకలవలతోను కూడినది, హంసకారణ్డవాకీర్ణాహంసలతోను, కారండవపక్షులతోను వ్యాప్తమూ, సౌగన్ధికాయుతాఎఱ్ఱని పద్మములతో కూడినదీ అయిన, ఏషాఈ, పమ్పాపంపానది (ప్రకాశించుచున్నది).

తా. నిర్మలమైన ఉదకము గల ఈ పంపాసరస్సు పద్మములతోను, నల్లకలవలతోను, హంసలతోను, కారండవపక్షులతోను, ఎఱ్ఱతామరపూవులతోను ప్రకాశించుచున్నది. 63

మూ. ఏషా తరుణసూర్యాభైః షట్పదాహతకేసరైః,
పఙ్కజైః శోభతే పమ్పా సమన్తాదభిసంవృతా. 64

ప్ర. అ. తరుణసూర్యాభైఃలేత సూర్యుని వంటి కాంతి గల, షట్పదాహత కేసరైఃతుమ్మెదలచేత కొట్టబడిన కింజల్కములు గల, పద్మజైఃపద్మములచేత, సమన్తాత్=అంతటా, అభిసంవృతా=కప్పబడిన, ఏషా పమ్పా=ఈ పంపాసరస్సు, శోభతే = ప్రకాశించుచున్నది.

తా. ఈ పంపాసరస్సులో అంతటా లేత సూర్యుని వంటి కాంతి గల పద్మములు కప్పి ఉన్నవి. వాటి కింజల్కములు తుమ్మెదల రాపిడికి కదలుచున్నవి. అట్టి పద్మాలతో ఈ సరస్సు చాల అందముగా ఉన్నది. 64

మూ. చక్రవాకయుతా నిత్యం చిత్రప్రస్థవనాన్తరా,
మాతఙ్గమృగయూథైశ్చ శోభతే సలిలార్థిభిః. 65

ప్ర. అ. నిత్యమ్=ఎల్లప్పుడు, చక్రవాకయుతా=చక్రవాకపక్షులతో కూడినది, చిత్రప్రస్థవనాన్తరా=చిత్రములైన ప్రదేశములు గల వనమధ్యములు గలది అయిన ఈ పంప, సలిలార్థిభిఃఉదకమును కోరుచున్న, మాతఙ్గమృగయూథైశ్చ =ఏనుగులతోను, లేళ్ల గుంపులతోను, శోభతే= ప్రకాశించుచున్నది.

తా. ఈ పంపానదీతీరమునందలి వనములలో చిత్రములైన ప్రదేశములు ఉన్నవి. దీనిలో సర్వదా చక్రవాకములు నివసించుచున్నవి. ఉదకమును త్రాగుటకై దీనివద్దకు వచ్చు ఏనుగుల గుంపులు, లేళ్ల గుంపులు దీని శోభను ఇనుమడింపచేయుచున్నవి. 65

మూ. పవనాహతవేగాభిరూర్మిభిర్విమలేఽమ్భసి,
పద్మజాని విరాజన్తే తాడ్యమానాని లక్ష్మణ. 66

ప్ర. అ. లక్ష్మణ=లక్ష్మణా! విమలే=నిర్మలమైన, అమ్భసి= ఉదకమునందు, పవనాహతవేగాభిఃవాయువుచేత కొట్టబడిన వేగము గల, ఊర్మిభిఃతరంగముల చేత, తాడ్యమానాని=కొట్టబడుచున్న, పద్మజాని=పద్మములు, విరాజన్తే=ప్రకాశించుచున్నవి.

తా. లక్ష్మణా! నిర్మలమైన ఉదకములోని ఈ పద్మములు గాలికి తగ్గిన వేగము గల తరంగములచేత కొట్టబడినవై చూచుటకు అందముగా ఉన్నవి.

మూ. పద్మపత్రవిశాలాక్షీం సతతం ప్రియపద్మజామ్,
అపశ్యతో మే వైదేహీం జీవితం నాభిరోచతే. 67

ప్ర. అ. పద్మపత్రవిశాలాక్షీమ్=పద్మముల రేకులవలె విశాలములైన నేత్రములు కలది, సతతమ్=ఎప్పుడూ, ప్రియపద్మజామ్=ప్రియమైన పద్మములు గలది అయిన, వైదేహీమ్=సీతను, అపశ్యతఃచూడని, మే=నాకు, జీవితమ్= జీవితము, నాభిరోచతే=ఇష్టమగుటలేదు.

తా. ఎల్లప్పుడూ పద్మములంటే ఇష్టపడే పద్మపత్రవిశాలాక్షియైన సీత కనబడని జీవితము నా కేమాత్రము రుచించుట లేదు. 67

మూ. అహో కామస్య వామత్వం యో గతామపి దుర్లభామ్,
స్మారయిష్యతి కల్యాణీం కల్యాణతరవాదినీమ్. 68

ప్ర. అ. కామస్య=మన్మథునియొక్క, వామత్వమ్=వక్రత్వము, అహో= ఎంత ఆశ్చర్యజనకము! యః=ఏ మన్మథుడు, గతామ్=దూరముగా వెళ్లిపోయినదై, దుర్లభామ్ అపి=పొందుటకు కష్ట మైనదైనను, కల్యాణతరవాదినీమ్=మిక్కిలి మంగళముగా మాటలాడు, కల్యాణీమ్= మంగళప్రదురాలైన సీతను, స్మారయిష్యతి=స్మరింపచేయగలడో (చేయుచున్నాడో).

తా. చాల మంగళకరములైన మాటలు పలికే, మంగళస్వభావము గల ఆ సీత దూరముగా వెళ్లిపోయినది. ఆమె ఇపుడు లభించుట కష్టము. అయినను ఆమెయే నాకు స్మృతికి వచ్చునట్లు చేయుచున్న మన్మథుడు ఎంత వక్రస్వభావుడు! 68

మూ. శక్యో ధారయితుం కామో భవేదభ్యాగతో మయా,
యది భూయో వసన్తో మాం న హన్యాత్పుష్పితద్రుమః. 69

ప్ర. అ. పుష్పితద్రుమః=పుష్పించిన వృక్షములు గల, వసన్తః=వసంతము, భూయః=అధికముగా, న హన్యాద్యది=పీడించకున్నట్లయితే, అభ్యాగతః=వచ్చిన, కామః=మన్మథుడు, మయా=నాచేత, ధారయితుమ్=సహించుటకు, శక్యః=శక్యమై నవాడు.

తా. పుష్పించిన వృక్షములు గల వసంతము నన్ను అధికముగా పీడించకపోయినచో ఈ మన్మథుణ్ణి సహించుటకు శక్యమై ఉండేది. 69

మూ. యాని స్మ రమణీయాని తయా సహ భవన్తి మే,
తాన్యేవారమణీయాని జాయన్తే మే తయా వినా. 70

ప్ర. అ. తయా సహ=సీతతో కూడ, యాని=ఏవి, మే=నాకు, రమణీయాని=సుందరములుగా, భవన్తి స్మ=అయేవో, తాని=అవే, తయా వినా=ఆమె లేకపోవుటచేత, మే=నాకు, అరమణీయాని= అసుందరములు, జాయన్తే=అగుచున్నవి.

తా. సీత దగ్గర ఉన్నప్పుడు ఏ వస్తువులు నాకు చాల అందముగా ఉండేవో, ఆ వస్తువులే ఆమె లేకపోవుటచేత అసుందరములుగా కనబడుచున్నవి.

మూ. పద్మకోశపలాశాని ద్రష్టుం దృష్టిర్హి మన్యతే,
సీతాయా నేత్రకోశాభ్యాం సదృశానీతి లక్ష్మణ. 71

ప్ర. అ. లక్ష్మణ=లక్ష్మణా! సీతాయాఃసీతయొక్క, నేత్రకోశాభ్యామ్=మొగ్గల వంటి నేత్రములతో, సదృశానీతి=సమానమైన వనే కారణమువలన, దృష్టిఃనా దృష్టి, పద్మకోశపలాశాని=పద్మముల మొగ్గల రేకులను, ద్రష్టుమ్=చూచుటకు, మన్యతే=తలచుచున్నది. (కోరుచున్నది.)

తా. లక్ష్మణా! పద్మాల మొగ్గల రేకులు చూడవలె నని నా దృష్టి కోరుచున్నది. ఎందుచేత ననగా అవి సీత నేత్రకోశముల వలె ఉన్నవి. 71

మూ. పద్మ కేసరసంస్పృష్టో వృక్షాన్తరవినిస్సృతః,
నిఃశ్వాస ఇవ సీతాయా వాతి వాయుర్మనోహరః. 72

ప్ర. అ. పద్మ కేసరసంస్పృష్టఃపద్మముల కింజల్కములతో కలిసినది, వృక్షా న్తరవినిఃసృతఃవృక్షమధ్యమునుండి బయలుదేరినది, మనోహరఃమనోహరము, సీతాయాఃసీతయొక్క, నిఃశ్వాసఃఇవనిఃశ్వాసము (ఊపిరిపీల్చుట) వలె ఉన్నది అయిన, వాయుఃవాయువు, వాతివీచుచున్నది.

తా. వృక్షముల మధ్యనుండి బయలుదేరి పద్మముల కింజల్కములను స్పృశించుచు వచ్చుచున్న ఈ వాయువు మనోహరమై, సీత నిఃశ్వాసము వలె ఉన్నది. 72

మూ. సౌమిత్రే పశ్య పమ్పాయా దక్షిణే గిరిసానుషు,
పుష్పితాం కర్ణికారస్య యష్టిం పరమశోభనామ్. 73

ప్ర. అ. సౌమిత్రేలక్ష్మణా! పమ్పాయాఃపంపకు, దక్షిణేదక్షిణమునందు, గిరిసానుషుపర్వతము చరియలయందు, కర్ణికారస్యకర్ణికారవృక్షముయొక్క, పుష్పి తామ్పుష్పించిన, పరమశోభనామ్మిక్కిలి అందముగా ఉన్న, యష్టిమ్కర్రను (కొమ్మను), పశ్యచూడుము.

తా. లక్ష్మణా! పంపకు దక్షిణమున, పర్వతము చరియమీద ఉన్న ఆ కర్ణికారవృక్షము కొమ్మ పుష్పించి ఎంత అందముగా ఉన్నదో చూడుము. 73

మూ. అధికం శైలరాజోఽయం ధాతుభిస్తు విభూషితః,
విచిత్రం సృజతే రేణుం వాయువేగవిఘట్టితమ్. 74

ప్ర. అ. ధాతుభిఃగైరికాదిధాతువులచేత, విభూషితఃఅలంకరించబడిన, అయమ్ఈ, శైలరాజఃపర్వతరాజు, వాయువేగవిఘట్టితమ్వాయువుయొక్క వేగ ముచేత (రాయబడిన) ఎగరగొట్టబడిన, విచిత్రమ్విచిత్రమైన, రేణుమ్రేణువును, అధికమ్అధికముగా, సృజతేసృష్టించుచున్నది.

తా. గైరికాదిధాతువులచేత అలంకరింపబడిన ఈ పర్వతరాజమునుండి వాయువేగముచే ఎగిరి విచిత్రమైన పరాగము అధికముగా బయలుదేరుచున్నది.

మూ. గిరిప్రస్థాస్తు సౌమిత్రే సర్వతః సంప్రపుష్పితైః,
నిష్పత్రైః సర్వతో రమ్యైః ప్రదీప్తా ఇవ కింశుకైః. 75

ప్ర. అ. సౌమిత్రే=లక్ష్మణా! గిరిప్రస్థాః=పర్వతముయొక్క చరియలు, సర్వతః=అంతటా, సంప్రపుష్పితైః=పుష్పించినవి, నిష్పత్రైః= ఆకులు లేనివి అయిన, రమ్యైః=సుందరములైన, కింశుకైః=కింశుకవృక్షములచేత, సర్వతః=అంతటా, ప్రదీప్తాః ఇవ=మండుచున్నట్లు ఉన్నవి.

తా. లక్ష్మణా! పర్వతము చరియలమీద ఉన్న ఈ కింశుకవృక్షములు (మోదుగచెట్లు) ఆకులు లేకుండా మొదటినుండి చివరిదాకా ఎఱ్ఱని పువ్వులతో నిండి ఉండుటచేత, ఈ చరియలు అగ్నిజ్వాలలతో నిండినట్లు ఉన్నవి. 75

మూ. పమ్పాతీరరుహాశ్చేమే సంసిక్తా మధుగన్ధినః,
మాలతీమల్లికాపద్మకరవీరాశ్చ పుష్పితాః. 76

ప్ర. అ. పమ్పాతీరరుహాః =పంపాతీరమునందు మొలచినవి, సంసిక్తాః= తడపబడినవి, మధుగన్ధినః=మకరందముయొక్క సువాసనలు కలవి అయిన, ఇమే=ఈ, మాలతీమల్లికాపద్మకరవీరాశ్చ=మాలతీలతలు, మల్లికాలతలు, పద్మలతలు, కరవీరవృక్షములు కూడ, పుష్పితాః=పుష్పించినవి.

తా. పంపాతీరమునందు మొలచిన, నీటిచే తడపబడుచు, మకరందము సువాసనలతో నిండిన ఈ మాలతీలతలు, మల్లిపొదలు, పద్మలతలు, కరవీరవృక్షములు కూడ బాగుగా పుష్పించినవి. 76

మూ. కేతక్యః సిన్దువారాశ్చ వాసన్త్యశ్చ సుపుష్పితాః,
మాధవ్యో గన్ధపూర్ణాశ్చ కున్దగుల్మాశ్చ సర్వశః. 77

ప్ర. అ. కేతక్యః=మొగలిడొంకలు, సిన్దువారాశ్చ=సిందువారములు, వాసన్త్యశ్చ=వాసంతీలతలు, గన్ధపూర్ణాః =సువాసనతో నిండిన, మాధవ్యః=మాధవీలతలు, కున్దగుల్మాశ్చ=మొల్లపొదలు, సర్వశః=అన్నివైపులా, సుపుష్పితాః=బాగా పుష్పించినవి.

తా. మొగలి డొంకలు, సిందువారములు, వాసంతీలతలు, సువాసనగల మాధవీలతలు, మొల్లపొదలు అంతటా బాగుగా పుష్పించినవి. 77

మూ. చిరిబిల్వా మధూకాశ్చ వఞ్జులా వకులాస్తథా,
చమ్పకాస్తిలకాశ్చైవ నాగవృక్షాశ్చ పుష్పితాః. 78
నీపాశ్చ వరణాశ్చైవ ఖర్జూరాశ్చ సుపుష్పితాః.

ప్ర. అ. చిరిబిల్వాః=చిరిబిల్వవృక్షములు, మధూకాశ్చ=మధూకవృక్షములు, వఞ్జులాః=వంజులవృక్షములు, తథా=మరియు, వకులాః= వకులవృక్షములు, చమ్పకాః= సంపెంగచెట్లు, తిలకాశ్చైవ= తిలకవృక్షములు, నాగవృక్షాశ్చ= నాగవృక్షములు, పుష్పితాః=పుష్పించినవి. నీపాశ్చ=నీపవృక్షములు, వరణాశ్చైవ=వరణవృక్షములు,

ఖర్జూరాశ్చ=ఖర్జూరవృక్షములు, సుపుష్పితాఃబాగుగా పుష్పించినవి.

తా. చిరిబిల్వ - మధూక - వంజుళ - వకుల - చంపక - తిలక - నాగవృక్షములు పుష్పించినవి. నీప - వరణ - ఖర్జూరవృక్షములు కూడ బాగుగా పుష్పించినవి. 78

మూ. పద్మకాశ్చైవ శోభన్తే నీలాశోకాశ్చ పుష్పితాఃl 79
లోధ్రాశ్చ గిరిపృష్ఠేషు సింహకేసరపిఙ్గరాఃl

ప్ర. అ. గిరిపృష్ఠేషు=పర్వతముల పైభాగములందు, పుష్పితాఃపుష్పించిన, పద్మకాశ్చైవ=పద్మకవృక్షములు, నీలాశోకాశ్చ=నీలాశోకవృక్షములు, సింహకేసరపిఙ్గరాఃసింహముల జూలు వలె పింజరవర్ణము గల, లోధ్రాశ్చ= లోధ్రవృక్షములు, శోభన్తే=ప్రకాశించుచున్నవి.

తా. పర్వతము పైభాగములమీద పద్మకవృక్షములు, నీలాశోకవృక్షములు, సింహము జూలు రంగు వంటి రంగు గల లోధ్రవృక్షములు పుష్పించి ఎంతో అందముగా ఉన్నవి. 79

మూ. అఙ్కోలాశ్చ కురణ్టాశ్చ చూర్ణకాఃపారిభద్రకాఃl 80
చూతాఃపాటలయశ్చైవ కోవిదారాశ్చ పుష్పితాఃl
ముచుకున్దార్జునాశ్చైవ దృశ్యన్తే గిరిసానుషుl 81
కేతకోద్దాలకాశ్చైవ శిరీషాఃశింశపా ధవాఃl

ప్ర. అ. అఙ్కోలాశ్చ=అంకోలవృక్షములు, కురణ్టాశ్చ=కురంటవృక్షములు, చూర్ణకాఃచూర్ణకవృక్షములు, పారిభద్రకాఃపారిభద్రకవృక్షములు, చూతాఃచూతవృక్షములు, పాటలయఃపాటలవృక్షములు, కోవిదారాశ్చ=కోవిదారవృక్షములు, ముచుకున్దార్జునాశ్చైవ= ముచుకుందవృక్షములు, అర్జునవృక్షములు, కేతకోద్దాలకాశ్చైవ= కేతకవృక్షములు, ఉద్దాలకవృక్షములు, శిరీషాఃశిరీషవృక్షములు, శింశపాఃశింశపావృక్షములు, ధవాఃధవవృక్షములు, పుష్పితాఃపుష్పించినవై, గిరిసానుషుపర్వతము చరియలయందు, దృశ్యన్తే= చూడబడుచున్నవి.

తా. ఈ పర్వతము చరియలమీద బాగుగా పుష్పించిన అంకోల - కురంట - చూర్ణక - పారిభద్రకవృక్షములు, చూత - పాటల - కోవిదారవృక్షములు, ముచుకుంద - అర్జునవృక్షములు, కేతక - ఉద్దాలక - శింశపా - శిరీష ధవవృక్షములు కనబడుచున్నవి. 80, 81

మూ. శాల్మల్యఃకింశుకాశ్చైవ రక్తాఃకురబకాస్తథా, 82
తినిశా నక్తమాలాశ్చ చన్దనాఃస్యన్దనాస్తథా,
హిన్తాలా స్తిలకాశ్చైవ నాగవృక్షాశ్చ పుష్పితాఃl 83

ప్ర. అ. శాల్మల్యఃబూరుగుచెట్లు, కింశుకాశ్చైవ=కింశుకవృక్షములు,

తథా=మరియు, రక్తాః=ఎఱని, కురబకాః=గోరింటచెట్లు, తినిశాః=తినిశవృక్షములు, నక్తమాలాశ్చ=నక్తమాలవృక్షములు, చన్దనాః=మంచిగంధపు చెట్లు, తథా=మరియు, స్యన్దనాః= స్యందనవృక్షములు, హిన్తాలాః=హింతాలవృక్షములు, తిలకాశ్చైవ= తిలక వృక్షములు, నాగవృక్షాశ్చ=నాగవృక్షములు, పుష్పితాః= పుష్పించినవి.

తా. శాల్మలీ - కింశుక - రక్తకురబక - తినిశ - నక్తమాలా - చందన - స్యందన - హింతాల - తిలక - నాగవృక్షములు కూడ పూసినవి.

మూ. పుష్పితాన్ పుష్పితాగ్రాభిర్లతాభిః పరివేష్టితాన్,
ద్రుమాన్ పశ్యేహ సౌమిత్రే పమ్పాయా రుచిరాన్ బహూన్. 84

ప్ర. అ. సౌమిత్రే=లక్ష్మణా! పుష్పితాన్=పుష్పించినవి, పుష్పితాగ్రాభిః= పుష్పించిన అగ్రభాగములు గల, లతాభిః=లతలచేత, పరివేష్టితాన్= చుట్టుకొనబడినవి, రుచిరాన్=సుందరములు అయిన, పమ్పాయాః= పంపయొక్క, బహూన్=అనేకమైన, ద్రుమాన్=వృక్షములను, ఇహ=ఇక్కడ, పశ్య=చూడుము.

తా. లక్ష్మణా! ఇక్కడ పంపాతీరమునందు పుష్పించిన సుందరములైన అనేకవృక్షములను పుష్పించిన లతలు అల్లుకొని యున్నవి; చూడుము. 84

మూ. వాతవిక్షిప్తవిటపాన్ యథాసన్నాన్ద్రిమానిమాన్,
లతాః సమనువర్తన్తే మత్తా ఇవ వరస్త్రియః. 85

ప్ర. అ. వాతవిక్షిప్తవిటపాన్=గాలిచే కదల్చబడిన కొమ్మలు గల, యథాసన్నాన్=అనుకూల మగునట్లు దగ్గరగా ఉన్న, ఇమాన్ ద్రుమాన్= ఈ వృక్షములను, లతాః=లతలు, మత్తాః=మదించిన, వరస్త్రియః యథా=శ్రేష్ఠమైన స్త్రీలు వలె, సమనువర్తన్తే=దగ్గరగా చేరుచున్నవి.

తా. గాలికి కదలిన కొమ్మలతో ఈ చెట్లు అనుకూలమైన విధమున దగ్గర అగుచుండగా ఈ లతలు ఉత్తమస్త్రీల వలె వాటిని చేరుచున్నవి. 85

మూ. పాదపాత్పాదపం గచ్ఛన్ శైలాచ్ఛైలం వనాద్వనమ్,
వాతి నైకరసాస్వాదసంమోదిత ఇవానిలః. 86

ప్ర. అ. అనిలః=వాయువు, నైకరసాస్వాదసంమోదిత ఇవ= అనేకరసము లను ఆస్వాదించుటచేత ఆనందించుచున్నది వలె, పాదపాత్=ఒక చెట్టునుండి, పాదపమ్=మరొక చెట్టును గూర్చి, శైలాత్=ఒక పర్వతమునుండి, శైలమ్=మరొక పర్వతమును గూర్చి, వనాత్=ఒక వనమునుండి, వనమ్=మరొక వనమును గూర్చి, గచ్ఛన్=వెళ్లుచు, వాతి= వీచుచున్నది.

తా. వాయువు, అనేక విధములైన రసములను ఆస్వాదించుటచే సంతోషించుచున్నదా అన్నట్లు ఒక చెట్టునుండి మరొక చెట్టువైపు, ఒక పర్వతమునుండి మరొక పర్వతమువైపు, ఒక వనమునుండి మరొక వనములోనికి

వీచుచున్నది. 86

మూ. కే చిత్పర్యాప్తకుసుమాః పాదపా మధుగన్ధినః,
కేచిన్ముకులసంవీతాః శ్యామవర్ణా ఇవాబభుః. 87

ప్ర. అ. మధుగన్ధినః=తేనెయొక్క సువాసన గల, కేచిత్=కొన్ని, పాదపాః=వృక్షములు, పర్యాప్త,కుసుమాః=చాలినన్ని (అధికమైన) పుష్పములు గలవి. ముకులసంవీతాః=మొగ్గలతో కూడిన, కేచిత్=కొన్ని, శ్యామవర్ణా ఇవ=నల్లని వర్ణము కలవి వలె, ఆబభుః=ప్రకాశించినవి (ప్రకాశించుచున్నవి).

తా. పువ్వులతో నిండిన కొన్ని వృక్షములు మకరందగంధమును వ్యాపింపచేయుచున్నవి. మొగ్గలతో నిండి యుండుటచే కొన్ని వృక్షములు నల్లగా ఉన్నట్లు కనబడుచున్నవి. 87

మూ. ఇదం మృష్టమిదం స్వాదు ప్రఫుల్లమిద మిత్యపి,
రాగయుక్తో మధుకరః కుసుమే ష్వేవ లీయతే. 88

ప్ర. అ. రాగయుక్తః=అనురాగముతో కూడిన, మధుకరః=తుమ్మెద, ఇదమ్=ఇది, మృష్టమ్=పరిశుద్ధమైనది; ఇదమ్=ఇది, స్వాదు=మధురమైనది; ఇదమ్=ఇది, ప్రఫుల్లమ్=వికసించినది. ఇత్యపి=అని అనుకొనుచు, కుసుమే ష్వేవ=పుష్పములలో, లీయతే=అణగుచున్నది.

తా. తుమ్మెద "ఇది పరిశుద్ధముగా ఉన్నది; ఇది మధురము; ఇది వికసించినది" అని అనుకొనుచు అత్యధికమైన ఆసక్తితో పుష్పాలలో ప్రవేశించుచున్నది. 88

మూ. నిలీయ పునరుత్పత్య సహసాన్యత్ర గచ్ఛతి,
మధులుబ్ధో మధుకరః పమ్పాతీరద్రుమేష్వసౌ. 89

ప్ర. అ. పమ్పాతీరద్రుమేషు=పంపాతీరమునందలి వృక్షములయందు, మధులుబ్ధః=తేనెయందు ఆసక్తిగల, అసౌ=ఈ, మధుకరః= తుమ్మెద, నిలీయ=ఒక పువ్వులో అణగి, పునః=మరల, ఉత్పత్య= ఎగిరి, సహసా=వెంటనే, అన్యత్ర=మరియొక వైపు, గచ్ఛతి= వెళ్లుచున్నది.

తా. పంపాతీరమునందున్న వృక్షములలో, తేనెయందు అత్యాసక్తి గల ఈ తుమ్మెద ఒక పుష్పములో ప్రవేశించి అణగి యుండి, హటాత్తుగా లేచి మరియొక వైపునకు వెళ్లుచున్నది. 89

మూ. ఇయం కుసుమసంఘాతైరుపస్తీర్ణా సుఖాకృతా,
స్వయం నిపతితైర్భూమిః శయనప్రస్తరైరివ. 90

ప్ర. అ.స్వయమ్=స్వయముగా, నిపతితైఃరాలిన, కుసుమసంఘాతైఃః

పుష్పముల సముదాయములచేత, శయనప్రస్తరైరివ=శయనాస్తరణములచేత వలె, ఉపస్తీర్ణా=పరవబడిన, ఇయమ్=ఈ, భూమిః=భూమి, సుఖాకృతా=సుఖకరముగా ఉన్నది.

తా. వాటంత అవే ప్రోగులు ప్రోగులుగా రాలిన పువ్వులు పరచి ఉండుటచేత ఈ భూమి పక్క పరచినట్లు సుఖకరముగా ఉన్నది. 90

మూ. వివిధా వివిధైః పుష్పైస్తైరేవ నగసానుషు,
విస్తీర్ణాః పీతరక్తాభాః సౌమిత్రే ప్రస్తరాః కృతాః. 91

ప్ర. అ. సౌమిత్రే=లక్ష్మణా! నగసానుషు=పర్వతము చరియలయందు, వివిధైః=అనేకవిధములైన,తైః పుష్పైరేవ=ఆ పుష్పములచేతనే, విస్తీర్ణాః=పరవబడిన, వివిధాః=అనేకవిధములైన, ప్రస్తరాః= శిలాఫలకములు, పీతరక్తాభాః= పచ్చని, ఎఱ్ఱని కాంతి గలవిగా, కృతాః= చేయబడినవి.

తా. లక్ష్మణా! పర్వతముల చరియలమీద ఉన్న ఈ శిలాఫలకములు అనేక విధములైన పుష్పములచే కప్పబడి పచ్చని, ఎఱ్ఱని రంగులతో ప్రకాశించునట్లు చేయబడినవి. 91

మూ. హిమాన్తే పశ్య సౌమిత్రే వృక్షాణాం పుష్పసంభవమ్,
పుష్పమాసే హి తరవః సంఘర్షాదివ పుష్పితాః. 92

ప్ర. అ. సౌమిత్రే=లక్ష్మణా! హిమాన్తే=శిశిరర్తువు అంతమునందు, పుష్పమాసే=చైత్రమాసమునందు, వృక్షాణామ్=వృక్షములయొక్క, పుష్పసంభవమ్= పుష్పముల ఉత్పత్తిని, పశ్య=చూడుము. తరవః= ఈ వృక్షములు, సంఘర్షాదివ= సంఘర్షమువలన వలె, పుష్పితాః= పుష్పించినవి.

తా. లక్ష్మణా! హేమంతర్తువు గడచిన పిమ్మట చైత్రమాసములో వృక్షములు ఎట్లు పుష్పించినవో చూడుము. ఈ వృక్షములు ఒకదానితో ఒకటి పోటీపడుచున్నట్లు పుష్పించినవి. 92

మూ. ఆహ్వాయన్త ఇవాన్యోన్యం నగాః షట్పదనాదితాః,
కుసుమోత్తంసవిటపాః శోభన్తే బహు లక్ష్మణ. 93

ప్ర. అ. లక్ష్మణ=లక్ష్మణా! కోసుమోత్తంసవిటపాః=పుష్పములు శిరోభూషణములుగా గల కొమ్మలు గలవి, షట్పదనాదితాః=తుమ్మెదలచేత ధ్వనిం పచేయబడినవి అయిన, నగాః=వృక్షములు, అన్యోన్యమ్= పరస్పరము, ఆహ్వాయన్తః ఇవ=పిలచుకొనుచున్నవి వలె, బహు= అధికముగా, శోభన్తే=ప్రకాశించుచున్నవి.

తా. లక్ష్మణా! పుష్పములతో నిండిన కొమ్మలుగల వృక్షములు, తుమ్మెదల ధ్వనులచేత పరస్పరము మాటలాడుకొనుచున్నట్లు ఉన్నవి. 93

మూ. ఏష కారణ్డవః పక్షీ విగాహ్య సలిలం శుభమ్,
రమతే కాన్తయా సార్ధం కామముద్దీపయన్నివ. 94

ప్ర. అ. ఏషః=ఈ, కారణ్డవః పక్షీ=కారండవపక్షి, శుభమ్= ఉత్తమమైన, సలిలమ్=నీటిని, విగాహ్య=ప్రవేశించి, కామమ్= కామమును, ఉద్దీపయన్నివ=ఉద్దీపింప చేయుచున్నదా అన్నట్లు, కాన్తయా సార్ధమ్=ప్రియురాలితో కూడ, రమతే=క్రీడించుచున్నది.

తా. ఈ కారండవపక్షి శుభ్రమైన నీటిలో మునిగి, చూచేవారికి కామమును ఉద్దీపింపచేయుచున్నదా అన్నట్లు ప్రియురాలితో క్రీడించుచున్నది.

మూ. మన్దాకిన్యాస్తు యదిదం రూపమేవం మనోరమమ్,
స్థానే జగతి విఖ్యాతా గుణాస్తస్యా మనోరమాః. 95

ప్ర. అ. ఏవమ్=ఇట్లు, మనోరమమ్=మనోహరమైన, యత్=ఏ, ఇదమ్=ఈ, రూపమ్=పంపారూపము గలదో, అది, మన్దాకిన్యాః= మందాకినిది; తస్యాః=ఆ పంప యొక్క, మనోరమాః=మనోహరములైన, గుణాః=గుణములు, జగతి=జగత్తునందు, విఖ్యాతాః= ప్రసిద్ధమైనవి. స్థానే=యుక్తము.

తా. ఈ విధముగా మనోహరమైన రూపము మందాకినికి ఉన్నది. అందుచేతనే ఈ పంపకు సంబంధించిన మనోహరములైన గుణములు జగత్తులో ప్రసిద్ధి చెందినవి. 95

మూ. యది దృశ్యేత సా సాధ్వీ యది చేహ వసేమహి,
స్పృహయేయం న శక్రాయ నాయోధ్యాయై రఘూత్తమ. 96

ప్ర. అ. రఘూత్తమ=లక్ష్మణా! సాధ్వీ=మంచి స్వభావము గల, సా=ఆ సీత, దృశ్యేత యది=చూడబడినట్లయితే, ఇహ=ఇక్కడనే, వసేమహి యది=మనము నివసించినట్లయితే, శక్రాయ=దేవేంద్రత్వమునకు, న స్పృహయేయమ్=అభిలషించను, అయోధ్యాయై=అయోధ్యకొరకు, న=అభిలషించను.

తా. లక్ష్మణా! ఉత్తమురాలైన ఆ సీత కనబడినట్లయితే, మన మందరము ఇక్కడనే నివసించగలుగుతే నాకు దేవేంద్రపదవి కూడ అక్కరలేదు. అయోధ్యకు తిరిగి వెళ్లవలె నని కూడ కోరను. 96

మూ. నహ్యేవం రమణీయేషు శాద్వలేషు తయా సహ,
రమతో మే భవేచ్చిన్తా న స్పృహాన్యేషు వా భవేత్. 97

ప్ర. అ. హి=ఎందువలన అనగా, ఏవమ్=ఈ విధముగా, రమణీయేషు=. సుందరములైన, శాద్వలేషు=పచ్చిక బీడులందు, తయా సహ=ఆ సీతతో కూడ,

రమతః=క్రీడించుచున్న, మే=నాకు, చిన్తా=విచారము, న భవేత్=కలుగదు. అన్యేషు=ఇతరవస్తువులయందు, స్పృహా వా= ఆసక్తి కూడ, న భవేత్=కలుగదు.

తా. ఎందువలన అనగా, ఇంత అందమైన ఈ పచ్చికబీళ్లమీద ఆమెతో విహరించ కలిగినచో నాకు మరొక చింత ఏమీ ఉండదు. ఇతర వస్తువుల మీద ఆసక్తి కూడ ఉండదు. 97

మూ. అమీ హి వివిధైః పుష్పైస్తరవో వివిధచ్ఛదాః,
కాననేఽస్మిన్వినా కాన్తాం చిన్తాముత్పాదయన్తి మే. 98

ప్ర. అ. వివిధచ్ఛదాః=అనేకవిధములైన ఆకులు గల, అమీ=ఈ, తరవః=వృక్షములు, వివిధైః=అనేకవిధములైన, పుష్పైః= పుష్పములతో, అస్మిన్=ఈ, కాననే=అడవియందు, కాన్తాం వినా= ప్రియురాలు లేకుండుటచే, మే=నాకు, చిన్తామ్=దుఃఖమును, ఉత్పాదయన్తి=పుట్టించుచున్నవి.

తా. ఈ అరణ్యములో, అనేకవిధములైన పత్రములతోను, పుష్పములతోను నిండిన వృక్షములు, సీత దగ్గర లేని నాకు దుఃఖమును కలిగించుచున్నవి.

మూ. పశ్య శీతజలాం చేమాం సౌమిత్రే పుష్కరాయుతామ్,
చక్రవాకానుచరితాం కారణ్డవనిషేవితామ్. 99

ప్ర. అ. సౌమిత్రే=లక్ష్మణా! శీతజలామ్=చల్లని ఉదకము గలది, పుష్కరాయుతామ్=పద్మములతో కూడినది, చక్రవాకానుచరితామ్= చక్రవాకపక్షులచేత సంచరింపబడినది, కారణ్డవనిషేవితామ్= కారండవపక్షులచేత సేవింపబడినది అయిన, ఇమామ్=ఈ పంపను, పశ్య= చూడుము.

తా. లక్ష్మణా! చల్లని జలము గల ఈ పంపానది పద్మములతో నిండినదై, చక్రవాకపక్షులు, కారండవపక్షులు సంచరించుచుండగా ఎంత అందముగా ఉన్నదో చూడుము. 99

మూ. ప్లవైః క్రౌఞ్చైశ్చ పంపూర్ణాం మహామృగనిషేవితామ్,
అధికం శోభతే పమ్పా వికూజద్భిర్విహఙ్గమైః. 100

ప్ర. అ. ప్లవైః=ప్లవపక్షులతోను, క్రౌఞ్చైశ్చ=క్రౌంచపక్షులతోను, సంపూర్ణామ్=నిండినది, మహామృగనిషేవితామ్=మహామృగములచేత సేవింపబడినది అయిన పంపను (చూడుము). వికూజద్భిః=ధ్వనిచేయుచున్న, విహఙ్గమైః=పక్షులతో, పమ్పా=పంపాసరస్సు, అధికమ్= అధికముగా, శోభతే=శోభించుచున్నది.

తా. ఈ పంపాసరస్సు ప్లవములు, క్రౌంచములు అను పక్షులతో నిండి ఉన్నది. మహామృగములు జలము నిమిత్తము దీనిని సేవించుచున్నవి. ఇది పక్షుల ధ్వనులచేత చాల మనోహరముగా ఉన్నది. 100

మూ. దీపయన్తీవ మే కామం వివిధా ముదితా ద్విజాః,
శ్యామాం చన్ద్రిముఖీం స్మృత్వా ప్రియాం పద్మనిభేక్షణామ్. 101

ప్ర. అ.ముదితాఃఆనందముతో ఉన్న, వివిధాఃఅనేకవిధములైన, ద్విజాఃపక్షులు, శ్యామామ్యౌవనమధ్యమునం దున్నది, చన్ద్రిముఖీమ్చంద్రుని వంటి ముఖము కలది, పద్మనిభేక్షణామ్ పద్మములతో సమానమైన నేత్రములు గలది అయిన, ప్రియామ్ ప్రియురాలిని, స్మృత్వాస్మరించి (స్మరింపజేసి), మేనాయొక్క, కామమ్కామమును, దీపయన్తీవప్రజ్వలింపచేయుచున్నట్లు ఉన్నవి.

తా. ఇక్కడ ఆనందముగా ఉన్న ఈ అనేకవిధములైన పక్షులు, యౌవనమధ్యమునందున్న, చంద్రుని వంటి ముఖము, పద్మము వంటి నేత్రములు గల నా ప్రియురాలిని స్మరింపచేసి నా కామమును ఉద్దీపింపచేయుచున్నట్లున్నవి.

మూ. పశ్య సానుషు చిత్రేషు మృగీభిః సహితాన్ మృగాన్,
మాం పునర్మృగశాబాక్ష్యా వైదేహ్యా విరహీకృతమ్. 102
వ్యథయన్తీవ మే చిత్తం సంచరన్త స్తతస్తతః.

ప్ర. అ. చిత్రేషుచిత్రములైన, సానుషుచరియలయందు, మృగీభిఃఆడ లేళ్లతో, సహితాన్కూడిన, మృగాన్లేళ్లను, పశ్యచూడుము. తతస్తతఃఇటు అటు, సంచరన్తఃసంచరించుచున్నవై, మృగశాబాక్ష్యాలేడిపిల్ల కళ్లవంటి కళ్లు గల , వైదేహ్యాసీతతో, విరహీకృతమ్లేనివాడుగా (దూరము) చేయబడిన, మామ్ననున్ను, పునఃమరల, వ్యథయన్తీవ బాధించుచున్నట్లున్నవి. మేనాయొక్క, చిత్తమ్చిత్తమును, (పీడించుచున్నట్లున్నవి).

తా. చిత్రములైన చరియల మీద ఆడ లేళ్లతో కలసి ఉన్న ఈ లేళ్లను చూడుము. ఇటు అటు సంచరించుచున్న ఈ లేళ్లు లేడిపిల్ల కళ్లవంటి కళ్లు గల సీతకు దూరమైన నా మనస్సుకు ఇంకా బాధ కలిగించుచున్నవి. 102

మూ. అస్మిన్ సానుని రమ్యే హి మత్తద్విజగణాకులే, 103
పశ్యేయం యది తాం కాన్తాం తతః స్వస్తి భవేన్మమ.

ప్ర. అ. రమ్యేరమ్యము, మత్తద్విజగణాకులేమదించిన పక్షుల గుంపు లతో వ్యాకులముగా ఉన్నదీ అయిన, అస్మిన్ఈ , సానుని= చరియయందు, తామ్ఆ, కాన్తామ్ప్రియురాలిని, పశ్యేయం యది =నేను చూడగలిగినట్లయితే, మమనాకు, స్వస్తిక్షేమము, భవేత్అగును.

తా. మదించిన పక్షుల గుంపులతో వ్యాకులమై రమ్యముగా ఉన్న ఈ పర్వతము చరియ మీద నాకు సీత కనబడినచో నాకు క్షేమ మగును.103

మూ. జీవేయం ఖలు సౌమిత్రే మయా సహ సుమధ్యమా, 104
సేవేత యది వైదేహీ పమ్పాయాః పవనం శుభమ్.

ప్ర. అ. సౌమిత్రే=లక్ష్మణా! సుమధ్యమా=మంచి నడుము గల, వైదేహీ=సీత, మయా సహ=నాతో కూడ, పమ్పాయాః= పంపాసరస్సుయొక్క, శుభమ్=మంగళకరమైన, పవనమ్=వాయువును, సేవేత యది =సేవించినట్లయితే, జీవేయం ఖలు=జీవించగలను కదా!

తా. లక్ష్మణా! అందమైన నడుము గల సీత నాతో కలిసి శుభమైన ఈ పంపాసరఃపవనమును సేవించినచో నేను జీవించగలుగుదును. 104

మూ. పద్మసౌగన్ధికవహం శివం శోకవినాశనమ్, 105
ధన్యా లక్ష్మణ సేవన్తే పమ్పాయా వనమారుతమ్.

ప్ర. అ. లక్ష్మణ=లక్ష్మణా! పద్మసౌగన్ధికవహమ్=పద్మములయొక్క, ఎఱ్ఱపద్మములయొక్క సువాసనను మోసికొని వచ్చుచున్నది, శివమ్= మంగళప్రదము, శోకవినాశనమ్=శోకమును నశింపచేయునది అయిన, పమ్పాయాః=పంపయొక్క, వనమారుతమ్=వనముయొక్క వాయువును, ధన్యాః=అదృష్టవంతులు, సేవన్తే=సేవింతురు.

తా. లక్ష్మణా! పంపావనమునుండి వీచుచున్న ఈ వాయువు మంగళకరమై, పద్మముల సువాసనను, ఎఱ్ఱపద్మముల సువాసనను మోసికొని వచ్చుచు శోకమును తొలగించుచున్నది. దీనిని సేవించువారు అదృష్టవంతులు.

మూ. శ్యామా పద్మపలాశాక్షీ ప్రియా విరహితా మయా, 106
కథం ధారయతి ప్రాణాన్వివశా జనకాత్మజా.

ప్ర. అ. శ్యామా=యౌవనమధ్యమునం దున్నది, పద్మపలాశాక్షీ= పద్మపత్రముల వంటి నేత్రములు కలది, ప్రియా=నా ప్రియురాలు అయిన, జనకాత్మజా=సీత, మయా=నాతో, విరహితా=శూన్యురాలై, వివశా=వివశురాలై, (తన వశములో తానే లేనిదై) ప్రాణాన్= ప్రాణములను, కథమ్=ఎట్లు, ధారయతి=ధరించునో!

తా. యౌవనమధ్యమునం దున్నది, పద్మపత్రముల వంటి నేత్రములు కలది, నా ప్రియురాలు, వివశురాలు అయిన సీత నేను దగ్గర లేని సమయమునందు ప్రాణములను ఎట్లు ధరించునో! 106

మూ. కిం ను వక్ష్యామి ధర్మజ్ఞం రాజానం సత్యవాదినమ్, 107
జనకం పృష్టసీతం తం కుశలం జనసంసది.

ప్ర. అ. జనసంసది=జనుల సమూహమునందు, పృష్టసీతమ్=అడగబడిన సీత గల , ధర్మజ్ఞమ్=ధర్మవేత్తయైన, సత్యవాదినమ్=సత్యమునే పలుకు,

రాజానమ్=రాజైన, జనకమ్=జనకుని గూర్చి, కిం ను= ఏమి, కుశలమ్=కుశలమును, వక్ష్యామి=చెప్పగలను?

తా. ధర్మవేత్త, సత్యమునే పలుకువాడు అయిన జనకమహారాజు జనుల సమక్షమునందు సీతను గూర్చి ప్రశ్నించగా ఆతనికి కుశలవార్తను ఏమని చెప్పగలను? 107

మూ. యా మామనుగతా మన్దం పిత్రా ప్రస్థాపితం వనమ్, 108
సీతా ధర్మం సమాస్థాయ క్వ ను సా వర్తతే ప్రియా.

ప్ర. అ. పిత్రా=తండ్రిచేత, వనమ్=వనమును గూర్చి, ప్రస్థాపితమ్=పంపబడిన, మన్దమ్=భాగ్యహీనుడనైన, మామ్=నన్ను, యా= ఎవతె, ధర్మమ్=ధర్మమును, ఆస్థాయ=అవలంబించి, అనుగతా= అనుసరించి వచ్చినదో, సా=అట్టి, ప్రియా=ప్రియురాలైన, సీతా=సీత, క్వ=ఎక్కడ, వర్తతే ను=ఉన్నదో.

తా. తండ్రిచే వనమునకు పంపివేయబడిన భాగ్యవిహీనుడనైన నన్ను, ప్రియురాలైన ఏ సీత, ధర్మమును పాటించుచు అనుసరించి వచ్చినదో అట్టి సీత ఎక్కడ ఉన్నదో! 108

మూ. తయా విహీనః కృపణః కథం లక్ష్మణ ధారయే, 109
యా మా మనుగతా రాజ్యాద్భ్రిష్టం విహతచేతసమ్.

ప్ర. అ. లక్ష్మణ=లక్ష్మణా! రాజ్యాత్=రాజ్యమునుండి, భ్రష్టమ్=భ్రష్టుడను, విహతచేతసమ్=కొట్టబడిన మనస్సు కలవాడను అయిన, మామ్=నన్ను, యా=ఎవతె, అనుగతా=అనుసరించి వచ్చినదో, తయా=అట్టి సీతతో, విహీనః=హీనుడనై, కృపణః=దీనుడనై, కథమ్=ఎట్లు, ధారయే=జీవింతును?

తా. లక్ష్మణా! రాజ్యభ్రష్టుడనై, బుద్ధివిహీనుడనైన నన్ను అనుసరించి అరణ్యమునకు వచ్చిన సీత లేకుండా దీనుడనైన నేను ఎట్లు జీవించగలను?

మూ. తచ్చార్వఞ్చితపద్మాక్షం సుగన్ధి శుభమవ్రణమ్, 110
అపశ్యతో ముఖం తస్యాः సీదతీవ మతిర్మమ.

ప్ర. అ. తస్యాः=ఆమెయొక్క, చారు=సుందరము, అఞ్చితపద్మాక్షమ్=సుందరమైన పద్మముల వంటి నేత్రములు గలది, సుగన్ధి=మంచి సువాసన గలది, శుభమ్=మంగళప్రదము, అవ్రణమ్=గాయములు లేనిది అయిన, తత్=ఆ, ముఖమ్=ముఖమును, అపశ్యతః=చూడని, మమ=నాయొక్క, మతిః=బుద్ధి, సీదతీవ=క్రుంగి పోవుచున్నట్లున్నది.

తా. ఆమె ముఖము చాల సుందరమైనది. అందమైన పద్మముల వంటి నేత్రములు గలది. మంచి సువాసన గలది. మంగళప్రదమైనది. స్నిగ్ధమైనది.

అట్టి ముఖమును చూడజాలని నా మనస్సు క్రుంగిపోవుచున్నది. 110

మూ. స్మితహాస్యాన్తరయుతం గుణవన్మధురం హితమ్, 111
వైదేహ్యా వాక్యమతులం కదా శ్రోష్యామి లక్ష్మణ.

ప్ర. అ. లక్ష్మణ=లక్ష్మణా! సీతాయాఃసీతయొక్క, స్మితహాస్యాన్తరయుతమ్=చిరునవ్వుతోను, పరిహాసముతోను మధ్యయందు కూడినది, గుణవత్=గుణములు గలది, మధురమ్=మధురము, హితమ్=హితము, అతులమ్=సాటి లేనిది అయిన, వాక్యమ్= వాక్యమును, కదా=ఎప్పుడు, శ్రోష్యామి=వినగలనో!

తా. లక్ష్మణా! సీత చిరునవ్వు నవ్వుచు, మధ్య మధ్య వినోదము కొరకై పరిహాసము చేయుచు మంచి గుణములు గల హితమైన సాటి లేని మాటలు మధురముగా మాటలాడుచుండెడిది. అట్టి ఆ మాటలు ఎప్పుడు విందునో కదా! 111

మూ. ప్రాప్య దుఃఖం వనే శ్యామా మాం మన్మథవికర్శితమ్, 112
నష్టదుఃఖేవ హృష్టేవ సాధ్వీ సాధ్వభ్యభాషత.

ప్ర. అ. శ్యామా=యౌవనమధ్యస్థురాలైన, సాధ్వీ= ఉత్తమగుణసంపన్నురాలైన ఆ సీత, వనే=వనమునందు, దుఃఖమ్= దుఃఖమును, ప్రాప్య=పొంది, నష్టదుఃఖేవ=పోయిన దుఃఖము కలది వలె, హృష్టేవ=ఆనందించినది వలె, మన్మథ వికర్శితమ్= మన్మథునిచేత పీడింపబడిన, మామ్=నన్ను గూర్చి, సాధు=బాగుగా, అభాషత=పలికెడిది.

తా. యౌవనమధ్యస్థురాలైన ఆ సాధ్వి అడవిలో కష్టము లనుభవించుచున్నా ఏ కష్టములూ లేనిది వలె, ఆనందించుచున్నది వలె ప్రవర్తించుచు, మన్మథపీడితుడనైన నాతో మంచి మాటలు మాటలాడుచుండెడిది. 112

మూ. కిం ను వక్ష్యామ్యయోధ్యాయాం కౌసల్యాం వా నృపాత్మజ, 113
క్వ సా స్నుషేతి పృచ్ఛన్తీం కథం చాపి మనస్వినీమ్.

ప్ర. అ. నృపాత్మజ=రాజకుమారా! అయోధ్యాయామ్=అయోధ్యలో, సా=ఆ, స్నుషా=కోడలు, క్వ=ఎక్కడ? కథమ్= ఎట్లున్నది? ఇతి=అని, పృచ్ఛన్తీమ్=అడుగుచున్న, మనస్వినీమ్=ఉత్తమమైన మనస్సు గల, కౌసల్యామ్=కౌసల్యను గూర్చి, కిం ను=ఏమి, వక్ష్యామి=చెప్పెదను?

తా. లక్ష్మణా! నేను అయోధ్యకు వెళ్లిన పిమ్మట "నా కోడలు ఎక్కడ? ఎట్లు ఉన్నది?" అని నా తల్లి యైన ఉత్తమమనస్సు గల కౌసల్య ప్రశ్నించగా ఏమని చెప్పుదును? 113

మూ. గచ్ఛ లక్ష్మణ పశ్య త్వం భరతం భ్రాతృవత్సలమ్, 114
న హ్యహం జీవితు శక్త స్తామృతే జనకాత్మజామ్.

ప్ర. అ. లక్ష్మణ=లక్ష్మణా! త్వమ్=నీవు, గచ్ఛ=వెళ్లుము. భ్రాతృవత్స లమ్=సోదరులపై ప్రేమ గల, భరతమ్=భరతుని, పశ్య=చూడుము. అహమ్=నేను, తాం జనకాత్మజామ్ ఋతే= ఆ సీత లేకుండా, జీవితుమ్=జీవించుటకు, న శక్తఃహి=సమర్థుడను కాను కదా.

తా. లక్ష్మణా! నీవు సోదరులపై ప్రేమ గల ఆ భరతుని వద్దకు వెళ్లుము. ఆ సీత లేకుండా నేను జీవించజాలను. 114

మూ. ఇతి రామం మహాత్మానం విలపన్త మనాథవత్, 115
ఉవాచ లక్ష్మణో భ్రాతా వచనం యుక్తమవ్యయమ్.

ప్ర. అ. ఇతి=ఇట్లు, అనాథవత్=అనాథుడు వలె, విలపన్తమ్= విలపించుచున్న, మహాత్మానమ్=మహాత్ముడైన, రామమ్=రాముణ్ణి గూర్చి, భ్రాతా=సోదరుడైన, లక్ష్మణఃలక్ష్మణుడు, యుక్తమ్= యుక్తము, అవ్యయమ్=వికారములు లేనిది అయిన, వచనమ్= వచనమును, అబ్రవీత్=పలికెను.

తా. మహాత్ముడైన రాముడు ఈ విధముగ రక్షకు లెవ్వరూ లేనివాడు వలె విలపించుచుండగా, సోదరుడైన లక్ష్మణుడు, యుక్తము, దోషరహితము అయిన వాక్యము పలికెను. 115

మూ. సంస్తమ్భ రామ భద్రం తే మా శుచఃపురుషోత్తమ, 116
నేదృశానాం మతిర్మన్దా భవత్యకలుషాత్మనామ్.

ప్ర. అ. పురుషోత్తమ=పురుషులలో శ్రేష్ఠుడవైన, రామ=రామా! సంస్తమ్భ=నిలద్రొక్కుకొనుము, తే=నీకు, భద్రమ్=క్షేమ మగు గాక. మా శుచఃదుఃఖించకుము. ఈదృశానామ్=ఇట్టి, అకలుషాత్మనామ్=కలుషము కాని హృదయము కలవారికి, మన్దా= మందమైన, మతిఃబుద్ధి, న భవతి=కాదు.

తా. పురుషులలో ఉత్తముడ వైన రామా! ధైర్యము తెచ్చికొనుము. నీకు మంగళ మగు గాక. నీవంటి నిర్మలమైన బుద్ధి కలవారి బుద్ధి మందము కాకూడదు. 116

మూ. స్మృత్వా వియోగజం దుఃఖం త్యజ స్నేహం ప్రియే జనే, 117
అతిస్నేహపరిష్వఙ్గాద్వర్తిరార్ద్రాపి దహ్యతే.

ప్ర. అ. వియోగజమ్=వియోగమువలన కలిగిన, దుఃఖమ్=దుఃఖ మును, స్మృత్వా=స్మరించి, ప్రియే=ప్రియమైన, జనే= జనుని విషయమునందు, స్నేహమ్= స్నేహమును, త్యజ= విడిచిపెట్టుము. అతిస్నేహపరిష్వఙ్గాత్=మిక్కిలి

స్నేహముతో (తైలముతో) సంబంధమువలన, ఆర్ద్రాి=నీటికి తడిసిన, వర్తిరపి=వత్తి కూడ, దహ్యతే= కాల్చివేయబడును.

తా. ప్రియులైన వ్యక్తుల వియోగమువలన దుఃఖము కలుగు నను విషయమును గుర్తు ఉంచుకొని, ప్రియజనమునం దున్న గాఢస్నేహమును విడిచి పెట్టుము. ఎక్కువ తైలముతో సంబంధము కలిగినచో నీటికి తడిసిన వత్తి కూడ మండిపోవును. 117

మూ. యది గచ్ఛతి పాతాలం తతోఽభ్యధికమేవ వా, 118
పర్వథా రావణస్తావన్న భవిష్యతి రాఘవ.

ప్ర. అ. రాఘవ=రామా! రావణఃి=రావణుడు, పాతాలమ్= పాతాలలోక మునుగాని, తతఃి=దానికంటె, అభ్యధికమేవ వా = అధికమైన లోకమును గాని, గచ్ఛతి యది=వెళ్లినను, పర్వథా= అన్నివిధములా, న భవిష్యతి తావత్=జీవించడు.

తా. రామా! రావణుడు పాతాలములో దాగినా, ఇంకా అంతకంటె లోతైన లోకములో దాగినా, జీవించుట పర్వథా అసంభవము. 118

మూ. ప్రవృత్తిర్లభ్యతాం తావత్తస్య పాపస్య రక్షసఃి, 119
తతో హాస్యతి వా సీతాం నిధనం వా గమిష్యతి.

ప్ర. అ. పాపస్య=పాపాత్ముడైన, తస్య రక్షసఃి=ఆ రాక్షసునియొక్క, ప్రవృత్తిఃి=వార్త, లభ్యతాం తావత్=పొందబడుగాక. తతఃి=అటు పిమ్మట, సీతాం వా =సీతనైనా, హాస్యతి=విడువగలడు, నిధనం వా=మరణమునైనా, గమిష్యతి=పొందగలడు.

తా. ముందుగా ఆ పాపాత్ముడైన రాక్షసుని జాడ తెలుసుకొందాము. పిమ్మట ఆతడు సీతనైనా విడువ వలె, లేదా మరణమునైనా పొందవలె. 119

మూ. యది యాతి దితేర్గర్భం రావణఃి సహ సీతయా, 120
తత్రాప్యేవం హనిష్యామి న చేద్దాస్యతి మైథిలీమ్.

ప్ర. అ. రావణఃి=రావణుడు, సీతయా సహ=సీతతో కూడ, దితేఃి= దితియొక్క, గర్భమ్=గర్భమును, యాతి యది=పొందినను, మైథిలీమ్=సీతను, న దాస్యతి చేత్=ఇవ్వకపోయినచో, తత్రాపి= అక్కడ కూడ, ఏనమ్=వీనిని, హనిష్యామి=చంపెదను.

తా. రావణుడు సీతతో కలిసి దితిగర్భములో ప్రవేశించి దాగినా కూడ, ఆతడు సీతను ఇవ్వకపోయినచో, అక్కడ కూడ ఆతనిని చంపెదను. 120

మూ. స్వాస్థ్యం భద్రం భజస్వార్య త్యజ్యతాం కృపణా మతిః, 121
అర్థో హి నష్టకార్యార్థైర్నాయత్నేనాధిగమ్యతే.

ప్ర. అ. ఆర్య=పూజ్యుడా! భద్రమ్=క్షేమకరమైన, స్వాస్థ్యమ్= స్వస్థతను, భజస్వ=పొందుము. కృపణా=దీనమైన, మతిః= బుద్ధి, త్యజ్యతామ్=విడవబడుగాక. నష్టకార్యార్థైః=నష్టమైన కార్యప్రయోజనము గలవారిచేత, అర్థః=ఆ విషయము, అయత్నేన= ప్రయత్నము లేకుండగా, నాధిగమ్యతే హి=పొందబడదు కదా.

తా. పూజ్యుడా! క్షేమకరమైన మనఃస్వాస్థ్యమును (ధైర్యమును) అవలం బించుము. దీనమైన బుద్ధిని విడిచిపెట్టుము. కార్యరూపమైన ప్రయోజనమును పోగొట్టుకొన్నవారు ప్రయత్నము చేయకుండా మరల దానిని పొంద జాలరు గదా. 121

మూ. ఉత్సాహో బలవా నార్య నాస్త్యుత్సాహాత్పరం బలమ్, 122
సోత్సాహస్య హి లోకేషు న కించిదపి దుర్లభమ్.

ప్ర. అ. ఆర్య=పూజ్యుడా! ఉత్సాహః=ఉత్సాహము, బలవాన్= బలము గలది. ఉత్సాహాత్=ఉత్సాహముకంటె, పరమ్=శ్రేష్ఠమైన, బలమ్=బలము, నాస్తి=లేదు. సోత్సాహస్య=ఉత్సాహముతో కూడినవానికి, లోకేషు=లోకములలో, కించిదపి=ఏదీ, దుర్లభమ్= దుర్లభమైనది, నాస్తి=లేదు.

తా. పూజ్యుడా! ఉత్సాహము చాల బలము గలది. ఉత్సాహమును మించిన బలము వేరొకటి లేదు. ఉత్సాహవంతునకు ఈ లోకములలో లభించనిది ఏదీ లేదు. 122

మూ. ఉత్సాహవన్తః పురుషా నావసీదన్తి కర్మసు, 123
ఉత్సాహమాత్రమాశ్రిత్య ప్రతిలప్స్యామ జానకీమ్.

ప్ర. అ. ఉత్సాహవన్తః=ఉత్సాహము గల, పురుషాః=పురుషులు, కర్మసు=పనులయందు, నావసీదన్తి=క్షీణించరు. ఉత్సాహమాత్రమ్=ఉత్సాహమునే, ఆశ్రిత్య=ఆశ్రయించి, జానకీమ్=సీతను, ప్రతిలప్స్యామ=పొందెదము.

తా. ఉత్సాహవంతులకు ఏ పనులలోను ఓటమి ఉండదు. అందుచేత ఉత్సాహమును పెంచుకొని సీతను మరల పొందుటకు ప్రయత్నించెదము.123

మూ. త్యజ్యతాం కామవృత్తత్వం శోకం సంన్యస్య పృష్ఠతః, 124
మహాత్మానం కృతాత్మానమాత్మానం నావబుధ్యసే.

ప్ర. అ. శోకమ్=దుఃఖమును, పృష్ఠతః సంన్యస్య=వెనుకకు ఉంచి, కామవృత్తత్వమ్=కామపరాధీనత్వము, త్యజ్యతామ్= విడువబడుగాక. మహాత్మానమ్=మహాత్ముడవు, కృతాత్మానమ్= నిగ్రహించుకొనబడిన మనస్సు కలవాడవు

అయిన, ఆత్మానమ్=నిన్ను గూర్చి, నావబుధ్యసే=తెలుసుకొనకున్నావు.

తా. శోకమును వెనుకకు నెట్టివేయుము. కామపరాధీనత్వమును విడిచి పెట్టుము. మనోనిగ్రహవంతుడ వైన నీవు ఎంతటి మహాత్ముడవో గుర్తింప జాలకున్నావు. 124

మూ. ఏవం సంబోధితస్తేన శోకోపహతచేతనః, 125
త్యజ్య శోకం చ మోహం చ రామో ధైర్యముపాగమత్.

ప్ర. అ. శోకోపహతచేతనః=శోకముచేత పీడించబడిన బుద్ధి గల, రామః=రాముడు, తేన=ఆతనిచేత, ఏవమ్=ఇట్లు, సంబోధితః= బోధింపబడినవాడై, శోకం చ =శోకమును, మోహం చ=మోహమును, త్యజ్య=విడచి, ధైర్యమ్=ధైర్యమును, ఉపాగమత్=పొందెను.

తా. శోకముచేత బుద్ధివ్యాకులత చెందిన రాముడు లక్ష్మణుని బోధను విని, శోకమును, మోహమును విడచి, ధైర్యమును పొందెను. 125

మూ. సోఽభ్యతిక్రామదవ్యగ్ర స్తామచిన్త్యపరాక్రమః, 126
రామః పమ్పాం సురుచిరాం రమ్యాం పారిప్లవద్రుమామ్.

ప్ర. అ. అచిన్త్యపరాక్రమః=ఊహింప శక్యము కాని పరాక్రమము గల, సః రామః=ఆ రాముడు, అవ్యగ్రః=దిగులు లేనివాడై, సురుచిరామ్=చాల అందమైనది, రమ్యామ్=చిత్తమునకు ఆహ్లాదము కలిగించునది, పారిప్లవద్రుమామ్=గాలికి కదలుచున్న వృక్షములు కలది అయిన, పమ్పామ్=పంపాసరస్సును, అభ్యతిక్రామత్=అతిక్రమించెను.

తా. ఊహింప శక్యము కాని పరాక్రమము గల రాముడు దిగులు విడచి, సుందరము, ఆనందజనకము, చుట్టూ కదలుచున్న వృక్షములు కలది అయిన ఆ పంపను దాటి వెళ్ళెను. 126

మూ. నిరీక్షమాణః సహసా మహాత్మా
సర్వం వనం నిష్ఠురకన్దరం చ,
ఉద్విగ్నచేతాః సహ లక్ష్మణేన
విచార్య దుఃఖోపహతః ప్రతస్థే. 127

ప్ర. అ. మహాత్మా=మహాత్ముడైన రాముడు, సర్వమ్=సమస్తమైన, వనమ్=వనమును, నిష్ఠురకన్దరం చ=సెలయేళ్లను గుహలను, నిరీక్షమాణః=చూచుచు, ఉద్విగ్నచేతాః=దిగులు చెందిన మనస్సు కలవాడై, లక్ష్మణేన సహ=లక్ష్మణునితో కూడ, విచార్య=ఆలోచించి, దుఃఖోపహతః=దుఃఖముచేత కొట్టబడినవాడై, సహసా=వెంటనే, ప్రతస్థే=ప్రయాణమాయెను.

తా. మహాత్ముడైన రాముడు ఆ వనము నంతను, సెలయేళ్లను, పర్వతగుహలను చూచుచు (వెదకుచు), మనస్సు దిగులు చెందగా లక్ష్మణునితో ఆలోచించి, దుఃఖపీడితుడై శీఘ్రముగా బయలుదేరెను. 127

మూ. తం మత్తమాతఙ్గవిలాసగామీ
గచ్ఛన్తమవ్యగ్రమనా మహాత్మా,
స లక్ష్మణో రాఘవమిష్టచేష్టో
రరక్ష ధర్మేణ బలేన చైవ. 128

ప్ర. అ. మత్తమాతఙ్గవిలాసగామీ=మదించిన ఏనుగువలె విలాసగా నడచు వాడు, మహాత్మా=మహాత్ముడు, ఇష్టచేష్టః=ఇష్టమైన చేష్టలు కలవాడు అయిన, సః లక్ష్మణః=ఆ లక్ష్మణుడు, గచ్ఛన్తమ్=వెళ్లుచున్న, తం రాఘవమ్= ఆ రాముణ్ణి, అవ్యగ్రమనాఃఏమరిపాటు లేని మనస్సు కలవాడై, ధర్మేణ=ధర్మముచేతా, బలేన చైవ=బలముచేతా, రరక్ష= రక్షించెను.

తా. మదించిన ఏనుగ నడక వంటి అందమైన నడక గలవాడు, మహాత్ముడు, ఇష్టముగా ప్రవర్తించువాడు అయిన ఆ లక్ష్మణుడు వెళ్లుచున్న ఆ రాముణ్ణి, ధర్మముచేతా, బలముచేతా కూడ ఏమరిపాటు లేనివాడై రక్షించెను.

మూ. తావృష్యమూకస్య సమీపచారీ
చరన్దదర్శాద్భుతదర్శనీయౌ,
శాఖామృగాణామధిపస్తరస్వీ
వితత్రసే నైవ చిచేష్ట కించిత్. 129

ప్ర. అ. ఋష్యమూకస్య=ఋష్యమూకపర్వతముయొక్క, సమీప చారీ= సమీపమునందు సంచరించు, తరస్వీ=బలవంతుడైన, శాఖామృగాణామ్ అధిపఃవానరప్రభువైన సుగ్రీవుడు, చరన్=అక్కడ సంచరించుచు, అద్భుత దర్శనీయౌ=ఆశ్చర్యపూర్వకముగా చూడదగిన, తౌ=ఆ రామలక్ష్మణులను, దదర్శ=చూచెను. వితత్రసే=భయపడెను. కించిత్=కొంచెము కూడ, నైవ చిచేష్ట=చేష్ట చేయలేదు.

తా. ఋష్యమూకపర్వతసమీపమునందు సంచరించే బలశాలియైన ఆ వానరరాజు (సుగ్రీవుడు), చూచువారికి ఆశ్చర్యము కలిగించు ఆ రామలక్ష్మణులను చూచి, వాలి పంపగా వచ్చుచున్నా రనే భ్రాంతిచే భయపడి, నిశ్చేష్టుడయ్యెను.

మూ. స తౌ మహాత్మా గజమన్దగామీ
శాఖామృగస్తత్ర చరంశ్చరన్తౌ,
దృష్ట్వా విషాదం పరమం జగామ
చిన్తాపరీతో భయభారభగ్నః. 130

ప్ర. అ. తత్ర=అక్కడ, చరన్=సంచరించుచున్న, గజమన్దగామీ=గజము వలె మందముగా నడచుచున్న, మహాత్మా=మహాత్ముడైన, సః= ఆ, శాఖామృగః=వానరుడు, చరన్తౌ=సంచరించుచున్న, తౌ=ఆ రామలక్ష్మణులను, దృష్ట్వా=చూచి, చిన్తాపరీతః=చింతతో కూడినవాడై, భయభారభగ్నః=భయము యొక్క భారముచేత క్రుంగిపోయినవాడై, పరమమ్=గొప్ప, విషాదమ్=దుఃఖమును, జగామ=పొందెను.

తా. గజమువలె మందముగా నడచు మహాత్ముడైన ఆ సుగ్రీవుడు ఆ ప్రాంతమునందు సంచరించుచు, అక్కడికే వచ్చుచున్న ఆ రామలక్ష్మణులను చూచి, ఏవేవో ఆలోచనలు చేయుచు భయభారముచేత క్రుంగిపోవుచు చాల దుఃఖించెను. 130

మూ. తమాశ్రమం పుణ్యసుఖం శరణ్యం
సదైవ శాఖామృగసేవితాన్తమ్,
త్రస్తాశ్చ దృష్ట్వా హరయో విజగ్ము
ర్మహౌజసౌ రాఘవలక్ష్మణౌ తౌ. 131

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే కిష్కింధాకాండే
ప్రథమః సర్గః.

ప్ర. అ. మహౌజసౌ=గొప్ప తేజస్సు గల, తౌ=ఆ, రాఘవలక్ష్మణౌ=రామలక్ష్మణులను, దృష్ట్వా=చూచి, త్రస్తాః=భయపడినవారై, హరయః=వానరులు, పుణ్యసుఖమ్=పవిత్రము, సుఖకరము, శరణ్యమ్=రక్షకము, సదైవ=ఎల్లప్పుడు, శాఖామృగసేవితాన్తమ్=వానరులచేత సేవింపబడిన మధ్యప్రదేశము కలది అయిన, తమ్=ఆ, ఆశ్రమమ్=ఆశ్రమమును గూర్చి, విజగ్ముః= వెళ్ళిరి.

తా. గొప్ప తేజస్సు గల ఆ రామలక్ష్మణులను చూడగానే ఆ వానరులు భయపడి, పవిత్రము, సుఖకరము, రక్షణము ఇచ్చేది, వానరులతో నిండిన మధ్యభాగము గలది అయిన ఆ అరణ్యములోనికి వెళ్లిపోయిరి.

అరణ్యకాండ చివరిసర్గలో ఉన్న ఇరవై శ్లోకాలు, ఈ సర్గలోని 130 శ్లోకాలు, మొత్తం 150 శ్లోకాలలో పంపాసరోవర్ణనము, రాముని సీతావిరహార్తిప్రదర్శనము, లక్ష్మణుడు రాముణ్ణి ఓదార్చడము మొదలైనవి ఉన్నాయి. కాని ప్రాచ్యప్రతిలో పంపాసరోవర్ణనము అరణ్యకాండలోని చివరి రెండు సర్గలలోనే మొత్తం 61 శ్లోకాలలో చేయబడినది. ఇంత సుదీర్ఘంగా లేదు. లక్ష్మణుడు రాముణ్ణి ఓదార్చినట్లు చెప్పే పదిశ్లోకాలు (ఈ సర్గలోని 114-123శ్లోకాలు) ఆ ప్రతిలో లేవు. 116వ శ్లోకంలో స్నేహశబ్దాని కున్న అర్థద్వయాన్ని దృష్టిలో ఉంచుకొని "ప్రియులైన వ్యక్తుల విషయంలో స్నేహం వదలివెయ్యాలి" అని రామునికి లక్ష్మణుడు చేసిన ఉపదేశం అంతగా బాగా లేదు. ఆ మాటలన్నీ అవాల్మీకీయాలుగానే

కనబడతాయి. ప్రాచ్యప్రతిలో కూడ రాముడు తన విరహార్తిని లక్ష్మణునితో చెప్పుకున్నట్లు ఐదారు శ్లోకాలు ఉన్నాయి కాని దాక్షిణాత్యపాఠంలో ఉన్నంతగా లేవు. 131

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్ర వ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో ప్రథమసర్గ సమాప్తము.

అథ ద్వితీయః సర్గః

[రామలక్ష్మణులను చూచి సుగ్రీవాదులు శంకించుట. హనుమంతుడు వాళ్ల శంకను తొలగించుట. రామలక్ష్మణులను గూర్చి తెలుసుకొనుటకొరకై సుగ్రీవుడు హనుమంతుని పంపుట]

మూ. తౌ తు దృష్ట్వా మహాత్మానౌ భ్రాతరౌ రామలక్ష్మణౌ,
వరాయుధధరౌ వీరౌ సుగ్రీవః శఙ్కితోఽభవత్. 1

ప్ర.అ. వరాయుధధరౌ=శ్రేష్ఠములైన ఆయుధములను ధరించిన, వీరౌ=వీరులైన, మహాత్మానౌ=మహాత్ములైన, భ్రాతరౌ=సోదరులైన, తౌ రామలక్ష్మణౌ=ఆ రామలక్ష్మణులను, దృష్ట్వా=చూచి, సుగ్రీవః= సుగ్రీవుడు, శఙ్కితః=భయపడినవాడు, అభూత్=ఆయెను.

తా. శ్రేష్ఠములైన ఆయుధములు ధరించిన వీరులు, మహాత్ములూ అయిన సోదరులైన ఆ రామలక్ష్మణులను చూచి సుగ్రీవుడు భయపడెను. 1

మూ. ఉద్విగ్నహృదయః సర్వా దిశః సమవలోకయన్,
న వ్యతిష్ఠత కస్మింశ్చిద్దేశే వానరపుఙ్గవః. 2

ప్ర.అ. వానరపుఙ్గవః=ఆ వానరశ్రేష్ఠుడు, ఉద్విగ్నహృదయః=దిగులు చెందిన హృదయము కలవాడై, సర్వాః=సమస్తమైన, దిశః=దిక్కులను, సమవలోకయన్=చూచుచు, కస్మింశ్చిత్ దేశే=ఏ ప్రదేశమునందూ కూడ, న వ్యతిష్ఠత=నిలవలేదు.

తా. ఆ సుగ్రీవుడు దిగులు చెందిన మనస్సుతో అన్ని దిక్కుల వైపు చూచుచు ఒక చోట నిలచి ఉండజాలక పోయెను. 2

మూ. నైవ చక్రే మనః స్థాతుం వీక్షమాణో మహాబలౌ,
కపేః పరమభీతస్య చిత్తం వ్యవససాద హ. 3

ప్ర.అ. మహాబలౌ=గొప్ప బలము గల ఆ రామలక్ష్మణులను, వీక్షమాణః=చూచుచున్నవాడై, స్థాతుమ్=నిలచుటకు, మనః=మనస్సును, నైవ చక్రే=చేయలేదు. పరమభీతస్య=మిక్కిలి భయపడిన, కపేః= సుగ్రీవునియొక్క, చిత్తమ్=మనస్సు, వ్యవససాద హ=దుర్బల మయ్యెను.

తా. అతడు మహాబలశాలులైన ఆ రామలక్ష్మణులను చూచిన పిమ్మట ఒక చోట నిలువజాలకపోయెను. మిక్కిలి భయము చెందిన ఆ సుగ్రీవుని

మనస్సు ధైర్యమును కోల్పోయెను. 3

మూ. చింతయిత్వా స ధర్మాత్మా విమృశ్య గురులాఘవమ్,
సుగ్రీవః పరమోద్విగ్నః పర్వైస్తైర్వానరైః సహ. 4

ప్ర.అ. ధర్మాత్మా=ధర్మాత్ముడైన, సః సుగ్రీవః=ఆ సుగ్రీవుడు, చింతయిత్వా=ఆలోచించి, గురులాఘవమ్=తన బలముయొక్క ఆధిక్యమును అల్పత్వమును, విమృశ్య=విమర్శించి, తైః=ఆ, పర్వైః=సమస్తమైన, వానరైః సహ=వానరులతో కూడ, పరమోద్విగ్నః=మిక్కిలి భయము చెందెను.

తా. ధర్మాత్ముడైన ఆ సుగ్రీవుడు బాగుగా ఆలోచించి, తన బలము అధికమా అల్పమా అని విమర్శించుకొనుచు చాల భయపడెను. ఆ వానరు లందరూ కూడ భయపడిరి. 4

మూ. తతః స సచివేభ్యస్తు సుగ్రీవః ప్లవగాధిపః,
శశంస పరమోద్విగ్నః పశ్యంస్తౌ రామలక్ష్మణౌ. 5

ప్ర.అ. తతః=అటు పిమ్మట, ప్లవగాధిపః=వానరరాజైన, సః సుగ్రీవః=ఆ సుగ్రీవుడు, తౌ రామలక్ష్మణౌ=ఆ రామలక్ష్మణులను, పశ్యన్= చూచుచు, పరమోద్విగ్నః=చాల భయపడినవాడై, సచివేభ్యః=మంత్రులకు, శశంస=చెప్పెను.

తా. పిమ్మట వానరరాజైన ఆ సుగ్రీవుడు ఆ రామలక్ష్మణులను చూచి చాల భయపడుచు మంత్రులతో ఇట్లు చెప్పెను. 5

మూ. ఏతౌ వనమిదం దుర్గం వాలిప్రణిహితౌ ధ్రువమ్,
ఛద్మనా చీరవసనౌ ప్రచరన్తావిహాగతౌ. 6

ప్ర.అ. చీరవసనౌ=నారచీరలు ధరించినవారై, ఛద్మనా=కపటముచేత, దుర్గమ్=ప్రవేశింపశక్యముకాని, ఇదం వనమ్=ఈ వనమును, ప్రచరన్తౌ=సంచరించుచున్న, ఏతౌ=ఈ ఇద్దరూ, వాలిప్రణిహితౌ= వాలిచేత పంపబడినవారై, ఇహ=ఇక్కడికి, ఆగతౌ=వచ్చినారు. ధ్రువమ్=నిశ్చయము.

తా. నారచీరలు ధరించి ప్రవేశింప శక్యము కాని ఈ వనములో కపటవేషముతో సంచరించుచున్న వీరిద్దరూ వాలి పంపగా ఇక్కడికి వచ్చినారు. సందేహము లేదు. 6

మూ. తతః సుగ్రీవసచివా దృష్ట్వా పరమధన్వినౌ,
జగ్ముర్గిరితటాత్తస్మాదన్యచ్ఛిఖరముత్తమమ్. 7

ప్ర.అ. తతః=అటుపిమ్మట, సుగ్రీవసచివాః=సుగ్రీవుని మంత్రులు, పరమధన్వినౌ=గొప్ప ధనస్సులు ధరించిన రామలక్ష్మణులను, దృష్ట్వా=చూచి, తస్మాత్=ఆ, గిరితటాత్=పర్వతము చరియనుండి, ఉత్తమమ్=ఉత్తమమైన, అన్యత్=మరియొక,

శిఖరమ్= శిఖరమును గూర్చి, జగ్ముఃవెళ్లిరి.

తా. శ్రేష్ఠములైన ధనస్సులు ధరించి ఉన్న ఆ రామలక్ష్మణులను చూచి, సుగ్రీవుని మంత్రులు ఆ పర్వతము చరియను విడచి మరొక ఉత్తమమైన శిఖరము మీదకు వెళ్లిరి. 7

మూ. తే క్షిప్రముపగమ్యాథ యూథపా యూథపర్షభమ్,
హరయో వానరశ్రేష్ఠం పరివార్యోపతస్థిరే. 8

ప్ర.అ. అథ=అటుపిమ్మట, యూథపాఃవానరుల గుంపులకు నాయకులైన, తే హరయఃఆ వానరులు, క్షిప్రమ్=శీఘ్రముగా, అభిగమ్య= చేరి, యూథపర్షభమ్=వానరయూథనాయకులలో శ్రేష్ఠుడైన, వానరశ్రేష్ఠమ్=సుగ్రీవుని, పరివార్య=చుట్టి, ఉపతస్థిరే=కూర్చుండిరి.

తా. పిమ్మట వానరయూథనాయకులైన ఆ వానరులు, వానర యూథనాయకుల ప్రభువైన ఆ వానరోత్తముడైన సుగ్రీవుని సమీపించి, ఆతని చుట్టూ కూర్చుండిరి. 8

మూ. ఏవమేకాయనగతాఃప్లవమానా గిరేర్గిరిమ్,
ప్రకమ్పయన్తో వేగేన గిరీణాం శిఖరాణి చ. 9

ప్ర.అ. ఏవమ్=ఇట్లు, గిరేః=పర్వతమునుండి, గిరిమ్=మరొక పర్వతమును గూర్చి, ప్లవమానాఃఎగురుచున్నవారై, వేగేన= వేగముచేత, గిరీణామ్=పర్వతముల యొక్క, శిఖరాణి చ = శిఖరములను, ప్రకమ్పయన్తఃకదల్చుచు, ఏకాయనగతాఃఒక మార్గమును చేరినారు.

తా. ఈ విధముగా ఒక పర్వతమునుండి మరొక పర్వతము మీదికి దుముకుచు, వేగముచేత పర్వతశిఖరములను కంపింపచేయుచు ఒకే పద్ధతిని అనుసరించిరి. 9

మూ. తతఃశాఖామృగాఃసర్వే ప్లవమానా మహాబలాఃఃః

మూ. ఆప్లవన్తో హరివరాః పర్వతస్తం మహాగిరిమ్,
మృగమార్జారశార్దూలాంస్త్రాసయన్తో యయుస్తదా. 11

ప్ర.అ. హరివరాః=ఆ వానరశ్రేష్ఠులు, తమ్=ఆ, మహాగిరిమ్ =మహాపర్వతమును, పర్వతః=అంతటా, ఆప్లవన్తః=దుముకుచు, తదా=అప్పుడు, మృగమార్జార శార్దూలాన్=మృగములను, పిల్లులను, పెద్దపులులను, త్రాసయన్తః=భయపెట్టుచు, యయుః =వెళ్లిరి.

తా. అప్పు డా వానరశ్రేష్ఠులు ఆ మహాపర్వతముమీద నలుమూలలా దుముకుచు, లేళ్లను, అడవిపిల్లులను, పెద్దపులులను భయపెట్టుచు వెళ్లిరి. 11

మూ. తతః సుగ్రీవసచివాః పర్వతేన్ద్రే సమాహితాః,
సంగమ్య కపిముఖ్యేన సర్వే ప్రాఞ్జలయః స్థితాః. 12

ప్ర.అ. తతః=అటుపిమ్మట, సర్వే=సమస్తమైన, సుగ్రీవసచివాః =సుగ్రీవుని మంత్రులు, పర్వతేన్ద్రే=పర్వతశ్రేష్ఠమునందు, సమాహితాః =చేరినవారై, కపిముఖ్యేన=వానరశ్రేష్ఠునితో, సంగమ్య=కలిసి, ప్రాఞ్జలయః=కట్టబడిన దోసిళ్లు కలవారై, స్థితాః=ఉండిరి.

తా. పిమ్మట సుగ్రీవుని మంత్రు లందరూ ఆ పర్వతశ్రేష్ఠమునందు గుమిగూడి, సుగ్రీవుని చేరి, అంజలులు ఘటించి నిలచిరి. 12

మూ. తతస్తు భయసంత్రస్తం వాలికిల్బిషశఙ్కితమ్,
ఉవాచ హనుమాన్ వాక్యం సుగ్రీవం వాక్యకోవిదః. 13

ప్ర.అ. తతః=అటుపిమ్మట, వాక్యకోవిదః=వాక్యములలో పండితుడైన, హనుమాన్=హనుమంతుడు, భయసంత్రస్తమ్=భయమునకు కారణభూతులైన రామలక్ష్మణులనుండి భయపడిన, వాలికిల్బిషశఙ్కితమ్ =వాలియొక్క పాపాలోచనవలన శంకించుచున్న, సుగ్రీవమ్=సుగ్రీవుణ్ణి గూర్చి, వాక్యమ్=వాక్యమును, ఉవాచ=పలికెను.

తా. పిమ్మట మాటలలో నేర్పరియైన హనుమంతుడు, వాలి పాపాలోచనలను గూర్చి శంకించుచు భయహేతువువలన భయపడిన ఆ సుగ్రీవునితో ఇట్లు పలికెను. 13

మూ. సంభ్రమస్త్యజ్యతామేష సర్వైర్వాలికృతో మహాన్,
మలయోఽయం గిరివరో భయం నేహాస్తి వాలినః. 14

ప్ర.అ. సర్వైః=మీ అందరిచేత, వాలికృతః=వాలివలన కలిగిన, ఏషః= ఈ, మహాన్=గొప్ప, సంభ్రమః=భయము, త్యజ్యతామ్= విడువబడుగాక. అయమ్=ఇది, గిరివరః=పర్వతములలో శ్రేష్ఠమైన, మలయః=మలయము. ఇహ=ఇక్కడ,

వాలినః=వాలినుండి, భయమ్=భయము, నాస్తి=లేదు.

తా. మీరందరూ వాలివలన ఆపద వచ్చునని భయపడకుడు. ఇది మలయపర్వతము కదా! ఇక్కడ వాలివలన భయమేమీ లేదు. 14

మూ. యస్మాదుద్విగ్నచేతాస్త్వం విద్రుతో హరిపుఙ్గవ,
తం క్రూరదర్శనం క్రూరం నేహ పశ్యామి వాలినమ్. 15

ప్ర.అ. హరిపుఙ్గవ=ఓ! వానరశ్రేష్ఠుడా! త్వమ్=నీవు, యస్మాత్= ఎవనివలన, ఉద్విగ్నచేతాః=భయపడిన మనస్సు కలవాడవై, విద్రుతః= పారిపోయినావో, తమ్=అట్టి, క్రూరదర్శనమ్=భయంకరమైన దర్శనము గల, క్రూరమ్=క్రూరుడైన, వాలినమ్=వానిని, ఇహ=ఇక్కడ, న పశ్యామి=చూడను.

తా. వానరశ్రేష్ఠుడవైన సుగ్రీవా! నీవు ఏ వాలికి భయపడి ఈ విధముగా పారిపోవుచున్నావో, చూచుటకు భయంకరుడుగా ఉండే క్రూరుడైన ఆ వాలి ఇక్కడ కనబడుటలేదు కదా! 15

మూ. యస్మాత్తవ భయం సౌమ్య పూర్వజాత్పాపకర్మణః,
స వేహ వాలీ దుష్టాత్మా న తే పశ్యామ్యహం భయమ్. 16

ప్ర.అ. సౌమ్య=ఓ! సౌమ్యుడా! తవ=నీకు, పాపకర్మణః=పాపమైన కర్మ గల, యస్మాత్=ఏ, పూర్వజాత్=అన్ననుండి, భయమ్= భయమో, సః=ఆ, దుష్టాత్మా=దుష్టబుద్ధి గల, వాలీ=వాలి, ఇహ=ఇక్కడ, న=లేడు. అహమ్=నేను, తే=నీకు, భయమ్=భయకారణమును, న పశ్యామి=చూడను.

తా. ఓ! సౌమ్యుడా! పాపకృత్యములు చేయు ఏ అన్నగారినుండి నీవు భయపడుచున్నావో అట్టి దుష్టబుద్ధియైన వాలి ఇక్కడ లేడు కదా. నీవు భయపడుటకు హేతు వేదీ నాకు కనబడుటలేదు. 16

మూ. అహో శాఖామృగత్వం తే వ్యక్తమేవ ప్లవఙ్గమ,
లఘుచిత్తతయాత్మానం న స్థాపయసి యో మతౌ. 17

ప్ర.అ. అహో=ఏమి ఆశ్చర్యము! ప్లవఙ్గమ=ఓ! సుగ్రీవా! యః= ఏ నీవు, లఘుచిత్తతయా=తేలికయైన (చపల)చిత్తము కలవాడ వగుటచేత, ఆత్మానమ్=తనను, మతౌ=బుద్ధియందు, న స్థాపయసి= నిలుపుట లేదో అట్టి, తే=నీయొక్క, శాఖామృగత్వమ్=వానరత్వము, వ్యక్తమేవ=స్పష్టమైనది.

తా. సుగ్రీవా! నీవు ధైర్యమును విడచుటచే నీ బుద్ధిని స్థిరముగా ఉంచుకొనజాలక నీ వానరత్వమును స్పష్టముగా చాటుకొనుచున్నావు. ఏమి ఆశ్చర్యము! 17

మూ. బుద్ధివిజ్ఞానసంపన్న ఇఙ్గితైః సర్వమాచర,
న హ్యబుద్ధిం గతో రాజా సర్వభూతాని శాస్తి హి. 18

ప్ర.అ. బుద్ధివిజ్ఞానసంపన్నః=నిశ్చితబుద్ధితోను, పరుల ఆశయమును గ్రహించే విజ్ఞానముతోను కూడినవాడవై, ఇఙ్గితైఃమనస్సులోని భావమును వ్యక్తముచేసే చేష్టాదులచేత, సర్వమ్=అంతను, ఆచర=ఆచరించుము. అబుద్ధిమ్=ఆలోచన లేకపోవుటను, గతఃపొందిన, రాజా =రాజు, సర్వభూతాని=సకలభూతములను, న శాస్తి హి= పాలింపజాలడు కదా!

తా. నీవు దృఢమైన నిశ్చయముతో, మనోభావమును తెలిపే చేష్టాదుల ద్వారా ఇతరుల అభిప్రాయమును గ్రహించుచు అన్ని కార్యములు చేయుము. స్థిరమైన ఆలోచన లేని రాజు ప్రజలను పాలింపజాలడు కదా? 18

మూ. సుగ్రీవస్తు శుభం వాక్యం శ్రుత్వా సర్వం హనూమతః,
తతః శుభతరం వాక్యం హనూమన్త మువాచ హ. 19

ప్ర.అ. సుగ్రీవస్తు=సుగ్రీవుడైతే, హనూమతఃహనుమంతునియొక్క, శుభమ్=మంగళకరమైన, సర్వం వాక్యమ్=వాక్యము నంతనూ, శ్రుత్వా=విని, తతఃఅటుపిమ్మట, హనూమన్తమ్=హనుమంతుని గూర్చి, శుభతరమ్=మిక్కిలి శుభకరమైన, వాక్యమ్=వాక్యమును, ఉవాచ హ=పలికెను.

తా. సుగ్రీవుడు క్షేమకరములైన హనుమంతుని మాట లన్నీ విని అంతకంటె అధికముగా క్షేమకరములైన మాటలు అతనితో ఇట్లు పలికెను.19

మూ. దీర్ఘబాహూ విశాలాక్షౌ శరచాపాసిధారిణౌ,
కస్య న స్యాద్భయం దృష్ట్వా హ్యేతౌ సురసుతోపమౌ. 20

ప్ర.అ. దీర్ఘబాహూ=దీర్ఘములైన బాహువులు కలవాళ్లు, విశాలాక్షౌ= విశాలములైన నేత్రములు కలవాళ్లు, శరచాపాసిధారిణౌ=బాణములను, ధనస్సులను, ఖడ్గములను ధరించినవాళ్లు, సురసుతోపమౌ= దేవతాపుత్రులతో సమానులు అయిన, ఏతౌ=వీళ్లను, దృష్ట్వా=చూచి, కస్య=ఎవనికి, భయమ్=భయము, న స్యాత్ =కలుగదు?

తా. పొడవైన బాహువులు, విశాలములైన నేత్రములు గల, దేవతాపురుషులతో సమానులైన వీరిద్దరూ ధనుర్బాణఖడ్గములు ధరించి వచ్చుచున్నారు. వీరిని చూచి ఎవరికి భయము కలుగకుండా ఉండును? 20

మూ. వాలిప్రణిహితావేవ శఙ్కే ఽహం పురుషోత్తమౌ,
రాజానో బహుమిత్రాశ్చ విశ్వాసో నాత్ర హి క్షమః. 21

ప్ర.అ. పురుషోత్తమౌ=పురుషులలో ఉత్తములైన వీరిద్దరినీ, వాలిప్రణిహితౌ

ఏవ=వాలిచేత పంపబడిన వారినిగానే, అహమ్=నేను, శఙ్కే=శంకించుచున్నాను. రాజానః=రాజులు, బహుమిత్రాఃఅనేకులైన మిత్రులు కలవారు. అత్ర=ఈ రాజుల విషయమున, విశ్వాసః= విశ్వాసము, న క్షమః= తగినది కాదు.

తా. పురుషులలో శ్రేష్ఠులైన వీరిద్దరినీ వాలియే పంపి ఉంటా డని నా సందేహము. ఎందుచేత ననగా రాజులకు చాలమంది మిత్రు లుందురు. అందుచేత రాజుల విషయమున విశ్వాసము పనికి రాదు. 21

మూ. అరయశ్చ మనుష్యేణ విజ్ఞేయాశ్ఛద్మచారిణః,
విశ్వస్తావామవిశ్వస్తాశ్ఛిద్రేషు ప్రహరన్త్యపి. 22

ప్ర.అ. మనుష్యేణ=మనుష్యునిచేత, ఛద్మచారిణః=కపటముగా సంచరించు, అరయఃశత్రువులు, విజ్ఞేయాఃతెలుసుకొనదగినవారు. అవిశ్వస్తాఃవిశ్వాసములేని శత్రువులు, విశ్వస్తానామ్= విశ్వసించిఉన్నవారికి(ని), ఛిద్రేషు=అవకాశములందు, ప్రహరన్త్యపి= కొట్టెదరు కూడ.

తా. కపటముగా సంచరించుచుండే శత్రువులను మనుష్యుడు ఒక కంట కనిపెట్టుకొని ఉండవలెను. అట్లు కానిచో విశ్వాసము లేని ఆ శత్రువులు, మన కేమి భయ మని విశ్వాసముతో ఉన్నవారిని అవకాశము వచ్చినప్పుడు దెబ్బ తీయుదురు. 22

మూ. కృత్యేషు వాలీ మేధావీ రాజావో బహుదర్శినః,
భవన్తి పరహన్తారస్తే జ్ఞేయాః ప్రాకృతైర్నరైః. 23

ప్ర.అ. వాలీ=వాలి, కృత్యేషు=చేయదగిన పనులయందు, మేధావీ= చాల తెలివైనవాడు. బహుదర్శినఃఅనేక విషయములను చూడగలిగిన, రాజానఃరాజులు, పరహన్తారఃశత్రువులను నశింపచేసేవారుగా, భవన్తి=ఉందురు. ప్రాకృతైఃసామాన్యులైన, నరైఃనరులచేత, తేవారు, జ్ఞేయాఃతెలియదగినవారు.

తా. వాలి, ఏ పనులు ఎట్లు చేయవలెనో బాగా తెలిసిన మేధావి. అనేకవిషయములను సేకరించగలిగిన రాజులు శత్రువులను నశింపచేయగలరు. సామాన్యజనులు వారి విషయమున జాగరూకతతో ఉండవలెను. 23

మూ. తౌ త్వయా ప్రాకృతేనేవ గత్వా జ్ఞేయౌ ప్లవఙ్గమ,
ఇఙ్గితానాం ప్రకారైశ్చ రూపవ్యాభాషణేన చ. 24

ప్ర.అ. ప్లవఙ్గమ=ఓ! వానరా! త్వయా=నీచేత, ప్రాకృతేనేవ= సామాన్యమానవుడు వలె, గత్వా=వెళ్లి, తౌ=వారిద్దరూ, ఇఙ్గితానామ్ =ముఖవర్ణచేష్టాదులయొక్క, ప్రకారైశ్చ=పద్ధతులచేతను, రూపవ్యాభాషణేన=రూపముచేతను, మాటలచేతను, జ్ఞేయౌ= తెలియదగినవారు.

తా. హనుమంతుడా! నీవు సామాన్యమానవుడు వలె వెళ్లి, వారి ముఖవర్ణము, చేష్టలు మొదలైనవాటి పద్ధతులను పట్టి, రూపమును పట్టి, మాటలను పట్టి, వారెవరో తెలుసుకొనుము. 24

మూ. లక్షయస్వ తయోర్భావం ప్రహృష్టమనసౌ యది,
విశ్వాసయన్ ప్రశంసాభిరిజ్గితైశ్చ పునః పునః. 25
మమైవాభిముఖం స్థిత్వా పృచ్ఛ త్వం హరిపుజ్గవ,
ప్రయోజనం ప్రవేశస్య వనస్యాస్య ధనుర్ధరౌ. 26

ప్ర.అ. హరిపుజ్గవ=ఓ! వానరశ్రేష్ఠుడా! తయోఃవారియొక్క, భావమ్=భావమును, లక్షయస్వ=గుర్తించుము. ప్రహృష్టమనసౌ యది =సంతోషించిన మనస్సు కలవారైనచో, ప్రశంసాభిఃపొగడ్తలచేతను, ఇజ్గితైశ్చ=చేష్టాదులచేతను, పునఃపునఃమాటి మాటికి, విశ్వాసయన్=విశ్వసింపచేయుచు, మమ=నాకు, అభిముఖమేవ= అభిముఖముగానే, స్థిత్వా=ఉండి, ధనుర్ధరౌ=ధనుర్ధరులైన వీరిని, అస్య వనస్య=ఈ వనముయొక్క, ప్రవేశస్య=ప్రవేశముయొక్క, ప్రయోజనమ్=ప్రయోజనమును, త్వమ్=నీవు, పృచ్ఛ =అడుగుము.

తా. వానరులలో శ్రేష్ఠుడవైన ఓ! హనుమంతుడా! వీరి భావము ఏమో గుర్తించుము. వీరి మనస్సులు ప్రసన్నములుగానే ఉన్నచో, పొగడ్తలచేతను, అనుకూలచేష్టలచేతను వారి మనస్సులో అధికముగా విశ్వాసము పుట్టించుము. నీవు నా వైపే తిరిగి నిలబడి, "మీరు ఈ వనములో ఎందుకు ప్రవేశించినారు?" అని ఈ ధనుర్ధరులైన వీరులను ప్రశ్నించుము. 25, 26

మూ. శుద్ధాత్మానౌ యది హ్యేతౌ జానీహి త్వం ప్లవజ్గమ,
వ్యాభాషితైర్వా విజ్ఞేయా స్యాద్దుష్టాదుష్టతా తయోః. 27

ప్ర.అ. ప్లవజ్గమ=వానరుడా! ఏతౌ=వీరిద్దరూ, శుద్ధాత్మానౌ యది =శుద్ధమైన మనస్సు కలవారేనా అని, త్వమ్=నీవు, జానీహి =తెలుసుకొనుము. తయోఃవారియొక్క, దుష్టాదుష్టతా= దుష్టత్వము కాని అదుష్టత్వము కాని, వ్యాభాషితైఃవా=మాటలచేతనైనా, విజ్ఞేయా=తెలియదగినది.

తా. హనుమంతుడా! వీరి మనస్సు మన విషయములో పరిశుద్ధముగానే ఉన్నదా అను విషయము తెలిసికొనుము. వీళ్లు మంచివాళ్లా చెడ్డవాళ్లా అను విషయమును మాటలను పట్టికూడ తెలిసికొనుము. 27

మూ. ఇత్యేవం కపిరాజేన సందిష్టో మారుతాత్మజః,
చకార గమనే బుద్ధిం యత్ర తౌ రామలక్ష్మణౌ. 28

ప్ర.అ. కపిరాజేన=వానరరాజు చేత, ఇత్యేవమ్=ఇట్లు, సందిష్టఃఆజ్ఞాపింపబడిన, మారుతాత్మజఃహనుమంతుడు, తౌ=ఆ, రామలక్ష్మణౌ =రామలక్ష్మణులు,

యత్ర=ఎక్కడ ఉన్నారో అక్కడికి, గమనే= వెళ్లుటయందు, బుద్ధిమ్=బుద్ధిని, చకార=చేసెను.

తా. సుగ్రీవుడు ఈ విధముగా ఆజ్ఞాపించగా, హనుమంతుడు రామలక్ష్మణు లున్న ప్రదేశమునకు వెళ్లుటకు నిశ్చయించుకొనెను. 28

మూ. తథేతి సంపూజ్య వచస్తు తస్య
కపిః సుభీతస్య దురాసదస్య,
మహానుభావో హనుమాన్యయౌ తదా
స యత్ర రామోఽతిబలీ సలక్ష్మణః. 29

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే కిష్కింధాకాణ్డే
ద్వితీయః సర్గః.

ప్ర.అ. మహానుభావః=గొప్ప సామర్థ్యము గల, కపిః=వానరుడైన, హనుమాన్=హనుమంతుడు, దురాసదస్య=సమీపించుటకు శక్యము కానివాడు, సుభీతస్య= చాల భయపడినవాడు అయిన, తస్య=ఆ సుగ్రీవుని యొక్క, వచః=వచనమును, తథేతి=అట్లే చేసెదను అని, సంపూజ్య= మన్నించి, అతిబలీ=గొప్ప బలము గలవాడు, సలక్ష్మణః=లక్ష్మణసమేతుడూ అయిన, సః రామః=ఆ రాముడు, యత్ర=ఎక్కడ ఉండెనో అక్కడికి, తదా=అప్పుడు, యయౌ=వెళ్లెను.

తా. గొప్పసామర్థ్యము గల హనుమంతుడు, సమీపించుటకు శక్యము కానివాడు, చాల భయపడివాడు అయిన ఆ సుగ్రీవుని మాటను మన్నించి, అట్లే చేసెదను అని పలికి, మహాబలశాలియైన రాముడు, లక్ష్మణుడు ఉన్న ప్రదేశమునకు వెళ్లెను. 29

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్ర వ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో
ద్వితీయసర్గ సమాప్తము.

అథ తృతీయః సర్గః

["మీరు ఈ అరణ్యమునకు ఎందుకు వచ్చినారు?" అని హనుమంతుడు రామలక్ష్మణులను ప్రశ్నించుట. తనను గూర్చి, సుగ్రీవుని గూర్చి వారికి చెప్పుట. లక్ష్మణుడు రాముని పట్టాన బదులు చెప్పుట. హనుమంతుడు సంతోషించుట.]

మూ. వచో విజ్ఞాయ హనుమాన్ సుగ్రీవస్య మహాత్మనః,
పర్వతాదృష్యమూకాత్తు పుప్లువే యత్ర రాఘవౌ. 1

ప్ర.అ. హనుమాన్=హనుమంతుడు, మహాత్మనః=మహాత్ముడైన, సుగ్రీవస్య =సుగ్రీవునియొక్క, వచః=వచనమును, విజ్ఞాయ=తెలిసికొని, ఋష్యమూకాత్ పర్వతాత్ =ఋష్యమూకపర్వతమునుండి, రాఘవౌ= రామలక్ష్మణులు, యత్ర=ఎక్కడ ఉండిరో అక్కడికి, పుప్లువే=ఎగిరెను.

తా. హనుమంతుడు మహాత్ముడైన సుగ్రీవుని మాటలు విని, ఋష్యమూకపర్వతమునుండి రామలక్ష్మణు లున్న చోటికి ఎగిరి వెళ్లెను. 1

మూ. కపిరూపం పరిత్యజ్య హనుమాన్మారుతాత్మజః,
భిక్షురూపం తతో భేజే శఠబుద్ధితయా కపిః. 2

ప్ర.అ. తతః=పిమ్మట, మారుతాత్మజః=వాయుపుత్రుడు, కపిః= వానరుడు అయిన, హనుమాన్=హనుమంతుడు, కపిరూపమ్= వానరరూపమును, పరిత్యజ్య=విడచి, శఠబుద్ధితయా=విశ్వాసము లేని బుద్ధి కలవా డగుటచేత, భిక్షురూపమ్=సంన్యాసిరూపమును, భేజే= పొందెను.

తా. అప్పుడు, వాయుకుమారుడు, వానరుడు అయిన హనుమంతుడు, క్రొత్తవారైన ఆ రామలక్ష్మణుల విషయమున పూర్తి విశ్వాసము లేకపోవుటచేత, కపటబుద్ధితో, తన వానరరూపమును విడచి, సంన్యాసిరూపమును ధరించెను.

మూ. తతశ్చ హనుమాన్వాచా శ్లక్ష్ణయా సుమనోజ్ఞయా,
వినీతవదుపాగమ్య రాఘవౌ ప్రణిపత్య చ, 3
ఆబభాషే చ తౌ వీరౌ యథావత్ ప్రశశంస చ.

ప్ర.అ. తతః=అటుపిమ్మట, హనుమాన్= హనుమంతుడు, వినీతవత్= వినయవంతుడై, రాఘవౌ= రామలక్ష్మణులను, ఉపాగమ్య=సమీపించి, ప్రణిపత్య చ=నమస్కరించి, శ్లక్ష్ణయా=మృదువు, సుమనోజ్ఞయా=మిక్కిలి మనోహరము అయిన, వాచా=వాక్కుతో, ఆబభాషే చ =పలకరించెను. యథావత్= తగు రీతిగా,

ప్రశశంస చ=ప్రశంసించెను కూడ.

తా. పిమ్మట హనుమంతుడు సవినయముగా రామలక్ష్మణులను సమీపించి, నమస్కరించి, మృదువైన, చాల మనోహరమైన వాక్కుతో ఆ వీరులను పలకరించెను. తగు రీతిలో వారిని ప్రశంసించెను. 3

మూ. సంపూజ్య విధివద్వీరౌ హనుమాన్వానరోత్తమః, 4
ఉవాచ కామతో వాక్యం మృదు సత్యపరాక్రమౌ.

ప్ర.అ. వానరోత్తమః=వానరశ్రేష్ఠుడైన, హనుమాన్=హనుమంతుడు, సత్య పరాక్రమౌ=సత్యమైన పరాక్రమము గల, వీరౌ=ఆ వీరులను, విధివత్=యథావిధిగా, సంపూజ్య=పూజించి, కామతః= సుగ్రీవుని ఇచ్ఛ ప్రకారము, మృదు=మృదువైన, వాక్యమ్= వాక్యమును, ఉవాచ=పలికెను.

తా. వానరశ్రేష్ఠుడైన హనుమంతుడు సత్యమైన పరాక్రమము గల వీరులైన ఆ రామలక్ష్మణులను యథావిధిగా పూజించి, సుగ్రీవుడు చెప్పిన విధముగ మృదువైన వాక్యమును పలికెను. 4

మూ. రాజర్షిదేవప్రతిమౌ తాపసౌ సంశితవ్రతౌ, 5
దేశం కథమిమం ప్రాప్తౌ భవన్తౌ వరవర్ణినౌ,
త్రాసయన్తౌ మృగగణానన్యాంశ్చ వనచారిణః. 6

ప్ర.అ. రాజర్షిదేవప్రతిమౌ=రాజర్షులతోను, దేవతలతోను సమానులు, సంశిత వ్రతౌ=తీవ్రమైన వ్రతము గలవారు, తాపసౌ=మునులూ, వరవర్ణినౌ=శ్రేష్ఠమైన వర్ణము కలవారు అయిన, భవన్తౌ=మీరిద్దరూ, మృగాన్=మృగములను, అన్యాన్=ఇతరము లైన, వనచారిణశ్చ= వనములో సంచరించే ప్రాణులను, త్రాసయన్తౌ=భయపెట్టుచు, ఇమం దేశమ్ =ఈ దేశమును గూర్చి, కథమ్=ఎట్లు, ప్రాప్తౌ=వచ్చినారు.

తా. మీరు రాజర్షుల వలె, దేవతల వలె ఉన్నారు. తీవ్రమైన నియమములను పాటించు మునుల వేషములో ఉన్నారు. మీ శరీరచ్ఛాయ చాల శ్రేష్ఠముగా ఉన్నది. మిమ్ములను చూచి ఈ అరణ్యములో ఉన్న మృగాలు, ఇతర ప్రాణులు భయపడుచున్నవి. మీరు ఈ ప్రదేశమునకు ఎందుకు వచ్చినారు?5,6

మూ. పమ్పాతీరరుహాన్వృక్షాన్వీక్షమాణౌ సమన్తతః,
ఇమాం నదీం శుభజలాం శోభయన్తౌ తరస్వినౌ. 7
ధైర్యవన్తౌ సువర్ణాభౌ కౌ యువాం చీరవాససౌ,
నిఃశ్వసన్తౌ వరభుజౌ పీడయన్తావిమాః ప్రజాః. 8

ప్ర.అ. పమ్పాతీరమహావృక్షాన్=పంపాతీరమునందలి మహావృక్షములను, సమన్తతః=నలువైపులా, వీక్షమాణౌ=చూచుచున్నవారు, శుభజలామ్ =శుభమైన జలము

గల, ఇమామ్=ఈ, నదీమ్=నదివంటి పంపాసరస్సును, శోభయన్తౌ=ప్రకాశిం పచేయుచున్నవారు, తరస్వినౌ= బలవంతులు, ధైర్యవన్తౌ=ధైర్యము కలవారు, సువర్ణాభౌ=మంచి రంగు, కాంతి గలవారు, చీరవాససౌ=వారచీరలు వస్త్రములుగా కలవారు, నిఃశ్వసన్తౌ =నిట్టూర్చుచున్నవారు, వరభుజౌ=శ్రేష్ఠములైన భుజములు గలవారు, ఇమాఃఈ, ప్రజాఃప్రజలను, పీడయన్తౌ=పీడించుచున్నవారు అయిన, యువామ్=మీరిద్దరు, కౌ=ఎవరు?

తా. బలశాలులైన మీరిద్దరూ పంపాతీరమునం దున్న వృక్షములను నలువైపులా చూచుచు మీ సన్నిధిచేత ఈ మంగళప్రదమైన జలము గల పంపాసరస్సును ప్రకాశింపచేయించుచున్నారు. ధైర్యవంతులు, మంచి శరీరచ్ఛాయ, కాంతీ గలవారు, నారచీరలు ధరించి ఉన్నవారు, శ్రేష్ఠములైన భుజములు గలవారు అయిన మిమ్ములను చూచి ఇక్కడ నున్న ప్రజలందరూ భయపడుచున్నారు. మీరెవ్వరు? 7,8

మూ. సింహవిప్రేక్షితౌ వీరౌ మహాబలపరాక్రమౌ,
శక్రచాపనిభే చాపే గృహీత్వా శత్రునాశనౌ, 9
శ్రీమన్తౌ రూపసంపన్నౌ వృషభశ్రేష్ఠవిక్రమౌ,
హస్తిహస్తోపమభుజౌ ద్యుతిమన్తౌ నరర్షభౌ. 10

ప్ర.అ. సింహవిప్రేక్షితౌ=సింహము చూపుల వంటి చూపులు కలవారు, వీరౌ= వీరులు, మహాబలపరాక్రమౌ=గొప్ప బలపరాక్రమములు గలవారు, శక్ర చాపనిభే=ఇంద్రధనుస్సుతో సమానమైన, చాపే=ధనస్సులను, గృహీత్వా=గ్రహించి ఉన్నవారు, శత్రునాశనౌ=శత్రువులను నశింపచేయువారు, శ్రీమన్తౌ=శోభ గల వారు, రూపసంపన్నౌ= సౌందర్యముతో కూడినవారు, వృషభశ్రేష్ఠవిక్రమౌ=శ్రేష్ఠమైన వృషభము వంటి పరాక్రమము గలవారు, హస్తిహస్తోపమభుజౌ=ఏనుగు తొండము వంటి భుజములు గలవారు, ద్యుతిమన్తౌ=కాంతి గలవారు, నరర్షభౌ= నరశ్రేష్ఠులు అయిన మీరు ఎవరు?

తా. వీరులు, గొప్ప బలపరాక్రమములు గలవారు అయిన మీ చూపులు సింహము చూపుల వలె ఉన్నవి. మీరు ధరించిన ధనస్సులు ఇంద్రధనస్సు వలె ఉన్నవి. మీరు శత్రుసంహారము చేయగలవారు. మంచి శోభ, సౌందర్యము గలవారు. శ్రేష్ఠమైన వృషభము వంటి పరాక్రమము గలవారు. మీ బాహువులు ఏనుగు తొండము వలె ఉన్నవి. మంచి కాంతి గల మానవశ్రేష్ఠులైన మీరు ఎవరు? 9, 10

మూ. ప్రభయా పర్వతేన్ద్రోఽసౌ యువయోరవభాసితః,
రాజ్యార్హావమరప్రఖ్యౌ కథం దేశమిహాగతౌ. 11

ప్ర.అ. అసౌ=ఈ, పర్వతేన్ద్రఃపర్వతరాజు, యువయోఃమీ ఇద్దరి

యొక్క, ప్రభయా=కాంతిచేత, అవభాసితః= ప్రకాశింపచేయబడినది. రాజ్యార్హౌ= రాజ్యమునకు తగినవారు, అమరప్రఖ్యౌ= దేవతలతో సమానులు అయిన మీరు, ఇహ=ఇప్పుడు, దేశమ్= ఈ దేశమును గూర్చి, కథమ్=ఎట్లు, ఆగతౌ=వచ్చినారు?

తా. మీ ఇద్దరి కాంతిచేత ఈ పర్వతము ప్రకాశవంతమైనది. రాజ్యానికి తగిన వారు, దేవతాతుల్యులూ అయిన మీరు ఇప్పుడు ఈ ప్రదేశమునకు ఎందుకు వచ్చినారు? 11

మూ. పద్మపత్రేక్షణౌ వీరౌ జటామణ్డలధారిణౌ,
అన్యోన్యసదృశౌ వీరౌ దేవలోకాదివాగతౌ. 12
యదృచ్ఛయేవ సంప్రాప్తౌ చన్ద్రసూర్యౌ వసున్ధరామ్,
విశాలవక్షసౌ వీరౌ మానుషౌ దేవరూపిణౌ. 13
సింహస్కన్ధౌ మహోత్సాహౌ సమదావివ గోవృషౌ.

ప్ర.అ. పద్మపత్రేక్షణౌ=పద్మపత్రముల వంటి నేత్రములు కలవారు, వీరౌ= వీరులు, జటామణ్డలధారిణౌ=జటామండలమును ధరించినవారు, అన్యోన్యస దృశౌ=పరస్పరము సమానులు, దేవలోకాత్= దేవలోకమునుండి, ఆగతౌ=వచ్చిన, వీరౌ=వీరుల వలె ఉన్నవారు, యదృచ్ఛయా=దైవవశముచేత, వసుంధరామ్=భూమి నిగూర్చి, సంప్రాప్తౌ =వచ్చిన, చన్ద్రసూర్యావివ=చంద్రసూర్యుల వలె ఉన్నవారు, విశాలవక్షసౌ=విశాలమైన వక్షఃస్థలములు కలవారు, వీరౌ=వీరులు, దేవరూపిణౌ=దేవ తలవంటి రూపములు గల, మానుషౌ=మనుష్యులు, సింహస్కన్ధౌ=సింహము వంటి మూపు గలవారు, మహోత్సాహౌ= గొప్ప ఉత్సాహము గలవారు, సమదౌ=మదముతో కూడిన, గోవృషౌ ఇవ= ఆబోతుల వలె ఉన్నవారు అయిన మీరు ఎవరు?

తా. మీ నేత్రములు పద్మముల రేకుల వలె ఉన్నవి. వీరులైన మీరు జటామండలమును ధరించి యున్నారు. ఒకరిని ఒకరు పోలి ఉన్నారు. దేవలోకమునుండి వచ్చిన వీరులవలె, తలవని తలంపుగా భూలోకానికి దిగి వచ్చిన చంద్రసూర్యులవలె ఉన్నారు. విశాలమైన వక్షఃస్థలములు గల వీరులైన మీరు దేవతలరూపము వంటి రూపము గల మనుష్యులు. సింహము మూపు వంటి మూపులతో, మంచి ఉత్సాహముతో ఉన్న మీరు మదించిన ఆబోతుల వలె ఉన్నారు. 12, 13

మూ. ఆయతాశ్చ సువృత్తాశ్చ బాహవః పరిఘోపమాః, 14
సర్వభూషణభూషార్హాః కిమర్థం న విభూషితాః.

ప్ర.అ. ఆయతాశ్చ=దీర్ఘమైనవి, సువృత్తాశ్చ=బాగుగా వర్తులాకారముగా ఉన్నవి. పరిఘోపమాః=పరిఘులతో సమానములు, సర్వభూషణభూషార్హాః= అన్నినగలకు తగినవి అయిన, బాహవః =బాహువులు, కిమర్థమ్=ఎందువలన,

న విభూషితాః= అలంకరింపబడలేదు.

తా. మీ బాహువులు దీర్ఘములై, బలిసి గుండ్రముగా ఉండి పరిఘుల వలె (కోట తలుపులకు వేసే పెద్ద ఇనుప గడియల వలె) ఉన్నవి. అన్ని విధముల అలంకారములచే అలంకరింపదగిన ఈ భుజములను అలంకరించుకొనలేదేమి?

మూ. ఉభౌ యోగ్యావహం మన్యే రక్షితుం పృథివీమిమామ్, 15
ససాగరవనాం కృత్స్నాం విన్ధ్యమేరువిభూషితామ్.

ప్ర.అ. ఉభౌ=మీ ఇద్దరినీ, అహమ్=నేను, ఇమామ్=ఈ, ససాగరవనామ్=సముద్రములతోను వనములతోను కూడినది, విన్ధ్యమేరువిభూషితామ్=వింధ్యపర్వతముచేతను, మేరుపర్వతముచేతను అలంకరించబడినది అయిన, కృత్స్నామ్=సమస్తమైన, పృథివీమ్= భూమిని, రక్షితుమ్=రక్షించుటకు, యోగ్యౌ=తగినవారినిగా, మన్యే=తలచుచున్నాను.

తా. సముద్రములతోను, వనములతోను కూడిన, వింధ్యమేరుపర్వతసహితమైన ఈ భూమి నంతనూ పరిపాలించుటకు మీరు తగినవా రని నా అభిప్రాయము. 15

మూ. ఇమే చ ధనుషీ చిత్రే శ్లక్ష్ణే చిత్రానులేపనే, 16
ప్రకాశేతే యథేన్ద్రస్య వజ్రే హేమవిభూషితే.

ప్ర.అ. చిత్రే=ఆశ్చర్యకరములు, శ్లక్ష్ణే=నున్నగా నున్నవి, చిత్రానులేపనే=చిత్రమైన పూత గలవి అయిన, ఇమే ధనుషీ చ= ఈ రెండు ధనస్సులు కూడ, ఇన్ద్రస్య=ఇంద్రునియొక్క, హేమవిభూషితే=బంగారముచేత అలంకరించబడిన, వజ్రే యథా=రెండు వజ్రాయుధముల వలె, ప్రకాశేతే=ప్రకాశించుచున్నవి.

తా. విచిత్రమైన పూత పూసి నున్నగా ఆశ్చర్యకరముగా ఉన్న ఈ ధనస్సులు ఇంద్రుని బంగారముతో అలంకరించిన వజ్రాయుధముల వలె ఉన్నవి.

మూ. సంపూర్ణాశ్చ శితైర్బాణై స్తూణాశ్చ శుభదర్శనాః, 17
జీవితాన్తకరైర్ఘోరైర్జ్వలద్భిరివ పన్నగైః.

ప్ర.అ. శుభదర్శనాః=శుభకరమైన దర్శనము గల, తూణాశ్చ =అంబులపొదులు కూడ, జీవితాన్తకరైః=జీవితమునకు అంతమును చేయునవి, ఘోరైః=భయంకరములు, జ్వలద్భిః=ప్రజ్వలించుచున్నవి, పన్నగైరివ =సర్పముల వలె ఉన్నవి అయిన, బాణైః=బాణములతో, సంపూర్ణాశ్చ =నిండి ఉన్నవి.

తా. చూచుటకు అందముగా ఉన్న అంబులపొదులు కూడ ప్రాణములు తీసే భయంకరమైన బాణాలతో నిండి ఉన్నవి. ప్రజ్వలించుచున్న ఈ బాణములు సర్పముల వలె ఉన్నవి. 17

మూ. మహాప్రమాణౌ విపులౌ తప్తహాటకభూషణౌ, 18
ఖడ్గావేతౌ విరాజేతే నిర్ముక్తభుజగావివ.

ప్ర.అ. మహాప్రమాణౌ=పెద్ద ప్రమాణము గలవి, విపులౌ =లావుగా ఉన్నవి, తప్తహాటకభూషితౌ=కరిగించి శుద్ధి చేసిన బంగారముచేత అలంకరించబడినవి అయిన, ఏతౌ=ఈ, ఖడ్గౌ= ఖడ్గములు, నిర్ముక్తభుజగావివ=కూసము విడచిన పాముల వలె, విరాజేతే=ప్రకాశించుచున్నవి.

తా. శుద్ధమైన బంగారముతో అలంకరించబడినవై, చాల పెద్దవిగాను, లావు (దళసరి)గాను ఉన్న ఈ ఖడ్గములు కూసము విడచిన సర్పములవలె ఉన్నవి. 18

మూ. ఏవం మాం పరిభాషన్తం కస్మాద్వై నాభిభాషతః. 19
సుగ్రీవో నామ ధర్మాత్మా కశ్చిద్వానరపుఙ్గవః,
వీరో వినికృతో భ్రాత్రా జగద్భ్రమతి దుఃఖితః. 20

ప్ర.అ. ఏవమ్=ఇట్లు, పరిభాషన్తమ్=మాటలాడుచున్న, మామ్= నన్ను గూర్చి, కస్మాత్=ఎందువలన, నాభిభాషతః=మాటలాడరు? సుగ్రీవో నామ=సుగ్రీవు డనే పేరు గల, వీరః=వీరుడు, ధర్మాత్మా =ధర్మాత్ముడు అయిన, కశ్చిత్=ఒకానొక, వానరపుఙ్గవః= వానరశ్రేష్ఠుడు, భ్రాత్రా=సోదరునిచేత, వినికృతః= అవమానింపబడినవాడై, దుఃఖితః=దుఃఖితుడై, జగత్=జగత్తును, భ్రమతి =తిరుగుచున్నాడు.

తా. నే నింతగా మాటలాడుచుండగా మీరు బదులు చెప్ప రేమి? ధర్మాత్ముడు, వీరుడు అయిన సుగ్రీవు డనే ఒక వానరశ్రేష్ఠ డున్నాడు. ఆతనిని అన్నగారు అవమానము చేసి వెడలగొట్టగా అతడు దేశములో తిరుగాడుచున్నాడు.

మూ. ప్రాప్తోఽహం ప్రేషితస్తేన సుగ్రీవేణ మహాత్మనా,
రాజ్ఞా వానరముఖ్యానాం హనుమాన్నామ వానరః. 21

ప్ర.అ. మహాత్మనా=గొప్ప బుద్ధిగలవాడు, వానరముఖ్యానామ్= వానరనాయకులయొక్క, రాజ్ఞా=రాజు అయిన, తేన సుగ్రీవేణ=ఆ సుగ్రీవునిచేత, ప్రేషితః=పంపబడివాడనై, ప్రాప్తఃవచ్చిన, అహమ్=నేను, హనుమాన్నామ=హనుమంతు డనే పేరు గల, వానరఃవానరుడను.

తా. నేను వానరుడను. నా పేరు హనుమంతుడు. వానరనాయకుల రాజు, మహాత్ముడూ అయిన సుగ్రీవుడు పంపగా వచ్చినాను. 21

మూ. యువాభ్యాం స హి ధర్మాత్మా సుగ్రీవః సఖ్యమిచ్ఛతి,
తస్య మాం సచివం విత్తం వానరం పవనాత్మజమ్. 22

భిక్షురూపప్రతిచ్ఛన్నం సుగ్రీవప్రీతికారణాత్,
ఋష్యమూకాదిహ ప్రాప్తం కామగం కామరూపిణమ్. 23

ప్ర.అ. ధర్మాత్మా=ధర్మాత్ముడైన, సః సుగ్రీవః=ఆ సుగ్రీవుడు, యువాభ్యామ్=మీతో, సఖ్యమ్=స్నేహమును, ఇచ్ఛతి= కోరుచున్నాడు. మామ్=నన్ను, సుగ్రీవప్రీతికారణాత్= సుగ్రీవునకు ప్రీతి కలిగించుట అనే కారణమువలన, భిక్షురూపప్రతిచ్ఛన్నమ్ =సంన్యాసిరూపముచేత కప్పబడినవాడను, తస్య=ఆతనియొక్క, సచివమ్=మంత్రినీ, ఋష్యమూకాత్=ఋష్యమూకపర్వతమునుండి, ఇహ=ఇక్కడికి, ప్రాప్తమ్=వచ్చినవాడను, కామగమ్= ఇచ్ఛానుసారము వెళ్లేవాడను, కామరూపిణమ్=ఇచ్ఛానుసారము రూపము ధరించగలవాడను అయిన, పవనాత్మజమ్=వాయుపుత్రుడైన, వానరమ్ =వానరునిగా, విత్తమ్=తెలిసికొనండి.

తా. ధర్మాత్ముడైన ఆ సుగ్రీవుడు మీతో స్నేహమును కోరుచున్నాడు. నేను ఆతని మంత్రిని. వాయుపుత్రుడను. వానరుడను. సుగ్రీవునకు ప్రీతి కలిగించుటకై సంన్యాసిరూపములో కప్పబడి ఋష్యమూకమునుండి ఇక్కడికి వచ్చినాను. ఇచ్ఛానుసారము రూపము ధరించి ఇష్టము వచ్చిన చోటకు వెళ్లుటకు సమర్థుడను. 22,23

మూ. ఏవముక్త్వా తు హనుమాంస్తౌ వీరౌ రామలక్ష్మణౌ,
వాక్యజ్ఞో వాక్యకుశలః పునర్నోవాచ కించన. 24

ప్ర.అ. వాక్యజ్ఞః =మాటలు తెలిసినవాడు, వాక్యకుశలః=మాటలలో నేర్పరి అయిన, హనుమాన్=హనుమంతుడు, వీరౌ=వీరులైన, తౌ రామలక్ష్మణౌ=ఆ రామలక్ష్మణులను గూర్చి, ఏవమ్=ఇట్లు, ఉక్త్వా=పలికి, పునఃమరల, కించన=ఏమీ, నోవాచ= పలకలేదు.

తా. మాటలు తెలిసినవాడు, మాటలాడుటలో నేర్పరి అయిన ఆ హనుమంతుడు వీరులైన ఆ రామలక్ష్మణులతో ఇట్లు పలికి, ఇంక ఏమీ అనకుండగా ఉండిపోయెను. 24

మూ. ఏతచ్ఛ్రుత్వా వచస్తస్య రామో లక్ష్మణమబ్రవీత్,
ప్రహృష్టవదనః శ్రీమాన్ భ్రాతరం పార్శ్వతః స్థితమ్. 25

ప్ర.అ. శ్రీమాన్ =శోభతో కూడిన, రామఃరాముడు, తస్య=ఆతనియొక్క, ఏతత్=ఈ, వచఃవచనమును, శ్రుత్వా=విని, ప్రహృష్టవదనఃవికసించిన ముఖముగలవాడై, పార్శ్వతఃప్రక్కనే, స్థితమ్=ఉన్న, భ్రాతరమ్=సోదరుడైన, లక్ష్మణమ్=లక్ష్మణుని గూర్చి, అబ్రవీత్=పలికెను.

తా. శ్రీమంతుడైన రాముడు హనుమంతుని మాటలు విని, ఆనందముచే వికసించిన ముఖముతో, ప్రక్కనే ఉన్న సోదరుడైన లక్ష్మణునితో ఇట్లు పలికెను.

మూ. సచివోఽయం కపీన్ద్రస్య సుగ్రీవస్య మహాత్మనః,
తమేవ కాఙ్క్షమాణస్య మమాన్తికమిహాగతః. 26

ప్ర.అ. కపీన్ద్రస్య=వానరశ్రేష్ఠుడైన, మహాత్మనః=మహాత్ముడైన, సుగ్రీవస్య=సుగ్రీవునియొక్క, సచివః=మంత్రియైన, అయమ్= ఇతడు, తమేవ=ఆతనినే, కాఙ్క్షమాణస్య=కోరుచున్న, మమ= నాయొక్క, సమీపమ్=సమీపమును గూర్చి, ఇహ=ఇక్కడికి, ఆగతః=వచ్చినాడు.

తా. వానరుల ప్రభువు, మహాత్ముడు అయిన సుగ్రీవుని మంత్రియైన ఇతడు, ఆతనినే వెదకుచు వచ్చిన నా దగ్గరకే వచ్చినాడు. 26

మూ. తమభ్యభాష సౌమిత్రే సుగ్రీవసచివం కపిమ్,
వాక్యజ్ఞం మధురైర్వాక్యైః స్నేహయుక్తమరిందమమ్. 27

ప్ర.అ. సౌమిత్రే=లక్ష్మణా! వాక్యజ్ఞమ్=మాటలు ఎరిగినవాడు, స్నేహయుక్తమ్=స్నేహముతో కూడినవాడు, అరిందమమ్=శత్రువులను నశింప చేయువాడు, సుగ్రీవసచివమ్=సుగ్రీవుని మంత్రీ అయిన, తం కపిమ్ =ఆ వానరుని గూర్చి, మధురైః=మధురములైన, వాక్యైః= వాక్యములతో, అభిభాషస్వ=మాటలాడుము.

తా. లక్ష్మణా! సుగ్రీవుని మంత్రియైన ఈ వానరుడు మాటలు తెలిసినవాడు. స్నేహము కలవాడు. శత్రువులను నశింపచేయువాడు. అట్టి ఈతనితో మధురమైన మాటలతో మాటలాడుము. 27

మూ. నానృగ్వేదవినీతస్య నాయజుర్వేదధారిణః,
నాసామవేదవిదుషః శక్యమేవం విభాషితుమ్. 28

ప్ర.అ. అనృగ్వేదవిదుషః=ఋగ్వేదములో పండితుడు కానివానికి, ఏవమ్= ఇట్లు, భాషితుమ్=మాటలాడుటకు, న శక్యమ్=శక్యము కాదు. అయజుర్వేదధారిణః=యజుర్వేదమును ధరించనివానికి, న=శక్యము కాదు. అసామవేదవిదుషః=సామవేదములో పాండిత్యము లేనివానికి, న= శక్యముకాదు.

తా. ఋగ్వేదమును చదవనివాడు, యజుర్వేదమును చదవనివాడు, సామవేదమును చదవనివాడు ఈ విధముగా మాటలాడజాలడు. 28

మూ. నూనం వ్యాకరణం కృత్స్నమనేన బహుధా శ్రుతమ్,
బహు వ్యాహరతానేన న కించిదపశబ్దితమ్. 29

ప్ర.అ. నూనమ్=నిశ్చయముగా, అనేన=ఇతనిచేత, కృత్స్నమ్= సమస్తమైన, వ్యాకరణమ్=వ్యాకరణము, బహుధా=అనేకవిధముల, శ్రుతమ్=వినబడినది. బహు=అధికముగా, వ్యాహరతా= మాటలాడుచున్న, అనేన=వీనిచేత, కించిత్ =ఏమీ, న అపశబ్దితమ్ =అపశబ్దము చేయబడలేదు.

తా. నిశ్చయముగా ఇతడు వ్యాకరణమును అంతా అనేకపర్యాయములు విని (చదివి) ఉన్నాడు. అందుచేతనే ఇన్ని మాటలు మాటలాడినా ఒక్క అపశబ్దము కూడ ఉచ్చరించలేదు. 29

మూ. న ముఖే నేత్రయోశ్చాపి లలాటే చ భ్రువోస్తథా,
అన్యేష్వపి చ సర్వేషు దోషః సంవిదితః క్వచిత్. 30

ప్ర.అ. ముఖే=ముఖమునందు, నేత్రయోశ్చాపి=నేత్రములయందు, లలాటే=లలాటమునందు, తథా=మరియు, భ్రువోః= కనుబొమ్మలయందు, అన్యేష్వపి చ =ఇతర అవయవములయందు, సర్వేషు=అన్నింటియందు, క్వచిత్=దేనియందూ, దోషః=దోషము, న సంవిదితః=చూడబడలేదు.

తా. ముఖమునందు గాని, నేత్రములయందు గాని, లలాటమునందు గాని, కనుబొమ్మలయందు గాని, మరి ఏ అవయవమునందు గాని ఏ మాత్రము దోషము కనబడలేదు. 30

మూ. అవిస్తరమసందిగ్ధమవిలమ్బితమవ్యథమ్,
ఉరఃస్థం కణ్ఠగం వాక్యం వర్తతే మధ్యమస్వరమ్. 31

ప్ర.అ. వాక్యమ్=(ఇతని)వాక్యము, అవిస్తరమ్=విస్తృతము కానిదిగాను, అసందిగ్ధమ్=సందిగ్ధము కానిదిగాను, అవిలమ్బితమ్=ఆలస్యము లేనిదిగాను, అవ్యథమ్=వ్యథ లేనిదిగాను, ఉరఃస్థమ్=వక్షఃస్థలమునం దున్నదై, కణ్ఠగమ్=కంఠమును చేరి, మధ్యమస్వరమ్=మధ్యమమైన స్వరము గలదిగా ఉన్నది.

తా. ఈతని మాటలలో అవసరము లేని విస్తారము లేదు. సందేహమునకు తావు లేకుండా ఉన్నది. ఉచ్చారణలో ఆలస్యము లేదు. వినువారికి వ్యథ కలిగించుట లేదు. నాభినుండి పైకి వచ్చుచున్నప్పుడు ఇది ముందు (మాటలాడేవానికి మాత్రమే గోచరించే) మధ్యమా వాగ్రూపమున వక్షఃస్థలమును తాకుచు పైకి వచ్చి వినే వాళ్లకు వినబడే వైఖరీరూపమున కంఠమును చేరినది. బిగ్గరగా గాని, మందముగా గాని లేక మధ్యమస్వరములో ఉన్నది. 31

మూ. సంస్కారక్రమసంపన్నామద్భుతామవిలమ్బితామ్,
ఉచ్చారయతి కల్యాణీం వాచం హృదయహారిణీమ్. 32

ప్ర.అ. సంస్కారక్రమసంపన్నామ్=సంస్కారక్రమములతో కూడినది, అద్భుతామ్ =ఆశ్చర్యకరము, అవిలమ్బితామ్=విలంబము లేనిది, కల్యాణీమ్=మంగళప్రదము, హృదయహారిణీమ్ =హృదయమును హరించునదీ అయిన, వాచమ్=వాక్కును, ఉచ్చారయతి=ఉచ్చరించుచున్నాడు.

తా. ఈత డుచ్చరించిన మంగళప్రదమైన వాక్కు, వ్యాకరణసంస్కారసంపన్నమై, క్రమము తప్పక ఆశ్చర్యకరముగా ఉన్నది. ఉచ్చారణలో తొందరలేదు.

మనోహరముగా ఉన్నది. 32

మూ. అనయా చిత్రయా వాచా త్రిస్థానవ్యఞ్జనస్థయా,
కస్య నారాధ్యతే చిత్తముద్యతాసేరరేరపి. 33

ప్ర.అ. త్రిస్థానవ్యఞ్జనస్థయా=వక్షము, కంఠము, శిరస్సు అను అక్షరవ్యంజకములైన (అక్షరోచ్చారణ కుపయుక్తములైన) స్థానములందు ఉన్న, చిత్రయా=చిత్రమైన, అనయా=ఈ, వాచా=వాక్కుచేత, ఉద్యతాసేః=ఎత్తబడిన ఖడ్గము గల, అరేరపి=శత్రువైనా, కస్య=ఎవనియొక్క, చిత్తమ్=చిత్తము, నారాధ్యతే=ఆరాధింపబడదు?

తా. వర్ణములను ఉచ్చరించే వక్షస్థలము, కంఠము, శిరస్సు అను మూడు స్థానములందు చక్కగా నిలచిన అందమైన ఇట్టి మాటలకు ఎవని మనస్సు సంతోషము పొందదు? కత్తి ఎత్తిన శత్రువు మనస్సు కూడ మారిపోవును. 33

మూ. ఏవంవిధో యస్య దూతో న భవేత్పార్థివస్య తు,
సిధ్యన్తి హి కథం తస్య కార్యాణాం గతయోఽనఘ. 34

ప్ర.అ. అనఘ=దోషములు లేనివాడా! యస్య=ఏ, పార్థివస్య=రాజుయొక్క, దూతః=దూత, ఏవంవిధః=ఇట్టివాడుగా, న భవేత్=ఉండడో, తస్య=అట్టి రాజుయొక్క, గతయః=రీతులు, కథమ్=ఎట్లు, సిధ్యన్తి=సిద్ధించును?

తా. దోషములు లేనివాడా! ఇట్టి దూత లేని రాజు తలపెట్టిన పనులు ఎట్లు సిద్ధించును? 34

మూ. ఏవం గుణగణైర్యుక్తా యస్య స్యుః కార్యసాధకాః,
తస్య సిధ్యన్తి సర్వేఽర్థా దూతవాక్యప్రచోదితాః. 35

ప్ర.అ. యస్య=ఏ రాజునకు, ఏవంగుణగణైఃఇట్టి గుణగణములతో, యుక్తాఃకూడిన, కార్యసాధకాఃకార్యమును సాధించు దూతలు, స్యుఃఉందురో, తస్య=అట్టి రాజుయొక్క, సర్వే= సమస్తమైన, అర్థాఃకార్యములు, దూతవాక్యప్రచోదితాఃదూతలయొక్క వాక్యములచేత ప్రేరేపింపబడినవై, సిధ్యన్తి=సిద్ధించును.

తా. ఇట్టి గుణగణములు గల కార్యసాధకులైన దూతలు ఏ రాజువద్ద నుందురో ఆతని కార్యములు ఆ దూతలచే నిర్వర్తింపబడి సిద్ధించును.

వి. హనుమంతుడు పలికిన వాక్యము 18 శ్లోకాలలో ఉన్నది. రాముడు అతని గుణగణాలను ప్రశంసిస్తూ పలికిన మాటలు కూడా దీర్ఘముగా పది శ్లోకాలలో ఉన్నవి. ఈ ప్రశంసావాక్యములను పట్టి (సీతకు ఆచార్యుడు అయి రామునితో కలుపబోయే) హనుమంతునిలో ఉన్న ఆచార్యలక్షణా లన్నీ స్పష్టం అవుతున్నాయి అని వ్యాఖ్యాతలు తదనుగుణంగా వ్యాఖ్యానించినారు. ఈ మాటలలో హనుమంతున కున్న సకలవేదవ్యాకరణపాండిత్యం ఎట్లు స్పష్టం

అవుతున్నదో తెలియదు. "ఏవంగుణగణైర్యుక్తాః" ఇత్యాదివాక్యనిర్మాణంలో వాల్మీకిముద్ర లేదు. ఈ శ్లోకాలు అన్నీ ప్రాచ్యప్రతిలో లేవు. ఈ క్రింది ఒకటిన్నర శ్లోకాలు మాత్రమే ఉన్నాయి : -

"తతః సంచిన్త్య మనసా రామో లక్ష్మణ మబ్రవీత్,
సచివోఽయం కపీన్ద్రస్య సుగ్రీవస్య మహాత్మనః.
తమాభాషస్వ సౌమిత్రే మత్సమీపముపాగతమ్,
వాక్యజ్ఞం మధురై ర్వాక్యైః సత్యజ్ఞం సత్యవాదినమ్". 35

మూ. ఏవముక్తస్తు సౌమిత్రిః సుగ్రీవసచివం కపిమ్,
అభ్యభాషత వాక్యజ్ఞో వాక్యజ్ఞం పవనాత్మజమ్. 36

ప్ర.అ. ఏవమ్=ఇట్లు, ఉక్తః=పలకబడిన, వాక్యజ్ఞః= వాక్యములను ఎరిగిన, సౌమిత్రిః=లక్ష్మణుడు, వాక్యజ్ఞమ్= వాక్యములను ఎరిగినవాడు, పవనాత్మజమ్=వాయు పుత్రుడు, సుగ్రీవసచివమ్=సుగ్రీవుని మంత్రీ అయిన, కపిమ్=హనుమంతుని గూర్చి, అభ్యభాషత=పలికెను.

తా. మాటలలో నేర్పరి యైన లక్ష్మణుడు రాముని మాటలు విని, సుగ్రీవుని మంత్రీ, మాటలలో నేర్పరీ, వాయుపుత్రుడూ అయిన హనుమంతునితో ఇట్లు పలికెను. 36

మూ. విదితా నౌ గుణా విద్వన్సుగ్రీవస్య మహాత్మనః,
తమేవ చావాం మార్గావః సుగ్రీవం ప్లవగేశ్వరమ్. 37

ప్ర.అ. విద్వన్=విద్వాంసుడా! మహాత్మనః=మహాత్ముడైన, సుగ్రీవస్య=సుగ్రీవునియొక్క, గుణాః=గుణములు, నౌ= మాకు, విదితాః=తెలియబడినవి. ఆవామ్=మేము, ప్లవగేశ్వరమ్=వానరుల ప్రభువైన, తమేవ=ఆ సుగ్రీవునే, మార్గావః= వెదకుచున్నాము.

తా. ఓ! బుద్ధిమంతుడా! మహాత్ముడైన సుగ్రీవుని గుణాలను గూర్చి మాకు తెలియును. వానరరాజైన ఆ సుగ్రీవుణ్ణే మేము వెదకుచు వచ్చినాము.

మూ. యథా బ్రవీషి హనుమన్ సుగ్రీవవచనాదిహ,
తత్తథా హి కరిష్యావో వచనాత్తవ సత్తమ. 38

ప్ర.అ. సత్తమ=సత్పురుషులలో శ్రేష్ఠుడవైన, హనుమన్= హనుమంతుడా! ఇహ=ఇప్పుడు, సుగ్రీవవచనాత్=సుగ్రీవుని వచనమువలన, యథా=ఎట్లు, బ్రవీషి=పలుకుచున్నావో, తత్= దానిని, తవ=నీయొక్క, వచనాత్=వచనమువలన, తథా=అట్లే, కరిష్యావః=చేసెదము.

తా. సత్పురుషులలో శ్రేష్ఠుడైన ఓ! హనుమంతుడా! సుగ్రీవుని మాటల ప్రకారము నీవు ఇప్పుడు చెప్పిన విధముగానే మేము చేసెదము. 38

మూ. తత్తస్య వాక్యం నిపుణం నిశమ్య
ప్రహృష్టరూపః పవనాత్మజః కపిః,
మనః సమాధాయ జయోపపత్తౌ
సఖ్యం తదా కర్తుమియేష తాభ్యామ్. 39

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే కిష్కింధాకాణ్డే
తృతీయః సర్గః.

ప్ర.అ. పవనాత్మజః=వాయుపుత్రుడైన, కపిః=హనుమంతుడు, తస్య=ఆత నియొక్క, నిపుణమ్=నేర్పుతో కూడిన, తత్ వాక్యమ్= ఆ వాక్యమును, నిశమ్య=విని, ప్రహృష్టరూపః=చాలా సంతోషించినవాడై, జయోపపత్తౌ=జయప్రాప్తి యందు, మనః= మనస్సును, సమాధాయ=ఉంచి, తదా=అప్పుడు, తాభ్యామ్= వారితో, సఖ్యమ్=సుగ్రీవునకు స్నేహమును, కర్తుమ్=చేయుటకు, ఇయేష=ఇచ్ఛయించెను.

తా. హనుమంతుడు నేర్పుగా పలికిన ఆ లక్ష్మణుని వాక్యమును విని చాల సంతోషించి, జయమును సంపాదించవచ్చు నని మనస్సులో అనుకొని, వారిద్దరితో సుగ్రీవునకు స్నేహము చేయవచ్చు నని నిశ్చయించుకొనెను.

వి. పై నాలుగు శ్లోకాలు ప్రాచ్యప్రతిలో లేవు. 39

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో
మూడవసర్గ సమాప్తము.

అథ చతుర్థః సర్గః

[లక్ష్మణుడు హనుమంతునకు రాముని వనవాసకారణమును, సీతాహరణ వృత్తాంతమును చెప్పి, సీతను అన్వేషించుటలో సుగ్రీవుని సాహాయ్యము కావలె నని కోరగా హనుమంతుడు వారిద్దరికి నమ్మిక కలగచేసి తనతో వారిని తీసికొని వెళ్లుట]

మూ. తతః ప్రహృష్టో హనుమాన్ కృత్యవానితి తద్వచః,
శ్రుత్వా మధురభావం చ సుగ్రీవం మనసా గతః. 1

ప్ర.అ. తతః=అటుపిమ్మట, కృత్యవాన్=మంచి కృత్యములు గల, హనుమాన్=హనుమంతుడు, ఇతి=ఇట్లు, తద్వచః=ఆ లక్ష్మణుని వచనమును, శ్రుత్వా=విని, మధురభావం చ= మధురభావమును కూడ, (తెలిసికొని), ప్రహృష్టః=సంతోషించినవాడై, మనసా=మనస్సుచేత, సుగ్రీవమ్=సుగ్రీవుణ్ణి గూర్చి, గతః= వెళ్ళినాడు.

తా. పిమ్మట కృత్యములలో నేర్పు గల హనుమంతుడు లక్ష్మణుని మాటలు విని, వారి సద్భావమును కూడ తెలిసికొని, సంతోషించి, మనసా సుగ్రీవుని సన్నిధి చేరెను. (సుగ్రీవుని కార్యము సిద్ధించిన దని అనుకొనెను.) 1

మూ. భావ్యో రాజ్యాగమస్తస్య సుగ్రీవస్య మహాత్మనః,
యదయం కృత్యవాన్ ప్రాప్తః కృత్యం చైతదుపాగతమ్. 2

ప్ర.అ. మహాత్మనః=మహాత్ముడైన, తస్య సుగ్రీవస్య=ఆ సుగ్రీవునకు, రాజ్యాగమః=రాజ్యప్రాప్తి, భావ్యః=సంభావ్యము. యత్= ఎందువలన, కృత్యవాన్=ప్రయోజనము గల, అయమ్=ఇతడు, ప్రాప్తః=వచ్చినాడో. ఏతత్=ఈ, కృత్యం చ=కార్యము కూడా, ఉపాగతమ్=వచ్చినది.

తా. ఒక ప్రయోజనమును కోరి ఈ మహాపురుషుడు వచ్చినాడు. ఈ కృత్యము సుగ్రీవుడు చేయగలిగినదిగా కూడా ఉన్నది. అందుచేత మహాత్ముడైన సుగ్రీవునకు రాజ్యము లభించే అవకాశ మున్నది. 2

మూ. తతః పరమసంహృష్టో హనుమాన్ ప్లవగోత్తమః,
ప్రత్యువాచ తతో వాక్యం రామం వాక్యవిశారదమ్. 3

ప్ర.అ. తతః=అటు పిమ్మట, పరమసంహృష్టః=చాలా సంతోషించిన, ప్లవగోత్తమః=వానరశ్రేష్ఠుడైన, హనుమాన్=హనుమంతుడు, తతః=అటుపిమ్మట, వాక్యవిశారదమ్=మాటలలో నేర్పరి యైన, రామమ్=రాముని గూర్చి, వాక్యమ్=వాక్య

మును, ప్రత్యువాచ= తిరిగి పలికెను.

తా. పిమ్మట చాలా సంతోషించిన వానరశ్రేష్ఠుడైన హనుమంతుడు మాటలలో నేర్పరియైన రామునితో ఇట్లు పలికెను. 3

మూ. కిమర్థం చ వనం ఘోరం పమ్పాకాననమణ్డితమ్,
ఆగతః పానుజో దుర్గం నానావ్యాలమృగాయుతమ్. 4

ప్ర.అ. పానుజః=తమ్మునితో కూడిన నీవు, పమ్పాకాననమణ్డితమ్= పంపాసమీపమునం దున్న వనములచేత అలంకరింపబడినది, దుర్గమ్= ప్రవేశింప శక్యముకానిది, నానావ్యాలమృగాయుతమ్=అనేకవిధములైన సర్పములతోను, మృగములతోను కూడినది అయిన, ఘోరమ్=భయంకరమైన, వనమ్=అరణ్యమును గూర్చి, కిమర్థమ్=ఎందుకు, ఆగతః= వచ్చినావు.

తా. పంపాపరిసరములలో ఉన్న వనములచేత అలంకరింపబడిన ఈ అరణ్యము భయంకరమైనది. ప్రవేశింప శక్యముకానిది. ఇది అనేకవిధములైన సర్పములతోను, మృగములతోను నిండి ఉన్నది. అట్టి ఈ అరణ్యములోనికి నీవు, నీ తమ్ముడు ఎందుకు వచ్చినారు? 4

మూ. తస్య తద్వచనం శ్రుత్వా లక్ష్మణో రామచోదితః,
ఆచచక్షే మహాత్మానం రామం దశరథాత్మజమ్. 5

ప్ర.అ. లక్ష్మణః=లక్ష్మణుడు, తస్య=ఆతనియొక్క, తత్=ఆ, వచనమ్=వచనమును, శ్రుత్వా=విని, రామచోదితః= రామునిచేత ప్రేరితుడై, మహాత్మానమ్=మహాత్ముడు, దశరథాత్మజమ్= దశరథుని కుమారుడు అయిన, రామమ్=రాముణ్ణి గూర్చి, ఆచచక్షే=చెప్పెను.

తా. లక్ష్మణుడు ఆ హనుమంతుని మాటలు విని, రాముడు ప్రేరేపింపగా మహాత్ముడు, దశరథకుమారుడు అయిన రాముణ్ణి గూర్చి ఆతనితో ఇట్లు చెప్పెను.

మూ. రాజా దశరథో నామ ద్యుతిమాన్ ధర్మవత్సలః,
చాతుర్వర్ణ్యం స్వధర్మేణ నిత్యమేవానుపాలయన్. 6

ప్ర.అ. ద్యుతిమాన్=కాంతిగలవాడు, ధర్మవత్సలః=ధర్మమునందు ఆసక్తి గలవాడు, చాతుర్వర్ణ్యమ్=నాలుగు వర్ణములను, నిత్యమేవ= నిత్యమూ, స్వధర్మేణ=స్వధర్మముచేత, అభిపాలయన్=పాలించువాడు అయిన, దశరథో నామ=దశరథుడనే పేరు గల, రాజా=రాజు ఉండెను.

తా. కాంతి గలవాడు, ధర్మమునందు ఆసక్తి గలవాడు, నాలుగు వర్ణములను స్వధర్మానుసారము నిత్యమూ పరిపాలించేవాడు అయిన దశరథుడనే రాజు ఉండెను. 6

మూ. న ద్వేష్టా విద్యతే తస్య స తు ద్వేష్టి న కంచన,
స తు సర్వేషు భూతేషు పితామహా ఇహాపరః. 7
అగ్నిష్టోమాదిభిర్యజ్ఞైరిష్టవానాప్తదక్షిణైః.

ప్ర.అ. తస్య=ఆతనికి, ద్వేష్టా=ద్వేషించేవాడు, న విద్యతే=లేడు. సః=అతడు, కంచన=ఎవనినీ, న ద్వేష్టి=ద్వేషించడు. సః=అతడు, సర్వేషు=సమస్తమైన, భూతేషు=ప్రాణుల విషయమునందు, అపరః=మరియొక, పితామహాః ఇవ=బ్రహ్మ దేవుడు వంటివాడు. ఆప్తదక్షిణైః=ఇవ్వబడిన దక్షిణలు గల, అగ్నిష్టోమా దిభిః=అగ్నిష్టోమము మొదలైన, యజ్ఞైః=యజ్ఞములతో, ఇష్టవాన్= యాగములు చేసినవాడు.

తా. ఆ దశరథుణ్ణి ద్వేషించేవా డెవ్వడూ లేడు. అతడు కూడ ఎవరినీ ద్వేషించడు (చలేదు). అందరు ప్రాణుల విషయములోను అతడు రెండవ బ్రహ్మదేవుడు వలె ప్రవర్తించుచుండెడివాడు. అతడు భూరిదక్షిణ లిచ్చి అగ్నిష్టోమాదియాగములు చేసినాడు.

వి. ఆరవ శ్లోకంలోని ఉత్తరార్ధము, ఈ సార్ధశ్లోకము ప్రాచ్యప్రతిలో లేవు.

మూ. తస్యాయం పూర్వజః పుత్రో రామో నామ జనైః శ్రుతః, 8
శరణ్యః సర్వభూతానాం పితుర్నిర్దేశపారగః.

ప్ర.అ. అయమ్=ఇతడు, తస్య=ఆ దశరథునియొక్క, పూర్వజః= ముందు పుట్టిన, (పెద్దవాడైన), పుత్రః=పుత్రుడు. రామో నామ= రాము డనే పేరు గలవాడుగా, జనైః=జనులచేత, శ్రుతః= వినబడినవాడు. సర్వభూతానామ్=సకల ప్రాణులకు, శరణ్యః= రక్షకుడు. పితుః=తండ్రియొక్క, నిర్దేశపారగః=ఆజ్ఞయొక్క అంతమును పొందినవాడు.

తా. రాముడనే పేరుతో జనులలో ప్రసిద్ధుడైన ఇతడు ఆ దశరథుని పెద్ద కుమారుడు. సకలప్రాణులకు అభయ మిచ్చువాడు. తండ్రి ఆజ్ఞను పూర్తిగా పాలించువాడు. 8

మూ. జ్యేష్ఠో దశరథస్యాయం పుత్రాణాం గుణవత్తరః, 9
రాజలక్షణసంయుక్తః సంయుక్తో రాజ్యసమ్పదా,
రాజ్యాద్భ్రిష్టో మయా వస్తుం వనే సార్ధమిహాగతః. 10

ప్ర.అ. దశరథస్య=దశరథునియొక్క, పుత్రాణామ్=పుత్రులలో, జ్యేష్ఠః=పెద్ద వాడు, గుణవత్తరః=అధికమైన సద్గుణములు కలవాడు, రాజలక్షణసంయుక్తః=రాజల క్షణములతో కూడినవాడు, రాజ్యసమ్పదా= రాజ్యలక్ష్మితో, సంయుక్తః=కూడినవాడు అయిన, అయమ్=ఇతడు, రాజ్యాత్=రాజ్యమునుండి, భ్రష్టః=భ్రష్టుడై, వనే=వనము నందు, వస్తుమ్=నివసించుటకు, మయా సార్ధమ్=నాతో కూడ, ఇహ= ఇక్కడికి,

ఆగతః=వచ్చినాడు.

తా. దశరథపుత్రులలో జ్యేష్ఠుడైన ఇతడు అందరికంటెను అధికగుణవంతుడు. రాజలక్షణసంపన్నుడు. రాజ్యసంపదతో కూడినవాడు. కాని ఇతడు రాజ్యభ్రష్టుడగుటచే అరణ్యములో నివసించుటకై నాతో కూడ ఇక్కడికి వచ్చినాడు. 9, 10

మూ. భార్యయా చ మహాభాగ సీతయానుగతో వశీ,
దినక్షయే మహాతేజాః ప్రభయేవ దివాకరః. 11

ప్ర.అ. మహాభాగ=మహాభాగ్యవంతుడా! వశీ=ఇంద్రియనిగ్రహవంతుడు, మహాతేజాః=గొప్ప తేజస్సు కలవాడు అయిన ఇతడు, దినక్షయే= సాయంకాలమునందు, దివాకరః=సూర్యుడు, ప్రభయేవ=కాంతిచేత వలె, భార్యయా=భార్యయైన, సీతయా=సీతచేత, అనుగతః= అనుసరించబడినాడు.

తా. ఓ! మహాభాగ్యవంతుడా! ఇంద్రియనిగ్రహవంతుడు, మహాతేజఃశాలీ అయిన ఈతని భార్యయైన సీత సాయంకాలసమయమున సూర్యుణ్ణి కాంతి వెంబడించినట్లు వెంబడించి వచ్చినది. 11

మూ. అహమస్యావరో భ్రాతా గుణైర్దాస్యముపాగతః,
కృతజ్ఞస్య బహుజ్ఞస్య లక్ష్మణో నామ నామతః. 12

ప్ర.అ. అహమ్=నేను, కృతజ్ఞస్య=కృతజ్ఞుడు, బహుజ్ఞస్య= అనేక విషయములు తెలిసినవాడు అయిన, అస్య=ఈతనియొక్క, గుణైఃగుణములచేత, దాస్యమ్=దాసత్వమును, ఉపాగతః= పొందిన, అవరః భ్రాతా=చిన్న సోదరుడను. నామతః=పేరువలన, లక్ష్మణో నామ=లక్ష్మణు డను ప్రసిద్ధి కలవాడను.

తా. నేను ఈతని తమ్ముడను. కృతజ్ఞుడు, అనేక విషయములు తెలిసినవాడు అయిన ఈతని గుణములచేత ఆవర్జింపబడినవాడనై దాసుడ నైతిని. నా పేరు లక్ష్మణుడు. 12

మూ. సుఖార్హస్య మహార్హస్య సర్వభూతహితాత్మనః,
ఐశ్వర్యేణ విహీనస్య వనవాసే రతస్య చ, 13
రక్షసాపహృతా భార్యా రహితే కామరూపిణా,
తచ్చ న జ్ఞాయతే రక్షః పత్నీ యేనాస్య వా హృతా. 14

ప్ర.అ. సుఖార్హస్య=సుఖమునకు తగినవాడు, మహార్హస్య=చాల పూజ్యుడు, సర్వభూతహితాత్మనఃసకలప్రాణులకు హితమైన బుద్ధి కలవాడు, ఐశ్వర్యేణ=ఐశ్వర్యముతో, విహీనస్య=విహీనుడై, వనవాసే=వనవాసమునందు, రతస్య=ఆసక్తుడూ అయిన ఈ రామునియొక్క, భార్యా=భార్య, రహితే=జనశూన్యమైన ప్రదేశమునందు, కామరూపిణా=స్వేచ్ఛానుసారము రూపము గల, రక్షసా=రాక్షసునిచేత,

అపహృతా=అపహరించబడినది. యేన వా=ఎవనిచేత, అస్య= ఈతనియొక్క, పత్నీ=భార్య, హృతా=హరింపబడినదో, తత్=ఆ, రక్షః=రాక్షసుడు, న జ్ఞాయతే=తెలియబడుటలేదు.

తా. సుఖమునకు తగినవాడు, చాల పూజ్యుడు, సకలప్రాణులకు హితమును కోరువాడు అయిన ఈ రాముడు ఐశ్వర్యమును కోల్పోయి అరణ్యములో నివసించుచుండగా, స్వేచ్ఛానుసారము రూపములను ధరించగలిగిన రాక్షసుడు ఈతని భార్యను అపహరించెను. అట్లు అపహరించిన రాక్షసు డెవ్వడో తెలియలేదు. 13, 14

మూ. దనుర్నామ శ్రియః పుత్రః శాపాద్రాక్షసతాం గతః,
ఆఖ్యాతస్తేన సుగ్రీవః సమర్థో వానరాధిపః. 15

ప్ర.అ. శ్రియః=శ్రీఅనువానియొక్క, పుత్రః=పుత్రుడు, శాపాత్=శాపము వలన, రాక్షసతామ్=రాక్షసత్వమును, గతః=పొందినవాడు అయిన, దనుః నామ=దనువు అనే వా డున్నాడు. తేన=ఆతనిచేత, వానరాధిపః=వానరాధిపుడైన, సుగ్రీవః=సుగ్రీవుడు, సమర్థః= సమర్థుడుగా, ఆఖ్యాతః=చెప్పబడినాడు.

తా. శ్రీపుత్రుడైన దనువు అనువాడు శాపవశముచేత రాక్షసత్వము పొందినాడు. వానరరాజైన సుగ్రీవుడు మంచి సామర్థ్యము కలవా డని ఆతడు చెప్పినాడు. 15

మూ. స జ్ఞాస్యతి మహావీర్యస్తవ భార్యాపహారిణమ్,
ఏవముక్త్వా దనుః స్వర్గం భ్రాజమానో దివం గతః. 16

ప్ర.అ. మహావీర్యః=గొప్ప పరాక్రమము గల, సః=అతడు, తవ= నీయొక్క, భార్యాపహారిణమ్=భార్యను అపహరించిన వానిని, జ్ఞాస్యతి=తెలుసుకొన గలడు. దనుః=దనువు, ఏవమ్=ఇట్లు, ఉక్త్వా= పలికి, భ్రాజమానః=ప్రకాశించుచు, స్వర్గమ్=స్వర్గమును గూర్చి, దివం గతః=ఆకాశమును పొందినాడు.

తా. "గొప్ప పరాక్రమము గల ఆ సుగ్రీవుడు నీ భార్యను అపహరించినవానిని గూర్చి తెలిసికొనగలడు" అని అతడు రామునితో చెప్పి, ప్రకాశించుచున్న శరీరముతో, స్వర్గమునకు పోవుటకై ఆకాశములోనికి ఎగిరినాడు. 16

మూ. ఏతత్తే సర్వమాఖ్యాతం యాథాతథ్యేన పృచ్ఛతః,
అహం చైవ చ రామశ్చ సుగ్రీవం శరణం గతౌ. 17

ప్ర.అ. పృచ్ఛతః=అడుగుచున్న, తే=నీకు, ఏతత్=ఇది, సర్వమ్=అంతా, యాథాతథ్యేన=యథార్థముగా, ఆఖ్యాతమ్= చెప్పబడినది. అహం చైవ=నేను, రామశ్చ=రాముడూ, సుగ్రీవమ్=సుగ్రీవుణ్ణి, శరణమ్=రక్షకునిగా, గతౌ= పొందినాము.

తా. నీ ప్రశ్నలకు సమాధానముగా ఈ విషయ మంతా ఉన్నదున్నట్లు చెప్పినాను. నేను, రాముడు కూడా సుగ్రీవుణ్ణి శరణు పొందినాము. 17

మూ. ఏష దత్త్వా చ విత్తాని ప్రాప్య చానుత్తమం యశః,
లోకనాథః పురా భూత్వా సుగ్రీవం నాథమిచ్ఛతి. 18

ప్ర.అ. ఏషః=ఈ రాముడు, విత్తాని=ధనములను, దత్త్వా చ= ఇచ్చి, అనుత్తమమ్=చాల గొప్పదైన, యశః=కీర్తిని, ప్రాప్య చ=పొంది, పురా=పూర్వము, లోకనాథః=లోకమునకు నాథుడై, సుగ్రీవమ్=సుగ్రీవుణ్ణి, నాథమ్=రక్షకునిగా, ఇచ్ఛతి= కోరుచున్నాడు.

తా. పూర్వము ఏ రాముడు లోకాలకు ధనములు పంచిపెట్టి, గొప్ప కీర్తి గడించి లోకులకు సంరక్షకుడుగా ఉండెనో ఆతడు సుగ్రీవుని సాహాయ్యమును కోరుచున్నాడు. 18

మూ. పితా యస్య పురా హ్యాసీచ్ఛరణ్యో ధర్మవత్సలః,
తస్య పుత్రః శరణ్యస్య సుగ్రీవః శరణం గతః. 19

ప్ర.అ. పురా=పూర్వము, యస్య=ఏ రామునియొక్క, ధర్మవత్సలః= ధర్మము నందు ప్రేమగల, పితా=తండ్రి, శరణ్యః=శరణాగతరక్షకుడుగా, ఆసీత్=ఉండెనో, శరణ్యస్య=శరణాగత రక్షకుడైన, తస్య=అట్టి దశరథునియొక్క, పుత్రః=పుత్రుడు, సుగ్రీవమ్= సుగ్రీవుని, శరణం గతః=శరణు పొందినాడు.

తా. ఏ రాముని తండ్రియైన, ధర్మమునందు ఆసక్తి గల దశరథుడు శరణాగతరక్షకుడుగా ఉండేవాడో అట్టి దశరథుని కుమారుడైన రాముడు సుగ్రీవుని శరణు జొచ్చినాడు. 19

మూ. సర్వలోకస్య ధర్మాత్మా శరణ్యః శరణం పురా,
గురుర్మే రాఘవః సోఽయం సుగ్రీవం శరణం గతః. 20

ప్ర.అ. ధర్మాత్మా=ధర్మాత్ముడు, శరణ్యః=శరణాగతరక్షకుడు, పురా= పూర్వము, సర్వలోకస్య=సమస్తలోకముయొక్క, శరణమ్=రక్షకుడు, మే= నాయొక్క, గురుః=అన్న అయిన, సః అయమ్=అట్టి ఈ, రాఘవః=రాముడు, సుగ్రీవమ్= సుగ్రీవుణ్ణి, శరణం గతః=శరణు పొందినాడు.

తా. ధర్మాత్ముడు, శరణాగతరక్షకుడు, పూర్వము సకలలోకమును రక్షించినవాడు, నా అన్నగారు అయిన అట్టి, ఈ రాముడు సుగ్రీవుని శరణు పొందినాడు. 20

మూ. యస్య ప్రసాదే సతతం ప్రసీదేయురిమాః ప్రజాః,
స రామో వానరేన్ద్రస్య ప్రసాదమభికాంక్షతే. 21

ప్ర.అ. యస్య=ఏ రామునియొక్క, ప్రసాదే=అనుగ్రహమునందు, ఇమాః=ఈ, ప్రజాః=ప్రజలు, సతతమ్=ఎల్లప్పుడూ, ప్రసీదేయుః=సుఖముగా ఉందురో, సః రామః=అట్టి రాముడు, వానరేన్ద్రస్య=వానరరాజుయొక్క, ప్రసాదమ్=అనుగ్రహమును, అభికాంక్షతే=కోరుచున్నాడు.

తా. ఏ రాముని అనుగ్రహము సంపాదించుకొని ఈ ప్రజలందరూ సుఖముగా ఉందురో అట్టి రాముడు సుగ్రీవుని అనుగ్రహమును కోరుచున్నాడు.

మూ. యేన సర్వగుణోపేతాః పృథివ్యాం సర్వపార్థివాః,
మానితాః సతతం రాజ్ఞా సదా దశరథేన వై. 22
తస్యాయం పూర్వజః పుత్రస్త్రిషు లోకేషు విశ్రుతః,
సుగ్రీవం వానరేన్ద్రం తు రామః శరణమాగతః. 23.

ప్ర.అ. రాజ్ఞా=రాజైన, యేన దశరథేన=ఏ దశరథునిచేత, పృథివ్యామ్=భూమియం దున్న, సర్వగుణోపేతాః=సమస్తగుణములతో కూడిన, సర్వపార్థివాః=సమస్తరాజులు, సదా=ఎల్లప్పుడు, సతతమ్=నిరంతరమూ, మానితాః=గౌరవించబడినారో, తస్య= అట్టి దశరథునియొక్క, పూర్వజః=మొదటపుట్టిన, పుత్రః=పుత్రుడు, త్రిషు లోకేషు=మూడు లోకములయందు, విశ్రుతః= ప్రసిద్ధుడు అయిన, అయం రామః=ఈ రాముడు, వానరేన్ద్రమ్= వానరరాజైన, సుగ్రీవమ్=సుగ్రీవుణ్ణి, శరణం గతః=శరణు జొచ్చినాడు.

తా. ఏ దశరథమహారాజు భూమియం దున్న, సకలగుణములతో కూడిన రాజుల నందరిని తన సామంతులనుగా ఎల్లప్పుడూ అనుగ్రహదృష్టితో సత్కరించుచుండేవాడో అట్టి దశరథుని జ్యేష్ఠపుత్రుడు, మూడు లోకాలలో ప్రసిద్ధుడు అయిన రాముడు వానరరాజైన సుగ్రీవుని శరణు జొచ్చినాడు. 23

మూ. శోకాభిభూతే రామే తు శోకార్తే శరణం గతే,
కర్తుమర్హతి సుగ్రీవః ప్రసాదం హరియూథప. 24

ప్ర.అ. హరియూథప=ఓ! వానరనాయకా! శోకాభిభూతే=శోకముచేత తిరస్కరింపబడినవాడు, శోకార్తే=శోకముచేత పీడింపబడినవాడు, శరణం గతే=శరణు చేరినవాడు అయిన, రామే=రామునియందు, సుగ్రీవః=సుగ్రీవుడు, ప్రసాదమ్=అనుగ్రహమును, కర్తుమ్= చేయుటకు, అర్హతి=తగియున్నాడు.

తా. ఓ! వానరయూథనాయకా! శోకమునకు లొంగిపోయి, శోకముచేత పీడింపబడుచు, శరణుజొచ్చిన ఈ రామునిపై సుగ్రీవుడు అనుగ్రహము చూపవలెను.

వి. 17వ శ్లోకం ఉత్తరార్ధము, 19-23 శ్లోకాలు ప్రాచ్యపాఠంలో లేవు. లక్ష్మణుడు ఇంత దీనముగా ప్రార్థించినా డనుట అనుచితముగా ఉన్నది. 24

మూ. ఏవం బ్రువాణం సౌమిత్రిం కరుణం సాశ్రుపాతనమ్,
హనుమాన్ప్రత్యువాచేదం వాక్యం వాక్యవిశారదః. 25

ప్ర.అ. కరుణమ్=దీనముగాను, సాశ్రుపాతనమ్=కన్నీళ్లపతనముతో కూడునట్లుగాను, ఏవమ్=ఇట్లు, బ్రువాణమ్=పలుకుచున్న, సౌమిత్రిమ్=లక్ష్మణుని గూర్చి, వాక్యవిశారదః=మాటలలో నేర్పరియైన, హనుమాన్=హనుమంతుడు, ఇదమ్=ఈ, వాక్యమ్= వాక్యమును, ప్రత్యువాచ=తిరిగి పలికెను.

తా. మాటలలో నేర్పరియైన హనుమంతుడు, అట్లు దీనముగా కన్నీళ్లు కార్చుచు లక్ష్మణుడు పలికిన మాటలు విని ఇట్లు పలికెను. 25

మూ. ఈదృశా బుద్ధిసంపన్నా జితక్రోధా జితేన్ద్రియాః,
ద్రష్టవ్యా వానరేన్ద్రేణ దిష్ట్యా దర్శనమాగతాః. 26

ప్ర.అ. బుద్ధిసంపన్నాః=సద్బుద్ధితో కూడినవారు, జితక్రోధాః= జయించబడిన క్రోధము గలవారు, జితేన్ద్రియాః=జయించబడిన ఇంద్రియములు కలవారు, దిష్ట్యా=దైవవశము చేత, దర్శనమ్= దర్శనమును, ఆగతాః=పొందినవారు అయిన, ఈదృశాః=ఇట్టి, వీరు, వానరేన్ద్రేణ=వానరరాజుచేత, ద్రష్టవ్యాః=చూడదగినవారు.

తా. బుద్ధిమంతులు, క్రోధమును జయించినవారు, ఇంద్రియములను జయించినవారు అయిన మీవంటివారి దర్శనము అదృష్టవశముచేతనే లభించును. అట్టి మిమ్ములను సుగ్రీవుడు తప్పక చూడవలెను. 26

మూ. స హి రాజ్యాచ్చ విభ్రష్టః కృతవైరశ్చ వాలినా,
హృతదారో వనే త్రస్తో భ్రాత్రా వినికృతో భృశమ్. 27

ప్ర.అ. వాలినా=వాలితో, కృతవైరః=చేయబడిన వైరము గలవాడు, భ్రాత్రా=సోదరుడైన ఆ వాలిచేత, హృతదారః=హరింపబడిన భార్య గలవాడు, భృశమ్=మిక్కిలి, వినికృతః=అవమానించబడినవాడు, రాజ్యాత్=రాజ్యమునుండి, విభ్రష్టః=భ్రష్టుడు అయిన, సః= అతడు, త్రస్తః=భయపడినవాడై, వనే=వనమునందు నివసించుచున్నాడు.

తా. సుగ్రీవుడు వాలితో వైరము పెట్టుకొనినాడు. వాలి సుగ్రీవుని భార్యను అపహరించి చాల అవమానించి రాజ్యభ్రష్టుని చేసినాడు. అతడు అరణ్యములో భయపడుచు కాలము గడపుచున్నాడు. 27

మూ. కరిష్యతి స సాహాయ్యం యువయోర్భాస్కరాత్మజః,
సుగ్రీవః సహ చాస్మాభిః సీతాయాః పరిమార్గణే. 28

ప్ర.అ. భాస్కరాత్మజః=సూర్యుని కుమారుడైన, సుగ్రీవః=సుగ్రీవుడు, అస్మాభిః సహ=మాతో కూడ, సీతాయాః=సీతయొక్క, పరిమార్గణే=వెదకుటయందు,

యువయోఃమీకు, సాహాయ్యమ్= సాహాయ్యమును, కరిష్యతి=చేయగలడు.

తా. సూర్యపుత్రుడైన సుగ్రీవుడు మాతో కలిసి, సీతాన్వేషణమునందు మీకు సాహాయ్యము చేయగలడు. 28

మూ. ఇత్యేవముక్త్వా హనుమాన్ శ్లక్ష్ణం మధురయా గిరా,
బభాషే పాధు గచ్ఛామః సుగ్రీవమితి రాఘవమ్. 29

ప్ర.అ. హనుమాన్=హనుమంతుడు, మధురయా=మధురమైన, గిరా=వాక్కుతో, ఇత్యేవమ్=ఇట్లు, శ్లక్ష్ణమ్=మృదువుగా, ఉక్త్వా=పలికి, సాధు=మంచిది; సుగ్రీవమ్=సుగ్రీవుని గూర్చి, గచ్ఛామః=వెళ్లుదము, ఇతి=అని, రాఘవమ్=రాముని గూర్చి, బభాషే=పలికెను.

తా. హనుమంతుడు ఈ విధముగా మధురములైన మాటలు మృదువుగా పలికి, "మంచిది, సుగ్రీవుని దగ్గరకు వెళ్లెదము" అని రామునితో అనెను. 29

మూ. ఏవం బ్రువన్తం ధర్మాత్మా హనుమన్తం స లక్ష్మణః,
ప్రతిపూజ్య యథాన్యాయమిదం ప్రోవాచ రాఘవమ్. 30

ప్ర.అ. ధర్మాత్మా=ధర్మాత్ముడైన, సః లక్ష్మణఃఆ లక్ష్మణుడు, ఏవమ్=ఇట్లు, బ్రువన్తమ్=పలుకుచున్న,హనుమన్తమ్= హనుమంతుని, యథాన్యాయమ్=న్యాయానుసారము, ప్రతిపూజ్య= పూజించి, రాఘవమ్=రాముని గూర్చి, ఇదమ్=ఈ వాక్యమును, ప్రోవాచ=పలికెను.

తా. ధర్మాత్ముడైన ఆ లక్ష్మణుడు ఇట్లు పలుకుచున్న ఆ హనుమంతుణ్ణి తగు విధముగా గౌరవించి రామునితో ఇట్లు పలికెను. 30

మూ. కపిః కథయతే హ్యేష యథాయం మారుతాత్మజః,
కృత్యవాన్ పోఽపి సంప్రాప్తః కృతకృత్యోఽసి రాఘవ. 31

ప్ర.అ. రాఘవ=రామా! మారుతాత్మజఃవాయుపుత్రుడైన, అయం కపిఃఈ వానరుడు, హ్యేషఃసంతోషించినవాడై, యథా=ఎట్లు, కథయతే=చెప్పుచున్నాడో, సోఽపి=అతడు కూడ, కృత్యవాన్=కృత్యము కలవాడై, సంప్రాప్తఃవచ్చినాడు. కృతకృత్యఃచేయబడిన పని గలవాడవు. అసి=అగుచున్నావు (అయినావు).

తా. రామా! ఈ హనుమంతుడు సంతోషముతో మాటలాడుచున్న విధము చూడగా ఇతడు మనతో పని ఉండి వచ్చినట్లు కనబడుచున్నది. ఇక నీ(మన) కార్యము పూర్తి యైనట్లే. 31

మూ. ప్రసన్నముఖవర్ణశ్చ వ్యక్తం హ్యేష్టశ్చ భాషతే,
నానృతం వక్ష్యతే వీరో హనుమాన్ మారుతాత్మజః . 32

ప్ర.అ. వ్యక్తమ్=స్పష్టముగా, ప్రసన్నముఖవర్ణశ్చ=ప్రసన్నమైన ముఖవర్ణము

కలవాడై, హృష్టశ్చ=సంతోషించుచు, భాషతే= మాటలాడుచున్నాడు. మారుతాత్మజః=వాయుపుత్రుడైన, హనుమాన్= హనుమంతుడు, అనృతమ్=అసత్యముగా, న వక్ష్యతే=పలకడు.

తా. ఇతడు ప్రసన్నమైన ముఖవర్ణముతో, సంతోషపూర్వకముగా మాటలాడుచున్నా డనునది స్పష్టముగా కనబడుచున్నది. వాయుపుత్రుడైన హనుమంతుడు అసత్యము పలకడు. 32

మూ. తతః స తు మహాప్రాజ్ఞో హనుమాన్ మారుతాత్మజః,
జగామాదాయ తౌ వీరౌ హరిరాజాయ రాఘవౌ. 33

ప్ర.అ. తతః=అటుపిమ్మట, మహాప్రాజ్ఞః=గొప్ప బుద్ధి గల, మారుతాత్మజః=వాయుపుత్రుడైన, సః హనుమాన్=ఆ హనుమంతుడు, వీరౌ=వీరులైన, తౌ రాఘవౌ=ఆ రామలక్ష్మణుల నిద్దరినీ, హరిరాజాయ=వానరరాజు వద్దకు, ఆదాయ=గ్రహించి, జగామ= వెళ్ళెను.

తా. పిమ్మట మహాబుద్ధిశాలి యైన, వాయుపుత్రుడైన, ఆ హనుమంతుడు వీరులైన ఆ రామలక్ష్మణులను సుగ్రీవునివద్దకు తీసికొని వెళ్ళెను. 33

మూ. భిక్షురూపం పరిత్యజ్య వానరం రూపమాస్థితః,
పృష్ఠమారోప్య తౌ వీరౌ జగామ కపికుఞ్జరః. 34

ప్ర.అ. కపికుఞ్జరః=ఆ వానరశ్రేష్ఠుడు, భిక్షురూపమ్=సంన్యాసి రూపమును, పరిత్యజ్య=విడచి, వానరమ్=వానరసంబంధమైన, రూపమ్=రూపమును, ఆస్థితః=గ్రహించినవాడై, తౌ=ఆ, వీరౌ=వీరులను, పృష్ఠమ్=వీపును, ఆరోప్య=ఎక్కించుకొని, జగామ=వెళ్ళెను.

తా. వానరులలో శ్రేష్ఠుడైన ఆ హనుమంతుడు సంన్యాసిరూపము విడచి, వానరరూపము గ్రహించి, వీరులైన ఆ రామలక్ష్మణులను వీపుపై ఎక్కించుకొని వెళ్ళెను. 34

మూ. స తు విపులయశాః కపిప్రవీరః
పవనసుతః కృతకృత్యవత్ప్రహృష్టః,
గిరివరమురువిక్రమః ప్రయాతః
స శుభమతిః సహ రామలక్ష్మణాభ్యామ్. 35

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే కిష్కింధాకాణ్డే
చతుర్థః సర్గః.

ప్ర.అ. విపులయశాః=గొప్ప కీర్తి గలవాడు, కపిప్రవీరః=వానరవీరుడు అయిన, సః పవనసుతః=ఆ హనుమంతుడు, కృతకృత్యవత్= సాధించబడిన కార్యము గలవాడువలె, ప్రహృష్టః=సంతోషించెను. శుభమతిః=శుభమైన బుద్ధి గల, ఉరువిక్రమః=గొప్ప

పరాక్రమము గల, సః=ఆ హనుమంతుడు, రామలక్ష్మణాభ్యాం సహ= రామలక్ష్మణులతో కూడ, గిరివరమ్=పర్వతశ్రేష్ఠమును, ప్రయాతః= పొందినాడు.

తా. అధికమైన కీర్తి, గొప్ప పరాక్రమమూ, మంగళప్రదమైన బుద్ధి గల వానరవీరుడైన హనుమంతుడు తన కార్యము సఫల మగుటచే సంతోషించుచు రామలక్ష్మణులతో కలిసి ఆ పర్వతము మీదికి వెళ్లెను. 35

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండములో నాల్గవసర్గ సమాప్తము.

అథ పఞ్చమః సర్గః

[రామసుగ్రీవుల మైత్రి. వాలిని సంహరించెద నని రాముడు సుగ్రీవునకు మాట ఇచ్చుట.]

మూ. ఋష్యమూకాత్తు హనుమాన్ గత్వా తం మలయం గిరిమ్,
ఆచచక్షే తదా వీరౌ కపిరాజాయ రాఘవౌ. 1

ప్ర.అ. హనుమాన్=హనుమంతుడు, ఋష్యమూకాత్=ఋష్యమూక పర్వత మునుండి, తమ్=ఆ, మలయం గిరిమ్=మలయపర్వతమును గూర్చి, గత్వా=వెళ్ళి, కపిరాజాయ=సుగ్రీవునకు, తదా= అప్పుడు, వీరౌ=వీరులైన, రాఘవౌ=రామలక్ష్మణులను గూర్చి, ఆచచక్షే=చెప్పెను.

తా. అప్పుడు హనుమంతుడు ఋష్యమూకపర్వతమునుండి మలయపర్వత మునకు వెళ్లి, సుగ్రీవునకు రామలక్ష్మణులను గూర్చి చెప్పెను. 1

మూ. అయం రామో మహాప్రాజ్ఞ సంప్రాప్తో దృఢవిక్రమ,
లక్ష్మణేన సహ భ్రాత్రా రామోఽయం సత్యవిక్రమః. 2

ప్ర.అ. మహాప్రాజ్ఞ=గొప్ప బుద్ధి గలవాడా! దృఢవిక్రమ=దృఢమైన పరాక్ర మము గలవాడా! అయం రామః=ఈ రాముడు, భ్రాత్రా= సోదరుడైన, లక్ష్మణేన సహ=లక్ష్మణునితో కూడ, సంప్రాప్తః= వచ్చినాడు. అయం రామః=ఈ రాముడు, సత్యవిక్రమః=సత్యమైన పరాక్రమము గలవాడు.

తా. గొప్ప బుద్ధి, దృఢమైన పరాక్రమము గల ఓ! సుగ్రీవా! సోదరుడైన లక్ష్మణునితో కలిసి ఇదిగో రాముడు వచ్చినాడు. ఈ రాముడు సత్యమైన పరాక్రమము గలవాడు. 2

మూ. ఇక్ష్వాకూణాం కులే జాతో రామో దశరథాత్మజః,
ధర్మే నిగదితశ్చైవ పితుర్నిర్దేశకారకః. 3

ప్ర.అ. ఇక్ష్వాకూణామ్=ఇక్ష్వాకురాజుల, కులే=కులమునందు, జాతః=పుట్టి నవాడు, దశరథాత్మజః=దశరథుని కుమారుడు అయిన, రామః=రాముడు, ధర్మే=ధర్మమునందు, నిగదితశ్చైవ= ప్రసిద్ధుడు. పితుః=తండ్రియొక్క, నిర్దేశకా రకః=ఆజ్ఞను చేసినవాడు.

తా. రాముడు ఇక్ష్వాకువంశములో పుట్టినాడు. దశరథుని కుమారుడు. ధర్మాత్ముడుగా ప్రసిద్ధి పొందినవాడు. తండ్రి ఆజ్ఞను పాటించినవాడు. 3

మూ. రాజసూయాశ్వమేధైశ్చ వహ్నిర్యేనాభితర్పితః,
దక్షిణాశ్చ తథోత్సృష్టా గావః శతసహస్రశః. 4
తపసా సత్యవాక్యేన వసుధా యేన పాలితా,
స్త్రీహేతోస్తస్య పుత్రోఽయం రామోఽరణ్యం సమాగతః. 5

ప్ర.అ. యేన=ఎవనిచేత, రాజసూయాశ్వమేధైశ్చ=రాజసూయయాగముల చేతను అశ్వమేధయాగములచేతను, వహ్నిః=అగ్ని, అభితర్పితః= తృప్తి పొందించబడినాడో, తథా=మరియు, శతసహస్రశః= వందలకొలది వేలకొలది, గావః=గోవులు, దక్షిణాః=దక్షిణలుగా, ఉత్సృష్టాః=ఇవ్వబడినవో, యేన=ఎవనిచేత, తపసా= తపస్సుచేతను, సత్యవాక్యేన=సత్యవాక్యము చేతను, వసుధా=భూమి, పాలితా=పాలించబడినదో, తస్య=అట్టి దశరథునియొక్క, పుత్రః=పుత్రుడైన, అయం రామః=ఈ రాముడు, స్త్రీహేతోః=స్త్రీమూలమున, అరణ్యమ్=అరణ్యమును, సమాగతః=పొందినవాడు.

తా. ఏ దశరథుడు రాజసూయాశ్వమేధయాగములు చేసి అగ్నికి తృప్తి కలిగించెనో, వందల కొలది, వేలకొలది ఆవులను దక్షిణగా ఇచ్చెనో, తపస్సుచేతను, సత్యవాక్యముచేతను భూమిని పాలించెనో, అట్టి దశరథుని పుత్రుడైన ఈ రాముడు స్త్రీమూలమున అరణ్యమునకు వచ్చినాడు. 4, 5

మూ. తస్యాస్య వసతోఽరణ్యే నియతస్య మహాత్మనః,
రావణేన హృతా భార్యా స త్వాం శరణమాగతః. 6

ప్ర.అ. అరణ్యే=అరణ్యమునందు, వసతః=నివసించుచున్న, నియతస్య=నియమవంతుడైన, తస్య=అట్టి, అస్య=ఈ, మహాత్మనః=మహాత్మునియొక్క, భార్యా =భార్య, రావణేన=రావణునిచేత, హృతా = హరింపబడినది. సః=అట్టి, రాముడు, త్వామ్= నిన్ను, శరణమ్ ఆగతః=శరణుపొందినాడు.

తా. అట్టి ఈ మహాత్ముడైన రాముడు, నియమపాలనము చేయుచు అరణ్యములో నివసించుచుండగా, ఈతని భార్యను రావణుడు హరించినాడు. ఆ రాముడు నిన్ను శరణు పొందినాడు. 6

మూ. భవతా సఖ్యకామౌ తౌ భ్రాతరౌ రామలక్ష్మణౌ,
ప్రగృహ్య చార్చయస్వైతౌ పూజనీయతమావుభౌ. 7

ప్ర.అ. భ్రాతరౌ=సోదరులైన, తౌ=ఆ, రామలక్ష్మణౌ= రామలక్ష్మణులు, భవతా=నీతో, సఖ్యకామౌ=స్నేహమును కోరుచున్నవారు. పూజనీయతమౌ=మిక్కిలి పూజించదగిన, ఏతౌ= ఈ, ఉభౌ=ఇద్దరిని, ప్రగృహ్య=స్వీకరించి, అర్చయస్వ= పూజించుము.

తా. సోదరులైన ఈ రామలక్ష్మణులు నీతో స్నేహమును కోరుచున్నారు. చాల పూజార్హులైన వీరిద్దరిని స్వీకరించి పూజించుము. 7

మూ. శ్రుత్వా హనుమతో వాక్యం సుగ్రీవో వానరాధిపః,
దర్శనీయతమో భూత్వా ప్రీత్యోవాచ చ రాఘవమ్. 8

ప్ర.అ. వానరాధిపః=వానరరాజైన, సుగ్రీవః=సుగ్రీవుడు, హనుమతః=హనుమంతునియొక్క, వాక్యమ్=వాక్యమును, శ్రుత్వా=విని, ప్రీత్యా=ఆనందముచే, దర్శనీయతమః= చూచుటకు చాల యోగ్యుడుగా, భూత్వా=అయి, రాఘవమ్=రామునిగూర్చి, ఉవాచ=పలికెను.

తా. వానరరాజైన సుగ్రీవుడు హనుమంతుని మాటలు విని, ఆనందముచే చూచుటకు చాల అనుకూలుడుగా (ప్రసన్నుడుగా) అయి రామునితో ఇట్లు పలికెను. 8

మూ. భవాన్ధర్మవినీతశ్చ సుతపాః పర్వవత్సలః,
ఆఖ్యాతా వాయుపుత్రేణ తత్త్వతో మే భవద్గుణాః. 9

ప్ర.అ. భవాన్=నీవు, ధర్మవినీతశ్చ=ధర్మమునందు బాగుగా వినీతుడవు (శిక్షణ పొందినవాడవు). సుతపాః=మంచి తపస్సు కలవాడవు. పర్వవత్సలః=అందరియందూ ప్రేమ కలవాడవు. భవద్గుణాః=నీ గుణములు, వాయుపుత్రేణ=హనుమంతునిచేత, తత్త్వతః= యథార్థముగా, మే=నాకు, ఆఖ్యాతాః=చెప్పబడినవి.

తా. నీవు ధర్మము లన్నీ చక్కగా నేర్చినవాడవు. గొప్ప తపస్సు గలవాడవు. అందరియందు ప్రేమ గలవాడవు. నీ గుణములను గూర్చి వాయుపుత్రుడు నాకు పూర్తిగా చెప్పినాడు. 9

మూ. తన్మమైవైష సత్కారో లాభశ్చైవోత్తమః ప్రభో,
యత్త్వమిచ్ఛసి సౌహార్దం వానరేణ మయా సహ. 10

ప్ర.అ. ప్రభో=ఓ! ప్రభూ! తత్=ఆ కారణమువలన, త్వమ్=నీవు, వానరేణ=వానరుడనైన, మయా సహ=నాతో కూడ, సౌహార్దమ్=స్నేహమును, ఇచ్ఛసి ఇతి యత్=కోరుచున్నా వన్న మాట ఏది కలదో, ఏషః=ఇది, మమైవ=నాకే, సత్కారః= గౌరవము. ఉత్తమః=ఉత్తమమైన, లాభశ్చ=లాభము కూడ.

తా. ఓ! ప్రభూ! అందుచే నీవు వానరుడ నైన నాతో స్నేహమును కోరుచున్నా వనగా ఇది నాకే గొప్ప సత్కారము, ఉత్తమమైన లాభము! 10

మూ. రోచతే యది మే సఖ్యం బాహురేష ప్రసారితః,
గృహ్యతాం పాణినా పాణిర్మర్యాదా బధ్యతాం ధ్రువా. 11

ప్ర.అ. మే=నా యొక్క, సఖ్యమ్=స్నేహము, రోచతే యది= ఇష్టమైనచో, ఏషః=ఇదిగో, బాహుః=బాహువు, ప్రసారితః=చాపబడినది. పాణినా=హస్తముచేత, పాణిః=హస్తము, గృహ్యతామ్ =గ్రహింపబడుగాక. ధ్రువా=స్థిరమైన,

మర్యాదా=కట్టుబాటు, బధ్యతామ్=కట్టబడుగాక.

తా. నాతో స్నేహము ఇష్టమైనచో ఇదిగో నా బాహువు చాపుచున్నాను. దృఢమైన కట్టుబాటు ప్రకారము నీ చేతితో నా చేతిని పట్టుకొనుము. 11

మూ. ఏతత్తు వచనం శ్రుత్వా సుగ్రీవస్య సుభాషితమ్,
సంప్రహృష్టమనా హస్తం పీడయామాస పాణినా. 12
హృష్టః సౌహృదమాలంబ్య పర్యష్వజత పీడితమ్.

ప్ర.అ. సుగ్రీవస్య=సుగ్రీవునియొక్క, సుభాషితమ్=బాగుగా పలకబడిన, ఏతత్=ఈ, వచనమ్=వచనమును, శ్రుత్వా=విని, సంప్రహృష్టమనాఃసంతోషించి న మనస్సు కలవాడై, (రాముడు), పాణినా=హస్తముతో, హస్తమ్=హస్తమును, పీడయామాస= పట్టుకొనెను. సౌహృదమ్=స్నేహమును, ఆలమ్బ్య=అవలంబించి, హృష్టఃసంతోషించినవాడై, పీడితమ్=గాఢముగా, పర్యష్వజత= కౌగలించుకొనెను.

తా. సుగ్రీవుడు చక్కగా పలికిన ఈ మాటలు విని, రాముడు మనస్సులో సంతోషించుచు, ఆతని హస్తమును తన హస్తముతో పట్టుకొనెను. ఆ విధముగ స్నేహమును అవలంబించి, సంతోషముతో ఆతనిని గాఢముగా కౌగలించుకొనెను.

మూ. తతో హనూమాన్ సంత్యజ్య భిక్షురూపమరిందమః, 13
కాష్ఠయోఃస్వేన రూపేణ జనయామాస పావకమ్.
దీప్యమానం తతో వహ్నిం పుష్పైరభ్యర్చ్య సత్కృతమ్, 14
తయోర్మధ్యే తు సుప్రీతో నిదధౌ సుసమాహితః.

ప్ర.అ. తతఃఅటు పిమ్మట, అరిందమఃశత్రుసంహారకుడైన, హనుమాన్=హనుమంతుడు, భిక్షురూపమ్=సంన్యాసిరూపమును, సంత్యజ్య=విడచి, స్వేన=తనదైన, రూపేణ=రూపముతో కూడినవాడై, కాష్ఠయోఃరెండు కట్టెలయందు, పావకమ్=అగ్నిని, జనయామాస=పుట్టించెను. తతఃఅటుపిమ్మట, దీప్యమానమ్ =ప్రజ్వలించుచున్న, సత్కృతమ్=అలంకరించబడిన, వహ్నిమ్= ఆ అగ్నిని, పుష్పైఃపుష్పములచేత, అభ్యర్చ్య=పూజించి, సుసమాహితఃబాగ సావధాన చిత్తుడై, సుప్రీతఃచాల ఆనందించుచున్నవాడై, తయోఃఆ రామ సుగ్రీవులయొక్క, మధ్యే=మధ్యయందు, నిదధౌ=ఉంచెను.

తా. పిమ్మట శత్రుసంహారకుడైన ఆ హనుమంతుడు సంన్యాసిరూపము విడచి, తన రూపము ధరించి, రెండు కట్టెలనుండి అగ్నిని పుట్టించి, మండుచున్న ఆ అగ్నిని పుష్పములతో పూజించి, అలంకరించి, చాల సంతోషించుచున్నవాడై, అధికమైన శ్రద్ధతో ఆ రామసుగ్రీవుల మధ్య ఉంచెను. 13, 14

మూ. తతోఽగ్నిం దీప్యమానం తౌ చక్రతుశ్చ ప్రదక్షిణమ్, 15
సుగ్రీవో రాఘవశ్చైవ వయస్యత్వముపాగతౌ.

ప్ర.అ. తతః=అటుపిమ్మట, తౌ=వారిద్దరూ, దీప్యమానమ్= ప్రజ్వరిల్లుచున్న, అగ్నిమ్=అగ్నిని, ప్రదక్షిణం చక్రతుః= ప్రదక్షిణము చేసిరి. సుగ్రీవః=సుగ్రీవుడు, రాఘవశ్చైవ=రాముడు, వయస్యత్వమ్=మిత్రత్వమును, ఉపాగతౌ=పొందినారు.

తా. పిమ్మట ఆ రామసుగ్రీవు లిద్దరూ మండుచున్న ఆ అగ్నికి ప్రదక్షిణము చేసిరి. ఈ విధముగా సుగ్రీవుడు, రాముడూ మిత్రులైరి. 15

మూ. తతః సుప్రీతమనసౌ తావుభౌ హరిరాఘవౌ, 16
అన్యోన్యమభివీక్షన్తౌ న తృప్తిమభిజగ్మతుః.

ప్ర.అ. తతః=అటుపిమ్మట, సుప్రీతమనసౌ=చాల సంతోషించిన మనస్సులు గల, తౌ=ఆ, హరిరాఘవౌ=సుగ్రీవరాములు, ఉభౌ=ఇద్దరూ, అన్యోన్యమ్=పరస్పరము, అభివీక్షన్తౌ= చూచుచున్నవారై, తృప్తిమ్=తృప్తిని, న అభిజగ్మతుః=పొందలేదు.

తా. పిమ్మట ఆ రామసుగ్రీవు లిద్దరూ చాల సంతోషించిన మనస్సులతో పరస్పరము చూచుచు తృప్తిని పొందలేదు. 16

మూ. త్వం వయస్యోఽసి హృద్యో మే ఏకం దుఃఖం సుఖం చ నౌ, 17
సుగ్రీవో రాఘవం వాక్య మిత్యువాచ ప్రహృష్టవత్.

ప్ర.అ. త్వమ్=నీవు, మే=నాకు, హృద్యఃమనోహరుడైన, వయస్యఃమిత్రుడవు, అసి=అయినావు. నౌ=మనయొక్క, సుఖమ్=సుఖమూ, దుఃఖం చ=దుఃఖమూ, ఏకమ్=సమానములే. ఇతి= అని, సుగ్రీవఃసుగ్రీవుడు, ప్రహృష్టవత్=సంతోషించినవాడై, వాక్యమ్=వాక్యమును, ఉవాచ=పలికెను.

తా. సుగ్రీవుడు సంతోషించుచు "నీవు నాకు ప్రేమపాత్రుడవైన మిత్రుడవు అయినావు. ఇటుపై మన సుఖదుఃఖములు ఇరువురికీ సమానములు" అని పలికెను.

మూ. తతః సుపర్ణబహులాం భంక్త్వా శాఖాం సుపుష్పితామ్, 18
పాలస్యాస్తీర్య సుగ్రీవో నిషసాద సరాఘవః.

ప్ర.అ. తతఃఅటు పిమ్మట, సుగ్రీవఃసుగ్రీవుడు, పాలస్యసాలవృక్షము యొక్క, సుపర్ణబహులామ్=మంచి ఆకులు అధికముగా గల, సుపుష్పితామ్=బాగా పుష్పించిన, శాఖామ్=కొమ్మను, భంక్త్వా=విరచి, ఆస్తీర్య=పరచి, సరాఘవఃరాముని తో కూడినవాడై, నిషసాద=కూర్చుండెను.

తా. పిమ్మట సుగ్రీవుడు సాలవృక్షమునుండి బాగా ఆకులతోను, పువ్వులతోను నిండిన ఒక కొమ్మ విరిచి, దానిని నేలపై పరచి, దానిపై రామునితో కలిసి కూర్చుండెను. 18

మూ. లక్ష్మణాయాథ సంహృష్టో హనుమాన్మారుతాత్మజః, 19
శాఖాం చన్దనవృక్షస్య దదౌ పరమపుష్పితామ్.

ప్ర.అ. అథ=అటుపిమ్మట, సంహృష్టః=సంతోషించిన, మారుతాత్మజః =వాయుపుత్రుడైన, హనుమాన్=హనుమంతుడు, చన్దనవృక్షస్య=చందనవృక్షము యొక్క, పరమపుష్పితామ్=బాగా పుష్పించిన, శాఖామ్=శాఖను, లక్ష్మ ణాయ=లక్ష్మణునికొరకు, దదౌ=ఇచ్చెను.

తా. పిమ్మట వాయుకుమారుడైన హనుమంతుడు సంతోషించి బాగుగా పుష్పించిన చందనవృక్షశాఖను లక్ష్మణున కిచ్చెను. 19

మూ. తతః ప్రహృష్టః సుగ్రీవః శ్లక్ష్ణం మధురయా గిరా, 20
ప్రత్యువాచ తదా రామం హర్షవ్యాకులలోచనః.

ప్ర.అ. తతః=అటుపిమ్మట, ప్రహృష్టః=సంతోషించిన, సుగ్రీవః =సుగ్రీవుడు, హర్షవ్యాకులలోచనః=సంతోషముతో వ్యాకులమైన నేత్రములు కలవాడై, తదా=అప్పుడు, రామమ్=రాముని గూర్చి, మధురయా=మధురమైన, గిరా=వాక్కుతో, శ్లక్ష్ణమ్= మృదువుగా, ప్రత్యువాచ=తిరిగి పలికెను.

తా. పిమ్మట, సుగ్రీవుడు చాలా సంతోషించి, సంతోషముచేత వ్యాకులములైన నేత్రములతో, మధురమైన మాటలతో, మృదువుగా రామునితో ఇట్లు పలికెను. 20

మూ. అహం వినికృతో రామ చరామీహ భయార్దితః, 21
హృతభార్యో వనే త్రస్తో దుర్గమేతదుపాశ్రితః.

ప్ర.అ. రామ=రామా! అహమ్=నేను, వినికృతః= అవమానింపబడినవాడనై, హృతభార్యః=హరింపబడిన భార్య కలవాడనై, భయార్దితః=భయముచేత పీడింపబ డినవాడై, ఇహ=ఈ, వనే= వనమునందు, చరామి=సంచరించుచున్నాను. త్రస్తః= భయపడినవాడనై, దుర్గమ్=ప్రవేశింప శక్యము కాని, ఏతత్= ఈ వనమును, ఉపాశ్రితః=ఆశ్రయించితిని.

తా. రామా! నన్ను నా అన్నయైన వాలి అవమానించినాడు. నా భార్యను అపహరించినాడు. నేను భయముచేత పీడితుడనై ఈ వనములో తిరుగుచున్నాను. భయముతో, ఇతరు లెవ్వరూ ప్రవేశింప శక్యము కాని అరణ్యమును ఆశ్రయించినాను.

మూ. సోఽహం త్రస్తో వనేఽభీతో వసామ్యుద్భ్రాన్తచేతనః, 22
వాలినా నికృతో భ్రాత్రా కృతవైరశ్చ రాఘవ.

ప్ర.అ. రాఘవ=రామా! భ్రాత్రా=సోదరుడైన, వాలినా=వాలిచేత, నికృతః=అవమానించబడిన, కృతవైరశ్చ=చేయబడిన వైరము గల, సః అహమ్=అట్టి, నేను, త్రస్తః=భయపడినవాడనై, ఉద్భ్రాన్తచేతనః=తిరిగిపోవుచున్న బుద్ధి కలవాడనై, వనే=ఈ వనమునందు, అభీతః=వాలి భయము లేనివాడనై, వసామి= నివసించుచున్నాను.

తా. రామా! నన్ను నా సోదరుడైన వాలి అవమానించి నాతో వైరము పెట్టుకున్నాడు. నేను ఆతనినుండి భయపడినవాడనై, దుఃఖాక్రాంతమైన మనస్సుతో ఈ వనములో భయము లేకుండా నివసించుచున్నాను. 22

మూ. వాలినో మే మహాభాగ భయార్తస్యాభయం కురు, 23
కర్తుమర్హసి కాకుత్స్థ భయం మే న భవేద్యథా.

ప్ర.అ. మహాభాగ=మహాభాగ్యవంతుడా, వాలినః=వాలివలన, భయార్తస్య=భయముచేత పీడింపబడిన, మే=నాకు, అభయమ్=అభయమును, కురు=చేయుము. కాకుత్స్థ=రామా! మే=నాకు, యథా=ఎట్లు, భయమ్=భయము, న భవేత్= కలుగదో, అట్లు, కర్తుమ్=చేయుటకు, అర్హసి=తగిఉన్నావు.

తా. మహాభాగ్యవంతుడవైన* రామా! వాలినుండి కలిగిన భయముచేత పీడితుడనైన నాకు అభయము నిమ్ము. నాకు భయము కలగకుండువట్లు చేయుము. 23

మూ. ఏవముక్తస్తు తేజస్వీ ధర్మజ్ఞో ధర్మవత్సలః, 24
ప్రత్యభాషత కాకుత్స్థః సుగ్రీవం ప్రహసన్నివ.

ప్ర.అ. ఏవమ్=ఇట్లు, ఉక్తః=పలకబడిన, తేజస్వీ=తేజశ్శాలి, ధర్మజ్ఞః=ధర్మము నెరిగినవాడు, ధర్మవత్సలః=ధర్మమునందు ఆసక్తి గలవాడు అయిన, కాకుత్స్థః=రాముడు, ప్రహసన్నివ=నవ్వుచు, సుగ్రీవమ్=సుగ్రీవుణ్ణి గూర్చి, ప్రత్యభాషత=తిరిగి పలికెను.

తా. తేజఃశాలి, ధర్మములు తెలిసినవాడు, ధర్మమునందు ఆసక్తి గలవాడు అయిన రాముడు ఆ మాటలు విని, నవ్వుచు సుగ్రీవునితో ఇట్లు పలికెను. 24

మూ. ఉపకారఫలం మిత్రం విదితం మే మహాకపే, 25
వాలినం తం వధిష్యామి తవ భార్యాపహారిణమ్.

ప్ర.అ. మహాకపే=గొప్ప వానరుడవైన సుగ్రీవా! మిత్రమ్=మిత్రుడు, ఉపకారఫలమ్=ఉపకారమే ఫలముగా కలవాడుగా, మే=నాకు, విదితమ్ =తెలియును. తవ=నీయొక్క, భార్యాపహారిణమ్=భార్యను అపహరించిన, తం వాలినమ్=ఆ వాలిని, వధిష్యామి=చంపగలను.

తా. సుగ్రీవుడా! మిత్రునకు ప్రయోజనము ఉపకారమే అను విషయము నాకు తెలియును. నీ భార్యను అపహరించిన ఆ వాలిని చంపగలను. 25

మూ. అమోఘాః సూర్యసంకాశాః మమేమే నిశితాః శరాః, 26
తస్మిన్ వాలిని దుర్వృత్తే నిపతిష్యన్తి వేగితాః.

కఙ్కపత్రప్రతిచ్ఛన్నా మహేన్ద్రాశనిసన్నిభాః, 27
తీక్ష్ణాగ్రా ఋజుపర్వాణః పరోషా భుజగా ఇవ.

ప్ర.అ. అమోఘాఃవ్యర్థము కానివి, సూర్యసంకాశాఃసూర్యునితో సమానమైనవి, నిశితాఃవాడియైనవి, కఙ్కపత్రప్రతిచ్ఛన్నాఃగ్రద్దల రెక్కలచేత కట్టబడినవి, మహేన్ద్రాశనిసన్నిభాఃమహేంద్రుని వజ్రముతో సమానమైనవి, తీక్ష్ణాగ్రాఃతీక్ష్ణములైన అగ్రభాగములు గలవి, ఋజుపర్వాణఃఋజువైన కణుపులు గలవి, పరోషాఃకోపముతో కూడిన, భుజగాఃఇవసర్పములవలె ఉన్న, ఇమేఈ, మమ శరాఃనా బాణములు, వేగితాఃవేగముతో కూడినవై, దుర్వృత్తేచెడ్డ నడవడి గల, తస్మిన్ వాలినిఆ వాలిపై, నిపతిష్యన్తిపడగలవు.

తా. సూర్యుని వంటి ప్రకాశము గల వాడియైన నా బాణములు అమోఘములు. వీటికి గ్రద్దల రెక్కలు కట్టబడినవి. వాడియైన చివరి భాగములు, వంకరలేని కణుపులు గల ఈ బాణములు మహేంద్రుని వజ్రముతో సమానమైనవి. ఇవి కోపించిన సర్పముల వలె, మహావేగముతో చెడ్డ నడవడిక గల ఆ వాలిపై పడగలవు. 26, 27

మూ. తమద్య వాలినం పశ్య తీక్ష్ణైర్ రాశీవిషోపమైఃశరైర్వినిహతం భూమౌ ప్రకీర్ణమివ పర్వతమ్. 28

ప్ర.అ. అద్యఇప్పుడు, ఆశీవిషోపమైఃపాములతో సమానమైన, తీక్ష్ణైఃతీక్ష్ణములైన, శరైఃబాణములచేత, వినిహతమ్చంపబడిన, భూమౌభూమిమీద, ప్రకీర్ణమ్పడగొట్టబడిన, పర్వతమివపర్వతము వలె ఉన్న, వాలినమ్వాలిని, పశ్యచూడుము.

తా. ఇపుడే వాలిని సర్పములవంటి బాణముల చేత చంపి పర్వతమును పడగొట్టినట్లు పడగొట్టెదను. నీవు చూడగలవు. 28

మూ. స తు తద్వచనం శ్రుత్వా రాఘవస్యాత్మనో హితమ్, 29
సుగ్రీవః పరమప్రీతః పరమం వాక్యమబ్రవీత్.

ప్ర.అ. సఃసుగ్రీవఃఆ సుగ్రీవుడు, ఆత్మనఃతనకు, హితమ్హితమైన, రాఘవస్యరామునియొక్క తత్ వచనమ్ఆ వచనమును, శ్రుత్వావిని, పరమప్రీతఃచాల సంతోషించినవాడై, పరమమ్శ్రేష్ఠమైన, వాక్యమ్వాక్యమును, అబ్రవీత్పలికెను.

తా. రాముడు పలికిన, తనకు హితమైన ఆ మాట విని, సుగ్రీవుడు చాలా సంతోషించి మంచి మాట పలికెను. 29

మూ. తవ ప్రసాదేన నృసింహ వీర
ప్రియాం చ రాజ్యం చ సమాప్నుయామహమ్,

తథా కురు త్వం నరదేవ వైరిణం
యథా న హింస్యాత్స పునర్మమాగ్రజమ్. 31

ప్ర.అ. నృసింహ=నరులలో శ్రేష్ఠుడా! వీర=వీరుడా! తవ= నీయొక్క, ప్రసాదేన=అనుగ్రహముచేత, అహమ్=నేను, ప్రియాం చ =ప్రియురాలిని, రాజ్యం చ=రాజ్యమునూ, సమాప్నుయామ్=పొందుదును గాక. నరదేవ=నరుల ప్రభువా! సః=అతడు, పునః=మరల, యథా=ఎట్లు, న హింస్యాత్ =నన్ను హింసించకుండా ఉండునో, తథా=అట్లు, త్వమ్=నీవు, వైరిణమ్=శత్రువైన, మమ అగ్రజమ్=నా అన్నను, కురు=చేయుము.

తా. నరులలో శ్రేష్ఠుడవైన ఓ! వీరుడా! నీ అనుగ్రహము చేత నేను నా భార్యను, రాజ్యమును పొందెదను గాక! ఓ! మహారాజా! నాకు శత్రువైన వా అన్న నన్ను మరల ఎన్నడూ బాధించకుండా ఉండునట్లు చేయుము. 31

మూ. పీతా కపీన్ద్రాక్షణదాచరాణాం
రాజీవహేమజ్వలనోపమాని,
సుగ్రీవరామప్రణయప్రసఙ్గే
వామాని నేత్రాణి సమం స్ఫురన్తి. 32

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే కిష్కిన్ధాకాణ్డే
పఞ్చమః సర్గః.

ప్ర.అ. సుగ్రీవరామప్రణయప్రసఙ్గే=సుగ్రీవునకు రామునకు స్నేహము జరిగిన ప్రసంగమునందు, పీతాకపీన్ద్రాక్షణదాచరాణామ్=పీతయొక్క, వాలియొక్క, రావణు నియొక్క, రాజీవహేమజ్వలనోపమాని=పద్మముతోను, బంగారముతోను, అగ్నితోను సమానములైన, నేత్రాణి=నేత్రములు, సమమ్= ఒక్కమారుగా, స్ఫురన్తి=అదిరినవి.

తా. రామునకు సుగ్రీవునకు మైత్రి జరిగినప్పుడు పద్మము వంటి పీత ఎడమ కన్ను, బంగారము వలె పచ్చగా ఉన్న వాలి ఎడమకన్ను, అగ్ని వలె ఎఱ్ఱగా ఉన్న రావణుని ఎడమ కన్ను ఒక్కమారుగా అదిరినవి.

వి. 17వ శ్లోకం ఉత్తరార్ధంనుండి (త్వం వయస్యో2_సి) 32వ శ్లోకం వరకు ఉన్న 15 శ్లోకాలు ప్రాచ్యపాఠంలో లేవు. రాముడు తన బాణాల ప్రభావం గూర్చి తానే చెప్పకోకుండా ఉండడమే బాగున్నది. 32

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో
ఐదవసర్గ సమాప్తము.

అథ షష్ఠః సర్గః

[సుగ్రీవుడు సీత జారవిడచిన అలంకారములను రామునకు చూపుట. రాముడు శోకరోషములతో పలికిన మాటలు.]

మూ. పునరేవాబ్రవీత్ ప్రీతో రాఘవం రఘునన్దనమ్,
అయమాఖ్యాతి తే రామ సేవకో మన్త్రిసత్తమః. 1
హనుమాన్ యన్నిమిత్తం త్వం నిర్జనం వనమాగతః,
లక్ష్మణేన సహ భ్రాత్రా వసతశ్చ వనే తవ. 2
రక్షసాపహృతా భార్యా మైథిలీ జనకాత్మజా,
త్వయా వియుక్తా రుదతీ లక్ష్మణేన చ ధీమతా. 3

ప్ర.అ. ప్రీతః=సంతోషించిన ఆ సుగ్రీవుడు, రఘునన్దనమ్= రఘువంశీయులకు ఆనందమును కలిగించు, రాఘవమ్=రాముణ్ణి గూర్చి, పునరేవ=మరల, అబ్రవీత్=పలికెను. రామ=రామా! త్వమ్=నీవు, భ్రాత్రా=సోదరుడైన, లక్ష్మణేన సహ= లక్ష్మణునితో కూడ, యన్నిమిత్తమ్=ఎందువలన, నిర్జనమ్= నిర్జనమైన, వనమ్=వనమును గూర్చి, ఆగతః=వచ్చినావో, తే= నీయొక్క, సేవకః=సేవకుడు, మన్త్రిసత్తమః=మంత్రులలో శ్రేష్ఠుడూ అయిన, అయమ్=ఈ, హనుమాన్=హనుమంతుడు, ఆఖ్యాతి=చెప్పుచున్నాడు. వనే=వనమునందు, వసతః= నివసించుచున్న, తవ=నీయొక్క, భార్యా =భార్య, త్వయా=నీతోను, ధీమతా=బుద్ధిమంతుడైన, లక్ష్మణేన చ=లక్ష్మణునితోను, వియుక్తా=వియుక్తురాలు, రుదతీ=ఏడ్చుచున్నది, జనకాత్మజా=జనకుని కుమార్తె అయిన, మైథిలీ=సీత, రక్షసా= రాక్షసునిచేత, అపహృతా=అపహరించబడినది.

తా. సుగ్రీవుడు సంతోషించుచు, రఘువంశీయులకు ఆనందమును కలిగించు ఆ రామునితో మరల ఇట్లు పలికెను. "రామా! నీవు, నీ సోదరుడైన లక్ష్మణునితో కలిసి ఈ నిర్జనవనములోనికి ఎందుకు వచ్చినావో, నీ సేవకుడు, మంత్రులలో శ్రేష్ఠుడూ అయిన హనుమంతుడు నాకు చెప్పినాడు. వనములో నివసించుచున్న నీ భార్యయైన, విలపించుచున్న జనకరాజకుమారి సీతను, నీవు, ధీమంతుడైన లక్ష్మణుడు లేని సమయమునందు రాక్షసుడు అపహరించినాడను విషయము కూడ చెప్పినాడు". 1-3

మూ. అన్తరం ప్రేప్సునా తేన హత్వా గృధ్రం జటాయుషమ్,
భార్యావియోగజం దుఃఖం ప్రాపితస్తేన రక్షసా. 4

ప్ర.అ. అన్తరమ్=అవకాశమును, ప్రేప్సునా=పొంద చూచుచున్న, తేన=ప్రసిద్ధుడైన, తేన రక్షసా=ఆ రాక్షసునిచేత, జటాయుషమ్=జయాయు వనే, గృధ్రమ్=గృధ్రమును, హత్వా=చంపి, భార్యావియోగజమ్=భార్యావియోగమువలన కలిగిన, దుఃఖమ్= దుఃఖమును, ప్రాపితః=పొందింపబడితివి.

తా. "ఆ రాక్షసుడు అవకాశమునకై చూచుచు ఉండి, జటాయువును చంపి, నీకు భార్యావియోగదుఃఖమును కలిగించినా డని చెప్పినాడు". 4

మూ. భార్యావియోగజం దుఃఖం న చిరాత్త్వం విమోక్ష్యసే,
అహం తామానయిష్యామి నష్టాం వేదశ్రుతీమివ. 5

ప్ర.అ. త్వమ్=నీవు, వచిరాత్=కొద్దికాలములో, భార్యావియోగజమ్=భార్యా వియోగమువలన కలిగిన, దుఃఖమ్=దుఃఖమును, విమోక్ష్యసే= విడవగలవు. అహమ్=నేను, నష్టామ్=నష్టమైన, వేదశ్రుతీమివ=వేదమును వలె, తామ్=ఆమెను, ఆనయిష్యామి=తీసికొని రాగలను.

తా. భార్యావియోగమువలన కలిగిన నీ దుఃఖము అచిరకాలములో తొలగిపోవును. నష్టమైన వేదమును వలె ఆమెను నేను తీసుకొని వచ్చెదను.

మూ. రసాతలే వా వర్తన్తీం వర్తన్తీం వా నభస్తలే,
అహమానీయ దాస్యామి తవ భార్యామరిందమ. 6

ప్ర.అ. అరిందమ=శత్రుసంహారకుడా! రసాతలే=పాతాళమునందు, వర్తన్తీం వా=ఉంటున్నా, నభస్తలే=ఆకాశమునందు, వర్తన్తీం వా=ఉంటున్నా, తవ భార్యామ్=నీ భార్యను, ఆనీయ=తీసికొని వచ్చి, దాస్యామి=ఇవ్వగలను.

తా. ఓ! శత్రుసంహారకుడా! నీ భార్య పాతాళములో ఉన్నా, ఆకాశమునందున్నా, నే నామెను తీసికొని వచ్చి నీ కిచ్చెదను. 6

మూ. ఇదం తథ్యం మమ వచస్త్వమవేహి చ రాఘవ,
న శక్యా సా జరయితుం సేన్ద్రైరపి సురాసురైః, 7
తవ భార్యా మహాబాహో భక్ష్యం విషకృతం యథా.

ప్ర.అ. రాఘవ=రామా! మమ=నాయొక్క, ఇదం వచః=ఈ వచనమును, తథ్యమ్=యథార్థమైనదానినిగా, త్వమ్=నీవు, అవేహి=తెలిసికొనుము. మహాబాహో=గొప్ప బాహువులు గలవాడా! తవ భార్యా=నీ భార్యయైన, సా=ఆమె, విషకృతమ్=విషముతో చేయబడిన, భక్ష్యం యథా=భక్ష్యమువలె, సేన్ద్రైః=ఇంద్రునితో కూడిన, సురాసురైరపి=సురాసురులచేత కూడ, జరయితుమ్=జీర్ణింపచేసికొనుటకు, న శక్యా=శక్యమైనది కాదు.

తా. గొప్ప బాహువులు గల రామా! నేను చెప్పే ఈ మాట సత్యము. ఇంద్రునితో కూడిన సురులు గాని, అసురులు గాని నీ భార్యను, విషము కలిపి

వండిన భక్ష్యములను వలె జీర్ణించుకొనజాలరు. 7

మూ. త్యజ శోకం మహాబాహో తాం కాన్తా మానయామి తే, 8
అనుమానాత్తు జానామి మైథిలీ సా న సంశయః.
హ్రియమాణా మయా దృష్టా రక్షసా రౌద్రకర్మణా, 9
క్రోశన్తీ రామ రామేతి లక్ష్మణేతి చ విస్వరమ్.
స్మరన్తీ రావణస్యాజ్కే పన్నగేన్ద్రవధూర్యథా. 10

ప్ర.అ. మహాబాహో=గొప్ప బాహువులు గలవాడా! శోకమ్=శోకమును, త్యజ=విడువుము. తే=నీయొక్క, కాన్తామ్=భార్యయైన, తామ్=ఆ సీతను, ఆనయామి=తీసికొని వచ్చెదను. రౌద్రకర్మణా= భయంకరమైన కర్మ గల, రక్షసా=రాక్షసునిచేత, హ్రియమాణా= హరించబడుచున్నది, రామ రామేతి=రామా! రామా! అని, లక్ష్మణేతి చ= లక్ష్మణా అని, విస్వరమ్=వికృతస్వరము కలుగునట్లుగా, విలపన్తీ= విలపించుచున్నదీ, పన్నగేన్ద్రవధూర్యథా=ఆడసర్పము వలె, రావణస్య=రావణునియొక్క, అజ్కే=అంకమునందు, స్మరన్తీ= కదలుచున్నదీ, మయా=నాచేత, దృష్టా=చూడబడినదీ అయిన, సా=ఆ స్త్రీ, మైథిలీ=సీతయే. అనుమానాత్=ఊహవలన, జానామి=తెలుసుకొనుచున్నాను. సంశయః=సంశయము,న=లేదు.

తా. గొప్ప బాహువులు గల ఓ! రామా! దుఃఖమును విడిచిపెట్టుము. నేను నీ భార్యను తీసికొని వచ్చెదను. భయంకరములైన పనులు చేయు ఆ రాక్షసుడు అపహరించుకొనిపోవుచుండగా, ఆ రావణుని ఒడిలో ఆడ సర్పము వలె, దొర్లుచూ, రామా! రామా! అని, లక్ష్మణా! అనీ, వికృతస్వరముతో ఏడ్చుచు ఆనాడు నాకు కనబడిన స్త్రీ సీతయే. సందేహము లేదు. ఊహచే తెలుసుకొనుచున్నాను. 8, 9, 10

మూ. ఆత్మనా పఞ్చమం మాం హి దృష్ట్వా శైలతలే స్థితమ్,
ఉత్తరీయం తయా త్యక్తం శుభాన్యాభరణాని చ. 11

ప్ర.అ. శైలతలే=పర్వతము పైభాగమునందు, స్థితమ్=ఉన్న, ఆత్మనా పఞ్చమమ్=నాచేత ఐదవవాడనైన, మామ్=నన్ను, దృష్ట్వా=చూచి, తయా=ఆమెచేత, ఉత్తరీయమ్=ఉత్తరీయము, త్యక్తమ్=జారవిడవబడినది. శుభాని=మంగళప్రదములైన, ఆభరణాని చ=అలంకారములు కూడ విడవబడినవి.

తా. నేను ఇంకా నలుగురితో కలిసి పర్వతముపై ఉండగా చూచి ఆమె తన ఉత్తరీయమును, శ్రేష్ఠములైన అలంకారములను జారవిడచినది. 11

మూ. తాన్యస్మాభిర్గృహీతాని నిహితాని చ రాఘవ,
ఆనయిష్యామ్యహం తాని ప్రత్యభిజ్ఞాతుమర్హసి. 12

ప్ర.అ. రాఘవ=రామా! తాని=అవి, అస్మాభిః=మాచేత, గృహీతాని=గ్రహించబడినవి. నిహితాని చ=(జాగర్తగా) ఉంచబడినవి. అహమ్=నేను, తాని=వాటిని, ఆనయిష్యామి=తీసికొనివచ్చెదను. ప్రత్యభిజ్ఞాతుమ్=గుర్తించుటకు, అర్హసి=తగియున్నావు.

తా. రామా! వీటి నన్నింటినీ తీసి మేము జాగర్త చేసినాము. నేను వాటిని తీసికొనివచ్చెదను. నీవు గుర్తింపుము. 12

మూ. తమబ్రవీత్తతో రామః సుగ్రీవం ప్రియవాదినమ్,
ఆనయస్వ సఖే శీఘ్రం కిమర్థం ప్రవిలమ్బసే. 13

ప్ర.అ. తతః=అటుపిమ్మట, రామః=రాముడు, ప్రియవాదినమ్= ప్రియమును పలుకు, తం సుగ్రీవమ్=ఆ సుగ్రీవుని గూర్చి, అబ్రవీత్= పలికెను. సఖే=మిత్రుడా! శీఘ్రమ్=శీఘ్రముగా, ఆనయస్వ= తీసికొనిరమ్ము. కిమర్థమ్=ఎందుకు, ప్రవిలమ్బసే=ఆలస్యము చేయుచున్నావు?

తా. అప్పుడు రాముడు ప్రియవాక్యములు పలుకు ఆ సుగ్రీవునితో ఇట్లనెను - "మిత్రుడా! శీఘ్రముగా తీసికొనిరమ్ము. ఆలస్య మెందుకు?" 13

మూ. ఏవముక్తస్తు సుగ్రీవః శైలస్య గహనాం గుహామ్,
ప్రవివేశ తతః శీఘ్రం రాఘవప్రియకామ్యయా. 14

ప్ర.అ. ఏవమ్=ఇట్లు, ఉక్తః=పలకబడిన, సుగ్రీవః=సుగ్రీవుడు, తతః=అటుపిమ్మట, రాఘవప్రియకామ్యయా=రామునకు ప్రియము చేయవలెనను కోరికచేత, శైలస్య=పర్వతముయొక్క, గహనామ్= ప్రవేశింప శక్యము కాని, గుహామ్=గుహను, శీఘ్రమ్=శీఘ్రముగా, ప్రవివేశ=ప్రవేశించెను.

తా. పిమ్మట సుగ్రీవుడు రాముని మాటలు విని, రామునకు ప్రియమును చేకూర్చవలె ననే కోరికతో, ప్రవేశించుటకు కష్టమైన పర్వతగుహలోనికి శీఘ్రముగా ప్రవేశించెను. 14

మూ. ఉత్తరీయం గృహీత్వా తు స తాన్యాభరణాని చ,
ఇదం పశ్యేతి రామాయ దర్శయామాస వానరః. 15

ప్ర.అ. సః వానరః=ఆ సుగ్రీవుడు, ఉత్తరీయమ్=ఉత్తరీయమును, తాని=ఆ, ఆభరణాని చ=ఆభరణములను, గృహీత్వా=గ్రహించి, ఇదమ్=ఇదిగో, పశ్య=చూడుము. ఇతి=అని, రాఘవాయ= రామునకు, దర్శయామాస=చూపెను.

తా. సుగ్రీవుడు ఆ ఉత్తరీయమును, అలంకారాలను తీసికొని వచ్చి "ఇవిగో చూడుము" అని రామునకు చూపెను. 15

మూ. తతో గృహీత్వా వాసస్తు శుభాన్యాభరణాని చ,
అభవద్బాష్పసంరుద్ధో నీహారేణేవ చన్ద్రిమాః. 16

ప్ర.అ. తతః=అటుపిమ్మట, వాసః=వస్త్రమును, శుభాని= శ్రేష్ఠములైన, ఆభరణాని చ=అలంకారములను, గృహీత్వా=గ్రహించి, నీహారేణ=మంచుచేత, చన్ద్రిమాః ఇవ=చంద్రుడు వలె, బాష్పసంరుద్ధః=కన్నీటిచేత నిరోధింపబడినవాడై, అబ్రవీత్=పలికెను.

తా. రాముడు ఆ ఉత్తరీయమును, శ్రేష్ఠములైన, అలంకారములను గ్రహించి చంద్రుడు పొగమంచుచేత కప్పబడి నట్లు బాష్పముచేత ఆవరించబడెను.

మూ. సీతాస్నేహప్రవృత్తేన స తు బాష్పేణ దూషితః,
హా ప్రియేతి రుదన్ ధైర్యముత్సృజ్య న్యపతత్ క్షితౌ. 17

ప్ర.అ. సః తు=ఆ రాముడైతే, సీతాస్నేహప్రవృత్తేన=సీతయందున్న స్నేహముచేత బయల్వెడలిన, బాష్పేణ=కన్నీటిచేత, దూషితః=దూషితుడై, ధైర్యమ్=ధైర్యమును, ఉత్సృజ్య=విడచి, హా ప్రియేతి=అయ్యో! ప్రియురాలా! అని, రుదన్=ఏడ్చుచు, క్షితౌ=నేలమీద, న్యపతత్= పడెను.

తా. సీతమీద ఉన్న ప్రేమచేత బయల్వెడలిన కన్నీరు కప్పగా, ఆ రాముడు ధైర్యము విడచి, హా!ప్రియా! అని ఏడ్చుచు, మూర్ఛచెంది నేలపై పడెను.

మూ. హృది కృత్వా స బహుశస్తమలంకారముత్తమమ్,
నిశశ్వాస భృశం సర్పో బిలస్థ ఇవ రోషితః. 18

ప్ర.అ. సః=ఆ రాముడు, ఉత్తమమ్=ఉత్తమమైన, తమ్ అలంకారమ్= ఆ అలంకారమును, బహుశః=అనేకపర్యాయములు, హృది= వక్షఃస్థలమునందు, కృత్వా= ఉంచుకొని, రోషితః=కోపించిన, బిలస్థః=బిలములో ఉన్న, సర్పః ఇవ=సర్పము వలె, భృశమ్= మిక్కిలి, నిశశ్వాస=నిట్టూర్చెను.

తా. రాముడు, ఉత్తమములైన ఆ అలంకారములను మాటిమాటికి వక్షఃస్థలమునం దుంచుకొనుచు, కలుగులో ఉన్న కోపించిన పర్పమువలె నిట్టూర్చెను (బుసలు కొట్టెను.) 18

మూ. అవిచ్ఛిన్నాశ్రువేగస్తు సౌమిత్రిం ప్రేక్ష్య పార్శ్వతః,
పరిదేవయితుం దీనం రామః సముపచక్రమే. 19

ప్ర.అ. రామః=రాముడు, అవిచ్ఛిన్నాశ్రువేగః=ఎడతెరిపి లేని కన్నీళ్ల వేగము గలవాడై, పార్శ్వతః=ప్రక్కనే ఉన్న, సౌమిత్రిమ్=లక్ష్మణుని, ప్రేక్ష్య=చూచి, దీనమ్=దీనముగా, పరిదేవయితుమ్=విలపించుటకు, సముపచక్రమే=ప్రారంభించెను.

తా. కన్నీళ్లు అవిచ్ఛిన్నముగా కారుచుండగా, రాముడు అక్కనే ఉన్న

లక్ష్మణుని చూచి, దైన్యముతో విలపించ ప్రారంభించెను. 19

మూ. పశ్య లక్ష్మణ వైదేహ్యా సంత్యక్తం హ్రియమాణయా,
ఉత్తరీయమిదం భూమౌ శరీరాద్భూషణాని చ. 20

ప్ర.అ. లక్ష్మణ=లక్ష్మణా! హ్రియమాణయా=హరించబడుచున్న, వైదేహ్యా=సీతచేత, శరీరాత్=శరీరమునుండి తీసి, భూమౌ= భూమియందు, సంత్యక్తమ్=విడువబడిన, ఇదమ్ ఉత్తరీయమ్=ఈ ఉత్తరీయమును, భూషణాని చ=అలంకారములను, పశ్య=చూడుము.

తా. లక్ష్మణా! రాక్షసుడు అపహరించుకొనిపోవుచున్నప్పుడు సీత తన శరీరమునుండి తీసి నేలపై జారవిడచిన ఈ ఉత్తరీయమూ, అలంకారాలూ చూడుము. 20

మూ. శాద్వలిన్యాం ధ్రువం భూమౌ సీతయా హ్రియమాణయా,
ఉత్సృష్టం భూషణమిదం తథారూపం హి దృశ్యతే. 21

ప్ర.అ. హ్రియమాణయా=హరించబడుచున్న, సీతయా=సీతచేత, ఇదమ్=ఈ, భూషణమ్=భూషణము, శాద్వలిన్యామ్=పచ్చగడ్డితో కూడిన, భూమౌ=నేలమీద, ఉత్సృష్టమ్=విడవబడినది. ధ్రువమ్= నిశ్చయము. తథారూపమ్=పూర్వమున్న రూపము కలదిగానే, దృశ్యతే హి= చూడబడుచున్నది గదా!

తా. హరింపబడుచున్నప్పుడు సీత ఈ అలంకారములను పచ్చికతో నిండిన నేలమీద జారవిడిచినది. నిశ్చయము. అందుచేతనే ఇవి విరిగిపోకుండా పూర్వము వలెనే ఉన్నవి. 21

మూ. ఏవముక్తస్తు రామేణ లక్ష్మణో వాక్యమబ్రవీత్.
నాహం జానామి కేయూరే నాహం జానామి కుణ్డలే, 22
నూపురే త్వభిజానామి నిత్యం పాదాభివన్దనాత్.

ప్ర.అ. రామేణ=రామునిచేత, ఏవమ్=ఇట్లు, ఉక్తః=పలకబడిన, లక్ష్మణః=లక్ష్మణుడు, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్= పలికెను. అహమ్=నేను, కేయూరే= బాహుపురులను, న జానామి= ఎరుగను. కుణ్డలే=కుండలములను, న=ఎరుగను. నిత్యమ్= నిత్యమూ, పాదాభివన్దనాత్=పాదములకు వందనము చేయుటవలన, నూపురే తు=నూపురములనైతే, అభిజానామి=గుర్తించగలను.

తా. రాముని మాటలు విని లక్ష్మణు డిట్లు పలికెను - నాకు బాహుపురులు గాని, కుండలములు గాని తెలియవు. కాని నిత్యమూ సీతకు పాదాభివందనము చేయుచుండుటచే ఆమె నూపురములను గుర్తించగలను.

వి. ఈ లక్ష్మణవాక్యము ప్రాచ్యపాఠములో లేదు. దీనిపై గోవిందరాజుల వ్యాఖ్యానము కూడ లేదు. సుందరకాండలో హనుమంతుడు సీత ధరించి ఉన్న

కర్ణాలంకారాలు, బాహువుల అలంకారాలు కూడ చూచినట్లు ఉన్నది. దానిని పట్టి సీత జారవిడచిన వాటిలో అవి లేవని చెప్పాలి. ఇంక లక్ష్మణుడు మామూలు మాటలలో ఈ విధంగా చెప్పినా డని సమర్థించుకోవాలి. రాముడు "లక్ష్మణా! ఈ అలంకారాలు చూచావా?" అని ప్రశ్నించడంలో తన దుఃఖాన్ని సూచించడమే కాని గుర్తు పట్టగలవా అని భావం రాదు. నిజంగా ఆ అభిప్రాయంతోనే అడిగినా లక్ష్మణుడు ఊకొట్టి దుఃఖాన్ని ప్రకటించాలే గాని తన యథార్థవాదిత్వాన్ని సూచిస్తూ "ఇవి గుర్తుపడతాను. ఇవి గుర్తుపట్టలేను" అని చెప్పవలసిన పని లేదు.

మూ. తతస్తు రాఘవో వాక్యం సుగ్రీవమిద మబ్రవీత్. 23
బ్రూహి సుగ్రీవ కం దేశం హ్రియన్తీ లక్షితా త్వయా,
రక్షసా రౌద్రరూపేణ మమ ప్రాణైః ప్రియా ప్రియా. 24

ప్ర.అ. తతః=అటుపిమ్మట, రాఘవః=రాముడు, సుగ్రీవమ్=సుగ్రీవుని గూర్చి, ఇదమ్=ఈ, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను. సుగ్రీవ=సుగ్రీవా! మమ=నాయొక్క, ప్రాణైఃప్రాణములతో, ప్రియా=ప్రియురాలైన, ప్రియా=ప్రియురాలు,రౌద్రరూపేణ=భయంకరమైన రూపము గల, రక్షసా=రాక్షసునిచేత, కం దేశమ్=ఏ దేశమును గూర్చి, హ్రియన్తీ=హరింపబడుచున్నదై, త్వయా=నీ చేత, లక్షితా= చూడబడినదో, బ్రూహి=చెప్పుము.

తా. పిమ్మట రాముడు సుగ్రీవునితో ఇట్లు పలికెను. "సుగ్రీవుడా! నాకు ప్రాణముల వలె ఇష్టురాలైన నా ప్రియురాలిని భయంకరమైన రూపము గల రాక్షసుడు ఏ దేశమునకు తీసికొని పోవుచుండగా నీవు చూచినావో చెప్పుము.24

మూ. క్వ వా వసతి తద్రక్షో మహద్వ్యసనదం మమ,
యన్నిమిత్తమహం సర్వాన్నాశయిష్యామి రాక్షసాన్. 25

ప్ర.అ. అహమ్=నేను, యన్నిమిత్తమ్=ఏ రాక్షసుని నిమిత్తమున, సర్వాన్=సమస్తమైన, రాక్షసాన్=రాక్షసులను, నాశయిష్యామి= నశింపచేసెదనో, తత్=ఆ, మమ=నాకు, వ్యసనదమ్=దుఃఖమును కలిగించిన, మహత్ రక్షఃగొప్పరాక్షసుడు, క్వ వా=ఎక్కడ, వసతి=నివసించుచున్నాడు?

తా. నాకు దుఃఖమును కలిగించిన ఆ గొప్ప రాక్షసుడు ఎక్కడ నివసించుచున్నాడు? వాని మూలమున నేను రాక్షసుల నందరినీ నశింపచేయగలను.

మూ. హరతా మైథిలీం యేన మాం చ రోషయతా ధ్రువమ్,
ఆత్మనో జీవితాన్తాయ మృత్యుద్వారమపావృతమ్. 26

ప్ర.అ. మైథిలీమ్=సీతను, హరతా=హరించినవాడు, మామ్=నన్ను, రోషయతా చ=కోపింపచేసినవాడూ అయిన, యేన=ఎవనిచేత, ధ్రువమ్=నిశ్చయముగా, ఆత్మనఃతనయొక్క, జీవితాన్తాయ= జీవితముయొక్క అంతముకొరకు, మృత్యు

ద్వారమ్=మృత్యువుయొక్క ద్వారము, అపావృతమ్=తెరవబడినదో.

తా. ఆ రాక్షసుడు సీతను అపహరించి నాకు కోపము కల్పించుట ద్వారా తన ప్రాణములు విడుచుటకై మృత్యుద్వారమును తెరచినాడు. 26

మూ. మమ దయితతమా హృతా వనా
ద్రజనిచరేణ విమథ్య యేన సా,
కథయ మమ రిపుం తమద్య వై
ప్లవగపతే యమసంనిధిం నయామి. 27

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే కిష్కింధాకాణ్డే
షష్ఠః పర్గః.

ప్ర.అ. ప్లవగపతే=వానరరాజా! యేన=ఏ, రజనిచరేణ=రాక్షసునిచేత, మమ=నాయొక్క, దయితతమా=చాల ప్రియురాలైన, సా=ఆ సీత, విమథ్య=బలాత్కరించి, వనాత్=వనమునుండి, హృతా= హరించబడినదో, మమ=నాయొక్క, రిపుమ్=శత్రువైన, తమ్= ఆతనిని గూర్చి, కథయ=చెప్పుము. అద్య=ఇప్పుడే, యమసంనిధిమ్=యముని సమీపమును గూర్చి, నయామి=పంపెదను.

తా. సుగ్రీవా! నా ప్రియురాలైన సీతను బలాత్కారముగా వనమునుంచి తీసికొనిపోయిన ఆ రాక్షసు డెవడో చెప్పుము. నా శత్రువైన వానిని నేను ఇప్పుడే యమలోకమునకు పంపెదను. 27

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండములో
ఆరవసర్గ సమాప్తము.

అథ సప్తమః సర్గః

[సుగ్రీవుడు రామున్ని ఓదార్చుట. రాముడు నీ కార్యమును సాధించెద నని సుగ్రీవునితో చెప్పుట]

మూ. ఏవముక్తస్తు సుగ్రీవో రామేణార్తేన వానరః,
అబ్రవీత్ప్రాఞ్జలిర్వాక్యం సబాష్పం బాష్పగద్గదః. 1

ప్ర.అ. ఆర్తేన=దుఃఖితుడైన, రామేణ=రామునిచేత, ఏవమ్=ఇట్లు, ఉక్తః=పలకబడిన, వానరః=వానరుడైన, సుగ్రీవః= సుగ్రీవుడు, ప్రాఞ్జలిః=కట్టబడిన దోసిలి కలవాడై, బాష్పగద్గదః= కన్నీటితో గద్గదస్వరము కలవాడై, సబాష్పమ్=కన్నీటితో కూడిన, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. సుగ్రీవుడు దుఃఖితుడైన రాముని మాటలు విని, అంజలి ఘటించి, కార్చుచు, కన్నీళ్ళచేత డగ్గుత్తిక చెందిన కంఠస్వరముతో ఇట్లు పలికెను. కన్నీళ్లు

మూ. న జానే నిలయం తస్య సర్వథా పాపరక్షసః,
సామర్థ్యం విక్రమం వాపి దౌష్కులేయస్య వా కులమ్. 2

ప్ర.అ. దౌష్కులేయస్య=దుష్టకులమునకు సంబంధించిన, తస్య=ఆ, పాపరక్షసః=పాపాత్ముడైన రాక్షసునియొక్క, నిలయమ్=నివాసమును గాని, సామర్థ్యమ్=సామర్థ్యమును గాని, విక్రమం వాపి= పరాక్రమమును గాని, కులం వా=కులమును గాని, సర్వథా=అన్ని విధములా, (ఏమాత్రమూ), న జానే=ఎరుగను.

తా. దుష్టకులమునందు పుట్టిన పాపాత్ముడైన ఆ రాక్షసుని నివాసము గాని, సామర్థ్యము కాని, పరాక్రమము గాని, కులము గాని నాకు తెలియదు. 2

మూ. సత్యం తు ప్రతిజానామి త్యజ శోకమరిందమ,
కరిష్యామి తథా యత్నం యథా ప్రాప్స్యసి మైథిలీమ్. 3

ప్ర.అ. అరిందమ=శత్రువినాశకుడా! సత్యమ్=సత్యముగా, ప్రతిజానామి=ప్రతిజ్ఞ చేయుచున్నాను. శోకమ్=శోకమును, త్యజ= విడువుము. మైథిలీమ్=సీతను, యథా=ఎట్లు, ప్రాప్స్యసి= పొందగలవో, తథా=అట్లు, యత్నమ్=ప్రయత్నమును, కరిష్యామి=చేసెదను.

తా. శత్రుసంహారకుడ వైన రామా! దుఃఖమును విడిచిపెట్టుము. నీకు సీత లభించునట్లు చేసెదను. నిజముగా ప్రతిజ్ఞ చేయుచున్నాను. 3

మూ. రావణం సగణం హత్వా పరితోష్యాత్మపౌరుషమ్,
తథాస్మి కర్తా నచిరా దృతా ప్రీతో భవిష్యసి. 4

ప్ర.అ. సగణమ్=పరివారముతో కూడిన, రావణమ్=రావణుని, హత్వా=చంపి, ఆత్మపౌరుషమ్=తన పౌరుషమును, పరితోష్య= సంతోషింపచేసి, యథా=ఎట్లు, ప్రీతః=సంతోషించినవాడవు, భవిష్యసి =కాగలవో, తథా=అట్లు, నచిరాత్=అచిర కాలమునందు, కర్తాస్మి=చేయగలను.

తా. నీవు పరివారముతో కూడిన రావణుని చంపి, నీ పౌరుషమును సార్థకము చేసికొని సంతోషించునట్లు శీఘ్రముగా చేయగలను. 4

మూ. అలం వైక్లబ్యమాలమ్బ్య ధైర్యమాత్మగతం స్మర,
త్వద్విధానాం న సదృశమీదృశం బుద్ధిలాఘవమ్. 5

ప్ర.అ. వైక్లబ్యమ్=దైన్యమును, ఆలమ్బ్య=అవలంబించి, అలమ్ =చాలును. ఆత్మగతమ్=నీలో ఉన్న, ధైర్యమ్=ధైర్యమును, స్మర=స్మరించుము. త్వద్విధానామ్=నీవంటివారికి, ఈదృశమ్= ఇట్టి, బుద్ధిలాఘవమ్=బుద్ధియొక్క లఘుత్వము, న సదృశమ్= తగినది కాదు.

తా. దైన్యమును అవలంబించకుము. నీలో సహజముగా ఉన్న ధైర్యమును జ్ఞప్తికి తెచ్చుకొనుము. నీవంటి వారికి ఇలాంటి తేలికయైన బుద్ధి తగదు. 5

మూ. మయాపి వ్యసనం ప్రాప్తం భార్యావిరహజం మహత్,
నాహమేవం హి శోచామి ధైర్యం న చ పరిత్యజే. 6

ప్ర.అ. మయాపి=నాచేతకూడ, భార్యావిరహజమ్=భార్యావిరహమువలన కలిగిన, మహత్=గొప్ప, వ్యసనమ్=దుఃఖము, ప్రాప్తమ్= పొందబడినది. అహమ్=నేను, ఏవమ్=ఇట్లు, న శోచామి= దుఃఖించుట లేదు. ధైర్యం చ =ధైర్యమును, న పరిత్యజే= విడచుటలేదు.

తా. భార్యావిరహమువలన నాకు కూడ గొప్ప ఆపద సంభవించినది. కాని నేను ఈ విధముగా దుఃఖించుట లేదు. ధైర్యమును విడచుట లేదు. 6

మూ. నాహం తామనుశోచామి ప్రాకృతో వానరోఽపి సన్,
మహాత్మా చ వినీతశ్చ కిం పునర్ధృతిమాన్ భవాన్. 7

ప్ర.అ. అహమ్=నేను, ప్రాకృతః=సామాన్యుడనైన, వానరోఽపి సన్=వానరుడనైనా, తామ్=ఆ భార్యను గూర్చి, న అనుశోచామి =దుఃఖించుటలేదు. మహాత్మా చ=మహాత్ముడవు, వినీతశ్చ= శాస్త్రాధ్యయనము కలవాడవు, ధృతిమాన్=ధైర్యవంతుడవు అయిన, భవాన్=నీవు, కిం పునః=చెప్పనేల?

తా. నేను సాధారణ వానరుడనే అయినా నా భార్యను గూర్చి

దుఃఖించుట లేదనగా, మహాత్ముడవు, విద్యావంతుడవు, ధైర్యవంతుడవు అయిన నీవు దుఃఖించకూడదు అను విషయము చెప్పవలెనా! 7

మూ. బాష్పమాపతితం ధైర్యాన్నిగ్రహీతుం త్వమర్హసి,
మర్యాదాం సత్త్వయుక్తావాం ధృతిం నోత్సృష్టుమర్హసి. 8

ప్ర.అ. త్వమ్=నీవు, ఆపతితమ్=వచ్చిన, బాష్పమ్=కన్నీటిని, ధైర్యాత్=ధైర్యముచేత, నిగ్రహీతుమ్=నిగ్రహించుకొనుటకు, అర్హసి=తగియున్నావు. సత్త్వయుక్తావామ్=మనోబలము కలవారియొక్క, మర్యాదామ్=కట్టుబాటును, ధృతిమ్=ధైర్యమును, ఉత్సృష్టుమ్=విడచుటకు, నార్హసి=తగవు.

తా. నీవు పైకి వచ్చుచున్న కన్నీటిని ధైర్యముతో ఆపుకొనుము. మనోబలము గలవారి కుండవలసిన కట్టుబాటును, ధైర్యమును నీవు విడవకూడదు.

మూ. వ్యసనే వార్థకృచ్ఛ్రే వా భయే వా జీవితాన్తగే,
విమృశంశ్చ స్వయా బుద్ధ్యా ధృతిమాన్నావసీదతి. 9

ప్ర.అ. వ్యసనే వా=ఆపదయందుగాని, అర్థకృచ్ఛ్రే వా=ధననాశము కలిగినప్పుడు గాని, జీవితాన్తగే=జీవితమునకు అంతమును కలిగించు, భయే వా=భయమునందుగాని, ధృతిమాన్=ధైర్యవంతుడు, స్వయా బుద్ధ్యా =తన బుద్ధితో, విమృశన్=విమర్శించుచు, నావసీదతి= క్రుంగిపోడు.

తా. ఆపత్సమయమునందు కాని, ధననాశము కలిగినప్పుడుగాని, ప్రాణాపాయకరమైన భయము వచ్చినపుడు గాని, ధైర్యవంతుడు తన బుద్ధితో బాగుగా ఆలోచించుకొనును; క్రుంగిపోడు. 9

మూ. బాలిశస్తు నరో నిత్యం వైక్లబ్యం యోఽనువర్తతే,
స మజ్జత్యవశః శోకే భారాక్రాన్తేవ నౌర్జలే. 10

ప్ర.అ. యః నరః=ఏ మనుష్యుడు, బాలిశః=మూఢుడై, నిత్యమ్= ఎల్లప్పుడూ, వైక్లబ్యమ్=దైన్యమును, అనువర్తతే =అనుసరించునో, సః=అతడు, అవశః=తన వశములో తాను లేక, భారాక్రాన్తా= బరువుచేత ఆక్రమించబడిన, నౌః=ఓడ,జలే ఇవ=జలమునందు వలె, శోకే=శోకమునందు, మజ్జతి=మునిగిపోవును.

తా. ఎవడు మూఢుడై నిత్యమూ దైన్యముతో ఉండునో అతడు తన వశములో తాను ఉండజాలక, ఎక్కువ బరువు వేసిన ఓడ నీటిలో మునిగిపోయినట్లు శోకములో మునిగి పోవును. 10

మూ. ఏషోఽఞ్జలిర్మయా బద్ధః ప్రణయాత్త్వాం ప్రసాదయే,
పౌరుషం శ్రయ శోకస్య నాన్తరం దాతుమర్హసి. 11

ప్ర.అ. మయా=నాచేత, ఏషః అఞ్జలిః=ఈ దోసిలి, బద్ధః=కట్టబడినది.

ప్రణయాత్=ప్రేమవలన, త్వామ్=నిన్ను, ప్రసాదయే= అనుగ్రహింపచేసికొనుచున్నాను. పౌరుషమ్=పౌరుషమును, శ్రయ= ఆశ్రయించుము. శోకస్య=శోకమునకు, అన్తరమ్=అవకాశమును, దాతుమ్=ఇచ్చుటకు, నార్హసి=తగవు.

తా. ఇదిగో నేను స్నేహపూర్వకముగా అంజలి ఘటించి బ్రతిమాలుచున్నాను. పౌరుషమును అవలంబించుము. శోకమునకు అవకాశము ఇవ్వకుము. 11

మూ. యే శోకమనువర్తన్తే న తేషాం విద్యతే సుఖమ్,
తేజశ్చ క్షీయతే తేషాం న త్వం శోచితుమర్హసి. 12

ప్ర.అ. యే=ఎవరు, శోకమ్=శోకమును, అనువర్తన్తే= అనుసరింతురో, తేషామ్=వారికి, సుఖమ్=సుఖము, న విద్యతే=లేదు. తేషామ్=వారియొక్క, తేజశ్చ=తేజస్సు కూడ, క్షీయతే =క్షీణించును. త్వమ్=నీవు, శోచితుమ్=దుఃఖించుటకు, నార్హసి=తగవు.

తా. శోకముతోనే క్రుంగిపోవువారికి సుఖము ఉండదు. వారి తేజస్సు క్షీణించిపోవును. నీవు దుఃఖించుట తగదు. 12

మూ. శోకేనాభిప్రపన్నస్య జీవితే చాపి సంశయః,
స శోకం త్యజ రాజేన్ద్ర ధైర్యమాశ్రయ కేవలమ్. 13

ప్ర.అ. శోకేన=శోకముచేత, అభిపన్నస్య=వ్యాప్తమైనవానికి, జీవితే చాపి =జీవితమునందు కూడ, సంశయః=సంశయము. రాజేన్ద్ర!= రాజులలో శ్రేష్ఠుడా! సః=అట్టి నీవు, శోకమ్=శోకమును, త్యజ=విడువుము. కేవలమ్=కేవలము, ధైర్యమ్=ధైర్యమునే, ఆశ్రయ=అవలంబించుము.

తా. శోకాక్రాంతుడైనవానికి జీవితము విషయములో కూడ సంశయమేర్పడును. మహారాజా! నీవు శోకమును విడచి ధైర్యమును మాత్రమే అవలంబించుము. 13

మూ. హితం వయస్యభావేన బ్రూమి నోపదిశామి తే,
వయస్యతాం పూజయన్మే న త్వం శోచితుమర్హసి. 14

ప్ర.అ. వయస్యభావేన=స్నేహధర్మముచేత, హితమ్=హితమును, బ్రూమి =చెప్పుచున్నాను. తే=నీకు, నోపదిశామి=ఉపదేశించుటలేదు. మే=నాయొక్క, వయస్యతామ్=మిత్రత్వమును, పూజయన్= పూజించుచు, త్వమ్=నీవు, శోచితుమ్=దుఃఖించుటకు, నార్హసి =తగవు.

తా. నీ విషయమునం దున్న స్నేహభావము చేత హితము చెప్పుచున్నాను. కాని నీకు ఉపదేశించుటలేదు. నీవు నా మైత్రిపై ఉన్న గౌరవభావముచేతనైనా దుఃఖించకుము. 14

మూ. మధురం సాన్త్వితస్తేన సుగ్రీవేణ స రాఘవః,
ముఖమశ్రుపరిక్లిన్నం వస్త్రాన్తేన ప్రమార్జయత్. 15

ప్ర.అ. తేన సుగ్రీవేణ=ఆ సుగ్రీవునిచేత, మధురమ్=మధురముగా, సాన్త్వితః=ఓదార్చబడిన, సః రాఘవః=ఆ రాముడు, అశ్రుపరిక్లిన్నమ్=కన్నీళ్ళచేత తడియైన, ముఖమ్=ముఖమును, వస్త్రాన్తేన=వస్త్రాంతముచేత, ప్రమార్జయత్=తుడిచెను.

తా. ఈ విధముగ సుగ్రీవుడు మధురముగా ఓదార్చగా రాముడు కన్నీళ్లతో తడిసిన ముఖమును వస్త్రాంతముచేత తుడుచుకొనెను. 15

మూ. ప్రకృతిస్థస్తు కాకుత్స్థః సుగ్రీవవచనాత్ ప్రభుః,
సంపరిష్వజ్య సుగ్రీవమిదం వచనమబ్రవీత్. 16

ప్ర.అ. ప్రభుః=ప్రభువైన, కాకుత్స్థః=రాముడు, సుగ్రీవవచనాత్ =సుగ్రీవుని వచనమువలన, ప్రకృతిస్థః=ప్రకృతియందు ఉన్నవాడై, సుగ్రీవమ్=సుగ్రీవుణ్ణి, సంపరిష్వజ్య=కౌగలించుకొని, ఇదం వచనమ్=ఈ వచనమును, అబ్రవీత్=పలికెను.

తా. ప్రభువైన రాముడు సుగ్రీవుని మాటలకు సహజస్థితిని పొందినవాడై, ఆతనిని కౌగలించుకొని ఇట్లు పలికెను. 16

మూ. కర్తవ్యం యద్వయస్యేన స్నిగ్ధేన చ హితేన చ,
అనురూపం చ యుక్తం చ కృతం సుగ్రీవ తత్త్వయా. 17

ప్ర.అ. సుగ్రీవ=సుగ్రీవుడా! స్నిగ్ధేన=స్నేహము కలవాడు, హితేన చ=హితము కోరువాడు అయిన, వయస్యేన=స్నేహితునిచేత, యత్=ఏది, కృతమ్=చేయబడినదో, అనురూపమ్= సమయమునకు అనుకూలమైన, యుక్తమ్=తగిన, తత్=అది, త్వయా=నీచేత, కృతమ్=చేయబడినది.

తా. సుగ్రీవా! హితమును కోరే ప్రేమ గల స్నేహితుడు ఎట్లు చేయవలెనో ఆ విధముగా నీవు సమయోచితము, యుక్తమూ అయిన పని చేసినావు. 17

మూ. ఏష చ ప్రకృతిస్థోఽహమనునీతస్త్వయా సఖే,
దుర్లభో హీదృశో బన్ధురస్మిన్ కాలే విశేషతః. 18

ప్ర.అ. సఖే=మిత్రుడా, త్వయా=నీచేత, అనునీతః= బ్రతిమాలుకొనబడిన, ఏషః అహమ్=ఈ నేను, ప్రకృతిస్థః= ప్రకృతియం దున్నవాడ నైతిని. ఈదృశః =ఇట్టి, బన్ధుః=బంధువు, దుర్లభః హి=దుర్లభుడు కదా. అస్మిన్=ఈ, కాలే= కాలమునందు, విశేషతః=విశేషించి, దుర్లభుడు.

తా. మిత్రుడా! నీవు బ్రతిమాలుకొనుటచేత ఇదిగో నేను మామూలు మనిషిని అయినాను. ఇట్టి బంధువు లభించడు కదా! విశేషించి ఇట్టి

సమయములో లభించదు. 18

మూ. కిం తు యత్న స్త్వయా కార్యో మైథిల్యాః పరిమార్గణే,
రాక్షసస్య చ రౌద్రస్య రావణస్య దురాత్మనః. 19

ప్ర.అ. కిం తు=కాని, త్వయా=నీచేత, మైథిల్యాః=సీతయొక్క, దురాత్మనః=దుష్టబుద్ధి గల, రాక్షసస్య=రాక్షసుడైన, రౌద్రస్య=భయంకరుడైన, రావణస్య=రావణునియొక్క, పరిమార్గణే=అన్వేషణమునందు, యత్నః=ప్రయత్నము, కార్యః= చేయదగినది.

తా. కాని నీవు సీతను, భయంకరుడు, దుర్బుద్ధి, రాక్షసుడూ అయిన రావణునీ వెదకుటకు ప్రయత్నము చేయవలెను. 19

మూ. మయా చ యదనుష్ఠేయం విస్రబ్ధేన తదుచ్యతామ్.
వర్షాస్వివ చ సుక్షేత్రే సర్వం సంపద్యతే తవ. 20

ప్ర.అ. మయా=నాచేత, యత్=ఏది, అనుష్ఠేయమ్=చేయదగినదో, తత్=అది, విస్రబ్ధేన=నమ్మకము గల నీచేత, ఉచ్యతామ్= చెప్పబడుగాక. తవ=నీయొక్క, సర్వమ్=కార్యమంతా, వర్షాసు=వర్షాకాలమునందు, సుక్షేత్రే ఇవ=మంచి క్షేత్రమునందు వలె, సంపద్యతే=సంపన్నమగును.

తా. నేను చేయవలసిన పని ఏదో నీవు నమ్మకముతో చెప్పుము. వర్షాకాలమునందు మంచి పొలమునందు వేసిన పంట ఫలించినట్లు నీ కార్యమంతా సఫలము కాగలదు. 20

మూ. మయా చ యదిదం వాక్యమభిమానాత్సమీరితమ్,
తత్త్వయా హరిశార్దూల తత్త్వమిత్యుపధార్యతామ్. 21

ప్ర.అ. హరిశార్దూల=వానరశ్రేష్ఠుడా! మయా=నాచేత, అభిమానాత్=నా పరాక్రమమునం దున్న నమ్మకము చేత, యత్=ఏ, ఇదమ్=ఈ, వాక్యమ్=వాక్యము, సమీరితమ్=పలకబడినదో, తత్=అది, త్వయా=నీచేత, తత్త్వమ్ ఇతి=యథార్థము అని, ఉపధార్యతామ్=నిశ్చయింపబడుగాక.

తా. ఓ! వానరశ్రేష్ఠా! నేను ఆత్మవిశ్వాసముతో పలికిన ఈ మాటలో సందేహమునకు తావు లేదని తెలిసికొనుము. 21

మూ. అనృతం నోక్తపూర్వం మే న చ వక్ష్యే కదాచన,
ఏతత్తే ప్రతిజానామి సత్యేనైవ శపామ్యహమ్. 22

ప్ర.అ. మే=నాకు, అనృతమ్=అసత్యము, న ఉక్తపూర్వమ్= పూర్వము చెప్పబడలేదు. కదాచన=ఎన్నడూ, న వక్ష్యే చ= పలకను కూడ. ఏతత్=దీనిని, తే=నీకు, ప్రతిజానామి= ప్రతిజ్ఞ చేయుచున్నాను. అహమ్=నేను, సత్యేనైవ=సత్యముచేతనే,

శపామి=ఒట్టు పెట్టుచున్నాను.

తా. నేను పూర్వ మెన్నడూ అసత్యము పలకలేదు. ఇటు పైన కూడ ఎన్నడూ పలకను. నీకు ప్రతిజ్ఞ చేయుచున్నాను. సత్యముపై ఒట్టు పెట్టి చెప్పుచున్నాను. 22

మూ. తతః ప్రహృష్టః సుగ్రీవో వానరైః సచివైః సహ,
రాఘవస్య వచః శ్రుత్వా ప్రతిజ్ఞాతం విశేషతః. 23

ప్ర.అ. తతః=అటుపిమ్మట, సచివైః=మంత్రులైన, వానరైః సహ= వానరులతో కూడ, సుగ్రీవః=సుగ్రీవుడు, రాఘవస్య= రామునియొక్క, వచః=వచనమును, శ్రుత్వా=విని, విశేషతః= విశేషించి, ప్రతిజ్ఞాతమ్=ప్రతిజ్ఞను విని, ప్రహృష్టః= సంతోషించినాడు.

తా. మంత్రిసహితు డైన సుగ్రీవుడు అప్పుడు రాముని మాటలు విని, విశేషించి ఆతడు ప్రతిజ్ఞ చేయుట చూచి చాల సంతోషించెను. 23

మూ. ఏవమేకాన్తసంపృక్తౌ తతస్తౌ నరవానరౌ,
ఉభావన్యోన్యసదృశం సుఖదుఃఖమభాషతామ్. 24

ప్ర.అ. తతః=అటుపిమ్మట, ఏవమ్=ఇట్లు, ఏకాన్తసంపృక్తౌ= రహస్యప్రదేశమునందు కలిసిన, తౌ=ఆ, నరవానరౌ=నరవానరులు, ఉభౌ=ఇద్దరూ, అన్యోన్యసదృశమ్=పరస్పరము తగునట్లుగా, సుఖదుఃఖమ్=తమ సుఖదుఃఖములను గూర్చి, అభాషతామ్= మాటలాడిరి.

తా. ఆ నరవానరు లిద్దరూ ఏకాంతప్రదేశములో కూర్చుండి పరస్పరము తగిన విధమున తమ తమ సుఖదుఃఖములను గూర్చి ముచ్చటించుకొనిరి. 24

మూ. మహానుభావస్య వచో నిశమ్య
హరిర్నృపాణామధిపస్య తస్య,
కృతం స మేనే హరివీరముఖ్య
స్తదా చ కార్యం హృదయేన విద్వాన్. 25

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే కిష్కింధాకాణ్డే
పష్ఠమః పర్గః.

ప్ర.అ. విద్వాన్=పండితుడైన, సః=ఆ,హరివీరముఖ్యః= వానరవీరులలో శ్రేష్ఠుడైన, హరిః=సుగ్రీవుడు, మహానుభావస్య= గొప్ప సామర్థ్యము గల, తస్య=ఆ, నృపాణామ్=రాజులయొక్క, అధిపస్య=ప్రభువైన రామునియొక్క, వచః=వచనమును, నిశమ్య=విని, తదా=అప్పుడు, కార్యమ్=తన కార్యమును, కృతమ్=చేయబడినదానినిగా, హృదయేన=మనస్సుచేత, మేనే= తలచెను.

తా. బుద్ధిశాలి, వానరవీరుల నాయకుడు అయిన సుగ్రీవుడు, గొప్ప సామర్థ్యము గల రాజాధిరాజైన ఆ రాముని మాటలు విని, తన పని నెరవేరినట్లే అని మనస్సులో అనుకొనెను. 25

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో ఏడవసర్గ సమాప్తము.

అథ అష్టమః సర్గః

[సుగ్రీవుడు తన దుఃఖమునకు కారణమును రామునకు చెప్పుట. రాముడు ఆతనిని ఓదార్చి "మీ సోదరు లిరువురికీ వైరము ఎందుకు వచ్చినది?" అని ప్రశ్నించుట]

మూ. పరితుష్టస్తు సుగ్రీవస్తేన వాక్యేన వానరః,
లక్ష్మణస్యాగ్రజం శూరమిదం వచనమబ్రవీత్. 1

ప్ర.అ. వానరః=వానరుడైన, సుగ్రీవః=సుగ్రీవుడు, తేన వాక్యేన=ఆ వాక్యము చేత, పరితుష్టః=సంతోషించినవాడై, శూరమ్=శూరుడైన, లక్ష్మణస్య అగ్రజమ్=లక్ష్మణుని అన్నగారైన రాముణ్ణి గూర్చి, ఇదం వచనమ్=ఈ వచనమును, అబ్రవీత్=పలికెను.

తా. ఆ మాటలు విన్న సుగ్రీవుడు చాల సంతోషించి, లక్ష్మణుని అన్నగారు, శూరుడూ అయిన రామునితో ఇట్లు పలికెను. 1

మూ. సర్వథాహమనుగ్రాహ్యో దేవతానాం న సంశయః,
ఉపపన్నో గుణోపేతః సఖా యస్య భవాన్మమ. 2

ప్ర.అ. ఉపపన్నః=సర్వసంపదలతో కూడినవాడవు, గుణోపేతః= సద్గుణసంపన్నుడవు అయిన, భవాన్=నీవు, యస్య మమ=ఏ నాకు, సఖా=స్నేహితుడవు అయినావో, అహమ్=అట్టి నేను, సర్వథా= అన్ని విధములా, దేవతానామ్=దేవతలకు, అనుగ్రాహ్యః=అనుగ్రహింప దగినవాడను. సంశయః=సంశయము, న=లేదు.

తా. సకలసంపదలతో, సద్గుణములతో నిండిన నీవు నాకు స్నేహితుడవు అయినావు అనగా దేవతలు నాయందు పరిపూర్ణముగా అనుగ్రహము చూపినారని చెప్పుటలో సందేహము లేదు. 2

మూ. శక్యం ఖలు భవేద్రామ సహాయేన త్వయానఘ,
సురరాజ్యమపి ప్రాప్తుం స్వరాజ్యం కిముత ప్రభో. 3

ప్ర.అ. అనఘ=దోషములు లేనివాడా! ప్రభో=ఓ! ప్రభూ! రామ=రామా! త్వయా=నీవు, సహాయేన=సహాయుడవుగా ఉండగా, సురరాజ్యమపి=దేవతా రాజ్యము కూడ, ప్రాప్తుమ్=పొందుటకు, శక్యమ్=శక్యమైనది. స్వరాజ్యమ్=నా రాజ్యము, కిముత=చెప్పవలెనా?

తా. ఎట్టి దోషాలూ లేని రామా! ఓ! ప్రభూ! నీవు సాహాయ్యము

చేసినచో నేను స్వర్గలోకరాజ్యము కూడ పొందగలను; నా రాజ్యము మాట చెప్పవలెనా? 3

మూ. సోఽహం సభాజ్యో బన్ధూనాం సుహృదాం చైవ రాఘవ,
యస్యాగ్నిసాక్షికం మిత్రం లబ్ధం రాఘవ వంశజమ్. 4

ప్ర.అ. రాఘవ=రామా! యస్య=ఏ నాకు, రాఘవవంశజమ్= రఘువంశమునందు పుట్టిన, మిత్రమ్=మిత్రుడు, అగ్నిసాక్షికమ్= అగ్నిసాక్షికముగా, లబ్ధమ్=పొందబడెనో, సః అహమ్=అట్టి నేను, బన్ధూనామ్=బంధువులకు, సుహృదాం చైవ=మిత్రులకూ, సభాజ్యఃగౌరవించదగినవాడను.

తా. రామా! రఘు వంశములో పుట్టిన నీతో అగ్నిసాక్షికముగా స్నేహము చేసికొన్న నన్ను బంధువులు, మిత్రులు కూడ గౌరవించగలరు. 4

మూ. అహమప్యనురూపస్తే వయస్యో జ్ఞాస్యసే శనైః,
న తు వక్తుం సమర్థోఽహం స్వయమాత్మగుణానిమాన్. 5

ప్ర.అ. అహమపి=నేను కూడ, తే=నీకు, అనురూపఃతగిన, వయస్యఃమిత్రుడను. శనైఃమెల్లిగా, జ్ఞాస్యసే= తెలిసికొనగలవు. అహమ్=నేను, ఇమాన్=ఈ, ఆత్మగుణాన్=నా గుణములను, స్వయమ్=స్వయముగా, వక్తుమ్=చెప్పుటకు, సమర్థఃసమర్థుడను, న=కాను.

తా. నేను కూడ నీకు తగిన స్నేహితుడనే. ఈ విషయమును నీవే మెల్లమెల్లగా తెలిసికొనగలవు. నా గుణములను గూర్చి నేనే చెప్పజాలను. 5

మూ. మహాత్మనాం తు భూయిష్ఠం త్వద్విధానాం కృతాత్మనామ్,
నిశ్చలా భవతి ప్రీతిర్ధైర్యమాత్మవతాం వర. 6

ప్ర.అ. ఆత్మవతామ్= బుద్ధిమంతులలో, వర =శ్రేష్ఠుడా ! కృతాత్మనామ్ =పరిశుద్ధము చేయబడిన బుద్ధి గల, త్వద్విధానామ్= నీవంటి , మహాత్మనామ్ =మహాత్ములయొక్క, ప్రీతిఃప్రేమ,భూయిష్ఠమ్=తరచుగా, నిశ్చలా =నిశ్చలమైనది, భవతి = అగును. ధైర్యమ్ =ధైర్యము కూడ నిశ్చలముగా నుండును.

తా. బుద్ధిమంతులలో శ్రేష్ఠుడవైన రామా! మనస్సును అదుపులో ఉంచుకొన్న నీ వంటి మహాత్ముల ప్రేమ, ధైర్యము కూడ, సాధారణముగా, స్థిరములై ఉండును. 6

మూ. రజతం వా సువర్ణం వా శుభాన్యాభరణాని చ,
అవిభక్తాని సాధూనామవగచ్ఛన్తి సాధవఃం. 7

ప్ర.అ. సాధూనామ్ =సత్పురుషులకు, రజతం వా=వెండీ, సువర్ణం వా=బంగారమూ, శుభాని =శ్రేష్ఠములైన, ఆభరణాని చ = ఆభరణములు,

అవిభక్తాని =విభజింపబడనివి అని, సాధవః = సత్పురుషులు, అవగచ్ఛన్తి =తెలుసుకొనుచున్నారు.

తా. సత్పురుషులు వెండి, బంగారము, ఉత్తమములైన ఆభరణములు మొదలైనవాటిని "ఇది నీది, ఇది నాది" అని పంచుకొనక సమముగా అనుభవింతురు అని సత్పురుషులు చెప్పుదురు.

మూ. ఆఢ్యో వాపి దరిద్రో వా దుఃఖితః సుఖితోఽపి వా,
నిర్దోషశ్చ సదోషశ్చ వయస్యః పరమా గతిః. 8

ప్ర.అ. ఆఢ్యో వాపి =ధనికుడైనా, దరిద్రో వా =దరిద్రుడైనా, దుఃఖితః =దుఃఖితుడైనా, సుఖితోఽపి వా=సుఖితుడైనా, నిర్దోషశ్చ =దోషములు లేనివాడైనా, సదోషశ్చ =దోషములతో కూడినవాడైనా, వయస్యః =స్నేహితుడే, పరమా=గొప్ప, గతిః = గతి.

తా. ధనికుడైనా దరిద్రుడైనా, దుఃఖాలలో ఉన్నా సుఖాలలో ఉన్నా, దోషము లున్నవాడైనా దోషములు లేనివాడైనా స్నేహితుడే ఉత్తమమైన గతి. 8

మూ. ధనత్యాగః సుఖత్యాగో దేశత్యాగోఽపి వానఘ,
వయస్యార్థే ప్రవర్తన్తే స్నేహం దృష్ట్వా తథావిధమ్. 9

ప్ర.అ. అనఘ=దోషములు లేని రామా! స్నేహమ్ =స్నేహమును, తథావిధమ్ =అట్టిదానినిగా, దృష్ట్వా =చూచి, వయస్యార్థే = స్నేహితుని నిమిత్తము, ధనత్యాగః =ధనముయొక్క త్యాగమైనా, సుఖత్యాగః =సుఖముయొక్క త్యాగమైనా, దేశత్యాగో ఽపి వా= దేశత్యాగమైనా, ప్రవర్తన్తే =ప్రవర్తించుచున్నవి.

తా. దోషరహితుడవైన రామా! స్నేహ మనగా ఇట్టిది అని తెలిసినవాళ్లు ధనమును గాని, సుఖమును గాని, దేశమును గాని స్నేహితుని నిమిత్తమై విడచుటకు కూడ వెనుదీయరు. 9

మూ. తత్తథేత్యబ్రవీద్రామః సుగ్రీవం ప్రియదర్శనమ్,
లక్ష్మణస్యాగ్రతో లక్ష్మ్యా వాసవస్యేవ ధీమతః. 10

ప్ర.అ. రామః =రాముడు, వాసవస్యేవ = దేవేంద్రుడు వలె, ధీమతః =బుద్ధిమంతుడు, లక్ష్మ్యా =శోభతో కూడినవాడు అయిన, లక్ష్మణస్య = లక్ష్మణుని యొక్క, అగ్రతః =ఎదుట, ప్రియదర్శనమ్ =ప్రియమైన దర్శనము గల, సుగ్రీవమ్ = సుగ్రీవుణ్ణి గూర్చి, తత్ =అది, తథా =అట్లే, ఇతి=అని, అబ్రవీత్ =పలికెను.

తా. దేవేంద్రుడు వలె ధీమంతుడు, లక్ష్మీసంపన్నుడూ అయిన లక్ష్మణుని సమక్షమునందు, రాముడు, చూచువారికి ఆనందము కలిగించే ఆ సుగ్రీవునితో "నీవు చెప్పిన దంతా యథార్థము" అని పలికెను. 10

మూ. తతో రామం స్థితం దృష్ట్వా లక్ష్మణం చ మహాబలమ్,
సుగ్రీవః సర్వతశ్చక్షుర్వనే లోలమపాతయత్. 11

ప్ర.అ. తతః =అటుపిమ్మట, సుగ్రీవః =సుగ్రీవుడు, స్థితమ్= అక్కడ నిలచిన, రామమ్ =రాముణ్ణీ, మహాబలమ్ =గొప్ప బలము గల, లక్ష్మణం చ =లక్ష్మణుణ్ణీ, దృష్ట్వా =చూచి, లోలమ్ = చంచలమైన, చక్షుః =నేత్రమును, వనే=వనమునందు, సర్వతః =అన్ని వైపులా, అపాతయత్ =ప్రసరింపచేసెను.

తా. సుగ్రీవుడు నిలిచి ఉన్న రాముణ్ణీ, మహాబలశాలి యైన లక్ష్మణుణ్ణీ చూచి, ఆ వనమునందు అన్ని వైపులా తన దృష్టిని ప్రసరింప జేసెను. 11

మూ. స దదర్శ తతః సాలమవిదూరే హరీశ్వరః,
సుపుష్పమీషత్పత్రాఢ్యం భ్రమరైరుపశోభితమ్. 12

ప్ర.అ. తతః =అటుపిమ్మట, సః హరీశ్వరః =ఆ సుగ్రీవుడు, అవిదూరే =సమీపమునందు, సుపుష్పమ్ =మంచి పుష్పములు గలదీ, ఈషత్పత్రాఢ్యమ్= కొంచెము ఆకులతో కూడినదీ, భ్రమరైః = తుమ్మెదలచేత, ఉపశోభితమ్ = ప్రకాశింపచేయబడినదీ అయిన, సాలమ్ =మద్దిచెట్టును, దదర్శ=చూచెను.

తా. అప్పుడు సుగ్రీవునకు చాలా పుష్పములతో నిండి , తక్కువ ఆకులు గల, తుమ్మెదలతో వ్యాప్తమైన ఒక మద్దిచెట్టు కనబడెను. 12

మూ. తస్యైకాం పర్ణబహులాం శాఖాం భంక్త్వా సుశోభితామ్,
రామస్యాస్తీర్య సుగ్రీవో నిషసాద సరాఘవః. 13

ప్ర.అ. సుగ్రీవః= సుగ్రీవుడు, తస్య = ఆ చెట్టుయొక్క, పర్ణబహు లామ్=ఎక్కువ ఆకులు గలది, సుశోభితామ్ =చాలా అందముగా ఉన్నదీ అయిన, ఏకాం శాఖామ్ =ఒక కొమ్మను,భంక్త్వా =విరిచి, రామస్య =రామునకు, ఆస్తీర్య =నేలమీద పరచి, సరాఘవః =రామునితో కూడినవాడై, నిషసాద =కూర్చుండెను.

తా. సుగ్రీవుడు చాలా ఆకులు గల అందమైన కొమ్మనొకదానిని విరిచి రాముని కోసమై నేలపై పరచి, రామునితో కూడా దానిపై కూర్చుండెను.13

మూ. తావాసీనౌ తతో దృష్ట్వా హనూమానపి లక్ష్మణమ్,
శాలశాఖాం సముత్పాట్య వినీతముపవేశయత్. 14

ప్ర.అ. తతః =అటు పిమ్మట, హనూమానపి =హనుమంతుడు కూడ, ఆసీనౌ=కూర్చున్న, తౌ =వారిద్దరినీ, దృష్ట్వా =చూచి, శాలశాఖామ్ =మద్ది చెట్టు కొమ్మను, సముత్పాట్య =విరచి, వినీతమ్ = వినయవంతుడైన, లక్ష్మణమ్ =లక్ష్మణుని, ఉపవేశయత్ = కూర్చుండ బెట్టెను.

తా. పిమ్మట హనుమంతుడు, రామసుగ్రీవులు కూర్చుండుట చూచి, ఒక

సాలవృక్షశాఖను విరిచి , వినయవంతుడైన లక్ష్మణుని దానిమీద కూర్చుండబెట్టెను.

ఇంచుమించు 13, 14 శ్లోకాల భావమే ఉన్న రెండు శ్లోకాలు (18,19,20) పంచమసర్గలో ఉన్నవి. ఇక్కడ ఈ శ్లోకాలు ఉండడంచేత ఆ శ్లోకాలు ప్రక్షిప్తా లనుకోవచ్చును. ప్రాచ్యప్రతిలో ఆ శ్లోకాలు లేవు. 14

మూ. సుఖోపవిష్టం రామం తు ప్రసన్నముదధిం యథా,
సాలపుష్పావసంకీర్ణే తస్మిన్ గిరివరోత్తమే. 15
తతః ప్రహృష్టః సుగ్రీవః శ్లక్ష్ణయా శుభయా గిరా,
ఉవాచ ప్రణయాద్రామం హర్షవ్యాకులితాక్షరమ్. 16

ప్ర.అ. తతః =అటుపిమ్మట, సుగ్రీవః =సుగ్రీవుడు, సాలపుష్పావసం కీర్ణే=సాలపుష్పములచేత కప్పబడిన, తస్మిన్ =ఆ, గిరివరోత్తమే =ఉత్తమమైన పర్వతముమీద, సుఖోపవిష్టమ్ =సుఖముగా కూర్చున్నవాడు, ప్రసన్నమ్ = ప్రశాంతముగా ఉన్న, ఉదధిం యథా=సముద్రము వలె ఉన్నవాడు, రామమ్ =మనస్సుకు ఆనందము కలిగించేవాడు అయిన, రామమ్ =రాముణ్ణి గూర్చి, శ్లక్ష్ణయా = మృదువైన, శుభయా = శుభకరమైన, గిరా=వాక్కుతో, హర్షవ్యాకులితాక్షరమ్ =సంతోషముచేత వ్యాకులములైన అక్షరములు కలుగునట్లుగా, ప్రణయాత్ =స్నేహమువలన, ఉవాచ =పలికెను.

తా. సాలపుష్పములు అంతటా రాలి పడి ఉన్న ఆ శ్రేష్ఠమైన పర్వతము మీద సుఖముగా కూర్చున్న, సకలమనోభిరాముడైన రాముడు ప్రశాంతమైన సముద్రము వలె ఉండెను. సుగ్రీవుడు చాలా సంతోషించి, ఆ రామునితో, ఆనందముచేత అక్షరములు తొట్రుపడగా, మృదువులు, మంగలకరములు అయిన మాటలు ఇట్లు పలికెను. 15, 16

మూ. అహం వినికృతో భ్రాత్రా చరామ్యేష భయార్దితః,
ఋష్యమూకం గిరివరం హృతభార్యః సుదుఃఖితః. 17

ప్ర.అ. భ్రాత్రా =సోదరునిచేత, వినికృతః =అవమానింపబడిన, ఏషః అహమ్ =ఈ నేను, భయార్దితః=భయముచేత పీడింపబడినవాడనై, హృతభార్యః =హరింపబడిన భార్య కలవాడనై, సుదుఃఖితః=చాల దుఃఖించుచు, గిరివరమ్ = పర్వతశ్రేష్ఠమైన, ఋశ్యమూకమ్=ఋశ్యమూకమును, చరామి=చరించుచున్నాను.

తా. నన్ను నా సోదరుడు అవమానించి నా భార్యను అపహరించినాడు. నేను చాల దుఃఖించుచు, భయపీడితుడనై పర్వతశ్రేష్ఠమైన ఈ ఋష్యమూకము మీద సంచరించుచున్నాను. 17

మూ. సోఽహం త్రస్తో భయే మగ్నో వనే సంభ్రాన్తచేతనః,
వాలినా నికృతో భ్రాత్రా కృతవైరశ్చ రాఘవ. 18

ప్ర.ఆ. రాఘవ =రామా! భ్రాత్రా=సోదరుడైన, వాలినా =వాలిచేత, వికృతః =అవమానించబడినవాడను, కృతవైరశ్చ=చేయబడిన (ఏర్పడిన) వైరము కలవాడను ఆయిన, సః అహమ్=అట్టి నేను, త్రస్తః =భయపడినాను. సంభ్రాన్తచేతనః=భ్రాంతి చెందిన చిత్తము కలవాడనై, వనే =ఈ వనమునందు, భయే =భయమునందు, మగ్నః =మునిగి ఉన్నాను.

తా. రామా! నా సోదరుడైన వాలి నన్ను అవమానించినాడు. నాకు ఆతనితో వైర మేర్పడినది. నేను భయము చెంది, ఏమి చేయవలెనో తోచక, ఈ వనములో తిరుగుచు భయములలో మునిగి ఉన్నాను. 18

మూ. వాలినో మే భయార్తస్య సర్వలోకాభయంకర,
మమాపి త్వమనాథస్య ప్రసాదం కర్తుమర్హసి. 19

ప్ర.ఆ. సర్వలోకాభయంకర =సకలలోకములకు అభయము నిచ్చేవాడా! మే =నాయొక్క (నా సోదరుడైన), వాలినః=వాలినుండి, భయార్తస్య = భయముచేత పీడించబడిన, అనాథస్య =రక్షకుడు లేని, మమాపి = నాకు కూడా, త్వమ్=నీవు, ప్రసాదమ్ =అనుగ్రహమును, కర్తుమ్ =చేయుటకు, అర్హసి=తగి ఉన్నావు.

తా. సర్వలోకములకు అభయము నిచ్చే రామా! నేను నా సోదరుడైన వాలినుండి భయము చెంది ఉన్నాను. అనాథుడను. అట్టి నా విషయమున అనుగ్రహము చేయుము. 19

మూ. ఏవముక్తస్తు తేజస్వీ ధర్మజ్ఞో ధర్మవత్సలః,
ప్రత్యువాచ స కాకుత్స్థః సుగ్రీవం ప్రహసన్నివ. 20

ప్ర.ఆ. ఏవమ్ =ఇట్లు, ఉక్తః = పలకబడిన, తేజస్వీ = తేజఃశాలి, ధర్మజ్ఞః =ధర్మములు తెలిసినవాడు, ధర్మవత్సలః = ధర్మమునందు ప్రీతి గలవాడు అయిన, సః కాకుత్స్థ =ఆ రాముడు, ప్రహసన్నివ =నవ్వుచు, సుగ్రీవమ్ =సుగ్రీవుని గూర్చి, ప్రత్యువాచ =తిరిగి పలికెను.

తా. తేజఃశాలి, ధర్మములు తెలిసినవాడు, ధర్మతత్పరుడు అయిన రాముడు సుగ్రీవుని మాటలు విని అతనితో ఇట్లనెను. 20

మూ. ఉపకారఫలం మిత్రమపకారోఽరిలక్షణమ్,
అద్యైవ తం వధిష్యామి తవ భార్యాపహారిణమ్ . 21

ప్ర.ఆ. మిత్రమ్ =మిత్రుడు, ఉపకారఫలమ్ =ఉపకారమే ఫలము కలవాడు, అపకారః = అపకారము, అరిలక్షణమ్ = శత్రువుల లక్షణము. తవ = నీయొక్క, భార్యాపహారిణమ్ =భార్యను అపహరించిన, తమ్ =ఆ వాలిని, అద్యైవ =ఇప్పుడే, వధిష్యామి =చంపగలను.

తా. స్నేహము చేసికొనినందుకు ఫలము ఉపకారము చేయుట. అపకారము చేయుట శత్రువుల లక్షణము. నీ భార్యను అపహరించిన ఆ వాలిని ఇప్పుడే చంపివేసెదను.. 21

మూ. ఇమే హి మే మహాభాగ పత్త్రిణస్తిగ్మతేజసః,
కార్తికేయవనోద్భూతాః శరా హేమవిభూషితాః. 22
కఙ్కపత్రపరిచ్ఛన్నా మహేన్ద్రాశనిసన్నిభాః,
సుపర్వాణః సుతీక్ష్ణాగ్రాః సరోషా భుజగా ఇవ. 23

ప్ర.అ. మహాభాగ = గొప్పభాగ్యము గలవాడా! మే = నాయొక్క, పత్రిణః = రెక్కలు గల, ఇమే =ఈ, శరాః =బాణములు, తిగ్మతేజసః = తీక్ష్ణమైన తేజస్సు గలవి. కార్తికేయవనోద్భూతాః = కుమారస్వామి పుట్టిన వనమునందు పుట్టినవి. హేమవిభూషితాః = బంగారముచేత అలంకరింపబడినవి. కఙ్కపత్రపరిచ్ఛన్నాః = గ్రద్దల రెక్కలచేత కట్టబడినవి. మహేన్ద్రాశనిసన్నిభాః = మహేంద్రుని వజ్రాయుధముతో సమానమైనవి. సుపర్వాణః = మంచి కణుపులు గలవి. సుతీక్ష్ణాగ్రాః =బాగా తీక్ష్ణమైన అగ్రములు గలవి. సరోషాః =కోపముతో,

తా. మహాభాగ్యవంతుడవైన ఓ! సుగ్రీవా! గ్రద్దల రెక్కలు కట్టిన ఈ నా బాణముల తేజస్సు తీవ్రమైనది. బంగారముచేత అలంకరింపబడిన ఈ బాణములు కుమారస్వామి జనించిన వనములోని కాండములతో నిర్మించినవి. మంచి కణుపులు, చాల తీక్ష్ణములైన అగ్రభాగములు గల ఈ బాణములు దేవేంద్రుని వజ్రాయుధమువంటివి. కోపించిన సర్పములవలె చాల భయంకరమైనవి. 22,23

మూ. వాలిసంజ్ఞమమిత్రం తే భ్రాతరం కృతకిల్బిషమ్,
శరైర్వినిహతం పశ్య విక్షీర్ణమివ పర్వతమ్. 24

ప్ర.అ. తే =నీయొక్క, భ్రాతరమ్ =సోదరుడు, కృతకిల్బిషమ్ = చేయబడిన పాపము గలవాడు అయిన, వాలిసంజ్ఞమ్=వాలి అనే పేరుగల, అమిత్రమ్=శత్రువును, శరైః =బాణములచేత, వినిహతమ్ =చంపబడి యుండగా, విక్షీర్ణమ్ =పడగొట్టబడిన, పర్వతమ్ ఇవ =పర్వతమును వలె, పశ్య =చూడుము.

తా. నీ సోదరుడూ, పాపమును ఆచరించినవాడు అయిన వాలి అనే నీ శత్రువును, పర్వతమును పడగొట్టి నట్లు బాణములచేత పడగొట్టెదను; చూడుము.

మూ. రాఘవస్య వచః శ్రుత్వా సుగ్రీవో వాహినీపతిః,
ప్రహర్షమతులం లేభే సాధు సాధ్వితి చాబ్రవీత్. 25

ప్ర.అ. వాహినీపతిః =వానరసేనకు అధిపతియైన, సుగ్రీవః =సుగ్రీవుడు, రాఘవస్య =రామునియొక్క, వచః =వచనమును, శ్రుత్వా = విని, అతులమ్ =సాటి లేని, ప్రహర్షమ్ =ఆనందమును, లేభే =పొందెను. సాధు సాధు ఇతి

=బాగు బాగు అని, అబ్రవీత్ చ= పలికెను కూడా.

తా. వానరప్రభువైన సుగ్రీవుడు రాముని మాటలు విని , చాల సంతోషించుచు, "బాగు బాగు" అని పలికెను. 25

మూ. రామ శోకాభిభూతోఽహం శోకార్తానాం భవాన్ గతిః,
వయస్య ఇతి కృత్వా హి త్వయ్యహం పరిదేవయే. 26

ప్ర.అ. రామ=రామా! అహమ్ =నేను, శోకాభిభూతః = శోకముచేత తిరస్కరించబడినవాడను. శోకార్తానామ్ =శోకముచేత పీడింపబడినవారికి, భవాన్ =నీవు, గతిః =గతివి. వయస్యః ఇతి కృత్వా = స్నేహితుడవు కదా అని, అహమ్ =నేను, త్వయి =నీయందు, పరిదేవయే =దుఃఖించుచున్నాను.

తా. రామా! నేను శోకాక్రాంతుడనై ఉన్నాను. శోకముతో బాధపడువారికి రక్షకుడవు నీవే. నీవు స్నేహితుడవు కదా అని నా కష్టములను నీ ముందు చెప్పుకొనుచున్నాను. 26

మూ. త్వం హి పాణిప్రదానేన వయస్యో మేఽగ్నిసాక్షికమ్,
కృతః ప్రాణైర్బహుమతః సత్యేన చ శపామ్యహమ్. 27

ప్ర.అ. త్వమ్ =నీవు, పాణిప్రదానేన =హస్తమును ఇచ్చుటచేత, అగ్ని సాక్షికమ్ =అగ్నిసాక్షికముగా, కృతః =చేయబడిన , ప్రాణైః =ప్రాణములతో, బహుమతః =ఇష్టుడవైన, మే వయస్యః హి =నా స్నేహితుడవు కదా. అహమ్ =నేను, సత్యేన =సత్యముచేత, శపామి= ఒట్టు పెట్టుచున్నాను.

తా. నీవు నాతో చేతులు కలిపి అగ్నిసాక్షికముగా స్నేహము చేసికొన్నవాడవు. ప్రాణాలతో సమానముగ ప్రీతిపాత్రుడవు. సత్యముమీద ఒట్టు పెట్టి చెప్పుచున్నాను.

మూ. వయస్య ఇతి కృత్వా చ విస్రబ్ధః ప్రవదామ్యహమ్,
దుఃఖమన్తర్గతం తన్మే మనో హరతి నిత్యశః . 28

ప్ర.అ. వయస్యః ఇతి కృత్వా చ = స్నేహితుడవు కదా అని కూడ, అహమ్ =నేను, విస్రబ్ధః =విశ్వాసము కలవాడనై, ప్రవదామి = చెప్పుచున్నాను. మే=నాయొక్క, అన్తర్గతమ్ =లోపల నున్న, దుఃఖమ్ =దుఃఖము, నిత్యశః =ఎల్లప్పుడూ, మనః = మనస్సును, హరతి =హరించుచున్నది.

తా. నీవు నాకు స్నేహితుడ వగుటచేత నేను ఎరమరికలు లేకుండా చెప్పుచున్నాను. నాలో ఉన్న దుఃఖము, నిత్యము నా మనస్సును దహించి వేయుచున్నది. 28

మూ. ఏతావదుక్త్వా వచనం బాష్పదూషితలోచనః,
బాష్పదూషితయా వాచా నోచ్చైః శక్నోతి భాషితుమ్. 29

ప్ర.అ. ఏతావత్ =ఇంతమాత్రము, వచనమ్ =వచనమును, ఉక్త్వా =పలికి, బాష్పదూషితలోచనః =కన్నీటిచేత దూషితమైన నేత్రములు కలవాడై, బాష్పదూషితయా =కన్నీటిచేత దూషితమైన, వాచా = వాక్కుతో, ఉచ్చైఃస్= గట్టిగా, భాషితుమ్ =మాటలాడుటకు, న శక్నోతి = సమర్థుడు కాలేదు.

తా. నేత్రములనుండి కన్నీరు కారగా, ఇంతమాత్రమే చెప్పి,కన్నీళ్లచేత మాట తొట్రు పడుటచే ఇంక పైకి ఏమీ చెప్పలేకపోయెను. 29

మూ. బాష్పవేగం తు సహసా నదీవేగమివాగతమ్,
ధారయామాస ధైర్యేణ సుగ్రీవో రామసంనిధౌ. 30

ప్ర.అ. సుగ్రీవః =సుగ్రీవుడు, రామసంనిధౌ =రాముని సంనిధియందు, నదీవేగమివ =నదీవేగము వలె, సహసా =హటాత్తుగా, ఆగతమ్ =వచ్చిన, బాష్పవేగమ్ =కన్నీటి వేగమును, ధైర్యేణ = ధైర్యముచేత, ధారయామాస =నిలుపుకొనెను.

తా. సుగ్రీవుడు రాముని ఎదుట నదీవేగము వలె హటాత్తుగా వచ్చిన కన్నీటి వేగమును ధైర్యముతో నిలుపుకొనెను. 30

మూ. స నిగృహ్య తు తం బాష్పం ప్రమృజ్య నయనే శుభే,
వినిఃశ్వస్య చ తేజస్వీ రాఘవం పునరూచివాన్. 31

ప్ర.అ. తేజస్వీ =తేజఃశాలి యైన, సః =ఆ సుగ్రీవుడు, తం బాష్పమ్ =ఆ కన్నీటిని, నిగృహ్య =నిగ్రహించుకొని, శుభే = శుభకరము లైన, నయనే =నేత్రములను, ప్రమృజ్య =తుడుచుకొని, వినిఃశ్వస్య =నిట్టూర్చి, రాఘవమ్ =రాముని గూర్చి, పునః = మరల, ఊచివాన్ = పలికినాడు.

తా. తేజఃశాలియైన ఆ సుగ్రీవుడు కన్నీరు నిలుపుకొని, మంగళకరములైన నేత్రములు తుడుచుకొని, నిట్టూర్చుచు మరల రామునితో ఇట్లు పలికెను. 31

మూ. పురాహం వాలినా రామ రాజ్యాత్స్వాదవరోపితః,
పరుషాణి చ సంశ్రావ్య నిర్ధూతోఽస్మి బలీయసా. 32

ప్ర.అ. రామ=రామా! పురా =పూర్వము, అహమ్ =నేను, బలీయసా =బలవంతుడైన, వాలినా =వాలిచేత, స్వాత్ =నా సంబంధమైన, రాజ్యాత్ =రాజ్యమునుండి, అవరోపితః =దింపబడితిని. పరుషాణి =పరుషములైన మాటలను, సంశ్రావ్య =వినిపించి, నిర్ధూతః =అవమానింపబడినవాడను, అస్మి =అయి ఉన్నాను.

తా. రామా! పూర్వము, బలశాలియైన వాలి నన్ను రాజ్యభ్రష్టుణ్ణి చేసి, పరుషవాక్యములు పలికి, అవమానించి దూరముగా పంపివేసినాడు. 32

మూ. హృతా భార్యా చ మే తేన ప్రాణేభ్యోఽపి గరీయసీ,
సుహృదశ్చ మదీయా యే సంయతా బన్ధనేషు తే. 33

ప్ర.అ. తేన =వానిచేత, ప్రాణేభ్యోఽపి =ప్రాణములకంటె కూడ, గరీయసీ =గొప్పదైన, మే భార్యా =నా భార్య, హృతా = హరించబడినది. మదీయాః =నా సంబంధమైన, యే =ఏ, సుహృదః = స్నేహితు లున్నారో, తే =వారు, బన్ధనేషు = బంధనములయందు, సంయతాః =కట్టబడినారు.

తా. అతడు, నా ప్రాణములకంటె కూడ ఎక్కువ ప్రియురాలైన నా భార్యను అపహరించి నా స్నేహితుల నందరినీ కారాగారములో బంధించినాడు.

మూ. యత్నవాంశ్చ స దుష్టాత్మా మద్వినాశాయ రాఘవ,
బహుశస్తత్ప్రియుక్తాశ్చ వానరా నిహతా మయా. 34

ప్ర.అ. రాఘవ =రామా! దుష్టాత్మా =దుష్టబుద్ధి గల, సః = అతడు, మద్వినాశాయ = నా వినాశముకొరకు, యత్నవాంశ్చ= ప్రయత్నము గలవాడు. బహుశః =అనేకపర్యాయములు, తత్ప్రయుక్తాః= ఆతనిచేత ప్రయోగింపబడిన, వానరాః =వానరులు, మయా =నాచేత, నిహతాః =చంపబడినారు.

తా. రామా! ఆ దుర్బుద్ధి నన్ను చంపుటకై ప్రయత్నము చేయుచునే ఉన్నాడు. అతడు అనేకపర్యాయములు నామీదికి పంపిన వానరులను నేను చంపివేసితిని. 34

మూ. శఙ్కయా త్వేతయా చైవ దృష్ట్వా త్వామపి రాఘవ,
నోపసర్పామ్యహం భీతో భయే సర్వే హి బిభ్యతి. 35

ప్ర.అ. రాఘవ =రామా! అహం చ =నేను, ఏతయా =ఈ, శఙ్కయా =శంకచేతనే, త్వామ్ అపి =నిన్ను కూడ, ఇహ = ఇక్కడ, దృష్ట్వా =చూచి, భీతః =భయపడినవాడనై, నోపసర్పామి= సమీపించలేదు. భయే =భయహేతువు ఉన్నప్పుడు, సర్వే =అందరూ, బిభ్యతి హి =భయపడుదురు కదా!

తా. రామా! నిన్ను చూచి నప్పుడు కూడ వాలి పంపినా డనే శంకచేత నేను భయపడి నీదగ్గరకు రాలేదు. భయమునకు కారణ మున్నప్పుడు అందరూ భయపడుదురు కదా! 35

మూ. కేవలం తు సహాయా మే హనుమత్ప్రముఖాస్త్విమే,
అతోఽహం ధారయామ్యద్య ప్రాణాన్ కృచ్ఛ్రగతోఽపి సన్. 36

ప్ర.అ. కేవలమ్= కేవలము, ఇమే =ఈ, హనుమత్ప్రముఖాః = హనుమంతుడు మొదలైనవారు, మే =నాకు, సహాయాఃఽ= సహాయులు. అతః =ఈ కారణమువలననే, అహమ్ =నేను, కృచ్ఛ్రగతోఽపి సన్ =కష్టములలో ఉన్నవాడనైనా, అద్య =ఇప్పుడు, ప్రాణాన్ = ప్రాణములను, ధారయామి =ధరించి ఉన్నాను.

తా. నాకు ఈ హనుమంతుడు మొదలైన వాళ్ళు మాత్రమే సహాయులుగా

ఉన్నారు. వీరు ఉండుటచేతనే నేను ఇన్ని కష్టాలలో కూడ ప్రాణాలతో ఉన్నాను.

మూ. ఏతే హి కపయః స్నిగ్ధా మాం రక్షన్తి సమన్తతః ,
సహ గచ్ఛన్తి గన్తవ్యే నిత్యం తిష్ఠన్తి చ స్థితే. 37

ప్ర.అ. స్నిగ్ధాః=స్నేహము గల, ఏతే= ఈ, కపయః = వానరులు, మామ్ =నన్ను, సమన్తతః =అంతటా, రక్షన్తి =రక్షించుచున్నారు. గన్తవ్యే =వెళ్లవలసి ఉన్నపుడు, సహ =కూడా, గచ్ఛన్తి = వెళ్ళుచున్నారు. స్థితౌ =నిలచినప్పుడు, తిష్ఠన్తి చ = నిలచుచున్నారు.

తా. నాపై స్నేహము గల ఈ వానరులు నేను ఎక్కడికి వెళ్లినా వెళ్ళుచు, ఎక్కడ ఉన్నా నా ప్రక్కనే ఉంటూ, నన్ను అన్ని వైపులా రక్షించుచున్నారు. 37

మూ. సంక్షేపస్త్వేష మే రామ కిముక్త్వా విస్తరం హి తే,
స మే జ్యేష్ఠో రిపుర్భ్రాతా వాలీ విశ్రుతపౌరుషః. 38

ప్ర.అ. రామ=రామా! ఏషః =ఇది, మే =నాయొక్క, సంక్షేపః =సంక్షేపము. తే=నీకు, విస్తరమ్ = విస్తరముగా, ఉక్త్వా = చెప్పి, కిమ్ =ఏమి ప్రయోజనము. మే =నాయొక్క, జ్యేష్ఠః భ్రాతా =అన్నగారు, విశ్రుత పౌరుషః =ప్రసిద్ధమైన పౌరుషము గలవాడు అయిన, సః వాలీ =ఆ వాలి, రిపుః =నా శత్రువు.

తా. రామా! ఇది నాకు సంబంధించిన సంక్షిప్తమైన వృత్తాంతము. ఇంకా విస్తరించి నీకు చెప్పుట అనావశ్యకము. ప్రసిద్ధమైన పౌరుషము గల ఆ వాలి నా అన్నగారు; అతడే నా శత్రువు. 38

మూ. తద్వినాశేఽ పి మే దుఃఖం ప్రణష్టం స్యాదనన్తరమ్,
సుఖం మే జీవితం చైవ తద్వినాశనిబన్ధనమ్. 39

ప్ర.అ. తద్వినాశేఽపి = అతని వినాశమునందు కూడ, అనన్తరమ్ =వెంటనే, మే =నాయొక్క, దుఃఖమ్ =దుఃఖము, ప్రణష్టమ్ = నశించినది, స్యాత్ =అగును. మే =నాయొక్క, సుఖమ్ = సుఖమూ, జీవితం చైవ =జీవితమూ కూడ, తద్వినాశనిబన్ధనమ్ = ఆతని వినాశమునకు సంబంధించినది.

తా. అతడు నా సోదరుడే అయినా అతడు నశించినచో వెంటనే నా దుఃఖము తొలగిపోవును. నా సుఖము, జీవితము కూడ అతని వినాశముపై ఆధారపడియున్నవి. 39

మూ. ఏష మే రామ శోకార్తః శోకార్తేన నివేదితః,
దుఃఖితః సుఖితో వాపి సఖ్యు ర్నిత్యం సఖా గతిః. 40

ప్ర.అ. రామ =రామా! శోకార్తేన =శోకముచేత పీడింపబడిన నాచేత,

మే =నాయొక్క, ఏషః=ఈ, శోకాన్తకః =శోకము తొలగే ఉపాయము, నివేదితః =తెలుపబడినది. సఖ్యుః =స్నేహితునకు, దుఃఖితః = దుఃఖితుడైనా, సుఖితో వాపి =సుఖితుడైనా, సఖా =స్నేహితుడే, గతిః =గతి.

తా. రామా! శోకపీడితుడనైన నేను నా శోకము తొలగే ఉపాయము చెప్పినాను. సుఖములో ఉన్నా, దుఃఖాలలో ఉన్నా మిత్రుడే మిత్రునకు గతి. 40

మూ. శ్రుత్వైతచ్చ వచో రామః సుగ్రీవమిద మబ్రవీత్,
కిం నిమిత్తమభూద్వైరం శ్రోతుమిచ్ఛామి తత్త్వతః. 41

ప్ర.అ. రామః =రాముడు, ఏతత్ =ఈ, వచః= వచనమును, శ్రుత్వా =విని, సుగ్రీవమ్ =సుగ్రీవుని గూర్చి, ఇదమ్ =ఈ వాక్యమును, అబ్రవీత్ =పలికెను. కిం నిమిత్తమ్ =ఎందువలన, వైరమ్ =వైరము, అభూత్ =ఆయెను? తత్త్వతః = యథార్థముగా, శ్రోతుమ్ =వినుటకు, ఇచ్ఛామి =కోరుచున్నాను.

తా. రాముడు ఈ మాటలు విని, సుగ్రీవునితో ఇట్లు పలికెను - "మీ ఇద్దరికీ వైరము ఎట్లు కలిగెనో యథార్థముగా విన గోరుచున్నాను". 41

మూ. సుఖం హి కారణం శ్రుత్వా వైరస్య తవ వానర,
ఆనన్తర్యాద్విధాస్యామి సంప్రధార్య బలాబలమ్. 42

ప్ర.అ. వానర =సుగ్రీవా! తవ =నీయొక్క, వైరస్య = వైరముయొక్క, కారణమ్ =కారణమును, శ్రుత్వా =విని, బలాబలమ్ =బలాబలములను, సంప్రధార్య =నిర్ణయించుకొని, ఆనన్తర్యాత్ =వెంటనే, సుఖమ్ =సుఖముగా, విధాస్యామి = చేయగలను.

తా. సుగ్రీవుడా! మీ వైరమునకు కారణ మేదో తెలుసుకొని, బలాబలములను చూచుకొని వెంటనే చేయవలసిన పని అనాయాసముగా చేసెదను. 42

మూ. బలవాన్హి మమామర్షః శ్రుత్వా త్వామవమానితమ్,
వర్ధతే హృదయోత్కమ్పీ ప్రావృడ్వేగ ఇవామ్భసః. 43

ప్ర.అ. త్వామ్=నిన్ను, అవమానితమ్ =అవమానింపబడినవానినిగా, శ్రుత్వా =విని, మమ = నాయొక్క, హృదయోత్కమ్పీ = హృదయమును కంపింపచేసే, బలవాన్ =బలముగల, అమర్షః = కోపము, అమ్భసః =జలముయొక్క, ప్రావృడ్వేగ ఇవ = వర్షకాలమునందలి వేగము వలె, వర్ధతే =వృద్ధి పొందుచున్నది.

తా. నీకు జరిగిన అవమానమును విని నాకు, హృదయమును కలత పెట్టే బలవత్తరమైన కోపము, వర్షాకాలమునందు జలవేగము వలె వృద్ధి పొందుచున్నది.

మూ. హృష్టః కథయ విస్రబ్ధో యావదారోప్యతే ధనుః,
సృష్టశ్చ హి మయా బాణో నిరస్తశ్చ రిపుస్తవ. 44

ప్ర.అ. మయా =నాచేత, ధనుః =ధనస్సు, యావత్ =ఎంతలో, ఆరోప్యతే =ఎక్కు పెట్టబడునో, బాణః =బాణము, సృష్టశ్చ = విడవబడినదో, తవ =నీయొక్క, రిపుః =శత్రువు, నిరస్తశ్చ =చంపబడునో, అంతలో, హృష్టః =సంతోషించినవాడవై, విస్రబ్ధః = నమ్మకము కలవాడవై, కథయ =చెప్పుము.

తా.నేను ధనస్సును ఎక్కు పెట్టి, బాణము ప్రయోగించి, నీ శత్రువును వధించే లోగా నీవు సంతోషముతో, విశ్వాసముతో చెప్పుము. 44

మూ. ఏవముక్తస్తు సుగ్రీవః కాకుత్స్థేన మహాత్మనా,
ప్రహర్షమతులం లేభే చతుర్భిః సహ వానరైః . 45

ప్ర.అ. మహాత్మనా =మహాత్ముడైన, కాకుత్స్థేన =రామునిచేత, ఏవమ్ =ఇట్లు, ఉక్తః = పలకబడిన, సుగ్రీవః =సుగ్రీవుడు, చతుర్భిః =నలుగురు, వానరైః సహ=వానరులతో కూడ, అతులమ్ =సాటి లేని, ప్రహర్షమ్ =సంతోషమును, లేభే =పొందెను.

తా. మహాత్ముడైన రాముని మాటలు విని, సుగ్రీవుడు, నలుగురు వానరులు కూడ చాల సంతోషించిరి. 45

మూ. తతః ప్రహృష్టవదనః సుగ్రీవో లక్ష్మణాగ్రజే,
వైరస్య కారణం తత్త్వమాఖ్యాతు ముపచక్రమే. 46

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే కిష్కింధాకాణ్డే
అష్టమః సర్గః.

ప్ర.అ. తతః =అటుపిమ్మట, ప్రహృష్టవదనః =వికసించిన ముఖము గల, సుగ్రీవః =సుగ్రీవుడు, వైరస్య =వైరమునకు, కారణమ్ =కారణమైన, తత్త్వమ్ =యథార్థమును, లక్ష్మణాగ్రజే = రామునియందు, ఆఖ్యాతుమ్ =చెప్పుటకు, ఉపచక్రమే = ఉపక్రమించెను.

తా. పిమ్మట సుగ్రీవుడు సంతోషముచే వికసించిన ముఖముతో, వైరమునకు కారణ మేదో యథార్థముగా రామునకు చెప్పుటకు ఉపక్రమించెను. 46

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో
అష్టమసర్గ సమాప్తము.

అథ నవమః సర్గః

[వాలితో తనకు వైరము కలుగుటకు కారణమును సుగ్రీవుడు రామునకు తెలుపుట.]

మూ. వాలీ నామ మమ భ్రాతా జ్యేష్ఠః శత్రునిషూదనః,
పితుర్బహుమతో నిత్యం మమ చాపి తథా పురా. 1

ప్ర.అ. శత్రునిషూదనః =శత్రుసంహారకుడైన, వాలీ నామ =వాలి అనే పేరు గల, మమ =నాయొక్క, జ్యేష్ఠః భ్రాతా =పెద్ద సోదరుడు, నిత్యమ్ =ఎల్లప్పుడూ, పితుః= మా తండ్రికి, బహుమతః = ఇష్టమైనవాడు. పురా =పూర్వము, మమ చాపి= నాకు కూడా, తథా =అట్లే ఇష్టుడు.

తా. శత్రుసంహారకుడైన వాలి అనే పేరు గల నా అన్నగారు మా తండ్రికి చాలా బహుమానపాత్రుడు. పూర్వము నాకు కూడా బహుమానపాత్రుడుగా ఉండేవాడు. 1

మూ. పితర్యుపరతే తస్మిన్ జ్యేష్ఠోఽయమితి మన్త్రిభిః ,
కపీనామీశ్వరో రాజ్యే కృతః పరమసంమతః. 2

ప్ర.ఆ. తస్మిన్ =ఆ, పితరి =తండ్రి, ఉపరతే =మరణించినవా డగుచుండగా, అయమ్ =ఇతడు, జ్యేష్ఠః ఇతి =పెద్దవాడు అని, రాజ్యే =రాజ్యమునందు, పరమసంమతః =మిక్కిలి పూజింపబడిన, కపీనామ్ ఈశ్వరః = వానరుల రాజుగా, మన్త్రిభిః =మంత్రులచేత, కృతః= చేయబడినాడు.

తా. మా తండ్రి మరణించిన పిమ్మట, మంత్రు లందరూ ఇతడు జ్యేష్ఠకుమారుడు కదా అని ఆలోచించి, అతనిని చాల గౌరవింపబడిన వానర రాజునుగా రాజ్యమునందు నియమించిరి. 2

మూ. రాజ్యం ప్రశాసతస్తస్య పితృపైతామహం మహత్,
అహం పర్వేషు కాలేషు ప్రణతః ప్రేష్యవత్ స్థితః. 3

ప్ర.అ. అహమ్ =నేను, మహత్ =గొప్పదైన, పితృపైతామహమ్= తండ్రులకు తాతలకూ సంబంధించిన, రాజ్యమ్ =రాజ్యమును, ప్రశాసతః =శాసించుచున్న, తస్య =అతనికి , పర్వేషు కాలేషు =అన్ని కాలములయందు, ప్రేష్యవత్ =సేవకుడు వలె, ప్రణతః =వంగినవాడనై, స్థితః =ఉంటిని.

తా. తండ్రితాతలనుండి సంక్రమించిన ఆ మహారాజ్యమును అతడు

శాసించుచుండగా, నేను అన్ని కాలములందూ కూడా, సేవకుడు వలె వంగి ఉంటిని. 3

మూ. మాయావీ నామ తేజస్వీ పూర్వజో దున్దుభేః సుతః,
తేన తస్య మహద్వైరం వాలినః స్త్రీకృతం పురా. 4

ప్ర.అ. దున్దుభేః=దుందుభియొక్క, పూర్వజః =అన్న, సుతః = (మయుని) కుమారుడు అయిన, మాయావీ నామ =మాయావి అనే పేరు గల, తేజస్వీ =తేజశ్శాలియైన రాక్షసుడు ఉండెను. పురా =పూర్వము, తస్య వాలినః =ఆ వాలికి, తేన =వానితో, స్త్రీకృతమ్ = స్త్రీవలన చేయబడిన, మహత్ =గొప్ప, వైరమ్=వైరము ఉండేది.

తా. దుందుభికి అన్నగారు, మయుని పెద్ద కుమారుడు అయిన మాయావి అనే తేజఃశాలియైన రాక్షసుడు ఉండేవాడు. పూర్వము అతనితో వాలికి స్త్రీమూలమున వైరము ఏర్పడినది.

ఈ అర్థం అక్షరానుగుణం కాకపోయినా ఉత్తరకాండలో "మయునికి మాయావి, దుందుభి అనే కుమారులు" అని చెప్పుటచే ఈ విధంగా వ్యాఖ్యాతలు వ్రాసినారు. 4

మూ. స తు సుప్తే జనే రాత్రౌ కిష్కిన్ధాద్వారమాగతః,
నర్దతి స్మ సుసంరబ్ధో వాలినం చాహ్వయద్రణే. 5

ప్ర.అ. రాత్రౌ=రాత్రియందు, జనే=జనము, సుప్తే= నిద్రించుచుండగా, సః=ఆ మాయావి, కిష్కిన్ధాద్వారమ్= కిష్కింధానగరద్వారమును, ఆగతః=పొందిన వాడై, సుసంరబ్ధః=చాలా తొందరగలవాడై, నర్దతి స్మ=గర్జించెను. వాలినమ్=వాలిని, రణే=యుద్ధమునందు, ఆహ్వయత్=పిలచెను.

తా. ఆ మాయావి ఒకనాడు రాత్రి జను లందరూ నిద్రించుచుండగా కిష్కింధాద్వారమువద్దకు వచ్చి, చాల కోపముతో బిగ్గరగా అరచుచు వాలిని యుద్ధానికి పిలచెను. 5

మూ. ప్రసుప్తస్తు మమ భ్రాతా నర్దతో భైరవస్వనమ్,
శ్రుత్వా న మమృషే వాలీ నిష్పపాత జవాత్తదా. 6

ప్ర.అ. తదా=అప్పుడు, ప్రసుప్తః=నిద్రపోయిన, మమ భ్రాతా=నా సోదరుడైన, వాలీ=వాలి, నర్దతః=గర్జించుచున్న వానియొక్క, భైరవస్వనమ్=భయంకరమైన ధ్వనిని, శ్రుత్వా=విని, న మమృషే=సహించలేదు. జవాత్=వేగమువలన, నిష్పపాత=బైటకు వచ్చెను.

తా. అప్పుడు నిద్రపోవుచున్న నా సోదరుడైన వాలి గర్జించుచున్న ఆతని భయంకరధ్వనిని విని సహించక వేగముగా బైటకు వచ్చెను. 6

మూ. స తు వై నిఃసృతః క్రోధాత్తం హన్తుమసురోత్తమమ్,
వార్యమాణస్తతః స్త్రీభిర్మయా చ ప్రణతాత్మనా. 7

ప్ర.అ. తతః=అటుపిమ్మట, సః=ఆ వాలి, స్త్రీభిః=స్త్రీలచేతను, ప్రణతాత్మనా=వంగిన శరీరముగల,(నమస్కరించుచున్న), మయా చ= నా చేతను, నివార్యమాణః=నివారించబడుచున్నవాడైనను, తమ్=ఆ, అసురోత్తమమ్=శ్రేష్ఠుడైన అసురుణ్ణి, హన్తుమ్=చంపుటకు, క్రోధాత్=కోపమువలన, నిఃసృతః=బయలుదేరినాడు.

తా. అప్పుడు స్త్రీలు, నమస్కరించుచు నేను, నివారించినను వినక వాలి ఆ అసురుని చంపుటకు కోపముతో బైటకు వెళ్లెను. 7

మూ. స తు నిర్ధూయ తాః సర్వా నిర్జగామ మహాబలః,
తతోఽహమపి సౌహార్దాన్నిఃసృతో వాలినా సహ. 8

ప్ర.అ. మహాబలః=గొప్ప బలము గల, స తు=ఆ వాలియైతే, తాః సర్వాః=ఆ అందరు స్త్రీలను, నిర్ధూయ=తిరస్కరించి, నిర్జగామ=బయలుదేరెను. తతః=అనంతరము, అహమపి= నేను కూడ, సౌహార్దాత్=ప్రేమవలన, వాలినా సహ=వాలితో కూడ, నిఃసృతః=బయల్వెడలితిని.

తా. మహాబలశాలియైన ఆ వాలి ఆ స్త్రీల నందరినీ త్రోసిపుచ్చి బయలుదేరెను. అప్పుడు నేను కూడ స్నేహమువలన ఆ వాలితోకూడ బయలువెడలితిని. 8

మూ. స తు మే భ్రాతరం దృష్ట్వా మాం చ దూరాదవస్థితమ్,
అసురో జాతసంత్రాసః ప్రదుద్రావ తదా భృశమ్. 9

ప్ర.అ. సః= ఆ, అసురః తు = అసురుడైతే, మే భ్రాతరమ్ =నా సోదరుని, దూరాత్ =దూరముగా, అవస్థితమ్ =ఉన్న, మాం చ =నన్ను, దృష్ట్వా =చూచి, తదా =అప్పుడు, భృశమ్ = మిక్కిలి, జాతసంత్రాసః =పుట్టిన భయము కలవాడై, ప్రదుద్రావ = పరుగెత్తెను.

తా. అప్పుడా అసురుడు నా సోదరుణ్ణి, దూరముగా ఉన్న నన్నూ చూచి చాల భయపడి పారిపోయెను. 9

మూ. తస్మిన్ ద్రవతి సంత్రస్తే హ్యావాం ద్రుతతరం గతౌ,
ప్రకాశోఽపి కృతో మార్గశ్చన్ద్రేణోద్గచ్ఛతా తదా. 10

ప్ర.అ. సంత్రస్తే =భయపడిన, తస్మిన్ =అతడు, ద్రవతి = పారిపోవు చుండగా, ఆవామ్ = మేమిద్దరము, ద్రుతతరమ్ = అతిశీఘ్రముగా, గతౌ =వెళ్లితిమి. తదా =అప్పుడు, ఉద్గచ్ఛతా = బయలుదేరుచున్న, చన్ద్రేణ =చంద్రునిచేత, మార్గః

=మార్గము, ప్రకాశో ఽపి =ప్రకాశము కలదిగా కూడ, కృతః= చేయబడినది.

తా. అతడు భయపడి పారిపోవుచుండగా మే మిద్దరము కూడ శీఘ్రముగా వానిని వెంబడించితిమి. అప్పుడు ఉదయించుచున్న చంద్రుడు మార్గము స్పష్టముగా కనబడునట్లు చేసెను. 10

మూ. స తృణై రావృతం దుర్గం ధరణ్యా వివరం మహత్,
ప్రవిశేశాసురో వేగాదావామాసాద్య విష్ఠితౌ. 11

ప్ర.అ. సః అసురః= ఆ అసురుడు, ధరణ్యాః =భూమియొక్క, దుర్గమ్ =ప్రవేశింప శక్యము కానిది, తృణైః =తృణములచేత, ఆవృతమ్ =కప్పబడినది, మహత్ = గొప్పదీ అయిన, వివరమ్ = రంధ్రమును, ప్రవివేశ = ప్రవేశించెను. ఆవామ్ = మే మిద్దరము, ఆసాద్య = పొంది, విష్ఠితౌ =నిలచితిమి.

తా. ఆ అసురుడు తృణములచే కప్పబడిన, ప్రవేశింప శక్యము కాని గొప్పదైన భూవివరములోనికి వేగముగా ప్రవేశించెను. మే మిద్దరము ఆ బిలమువద్దకు చేరి నిలిచిపోయితిమి. 11

మూ. తం ప్రవిష్టం రిపుం దృష్ట్వా బిలం రోషవశం గతః,
మామువాచ తతో వాలీ వచనం క్షుభితేన్ద్రియః. 12

ప్ర.అ. తతః =అటుపిమ్మట, బిలమ్= బిలమును, ప్రవిష్టమ్ = ప్రవేశించిన, తం రిపుమ్ =ఆ శత్రువును, దృష్ట్వా =చూచి, వాలీ =వాలి, రోషవశమ్ =కోపవశమును, గతః =పొందినవాడై, క్షుభితేన్ద్రియః= క్షోభ చెందిన ఇంద్రియములు కలవాడై, మామ్ =నన్ను గూర్చి, ఉవాచ =పలికెను.

తా. అప్పుడా శత్రువు బిలములో ప్రవేశించుట చూచి, వాలి మిక్కిలి కోపించి క్షోభ చెందిన ఇంద్రియములతో నాతో ఇట్లు పలికెను. 12

మూ. ఇహ తిష్ఠాద్య సుగ్రీవ బిలద్వారి సమాహితః,
యావదత్ర ప్రవిశ్యాహం నిహన్మి సమరే రిపుమ్. 13

ప్ర.అ. సుగ్రీవ =సుగ్రీవుడా! అహమ్ =నేను, అత్ర =దీనియందు, ప్రవిశ్య =ప్రవేశించి, సమరే =యుద్ధమునందు, రిపుమ్=శత్రువును, యావత్ నిహన్మి =ఎంతలో చంపుదునో అంతవరకు, సమాహితః =సావధానచిత్తుడవై, అద్య =ఇప్పుడు, బిలద్వారి = బిలద్వారమునందు, తిష్ఠ =నిలువుము.

తా. సుగ్రీవుడా! నే నీ బిలములో ప్రవేశించి యుద్ధమునందు శత్రువును సంహరించి తిరిగి వచ్చేవరకు నీవు సావధానచిత్తుడవై ఈ బిలద్వారమువద్దనే ఉండుము. 13

మూ. మయా త్వేతద్వచః శ్రుత్వా యాచితః స పరంతపః,
శాపయిత్వా చ మాం పద్భ్యాం ప్రవివేశ బిలం తతః. 14

ప్ర.అ. ఏతత్ =ఈ , వచః =వచనమును, శ్రుత్వా =విని, మయా =నాచేత, యాచితః =ప్రార్థించబడిన, పరంతపః = శత్రువును పీడించు , సః =ఆ వాలి, మామ్ =నన్ను, పద్భ్యామ్ =పాదములచేత, శాపయిత్వా =ఒట్టు పెట్టించి, తతః = పిమ్మట,బిలమ్ =బిలమును, ప్రవివేశ =ప్రవేశించెను.

తా. ఆ మాటలు విని నేను కూడ వచ్చెద నని నేను ప్రార్థించగా శత్రుసంహారకుడైన ఆ వాలి అంగీకరించక తన పాదాలమీద ఒట్టు పెట్టి , బిలములోనికి ప్రవేశించెను. 14

మూ. తస్య ప్రవిష్టస్య బిలం సాగ్రః సంవత్సరో గతః,
స్థితస్య చ బిలద్వారి స కాలో వ్యత్యవర్తత. 15

ప్ర.అ. బిలమ్ =బిలమును, ప్రవిష్టస్య =ప్రవేశించిన, తస్య = అతనికి, సాగ్రః =అగ్రముతో కూడిన (కొంచెము అధికమైన), సంవత్సరః =సంవత్సరము, గతః = గడచినది. బిలద్వారి = బిలద్వారమునందు, స్థితస్య =నిలచియున్న నాకు, సః కాలః =ఆ కాలము, వ్యత్యవర్తత =గడచిపోయినది.

తా. అతడు బిలములో ప్రవేశించిన పిదప కొంచెము అధికముగా ఒక సంవత్సరము గడచిపోయినది. ఆ కాలమంతా నేను బిలము ద్వారమువద్దనే నిలచి ఉంటిని. 15

మూ. అహం తు నష్టం తం జ్ఞాత్వా స్నేహాదాగతసంభ్రమః,
భ్రాతరం న ప్రపశ్యామి పాపశఙ్కి చ మే మనః. 16

ప్ర.అ. అహం తు =నేనైతే, తమ్ =అతనిని, నష్టమ్ = మరణించిన వానినిగా, జ్ఞాత్వా =తెలుసుకొని (తలచి), స్నేహాత్ = స్నేహమువలన , ఆగత సంభ్రమః = కలిగిన భయము కలవాడనై, భ్రాతరమ్ = సోదరుని, న ప్రపశ్యామి =చూడలేదు. మే = నాయొక్క, మనః = మనస్సు, పాపశఙ్కి చ = పాపమును శంకించునది కూడ ఆయెను.

తా. వాలి మరణించినా డని ఊహించుచు, స్నేహమువలన నేను భయపడుచుంటిని. వాలి కనబడకపోవుటచేత నా మనస్సు పాపమును శంకించ ప్రారంభించెను. 16

మూ. అథ దీర్ఘస్య కాలస్య బిలాత్తస్మాద్వినిఃసృతమ్,
సఫేనం రుధిరం దృష్ట్వా తతోఽహం భృశదుఃఖితః. 17

ప్ర.అ. అథ =అటుపిమ్మట, దీర్ఘస్య కాలస్య=దీర్ఘమైన కాలమునకు, తస్మాత్

=ఆ, బిలాత్ = బిలమునుండి, వినిఃసృతమ్ = బయల్వెడలిన, సఫేనమ్ =నురుగుతో కూడిన, రుధిరమ్ = రక్తమును, దృష్ట్వా =చూచి, తతః =అటుపిమ్మట, అహమ్ = నేను, భృశదుఃఖితః =మిక్కిలి దుఃఖించితిని.

తా. అంతలో చాల కాలానికి , ఆ బిలమునుండి నురుగుతో కూడిన రక్తము బయలుదేరి రాగా చూచి నేను చాలా దుఃఖించితిని. 17

మూ. నర్దతామసురాణాం చ ధ్వనిర్మే శ్రోత్రమాగతః,
న రతస్య చ సంగ్రామే క్రోశతోఽపి స్వనో గురోః. 18

ప్ర.అ. నర్దతామ్ =అరచుచున్న, అసురాణామ్ =రాక్షసులయొక్క, ధ్వనిః= ధ్వని, మే =నాయొక్క, శ్రోత్రమ్ =చెవిని, ఆగతః=పొందినది. సంగ్రామే =యుద్ధమునందు, రతస్య =ఆసక్తుడైనవాడు గాని, క్రోశతో వాపి =అరచుచున్నవాడు గాని అయిన, గురోః= అన్నగారియొక్క, స్వనః=ధ్వని, న=వినబడలేదు.

తా. గట్టిగా అరచుచున్న అసురుల ధ్వని కూడ నా చెవిని పడినది. నా అన్నగారు యుద్ధము చేయుచున్నట్లు గాని, అరచుచున్నట్లు గాని ధ్వని వినబడలేదు. 18

మూ. అహం త్వవగతో బుద్ధ్యా చిహ్నైస్తైర్భ్రాతరం హతమ్,
పిధాయ చ బిలద్వారం శిలయా గిరిమాత్రయా, 19
శోకార్తశ్చోదకం కృత్వా కిష్కిన్ధామాగతః సఖే,
గూహమానస్య మే తత్త్వం యత్నతో మన్త్రిభిః శ్రుతమ్. 20

ప్ర.అ. సఖే =మిత్రుడా! అహం తు =నేనైతే, తైః =ఆ, చిహ్నైః =చిహ్నములచేత, భ్రాతరమ్ =సోదరుణ్ణి, హతమ్= చంపబడినవానినిగా, బుద్ధ్యా =బుద్ధిచేత, అవగతః = తెలుసుకొన్నవాడనై, గిరిమాత్రయా =పర్వతము ప్రమాణము గల, శిలయా =శిలచేత, బిలద్వారమ్ =బిలముయొక్క ద్వారమును, పిధాయ చ =మూసివేసి, శోకార్తః =శోకముచేత పీడింపబడినవాడనై, ఉదకం కృత్వా=ఉదకక్రియలు చేసి, కిష్కిన్ధామ్ =కిష్కింధను గూర్చి, ఆగతః =వచ్చినాను. మే =నేను, గూహమానస్య = దాచుచున్నా, మన్త్రిభిః =మంత్రులచేత, తత్త్వమ్ =యథార్థము, యత్నతః =ప్రయత్నమువలన, శ్రుతమ్ =వినబడినది.

తా. మిత్రుడా! నేను ఆ గుర్తులను పట్టి నా సోదరుడు చంపబడినాడని ఊహించుకొని, దుఃఖార్తుడనై, పర్వత మంత శిలతో ఆ బిలద్వారమును మూసివేసి, అతనికి తర్పణములు కూడ చేసి కిష్కింధ చేరితిని. నేను రహస్యముగా ఎంత దాచినా, మంత్రులు ప్రయత్నించి ఆ యథార్థమును తెలిసికొనిరి. 19, 20

మూ. తతోఽహం తైః సమాగమ్య సమేతైరభిషేచితః,
రాజ్యం ప్రశాసతస్తస్య న్యాయతో మమ రాఘవ. 21
ఆజగామ రిపుం హత్వా దానవం స తు వానరః.

ప్ర.అ. తతః =అటుపిమ్మట, సమేతైః =కలిసిన , తైః =ఆ మంత్రుల చేత, సమాగమ్య =వచ్చి, అహమ్ =నేను, అభిషేచితః =అభిషేకింపబడితిని. రాఘవ =రామా! తస్య మమ=అట్టి నేను, రాజ్యమ్ =రాజ్యమును, న్యాయతః=న్యాయాను సారముగా, ప్రశాసతః = పాలించుచుండగా, సః వానరః =ఆ వానరుడు, రిపుమ్ =శత్రువైన , దానవమ్ =దానవుణ్ణి, హత్వా =చంపి, ఆజగామ =వచ్చెను.

తా. అప్పుడా మంత్రులు కలిసి, నావద్దకు వచ్చి, నన్ను రాజ్యాభిషిక్తుని చేసిరి. రామా! నేను న్యాయసంమతముగా రాజ్యమును పాలించుచుండగా, వాలి, శత్రువైన దానవుని చంపి వచ్చెను. 21

మూ. అభిషిక్తం తు మాం దృష్ట్వా కోపాత్సంరక్తలోచనః, 22
మదీయాన్ మన్త్రిణో బద్ధ్వా పరుషం వాక్యమబ్రవీత్.

ప్ర.అ. అభిషిక్తమ్ =అభిషిక్తుడనైన, మామ్ =నన్ను, దృష్ట్వా =చూచి, కోపాత్=కోపమువలన, సంరక్తలోచనః =ఎఱ్ఱనైన నేత్రములు కలవాడై, మదీయాన్=నా సంబంధమైన, మన్త్రిణః = మంత్రులను, బద్ధ్వా =బంధించి, పరుషమ్ =పరుషమైన, వాక్యమ్ =వాక్యమును, అబ్రవీత్ =పలికెను.

తా. నేను రాజ్యాభిషిక్తుడనై ఉండుట చూచి, కోపముతో ఎఱ్ఱబడిన నేత్రములతో నన్ను దూషించి, నా మంత్రులను బంధించెను. 22

మూ. నిగ్రహే చ సమర్థస్య తం పాపం ప్రతి రాఘవ, 23
న ప్రావర్తత మే బుద్ధిర్భ్రాతృగౌరవయన్త్రితా.

ప్ర.అ రాఘవ =రామా! నిగ్రహే =వానిని నిగ్రహించుటయందు, సమర్థస్య =సమర్థుడనైనా, మే =నాయొక్క , బుద్ధిః = బుద్ధి, భ్రాతృగౌరవయన్త్రితా =సోదరునిమీద గౌరవముచేత నియమించబడినదై, తం పాపం ప్రతి =ఆ పాపాత్ముని గూర్చి, న ప్రావర్తత = ప్రవర్తించలేదు.

తా. రామా! నేను అతనిని నిగ్రహించుటకు సమర్థుడనే అయినా, నా బుద్ధిని అన్నమీద ఉన్న గౌరవము అడ్డుకొనుటచేత ఆ పాపాత్ముని విషయమున క్రూరముగా ప్రవర్తించలేదు. 23

మూ. హత్వా శత్రుం స మే భ్రాతా ప్రవివేశ పురం తదా. 24
మానయం స్తం మహాత్మానం యథావచ్చాభివాదయమ్.
ఉక్తాశ్చ నాశిషస్తేన ప్రహృష్టేనాన్తరాత్మనా. 25

ప్ర.అ. మే భ్రాతా =నా సోదరుడైన, సః =ఆ వాలి, శత్రుమ్ = శత్రువును, హత్వా =చంపి, తదా =అప్పుడు, పురమ్ = పట్టణమును, ప్రవివేశ =ప్రవేశించెను. మహాత్మానమ్ = మహాత్ముడైన, తమ్ =అతనిని, మానయన్ =గౌరవించుచు, యథావత్ =యథావిధిగా, అభివాదయమ్ =నమస్కరించితిని.

తేన= వానిచేత, ప్రహృష్టేన =సంతోషించిన, అన్తరాత్మనా =అంతరాత్మతో, ఆశిషః =ఆశీర్వచనములు, నోక్తాః =పలకబడలేదు.

తా. నా సోదరుడైన వాలి శత్రువును చంపి పట్టణములో ప్రవేశించగా నేను ఆ మహాత్ముని గౌరవించుచు యథావిధిగా అభివాదనము చేసితిని. కాని అతడు మనఃసంతోషపూర్వకముగా నన్ను ఆశీర్వదించలేదు. 24, 25

మూ. నత్వా పాదావహం తస్య ముకుటేనాస్పృశం ప్రభో,
అపి వాలీ మమ క్రోధాన్న ప్రసాదం చకార సః. 26

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే కిష్కింధాకాణ్డే
నవమః సర్గః.

ప్ర-అ. ప్రభో =ఓ! ప్రభూ! అహమ్ =నేను, నత్వా =నమస్కరించి, తస్య పాదౌ =అతని పాదాలను, ముకుటేన =కిరీటముతో, అస్పృశమ్ =స్పృశించినాను. అపి =అట్లయినా, సః వాలీ =ఆ వాలి , క్రోధాత్ =క్రోధమువలన, మమ =నా యొక్క, ప్రసాదమ్ = అనుగ్రహమును, న చకార =చేయలేదు.

తా. రామా! నే నాతనికి నమస్కరించి ఆతని పాదాలను కిరీటముతో స్పృశించినా కూడ ఆ వాలి కోపావిష్టుడై నన్ను అనుగ్రహించలేదు. 26

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో
తొమ్మిదవసర్గ సమాప్తము.

అథ దశమః సర్గః

["వాలిని అనుగ్రహింపచేసికొనుటకై నేనెంత ప్రయత్నించినా కూడ అతడు అంగీకరించక రాజ్యమునుండి బహిష్కరించెను." అని సుగ్రీవుడు చెప్పుట]

మూ. తతః క్రోధసమావిష్టం సంరబ్ధం తముపాగతమ్,
అహం ప్రసాదయామ్యాశు క్రే భ్రాతరం హితకామ్యయా. 1

ప్ర.అ. తతః =అటు పిమ్మట, అహమ్ =నేను, క్రోధసమావిష్టమ్ =కోపముచేత ఆవహించబడినవాడు, సంరబ్ధమ్ =తొందరపాటుతో కూడినవాడు అయిన, ఉపాగతమ్ =వచ్చిన, తం భ్రాతరమ్ =ఆ సోదరుని, హితకామ్యయా =హితమునందు కోరికచేత, ప్రసాదయామ్యాశు క్రే =బ్రతిమాలుకొంటిని.

తా. అప్పుడు వచ్చి కోపావిష్టుడై తొందరగా ప్రవర్తించుచున్న , నా సోదరుణ్ణి నేను, మా ఇరువురి హితమును కోరి బ్రతిమాలుకొంటిని. 1

మూ. దిష్ట్యాసి కుశలీ ప్రాప్తో నిహతశ్చ త్వయా రిపుః,
అనాథస్య హి మే నాథస్త్వమేకోఽనాథనన్దన. 2

ప్ర.అ. అనాథనన్దన =అనాథులకు ఆనందము కలిగించేవాడా! దిష్ట్యా = అదృష్టవశముచేత, త్వయా =నీచేత, రిపుః =శత్రువు, నిహతః =చంపబడినాడు. కుశలీ =క్షేమవంతుడవై, ప్రాప్తః అసి = వచ్చినావు. అనాథస్య =అనాథుడనైన, మే =నాకు, త్వమ్ = నీవు, ఏకః =ఒక్కడవే, నాథః= రక్షకుడవు.

తా. రక్షకులు లేనివారికి ఆనందము కలిగించువాడా! అదృష్టవశముచే నీవు శత్రువును సంహరించి కుశలముగా తిరిగి వచ్చినావు. అనాథుడనైన నాకు నీ వొక్కడవే రక్షకుడవు. 2

మూ. ఇదం బహుశలాకం తే పూర్ణచన్ద్రోపమం శుభమ్,
ఛత్రం సవాలవ్యజనం ప్రతీచ్ఛస్వ మయా ధృతమ్. 3

ప్ర.అ. తే = నీకు, మయా =నాచేత, ధృతమ్ =పట్టబడినది, బహుశలాకమ్ =చాల ఊచలు కలది, ఉదితమ్ =ఉదయించిన, పూర్ణచన్ద్రోపమ =పూర్ణచంద్రుడు వలె ఉన్నది, సవాలవ్యజనమ్ = చమరీమృగముల వాలముల రూపములైన వింజామరలతో కూడినది అయిన, ఇదమ్ =ఈ, ఛత్రమ్ =ఛత్రమును, ప్రతీచ్ఛస్వ =స్వీకరించుము.

తా. ఉదయించుచున్న చంద్రుడు వలె ఉన్నది, అనేకములైన ఊచలు ఉన్నది, అయిన ఈ ఛత్రమును , వింజామరలను పట్టుచున్నాను; అంగీకరించుము.

మూ. ఆర్త శ్చాథ బిలద్వారి స్థితః సంవత్సరం నృప,
దృష్ట్వా చ శోణితం ద్వారి బిలాచ్చాపి సముత్థితమ్. 4
శోకసంవిగ్నహృదయో భృశం వ్యాకులితేన్ద్రియః,
అపిధాయ బిలద్వారం శైలశృఙ్గేణ తత్తదా, 5
తస్మాద్దేశాదపాక్రమ్య కిష్కిన్ధాం ప్రావిశం పునః.

ప్ర.అ. నృప= రాజా! ఆర్తః= దుఃఖితుడనైన నేను, సంవత్సరమ్ = సంవత్సరకాలము, బిలద్వారి =బిలద్వారమునందు, స్థితః =ఉంటిని. అథ =అటు పిమ్మట, బిలాత్ =బిలమునుండి, సముత్థితమ్= బయలుదేరిన, శోణితమ్ = రక్తమును, ద్వారి =ద్వారమునందు, దృష్ట్వా చ=చూచి, శోకసంవిగ్న హృదయః =శోకముచేత దిగులు చెందిన హృదయము కలవాడనై, భృశమ్ =మిక్కిలి, వ్యాకులితేన్ద్రియః =వ్యాకులములుగా చేయబడిన ఇంద్రియములు కలవాడనై, తదా =అప్పుడు, తత్ =ఆ, బిలద్వారమ్ =బిలద్వారమును, శైలశృఙ్గేణ = పర్వతశిఖరము చేత, అపిధాయ =కప్పివేసి, తస్మాత్ =ఆ, దేశాత్ =ప్రదేశమునుండి, అపక్రమ్య =తొలగి, పునః =మరల, కిష్కిన్ధామ్ =కిష్కింధను, ప్రావిశమ్ =ప్రవేశించితిని.

తా. నేను దుఃఖముతో బాధపడుచు సంవత్సరము పాటు బిలము ద్వారము దగ్గర ఉంటిని. ఇంతలో బిలమునుండి రక్తము ద్వారము వైపు ప్రవహించి వచ్చుట చూచి, శోకముచేత హృదయము దిగులుచెందగా, ఇంద్రియము లన్నీ చాల వ్యాకులత చెందగా, ఆ బిలద్వారమును పర్వతశిఖరముచేత కప్పివేసి ఆ ప్రదేశము విడచి తిరిగి కిష్కింధ చేరితిని. 4, 5.

మూ. విషాదాత్త్వహ మాం దృష్ట్వా పౌరైర్మన్త్రిభిరేవ చ, 6
అభిషిక్తో న కామేన తన్మే క్షన్తుం త్వమర్హసి.

ప్ర.అ. విషాదాత్ =దుఃఖమువలన, ఇహ =ఇక్కడకు వచ్చిన, మామ్ =నన్ను, దృష్ట్వా =చూచి, పౌరైః =పౌరులచేతను, మన్త్రిభిరేవ చ =మంత్రులచేతను, అభిషిక్తః =అభిషేకింపబడితిని. కామేన = నా కోరికచేత, న =కాదు. త్వమ్ =నీవు, మే =నాయొక్క, తత్ =దానిని, క్షన్తుమ్ =క్షమించుటకు , అర్హసి =తగి ఉన్నావు.

తా. దుఃఖముతో ఇక్కడికి వచ్చిన నన్ను చూచి పౌరులు, మంత్రులు నాకు అభిషేకము చేసినారు. నా కోరికచేత కాదు. నీవు నాకు జరిగిన అభిషేకమును క్షమించుము. 6

త్వమేవ రాజా మానార్హః సదా చాహం యథా పురా, 7
రాజభావే నియోగోఽయం మమ త్వద్విరహాత్కృతః,
సామాత్యపౌరనగరం స్థితం నిహతకణ్టకమ్. 8

ప్ర.అ మానార్హాః =గౌరవమునకు తగిన, రాజా =రాజు, త్వమేవ =నీవే. అహం చ =నేను, పురా యథా =పూర్వమునందు వలెనే. మమ=నాయొక్క, అయమ్ =ఈ , రాజభావే =రాజత్వమునందు, నియోగః =నియోగము, త్వద్విరహాత్ =నీవు లేకపోవుటవలన , కృతః =చేయబడినది. సామాత్యపౌరనగరమ్ =అమాత్యులతోను, పౌరులతోను, నగరములతోను కూడిన రాజ్యము, నిహతకణ్టకమ్ = చంపబడిన శత్రువులు కలదై, స్థితమ్ =ఉన్నది.

తా. గౌరవమునకు తగిన రాజు నీవే. నేను పూర్వమువలెనే ఉండగలను. నీవు లేకపోవుటవలన న న్నీ రాజ్యమునందు నియమించిరి. అమాత్యులతోను, పౌరులతోను, నగరములతోను కూడిన ఈ రాజ్యమును శత్రుబాధ లేవీ లేకుండా చేసి ఉంచినాను. 7, 8

మూ. న్యాసభూతమిదం రాజ్యం తవ నిర్యాతయామ్యహమ్,
మా చ రోషం కృథాః సౌమ్య మమ శత్రునిషూదన. 9

ప్ర.అ. న్యాసభూతమ్ =న్యాసమైన (కొంతకాలము పాటు దాచుటకై ఇతరులవద్ద ఉంచిన సొత్తుకు న్యాస మని పేరు), ఇదం రాజ్యమ్ =ఈ రాజ్యమును, అహమ్ =నేను, తవ =నీకు, నిర్యాతయామి =తిరిగి అప్పచెప్పుచున్నాను. శత్రునిషూదన =శత్రువులను సంహరించే, సౌమ్య =సౌమ్యుడా! మమ =నా విషయమున, రోషమ్ =కోపమును, మా కృథాః =చేయకుము.

తా. న్యాసముగా సంరక్షించిన ఈ రాజ్యమును నీకు మరల అప్ప చెప్పుచున్నాను. శత్రుసంహారకుడవైన ఓ! సౌమ్యుడా! నాపై కోపించకుము. 9

మూ. యాచే త్వాం శిరసా రాజన్ మయా బద్ధో ఽయమఞ్జలిః,
బలాదస్మిన్ సమాగమ్య మన్త్రిభిః పురవాసిభిః, 10
రాజభావే నియుక్తోఽహం శూన్యదేశజిగీషయా.

ప్ర.అ. రాజన్ =రాజా! శిరసా =శిరస్సుతో, త్వామ్ =నిన్ను, యాచే =యాచించుచున్నాను. మయా=నాచేత, అయమ్ =ఈ, అఞ్జలిః =దోసిలి, బద్ధః =కట్టబడినది. మన్త్రిభిః = మంత్రులచేతను, పురవాసిభిః =పౌరులచేతను, సమాగమ్య =కలిసి, అహమ్ =నేను, శూన్యదేశజిగీషయా =రాజులేని దేశమును వశములో ఉంచుకొనవలె ననుకోరికచేత, అస్మిన్ =ఈ, రాజభావే = రాజ్యమునందు , బలాత్ =బలాత్కారమువలన, నియుక్తః = నియమించబడితిని.

తా. అంజలి ఘటించి, శిరస్సు వంచి, నిన్ను ప్రార్థించుచున్నాను. రాజు లేని రాజ్యమును వశములో ఉంచుకొనవలె ననే కోరికతో మంత్రులు, పౌరులు కలిసి నన్ను ఈ రాజ్యమునందు బలాత్కరించి నియమించినారు. 10

మూ. స్నిగ్ధమేవం బ్రువాణం మాం స వినిర్భర్త్స్య వానరః, 11
ధిక్త్వామితి చ మాముక్త్వా బహు తత్తదువాచ హ.

ప్ర.అ. సః వానరః =ఆ వాలి, ఏవమ్ =ఇట్లు, స్నిగ్ధమ్ = స్నేహపూర్వకముగా, బ్రువాణమ్ =పలుకుచున్న, మామ్ =నన్ను, వినిర్భర్త్స్య =భయపెట్టి, త్వామ్ =నిన్ను గూర్చి, ధిక్ = నింద అగుగాక, ఇతి చ =అని కూడ, ఉక్త్వా =పలికి, తత్తత్ =ఆ యా దూషణవాక్యమును, బహు =అధికముగా, ఉవాచ హ =పలికెను.

తా. ఈ విధముగా స్నేహపూర్వకముగా మాటలాడుచున్న నన్ను ఆ వాలి భయపెట్టి, 'ఛీ! ఛీ' అని అనుచు అనేకనిందావాక్యములు పలికెను. 11

మూ. ప్రకృతీశ్చ సమానీయ మన్త్రిణ శ్చైవ సంమతాన్, 12
మామాహ సుహృదాం మధ్యే వాక్యం పరమగర్హితమ్.

ప్ర.అ. ప్రకృతీశ్చైవ =ప్రజలను, సంమతాన్ =పూజ్యులైన, మన్త్రిణ శ్చైవ = మంత్రులను, సమానీయ =పిలిపించి, సుహృదామ్= స్నేహితులయొక్క, మధ్యే =మధ్యయందు, మామ్ =నన్నుగూర్చి, పరమగర్హితమ్ =చాల నింద్యమైన, వాక్యమ్ = వాక్యమును, ఆహ =పలికెను.

తా. అప్పుడతడు గౌరవార్హులైన మంత్రులను, ప్రకృతులను (ప్రజలను) పిలిపించి, స్నేహితుల మధ్య నన్ను గూర్చి ఇలా నింద్యమైన మాట పలికెను.

మూ. విదితం వో మయా రాత్రౌ మాయావీ స మహాసురః, 13
మాం సమాహ్వాయత క్రుద్ధో యుద్ధాకాఙ్క్షీ తదా పురా.

ప్ర.అ. పురా=పూర్వము, మహాసురః =మహాసురుడైన, మాయావీ = మాయావి, క్రుద్ధః =కోపించినవాడై, యుద్ధాకాఙ్క్షీ = యుద్ధమును కోరుచున్నవాడై, తదా రాత్రౌ = ఆ నాటి రాత్రి, మామ్ =నన్ను, సమాహ్వాయత =పిలచెను. వః =మీకు, విదితమ్ = తెలియును కదా.

తా. పూర్వము ఒకనాటి రాత్రి, మహాసురుడైన మాయావి, కోపముతో యుద్ధమును కోరుచు నన్ను పిలచెను అను విషయము మీకు తెలియును కదా! 13

మూ. తస్య తద్భాషితం శ్రుత్వా నిఃసృతోఽహం నృపాలయాత్, 14
అనుయాతశ్చ మాం తూర్ణమయం భ్రాతా సుదారుణః.

ప్ర.అ. తస్య =ఆతనియొక్క, తత్ =ఆ, భాషితమ్ =మాటను, శ్రుత్వా =విని, అహమ్ =నేను, నృపాలయాత్ = రాజగృహమునుండి, నిఃసృతః =బయలుదేరితిని. సుదారుణః =చాల క్రూరుడైన, అయమ్ =ఈ, భ్రాతా =సోదరుడు,తూర్ణమ్ = శీఘ్రముగా, మామ్ =నన్ను, అనుయాతః =అనుసరించి

బయలుదేరినాడు.

తా. వాని మాటలు విని నేను రాజప్రాసాదమునుండి బయలుదేరి వెళ్ళితిని. అప్పుడు చాల క్రూరుడైన ఈ నా సోదరుడు నా వెనుకనే శీఘ్రముగా వచ్చినాడు. 14

మూ. స తు దృష్ట్వైవ మాం రాత్రౌ సద్వితీయం మహాబలః, 15
ప్రాద్రవద్భయసంత్రస్తో వీక్ష్యావాం సముపాగతౌ,
అభిద్రుతస్తు వేగేన వివేశ స మహాబిలమ్. 16

ప్ర.అ. మహాబలః= గొప్ప బలము గల, సః = ఆ రాక్షసుడు, రాత్రౌ = రాత్రియందు, సద్వితీయమ్ = సహాయునితో కూడిన, మామ్= నన్ను, దృష్ట్వా ఏవ= చూడగానే, ప్రాద్రవత్ =పారిపోయెను. సముపాగతౌ= వచ్చిన, ఆవామ్= మమ్ములన నిద్దరినీ, వీక్ష్య= చూచి, భయసంత్రస్తః= భయ హేతువుచేత భయపడినవాడై, వేగేన= వేగముతో, అభిద్రుతః= పారిపోయిన, సః= అతడు, మహాబిలమ్= గొప్ప బిలమును, వివేశ= ప్రవేశించెను.

తా. గొప్ప బలము గల ఆ అసురుడు రాత్రి మరొకనితో కూడ కలసి వచ్చిన నన్ను చూడగానే పారిపోయెను. మమ్ములను ఇద్దరినీ చూచి భయాక్రాంతుడై పారిపోయి ఆ అసురుడు ఒక మహాబిలములో ప్రవేశించెను.

మూ. తం ప్రవిష్టం విదిత్వా తు సుఘోరం సుమహద్బిలమ్,
అయముక్తోఽథ మే భ్రాతా మయా తు క్రూరదర్శనః.

ప్ర.అ. సుఘోరమ్ = చాల భయంకరుడైన, తమ్= ఆ అసురుణ్ణి, సుమహత్= చాల పెద్దదైన, బిలమ్= బిలమును, ప్రవిష్టమ్= ప్రవేశించినవానినిగా, విదిత్వా= తెలుసుకొని, అథ= పిమ్మట, క్రూరదర్శనః= క్రూరమైన దర్శనము గల, అయమ్= ఈ, మమ భ్రాతా = నా సోదరుడు, మయా= నాచేత, ఉక్తః= పలకబడినాడు.

తా. చాలా భయంకరుడైన ఆ అసురుడు ఆ మహాబిలములో ప్రవేశించినట్లు చూచి, నేను క్రూరస్వభావుడైన ఈ నా సోదరునితో ఇట్లు పలికితిని.

మూ. అహత్వా నాస్తి మే శక్తిః ప్రతిగన్తుమితః పురీమ్,
బిలద్వారి ప్రతీక్ష త్వం యావదేనం నిహన్మ్యహమ్. 18

ప్ర.అ. అహత్వా= చంపకుండా, ఇతః= ఇక్కడినుండి, పురీమ్= పట్టణమును గూర్చి, ప్రతిగన్తుమ్= తిరిగి వెళ్లుటకు, మే= నాకు, శక్తిః= శక్తి, నాస్తి= లేదు. అహమ్= నేను, ఏనమ్ = వీనిని, యావత్= ఎంతలో, హన్మి= చంపుదునో, అంతవరకు, త్వమ్ = నీవు, బిలద్వారి= బిలముయొక్క ద్వారమునందు, ప్రతీక్ష= నిరీక్షించుము.

తా. "ఈ అసురుణ్ణి చంపకుండా నేను తిరిగి నగరమునకు వెళ్లజాలను. నేను వీనిని చంపి వచ్చువరకు నీవు ఈ బిలద్వారమువద్ద ఉండుము." 18

మూ. స్థితోఽయమితి మత్వాహం ప్రవిష్టస్తు దురాసదమ్,
తం మే మార్గయతస్తత్ర గతః సంవత్సరస్తదా. 19

ప్ర.అ. అయమ్= ఇతడు, స్థితః ఇతి=ఉన్నాడు అని, మత్వా=తలచి, అహమ్= నేను, దురాసదమ్=ప్రవేశింప శక్యము కాని ఆ బిలమును, ప్రవిష్టః= ప్రవేశించితిని. తదా=అప్పుడు, తత్ర =అక్కడ, తమ్ =వానిని, మార్గయతః =వెదకుచున్న, మే=నాకు, సంవత్సరః= సంవత్సరము, గతః = గడచినది.

తా. ఇతడు ద్వారమువద్ద ఉన్నాడు కదా అని అనుకొని నేను ప్రవేశింప శక్యము కాని ఆ బిలములోనికి ప్రవేశించితిని. అక్కడ నేను ఆతనికై వెదకుచుండగా సంవత్సరము గడచిపోయెను. 19

మూ. స తు దృష్టో మయా శత్రురనిర్వేదాద్భయావహః,
నిహతశ్చ మయా సద్యః స సర్వైః సహ బన్ధుభిః. 20

ప్ర.అ. భయావహః =భయంకరుడైన, సః=ఆ, శత్రుః= శత్రువు, మయా=నాచేత, అనిర్వేదాత్= నిర్వేదము (దిగులుబాటు) లేకుండా, దృష్టః= చూడబడినాడు. సః= అతడు, సర్వైః= సమస్తమైన, బన్ధుభిః సహ=బంధువులతో కూడ, సద్యః = వెంటనే, మయా=నాచేత, నిహతః= చంపబడెను.

తా. నేను దిగులుచెందకుండగా వెదకి భయంకరుడైన ఆ శత్రువును పట్టుకొని వెంటనే వానిని, వాని బంధువులను కూడ చంపివేసితిని. 20

మూ. తస్యాస్యాత్తు ప్రవృత్తేన రుధిరౌఘేణ తద్బిలమ్,
పూర్ణమాసీద్దురాక్రామం ప్వనతస్తస్య భూతలే. 21

ప్ర.అ. భూతలే= నేలమీద, స్వనతః =ధ్వని చేయుచున్న, తస్య= వాని యొక్క, ఆస్యాత్=ముఖమునుండి, ప్రవృత్తేన= బయలుదేరిన, రుధిరౌఘేణ= రక్తప్రవాహముచేత, తత్ బిలమ్= ఆ బిలము, పూర్ణమ్ = నిండినదై, దురాక్రామమ్= ఆక్రమించుటకు (నడచుటకు) శక్యము కానిది, ఆసీత్= ఆయెను.

తా. అతడు నేలపై పడి అరచుచుండగా, ఆతని ముఖమునుండి బయలుదేరిన రక్తముతో నిండిపోయి ఆ బిలము నడచుటకు కూడ శక్యము కాకుండ అయ్యెను. 21

మూ. సూదయిత్వా తు తం శత్రుం విక్రాన్తం తమహం సుఖమ్,
నిష్క్రామం నేహ పశ్యామి బిలస్య పిహితం ముఖమ్. 22

ప్ర.అ. అహమ్=నేను, విక్రాన్తమ్=పరాక్రమవంతుడైన, తమ్= ప్రసిద్ధుడైన,

తం శత్రుమ్ =ఆ శత్రువును, సుఖమ్= అనాయాసముగా, సూదయిత్వా=చంపి, ఇహ= ఇక్కడ, నిష్క్రామమ్ = బైటకు వచ్చేదారిని, నైవ పశ్యామి= చూడజాలకపోతిని. బిలస్య= బిలముయొక్క, ముఖమ్=ముఖము, పిహితమ్=మూసివేయబడినది.

తా. నేను పరాక్రమవంతుడైన ఆ శత్రువును అనాయాసముగా చంపివేసి వచ్చేసరికి అక్కడ బైటకు దారి కనబడలేదు. ఎందుచేత ననగా బిలద్వారము కప్పబడి ఉండెను. 22

మూ. విక్రోశమానస్య తు మే సుగ్రీవేతి పునఃపునఃి,
యతఃి ప్రతివచో నాస్తి తతోఽహం భృశదుఃఖితఃి. 23

ప్ర.అ. సుగ్రీవేతి= సుగ్రీవా! అని, పునఃి పునఃి =మాటిమాటికి, విక్రోశమానస్య= అరచుచున్న, మే=నాకు, యతఃి =ఎందువలన, ప్రతివచఃి= ప్రతివచనము, నాస్తి=లేదో, తతఃి= అందువలన, అహమ్= నేను, భృశదుఃఖితఃి= చాలా దుఃఖించితిని.

తా. "సుగ్రీవా! సుగ్రీవా!" అని మాటిమాటికి ఎంత అరచినా నాకు ప్రతివచనము రాకపోవుటకు నేను చాలా దుఃఖించితిని. 23

మూ. పాదప్రహారైస్తు మయా బహుభిఃి పరిపాతితమ్,
తతోఽహం తేన నిష్క్రిమ్య పథా పునరుపాగతఃి. 24

ప్ర.అ. మయా=నాచేత, బహుభిఃి= అనేకమైన, పాదప్రహారైఃి= తన్నులచేత, పరిపాతితమ్= పడగొట్టబడినది. తతఃి= అటుపిమ్మట, అహమ్= నేను, తేన పథా= ఆ మార్గముచేత, నిష్క్రిమ్య= బయల్వెడలి, పునఃి= మరల, ఉపాగతఃి =వచ్చితిని.

తా. ద్వారమునకు పెట్టిన ఆ మూతను నేను చాలా తన్నులు తన్ని పడగొట్టి ఆ మార్గము ద్వారా బైటకు వచ్చితిని. 24

మూ. తత్రానేనాస్మి సంరుద్ధో రాజ్యం మృగయతాత్మనఃి,
సుగ్రీవేణ నృశంసేన విస్మృత్య భ్రాతృసౌహృదమ్. 25

ప్ర.అ. ఆత్మనఃి= తనకు, రాజ్యమ్= రాజ్యమును, మృగయతా= అన్వేషించుచున్న, నృశంసేన =క్రూరుడైన, అనేన= ఈ సుగ్రీవునిచేత, భ్రాతృసౌహృదమ్= సోదరస్నేహమును, విస్మృత్య= విస్మరించి, అహమ్=నేను, తత్ర= అక్కడ, సంరుద్ధఃి అస్మి= బంధింపబడితిని.

తా. క్రూరుడైన ఈ సుగ్రీవుడు, సోదరప్రేమను మరచి, రాజ్యము పొందవలెననే కోరికతో నన్ను అక్కడ బైటకు రాకుండే టట్లు చేసినాడు. 25

మూ. ఏవముక్త్వా తు మాం తత్ర వస్త్రేణైకేన వానరః,
తదా నిర్వాసయామాస వాలీ విగతసాధ్వసః. 26

ప్ర.అ. వానరః= వానరుడైన, వాలీ=వాలి, తత్ర = ఆ సభయందు, మామ్= నన్ను గూర్చి, ఏవమ్= ఇట్లు, ఉక్త్వా= పలికి, విగతసాధ్వసః= పోయిన భయము కలవాడై, తదా= అప్పుడు, ఏకేన= ఒక్క, వస్త్రేణ= వస్త్రముతో, నిర్వాసయామాస= వెడలగొట్టెను.

తా. అప్పు డా సభలో వాలి నన్నుగూర్చి ఈ విధముగా పలికి, ఏ మాత్రము సంకోచము లేనివాడై, నన్ను కట్టుబట్టతో దేశమునుండి వెడలగొట్టెను.

మూ. తేనాహమపవిద్ధశ్చ హృతదారశ్చ రాఘవ,
తద్భయాచ్చ మహీం సర్వాం క్రాన్తవాన్ సవనార్ణవామ్. 27

ప్ర.అ. రాఘవ= రామా! తేన =వానిచేత, అపవిద్ధః =బైటకు త్రోసివేయబడినవాడనై, హృతదారశ్చ =హరించబడిన భార్య గలవాడనై, అహమ్ =నేను, తద్భయాత్ =అతనినుండి భయమువలన, సవనార్ణవామ్ =అరణ్యములతోను సముద్రముతోను కూడిన, సర్వామ్ =సమస్తమైన, మహీమ్ =భూమిని , క్రాన్తవాన్ = దాటినాను.

తా. రామా! ఆ విధముగా అతడు నన్ను బైటకు వెళ్ళగొట్టి నా భార్యను అపహరించగా నేను అతనికి భయపడి అరణ్యములతోను, సముద్రముతోను సహా ఈ భూమినంతా తిరిగితిని. 27

మూ. ఋష్యమూకం గిరివరం భార్యాహరణదుఃఖితః,
ప్రవిష్టోఽస్మి దురాధర్షం వాలినః కారణాన్తరే. 28

ప్ర.అ. భార్యాహరణదుఃఖితః = భార్యయొక్క హరణముచేత దుఃఖితుడ నైన నేను, కారణాన్తరే =కారణాంతరమునందు (చేత), వాలినః =వాలికి, దురాధర్షమ్ =ఆక్రమింప శక్యము కాని, గిరవరమ్ =పర్వతశ్రేష్ఠమైన, ఋష్యమూకమ్ = ఋష్యమూకమును, ప్రవిష్టః అస్మి =ప్రవేశించితిని.

తా. నా భార్యను (వాలి) హరించుటచేత దుఃఖితుడనైన నేను పర్వత శ్రేష్ఠమైన ఋష్యమూకమును ఆశ్రయించినాను. కారణాంతరముచేత ఈ పర్వతమును వాలి ఆక్రమింపజాలడు. 28

మూ. ఏతత్తే సర్వమాఖ్యాతం వైరానుకథనం మహత్,
అనాగసా మయా ప్రాప్తం వ్యసనం పశ్య రాఘవ. 29

ప్ర.అ. రాఘవ =రామా! ఏతత్=ఈ , మహత్ = గొప్పదైన, వైరానుకథనమ్ =వైరవృత్తాంతము, సర్వమ్ =అంతా, తే = నీకు, ఆఖ్యాతమ్

=చెప్పబడినది. అనాగసా =అపరాధము లేని, మయా =నాచేత, ప్రాప్తమ్ =పొందబడిన, వ్యసనమ్ = వ్యసనమును, పశ్య =చూడుము.

తా. రామా! మా వైరమునకు కారణము నంతా నీకు చెప్పినాను. ఏ అపరాధమూ లేకపోయినా నాకెట్టి ఆపద సంభవించినదో చూడుము. 29

మూ. వాలినశ్చ భయార్తస్య సర్వలోకభయాపహ,
కర్తుమర్హసి మే వీర ప్రసాదం తస్య నిగ్రహాత్. 30

ప్ర.అ. సర్వలోకభయాపహ =సమస్తలోకముల భయమును తొలగించువాడా! వీర =వీరుడా! వాలినః =వాలినుండి, భయార్తస్య = భయముచేత పీడింపబడిన, మే =నాయొక్క, ప్రసాదమ్ = అనుగ్రహమును, తస్య =వానియొక్క, నిగ్రహాత్ =నిగ్రహమువలన, కర్తుమ్ =చేయుటకు, అర్హసి =తగియున్నావు.

తా. సకలజనుల భయమును తొలగించు రామా! వాలివలన కలిగిన భయముతో నేను బాధపడుచున్నాను. వానిని నిగ్రహించి నన్ను అనుగ్రహింపుము.

మూ. ఏవముక్తః స తేజస్వీ ధర్మజ్ఞో ధర్మసంహితమ్,
వచనం వక్తుమారేభే సుగ్రీవం ప్రహసన్నివ. 31

ప్ర.అ. ఏవమ్ =ఇట్లు, ఉక్తః =పలకబడిన, ధర్మజ్ఞః=ధర్మవేత్త యైన, తేజస్వీ =తేజఃశాలియైన, సః =ఆ రాముడు, ప్రహసన్నివ =నవ్వుచు , సుగ్రీవమ్ =సుగ్రీవుని గూర్చి, ధర్మసంహితమ్ = ధర్మసంమతమైన, వచనమ్ =వచనమును, వక్తుమ్ =చెప్పుటకు, ఆరేభే =ప్రారంభించెను.

తా. తేజఃశాలి, ధర్మములను ఎరిగినవాడు అయిన రాముడు ఆ మాటలు విని, సుగ్రీవునితో ధర్మసంమతమైన ఈ వచనము పలికెను. 31

మూ. అమోఘాః సూర్యసంకాశా నిశితా మే శరా ఇమే,
తస్మిన్వాలిని దుర్వృత్తే పతిష్యన్తి రుషాన్వితాః . 32

ప్ర.అ. అమోఘాః=వ్యర్థము కానివి, సూర్యసంకాశాః=సూర్యునితో సమానములు, రుషా=(నా) కోపముతో, అన్వితాః=కూడినవి, నిశితాః=తీక్ష్ణములూ అయిన, ఇమే=ఈ, మే శరాః =నా బాణములు, దుర్వృత్తే =చెడ్డ నడవడిక గల, తస్మిన్ వాలిని =ఆ వాలియందు, పతిష్యన్తి =పడగలవు.

తా. సూర్యునితో సమానములు, వాడియైనవి, అమోఘములు అయిన నా బాణములను, నేను కోపముతో , దురాత్ముడైన ఆ వాలిపై ప్రయోగించెదను.

మూ. యావత్తం న హి పశ్యేయం తవ భార్యాపహారిణమ్,
తావత్స జీవేత్ పాపాత్మా వాలీ చారిత్రదూషకః. 33

ప్ర.అ. తవ =నీయొక్క, భార్యాపహారిణమ్ = భార్యను అపహరించిన, తమ్ =వానిని, యావత్ =ఎంతవరకు, న పశ్యేయమ్ =చూడనో, తావత్ =అంత వరకే, పాపాత్మా =పాపాత్ముడు, చారిత్రదూషకః = చరిత్రను దూషించినవాడు (పాడుచేసినవాడు)అయిన, సః వాలీ =ఆ వాలి, జీవేత్ = జీవించును.

తా. నీ భార్యను అపహరించి మర్యాదను ఉల్లంఘించిన ఆ పాపాత్ముడైన వాలి నా కంట బడనంతవరకు మాత్రమే జీవించును. 33

మూ. ఆత్మానుమానాత్పశ్యామి మగ్నస్త్వం శోకసాగరే,
త్వామహం తారయిష్యామి బాఢం ప్రాప్స్యసి పుష్కలమ్. 34

ప్ర.అ. త్వమ్ =నీవు, శోకసాగరే =శోకసముద్రమునందు, మగ్నః= మునిగి ఉన్నావు అని, ఆత్మానుమానాత్ =నన్ను పట్టి ఊహించుటవలన, పశ్యామి =చూచుచున్నాను. త్వామ్ =నిన్ను, అహమ్ =నేను, తారయిష్యామి =దాటించగలను. పుష్కలమ్ =పరిపూర్ణమైన రాజ్యమును, బాఢమ్ =తప్పక, ప్రాప్స్యసి =పొందగలవు.

తా. నా సితిని పటి ఊహించుకొని నీ వెటు శోకసాగరములో మునిగి ఉన్నావో తెలుసుకొనగలుగుచున్నాను. నిన్ను ఆ శోకసాగరమును దాటించెదను. సంపూర్ణ రాజ్యము నీకు తప్పక లభించగలదు. 34

మూ. తస్య తద్వచనం శ్రుత్వా హర్షపౌరుషవర్ధనమ్,
సుగ్రీవః పరమప్రీతః సుమహద్వాక్యమబ్రవీత్. 35

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే కిష్కింధాకాణ్డే
దశమః సర్గః.

ప్ర.అ. తస్య =ఆ రామునియొక్క, హర్షపౌరుషవర్ధనమ్ = సంతోషమును, పౌరుషమును వృద్ధి పొందించే, తత్ వచనమ్ =ఆ వచనమును, శ్రుత్వా =విని, సుగ్రీవః= సుగ్రీవుడు, పరమప్రీతః =చాలా సంతోషించినవాడై, సుమహత్ =చాల గొప్పదైన, వాక్యమ్ =వాక్యమును, అబ్రవీత్ =పలికెను.

తా. సుగ్రీవుడు సంతోషమును, పౌరుషమును వృద్ధి పొందించే ఆ రాముని మాటలు విని, చాలా సంతోషించి, గొప్ప వాక్యమును పలికెను. 35

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్ర వ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో పదవసర్గ సమాప్తము.

అథ ఏకాదశః సర్గః

[వాలి దుందుభిని చంపి ఆతని శవమును మతంగమహర్షి ఆశ్రమములోనికి విసరివేయుట. మతంగమహర్షి వానిని శపించుట. రాముడు దుందుభి అస్థిపంజరమును దూరముగా విసరుట. సాలవృక్షములను భేదింపు మని సుగ్రీవుడు రాముణ్ణి కోరుట.]

మూ. రామస్య వచనం శ్రుత్వా హర్షపౌరుషవర్ధనమ్,
సుగ్రీవః పూజయాఞ్చక్రే రాఘవం ప్రశశంస చ. 1

ప్ర.అ. సుగ్రీవః=సుగ్రీవుడు, రామస్య=రామునియొక్క, హర్షపౌరుషవర్ధనమ్=సంతోషమును, పౌరుషమును వృద్ధి పొందించు, వచనమ్=వచనమును, శ్రుత్వా=విని, రాఘవమ్=రాముణ్ణి, పూజయాఞ్చక్రే=పూజించెను. ప్రశశంస చ=ప్రశంసించెను కూడ.

తా. సంతోషమును, పౌరుషమును వృద్ధి పొందించునట్లుగా, రాముడు పలికిన మాటలు విని సుగ్రీవుడు రాముణ్ణి గౌరవించి ప్రశంసించెను. 1

మూ. అసంశయం ప్రజ్వలితైస్తీక్ష్ణైర్మర్మాతిగైః శరైః
త్వం రహోః కుపితో లోకాన్యుగాన్త ఇవ భాస్కరః. 2

ప్ర.అ. ప్రజ్వలితైః=ప్రకాశించుచున్నవి, తీక్ష్ణైః=తీక్ష్ణములు, మర్మాతిగైః=మర్మస్థానములను అతిక్రమించేవి అయిన, శరైః=బాణములచేత, కుపితః=కోపించిన, త్వమ్=నీవు, యుగాన్తే=ప్రలయకాలమునందు, భాస్కరః ఇవ=సూర్యుడు వలె, లోకాన్=లోకములను, దహేః=కాల్చివేయుదువు. అసంశయమ్=సంశయము లేదు.

తా. నీవు కోపించినచో మర్మస్థానములను భేదించేవి, మండుచున్నవి, తీక్ష్ణములు అయిన శరములతో, ప్రళయకాలసూర్యుడు వలె లోకములను కాల్చివేయగలవు. సందేహము లేదు. 2

మూ. వాలినః పౌరుషం యత్తద్యచ్చ వీర్యం ధృతిశ్చ యా,
తన్మమైకమనాః శ్రుత్వా విధత్స్వ యదనన్తరమ్. 3

ప్ర.అ. వాలినః=వాలియొక్క, యత్=ఏ, పౌరుషమ్=పౌరుషము కలదో, తత్=దానిని, యత్ వీర్యమ్=ఏ పరాక్రమము గలదో, తత్=దానిని, యా=ఏ, ధృతిశ్చ=ధైర్యము గలదో దానిని, మమ=నానుండి, ఏకమనాః=ఏకాగ్రచిత్తము

కలవాడవై, శ్రుత్వా=విని, యత్=ఏది, అనన్తరమ్ =తరువాత చేయవలసినదో దానిని, విధత్స్వ=చేయుము.

తా. వాలికి ఎంత పౌరుషమున్నదో, ఎంత పరాక్రమ మున్నదో, ఎంత ధైర్యమున్నదో సావధానచిత్తముతో విని తరువాత ఏమి చేసిన బాగుండునో అది చేయుము. 3

మూ. సముద్రాత్పశ్చిమాత్పూర్వం దక్షిణాదపి చోత్తరమ్,
క్రామత్యనుదితే సూర్యే వాలీ వ్యపగతక్లమః. 4

ప్ర.అ. వాలీ=వాలి, వ్యపగతక్లమః=తొలగిన శ్రమ గలవాడై (శ్రమ లేని వాడై,) సూర్యే=సూర్యుడు, అనుదితే=ఉదయించకుండగనే, పశ్చిమాత్ =పశ్చిమమున కు సంబంధించిన, సముద్రాత్=సముద్రమునుండి, పూర్వమ్=పూర్వసముద్రమును గూర్చి, దక్షిణాత్= దక్షిణసముద్రమునుండి, ఉత్తరమ్=ఉత్తరసముద్రమును గూర్చి, క్రామతి=వెళ్ళును.

తా. వాలి బ్రాహ్మముహూర్తమునందు లేచి, సూర్యుడు ఉదయించుటకు పూర్వమే, పశ్చిమసముద్రమునుండి తూర్పుసముద్రమునకు, దక్షిణసముద్రమునుండి ఉత్తరసముద్రమునకు, అనాయాసముగా వెళ్ళి సంధ్యోపాసన చేయుచుండును.

వి. ఉత్తరకాండలో - 'వాలి నాలుగు సముద్రములకు వెళ్లి సంధ్యోపాసన చేయును' అని చెప్పబడుటచే వ్యాఖ్యాతలు ఈ శ్లోకానికి పైవిధంగా అధ్యాహారాదులతో అర్థం చెప్పినారు. 4

మూ. అగ్రాణ్యారుహ్య శైలానాం శిఖరాణి మహాన్త్యపి,
ఊర్ధ్వముత్పాత్య తరసా ప్రతిగృహ్ణాతి వీర్యవాన్. 5

ప్ర. అ. వీర్యవాన్=పరాక్రమశాలియైన ఆ వాలి, శైలానామ్=పర్వ తములయొక్క, అగ్రాణి=అగ్రములను, ఆరుహ్య=ఎక్కి, మహాన్తి=పెద్దవైన, శిఖరాణి=శిఖరములను, తరసా=బలముచేత, ఊర్ధ్వమ్=పైకి, ఉత్పాత్య=ఎగరవేసి, ప్రతిగృహ్ణాతి=పట్టుకొనుచుండును.

తా. పరాక్రమవంతుడైన ఆ వాలి పర్వతములపైకి ఎక్కి, పెద్ద పెద్ద పర్వతశిఖరములను, బలముచేత, బంతుల వలె ఎగరవేసి, వాటిని పట్టుకొనుచుండును. 5

మూ. బహవః సారవన్తశ్చ వనేషు వివిధా ద్రుమాః,
వాలినా తరసా భగ్నా బలం ప్రథయతాత్మనః. 6

ప్ర. అ. ఆత్మనః=తనయొక్క, బలమ్=బలమును, ప్రథయతా=ప్రక టించుచున్న, వాలినా=వాలిచేత, వనేషు=అడవులలో, సారవన్తః=సారము గల, వివిధాః=అనేకవిధములైన, బహవః ద్రుమాః=అనేక వృక్షములు, తరసా=బలముచేత,

భగ్నాఃవిరగగొట్టబడినవి.

తా. వాలి తన బలమును ప్రకటించుటకొరకు, అడవిలోని సారము గల, అనేకవిధములైన ఎన్నో వృక్షములను, బలముచేత విరగగొట్టుచుండును. 6

మూ. మహిషో దున్దుభిర్నామ కైలాసశిఖరప్రభఃఁ,
బలం నాగసహస్రస్య ధారయామాస వీర్యవాన్. 7

ప్ర.అ. కైలాసశిఖరప్రభఃకైలాసశిఖరము వంటి కాంతి (ప్రమాణము) గల, వీర్యవాన్గొప్ప బలము గల, మహిషఃమహిషరూపుడైన, దున్దుభిఃనామదుందుభి అనేవాడు, నాగసహస్రస్యవేయి ఏనుగులయొక్క, బలమ్బలమును, ధారయామాస ధరించెను.

తా. కైలాసశిఖరమువంటి ప్రమాణము గల, మహాబలవంతుడైన, మహిషరూపముగల దుందుభి అనేవాడు వేయి ఏనుగుల బలముతో ఉండెను.

మూ. వీర్యోత్సేకేన దుష్టాత్మా వరదానేన మోహితఃఁ,
జగామ స మహాకాయఃసముద్రం సరితాం పతిమ్. 8

ప్ర.అ. వీర్యోత్సేకేనపరాక్రమగర్వముచేత, వరదానేనవరదానముచేత, మోహితఃమోహింపబడినవాడు, దుష్టాత్మాదుష్టమైన బుద్ధి గలవాడు, మహాకాయఃగొప్ప శరీరము గలవాడు అయిన, సఃఆ దుందుభి, సరితాం పతిమ్నదుల ప్రభువైన, సముద్రమ్సముద్రుని గూర్చి, జగామవెళ్లెను.

తా. దుష్టబుద్ధి గల మహాశరీరవంతుడైన ఆ దుందుభి బలగర్వముచేతను, వరములు పొంది ఉండుటచేతను మోహితుడై నదులకు పతియైన సముద్రుని వద్దకు వెళ్లెను. 8

మూ. ఊర్మిమన్తమతిక్రమ్య సాగరం రత్నసంచయమ్,
మమ యుద్ధం ప్రయచ్ఛేతి తమువాచ మహార్ణవమ్. 9

ప్ర.అ. ఊర్మిమన్తమ్తరంగములు గల, రత్నసంచయమ్రత్నసముదాయము గల, సాగరమ్సముద్రమును, అతిక్రమ్యఅతిక్రమించి, మమనాకు, యుద్ధమ్యుద్ధమును, ప్రయచ్ఛఇమ్ము, ఇతిఅని, తమ్ఆ, మహార్ణవమ్మహాసముద్రుని గూర్చి, ఉవాచపలికెను.

తా. తరంగములతోను, రత్నసముదాయములతోను కూడిన ఆ సముద్రుని అతిక్రమించి (లెక్క చేయక) "నాతో యుద్ధానికి రమ్ము" అని ఆ సముద్రుని పిలచెను. 9

మూ. తతఃసముద్రో ధర్మాత్మా సముత్థాయ మహాబలఃఁ,
అబ్రవీద్వచనం రాజన్నసురం కాలచోదితమ్. 10

ప్ర.అ. రాజన్=రాజా! తతః=అటుపిమ్మట, ధర్మాత్మా= ధర్మాత్ముడు, మహాబలః=గొప్ప బలము గలవాడు అయిన, సముద్రః =సముద్రుడు, సముత్థాయ=లేచి, కాలచోదితమ్= కాలముచేత ప్రేరేపించబడిన, అసురమ్=ఆ అసురుని గూర్చి, వచనమ్= వచనమును, అబ్రవీత్=పలికెను.

తా. రామా! ధర్మాత్ముడు, గొప్ప బలము గలవాడు అయిన సముద్రుడు లేచి కాలముచేత ప్రేరేపింపబడి ఆ విధముగా వచ్చిన ఆ అసురునితో ఇట్లు పలికెను. 10

మూ. సమర్థో నాస్మి తే దాతుం యుద్ధం యుద్ధవిశారద,
శ్రూయతాం త్వభిధాస్యామి యస్తే యుద్ధం ప్రయచ్ఛతి. 11

ప్ర.అ. యుద్ధవిశారద=యుద్ధమునందు సమర్థుడా! తే=నీకు, యుద్ధమ్=యుద్ధమును, దాతుమ్=ఇచ్చుటకు, సమర్థః=సమర్థుడను, నాస్మి=కాను. యః=ఎవడు, తే=నీకు, యుద్ధమ్= యుద్ధమును, ప్రయచ్ఛతి=ఇచ్చునో, అభిధాస్యామి=చెప్పెదను. శ్రూయతామ్=వినబడుగాక.

తా. యుద్ధములో సమర్థుడైనవాడా! నేను నీతో యుద్ధము చేయజాలను. నీతో ఎవడు యుద్ధము చేయగల సమర్థుడో ఆతనిని గూర్చి చెప్పెదను వినుము.

మూ. శైలరాజో మహారణ్యే తపస్విశరణం పరమ్,
శఙ్కరశ్వశురో నామ్నా హిమవానితి విశ్రుతః. 12
మహాప్రస్రవణోపేతో బహుకన్దరనిర్ఝరః,
స సమర్థస్తవ ప్రీతిమతులాం కర్తుమర్హతి. 13

ప్ర. అ. పరమ్=గొప్ప, తపస్విశరణమ్=మునులకు రక్షకుడు, శఙ్కరశ్వశురః=శివుని మామగారు, హిమవానితి=హిమవంతుడని, నామ్నా=పేరుచేత, విశ్రుతః=ప్రసిద్ధుడు, మహాప్రస్రవణోపేతః =పెద్ద సెలయేళ్లతో కూడినవాడు, బహుకన్దరనిర్ఝరః=అనేకములైన గుహలు జలప్రవాహములు కలవాడు అయిన, శైలరాజః=పర్వతరాజు, మహారణ్యే=మహారణ్యములో, ఉన్నాడు. సః=అతడు, సమర్థః= సమర్థుడు. తవ=నీకు, అతులామ్=సాటిలేని, ప్రీతిమ్= సంతోషమును, కరిష్యతి=చేయగలడు.

తా. మహారణ్యములో హిమవంతు డనే పేరు గల పర్వతరాజు ఉన్నాడు. శివుని మామగారైన ఆతడు మునులకు ఆశ్రయము ఇచ్చువాడు. ఆ పర్వతరాజుపై ఎన్నియో సెలయేళ్లు ప్రవహించుచుండును. అనేకమైన గుహలు, జలప్రవాహములు ఉన్న ఆ శైలరాజు చాల సమర్థుడు. నీకు యుద్ధానందమును ఇవ్వగలవాడు అతడే. 12, 13

మూ. తం భీత ఇతి విజ్ఞాయ సముద్రమసురోత్తమః,
హిమవద్వనమాగమ్య శరశ్చాపాదివ చ్యుతః, 14
తతస్తస్య గిరేః శ్వేతా గజేన్ద్రప్రతిమాః శిలాః,
చిక్షేప బహుధా భూమౌ దున్దుభిర్విననాద చ. 15

ప్ర. అ. అసురోత్తమః=అసురులలో ఉత్తముడైన, దున్దుభిః=దుందుభి, తమ్=ఆ, సముద్రమ్=సముద్రుని, భీతః ఇతి=భయపడినవాడు అని, విజ్ఞాయ=తలచి, చాపాత్=ధనస్సునుండి, చ్యుతః=జారిన, శర ఇవ=బాణము వలె, హిమవద్వనమ్=హిమవత్పర్వతవనమును, ఆగమ్య=పొంది, తతః=అటుపిమ్మట, తస్య గిరేః=ఆ పర్వతముయొక్క, శ్వేతాః=తెల్లని, గజేన్ద్రప్రతిమాః=ఏనుగతో సమానమైన, శిలాః=శిలలను, బహుధా=అనేక విధములుగా, భూమౌ=భూమియందు, చిక్షేప=చిమ్మివేసెను. వినినాద చ= ధ్వని చేసెను కూడ.

తా. అసురులలో శ్రేష్ఠుడైన ఆ దుందుభి సముద్రుడు తనకు భయపడినాడని తలచి, ధనస్సునుండి బయలుదేరిన బాణము వలె మహావేగముతో హిమవత్పర్వతవనమును చేరి, ఏనుగుల వంటి ప్రమాణము గల తెల్లని ఆ హిమవత్పర్వతశిలలను పడగొట్టి నేలపై నలుమూలలా చిమ్మివేసెను. 14, 15

మూ. తతః శ్వేతామ్బుదాకారః సౌమ్యః ప్రీతికరాకృతిః,
హిమవాన్బ్రవీద్వాక్యం స్వ ఏవ శిఖరే స్థితః. 16

ప్ర.అ. తతః=అటుపిమ్మట, శ్వేతామ్బుదాకారః=తెల్లని మేఘము వంటి ఆకారము గలవాడు, సౌమ్యః=సౌమ్యుడు, ప్రీతికరాకృతిః =ఆనందమును కలిగించు ఆకారము గలవాడు అయిన, హిమవాన్= హిమవంతుడు, స్వ=తనసంబంధమైన, శిఖరే ఏవ=శిఖరముమీదనే, స్థితః=నిలచినవాడై, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. పిమ్మట, తెల్లని మేఘమువంటి ఆనందకరమైన ఆకారము గల సౌమ్యుడైన హిమవంతుడు తన శిఖరముమీదనే నిలచి ఇట్లు పలికెను. 16

మూ. క్లేష్టుం మర్హసి మాం న త్వం దున్దుభే ధర్మవత్సల,
రణకర్మస్వకుశలస్తపస్విశరణం హ్యహమ్. 17

ప్ర.అ. ధర్మవత్సల=ధర్మమునందు ప్రేమ గల, దున్దుభే=దుందుభీ! త్వమ్=నీవు, మామ్=నన్ను, క్లేష్టుమ్=బాధించుటకు, నార్హసి=తగవు. తపస్విశరణమ్=మునులకు ఆశ్రయభూతుడనైన, అహమ్=నేను, రణకర్మసు=యుద్ధకర్మలయందు, అకుశలః హి =నేర్పు లేనివాడను కదా!

తా. ధర్మమునందు ఆసక్తిగల ఓ! దుందుభీ! న న్నీవిధముగా క్లేశపెట్టకుము. నేను మునులకు నివాసస్థానమైనవాడను. యుద్ధము చేయుటలో

నాకు నేర్పు లేదు. 17

మూ. తస్య తద్వచనం శ్రుత్వా గిరిరాజస్య ధీమతః,
ఉవాచ దున్దుభిర్వాక్యం క్రోధాత్సంరక్తలోచనః. 18

ప్ర. అ.దున్దుభిః=దుందుభి, ధీమతః=బుద్ధిమంతుడైన, తస్య గిరిరాజస్య =ఆ పర్వతరాజుయొక్క, తత్=ఆ, వచనమ్=వచనమును, శ్రుత్వా=విని, క్రోధాత్=కోప మువలన, సంరక్తలోచనః= ఎఱ్ఱనైన నేత్రములు గలవాడై, వాక్యమ్=వాక్యమును, ఉవాచ= పలికెను.

తా. బుద్ధిమంతుడైన ఆ పర్వతరాజు పలికిన మాటలు విని దుందుభి కోపమువలన ఎఱ్ఱబారిన నేత్రములతో, ఇట్లు పలికెను. 18

మూ. యది యుద్ధే ఽసమర్థస్త్వం మద్భయాద్వా నిరుద్యమః,
తమాచక్ష్వ ప్రదద్యాన్మే యో హి యుద్ధం యుయుత్సతః. 19

ప్ర.అ. త్వమ్=నీవు, యుద్ధే=యుద్ధమునందు, అసమర్థః యది= అసమర్థు డవైతే, వా=లేక, మద్భయాత్=నావలన భయమువలన, నిరుద్యమః=ప్రయత్నము లేనివాడవైతే, యః=ఎవడు, యుయుత్సతః =యుద్ధము చేయగోరుచున్న, మే=నాకు, యుద్ధమ్ =యుద్ధమును, ప్రదద్యాత్=ఇచ్చునో, తమ్=వానిని, ఆచక్ష్వ =చెప్పుము.

తా. నీకు యుద్ధము చేసే సామర్థ్యము లేనిచో, లేదా నన్ను చూచి భయపడి నీవు యుద్ధప్రయత్నము చేయకున్నచో, యుద్ధము చేయవలె ననే వాంఛ గల నాతో యుద్ధము చేయగలవానిని ఎవరినైనా చూపుము. 19

మూ. హిమవానబ్రవీద్వాక్యం శ్రుత్వా వాక్యవిశారదః,
అనుక్తపూర్వం ధర్మాత్మా క్రోధాత్తమసురోత్తమమ్. 20

ప్ర.అ. వాక్యవిశారదః=మాటలలో నేర్పు గలవాడు, ధర్మాత్మా= ధర్మాత్ముడు అయిన, హిమవాన్=హిమవంతుడు, శ్రుత్వా=విని, తమ్=ఆ, అసురోత్తమమ్=అసు రశ్రేష్ఠుని గూర్చి, క్రోధాత్= కోపమువలన, అనుక్తపూర్వమ్=పూర్వము పలకబడని, వాక్యమ్== వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. మాటలలో నేర్పరి, ధర్మాత్ముడు అయిన హిమవంతుడు ఆ అసురోత్తముని మాటలు విని కోపించి, పూర్వ మెన్నడూ పలకని మాట అతనితో ఇట్లు పలికెను. 20

మూ. వాలీ నామ మహాప్రాజ్ఞ శక్రపుత్రః ప్రతాపవాన్,
అధ్యాస్తే వానరః శ్రీమాన్ కిష్కిన్ధామతులప్రభామ్. 21

ప్ర.అ. మహాప్రాజ్ఞ=గొప్ప బుద్ధి గలవాడా! శక్రపుత్రః=ఇంద్రుని పుత్రుడు, ప్రతాపవాన్=ప్రతాపము గలవాడు, శ్రీమాన్=శ్రీమంతుడు అయిన, వాలీ

నామ=వాలి అను పేరు గల, వానరః=వానరుడు, అతులప్రభామ్=గొప్ప కాంతి గల, కిష్కిన్ధామ్=కిష్కింధను, అధ్యాస్తే=అధిష్ఠించి ఉన్నాడు.

తా. ఓ! మహాబుద్ధిశాలీ! దేవేంద్రుని పుత్రుడు, ప్రతాపవంతుడు, శోభాసంపన్నుడు అయిన వాలి అనే ఒక వానరుడు సాటిలేని అందము గల కిష్కింధానగరములో నివసించుచున్నాడు. 21

మూ. స సమర్థో మహాప్రాజ్ఞ స్తవ యుద్ధవిశారదః,
ద్వన్ద్వయుద్ధం మహద్దాతుం నముచేరివ వాసవః. 22

ప్ర. అ. మహాప్రాజ్ఞః=గొప్ప బుద్ధి గలవాడు, యుద్ధవిశారదః=యుద్ధములో నేర్పు గలవాడు అయిన, సః=అతడు, వాసవః=దేవేంద్రుడు, నముచేరివ=నముచికి వలె, తవ=నీకు, మహత్=గొప్ప, ద్వన్ద్వయుద్ధమ్=ద్వంద్వయుద్ధమును, దాతుమ్=ఇచ్చుటకు, సమర్థః=సమర్థుడు.

తా. అతడు గొప్ప బుద్ధి గలవాడు. యుద్ధములో నేర్పుగలవాడు. దేవేంద్రుడు నముచికి వలె అతడు నీకు గొప్ప ద్వంద్వయుద్ధమును యివ్వగల సమర్థుడు. 22

మూ. తం శీఘ్రమభిగచ్ఛ త్వం యది యుద్ధమిహేచ్ఛసి,
స హి దుర్మర్షణో నిత్యం శూరః సమరకర్మణి. 23

ప్ర.అ. ఇహ=ఇప్పుడు, యుద్ధమ్=యుద్ధమును, ఇచ్ఛసి యది=కోరుచున్నట్లయితే, త్వమ్=నీవు, శీఘ్రమ్=శీఘ్రముగా, తమ్=ఆతనిని గూర్చి, అభిగచ్ఛ=వెళ్ళుము. శూరః=శూరుడైన, సః=అతడు, నిత్యమ్=ఎల్లప్పుడు, సమరకర్మణి=యుద్ధకర్మయందు, దుర్మర్షణః హి= సహింప శక్యము కానివాడు కదా!

తా. నీకు ఇప్పుడు యుద్ధము చేయవలె ననే కోరిక ఉన్నచో వెంటనే ఆతనిమీదికి వెళ్ళుము. శూరుడైన ఆ వాలిని యుద్ధములో ఎవ్వరూ ఎదుర్కొనజాలరు. 23

మూ. శ్రుత్వా హిమవతో వాక్యం కోపావిష్టః స దున్దుభిః,
జగామ తాం పురీం తస్య కిష్కిన్ధాం వాలినస్తదా. 24

ప్ర.అ. తదా=అప్పుడు, సః దున్దుభిః=ఆ దుందుభి, హిమవతః= హిమవంతుని యొక్క, వాక్యమ్=వాక్యమును, శ్రుత్వా=విని, కోపావిష్టః= కోపముతో నిండినవాడై, తస్య వాలినః=ఆ వాలియొక్క, పురీమ్=పట్టణమైన, కిష్కిన్ధామ్=కిష్కింధను గూర్చి, జగామ=వెళ్లెను.

తా. దుందుభి హిమవంతుని మాటలు విని, అప్పుడు గొప్ప కోపావేశముతో వాలి నగరమైన కిష్కింధకు వెళ్లెను. 24

మూ. ధారయన్మాహిషం వేషం తీక్ష్ణశృఙ్గో భయావహః,
ప్రావృషీవ మహామేఘస్తోయపూర్ణో నభస్తలే. 25
తతస్తు ద్వారమాగమ్య కిష్కింధాయా మహాబలః,
ననర్ద కమ్పయన్ భూమిం దున్దుభిర్దున్దుభిర్యథా. 26

ప్ర. అ. మహాబలః=గొప్ప బలము గల, దున్దుభిః=దుందుభి, మాహిషమ్=మహిషమునకు సంబంధించిన, వేషమ్=వేషమును, ధారయన్=ధరించుచు, తీక్ష్ణ శృఙ్గః=తీక్ష్ణములైన కొమ్ములు కలవాడై, భయావహః=భయమును కలిగించుచు, ప్రావృషి=వర్షకాలమునందు, నభస్తలే=ఆకాశమునందు, తోయపూర్ణః=నీటితో నిండిన, మహామేఘ ఇవ=పెద్ద మేఘము వలె ఉన్నవాడై, కిష్కింధాయాః=కిష్కింధయొక్క, ద్వారమ్=ద్వారమును, ఆగమ్య=పొంది, భూమిమ్=భూమిని, కమ్పయన్=కంపింప చేయుచు, దున్దుభిర్యథా= దుందుభి వలె, ననర్ద=ధ్వనిచేసెను.

తా. మహాబలశాలి యైన ఆ దుందుభి మహిషరూపము ధరించి, తీక్ష్ణములైన కొమ్ములతో భయము కలిగించుచు, వర్షకాలమునందు ఆకాశమునందు వ్యాపించిన ఉదకముతో నిండి ఉన్న నల్లని మేఘమువలె ఉండెను. అతడు కిష్కింధాద్వారము చేరి, భూమిని కంపింపచేయుచు దుందుభి వలె ధ్వని చేసెను. 25,26

మూ. సమీపస్థాన్ ద్రుమాన్ భఞ్జన్ వసుధాం దారయన్ ఖురైః,
విషాణేనోల్లిఖన్ దర్పాత్తద్ద్వారం ద్విరదో యథా. 27

ప్ర.అ. సమీపస్థాన్=సమీపమునందున్న, ద్రుమాన్=వృక్షములను, భఞ్జన్=విరచుచు, వసుధామ్=భూమిని, ఖురైః=డెక్కలచేత, దారయన్=చీల్చుచు, దర్పాత్=గర్వముచేత, విషాణేన=కొమ్ముతో, తద్ద్వారమ్=ఆ కిష్కింధాద్వారమును, ద్విరదో యథా=ఏనుగ వలె, ఉల్లిఖన్=రాయుచు, (ధ్వనిచేసెను).

తా. ఆ దుందుభి సమీపమునందున్న వృక్షములను విరచివేయుచు, డెక్కలతో భూమిని చీల్చుచు, ఏనుగు వలె, దర్పముచేత, కొమ్ముతో కిష్కింధాద్వారమును పొడుచుచు ధ్వని చేసెను. 27

మూ. అన్తఃపురగతో వాలీ శ్రుత్వా శబ్దమమర్షణః,
నిపపాత సహ స్త్రీభిస్తారాభిరివ చన్ద్రమాః. 28

ప్ర.అ. అన్తఃపురగతః=అంతఃపురమునందున్న, వాలీ=వాలి, శబ్దమ్= శబ్దమును, శ్రుత్వా=విని, అమర్షణః=సహించనివాడై, తారాభిః= నక్షత్రములతో కూడిన, చన్ద్రమాః ఇవ=చంద్రుడు వలె, స్త్రీభిః=స్త్రీలతో, నిష్పపాత=బైటకు వచ్చెను.

తా. అంతఃపురములో ఉన్న వాలి ఆ శబ్దమును విని, కోపించినవాడై నక్షత్రములతో కూడిన చంద్రుడు వలె స్త్రీలతో కూడినవాడై బైటకు వచ్చెను.

మూ. మితం వ్యక్తాక్షరపదం తమువాచ స దున్దుభిమ్,
హరీణామీశ్వరో వాలీ సర్వేషాం వనచారిణామ్ . 29

ప్ర.అ. వనచారిణామ్=వనమునందు సంచరించుచున్న, సర్వేషామ్=సమస్తమైన, హరీణామ్=వానరులకు, ఈశ్వరః=ప్రభువైన, సః వాలీ=ఆ వాలి, దున్దుభిమ్=దుందుభిని గూర్చి, వ్యక్తాక్షరపదమ్=స్పష్టములైన అక్షరములు పదములు గల, మితమ్=మితమైన వాక్యమును, ఉవాచ=పలికెను.

తా. వనములో సంచరించు సమస్తవానరులకు ప్రభువైన ఆ వాలి, మితముగా, స్పష్టములైన అక్షరములు పదములు గల వాక్కును ఆ దుందుభితో పలికెను. 29

మూ. కిమర్థం నగరద్వారమిదం రుద్ధ్వా వినర్దసే,
దున్దుభే విదితో మేఽసి రక్ష ప్రాణాన్ మహాబల. 30

ప్ర.అ. దున్దుభే=ఓ! దుందుభీ! ఇదమ్=ఈ, నగరద్వారమ్= పట్టణముద్వారమును, రుద్ధ్వా=అడ్డుకొని, కిమర్థమ్=ఎందుకు, వినర్దసే=ధ్వనిచేయుచున్నావు? మే=నాకు, విదితః=తెలిసినవాడవు, అసి=అయి ఉన్నావు. మహాబల=గొప్ప బలము కలవాడా! ప్రాణాన్=నీ ప్రాణములను, రక్ష=రక్షించుకొనుము.

తా. ఓ! దుందుభీ! నగరద్వారమునకు అడ్డుగా నిలచి ఎందుకు అరచుచున్నావు? నీ విషయము నాకు తెలియును. ఓ! మహాబలుడా! నీ ప్రాణాలు రక్షించుకొనుము. 30

మూ. తస్య తద్వచనం శ్రుత్వా వానరేన్ద్రస్య ధీమతః,
ఉవాచ దున్దుభిర్వాక్యం క్రోధాత్సంరక్తలోచనః. 31

ప్ర.అ. ధీమతః=బుద్ధిమంతుడైన, తస్య=ఆ, వానరేన్ద్రస్య= వానరరాజు యొక్క, తత్=ఆ, వచనమ్=వచనమును, శ్రుత్వా=విని, దున్దుభిః=దుందుభి, క్రోధాత్=కోపమువలన, సంరక్తలోచనః=ఎఱ్ఱబడిన నేత్రములు గలవాడై, వాక్యమ్=వాక్యమును, ఉవాచ=పలికెను.

తా. బుద్ధిమంతుడైన ఆ వాలి మాటలు విని దుందుభి క్రోధముచేత ఎఱ్ఱబడిన నేత్రములతో ఇట్లు పలికెను. 31

మూ. న త్వం స్త్రీసంనిధౌ వీర వచనం వక్తుమర్హసి,
మమ యుద్ధం ప్రయచ్ఛాద్య తతో జ్ఞాస్యామి తే బలమ్. 32

ప్ర. అ. వీర=వీరుడా! త్వమ్=నీవు, స్త్రీసంనిధౌ=స్త్రీల సంనిధియందు, వచనమ్=వచనమును, వక్తుమ్=పలుకుటకు, నార్హసి=తగవు. అద్య=ఇప్పుడు, మమ=నాకు, యుద్ధమ్=యుద్ధమును, ప్రయచ్ఛ=ఇమ్ము. తతః=అటుపిమ్మట,

తే=నీయొక్క, బలమ్=బలమును, జ్ఞాస్యామి=తెలిసికొనగలను.

తా. ఓ! వీరుడా! స్త్రీల సమక్షములో ఇలాంటి గర్వోక్తులు పలకకుము. ఇప్పుడు నాతో యుద్ధము చేయుము. నీ బల మెంతటిదో తెలిసికొనెదను.

మూ. అథవా ధారయిష్యామి క్రోధమద్య నిశామిమామ్,
గృహ్యతామురయః స్వైరం కామభోగేషు వానర. 33

ప్ర.అ. వానర=ఓ! వానరుడా! అథవా=లేదా, అద్య=ఇప్పుడు, ఇమామ్=ఈ, నిశామ్=రాత్రిని, క్రోధమ్=కోపమును, ధారయిష్యామి= నిగ్రహించుకొందును. ఉదయః=సూర్యోదయపర్యంతకాలము, స్వైరమ్=స్వేచ్ఛగా, కామభోగేషు=కామము యొక్క భోగములందు, గృహ్యతామ్=గ్రహింపబడుగాక.

తా. ఓ! వానరుడా! లేదా ఈ రాత్రి నేను నా కోపమును నిగ్రహించుకొనెదను. నీవు సూర్యోదయము వరకు స్వేచ్ఛగా కామభోగములను అనుభవించుము. 33

మూ. దీయతాం సంప్రదానం చ పరిష్వజ్య చ వానరాన్,
సర్వశాఖామృగేన్ద్రోస్త్వం సంసాధయ సుహృజ్జనమ్. 34

ప్ర.అ. వానరాన్=వానరులను, పరిష్వజ్య=కౌగిలించుకొని, సంప్రదానమ్=ప్రీతిదానము, దీయతామ్=ఇవ్వబడుగాక. సర్వశాఖామృగేన్ద్రోః=సమస్తమైన వానరులకు రాజువైన, త్వమ్=నీవు, సుహృజ్జనమ్=మిత్రజనమును, సంసాధయ=వీడ్కొనుము.

తా. వానరులను కౌగలించుకొని వారికి చివరిసారిగా ఇవ్వదలచిన కానుకలు ఇమ్ము. నీవు సమస్తమైన వానరులకు ప్రభువు కావున నీ స్నేహితులందరికీ వీడ్కోలు చెప్పుము. 34

మూ. సుదృష్టాం కురు కిష్కిన్ధాం కురుష్వాత్మసమం పురే,
క్రీడస్వ చ సమం స్త్రీభిరహం తే దర్పనాశనః. 35

ప్ర. అ. కిష్కిన్ధామ్=కిష్కింధను, సుదృష్టామ్=బాగా చూడబడినదానినిగా, కురు= చేయుము. పురే=పట్టణమునందు, ఆత్మసమమ్=నీతో సమానమైనవానిని, కురుష్వ=రాజుగా చేయుము. స్త్రీభిః సమమ్=స్త్రీలతో కూడ, క్రీడస్వ చ=క్రీడించుము. అహమ్=నేను, తే=నీయొక్క, దర్పనాశనః= దర్పమును నశింపచేయువాడను.

తా. కిష్కింధను చివరిసారిగా, బాగా చూచుకొనుము. నీవంటివానిని పురమునకో రాజుగా నియమించుము. స్త్రీలతో క్రీడించుము. నేను నీ దర్పమును నశింపచేయగలవాడను. 35

మూ. యో హి మత్తం ప్రమత్తం వా భగ్నం వా రహితం కృశమ్,
హన్యాత్స భ్రూణహా లోకే త్వద్విధం మదమోహితమ్. 36

ప్ర. అ. యః=ఎవడు, మత్తమ్=మద్యముచే మదించిన వానిని గాని, ప్రమత్తం వా=ఏమరిన వానిని గాని, భగ్నం వా=ఓడిపోయినవానిని గాని, రహితమ్= ఆయుధాదులు లేనివానిని గాని, కృశమ్=దుర్బలుని గాని, మదమోహితమ్= మదముచేత మోహితుడైనవానిని గాని, హన్యాత్=చంపునో, సః=అతడు, లోకే=లోకమునందు, భ్రూణహా హి=భ్రూణహత్య చేసినవాడు కదా.

తా. మద్యము త్రాగిన మత్తులో ఉన్నవానిని గాని, ఏమరుపాటు చెందినవానిని గాని, ఓడిపోయిన వానినిగాని, ఆయుధాదులు లేని వానిని గాని, దుర్బలుని గాని, నీవలె కామమోహితుడై ఉన్నవానిని గాని చంపేవానికి భ్రూణహత్యాపాపము కలుగును కదా. 36

మూ. స ప్రహస్యాబ్రవీన్మన్దం క్రోధాత్తమసురేశ్వరమ్,
విసృజ్య తాః స్త్రియః సర్వాస్తారాప్రభృతికాస్తదా. 37

ప్ర.అ. తదా = అప్పుడు, సః =ఆ వాలి, ప్రహస్య =నవ్వి, తారా ప్రభృతికాః =తార మొదలైన, తాః =ఆ, సర్వాః =సమస్తమైన, స్త్రియః =స్త్రీలను, విసృజ్య =విడచి, మన్దమ్ =మూర్ఖుడైన, తమ్ =ఆ, అసురేశ్వరమ్ =అసురశ్రేష్ఠుని గూర్చి, క్రోధాత్ = కోపమువలన, అబ్రవీత్ =పలికెను.

తా. అప్పుడు వాలి నవ్వి, తారమొదలైన ఆ స్త్రీల నందరినీ పంపివేసి, కోపించినవాడై, మూర్ఖుడైన ఆ అసురశ్రేష్ఠునితో ఇట్లు పలికెను. 37

మూ. మత్తోఽయమితి మా మంస్థా యద్యభీతోఽసి సంయుగే,
మదోఽయం సంప్రహారేఽస్మిన్ వీరపానం సమర్థ్యతామ్. 38

ప్ర.అ. అయమ్ =ఇతడు, మత్తః =మద్యముచే మత్తుడై ఉన్నాడు, ఇతి =అని, మా మంస్థాః=తలవకుము. సంయుగే =యుద్ధమునందు, అభీతః =భయము చెందనివాడవు, అసి యది =అయినవాడ వైతే, అయమ్ =ఈ, మదః =మదము, అస్మిన్ సంప్రహారే =ఈ యుద్ధమునందు, వీరపానమ్ = వీరపానముగా (యుద్ధమునకు వెళ్ళే ముందు వీరులు చేసే మద్యపానమునకు వీరపాన మని పేరు), సమర్థ్యతామ్ = భావింపబడుగాక.

తా. నేను మద్యమదముతో ఉన్నా నని అనుకొనకుము. నీకు భయము లేకపోయినచో యుద్ధానికి రమ్ము. ఈ యుద్ధములో ఈ మదము (మద్యపానము) వీరపాన మని తెలిసికొనుము. 38

మూ. తమేవముక్త్వా సంక్రుద్ధో మాలాముత్క్షిప్య కాఞ్చనీమ్,
పిత్రా దత్తాం మహేన్ద్రేణ యుద్ధాయ వ్యవతిష్ఠత. 39

ప్ర.అ. తమ్ =అతనిని గూర్చి, ఏవమ్ =ఇట్లు, ఉక్త్వా =పలికి, సంక్రుద్ధః =చాల కోపించినవాడై, పిత్రా =తండ్రియైన, మహేన్ద్రేణ =మహేంద్రునిచేత, దత్తామ్ =ఇవ్వబడిన, కాఞ్చనీమ్ = బంగారువికారమైన, మాలామ్ =మాలను, ఉత్క్షిప్య = ఎత్తి (మెడలో వేసికొని), యుద్ధాయ =యుద్ధముకొరకు, వ్యవతిష్ఠత = నిలచెను.

తా.చాలా కోపించిన వాలి ఆతనితో ఇట్లు పలికి తండ్రియైన దేవేంద్రు డిచ్చిన బంగారు మాలను మెడలో ధరించి, యుద్ధమునకై నిలచెను. 39

మూ. విషాణయోర్గృహీత్వా తం దున్దుభిం గిరిసన్నిభమ్,
ఆవిధ్యత తదా వాలీ వినదన్ కపికుఞ్జరః. 40

ప్ర.అ. తదా =అప్పుడు, కపికుఞ్జరః =వానరశ్రేష్ఠుడైన, వాలీ=వాలి, గిరిసంనిభమ్=పర్వతముతో సమానుడైన, తమ్=ఆ, దున్దుభిమ్= దుందుభిని, విషాణయోఃకొమ్ములయందు, గృహీత్వా =గ్రహించి, వినదన్ =ధ్వని చేయుచు, ఆవిధ్యత =విసిరికొట్టెను.

తా. అప్పుడు వానరశ్రేష్ఠుడైన వాలి పర్వతము వలె ఉన్న ఆ దుందుభిని కొమ్ములు పట్టి, అరచుచు, నేలపై వేసి కొట్టెను. 40

మూ. వాలీ వ్యాపాదయాంచక్రే ననర్ద చ మహాస్వనమ్,
శ్రోత్రాభ్యామథ రక్తం తు తస్య సుస్రావ పాత్యతః. 41

ప్ర.అ. వాలీ=వాలి, వ్యాపాదయాంచక్రే =కింద పడవేసెను. మహాస్వనమ్ =గొప్ప ధ్వని కలుగునట్లుగా, ననర్ద చ=అరచెను. అథ = పిమ్మట, పాత్యతః =పడవేయబడుచున్న, తస్య =ఆ దుందుభియొక్క, శ్రోత్రాభ్యామ్ =చెవులనుండి, రక్తమ్ =రక్తము, సుస్రావ = స్రవించెను.

తా. వాలి ఆ దుందుభిని క్రింద పడవేసి గొప్ప ధ్వని చేయుచు అరచెను. క్రింద పడవేయబడిన ఆ దుందుభి చెవులనుండి రక్తము స్రవించెను. 41

మూ. తయోస్తు క్రోధసంరమ్భాత్పరస్పరజయైషిణోః,
యుద్ధం సమభవద్ఘోరం దున్దుభేర్వాలినస్తథా. 42

ప్ర.అ.క్రోధసంరమ్భాత్ =కోపావేశమువలన, పరస్పరజయైషిణోః = పరస్ప రము జయమును కోరుచున్న, తయోః =వారిద్దరికీ, దున్దుభేః = దుందుభికి, తథా =మరియు, వాలినః =వాలికి, ఘోరమ్ = ఘోరమైన, యుద్ధమ్ =యుద్ధము, సమభవత్ =ఆయెను.

తా.కోపావేశముతో పరస్పరము జయించవలె నని కోరుకొనుచున్న ఆ వాలిదుందుభులకు ఘోరమైన యుద్ధము జరిగెను. 42

మూ. అయుధ్యత తదా వాలీ శక్రతుల్యపరాక్రమః,
ముష్టిభిర్జానుభిః పద్భిః శిలాభిః పాదపైస్తథా. 43

ప్ర.అ. తదా=అప్పుడు, శక్రతుల్యపరాక్రమః =దేవేంద్రునితో సమానమైన పరాక్రమము గల, వాలీ=వాలి, ముష్టిభిః =పిడికిళ్లచేతను, జానుభిః =మోకాళ్ళ చేతను, పద్భిః =పాదములచేతను, శిలాభిః = శిలలచేతను, తథా =మరియు, పాదపైః =వృక్షములచేతను, అయుధ్యత =యుద్ధము చేసెను.

తా. దేవేంద్రునితో సమానమైన పరాక్రమము గల వాలి అప్పుడు పిడికిళ్లతో గ్రుద్ది, మోకాళ్లతో పొడిచి, పాదాలతో తన్ని, శిలలతోను వృక్షాలతోను కొట్టి యుద్ధము చేసెను. 43

మూ. పరస్పరం ఘ్నతో స్తత్ర వానరాసురయోస్తదా,
ఆసీద్దీనోఽసురో యుద్ధే శక్రసూనుర్వ్యవర్ధత. 44

ప్ర.అ. తదా=అప్పుడు, తత్ర =అక్కడ, వానరాసురయోః = వాలి దుందుభులు, పరస్పరమ్ =పరస్పరము, ఘ్నతోః =కొట్టుకొనుచుండగా, యుద్ధే=ఆ యుద్ధమునందు, అసురః =అసురుడు, హీనః = తగ్గిపోయినవాడుగా, ఆసీత్ =ఆయెను. శక్రసూనుః =వాలి, వ్యవర్ధత =వృద్ధి పొందెను.

తా. అప్పు డక్కడ పరస్పరము కొట్టుకొనుచున్న వాలిదుందుభులలో దుందుభి బలము తగ్గిపోయెను. వాలి బలము పెరిగెను. 44

మూ. తం తు దున్దుభిముద్యమ్య ధరణ్యా మభ్యపాతయత్,
యుద్ధే ప్రాణహరే తస్మిన్నిష్పిష్టో దున్దుభిస్తదా. 45

ప్ర.అ. తమ్ =ఆ, దున్దుభిమ్ =దుందుభిని, ఉద్యమ్య =ఎత్తి, ధరణ్యామ్ =నేలమీద, అభ్యపాతయత్=పడవేసెను. తదా = అప్పుడు, ప్రాణహరే =ప్రాణము లను హరించు, తస్మిన్ =ఆ, యుద్ధే =యుద్ధమునందు, దుందుభిః =దుందుభి, నిష్పిష్టః = నలగగొట్టబడెను.

తా. ఆ దుందుభిని ఎత్తి నేలమీద పడవేయగా, ప్రాణములను హరించే ఆ యుద్ధములో దుందుభి నేలమీద నలగగొట్టబడెను. 45

మూ. స్రోతోభ్యో బహు రక్తం తు తస్య సుస్రావ పాత్యతః,
పపాత చ మహాకాయః క్షితౌ పఞ్చత్వమాగతః. 46

ప్ర.అ. పాత్యతః =పడవేయబడుచున్న, తస్య =వానియొక్క, స్రోతోభ్యః =శరీరరంధ్రములనుండి, బహు =అధికమైన, రక్తమ్ = రక్తము, సుస్రావ =స్రవించెను. మహాకాయః =పెద్ద శరీరము గల ఆ అసురుడు, పఞ్చత్వమ్ =మరణమును, ఆగతః =పొందినవాడై, క్షితౌ =నేలమీద, పపాత =పడెను.

తా. నేలమీద పడవేయబడిన ఆ దుందుభి శరీరరంధ్రములనుండి అత్యధికముగా రక్తము ప్రవించెను. పెద్ద శరీరము గల ఆతడు మరణించి నేలమీద పడిపోయెను. 46

మూ. తం తోలయిత్వా బాహుభ్యాం గతసత్త్వమచేతనమ్,
చిక్షేప బలవాన్వాలీ వేగేనైకేన యోజనమ్. 47

ప్ర.అ. బలవాన్=బలవంతుడైన, వాలీ =వాలి, గతసత్త్వమ్ = పోయిన బలము గల, అచేతనమ్ =చైతన్యము లేని, తమ్ =వానిని, బాహుభ్యామ్ =బాహువులచేత, తోలయిత్వా =ఎత్తి, ఏకేన = ఒక్క, వేగేన =వేగముచేత, యోజనమ్ =యోజనదూరము, చిక్షేప =విసిరివేసెను.

తా. బలశాలియైన వాలి బలము తగ్గిపోయి మరణించిన ఆ దుందుభిని చేతులతో ఎత్తి ఒకే ఊపులో యోజనము దూరము విసిరివేసెను. 47

మూ. తస్య వేగప్రవిద్ధస్య వక్త్రాత్ క్షతజబిన్దవః,
ప్రపేతుర్మారుతోత్క్షిప్తా మతఙ్గస్యాశ్రమం ప్రతి. 48

ప్ర.అ. వేగప్రవిద్ధస్య =వేగముచేత విసిరివేయబడిన, తస్య =ఆ దుందుభి యొక్క, వక్త్రాత్ =ముఖమునుండి, క్షతజబిన్దవః = రక్తబిందువులు, మారుతోత్క్షిప్తాః =వాయువుచేత ఎగురగొట్టబడినవై, మతఙ్గస్య =మతంగుని యొక్క, ఆశ్రమం ప్రతి=ఆశ్రమమును గూర్చి, ప్రపేతుః =పడినవి.

తా. ఆ దుందుభి వేగముగా విసిరివేయబడినప్పుడు వాని నోటినుండి కారిన రక్తబిందువులు గాలికి ఎగిరి మతంగాశ్రమము చుట్టూ పడినవి. 48

మూ. తాన్ దృష్ట్వా పతితాంస్తత్ర మునిః శోణితవిప్రుషః,
క్రుద్ధస్తస్య మహాభాగ చిన్తయామాస కో వ్వయమ్. 49

ప్ర.అ. మహాభాగ =మహాభాగ్యవంతుడవైన రామా! మునిః =ముని , తత్ర =అక్కడ, పతితాన్ =పడిన, శోణితవిప్రుషః =రక్తబిందువులను, దృష్ట్వా =చూచి, తస్య =వానికి , క్రుద్ధః= కోపించినవాడై, అయమ్ =ఇతడు,కో ను =ఎవడు అని, చిన్తయామాస =ఆలోచించెను.

తా. మహాభాగ్యవంతుడ వైన రామా! మతంగముని ఆశ్రమములో పడిన రక్తబిందువులను చూచి, అట్లు చల్లినవానిపై కోపించి, ఈ పని చేసినవాడు ఎవడా అని ఆలోచించెను. 49

మూ. యేనాహం పహపా ప్పృష్టః శోణితేన దురాత్మనా,
కోఽయం దురాత్మా దుర్బుద్ధిరకృతాత్మా చ బాలిశః. 50

ప్ర.అ. దురాత్మనా =దురాత్ముడైన, యేన =ఎవనిచేత, అహమ్ = నేను,

సహసా =హటాత్తుగా, శోణితేన =రక్తముచేత, స్పృష్టః =స్పృశింపబడితినో, దురాత్మా =దురాత్ముడు, దుర్బుద్ధిః= చెడ్డ బుద్ధి గలవాడు, అకృతాత్మా చ వినయవిహీనుడు అయిన , అయమ్ = ఈ, బాలిశః =మూర్ఖుడు, కః =ఎవడు?

తా. ఈ రక్తము నాపై పడుటకు కారణమైన దురాత్ముడు, దుర్బుద్ధి, వినయవిహీనుడు అయిన ఆ మూర్ఖు డెవడో! 50

మూ. ఇత్యుక్త్వా చ వినిష్క్రిమ్య దదృశే మునిసత్తమః,
మహిషం పర్వతాకారం గతాసుం పతితం భువి. 51

ప్ర.అ. సః =ఆ, మునిసత్తమః =మునిశ్రేష్ఠుడు, ఇతి = ఇట్లు, ఉక్త్వా =పలికి, వినిష్క్రిమ్య = బైటకు వచ్చి, గతాసుమ్ = పోయిన ప్రాణములు గలది, భువి =నేలమీద, పతితమ్ = పడినది, పర్వతాకారమ్ =పర్వతమువంటి ఆకారము గలది అయిన, మహిషమ్ =మహిషమును, దదృశే =చూచెను.

తా. ఆ మునిశ్రేష్ఠుడు ఇట్లు అనుకొనుచు బైటకు వెళ్ళి చూడగా ఆతనికి చచ్చి నేలమీద పడి ఉన్న, పర్వతమువంటి ఆకారము గల దున్నపోతు కనబడెను.

మూ. స తు విజ్ఞాయ తపసా వానరేణ కృతం హి తత్,
ఉత్ససర్జ మహాశాపం క్లేష్టారం వానరం ప్రతి. 52

ప్ర.అ. సః =అతడు, తత్ =దానిని, వానరేణ =వానరునిచేత, కృతమ్ =చేయబడినదానినిగా, తపసా =తపస్సుచేత, విజ్ఞాయ =తెలిసికొని, క్లేష్టారమ్ =ఆ మహిషమును విసిరివేసిన, వానరం ప్రతి =వానరుని గూర్చి, మహాశాపమ్ =గొప్ప శాపమును, ఉత్ససర్జ =విడచెను.

తా. ఆ పని చేసినవాడు వాలి అని ఆ ముని తపోబలముచే తెలుసుకొని, ఆ మహిషమును తన ఆశ్రమము వైపు పడవేసిన ఆ వాలికి గొప్ప శాపము ఇచ్చెను. 52

మూ. ఇహ తేవాప్రవేష్టవ్యం ప్రవిష్టస్య వధో భవేత్,
వనం మత్పంశ్రయం యేన దూషితం రుధిరస్రవైః. 53

ప్ర.అ. మత్పంశ్రయమ్=నాకు నివాసమైన, వనమ్ =వనము, యేన =ఎవనిచేత, రుధిరస్రవైః=రక్తస్రావములచేత, దూషితమ్=దూషింపబడినదో, తేన =వానిచేత, ఇహ =ఇక్కడ, న ప్రవేష్టవ్యమ్= ప్రవేశింపదగినది కాదు. ప్రవిష్టస్య =ప్రవేశించిన వానియొక్క, వధః= మృత్యువు, భవేత్ =అగును.

తా. నా నివాసస్థానమైన ఈ వనమును రక్తముచేత పాడుచేసినవాడు ఈ వనములో ప్రవేశించగూడదు. అట్లు ప్రవేశించినచో ఆతడు మరణించగలడు. 53

మూ. క్షిపతా పాదపాశ్చేమే సంభగ్నాశ్చాసురీం తనుమ్,
సమన్తాదాశ్రమం పూర్ణం యోజనం మామకం యది, 54
ఆక్రమిష్యతి దుర్బుద్ధిర్వ్యక్తం స న భవిష్యతి.

ప్ర.అ. ఆసురీమ్ =రాక్షసుని సంబంధమైన, తనుమ్ =శరీరమును, క్షిపతా =విసిరివేసిన వానిచేత, ఇమే =ఈ, పాదపాశ్చ = వృక్షములు కూడ, సంభగ్నాః =విరగగొట్టబడినవి. సమన్తాత్=చుట్టూ, పూర్ణమ్= పూర్ణమైన, యోజనమ్=యోజన మైన, మామకమ్ =నా సంబంధమైన, ఆశ్రమమ్ =ఆశ్రమమును, ఆక్రమిష్యతి = ఆక్రమించినట్లయితే, దుర్బుద్ధిః = దుర్బుద్ధి గల, సః =అతడు, న భవిష్యతి =ఉండడు (జీవించడు).

తా. ఈ అసురుని శరీరమును ఎవడు విసిరివేసినాడో అతడు ఈ వృక్షములను కూడ విరగగొట్టినాడు. పూర్తి యోజనము ప్రమాణము గల నా ఆశ్రమము చుట్టు ప్రక్కలకు వచ్చినచో దుర్బుద్ధి యైన అతడు జీవించడు. 54

మూ. యే చాస్య సచివాః కేచిత్ సంశ్రితా మామకం వనమ్, 55
న చ తైరిహ వస్తవ్యం శ్రుత్వా యూన్తు యథాసుఖమ్.

ప్ర.అ. మామకమ్ =నా సంబంధమైన, వనమ్ =వనమును, సంశ్రితాః =ఆశ్రయించిన, యే కేచిత్ =ఎవరైతే, అస్య సచివాః =ఇతని మంత్రులు గలరో, తైః చ =వారిచేత కూడ, ఇహ =ఇక్కడ, న వస్తవ్యమ్ =నివసింపరాదు. శ్రుత్వా =నా మాటను విని, యథాసుఖమ్ =సుఖము కలుగునట్లుగా, యూన్తు =వెళ్లెదరు గాక.

తా. నా వనమును ఆశ్రయించి ఉన్న ఆతని మంత్రులు మొదలైన వారు కూడ ఇటుమీద ఇక్కడ నివసించకూడదు. వారందరు నా మాటలు విని వెళ్లిపోయెదరు గాక. 55

మూ. తేఽపి వా యది తిష్ఠన్తి శపిష్యే తానపి ధ్రువమ్. 56
వనేఽస్మిన్ మామకే నిత్యం పుత్రవత్ పరిరక్షితే,
పత్రాఙ్కురవినాశాయ ఫలమూలాభవాయ చ. 57

ప్ర.అ. నిత్యమ్ =ఎల్లప్పుడు, పుత్రవత్ =పుత్రుడు వలె, పరిరక్షితే =రక్షించబడిన, మామకే =నా సంబంధమైన, అస్మిన్ వనే =ఈ వనమునందు, తేఽపి =ఆతని అనుచరులు కూడ, పత్రాఙ్కురవినాశాయ =ఆకులయొక్క, అంకురముల యొక్క వినాశముకొరకు, ఫలమూలాభవాయ చ = ఫలములయొక్క, మూలములయొక్క లేకుండా పోవుట కొరకు, తిష్ఠన్తి యది=ఉన్నట్లయితే, తానపి =వాళ్లను కూడా, ధ్రువమ్ = నిశ్చయముగా, శపిష్యే =శపించెదను.

తా. నేను నిత్యము ఈ వనమును పుత్రుని రక్షించుకొన్నట్లు రక్షించుకొను చున్నాను. అట్టి ఈ వనములో నివసించి ఆకులను, అంకురములను, ఫలములను,

మూలములను పాడుచేయుచున్న ఆ వానరులు దీనిని విడిచి వెళ్లకపోయినచో వాళ్ళను కూడ తప్పక శపించెదను. 56,57

మూ. దివసశ్చాత్ర మర్యాదా యం ద్రష్టా శ్వోఽస్మి వానరమ్,
బహువర్షసహస్రాణి ప వై శైలో భవిష్యతి. 58

ప్ర.అ. అత్ర =ఈ విషయమునందు, దివసః =ఒక దివసము, మర్యాదా = గడువు. శ్వః =రేపు, యమ్ = ఏ, వానరమ్ = వానరుని, ద్రష్టాస్మి =చూడగలనో, సః =వాడు, బహువర్షసహస్రాణి =అనేక సహస్ర సంవత్సరములను, శైలః = పర్వతముగా, భవిష్యతి =కాగలడు.

తా. ఒక్క దినము మాత్రమే గడువు ఇచ్చుచున్నాను. రేపు నా కంటబడిన వానరుడు ఎన్నో వేల సంవత్సరముల పాటు శిలయై పడి యుండును. 58

మూ. తతస్తే వానరాః శ్రుత్వా గిరం మునిసమీరితామ్,
నిశ్చక్రముర్వనాత్తస్మాత్తాన్ దృష్ట్వా వాలి రబ్రవీత్. 59

ప్ర.అ. తతః =అటుపిమ్మట, తే =ఆ, వానరాః =వానరులు, మునిసమీరితామ్ =మునిచేత పలకబడిన, గిరమ్ =వాక్కును, శ్రుత్వా =విని, తస్మాత్ వనాత్ =ఆ వనమునుండి, నిశ్చక్రముః =బయలుదేరి వెళ్లిపోయిరి. తాన్ =వారిని , దృష్ట్వా =చూచి, వాలిః =వాలి, అబ్రవీత్ =పలికెను.

తా. ముని పలికిన మాటలు విని వానరులు ఆ వనమును విడిచి వెళ్ళిపోయిరి. వాళ్ళను చూచి వాలి ఇట్లు పలికెను. 59

మూ. కిం భవన్తః సమస్తాశ్చ మతఙ్గవనవాసినః,
మత్సమీపమనుప్రాప్తా అపి స్వస్తి వనౌకసామ్. 60

ప్ర.అ. మతఙ్గవనవాసినః =మతంగవనమునందు నివసించుచున్న, భవన్తః =మీరు, సమస్తాః =అందరూ, కిమ్ =ఎందువలన, మత్సమీపమ్ = నా సమీపమును గూర్చి, అనుప్రాప్తాః = వచ్చినారు? వనౌకసామ్ =వనము నివాసముగా గల వానరులకు, అపి స్వస్తి = క్షేమమే కదా!

తా. మతంగవనములో నివసించే మీరందరూ నా దగ్గరకు ఎందుకు వచ్చినారు? వానరులు అందరూ క్షేమమే కదా! 60

మూ. తతస్తే కారణం సర్వం తథా శాపం చ వాలినః,
శశంసుర్వానరాః సర్వే వాలినే హేమమాలినే. 61

ప్ర.అ. తతః =అటుపిమ్మట, సర్వే =సమస్తమైన, తే వానరాః =ఆ వానరులు, సర్వమ్ =సమస్తమైన, కారణమ్ =కారణమును, తథా =మరియు, వాలినః =వాలియొక్క, శాపం చ =శాపమును, హేమమాలినే = బంగారు మాల

గల, వాలినే =వాలికి, శశంసుః =చెప్పిరి.

తా. పిమ్మట ఆ వానరు లందరూ, బంగారు మాల ధరించిన ఆ వాలికి, తాము వచ్చుటకు కారణమును, అతనికి తగిలిన శాపమును గూర్చి చెప్పిరి. 61

మూ. ఏతచ్ఛ్రుత్వా తదా వాలీ వచనం వానరేరితమ్,
స మహర్షిం సమాసాద్య యాచతే స్మ కృతాఞ్జలిః. 62

ప్ర.అ. తదా = అప్పుడు, సః వాలీ =ఆ వాలి, వానరేరితమ్ =వానరులచేత పలకబడిన, ఏతత్ =ఈ , వచనమ్ = వచనమును, శ్రుత్వా =విని, కృతాఞ్జలిః =చేయబడిన దోసిలి కలవాడై, మహర్షిమ్ =మహర్షిని, సమాసాద్య =సమీపించి, యాచతే స్మ= యాచించెను.

తా. అప్పు డా వాలి వానరుల మాటలు విని, సవినయముగా ఆ మహర్షి దగ్గరకు వెళ్ళి ప్రార్థించెను. 62

మూ. మహర్షిస్తమనాదృత్య ప్రవివేశాశ్రమం ప్రతి,
శాపధారణభీతస్తు వాలీ విహ్వలతాం గతః. 63

ప్ర.అ. మహర్షిః =మహర్షి, తమ్ =ఆతనిని, అనాదృత్య = అనాదరము చేసి, ఆశ్రమం ప్రతి =ఆశ్రమమును గూర్చి, ప్రవివేశ = ప్రవేశించెను. వాలీ = వాలి, శాపధారణభీతః =శాపమును ధరించుటచే భయపడినవాడై, విహ్వలతామ్ వ్యాకులత్వమును, గతః= పొందెను.

తా. మతంగమహర్షి వాలి మాటలు ఆదరించక ఆశ్రమములోనికి వెళ్లి పోయెను. వాలి శాపము తగులుటచేత భయపడుచు వ్యాకులచిత్తముతో ఉండెను.

మూ. తతః శాపభయాద్భీతో ఋష్యమూకం మహాగిరిమ్,
ప్రవేష్టుం నేచ్ఛతి హరిర్ద్రష్టుం వాపి నరేశ్వర. 64

ప్ర.అ. నరేశ్వర =నరుల ప్రభువైన రామా! తతః =అప్పటినుండి, హరిః =ఆ వానరుడు, శాపభయాత్ =శాపమువలన కలుగు ఆపదవలన, భీతః =భయపడినవాడై, మహాగిరిమ్ = మహాపర్వతమైన, ఋష్యమూకమ్ =ఋష్యమూకమును, ప్రవేష్టుమ్ = ప్రవేశించుటకు, ద్రష్టుం వాపి =చూచుటకు గాని, నేచ్ఛతి = ఇచ్ఛయించడు.

తా. మహారాజా! రామా! నాటినుండి వాలి శాపమునకు భయపడి ఋష్యమూకమహాపర్వతమువీదికి ప్రవేశించుటకు, చివరకు దానివైపు చూచుటకు కూడ ఇష్టపడడు. 64

మూ. తస్యాప్రవేశం జ్ఞాత్వాహమిదం రామ మహావనమ్,
విచరామి సహామాత్యో విషాదేన వివర్జితః. 65

ప్ర.అ. రామ =రామా! అహమ్ =నేను, తస్య =అతనియొక్క, ప్రవేశమ్

=ప్రవేశించకుండుటను, జ్ఞాత్వా =తెలిసికొని, విషాదేన =దుఃఖముచేత, విపర్జితః =విడువబడినవాడనై, సహామాత్యః =మంత్రులతో కూడినవాడనై, ఇదమ్ =ఈ, మహావనమ్ = మహావనమును, విచరామి = సంచరించుచున్నాను.

తా. రామా! వాలి ఈ మహావనములో ప్రవేశింపజాల డని తెలిసికొని నేను ఏమీ భయములేక మంత్రులతో కూడ ఇక్కడ సంచరించుచున్నాను. 65

మూ. ఏషో ఽస్థినిచయస్తస్య దున్దుభేః సంప్రకాశతే,
వీర్యోత్సేకాన్నిరస్తస్య గిరికూటనిభో మహాన్. 66

ప్ర.అ. వీర్యోత్సేకాత్ = పరాక్రమగర్వమువలన, నిరస్తస్య = విసిరివేయబడిన, తస్య దున్దుభేః = ఆ దుందుభియొక్క, గిరికూటనిభః = పర్వతశిఖరముతో సమానమైన, మహాన్ = గొప్పదైన, ఏషః = ఈ, అస్థినిచయః = ఎముకల సముదాయము, సంప్రకాశతే = ప్రకాశించుచున్నది.

తా. బలగర్వముతో వాలి దూరముగా విసరివేసిన ఆ దుందుభి అస్థిపంజరము ఇదిగో; పర్వతశిఖరము వలె ప్రకాశించుచున్నది. 66

మూ. ఇమే చ విపులాః సాలాః సప్త శాఖావలమ్బినః,
యత్రైకం ఘటతే వాలీ నిష్పత్రయితుమోజసా. 67

ప్ర.అ. శాఖావలమ్బినః =కొమ్మలతో కూడిన, ఇమే= ఈ, సప్త= ఏడు, విపులాః=పెద్దవైన, సాలాః= సాలవృక్షములు, ఉన్నవి. యత్ర= వేటిలో, ఏకమ్ = ఒక దానిని, వాలీ =వాలి, ఓజసా =బలముచేత, నిష్పత్రయితుమ్=ఆకులు లేకుండా చేయుటకు, ఘటతే =సమర్థు డగుచుండునో (లేదా ప్రయత్నించుచుండునో).

తా. ఇవిగో ఇక్కడ కొమ్మలతో నిండిన ఏడు సాలవృక్షము లున్నవి. వాలి బలముచేత వీటిలో ఒకదానిని ఊపి ఆకు లన్నీ రాలిపోవు నట్లు చేయుచుండును.

వి. "నిష్పత్రాకురుతే" అనే పదానికి బాణమును ఒక లక్ష్యముపై ఆవలివైపునకు దూసికొని పోవు నట్లు ప్రయోగించి బాణానికి కట్టిన రెక్కలు ఊడిపోవు నట్లు చేయుచున్నాడు అని అర్థము. ఆ అర్థమును మనస్సులో ఉంచుకొని కొందరు వ్యాఖ్యాతలు వాలి ఒక చెట్టు మ్రానుమీద చేతితోనే (ధనస్సు అవసరము లేకుండానే) బాణమును ఈ ప్రక్కనుండి ఆ మూలకు పోవునట్లు గ్రుచ్చగలడు అని అర్థము చెప్పినారు. అది క్లిష్టకల్పన. వానరులు బాణాలు ఉపయోగించినట్లు ఎక్కడా లేదు. 67

మూ. ఏతదప్యాసమం వీర్యం మయా రామ ప్రకాశితమ్,
కథం తం వాలినం హన్తుం సమరే శక్ష్యసే నృప. 68

ప్ర.అ. రామ=రామా! అస్య =ఈతనియొక్క, అసమమ్ =సాటి లేని,

ఏతత్ =ఈ, వీర్యమ్ =పరాక్రమము, ప్రకాశితమ్ = స్పష్టముగా చెప్పబడినది. నృప =రాజా! సమరే = యుద్ధమునందు, తం వాలినమ్ =ఆ వాలిని, హన్తుమ్ =చంపుటకు, కథమ్ =ఎట్లు, శక్త్యసే =సమర్థుడ వగుదువు?

తా. రామా! వాలి కున్న సాటి లేని బలమును గూర్చి స్పష్టముగా చెప్పినాను. రాజా! అట్టి వాలిని యుద్ధములో నీవు చంపగలవా? 68

మూ. తథా బ్రువాణం సుగ్రీవం ప్రహసన్ లక్ష్మణోఽబ్రవీత్,
కస్మిన్ కర్మణి నిర్వృత్తే శ్రద్దధ్యా వాలినో వధమ్. 69

ప్ర.అ. లక్ష్మణః =లక్ష్మణుడు, తథా =అట్లు, బ్రువాణమ్ = పలుకుచున్న, సుగ్రీవమ్ =సుగ్రీవుని గూర్చి, ప్రహసన్= నవ్వుచు, అబ్రవీత్ =పలికెను. కస్మిన్ =ఏ, కర్మణి =పని, నిర్వృత్తే = జరిగిన దగుచుండగా, వాలినః= వాలియొక్క, వధమ్= వధను, శ్రద్దధ్యాః = నమ్మెదవు?

తా. సుగ్రీవుని మాటలు విని, లక్ష్మణుడు నవ్వుచు - రాముడు వాలిని చంపగల డను విషయమును అత డేమి చేసిన నమ్మెదవు? అని పలికెను. 69

మూ. తమువాచాథ సుగ్రీవః పశ్య సాలానిమాన్ పురా,
ఏవమేకైకశో వాలీ వివ్యాధాథ స చాసకృత్. 70

ప్ర.అ. అథ =అటుపిమ్మట, సుగ్రీవః =సుగ్రీవుడు, తమ్ = లక్ష్మణుని గూర్చి, ఉవాచ =పలికెను. పురా=పూర్వము, సః వాలీ =ఆ వాలి, ఇమాన్=ఈ, సప్తసాలాన్=ఏడు సాలవృక్షములను, ఏవమ్=ఈ విధముగా, ఏకైకశః =ఒక్కొక్క దానిని చొప్పున, అథ = మరియు, అసకృత్ =అనేక పర్యాయములు, వివ్యాధ= పీడించెను.

తా. అప్పుడు సుగ్రీవుడు లక్ష్మణునితో ఇట్లు పలికెను. పూర్వము వాలి ఈ ఏడు సాలవృక్షములను ఒక్కొక్కదానిని పట్టుకొని అనేకపర్యాయములు, నేను చెప్పినట్లు పీడించేవాడు. 70

మూ. రామో నిర్దారయేదేషాం బాణేనైకేన చ ద్రుమమ్,
వాలినం నిహతం మన్యే దృష్ట్వా రామస్య విక్రమమ్. 71

ప్ర.అ. రామః =రాముడు, ఏషామ్ =వీటిలో, ద్రుమమ్ =ఒక చెట్టును, ఏకేన =ఒక్క, బాణేన =బాణముచేత, నిర్దారయేత్ =చీల్చినట్లయితే, రామస్య =రామునియొక్క, విక్రమమ్ = పరాక్రమమును, దృష్ట్వా =చూచి, వాలినమ్ =వానిని, నిహతమ్ =చంపబడినవానినిగా, మన్యే = తలచెదను.

తా. రాముడు ఒక్క బాణముతో ఈ చెట్లలో ఒకదానిని చీల్చగలిగిన ట్లయితే అప్పుడు రాముని పరాక్రమమును చూచి, వాలిని ఇతడు చంపగల డని నమ్మెదను. 71

మూ. హతస్య మహిషస్యాస్థి పాదేనైకేన లక్ష్మణ,
ఉద్యమ్య ప్రక్షిపేచ్చాపి తరసా ద్వే ధనుఃశతే. 72

ప్ర.అ. లక్ష్మణ =లక్ష్మణా! హతస్య =చంపబడిన, మహిషస్య = ఈ మహిషముయొక్క, అస్థి =ఎముకను (అస్థిపంజరమును), ఏకేన = ఒక, పాదేన =పాదము చేత, ఉద్యమ్య =ఎత్తి, తరసా = బలముచేత, ద్వే ధనుఃశతే=రెండువందల ధనస్సుల దూరమును, ప్రక్షిపేచ్చాపి =విసిరివేసినను, (వాలిని చంపబడినవానినిగా ఎంచెదను).

తా. చచ్చిన ఈ మహిషాకారములో ఉన్న దుందుభి అస్థిపంజరమును రాముడు ఒక్క కాలితో ఎత్తి బలముచేత రెండు వందల ధనస్సుల (నాలుగు వందల గజముల) దూరము విసిరివేయగలిగినా కూడ ఇతడు వాలిని చంపగల డని నమ్మెదను. 72

మూ. ఏవముక్త్వా తు సుగ్రీవో రామం రక్తాన్తలోచనమ్,
ధ్యాత్వా ముహూర్తం కాకుత్స్థం పునరేవ వచోఽబ్రవీత్. 73

ప్ర.అ. సుగ్రీవః =సుగ్రీవుడు, రక్తాన్తలోచనమ్ =ఎఱ్ఱని కొనలు గల నేత్రములు గల, రామమ్=రాముని గూర్చి, ఏవమ్ =ఇట్లు, ఉక్త్వా =పలికి, ముహూర్తమ్ =ముహూర్తకాలము పాటు, ధ్యాత్వా =ఆలోచించి, కాకుత్స్థమ్ =రాముని గూర్చి, పునరేవ =మరల, వచః =వచనమును, అబ్రవీత్ =పలికెను.

తా. సుగ్రీవుడు కొనలయందు ఎఱ్ఱగా నున్న నేత్రములు గల రామునితో ఇట్లు పలికి, క్షణకాలము ఆలోచించి, మరల ఇట్లు పలికెను. 73

మూ. శూరశ్చ శూరమానీ చ ప్రఖ్యాతబలపౌరుషః,
బలవాన్వానరో వాలీ సంయుగేష్వపరాజితః. 74

ప్ర.అ. శూరశ్చ =శూరుడు, శూరమానీ చ =శూరుడ నని అనుకొనే వాడు, ప్రఖ్యాతబలపౌరుషః= ప్రసిద్ధమైన బలము, పౌరుషము గలవాడు, బలవాన్ =బలవంతుడు అయిన, వానరః వాలీ =వానరుడైన వాలి, సంయుగేషు = యుద్ధములయందు, అపరాజితః= ఓడించబడనివాడు.

తా. వానరుడైన వాలి శూరుడు. శూరుడ ననే అభిమానము కలవాడు. అతని బలపౌరుషములు అంతటా ప్రసిద్ధములు. బలవంతుడైన అతడు ఎన్నడూ యుద్ధములలో ఓటమి ఎరుగడు. 74

మూ. దృశ్యన్తే చాస్య కర్మాణి దుష్కరాణి సురైరపి,
యాని సంచిన్త్య భీతోఽహమృష్యమూకముపాశ్రితః. 75

ప్ర.అ. సురైరపి =దేవతలచేత కూడ, దుష్కరాణి =చేయ శక్యము

కాని, అస్య =ఇతనియొక్క, కర్మాణి =కర్మలు, దృశ్యన్తే = చూడబడుచున్నవి. యాని =వేటిని గూర్చి, సంచిన్త్య =ఆలోచించి, భీతః =భయపడినవాడనై, అహమ్ =నేను, ఋష్యమూకమ్ = ఋష్యమూకపర్వతమును, ఉపాశ్రితః =ఆశ్రయించి ఉన్నానో.

తా. ఇతడు దేవతలు కూడా చేయజాలని పనులు చేసి ఉన్నాడు. ఆ పనులను గూర్చి ఆలోచించి, భయపడి నేను ఈ ఋష్యశృంగపర్వతమును ఆశ్రయించి ఉన్నాను. 75

మూ. తమజయ్యమధృష్యం చ వానరేన్ద్రమమర్షణమ్,
విచిన్తయన్న ముఞ్చామి ఋష్యమూకమముం త్వహమ్. 76

ప్ర.అ. తమ్ =ఆ, వానరేన్ద్రమ్ =వానరప్రభువైన వాలిని, అజయ్యమ్ =జయింప శక్యముకాని వానిని గాను, అధృష్యమ్ = ఎదుర్కొన శక్యము కానివానిని గాను, అమర్షణమ్ =కోపము గలవానిని గాను, విచిన్తయన్ =ఆలోచించుచు, అముమ్ =ఈ, ఋష్యమూకమ్ =ఋష్యమూకపర్వతమును, న ముఞ్చామి =విడచుటలేదు.

తా. వానరరాజైన ఆ వాలిని ఎదిరించుటకు గాని, జయించుటకు గాని శక్యము కాదు. అతడు కోపస్వభావము గలవాడు. ఈ విషయము తెలిసియే నేను ఈ ఋష్యమూకపర్వతమును విడచుట లేదు. 76

మూ. ఉద్విగ్నః శఙ్కితశ్చాహం విచరామి మహావనే,
అనురక్తైః సహామాత్యై ర్హనుమత్ప్రముఖైర్వరైః. 77

ప్ర.అ. అహమ్ =నేను, ఉద్విగ్నః =భయపడినవాడనై, శఙ్కితః = శంకించుచున్నవాడనై, అనురక్తైః =స్నేహముగల, వరైః= శ్రేష్ఠులైన, హనుమత్ప్రముఖైః =హనుమంతుడు మొదలైన, అమాత్యైః సహ = మంత్రులతో కూడ, మహావనే =మహావనమునందు, విచరామి = సంచరించుచున్నాను.

తా. నేను భయపడి ఏమి ఆపద వచ్చునో అని శంకించుచు, నాయందు ప్రేమ గల హనుమంతుడు మొదలైన ఉత్తములైన మంత్రులతో కలిసి ఈ మహావనములో తిరుగుచున్నాను. 77

మూ. ఉపలబ్ధం చ మే శ్లాఘ్యం సన్మిత్రం మిత్రవత్సల,
త్వామహం పురుషవ్యాఘ్ర హిమవన్త మివాశ్రితః. 78

ప్ర.అ. శ్లాఘ్యమ్=శ్లాఘింపదగిన, సన్మిత్రమ్=ఉత్తమమిత్రుడు, మే =నాకు, ఉపలబ్ధమ్ =పొందబడినాడు. మిత్రవత్సల = మిత్రులయందు ప్రేమ గలవాడా! పురుషవ్యాఘ్ర =పురుషశ్రేష్ఠుడా! అహమ్ =నేను, హిమవన్తమివ =హిమవంతుని వంటి, త్వామ్ =నిన్ను, ఆశ్రితః =ఆశ్రయించినాను.

తా. ఈనాడు నాకు శ్లాఘనీయుడైన ఉత్తమమిత్రుడు లభించినాడు. మిత్రులపై ప్రేమగల ఓ! పురుషశ్రేష్ఠుడా! హిమవత్పర్వతమువంటివాడ వైన నిన్ను ఆశ్రయించుచున్నాను. 78

మూ. కిం తు తస్య బలజ్ఞోఽహం దుర్భ్రాతుర్బలశాలినః,
అప్రత్యక్షం తు మే వీర్యం సమరే తవ రాఘవ. 79

ప్ర.అ. కిం తు = కాని, అహమ్ =నేను, బలశాలినః =బలముతో ప్రకాశించుచున్న, దుర్భ్రాతుః =చెడ్డ సోదరుడైన, తస్య = ఆ వాలియొక్క, బలజ్ఞః =బలమును ఎరిగినవాడను. రాఘవ = రామా! సమరే =యుద్ధమునందు, తవ =నీయొక్క, వీర్యం తు = పరాక్రమమైతే, మే =నాకు, అప్రత్యక్షమ్ =ప్రత్యక్షము కాదు.

తా. రామా! బలశాలియైన ఆ నా దుష్టసోదరుని బల మెంతటిదో నాకు తెలియును. కాని యుద్ధములో నీ పరాక్రమమును నే నెన్నడూ చూచి ఉండలేదు. 79

మూ. న ఖల్వహం త్వాం తులయే నావమన్యే న భీషయే,
కర్మభిస్తస్య భీమైశ్చ కాతర్యం జనితం మమ. 80

ప్ర.అ. అహమ్= నేను, త్వామ్=నిన్ను, న ఖలు తులయే = పరీక్షించుటలేదు. నావమన్యే=అవమానించుటలేదు. న భీషయే=భయపెట్టుటలేదు. తస్య =వానియొక్క, భీమైః =భయంకరమైన, కర్మభిః =కర్మలచేత, మమ =నాకు, కాతర్యమ్ = భయము, జనితమ్ =పుట్టించబడినది.

తా. నిన్ను పరీక్షింపవలె నని గాని, అవమానించవలె నని గాని, భయపెట్టవలె నని గాని నా అభిప్రాయము కాదు. భయంకరములైన అతడు చేసిన పనులు చూచి నా మనస్సులో భయము కలుగుటచే ఇట్లు పలుకుచున్నాను. 80

మూ. కామం రాఘవ తే వాణీ ప్రమాణం ధైర్యమాకృతిః,
సూచయన్తి పరం తేజో భస్మచ్ఛన్నమివానలమ్. 81

ప్ర.అ. రాఘవ =రామా! తే =నీయొక్క, వాణీ =వాక్కు, ప్రమాణమ్ =శరీరప్రమాణము, ధైర్యమ్=ధైర్యము, ఆకృతిః =ఆకారము, భస్మచ్ఛన్నమ్ = భస్మముచేత కప్పబడిన, అనలమ్ ఇవ = అగ్నివలె ఉన్న, పరమ్ =అధికమైన, తేజః=తేజస్సును, సూచయన్తి=సూచించుచున్నవి. కామమ్ =నిశ్చయము.

తా. రామా! నీ మాట, శరీరప్రమాణము, ధైర్యము, ఆకారము ఇవన్నీ నివురు గప్పిన నిప్పు వలె ఉన్న నీ అసాధారణమైన తేజస్సును సూచించుచున్నాయను మాట నిజమే. 81

మూ. తస్య తద్వచనం శ్రుత్వా సుగ్రీవస్య మహాత్మనః,
స్మితపూర్వమతో రామః ప్రత్యువాచ హరిం ప్రతి. 82

ప్ర.అ. రామః =రాముడు, మహాత్మనః =మహాత్ముడైన, తస్య సుగ్రీవస్య =ఆ సుగ్రీవునియొక్క, తత్ వచనమ్ =ఆ వచనమును, శ్రుత్వా =విని, అతః =అటు పిమ్మటి, హరిం ప్రతి =ఆ సుగ్రీవుని గూర్చి, స్మితపూర్వమ్ =చిరునవ్వు పూర్వమునందు కలుగునట్లుగా, ప్రత్యువాచ =తిరిగి పలికెను.

తా. రాముడు మహాత్ముడైన సుగ్రీవుని వచనము విని, చిరునవ్వు నవ్వుచు, అతనితో ఇట్లు పలికెను. 82

మూ. యది న ప్రత్యయోఽస్మాసు విక్రమే తవ వానర,
ప్రత్యయం సమరే శ్లాఘ్య మహముత్పాదయామి తే. 83

ప్ర.అ. వానర =సుగ్రీవా! విక్రమే =పరాక్రమము విషయమున, అస్మాసు =మాయందు, తవ =నీకు, ప్రత్యయః =నమ్మకము, న యది = లేకపోయినచో, అహమ్ =నేను, సమరే =యుద్ధము విషయమున, శ్లాఘ్యమ్ =శ్లాఘించదగిన, ప్రత్యయమ్ = నమ్మకమును, తే =నీకు, ఉత్పాదయామి =పుట్టించెదను.

తా. సుగ్రీవా! మా పరాక్రమము విషయమున నీకు నమ్మకము లేనిచో యుద్ధము చేయుటలో నాకున్న సామర్థ్యమును గూర్చి నమ్మకము కలిగించెదను.

మూ. ఏవముక్త్వా తు సుగ్రీవం సాన్త్వయన్ లక్ష్మణాగ్రజః,
రాఘవో దున్దుభేః కాయం పాదాఙ్గుష్ఠేన లీలయా. 84
తోలయిత్వా మహాబాహుశ్చిక్షేప దశయోజనమ్,
అసురస్య తనుం శుష్కాం పాదాఙ్గుష్ఠేన వీర్యవాన్. 85

ప్ర.అ. లక్ష్మణాగ్రజః =లక్ష్మణుని అన్నగారు, మహాబాహుః =గొప్ప బాహువులు గలవాడు, వీర్యవాన్ =పరాక్రమవంతుడు అయిన, రాఘవః =రాముడు, ఏవమ్=ఇట్లు, ఉక్త్వా =పలికి, సుగ్రీవమ్ = సుగ్రీవుని, సాన్త్వయన్ =ఓదార్చుచు, దున్దుభేః =దుందుభియొక్క, కాయమ్ =శరీరమును, లీలయా =విలాసతో, పాదాఙ్గుష్ఠేన =పాదము బొటనవ్రేలితో, తోలయిత్వా =ఎత్తి, అసురస్య = ఆ రాక్షసునియొక్క, శుష్కామ్=ఎండిన, తనుమ్ =శరీరమును, పాదాఙ్గుష్ఠేన =పాదము బొటనవ్రేలితో, దశయోజనమ్ =పది యోజనముల దూరము, చిక్షేప =విసరివేసెను.

తా. లక్ష్మణుని అన్నగారు, మహాబాహువు, పరాక్రమశాలీ అయిన రాముడు సుగ్రీవునితో ఇట్లు పలికి కాలి బొటనవ్రేలితో దుందుభి శరీరమును అనాయాసముగా ఎత్తి, రాక్షసుని ఎండిపోయిన ఆ శరీరమును పది యోజనముల దూరము విసరివేసెను. 84, 85

మూ. క్షిప్తం దృష్ట్వా తతః కాయం సుగ్రీవః పునరబ్రవీత్,
లక్ష్మణస్యాగ్రతో రామం తపన్త మివ భాస్కరమ్. 86
హరీణామగ్రతో వీర మిదం వచనమర్థవత్.

ప్ర.అ. సుగ్రీవః= సుగ్రీవుడు, క్షిప్తమ్=విసరివేయబడిన, కాయమ్=శరీరమును, దృష్ట్వా =చూచి, తతః = అటు పిమ్మట, తపన్తమ్ = తపింపచేయుచున్న, భాస్కరమ్ ఇవ = సూర్యుడు వలె ఉన్న, వీరమ్ =వీరుడైన, రామమ్ =రాముని గూర్చి, హరీణామ్ =వానరులయొక్క, అగ్రతః =ఎదుట, అర్థవత్ = అర్థయుక్తమైన, ఇదమ్ =ఈ, వచనమ్ =వచనమును, అబ్రవీత్ =పలికెను.

తా. ఆ విధముగ విసిరివేయబడిన శరీరమును చూచి సుగ్రీవుడు, సూర్యుడు వలె ప్రకాశించుచున్న వీరుడైన ఆ రామునితో లక్ష్మణవానరుల సమక్షమున అర్థయుక్తమైన వాక్యము నిట్లు పలికెను. 86

మూ. ఆర్ద్రాః సమాంసాః ప్రత్యగ్రాః క్షిప్తాః కాయాః పురా సఖే, 87
పరిశ్రాన్తేన మత్తేన భ్రాత్రా మే వాలినా తదా.

ప్ర.అ. సఖే= మిత్రుడా! తదా =అప్పుడు, పరిశ్రాన్తేన = అలసిన, మత్తేన =మదములో కూడిన, మే భ్రాత్రా =నా సోదరుడైన, వాలినా =వాలిచేత, పురా =పూర్వము, ఆర్ద్రాః =తడిగా ఉన్నది, సమాంసాః =మాంసముతో కూడినది, ప్రత్యగ్రాః =నూతనము అయిన, కాయాః =శరీరము, క్షిప్తాః =విసిరి వేయబడినది.

తా. మిత్రుడా! పూర్వము ఆనాడు నా సోదరుడైన వాలి బాగా అలసిపోయి, మత్తుడై ఉన్న సమయములో , మాంసముతో నిండి పచ్చిగా, క్రొత్తగా ఉన్న శరీరమును విసిరివేసినాడు. 87

మూ. లఘుః సంప్రతి నిర్మాంసస్తృణభూతశ్చ రాఘవ, 88
క్షిప్త ఏవం ప్రహర్షేణ భవతా రఘునన్దన.

ప్ర.అ. రఘునన్దన =రఘువంశీయులకు ఆనందము కలిగించువాడా! రాఘవ =రామా! సంప్రతి =ఇప్పుడు, లఘుః =తేలికయైనది, నిర్మాంసః =మాంసము లేనిది, తృణభూతశ్చ =గడ్డి వలె ఉన్నది అయిన, శరీరము, ప్రహర్షేణ =అధికమైన ఉత్సాహము గల, భవతా =నీచేత, ఏవమ్ =ఇట్లు, క్షిప్తః =విసిరివేయబడినది.

తా. రామా! నీ విప్పుడు విసిరివేసిన ఈ శరీరము మాంసము లేక తృణము వలె తేలిక యైపోయినది. నీ వీ సమయములో మంచి ఉత్సాహముతో కూడ ఉన్నావు. 88

మూ. నాత్ర శక్యం బలం జ్ఞాతుం తవ వా తస్య వాధికమ్, 89
ఆర్ద్రాం శుష్కమితి హ్యేతత్సుమహద్రాఘవాన్తరమ్.

ప్ర.అ. అత్ర =ఈ విషయమునందు, తవ =నీయొక్క, బలమ్ = బలము, అధికం వా=అధికమా, తస్య వా =అతని బల మధికమా అని,జ్ఞాతుమ్ =తెలిసికొనుటకు, న శక్యమ్ =శక్యము కాదు. రాఘవ =రామా! ఆర్ద్రామ్ =పచ్చిగా ఉన్నది, శుష్కమితి = ఎండిపోయినది అని, ఏతత్ =ఇది, సుమహత్ =చాల గొప్పదైన, అన్తరం హి= =భేదము కదా.

తా. రామా! పచ్చిగా ఉండుట, ఎండిపోవుట అనే దానిలో చాల భేద మున్నది గాన దీనిని పట్టి ఆతని బలము అధికమా! నీ బలము అధికమా అని తెలిసికొనుటకు శక్యము కాదు. 89

మూ. స ఏవ సంశయస్తాత తవ తస్య చ యద్బలమ్, 90
సాలమేకం వినిర్భిద్య భవేద్వ్యక్తిర్బలాబలే.

ప్ర.అ. తాత =తండ్రీ! తవ =నీయొక్క, తస్య చ =వానియొక్క , యత్ =ఏ, బలమ్ =బలమున్నదో దాని విషయమున, స ఏవ = అదే, సంశయః =సంశయ మున్నది. ఏకమ్ =ఒక, సాలమ్ = సాలవృక్షమును, వినిర్భిద్య =భేదించి, బలాబలే= బలాబలములయందు, వ్యక్తిః =స్పష్టత్వము, భవేత్ =అగును.

తా. రామా! మీ ఇద్దరి బలాబలములను గూర్చి వెనుకటి సందేహమే నాకు కలుగుచున్నది. ఒక్క సాలవృక్షమును భేదించినచో మీ బలాబలములు స్పష్ట మగును. 90

మూ. కృత్వైతత్కార్ముకం సజ్యం హస్తిహస్త మివాపరమ్, 91
ఆకర్ణపూర్ణమాయమ్య విసృజస్వ మహాశరమ్.

ప్ర.అ. అపరమ్ =మరియొక్క, హస్తిహస్తమివ =ఏనుగు తొండము వలె ఉన్న, ఏతత్ =ఈ, కార్ముకమ్ =ధనస్సును, సజ్యమ్= నారితో కూడినదానినిగా, కృత్వా =చేసి, ఆకర్ణపూర్ణమ్ =కర్ణము పర్యంతము పూర్ణమైన దానినిగా, ఆయమ్య =లాగి, మహాశరమ్ = గొప్ప బాణమును, విసృజస్వ =విడువుము.

తా. మరొక ఏనుగు తొండము వలె ఉన్న ఈ ధనస్సుకు నారి కట్టి, చెవివరకు లాగి మహాశరమును ప్రయోగించుము. 91

మూ. ఇమం హి సాలం ప్రహిత స్త్వయా శరో
న సంశయోఽత్రాస్తి విదారయిష్యతి,
అలం విమర్శేన మమ ప్రియం ధ్రువం
కురుష్వ రాజన్ ప్రతిశాపితో మయా. 92

ప్ర.అ. రాజన్ =రాజా! త్వయా =నీచేత, ప్రహితః = ప్రయోగింపబడిన, శరః =బాణము, ఇమం సాలమ్ =ఈ మద్దిచెట్టును, విదారయిష్యతి =చీల్చివేయగలదు. అత్ర =ఈ విషయమున, సంశయః =సంశయము, నాస్తి =లేదు. విమర్శేన

=ఆలోచించుటచేత, అలమ్ =చాలును. ధ్రువమ్ =నిశ్చయముగా, మమ = నాకు, ప్రియమ్ =ప్రియమును, కురుష్వ=చేయుము. మయా =నాచేత, ప్రతిశాపితః =ఒట్టు పెట్టబడినావు.

తా. రాజా! నీవు ప్రయోగించిన బాణము తప్పక ఈ సాలవృక్షమును చీల్చివేయగలదు; సంశయము లేదు; ఆలోచించకుము. నాకు ప్రియమైన కార్యమును తప్పక చేయుము. నామీద ఒట్టు పెట్టి ప్రార్థించుచున్నాను. 92

మూ. యథా హి తేజస్సు పరః సదా రవి
ర్యథా హి శైలో హిమవాన్మహాద్రిషు,
యథా చతుష్పాత్సు చ కేసరీ వర
స్తథా నరాణామపి విక్రమే వరః. 93

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే కిష్కిన్ధాకాణ్డే
ఏకాదశః పరః.

ప్ర.అ. తేజస్సు =తేజస్సులలో, రవిః= సూర్యుడు, యథా = ఎట్లు, వరః =శ్రేష్ఠుడో, మహాద్రిషు =మహాపర్వతములలో, హిమవాన్ శైలః =హిమవత్పర్వతము, యథా=ఎట్లు శ్రేష్ఠమో, చతుష్పాత్సు = నాలుగు పాదములు కల జంతువులలో, కేసరీ =సింహము, యథా = ఎట్లు, వరః =శ్రేష్ఠమో, తథా=అట్లు, నరాణామ్ = మనుష్యులలో, విక్రమే =పరాక్రమమునందు, వరః =శ్రేష్ఠుడవు, అసి =అయి ఉన్నావు.

తా. తేజస్సులలో సూర్యుడు ఎట్లు శ్రేష్ఠుడో, మహాపర్వతములలో హిమవత్పర్వతము ఎట్లు శ్రేష్ఠమో, నాలుగు పాదములు గల జంతువులలో సింహము ఎట్లు శ్రేష్ఠమో , నీవు కూడ, పరాక్రమముచేత, మనుష్యులలో శ్రేష్ఠుడవు. 93

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో
ఏకాదశసర్గ సమాప్తము.

అథ ద్వాదశః సర్గః

[రాముడు ఏడు సాలవృక్షములను భేదించుట, సుగ్రీవుడు కిష్కింధకు వెళ్ళి వాలిని యుద్ధానికి పిలచుట; యుద్ధములో ఓడిపోయి సుగ్రీవుడు మతంగవనమునకు పారిపోవుట, రాముడు అతనిని ఓదార్చి, అతని మెడలో గుర్తు కోసమై గజపుష్పమాలను కట్టించి, మరల అతనిని యుద్ధముకొరకు పంపుట.]

మూ. ఏతచ్చ వచనం శ్రుత్వా సుగ్రీవస్య సుభాషితమ్,
ప్రత్యయార్థం మహాతేజా రామో జగ్రాహ కార్ముకమ్. 1

ప్ర.అ. మహాతేజాః=గొప్పతేజస్సుగల, రామః = రాముడు, సుగ్రీవస్య =సుగ్రీవునియొక్క, సుభాషితమ్ =బాగుగా పలకబడిన, ఏతత్ =ఈ, వచనమ్ =వచనమును, శ్రుత్వా =విని, ప్రత్యయార్థమ్=అతనికి విశ్వాసము కొరకై, కార్ముకమ్ = ధనస్సును, జగ్రాహ =గ్రహించెను.

తా. గొప్ప తేజస్సు గల రాముడు, సుగ్రీవుడు చక్కగా పలికిన మాటలను విని, అతనికి నమ్మకము కలిగించుటకై ధనస్సును గ్రహించెను. 1

మూ. స గృహీత్వా ధనుర్ఘోరం శరమేకం చ మానదః,
సాలముద్దిశ్య చిక్షేప పూరయన్ జ్యారవైర్దిశః. 2

ప్ర.అ. మానదః =గౌరవమును ఇచ్చు, సః =ఆ రాముడు, ఘోరమ్ =భయంకరమైన, ధనుః =ధనస్సును, గృహీత్వా =గ్రహించి, జ్యారవైః =నారియొక్క ధ్వనులచేత, దిశః =దిక్కులను, పూరయన్ =నింపుచు, సాలమ్ =సాలవృక్షమును, ఉద్దిశ్య =ఉద్దేశించి, ఏకమ్ =ఒక, శరమ్ =ధనస్సును, చిక్షేప =ప్రయోగించెను.

తా. గౌరవమును సంరక్షించు ఆ రాముడు భయంకరమైన ధనస్సును గ్రహించి, నారి ధ్వనులతో దిక్కులను నింపుచు, ఒక బాణమును సాలవృక్షముపై ప్రయోగించెను. 2

మూ. స విసృష్టో బలవతా బాణః స్వర్ణపరిష్కృతః,
భిత్త్వా సాలాన్ గిరిప్రస్థం సప్త భూమిం వివేశ హ. 3

ప్ర.అ. బలవతా =బలము గల రాముని చేత, విసృష్టః =విడవబడిన, స్వర్ణపరిష్కృతః =బంగారముచేత పరిష్కరింపబడిన, సః బాణః =ఆ బాణము, సప్త =ఏడు, సాలాన్ =సాలవృక్షములను, గిరిప్రస్థమ్ =పర్వతముయొక్క చరియను, భిత్త్వా =భేదించి, భూమిమ్ = భూమిని, వివేశ హ =ప్రవేశించెను.

తా. మహాబలశాలి యైన రాముడు ప్రయోగించిన ఆ బాణము ఏడు సాలవృక్షములను, పర్వతపు చరియను భేదించి, భూమిలో ప్రవేశించెను. 3

మూ. సాయకస్తు ముహూర్తేన సాలాన్ భిత్త్వా మహాజవః,
నిష్పత్య చ పునస్తూణం తమేవ ప్రవివేశ హ. 4

ప్ర.అ. మహాజవః =గొప్ప వేగము గల, సాయకస్తు =బాణమైతే, ముహూర్తేన =ముహూర్తకాలములో, సాలాన్ =సాలవృక్షములను, భిత్త్వా =భేదించి, నిష్పత్య = బైటకువచ్చి, తమ్ = ఆ , తూణమేవ =అంబులపాదినే, పునః =మరల, ప్రవివేశ హ = ప్రవేశించెను.

తా. మహావేగము గల ఆ బాణము క్షణకాలములో ఆ సాలవృక్షములను భేదించి, పైకి వచ్చి, మరల ఆ అంబులపాదిలోనికే ప్రవేశించెను. 4

మూ. తాన్ దృష్ట్వా సప్త నిర్భిన్నాన్ సాలాన్వానరపుఙ్గవః,
రామస్య శరవేగేన విస్మయం పరమం గతః. 5

ప్ర.అ. వానరపుఙ్గవః= వానరశ్రేష్ఠుడు, నిర్భిన్నాన్=భేదింపబడిన, తాన్ =ఆ, సప్త=ఏడు, సాలాన్=సాలవృక్షములను, దృష్ట్వా= చూచి, రామస్య=రాముని యొక్క, శరవేగేన=బాణవేగముచేత, పరమమ్ =గొప్ప, విస్మయమ్=ఆశ్చర్యమును, గతః=పొందెను.

తా. సుగ్రీవుడు ఆ విధముగ భేదింపబడిన ఆ ఏడు సాలవృక్షములను చూచి రాముని శరవేగమునకు చాల ఆశ్చర్యపడెను. 5

మూ. స మూర్ధ్నా న్యపతద్భూమౌ ప్రలమ్బీకృతభూషణః,
సుగ్రీవః పరమప్రీతో రాఘవాయ కృతాఞ్జలిః. 6

ప్ర.అ. పరమప్రీతః=చాలా సంతోషించిన, సః సుగ్రీవః=ఆ సుగ్రీవుడు, రాఘవాయ=రామునకు, కృతాఞ్జలిః=చేయబడిన దోసిలికలవాడై, ప్రలమ్బీకృత భూషణః=వ్రేలాడు నట్లు చేయబడిన అలంకారములు గలవాడై, మూర్ధ్నా=శిరస్సుతో, భూమౌ=భూమియందు, న్యపతత్= పడెను.

తా. చాలా సంతోషించిన ఆ సుగ్రీవుడు రామునకు అంజలి ఘటించి, హారాద్యలంకారములు వ్రేలాడు నట్లు శిరస్సు నేలకు తగులునట్లుగా వంగి నమస్కరించెను. 6

మూ. ఇదం చోవాచ ధర్మజ్ఞం కర్మణా తేన హర్షితః,
రామం సర్వాస్త్రవిదుషాం శ్రేష్ఠం శూరమవస్థితమ్. 7

ప్ర.అ. తేన=ఆ, కర్మణా=కర్మచేత, హర్షితః= సంతోషింపచేయబడిన ఆ సుగ్రీవుడు, ధర్మజ్ఞమ్=ధర్మము లెరిగినవాడు, సర్వాస్త్రవిదుషామ్=సకలాస్త్రములను

ఎరిగినవారిలో, శ్రేష్ఠమ్ =శ్రేష్ఠుడు, శూరమ్=శూరుడు, అవస్థితమ్=అక్కడ నిలిచి ఉన్నవాడూ అయిన, రామమ్=రాముని గూర్చి, ఇదమ్=ఈ వాక్యమును, ఉవాచ చ=పలికెను కూడ.

తా. రాముడు చేసిన ఆ పనికి సంతోషించిన సుగ్రీవుడు, ధర్మములు తెలిసినవాడు, అస్త్రవేత్త లందరిలో శ్రేష్ఠుడు, శూరుడూ అయిన, అక్కడ నిలచి యున్న రామునితో ఇట్లు పలికెను. 7

మూ. సేన్ద్రానపి సురాన్ సర్వాంస్త్వం బాణైః పురుషర్షభ,
సమర్థః సమరే హన్తుం కిం పున ర్వాలినం ప్రభో. 8

ప్ర.అ. పురుషర్షభ=పురుషులలో శ్రేష్ఠుడా! ప్రభో=ఓ! ప్రభూ! త్వమ్= నీవు, సమరే=యుద్ధమునందు, సేన్ద్రాన్=ఇంద్రునితో కూడిన, సర్వాన్ =సమస్తమైన, సురాన్ అపి=దేవతలను కూడ, హన్తుమ్ =చంపుటకు, సమర్థః=సమర్థుడవు. వాలినమ్=వాలిని, కిం పునః=చెప్పనేల?

తా. పురుషులలో శ్రేష్ఠుడ వైన రామా! నీవు బాణములచే, ఇంద్రునితో సహా, దేవతల నందరిని యుద్ధములో సంహరించుటకు సమర్థుడవు. వాలిమాట చెప్పవలెనా? 8

మూ. యేన సప్త మహాసాలా గిరిర్భూమిశ్చ దారితాః,
బాణేనైకేన కాకుత్థ్స స్తాతా తే కో రణాగ్రతః. 9

ప్ర.అ. కాకుత్థ్స=రామా! యేన=ఏ నీచేత, ఏకేన=ఒక్క, బాణేన =బాణముచేత, సప్త=ఏడు, మహాసాలాః=గొప్ప సాలవృక్షములు, గిరిః=పర్వతము, భూమిశ్చ=భూమీ కూడ, దారితాః =చీల్చివేయబడినవో, తే=అట్టి నీకు, రణాగ్రతః= రణాగ్రమునందు, కః=ఎవడు, స్థాతా=నిలవగలవాడు?

తా. రామా! నీవు ఒక్క బాణముచేత ఏడు మహాసాలవృక్షములను, పర్వతమును, భూమిని కూడ చీల్చివేసినావు. అట్టి నీముందు రణములో ఎవడు నిలబడగలడు? 9

మూ. అద్య మే విగతః శోకః ప్రీతిరద్య పరా మమ,
సుహృదం త్వాం సమాసాద్య మహేన్ద్రవరుణోపమమ్. 10

ప్ర.అ. అద్య=ఇప్పుడు, మహేన్ద్రవరుణోపమమ్=మహేంద్రునితోను వరుణుని తోను సమానుడవైన, త్వామ్=నిన్ను, సుహృదమ్= మిత్రునిగా, సమాసాద్య=పొంది, మే=నాయొక్క, శోకః= శోకము, విగతః=పోయినది. అద్య=ఇపుడు, మమ=నాకు, పరా =అత్యధికమైన, ప్రీతిః=సంతోషము కలిగినది.

తా. దేవేంద్రునితోను, వరుణునితోను సమానుడవైన నీవు ఈనాడు మిత్రుడుగా లభించుటచే నా శోకము పోయినది. అధికమైన ఆనందము

కలిగినది. 10

మూ. తమద్యైవ ప్రియార్థం మే వైరిణం భ్రాతృరూపిణమ్,
వాలినం జహి కాకుత్థ్స మయా బద్ధోఽయమఞ్జలిః. 11

ప్ర.అ. కాకుత్థ్స=రామా! మే=నాయొక్క, భ్రాతృరూపిణమ్= సోదరుని రూపము గల, వైరిణమ్=శత్రువైన, తం వాలినమ్=ఆ వాలిని, అద్యైవ=ఇప్పుడే, ప్రియార్థమ్=నాకు ప్రియము చేకూర్చుటకు, జహి=చంపుము. మయా=నాచేత, అయమ్=ఈ, అఞ్జలిః=దోసిలి, బద్ధః=కట్టబడినది.

తా. రామా! నేను దోసిలి కట్టి ప్రార్థించుచున్నాను. నా సోదరరూపములో ఉన్న శత్రువైన వాలిని, నాకు ప్రియము చేకూ ్చటకై ఇప్పుడే చంపివేయుము.

మూ. తతో రామః పరిష్వజ్య సుగ్రీవం ప్రియదర్శనమ్,
ప్రత్యువాచ మహాప్రాజ్ఞో లక్ష్మణానుగతం వచః. 12

ప్ర.అ. తతః=అటుపిమ్మట, మహాప్రాజ్ఞః=ా బుద్ధిగల, రామః= రాముడు, ప్రియదర్శనమ్=ప్రియమైన దర్శనము గలవాడు, లక్ష్మణానుగతమ్=లక్ష్మణునితో సమానుడు అయిన, సుగ్రీవమ్ =సుగ్రీవుని, పరిష్వజ్య=కౌగలించుకొని, వచః=వాక్యమును, ప్రత్యువాచ=తిరిగి పలికెను.

తా. పిమ్మట గొప్ప బుద్ధిగల రాముడు చూచువారికి ఆనందమును కలిగించువాడు, స్నేహముచేత లక్ష్మణునితో సమానుడు అయిన ఆ సుగ్రీవుని కౌగలించుకొని ఈ విధముగ ప్రత్యుత్తర మిచ్చెను. 12

మూ. అస్మాద్గచ్ఛామ కిష్కిన్ధాం క్షిప్రం గచ్ఛ త్వమగ్రతః,
గత్వా చాహ్వాయ సుగ్రీవ వాలినం భ్రాతృగన్ధినమ్. 13

ప్ర.అ. సుగ్రీవ=సుగ్రీవుడా! క్షిప్రమ్=శీఘ్రముగా, కిష్కిన్ధామ్= కిష్కింధను గూర్చి, గచ్ఛామ=వెళ్లెదము. త్వమ్=నీవు, క్షిప్రమ్= శీఘ్రముగా, అగ్రతః=ముందు, గచ్ఛ=నడువుము. గత్వా= వెళ్లి, భ్రాతృగన్ధినమ్=సోదరుడనే గంధము (పేరు మాత్రము) గల, వాలినమ్ =వాలిని, ఆహ్వాయ=యుద్ధమునకు పిలువుము.

తా. సుగ్రీవా! ఇక్కడినుండి శీఘ్రముగా కిష్కింధకు వెళ్లెదము. నీవు ముందు నడువుము. నీవు వెళ్లి పేరుకు మాత్రము సోదరుడైన వాలిని యుద్ధానికై పిలువుము. 13

మూ. సర్వే తే త్వరితం గత్వా కిష్కిన్ధాం వాలినః పురీమ్,
వృక్షైరాత్మాన మావృత్య హ్యతిష్ఠన్ గహనే వనే. 14

ప్ర.అ. తే సర్వే=వారందరూ, వాలినః=వాలియొక్క, పురీమ్= పట్టణమైన, కిష్కిన్ధామ్=కిష్కింధను గూర్చి, త్వరితమ్=శీఘ్రముగా, గత్వా=వెళ్లి,

గహనే=దట్టమైన, వనే=వనమునందు, వృక్షైః= వృక్షములచేత, ఆత్మానమ్=తమను, ఆవృత్య=కప్పికొని, అతిష్ఠన్= ఉండిరి.

తా. వారందరు వాలి నగరమైన కిష్కింధకు శీఘ్రముగా వెళ్లి, దట్టమైన అడవిలో చెట్ల వెనుక దాగి ఉండిరి. 14

మూ. సుగ్రీవో వ్యనదద్ఘోరం వాలినో హ్వానకారణాత్,
గాఢం పరిహితో వేగాన్నాదైర్భిన్దన్నివామ్బరమ్. 15

ప్ర.అ. సుగ్రీవః=సుగ్రీవుడు, గాఢమ్=గట్టిగా, పరిహితః= వస్త్రమును బిగించినవాడై, వేగాత్=వేగమువలన, నాదైః= ధ్వనులచేత, అమ్బరమ్= ఆకాశమును, భిన్దన్నివ = బ్రద్దలుకొట్టుచున్నవాడువలె, వాలినః =వాలియొక్క, హ్వానకారణాత్ =పిలచుట అను కారణమువలన, ఘోరమ్=ఘోరముగా, వ్యనదత్=ధ్వనిచేసెను.

తా. సుగ్రీవుడు వస్త్రము గట్టిగా బిగించి, వేగముగా ధ్వనిచేత ఆకాశమును బ్రద్దలు కొట్టుచున్నాడా అన్నట్లు వాలిని యుద్ధమునకు పిలుచుచు ఘోరముగా ధ్వని చేసెను. 15

మూ. తం శ్రుత్వా నినదం భ్రాతుః క్రుద్ధో వాలీ మహాబలః,
నిష్పపాత సుసంరబ్ధో భాస్కరోఽస్తతటాదివ. 16

ప్ర.అ. మహాబలః=గొప్ప బలము గల, వాలీ=వాలి, భ్రాతుః= సోదరుని యొక్క, తం నినదమ్=ఆ ధ్వనిని, శ్రుత్వా=విని, క్రుద్ధః= కోపించినవాడై, సుసంరబ్ధః=చాల తొందరతో కూడినవాడై, అస్తతటాత్= అస్తాద్రితటము నుండి, భాస్కరః యథా=సూర్యుడువలె, నిష్పపాత= బైటకు వచ్చెను.

తా. మహాబలశాలియైన వాలి, సోదరుడైన సుగ్రీవుడు చేయుచున్న ఆ ధ్వనిని విని, చాల కోపించి, అస్తాద్రితటమునుండి సూర్యుడు వలె, చాల తొందరగా బైటకు వచ్చెను.

వి. సూర్యుడు అస్తాద్రినుండి బైటకు వచ్చినట్లు అనే ఉపమానము బాగా లేదు. అస్తాద్రి చేరిన సూర్యుడు క్రిందికే పోవును గాని పైకి ఎట్లు వచ్చును? వాలి మరణించనున్నాడు గాన అట్టి ఉపమానము చెప్పబడిన దని కొందరి సమర్థనము కూడ యుక్తము కాదు. అభిప్రాయం ఏదైనా ఉపమానం కుదురుట లేదు కదా? మొదట బైటకు వచ్చినపుడు వాలి మరణించలేదు కూడ. అందుచేత తోయదాదివ భాస్కరః "(మేఘమునుండి సూర్యుడు వలె) అను ప్రాచ్యపాఠములోని ఉపమానము బాగున్నది. 16

మూ. తతః సుతుములం యుద్ధం వాలిసుగ్రీవయోరభూత్,
గగనే గ్రహయోర్ఘోరం బుధాఙ్గారకయోరివ. 17

ప్ర.అ. తతః=అటుపిమ్మట, వాలిసుగ్రీవయోః=వాలిసుగ్రీవులకు, గగనే

=ఆకాశమునందు, బుధాఙ్గారకయోఃబుధుడు అంగారకుడు అను, గ్రహయో రివ=గ్రహములకు వలె, సుతుములమ్=చాల తీవ్రమైన, యుద్ధమ్=యుద్ధము, అభూత్=ఆయెను.

తా. పిమ్మట, ఆకాశమునందు బుధాంగారకగ్రహముల మధ్య జరిగి నట్లు వాలిసుగ్రీవుల మధ్య చాల తీవ్రమైన యుద్ధము జరిగెను. 17

మూ. తలైరశనికల్పైశ్చ వజ్రకల్పైశ్చ ముష్టిభిః,
జఘ్నతుః సమరే ఽన్యోన్యం భ్రాతరౌ క్రోధమూర్ఛితౌ. 18

ప్ర.అ. క్రోధమూర్ఛితౌ=క్రోధముతో నిండిన, భ్రాతరౌ=ఆ సోదరులు, అశనికల్పైఃపిడుగులతో సమానములైన, తలైఃఅరచేతి దెబ్బలతోను, వజ్ర కల్పైఃవజ్రముతో సమానమైన, ముష్టిభిఃగ్రుద్దులతోను, సమరే=యుద్ధమునందు, అన్యోన్యమ్=పరస్పరము, జఘ్నతుఃకొట్టుకొనిరి.

తా. క్రోధముతో నిండిన ఆ సోదరు లిద్దరూ పిడుగుల వంటి అరచేతి చరుపుల తోను, వజ్రాయుధము దెబ్బ వంటి గ్రుద్దులతోను ఒకరినొకరు కొట్టిరి.

మూ. తతో రామో ధనుష్పాణిస్తావుభౌ సముదైక్షత,
అన్యోన్యసదృశౌ వీరావుభౌ దేవావివాశ్వినౌ. 19

ప్ర.అ తతఃఅటు పిమ్మట, ధనుష్పాణిఃధనస్సు హస్తమునందు గల, రామఃరాముడు, దేవౌ=దేవతలైన, అశ్వినౌ ఇవ=అశ్వినుల వలె, అన్యోన్యస దృశౌ=పరస్పరము సమానులుగా ఉన్న, తౌ= ఆ, ఉభౌ=ఇద్దరు, వీరౌ=వీరులను, సముదైక్షత=చూచెను.

తా. పిమ్మట ధనస్సు చేతిలో ధరించిన రాముడు ఆ అన్నదమ్ము లిద్దరూ, అశ్వినీదేవతల వలె పరస్పరము పోలిక గలిగి ఉన్నట్లు చూచెను. 19

మూ. యన్నావగచ్ఛత్సుగ్రీవం వాలినం వాపి రాఘవః,
తతో న కృతవాన్ బుద్ధిం మోక్తుమన్తకరం శరమ్. 20

ప్ర.అ. రాఘవఃరాముడు, సుగ్రీవమ్ =సుగ్రీవుని, వాలినం వాపి= వాలినీ, యత్ =ఏ కారణమువలన, నావగచ్ఛత్ =తెలిసికొన లేదో, తతః =అందువలన, అన్తకరమ్= మరణమును కలిగించే, శరమ్ = బాణమును, మోక్తుమ్=విడచుటకు, బుద్ధిమ్ =బుద్ధిని, న కృతవాన్ =చేయలేదు.

తా. వారిలో సుగ్రీవు డెవరో వాలి యెవరో గుర్తించలేక పోవుటచేత రాముడు, ప్రాణాంతకరమైన బాణమును ప్రయోగించుటకు ఇష్టపడలేదు. 20

మూ. ఏతస్మిన్నన్తరే భగ్నః సుగ్రీవస్తేన వాలినా,
అపశ్యన్ రాఘవం నాథమృష్యమూకం ప్రదుద్రువే. 21

ప్ర.అ. ఏతస్మిన్ అంతరే = ఈ మధ్యలో, తేన వాలినా =ఆ వాలిచేత, భగ్నః =ఓడింపబడినవాడై, సుగ్రీవః =సుగ్రీవుడు, నాథమ్ = రక్షకుడైన, రాఘవమ్ =రాముని, అపశ్యన్=చూడనివాడై, ఋష్యమూకమ్ =ఋష్యమూకపర్వతమును గూర్చి, ప్రదుద్రువే = పారిపోయెను.

తా. ఇంతలో సుగ్రీవుడు ఆ వాలి చేతిలో ఓడిపోయి, తనను రక్షించుటకు వచ్చిన రాముడు కనబడకపోవుటచే ఋష్యమూకపర్వతమునకు పారిపోయెను. 21

మూ. క్లాన్తో రుధిరసిక్తాఙ్గః ప్రహారైర్జర్జరీకృతః,
వాలినాభిద్రుతః క్రోధాత్ ప్రవివేశ మహావనమ్. 22

ప్ర.అ. వాలినా=వాలిచేత, క్రోధాత్=కోపమువలన, అభిద్రుతః=ఎదిరింపబడినవాడై, క్లాన్తః=అలసిపోయినవాడు, రుధిరసిక్తాఙ్గః=రక్తముచేత తడపబడిన శరీరము కలవాడు, ప్రహారైః= దెబ్బలచేత, జర్జరీకృతః=శిథిలముగా చేయబడినవాడు అయిన ఆ సుగ్రీవుడు, మహావనమ్=మహావనమును, ప్రవివేశ=ప్రవేశించెను.

తా. వాలి కోపముతో ఎదుర్కొని యుద్ధము చేయగా సుగ్రీవుడు అలసిపోయెను. శరీర మంతా రక్తముతో తడిసిపోయెను. దెబ్బలకు ఆతని శరీరము శిథిలమై పోయెను. ఇట్టి స్థితిలో ఆ సుగ్రీవుడు మహావనములోనికి ప్రవేశించెను. 22

మూ. తం ప్రవిష్టం వనం దృష్ట్వా వాలీ శాపభయాత్తతః,
ముక్తో హ్యసి త్వ మిత్యుక్త్వా స నివృత్తో మహాబలః. 23

ప్ర.అ. వనమ్=వనమును, ప్రవిష్టమ్=ప్రవేశించిన,తమ్=ఆ సుగ్రీవుని, దృష్ట్వా=చూచి, మహాబలః=గొప్ప బలము గల, సః వాలీ=ఆ వాలి, త్వమ్=నీవు, ముక్తః అసి హి=విడవబడితివి కదా, ఇతి=అని, ఉక్త్వా=పలికి, శాపభయాత్=శాపభయమువలన, తతః=అక్కడినుండి, నివృత్తః=మరలిపోయినాడు.

తా. మహాబలశాలి యైన వాలి అరణ్యములో ప్రవేశించిన ఆ సుగ్రీవుని చూచి, "ఇప్పుడు విడువబడితివిలే"అని పలుకుచు, శాపభయమువలన, అక్కడినుండియే తిరిగి వెళ్లిపోయెను. 23

మూ. రాఘవోఽపి సహ భ్రాత్రా సహ చైవ హనూమతా,
తదేవ వనమాగచ్ఛత్సుగ్రీవో యత్ర వానరః. 24

ప్ర అ. రాఘవోఽపి=రాముడు కూడ, భ్రాత్రా సహ=సోదరునితో కూడ, హనూమతా చ సహ=హనుమంతునితో కూడ, వానరః= వానరుడైన, సుగ్రీవః= సుగ్రీవుడు, యత్ర=ఎక్కడ ఉండెనో, తత్=ఆ, వనమేవ=వనమునే గూర్చి, ఆగచ్ఛత్=వచ్చెను.

తా. రాముడు కూడ సోదరునితోను, హనుమంతునితోను కలిసి, వానరుడైన సుగ్రీవుడు ఉన్న వనమునకే వచ్చెను. 24

మూ. తం పమీక్ష్యాగతం రామం సుగ్రీవః సహలక్ష్మణమ్,
హ్రీమాన్ దీనమువాచేదం వసుధామవలోకయన్ . 25

ప్ర.అ.సుగ్రీవః=సుగ్రీవుడు, ఆగతమ్=వచ్చిన, సహలక్ష్మణమ్= లక్ష్మణునితో కూడిన, తం రామమ్=ఆ రాముని, దృష్ట్వా=చూచి, హ్రీమాన్=సిగ్గు గలవాడై, వసుధామ్=భూమిని, అవలోకయన్= చూచుచు, దీనమ్=దీనముగా, ఇదమ్=ఈ వాక్యమును, ఉవాచ= పలికెను.

తా. సుగ్రీవుడు, లక్ష్మణసహితుడై వచ్చిన రాముని చూచి, సిగ్గుపడుచు, నేలవైపు చూచుచు, దీనముగా ఇట్లు పలికెను. 25

మూ. ఆహ్వాయస్వేతి మాముక్త్వా దర్శయిత్వా చ విక్రమమ్,
వైరిణా ఘాతయిత్వా చ కిమిదానీం త్వయా కృతమ్. 26

ప్ర.అ. ఆహ్వాయస్వ=యుద్ధానికి పిలువుము, ఇతి=అని, మామ్= నన్ను గూర్చి, ఉక్త్వా=పలికి, విక్రమమ్=పరాక్రమమును, దర్శయిత్వా=చూపి, వైరిణా=శత్రువుచేత, ఘాతయిత్వా= కొట్టించి, త్వయా=నీచేత, ఇదానీమ్=ఇప్పుడు, కిం కృతమ్= ఏమి చేయబడినది!

తా. శత్రువును యుద్ధానికి పిలువుము అని చెప్పి, పరాక్రమము చూపి నమ్మకము కలిగించి, నన్ను శత్రువుచేత కొట్టించినావు! నీ విట్లు ఎందుకు చేసినావు? 26

మూ. తామేవ వేలాం వక్తవ్యం త్వయా రాఘవ తత్త్వతః,
వాలినం న నిహన్మీతి తతో నాహమితో వ్రజే. 27

ప్ర.అ. రాఘవ=రామా! తాం వేలామేవ=ఆ సమయమునందే, త్వయా= నీచేత, వాలినమ్=వాలిని, న నిహన్మి=చంపను, ఇతి=అని, తత్త్వతః=యథార్థముగా, వక్తవ్యమ్=చెప్పదగినది. తతః= అటుపిమ్మట, అహమ్=నేను, ఇతః=ఇక్కడినుండి, న వ్రజే= వెళ్లి ఉండెడివాడను కాను.

తా. రామా! "నేను వాలిని చంపను" అని నీవు అప్పుడే నాతో యథార్థముగా చెప్పి ఉన్నచో నేను ఇక్కడినుండి వెళ్ళేవాడను గాను కదా?

మూ. తస్య చైవం బ్రువాణస్య సుగ్రీవస్య మహాత్మనః,
కరుణం దీనయా వాచా రాఘవః పున రబ్రవీత్ . 28

ప్ర.అ. మహాత్మనః=మహాత్ముడైన, తస్య సుగ్రీవస్య=ఆ సుగ్రీవుడు, దీనయా= దీనమైన, వాచా=వాక్కుతో, కరుణమ్=జాలిగా, ఏవమ్= ఇట్లు, బ్రువాణస్య=పలు

కుచుండగా, రాఘవః=రాముడు, పునఃమరల, అబ్రవీత్=పలికెను.

తా. మహాత్ముడైన ఆ సుగ్రీవుడు దీనమైన వాక్కుతో, జాలి కలుగునట్లు ఇట్లు పలుకగా విని రాముడు ఇట్లు అనెను. 28

మూ. సుగ్రీవ శ్రూయతాం తాత క్రోధశ్చ వ్యపనీయతామ్,
కారణం యేన బాణోఽయం న మయా న విసర్జితః. 29

ప్ర.అ. తాత=తండ్రీ! సుగ్రీవ=సుగ్రీవుడా! యేన=ఏ కారణముచేత, సఃఅయమ్=అట్టి ఈ, బాణఃబాణము, మయా=నాచేత, న విసర్జితఃవిడువబడలేదో, కారణమ్=కారణము, శ్రూయతామ్= వినబడుగాక. క్రోధఃకోపము, వ్యపనీయతాంచ=తొలగింపబడుగాక.

తా. నాయనా! సుగ్రీవా! నేను ఏ కారణముచేత ఈ బాణమును ప్రయోగించలేదో వినుము. కోపమును విడిచిపెట్టుము. 29

మూ. అలంకారేణ వేషేణ ప్రమాణేన గతేన చ,
త్వం చ వాలీ చ సుగ్రీవ సదృశౌ స్థః పరస్పరమ్. 30

ప్ర.అ. సుగ్రీవ=సుగ్రీవుడా! అలంకారేణ=అలంకారముచేతను, వేషేణ=వేషముచేతను, ప్రమాణేన=ప్రమాణముచేతను, గతేన చ= నడకచేతను, త్వం చ=నీవు, వాలీ చ=వాలీ, పరస్పరమ్= పరస్పరము, సదృశౌ=సమానులుగా, స్థఃఉన్నారు.

తా. సుగ్రీవుడా! అలంకారములోను, వేషములోను, ప్రమాణము (లావు పొడవుల) లోను నీవూ వాలీ కూడ ఒకే విధముగా ఉన్నారు. 30

మూ. స్వరేణ వర్చసా చైవ ప్రేక్షితేన చ వానర,
విక్రమేణ చ వాక్యైశ్చ వ్యక్తిం వాం నోపలక్షయే. 31

ప్ర.అ. వానర=సుగ్రీవుడా! స్వరేణ=కంఠస్వరముచేత, వర్చసా చైవ= తేజస్సుచేత, ప్రేక్షితేన=చూపుచేత, విక్రమేణ చ=పరాక్రమము చేత, వాక్యైశ్చ=వాక్యములచేత, వామ్=మీయొక్క, వ్యక్తిమ్= భేదమును, నోపలక్షయే=చూడను.

తా. సుగ్రీవుడా! కంఠస్వరములో గాని, తేజస్సులో గాని, చూపులో గాని, పరాక్రమములో గాని, మాటలలో గాని మీ ఇద్దరికీ భేద మేమీ నాకు కనబడలేదు.

మూ. తతోఽహం రూపసాదృశ్యాన్మోహితో వానరోత్తమ,
నోత్సృజామి మహావేగం శరం శత్రునిబర్హణమ్. 32

ప్ర.అ. వానరోత్తమ=వానరశ్రేష్ఠుడా! తతఃఆ కారణమువలన, రూపసాదృశ్యాత్=రూపముయొక్క సామ్యమువలన, మోహితఃమోహింపబడిన, అహమ్=నేను, మహావేగమ్=గొప్పవేగము గలది, శత్రునిబర్హణమ్=శత్రువులను చంపేదీ అయిన,

శరమ్=బాణమును, నోత్సృజామి=విడవలేదు.

తా. వానరశ్రేష్ఠుడా! మీ రూపములు ఒకే విధముగా ఉండుటవలన భ్రాంతి చెందిన నేను, మహావేగము గల, శత్రుసంహారక మైన బాణమును విడువలేదు. 32

మూ. జీవితాన్తకరం ఘోరం సాదృశ్యాత్తు విశఙ్కితః,
మూలఘాతో న వౌ స్యాద్ధి ద్వయోరితి కృతో మయా. 33

ప్ర.అ. సాదృశ్యాత్=సాదృశ్యమువలన, విశఙ్కితః=శంకితుడనై, జీవితాన్తక రమ్=జీవితమునకు అంతమును చేయు, ఘోరమ్= భయంకరమైన బాణమును (విడువలేదు). నౌ=మనకు, ద్వయోః= ఇద్దరికీ, మూలఘాతః=మూలఘాతము, స్యాద్ధి=అగును కదా. అందుచేత, మయా=నాచేత, న కృతః= చేయబడలేదు.

తా. మీ పోలికవలన శంకించినవాడనై ప్రాణాంతకమైన భయంకరమైన బాణమును విడువలేదు. మన కిద్దరకీ సమూలముగా వినాశము కలుగు నని నేను అట్లు చేయలేదు. 33

మూ. త్వయి వీర విపన్నే హి అజ్ఞానాల్లాఘవాన్మయా,
మౌఢ్యం చ మమ బాల్యం చ ఖ్యాపితం స్యాత్కపీశ్వర. 34

ప్ర.అ. వీర=వీరుడా! కపీశ్వర=వానరప్రభువైన సుగ్రీవుడా! అజ్ఞానాత్ =నా అజ్ఞానమువల్ల, లాఘవాత్=నా తేలికబుద్ధివల్ల, త్వయి= నీవు, విపన్నే=ఆపద చెందినవాడ వగుచుండగా, మయా=నాచేత, మమ =నాయొక్క, మౌఢ్యం చ=మూఢత్వము, బాల్యం చ= అజ్ఞానము, ఖ్యాపితమ్=ప్రసిద్ధము చేయబడినది, స్యాత్=అగును.

తా. వీరుడవైన సుగ్రీవుడా! నా అజ్ఞానమువల్లా, తేలిక బుద్ధివల్లా నీవు ఆపద చెందినచో నేను నా మూఢత్వమును, అజ్ఞానమును చాటుకొన్నవాడ నగుదును. 34

మూ. దత్తాభయవధో నామ పాతకం మహదుచ్యతే.
అహం చ లక్ష్మణశ్చైవ సీతా చ వరవర్ణినీ, 35
త్వదధీనా వయం సర్వే వనేఽస్మిఞ్ శరణం భవాన్.

ప్ర.అ. దత్తాభయవధో నామ=ఇవ్వబడిన అభయము గలవాని వధ అనగా, మహత్=గొప్ప, పాతకమ్=పాపముగా, ఉచ్యతే= చెప్పబడుచున్నది. అహం చ=నేను, లక్ష్మణశ్చైవ=లక్ష్మణుడు, వరవర్ణినీ=ఉత్తమమైన శరీరచ్ఛాయ గల, సీతా చ=సీత, వయం సర్వే=మే మందరమూ, త్వదధీనాః=నీ అధీనులము. అస్మిన్=ఈ, వనే=వనమునందు, భవాన్=నీవు, శరణమ్=రక్షకుడవు.

తా. అభయ మిచ్చినవారిని చంపుట మహాపాతకము. నేను, లక్ష్మణుడు, ఉత్తమమైన శరీరకాంతి గల సీత, మేమందరమూ నీ అధీనులము. ఈ అరణ్యములో నీవే మాకు రక్షకుడవు. 35

మూ. తస్మాద్యుధ్యస్వ భూయస్త్వం మా మా శఙ్కీశ్చ వానర. 36
ఏతన్ముహూర్తే తు మయా పశ్య వాలినమాహవే,
నిరస్తమిషుణైకేన చేష్టమానం మహీతలే. 37

ప్ర.అ. వానర=సుగ్రీవుడా! తస్మాత్=ఆ కారణమువలన, త్వమ్=నీవు, భూయఃమరల, యుధ్యస్వ=యుద్ధముచేయుము. మా= నన్ను, మా శఙ్కీశ్చ=శంకించకుము. ఏతన్ముహూర్తే= ఈ ముహూర్తమునందే, మయా=నా చేత, ఆహవే=యుద్ధమునందు, ఏకేన=ఒక, బాణేన=బాణముచేత, నిరస్తమ్=ఎగురగొట్టబడినవాడు, మహీతలే=నేలమీద, చేష్టమానమ్= దొర్లుచున్నవాడు అయిన, వాలినమ్=వాలిని, పశ్య=చూడుము.

తా. సుగ్రీవుడా! ఆ కారణమువలన నీవు మరల యుద్ధము చేయుము. నా విషయమునందు శంకించకుము. నేనిప్పుడే యుద్ధములో ఒక్క బాణముచేత వాలిని పడగొట్టెదను. ఆతడు నేలమీద దొర్లుచుండగా నీవు చూడగలవు.

మూ. అభిజ్ఞానం కురుష్వ త్వమాత్మనో వానరేశ్వర,
యేన త్వామభిజానీయాం ద్వన్ద్వయుద్ధముపాగతమ్. 38

ప్ర.అ. వానరేశ్వర=ఓ! వానరరాజా! ద్వన్ద్వయుద్ధమ్= ద్వంద్వయుద్ధమును, ఉపాగతమ్=పొందిన, త్వామ్=నిన్ను, యేన=దేనిచేత, అభిజానీయామ్=గుర్తింతునో అట్టి, అభిజ్ఞానమ్=ఆనవాలును, ఆత్మనఃనీకు, కురుష్వ= చేయుము.

తా. సుగ్రీవుడా! నీవు ద్వంద్వయుద్ధము చేయుచున్నప్పుడు నేను నిన్ను గుర్తించుటకు వీలుగా ఏదైన ఒక ఆనవాలును ధరించుము. 38

మూ. గజపుష్పీమిమాం ఫుల్లాముత్పాట్య శుభలక్షణామ్,
కురు లక్ష్మణ కణ్ఠేఽస్య సుగ్రీవస్య మహాత్మనః. 39

ప్ర.అ. లక్ష్మణ=లక్ష్మణా! ఇమామ్=ఈ, ఫుల్లామ్=వికసించిన, శుభలక్షణామ్=అందమైన లక్షణము గల, గజపుష్పీమ్= గజపుష్పలతను, ఉత్పాట్య=పెకిలించి, మహాత్మనఃమహాత్ముడైన, అస్య సుగ్రీవస్య=ఈ సుగ్రీవునియొక్క, కణ్ఠే=కంఠము నందు, కురు=చేయుము.

తా. లక్ష్మణా! అందమైన ఆకారము గల ఈ వికసించిన గజపుష్పలతను పెకిలించి, మహాత్ముడైన ఈ సుగ్రీవుని కంఠమునందు కట్టుము. 39

మూ. తతో గిరితటే జాతాముత్పాట్య కుసుమాయుతామ్,
లక్ష్మణో గజపుష్పీం తాం తస్య కణ్ఠే వ్యసర్జయత్. 40

ప్ర.అ. తతః=అటుపిమ్మట, లక్ష్మణః=లక్ష్మణుడు, గిరితటే= పర్వత తటమునందు, జాతామ్=పుట్టిన, కుసుమాయుతామ్= పుష్పములలో నిండిన, తాం గజపుష్పీమ్=ఆ గజపుష్పలతను, ఉత్పాట్య= పీకి, తస్య=ఆతనియొక్క, కణ్ఠే=కంఠమునందు, వ్యసర్జయత్=విడచెను.

తా. పిమ్మట లక్ష్మణుడు ఆ పర్వతము చరియమీద మొలచిన, పుష్పములతో నిండిన గజపుష్పీలతను పెరికి, సుగ్రీవుని కంఠమునందు కట్టెను.

మూ. స తయా శుశుభే శ్రీమాన్లతయా కణ్ఠసక్తయా,
మాలయేవ బలాకానాం ససంధ్య ఇవ తోయదః. 41

ప్ర.అ. శ్రీమాన్=శోభ గల, సః=ఆ సుగ్రీవుడు, కణ్ఠసక్తయా= కంఠము నందు లగ్నమైన, తయా మాలయా=ఆ మాలచేత, ససన్ధ్యాః= సంధ్యతో కూడిన, తోయదః=మేఘము, బలాకానామ్=కొంగలయొక్క, మాలయేవ=పంక్తిచేత వలె, శుశుభే=ప్రకాశించెను.

తా. ఆ మాలను కంఠమునందు వేయగా శ్రీమంతుడైన సుగ్రీవుడు సంధ్యాకాలమునందు ఎఱ్ఱగా ఉన్న మేఘము కొంగల పంక్తిచేత ప్రకాశించి నట్లు ప్రకాశించెను. 41

మూ. విభ్రాజమానో వపుషా రామవాక్యసమాహితః,
జగామ సహ రామేణ కిష్కిన్ధాం పునరాప సః. 42

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే కిష్కిన్ధాకాణ్డే
ద్వాదశః పర్గః.

ప్ర.అ. వపుషా=శరీరముతో, విభ్రాజమానః=ప్రకాశించుచున్న, సః= ఆ సుగ్రీవుడు, రామవాక్యసమాహితః=రాముని వాక్యముచేత సమాధానపరచబడి నవాడై, రామేణ సహ=రామునితో కూడ, జగామ= వెళ్లెను. పునః=మరల, కిష్కిన్ధామ్=కిష్కింధను, ఆప= పొందెను.

తా. సుగ్రీవుడు మాలచే తన శరీరము శోభిల్లగా, రాముని వాక్యముచే సమాధానపడి, రామునితో తిరిగి కిష్కింధకు పోయెను. 42

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యయందు కిష్కింధాకాండలో
పండ్రెండవసర్గ సమాప్తము.

అథ త్రయోదశః సర్గః

[మార్గములో అనేకవృక్షములను, సరస్సులను, సప్తజనాశ్రమమును చూచుచు శ్రీరామాదులు కిష్కింధ చేరుట]

మూ. ఋష్యమూకాత్స ధర్మాత్మా కిష్కిన్ధాం లక్ష్మణాగ్రజః,
జగామ సహసుగ్రీవో వాలివిక్రమపాలితామ్. 1

ప్ర.అ. ధర్మాత్మా=ధర్మాత్ముడైన, సః=ఆ, లక్ష్మణాగ్రజః= రాముడు, సహసుగ్రీవః=సుగ్రీవునితో కూడినవాడై, ఋష్యమూకాత్= ఋష్యమూకపర్వతము నుండి, వాలివిక్రమపాలితామ్=వాలియొక్క పరాక్రమముచేత పాలింపబడిన, కిష్కిన్ధామ్=కిష్కింధను గూర్చి, జగామ= వెళ్లెను.

తా. ధర్మాత్ముడైన రాముడు సుగ్రీవసమేతుడై ఋష్యమూక పర్వతమునుండి బయలుదేరి, వాలి పరాక్రమముచే పాలింపబడిన కిష్కింధకు వెళ్లెను. 1

మూ. సముద్యమ్య మహచ్చాపం రామః కాఞ్చనభూషితమ్,
శరాంశ్చాదిత్యసంకాశాన్ గృహీత్వా రణసాధకాన్. 2

ప్ర.అ. రామః=రాముడు, కాఞ్చనభూషితమ్=బంగారముచేత అలంకరించబడిన, మహత్=పెద్దదైన, చాపమ్=ధనస్సును, ఆదిత్యసంకాశాన్=సూర్యునితో సమానమైన, రణసాధకాన్=రణములో జయమును సాధించు, సాయకాన్=బాణములను, గృహీత్వా=గ్రహించి, వెళ్లెను.

తా.రాముడు బంగారముచేత అలంకరించిన గొప్ప ధనస్సును, సూర్యునితో సమానములైనవి, యుద్ధములో జయమును సాధించేవీ అయిన బాణాలను ధరించి వెళ్లెను. 2

మూ. అగ్రతస్తు యయౌ తస్య రాఘవస్య మహాత్మనః,
సుగ్రీవః సంహతగ్రీవో లక్ష్మణశ్చ మహాబలః. 3

ప్ర.అ. మహాత్మనః=మహాత్ముడైన, తస్య రాఘవస్య=ఆ రామునియొక్క, అగ్రతః=ఎదట, సంహతగ్రీవః=దృఢమైన కంఠము గల, సుగ్రీవః= సుగ్రీవుడు, మహాబలః=గొప్ప బలము గల, లక్ష్మణశ్చ=లక్ష్మణుడు, యయౌ=వెళ్లెను.

తా. మహాత్ముడైన ఆ రాముని ఎదుట దృఢమైన కంఠము గల సుగ్రీవుడు, మహాబలశాలియైన లక్ష్మణుడు వెళ్లిరి. 3

మూ. పృష్ఠతో హనుమాన్ వీరో నలో నీలశ్చ వీర్యవాన్,
తారశ్చైవ మహాతేజా హరియూథపయూథపః. 4

ప్ర.అ. పృష్ఠతః=వెనక, వీరః=వీరుడైన, హనుమాన్= హనుమంతుడు, నలః=నలుడు, వీర్యవాన్=పరాక్రమవంతుడైన, నీలశ్చ=నీలుడు, మహాతేజాః=గొప్ప తేజస్సు గల, హరియూథపయూథపః=వానరసేనానాయకుల గణమునకు నాయకుడైన, తారశ్చైవ =తారుడు(వెళ్లిరి).

తా. రాముని వెనుక వీరుడైన హనుమంతుడు, నలుడు, పరాక్రమవంతుడైన నీలుడు, గొప్ప తేజస్సు కలవాడు, వానరసేనానాయకుల గణమునకు అధిపతియైన తారుడు వెళ్లిరి. 4

మూ. తే వీక్షమాణా వృక్షాంశ్చ పుష్పభారావలమ్బినః,
ప్రసన్నామ్బువహాశ్చైవ సరితః సాగరంగమాః. 5

ప్ర.అ. తే=వారు, పుష్పభారావలమ్బినః=పుష్పముల భారముచేత వ్రేలాడుచున్న, వృక్షాంశ్చ=వృక్షములను, ప్రసన్నామ్బువహాః= ప్రసన్నమైన ఉదకమును ప్రవహించే, సాగరంగమాః=సముద్రములోనికి వెళ్లు, సరితః=నదులను (చూచుచు వెళ్లిరి).

తా. వారందరూ పుష్పముల భారముతో వంగిన వృక్షములను, నిర్మలమైన ఉదకము ప్రవహించేవి, సముద్రములోనికి వెళ్లేవి అయిన నదులను చూచుచు వెళ్లిరి. 5

మూ. కన్దరాణి చ శైలాంశ్చ నిర్ఝరాణి గుహాస్తథా,
శిఖరాణి చ ముఖ్యాని దరీశ్చ ప్రియదర్శనాః. 6

ప్ర.అ. కన్దరాణి=చిన్న గుహలను, శైలాంశ్చ=పర్వతములను, నిర్ఝరాణి=నెరియలను, తథా=మరియు, గుహాః=పెద్దగుహలను, ముఖ్యాని=ముఖ్యములైన, శిఖరాణి=శిఖరములను, ప్రియదర్శనాః=ప్రియమైన దర్శనము గల, దరీశ్చ=లోయలను (చూచుచు వెళ్లిరి).

తా. వారు చిన్న గుహలను, పెద్ద గుహలను, పర్వతములను, నెరియలను, ఎత్తైన శిఖరములను, చూచుటకు అందమైన లోయలను చూచుచు వెళ్లిరి. 6

మూ. వైదూర్యవిమలైస్తోయైః పద్మైశ్చాకోశకుడ్మలైః,
శోభితాన్సజలాన్మార్గే తటాకాంశ్చావలోకయన్. 7

ప్ర.అ.మార్గే=మార్గమునందు, వైదూర్యవిమలైః=వైదూర్యమణులవలె నిర్మలములైన, తోయైః=ఉదకములతోను, అకోశకుడ్మలైః=పెద్ద మొగ్గలు గాని చిన్న మొగ్గలు గాని లేని, (లేదా-ఆకోశకుడ్మలైః= అగ్రభాగమువరకు మొగ్గలు గల)

పద్మైశ్చ=పద్మములచేతను, శోభితాన్=ప్రకాశింపచేయబడిన, సజలాన్=జలముతో నిండిన, తటాకాన్=చెరువులను, అవలోకయన్=చూచిరి.

తా. మార్గమధ్యమునందు వారికి వైదూర్యమణుల వలె నిర్మలముగా ఉన్న ఉదకములతోను, చిన్న మొగ్గలు గాని పెద్ద మొగ్గలు గాని లేక వికసించిన పద్మములతోను ప్రకాశించుచున్న జలపూర్ణములైన సరస్సులు కనబడెను. 7

మూ. కారణ్డైః సారసైర్హంసైర్వఞ్జులైర్జలకుక్కుటైః,
చక్రవాకైస్తథా చాన్యైఃశకునైః ప్రతినాదితాన్. 8

ప్ర.అ. కారణ్డైఃకారండపక్షులచేతను, సారసైఃసారసపక్షులచేతను, హంసైఃహంసలచేతను, వఞ్జులైఃవంజులపక్షులచేతను, జలకుక్కుటైఃనీటికోళ్ల చేతను, చక్రవాకైఃచక్రవాకపక్షులచేతను, తథా=మరియు, అన్యైఃఇతరములైన, శకునైఃపక్షులచేతను, ప్రతినాదితాన్=ప్రతిధ్వనింపచేయబడిన, సరస్సులను చూచిరి.

తా. ఆ సరస్సులు కారండవములు, సారసములు, హంసలు, వంజులములు, నీటికోళ్లు, చక్రవాకములు మొదలైన పక్షులధ్వనులతో మారుమ్రోగుచుండెను. 8

మూ. మృదుశష్పాఙ్కురాహారాన్నిర్భయాన్వనచారిణః,
చరతఃసర్వతోఽపశ్యన్ స్థలీషు హరిణాన్ స్థితాన్. 9

ప్ర.అ. మృదుశష్పాఙ్కురాహారాన్=మృదువైన లేత గడ్డియొక్క అంకురములు ఆహారముగా గలవి, నిర్భయాన్=భయము లేనివి, వనచారిణఃవనమునందు సంచరించుచున్నవి, స్థలీషు=వనప్రదేశములందు, సర్వతఃఅన్ని చోట్ల, చరతఃమేయుచున్నవి, స్థితాన్= నిలచినవి అయిన, హరిణాన్=లేళ్లను, అపశ్యన్=చూచిరి.

తా. అక్కడ మెట్ట ప్రదేశములలో లేళ్లు నలుమూలలా నిర్భయముగా సంచరించుచు మెత్తని లేతపచ్చికను మేయుచుండెను. అట్టిలేళ్లను చూచిరి. 9

మూ. తటాకవైరిణశ్చాపి శుక్లదన్తవిభూషితాన్,
ఘోరానేకచరాన్వన్యాన్ ద్విరదాన్ కూలఘాతినః. 10

ప్ర.అ.తటాకవైరిణఃచెరువులకు శత్రువులు, శుక్లదన్తవిభూషితాన్= తెల్లని దంతములచేత అలంకరించబడినవి, ఘోరాన్=భయంకరమైనవి, ఏకచరాన్=ఒంటరిగా తిరుగుచున్నవి, కూలఘాతినఃతీరములను పొడచుచున్నవి అయిన, ద్విరదాన్=ఏనుగులను (చూచిరి).

తా. తెల్లని దంతములతో ప్రకాశించుచున్న భయంకరములైన ఏనుగులు ఒంటరిగా తిరుగుచు సరస్సుల తీరములను దంతాలతో పొడుచుచుండెను. ఆ విధముగ సరస్సులకు శత్రువుల వలె ఉన్న ఏనుగులను చూచిరి. 10

మూ. మత్తాన్ గిరితటోద్ఘుష్టాన్ పర్వతానివ జఙ్గమాన్,
వానరాన్ ద్విరదప్రఖ్యాన్ మహీరేణుసముక్షితాన్. 11

ప్ర.అ. మత్తాన్=మదించినవి, గిరితటోద్ఘుష్టాన్=పర్వతముల తటములందు ధ్వనిచేయుచున్నవి, జఙ్గమాన్=నడచుచున్న, పర్వతానివ=పర్వతములవలె ఉన్నవి, ద్విరదప్రఖ్యాన్=ఏనుగులతో సమానములు, మహీరేణుసముక్షితాన్= నేలమీద నున్న పరాగముచేత పూయబడినవి అయిన, వానరాన్= వానరములను, చూచిరి.

తా. మదించిన వానరములు పర్వతముల చరియలమీద ధ్వని చేయు చుండెను. నడచే పర్వతముల వలె, ఏనుగుల వలె ఉన్న ఆ వానరముల శరీరములు భూపరాగముచేత కప్పబడి యుండెను. అట్టి వానరములను కూడ చూచిరి. 11

మూ. వనే వనచరాంశ్చాన్యాన్ ఖేచరాంశ్చ విహఙ్గమాన్,
పశ్యన్తస్త్వరితా జగ్ముః సుగ్రీవవశవర్తినః. 12

ప్ర.అ.సుగ్రీవవశవర్తినః=సుగ్రీవుని వశములో ఉన్న ఆ వానరులు, వనే= వనమునందు, అన్యాన్=ఇతరములైన, వనచరాంశ్చ=వనమునందు సంచరించే మృగములను, ఖేచరాన్=ఆకాశమునీద సంచరించే, విహఙ్గమాంశ్చ=పక్షులను, పశ్యన్తః=చూచుచున్నవారై, త్వరితాః= తొందరపడుచున్నవారై, జగ్ముఃవెళ్లిరి.

తా. సుగ్రీవానుచరులైన ఆ వానరులు ఆ వనములో ఇంకా ఇతరవన్యమృగములను, ఆకాశమునందు సంచరించే పక్షులను చూచుచు తొందరగా వెళ్లిరి. 12

మూ. తేషాం తు గచ్ఛతాం తత్ర త్వరితం రఘునన్దనః,
ద్రుమషణ్డవనం దృష్ట్వా రామః సుగ్రీవమబ్రవీత్. 13

ప్ర.అ. తేషామ్=వారు, త్వరితమ్=శీఘ్రముగా, గచ్ఛతామ్= వెళ్లుచుండగా, రఘునన్దనఃరఘువంశీయులకు ఆనందము కలిగించు, రామః =రాముడు, తత్ర=అక్కడ, ద్రుమషణ్డవనమ్=వృక్షముల గుంపులతో కూడిన వనమును, దృష్ట్వా=చూచి, సుగ్రీవమ్= సుగ్రీవుని గూర్చి, అబ్రవీత్=పలికెను.

తా. వారందరు శీఘ్రముగా వెళ్లుచుండగా, రఘునందనుడైన రాముడు అక్కడ చెట్ల గుంపులతో నిండిన ఒక వనమును చూచి సుగ్రీవునితో ఇట్లు పలికెను. 13

మూ. ఏష మేఘ ఇవాకాశే వృక్షషణ్డః ప్రకాశతే,
మేఘసంఘాతవిపులః పర్యన్తకదలీవృతః. 14

ప్ర.అ. మేఘసంఘాతవిపులఃమేఘముల సముదాయము వలె విశాలము,

పర్యన్తకదలీవృతః=ప్రాంతములందు అరటిచెట్లతో కూడినది అయిన, ఏషః వృక్షషణ్ణాం=ఈ వృక్షముల సముదాయము, ఆకాశే=ఆకాశమునందు, మేఘుః ఇవ=మేఘము వలె, ప్రకాశతే=ప్రకాశించుచున్నది.

తా. మేఘముల గుంపు వలె దట్టమై, ప్రాంతములందు అరటిచెట్లతో నిండిన ఈ వృక్షసముదాయము ఆకాశమునందు మేఘము ప్రకాశించు నట్లు ప్రకాశించుచున్నది. 14

మూ. కిమేతద్ జ్ఞాతుమిచ్ఛామి సఖే కౌతూహలం మమ,
కౌతూహలాపనయనం కర్తుమిచ్ఛామ్యహం త్వయా. 15

ప్ర.అ. సఖే=మిత్రుడా! ఏతత్ =ఇది, కిమ్=ఏమిటి? జ్ఞాతుమ్=తెలిసికొనుటకు, ఇచ్ఛామి=కోరుచున్నాను. మమ= నాకు, కౌతూహలమ్=వేడుక ఉన్నది. త్వయా=నీచేత, కౌతూహలాపనయనమ్=నా వేడుకయొక్క తొలగించుటను, కర్తుమ్= చేయుటకు, ఇచ్ఛామి=కోరుచున్నాను.

తా. మిత్రుడా! ఇదేమో తెలిసికొనవలె నని నాకు వేడుకగా ఉన్నది. నీవు నాకు కలిగిన ఈ కుతూహలమును శాంతింపచేయుము. 15

మూ. తస్య తద్వచనం శ్రుత్వా రాఘవస్య మహాత్మనః,
గచ్ఛన్నేవాచచక్షేఽథ సుగ్రీవస్తన్మహద్వనమ్. 16

ప్ర.అ. మహాత్మనః=మహాత్ముడైన, తస్య రాఘవస్య=ఆ రామునియొక్క, తత్ వచనమ్=ఆవచనమును, శ్రుత్వా =విని, సుగ్రీవః = సుగ్రీవుడు, అథ =అటు పిమ్మట, గచ్ఛన్నేవ = వెళ్లుచునే, తత్ = ఆ, మహత్=గొప్ప, వనమ్=వనమును గూర్చి, ఆచచక్షే=చెప్పెను.

తా. మహాత్ముడైన రాముని మాటలు విని సుగ్రీవుడు నడచి వెళ్లుచునే, ఆ మహావనమును గూర్చి ఇట్లు చెప్పెను. 16

మూ. ఏతద్రాఘవ విస్తీర్ణమాశ్రమం శ్రమనాశనమ్,
ఉద్యానవనసంపన్నం స్వాదుమూలఫలోదకమ్. 17

ప్ర.అ. రాఘవ=రామా! ఉద్యానవనసంపన్నమ్=ఉద్యానవనములతో నిండినది, స్వాదుమూలఫలోదకమ్=మధురమైన దుంపలు, ఉదకము గలది, విస్తీర్ణమ్=విశాలము అయిన, ఏతత్=ఇది, శ్రమనాశనమ్= శ్రమను తొలగించు, ఆశ్రమమ్=ఆశ్రమము.

తా. రామా! ఉద్యానవనములతో ప్రకాశించుచు, మధురమైన మూలములతోను, ఉదకముతోను సమృద్ధమైన ఈ విశాలమైన ఆశ్రమము శ్రమను తొలగించును. 17

మూ. అత్ర సప్తజనా నామ మునయః శంసితవ్రతాః,
సప్తైవాసన్నధఃశీర్షా నియతం జలశాయినః. 18

ప్ర.అ. అత్ర=ఇక్కడ, శంసితవ్రతాః=తీవ్రమైన నియమములు కలవారు, నియతమ్=నిశ్చితముగా, అధఃశీర్షాః=క్రిందికి శిరస్సులు కలవారై, జలశాయినః=నీటిలో శయనించువారు అయిన, సప్తజనాః నామ= సప్తజనులనే పేరు గల, సప్తైవ=ఏడుగురు, మునయః=మునులు, ఆసన్=ఉండిరి.

తా. తీవ్రములైన నియమములను పాటించుచు, నిత్యము తలక్రిందుగా నీటిలో శయనించే సప్తజను లనే పేరు గల ఏడుగురు మునులు ఇక్కడ ఉండెడివారు. 18

మూ. సప్తరాత్రే కృతాహారా వాయునాచలవాసినః,
దివం వర్షశతైర్యాతాః సప్తభిః సకలేవరాః. 19

ప్ర.అ. సప్తరాత్రే=ఏడుదినములలో, వాయునా=వాయువుచేత, కృతాహారాః =చేయబడిన ఆహారము కలవారు, అచలవాసినః=నిశ్చలముగా ఉండేవారు అయిన ఆ మునులు, సప్తభిః=ఏడు, వర్షశతైః= సంవత్సరముల శతములచేత, సకలేవరాః=శరీరముతో కూడినవారై, దివమ్=స్వర్గమును గూర్చి, యాతాః=వెళ్లిరి.

తా. కదలకుండగా నివసించే ఆ మునులు ఏడు దినముల కొకసారి వాయుభక్షణము చేసేవారు. అట్టి ఆ మునులు ఏడు వందల సంవత్సరములు ఈ విధముగా తపస్సు చేసి సశరీరస్వర్గము పొందినారు. 19

మూ. తేషామేతత్ప్రభావేణ ద్రుమప్రాకారసంవృతమ్,
ఆశ్రమం సుదురాధర్షమపి సేన్ద్రైః సురాసురైః. 20

ప్ర.అ. ద్రుమప్రాకారసంవృతమ్=వృక్షములనే ప్రాకారముచేత చుట్టబడిన, ఏతత్ =ఈ, ఆశ్రమమ్=ఆశ్రమము, తేషామ్=వారియొక్క, ప్రభావేణ=ప్రభావ ముచేత, సేన్ద్రైః=ఇంద్రునితో కూడిన, సురాసురైరపి=సురుల చేతను, అసురుల చేతను కూడ, సుదురాధర్షమ్= ఎదిరింప శక్యముకానిది.

తా. వృక్షము లనే ప్రాకారము చుట్టి ఉన్న ఈ వనమును, ఆ మునుల ప్రభావముచేత, ఇంద్రాదిదేవతలు, అసురులు కూడ ఎదిరింప జాలరు. 20

మూ. పక్షిణో వర్జయన్త్యేతత్తథాన్యే వనచారిణః,
విశన్తి మోహాద్యేఽప్యత్ర న నివర్తన్తి తే పునః. 21

ప్ర.అ. పక్షిణః=పక్షులు, తథా=మరియు, అన్యే=ఇతరములైన, వనచా రిణః=వనములో సంచరించే జంతువులు, ఏతత్=ఈ ఆశ్రమమును, వర్జ యన్తి=విడచుచున్నవి. యే=ఏవి, మోహాత్= అజ్ఞానమువలన, అత్ర=దీనియందు,

విశన్తి=ప్రవేశించునో, తే= అవి, పునఃమరల, న నివర్తన్తి=తిరిగి వెళ్లవు.

తా. పక్షులు, ఇతరవన్యజంతువులూ కూడ ఈ ఆశ్రమములో ప్రవేశించవు. అజ్ఞానముచేత ఏవైన ప్రవేశించినచో తిరిగి వెళ్లవు. 21

మూ. విభూషణరవాశ్చాత్ర శ్రూయన్తే సకలాక్షరాః,
తూర్యగీతస్వనశ్చాపి గన్ధో దివ్యశ్చ రాఘవ. 22

ప్ర.అ. రాఘవ=రామా! అత్ర=ఇక్కడ, సకలాక్షరాః=మధురమైన అక్షరములు గల, విభూషణరవాశ్చ= అలంకారముల ధ్వనులు, తూర్యగీతస్వనాశ్చాపి= తూర్యములయొక్క, గీతములయొక్క ధ్వనులు, శ్రూయన్తే=వినబడుచున్నవి. దివ్యఃదివ్యమైన, గన్ధశ్చ =సువాసన కూడ, వచ్చుచున్నది.

తా. రామా! ఇక్కడనుండి అలంకారముల ధ్వనులు, మధురములైన మాటలు, వాద్యసంగీతనాదములు వినవచ్చుచుండును. దివ్యమైన సువాసన వచ్చుచుండును. 22

మూ. త్రేతాగ్నయోఽపి దీప్యన్తే ధూమో హ్యేష ప్రదృశ్యతే,
వేష్టయన్నివ వృక్షాగ్రాన్ కపోతాఙ్గారుణో ఘనః. 23

ప్ర.అ. త్రేతాగ్నయోఽపి=త్రేతాగ్నులు కూడ, దీప్యన్తే=మండుచున్నవి. వృక్షాగ్రాన్=వృక్షముల అగ్రములను, వేష్టయన్నివ=చుట్టుచున్నది వలె ఉన్నది, కపోతాఙ్గారుణఃపావురము దేహము వలె అరుణవర్ణముగా ఉన్నది, ఘనఃదట్టమైనది అయిన, ఏషఃఈ, ధూమఃధూమము, ప్రదృశ్యతే హి=చూడబడుచున్నది కదా?

తా. ఇక్కడ దక్షిణాగ్ని, గార్హపత్యము, ఆహవనీయము అనే అగ్నిత్రయము ప్రజ్వరించుచున్నది. పావురము దేహము వలె ధూసరవర్ణమైన, దట్టమైన పొగ వృక్షాగ్రములను చుట్టుకొనుచున్నట్లు పైకి ఎగయుచున్నది కదా? 23

మూ. ఏతే వృక్షాః ప్రకాశన్తే ధూమసంసక్తమస్తకాః,
మేఘజాలప్రతిచ్ఛన్నా వైదూర్యగిరయో యథా. 24

ప్ర.అ. ధూమసంసక్తమస్తకాఃధూమముతో కలిసిన అగ్రభాగములు గల, ఏతే వృక్షాఃఈ వృక్షములు, మేఘజాలప్రతిచ్ఛన్నాఃమేఘముల సముదాయముచేత కప్పబడిన, వైదూర్యగిరయో యథా=వైదూర్యమణిపర్వతముల వలె, ప్రకాశన్తే=ప్రకాశించుచున్నవి.

తా. పై భాగములమీద పొగ కప్పుటచే ఈ వృక్షములు, మేఘాలు ఆవరించిన వైదూర్యపర్వతముల వలె ప్రకాశించుచున్నవి. 24

మూ. కురు ప్రణామం ధర్మాత్మంస్తేషాముద్దిశ్య రాఘవ,
లక్ష్మణేన పహా భ్రాత్రా ప్రయతః పంహతాఞ్జలిః. 25

ప్ర.అ. ధర్మాత్మన్=ధర్మాత్ముడా! రాఘవ=రామా! తేషామ్ ఉద్దిశ్య= వారికి ఉద్దేశించి, భ్రాత్రా=సోదరుడైన, లక్ష్మణేన పహా=లక్ష్మణునితో కూడ, ప్రయతః=సావధానచిత్తుడవై, పంహతాఞ్జలిః=దగ్గరగా చేర్చబడిన దోసిలి కలవాడవై, ప్రణామమ్=నమస్కారమును, కురు= చేయుము.

తా.ధర్మాత్ముడవైన రామా! నీవు, నీ తమ్ముడైన లక్ష్మణుడూ కూడ, సావధానచిత్తముతో దోసిలి కట్టి ఆ మునుల నుద్దేశించి నమస్కారము చేయండి. 25

మూ. ప్రణమన్తి చ యే తేషామృషీణాం భావితాత్మనామ్,
న తేషామశుభం కిం చిచ్ఛరీరే రామ విద్యతే. 26

ప్ర. అ. రామ=రామా! భావితాత్మనామ్=పవిత్రమైన మనస్సు గల, తేషామ్ ఋషీణామ్=ఆ ఋషీశ్వరులకు, యే=ఎవరు, ప్రణమన్తి= నమస్కరింతురో, తేషామ్=వారికి, శరీరే=శరీరమునందు, కించిత్= ఏమీ, అశుభమ్=అశుభము, న విద్యతే=ఉండదు.

తా. రామా! పవిత్రములైన మనస్సులు గల ఆ ఋషులకు నమస్కరించేవారి శరీరములలో అశుభములైన రోగాదు లేవీ ఉండవు. 26

మూ. తతో రామః పహా భ్రాత్రా లక్ష్మణేన కృతాఞ్జలిః,
పముద్దిశ్య మహాత్మానస్తానృషీనభ్యవాదయత్. 27

ప్ర.అ. తతః=అటుపిమ్మట, రామః=రాముడు, భ్రాత్రా=సోదరుడైన, లక్ష్మణేన పహా=లక్ష్మణునితో కూడ, కృతాఞ్జలిః=చేయబడిన దోసిలి కలవాడై, మహాత్మానః=మహాత్ములైన, తాన్=ఆ, ఋషీన్ పముద్దిశ్య=ఋషులను ఉద్దేశించి, అభ్యవాదయత్=నమస్కరించెను.

తా. పిదప రామలక్ష్మణులు చేతులు జోడించి, ఆ ఋషుల నుద్దేశించి వమస్కారము చేపిరి. 27

మూ. అభివాద్య చ ధర్మాత్మా రామో భ్రాతా చ లక్ష్మణః,
సుగ్రీవో వానరాశ్చైవ జగ్ముః పంహృష్టమానపాః. 28

ప్ర. అ. ధర్మాత్మా=ధర్మాత్ముడైన, రామః=రాముడు, భ్రాతా= సోదరుడైన, లక్ష్మణః=లక్ష్మణుడు, సుగ్రీవః=సుగ్రీవుడు, వానరాశ్చైవ =వానరులు, అభివాద్య=నమస్కరించి, పంహృష్టమానపాః= పంతోషించిన మనస్సులు కలవారై, జగ్ముః=వెళ్లిరి.

తా. ధర్మాత్ముడైన రాముడు, సోదరుడైన లక్ష్మణుడు, సుగ్రీవుడు, వానరులు కూడ ఆ మునులకు నమస్కరించి, సంతోషించిన మనస్సులతో వెళ్లిరి.

వి. మహాపురుషులకు నమస్కరించుట విజయప్రద మని సూచించుటకై ఈ కథ ఇక్కడ చెప్పబడినది. 28

మూ. తే గత్వా దూరమధ్వానం తస్మాత్సప్తజనాశ్రమాత్,
దదృశుస్తాం దురాధర్షాం కిష్కింధాం వాలిపాలితామ్. 29

ప్ర.అ. తే=వారు, తస్మాత్=ఆ, సప్తజనాశ్రమాత్= సప్తజనాశ్రమమునుండి, దూరమ్=దూరమైన, అధ్వానమ్= మార్గమును, గత్వా=వెళ్లి, వాలిపాలితామ్=వాలి చేత పాలింపబడిన, దురాధర్షామ్=ఎదిరింప శక్యముకాని, తాం కిష్కింధామ్=ఆ కిష్కింధను, దదృశుఃచూచిరి.

తా. వారందరూ, ఆ సప్తజనాశ్రమమునుండి సుదూరమైన మార్గము నందు ప్రయాణము చేసి, వెళ్లి, వాలిచేత పాలింపబడుచు ఎదిరింప శక్యము కాని కిష్కింధను చూచిరి. 29

మూ. తతస్తు రామానుజరామవానరాః
ప్రగృహ్య శస్త్రాణ్యుదితోగ్రతేజసః,
పురీం సురేశాత్మజవీర్యపాలితాం
వధాయ శత్రోః పునరాగతాస్త్వహా. 30

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకియే ఆదికావ్యే కిష్కింధాకాణ్డే
త్రయోదశః సర్గఃం.

ప్ర.అ. తతఃఅటుపిమ్మట, ఉదితోగ్రతేజసఃఆవిర్భవించిన ఉగ్రమైన తేజస్సు గల, రామానుజరామవానరాఃలక్ష్మణరామసుగ్రీవులు, శస్త్రాణిఆయుధములను, ప్రగృహ్యగ్రహించి, శత్రోఃశత్రువుయొక్క, వధాయ =వధకొరకు, సురేశాత్మజవీర్యపాలితామ్=ఇంద్రుని పుత్రుడైన వాలిచేత పాలింపబడిన, పురీమ్=పట్టణమును గూర్చి, పునఃమరల, ఇహా= ఇప్పుడు, ఆగతాఃవచ్చిరి.

తా. పిమ్మట ఆ మునులకు నమస్కరించుటచే వారిలో ఉగ్రమైన తేజస్సు ఆవిర్భవించెను. అట్టి రామలక్ష్మణసుగ్రీవాదులు ఆయుధములు ధరించి, శత్రువును సంహరించుటకై, వాలి పరాక్రమముచే పాలింపబడిన ఆ కిష్కింధకు మరల వచ్చిరి. 30

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో
పదమూడవ సర్గ సమాప్తము.

అథ చతుర్దశః సర్గః

[వాలిని చంపెద నని రాముడు సుగ్రీవునకు మరల మాట ఇచ్చుట. సుగ్రీవుడు ఘోరముగా గర్జించుట]

మూ. పర్వే తే త్వరితం గత్వా కిష్కింధాం వాలినః పురీమ్,
వృక్షైరాత్మానమావృత్య వ్యతిష్ఠన్ గహనే వనే. 1

ప్ర.అ;తా. చూ. 12 వ సర్గ 14 వ శ్లోకం.

మూ. విసార్య సర్వతో దృష్టిం కానే కాననప్రియః,
సుగ్రీవో విపులగ్రీవః క్రోధమాహారయద్భృశమ్. 2

ప్ర.అ. కాననప్రియః=అడవి ప్రియముగా గల, విపులగ్రీవః=విశాలమైన కంఠముగల, సుగ్రీవః=సుగ్రీవుడు, కాననే=అడవియందు, పర్వతః= నలువైపులా, దృష్టిమ్=దృష్టిని, విసార్య=ప్రసరింపచేసి, భృశమ్=మిక్కిలి, క్రోధమ్=క్రోధమును, ఆహారయత్= తెప్పించుకొనెను.

తా. అడవియందు ప్రీతి కలవాడు, విశాలమైన కంఠము గలవాడు అయిన సుగ్రీవుడు ఆ అరణ్యముపై అంతటా దృష్టి ప్రసరింపచేసి చాల క్రోధమును తెప్పించుకొనెను. 2

మూ. తతస్తు నినదం ఘోరం కృత్వా యుద్ధాయ చాహ్వయత్,
పరివారైః పరివృతో నాదైర్భిన్దన్నివామ్బరమ్, 3
గర్జన్నివ మహామేఘో వాయువేగపురస్కృతః.

ప్ర.అ. పరివారైః=పరివారములతో, పరివృతః=కూడిన ఆ సుగ్రీవుడు, తతః =అటు పిమ్మట, నాదైః=శబ్దములచేత, అమ్బరమ్= ఆకాశమును, భిన్దన్నివ=భేదించుచున్నవాడు వలె, వాయువేగపురఃసరః= వాయువేగముచేత ముందుకు నడచుచున్న, గర్జన్=గర్జించుచున్న, మహామేఘ ఇవ=పెద్ద మేఘము వలె, ఘోరమ్=ఘోరమైన, నినదమ్ =ధ్వనిని, కృత్వా=చేసి, యుద్ధాయ=యుద్ధము కొరకు, ఆహ్వాయత్=పిలచెను.

తా. పరివారముతో కూడిన ఆ సుగ్రీవుడు శబ్దముచేత ఆకాశమును భేదించుచున్నట్లు వాయువేగముచేత ముందుకు పోవుచున్న, గర్జించుచున్న పెద్ద మేఘము వలె, ఘోరమైన ధ్వని చేయుచు వాలిని యుద్ధానికి పిలచెను. 3

మూ. అథ బాలార్కసదృశో దృప్తసింహగతిస్తదా, 4
దృష్ట్వా రామం క్రియాదక్షం సుగ్రీవో వాక్యమబ్రవీత్.

ప్ర.అ. అథ=అటుపిమ్మట, బాలార్కసదృశః=లేత సూర్యునితో సమానుడు, దృప్తసింహగతిః=గర్వించిన సింహముయొక్క నడక వంటి నడక గలవాడు అయిన, సుగ్రీవః=సుగ్రీవుడు, క్రియాదక్షమ్= పనులలో సమర్థుడైన, రామమ్=రాముని, దృష్ట్వా=చూచి, తదా= అప్పుడు, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. పిమ్మట బాలసూర్యునితో సమానుడు, గర్వించిన సింహము వలె నడచువాడు అయిన సుగ్రీవుడు అప్పుడు, పనులలో సమర్థుడైన రాముని చూచి ఇట్లు పలికెను. 4

మూ. హరివాగురయా వ్యాప్తాం తప్తకాఞ్చనతోరణామ్,
ప్రాప్తాః స్మ ధ్వజయన్త్రాఢ్యాం కిష్కింధాం వాలినః పురీమ్. 5

ప్ర.అ. హరివాగురయా=వానరులనే వలచేత, వ్యాప్తామ్=వ్యాపింపబడిన, తప్తకాఞ్చనతోరణామ్ =శుద్ధమైన బంగారు తోరణము గల, ధ్వజయన్త్రాఢ్యామ్ =ధ్వజములతోను యంత్రములతోను కూడిన, వాలినః=వాలియొక్క, పురీమ్ =పట్టణమైన, కిష్కింధామ్=కిష్కింధను, ప్రాప్తాః స్మ= చేరినాము.

తా. వాలి నగరమైన కిష్కింధ చేరినాము. దీనిని వానరులు వలవలె అంతటా వ్యాపించి కాపాడుచున్నారు. దీని ముఖద్వారము పరిశుద్ధమైన బంగారముతో నిర్మించబడినది. ధ్వజములతోను, యంత్రములతోను నిండియున్నది.

మూ. ప్రతిజ్ఞా యా కృతా వీర త్వయా వాలివధే పురా,
సఫలాం కురు తాం క్షిప్రం లతాం కాల ఇవాగతః. 6

ప్ర.అ. వీర=వీరుడా! త్వయా=నీచేత, వాలివధే=వాలివధవిషయమున, పురా=పూర్వము, యా=ఏ, ప్రతిజ్ఞా=ప్రతిజ్ఞ, కృతా=చేయబడినదో, తామ్=దానిని, ఆగతః=వచ్చిన, కాలః=కాలము, లతామ్ ఇవ=లతను వలె, క్షిప్రమ్= శీఘ్రముగా, సఫలామ్=సఫలమైనదానినిగా, కురు=చేయుము.

తా. వీరుడవైన రామా! వాలిని చంపెద నని నీవు వెనుక చేసిన ప్రతిజ్ఞను, తగిన కాలము లతను సఫలము చేసినట్లు సఫలము చేయుము.6

మూ. ఏవముక్తస్తు ధర్మాత్మా సుగ్రీవేణ స రాఘవః,
తమేవోవాచ వచనం సుగ్రీవం శత్రుసూదనః. 7

ప్ర.అ. సుగ్రీవేణ=సుగ్రీవునిచేత, ఏవమ్=ఇట్లు, ఉక్తః= పలకబడిన, ధర్మాత్మా=ధర్మాత్ముడు, శత్రుసూదనః= శత్రుసంహారకుడూ అయిన, సః రాఘవః=ఆ

రాముడు, తమ్=ఆ, సుగ్రీవమ్=సుగ్రీవుని గూర్చి, వచనమ్=వచనమును, ఉవాచ=పలికెను.

తా. ధర్మాత్ముడు, శత్రుసంహారకుడు అయిన ఆ రాముడు సుగ్రీవుని మాటలు విని, ఆతనితో ఇట్లనెను. 7

మూ. కృతాభిజ్ఞానచిహ్నాస్త్వమనయా గజసాహ్వయా,
లక్ష్మణేన సముత్పాట్య యైషా కణ్ఠే కృతా తవ. 8

ప్ర.అ. యా=ఏ, ఏషా= ఇది, లక్ష్మణేన=లక్ష్మణునిచేత, సముత్పాట్య= ఊడబెరికి, తవ=నీయొక్క, కణ్ఠే=కంఠమునందు, కృతా= చేయబడినదో, అనయా=ఈ, గజసాహ్వయా=గజపుష్పలతచేత, త్వమ్ =నీవు, కృతాభిజ్ఞానచిహ్నాః=చేయబడిన ఆనవాలు కలవాడవు.

తా. లక్ష్మణుడు నేలనుండి ఊడబెరికి నీ కంఠమునందు కట్టిన ఈ గజపుష్పలత నీకు ఆనవాలుగా ఉన్నది గదా? 8

మూ. శోభసేఽత్యధికం వీర లతయా కణ్ఠసక్తయా,
విపరీత ఇవాకాశే సూర్యో నక్షత్రమాలయా. 9

ప్ర.అ. వీర=వీరుడా! కణ్ఠసక్తయా=కంఠమునందు తగల్చబడిన, లతయా =లతచేత, ఆకాశే=ఆకాశమునందు, నక్షత్రమాలయా= నక్షత్రమాలచేత, విపరీతః=చుట్టువారుకొనబడిన, సూర్యః ఇవ= సూర్యుడు వలె, అధికమ్=అధికముగా, శోభసే=ప్రకాశించుచున్నావు.

తా. ఓ! వీరుడా! నీ కంఠమునం దున్న ఈ పుష్పలతతో నీవు, ఆకాశములో నక్షత్ర పంక్తిచేత చుట్టబడిన సూర్యుడు వలె ప్రకాశించుచున్నావు.

వి. సూర్యుని చుట్టూ నక్షత్రమాల ఉండుట (కనబడుట) అసంభావ్యము. అందుచే అట్లు కనబడినచో ఎట్లుండునో అట్లున్నావు అని అభూతోపమ అని చెప్పవలెను. కొందరు వ్యాఖ్యాతలు విపరీతము అనగా రాత్రి అనీ, సూర్యః అనగా పూర్ణచంద్రుడనీ అర్థాలు చెప్పి దానికి ఉపష్టంభకంగా "పరీతం తు దివా ప్రోక్తం విపరీతం తు శర్వరీ, రాకామధ్యగతశ్చన్ద్రః సూర్య ఇత్యభిధీయతే" అను వచనమును ఉదాహరించినారు. పై వాక్యం ప్రస్తుతశ్లోకం దృష్టిలో ఉంచుకొని కల్పించిన వాక్యం అనడంలో సందేహం లేదు. ఇవి క్రమంగా ఇతరగ్రంథాలలోకి కూడా ఎక్కిపోతూ ఉంటాయి. ఇలాంటి చమత్కారాలు మన వ్యాఖ్యాతలు చేస్తూ ఉంటారు. అవన్నీ అప్రామాణికాలు. 9

మూ. అద్య వాలిసముత్థం తే భయం వైరం చ వానర,
ఏకేనాహం ప్రమోక్ష్యామి బాణమోక్షేణ సంయుగే. 10

ప్ర.అ. వానర=సుగ్రీవా! అద్య=నేడు, అహమ్=నేను, సంయుగే =యుద్ధ

మునందు, ఏకేన=ఒక్క, బాణమోక్షేణ= బాణప్రయోగముచేత, తే=నీయొక్క, వాలిసముత్థమ్=వాలివలన కలిగిన, భయమ్=భయమును, వైరం చ=వైరమును, ప్రమోక్ష్యామి =తొలగింపచేసెదను.

తా. సుగ్రీవుడా! నేడు నేను యుద్ధములో ఒక్క బాణమును ప్రయోగించి, నీకు వాలివలన కలిగిన భయమును, వైరమును కూడ తొలగించెదను. 10

మూ. మమ దర్శయ సుగ్రీవ వైరిణం భ్రాతృరూపిణమ్,
వాలీ వినిహతో యావద్వనే పాంసుషు చేష్టతే. 11

ప్ర. అ. సుగ్రీవ=సుగ్రీవుడా! భ్రాతృరూపిణమ్=సోదరుని రూపములో ఉన్న, వైరిణమ్=శత్రువును, మమ=నాకు, దర్శయ=చూపుము. వాలీ =వాలి, వినిహతః=చంపబడినవాడై, వనే=వనమునందు, పాంసుషు =పరాగములలో, యావత్ చేష్టతే=దొర్లగలడు.

తా. సుగ్రీవుడా! సోదరరూపములో ఉన్న నీ శత్రువును నాకు చూపుము. నాచే చంపబడి ఆ వాలి, వనములో, పరాగములో దొర్లగలడు. 11

మూ. యది దృష్టిపథం ప్రాప్తో జీవన్న వినివర్తతే,
తతో దోషేణ మా గచ్ఛేత్పద్యో గర్హేచ్చ మాం భవాన్. 12

ప్ర.అ. దృష్టిపథమ్=నా దృష్టిమార్గమును, ప్రాప్తః=పొందిన, సః= అతడు, జీవన్=జీవించుచు, వినివర్తతే యది=వెళ్లినట్లయితే, తతః=అటుపిమ్మట, భవాన్=నీవు, పద్యః=వెంటనే, మా=నన్ను, దోషేణ=దోషముతో కూడినవానినిగా, గచ్ఛేత్=తెలుసుకొందువుగాక. మామ్ =నన్ను, గర్హేచ్చ=నిందించెదవుగాక.

తా. నా కంట బడిన తరవాత కూడ వాలి ప్రాణాలతో వెనుకకు తిరిగి వెళ్లగలిగిన ట్లయితే నీవు వెంటనే నేను దోషము చేసితినని గ్రహించవచ్చును. నన్ను నిందించవచ్చును.

మూ. ప్రత్యక్షం సప్త తే సాలా మయా బాణేన దారితాః,
తతో వేత్సి బలేనాద్య వాలినం నిహతం రణే. 13

ప్ర. అ. తే==నీయొక్క, ప్రత్యక్షమ్=ఎదురుగానే, మయా= నాచేత, బాణేన=బాణముచేత, సప్త=ఏడు, సాలాః= సాలవృక్షములు, దారితాః=చీల్చబడినవి. తతః=అందువలన, అద్య=నేడు, రణే=యుద్ధమునందు, వాలినమ్=వాలిని, బలేన= నా బలముచేత, నిహతమ్=చంపబడినవానినిగా, వేత్సి= తెలుసుకొనుచున్నావు (తెలిసికొనుము).

తా. నీ ఎదుటనే నేను ఒక్క బాణముతో ఏడు సాలవృక్షములను చీల్చివేసితిని కదా? అందుచేత నేడు వాలి రణములో నా బలముచేత చావనున్నాడని తెలిసికొనుము. 13

మూ. అనృతం నోక్తపూర్వం మే వీర కృచ్ఛ్రేఽపి తిష్ఠతా,
ధర్మలోభపరీతేన న చ వక్ష్యే కథంచన. 14

ప్ర.అ. వీర=ఓ! వీరుడా! కృచ్ఛ్రే=ఆపదయందు, తిష్ఠతాపి= ఉన్న వాడనైనను, ధర్మలోభపరీతేన=ధర్మమునందు ఆసక్తితో కూడిన, మే= నాచేత, అనృతమ్=అసత్యము,న ఉక్తపూర్వమ్=పూర్వ మెన్నడూ పలకబడలేదు. కథంచన=ఏ విధముగానూ కూడ, న వక్ష్యే చ= పలకను కూడ.

తా. ఓ! వీరుడా! ధర్మమునందు అత్యాసక్తి గల నేమ ఎన్ని కష్టములలో ఉన్నను పూర్వ మెన్నడూ అసత్యము పలకలేదు. ఎట్టి పరిస్థితులలోను ఇటుపై కూడ పలకను. 14

మూ. సఫలాం చ కరిష్యామి ప్రతిజ్ఞాం జహి సంభ్రమమ్,
ప్రసూతం కలమక్షేత్రం వర్షేణేవ శతక్రతుః. 15

ప్ర.అ. శతక్రతుః=దేవేంద్రుడు, వర్షేణ=వర్షముచేత, ప్రసూతమ్= అంకురించిన, కలమక్షేత్రమ్ ఇవ=వరిచేనును వలె, ప్రతిజ్ఞామ్= ప్రతిజ్ఞను, సఫలామ్=సఫలమై నదానినిగా, కరిష్యామి=చేయగలను. సంభ్రమమ్=తొందరను, జహి=చంపుము (విడువుము).

తా. దేవేంద్రుడు అంకురించిన వరిపొలమును వర్షము చేత సఫలము చేసినట్లు ప్రతిజ్ఞను సఫలము చేసెదను. భయమును విడువుము. 15

మూ. తదాహ్వాననిమిత్తం చ వాలినో హేమమాలినః,
సుగ్రీవ కురు తం శబ్దం నిష్పతేద్యేన వానరః. 16

ప్ర.అ. సుగ్రీవ=సుగ్రీవుడా! తత్=ఆకారణమువలన, హేమమాలినః= బంగారు మాల గల, వాలినః=వాలియొక్క, ఆహ్వాననిమిత్తం చ= ఆహ్వానముకొరకు, తమ్=అట్టి, శబ్దమ్=శబ్దమును, కురు= చేయుము, యేన=దేనిచేత, వానరః=వాలి, నిష్పతేత్= బైటకువచ్చునో.

తా. సుగ్రీవుడా! ఆ కారణము చేత బంగారు మాలను ధరించు వాలిని యుద్ధమునకు ఆహ్వానించుచు, ఎట్టి శబ్దము చేయుటచే అతడు వెంటనే బైటకు వచ్చునో అట్టి శబ్దము చేయుము. 16

మూ. జితకాశీ బలశ్లాఘీ త్వయా చాధర్షితః పురాత్,
నిష్పతిష్యత్యసంగేన వాలీ స ప్రియసంయుగః. 17

ప్ర.అ. జితకాశీ=జయముచేత ప్రకాశించువాడు, బలశ్లాఘీ=తన బలమును శ్లాఘించుకొనువాడు, త్వయా=నీచేత, అధర్షితః= ఎదిరింపబడనివాడు, ప్రియసంయుగః=ఇష్టమైన యుద్ధముగలవాడు అయిన, సః వాలీ=ఆ వాలి,

అపంగేన=అడ్డులేకుండా, పురాత్= పురమునుండి, నిష్పతిష్యతి=బైటకు రాగలదు.

తా. యుద్ధమునందు చాల ప్రీతి గల ఆ వాలి ఎల్లప్పుడు జయము పొందుచు ప్రకాశించుచున్నాడు. తన బలమును శ్లాఘించుకొనుచుండును. అతడు సిచేత ఎన్నడూ ఓడింపబడలేదు. అందుచే అతడు ఏ అడ్డము లేక నగరమునుండి బైటకు రాగలడు. 17

మూ. రిపూణాం ధర్షితం శ్రుత్వా మర్షయన్తి న పంయుగే,
జావన్తస్తు స్వకం వీర్యం స్త్రీసమక్షం విశేషతః. 18

ప్ర. అ. స్వకమ్=తమ సంబంధమైన, వీర్యమ్=పరాక్రమమును, జావన్తః=ఎరిగినవారు, పంయుగే=యుద్ధమునందు, రిపూణామ్= శత్రువులయొక్క, ధర్షితమ్=ఎదిరించుటను, శ్రుత్వా=విని, న మర్షయన్తి=సహించరు. స్త్రీ పమక్షమ్=స్త్రీల ఎదుట, విశేషతః= విశేషించి సహించరు.

తా. తమకున్న బలమును గూర్చి తెలిసినవాళ్లు యుద్ధమునకు రమ్మని శత్రువుల పిలుపు విని సహించజాలరు. స్త్రీల సమక్షమున అసలే సహించజాలరు.

మూ. స తు రామవచః శ్రుత్వా సుగ్రీవో హేమపిఙ్గలః,
ననర్ద క్రూరనాదేన వినిర్భిన్దన్నివామ్బరమ్. 19

ప్ర-అ. హేమపిఙ్గలః=బంగారమువలె పచ్చని వర్ణము గల, పః సుగ్రీవః= ఆ సుగ్రీవుడు, రామవచః=రాముని వచనమును, శ్రుత్వా=విని, అమ్బరమ్=ఆకాశమును, వినిర్భిన్దన్నివ=బ్రద్దలు కొట్టుచున్నవాడు వలె, క్రూరనాదేన=క్రూరమైన ధ్వనితో, ననర్ద=ధ్వని చేసెను.

తా. బంగారమువలె పచ్చని వర్ణము గల ఆ సుగ్రీవుడు రాముని మాటలు విని, ఆకాశమును బ్రద్దలు కొట్టుచున్నాడా అన్నట్లు క్రూరమైన శబ్దముతో ధ్వని చేసెను. 19

మూ. తత్ర శబ్దేన విత్రస్తా గావో యాన్తి హతప్రభాః,
రాజదోషపరామృష్టాః కులస్త్రియ ఇవాకులాః. 20

ప్ర-అ. తత్ర=అక్కడ, గావః=గోవులు, శబ్దేన=సుగ్రీవుని ధ్వనిచేత, విత్రస్తాః=భయపడినవై, హతప్రభాః=కొట్టబడిన కాంతి గలవై, రాజదోషపరా మృష్టాః=రాజు యొక్క సరిగా పాలనచేయకపోవుట అనే దోషముచేత పరులచే స్పృశింపబడిన, కులస్త్రియః యథా=కులస్త్రీలవలె, ఆకులాః=వ్యాకులమైనవై, యాన్తి=పారిపోవుచున్నవి. (పారిపోయినవి).

తా. సుగ్రీవుడు చేసిన ధ్వని విని భయబడిన గోవులు కాంతివిహీనములై రాజు తన ధర్మమైన ప్రజాపరిపాలనమును సరిగా నిర్వర్తించకపోవుటచే పరులచేత

ఆక్రమింపబడిన కులస్త్రీల వలె వ్యాకులములై పరుగెత్తినవి. 20

మూ. ద్రవన్తి చ మృగాః శీఘ్రం భగ్నా ఇవ రణే హయాః,
పతన్తి చ ఖగా భూమౌ క్షీణపుణ్యా ఇవ గ్రహాః. 21

ప్ర.అ. రణే=యుద్ధమునందు, భగ్నాఃఓడిపోయిన, హయాఃఇవ=గుఱ్ఱముల వలె, మృగాఃమృగములు, శీఘ్రమ్=శీఘ్రముగా, ద్రవన్తి చ=పారిపోవుచున్నవి. ఖగాఃపక్షులు, క్షీణపుణ్యాఃక్షీణమైన పుణ్యము గల, గ్రహాఃఇవ=నక్షత్రముల వలె, భూమౌ=భూమియందు, పతన్తి చ=పడిపోయినవి.

తా.మృగములు యుద్ధములో ఓడిపోయిన అశ్వముల వలె పారిపోయినవి. పక్షులు పుణ్యము క్షీణించగా పడిపోవుచున్న నక్షత్రముల వలె నేలపై రాలిపోయినవి. 21

మూ. తతః సజీమూతకృతప్రణాదో
నాదం హ్యముఞ్చత్త్వరయా ప్రతీతః,
సూర్యాత్మజః శౌర్యవివృద్ధతేజాః
పరిత్వతిర్వానిలచఞ్చలోర్మిః. 22

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కిన్ధాకాణ్డే
చతుర్దశః సర్గః.

ప.అ. తతఃఅటుపిమ్మట, జీమూతకృతప్రణాదఃమేఘమువలె చేయబడిన ధ్వని గల, ప్రతీతఃధ్వనిచేయుటలో ప్రసిద్ధుడైన, సూర్యాత్మజఃసుగ్రీవుడు, శౌర్యవివృద్ధతేజాఃశౌర్యముచేత వృద్ధిచెందిన తేజస్సు గలవాడై, అనిలచఞ్చలోర్మిఃవాయువుచేత చంచలములైన తరంగములు గల, సరిత్పతిర్వాసముద్రము వలె, త్వరయాతొందరతో, నాదమ్ధ్వనిని, అముఞ్చత్విడచెను.

తా. పిమ్మట మేఘము వలె ధ్వని చేయగలవాడు, ధ్వనిచేయుటలో ప్రసిద్ధుడు అయిన సూర్యకుమారుడైన సుగ్రీవుడు శౌర్యముచేత వృద్ధి చెందిన తేజస్సుతో గాలికి కదలుచున్న తరంగములు గల సముద్రుడు వలె శీఘ్రముగా గొప్ప ధ్వని చేసెను. 22

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో పదునాల్గవ సర్గ సమాప్తము.

అథ పఞ్చదశః సర్గః

[సుగ్రీవుని అరపులు విని వాలి యుద్ధానికై బయలుదేరి వచ్చుచుండగా తార ఆతనిని నివారించుట]

మూ. అథ తస్య వినాదం తం సుగ్రీవస్య మహాత్మనః,
శుశ్రావాన్తఃపురగతో వాలీ భ్రాతురమర్షణః. 1

ప్ర.అ. అథ=అటుపిమ్మట, మహాత్మనః=మహాత్ముడైన, భ్రాతుః= సోదరుడైన, తస్య సుగ్రీవస్య=ఆ సుగ్రీవునియొక్క, తం నినాదమ్= ఆ ధ్వనిని, అన్తఃపురగతః=అంతఃపురములో ఉన్న, అమర్షణః= కోపస్వభావము గల, వాలీ=వాలి, శుశ్రావ=వినెను.

తా. పిమ్మట, అంతఃపురములో నున్న, కోపస్వభావముగల వాలి తన సోదరుడు, మహాత్ముడు అయిన ఆ సుగ్రీవుడు చేయుచున్న ధ్వనిని వినెను. 1

మూ. శ్రుత్వా తు తస్య నివదం సర్వభూతప్రకమ్పనమ్,
మదశ్చైకపదే నష్టః క్రోధశ్చాపాదితో మహాన్. 2

ప్ర.అ. తస్య=ఆతనియొక్క, సర్వభూతప్రకమ్పనమ్=సకలప్రాణులను వణికించే, నినదమ్=ధ్వనిని, శ్రుత్వా=విని, ఏకపదే=ఒక్క మారుగా, మదః చ=మదము, నష్టః=నశించినది. మహాన్= గొప్ప, క్రోధః=క్రోధము, ఆపాదితశ్చ=తెచ్చుకొనబడినది.

తా. సకలప్రాణులకు వణకు పుట్టించే ఆ సుగ్రీవుని ధ్వని వినగానే వాలి మత్తు అంతా తొలగిపోయెను. చాల కోపము కూడ వచ్చెను. 2

మూ. తతో రోషపరీతాఙ్గో వాలీ స కనకప్రభః,
ఉపరక్త ఇవాదిత్యః సద్యో నిష్ప్రభతాం గతః. 3

ప్ర.అ. తతః=అటుపిమ్మట, రోషపరీతాఙ్గః=కోపముతో నిండిన శరీరము గల, కనకప్రభః =బంగారు కాంతి గల, సః వాలీ=ఆ వాలి, ఉపరక్తః=గ్రహణము పట్టిన, ఆదిత్యః ఇవ=సూర్యుడు వలె, సద్యః=వెంటనే, నిష్ప్రభతామ్= కాంతి లేకపోవుటను, గతః=పొందినాడు.

తా. అప్పుడు బంగారు రంగు గల ఆ వాలి, రోషముతో శరీరము అంతా నిండగా గ్రహణము పట్టిన సూర్యుడు వలె వెంటనే కాంతివిహీనుడయ్యెను. 3

మూ. వాలీ దంష్ట్రాకరాళస్తు క్రోధాద్దీప్తాగ్నిసన్నిభః,
భాత్యుత్పతితపద్మాభః సమృణాల ఇవ హ్రదః. 4

ప్ర.అ. దంష్ట్రాకరాళః=కోరలచేత ఎత్తు పల్లములతో ఉన్నవాడు, క్రోధాత్=కోపమువలన, దీప్తాగ్నిసన్నిభః=ప్రజ్వలించుచున్న అగ్నివలె ఉన్నవాడు అయిన, వాలీ=వాలి, ఉత్పతితపద్మాభః=పైకి వ్యాపించిన ఎఱ్ఱని పద్మముల కాంతి గల, సమృణాలః=తామరతూడులతో కూడిన, హ్రదః ఇవ=చెరువు వలె, భాతి=ప్రకాశించుచున్నాడు.

తా. కోరలతో ఎత్తు పల్లములు కలిగి, కోపమువలన ప్రజ్వలించుచున్న అగ్ని వలె ఉన్న వాలి, పద్మముల కాంతి పైకి ప్రసరించి తామరతూడులతో నిండిన చెరువు వలె ఉండెను. 4

మూ. శబ్దం దుర్మర్షణం శ్రుత్వా నిష్పపాత తతో హరిః,
వేగేన చ పదన్యాసైర్దారయన్నివ మేదినీమ్. 5

ప్ర.అ. తతః=అటు పిమ్మట, హరిః=వాలి, దుర్మర్షణమ్=సహింప శక్యము కాని, శబ్దమ్=శబ్దమును, శ్రుత్వా=విని, వేగేన=వేగముతో, పదన్యాసైః=పాద న్యాసములచేత, మేదినీమ్=భూమిని, దారయన్నివ=చీల్చివేయుచున్నవాడు వలె, నిష్పపాత=శీఘ్రముగా బైటకు వచ్చెను.

తా. సహింప శక్యము కాని ఆ శబ్దమును వినగానే వాలి పాదన్యాసములచేత భూమిని చీల్చివేయుచున్నాడా అన్నట్లు వేగముగా బైటకు వచ్చెను. 5

మూ. తం తు తారా పరిష్వజ్య స్నేహాద్దర్శితసౌహృదా,
ఉవాచ త్రస్తసంభ్రాన్తా హితోదర్కమిదం వచః. 6

ప్ర.అ. తారా=తార, తమ్=ఆతనిని, స్నేహాత్=స్నేహమువలన, పరిష్వజ్య=కౌగలించుకొని, దర్శితసౌహృదా=చూపబడిన ప్రేమ గలదై, త్రస్తసంభ్రాన్తా=భయపడినదై, కంగారుపడుచున్నదై, హితోదర్కమ్=హితము, భవిష్యత్తులో మంచి ఫలమును ఇచ్చేది అయిన, ఇదం వచః=ఈ వచనమును, ఉవాచ=పలికెను.

తా. అప్పుడు భయపడి కంగారుపడుచున్న తార ఆతనిని స్నేహపూర్వకముగా కౌగలించుకొని, ప్రేమను చూపుచు హితము, భవిష్యత్తులో మంచి ఫలమును ఇచ్చేదీ అయిన వాక్యమును పలికెను. 6

మూ. సాధు క్రోధమిదం వీర నదీవేగమివాగతమ్,
శయనాదుత్థితః కాల్యం త్యజ భుక్తామివ స్రజమ్. 7

ప్ర.అ. వీర=వీరుడా! నదీవేగమివ=నదీవేగము వలె, ఆగతమ్=వచ్చిన, ఇదమ్=ఈ, క్రోధమ్=క్రోధమును, కాల్యమ్=ప్రాతఃకాలమున, శయనాత్=శయన

మునుండి, ఉత్థితః=లేచినవాడు, భుక్తామ్= అనుభవించబడిన, స్రజమివ=మాలికను వలె, సాధు=బాగుగా, త్యజ=విడిచిపెట్టుము.

తా. ఓ వీరుడా! నదీవేగము వలె వచ్చిన ఈ కోపమును, ప్రాతఃకాలమునందు శయనమునుండి లేచినవాడు అనుభవించబడిన పుష్పమాలను విడచి నట్లు విడువుము. 7

మూ. కాల్యమేతేన సంగ్రామం కరిష్యసి చ వానర,
వీర తే శత్రుబాహుల్యం ఫల్గుతా వా న విద్యతే. 8

ప్ర. అ. వానర=ఓ వాలీ! ఏతేన=వీనితో, కాల్యమ్=ప్రాతఃకాలమునందు, సంగ్రామమ్=యుద్ధమును, కరిష్యసి=చేయగలవు. వీర=వీరుడా! తే= నీకు, శత్రుబాహుల్యమ్=శత్రువుల బాహుల్యము కాని, ఫల్గుతా వా=నీచత్వము గాని, న విద్యతే=లేదు.

తా. ఓ వీరుడా! నీవు ఈతనితో రేపు ప్రాతఃకాలము యుద్ధము చేయవచ్చును. నీకు శత్రువులు చాలామంది లేరు కదా? నీవు దుర్బలుడవు కూడ కావు కదా? (ఈ శ్లోకాన్ని పట్టి సుగ్రీవాదులు వాలితో యుద్ధానికి రాత్రి వచ్చినట్లు తెలియుచున్నది. అది అసంగతము. ప్రాచ్యప్రతిలో ఈ శ్లోకం లేదు) 8

మూ. సహసా తవ నిష్క్రిమో మమ తావన్న రోచతే,
శ్రూయతామభిధాస్యామి యన్నిమిత్తం నివార్యసే. 9

ప్ర.అ. సహసా=వెంటనే, తవ=నీయొక్క, నిష్క్రిమః=బైటకు వెళ్లుట, మమ=నాకు, న రోచతే తావత్=ఇష్టము కాదు. యన్నిమిత్తమ్=ఎందువలన, నివార్యసే=నివారింపబడుచున్నావో, అభిధాస్యామి=చెప్పెదను; శ్రూయతామ్=వినబడుగాక.

తా. వెంటనే నీ విట్లు బయలుదేరి యుద్ధానికి వెళ్లుట నాకు ఇష్టము కాదు. నిన్ను నేను ఎందుచేత నివారించుచున్నానో చెప్పెదను; వినుము. 9

మూ. పూర్వమాపతితః క్రోధాత్స త్వామాహ్వయతే యుధి,
నిష్పత్య చ నిరస్తస్తే హన్యమానో దిశో గతః. 10

ప్ర.అ. సః= అతడు, పూర్వమ్=పూర్వము, క్రోధాత్=కోపమువలన, ఆపతితః= వచ్చినవాడై, త్వామ్=నిన్ను, యుధి=యుద్ధమునందు, ఆహ్వయతే=పిలచినాడు తే=నీకు(నీచేత), నిష్పత్య=బైటకువెళ్లి, నిరస్తః=ఓడింపబడినవాడై, హన్యమానః= కొట్టబడుచున్నవాడై, దిశః= దిక్కులను గూర్చి, గతః=వెళ్లినాడు.

తా. ఇంతకు పూర్వమే ఆ సుగ్రీవుడు కోపముతో వచ్చి నిన్ను యుద్ధానికై పిలిచినాడు. నీవు బైటకు వెళ్లి ఆతని కొట్టి ఓడించగా, దిక్కులు పట్టి పారిపోయినాడు. 10

మూ. త్వయా తస్య నిరస్తస్య పీడితస్య విశేషతః,
ఇహైత్య పునరాహ్వానం శఙ్కాం జనయతీవ మే. 11

ప్ర.అ. త్వయా=నీచేత, నిరస్తస్య=ఓడింపబడినవాడు, విశేషతః=విశేషించి, పీడితస్య=పీడించబడినవాడు అయిన, తస్య=ఆతనియొక్క, ఇహ=ఇక్కడికి, పునః=మరల, ఏత్య=వచ్చి, ఆహ్వానమ్=యుద్ధానికై పిలచుట, మే= నాకు, శఙ్కామ్=శంకను, జనయతీవ=కలిగించుచున్నట్లున్నది.

తా. నీవు ఓడించి విశేషముగా పీడించిన తరవాత కూడ ఆతడు మరల ఇక్కడికి వచ్చి నిన్ను యుద్ధానికై పిలచుట నా మనస్సులో శంకను కలిగించుచున్నది. 11

మూ. దర్పశ్చ వ్యవసాయశ్చ యాదృశస్తస్య నర్దతః,
నినాదస్య చ సంరమ్భో నైతదల్పం హి కారణమ్. 12

ప్ర.అ. నర్దతః=ధ్వని చేయుచున్న, తస్య=ఆతనియొక్క, దర్పశ్చ=దర్పము, వ్యవసాయశ్చ=ఉద్యమమూ, నినాదస్య=ధ్వనియొక్క, సంరమ్భః=తొందర, ఏతత్=ఇది, అల్పమ్=అల్పమైన, కారణమ్=కారణము, న హి= కాదు కదా?

తా. గట్టిగా గర్జించుచున్న ఆ సుగ్రీవుని దర్పము, నిశ్చితమైన ప్రయత్నము, ఆతని ధ్వనిలోని తీవ్రత్వము - వీటికి అన్నింటికి ఏదో గొప్ప కారణము ఉండవలెను.

మూ. నాసహాయమహం మన్యే సుగ్రీవం తమిహాగతమ్,
అవష్టబ్ధసహాయశ్చ యమాశ్రిత్యైష గర్జతి. 13

ప్ర.అ. ఇహ=ఇక్కడికి, ఆగతమ్=వచ్చిన, తం సుగ్రీవమ్=ఆ సుగ్రీవుని, అసహాయమ్=సహాయుడు లేనివానినిగా, న మన్యే=తలవను. అవష్టబ్ధసహాయశ్చ=ప్రబలుడైన సహాయుడు కలవాడై, యమ్=ఎవనిని, ఆశ్రిత్య=ఆశ్రయించి, ఏషః=ఈతడు, గర్జతి=గర్జించుచున్నాడో.

తా. ఈ సుగ్రీవుడు ఎవరో సాహాయ్యము చేసేవారు లేకుండగా ఇక్కడికి వచ్చినా డని నేను అనుకొనను. ఆతని కెవ్వరో ప్రబలుడైన సహాయుడు ఉన్నాడు. ఆతని ఆశ్రయ ముండుటచేతనే ఇతడు ఈ విధముగా గర్జించుచున్నాడు. 13

మూ. ప్రకృత్యా నిపుణశ్చైవ బుద్ధిమాంశ్చైవ వానరః,
నాపరీక్షితవీర్యేణ సుగ్రీవః సఖ్యమేష్యతి. 14

ప్ర.అ. ప్రకృత్యా=స్వభావముచేత, నిపుణశ్చైవ=నేర్పు గలవాడు, బుద్ధిమాంశ్చైవ=బుద్ధిమంతుడూ అయిన, వానరః=వానరుడైన, సుగ్రీవః = సుగ్రీవుడు, అపరీక్షితవీర్యేణ=పరీక్షించబడని పరాక్రమము గలవానితో, సఖ్యమ్= స్నేహమును, న ఏష్యతి=పొందడు.

తా. సుగ్రీవుడు సహజముగానే మంచి నేర్పరి. బుద్ధి గలవాడు. ఆతడు ఎదుటివాని పరాక్రమమును పరీక్షించకుండా ఆతనితో సఖ్యము చేసికొనడు.14

మూ. పూర్వమేవ మయా వీర శ్రుతం కథయతో వచః,
అఙ్గదస్య కుమారస్య వక్ష్యామ్యద్య హితం వచః.

ప్ర.అ. వీర=వీరుడా!. పూర్వమేవ=పూర్వమే, కథయతః=(నాకు)చెప్పిన, కుమారస్య=కుమారుడైన, అఙ్గదస్య=అంగదునియొక్క, వచః=వచనము, మయా=నాచేత, శ్రుతమ్=వినబడినది. హితమ్=హితమైన, వచః=ఆ వచనమును, అద్య=ఇప్పుడు, వక్ష్యామి=చెప్పెదను.

తా. వీరుడా! కుమారుడైన అంగదుడు పూర్వమే నాకు చెప్పి ఉన్నాడు. హితమైన ఆ వచనమును ఇప్పుడు చెప్పుచున్నాను. 15

మూ. అఙ్గదస్తు కుమారోఽయం వనాన్తముపనిర్గతః,
ప్రవృత్తిస్తేన కథితా చారై రాసీన్నివేదితా. 16

ప్ర.అ. కుమారః=కుమారుడైన, అయమ్ అఙ్గదః=ఈ అంగదుడు, వనాన్తమ్=వనప్రాంతదేశమును గూర్చి, ఉపనిర్గతః=వెళ్లినాడు. తేన=వానిచేత, ప్రవృత్తిః=వార్త, కథితా=చెప్పబడినది. చారైః=గూఢచారులచేత, నివేదితా= తెలుపబడినది, ఆసీత్=ఆయెను.

తా. కుమారుడైన అంగదుడు అరణ్యము సరిహద్దులకు వెళ్లివచ్చినాడు. ఆత డొక వార్త చెప్పినాడు. ఆతని కీ వార్తను గూఢచారులు చెప్పినారట. 16

మూ. అయోధ్యాధిపతేః పుత్రౌ శూరౌ సమరదుర్జయౌ,
ఇక్ష్వాకూణాం కులే జాతౌ ప్రస్థితౌ రామలక్ష్మణౌ, 17
సుగ్రీవప్రియకామార్థం ప్రాప్తౌ తత్ర దురాసదౌ.

ప్ర.అ. ఇక్ష్వాకూణామ్=ఇక్ష్వాకువంశరాజులయొక్క, కులే=కులమునందు, జాతౌ=పుట్టినవారు, అయోధ్యాధిపతేః=అయోధ్యాప్రభువుయొక్క, పుత్రౌ= పుత్రులు, శూరౌ=శూరులు, సమరదుర్జయౌ=యుద్ధములో జయింప శక్యము కానివారు అయిన, రామలక్ష్మణౌ=రామలక్ష్మణులు, ప్రస్థితౌ=(దేశములో) సంచరించుచున్నారు. దురాసదౌ=ఎదిరింప శక్యము కాని వారిద్దరూ, సుగ్రీవప్రియకామార్థమ్=సుగ్రీవుని ప్రియమైన కోరిక తీర్చుటకు, తత్ర=అచటికి, ప్రాప్తౌ=వచ్చినారు.

తా. ఇక్ష్వాకువంశములో పుట్టినవారు, అయోధ్యాధిపతియైన దశరథుని కుమారులు, శూరులు , యుద్ధములో ఎవ్వరిచేత జయింప శక్యము కానివారు అయిన రామలక్ష్మణులు దేశములో సంచరించుచున్నారట. ఎదిరింప శక్యము కాని వారిద్దరూ సుగ్రీవునకు ఇష్టమైన కోరికను తీర్చుటకై అక్కడికి వచ్చినారట.

మూ. స తే భ్రాతుర్హి విఖ్యాతః సహాయో రణకర్మణి, 18
రామః పరబలామర్దీ యుగాన్తాగ్నిరివోత్థితః.

ప్ర.అ. రణకర్మణి=యుద్ధము చేయుటయందు, విఖ్యాతః=ప్రసిద్ధుడు, ఉత్థితః=పైకి లేచిన, యుగాన్తాగ్నిరివ=యుగాంతమునందు అగ్ని వలె, పరబలామర్దీ= శత్రుబలమును మర్దించువాడు అయిన, సః రామః=ఆ రాముడు, తే=నీయొక్క, భ్రాతుః=సోదరునకు, సహాయః హి=సహాయుడు కదా.

తా. రాముడు యుద్ధము చేయుటలో ప్రసిద్ధి చెందినవాడు. విజృంభించిన ప్రలయకాలాగ్ని వలె శత్రుసైన్యమును నశింప చేయువాడు. అట్టి రాముడు నీ సోదరునకు సహాయు డైనాడట. 18

మూ. నివాసవృక్షః సాధూనామాపన్నానాం పరా గతిః, 19
ఆర్తానాం సంశ్రయశ్చైవ యశసశ్చైకభాజనమ్.

ప్ర.అ. సాధూనామ్=సత్పురుషులకు, నివాసవృక్షః=నివాసవృక్షమైనవాడు, ఆపన్నానామ్=ఆపదలు వచ్చినవారికి, పరా=ఉత్తమమైన, గతిః=గతి. ఆర్తానామ్=దుఃఖితులకు, సంశ్రయశ్చైవ=ఆశ్రయ మైనవాడు. యశసః= కీర్తికి, ఏకభాజనమ్=ఒకే ఒక స్థానము.

తా. రాముడు సాధుజనులకు నివాసవృక్షమువంటివాడు. ఆపదలలో ఉన్నవారికి ఉత్తమమైన గతి (రక్షకుడు). దుఃఖితులకు ఆశ్రయమిచ్చువాడు. కీర్తికి ఒకే ఒక స్థానము. 19

మూ. జ్ఞానవిజ్ఞానసంపన్నో నిదేశే నిరతః పితుః, 20
ధాతూనామివ శైలేన్ద్రో గుణానామాకరో మహాన్.

ప్ర.అ. జ్ఞానవిజ్ఞానసంపన్నః=లౌకికజ్ఞానముతోను శాస్త్రజ్ఞానముతోను కూడిన వాడు. పితుః=తండ్రియొక్క, నిదేశే=ఆజ్ఞయందు, స్థితః=ఉన్నవాడు. శైలేన్ద్రః=హిమవత్పర్వతము, ధాతూనామివ=ధాతువులకు వలె, గుణానామ్=గుణములకు, మహాన్=గొప్ప, ఆకరః=గనియైనవాడు.

తా. రాముడు లౌకికజ్ఞానము, శాస్త్రజ్ఞానము కలవాడు. పిత్రాజ్ఞను పాలించువాడు. హిమవత్పర్వతము ధాతువులకు వలె సద్గుణములకు గొప్ప గని వంటివాడు. 20

మూ. తత్ క్షమో న విరోధస్తే సహ తేన మహాత్మనా, 21
దుర్జయేనాప్రమేయేణ రామేణ రణకర్మసు.

ప్ర.అ.తత్=ఆ కారణమువలన, మహాత్మనా=మహాత్ముడు, రణకర్మసు= యుద్ధములందు, దుర్జయేన=జయింప శక్యము కానివాడు, అప్రమేయేణ= ఇంతటి వాడని చెప్పుటకు శక్యము కానివాడు అయిన, తేన రామేణ=ఆ రామునితో,

తే=నీకు, విరోధఃవిరోధము, న క్షమఃతగినది కాదు.

తా. మహాత్ముడైన రాముడు యుద్ధములో జయింప శక్యము కానివాడు. ఊహింప శక్యము కాని బలపరాక్రమాదులు కలవాడు. అట్టి రామునితో నీకు విరోధము తగదు. 21

మూ. శూర వక్ష్యామి తే కించిన్న చేచ్ఛామ్యభ్యసూయితుమ్, 22
శ్రూయతాం క్రియతాం చైవ తవ వక్ష్యామి యద్ధితమ్.

ప్ర.అ. శూర=శూరుడా! తే=నీకు, కించిత్=కొంచెము, వక్ష్యామి=చెప్పెదను. అభ్యసూయితుమ్=(నీవు)కోపించుటకు, న ఇచ్ఛామి=ఇచ్ఛయించను. తవ=నీకు, హితమ్=హితమైనదానిని, యత్ వక్ష్యామి=దేనిని చెప్ప నున్నానో అది, శ్రూయతామ్=వినబడుగాక. క్రియతాం చ=చేయబడుగాక.

తా. శూరుడా! నీ కొక విషయమును చెప్పెదను. నీవు కోపగించకూడదు. నేను నీకు చెప్పే హితమును విని ఆ విధముగా చేయుము. 22

మూ. యౌవరాజ్యేన సుగ్రీవం తూర్ణం త్వమభిషేచయ, 23
విగ్రహం మా కృథా వీర భ్రాత్రా రాజన్యవీయసా.

ప్ర.అ. వీర=వీరుడా! రాజన్=రాజా! త్వమ్=నీవు, తూర్ణమ్= శీఘ్రముగా, సుగ్రీవమ్=సుగ్రీవుని, యౌవరాజ్యేన=యౌవరాజ్యముతో, అభిషేచయ=అభిషిక్తుని చేయుము. యవీయసా=చిన్నవాడైన, భ్రాత్రా= సోదరునితో, విగ్రహమ్=విరోధమును, మా కృథాఃచేయకుము.

తా. వీరుడవైన రాజా! నీవు వెంటనే సుగ్రీవుని యౌవరాజ్యాభిషిక్తుని చేయుము. తమ్మునితో విరోధము పెట్టుకొనకుము. 23

మూ. అహం హి తే క్షమం మన్యే తేన రామేణ సౌహృదమ్, 24
సుగ్రీవేణ చ సంప్రీతిం వైరముత్సృజ్య దూరతః.

ప్ర.అ. వైరమ్=వైరమును, దూరతఃదూరముగా, ఉత్సృజ్య=విడచి, సుగ్రీవేణ=సుగ్రీవునితో, సంప్రీతిమ్=ప్రేమను, తేన రామేణ=ఆ రామునితో, సౌహృదమ్=స్నేహమును, తే=నీకు, క్షమమ్=తగినదానినిగా, అహమ్= నేను, మన్యే=తలచుచున్నాను.

తా. నీవు వైరమును దూరముగా విడచి సుగ్రీవునిపై ప్రేమ చూపవలెనని, ఆ రామునితో స్నేహము చేసికొనవలె ననీ నేను కోరుచున్నాను. 24

మూ. లాలనీయో హి తే భ్రాతా యవీయానేష వానరః, 25
తత్ర వా సన్నిహస్థో వా సర్వథా బన్ధురేవ తే.

ప్ర.అ. యవీయాన్ భ్రాతా=చిన్న సోదరుడైన, ఏషః వానరః=ఈ సుగ్రీవుడు, తే= నీకు, లాలనీయః హి=లాలనచేయదగినవాడు కదా? తత్ర=అక్కడ, సన్ వా=ఉన్నవాడైనా, ఇహస్థో వా=ఇక్కడ ఉన్నవాడైనా, సర్వథా=అన్ని విధములా, తే=నీకు, బన్ధురేవ=బంధువే.

తా. నీ తమ్ముడైన ఈ సుగ్రీవుడు నీవు లాలన చేయవలసినవాడు. అతడు అక్కడ ఉన్నా, ఇక్కడ ఉన్నా అన్ని విధాలా నీ బంధువే కదా! 25

మూ. న హి తేన సమం బన్ధుం భువి పశ్యామి కఞ్చన, 26
దానమానాదిసత్కారైః కురుష్వ ప్రత్యనన్తరమ్,
వైరమేతత్సముత్సృజ్య తవ పార్శ్వే స తిష్ఠతు. 27

ప్ర.అ. తేన=అతనితో, సమమ్=సమానుడైన, బన్ధుమ్=బంధువును, కంచన =ఎవనినీ, భువి=ఈ భూలోకములో, న పశ్యామి హి=చూడను. ఏతత్= ఈ, వైరమ్=వైరమును, సముత్సృజ్య=విడచి, దానమానాదిసత్కారైః= దానము, గౌరవము మొదలైన సత్కారములచేత, ప్రత్యనన్తరమ్=(సమీపమునందున్నవానినిగా) నీ తరువాతవానినిగా, కురుష్వ=చేయుము. సః=అతడు, తవ = నీయొక్క, పార్శ్వే=పార్శ్వమునందు, తిష్ఠతు=ఉండుగాక.

తా. నీకు సుగ్రీవుని వంటి బంధు వెవ్వడూ ఈ భూలోకములో లేడు. ఈ వైరమును విడచి, ఆతనికి తగు దానము, గౌరవము మొదలైన సత్కారములను చేయుచు నీ తరవాతవానినిగా చేయుము. అతనిని ఎల్లప్పుడు నీ ప్రక్కనే ఉంచుకొనుము. 26,27

మూ. సుగ్రీవో విపులగ్రీవో మహాబన్ధుర్మతస్తవ,
భ్రాతృసౌహృదమాలమ్బ్య నాన్యా గతిరిహాస్తి తే. 28

ప్ర.అ. విపులగ్రీవః=విశాలమైన కంఠము గల, సుగ్రీవః=సుగ్రీవుడు, తవ= నీకు, మహాబన్ధుః=గొప్ప బంధువుగా, మతః=అంగీకరింపబడినాడు. భ్రాతృసౌహృ దమ్=సోదరస్నేహమును, ఆలమ్బ్య=అవలంబించుము. తే= నీకు, ఇహ=ఇక్కడ, అన్యా గతిః=మరొక మార్గము, నాస్తి=లేదు.

తా. విశాలమైన కంఠము గల సుగ్రీవుని మించిన బంధువు మరొకడు నీకు లేడు. అతని విషయమున సోదరస్నేహము చూపుము. నీకు ఇప్పుడు మరొక మార్గము లేదు. 28

మూ. యది తే మత్ప్రియం కార్యం యది చావైషి మాం హితామ్,
యాచ్యమానః ప్రియత్వేన పాధు వాక్యం కురుష్వ మే. 29

ప్ర.అ. తే=నీకు, మత్ప్రియమ్=నాకు ప్రియము, కార్యం యది=చేయదగినది అయితే, మామ్=నన్ను, హితామ్=హితురాలినిగా, అవైషి యది =నీవు భావించిన

ట్లయితే, ప్రియత్వేన=ప్రియుడవగుటచేత, యాచ్యమానః= ప్రార్థింపబడుచున్న నీవు, మే=నాయొక్క, వాక్యమ్=వాక్యమును, సాధు= బాగుగా, కురుష్వ=చేయుము.

తా. నీవు నాకు ప్రియమును చేయవలె నని కోరినచో, నేను నీ హితమును కోరేదానను అని భావించినచో, నా మాట ప్రకారము బాగుగా ఆచరించుము. నీవు ప్రియుడ వగుటచే ప్రార్థించుచున్నాను. 29

మూ. ప్రసీద పథ్యం శృణు జల్పితం హి మే
న రోషమేవానువిధాతుమర్హసి,
క్షమో హి తే కోశలరాజసూనువా
న విగ్రహః శక్రసమానతేజసా. 30

ప్ర.అ. ప్రసీద=అనుగ్రహించుము. మే=నాయొక్క, పథ్యమ్= పథ్యమైన, జల్పితమ్=మాటను, శృణు=వినుము. రోషమేవ=కోపమునే, అనువిధాతుమ్=చేయుటకు, న అర్హసి=తగవు. శక్రసమానతేజసా= దేవేంద్రునితో సమానమైన తేజస్సు గల, కోశలరాజసూనునా=రామునితో, తే= నీకు, విగ్రహః=విరోధము, న క్షమః హి=తగినది కాదు కదా!

తా. నన్ను అనుగ్రహించి నేను చెప్పిన హితవాక్యమును వినుము. కోపమును మాత్రమే అనుసరించకుము. దేవేంద్రునితో సమానమైన తేజస్సు గల రామునితో నీకు విరోధము తగదు. 30

మూ. తదా హి తారా హితమేవ వాక్యం
తం వాలినం పథ్యమిదం బభాషే,
న రోచతే తద్వచనం హి తస్య
కాలాభిపన్నస్య వినాశకాలే. 31

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కింధాకాణ్డే
పఞ్చదశః సర్గః.

ప్ర.అ. తదా=అప్పుడు, తారా=తార, తం వాలినమ్=ఆ వాలిని గూర్చి, హితమ్=లాభకరము, పథ్యమ్=శ్రేయస్కరము అయిన, ఇదం వాక్యమ్=ఈ వాక్యమును, బభాషే=పలికెను. కాలాభిపన్నస్య=కాలముచేత ఆక్రమించబడిన, తస్య=ఆతనికి, వినాశకాలే=వినాశకాలమునందు, తత్ వచనమ్=ఆ వచనము, న రోచతే=ఇష్టము కాలేదు.

తా. అప్పుడు తార పలికిన మాటలు లాభకరములు, మంచిని చేయునవి అయినను వినాశకాలము దాపురించుటచే వాలికి ఆ మాటలు ఇష్టము కాలేదు.31

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో పదునైదవ సర్గ సమాప్తము.

అథ షోడశః సర్గః

[తార మాటలు లెక్క చేయక వాలి బైటకు వచ్చి సుగ్రీవునితో ఘోరయుద్ధము చేయుట; రాముని బాణము వక్షస్థలమును భేదించగా నేల పై కూలుట]

మూ. తామేవం బ్రువతీం తారాం తారాధిపనిభాననామ్,
వాలీ నిర్భర్త్సయామాస వచనం చేదమబ్రవీత్. 1

ప్ర.అ. ఏవమ్=ఇట్లు, బ్రువతీమ్=పలుకుచున్న, తారాధిపనిభాననామ్=చంద్రునితో సమానమైన ముఖము గల, తాం తారామ్=ఆ తారను, వాలీ=వాలి, నిర్భర్త్సయామాస=భయపెట్టెను (కసరికొనెను). ఇదమ్=ఈ, వచనం చ=వచనమును కూడ, అబ్రవీత్=పలికెను.

తా. ఈ విధముగా పలుకుచున్న చంద్రునితో సమానమైన ముఖము గల తారను కసరికొనుచు వాలి ఇట్లు పలికెను. 1

మూ. గర్జతోఽస్య సుసంరబ్ధం భ్రాతుః శత్రోర్విశేషతః,
మర్షయిష్యామి కేనాపి కారణేన వరాననే. 2

ప్ర.అ. వరాననే=మంచి ముఖము గలదానా! భ్రాతుః=సోదరుడు, విశేషతః= విశేషించి, శత్రోః=శత్రువు అయిన, అస్య=ఇతడు, సుసంరబ్ధమ్=చాల తొందరగా, గర్జతః=గర్జించుచుండగా, కేనాపి కారణేన=ఏ కారణముచేతనైనా, మర్షయిష్యామి=సహించెదనా?

తా. సుందరమైన ముఖము గలదానా! నా సోదరుడు, విశేషించి నా శత్రువూ అయిన ఇతడు తొందర చేయుచు గర్జించుచుండగా, నేను ఏకారణముచేతనైనా సహించగలనా? 2

మూ. అధర్షితానాం శూరాణాం సమరేష్వనివర్తినామ్,
ధర్షణామర్షణం భీరు మరణాదతిరిచ్యతే. 3

ప్ర.అ. భీరు=భయస్వభావము గలదానా! సమరేషు=యుద్ధములలో, అనివర్తినామ్=వెనుకకు తిరగనివారు, అధర్షితానామ్=ఎదిరింపబడనివారు అయిన, శూరాణామ్=శూరులకు, ధర్షణామర్షణమ్=ఎదిరించుటను సహించుట, మరణాత్=మరణము కంటె, అతిరిచ్యతే=అధిక మగుచున్నది.

తా. భయస్వభావము గలదానా! యుద్ధములో వెన్ను చూపనివారు, ఎవరిచేతా ఎదిరింపబడనివారు అయిన శూరులకు, శత్రువు అవమానకరముగా పిలచుచుండగా ఓర్పు వహించుట మరణము కంటె కూడ గొప్పది. 3

మూ. సోఢుం న చ సమర్థోఽహం యుద్ధకామస్య సంయుగే,
సుగ్రీవస్య చ సంరమ్భం హీనగ్రీవస్య గర్జతః. 4

ప్ర.అ. అహమ్=నేను, సంయుగే=యుద్ధరంగమునందు, యుద్ధకామస్య= యుద్ధమును కోరుచున్న, హీనగ్రీవస్య=చెడ్డ కంఠము గల, గర్జతః= గర్జించుచున్న, సుగ్రీవస్య=సుగ్రీవునియొక్క, సంరమ్భమ్=హడావిడిని, సోఢుమ్=సహించుటకు, న సమర్థః = సమర్థుడను కాను.

తా. చెడ్డ కంఠము గల సుగ్రీవుడు, యుద్ధరంగములో యుద్ధమును కోరుచు, గర్జించుచు చేయుచున్న హడావిడిని నేను సహించజాలను. 4

మూ. న చ కార్యో విషాదస్తే రాఘవం ప్రతి మత్కృతే,
ధర్మజ్ఞశ్చ కృతజ్ఞశ్చ కథం పాపం కరిష్యతి. 5

ప్ర.అ. మత్కృతే=నా విషయమున, రాఘవం ప్రతి=రాముని గూర్చి, తే=నీకు, విషాదః=దుఃఖము, న కార్యః=చేయదగినది కాదు. ధర్మజ్ఞశ్చ= ధర్మములు తెలిసినవాడు, కృతజ్ఞశ్చ=కృతజ్ఞుడు అయిన ఆతడు, పాపమ్= పాపమును, కథమ్=ఎట్లు, కరిష్యతి=చేయును.

తా. రాముని గూర్చి నీవు నా విషయమునందు దిగులు చెందకుము. ధర్మములు తెలిసినవాడు, కృతజ్ఞుడు అయిన రాముడు పాపము ఎట్లు చేయును?

మూ. నివర్తస్వ సహ స్త్రీభిః కథం భూయోఽనుగచ్ఛసి,
సౌహృదం దర్శితం తావన్మయి భక్తిస్త్వయా కృతా. 6

ప్ర.అ. స్త్రీభిః సహ=ఇతరస్త్రీలతో కూడ, నివర్తస్వ=వెనుకకు వెళ్లుము. భూయః=మరల, కథమ్= ఎందుకు, అనుగచ్ఛసి=నన్ను అనుసరించి వచ్చుచున్నావు? త్వయా=నీచేత, సౌహృదమ్=స్నేహము, దర్శితం తావత్ = చూపబడినది. మయి=నాయందు, భక్తిః= భక్తి, కృతా=చేయబడినది.

తా. ఇతరస్త్రీలతో కలిసి వెనుకకు వెళ్లుము. ఇంకా నా వెనుకనే వచ్చుచున్నావెందుకు? నాపై నీ కున్న స్నేహమును, భక్తిని చూపినావు; చాలును. 6

మూ. ప్రతియోత్స్యామ్యహం గత్వా సుగ్రీవం జహి సంభ్రమమ్,
దర్పం చాస్య వినేష్యామి న చ ప్రాణైర్వియోక్ష్యతే. 7

ప్ర.అ. అహమ్ =నేను, గత్వా =వెళ్ళి, సుగ్రీవమ్ = సుగ్రీవుని, ప్రతియోత్స్యామి =ఎదిరించి యుద్ధము చేసెదను. సంభ్రమమ్ =భయమును, జహి =చంపుము (విడుపుము). అస్య = ఇతనియొక్క, దర్పమ్ =దర్పమును, వినేష్యామి=తొలగించెదను. ప్రాణైః =ప్రాణములచేత, న వియోక్ష్యతే

=విడిపింపబడడు.

తా. నేను వెళ్లి సుగ్రీవునితో యుద్ధము చేసెదను. భయపడకుము. వాని గర్వమును మాత్రమే అణచివేసెదను కాని ప్రాణములు తీయను. 7

మూ. అహం హ్యాజిస్థితస్యాస్య కరిష్యామి యదీప్సితమ్,
వృక్షైర్ముష్టిప్రహారైశ్చ పీడితః ప్రతియాస్యతి. 8

ప్ర.అ. అహమ్=నేను, ఆజిస్థితస్య=యుద్ధములో ఉన్న, అస్య =ఇతనికి, యత్ =ఏది, ఈప్సితమ్ =ఇష్టమో దానిని , కరిష్యామి =చేసెదను. వృక్షైః =వృక్షములచేతను, ముష్టిప్రహారైశ్చ =పిడికిళ్ళ దెబ్బలచేతను, పీడితః =పీడింపబడినవాడై, ప్రతియాస్యతి =తిరిగి వెళ్లగలడు.

తా. నేను యుద్ధరంగమునకు వచ్చిన ఆ సుగ్రీవుడు కోరుకొన్న యుద్ధమును ఇచ్చెదను. వృక్షములచేతను, గ్రుద్దులచేతను పీడింపబడినవాడై తిరిగి వెళ్లగలడు. 8

మూ. న మే గర్వితమాయస్తం సహిష్యతి దురాత్మవాన్ , 9
కృతం తారే సహాయత్వం దర్శితం సౌహృదం మయి.

ప్ర.అ. దురాత్మవాన్ = దుష్టబుద్ధి గల ఆ సుగ్రీవుడు, మే =నాయొక్క, గర్వితమ్ =దర్పమును, ఆయస్తమ్ =ప్రయత్నమును, న సహిష్యతి =సహించడు. తారే =తారా! సహాయత్వమ్ =బుద్ధిసాహాయ్యము, కృతమ్ =చేయబడినది. మయి =నాయందు, సౌహృదమ్ =స్నేహము, దర్శితమ్ =చూపబడినది.

తా. దుర్బుద్ధియైన ఆ సుగ్రీవుడు నా దర్పమును, నా ప్రయత్నమును (యుద్ధపద్ధతిని) సహింపజాలడు. నీవు నాకు బుద్ధిసాహాయ్యము చేసితివి. నా మీద నీకున్న ప్రేమను చూపితివి. ఇక చాలును. 9

మూ. శాపితాపి మమ ప్రాణైర్నివర్తస్వ జనేన చ,
అలం జిత్వా నివర్తిష్యే తమహం భ్రాతరం రణే. 10

ప్ర.అ. మమ =నాయొక్క, ప్రాణైః = ప్రాణములచేత, శాపితా అసి =ఒట్టు పెట్టబడుచున్నావు. జనేన =ఇతరస్త్రీజనముతో, నివర్తస్వ = మరలుము. అహమ్ =నేను, రణే =యుద్ధమునందు, తం భ్రాతరమ్ =ఆ సోదరుని, జిత్వా =జయించి, అలమ్ =శీఘ్రముగా, నివర్తిష్యే = మరలిరాగలను.

తా. నా ప్రాణాలమీద ఒట్టు పెట్టి చెప్పుచున్నాను. నీవు ఇతర స్త్రీలతో కలిసి లోనికి వెళ్లుము. యుద్ధములో నేను నా సోదరుని జయించి శీఘ్రముగా తిరిగి వచ్చెదను. 10

మూ. తం తు తారా పరిష్వజ్య వాలినం ప్రియవాదినీ,
చకార రుదతీ మన్దం దక్షిణా సా ప్రదక్షిణమ్. 11

ప్ర.అ. ప్రియవాదినీ =ప్రియముగా మాటలాడునది, దక్షిణా= నేర్పు గలదీ అయిన, సా తారా = ఆ తార, తం వాలినమ్ = ఆ వాలిని, పరిష్వజ్య =కౌగలించుకొని, మన్దమ్ =మందముగా, రుదతీ = ఏడ్చుచున్నదై, ప్రదక్షిణమ్ =ప్రదక్షిణమును, చకార =చేసెను.

తా. ప్రియముగా మాటలాడేది, నేర్పు కలది అయిన అ తార ఆ వాలిని కౌగలించుకొని మందముగా ఏడ్చుచు ఆతనికి ప్రదక్షిణమును చేసెను.11

మూ. తతః స్వస్త్యయనం కృత్వా మన్త్రివిద్విజయైషిణీ,
అన్తఃపురం సహ స్త్రీభిః ప్రవిష్టా శోకమోహితా. 12

ప్ర.అ.తతః =అటుపిమ్మట, మన్త్రివిత్ =స్వస్త్యయనమంత్రములను ఎరిగిన ఆమె, విజయైషిణీ = విజయమును కోరుచు, స్వస్త్యయనమ్ = స్వస్త్యయనమును, కృత్వా =చేసి, శోకమోహితా =శోకముచేత మోహితురాలై, స్త్రీభిః సహ= స్త్రీలతో కూడ, అన్తఃపురమ్ = అంతఃపురమును, ప్రవిష్టా =ప్రవేశించినది.

తా. స్వస్త్యయనాది మంత్రములు తెలిసిన ఆ తార భర్తవిజయమును కోరుచు ఆతనికి స్వస్త్యయనము చేసి, దుఃఖాక్రాంతురాలై, ఇతరస్త్రీలతో కూడ అంతఃపురములోనికి వెళ్లెను. 12

మూ. ప్రవిష్టాయాం తు తారాయాం సహ స్త్రీభిః స్వమాలయమ్,
నగర్యా నిర్యయౌ క్రుద్ధో మహాసర్ప ఇవ శ్వసన్. 13

ప్ర.అ. తారాయామ్ =తార, స్త్రీభిః సహ=స్త్రీలతో కూడ, స్వమ్ = తన సంబంధమైన, ఆలయమ్ =గృహమును, ప్రవిష్టాయామ్ = ప్రవేశించిన దగుచుండగా, క్రుద్ధః =కోపించిన ఆ వాలి, మహాసర్ప ఇవ =గొప్ప సర్పము వలె, శ్వసన్ =నిట్టూర్చుచు, నగర్యాః = నగరమునుండి, నిర్యయౌ = బయలువెడలెను.

తా. తార, స్త్రీలు అంతఃపురములోనికి వెళ్లిన పిమ్మట కోపించిన ఆ వాలి మహాసర్పము వలె బుసలు కొట్టుచు నగరమునుండి బైటకు వచ్చెను. 13

మూ. స నిఃశ్వస్య మహారోషో వాలీ పరమవేగవాన్,
పర్వతశ్చారయన్ దృష్టిం శత్రుదర్శనకాఙ్క్షయా. 14

ప్ర.అ. మహారోషః =గొప్ప కోపము గల, సః వాలీ =ఆ వాలి, పరమవేగవాన్=గొప్ప వేగము గలవాడై, నిఃశ్వస్య =నిట్టూర్చి, శత్రుదర్శనకాఙ్క్షయా =శత్రువును చూడవలె ననె కోరికతో, పర్వతః= నలు వైపులా, దృష్టిమ్ =దృష్టిని, చారయన్ =ప్రసరింప చేయుచు (నిలచెను).

తా. మహావేగము గల ఆ వాలి మహారోషముతో బుసలు కొట్టుచు శత్రువును చూచుటకై దృష్టిని నలుమూలలా ప్రసరింపచేయుచు నిలచెను. 14

మూ. స దదర్శ తతః శ్రీమాన్ సుగ్రీవం హేమపిఙ్గలమ్,
సుసంవీతమవష్టబ్ధం దీప్యమానమివానలమ్. 15

ప్ర.అ. తతః =పిమ్మట, శ్రీమాన్ =శోభ గల, సః=ఆ వాలి, హేమపిఙ్గలమ్ =బంగారము వలె పచ్చగా ఉన్నవాడు, సుసంవీతమ్ = బాగా వస్త్రముచేత కట్టబడినవాడు, అవష్టబ్ధమ్ =బింకముగా ఉన్నవాడు, దీప్యమానమ్ = ప్రజ్వలించుచున్న, అనలమ్ ఇవ=అగ్నివలె ఉన్నవాడు అయిన, సుగ్రీవమ్= సుగ్రీవుని, దదర్శ =చూచెను.

తా. పిమ్మట శోభాసంపన్నుడైన ఆ వాలి బంగారము వలె పచ్చగా ప్రజ్వలించుచున్న అగ్ని వలె ఉన్న సుగ్రీవుని చూచెను. అతడు వస్త్రము గట్టిగా బిగించి బింకముతో నిలబడి ఉండెను. 15

మూ. తం స దృష్ట్వా మహాబాహుః సుగ్రీవం పర్యవస్థితమ్,
గాఢం పరిదధే వాసో వాలీ పరమకోపనః. 16

ప్ర.అ. పరమకోపనః = చాల కోపించువాడు, మహాబాహుః =గొప్ప బాహువులు గలవాడు అయిన, సః వాలీ =ఆ వాలి, పర్యవస్థితమ్ = సమీపమునందున్న, తం సుగ్రీవమ్ =ఆ సుగ్రీవుని, దృష్ట్వా =చూచి, వాసః= వస్త్రమును, గాఢమ్ =బిగువుగా, పరిదధే =కట్టెను.

తా. గొప్ప బాహువులు గలవాడు, చాల కోపము కలవాడు అయిన ఆ వాలి, దగ్గరనే ఉన్న ఆ సుగ్రీవుని చూచి వస్త్రమును గట్టిగా బిగించి కట్టుకొనెను. 16

మూ. స వాలీ గాఢసంవీతో ముష్టిముద్యమ్య వీర్యవాన్,
సుగ్రీవమేవాభిముఖో యయౌ యోద్ధుం కృతక్షణః. 17

ప్ర.అ. గాఢసంవీతః =గట్టిగా వస్త్రము కట్టినవాడు, వీర్యవాన్ = పరాక్రమవంతుడు అయిన, సః వాలీ =ఆ వాలి, ముష్టిమ్ =పిడికిలిని, ఉద్యమ్య =ఎత్తి, యోద్ధుమ్ =యుద్ధము చేయుటకు, కృతక్షణః =చేయబడిన సమయము గలవాడై, సుగ్రీవమ్ =సుగ్రీవుని గూర్చి, అభిముఖః =అభిముఖుడై, యయౌ =వెళ్లెను.

తా. పరాక్రమవంతుడైన ఆ వాలి వస్త్రము గట్టిగా బిగించి, పిడికిలి ఎత్తి, యుద్ధముచేయుటకై అవకాశము కల్పించుకొని సుగ్రీవుని వైపు వెళ్లెను. 17

మూ. శిష్టం ముష్టిం సముద్యమ్య సంరబ్ధతరమాగతః,
సుగ్రీవోఽపి సముద్దిశ్య వాలినం హేమమాలినమ్. 18

ప్ర.అ. సుగ్రీవః అపి=సుగ్రీవుడు కూడ, శిష్టమ్ =బిగించబడిన, ముష్టిమ్ =పిడికిలిని, సముద్యమ్య =ఎత్తి, హేమమాలినమ్ = బంగారు మాల గల, వాలినమ్ =వాలిని, సముద్దిశ్య =ఉద్దేశించి, సంరబ్ధతరమ్ =మిక్కిలి తొందరగా, ఆగతః =వచ్చినాడు.

తా. సుగ్రీవుడు కూడ గట్టిగా బిగించిన పిడికిలి ఎత్తి, బంగారు మాల ధరించిన వాలి వైపు తొందరగా వెళ్లెను. 18

మూ. తం వాలీ క్రోధతామ్రాక్షం సుగ్రీవం రణకోవిదమ్,
ఆపతన్తం మహావేగమిదం వచనమబ్రవీత్. 19

ప్ర.అ. వాలీ =వాలి, క్రోధతామ్రాక్షమ్ =కోపముచేత ఎఱ్ఱనైన నేత్రములు గలవాడు, రణకోవిదమ్ =యుద్ధము తెలిసినవాడు, మహావేగమ్ =గొప్ప వేగము గలవాడు అయిన, ఆపతన్తమ్ = వచ్చిపడుచున్న, తం సుగ్రీవమ్ =ఆ సుగ్రీవుని గూర్చి, ఇదం వచనమ్ =ఈ వచనమును, అబ్రవీత్ =పలికెను.

తా.కోపము చేత నేత్రములు ఎఱ్ఱబడి మహావేగముతో మీదికి వచ్చుచున్న, యుద్ధములో సమర్థుడైన ఆ సుగ్రీవునితో వాలి ఇట్లు పలికెను. 19

మూ. ఏష ముష్టిర్మహాన్బద్ధో గాఢః సునియతాఙ్గులిః,
మయా వేగవిముక్తస్తే ప్రాణానాదాయ యాస్యతి. 20

ప్ర.అ. సునియతాఙ్గులిః= బాగా బిగించబడిన వ్రేళ్ళు గల, గాఢః =బిగువుగా ఉన్న, ఏషః =ఈ, బద్ధః= కట్టబడిన, మహాన్ =గొప్పదైన, ముష్టిః= ముష్టి, మయా =నాచేత, వేగవిముక్తః =వేగముగా విడవబడినదై, తే =నీయొక్క, ప్రాణాన్ =ప్రాణములను, ఆదాయ =గ్రహించి, యాస్యతి =వెళ్లగలదు.

తా.వ్రేళ్ళు బాగా బిగించి, ఈ పెద్ద పిడికిలిని గట్టిగా కట్టినాను. దీనిని నేను నీమీద ప్రయోగించెదను. ఇది నీ ప్రాణములను తీసివేయగలదు. 20

మూ. ఏవముక్తస్తు సుగ్రీవః క్రుద్ధో వాలిన మబ్రవీత్,
తవ చైష హరన్ ప్రాణాన్ ముష్టిః పతతు మూర్ధని. 21

ప్ర.అ. ఏవమ్ =ఇట్లు, ఉక్తః= పలకబడిన, సుగ్రీవః =సుగ్రీవుడు, క్రుద్ధః =కోపించినవాడై, వాలినమ్ =వాలిని గూర్చి, అబ్రవీత్ =పలికెను. ఏషః =ఈ, ముష్టిః =పిడికిలి, తవ = నీయొక్క, ప్రాణాన్ =ప్రాణములను, హరన్ =హరించుచు, మూర్ధని = శిరస్సుమీద, పతతు =పడుగాక.

తా. వాలి మాటలు విని సుగ్రీవు డాతనితో ఇట్లు పలికెను. నా

పిడికిలి నీ తలపై పడి నీ ప్రాణములను హరించగలదు. 21

మూ. తాడితస్తేన సంక్రుద్ధః సమభిక్రమ్య వేగతః,
అభవచ్ఛోణితోద్గారీ పాపీడ ఇవ పర్వతః. 22

ప్ర.అ. వేగతః =వేగముతో, సమభిక్రమ్య=సమీపించి, తేన =ఆ వాలి చేత, తాడితః =కొట్టబడిన, సంకుద్ధః =కోపించిన సుగ్రీవుడు, శోణితోద్గారీ =రక్తమును స్రవించుచు, సాపీడః =సెలయేరుతో కూడిన, పర్వతః ఇవ = పర్వతము వలె, అభవత్ =ఆయెను.

తా. వాలి సమీపించి కొట్టగా ఆ సుగ్రీవుడు కోపించి, రక్తమును స్రవించుచు సెలయేరు ప్రవహించుచున్న పర్వతము వలె ఉండెను. 22

మూ. సుగ్రీవేణ తు నిఃశఙ్కం పాలముత్పాట్య తేజసా,
గాత్రేష్వభిహతో వాలీ వజ్రేణేవ మహాగిరిః. 23

ప్ర.అ. సుగ్రీవేణ తు =సుగ్రీవునిచేతనైతే, తేజసా =తేజస్సుచేత, నిఃశఙ్కమ్ =సందేహము లేకుండగా, పాలమ్ =సాలవృక్షమును, ఉత్పాట్య =పెరికి, వాలీ =వాలి, వజ్రేణ =వజ్రముచేత, మహాగిరిః ఇవ= గొప్ప పర్వతము వలె, గాత్రేషు =అవయవములయందు, అభిహతః =కొట్టబడెను.

తా. సుగ్రీవుడు బలముచేత ఒక సాలవృక్షమును పెరికి, దానితో వజ్రముతో మహాపర్వతమును కొట్టినట్లు వాలిని, ఏ మాత్రము సంశయించక ఆతని అవయవములమీద కొట్టెను. 23

మూ. స తు వాలీ ప్రచలితః పాలతాడనవిహ్వలః,
గురుభారభరాక్రాన్తా నౌః సపార్థేవ పాగరే. 24

ప్ర.అ. పాలతాడనవిహ్వలః = సాలవృక్షముతో కొట్టుటచేత వ్యాకులుడైన, సః =ఆ, వాలీ తు =వాలియైతే, సాగరే =సముద్రమునందు, గురుభారభరాక్రాన్తా =అధికమైన వస్తువుల భారముచేత ఆక్రమింపబడిన, సపార్థా =వర్తకుల గుంపుతో కూడిన, నౌః ఇవ =ఓడ వలె, ప్రచలితః =కదలిపోయెను.

తా. సాలవృక్షముతో కొట్టుటచే వ్యాకులత్వము చెందిన ఆ వాలి, అధికమైన వస్తువుల భారముచేత, వర్తకులతో నిండి ఉన్న ఓడ సముద్రములో ఇటు అటు కదిలిపోయి నట్లు కదిలిపోయెను. 24

మూ. తౌ భీమబలవిక్రాన్తౌ సుపర్ణసమవేగితౌ,
ప్రయుద్ధౌ ఘోరవపుషౌ చన్ద్రసూర్యావివామ్బరే.
పరస్పరమమిత్రఘ్నౌ ఛిద్రాన్వేషణతత్పరౌ. 25

ప్ర.అ. భీమబలవిక్రాన్తౌ =భయంకరమైన బలము పరాక్రమము కలవారు,

సుపర్ణసమవేగితౌ =గరుత్మంతునితో సమానమైన వేగముకలవారు, ఘోరవపుషౌ =భయంకరమైన శరీరములు కలవారు, పరస్పరమ్ =పరస్పరము, ఛిద్రాన్వేషణతత్పరౌ =ఛిద్రములను అన్వేషించుటకు ఆసక్తి గలవారు, అమిత్రఘ్నౌ =శత్రువులను సంహరించేవారు అయిన, తౌ =ఆ వాలిసుగ్రీవులు, అమ్బరే =ఆకాశమందు, చన్ద్రసూర్యావివ = చంద్రసూర్యులు వలె, ప్రయుద్ధౌ =తీవ్రమైన యుద్ధము కలవారైరి.

తా. భయంకరమైన బలపరాక్రమములు, గరుత్మంతుని వంటి వేగము, భయంకరములైన శరీరములు గల ఆ శత్రుసంహారకులైన వాలిసుగ్రీవులు, ఒకరి లోపమును ఒకరు వెదుకుచు, ఆకాశమునందు చంద్రసూర్యులు వలె తీవ్రముగా యుద్ధము చేసిరి. 25

మూ. తతోఽవర్ధత వాలీ తు బలవీర్యసమన్వితః,
సూర్యపుత్రో మహావీర్యః సుగ్రీవః పరిహీయత. 26

ప్ర.అ.తతః =అటు పిమ్మట, బలవీర్యసమన్వితః =బలవీర్యములతో కూడినవాడై, వాలీ = వాలి, అవర్ధత =వృద్ధి పొందెను. మహావీర్యః =గొప్ప పరాక్రమము గల, సూర్యపుత్రః =సూర్యపుత్రుడైన, సుగ్రీవః =సుగ్రీవుడు, పరిహీయత =తగ్గిపోయెను.

తా.అప్పుడు వాలి బలపరాక్రమములు వృద్ధి చెందగా, మహాపరాక్రమశాలి, సూర్యపుత్రుడు అయిన సుగ్రీవుని బలపరాక్రమములు తగ్గిపోయెను. 26

మూ. వాలినా భగ్నదర్పస్తు సుగ్రీవో మన్దవిక్రమః, 27
వాలినం ప్రతి పామర్షో దర్శయామాస లాఘవమ్.

ప్ర.అ. వాలినా =వాలిచేత, భగ్నదర్పః= భగ్నమైన దర్పము గల, సుగ్రీవః = సుగ్రీవుడు, మన్దవిక్రమః =మందమైన పరాక్రమము గలవాడై, పామర్షః =కోపముతో కూడినవాడై, వాలినం ప్రతి =వాలిని గూర్చి, లాఘవమ్ =శీఘ్రత్వమును, దర్శయామాస =చూపెను.

తా. వాలి దర్పమును భగ్నము చేయగా పరాక్రమము మంద మైపోయిన సుగ్రీవుడు వాలిపై కోపముతో మరల యుద్ధములో శీఘ్రత్వమును (నేర్పును) చూపెను. 27

మూ. వృక్షైః సశాఖైః శిఖరైర్వజ్రకోటినిభైర్నఖైః, 28
ముష్టిభిర్జానుభిః పద్భిర్బాహుభిశ్చ పునః పునః,
తయోర్యుద్ధ మభూద్ఘోరం వృత్రవాసవయోరివ. 29

ప్ర.అ. తయోఃఽ= వారిద్దరికీ, సశాఖైః =కొమ్మలతో కూడిన, వృక్షైః = వృక్షములతోను, శిఖరైః =శిఖరములతోను, వజ్రకోటినిభైఃఽ=వజ్రాయుధాగ్రములతో

సమానములైన, నఖైఃగోళ్లతోను, ముష్టిభిఃపిడికిళ్లతోను, జానుభిఃమోకాళ్ళతోను, పద్భిఃపాదములతోను, బాహుభిఃబాహువులతోను, వృత్రవాసవయోరివ =వృత్రాసురునకు దేవేంద్రునకు వలె, పునఃపునఃమాటిమాటికి, ఘోరమ్=ఘోరమైన, యుద్ధమ్ =యుద్ధము, అభూత్ =ఆయెను.

తా. వారిద్దరూ మాటిమాటికి కొమ్మలున్న చెట్లతోను, శిఖరములతోను, వజ్రాయుధము అగ్రభాగముతో సమానములైన గోళ్ళతోను, పిడికిళ్లతోను, మోకాళ్లతోను, పాదాలతోను, బాహువులతోను కొట్టుకొనుచు, వృత్రాసురుడు, దేవేంద్రుడూ వలె, ఘోరముగా యుద్ధము చేసిరి. 28, 29

మూ. తౌ శోణితాక్తౌ యుధ్యేతాం, వానరౌ వనచారిణౌ,
మేఘావివ మహాశబ్దైస్తర్జమానౌ పరస్పరమ్. 30

ప్ర.అ. వనచారిణౌ =వనమునందు సంచరించే, తౌ వానరౌ =ఆ వానరులిద్దరూ, శోణితాక్తౌ =రక్తముచేత తడపబడినవారై, పరస్పరమ్ = పరస్పరము, తర్జమానౌ =భయపెట్టుచున్నవారై, మహాశబ్దైఃగొప్ప శబ్దములతో కూడిన, మేఘావివ =మేఘముల వలె, యుధ్యేతామ్ =యుద్ధము చేసిరి.

తా. వనములో సంచరించే ఆ వానరులిద్దరూ, రక్తముచేత తడిసి, ఒకరి నొకరు జడిపించుచు, పెద్ద ఉరుములు గల మేఘముల వలె, యుద్ధము చేసిరి. 30

మూ. హీయమానమథాపశ్యత్సుగ్రీవం వానరేశ్వరమ్,
ప్రేక్షమాణం దిశశ్చైవ రాఘవఃస ముహుర్ముహుఃస.
31

ప్ర.అ. అథ =అటు పిమ్మట, సఃరాఘవఃఆ రాముడు, ముహుర్ముహుఃమాటిమాటికి, దిశఃదిక్కులను, ప్రేక్షమాణమ్ =చూచుచున్న, వానరేశ్వరమ్ = వానరశ్రేష్ఠుడైన సుగ్రీవుని, హీయమానమ్ = ఓడిపోవుచున్నవానినిగా, అపశ్యత్ =చూచెను.

తా. అప్పుడు వానరశ్రేష్ఠుడైన సుగ్రీవుడు దిక్కుల వైపు చూచుచుండెను. అందుచే అతడు ఓడిపోవుచున్నట్లుగా రాముడు గ్రహించెను. 31

మూ. తతో రామో మహాతేజా ఆర్తం దృష్ట్వా హరీశ్వరమ్,
స శరం వీక్షతే వీరో వాలినో వధకాఙ్క్షయా. 32

ప్ర.అ.తతఃఅటుపిమ్మట, మహాతేజాఃగొప్ప తేజస్సు కలవాడు, వీరఃవీరుడు అయిన, సఃరామఃఆ రాముడు, హరీశ్వరమ్ = సుగ్రీవుని, ఆర్తమ్ =పీడింపబడినవానినిగా, దృష్ట్వా =చూచి, వాలినఃవాలియొక్క, వధకాఙ్క్షయా =వధయందు కోరికచేత, శరమ్ =బాణమును, వీక్షతే =చూచుచున్నాడు (చూచెను).

తా. అప్పుడు మహాతేజఃశాలి, వీరుడు అయిన రాముడు, సుగ్రీవుడు కష్టములో ఉన్నట్లు తెలిసికొని, వాలిని చంపుటకు ఉపయోగించే బాణముకొరకై చూచెను. 32

మూ. తతో ధనుషి సంధాయ శరమాశీవిషోపమమ్,
పూరయామాస తచ్చాపం కాలచక్రమివాన్తకః. 33

ప్ర.అ.-తతః=అటు పిమ్మట, ఆశీవిషోపమమ్=సర్పముతో సమానమైన, శరమ్=బాణమును, ధనుషి=ధనస్సునందు, సంధాయ=సంధించి, అన్తకః=యముడు, కాల చక్రమివ=కాలచక్ర మనే ఆయుధమును వలె, తత్ చాపమ్=ఆ ధనస్సును, పూరయామాస=లాగెను.

తా. పిమ్మట రాముడు సర్పము వంటి శరమును ధనస్సుమీద సంధించి ఆ ధనస్సును, యముడు కాలచక్ర మనే ఆయుధమును లాగి నట్లు పూర్తిగా లాగెను. 33

మూ. తస్య జ్యాతలఘోషేణ త్రస్తాః పత్త్రిరథేశ్వరాః,
ప్రదుద్రువుర్మృగాశ్చైవ యుగాన్త ఇవ మోహితాః. 34

ప్ర-అ-తస్య=ఆ ధనస్సుయొక్క, జ్యాతలఘోషేణ=వారియొక్క ధ్వని చేత, త్రస్తాఃన భయపడిన, పత్త్రిరథేశ్వరాఃన=పక్షిశ్రేష్ఠములు, మృగాశ్చైవ=మృగములు, యుగాన్తేన ప్రలయకాలమునందు, మోహితాఃన ఇవ=భయపెట్టబడిన ప్రాణులు వలె, ప్రదుద్రువుఃన=పారిపోయినవి.

తా. ఆ ధనస్సు నారివలన కలిగిన శబ్దమును విని భయపడి శ్రేష్ఠములైన పక్షులు, మృగములు కూడ, ప్రలయకాలమునందు భయపడిన ప్రాణుల వలె పారిపోయినవి. 34

మూ. ముక్తస్తు వజ్రనిర్ఘోషః ప్రదీప్తాశనిసన్నిభః,
రాఘవేణ మహాబాణో వాలివక్షసి పాతితః. 35

ప్ర-అ. రాఘవేణ=రామునిచేత, ముక్తఃన=విడవబడిన, వజ్రనిర్ఘోషఃన=వజ్రము వంటి ధ్వని గల, ప్రదీప్తాశనిసన్నిభఃన=మండుచున్న పిడుగుతో సమాన మైన, మహాబాణఃన=గొప్ప బాణము, వాలివక్షసి=వాలియొక్క వక్షఃస్థలమునందు, పాతితఃన=పడవేయబడినది.

తా. వజ్రము వంటి ధ్వని గలది, ప్రజ్వలించుచున్న పిడుగు వలె ఉన్నదీ అయిన గొప్ప బాణము, రామునిచే విడవబడినదై వాలి వక్షస్థలము మీద పడినది. 35

మూ. తతస్తేన మహాతేజా వీర్యయుక్తః కపీశ్వరః,
వేగేనాభిహతో వాలీ నిపపాత మహీతలే. 36

ప్ర.అ. తతః =అటుపిమ్మట, మహాతేజాః =గొప్ప తేజస్సు కలవాడు, వీర్యయుక్తః =పరాక్రమముతో కూడినవాడు, కపీశ్వరః =వానరరాజూ అయిన, వాలీ =వాలి, తేన =ఆ బాణముచేత, వేగేన = వేగముచేత, అభిహతః =కొట్టబడినవాడై, మహీతలే =నేలమీద, నిపపాత =పడెను.

తా. గొప్ప తేజస్సు పరాక్రమము గల, వానరరాజైన ఆ వాలి ఆ బాణముచేత గొప్ప వేగముతో కొట్టబడినవాడై నేలమీద పడిపోయెను. 36

మూ. ఇన్ద్రిధ్వజ ఇవోద్ధూతః పౌర్ణమాస్యాం మహీతలే,
ఆశ్వయుక్సమయే మాపి గతసత్త్వో విచేతనః, 37
బాష్పసంరుద్ధకణ్ఠస్తు వాలీ చార్తస్వరః శనైః.

ప్ర.అ. ఆశ్వయుక్సమయే =ఆశ్వయుజసమయరూపమైన, మాసి = మాసమునందు, పౌర్ణమాస్యామ్ =పౌర్ణమాసియందు, మహీతలే = నేలమీద, ఉద్ధూతః =పడవేయబడిన, ఇన్ద్రిధ్వజ ఇవ = ఇంద్రధ్వజము వలె, వాలీ =వాలి, గతసత్త్వః =పోయిన బలము గలవాడై, విచేతనః =చైతన్యము లేనివాడై, శనైః =మెల్లగా, బాష్పసంరుద్ధకణ్ఠః =కన్నీటిచేత అడ్డుకొనబడిన కంఠము గలవాడై, ఆర్తస్వరః =దీనమైన స్వరము గలవాడై (పడిపోయెను).

తా. ఆశ్వయుజమాసమున పూర్ణిమనాడు నేలమీద పడవేయబడిన ఇంద్రధ్వజము వలె వాలి నేలమీద పడిపోయెను. అతని బలము తగ్గిపోయెను. స్పృహ తప్పెను. కంఠము కన్నీటిచేత అడ్డుకొనబడుటచే దీనమైన శబ్దము మెల్లగా వచ్చుచుండెను. 37

మూ. నరోత్తమః కాలయుగాన్తకోపమం
శరోత్తమం కాఞ్చనరూప్యభాసితమ్,
ససర్జ దీప్తం తమమిత్రమర్దనం
సధూమమగ్నిం ముఖతో యథా హరః. 38

ప్ర.అ. నరోత్తమః =నరులలో ఉత్తముడైన రాముడు, కాలయుగాన్తకోపమమ్ =ప్రలయకాలమునందలి యమునితో సమానము, కాఞ్చనరూప్యభాసితమ్ =బంగారముచేతను వెండిచేతను ప్రకాశింపచేయబడిన, దీప్తమ్ = మండుచున్న, అమిత్రమర్దనమ్ =శత్రువులను సంహరించు, తం శరోత్తమమ్ =ఆ ఉత్తమమైన బాణమును, హరః= రుద్రుడు, ముఖతః = ముఖమునుండి, సధూమమ్ =ధూమముతో కూడిన, అగ్నిమ్ ఇవ= అగ్నిని వలె, ససర్జ =విడచెను.

తా. నరులలో శ్రేష్ఠుడైన రాముడు, ప్రజ్వలించుచున్న, శత్రుసంహారకమైన ఆ బాణమును, రుద్రుడు ప్రలయకాలమునందు ఫాలనేత్రమునుండి, ధూమముతో కూడిన అగ్నిని విడచినట్లు విడచెను. ఆ బాణము బంగారముచేతను, వెండిచేతను

అలంకరింపబడి ఉండెను. ప్రలయకాలమునందలి యముడు వలె భయంకరముగా ఉండెను. 38

మూ. అథోక్షితః శోణితతోయవిస్రవైః
ప్రపుష్పితాశోక ఇవాచలోద్గతః,
విచేతనో వాసవసూనురాహవే
ప్రభ్రంశితేన్ద్రిధ్వజవత్ క్షితిం గతః. 39

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కింధాకాణ్డే
షోడశః పర్గః.

ప్ర.అ. అథ =అటుపిమ్మట, వాసవసూనుః =ఇంద్రుని కుమారుడైన వాలి, ఆహవే =యుద్ధమునందు, శోణితతోయవిస్రవైః =రక్తముయొక్క, చెమటయొక్క, స్రావములచేత, ఉక్షితః =తడపబడినవాడై, అచలోద్గతః =పర్వతమునుండి మొలచిన, ప్రపుష్పితాశోక ఇవ =పుష్పించిన అశోకవృక్షము వలె, విచేతనః =చైతన్యము లేనివాడై, ప్రభ్రంశితేన్ద్రిధ్వజవత్ =పడగొట్టబడిన ఇంద్రధ్వజము వలె, క్షితిమ్ =భూమిని, గతః =పొందినాడు.

తా. రక్తముతోను చెమటతోను తడిసిన ఆ వాలి పర్వతము మీద మొలచిన పుష్పించిన అశోకవృక్షము వలె ఉండెను. అట్టి వాలి చైతన్యము కోల్పోయి, క్రిందికి పడద్రోయబడిన ఇంద్రధ్వజము వలె, యుద్ధరంగములో నేలపై పడిపోయెను. 39

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో పదహారవ సర్గ సమాప్తము.

అథ సప్తదశః సర్గః

[వక్షఃస్థలము చీల్చబడినను ఇంద్రు డిచ్చిన బంగారు మాల ప్రభావముచేత ప్రాణములు పోకుండా పడి యున్న వాలి రాముని నిందించుట.]

మూ. తతః శరేణాభిహతో రామేణ రణకర్కశః,
పపాత పహసా వాలీ విక్రుత్త ఇవ పాదపః. 1

ప్ర.అ. తతః= అటుపిమ్మట, రణకర్కశః = యుద్ధములో కఠినుడైన, వాలీ = వాలి, రామేణ = రామునిచేత, శరేణ =బాణముచేత, అభిహతః =కొట్టబడినవాడై, నిక్రుత్తః =నరికివేయబడిన, పాదపః ఇవ =చెట్టు వలె, పహసా =వెంటనే, పపాత =పడెను.

తా. అప్పుడు రాముడు బాణముతో కొట్టగా, యుద్ధములో కఠినుడైన వాలి, నరికివేసిన చెట్టువలె నేలమీద పడిపోయెను. 1

మూ. స భూమౌ వ్యస్తసర్వాఙ్గస్తప్తకాఞ్చనభూషణః,
అపతద్దేవరాజస్య ముక్తరశ్మిరివ ధ్వజః. 2

ప్ర.అ. తప్తకాఞ్చనభూషణః=పరిశుద్ధమైన బంగారు భూషణములు గల, సః= ఆ వాలి, ముక్తరశ్మిః=విడవబడిన త్రాళ్లు గల, దేవరాజస్య= దేవేంద్రుని యొక్క, ధ్వజః ఇవ=ధ్వజము వలె, భూమౌ= నేలమీద, న్యస్తసర్వాఙ్గః=ఉంచబడిన సకలావయవములు కలవాడై, పపాత=పడెను.

తా. పరిశుద్ధమైన బంగారు అలంకారములు ధరించిన ఆ వాలి కట్టిన త్రాళ్లు విప్పివేయగా నేలమీద పడిపోయిన ఇంద్రధ్వజము వలె, సమస్తఅవయవములు నేలపై ఆనునట్లు పడిపోయెను. 2

మూ. తస్మిన్నిపతితే భూమౌ హర్య్రక్షాణాం గణేశ్వరే,
నష్టచన్ద్రమివ వ్యోమ న వ్యరాజత మేదినీ. 3

ప్ర.అ. హర్య్రక్షాణామ్=వానరులయొక్క, గణేశ్వరే=గణమునకు ప్రభువైన, తస్మిన్=ఆ వాలి, భూమౌ=నేలమీద, నిపతితే= పడినవాడగుచుండగా, మేదినీ=భూమి, నష్టచన్ద్రమ్=తొలగిన చంద్రుడు గల, వ్యోమ ఇవ=ఆకాశము వలె, న వ్యరాజత=ప్రకాశించలేదు.

తా. వానరుల గణములకు ప్రభువైన ఆ వాలి పడిపోవుటతో భూమి, చంద్రుడు తొలగిన ఆకాశము వలె ప్రకాశవిహీన మయ్యెను. 3

మూ. భూమౌ నిపతితస్యాపి తస్య దేహం మహాత్మనః,
న శ్రీర్జహాతి న ప్రాణా న తేజో న పరాక్రమః. 4

ప్ర.అ. భూమౌ=నేలమీద, నిపతితస్యాపి=పడిపోయినవాడైనను, మహాత్మనః =మహాత్ముడైన, తస్య=ఆతనియొక్క, దేహమ్=దేహమును, శ్రీః = శోభ, న జహాతి=విడవలేదు. ప్రాణాః=ప్రాణములు, న= విడవలేదు. తేజః=తేజస్సు, న=విడవలేదు. పరాక్రమః= పరాక్రమము, న=విడవలేదు.

తా. మహాత్ముడైన ఆ వాలి నేలమీద పడిపోయినా శోభ కాని, ప్రాణములు కాని, తేజస్సు కాని, పరాక్రమము కాని ఆతనిని విడువలేదు. 4

మూ. శక్రదత్తా వరా మాలా కాఞ్చనీ రత్నభూషితా,
దధార హరిముఖ్యస్య ప్రాణాంస్తేజః శ్రియం చ సా. 5

ప్ర.అ. శక్రదత్తా=దేవేంద్రునిచేత ఇవ్వబడిన, కాఞ్చనీ=బంగారము వికారమైన, రత్నభూషితా=రత్నములచేత అలంకరించబడిన, వరా =శ్రేష్ఠమైన, సా మాలా=ఆ మాల, హరిముఖ్యస్య= వానరరాజుయొక్క, ప్రాణాన్=ప్రాణములను, తేజః=తేజస్సును, శ్రియం చ=శోభను, దధార=ధరించెను (నిలబెట్టెను).

తా. దేవేంద్రు డిచ్చిన రత్నములచేత అలంకరింపబడిన ఆ శ్రేష్ఠమైన బంగారు మాల వాలి ప్రాణములను, తేజస్సును, శోభను నిలబెట్టెను. 5

మూ. స తయా మాలయా వీరో హైమయా హరియూథపః,
సంధ్యానుగతపర్యన్తః పయోధర ఇవాభవత్. 6

ప్ర.అ. వీరః=వీరుడైన, సః హరియూథపః=ఆ వానరగణముల ప్రభువైన వాలి, హైమయా=బంగారము వికారమైన, తయా మాలయా=ఆ మాలతో, సంధ్యానుగతపర్యన్తః=సంధ్యారాగముచేత పొందబడిన ప్రాంతభాగములు గల, పయోధరః ఇవ=మేఘము వలె, అభవత్=ఉండెను.

తా. బంగారుమాలతో కూడిన వీరుడైన ఆ వాలి, ప్రాంతభాగములందు సంధ్యారాగము అలముకొన్న మేఘము వలె ఉండెను. 6

మూ. తస్య మాలా చ దేహశ్చ మర్మఘాతీ చ యః శరః,
త్రిధేవ రచితా లక్ష్మీః పతితస్యాపి శోభతే. 7

ప్ర.అ. పతితస్యాపి=పడిపోయినవాడైనను, తస్య=ఆతనియొక్క, మాలా చ =మాల, దేహః చ=దేహము, మర్మఘాతీ=మన్మస్థానమును కొట్టి, యః శరః=ఏ బాణ మున్నదో అది, త్రిధా=మూడు విధాలుగా, రచితా=రచింపబడిన, లక్ష్మీః ఇవ=శోభ వలె, శోభతే= ప్రకాశించుచుండెను.

తా. ఆ వాలి నేలపై కూలిపోయినను, ఆతని శోభ, ఆ బంగారు మాల, దేహము, మర్మస్థానమును భేదించిన బాణము అను మూడు రూపములలో రచింపబడి నట్లు ప్రకాశించుచుండెను. 7

మూ. తదస్త్రం తస్య వీరస్య స్వర్గమార్గప్రభావనమ్,
రామబాణాసనక్షిప్తమావహత్పరమాం గతిమ్. 8

ప్ర.అ. స్వర్గమార్గప్రభావనమ్=స్వర్గమార్గమును కలిగించు, రామబాణాసనక్షిప్తమ్=రాముని ధనస్సుచేత ప్రయోగింపబడిన, తత్=ఆ, అస్త్రమ్ = అస్త్రము, తస్య వీరస్య=ఆ వీరునకు, పరమాం గతిమ్= ఉత్తమగతిని, ఆవహత్=సంపాదించెను.

తా. రాముని ధనస్సుచే ప్రయోగించబడిన, స్వర్గమార్గమును ఇచ్చే ఆ అస్త్రము ఆ వీరుడైన వాలికి సద్గతిని సంపాదించెను. 8

మూ. తం తథా పతితం సంఖ్యే గతార్చిషమివానలమ్,
యయాతిమివ పుణ్యాన్తే దేవలోకాదిహ చ్యుతమ్, 9
ఆదిత్యమివ కాలేన యుగాన్తే భువి పాతితమ్,
మహేన్ద్రమివ దుర్ధర్షముపేన్ద్రమివ దుఃసహమ్, 10
మహేన్ద్రపుత్రం పతితం వాలినం హేమమాలినమ్,
వ్యూఢోరస్కం మహాబాహుం దీప్తాస్యం హరిలోచనమ్, 11
లక్ష్మణానుచరో రామో దదర్శోపససర్ప చ.

ప్ర.అ. సంఖ్యే=యుద్ధమునందు, తథా=అట్లు, పతితమ్= పడినవాడు, గతార్చిషమ్=పోయిన జ్వాలలు గల, అనలమ్ ఇవ= అగ్ని వలె ఉన్నవాడు, పుణ్యాన్తే=పుణ్యము యొక్క అంతమునందు, దేవలోకాత్=దేవలోకమునుండి, ఇహ=భూలోకములోనికి, చ్యుతమ్= జారిపడిన, యయాతిమివ=యయాతి వలె ఉన్నవాడు, మహేన్ద్రమివ= మహేంద్రుడు వలె, దుర్ధర్షమ్=ఎదిరింప శక్యము కానివాడు, ఉపేన్ద్రమివ= ఉపేంద్రుడు వలె, దుఃసహమ్=సహింప శక్యము కానివాడు, మహేన్ద్రపుత్రమ్=మహేంద్రుని పుత్రుడు, హేమమాలినమ్=బంగారు మాల గలవాడు, వ్యూఢోరస్కమ్=విశాలమైన వక్షఃస్థలము కలవాడు, మహాబాహుమ్=గొప్ప బాహువులు గలవాడు, దీప్తాస్యమ్= ప్రకాశించుచున్న ముఖము గలవాడు, హరిలోచనమ్=పచ్చని కళ్లు గలవాడు అయిన, తం వాలినమ్=ఆ వాలిని, లక్ష్మణానుచరః= లక్ష్మణుడు అనుచరుడుగా గల, రామః=రాముడు, పతితమ్= పడిపోయినవానినిగా, దదర్శ=చూచెను, ఉపససర్ప చ=సమీపించెను కూడ.

తా. ఆ విధముగా యుద్ధములో పడిపోయి, బంగారు మాల ధరించిన, మహేంద్రపుత్రుడైన వాలి, జ్వాలలు శాంతించిన అగ్ని వలె, ప్రళయకాలమునందు కాలునిచే క్రింద పడవేయబడిన సూర్యుడు వలె ఉండెను. విశాలమైన వక్షఃస్థలము,

దీర్ఘములైన బాహువులు, ప్రకాశించుచున్న ముఖము, పచ్చని నేత్రములు గల ఆ వాలి మహేంద్రుడు వలె ఎదిరింప శక్యముకానివాడు, ఉపేంద్రుడు వలె సహింప శక్యము కానివాడు. అట్టి వాలి పడిపోయి నట్లు చూచి రాముడు లక్ష్మణసహితుడై ఆతని దగ్గరకు వెళ్లెను. 9-11

మూ. బహుమాన్య చ తం వీరం వీక్షమాణం శనైరివ, 12
ఉపయాతౌ మహావీర్యౌ భ్రాతరౌ రామలక్ష్మణౌ.

ప్ర.అ. శనైరివ=మెల్లగా, వీక్షమాణమ్=చూచుచున్న, తం వీరమ్=ఆ వీరుని, బహుమాన్య=గౌరవించి, మహావీర్యౌ=గొప్ప పరాక్రమము గల, భ్రాతరౌ=సోదరులైన, రామలక్ష్మణౌ=రామలక్ష్మణులు, ఉపయాతౌ =సమీపించిరి.

తా. మహాపరాక్రమశాలులు, సోదరులూ అయిన రామలక్ష్మణులు, మెల్లిగా చూచుచున్న వీరుడైన ఆ వాలివద్దకు గౌరవపురస్సరముగా వెళ్లిరి. 12

మూ. తం దృష్ట్వా రాఘవం వాలీ లక్ష్మణం చ మహాబలమ్,
అబ్రవీత్పరుషం వాక్యం ప్రశ్రితం ధర్మసంహితమ్, 13
స భూమావల్పతేజోసుర్నిహతో నష్టచేతనః,
అర్థసంహితయా వాచా గర్వితం రణగర్వితమ్. 14

ప్ర.అ. నిహతః=కొట్టబడినవాడు, అల్పతేజోసుః=అల్పమైన తేజస్సు, ప్రాణములు కలవాడు, నష్టచేతనః=నశించిన చైతన్యము గలవాడు, భూమౌ =భూమియందు పడినవాడు అయిన, సః వాలీ=ఆ వాలి, రణగర్వితమ్ =యుద్ధమునందు గర్వించిన, తం రాఘవమ్=ఆ రాముని, మహాబలమ్=గొప్ప బలము గల, లక్ష్మణం చ=లక్ష్మణుని, దృష్ట్వా=చూచి, అర్థసంహితయా=అర్థముతో కూడిన, వాచా=వాక్కుతో, పరుషమ్=పరుషము, ప్రశ్రితమ్=వినయముతో కూడినది, ధర్మసంహితమ్=ధర్మముతో కూడినది అయిన, వాక్యమ్=వాక్యమును, గర్వితమ్=గర్వయుక్తముగా, అబ్రవీత్ =పలికెను.

తా. బాణము దెబ్బ తిని కొంచెము మిగిలిన ప్రాణములతోను తేజస్సుతోను నేలమీద పడిపోయి, స్పృహ కోల్పోయిన ఆ వాలి, రణములో గర్వితుడైన రాముని, మహాబలశాలియైన లక్ష్మణుని చూచి అర్థముతో కూడిన మాటలతో, పరుషము, వినయసంపన్నము, ధర్మసంమతము అయిన వాక్యమును సగర్వముగా పలికెను. 13, 14

మూ. పరాఙ్ముఖవధం కృత్వా కోఽత్ర ప్రాప్తస్త్వయా గుణః,
యదహం యుద్ధసంరబ్ధస్త్వత్కృతే నిధనం గతః. 15

ప్ర.అ. యుద్ధసంరబ్ధః=యుద్ధము తొందరలో ఉన్న, అహమ్=నేను, త్వత్కృతే=నీ మూలమున, యత్ నిధనం గతః=మరణమును పొందితినే, పరాఙ్ము

ఖవధమ్=మరొక దిక్కునకు ముఖమున్నవాని వధను, కృత్వా= చేసి, అత్ర=ఇక్కడ, (దీనియందు) కః=ఏ, గుణః=గుణము, త్వయా=నీచేత, ప్రాప్తః=పొందబడినది?

తా. మరొకరితో యుద్ధము చేసే తొందరలో ఉన్న నేను నీ మూలమున మరణించుచున్నాను గదా! నీవైపు తిరిగి లేనివానిని చంపి నీవు ఏ గుణమును సాధించినావు? 15

మూ. కులీనః పత్త్వసంపన్నస్తేజస్వీ చరితవ్రతః, 16
రామః కరుణవేదీ చ ప్రజానాం చ హితే రతః,
సానుక్రోశో మహోత్సాహః సమయజ్ఞో దృఢవ్రతః, 17
ఇతి తే సర్వభూతాని కథయన్తి యశో భువి.

ప్ర.అ. రామః=రాముడు, కులీనః=సత్కులమునందు పుట్టినవాడు, పత్త్వ సంపన్నః=బలముతో కూడినవాడు, తేజస్వీ=మంచి తేజస్సు కలవాడు, చరిత వ్రతః=ఆచరింపబడిన వ్రతములు కలవాడు, కరుణవేదీ చ =కరుణను తెలియువాడు, ప్రజానామ్=ప్రజలయొక్క, హితే= హితమునందు, రతః=ఆసక్తి కలవాడు, సాను క్రోశః=జాలి గలవాడు, మహోత్సాహః=గొప్ప ఉత్సాహము గలవాడు, సమయజ్ఞః= సమయమును గుర్తించువాడు, దృఢవ్రతః=దృఢమైన నియమము కలవాడు, ఇతి =ఇట్లు, తే=నీయొక్క, యశః=కీర్తిని, సర్వభూతాని= సమస్తభూతములు, భువి=భూలోకములో, కథయన్తి=చెప్పుచున్నవి.

తా. "రాముడు సత్కులమునందు పుట్టినవాడు. బలశాలి. తేజస్సు కలవాడు. నియమములను ఆచరించువాడు. కరుణ కలవాడు. ప్రజల హితమునందే ఆసక్తి కలవాడు. జాలి కలవాడు. మంచి ఉత్సాహము కలవాడు. సమయాసమయములు తెలిసినవాడు. నియమముల విషయమున స్థైర్యము గలవాడు" అని సకలభూతములు భూలోకములో నీ కీర్తిని చెప్పుకొనుచుందురు కదా! 16, 17

మూ. దమః శమః క్షమా ధర్మో ధృతిః పత్త్వం పరాక్రమః, 18
పార్థివానాం గుణా రాజన్ దణ్డశ్చాప్యపకారిషు.

ప్ర.అ. రాజన్=రాజా! దమః=ఇంద్రియములను అదుపులో ఉంచుకొనుట, శమః=మనస్సును వశములో ఉంచుకొనుట, క్షమా=ఓర్పు, ధర్మః= ధర్మము, ధృతిః=ధైర్యము, పత్త్వమ్=బలము, పరాక్రమః= పరాక్రమము, అపకారిషు=అప కారము చేసినవారియందు, దణ్డశ్చ= దండము, పార్థివానామ్=రాజులయొక్క, గుణాః=గుణములు.

తా. రాజా! ఇంద్రియములను మనస్సును అదుపులో ఉంచుకొనుట, ఓరిమి, ధర్మము, ధైర్యము, బలము, పరాక్రమము, అపకారము చేసిన వారిని దండించుట - ఇవి రాజుల గుణములు. 18

మూ. తాన్ గుణాన్ సంప్రధార్యాహమగ్ర్యం చాభిజనం తవ, 19
తారయా ప్రతిషిద్ధోఽపి సుగ్రీవేణ సమాగతః.

ప్ర.అ. అహమ్=నేను, తాన్=ఆ, గుణాన్=గుణములను, తవ= నీయొక్క, అగ్ర్యమ్=శ్రేష్ఠమైన, అభిజనమ్=వంశమును, సంప్రధార్య =నిర్ణయించుకొని, తారయా=తారచేత, ప్రతిషిద్ధః అపి= నివారింపబడినను, సుగ్రీవేణ=సుగ్రీవునితో, సమాగతః=కలిసితిని.

తా. నీయందు ఆ గుణములు ఉన్న వని అనుకొని, నీ శ్రేష్ఠమైన వంశమును కూడ చూచి, నేను తార నివారించుచున్నను వచ్చి సుగ్రీవునితో యుద్ధమునకు తలబడితిని. 19

మూ. వ మామన్యేన సంరబ్ధం ప్రమత్తం వేద్ధు మర్హసి, 20
ఇతి మే బుద్ధిరుత్పన్నా బభూవాదర్శనే తవ.

ప్ర.అ. తవ=నీయొక్క, అదర్శనే=దర్శనము కలగకపోగా, అన్యేన= మరొకనితో, సంరబ్ధమ్=యుద్ధములో ఉన్న, ప్రమత్తమ్=ఏమరిపాటు చెంది ఉన్న, మామ్=నన్ను, వేద్ధుమ్=కొట్టుటకు, నార్హసి=తగవు, ఇతి= అని, మే=నాకు, బుద్ధిః=బుద్ధి, ఉత్పన్నా బభూవ=పుట్టినది.

తా. నీవు కనబడకపోవుటతో "మరొకరితో యుద్ధము చేయుచు ఏమరిపాటు చెంది ఉన్న నన్ను కొట్టవు" అని నేను అనుకొన్నాను. 20

మూ. న త్వాం వినిహతాత్మానం ధర్మధ్వజమధార్మికమ్, 21
జానే పాపసమాచారం తృణైః కూపమివావృతమ్.

ప్ర.అ. త్వామ్=నిన్ను, వినిహతాత్మానమ్=పూర్తిగా నశింపచేయబడిన బుద్ధి కలవానివిగాను, ధర్మధ్వజమ్=ధర్మము ధ్వజముగా గల, అధార్మికమ్= అధార్మికునిగాను, పాపసమాచారమ్=పాపప్రవర్తన కలవానినిగాను, తృణైఃఽ= తృణములచేత, ఆవృతమ్=కప్పబడిన, కూపమ్ ఇవ=కూపమువంటివానిని గాను, న జానే=ఎరుగను.

తా. నీ బుద్ధి చాల చెడ్డ దనీ, నీవు ధర్మ మనే ధ్వజమును ధరించిన అధార్మికుడ వనీ, పాపప్రవృత్తి కలవాడవనీ, గడ్డి కప్పిన నుయ్యి వంటివాడ వనీ నాకు తెలియదు. 21

మూ. సతాం వేషధరం పాపం ప్రచ్ఛన్నమివ పావకమ్, 22
వాహం త్వామభిజానామి ధర్మచ్ఛద్మాభిసంవృతమ్.

ప్ర.అ. సతామ్=సత్పురుషులయొక్క, వేషధరమ్=వేషమును ధరించినవాడవు, పాపమ్=పాపాత్ముడవు, ప్రచ్ఛన్నమ్=కప్పబడిన, పావకమ్ ఇవ= అగ్నివంటివాడవు, ధర్మచ్ఛద్మాభిసంవృతమ్=ధర్మ మనే కప్పుచేత కప్పబడినవాడవూ అయిన,

త్వామ్=నిన్ను, అహమ్=నేను, న అభిజానామి=గుర్తించలేదు.

తా. నీవు సత్పురుషుల వేషము ధరించిన పాపాత్ముడ వనీ, కప్పబడి ఉన్న నిప్పువంటివాడ వనీ, ధర్మ మనే ముసుగులో ఉన్నవాడ వనీ నేను గ్రహించ జాలకపోయినాను. 22

మూ. విషయే వా పురే వా తే యదా పాపం కరోమ్యహమ్, 23
న చ త్వామవజానేఽహం కస్మాత్త్వం హంస్యకిల్బిషమ్,
ఫలమూలాశనం నిత్యం వానరం వనగోచరమ్, 24
మామిహాప్రతియుధ్యన్తమన్యేన చ సమాగతమ్.

ప్ర.అ. అహమ్=నేను, యదా=ఎప్పుడు(ఎందువలన), తే=నీయొక్క, విషయే వా=దేశమునందు గాని, పురే వా=పట్టణమునందు గాని, పాపమ్= పాపమును, న కరోమి=చేయలేదో, త్వామ్=నిన్ను, న చ అవజానే= అవమానించలేదో, (ఆ కారణమువలన) అకిల్బిషమ్=పాపము లేనివాడను, నిత్యమ్=నిత్యము, ఫల మూలాశనమ్ =ఫలమూలములను తినేవాడను, వనగోచరమ్= వనములో నివసించు, వానరమ్=వానరుడను, ఇహ=ఇప్పుడు, అప్రతియుధ్యన్తమ్=ఎదిరించి యుద్ధము చేయనివాడను, అన్యేన=మరొకనితో, సమాగతమ్= యుద్ధములో కలిసినవాడనూ అయిన, మామ్=నన్ను, కస్మాత్=ఏ కారణమువలన, హంసి=చంపుచున్నావు?

తా. నేను నీ దేశములో కాని, నీ పురములో గాని ఏ పాపకార్యము చేయలేదు. నిన్ను అవమానించలేదు. నిత్యము ఫలమూలములను భుజించుచు వనములో నివసించే వానరుడను. పాపము లేనివాడను. నీతో యుద్ధము చేయుటలేదు. మరొకనితో యుద్ధము చేయుచున్నాను. అట్టి నన్ను ఎందుకు చంపుచున్నావు? 23,24

మూ. త్వం నరాధిపతేః పుత్రః ప్రతీతః ప్రియదర్శనః, 25
లిఙ్గమప్యస్తి తే రాజన్ దృశ్యతే ధర్మసంహితమ్.

ప్ర.అ. త్వమ్=నీవు, ప్రియదర్శనః=ప్రియమైన దర్శనము గల, నరాధిపతేః పుత్రః=రాజకుమారుడవుగా, ప్రతీతః=ప్రసిద్ధుడవు. రాజన్=రాజా! తే=నీయొక్క, ధర్మసంహితమ్=ధర్మసంమతమైన, లిఙ్గమపి=చిహ్నము కూడ, అస్తి=ఉన్నది; దృశ్యతే=కనబడుచున్నది.

తా. రాజా! నీవు చూచుటకు ఆనందమును కలిగించు రాజకుమారుడవుగా ప్రసిద్ధుడవు. నీయందు ధర్మసంమతములైన జటావల్కలాదిచిహ్నములు కూడ స్పష్టముగా చూడబడుచున్నవి. 25

మూ. కః క్షత్రియకులే జాతః శ్రుతవాన్నష్టసంశయః, 26
ధర్మలిఙ్గప్రతిచ్ఛన్నః క్రూరం కర్మ సమాచరేత్.

ప్ర.అ. క్షత్రియకులే=క్షత్రియకులమునందు, జాతః=పుట్టినవాడు, శ్రుత వాన్ = శాస్త్రజ్ఞానము కలవాడు, నష్టసంశయః=నశించిన సంశయములు కలవాడు, ధర్మలిఙ్గప్రతిచ్ఛన్నః=ధర్మచిహ్నములచేత కప్పబడినవాడు అయిన, కః=ఎవడు, క్రూరమ్=క్రూరమైన, కర్మ=కర్మను, సమాచరేత్=చేయును?

తా. క్షత్రియవంశములో జనించి, శాస్త్రాభ్యాసము చేసి, సంశయములన్నీ తొలగించుకొని, ధర్మచిహ్నములను ధరించిన ఎవడైనా ఇట్టి క్రూరమైన పని చేయునా! 26

మూ. త్వం రాఘవకులే జాతో ధర్మవానితి విశ్రుతః, 27
అభవ్యో భవ్యరూపేణ కిమర్థం పరిధావసే.

ప్ర.అ-రాఘవకులే=రఘువంశీయుల కులమునందు, జాతః=పుట్టినవాడవు, ధర్మవానితి=ధర్మవంతుడు అని, విశ్రుతః=ప్రసిద్ధిచెందినవాడవు అయిన, త్వమ్=నీవు, అభవ్యః=చెడ్డవాడవై యుండి, భవ్యరూపేణ= మంచివాని రూపముతో, కిమర్థమ్ = ఎందుకు, పరిధావసే= పరుగెత్తుచున్నావు?

తా. రఘువంశములో పుట్టి, ధర్మాత్ముడుగా ప్రసిద్ధి చెందిన నీవు వాస్తవమున దుష్టుడవై ఉండి కూడ మంచివాడ నని చెప్పుకొనుచు ఎందుకు తిరుగుచున్నావు? 27

మూ. సామ దానం క్షమా ధర్మః సత్యం ధృతిపరాక్రమౌ, 28
పార్థివానాం గుణా రాజన్ దణ్డశ్చాప్యపకారిషు.

ప్ర.అ. రాజన్ =రాజా! సామ =సామము(ఇతరులను అనునయించుట), దానమ్ =దానము, క్షమా =ఓర్పు, ధర్మః =ధర్మము, సత్యమ్= సత్యము, ధృతిపరాక్రమౌ=ధైర్యపరాక్రమములు, అపకారిషు = అపకారము చేసినవారియందు, దణ్డాః =దండము, పార్థివానామ్ = రాజులయొక్క, గుణాః=గుణములు.

తా. రాజా! సామము, దానము, ఓర్పు, ధర్మము, సత్యము, ధైర్యము, పరాక్రమము, అపకారము చేసినవారిని దండించుట - ఇవి రాజగుణములు. 28

మూ. వయం వనచరా రామ మృగా మూలఫలాశినః, 29
ఏషా ప్రకృతిరస్మాకం పురుషస్త్వం నరేశ్వరః.

ప్ర.అ. రామ=రామా! వయమ్=మేము, మూలఫలాశినః = మూలములను ఫలముల భుజించు, వనచరాః =వనములో సంచరించు, మృగాః = మృగములము. ఏషా =ఇది, అస్మాకమ్=మాయొక్క, ప్రకృతిః =స్వభావము. త్వమ్ =నీవు, నరేశ్వరః =నరులకు ప్రభువైన, పురుషః =పురుషుడవు.

తా. రామా! మేము, పండ్లు దుంపలు తిని వనములో నివసించే మృగములము. ఇది మా స్వభావము. నీవో, నరులకు అధిపతివైన పురుషుడవు.

మూ. భూమిర్హిరణ్యం రూపం చ నిగ్రహే కారణాని చ, 30
తత్ర కస్తే వనే లోభో మదీయేషు ఫలేషు వా.

ప్ర.అ. నిగ్రహే =(ఎవరినైన) నిగ్రహించుటయందు, భూమిః =భూమి, హిరణ్యమ్ = బంగారము, రూపం చ =వెండి, కారణాని = కారణములు. తత్ర = అట్టి స్థితిలో, తే =నీకు, వనే = వనమునందు కాని, మదీయేషు =నాకు సంబంధించిన, ఫలేషు వా = ఫలములయందు కాని, లోభః =ఆశ, కః =ఏమి?

తా. ఎవరినైనా నిగ్రహించుటకు భూమి, బంగారము, వెండి కారణములు. అట్టి స్థితిలో, నీకు నా భూమియైన వనము మీద కాని, నేను తినే ఫలములమీద గాని ఆశ ఏమిటి? 30

మూ. నయశ్చ వినయశ్చోభౌ నిగ్రహానుగ్రహావపి, 31
రాజవృత్తిరసంకీర్ణా న నృపాః కామవృత్తయః.

ప్ర.అ. నయశ్చ =నీతి, వినయశ్చ =వినయము, నిగ్రహానుగ్రహౌ =నిగ్రహము అనుగ్రహము అను, ఉభావపి =రెండూ, అసంకీర్ణా =సాంకర్యములేని, రాజవృత్తిః =రాజధర్మము. నృపాః = రాజులు, కామవృత్తయః =స్వేచ్ఛాప్రవృత్తి గలవారు, న =కారు. 32

తా. నీతిని అవలంబించుట, వినయము కలిగి ఉండుట, నిగ్రహించ తగినవారిని నిగ్రహించుట, అనుగ్రహించతగినవారిని అనుగ్రహించుట - ఇది రాజు పాటించవలసిన ధర్మము. వీటిలో సాంకర్యమునకు, ఒకదానిలో మరొకటి కలిసిపోవుటకు అవకాశము లేదు. అందుచే రాజులు స్వేచ్ఛగా ప్రవర్తించరు.

మూ. త్వం తు కామప్రధానశ్చ కోపనశ్చానవస్థితః, 32
రాజవృత్తేషు సంకీర్ణః శరాసనపరాయణః.

ప్ర.అ. త్వం తు =నీవైతే, కామప్రధానశ్చ =కామమే ప్రధానముగా కలవాడవు. కోపనశ్చ =కోపస్వభావుడవు. అనవస్థితః =స్థిరత్వము లేనివాడవు. రాజవృత్తేషు =రాజధర్మములందు, సంకీర్ణః = సంకీర్ణుడవు (సాంకర్యమును చేయువాడవు). శరాసనపరాయణః = ధనస్సునందే ఆసక్తి కలవాడవు.

తా. కాని నీకు కామమే (నీ కోరిక తీరుటయే) ప్రధానము. నీవు కోపస్వభావుడవు. చంచలమైన మనస్సు కలవాడవు. రాజధర్మముల విషయమున విశ్చితబుద్ధి లేనివాడవు. ధనస్సు చేతిలో ఉన్నది కదా అని ఇతరులను చంపుచుందువు. 32

మూ. న తేఽస్త్యపచితిర్ధర్మే వార్థే బుద్ధిరవస్థితా, 33
ఇన్ద్రియైః కామవృత్తః సన్ కృష్యసే మనుజేశ్వర.

ప్ర.అ- మనుజేశ్వర =మనుష్యుల ప్రభువైన రామా! తే =నీకు, ధర్మే =ధర్మమునందు, అపచితిః =పూజ (శ్రద్ధ), న = లేదు. బుద్ధిః =నీ బుద్ధి, అర్థే =అర్థమునందు, న అవస్థితా =స్థిరముగా నిలచి లేదు. కామవృత్తః = స్వేచ్ఛాప్రవృత్తికలవాడవై, ఇన్ద్రియైః=ఇంద్రియములచేత, కృష్యసే = లాగబడుచున్నావు.

తా. రాజువైన రామా! నీకు ధర్మమునందు శ్రద్ధ లేదు. నీ బుద్ధికి అర్థము విషయమునందు స్థైర్యము లేదు. స్వేచ్ఛగా కామమునకే ప్రాధాన్య మిచ్చి నిన్ను ఇంద్రియములు ఇటు అటు లాగివేయుచున్నవి. 33

మూ. హత్వా బాణేన కాకుత్థ్స మామిహానపరాధినమ్, 34
కిం వక్ష్యసి సతాం మధ్యే కర్మ కృత్వా జుగుప్సితమ్.

ప్ర.అ- కాకుత్స్థ =రామా! అనపరాధినమ్ =అపరాధము లేని, మామ్ =నన్ను, ఇహ =ఇక్కడ, బాణేన= బాణముచేత, హత్వా =చంపి, జుగుప్సితమ్ =నిందితమైన, కర్మ= పనిని, కృత్వా =చేసి, సతామ్ =సత్పురుషులయొక్క, మధ్యే=మధ్యయందు, కిమ్ =ఏమి, వక్ష్యసి =చెప్పగలవు?

తా. రామా! ఏ అపరాధమూ లేని నన్ను బాణముతో చంపి, ఇట్టి నింద్యమైన పని చేసిన నీవు సత్పురుషులమధ్య ఏమని సమర్థించుకొనగలవు?

మూ. రాజహా బ్రహ్మహా గోఘ్నశ్చోరః ప్రాణివధే రతః, 35
నాస్తికః పరివేత్తా చ సర్వే నిరయగామినః.

ప్ర.అ- రాజహా =రాజును చంపినవాడు, బ్రహ్మహా =బ్రాహ్మణుని చంపినవాడు, గోఘ్నః=గోవును చంపినవాడు, ప్రాణివధే=ప్రాణుల వధయందు, రతః =ఆసక్తి గలవాడు, నాస్తికః =నాస్తికుడు, పరివేత్తా చ=పరివేత్త (అన్న కంటె ముందు వివాహము చేసికొన్నవాడు పరివేత్త), సర్వే =వీళ్లందరూ, నిరయగామినః=నరకమునకు వెళ్లువారు.

తా. రాజును చంపినవాడు, బ్రాహ్మణుని చంపినవాడు, గోవును చంపినవాడు, దొంగ, ప్రాణులను చంపుటయందు ఆసక్తి గలవాడు, వేదము ప్రమాణము కాదనే (లేదా పరలోకము, దేవుడూ లేడనే) నాస్తికుడు, పరివేత్త - వీరందరూ నరకమునకు పోవుదురు. 35

మూ. సూచకశ్చ కదర్యశ్చ మిత్రఘ్నో గురుతల్పగః, 36
లోకం పాపాత్మనామేతే గచ్ఛన్తే నాత్ర సంశయః.

ప్ర-అ. సూచకః చ =చాడీలు చెప్పువాడు, కదర్యః చ =లోభి, మిత్రఘ్నః =మిత్రుని చంపినవాడు, గురుతల్పగః = గురుభార్యాగమనము చేసినవాడు, ఏతే =వీళ్లు, పాపాత్మనామ్ = పాపాత్ములయొక్క, లోకమ్ =లోకమును,

గచ్ఛన్తే=వెళ్లుదురు. అత్ర=ఈ విషయమున, సంశయః=సంశయము, న =లేదు.

తా. చాడీలు చెప్పువాడు, లోభి, మిత్రుని చంపినవాడు, గురుభార్యాగమనము చేసినవాడు-వీరందరూ పాపాత్ముల లోకమునకు వెళ్ళుదురు. ఈ విషయమున సందేహము లేదు. 36

మూ. అధార్యం చర్మ మే సద్భీ రోమాణ్యస్థి చ వర్జితమ్,
అభక్ష్యాణీ చ మాంసాని త్వద్విధైర్ధర్మచారిభిః. 37

ప్ర.అ. మే =నాయొక్క, చర్మ=చర్మ, అధార్యమ్ = ధరింపతగనిది. రోమాణీ =రోమములు, సద్భిః =సత్పురుషులచేత, (వర్జితములు). అస్థి చ=ఎముకకూడ, వర్జితమ్ =వర్జితము (పరిహరింపబడినది.). త్వద్విధైః=నీవంటి, ధర్మచారిభిః=ధర్మమును ఆచరించువారిచేత, మాంసాని =మాంసములు, అభక్ష్యాణీ చ = భక్షింపతగనివి.

తా. నా చర్మము ధరించుటకు యోగ్యము కాదు. నా రోమములు, ఎముకలు కూడ సత్పురుషులచేత నిషిద్ధములు. నీవంటి ధర్మాత్ములు నా మాంసమును తినరు. 37

మూ. పఞ్చ పఞ్చనఖా భక్ష్యా బ్రహ్మక్షత్రేణ రాఘవ, 38
శల్యకః శ్వావిధో గోధా శశః కూర్మశ్చ పఞ్చమః.

ప్ర.అ. రాఘవ =రామా! బ్రహ్మక్షత్రేణ =బ్రాహ్మణులచేతను క్షత్రియులచేతను, శల్యకః =ముండ్లపంది, శ్వావిధః =కుక్కలను చంపు ఒక విధమైన వరాహము, గోధా =ఉడుము, శశః =చెవులపిల్లి, పఞ్చమః =ఐదవ, కూర్మశ్చ =తాబేలు అను, పఞ్చ =ఐదు, పఞ్చనఖాః=ఐదు గోళ్లు గల జంతువులు, భక్ష్యాః =భక్షింపదగినవి.

తా. రామా! ఐదు వేళ్ల జంతువులలో శల్యకము, శ్వావిధము, ఉడుము, చెవులపిల్లి, తాబేలు అను ఈ ఐదింటిని మాత్రమే బ్రాహ్మణులు, క్షత్రియులు తినవచ్చును. 38

మూ. చర్మ చాస్థి చ మే రామ న స్పృశన్తి మనీషిణః, 39
అభక్ష్యాణీ చ మాంసాని సోఽహం పఞ్చనఖో హతః.

ప్ర.అ. రామ =రామా! మనీషిణః =బుద్ధిమంతులు, మే =నాయొక్క, చర్మ చ =చర్మను, అస్థీని చ=ఎముకలను, న స్పృశన్తి =స్పృశించరు. మాంసాని చ=నా మాంసములు కూడా, అభక్ష్యాణీ =భక్షింపతగనివి. పఞ్చనఖః = ఐదు గోళ్లు గల, సః అహమ్ =అట్టి నేను, హతః= చంపబడితిని.

తా. రామా! ఐదు గోళ్ల జంతువు నైన నన్ను చంపినావు. బుద్ధిమంతులు

నా చర్మమును కాని, ఎముకలను గాని స్పృశించరు. నా మాంసము తినదగినది కాదు. 39

మూ. తారయా వాక్యముక్తో ఽహం సత్యం సర్వజ్ఞయా హితమ్, 40
తదతిక్రమ్య మోహేన కాలస్య వశమాగతః.

ప్ర.అ. సర్వజ్ఞయా =అన్నీ తెలిసిన, తారయా =తారచేత, అహమ్ =నేను, సత్యమ్ =సత్యము, హితమ్ =హితమూ అయిన, వాక్యమ్ =వాక్యమును, ఉక్తః =చెప్పబడితిని. మోహేన = అజ్ఞానముచేత, తత్ =ఆ వాక్యమును, అతిక్రమ్య=అతిక్రమించి, కాలస్య = యమునకు, వశమ్ =వశమును, ఆగతః = పొందితిని.

తా. అన్ని విషయములూ తెలిసిన తార సత్యమూ, హితమూ అయిన మాటలు చెప్పినది. కాని నేను అజ్ఞానముచేత ఆమె మాటలు కాదని యమునికి వశుడ నైతిని. 40

మూ. త్వయా నాథేన కాకుత్స్థ న సనాథా వసుంధరా,
ప్రమదా శీలసంపన్నా పత్యేవ చ విధర్మణా. 41

ప్ర.అ. కాకుత్స్థ=రామా! వసుంధరా=భూమి, నాథేన=ప్రభువైన, త్వయా=నీచేత, శీలసంపన్నా=మంచి శీలముతో కూడిన, ప్రమదా=స్త్రీ, విధర్మణా=చెడ్డ ప్రవర్తన గల, పత్యా ఇవ=భర్తచేత వలె, సనాథా=మంచి నాథుడు గలది, న=కాదు.

తా. రామా! చెడ్డ ప్రవర్తన గల భర్త ఉన్నను, శీలసంపన్నురాలైన స్త్రీ ఏ విధముగ మంచి నాథుడు లేనిదే అగుచున్నదో, అట్లే నీవు ఈ భూమికి నాథుడ వన్న మాటే కాని దీనికి మంచి నాథుడు లేడు. 41

మూ. శఠో నైకృతికః క్షుద్రో మిథ్యాప్రశ్రితమానసః,
కథం దశరథేన త్వం జాతః పాపో మహాత్మనా. 42

ప్ర.అ. శఠః=గూఢముగా అప్రియము చేయువాడవు, నైకృతికః=పరులకు అపకారము చేయువాడవు, క్షుద్రః=నీచుడవు, మిథ్యాప్రశ్రితమానసః=అసత్యమైన వినయము గల మనస్సు గలవాడవు, పాపః=పాపాత్ముడవు అయిన, త్వమ్=నీవు, మహాత్మనా=మహాత్ముడైన, దశరథేన=దశరథుని చేత, కథమ్=ఎట్లు, జాతః=పుట్టినావు?

తా. రహస్యముగా అప్రియము చేయువాడవు, పరాపకారము చేయువాడవు, నీచుడవు, మనస్సులో అసత్యమైన వినయము గలవాడవు, పాపాత్ముడవు అయిన నీవు మహాత్ముడైన దశరథునకు కుమారుడవుగా ఎట్లు పుట్టినావు?

మూ. ఛిన్నచారిత్రకక్ష్యేణ సతాం ధర్మాతివర్తినా,
త్యక్తధర్మాఙ్కుశేనాహం నిహతో రామహాస్తినా. 43

ప్ర. అ. ఛిన్నచారిత్రకక్ష్యేణ=తెగగొట్టబడిన చరిత్ర అనే నడుము త్రాడు గలవాడు, సతామ్=సత్పురుషులయొక్క, ధర్మాతివర్తినా=ధర్మమును అతిక్రమించిన వాడు, త్యక్తధర్మాఙ్కుశేన=విడవబడిన ధర్మ మనే అంకుశము గలవాడు అయిన, రామహాస్తినా=రాము డనే ఏనుగు చేత, అహమ్=నేను, నిహతః=చంపబడితిని.

తా. రాముడనే ఏనుగు సచ్చరిత్ర మనే నడుము త్రాడు తెగగొట్టి, సత్పురుషుల ధర్మమును అతిక్రమించి, ధర్మమనే అంకుశమును దూరము చేసి, నన్ను చంపివేసినది. 43

మూ. అశుభం చాప్రయుక్తం చ సతాం చైవ విగర్హితమ్,
వక్ష్యసే చేదృశం కృత్వా పద్భిః సహ సమాగతః. 44

ప్ర. అ. అశుభమ్=అశుభము, అయుక్తమ్=అయుక్తము, సతామ్= సత్పురుషులకు, విగర్హితమ్=నింద్యము అయిన, ఈదృశమ్=ఇట్టి పనిని, కృత్వా= చేసి, పద్భిః సహ=సత్పురుషులతో, సమాగతః=కూడినవాడవై,(కిమ్=ఏమి?) వక్ష్యసే=చెప్పెదవు?

తా. సత్పురుషులు నిందించే అశుభము, అయుక్తము అయిన ఇట్టి పనిచేసి నీవు, పెద్దల సమక్షమునందు ఏ మని చెప్పెదవు? 44

మూ. ఉదాసీనేషు యోఽస్మాసు విక్రమోఽయం ప్రకాశితః,
అపకారిషు తే రామ నైవం పశ్యామి విక్రమమ్. 45

ప్ర. అ. రామ=రామా! ఉదాసీనేషు=ఉదాసీనులమైన, అస్మాసు=మాయందు, యః=ఏ, అయమ్=ఈ, విక్రమః=పరాక్రమము, ప్రకాశితః=చూపబడినదో, ఏవమ్=ఇట్లు, విక్రమమ్=పరాక్రమమును, అపకారిషు=అపకారము చేసినవారియందు, న పశ్యామి=చూడను.

తా. రామా! నీతో శత్రుత్వము కాని, మిత్రత్వము కాని లేని మా విషయమునందు నీవు చూపిన పరాక్రమమును నీ శత్రువుల విషయమునందు నీవు చూపుట లేదు. 45

మూ. దృశ్యమానస్తు యుధ్యేథా మయా యుధి నృపాత్మజ,
అద్య వైవస్వతం దేవం పశ్యేస్త్వం నిహతో మయా. 46

ప్ర. అ. నృపాత్మజ=రాజకుమారుడా! యుధి=యుద్ధమునందు, దృశ్యమానః=చూడబడుచున్నవాడవై, మయా=నాతో, యుధ్యేథాః=యుద్ధము చేసి ఉన్నట్లయితే, మయా=నాచేత, నిహతః=చంపబడినవాడవై, అద్య=ఇప్పుడే, త్వమ్= నీవు, వైవస్వతం దేవమ్=యముని, పశ్యేః=చూచి ఉండేవాడవు.

తా. రామా! యుద్ధరంగములో ప్రత్యక్షముగా నాతో యుద్ధము చేసి ఉన్నచో నీవు నాచేత చంపబడినవాడనై, ఇప్పుడే యమధర్మరాజును చూచెడివాడవు.

మూ. త్వయాఽదృశ్యేన తు రణే నిహతోఽహం దురాసదః,
ప్రసుప్తః పన్నగేనేవ నరః పానవశం గతః. 47

ప్ర. అ. దురాసదః=ఎదిరింప శక్యముకాని, అహమ్=నేను, రణే= యుద్ధమునందు, అదృశ్యేన=కనబడని, త్వయా=నీచేత, పానవశం గతః= పానమునకు వశుడై, ప్రసుప్తః=నిద్రపోవుచున్న, నరః=నరుడు, పన్నగేనేవ= సర్పముచేత వలె, నిహతః=చంపబడితిని.

తా. నీవు నన్ను యుద్ధములో ఎదిరింప జాలక, కనబడనివాడవై, మద్యము త్రాగి నిద్రపోవుచున్న మనుష్యుని సర్పము చంపి నట్లు చంపినావు. 47

మూ. సుగ్రీవప్రియకామేన యదహం నిహతస్త్వయా,
మామేవ యది పూర్వం త్వమేతదర్థమచోదయః, 48
రాక్షసం చ దురాత్మానం తవ భార్యాపహారిణమ్,
కణ్ఠే బద్ధ్వా ప్రదద్యాం తేఽనిహతం రావణం రణే. 49

ప్ర. అ. సుగ్రీవప్రియకామేన=సుగ్రీవునకు ప్రియము చేయుటయందు కోరిక గల, త్వయా=నీచేత, అహమ్=నేను, యత్=దేని నిమిత్తము, నిహతః= చంపబడితినో, త్వమ్=నీవు, ఏతదర్థమ్=ఆ పనినిమిత్తమై, పూర్వమ్= ముందుగానే, మామేవ=నన్నే, అచోదయః యది=ప్రార్థించి ఉన్నట్లయితే, తవ భార్యాపహారిణమ్=నీ భార్యను అపహరించిన, దురాత్మానమ్=దురాత్ముడైన, రాక్షసం చ=రాక్షసుడైన, రావణమ్=రావణుని, రణే=యుద్ధమునందు, అనిహతమ్=చంపబడకుండా, కణ్ఠే=కంఠమునందు, బద్ధ్వా=బంధించి, తే=నీకు, ప్రదద్యామ్=ఇచ్చి ఉండెడివాడను.

తా. సుగ్రీవునకు ప్రియము చేయ దలచిన నీవు ఏ కార్యము కొరకై నన్ను చంపినావో ఆ కార్యము నిమిత్తము నన్నే ముందుగా ప్రేరేపించి ఉన్నచో నేను, నీ భార్యను అపహరించిన, దురాత్ముడైన రావణుని యుద్ధములో చంపకుండా, మెడకు తాడు కట్టి తీసికొని వచ్చి నీకు అప్పగించెడివాడను. 48,49

మూ. న్యస్తాం పాగరతోయే వా పాతాలే వాపి మైథిలీమ్,
ఆనయేయం తవాదేశాచ్ఛ్వేతామశ్వతరీమివ. 50

ప్ర.అ. పాగరతోయే వా=సముద్రజలమునందైనను, పాతాలేఽపి వా=పాతాలమములో నైనను, న్యస్తామ్=ఉంచబడిన, మైథిలీమ్=సీతను, తవ=నీయొక్క, ఆదేశాత్= ఆజ్ఞవలన, శ్వేతామ్=తెల్లని, అశ్వతరీమివ=గుఱ్ఱమునువలె, ఆనయేయమ్=తీసికొనివచ్చి ఉండెడివాడను.

తా. సీతను సముద్రజలమధ్యమునందు దాచినా, పాతాలములో దాచినా,

నీ ఆజ్ఞచే నేను ఆమెను, మధుకైటభులచే పాతాలములో నిరోధింపబడిన, ఆడగుఱ్ఱము రూపములో ఉన్న శ్రుతిని హయగ్రీవుడు తీసికొని వచ్చినట్లు తీసికొనివచ్చి, నీకు ఇచ్చి ఉండెడివాడను. 50

మూ. యుక్తం యత్ప్రాప్నుయాద్రాజ్యం సుగ్రీవః స్వర్గతే మయి,
అయుక్తం యదధర్మేణ త్వయాహం నిహతో రణే. 51

ప్ర. అ. మయి=నేను, స్వర్గతే=స్వర్గస్థుడను కాగా, సుగ్రీవః=సుగ్రీవుడు, రాజ్యమ్=రాజ్యమును, ప్రాప్నుయాత్ ఇతి యత్=పొందును అనునది ఏది కలదో అది, యుక్తమ్=యుక్తమే. అహమ్=నేను, రణే=యుద్ధమునందు, త్వయా= నీచేత, అధర్మేణ=అధర్మముచేత, నిహతః ఇతి యత్=చంపబడితిని అనునది ఏది కలదో అది, అయుక్తమ్=అయుక్తము.

తా. నేను స్వర్గస్థుడ నైన పిమ్మట సుగ్రీవుడు రాజ్యమును పొందుట యుక్తమే; కాని నీవు నన్ను యుద్ధములో అధర్మముగా చంపుటమాత్రము యుక్తము కాదు. 51

మూ. కామమేవంవిధో లోకః కాలేన వినియుజ్యతే,
క్షమం చేద్భవతా ప్రాప్తముత్తరం సాధు చిన్త్యతామ్. 52

ప్ర. అ. లోకః=లోకము, ఏవంవిధః కామమ్=ఇట్టిదే. కాలేన=కాలముచేత, వినియుజ్యతే=నియమింపబడుచుండును. క్షమం చేత్=శక్య మైనచో, భవతా= నీచేత, ప్రాప్తమ్=తగిన, ఉత్తరమ్=ప్రత్యుత్తరము, సాధు=బాగుగా, చిన్త్యతామ్=ఆ లోచించబడుగాక.

తా. లోకమునీరు ఇట్టిదే అను మాట నిజమే. లోకమును కాలము జన్మమరణాదులందు ఈ విధముగనే నియమించుచుండును. కాని నీవు చేసిన పని యుక్తమే అని చెప్పుటకు తగిన ప్రత్యుత్తరము చెప్ప కలిగినచో బాగా ఆలోచించుము. 52

మూ. ఇత్యేవముక్త్వా పరిశుష్కవక్త్రిః
శరాభిభూతాద్వ్యథితో మహాత్మా,
సమీక్ష్య రామం రవిసంనికాశం
తూష్ణీం బభూవామరరాజసూనుః. 53

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కిన్ధాకాణ్డే
పఞ్చదశః సర్గః.

ప్ర. అ. శరాభిభూతాత్=బాణముయొక్క దెబ్బవలన, వ్యథితః=వ్యథ చెందిన వాడు, మహాత్మా=మహాత్ముడు అయిన, అమరరాజసూనుః=ఇంద్రుని కుమారుడైన వాలి, పరిశుష్కవక్త్రిః=ఎండిపోయిన ముఖము గలవాడై, రవిసంనికాశమ్=సూర్యునితో

సమానుడైన, రామమ్=రాముని, సమీక్ష్య=చూచి, ఇత్యేవమ్=ఇట్లు, ఉక్త్వా=పలికి, తూష్ణీం బభూవ=మౌనముగా ఉండెను.

తా. బాణప్రహారము చేత వ్యథ చెందిన మహాత్ముడైన వాలి, సూర్యునితో సమానుడైన రాముని చూచి, ఇట్లు పలికి, ముఖము శుష్కించగా మౌనము వహించెను. 53

బాలానందిని అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో పదిహేడవ సర్గ సమాప్తము.

అథ అష్టాదశః సర్గః

[రాముడు వాలి మాటలకు సమాధానము చెప్పుచు తాను వాలి కిచ్చిన దండము యుక్తమే అని సమర్థించుట. వాలి తన అపరాధమును మన్నింపు మని కోరుచు అంగదుని రక్షించుచుండు మని రాముని ప్రార్థించుట. రాముడు వాలిని ఓదార్చుట]

మూ. ఇత్యుక్తః ప్రశ్రితం వాక్యం ధర్మార్థసహితం హితమ్,
పరుషం వాలినా రామో నిహతేన విచేతసా. 1

ప్ర. అ. రామః=రాముడు, నిహతేన=కొట్టబడిన, విచేతసా=చిత్తములేని (స్పృహ తప్పిన), వాలినా=వాలిచేత, ధర్మార్థసహితమ్=ధర్మార్థములతో కూడిన, హితమ్=హితమైన, ప్రశ్రితమ్=వినయముతో కూడిన, పరుషమ్=పరుషమైన, వాక్యమ్=వాక్యమును, ఇతి=ఇట్లు, ఉక్తః=పలకబడెను.

తా. బాణము దెబ్బ తిని, స్పృహ తప్పిన వాలి రామునితో, వినయపూర్వకముగా, ధర్మార్థములతో కూడిన, హితమైన, పరుషమైన వాక్యమును పైవిధముగ పలికెను. 1

మూ. తం నిష్ప్రభమివాదిత్యం ముక్తతోయమివాంబుదమ్,
ఉక్తవాక్యం హరిశ్రేష్ఠముపశాన్తమివానలమ్, 2
ధర్మార్థగుణసంపన్నం హరీశ్వరమనుత్తమమ్,
అధిక్షిప్తస్తదా రామః పశ్చాద్వాలిన మబ్రవీత్. 3

ప్ర. అ. తదా=అప్పుడు, అధిక్షిప్తః=నిందించబడిన, రామః=రాముడు, నిష్ప్రభమ్=కాంతి లేని, ఆదిత్యమ్ ఇవ=సూర్యుడు వలె ఉన్నవాడు, ముక్త తోయమ్=విడవబడిన ఉదకము గల, అంబుదమివ=మేఘము వలె ఉన్నవాడు, ఉపశాన్తమ్=శాంతించిన, అనలమ్ ఇవ=అగ్ని వలె ఉన్నవాడు, హరిశ్రేష్ఠమ్= వానరులలో శ్రేష్ఠుడు, హరీశ్వరమ్=వానరప్రభువు, అనుత్తమమ్=శ్రేష్ఠుడు, ధర్మార్థగుణసంపన్నమ్= ధర్మార్థములతోను గుణములతోను కూడునట్లుగా, ఉక్తవాక్యమ్=పలకబడిన వాక్యము కలవాడు అయిన, వాలినమ్=వాలిని గూర్చి, పశ్చాత్=పిమ్మట, అబ్రవీత్=పలికెను.

తా. వానరశ్రేష్ఠుడు, వానరప్రభువు, అత్యుత్తముడు అయిన వాలి అప్పుడు కాంతి తొలగిన సూర్యుడు వలె, ఉన్న నీరు అంతా వర్షించివేసిన మేఘము వలె, శాంతించిన అగ్ని వలె ఉండెను. అట్టి వాలిచే నిందింపబడిన రాముడు ఆతని మాటలు విన్న పిదప ఇట్లనెను. 2,3

మూ. ధర్మమర్థం చ కామం చ సమయం చాపి లౌకికమ్,
అవిజ్ఞాయ కథం బాల్యాన్మామిహాద్య విగర్హసే. 4

ప్ర. అ. ధర్మమ్=ధర్మమును, అర్థం చ=అర్థమును, కామం చ=కామమును, లౌకికమ్=లౌకికమైన, సమయం చ =మర్యాదను, అవిజ్ఞాయ= తెలుసుకొనకుండగా, ఇహ=ఇక్కడ, అద్య=ఇప్పుడు, బాల్యాత్= అజ్ఞానమువలన, మామ్=నన్ను, కథమ్=ఎట్లు, విగర్హసే= నిందించుచున్నావు?

తా. నీవు ధర్మమును, అర్థమును, కామమును, లోకమర్యాదను తెలిపికొనకుండా, ఇక్కడ నన్ను ఇప్పుడు, అజ్ఞానమువలన ఎందుకు నిందించుచున్నావు?

మూ. అపృష్ట్వా బుద్ధిసంపన్నాన్ వృద్ధానాచార్యసంమతాన్,
సౌమ్యం వానరచాపల్యాత్త్వం మాం వక్తుమిహేచ్ఛసి. 5

ప్ర. అ. బుద్ధిసంపన్నాన్=బుద్ధితో సంపన్నులు, ఆచార్యసంమతాన్=ఆచార్యులకు అంగీకరింపదగినవారు అయిన, వృద్ధాన్=పెద్దలను, అపృష్ట్వా=అడగక, త్వమ్=నీవు, సౌమ్యమ్=సౌమ్యుడనైన, మామ్=నన్ను గూర్చి, వానరచాపల్యాత్=వానరుని చాపల్యమువలన, ఇహ=ఇప్పుడు, వక్తుమ్= పలుకుటకు, ఇచ్ఛసి=ఇచ్ఛయించుచున్నావు.

తా. బుద్ధిసంపన్నులు, ఆచారము తెలిసిన ఆచార్యులకు మాన్యులు అయిన పెద్దవారిని అడగకుండగా, నీవు, వానరసహజమైన చాపల్యముచేత, సౌమ్యుడనైన నన్ను నిందింప యత్నించుచున్నావు. 5

మూ. ఇక్ష్వాకూణామియం భూమిః సశైలవనకాననా,
మృగపక్షిమనుష్యాణాం నిగ్రహానుగ్రహేష్వపి. 6

ప్ర. అ. సశైలవనకాననా=పర్వతములతోను, వనములతోను, మహారణ్యములతోను కూడిన, ఇయమ్=ఈ, భూమిః=భూమి, మృగపక్షిమనుష్యాణామ్=మృగములయొక్క, పక్షులయొక్క, మనుష్యులయొక్క, నిగ్రహానుగ్రహేష్వపి=నిగ్రహానుగ్రహముల విషయములలో కూడ, ఇక్ష్వాకూణామ్=ఇక్ష్వాకువంశీయులకు సంబంధించినది.

తా. పర్వతములతోను, చిన్న వనములతోను, మహారణ్యములతోను సహా ఈ భూమి అంతా ఇక్ష్వాకువంశీయులకు చెందినది. మృగములను, పక్షులను, మనుష్యులను నిగ్రహించుట, అనుగ్రహించుట అను విషయమునందు కూడ వారికే అధికారము. 6

మూ. తాం పాలయతి ధర్మాత్మా భరతః సత్యవాన్ఋజుః,
ధర్మకామార్థతత్త్వజ్ఞో నిగ్రహానుగ్రహే రతః. 7

ప్ర. అ. ధర్మాత్మా=ధర్మాత్ముడు, సత్యవాన్=సత్యము కలవాడు, ఋజుః=ఋజుస్వభావము కలవాడు, ధర్మకామార్థతత్త్వజ్ఞః=ధర్మ-కామ-అర్థముల తత్త్వమును ఎరిగినవాడు, నిగ్రహానుగ్రహే=నిగ్రహించుటయందు, అనుగ్రహించుటయందు, రతః=

ఆసక్తి కలవాడు అయిన, భరతః=భరతుడు, తామ్=ఆ భూమిని, పాలయతి= పాలించుచున్నాడు.

తా. ఈ భూమిని ఇప్పుడు ధర్మాత్ముడైన భరతుడు పాలించుచున్నాడు. ఆతడు సత్యమునే పలుకువాడు. వక్రత్వము లేనివాడు. ధర్మ-అర్థ-కామముల తత్త్వము తెలిసినవాడు. దుష్టులను నిగ్రహించుటయందు, శిష్టులను అనుగ్రహించుట యందు శ్రద్ధ కలవాడు. 7

మూ. వయశ్చ వినయశ్చోభౌ యస్మిన్సత్యం చ సుస్థితమ్,
విక్రమశ్చ యథా దృష్టః స రాజా దేశకాలవిత్. 8

ప్ర. అ. యస్మిన్=ఎవనియందు, నయశ్చ=నీతి, వినయశ్చ=వినయము అను, ఉభౌ=రెండు గుణములు ఉన్నవో, సత్యం చ=సత్యము కూడ, సుస్థితమ్= బాగా స్థిరముగా ఉన్నదో, విక్రమశ్చ=పరాక్రమము కూడ, యథా= ఎట్లుండవలెనో అట్లు, దృష్టః=చూడబడినదో, సః=అట్టి భరతుడు, దేశకాలవిత్= దేశకాలములను ఎరిగిన, రాజా=రాజు.

తా. ఆ భరతునియందు నీతి, వినయము, సత్యము స్థిరముగా ఉన్నవి. ఆతడు తగిన పరాక్రమము గలవాడు. దేశకాలములు తెలిసిన రాజు. 8

మూ. తస్య ధర్మకృతాదేశా వయమన్యే చ పార్థివాః,
చరామో వసుధాం కృత్స్నాం ధర్మసంతానమిచ్ఛవః. 9

ప్ర. అ. తస్య=అతనియొక్క (చేత), ధర్మకృతాదేశాః=ధర్మముకొరకు చేయబడిన ఆజ్ఞ కల, వయమ్=మేము, అన్యే=ఇతరులైన, పార్థివాశ్చ=రా జులు, ధర్మసంతానమ్=ధర్మముయొక్క అవిచ్ఛేదమును, ఇచ్ఛవః=కోరుచున్నవారమై, కృత్స్నామ్=సమస్తమైన, వసుధామ్=భూమిని, చరామః=సంచరించుచున్నాము.

తా. ధర్మసంరక్షణము నిమిత్తము అతడు ఇచ్చిన ఆజ్ఞ ప్రకారము, మేము, మరి కొందరు రాజులు, ధర్మము అవిచ్ఛిన్నముగా ఉండునట్లు చూచుటకై ఈ భూమిమీద అంతటా సంచరించుచున్నాము. 9

మూ. తస్మిన్ నృపతిశార్దూలే భరతే ధర్మవత్సలే,
పాలయత్యఖిలాం పృథ్వీం కశ్చరేద్ధర్మవిప్రియమ్. 10

ప్ర. అ. నృపతిశార్దూలే=రాజులలో శ్రేష్ఠుడైన, ధర్మవత్సలే=ధర్మమునందు ఆసక్తి గల, తస్మిన్=ఆ, భరతే=భరతుడు, అఖిలామ్=సమస్తమైన, పృథ్వీమ్= భూమిని, పాలయతి=పాలించుచుండగా, కః=ఎవడు, ధర్మవిప్రియమ్= ధర్మమునకు విరోధమును, చరేత్=చేయును?

తా. రాజులలో శ్రేష్ఠుడైన ధర్మనిరతుడైన ఆ భరతుడు ఈ పృథివిని పాలించుచుండగా ఎవడు ధర్మవిరుద్ధముగా ప్రవర్తించగలడు? 10

మూ. తే వయం మార్గవిభ్రష్టం స్వధర్మే పరమే స్థితాః,
భరతాజ్ఞాం పురస్కృత్య చింతయామో యథావిధి. 11

ప్ర. అ. పరమే=శ్రేష్ఠమైన, స్వధర్మే=స్వధర్మమునందు, స్థితాః=ఉన్న, తే వయమ్=అట్టి మేము, భరతాజ్ఞామ్=భరతుని ఆజ్ఞను, పురస్కృత్య= పురస్కరించుకొని, యథావిధి=యథావిధిగా, మార్గవిభ్రష్టమ్=ధర్మమార్గమునుండి భ్రష్టుడైనవానిని గూర్చి, యథావిధి=యథాశాస్త్రముగా, చింతయామః=చింతించుచుందుము.

తా. శ్రేష్ఠమైన మా ధర్మమును పాలించుచున్న మేము భరతుని ఆజ్ఞను పురస్కరించుకొని, ఎవరైనా ధర్మమార్గమును అతిక్రమించుచున్నారా అని శాస్త్రానుసారముగా పరిశీలించి చూచుచుందుము. 11

మూ. త్వం తు సంక్లిష్టధర్మశ్చ కర్మణా చ విగర్హితః,
కామతంత్రప్రధానశ్చ న స్థితో రాజవర్త్మని. 12

ప్ర.అ. త్వం తు=నీవైతే, సంక్లిష్టధర్మశ్చ=చెడగొట్టబడిన ధర్మము గలవాడవు. కర్మణా=కర్మ చేత, విగర్హితః=నింద్యుడవు. కామతంత్రప్రధానశ్చ= కామతంత్రమే ప్రధానముగా కలవాడవు. రాజవర్త్మని=రాజమార్గమునందు, న స్థితః=లేవు.

తా. నీవు రాజధర్మమును అనుసరించక ధర్మమును చెడగొట్టినావు; నింద్యమైన కర్మ చేసినావు. కామభోగములకే ప్రాధాన్య మిచ్చినావు. 12

మూ. జ్యేష్ఠో భ్రాతా పితా చాపి యశ్చ విద్యాం ప్రయచ్ఛతి,
త్రయస్తే పితరో జ్ఞేయా ధర్మే చ పథి వర్తినః. 13

ప్ర. అ. ధర్మే=ధర్మమైన, పథి=మార్గమునందు, వర్తినః=ఉన్నవానికి, జ్యేష్ఠః భ్రాతా=అన్నగారు, పితా చాపి=కన్న తండ్రి, యశ్చ=ఎవడు, విద్యామ్= విద్యను, ప్రయచ్ఛతి=ఇచ్చునో, అతడు, తే త్రయః=వారు ముగ్గురూ, పితరః= తండ్రులుగా, జ్ఞేయాః=తెలియదగినవారు.

తా. అన్నగారు, కన్నతండ్రి, విద్య నిచ్చిన గురువు వీరు ముగ్గురూ తండ్రులవి ధర్మమార్గమునం దున్నవారు తెలుసుకొనవలెను. 13

మూ. యవీయానాత్మనః పుత్రః శిష్యశ్చాపి గుణోదితః,
పుత్రవత్తే త్రయశ్చింత్యా ధర్మశ్చైవాత్రకారణమ్. 14

ప్ర. అ. యవీయాన్=తమ్ముడు, పుత్రః=పుత్రుడు, గుణోదితః=గుణములతో కూడిన, శిష్యశ్చ=శిష్యుడు, తే త్రయః=ఆ ముగ్గురూ, ఆత్మనః= తనయొక్క, పుత్రవత్=పుత్రుల వలె, చింత్యాః=భావింపదగినవారు. అత్ర=ఈ విషయమునందు, ధర్మః=ధర్మము, కారణమ్=కారణము.

తా. తమ్ముడు , కుమారుడు, సద్గుణవంతుడైన శిష్యుడు - వీరు

ముగ్గురూ తన పుత్రులే అని భావించవలెను. ఇందుకు ధర్మమే కారణము.

మూ. సూక్ష్మః పరమదుర్జ్ఞేయః సతాం ధర్మః ప్లవఙ్గమ,
హృదిస్థః సర్వభూతానామాత్మా వేద శుభాశుభమ్. 15

ప్ర. అ. ప్లవఙ్గమ = ఓ వానరుడా! సతామ్= సత్పురుషులయొక్క, ధర్మః =ధర్మము, సూక్ష్మః =సూక్ష్మమైనది. పరమదుర్జ్ఞేయః = తెలిసికొనుటకు చాల కష్టమైనది. సర్వభూతానామ్ =సకలప్రాణుల, హృదిస్థః=హృదయమునందున్న, ఆత్మా =ఆత్మ, శుభాశుభమ్ =శుభాశుభములను, వేద=ఎరుగును.

తా. ఓ! వావరా! సత్పురుషు లాచరించు ధర్మము చాల సూక్ష్మమైనది. తెలిసికొనుటకు చాల కష్టమైనది. సకలభూతముల హృదయములలో ఉన్న ఆత్మయే మంచిచెడ్డలను తెలిసికొనగల్గును. 15

మూ. చపలశ్చపలైః సార్ధం వానరైరకృతాత్మభిః,
జాత్యన్ధ ఇవ జాత్యన్ధైర్మన్త్రియన్ ప్రేక్షసే ను కిమ్. 16

ప్ర. అ.చపలః =చపలస్వభావము గల నీవు, అకృతాత్మభిః = నిగ్రహించుకొనబడని బుద్ధి గల, చపలైః=చపలులైన, వానరైః సార్ధమ్= వానరులతో కూడ, జాత్యన్ధః =పుట్టుంధుడు, జాత్యన్ధైః ఇవ=పుట్టుంధులతో వలె, మన్త్రియన్ =ఆలోచించుచు, ప్రేక్షసే ను కిమ్ = చూడగలవా?

తా. పుట్టుకతో గ్రుడ్డివాడు, పుట్టుకతో గ్రుడ్డివారైన ఇతరులతో ఆలోచించి నట్లు చపలుడవైన నీవు చపలస్వభావులు , బుద్ధిని పరియైన మార్గములో ఉంచుకొననివారు అయిన వానరులతో ఆలోచించి ధర్మాధర్మములను తెలిసికొనగలవా? 16

మూ. అహం తు వ్యక్తతామస్య వచనస్య బ్రవీమి తే,
వ హి మాం కేవలం రోషాత్త్వం విగర్హితుమర్హసి. 17

ప్ర.అ.అహమ్ =నేను, అస్య =ఈ, వచనస్య =వాక్యముయొక్క, వ్యక్తతామ్=స్పష్టత్వమును, తే =నీకు, బ్రవీమి=చెప్పుచున్నాను. త్వమ్ =నీవు, కేవలమ్ =కేవలము, రోషాత్ =కోపమువలన, మామ్ =నన్ను, విగర్హితుమ్=నిందించుటకు, నార్హసి హి =తగవు కదా.

తా. నేను నా మాటల భావమును నీకు స్పష్టీకరించెదను. నీవు కేవలము కోపముతో నన్ను ఇట్లు దూషించతగదు. 17

మూ. తదేతత్కారణం పశ్య యదర్థం త్వం మయా హతః,
భ్రాతుర్వర్తసి భార్యాయాం త్యక్త్వా ధర్మం సనాతనమ్. 18

ప్ర. అ. త్వమ్ =నీవు, యదర్థమ్ =ఎందు నిమిత్తమై, మయా = నా

చేత, హతః =చంపబడితివో, తత్ ఏతత్ =అట్టి ఈ, కారణమ్ =కారణమును, పశ్య =చూడుము. సనాతనమ్ =నిత్యమైన, ధర్మమ్ =ధర్మమును, త్యక్త్వా =విడచి, భ్రాతుః =సోదరునియొక్క, భార్యాయామ్ = భార్యయందు, వర్తసి = ప్రవర్తించుచున్నావు.

తా. నేను నిన్ను ఎందుకు చంపినానో కారణము వినుము. నీవు శాశ్వతమైన ధర్మమును విడచి సోదరుని భార్యను స్వీకరించినావు. 18

మూ. అస్య త్వం ధరమాణస్య సుగ్రీవస్య మహాత్మనః,
రుమాయాం వర్తసే కామాత్ స్నుషాయాం పాపకర్మకృత్. 19

ప్ర. అ. మహాత్మనః=మహాత్ముడైన, అస్య=ఈ, సుగ్రీవస్య= సుగ్రీవుడు, ధరమాణస్య=జీవించి ఉండగానే, పాపకర్మకృత్=పాపకర్మ చేయుచున్న నీవు, కామాత్=కామమువలన, స్నుషాయామ్=కోడలైన, రుమాయామ్=రుమయందు, వర్తసే=ప్రవర్తించుచున్నావు.

తా. పాపకర్మ చేయు నీవు, మహాత్ముడైన ఈ సుగ్రీవుడు జీవించి ఉండగానే కోడలి వంటిదైన రుమను కామమువలన పొందినావు. 19

మూ. తద్వ్యతీతస్య తే ధర్మాత్కామవృత్తస్య వానర,
భ్రాతృభార్యాభిమర్శేఽస్మిన్ దణ్డోఽయం ప్రతిపాదితః. 20

ప్ర. అ. వానర=వానరుడా! తత్=ఆ కారణమువలన, ధర్మాత్= ధర్మమునుండి, వ్యతీతస్య=వ్యతిక్రమించిన, కామవృత్తస్య=స్వేచ్ఛగా ప్రవర్తించుచున్న, తే=నీకు, అస్మిన్=ఈ, భ్రాతృభార్యాభిమర్శే=సోదరుని భార్యను స్పృశించుటయందు, అయమ్=ఈ, దణ్డః=దండము, ప్రతిపాదితః= నిర్ణయించబడినది.

తా. ఓ! వానరా! అందువలన, స్వేచ్ఛగా ప్రవర్తించుచు ధర్మమును వ్యతిక్రమించిన నీవు చేసిన ఈ సోదరుని భార్యను స్పృశించుట అనే పాపమునకు ఈ దండము ఇవ్వబడినది. 20

మూ. న హి లోకవిరుద్ధస్య లోకవృత్తాదపేయుషః,
దణ్డాదన్యత్ర పశ్యామి నిగ్రహం హరియూథప. 21

ప్ర. అ. హరియూథప=వానరరాజా! లోకవిరుద్ధస్య=లోకమునకు విరుద్ధుడై, లోకవృత్తాత్=లోకముయొక్క ఆచారమునుండి, అపేయుషః=దూరమైనవానికి, దణ్డాత్=దండముకంటె, అన్యత్ర=మరియొక, నిగ్రహమ్=నిగ్రహమును, న పశ్యామి హి=చూడను కదా.

తా. ఓ వానరరాజా! లోకమునకు విరుద్ధముగా ప్రవర్తించుచు, లోకాచారమునకు దూరమైనవానికి దండము తప్ప మరొక ప్రాయశ్చిత్త మేదీ నాకు కనబడదు. 21

మూ. న చ తే మర్షయే పాపం క్షత్రియోఽహం కులోద్గతః,
ఔరసీం భగినీం వాపి భార్యాం వాప్యనుజస్య యః, 22
ప్రచరేత నరః కామాత్తస్య దణ్డో విధీయతే.

ప్ర. అ. కులోద్గతః=ఉత్తమకులమునందు పుట్టిన, క్షత్రియః= క్షత్రియుడనైన, అహమ్=నేను, తే=నీయొక్క, పాపమ్=పాపమును, న మర్షయే=సహించను. యః నరః=ఏ నరుడు, ఔరసీమ్= కుమార్తెను గాని, భగినీం వాపి =సోదరిని గాని, అనుజస్య=తమ్ముని యొక్క, భార్యాం వాపి=భార్యను గాని, కామాత్=కామమువలన, ప్రచరేత=పొందునో, తస్య=వానికి, దణ్డః=దండము, విధీయతే=విధింపబడుచున్నది.

తా. ఉత్తమవంశమునందు పుట్టిన క్షత్రియుడనైన నేను నీవు చేసిన పాపకర్మను సహించజాలను. ఏ మానవుడు కామమోహితుడై, కుమార్తెను గాని, సోదరిని గాని, తమ్ముని భార్యను గాని పొందునో ఆతనికి దండము విధింపబడినది. 22

మూ. భరతస్తు మహీపాలో వయం త్వాదేశవర్తినః, 23
త్వం చ ధర్మాదతిక్రాన్తః కథం శక్యముపేక్షితుమ్.

ప్ర. అ. భరతః తు=భరతుడు, మహీపాలః=రాజు. వయం తు=మేమైతే, ఆదేశవర్తినః=ఆతని ఆజ్ఞయం దున్నవారము. త్వం చ=నీవు, ధర్మాత్=ధర్మము నుండి, అతిక్రాన్తః=అతిక్రమించినావు. ఉపేక్షితుమ్=ఉపేక్షించుటకు, కథమ్=ఎట్లు, శక్యమ్=శక్యమగును?

తా. ఇప్పుడు భరతుడు రాజుగా ఉన్నాడు. మేము ఆతని ఆజ్ఞను పాలించుచున్నాము. నీవు ధర్మమార్గమును తప్పినావు. ఎట్లు ఉపేక్షించగలము?

మూ. గురుధర్మవ్యతిక్రాన్తం ప్రాజ్ఞో ధర్మేణ పాలయన్ , 24
భరతః కామయుక్తానాం నిగ్రహే పర్యవస్థితః.

ప్ర. అ. ప్రాజ్ఞః=బుద్ధిమంతుడు, గురుధర్మవ్యతిక్రాన్తమ్=గొప్పదైన ధర్మమును వ్యతిక్రమించినవానిని, (నిహ్నన్=నశింపచేసేవాడు), ధర్మేణ= ధర్మముచేత, పాలయన్=పాలించుచున్నవాడు అయిన, భరతః=భరతుడు, కామయుక్తానామ్=కామముతో కూడినవారియొక్క, నిగ్రహే=నిగ్రహమునందు, పర్యవస్థితః=నిలచిఉన్నాడు.

తా. ధర్మానుసారము రాజ్యపాలనము చేయు బుద్ధిమంతుడైన భరతుడు ఉత్తమమైన ధర్మమును అతిక్రమించువారిని నశింపచేయును. స్వేచ్ఛగా ప్రవర్తించువారిని నిగ్రహించుటకై స్థిరనిశ్చయముతో ఉన్నాడు. 24

మూ. వయం తు భరతాదేశం విధిం కృత్వా హరీశ్వర,
త్వద్విధాన్నిన్నమర్యాదాన్నిగ్రహీతుం వ్యవస్థితాః. 25

ప్ర. అ.హరీశ్వర=ఓ వానరరాజా! వయం తు=మేమైతే, భరతాదేశమ్=భరతుని ఆజ్ఞను, విధిమ్=శాస్త్రమునుగా, కృత్వా=చేసి, భిన్నమర్యాదాన్= చెడగొట్టబడిన కట్టుబాట్లు గల, త్వద్విధాన్=నీవంటివాళ్లను, నిగ్రహీతుమ్=నిగ్రహించుటకు, వ్యవస్థితాఃఉన్నాము.

తా.ఓ వానరరాజా! మేము భరతుని ఆదేశమును శాస్త్రము వలె పాటించుచు, కట్టుబాట్లను అతిక్రమించిన నీవంటివాళ్లను నిగ్రహించుటకై నిలచి ఉన్నాము. 25

మూ. సుగ్రీవేణ చ మే సఖ్యం లక్ష్మణేన యథా తథా, 26
దారరాజ్యనిమిత్తం చ నిఃశ్రేయసకరః స మే.

ప్ర. అ. సుగ్రీవేణ=సుగ్రీవునితో, మే=నాయొక్క, సఖ్యమ్=సఖ్యము, లక్ష్మణేన=లక్ష్మణునితో, యథా=ఎట్లో, తథా=అట్లే. దారరాజ్యనిమిత్తమ్= భార్యను, రాజ్యమును నిమిత్తముగా చేసి ఏర్పడినది. సఃఅతడు, మే=నాకు, నిఃశ్రేయసకరఃక్షేమమును చేయువాడు.

తా. నాకు సుగ్రీవునితో ఏర్పడిన స్నేహము లక్ష్మణునితో స్నేహము వంటిది. భార్య, రాజ్యము నిమిత్తముగా చేసికొని ఏర్పడినది. ఆతడు నాకు సాహాయ్యము చేయనున్నాడు. 26

మూ. ప్రతిజ్ఞా చ మయా దత్తా తదా వానరసంనిధౌ, 27
ప్రతిజ్ఞా చ కథం శక్యా మద్విధేనావవేక్షితుమ్.

ప్ర.అ. తదా =అప్పుడు, మయా =నాచేత, వానరసంనిధౌ = వానరుల సమీపమునందు, ప్రతిజ్ఞా చ =ప్రతిజ్ఞ కూడ, దత్తా = ఇవ్వబడినది. మద్విధేన =నావంటివానిచేత, ప్రతిజ్ఞా=ప్రతిజ్ఞ, అనవేక్షితుమ్ =చూడకుండుటకు, కథమ్=ఎట్లు, శక్యా = శక్యమైనది?

తా. నేను ఆనాడు వానరుల సమక్షమునందు ప్రతిజ్ఞ కూడ చేసి ఉన్నాను. నావంటివాడు చేసిన ప్రతిజ్ఞను పాలించకుండా ఎట్లుండగలడు? 27

మూ. తదేభిః కారణైః పర్వైర్మహద్భిర్ధర్మసంహితైః, 28
శాసనం తవ యద్యుక్తం తద్భవాననుమన్యతామ్.

ప్ర. అ. తత్ =ఆ కారణమువలన, ధర్మసంహితైఃధర్మసంమతములైన, పర్వైఃసమస్తమైన, మహద్భిఃగొప్పవైన, ఏభిఃకారణైఃఈ కారణములచేత, తవ =నీయొక్క, యత్ =ఏ, శాసనమ్= దండనము, యుక్తమ్ =యుక్తమైనదో, తత్ =దానిని, భవాన్ =నీవు, అనుమన్యతామ్ =అంగీకరించెదవుగాక.

తా. ధర్మసంమతములైన ఈ గొప్ప కారణము లన్నింటిచేత, నీకు తగిన దండనమే ఇవ్వబడినది. దీనిని నీవు అంగీకరించవలెను. 28

మూ. సర్వథా ధర్మ ఇత్యేవ ద్రష్టవ్యస్తవ నిగ్రహః, 29
వయస్యస్యోపకర్తవ్యం ధర్మమేవానుపశ్యతా.

ప్ర. అ. తవ =నీయొక్క, నిగ్రహః=నిగ్రహము, సర్వథా = అన్నివిధముల, ధర్మః ఇత్యేవ =ధర్మమే అని, ద్రష్టవ్యః = చూడదగినది. ధర్మమ్ =ధర్మమును, అనుపశ్యతా = చూచుచున్నవానిచేత, వయస్యస్య =స్నేహితునకు, ఉపకర్తవ్యమ్ ఏవ = ఉపకారము చేయవలసినదే.

తా. నిన్ను నిగ్రహించుట అన్ని విధములా ధర్మమే అని గ్రహింపుము. ధర్మమును పాటించువాడు స్నేహితునకు ఉపకారము చేసియే తీరవలెను. 29

మూ. శక్యం త్వయాపి తత్కార్యం ధర్మమేవానువర్తతా, 30
శ్రూయతే మనునా గీతౌ శ్లోకౌ చారిత్రవత్సలౌ,
గృహీతౌ ధర్మకుశలైస్తథా తచ్చరితం మయా. 31

ప్ర. అ. ధర్మమేవ =ధర్మమునే, అనుపశ్యతా =చూచుచున్న, త్వయాపి =నీచేత కూడ, తత్ =ఆ, కార్యమ్ =కార్యము, శక్యమ్ =శక్యమైనది. మనునా =మనువుచేత, చారిత్రవత్సలౌ =మంచి నడవడికయందు ఆసక్తి గల, శ్లోకౌ =శ్లోకములు, గీతౌ = చెప్పబడిన వని, శ్రూయతే =వినబడుచున్నది. ధర్మకుశలైః = ధర్మమునందు నేర్పు గలవారిచేత, గృహీతౌ =గ్రహింపబడినవి. మయా =నా చేత, తత్ =అది, తథా =ఆ విధముగా, చరితమ్ = ఆచరించబడినది.

తా. ధర్మమును అనుసరించి నీవు కూడ నీకు లభించిన దండము ధర్మసంమతమే అని గ్రహించుము. సచ్చరిత్రను ప్రశంసించు రెండు శ్లోకములను మనువు చెప్పి నట్లు వినుచున్నాము. ధర్మమునందు నేర్పుగల వారు వాటిని స్వీకరించిరి. నేను కూడ వాటిలో చెప్పిన ప్రకారమే చేసినాను. 30, 31

మూ. రాజభిర్ధృతదణ్డాశ్చ కృత్వా పాపాని మానవాః,
నిర్మలాః స్వర్గమాయాన్తి సన్తః సుకృతినో యథా. 32

ప్ర. అ. (ఆ రెండు శ్లోకములు చెప్పుచున్నాడు). మానవాః =మానవులు, పాపాని =పాపములను, కృత్వా =చేసి, రాజభిః =రాజులచేత, ధృతదణ్డాః= ధరించబడిన (విధించబడిన) దండము గలవారై, నిర్మలాః = పాపవిహీనులై, సుకృతినః =పుణ్యాత్ములైన, సన్తః యథా= సత్పురుషులు వలె, స్వర్గమ్ =స్వర్గమును, ఆయాన్తి=పొందుదురు.

తా. పాపాలు చేసిన మానవులు రాజులచేత దండింపబడి, పాపములన్నీ తొలగిపోవుటచే, పుణ్యాత్ములైన సత్పురుషుల వలె స్వర్గమునకు వెళ్ళెదరు. 32

మూ. శాసనాద్వాపి మోక్షాద్వా స్తేనః పాపాత్ప్రముచ్యతే,
రాజా త్వశాసన్ పాపస్య తదవాప్నోతి కిల్బిషమ్. 33

ప్ర. అ. స్తేనః =దొంగ, శాసనాద్వాపి =దండించుటవల్లనైనా, మోక్షాద్వా =విడిచివేయుటవల్లనైనా, పాపాత్ =పాపమునుండి, ప్రముచ్యతే =విడువబడును. అశాసన్ =శాసించని, రాజా తు =రాజైతే, పాపస్య =పాపాత్మునియొక్క, తత్ =ఆ, కిల్బిషమ్ = పాపమును, ఆప్నోతి =పొందును.

తా. దండమును అనుభవించుటవలన గాని, పట్టి విడవబడుటవలన గాని, దొంగ చేసిన పాపమునుండి విముక్తు డగును. కాని సరిగా దండించని రాజుకు ఆ పాపాత్ముని పాపము సంక్రమించును. 33

మూ. ఆర్యేణ మమ మాన్ధాత్రా వ్యసనం ఘోరమీప్సితమ్,
శ్రమణేన కృతే పాపే యథా పాపం కృతం త్వయా. 34

ప్ర. అ. మమ =నాయొక్క, ఆర్యేణ =పూజ్యుడైన, మాన్ధాత్రా = మాంధాతచేత, త్వయా =నీచేత, యథా =ఎట్లు, పాపమ్ = పాపము, కృతమ్ = చేయబడినదో, అట్లే, శ్రమణేన =ఒక బౌద్ధసన్యాసిచేత, పాపే =పాపము, కృతే =చేయబడిన దగుచుండగా, ఈప్సితమ్ =ఇష్టమైన, ఘోరమ్ =తీవ్రమైన, వ్యసనమ్ = దండనము ఇవ్వబడినది.

తా. ఒక బౌద్ధసంన్యాసి నీవు చేసిన పాపమువంటి పాపమునే చేయగా, నా పూర్వపురుషుడు, పూజ్యుడు అయిన మాంధాత తాను ఎట్టి దండనము ఇవ్వవలె నని అనుకొనెనో అట్టి భయంకరమైన దండము ఆతనికి విధించెను.

వి. ప్రాచీనవ్యాఖ్యాతలు పై విధముగా వ్యాఖ్యానించినారు. కాని రాముని కాలానికి, అంతకు పూర్వం మాంధాత కాలానికి, బౌద్ధులు లేరు. అందుచేత శ్రమణశబ్దాన్ని నామధేయవాచకంగా తీసికొంటే బాగుంటుంది. 'మాంధాత దండము విధించెను' అనే అర్థము ఈ పదాలకు సరిగా కుదరదు. అది క్లిష్టాన్వయము. వెనుకటి శ్లోకంలో "రాజు దుష్టుని శిక్షించక పోయినచో వాని పాపము రాజుకు సంక్రమించును" అని చెప్పబడినది. అందుచేత, "శ్రమణుని పాపము మాంధాతకు సంక్రమించినది" అని ఇక్కడ అర్థం చెప్పిన బాగుండును. ప్రాచ్యపాఠంలో అర్థం స్పష్టంగా ఉన్నది.

"పూర్వేణ మమ మాన్ధాత్రా సంప్రాప్తం వ్యసనం మహత్,
శ్రమణేన కృతే పాపే యథాపాపం కృతం త్వయా." 34

మూ. అన్యైరపి కృతం పాపం ప్రమత్తైర్వసుధాధిపైః,
ప్రాయశ్చిత్తం చ కుర్వన్తి తేన తచ్ఛామ్యతే రజః. 35

ప్ర. అ. అన్యైరపి =ఇతరులచేత కూడ, కృతమ్ = చేయబడిన,

పాపమ్=పాపము, ప్రమత్తైః =ప్రమాదమును పొందిన, వసుధాధిపైః =రాజులచేత, (పొందబడినది). ప్రాయశ్చిత్తమ్ = ప్రాయశ్చిత్తమును, కుర్వన్తి =చేయుచుందురు. తేన =దానిచేత, తత్ =ఆ, రజః =పాపము, శామ్యతే =శాంతించును.

తా. ఏమరుపాటు చెందిన మరి కొందరు రాజులు కూడ ఇతరులు చేసిన పాపమును పొందిరి. వాళ్ళు ప్రాయశ్చిత్తము చేసికొని ఆ పాపమును తొలగించుకొనుచుందురు. 35

మూ. తదలం పరితాపేన ధర్మతః పరికల్పితః,
వధో వానరశార్దూల న వయం స్వవశే స్థితాః. 36

ప్ర. అ. వానరశార్దూల =వానరశ్రేష్ఠుడా! తత్ =ఆ కారణమువలన, పరితాపేన =దుఃఖముచేత, అలమ్ =చాలును. వధః =నీ వధ, ధర్మతః =ధర్మమువలననే, పరికల్పితః =కల్పింపబడినది. వయమ్ =మేము, స్వవశే =మా అధీనములో (మా ఇష్టములో), న స్థితాః =లేము.

తా. అందుచేత, ఓ వానరశ్రేష్ఠుడా ! నీవు మనస్సులో బాధ పడవలసిన పని లేదు. నిన్ను చంపుట ధర్మసంమతమే. మేము స్వతంత్రులము కాము; శాస్త్రమును అనుసరించువారము. 36

మూ. శృణు చాప్యపరం భూయః కారణం హరిపుఙ్గవ,
తచ్ఛ్రుత్వా హి మహద్వీర న మన్యుం కర్తుమర్హసి. 37

ప్ర. అ. వీర =వీరుడా! హరిపుఙ్గవ =వానరశ్రేష్ఠుడా! భూయః = మరల, అపరమ్ =మరియొక, కారణమ్ = కారణమును, శృణు=వినుము. తత్ =ఆ, మహత్ =గొప్పదైన కారణమును, శ్రుత్వా =విని, మన్యుమ్ =కోపమును, కర్తుమ్ =చేయుటకు, నార్హసి =తగవు.

తా. వీరుడవైన వానరశ్రేష్ఠుడా ! మరి యొక కారణము కూడ చెప్పెదను వినుము. ప్రధానమైన ఆ కారణమును విన్న పిమ్మట నీకు కోపము ఉండదు. 37

మూ. న మే తత్ర మనస్తాపో న మన్యు ర్హరిపుఙ్గవ,
వాగురాభిశ్చ పాశైశ్చ కూటైశ్చ వివిధైర్నరాః, 38
ప్రతిచ్ఛన్నాశ్చ దృశ్యాశ్చ గృహ్ణన్తి సుబహూన్ మృగాన్.

ప్ర. అ. హరిపుఙ్గవ =వానరశ్రేష్ఠుడా ! తత్ర =నీ వధ విషయమున(లేదా నీవు చేసిన నింద విషయమున)మే =నాకు, మనస్తాపః =మనస్సుకు బాధగాని, మన్యుః =శోకము గాని, న =లేదు. నరాః = మానవులు, వాగురాభిశ్చ =వలలచేతను, పాశైశ్చ =పాశములచేతను, వివిధైః =అనేకవిధములైన, కూటైశ్చ =కపటములచేతను, ప్రతిచ్ఛన్నాశ్చ =కప్పబడినవారై, దృశ్యాశ్చ =కనబడుచున్నవారై,

సుబహూన్ =అనేకమైన, మృగాన్ =మృగములను, గృహ్ణన్తి = గ్రహించుచుందురు.

తా. వానరశ్రేష్ఠుడా! నిన్ను ఈ విధముగా చంపినందుకు నీవు నన్ను నిందించినందుకు నాకు మనస్తాపము గాని, శోకము కాని లేదు. ఎందుచేత ననగా మానవులు దాగి ఉండి గాని, కనబడుచూ గాని అనేకమృగములను వలలతోను, పాశములతోను, ఇంకా అనేకకపటోపాయములతోను బంధించుచుందురు. 38

మూ. ప్రధావితాన్వా విత్రస్తాన్ విస్రబ్ధానతివిష్ఠితాన్, 39
ప్రమత్తానప్రమత్తాన్వా వరా మాంసాశినో భృశమ్,
విధ్యన్తి విముఖాంశ్చాపి న చ దోషోఽత్ర విద్యతే. 40

ప్ర. అ. మాంసాశినఃమాంసమును భుజించు, నరాఃనరులు, ప్రధావితాన్ వా=పారిపోవుచున్నవైనా, విత్రస్తాన్=భయపడినవైనా, విస్రబ్ధాన్=నమ్మకముతో ఉన్నవైనా, అతివిష్ఠితాన్=నిలచి ఉన్నవైనా, ప్రమత్తాన్=ఏమరిపాటుతో ఉన్నా, అప్రమత్తాన్వా=ఏమరిపాటు లేనివైనా, విముఖాంశ్చ=పరాఙ్ముఖముగా ఉన్నా, మృగములను, విధ్యన్తి= కొట్టుచుందురు. అత్ర=దీనియందు, దోషఃదోషము, న విద్యతే=లేదు.

తా. మృగములు పరుగెత్తుచున్నా, భయపడినా, భయములేక కదలకుండా నిలచి ఉన్నా, ఏమరిపాటుతో ఉన్నా, ఏమరుపాటు లేకపోయినా, మరొక వైపు తిరిగి ఉన్నా, వాటిని చంపుచుందురు. అట్లు చేయుటలో దోషము లేదు.

మూ. యాన్తి రాజర్షయశ్చాత్ర మృగయాం ధర్మకోవిదాఃఽ
తస్మాత్త్వం నిహతో యుద్ధే మయా బాణేన వానరఃఽ 41
అయుధ్యన్ ప్రతియుధ్యన్ వా యస్మాచ్ఛాఖామృగో హ్యసి.

ప్ర. అ. అత్ర=ఈ లోకమునందు, ధర్మకోవిదాఃధర్మమును ఎరిగిన, రాజర్షయఃరాజర్షులు, మృగయామ్=వేటను గూర్చి, యాన్తి చ=వెళ్లుచుందురు కూడ. వానర=ఓ వానరుడా! త్వమ్=నీవు, అయుధ్యన్=యుద్ధము చేయకపోయినా, ప్రతియుధ్యన్ వా =ఎదిరించి యుద్ధము చేసినా, యస్మాత్=ఏ కారణమువలన, శాఖామృగఃవానరుడవు, అసి=అయి ఉన్నావో, తస్మాత్=ఆ కారణమువలన, మయా=నాచేత, యుద్ధే=యుద్ధమునందు, బాణేన=బాణముచేత, నిహతఃచంపబడితివి.

తా. ధర్మవేత్తలైన రాజర్షులు వేటాడుచుందురు కూడ. ఓ వానరుడా! నీవు నాతో యుద్ధము చేసినా, చేయకపోయినా వానరుడవే కదా! అందుచేతనే నిన్ను యుద్ధములో బాణముతో కొట్టినాను. 41

మూ. దుర్లభస్య చ ధర్మస్య జీవితస్య శుభస్య చ, 42
రాజానో వానరశ్రేష్ఠ ప్రదాతారో న సంశయఃఽ

ప్ర.అ. వానరశ్రేష్ఠ=ఓ వానరశ్రేష్ఠుడా ! రాజానః=రాజులు, దుర్లభస్య=దుర్లభమైన, ధర్మస్య=ధర్మమునకు, శుభస్య= శుభకరమైన, జీవితస్య చ=జీవితమునకు, ప్రదాతారః=దాతలు. సంశయః=సంశయము, న=లేదు.

తా. ఓ! వానరశ్రేష్ఠా! సంపాదింప శక్యము కాని ధర్మమును, పవిత్రమైన జీవితమును రాజులే ఇచ్చెదరు. సందేహము లేదు. 42

మూ. తాన్న హింస్యాన్న చాక్రోశేన్నాక్షిపేన్నాప్రియం వదేత్, 43
దేవా మానుషరూపేణ చరన్త్యేతే మహీతలే.

ప్ర.అ. తాన్=ఆ రాజులను, న హింస్యాత్=హింసించకూడదు. న చాక్రోశేత్=నిందించగూడదు. న ఆక్షిపేత్=చులకనగా మాటలాడకూడదు. అప్రియమ్=అప్రియమును, న వదేత్= పలకకూడదు. ఏతే=వీరు, దేవాః=దేవతలు. మానుషరూపేణ= మనుష్యరూపముతో, మహీతలే=భూమియందు, చరన్తి= సంచరించుచున్నారు.

తా. రాజు లనగా మనుష్యరూపముతో భూలోకమునందు సంచరించే దేవతలు. అందుచేత వారిని హింసించకూడదు; నిందించకూడదు. తేలికగా మాటలాడకూడదు; అప్రియము పలకకూడదు. 43

మూ. త్వం తు ధర్మమవిజ్ఞాయ కేవలం రోషమాస్థితః, 44
విదూషయసి మాం ధర్మే పితృపైతామహే స్థితమ్.

ప్ర. అ. త్వం తు=నీవైతే, ధర్మమ్=ధర్మమును, అవిజ్ఞాయ= తెలిసికొనక, కేవలమ్=కేవలము, రోషమ్=రోషమును, ఆస్థితః= అవలంబించినవాడవై, పితృపైతామహే=నా తండ్రికి తాతలకు సంబంధించిన, ధర్మే=ధర్మమునందు, స్థితమ్=ఉన్న, మామ్=నన్ను, విదూషయసి=దూషించుచున్నావు.

తా. నీవైతే ధర్మ మేమో తెలియక, కేవలము రోషముతో నిండినవాడవై, నా తండ్రితాతలనుండి వచ్చుచున్న ధర్మమార్గమును అనుసరించిన నన్ను దూషించుచున్నావు! 44

మూ. ఏవముక్తస్తు రామేణ వాలీ ప్రవ్యథితో భృశమ్, 45
న దోషం రాఘవే దధ్యౌ ధర్మే ఽధిగతనిశ్చయః.

ప్ర. అ. రామేణ=రామునిచేత, ఏవమ్=ఇట్లు, ఉక్తః= పలకబడిన, వాలీ=వాలి, భృశమ్=మిక్కిలి, ప్రవ్యథితః=వ్యథ చెందినవాడై, ధర్మే=ధర్మమునందు, అధిగతనిశ్చయః=పొందబడిన నిశ్చయము గలవాడై, రాఘవే=రామునియందు, దోషమ్=దోషమును, న దధ్యౌ=చూడలేదు.

తా. రాముని మాటలు వినిన పిదప వాలి మనస్సులో చాలా చింతించెను. ధర్మమును గూర్చి నిశ్చిత మగు అభిప్రాయము కలుగుటచే రామునియందు దోష

మేమీ లేదని గ్రహించెను. 45

మూ. ప్రత్యువాచ తతో రామం ప్రాఞ్జలిర్వానరేశ్వరః, 46
యత్త్వమాత్థ నరశ్రేష్ఠ తత్తథైవ న సంశయః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, వానరేశ్వరః=ఆ వానరరాజు, ప్రాఞ్జలిః=ఎత్త బడిన దోసిలి కలవాడై, రామమ్=రాముని గూర్చి, ప్రత్యువాచ=తిరిగి పలికెను. నరశ్రేష్ఠ=నరులలో శ్రేష్ఠుడా! త్వమ్=నీవు, యత్=ఏది, ఆత్థ=పలికితివో, తత్=అది, తథైవ=అట్లే. సంశయః=సంశయము, న=లేదు.

తా. పిమ్మట వానరరాజైన వాలి అంజలి ఘటించి రామునితో ఇట్లు పలికెను; "నరులలో శ్రేష్ఠుడవైన రామా! నీవు చెప్పిన దంతా సత్యము; సంశయము లేదు". 46

మూ. ప్రతివక్తుం ప్రకృష్టే హి నాపకృష్టస్తు శక్నుయాత్, 47
యదయుక్తం మయా పూర్వం ప్రమాదాద్వాక్యమప్రియమ్,
తత్రాపి ఖలు మాం దోషం కర్తుం నార్హసి రాఘవ. 48

ప్ర. అ. రాఘవ=రామా! ప్రకృష్టే=ఉత్తముని విషయమునందు, అప కృష్టః=తక్కువవాడు, ప్రతివక్తుమ్=ప్రత్యుత్తర మిచ్చుటకు, న శక్నుయాత్=సమర్థుడు కాజాలడు; మయా=నాచేత, పూర్వమ్=పూర్వము, ప్రమాదాత్=పొరబాటువలన, యత్=ఏ, అయుక్తమ్=అయుక్తమైన, అప్రియమ్=ప్రియము కాని, వాక్యమ్=వాక్యము, ఉక్తమ్=పలకబడినదో, తత్రాపి= దానివిషయమునందు కూడ, మామ్=నన్ను గూర్చి, దోషమ్= దోషమును, కర్తుమ్=చేయుటకు, నార్హసి=తగవు.

తా. రామా! ఉత్తమునకు నీచుడు సమాధానము చెప్పజాలడు కదా! నేను పొరబాటుచే ఇంతకు ముందు అయుక్తముగాను, అప్రియము గాను పలికిన మాటలకు నా విషయమున దోషమును చూడకుము. 47, 48

మూ. త్వం హి దృష్టార్థతత్త్వజ్ఞః ప్రజానాం చ హితే రతః, 49
కార్యకారణసిద్ధౌ చ ప్రసన్నా బుద్ధి రవ్యయా.

ప్ర.అ. త్వమ్=నీవు, దృష్టార్థతత్త్వజ్ఞః=చూడబడిన విషయములు గలవాడవు, వాటి తత్త్వము తెలిసినవాడవు. ప్రజానామ్= ప్రజలయొక్క, హితే=హితము నందు, రతశ్చ=ఆసక్తి గలవాడవు. అవ్యయా=దోషములు లేని, బుద్ధిః=బుద్ధి, కార్యకారణసిద్ధౌ= కార్యకారణముల సిద్ధియందు, ప్రసన్నా=నిర్మలమైనది.

తా. నీవు అన్ని విషయములు పరిశీలించి వాటి తత్త్వమును తెలిసికొన్న వాడవు. ప్రజల హితమునందే ఆసక్తి కలవాడవు. ఎట్టి దోషములు లేని నీ బుద్ధి ఏ కారణమువలన ఏ కార్యము కలుగుచున్నది అను విషయమును స్పష్టముగా నిర్ణయించ సమర్థమైనది. 49

మూ. మామప్యవగతం ధర్మాద్ వ్యతిక్రాన్తపురస్కృతమ్,
ధర్మసంహితయా వాచా ధర్మజ్ఞ పరిపాలయ. 50

ప్ర. అ. ధర్మజ్ఞ=ధర్మములు తెలిసిన ఓ రామా! ధర్మాత్=ధర్మమునుండి, అవగతమ్=దూరమైనవాడను, వ్యతిక్రాన్తపురస్కృతమ్ =ధర్మమును అతిక్రమించిన వారిలో అగ్రేసరుడను అయిన, మామపి= నన్ను, ధర్మసంహితయా=ధర్మముతో కూడిన, వాచా=వాక్కుతో, పరిపాలయ=పాలించుము.

తా. ధర్మములు తెలిసిన రామా! నేను ధర్మమునుండి దూరమైనాను. ధర్మమును అతిక్రమించినవారిలో అగ్రేసరుడను. అట్టి నన్ను ధర్మముతో కూడిన మాటలతో పాలించుము. 50

మూ. బాష్పసంరుద్ధకణ్ఠస్తు వాలీ సార్తరవః శనైః,
ఉవాచ రామం సంప్రేక్ష్య పఙ్కలగ్న ఇవ ద్విపః. 51

ప్ర. అ. పఙ్కలగ్నః=పంకమునందు దిగబడిన, ద్విపః ఇవ= ఏనుగు వలె ఉన్న, వాలీ=వాలి, బాష్పసంరుద్ధకణ్ఠః=బాష్పముచేత అడ్డుకొనబడిన కంఠము కలవాడై, సార్తరవః=దీనధ్వనితో కూడినవాడై, రామమ్=రాముని, సంప్రేక్ష్య=చూచి, శనైః=మెల్లగా, ఉవాచ=పలికెను.

తా. బురదలో దిగబడిపోయిన ఏనుగు వలె ఉన్న వాలి కన్నీటితో డగ్గుత్తిక చెందిన కంఠము గలవాడై, రాముని చూచి, దీనస్వరముతో మందముగా ఇట్లు పలికెను. 51

మూ. న చాత్మానమహం శోచే న తారాం వాపి బాన్ధవాన్,
యథా పుత్రం గుణజ్యేష్ఠమఙ్గదం కనకాఙ్గదమ్. 52

ప్ర. అ. గుణజ్యేష్ఠమ్=గుణములచేత పెద్దవాడు, కనకాఙ్గదమ్= బంగారు అంగదములు కలవాడు అయిన, పుత్రమ్=పుత్రుడైన, అఙ్గదమ్=అంగదుని గూర్చి, యథా=ఎట్లు దుఃఖించుచున్నానో, అట్లు, అహమ్=నేను, ఆత్మానమ్=నన్నుగూర్చి, న శోచే=దుఖించుటలేదు. తారామ్=తారను గూర్చి, న=దుఃఖించుటలేదు. బాన్ధవానపి= బంధువులను గూర్చి కూడ, న=దుఃఖించుట లేదు.

తా. "సద్గుణములచేత పెద్దవాడు, అందమైన బాహువులు ధరించువాడు అయిన వా కుమారుడు అంగదుని గూర్చి విచారించి నంతగా నన్ను గూర్చి గాని, తారను గూర్చి గాని, ఇతర బంధువులను గూర్చి గాని నేను విచారించుట లేదు." 52

మూ. స మమాదర్శనాద్దీనో బాల్యాత్ప్రభృతి లాలితః,
తటాక ఇవ పీతామ్బురుపశోషం గమిష్యతి. 53

ప్ర. అ. బాల్యాత్ ప్రభృతి=బాల్యముమొదలు, లాలితః=లాలన చేయబడిన,

పః=ఆ అంగదుడు, మమ=నాయొక్క, అదర్శనాత్=కనబడకపోవుటవలన, దీనః=దీనుడై, పీతామ్బుఃస్రాగబడిన ఉదకము గల, తటాకఃఇవ=చెరువు వలె, ఉపశోషమ్=శోషణమును, గమిష్యతి=పొందగలడు.

తా. "బాల్యమునుండి లాలన చేయబడిన అంగదుడు నేను కనబడకపోవుటచే దీనుడై, పూర్తిగా నీళ్లు స్రాగివేసిన చెరువు వలె ఎండిపోవును." 53

మూ. బాలశ్చాకృతబుద్ధిశ్చ ఏకపుత్రశ్చ మే ప్రియః,
తాశేయో రామ భవతా రక్షణీయో మహాబలః. 54

ప్ర. అ. రామ=రామా! బాలశ్చ=బాలుడు, అకృతబుద్ధిశ్చ=చేయబడని బుద్ధి గలవాడు (లోకజ్ఞానము లేనివాడు), మే=నా యొక్క, ప్రియఃఇష్టుడైన, ఏకపుత్రశ్చ=ఒకే పుత్రుడు, మహాబలఃగొప్ప బలము గలవాడు, తాశేయఃతార కుమారుడు అయిన అంగదుడు, భవతా=నీచేత, రక్షణీయఃరక్షింపదగినవాడు.

తా. "రామా! అంగదుడు వయస్సుచేత చిన్నవాడు. లోకానుభవము లేనివాడు. తారపుత్రుడైన ఇతడు నా ఏకైక కుమారుడు. ఈతనిని నీవు రక్షించవలెను." 54

మూ. సుగ్రీవే చాఙ్గదే చైవ విధత్స్వ మతిముత్తమామ్,
త్వం హి గోప్తా చ శాస్తా చ కార్యాకార్యవిధౌ స్థితః. 55

ప్ర. అ. సుగ్రీవే చ=సుగ్రీవుని విషయమునందు, అఙ్గదే చైవ= అంగదుని విషయమునందు, ఉత్తమామ్=ఉత్తమమైన, మతిమ్= బుద్ధిని, విధత్స్వ=చేయుము. కార్యాకార్యవిధౌ=కార్యాకార్యముల విధియందు, స్థితఃఉన్న, త్వమ్=నీవు, గోప్తా చ=రక్షకుడవు. శాస్తా చ=శిక్షకుడవు.

తా. "నీవు కార్యాకార్యముల విషయమున నిశ్చితమైన అభిప్రాయము ఉన్నవాడవు, రక్షకుడవు, దుష్టులను శాసించువాడవు. అట్టి నీవు సుగ్రీవుని విషయమునందు, అంగదుని విషయమునందు ఉత్తమమైన బుద్ధిని చూపుము. (వాళ్ళను) బాగుగా చూచుకొనుము." 55

మూ. యా తే నరపతే వృత్తిర్భరతే లక్ష్మణే చ యా,
సుగ్రీవే చాఙ్గదే రాజంస్తాం చిన్తయితుమర్హసి. 56

ప్ర. అ. నరపతే=నరులకు ప్రభువైనవాడా! రాజన్=రాజా! భరతే=భరతుని యందు, తే=నీకు, యా=ఏ, వృత్తిఃప్రవృత్తి ఉన్నదో, లక్ష్మణే చ=లక్ష్మణుని విషయమునందు కూడ, యా=ఏది ఉన్నదో, తామ్ =అట్టి ప్రవృత్తిని, సుగ్రీవే చ=సుగ్రీవునియందు, అఙ్గదే= అంగదునియందు, కర్తుమ్=చేయుటకు, అర్హసి=తగియున్నావు.

తా. "మానవుల ప్రభువైన ఓ రాజా! భరతుని విషయమున, లక్ష్మణుని విషయమున నీవు ఏ విధముగా ప్రవర్తింతువో అట్టి ప్రవర్తనను సుగ్రీవాంగదుల విషయమునందు కూడ చూపుము." 56

మూ. మద్దోషకృతదోషాం తాం యథా తారాం తపస్వినీమ్,
సుగ్రీవో నావమన్యేత తథావస్థాతుమర్హసి. 57

ప్ర. అ. మద్దోషకృతదోషామ్=నా దోషముచేత చేయబడిన దోషము గల, తపస్వినీమ్=దీనురాలైన, తాం తారామ్=ఆ తారను, సుగ్రీవః= సుగ్రీవుడు, యథా=ఎట్లు, నావమన్యేత=అవమానించడో, తథా=అట్లు, అవస్థాతుమ్=ఉండుటకు (ఉంచుటకు), అర్హసి=తగిఉన్నావు.

తా. "దీనురాలైన తార స్వయముగా ఏ అపరాధము చేయకపోయినను నా అపరాధముచేత ఆమె కూడ అపరాధముచేసినదే అని భావించి సుగ్రీవుడు ఆమెను అవమానించకుండునట్లు చూడుము." 57

మూ. త్వయా హ్యనుగృహీతేన శక్యం రాజ్యముపాసితుమ్, 58
త్వద్వశే వర్తమానేన తవ చిత్తానువర్తినా,
శక్యం దివం చార్జయితుం వసుధాం చాపి శాసితుమ్. 59

ప్ర. అ. త్వయా=నీచేత, అనుగృహీతేన=అనుగ్రహింపబడినవాడై, త్వద్వశే=నీ వశమునందు, వర్తమానేన=ఉంటున్నవాడై, తవ చిత్తానువర్తినా=నీ చిత్తమును అనుసరించువానిచేత, రాజ్యమ్= రాజ్యమును, ఉపాసితుమ్=నడపుటకు, శక్యమ్=శక్యమైనది. దివమ్=స్వర్గమును, ఆర్జయితుం చ=సంపాదించుటకు, వసుధామ్=భూమిని, శాసితుం చాపి=శాసించుటకు, శక్యమ్= శక్యమైనది.

తా. నీ అనుగ్రహమును పొంది, నీ వశములో ఉండి, నీ చిత్తమును అనుసరించి ఉండేవాడు రాజ్యమును పాలింపగలడు. స్వర్గమును కూడ సంపాదించగలడు. భూమిని శాసించగలడు. 58,59

మూ. త్వత్తోఽహం వధమాకాఙ్క్షన్ వార్యమాణోఽపి తారయా,
సుగ్రీవేణ సహ భ్రాత్రా ద్వన్ద్వయుద్ధముపాగతః, 60
ఇత్యుక్త్వా వానరో రామం విరరామ హరీశ్వరః.

ప్ర.అ. అహమ్=నేను, తారయా=తారచేత, వార్యమాణోఽపి= నివారింపబడుచున్నను, త్వత్తః=నీనుండి, వధమ్= వధను, ఆకాఙ్క్షన్ =కోరుచు, భ్రాత్రా=సోదరుడైన, సుగ్రీవేణ సహ=సుగ్రీవునితో కూడ, ద్వన్ద్వయుద్ధమ్=ద్వంద్వయుద్ధమును, ఉపాగతః=పొందినాను. హరీశ్వరః=వానరరాజైన, వానరః=వాలి, రామమ్=రామునిగూర్చి, ఇతి=ఇట్లు, ఉక్త్వా=పలికి, విరరామ=విరమించెను.

తా. "తార నివారించుచున్నా నీ చేతిలో మరణించుటకా అన్నట్లు నేను

నా సోదరుడైన సుగ్రీవునితో ద్వంద్వయుద్ధమునకై తలబడితిని." వానరరాజైన వాలి రామునితో ఇట్లు పలికి విరమించెను. 60

మూ. స తమాశ్వాసయద్రామో వాలినం వ్యక్తదర్శనమ్, 61
సాధుసంమతయా వాచా ధర్మతత్త్వార్థయుక్తయా.

ప్ర.అ. సః రామః=ఆ రాముడు, వ్యక్తదర్శనమ్=స్పష్టమైన దృష్టి (ఆలోచన) గల, తం వాలినమ్=ఆ వాలిని, సాధుసంమతయా= సత్పురుషులకు సంమతమైన, ధర్మతత్త్వార్థయుక్తయా=ధర్మముతోను, యథార్థముతోను కూడిన, వాచా=వాక్కుతో, ఆశ్వాసయత్=ఓదార్చెను.

తా. అప్పుడా రాముడు స్పష్టమైన ఆలోచన గల ఆ వాలికి సత్పురుషులకు సంమతములు, ధర్మముతోను, యథార్థముతోను కూడినవి అయిన మాటలు చెప్పెను. 61

మూ. న సంతాపస్త్వయా కార్య ఏతదర్థం ప్లవఙ్గమ, 62
న వయం భవతా చిన్త్యా నాప్యాత్మా హరిసత్తమ.
వయం భవద్విశేషేణ ధర్మతః కృతనిశ్చయాః. 63

ప్ర. అ. ప్లవఙ్గమ=ఓ వాలీ! ఏతదర్థమ్=దీని నిమిత్తము, త్వయా=నీచేత, సంతాపః=దుఃఖము, న కార్యః=చేయదగినది కాదు. హరిసత్తమ=వానరశ్రేష్ఠుడా! భవతా=నీచేత, వయమ్= మేము, న చిన్త్యాః=చింతింప తగిన వారము కాదు. ఆత్మాపి=తాను కూడ, న= చింతింపదగినవాడు కాడు. వయమ్=మేము, భవద్విశేషేణ=నీయొక్క విశేషముచేత, ధర్మతః=ధర్మమువలన, కృతనిశ్చయాః=చేయబడిన నిశ్చయము గలవారము.

తా. ఓ! వానరశ్రేష్ఠుడైన వాలీ! తారాంగదుల విషయమున నీవు దుఃఖించకుము. మేము నిన్ను అనవసరముగా చంపినామని గాని, నీవు మహాపాపములు చేసినా వని గాని భావించకుము. నీ విషయమునందు ఏర్పడిన విశేషముచేత (అనుగ్రహబుద్ధిచేత) ధర్మానుసారముగా చేయవలెనని మేము నిశ్చయము చేసికొన్నాము. 62,63

మూ. దణ్డ్యే యః పాతయేద్దణ్డం దణ్డ్యే యశ్చాపి దణ్డ్యతే,
కార్యకారణసిద్ధార్థావుభౌ తౌ నావసీదతః. 64

ప్ర. అ. యః=ఎవడు, దణ్డ్యే=దండింపదగినవానియందు, దణ్డమ్=దండమును, పాతయేత్=ప్రయోగించునో, యశ్చాపి= ఏ, దణ్డ్యః=దండింపదగినవాడు, దణ్డ్యతే=దండింపబడునో, కార్యకారణసిద్ధార్థౌ=కార్యకారణములయందు చరితార్థులైన, తౌ= ఆ, ఉభౌ=ఇద్దరూ, నావసీదతః=నశించరు.

తా. శిక్షించదగినవానిని శిక్షించినవాడు, శిక్షింప దగి ఉండి శిక్ష

అనుభవించినవాడు వీరిద్దరూ కార్యకారణములు (అనగా దండింప దగి ఉండుట అనే కారణము, దండించుట అనే కార్యము) జరుగుటచే చరితార్థులై వినాశము పొందరు. 64

మూ. తద్భవాన్ దణ్డసంయోగాదస్మాద్విగతకల్మషః,
గతః స్వాం ప్రకృతిం ధర్మ్యాం దణ్డదిష్టేన వర్త్మనా. 65

ప్ర. అ. తత్=ఆ కారణమువలన, భవాన్=నీవు, అస్మాత్= ఈ, దణ్డసంయోగాత్=దండనమునొక్క సంబంధమువలన, విగతకల్మషః =పోయిన పాపములు గలవాడవై, దణ్డదిష్టేన=దండముచేత ఇవ్వబడిన, వర్త్మనా=మార్గముచేత, ధర్మ్యామ్=ధర్మసంమత మైన, స్వామ్=నీ సంబంధమైన, ప్రకృతిమ్=స్వభావమును, గతః= పొందినావు.

తా. అందుచే నీ కిపుడు ఈ దండము లభించుటచే నీ పాపము లన్నీ తొలగినవి. దణ్డనశాస్త్రములో చెప్పిన విధముగ నీవు ధర్మసంమతమైన పహజస్థితికి వచ్చినావు. 65

మూ. త్యజ శోకం చ మోహం చ భయం చ హృదయే స్థితమ్,
త్వయా విధానం హర్యగ్ర్య న శక్యమతివర్తితుమ్. 66

ప్ర.అ. హర్యగ్ర్య=వానరప్రముఖుడా! హృదయే= హృదయమునందు, స్థితమ్=ఉన్న, శోకం చ=శోకమును, మోహం చ=మోహమును, భయం చ=భయమును, త్యజ=విడువుము. త్వయా=నీచేత, విధానమ్=దైవనిర్ణయము, అతివర్తితుమ్= దాటుటకు, న శక్యమ్=శక్యముకాదు.

తా. వానరులలో ప్రముఖుడవైన వాలీ! నీ హృదయములో ఉన్న శోకమును, మోహమును, భయమును విడిచిపెట్టుము. దైవవిధానమును నీవు తప్పించుకొనజాలవు. 66

మూ. యథా త్వయ్యఙ్గదో నిత్యం వర్తతే వానరేశ్వర,
తథా వర్తేత సుగ్రీవే మయి చాపి న సంశయః. 67

ప్ర. అ. వానరేశ్వర=వానరరాజా! అఙ్గదః=అంగదుడు, త్వయి=నీయందు, యథా=ఎట్లు, వర్తతే=ప్రవర్తించుచున్నాడో, సుగ్రీవే=సుగ్రీవునియందు, మయి చాపి=నాయందు, తథా= అట్లు, వర్తేత=ప్రవర్తించును. సంశయః=సంశయము, న= లేదు.

తా. ఓ వానరరాజా! అంగదుడు నీ విషయమున ఎట్లు ప్రవర్తించుచున్నాడో, సుగ్రీవుని విషయమునందు, నా విషయమునందు కూడ అట్లే ప్రవర్తించగలడు. సందేహము లేదు. 67

మూ. స తస్య వాక్యం మధురం మహాత్మనః
సమాహితం ధర్మపథానువర్తినః,
నిశమ్య రామస్య రణావమర్దినో
వచః సుయుక్తం నిజగాద వానరః. 68

ప్ర.అ. సః వానరః=ఆ వాలి, మహాత్మనః=మహాత్ముడు, ధర్మపథానువర్తినః=ధర్మమార్గమును అనుసరించుచున్నవాడు, రణావమర్దినః=యుద్ధములో శత్రువులను నశింపచేయువాడు అయిన, తస్య రామస్య =ఆ రామునియొక్క, మధురమ్=మధురము, సమాహితమ్=సమాధానరూపముగా ఉన్నది అయిన, వాక్యమ్=వాక్యమును, నిశమ్య=విని, సుయుక్తమ్=చాల యుక్తమైన, వచః=వచనమును, నిజగాద=పలికెను.

తా. మహాత్ముడు, ధర్మమార్గమును అనుసరించువాడు, యుద్ధములో శత్రుసంహారకుడు అయిన ఆ రాముడు పలికిన మధురము, యుక్తియుక్తమూ అయిన వాక్యము విని వాలి యుక్తముగా ఇట్లు పలికెను. 68

మూ. శరాభితప్తేన విచేతసా మయా
ప్రభాషితస్త్వం యదజానతా విభో,
ఇదం మహేన్ద్రోపమ భీమ విక్రమ
ప్రసాదితస్త్వం క్షమ మే నరేశ్వర. 69

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కింధాకాణ్డే
అష్టాదశః పర్గః.

ప్ర. అ. విభో=ఓ ప్రభూ! మహేన్ద్రోపమ=మహేంద్రునితో సమానుడా! భీమవిక్రమ=భయంకరమైన పరాక్రమముగలవాడా! నరేశ్వర= నరుల ప్రభువైన రామా! శరాభితప్తేన=బాణముచేత పీడింపబడిన, విచేతసా=మనస్సులేని (ఆలోచన చేయజాలని) అజానతా= ఎరుగని, మయా=నా చేత, త్వమ్=నీవు, యత్=ఏది, ప్రభాషితః= పలకబడితివో, మే=నాయొక్క, ఇదమ్=దీనిని, క్షమస్వ=క్షమించుము. త్వమ్=నీవు, ప్రసాదితః=అనుగ్రహింపచేసికొనబడుచున్నావు.

తా. మహేంద్రునితో సమానుడవు, భయంకరమైన పరాక్రమము గలవాడవు, మహారాజువూ అయిన ఓ ప్రభూ! బాణముచేత పీడింపబడినవాడనై, ఆలోచించు శక్తి తగ్గిన నేను తెలియక ఏమేమో అన్నాను. నిన్ను బ్రతిమాలుకొను చున్నాను. దీనిని క్షమింపుము. 69

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో పద్దెనిమిదవ సర్గ సమాప్తము.

అథ ఏకోనవింశః సర్గః

[వానరులు పారిపోవుచుండగా తార వారితో మాటలాడి అంగదునితో కూడ వాలివద్దకు వచ్చి ఆతని స్థితిని చూచి దుఃఖించుట]

మూ. స వానరమహారాజః శయానః శరపీడితః,
ప్రత్యుక్తో హేతుమద్వాక్యైర్నోత్తరం ప్రత్యపద్యత. 1

ప్ర. అ. శరపీడితః=బాణముచేత పీడింపబడినవాడై, శయానః=శయనించి యున్న, సః=ఆ, వానరమహారాజః=వానరుల రాజైన వాలి, హేతుమద్వాక్యైః=హేతువులు గల వాక్యములచేత, ప్రత్యుక్తః=సమాధానము చెప్పబడినవాడై, ఉత్తరమ్=ప్రత్యుత్తరమును, న ప్రత్యపద్యత=పొందలేదు.

తా. బాణముచేత పీడింపబడి నేలపై శయనించి ఉన్న ఆ వాలి, రాముడు చెప్పిన హేతుబద్ధమైన సమాధానమునకు మరొక సమాధాన మేమీ కనుగొనలేకపోయెను. 1

మూ. అశ్మభిః పరిభిన్నాఙ్గః పాదపైరాహతో భృశమ్,
రామబాణేన చాక్రాన్తో జీవితాన్తే ముమోహ సః. 2

ప్ర. అ. అశ్మభిః=రాళ్లచేత, పరిభిన్నాఙ్గః=భేదింపబడిన అవయవములు గలవాడు, పాదపైః=వృక్షములచేత, భృశమ్=మిక్కిలి, ఆహతః= కొట్టబడినవాడు, రామబాణేన చ=రాముని బాణముచేతకూడ, ఆక్రాన్తః= ఆక్రమించబడినవాడు అయిన, సః=ఆతడు, జీవితాన్తే=జీవితాంతమునందు, ముమోహ=మోహము చెందెను.

తా. వాలి అవయవము లన్నీ రాళ్ల దెబ్బలకు నలిగిపోయెను. వృక్షముల దెబ్బలు కూడ ఎక్కువగా తగిలెను. చివరకు రాముని బాణము ఆతనిని పడగొట్టెను. ఈ విధముగ ప్రాణములు విడచు సమయమునందు ఆతడు స్పృహ తప్పి పడి యుండెను. 2

మూ. తం భార్యా బాణమోక్షేణ రామదత్తేన సంయుగే,
హతం ప్లవగశార్దూలం తారా శుశ్రావ వాలినమ్. 3

ప్ర. అ. ప్లవగశార్దూలమ్=వానరులలో శ్రేష్ఠుడైన, తం వాలినమ్=ఆ వాలిని, సంయుగే=యుద్ధమునందు, రామదత్తేన=రామునిచేత ఇవ్వబడిన, బాణమోక్షేణ=బాణముయొక్క విడచుటచేత, హతమ్=చంపబడినవానినిగా, భార్యా=ఆతని భార్యయైన, తారా=తార, శుశ్రావ=వినెను.

తా. యుద్ధములో రాముడు ప్రయోగించిన బాణముచేత వానరశ్రేష్ఠుడైన ఆ వాలి చంపబడినా డని ఆతని భార్యయైన తార వినెను. 3

మూ. సా సపుత్రాప్రియం శ్రుత్వా వధం భర్తుః సుదారుణమ్,
నిష్పపాత భృశం తస్మాదుద్విగ్నా గిరికన్దరాత్. 4

ప్ర. అ. సపుత్రా=పుత్రునితో కూడిన, సా=ఆమె, భర్తుః=భర్తయొక్క, సుదారుణమ్=చాల దారుణమైన, అప్రియమ్=అప్రియమైన, వధమ్=వధను, శ్రుత్వా=విని, భృశమ్=మిక్కిలి, ఉద్విగ్నా=దుఃఖించినదై, తస్మాత్= ఆ, గిరికన్దరాత్=పర్వతగుహ నుండి, నిష్పపాత=తొందరగా బైటకు వచ్చెను.

తా. పుత్రసహితురాలైన ఆమె చాల దారుణము, అప్రియము అయిన భర్తృమరణవార్త విని, చాల దుఃఖించుచు, ఆ కిష్కింధనుండి బైటకు వచ్చెను. 4

మూ. యే త్వఙ్గదపరీవారా వానరా హి మహాబలాః,
తే పకార్ముకమాలోక్య రామం త్రస్తాః ప్రదుద్రువుః. 5

ప్ర.అ. అఙ్గదపరీవారాః=అంగదునికి పరివారముగా ఉన్న, యే=ఏ, మహాబలాః =గొప్ప బలము గల, వానరాః=వానరులు గలరో, తే=వారు, పకార్ముకమ్=ధనస్సుతో కూడిన, రామమ్=రాముని, ఆలోక్య=చూచి, త్రస్తాః= భయపడినవారై, ప్రదుద్రువుః=పారిపోయిరి.

తా. అంగదుని పరివారముగా ఉన్న మహాబలశాలులైన వానరు లందరూ, ధనస్సు చేత ధరించిన రాముని చూచి, భయపడి పారిపోయిరి. 5

మూ. సా దదర్శ తతస్త్రస్తాన్ హరీనాపతతో ద్రుతమ్,
యూథాదివ పరిభ్రష్టాన్ మృగాన్ విహతయూథపాన్. 6

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సా=ఆమె, త్రస్తాన్= భయపడుచున్నవారు, ద్రుతమ్=శీఘ్రముగా, ఆపతతః=పారిపోవుచు ఎదురుగా వచ్చుచున్నవారు, విహతయూథపాన్=చంపబడిన గుంపుయొక్క నాయకుడు గలవి, యూథాత్ =గుంపునుండి, పరిభ్రష్టాన్=తప్పిపోయినవీ అయిన, మృగానివ= మృగముల వలె ఉన్నవారు అయిన, హరీన్=వానరులను, దదర్శ=చూచెను.

తా. గుంపు నాయకుడు చంపబడగా, గుంపునుండి విడిపోయిన మృగముల వలె, భయపడి, శీఘ్రముగా పారిపోయి వచ్చుచున్న ఆ వానరులను తార చూచెను.

మూ. తానువాచ సమాసాద్య దుఃఖితాన్ దుఃఖితా సతీ,
రామవిత్రాసితాన్ సర్వాననుబద్ధానివేషుభిః. 7

ప్ర.అ. దుఃఖితాన్=దుఃఖితులు, ఇషుభిః=బాణములచేత, అనుబద్ధానివ =వెన్నంటబడినవారు వలె, రామవిత్రాసితాన్=రామునిచేత భయపెట్టబడినవారు

అయిన, తాన్=ఆ వానరులను, సమాసాద్య=పొంది, దుఃఖితా సతీ=దుఃఖించు చున్నదై, ఉవాచ=పలికెను.

తా. దుఃఖితులైన ఆ వానరు లందరూ రామబాణములు తరుముకొని వచ్చు చున్నవా అన్నట్లు రామునికి భయపడి పారిపోవుచుండగా, దుఃఖితురాలైన తార వారిని సమీపించి ఇట్లు పలికెను. 7

మూ. వానరా రాజసింహస్య యస్య యూయం పురఃసరాః,
తం విహాయ సువిత్రస్తాః కస్మాద్ద్రవథ దుర్గతాః. 8

ప్ర. అ. వానరాఃా ఓ వానరులారా! యూయమ్=మీరు, యస్య=ఏ, రాజసింహస్య=రాజశ్రేష్ఠునియొక్క, పురఃసరాఃా=ముందు నడిచేవారుగా ఉండే వారో, తమ్=ఆతనిని, విహాయ=విడచి, సువిత్రస్తాఃా=చాల భయపడినవారై, దుర్గతాఃా=దుఃఖము చెందినవారై, కస్మాత్=ఎందువలన, ద్రవథ= పారిపోవుచున్నారు?

తా. ఓ వానరులారా! మీరు రాజశ్రేష్ఠుడైన ఏ వాలికి పురఃసరులుగా (ముందు నడిచేవారుగా) ఉండేవారో ఆ వాలిని విడచి, భయపడి, దుఃఖాక్రాంతులై ఎందుకు పారిపోవుచున్నారు? 8

మూ. రాజ్యహేతోఃా స చేద్భ్రాతా భ్రాత్రా క్రూరేణ పాతితఃా,
రామేణ ప్రసృతైర్దూరాన్మార్గణైర్దూరపాతిభిఃా. 9

ప్ర. అ. క్రూరేణ=క్రూరుడైన, భ్రాత్రా=సోదరునిచేత, భ్రాతా= సోదరుడైన, సఃా=ఆ వాలి, రాజ్యహేతోఃా=రాజ్యముకొరకై, రామేణ= రామునిచేత, దూరాత్=దూరమునుండి, ప్రసృతైఃా=ప్రసరించిన, దూరపాతిభిఃా= దూరమునందు పడు, మార్గణైఃా=బాణములచేత, పాతితఃా చేత్= పడగొట్టబడినట్లయితే - మీరెందుకు పారిపోవుచున్నారు?

తా. క్రూరుడైన సోదరుడు, సుగ్రీవుడు, రాజ్యముకొరకై సోదరుడైన వాలిని, రామునిచేత, దూరమునుండి ప్రసరించేవి దూరమునం దున్న లక్ష్యమును కొట్టగలిగినవి అయిన బాణములచే పడగొట్టించినచో మీరు ఎందుకు పారిపోవుచున్నారు?

వి. ఎనిమిది, తొమ్మిది శ్లోకాలకు ఒకటే అన్వయము. "రాముని ద్వారా సుగ్రీవుడు వాలిని చంపించినచో మీరెందుకు పారిపోవుచున్నారు" అనే ప్రశ్న అసంగతముగా ఉన్నది. మీరు ఆ సుగ్రీవునే సేవించవచ్చునుకదా అని భావమని కొందరి వ్యాఖ్యానము ఇంకను అసంగతము. అందుచేత "చేత్" అనేదానికి ప్రశ్నార్థమును అంగీకరించి "వాలి చంపబడినాడా?" అను అర్థము చెప్పిన బాగుండును. తనకు వార్తగా తెలిసినను ఆ విషయమును అందరినీ అడుగుట ఆ సమయంలో సహజము. ప్రాచ్య పాఠంలో "కచ్చిద్భర్తా చ రౌద్రేణ రాజ్యలుబ్ధేన

ఘాతితః" అని ఉన్నది. "కచ్చిత్" అనేదానికి ప్రశ్న మాత్రమే ఇక్కడ అర్థము. లేదా ఇక్కడ కూడ "కచ్చిద్భర్తా న" అని ఉంటే బాగుండును. వాల్మీకినాటికి "కచ్చిత్" అనేది కేవలప్రశ్నార్థకంగా కూడ ఉండి ఉండవచ్చును. 9

మూ. కపిపత్న్యా వచః శ్రుత్వా కపయః కామరూపిణః,
ప్రాప్తకాలమవిశ్లిష్టమూచుర్వచన మజ్ఞనామ్. 10

ప్ర. అ. కామరూపిణః=స్వేచ్ఛానుసారము రూపము గల, కపయః=వానరులు, కపిపత్న్యా =వాలిభార్యయైన తారయొక్క, వచః=వచనమును, శ్రుత్వా=విని, ప్రాప్తకాలమ్=కాలమునకు తగిన, అవిశ్లిష్టమ్=స్పష్టమైన, వచనమ్=వచనమును, అజ్ఞనామ్=తారను గూర్చి, ఊచుః=పలికిరి.

తా. ఇష్టానుసారము రూపములు ధరించ గలిగిన వానరులు తార మాటలు విని, ఆమెతో, కాలమునకు అనుగుణముగా, స్పష్టముగా ఇట్లు పలికిరి. 10

మూ. జీవపుత్రే నివర్తస్వ పుత్రం రక్షస్వ చాఙ్గదమ్,
అన్తకో రామరూపేణ హత్వా నయతి వాలినమ్. 11

ప్ర. అ. జీవపుత్రే=జీవించి ఉన్న పుత్రుడు కలదానా! నివర్తస్వ=వెనుకకు మరలుము. పుత్రమ్=పుత్రుడైన, అఙ్గదమ్=అంగదుని, రక్షస్వ= రక్షించుకొనుము. అన్తకః=యముడు, రామరూపేణ=రాము డనే రూపముతో, వాలినమ్=వాలిని, హత్వా=చంపి, నయతి= తీసికొనిపోవుచున్నాడు.

తా. జీవించి యున్న పుత్రుడు గల ఓ తారా! వెనుకకు మరలుము. పుత్రుడైన అంగదుని రక్షించుకొనుము. రాముని రూపములో వచ్చి యముడు వాలిని చంపి తీసికొనిపోవుచున్నాడు. 11

మూ. క్షిప్తాన్ వృక్షాన్ సమావిధ్య విపులాశ్చ తథా శిలాః,
వాలీ వజ్రసమైర్బాణైర్వజ్రేణేవ నిపాతితః. 12

ప్ర. అ. క్షిప్తాన్=మీదకు (వాలిచేత) విసరబడిన, వృక్షాన్=వృక్షములను, తథా=మరియు, విపులాః=విశాలములైన, శిలాః=శిలలను, వజ్రసమైః= వజ్రముతో సమానములైన, బాణైః=బాణములచేత, సమావిధ్య=కొట్టివేసి, వాలీ=వాలి, వజ్రేణేవ=వజ్రముచేత వలె, నిపాతితః=పడగొట్టబడినాడు.

తా. రాముడు తనమీద వాలి విసరిన వృక్షములను, విశాలములైన శిలలను వజ్రముతో సమానములైన బాణాలతో కొట్టివేసి, ఆతనిని వజ్రముచేత పడగొట్టినట్లు పడగొట్టెను.

వి. వాలి వృక్షాదులు ప్రయోగించి రామునితో యుద్ధము చేయకపోయినను వానరు లా విధముగా ఊహించుకొని చెప్పిన మాట లివి. ఒక్కొక్కరి నోటిలో విషయాలు ఏ విధముగా మారిపోవునో చెప్పుటకు ఇది మంచి ఉదాహరణము.

మూ. అభిభూతమిదం సర్వం విద్రుతం వానరం బలమ్,
అస్మిన్ ప్లవగశార్దూలే హతే శక్రసమప్రభే. 13

ప్ర. అ. శక్రసమప్రభే=దేవేంద్రునితో సమానమైన కాంతి గల, అస్మిన్=ఈ, ప్లవగశార్దూలే=వానరశ్రేష్ఠుడు, హతే=చంపబడినవా డగుచుండగా, ఇదమ్=ఈ, సర్వమ్=సమస్తమైన, వానరం బలమ్=వానరుల సంబంధమైన సేన, అభిభూతమ్=తిరస్కరించబడినదై, విద్రుతమ్=పారిపోయినది.

తా. దేవేంద్రుని వంటి కాంతి గల ఆ వాలిని రాముడు చంపగానే ఈ వానరసైన్య మంతా భయపడి పారిపోయినది. 13

మూ. రక్ష్యతాం నగరీ శూరైరఙ్గదశ్చాభిషిచ్యతామ్,
పదస్థం వాలినః పుత్రం భజిష్యన్తి ప్లవఙ్గమాః. 14

ప్ర. అ. నగరీ=నగరము, శూరైః=శూరులచేత, రక్ష్యతామ్= రక్షింపబడుగాక. అఙ్గదశ్చ=అంగదుడు, అభిషిచ్యతామ్=అభిషేకింపబడుగాక. పదస్థమ్=రాజ్యమునందున్న, వాలినః పుత్రమ్=వాలి కుమారుడైన అంగదుని, ప్లవఙ్గమాః=వానరులు, భజిష్యన్తి=సేవించగలరు.

తా. ఈ నగరమును శూరులచే రక్షింపచేయుము. అంగదునకు రాజ్యాభిషేకము చేయుము. వాలి కుమారుడైన అంగదుడు రాజైన పిమ్మట పర్వవానరులు ఆతనిని సేవించగలరు. 14

మూ. అథవాఽ రుచితం స్థానమిహ తే రుచిరాననే,
ఆవిశన్తి హి దుర్గాణి క్షిప్రమద్యైవ వానరాః. 15

ప్ర. అ. రుచిరాననే=సుందరమైన ముఖము గల ఓ తారా! అథవా=లేదా, ఇహ=ఇక్కడ, తే=నీయొక్క, స్థానమ్=ఉండుట, అరుచితమ్= ఇష్టమైనది కాదు. వానరాః=సుగ్రీవాది వానరులు, అద్యైవ=ఇప్పుడే, క్షిప్రమ్=శీఘ్రముగా, దుర్గాణి=దుర్గములను, ఆవిశన్తి హి= ప్రవేశించెదరు కదా!

తా. ఓ తారా! లేదా, నీ విక్కడ ఉండుట మంచిది కాదు. ఎందుచేత ననగా సుగ్రీవాదివానరులు వెంటనే ఇప్పుడు మన దుర్గములను ఆక్రమించుకొందురు. 15

మూ. అభార్యాః సహభార్యాశ్చ సన్త్యత్ర వనచారిణః,
లుబ్ధేభ్యో విప్రలబ్ధేభ్యస్తేభ్యో నః సుమహద్భయమ్. 16

ప్ర. అ. అభార్యాః=భార్యలు లేనివారు, సహభార్యాశ్చ=భార్యలతో కూడిన వారు, అయిన, వనచారిణాః=వానరులు, అత్ర=ఇక్కడ, సన్తి= ఉన్నారు. లుబ్ధేభ్యః=లోభము గలవారు, విప్రలబ్ధేభ్యః=మనచే మోసగింపబడినవారు అయిన, తేభ్యః=వారినుండి, నః=మనకు, సుమహత్=చాల గొప్ప, భయమ్=భయ మున్నది.

తా. ఇక్కడ ఉన్న వానరులలో కొందరు భార్యలు దగ్గర లేనివాళ్లు; కొందరు భార్యలు దగ్గర ఉన్నవాళ్లు. వీళ్లందరికీ, మనవలన అపకారము జరిగినది. అందుచే వీళ్లు సమయానికై వేచి ఉన్నారు. సుగ్రీవుని పక్షమునకు చెందిన వీళ్ల నుండి మనకు భయ మేర్పడినది. 16

మూ. అల్పాన్తరగతానాం తు శ్రుత్వా వచనమజ్ఞనా,
ఆత్మనః ప్రతిరూపం సా బభాషే చారుహాసినీ. 17

ప్ర. అ. అల్పాన్తరగతానామ్=కొంచెము దూరములో ఉన్న ఆ వానరుల యొక్క, వచనమ్=వచనమును, శ్రుత్వా=విని, చారుహాసినీ=అందమైన నవ్వు గల, సా అజ్ఞనా=ఆ తార, ఆత్మనః=తనకు, ప్రతిరూపమ్=తగిన విధముగా, బభాషే=పలికెను.

తా. కొంచెము దూరములో ఉన్న ఆ వానరుల మాటలు విని, అందమైన చిరునవ్వు గల ఆ తార, తన స్వభావమునకు తగునట్లుగ ఇట్లు పలికెను. 17

మూ. పుత్రేణ మమ కిం కార్యం రాజ్యేనాపి కిమాత్మనా,
కపిసింహే మహాభాగే తస్మిన్ భర్తరి నశ్యతి. 18

ప్ర. అ. కపిసింహే=వానరులలో శ్రేష్ఠుడు, మహాభాగే=మహాభాగ్యవంతుడు అయిన, తస్మిన్=ఆ, భర్తరి=నా భర్త, నశ్యతి సతి=మరణించుచుండగా, మమ=వాకు, పుత్రేణ=పుత్రునిచేత, కిం కార్యమ్=ఏమి పని? రాజ్యేనాపి=రాజ్యముచేత, ఆత్మనా=తనచేత, కిమ్=ఏమిప్రయోజనము?

తా. వానరశ్రేష్ఠుడు, మహానుభావుడు అయిన నా భర్త మరణించిన పిమ్మట వాకు పుత్రునితో ఏమి ప్రయోజనము? రాజ్యముతో ఏమి ప్రయోజనము? వా ప్రాణాలతో ఏమి ప్రయోజనము? 18

మూ. పాదమూలం గమిష్యామి తస్యైవాహం మహాత్మనః,
యోఽసౌ రామప్రయుక్తేన శరేణ వినిపాతితః. 19

ప్ర. అ. యః=ఏ, అసౌ=ఇతడు, రామప్రయుక్తేన=రామునిచేత ప్రయోగింపబడిన, శరేణ=బాణముచేత, వినిపాతితః=పడగొట్టబడినాడో, మహాత్మనః=మహాత్ముడైన, తస్య=ఆ వాలియొక్క, పాదమూలమ్ ఏవ= పాదములను గూర్చియే, గమిష్యామి=వెళ్లగలను.

తా. రాముడు ప్రయోగించిన బాణముచేత పడగొట్టబడిన ఆ మహాత్ముని పాదమూలము చెంతకే నేను వెళ్లెదను. 19

మూ. ఏవముక్త్వా ప్రదుద్రావ రుదతీ శోకమూర్ఛితా,
శిరశ్చోరశ్చ బాహుభ్యాం దుఃఖేన సమభిఘ్నతీ. 20

ప్ర. అ. ఏవమ్=ఇట్లు, ఉక్త్వా=పలికి, రుదతీ=ఏడ్చుచున్నదై, శోక మూర్ఛితా=శోకముచేత వ్యాప్తురాలై, దుఃఖేన=దుఃఖముచేత, శిరశ్చ=శిరస్సును, ఉరశ్చ=వక్షఃస్థలమును, బాహుభ్యామ్=బాహువులతో, సమభిఘ్నతీ=కొట్టుకొనుచున్నదై, ప్రదుద్రావ=పరుగెత్తెను.

తా. శోకముతో నిండిన ఆమె ఇట్లు పలికి, ఏడ్చుచు దుఃఖముతో తలను, వక్షఃస్థలమును చేతులతో బాదుకొనుచు పరుగెత్తెను. 20

మూ. సా వ్రజన్తీ దదర్శాథ పతిం నిపతితం భువి,
హన్తారం దానవేన్ద్రాణాం సమరేష్వనివర్తినమ్. 21

ప్ర. అ. సా=ఆమె, వ్రజన్తీ=వెళ్లుచున్నదై, అథ=అటుపిమ్మట, దానవేన్ద్రాణామ్=దానవేంద్రులకును, హన్తారమ్=చంపినవాడు, సమరేషు= యుద్ధములందు, అనివర్తినమ్=వెనుకకు మరలని వాడు, భువి=భూమియందు, నిపతితమ్=పడినవాడు అయిన, పతిమ్=భర్తను, దదర్శ=చూచెను.

తా. పిమ్మట ఆమె వెళ్లి మాయావి మొదలైన దానవులను సంహరించినవాడు, యుద్ధములలో వెన్ను చూపనివాడు అయిన, నేలపై పడి యున్న భర్తను చూచెను.

మూ. క్షేప్తారం పర్వతేన్ద్రాణాం వజ్రాణామివ వాసవమ్,
మహావాతసమావిష్టం మహామేఘౌఘనిఃస్వనమ్. 22

ప్ర. అ. వజ్రాణామ్=వజ్రములకు, వాసవమ్ ఇవ=దేవేంద్రుడు వలె, పర్వతేన్ద్రాణామ్=పర్వతశ్రేష్ఠములకు, క్షేప్తారమ్=విసిరివేయువాడు, మహావాతసమావిష్టమ్=మహావాయువుతో సమానమైన ఆవేశము(వేగము)గలవాడు, మహామేఘౌఘనిఃస్వనమ్=మహామేఘసముదాయము వంటి ధ్వని గలవాడు అయిన భర్తను చూచెను.

తా. దేవేంద్రుడు వజ్రాయుధములను విసిరినట్లు వాలి అనేకపర్వతములను విసిరివేసేవాడు. మహావాయువు వంటి వేగము గలవాడు. గొప్ప మేఘము వలె ధ్వని చేసెడివాడు. 22

మూ. శక్రతుల్యపరాక్రాన్తం వృష్ట్వోపరతం ఘనమ్,
నర్దన్తం నర్దతాం భీమం శూరం శూరేణ పాతితమ్, 23
శార్దూలేనామిషస్యార్థే మృగరాజమివాహతమ్.

ప్ర. అ. శక్రతుల్యపరాక్రాన్తమ్=దేవేంద్రునితో సమానమైన పరాక్రమముకలవాడు, వృష్ట్వా=వర్షించి, ఉపరతమ్=విరమించిన, ఘనమ్ ఇవ=మేఘము వలె ఉన్నవాడు, నర్దన్తమ్=గర్జించువాడు, నర్దతామ్=గర్జించువారికి, భీమమ్=భయంకరుడు, శూరమ్=శూరుడు, శూరేణ=శూరుడైన రాముని చేత, పాతితమ్=పడగొట్టబడినవాడు, ఆమిషస్యార్థే=మాంసముకొరకై, శార్దూలేన=పెద్దపులిచేత, ఆహతమ్=చంపబడిన,

మృగరాజమివ= శ్రేష్ఠమైన మృగము వలె ఉన్నవాడు అయిన, భర్తను చూచెను.

తా. ఆ వాలి దేవేంద్రునితో సమానమైన పరాక్రమము కలవాడు. అతడు వర్షించి విరమించిన మేఘము వలె ఉండెను. గర్జించు స్వభావము గల అతడు గర్జించువారికి భయంకరుడుగా ఉండెడివాడు. శూరుడు. శూరుడైన రాముని చే పడగొట్టబడిన అతడు మాంసము నిమిత్తము పెద్దపులిచేత చంపబడిన శ్రేష్ఠమైన మృగము వలె ఉండెను. 23

మూ. అర్చితం సర్వలోకస్య సపతాకం సవేదికమ్, 24
నాగహేతోః సుపర్ణేన చైత్యమున్మథితం యథా.

ప్ర. అ. సర్వలోకస్య=సకలజనులకు, అర్చితమ్=పూజింపబడినది, సపతాకమ్=పతాకలతో అలంకరింపబడినది, సవేదికమ్=అరుగులతో కూడినది, సుపర్ణేన=గరుత్మంతునిచేత, నాగహేతోఃసర్పముకొరకై, ఉన్మథితమ్= భగ్నము చేయబడిన, చైత్యం యథా=చైత్యగృహమువలె ఉన్నవాడు అయిన భర్తను చూచెను.

తా. సకలజనులచేత పూజింపబడినది, పతాకలచేత అలంకరింపబడినది, అరుగులు ఉన్నది అయిన చైత్యమును, లోపల దాగియున్న సర్పముకొరకై గరుత్మంతుడు భగ్నముచేసినచో అది ఎట్లుండునో వాలి అట్లుండెను.

వి. ఇక్కడ చైత్య మనగా ఏదైన పాముపుట్ట చుట్టూ నిర్మించి చక్కగా చిన్నజండాలతోను, చుట్టూ అరుగులతోను అలంకరించిన కట్టడమై ఉండును. 24

మూ. అవష్టభ్యావతిష్ఠన్తం దదర్శ ధనురూర్జితమ్, 25
రామం రామానుజం చైవ భర్తుశ్చైవ తథానుజమ్.

ప్ర. అ. ఊర్జితమ్=చాల దృఢమైన, ధనుఃధనస్సును, అవష్టభ్య= ఆనుకొని, అవతిష్ఠన్తమ్=నిలచి ఉన్న, రామమ్=రాముని, రామానుజం చైవ=లక్ష్మణుని, తథా=మరియు,భర్తుఃభర్తయొక్క, అనుజం చైవ=తమ్మునీ, దదర్శ=చూచెను.

తా. అక్కడ ఆమె దృఢమైన ధనస్సుపై ఆనుకొని నిలచి ఉన్న రాముని, లక్ష్మణుని, తన భర్త తమ్ముడైన సుగ్రీవునీ చూచెను. 25

మూ. తానతీత్య సమాసాద్య భర్తారం నిహతం రణే, 26
సమీక్ష్య వ్యథితా భూమౌ సంభ్రాన్తా నిపపాత హ.

ప్ర. అ. తాన్=వారిని, అతీత్య=దాటి, రణే=యుద్ధమునందు, నిహతమ్=చంపబడిన, భర్తారమ్=భర్తను, సమాసాద్య=సమీపించి, సమీక్ష్య=చూచి, వ్యథితా=వ్యథ చెందినదై, సంభ్రాన్తా=స్పృహ తప్పినదై, భూమౌ=నేలమీద, నిపపాత హ=పడిపోయెను.

తా. ఆమె వారి నందరినీ దాటి వెళ్లి, యుద్ధములో చంపబడిన భర్త

సమీపము చేరి, ఆతనిని చూడగానే దుఃఖాక్రాంతురాలై స్పృహ తప్పి నేలమీద పడిపోయెను. 26

మూ. సుప్తేవ పునరుత్థాయ ఆర్యపుత్రేతి వాదినీ, 27
రురోద సా పతిం దృష్ట్వా సంవీతం మృత్యుదామభిః.

ప్ర. అ. సా=ఆమె, సుప్తేవ=నిద్రపోయినది వలె, పునఃమరల, ఉత్థాయ=లేచి, ఆర్యపుత్ర ఇతి=ఆర్యపుత్రా అని, వాదినీ=పలుకుచున్నదై, మృత్యు దామభిఃమృత్యుపాశములచేత, సంవీతమ్=కట్టబడిన, పతిమ్ = భర్తను, దృష్ట్వా =చూచి, రురోద= ఏడ్చెను. 27

తా. ఆమె నిద్రనుండి లేచి నట్లు లేచి, మృత్యుపాశములచేత బంధింపబడిన భర్తను చూచి, "ఆర్యపుత్రా!!" అని అనుచు ఏడ్చెను. 27

మూ. తామవేక్ష్య తు సుగ్రీవః క్రోశన్తీం కురరీమివ,
విషాదమగమత్కష్టం దృష్ట్వా చాఙ్గదమాగతమ్. 28

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కిన్ధాకాణ్డే
ఏకోనవింశః సర్గఃమ.

ప్ర. అ. సుగ్రీవఃసుగ్రీవుడు, కురరీమివ=గోరెంక వలె, క్రోశన్తీమ్= అరచుచున్న, తామ్=ఆమెను, అవేక్ష్య=చూచి, ఆగతమ్=వచ్చిన, అఙ్గదం చ=అంగదుని కూడ, దృష్ట్వా=చూచి, కష్టమ్=కష్టమైన, విషాదమ్=దుఃఖమును, అగమత్=పొందెను.

తా. గోరెంకపిట్ట వలె అరచుచున్న ఆ తారను, అక్కడికి వచ్చిన అంగదునీ చూచి సుగ్రీవుడు చాల దుఃఖించెను. 28

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో పందొమ్మిదవ సర్గ సమాప్తము.

అథ వింశః సర్గః

[తార విలపించుట]

మూ. రామచాపవిసృష్టేన శరేణాన్తకరేణ తమ్,
దృష్ట్వా వినిహతం భూమౌ తారా తారాధిపాననా, 1
సా సమాసాద్య భర్తారం పర్యష్వజత భామినీ.

ప్ర. అ. తారాధిపనిభాననా=చంద్రునితో సమానమైన ముఖము గలది, భామినీ = కోపము గలది (స్త్రీ) అయిన, సా తారా = ఆ తార, రామచాపవిసృష్టేన =రాముని ధనస్సుచేత, విడువబడిన, అన్తకరేణ =అంతమును చేయు, శరేణ = బాణముచేత, నిహతమ్ =కొట్టబడిన, తమ్ =ఆ, భర్తారమ్ = భర్తను, భూమౌ =నేలమీద, దృష్ట్వా = చూచి, సమాసాద్య =సమీపించి, పర్యష్వజత =కౌగలించుకొనెను.

తా. చంద్రుని వంటి ముఖము గల ఆ తార రాముడు విడచిన, ప్రాణాంతకమైన బాణముచేత కొట్టబడి నేలపై పడి యున్న భర్తను చూచి, దగ్గరకు వెళ్ళి కౌగలించుకొనెను. 1

మూ. ఇషుణాభిహతం దృష్ట్వా వాలినం కుఞ్జరోపమమ్, 2
వానరం పర్వతేన్ద్రాభం శోకసంతప్తమానసా,
తారా తరుమివోన్మూలం పర్యదేవయతాతురా. 3

ప్ర.అ. ఇషుణా = బాణముచేత, అభిహతమ్ = కొట్టబడినవాడు, కుఞ్జరోపమమ్ = ఏనుగతో సమానుడూ, పర్వతేన్ద్రాభమ్ = హిమవంతుని వంటి కాంతి గలవాడు, ఉన్మూలమ్ = పైకి లాగివేసిన మొదలు గల, తరుమ్ ఇవ = చెట్టు వలె ఉన్నవాడు అయిన, వానరమ్ = వానరుడైన, వాలినమ్ = వాలిని, దృష్ట్వా = చూచి, తారా = తార, ఆతురా = దుఃఖితురాలై, శోకసంతప్తమానసా = శోకముచేత పీడింపబడిన మనస్సు కలదై ,పర్యదేవయత్ = విలపించెను.

తా. పర్వతముతో సమానుడు, ఏనుగవంటివాడు అయిన ఆ వాలి బాణముచేత కొట్టబడి మూలముతో సహా పెరికివేసిన వృక్షము వలె పడి ఉండెను. అట్టి వాలిని చూచి తార శోకముచేత పీడింపబడిన మనస్సుతో, దుఃఖార్తురాలై విలపించెను. 2, 3

మూ. రణే దారుణ విక్రాన్త ప్రవీర ప్లవతాం వర,
కిం దీనామపురోభాగామద్య త్వం నాభిభాషసే. 4

ప్ర.అ. రణే = యుద్ధమునందు, దారుణ = భయంకరుడా! విక్రాన్త = విక్రమించువాడా! ప్రవీర = గొప్ప వీరుడా! ప్లవతాం వర = వానరులలో శ్రేష్ఠుడా! దీనామ్ = దీనురాలను, అపురోభాగామ్ = దోషములను ఎత్తి చూపని దానినీ (ని న్నెన్నడూ దూషించనిదాననూ) అయిన నన్ను, త్వమ్ = నీవు, అద్య = నేడు, కిమ్ = ఎందువలన, నాభిభాషసే = మాటలాడకున్నావు.

తా. యుద్ధములో భయంకరుడా! పరాక్రమమును ప్రదర్శించువాడా! గొప్ప వీరుడా! వానరులలో శ్రేష్ఠుడా! నిన్ను ఎన్నడూ దూషించని దీనురాలనైన నన్ను ఇప్పుడు పలకరించవేమి? 4

మూ. ఉత్తిష్ఠ హరిశార్దూల భజస్వ శయనోత్తమమ్,
నైవంవిధాః శేరతే హి భూమౌ నృపతిసత్తమాః. 5

ప్ర. అ. హరిశార్దూల =వానరశ్రేష్ఠుడా! ఉత్తిష్ఠ = లెమ్ము. శయనోత్తమమ్ = శ్రేష్ఠమైన శయనమును, భజస్వ = పొందుము. ఏవంవిధాః = ఇట్టి, నృపతిసత్తమాః = రాజశ్రేష్ఠులు, భూమౌ = నేలమీద, న శేరతే హి = శయనించరు కదా!

తా. ఓ వానరశ్రేష్ఠుడా! లెమ్ము. శ్రేష్ఠమైన శయనముపై శయనించుము. నీవంటి గొప్ప రాజులు నేలమీద శయనించరు కదా! 5

మూ. అతీవ ఖలు తే కాన్తా వసుధా వసుధాధిప,
గతాసురపి తాం గాత్రైర్మాం విహాయ నిషేవసే. 6

ప్ర. అ. వసుధాధిప = ఓ రాజా! తే = నీకు, వసుధా = భూమి, అతీవ = మిక్కిలి, కాన్తా ఖలు = ప్రియురాలు కదా! గతాసురపి = పోయిన ప్రాణములు కలవాడవైనను, మామ్ = నన్ను, విహాయ = విడచి, గాత్రైః = అవయవములతో, తామ్ = ఆమెను, నిషేవసే = సేవించుచున్నావు.

తా. భూమికి అధిపతివైన వాడా! నీకు భూమి చాల ప్రియురాలు కదా! అందుచేతనే, నన్ను విడచి, మరణానంతరము కూడ ఆమెను సర్వావయవములతో కౌగలించుకొని యున్నావు. 6

మూ. వ్యక్తమద్య త్వయా వీర ధర్మతః సంప్రవర్తతా,
కిష్కిన్ధేవ పురీ రమ్యా స్వర్గమార్గే వినిర్మితా. 7

ప్ర. అ. వీర = వీరుడా! ధర్మతః = ధర్మానుసారముగా, సంప్రవర్తతా = ప్రవర్తించుచున్న, త్వయా = నీచేత, అద్య = ఇప్పుడు, కిష్కిన్ధేవ =

కిష్కింధ వలె, రమ్యా = సుందరమైన, పురీ = పట్టణము, స్వర్గమార్గే = స్వర్గమార్గమునందు, వినిర్మితా = నిర్మింపబడినది. స్పష్టమ్ = యథార్థము.

తా. ఓ వీరుడా! ధర్మప్రవర్తన గల నీవు ఇప్పుడు స్వర్గమార్గమునందు కిష్కింధాపురము వలె అందమైన మరి యొక పురమును నిర్మించినావు. నిజము. అందుచేతనే కిష్కింధను విడచి నీవు అక్కడికి వెళ్ళిపోవుచున్నావు. 7

మూ. యాన్యస్మాభిస్త్వయా సార్ధం వనేషు మధుగన్ధిషు,
విహృతాని త్వయా కాలే తేషాముపరమః కృతః . 8

ప్ర. అ. త్వయా = నీచేత, అస్మాభిః సార్ధమ్ = మాతో కూడ, మధుగన్ధిషు = మద్యగంధములతో కూడిన, వనేషు = వనములయందు, యాని = ఏ, విహృతాని = విహారములు, కాలే =కాలమునందు, (చేయబడినవో), తేషామ్ = వాటియొక్క, ఉపరమః = సమాప్తి , త్వయా = నీచేత, కృతః = చేయబడినది.

తా. నీవు ఆ యా కాలములలో మాతో, కలిసి, మద్యగంధముతో నిండిన వనములలో విహరించుచుండెడివాడవు. ఇప్పుడు వాటినన్నింటిని నిలిపివేసినావు.

మూ. నిరానన్దా నిరాశాఽ హం నిమగ్నా శోకసాగరే,
త్వయి పఞ్చత్వమాపన్నే మహాయూథపయూథపే. 9

ప్ర. అ. మహాయూథపయూథపే = గొప్ప వానరగణాధిపతుల గణములకు ప్రభువైన, త్వయి = నీవు, పఞ్చత్వమ్ =మరణమును, ఆపన్నే = పొందినవాడ వగుచుండగా, అహమ్ = నేను, నిరానన్దా = ఆనందము లేనిదానినై, నిరాశా = ఆశ లేనిదానినై, శోకసాగరే = శోకసముద్రమునందు, నిమగ్నా = మునిగి ఉన్నాను.

తా. వానరసేనానాయకుల నాయకుడవైన నీవు మరణము చెందిన పిదప నే నిపుడు ఏ ఆనందమూ లేక, నిరాశురాలనై, శోకసాగరములో మునిగి యున్నాను. 9

మూ. హృదయం సుస్థితం మహ్యం దృష్ట్వా నిపతితం భువి,
యన్న శోకాభిసంతప్తం స్ఫుటతేఽద్య సహస్రధా. 10

ప్ర. అ. మహ్యమ్ = నాకొరకు, హృదయమ్ = నా హృదయము, సుస్థితమ్ = బాగా నిలచి ఉన్నది. యత్ = ఎందువలన అనగా, భువి = నేలపై, నిపతితమ్ = పడిన నిన్ను, దృష్ట్వా = చూచి, శోకాభిసంతప్తమ్ = శోకముచేత పీడింపబడినదై, అద్య = ఇప్పుడు, సహస్రధా = వెయ్యి ముక్కలుగా, న స్ఫుటతే = బ్రద్ద లగుటలేదో.

తా. నా హృదయము చాలా గట్టిది. ఎందుచేత ననగా నేలమీద

పడియున్న నిన్ను చూచిన తరువాత కూడ ఇది శోకపీడితమై వెయ్యి ముక్కలుగా బ్రద్దలవలేదు.

మూ. సుగ్రీవస్య త్వయా భార్యా హృతా స చ వివాసితః,
యత్తత్తస్య త్వయా వ్యుష్టిః ప్రాప్తేయం ప్లవగాధిప. 11

ప్ర. అ. ప్లవగాధిప = వానరరాజా! త్వయా = నీచేత, యత్ = ఏ కారణమువలన, సుగ్రీవస్య = సుగ్రీవునియొక్క, భార్యా = భార్య, హృతా = హరింపబడినదో, సః చ = అతడు, వివాసితః = (నగరమునుండి) వెడలగొట్టబడినాడో, తత్ = ఆ కారణమువలన, త్వయా = నీ చేత, తస్య = దానియొక్క, ఇయమ్ = ఈ, వ్యుష్టిః = ఫలము, ప్రాప్తా = పొందబడినది.

తా. వానరరాజా! నీవు సుగ్రీవుని భార్యను హరించి ఆతనిని రాజ్యమునుండి వెడలగొట్టినావు. దానికి ఫలితముగా నీకీ ఆపద సంప్రాప్తించినది. 11

మూ. నిఃశ్రేయసపరా మోహాత్త్వయా చాహం విగర్హితా,
యైషాబ్రవం హితం వాక్యం వానరేన్ద్ర హితైషిణీ. 12

ప్ర. అ. వానరేన్ద్ర = వానరరాజా! నిఃశ్రేయసపరా = నీ శ్రేయస్సునందు ఆసక్తి కలదానినై, హితైషిణీ = నీ హితమును కోరుచున్నదానినై, యా = ఏ, ఏషా= ఈ నేను, హితమ్ = హితమైన, వాక్యమ్ = వాక్యమును, అబ్రవమ్ = పలికితినో, అహమ్ = అట్టినేను, త్వయా = నీచేత, మోహాత్ = అజ్ఞానమువలన, విగర్హితా = నిందింపబడితిని.

తా. నేను నీ క్షేమమునందు ఆసక్తితో నీ హితమును కోరి చెప్పిన హితమైన మాటలను వినక నీవు అజ్ఞానముచేత నన్ను నిందించితివి. 12

మూ. రూపయౌవనదృప్తానాం దక్షిణానాం చ మానద,
నూన మప్సరసామార్య చిత్తాని ప్రమథిష్యసి. 13

ప్ర.అ. మానద =మానమును (గౌరవమును) సంరక్షించువాడా! రూపయౌవనదృప్తానామ్ = రూపముచేతను, యౌవనముచేతను గర్వించిన, దక్షిణానామ్ = నేర్పరులైన, అప్సరసామ్ = అప్సరఃస్త్రీలయొక్క, చిత్తాని =చిత్తములను, ప్రమథిష్యసి = పీడించగలవు. నూనమ్ = నిజము.

తా. తనవారి గౌరవమును సంరక్షించువాడా! రూపముచేత, యౌవనము చేత గర్వించిన, మంచి నేర్పు గల అప్సరస్త్రీల మనస్సులను నీవు దోచుకొనగలవు. నిజము. 13

మూ. కాలో నిఃసంశయో నూనం జీవితాన్తకరస్తవ,
బలాద్యేనావపన్నోఽసి సుగ్రీవస్యావశో వశమ్. 14

ప్ర. అ. నిఃసంశయః = సంశయములేని, కాలః =కాలమే, తవ = నీయొక్క, జీవితాన్తకరః = జీవితమునకు అంతమును చేసినది. నూనమ్ = నిశ్చయము. యేన = ఏ కాలముచేత, అవశః= ఎవరికినీ వశుడు కాని నీవు, బలాత్ =బలాత్కారముగా, సుగ్రీవస్య = సుగ్రీవునకు, వశమ్ = వశమును, అవపన్నః =పొందితివో.

తా. ఎవరి విషయమునందూ కూడ సందేహించని కాలమే జీవితమును అంతము చేసినది; నిశ్చయము. ఎవరికీ వశుడవు కాని నిన్ను ఆ కాలమే బలాత్కారముగా, సుగ్రీవునకు వశ మగునట్లు చేసినది. 14

మూ. అస్థానే వాలినం హత్వా యుధ్యమానం పరేణ చ,
న సంతప్యతి కాకుత్స్థః కృత్వా కర్మ సుగర్హితమ్. 15

ప్ర. అ. కాకుత్స్థః =రాముడు, పరేణ = ఇతరునితో, యుధ్యమానమ్ = యుద్ధము చేయుచున్న, వాలినమ్ = వాలిని, అస్థానే = అయుక్తమైన పద్ధతిలో, హత్వా = చంపి, సుగర్హితమ్ =చాల నింద్యమైన, కర్మ = పనిని, కృత్వా = చేసి, న సంతప్యతి =విచారించుట లేదు.

తా. రాముడు ఇతరునితో యుద్ధము చేయుచున్న వాలిని అన్యాయముగా చంపి, నింద్యమైన పని చేసినందుకు విచారించుటలేదు. (ఈ శ్లోకము కొన్ని ప్రతులలో లేదు. లేకపోవుటయే యుక్తము. నిన్ను చంపి అనుట యుక్తము గాని "వాలిని చంపి" అనుట అయుక్తము కదా!) 15

మూ. వైధవ్యం శోకసంతాపం కృపణాకృపణా సతీ,
అదుఃఖోపచితా పూర్వం వర్తయిష్యామ్యనాథవత్. 16

ప్ర. అ. పూర్వమ్ = పూర్వము, అకృపణా సతీ =దైన్యము లేనిదానినై ఉండి, అదుఃఖోపచితా = దుఃఖముతో కూడుకొననిదాననైన నేను, అనాథవత్ = =అనాథురాలువలె (అనాథురాలనై), కృపణా =దీనురాలనై, వైధవ్యమ్ =వైధవ్యమును, శోకసంతాపమ్ = దుఃఖసంతాపమును, వర్తయిష్యామి = అనుభవించెదను.

తా. పూర్వమెన్నడూ దైన్యమును కాని, దుఃఖములను కాని ఎరుగని నేను ఇపుడు అనాథురాలనై వైధవ్యమును, దుఃఖమును అనుభవించవలసివచ్చినది. 16

మూ. లాలితశ్చాజ్ఞదో వీరః సుకుమారః సుఖోచితః,
వత్స్యతే కామవస్థాం మే పితృవ్యే క్రోధమూర్ఛితే. 17

ప్ర. అ. పితృవ్యే =పినతండ్రి, క్రోధమూర్ఛితే = కోపముతో నిండినవాడగుచుండగా, లాలితః =లాలింపబడినవాడు, సుకుమారః = సుకుమారుడు, సుఖోచితః =సుఖమునకు అలవాటు పడినవాడు, వీరః =ధీరుడు అయిన, మే

అఙ్గదః = నా అంగదుడు, కామ్= ఏ, అవస్థామ్ =అవస్థను, వత్స్యతే = నివసించగలడో (అనుభవించగలడో!)

తా. ముద్దుగా పెరిగినవాడు, వీరుడు, సుకుమారుడు, సుఖములకు అలవాటు పడినవాడు అయిన నా కుమారుడైన అంగదుడు, పినతండ్రియైన సుగ్రీవుడు కోపావిష్టుడై ఉండగా ఆతని దగ్గర ఎట్లు మెసలగలడో కదా! 17

మూ. కురుష్వ పితరం పుత్ర సుదృష్టం ధర్మవత్సలమ్,
దుర్లభం దర్శనం తస్య తవ వత్స భవిష్యతి. 18

ప్ర. అ. పుత్ర =కుమారా! ధర్మవత్సలమ్ = ధర్మమునందు ప్రేమ గల, పితరమ్ =తండ్రిని, సుదృష్టమ్ =బాగా చూడబడినవానినిగా, కురుష్వ = చేయుము. వత్స = నాయనా! తస్య =ఆతనియొక్క, దర్శనమ్ = దర్శనము, దుర్లభమ్ =దుర్లభము, భవిష్యతి = కాగలదు.

తా. నాయనా! కుమారా! ధర్మాత్ముడైన నీ తండ్రిని బాగా చూడుము. ఇటుపైన నీకు ఈయన దర్శనము లభించదు. 18

మూ. సమాశ్వాసయ పుత్రం త్వం సందేశం సందిశస్వ మే,
మూర్ధ్ని చైనం సమాఘ్రాయ ప్రవాసం ప్రస్థితో హ్యసి. 19

ప్ర. అ. త్వమ్ =నీవు, పుత్రమ్ = పుత్రుని, సమాశ్వాసయ = ఊరడించుము. ఏనమ్ = ఈతనిని, మూర్ధ్ని = శిరస్సుమీద, సమాఘ్రాయ= వాసన చూచి, మే =నాకు, సందేశమ్ = సందేశమును, సందిశస్వ = ఇమ్ము. ప్రవాసమ్ =ప్రవాసమును గూర్చి, ప్రస్థితః =ప్రయాణమైనవాడవు, అసి హి=అయి ఉన్నావు కదా!

తా. (నాథా!) నీవు కుమారుని ఓదార్చుము. ఇతనిని శిరస్సుపై వాసన చూచి ముద్దు పెట్టుకొని నాకు చెప్పవలసిన విషయములు చెప్పుము. దీర్ఘప్రవాసము కొరకు ప్రయాణ మైతివి కదా! 19

మూ. రామేణ హి మహత్కర్మ కృతం త్వామభినిఘ్నతా,
ఆనృణ్యం చ గతం తస్య సుగ్రీవస్య ప్రతిశ్రవే. 20

ప్ర. అ. త్వామ్ = నిన్ను, అభినిఘ్నతా = కొట్టిన, రామేణ = రాముని చేత, మహత్ = గొప్పదైన, కర్మ = పని, కృతం హి = చేయబడినది కదా! సుగ్రీవస్య = సుగ్రీవునియొక్క, ప్రతిశ్రవే = ప్రతిజ్ఞావిషయమునందు, తస్య = ఆరామునకు (నిచేత), ఆనృణ్యమ్ = ఋణము లేకపోవుట కూడ, గతం తు=పొందబడినది.

తా. నిన్ను చంపుట ద్వారా రాముడు గొప్ప కార్యమును సాధించి, సుగ్రీవునకు తాను చేసిన ప్రతిజ్ఞను నిలుపుకొనినాడు. ఆ విధముగ తన

ఋణమును తీర్చుకొన్నాడు. 20

మూ. సకామో భవ సుగ్రీవ రుమాం త్వం ప్రతిపత్స్యసే,
భుజ్క్ష్వ రాజ్యమనుద్విగ్నః శస్తో భ్రాతా రిపుస్తవ. 21

ప్ర. అ.సుగ్రీవ = సుగ్రీవా! సకామః = తీరిన కోరిక గలవాడవు, భవ = అగుము. త్వమ్ =నీవు, రుమామ్ = రుమను, ప్రతిపత్స్యసే = పొందగలవు. అనుద్విగ్నః = దిగులు లేనివాడవై, రాజ్యమ్ = రాజ్యమును, భుజ్క్ష్వ = అనుభవింపుము. తవ =నీయొక్క, రిపుః =శత్రువైన, భ్రాతా = సోదరుడు, శస్తః =చంపబడినాడు.

తా. సుగ్రీవా! నీ కోరిక తీరినది. నీకు రుమ లభించగలదు. ఏ దిగులు లేకుండా రాజ్యము అనుభవించుము. నీ శత్రువైన సోదరుడు చంపబడినాడు. 21

మూ. కిం మామేవం ప్రలపతీం ప్రియాం త్వం నాభిభాషసే,
ఇమాః పశ్య వరా బహ్వ్యో భార్యాస్తే వానరేశ్వర. 22

ప్ర. అ. వానరేశ్వర = వానరరాజా! ఏవమ్ = ఇట్లు, ప్రలపతీమ్ = ప్రలాపములు చేయుచున్న, ప్రియామ్ = ప్రియురాలనైన, మామ్ = నన్ను, త్వమ్ = నీవు, కిమ్ = ఎందువలన, నాభిభాషసే = పలకరించుట లేదు? తే = నీయొక్క, బహ్వ్యః =అనేకలైన, వరాః =శ్రేష్ఠలైన, భార్యాః = భార్యలు, ఇమాః =ఇరుగో! పశ్య =చూడుము.

తా. ఓ వానరరాజా! నే నింతగా మాటలాడుచుండగా నన్ను పలకరించవేమి? ఇదిగో! ఉత్తమలైన నీ భార్య లందరూ వచ్చి ఉన్నారు; చూడుము. 22

మూ. తస్యా విలపితం శ్రుత్వా వానర్యః సర్వతశ్చ తాః,
పరిగృహ్యాఙ్గదం దీనా దుఃఖార్తాః పరిచుక్రుశుః. 23

ప్ర. అ. సర్వతః = నలుమూలలా ఉన్న, తాః = ఆ, వానర్యః = వానరస్త్రీలు, తస్యాః =ఆమెయొక్క, విలపితమ్=విలాపమును, శ్రుత్వా =విని, అఙ్గదమ్ =అంగదుని, పరిగృహ్య = పట్టుకొని, దీనాః= దీనలై, దుఃఖార్తాః =దుఃఖముచేత పీడింపబడినవారై, పరిచుక్రుశుః =ఏడ్చిరి.

తా. అక్కడ నలుప్రక్కలా ఉన్న వానరస్త్రీలు తార చేయు విలాపమును విని, దైన్యముతో అంగదుని పట్టుకొని, దుఃఖపీడితలై ఏడ్చిరి. 23

మూ. కిమఙ్గదం సాఙ్గదవీరబాహో
విహాయ యాతోఽసి చిరం ప్రవాసమ్,
న యుక్తమేవంగుణసంనికృష్టం
విహాయ పుత్రం ప్రియచారువేషమ్. 24

ప్ర. అ. సాఙ్గదవీరబాహో = బాహుపురులతోకూడిన బలముగల బాహువులు కలవాడా! అఙ్గదమ్ = అంగదుని, విహాయ = విడచి, చిరం ప్రవాసమ్ = చిరకాలప్రవాసమును, కిమ్ =ఎందువలన, ప్రయాతః అసి =పొందితివి? గుణసంనికృష్టమ్ = గుణములచేత సమీపింపబడిన (సద్గుణవంతుడైన), ప్రియ చారువేషమ్ = ప్రియమైన అందమైన వేషము గల, పుత్రమ్ = పుత్రుని, విహాయ = విడచి, ఏవమ్ = ఇట్లు వెళ్ళుట, న యుక్తమ్ = యుక్తము కాదు.

తా. బాహుపురులతో అలంకరించిన మంచి బలము గల బాహువులు గలవాడా! అంగదుని విడచి చిరకాలప్రవాసమునకు వెళ్లిపోవుచున్నా వేమి? సద్గుణములు కలవాడు, ప్రియము, అందమూ అయిన వేషమును ధరించువాడు అయిన పుత్రుని విడచి ఇట్లు వెళ్లిపోవుట యుక్తము కాదు. 24

మూ. కి మప్రియం తే ప్రియచారువేష
మయా కృతం నాథ సుతేన వా తే,
సహాఙ్గదాం మాం స విహాయ వీర
యత్ప్రస్థితో దీర్ఘ మితః ప్రవాసమ్. 25

ప్ర. అ. ప్రియచారువేష = ప్రియమైన అందమైన వేషము గలవాడా! వీర = వీరుడా! నాథ = నాథుడా! సః = అట్టి నీవు, సహాఙ్గదామ్ = అంగదునితో కూడిన, మామ్ =నన్ను, విహాయ =విడచి, ఇతః =ఇక్కడినుండి, దీర్ఘమ్ = దీర్ఘమైన, ప్రవాసమ్ = ప్రవాసమును, యత్ ప్రస్థితః = ప్రయాణ మైతివే, మయా= నా చేత గాని, తే =నీయొక్క, సుతేన వా =కుమారుని చేత గాని, కిమ్ =ఏమి, అప్రియమ్ =అప్రియము, కృతమ్ =చేయబడినది?

తా. అందమైన వేషమును ధరించుటయందు మక్కువ గల ఓ వీరుడా! ఓ నాథా! నన్ను, అంగదునీ కూడ విడచి ఇక్కడినుండి దీర్ఘప్రవాసమునకై వెళ్లి పోవుచున్నావు కదా; నేను కాని, నీ పుత్రుడు కాని నీ విషయమున ఏ అపరాధము చేసినాము? 25

మూ. యద్యప్రియం కించిదసంప్రధార్య
కృతం మయా స్యాత్తవ దీర్ఘబాహో,
క్షమస్వ మే తద్ధరివంశనాథ
ప్రజామి మూర్ధ్నా తవ వీర పాదౌ. 26

ప్ర. అ. దీర్ఘబాహో =దీర్ఘములైన బాహువులు గలవాడా! హరివంశనాథ = వానరవంశమునకు నాథుడా! వీర = వీరుడా! అసంప్రధార్య =నిశ్చయించక, మయా =నాచేత, తవ =నీకు, అప్రియమ్ =అప్రియమైన, కించిత్ = ఏదైన కార్యము, కృతం స్యాద్యది =చేయబడి ఉన్నట్లయితే, మే =నాయొక్క, తత్ =ఆ కార్యమును, క్షమస్వ =క్షమించుము. మూర్ధ్నా = శిరస్సుతో, తవ పాదౌ

=నీ పాదమును, వ్రజామి= పొందుచున్నాను.

తా. దీర్ఘములైన బాహువులు గలవాడా! వానరవంశమునకు నాథుడా! ఓ వీరుడా! నేను తెలియక నీ విషయమున ఏదైన అపరాధము చేసినచో దానిని క్షమించుము. శిరస్సుతో నీ పాదములను స్పృశించుచున్నాను. 26

మూ. తథా తు తారా కరుణం రుదన్తీ
భర్తుః సమీపే సహ వానరీభిః,
వ్యవస్యత ప్రాయమనిన్ద్యవర్ణా
ఉపోపవేష్టుం భువి యత్ర వాలీ. 27

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కింధాకాణ్డే
వింశః సర్గః,

ప్ర. అ. అనిన్ద్యవర్ణా = నిందింపతగని వర్ణముగల, తారా =తార, భర్తుః= భర్తయొక్క, సమీపే = సమీపమునందు, వానరీభిః సహ = వానరస్త్రీలతో కూడ, తథా =అట్లు, కరుణమ్ = దీనముగా, రుదన్తీ =ఏడ్చుచున్నదై, వాలీ = వాలి, యత్ర =ఎక్కడ ఉన్నాడో, భువి =ఆ స్థలమునందు, ప్రాయమ్ ఉపోపవేష్టుమ్ = ప్రాయోపవేశము చేయుటకు, వ్యవస్యత = నిశ్చయించెను.

తా. నిందింప దగని అందమైన శరీరచ్ఛాయగల ఆ తార వానరస్త్రీలతో కూడ భర్త సమీపమున ఆ విధముగా దీనముగా ఏడ్చుచు, వాలి ఎక్కడ పడి ఉండెనో ఆ ప్రదేశమునందే ప్రాయోపవేశము చేయుటకు నిర్ణయించుకొనెను. 27

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో
ఇరువదవ సర్గ సమాప్తము.

అథ ఏకవింశః సర్గః

[హనుమంతుడు తారను ఓదార్చుట. తార భర్తతో సహగమనము చేయవలె నని నిశ్చయించుట]

మూ. తతో నిపతితాం తారాం చ్యుతాం తారామివామ్బరాత్,
శనైరాశ్వాసయామాస హనుమాన్ హరియూథపః. 1

ప్ర. అ. తతః =అటుపిమ్మట, అమ్బరాత్ = ఆకాశమునుండి, చ్యుతామ్ = జారిన, తారామివ =నక్షత్రము వలె ఉన్న, నిపతితామ్ =క్రింద పడి ఉన్న, తారామ్ =తారను, హరియూథపః =వానరసేనానాయకుడైన, హనుమాన్ = హనుమంతుడు, శనైః =మెల్లగా, ఆశ్వాసయామాస =ఓదార్చెను.

తా. ఆకాశమునుండి జారి పడిన నక్షత్రము వలె నేలపై పడి ఉన్న తారను వానరసేనానాయకుడైన హనుమంతుడు అప్పుడు, మెల్లగా ఓదార్చెను. 1

మూ. గుణదోషకృతం జన్తుః స్వకర్మ ఫలహేతుకమ్,
అవ్యగ్రస్తదవాప్నోతి సర్వం ప్రేత్య శుభాశుభమ్. 2

ప్ర. అ. జన్తుః= ప్రాణి, గుణదోషకృతమ్ =గుణములచేతను దోషముల చేతను (సద్బుద్ధి దుర్బుద్ధులతో) చేయబడిన, ఫలహేతుకమ్ =ఫలమునకు హేతువైన, సర్వమ్ = సమస్తమైన, తత్ = ఆ, శుభాశుభమ్ = శుభము అశుభము అయిన, కర్మ =కర్మను, ప్రేత్య =మరణించి, అవ్యగ్రః =ఆకులుడు కానివాడై, ఆప్నోతి = పొందును.

తా. ప్రతిప్రాణీ కూడ ఆ యా ఫలములను ఇచ్చే కర్మలను మంచి బుద్ధితోను, చెడు బుద్ధితోను ఆచరించుచుండును. ఆ కర్మల శుభఫలములను అశుభఫలములను కూడ మరణానంతరము తప్పక అనుభవించవలసి ఉండును. వ్యాకులత్వము చెంది ప్రయోజనము లేదు. (ఈ శ్లోకానికి అన్వయం సంతృప్తికరంగా లేదు.) 2

మూ. శోచ్యా శోచసి కం శోచ్యం దీనం దీనానుకమ్పసే,
కశ్చ కస్యానుశోచ్యోఽస్తి దేహోఽస్మిన్ బుద్బుదోపమే. 3

ప్ర. అ. శోచ్యా = విచారించదగిన నీవు, శోచ్యమ్ = విచారించదగిన, కమ్ =ఎవనిని గూర్చి, శోచసి = విచారించుచున్నావు? దీనా =దీనురాలవైన నీవు, దీనమ్ =దీనుడైన ఎవనిని గూర్చి, అనుకమ్పసే =జాలి పడుచున్నావు? అస్మిన్ = ఈ, దేహే =దేహము, బుద్బుదోపమే = నీటి బుడగతో సమానమై

ఉండగా, కః =ఎవడు, కస్య =ఎవనికి, అనుశోచ్యః = విచారించ దగిన వాడుగా, అస్తి = ఉన్నాడు?

తా. భవిష్యత్తులో ఏమి జరుగ నున్నదో తెలియక నిన్ను గూర్చి నువ్వే విచారించవలసి ఉన్నపుడు, ఇతరు లెవ్వరో విచారింపదగినవా రని అనుకొని ఎవరిని గూర్చి విచారించెదవు? నీవే దీనురాలవై ఉండి మరి ఏ దీనుని గూర్చి జాలిపొందెదవు? ఈ దేహము నీటి బుడగతో సమానమైనది. అట్టి స్థితిలో ఎవరు ఎవరిని గూర్చి విచారించవలెను? (పై శ్లోకము ఈ శ్లోకము కూడ ప్రాచ్యప్రతిలో లేవు. వీటి పద్ధతి చూడగా ప్రక్షిప్తము లనియే తోచును.) 3

మూ. అఙ్గదస్తు కుమారోఽయం ద్రష్టవ్యో జీవపుత్రయా,
ఆయత్యాం చ విధేయాని సమర్థాన్యస్య చిన్తయ. 4

ప్ర. అ. జీవపుత్రయా = జీవించి ఉన్న పుత్రుడు గల నీచేత, కుమారః = కుమారుడైన, అయమ్ =ఈ, అఙ్గదః =అంగదుడు, ద్రష్టవ్యః = చూచుకొనదగినవాడు. ఆయత్యామ్ = భవిష్యత్తునందు, అస్య =ఇతనికి, విధేయాని =చేయదగిన, సమర్థాని = హితకార్యములను, చిన్తయ = ఆలోచించుము.

తా. జీవించి ఉన్న పుత్రుడు గల నీవు కుమారుడైన ఈ అంగదుని చూచుకొనవలెను. ఇతనికి మున్ముందు క్షేమకరములైన కార్యములను గూర్చి ఆలోచించవలెను. 4

మూ. జానాస్యనియతామేవ భూతానామాగతిం గతిమ్,
తస్మాచ్ఛుభం హి కర్తవ్యం పణ్డితేనేహ లౌకికమ్. 5

ప్ర. అ. భూతానామ్ = ప్రాణులయొక్క, ఆగతిమ్ =ఆగమనమును (పుట్టుటను), గతిమ్ =మరణమును, అనియతామ్ ఏవ = నియతము కాని దానినిగా, జానాసి =ఎరుగుదువు కదా. తస్మాత్ = ఆ కారణమువలన, పణ్డితేన = పండితునిచేత, ఇహ = ఇక్కడ, లౌకికమ్ =లోకమునకు సంబంధించిన, శుభమ్ =శుభము, కర్తవ్యం హి = చేయదగినది కదా?

తా. ప్రాణులు పుట్టుట, మరణించుట అనేవి అనిశ్చితము లనే విషయము నీకు తెలిసినదే కదా. అందుచేత బుద్ధిమంతుడు ఆ విషయమును గూర్చి విచారించక ఈ లోకములో ఏది శుభమో అట్టి పని చేయవలెను. 5

మూ. యస్మిన్ హరిసహస్రాణి శతాని నియుతాని చ,
వర్తయన్తి కృతాశాని సోఽయం దిష్టాన్తమాగతః. 6

ప్ర. అ. యస్మిన్ = ఏ వాలి విషయమునందు, కృతాశాని = చేయబడిన ఆశ గలవై, హరిసహస్రాణి =వానరులయొక్క వేలు, శతాని =శతములు, నియుతాని చ = నియుతములు, వర్తయన్తి = జీవించుచున్నవో, సః అయమ్

=అట్టి ఈ వాలి, దిష్టాన్తమ్ =ఆయుఃకాలాంతమును, ఆగతః=పొందినాడు.

తా. వందలకొలది, వేలకొలది, లక్షల కొలది వానరులు ఏ వాలిమీద ఆశలు పెట్టుకొని (ఏ వాలిని ఆశ్రయించి) జీవనము గడుపుచున్నారో ఆ వాలి మరణించినాడు. 6

మూ. యదయం వ్యాయదృష్టార్థః సామదానక్షమాపరః,
గతో ధర్మజితాం భూమిం నైనం శోచితుమర్హసి. 7

ప్ర. అ. న్యాయదృష్టార్థః = న్యాయముచేత చూడబడిన కార్యములు గలవాడు, సామదానక్షమాపరః =సామమునందు, దానమునందు, ఓర్పునందు ఆసక్తి గలవాడు అయిన, అయమ్ = ఈ వాలి, యత్ = ఏ కారణము వలన, ధర్మజితామ్ = ధర్మముచేత జయించబడిన, భూమిమ్ = భూమిని గూర్చి, గతః =వెళ్ళినాడో, అందువలన, ఏనమ్=ఇతనిని గూర్చి, శోచితుమ్ = దుఃఖించుటకు, నార్హసి = తగవు.

తా. ఈ వాలి విషయములను న్యాయానుసారము నిర్ణయించెడివాడు. సామదానోపాయములను ప్రయోగించి ఓర్పు చూపించుచుండెడివాడు. అట్టి ఈ వాలి ధర్మముచేత జయించుకొన్న స్వర్గమునకు వెళ్ళినాడు గాన ఈతనిని గూర్చి విచారించవలసిన పని లేదు. 7

మూ. సర్వే చ హరిశార్దూలాః పుత్రశ్చాయం తవాఙ్గదః,
హర్యృక్షపతిరాజ్యం చ త్వత్సనాథమనిన్దితే. 8

ప్ర. అ. అనిన్దితే =నిందింపబడనిదానా! సర్వే = సమస్తమైన, హరిశార్దూలాః = వానరశ్రేష్ఠులు, తవ =నీయొక్క, పుత్రః = పుత్రుడైన, అయమ్ = ఈ, అఙ్గదశ్చ = అంగదుడు, హర్యృక్షపతిరాజ్యం చ = వానరభల్లూకాధిపతుల రాజ్యము, త్వత్సనాథమ్ = నీచేత నాథుడు కలది.

తా. ఎట్టి దోషములు లేనిదానా! సమస్తమైన వానరశ్రేష్ఠులకు, నీ కుమారుడైన అంగదునకు, ఈ వానర - భల్లూక రాజ్యమునకు, ఇప్పుడు నీవే రక్షకురాలవు. 8

మూ. తావిమౌ శోకసంతప్తౌ శనైః ప్రేరయ భామిని,
త్వయా పరిగృహీతోఽయమఙ్గదః శాస్తు మేదినీమ్. 9

ప్ర. అ. భామిని =ఓ తారా! శోకసంతప్తౌ = శోకముచే పీడింపబడిన, తౌ ఇమౌ = ఈ సుగ్రీవాంగదులను, శనైః =మెల్లగా, ప్రేరయ = ప్రేరేపించుము. త్వయా = నీచేత, పరిగృహీతః =గ్రహించబడినవాడై, అయమ్ = ఈ, అఙ్గదః =అంగదుడు, మేదినీమ్ = భూమిని, శాస్తు = శాసించుగాక.

తా. ఓ తారా! దుఃఖముతో బాధ పడుచున్న ఈ సుగ్రీవాంగదులను

మెల్లగా ఇప్పుడు చేయవలసిన కృత్యములు చేయుటకు ప్రేరేపించుము. నీ పర్యవేక్షణలో అంగదుడు రాజ్యమును పాలించుగాక. 9

మూ. పన్తతిశ్చ యథా దృష్టా కృత్యం యచ్చాపి సాంప్రతమ్,
రాజ్ఞస్తత్క్రియతాం పర్వమేష కాలస్య నిశ్చయః. 10

ప్ర. అ. పన్తతిః = సంతానము, యథా =ఎట్లు, దృష్టా = చూడబడినదో, సాంప్రతమ్ =ఇప్పుడు, రాజ్ఞః =రాజునకు, యత్ = ఏ, కృత్యం చాపి =చేయవలసిన పని ఉన్నదో, తత్ =అది, పర్వమ్ = సమస్తము, క్రియతామ్ =చేయబడుగాక. ఏషః =ఇది, కాలస్య = కాలముయొక్క, నిశ్చయః=నిశ్చయము.

తా. సంతానము తండ్రికి ఏ పనులు చేయవలె నని లోకములో చూడబడినదో (భావింపబడుచున్నదో), రాజైన వాలికి ఈ సమయమున ఏ ఔర్ధ్వదైహికక్రియలు చేయదగినవో వాటిని చేయవలెను. ఇది ఈ సమయమునకు తగిన నిర్ణయము. 10

మూ. సంస్కార్యో హరిరాజస్తు అఙ్గదశ్చాభిషిచ్యతామ్,
సింహాసనగతం పుత్రం పశ్యన్తీ శాన్తి మేష్యసి. 11

ప్ర. అ. హరిరాజః = వానరరాజు, సంస్కార్యః =సంస్కరింప దగినవాడు. అఙ్గదశ్చ =అంగదుడు కూడ, అభిషిచ్యతామ్ = అభిషేకము చేయబడుగాక. సింహాసనగతమ్ = సింహాసనమును పొందిన, పుత్రమ్ = పుత్రుని, పశ్యన్తీ = చూచుచున్నదానవై, శాన్తిమ్ = శాంతిని, ఏష్యసి = పొందగలవు.

తా. వాలికి సంస్కారము చేయవలెను. అంగదునకు రాజ్యాభిషేకము చేయవలెను. సింహాసనముమీద కూర్చున్న కుమారుని చూచుకొనుచు నీవు శాంతిని పొందగలవు. 11

మూ. సా తస్య వచనం శ్రుత్వా భర్తృవ్యసనపీడితా,
అబ్రవీదుత్తరం తారా హనూమన్తమవస్థితమ్. 12

ప్ర. అ. భర్తృవ్యసనపీడితా =భర్తయొక్క వ్యసనముచేత పీడించబడిన, సా తారా = ఆ తార, తస్య = ఆతనియొక్క, వచనమ్ = వచనమును, శ్రుత్వా = విని, అవస్థితమ్ = నిలచి ఉన్న, హనూమన్తమ్ = హనుమంతుని గూర్చి, ఉత్తరమ్ = ఉత్తరమును, అబ్రవీత్ = పలికెను.

తా. భర్తృమరణదుఃఖముతో బాధపడుచున్న ఆ తార హనుమంతుని మాటలు విని, నిలచి ఉన్న ఆతనితో ఇట్లు పలికెను. 12

మూ. అఙ్గదప్రతిరూపాణాం పుత్రాణామేకతః శతమ్,
హతస్యాప్యస్య వీరస్య గాత్రసంశ్లేషణం వరమ్. 13

ప్ర. అ. అఙ్గదప్రతిరూపాణామ్ =అంగదునితో సమానులైన, పుత్రాణామ్ = పుత్రులయొక్క, శతమ్ = శతము, ఏకతః = ఒకవైపున ఉండుగాక. హతస్యాపి = చంపబడినవాడైనను, అస్య = ఈ, వీరస్య =వీరునియొక్క, గాత్రసంశ్లేషణమ్ = శరీరముయొక్క ఆలింగనము, వరమ్ = శ్రేష్ఠము.

తా. అంగదుని వంటి వందమంది కుమారులను ఒక ప్రక్క, మరణించిన వాడైనను ఈ వీరుని శరీరమును కౌగలించుకొనుటను మరొక ప్రక్క ఉంచి చూచినచో రెండవదే శ్రేష్ఠ మైనది.

వి. ఈ శ్లోకం అన్వయం పరిగా లేదు. భావం కూడ ఉదాత్తంగా లేదు. ప్రాచ్యపాఠంలోని శ్లోకము ఈ విధముగా ఉన్నది:-

"కిం కార్యం పతిహీనాయాః పుత్రాణామయుతైరపి,
పితృవ్యస్తస్య సుగ్రీవః సర్వకార్యేష్వనన్తరః.".

"భర్త లేకపోయిన తరవాత పదివేలమంది పుత్రులు ఉన్నా మాత్రము ఏమి ప్రయోజనము? మరణించిన ఈ వీరుని శరీరమునీడయే మంచిది." అని దాని భావము. 13

మూ. న చాహం హరిరాజ్యస్య ప్రభవామ్యఙ్గదస్య వా,
పితృవ్యస్తస్య సుగ్రీవః సర్వకార్యేష్వనన్తరః. 14

ప్ర. అ. అహమ్ =నేను, హరిరాజ్యస్య =వానరరాజ్యమునకు గాని, అఙ్గదస్య వా = అంగదునకు గాని, న ప్రభవామి =సామర్థ్యము కలదానను కాను. తస్య = ఆతనియొక్క, పితృవ్యః = పినతండ్రియైన సుగ్రీవుడు, సర్వకార్యేషు = అన్ని కార్యములందు, అనన్తరః = దగ్గరివాడు.

తా. వానరరాజ్యమును వడుపుటకు కాని, అంగదుని విషయములో కాని నాకు సామర్థ్యము లేదు. అన్ని కార్యములు చూచుకొనవలసినవాడు అంగదుని పినతండ్రి యైన సుగ్రీవుడే. 14

మూ. న హ్యేషా బుద్ధి రాస్థేయా హనూమన్నఙ్గదం ప్రతి,
పితా హి బన్ధుః పుత్రస్య న మాతా హరిసత్తమ. 15

ప్ర. అ. హనుమన్ = హనుమంతుడా! అఙ్గదం ప్రతి = అంగదుని గూర్చి, ఏషా = ఈ, బుద్ధిః = బుద్ధి, న ఆస్థేయా = అవలంబింపదగినది కాదు. హరిసత్తమ = వానరశ్రేష్ఠుడా! పుత్రస్య = పుత్రునకు, పితా = తండ్రియే, బన్ధుః = బంధువు; మాతా = తల్లి, న = కాదు.

తా. వానరశ్రేష్ఠుడవైన హనుమంతుడా! అంగదుని యోగక్షేమములను నేను చూడగల ననే అభిప్రాయము సరియైనది కాదు. పుత్రునకు హితము చేకూర్చగలిగిన బంధువు తండ్రియే కాని తల్లి కాదు. 15

మూ. న హి మమ హరిరాజసంశ్రయాత్
క్షమతరమస్తి పరత్ర చేహ వా,
అభిముఖహతవీరసేవితం
శయనమిదం మమ సేవితుం క్షమమ్. 16

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కిన్ధాకాణ్డే
ఏకవింశః సర్గః.

ప్ర. అ. మమ = నాకు, ఇహ వా = ఇహలోకములో కాని, పరత్ర వా =పరలోకములో కాని, హరిరాజసంశ్రయాత్ = వానరరాజైన వాలియొక్క ఆశ్రయణముకంటె, క్షమతరమ్ = ఎక్కువ యుక్తమైనది, న అస్తి హి = లేదు కదా. అభిముఖహతవీరసేవితమ్ = అభిముఖుడై ఉండగా చంపబడిన వీరుడైన వాలిచేత, సేవించబడిన, ఇదమ్ = ఈ, శయనమ్ = శయనమును, సేవితుమ్= సేవించుటకే, మమ = నాకు, క్షమమ్ = యుక్తమైనది.

తా. వాలిని సేవించుట తప్ప మరియొక్క కార్య మేదీ నాకు ఈ లోకములో కాని, పరలోకములో కాని లేదు. యుద్ధములో అభిముఖుడై ఉండగా చంపబడిన ఈ వాలి ఎక్కడ శయనించి ఉన్నాడో అక్కడనే నేను కూడ శయనించుట (ఆతనితో పాటు మరణించుట) నాకు యుక్తము. 16

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో
ఇరువది ఒకటవ సర్గ సమాప్తము.

అథ ద్వావింశః సర్గః

[వాలి సుగ్రీవాంగదులకు తన మనస్సులోని అభిప్రాయము తెలిపి ప్రాణములు విడచుట]

మూ. పీక్షమాణస్తు మన్దాసుః పర్వతో మన్దముచ్ఛ్వసన్,
ఆదావేవ తు సుగ్రీవం దదర్శానుజమగ్రతః. 1

ప్ర. అ. మన్దాసుః = దుర్బలములైన ప్రాణములు కలవాడు, మన్దం = మందముగా, ఉచ్ఛ్వసన్ = శ్వాస పీల్చుచున్నవాడు అయిన వాలి, పర్వతః, నలువైపుల, వీక్షమాణః తు = చూచుచున్నవాడై, ఆదావేవ = ముందుగా, అగ్రతః = యెదుట, అనుజం =తమ్ముడైన, సుగ్రీవమ్ = సుగ్రీవుని, దదర్శ = చూచెను.

తా. దుర్బలములైన ప్రాణములతో మందముగా శ్వాస పీల్చుచున్న వాలి నలువైపుల చూచుచు ముందుగా తన యెదుట నున్న తమ్ముడైన సుగ్రీవుని చూచెను. 1

మూ. తం ప్రాప్తవిజయం వాలీ సుగ్రీవం ప్లవగేశ్వరః,
ఆభాష్య వ్యక్తయా వాచా పస్నేహమిదమబ్రవీత్. 2

ప్ర. అ. ప్లవగేశ్వరః = వానరరాజైన, వాలీ = వాలి, ప్రాప్తవిజయమ్ = పొందబడిన విజయము గల, తం సుగ్రీవమ్ = ఆ సుగ్రీవుని, ఆభాష్య = పలకరించి, వ్యక్తయా = స్పష్టమైన, వాచా = వాక్కుతో, పస్నేహమ్ = స్నేహపూర్వకముగా, ఇదమ్ =దీనిని, అబ్రవీత్ = పలికెను.

తా. వానరరాజైన వాలి, విజయమును పొందిన ఆ సుగ్రీవుని పలకరించి స్పష్టమైన మాటలతో స్నేహపూర్వకముగా ఇట్లు పలికెను. 2

మూ. సుగ్రీవ దోషేణ వ మాం గన్తుమర్హసి కిల్బిషాత్,
కృష్యమాణం భవిష్యేణ బుద్ధిమోహేన మాం బలాత్. 3

ప్ర. అ. సుగ్రీవ = సుగ్రీవుడా! మామ్ = నన్ను, దోషేణ = దోషముతో, గన్తుమ్ = తెలుసుకొనుటకు, న అర్హసి =తగవు. కిల్బిషాత్ = పాపమువలన, భవిష్యేణ = కానున్న, బుద్ధిమోహేన =బుద్ధియొక్క మోహముచేత, బలాత్ = బలాత్కారముగా, మామ్ =నన్ను, కృష్యమాణమ్ = లాగబడుచున్నవానినిగా, (తెలుసుకొనుము).

తా. సుగ్రీవుడా! నేను చేసిన దోషమును లెక్క చేయకుము. రాబోవు

ఫలమును బట్టి ఏర్పడిన బుద్ధిమోహము నన్ను ఈ విధముగా బలాత్కారముగా లాగినది. 3

మూ. యుగపద్విహితం తాత! న మన్యే సుఖమావయోః,
సౌహార్దం భ్రాతృయుక్తం హి తదిదం జాతమన్యథా. 4

ప్ర. అ. తాత! =నాయనా! ఆవయోః = మనిద్దరకు, సుఖమ్ = సుఖమును, యుగపత్ = ఒకేకాలమందు, విహితమ్ = విధింపబడినదానినిగా, న మన్యే = తలవను. భ్రాతృయుక్తమ్ = సోదరులకు తగిన, తత్ =ఆ, ఇదమ్ =ఈ, సౌహార్దమ్ = స్నేహము, అన్యథా =మరియొక విధముగా, జాతమ్ = అయినది.

తా. నాయనా! మనము ఇద్దరము ఒకే కాలమునందు సుఖపడుటను భగవంతుడు వ్రాయలేదు. సోదరుల మధ్య ఉండవలసిన స్నేహము విరుద్ధముగా అయినది. 4

మూ. ప్రతిపద్య త్వమద్యైవ రాజ్యమేషాం వనౌకసామ్,
మామప్యద్యైవ గచ్ఛన్తం విద్ధి వైవస్వతక్షయమ్. 5

ప్ర. అ. త్వమ్ =నీవు, అద్యైవ =ఇప్పుడే, ఏషామ్ = ఈ, వనౌకసామ్ = వానరులయొక్క, రాజ్యమ్ = రాజ్యమును, ప్రతిపద్య = పొందుము. మామపి = నన్నుకూడ, అద్యైవ = ఇపుడే, వైవస్వతక్షయమ్ = యముని గృహమును గూర్చి, గచ్ఛన్తమ్ = వెళ్లుచున్నవానినిగా, విద్ధి = తెలుసుకొనుము.

తా. నీవు ఇపుడే ఈ వానరరాజ్యమును స్వీకరించుము. నేను ఈ క్షణమునందే యమలోకమునకు వెళ్ళిపోవుచున్నాను. 5

మూ. జీవితం చ హి రాజ్యం చ శ్రియం చ విపులాం తథా,
ప్రజహామ్యేష వై తూర్ణమహం చాగర్హితం యశః. 6

ప్ర. అ. ఏషః అహమ్ = ఈ నేను, జీవితం చ = జీవితమును, రాజ్యం చ = రాజ్యమును, తథా =మరియు, విపులామ్ = అధికమైన, శ్రియం చ =లక్ష్మిని, అగర్హితమ్ =నింద్యము కాని, యశః చ =కీర్తిని, తూర్ణమ్ = శీఘ్రముగా, ప్రజహామి = విడిచిపెట్టుచున్నాను.

తా. నేను ఇపుడే నా జీవితమును, రాజ్యమును, అధికమైన ఐశ్వర్యమును "వాలి ఎవరిచేతా చంప శక్యమైనవాడు కాడు" అను ఉత్తమమైన కీర్తిని విడిచిపెట్టుచున్నాను. 6

మూ. అప్యాత్మ్యహమవస్థాయాం వీర ! వక్ష్యామి యద్వచః,
యద్యప్యసుకరం రాజన్ కర్తుమేవ త్వమర్హసి. 7

ప్ర. అ. వీర! = వీరుడా! రాజన్ =రాజా! అస్యామ్ అవస్థాయామ్ =ఈ అవస్థలో, అహమ్ =నేను, యత్ =యే, వచః =వచనమును, వక్ష్యామి = చెప్పెదనో (దానిని), అసుకరం యద్యపి =సులభముగా చేయుటకు శక్యము కానిదైనను, కర్తుమేవ= చేయుటకే, త్వమ్ = నీవు, అర్హసి = తగియున్నావు.

తా. వీరుడ వైన ఓ రాజా! ఇట్టి అవస్థలో ఉన్న నేను ఒక్క మాట చెప్పెదను. అది చేయుటకు అంత సులభము కాక పోయినను నీవు తప్పక చేయవలెను. 7

మూ. సుఖార్హం సుఖసంవృద్ధం బాలమేనమబాలిశమ్,
బాష్పపూర్ణముఖం పశ్య భూమౌ పతితమజ్ఞదమ్. 8

ప్ర. అ. సుఖార్హమ్ = సుఖమునకు తగినవాడు, సుఖసంవృద్ధమ్ = సుఖముతో పెరిగినవాడు, బాలమ్ = చిన్న వయస్సువాడు, అబాలిశమ్= బుద్ధిమంతుడు, బాష్పపూర్ణముఖమ్ = కన్నీటితో నిండిన ముఖము కలవాడు, భూమౌ =నేలమీద, పతితమ్ = పడి ఉన్నవాడు అయిన, అజ్ఞదమ్ = అంగదుని, పశ్య = చూడుము.

తా. ఈ అంగదుడు సుఖమునకు తగినవాడు; సుఖములతో పెరిగినవాడు. చిన్న వయస్సువాడైనను బుద్ధిమంతుడు. అట్టి ఈ అంగదుడు కన్నీళ్ళతో నిండిన ముఖముతో భూమిపై ఎట్లు పడియున్నాడో చూడుము. 8

మూ. మమ ప్రాణైః ప్రియతరం పుత్రం పుత్రమివౌరసమ్,
మయా హీనమహీనార్థం పర్వతః పరిపాలయ. 9

ప్ర. అ. మమ = నాయొక్క, ప్రాణైః =ప్రాణములకంటె, ప్రియతరమ్ = ఎక్కువ ప్రియమైనవాడు, మయా =నాతో, హీనమ్ =హీనుడు అయిన, పుత్రమ్ = నా పుత్రుని, ఔరసం పుత్రమ్ ఇవ =నీ ఔరసపుత్రుని వలె, పర్వతః =అన్ని విధముల, అహీనార్థమ్=హీనముకాని ప్రయోజనము కలవానినిగా, పరిపాలయ = పాలించుము.

తా. నా పుత్రుడైన ఈ అంగదుడు నా ప్రాణములకంటె కూడ ఎక్కువ ఇష్టమైనవాడు. నేను లేని ఈతనిని ఎట్టి లోపములు రాకుండగ అన్ని విధముల పరిపాలించుము. 9

మూ. త్వమప్యస్య పితా దాతా పరిత్రాతా చ పర్వశః,
భయేష్వభయదశ్చైవ యథాఽహం ప్లవగేశ్వర. 10

ప్ర. అ. ప్లవగేశ్వర = ఓ వానరరాజా! అహమ్ =నేను, యథా = ఎట్లో (అట్లే), త్వమపి =నీవు కూడ, అస్య = ఇతనికి, పితా = తండ్రివి. దాతా=అన్నీ ఇచ్చువాడవు. పర్వశః =అన్ని వైపులనుండి, పరిత్రాతా చ = రక్షకుడవు. భయేషు = భయములయందు, అభయదశ్చైవ = అభయమును ఇచ్చువాడవు.

తా. ఓ సుగ్రీవా! నావలెనే నీవు కూడా ఈ అంగదునకు తండ్రివిగాను, అన్నీ యిచ్చే వాడవుగాను, అన్ని వైపులనుండి రక్షించేవాడవుగాను, భయములయందు అభయము నిచ్చేవాడవుగాను ఉండవలెను. 10

మూ. ఏష తారాత్మజః శ్రీమాంస్త్వయా తుల్యపరాక్రమః,
రక్షసాం చ వధే తేషామగ్రతస్తే భవిష్యతి. 11

ప్ర. అ. శ్రీమాన్ =శ్రీమంతుడు, త్వయా = నీతో, తుల్యపరాక్రమః = సమానమైన పరాక్రమము కలవాడైన, ఏషః= ఈ, తారాత్మజః = తారా పుత్రుడైన అంగదుడు, తేషామ్ = ఆ, రక్షసామ్ = రాక్షసులయొక్క, వధే = వధయందు, తే =నీకు, అగ్రతః=ఎదుట, భవిష్యతి = ఉండగలడు.

తా. మంచి కాంతి కలవాడు, నీతో సమానమైన పరాక్రమము కలవాడు అయిన ఈ అంగదుడు నీ ముందు నిలచి రాక్షసులను సంహరించుటకు నీకు తోడ్పడగలడు. 11

మూ. అనురూపాణి కర్మాణి విక్రమ్య బలవాన్ రణే,
కరిష్యత్యేష తారేయస్తేజస్వీ తరుణోఽఙ్గదః. 12

ప్ర. అ. బలవాన్ =బలవంతుడు, తారేయః =తార కుమారుడు, తేజస్వీ = గొప్ప తేజస్సు కలవాడు, తరుణః =యువకుడు అయిన, ఏషః అఙ్గదః = ఈ అంగదుడు, రణే = యుద్ధమునందు, విక్రమ్య = పరాక్రమించి, అనురూపాణి =తగిన, కర్మాణి = కర్మలను, కరిష్యతి =చేయగలడు.

తా. బలవంతుడు, తేజశ్శాలి, తారాపుత్రుడు, యువకుడు అయిన ఈ అంగదుడు యుద్ధములో పరాక్రమమును చూపి నా కుమారునికి తగిన పనులు చేయగలడు. 12

మూ. సుషేణదుహితా చేయమర్థసూక్ష్మవినిశ్చయే,
ఔత్పాతికే చ వివిధే సర్వతః పరినిష్ఠితా. 13

ప్ర. అ. సుషేణదుహితా = సుషేణుని కుమార్తెయైన, ఇయం చ=ఈ తార కూడ, అర్థసూక్ష్మవినిశ్చయే =సూక్ష్ములైన విషయములను నిశ్చయించుటయందు, వివిధే =అనేకవిధములైన, ఔత్పాతికే చ =ఉత్పాతములకు సంబంధించిన కార్యమునందు, సర్వతః = అన్ని విధముల, పరినిష్ఠితా = సమర్థురాలు.

తా. సుషేణుని కుమార్తెయైన ఈ తార కూడ అతిసూక్ష్ములైన విషయములను గూర్చి ఆలోచించి నిర్ణయించుటయందు, అకస్మాత్తుగా వచ్చే అనేక ఉపద్రవములలో చేయవలసిన పనులయందు మంచి సామర్థ్యము కలది.

మూ. యదేషా సాధ్వితి బ్రూయాత్ కార్యం తన్మక్తసంశయమ్,
న హి తారామతం కిఞ్చిదన్యథా పరివర్తతే. 14

ప్ర. అ. ఏషా =ఈమె, యత్ =దేనిని, సాధు ఇతి =మంచిది అని, బ్రూయాత్ =చెప్పునో, తత్ =అది, ముక్తసంశయమ్ = విడువబడు సంశయము కలుగునట్లుగా, కార్యమ్ =చేయదగినది. తారామతమ్ = తారయొక్క మతము, కిఞ్చిత్ = ఏదియు, అన్యథా =మరియొక విధముగా, న పరివర్తతే హి =మారదు కదా!

తా. ఈ తార మంచిది అని చెప్పిన కార్యమును నిస్సంశయముగా చేయవచ్చును. తార అభిప్రాయము ఎన్నడు మరొక విధముగా మారదు. 14

మూ. రాఘవస్య చ తే కార్యం కర్తవ్యమవిశఙ్కయా,
స్యాదధర్మో హ్యకరణే త్వాం చ హింస్యాదమానితః. 15

ప్ర. అ. రాఘవస్య = రామునియొక్క, కార్యం చ =కార్యము కూడ, తే=నీకు, అవిశంకయా = శంక లేకుండగా, కర్తవ్యమ్ = చేయదగినది. అకరణే = చేయకపోవుటయందు, అధర్మః =అధర్మము, స్యాత్ హి= కలుగును కదా! అమానితః =గౌరవింపబడనివాడై, త్వామ్ =నిన్ను, హింస్యాత్ చ=చంపును కూడ.

తా. నీవు రాముని కార్యమును ఏ మాత్రము శంకించకుండగా చేయవలెను. అట్లు చేయనిచో అధర్మము అగును. నీచే అవమానితుడై రాముడు నిన్ను కూడా చంపివేయును. 15

మూ. ఇమాం చ మాలామాధత్స్వ దివ్యాం సుగ్రీవ కాఞ్చనీమ్,
ఉదారా శ్రీః స్థితా హ్యస్యాం సమ్మృజహ్యాన్మృతే మయి. 16

ప్ర. అ. సుగ్రీవ=సుగ్రీవుడా! కాఞ్చనీమ్=బంగారము వికారమైన, ఇమాం మాలామ్ = ఈ మాలను, ఆధత్స్వ =ధరించుము. అస్యామ్ =దీనియందు, స్థితా =ఉన్న, ఉదారా =ప్రశస్తమైన, శ్రీః =జయలక్ష్మి, మయి = నేను, మృతే =మరణించినవాడ నగుచుండగా, సమ్మృజహ్యాత్ హి = విడిచివేయును గదా!

తా. ఓ సుగ్రీవా! ఇదిగో! ఈ దివ్యమైన బంగారు మాలను నీవు ధరించుము. నేను మరణించినచో (శవస్పర్శదోషముచే) జయలక్ష్మిని యిచ్చు ప్రశస్తమైన శక్తి ఈ మాలనుండి దూరమైపోవును. 16

మూ. ఇత్యేవముక్తః సుగ్రీవో వాలినా భ్రాతృసౌహృదాత్,
హర్షం త్యక్త్వా పునర్దీనో గ్రహగ్రస్త ఇవోడురాట్. 17

ప్ర. అ. వాలినా=వాలిచేత, భ్రాతృసౌహృదాత్ =సోదరప్రేమవలన, ఇత్యేవమ్

=ఇట్లు, ఉక్తః =పలుకబడిన, సుగ్రీవః =సుగ్రీవుడు, హర్షమ్ =సంతోషమును, త్యక్త్వా =విడచి, పునః = మరల, దీనః =దీనుడై, గ్రహగ్రస్తః = రాహువుచే గ్రసింగబడిన, ఉడురాట్ ఇవ =చంద్రుడు వలె ఉండెను.

తా. వాలి సోదరస్నేహముతో పలికిన మాటలు విని సుగ్రీవుడు సంతోషవిహీనుడై, మరల దీనుడై, రాహువు గ్రసింగిన చంద్రుడు వలె ఉండెను.

మూ. తద్వాలివచనాచ్ఛాన్తః కుర్వన్యుక్తమతన్ద్రితః,
జగ్రాహ సోఽభ్యనుజ్ఞాతో మాలాం తాం చైవ కాఞ్చనీమ్. 18

ప్ర. అ. సః =ఆ సుగ్రీవుడు, తద్వాలివచనాత్ =ఆ వాలియొక్క మాటలవలన, శాన్తః =శాంతుడై, అతన్ద్రితః =అలసత్వము లేనివాడై, యుక్తమ్ = యుక్తమైన కార్యమును, కుర్వన్ =చేయుచు, అభ్యనుజ్ఞాతః =వాలిచే అనుజ్ఞ ఇవ్వబడినవాడై, కాఞ్చనీమ్ =బంగారము వికారమైన, తాం మాలామ్ = ఆ మాలను, జగ్రాహ =గ్రహించెను.

తా. సుగ్రీవుడు వాలి మాటలు విని వైరమును విడిచి అలసత్వము లేకుండగ తగు కార్యములు చేయుచు వాలి అనుజ్ఞచేత ఆ బంగారు మాలను స్వీకరించెను. 18

మూ. తాం మాలాం కాఞ్చనీం దత్త్వా దృష్ట్వా చైవాత్మజం స్థితమ్,
సంసిద్ధః ప్రేత్యభావాయ స్నేహాదఙ్గదమబ్రవీత్. 19

ప్ర. అ. కాఞ్చనీమ్ =బంగారము వికారమైన, తాం మాలామ్ = ఆ మాలను, దత్త్వా = ఇచ్చి, స్థితమ్ =నిలచియున్న, ఆత్మజం చ =కుమారుని, దృష్ట్వా =చూచి, ప్రేత్యభావాయ =మరణమునకు, సంసిద్ధః =సిద్ధుడై ఉన్న ఆ వాలి, స్నేహాత్ =స్నేహమువలన, అఙ్గదమ్ =అంగదుని గూర్చి, అబ్రవీత్ =పలికెను.

తా. మరణోన్ముఖుడైన ఆ వాలి ఆ బంగారుమాలను సుగ్రీవునకు ఇచ్చి దగ్గర నిలిచియున్న కుమారుడైన అంగదుని చూచి ఆతనితో స్నేహపూర్వకముగా ఇట్లనెను. 19

మూ. దేశకాలౌ భజస్వాద్య క్షమమాణః ప్రియాప్రియే,
సుఖదుఃఖసహః కాలే సుగ్రీవవశగో భవ. 20

ప్ర. అ. అద్య =ఇపుడు, ప్రియాప్రియే =ప్రియమును, అప్రియమును, క్షమమాణః =ఓర్చుకొనుచున్నవాడవై, దేశకాలౌ = దేశకాలములను, భజస్వ = సేవించుము. కాలే =కాలమునందు, సుఖదుఃఖసహః= సుఖదుఃఖములను సహించుచున్నవాడవై, సుగ్రీవవశగః =సుగ్రీవుని వశమును పొందినవాడవు, భవ =అగుము.

తా. నీవు ఇటు పై ప్రియము కలిగినను, అప్రియము కలిగినను ఓర్చుకొనుచు దేశమునకు కాలమునకు అనుగుణముగా ప్రవర్తించుము. ఆ యా సమయములలో కలుగు సుఖదుఃఖములను సహించుచు సుగ్రీవుని వశములో ఉండుము. 20

మూ. యథా హి త్వం మహాబాహో లాలితః సతతం మయా,
న తథా వర్తమానం త్వాం సుగ్రీవో బహుమన్యతే. 21

ప్ర. అ. మహాబాహో = గొప్ప బాహువులు కలవాడా! త్వమ్ =నీవు, సతతమ్ =ఎల్లపుడు, మయా =నాచేత, యథా=ఎట్లు, లాలితః = లాలింప బడినవాడవో, తథా =అట్లు, వర్తమానమ్ =ఉంటున్న, త్వామ్ = నిన్ను, సుగ్రీవః =సుగ్రీవుడు, న బహుమన్యతే = గౌరవించడు.

తా. గొప్ప బాహువులు గల ఓ అంగదుడా! నీవు ఎట్లు ప్రవర్తించినను నేను సర్వదా నిన్ను లాలించుచుంటిని. ఇపుడు నీవు ఆ విధముగా ప్రవర్తించినచో సుగ్రీవుడు ఇష్టపడడు. 21

మూ. వాప్యామిత్రైర్గతం గచ్ఛేర్మా శత్రుభిరరిన్దమ,
భర్తురర్థపరో దాన్తః సుగ్రీవవశగో భవ. 22

ప్ర. అ. అరిన్దమ = ఓ శత్రుసంహారకుడా! అస్య =ఈ సుగ్రీవునియొక్క, అమిత్రైః =మిత్రులు కాని వారితో, గతమ్ =గమనమును, మా గచ్ఛేః = పొందకుము. శత్రుభిః =శత్రువులతో, మా =పొందకుము. భర్తుః = ప్రభువుయొక్క, అర్థపరః = కార్యమునం దాసక్తి కలవాడవై, దాన్తః = ఇంద్రియనిగ్రహము కలవాడవై, సుగ్రీవ వశగః =సుగ్రీవునకు వశుడవై, భవ =ఉండుము.

తా. శత్రుసంహారకుడ వైన ఓ అంగదా ! సుగ్రీవునితో స్నేహములేని ఉదాసీనులతో గాని, ఆతని శత్రువులతో గాని కలిసి తిరగకుము. ప్రభువైన సుగ్రీవుని కార్యమును సాధించుటయందే ఆసక్తి కలవాడవై ఇంద్రియములను నిగ్రహించుకొని ఆతనికి వశుడవై ఉండుము. 22

మూ. న చాపి ప్రణయః కార్యః కర్తవ్యోఽప్రణయశ్చ తే,
ఉభయం హి మహాదోషం తస్మాదన్తరదృగ్భవ. 23

ప్ర. అ. అతిప్రణయః =ఎక్కువ ప్రేమ, తే =నీకు, న కార్యః = చేయదగినది కాదు. అప్రణయశ్చ = ద్వేషము కూడ, న కర్తవ్యః = చేయదగినది కాదు. ఉభయమ్ = ఈ ఉభయము, మహాదోషమ్ = గొప్ప దోషము గలది. తస్మాత్ = ఆ కారణమువలన, అన్తరదృక్ = మధ్యను చూచువాడవు, భవ = అగుము.

తా. నీవు ఎవరి విషయమునందు ఎక్కువ ప్రేమ చూపకూడదు. ఎక్కువ ద్వేషము కూడ చూపకూడదు. ఈ రెండూ చాల చెడ్డవే. అందుచే మధ్య

మార్గదృష్టి కలవాడవు అగుము. 23

మూ. ఇత్యుక్త్వాథ వివృత్తాక్షః శరసమ్పీడితో భృశమ్,
వివృతైర్దశనైర్భీమైర్బభూవోత్క్రాన్తజీవితః. 24

ప్ర. అ. భృశమ్ =మిక్కిలి, శరసమ్పీడితః =బాణముచేత పీడింపబడిన ఆ వాలి, ఇతి =ఇట్లు, ఉక్త్వా = పలికి, అథ = అటు పిమ్మట, వివృత్తాక్షః =తిరిగి పోయిన కండ్లు కలవాడై, వివృతైః =తెరవబడిన, భీమైః =భయంకరమైన, దశనైః =దంతములతో కూడినవాడై, ఉత్క్రాన్తజీవితః = ఎగిరిపోయిన జీవితము కలవాడు, బభూవ = ఆయెను.

తా. బాణము గ్రుచ్చుకొనుటచే చాల బాధపడుచున్న ఆ వాలి ఈ మాటలు చెప్పి కండ్లు తేరవేసి భయంకరమైన దంతములు పైకి కనబడునట్లు నోరు తెరచి మరణించెను. 24

మూ. తతో విచుక్రుశుస్తత్ర వానరా హతయూథపాః,
పరిదేవయమానాస్తే పర్వే ప్లవగసత్తమాః. 25

ప్ర. అ. తతః =అటుపిమ్మట, ప్లవగసత్తమాః =వానరులలో శ్రేష్ఠులైన, పర్వే =సమస్తమైన, తే వానరాః =ఆ వానరులు, హతయూథపాః = చంపబడిన నాయకుడు కలవారై, పరిదేవయమానాః =ఏడ్చుచు, తత్ర = అక్కడ, విచుక్రుశుః =అరచిరి.

తా. తమ గుంపులకు నాయకుడైన ఆ వాలి మరణించగానే వానరులలో శ్రేష్ఠులైన, అక్కడ ఉన్న వానరు లందరు విలపించుచు బిగ్గరగా ఏడ్చిరి. 25

మూ. కిష్కిన్ధా హ్యద్య శూన్యా చ స్వర్గతే వానరేశ్వరే,
ఉద్యానాని చ శూన్యాని పర్వతాః కాననాని చ, 26
హతే ప్లవగశార్దూలే నిష్ప్రభా వానరాః కృతాః.

ప్ర. అ. వానరేశ్వరే=వానరరాజు, స్వర్గతే=స్వర్గమును పొందినవా డగు చుండగా, అద్య=ఇపుడు, కిష్కిన్ధా=కిష్కింధ, శూన్యా హి= శూన్య మైనది కదా! ఉద్యానాని చ=ఉద్యానములు, శూన్యాని=శూన్యమైనవి. పర్వతాః=పర్వత ములు, కాననాని చ=అరణ్యములు, శూన్యములైనవి. ప్లవగశార్దూలే=వానరశ్రేష్ఠుడు, హతే=చంపబడినవా డగుచుండగా, వానరాః=వానరులు, నిష్ప్రభాః=కాంతి లేనివా రుగా, కృతాః= చేయబడినారు.

తా. వానరరాజైన వాలి ఇపుడు మరణించుటతో కిష్కింధానగరము, ఉద్యానములు, పర్వతములు, అరణ్యములు కూడ శూన్యములై పోయినవి. ఈ వానరశ్రేష్ఠుడు మరణించుటచే వానరు లందరు కాంతివిహీనులైనారు. 26

మూ. యస్య వేగేన మహతా కాననాని వనాని చ,
పుష్పౌఘణానుబధ్యన్తే కరిష్యతి తదద్య కః. 27

ప్ర. అ. యస్య=ఎవనియొక్క, మహతా వేగేన=గొప్ప వేగముచేత, కాననాని=మహారణ్యములు, వనాని చ =చిన్న వనములు, పుష్పౌఘణ=పుష్ప సముదాయముచేత, అనుబధ్యన్తే=అనుబద్ధము లగుచుండెడివో, తత్=దానిని, అద్య=ఇప్పుడు, కః=ఎవడు, కరిష్యతి=చేయగలడు.

తా. ఈ వాలి మహావేగముగా వెళ్లుచున్నపుడు పెద్ద అరణ్యములలోను, చిన్న వనములలోను ఉన్న పుష్పములు ఎగిరి ఆతనిని అనుపరించుచుండెడివి. ఇపుడు అట్లు ఎవడు చేయగలడు? 27

మూ. యేన దత్తం మహద్యుద్ధం గన్ధర్వస్య మహాత్మనః, 28
గోలభస్య మహాబాహోర్దశ వర్షాణి పంచ చ,
నైవ రాత్రౌ న దివసే తద్యుద్ధముపశామ్యతి. 29

ప్ర. అ. యేన=ఏ వాలిచేత, మహాత్మనః=మహాత్ముడు, మహాబాహోః= గొప్ప బాహువులు కలవాడు అయిన, గోలభస్య=గోలభుడనే పేరు గల, గన్ధర్వస్య=గంధర్వునకు, దశ=పది, పంచ చ=ఐదు, వర్షాణి=సంవత్సరములను, మహత్=గొప్ప, యుద్ధమ్=యుద్ధము, దత్తమ్=ఇవ్వబడినదో, తత్ యుద్ధమ్= ఆ యుద్ధము, రాత్రౌ=రాత్రియందు, నైవ ఉపశామ్యతి=శాంతించలేదు. దివసే=పగటియందు, న=శాంతించలేదు.

తా. వాలి మహాత్ముడు, గొప్ప బాహువులు గలవాడు అయిన గోలభుడు అను గంధర్వునితో పదునైదు సంవత్సరముల పాటు గొప్ప యుద్ధము చేసెను. రాత్రియందుగాని, పగటియందు గాని ఆ యుద్ధమునకు విరామము లేకుండెను.

మూ. తతస్తు షోడశే వర్షే గోలభో వినిపాతితః,
తం హత్వా దుర్వినీతం తు వాలీ దంష్ట్రాకరాలవాన్. 30
పర్వాఽభయజ్కరోఽస్మాకం కథమేష వినిపాతితః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, షోడశే=పదునాఱవ, వర్షే= సంవత్సరమునందు, గోలభః=గోలభుడు, వినిపాతితః= పడగొట్టబడినాడు. దంష్ట్రాకరాలవాన్=కోరలచేత ఎత్తుపల్లములు గల, వాలీ=వాలి, దుర్వినీతమ్=దుష్టబుద్ధియైన, తమ్=ఆ గోలభుని, హత్వా=చంపి, అస్మాకమ్=మాకు, పర్వాఽభయజ్కరః= అందరినుండి అభయమును ఇచ్చినవాడు అయినాడు. ఏషః=అట్టి (ఈ) వాలి, కథమ్=ఎట్లు, నిపాతితః=పడగొట్టబడినాడు.

తా. పదహారవ సంవత్సరములో ఆ గోలభుడు చంపబడెను. కోరలచే ఎత్తుపల్లములు ఉన్న ఆ వాలి దుర్బుద్ధియైన ఆ గోలభుని చంపి మాకు

అందరినుండి అభయమును ఇచ్చినాడు. అట్టి వాలి ఎట్లు చంపబడినాడో కదా!

మూ. హతే తు వీరే ప్లవగాధిపే తదా
ప్లవఙ్గమాస్తత్ర న శర్మ లేభిరే,
వనేచరాః సింహయుతే మహావనే
యథా హి గావో నిహతే గవాం పతౌ. 31

ప్ర. అ. సింహయుతే=సింహముతో కూడిన, మహావనే=మహావనము నందు, గవామ్=గోవులయొక్క, పతౌ=పతియైన వృషభము, నిహతే= చంపబడిన దగుచుండగా, వనేచరాః=వనములో సంచరించు, గావః= గోవులు, యథా=ఎట్లో అట్లే, తదా=అప్పుడు, వీరే= వీరుడైన, ప్లవగాధిపే=వానరరాజు, హతే=చంపబడిన వా డగుచుండగా, తత్ర=అక్కడ, ప్లవఙ్గమాః=వానరులు, శర్మ= సుఖమును, న లేభిరే=పొందలేదు.

తా. సింహము నివసించు మహారణ్యములో వృషభము చంపివేయబడినపుడు ఆ వనములో సంచరించు గోవులు ఎట్లు సుఖముగా ఉండజాలవో అట్లే వీరుడైన వాలి చంపబడిన పిమ్మట అక్కడ ఉన్న వానరులు సుఖమును పొందలేకపోయిరి.

మూ. తతస్తు తారా వ్యసనార్ణవాప్లుతా
మృతస్య భర్తుర్వదనం సమీక్ష్య సా,
జగామ భూమిం పరిరభ్య వాలినం
మహాద్రుమం ఛిన్నమివాశ్రితా లతా. 32

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కిన్ధాకాణ్డే
ద్వావింశ స్సర్గః.

ప్ర. అ. తతః =అటుపిమ్మట, సా తారా=ఆ తార, వ్యసనా ర్ణవాప్లుతా= దుఃఖసముద్రములో మునిగినదై, మృతస్య=మరణించిన, భర్తుః= భర్తయొక్క, వదనమ్=ముఖమును, సమీక్ష్య=చూచి, ఛిన్నమ్= తెగగొట్టబడిన, మహాద్రుమమ్=మహావృక్షమును, ఆశ్రితా= ఆశ్రయించిన, లతా ఇవ=లత వలె, వాలినమ్=వాలిని, పరిరభ్య= కౌగలించుకొని, భూమిమ్=భూమిని, జగామ=పొందెను.

తా. అటు పిమ్మట ఆ తార దుఃఖసముద్రములో మునిగినదై మరణించిన భర్త ముఖమును చూచుచు, ఛేదింపబడిన మహావృక్షమును అల్లుకొని ఉన్న లత వలె ఆ వాలిని కౌగలించుకొని నేలపై పడెను. 32

"బాలానన్దిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో
ఇరువదిరెండవ సర్గ సమాప్తము.

అథ త్రయోవింశః సర్గః

[తారావిలాపము]

మూ. తతః పముపజిఘ్రన్తీ కపిరాజస్య తన్ముఖమ్,
పతిం లోకశ్రుతా తారా మృతం వచనమబ్రవీత్. 1

ప్ర. అ. తతః=అటుపిమ్మట, లోకశ్రుతా=లోకమునందు ప్రసిద్ధురాలైన, తారా=తార, కపిరాజస్య=వాలియొక్క, తత్ ముఖమ్=ఆ ముఖమును, పము పజిఘ్రన్తీ=వాసనచూచుచున్నదై, మృతమ్= మరణించిన, పతిమ్=భర్తను గూర్చి, వచనమ్=వచనమును, అబ్రవీత్=పలికెను.

తా. లోకములో ప్రసిద్ధురాలైన ఆ తార వానరరాజైన వాలి ముఖమును వాసనచూచుచు మరణించిన ఆ భర్తను గూర్చి యిట్లు పలికెను. 1

మూ. శేషే త్వం విషమే దుఃఖమకృత్వా వచనం మమ,
ఉపలోపచితే వీర! సుదుఃఖే వసుధాతలే. 2

ప్ర. అ. వీర!=ఓ వీరుడా! మమ=నాయొక్క, వచనమ్=వచనమును, అకృత్వా=చేయక, త్వమ్=నీవు, విషమే=సమముగా లేనిది, ఉపలోపచితే=రాళ్లతో వ్యాప్త మైనది, సుదుఃఖే=చాల దుఃఖకరము అయిన, వసుధాతలే= నేలమీద, దుఃఖమ్=దుఃఖము కలుగునట్లుగా, శేషే=శయనించియున్నావు.

తా. ఓ వీరుడా! నేను చెప్పిన మాట వినక నీవు ఎగుడు దిగుడుగా ఉన్న, రాళ్లతో నిండిన, చాల దుఃఖకరమైన నేలపై దుఃఖము కలుగు నట్లుగా పడి యున్నావు. 2

మూ. మత్తః ప్రియతరా నూనం వావరేన్ద్రస్య మహీ తవ,
శేషే హి తాం పరిష్వజ్య మాం చ న ప్రతిభాషసే. 3

ప్ర. అ. వావరేన్ద్రస్య=ఓ వానరరాజా! మహీ=భూమి, తవ=నీకు, మత్తః=నాకంటె, నూనమ్=నిశ్చయముగా, ప్రియతరా= ఎక్కువ ఇష్టమైనది. హి=ఎందుచేతననగా, తామ్=ఆ భూమిని, పరిష్వజ్య=కౌగలించుకొని, శేషే=శయనించియున్నావు. మామ్=నన్ను గూర్చి, న ప్రతిభాషసే చ=మాటలాడుటలేదు.

తా. ఓ వానరరాజా! నీకు భూమియే నాకంటె ఎక్కువ ఇష్టమైనది. ఎందుచేత ననగా నీవు ఆ భూమిని కౌగలించుకొని శయనించి యున్నావు. నాతో మారు మాటాడుటలేదు. 3

మూ. సుగ్రీవస్య వశం ప్రాప్తో విధిరేష భవత్యహో,
సుగ్రీవ ఏవ విక్రాన్తో వీర సాహసికప్రియ. 4

ప్ర. అ. వీర=ఓ వీరుడా! సాహసికప్రియ=సాహసకృత్యములు ప్రియములుగా కలవాడా! సుగ్రీవస్య=సుగ్రీవునకు, వశం ప్రాప్తః= వశమైనావు. సుగ్రీవ ఏవ=సుగ్రీవుడే, విక్రాన్తః= పరాక్రమవంతుడైనాడు. ఏషః=ఇది, విధిః=దైవవిధానము, భవతి= అగుచున్నది. అహో!=ఎంత ఆశ్చర్యము.

తా. సాహసకృత్యములు చేయుటయందు ఆసక్తి గల ఓ వీరుడా! నీవే సుగ్రీవునకు లొంగి పోయినావు. సుగ్రీవుడే అధికపరాక్రమవంతు డైనాడు. ఈ దైవవిధి ఎంత ఆశ్చర్యకరముగా నున్నది. 4

మూ. ఋక్షవానరముఖ్యాస్త్వాం బలినం పర్యుపాసతే,
తేషాం విలపితం కృచ్ఛ్రమజ్గదస్య చ శోచతః, 5
మమ చేమా గిరః శ్రుత్వా కిం త్వం న ప్రతిబుద్ధ్యసే.

ప్ర. అ. ఋక్షవానరముఖ్యాః=భల్లూకములలోను వానరులలోను ప్రధానమైన వారు, బలినమ్=బలవంతుడవైన, త్వామ్=నిన్ను, పర్యుపాసతే= సేవించుచున్నారు. తేషామ్=వారియొక్క, కృచ్ఛ్రమ్=కష్టమైన, విలపితమ్=విలాపమును, శోచతః=దుఃఖించుచున్న, అజ్గదస్య చ=అంగదునియొక్క విలాపమును, మమ=నాయొక్క, ఇమాః= ఈ, గిరః=మాటలను, శ్రుత్వా=విని, త్వమ్=నీవు, కిమ్= ఎందువలన, న ప్రతిబుద్ధ్యసే=మేలుకొనుటలేదు.

తా. భల్లూకనాయకులు, వానరనాయకులు బలవంతుడవైన నిన్ను సేవించుచున్నారు. దుఃఖముతో కూడిన వారి విలాపమును, దుఃఖించుచున్న అంగదుని విలాపమును నేను పలుకుచున్న ఈ మాటలను విని నీవు మేల్కొనుట లేదేమి? 5

మూ. ఇదం తద్వీరశయనం తత్ర శేషే హతో యుధి,
శాయితా నిహతా యత్ర త్వయైవ రిపవః పురా. 6

ప్ర. అ. త్వయైవ=నీచేతనే, పురా=పూర్వము, నిహతాః= చంపబడిన వారై, రిపవః=శత్రువులు, యత్ర=దేనిపై, శాయితాః = శయనింపచేయబడినారో, తత్=ఆ, వీరశయనమ్=వీరశయనము, ఇదమ్ =ఇదే; యుధి=యుద్ధమునందు, హతః=చంపబడినవాడవై, తత్ర=ఆ వీరశయనము నందు, శేషే=శయనించియున్నావు.

తా. నీవు పూర్వము శత్రువులను చంపి వారిని యే వీరశయనము మీద శయనించునట్లు చేసితివో ఆ వీరశయనముమీదనే నీవు ఇప్పుడు చంపబడి శయనించియున్నావు. 6

మూ. విశుద్ధసత్త్వాభిజన ప్రియయుద్ధ మమ ప్రియ,
మామనాథాం విహాయైకాం గతస్త్వమసి మానద. 7

ప్ర. అ. విశుద్ధసత్త్వాభిజన=పరిశుద్ధమైన బలము వంశము గలవాడా! ప్రియయుద్ధ=ఇష్టమైన యుద్ధము గలవాడా! మానద=గౌరవమును రక్షించు వాడా!, మమ ప్రియ=నా ప్రియుడా! త్వమ్=నీవు, అనాథామ్=అనాథురాలనైన, మామ్=నన్ను, ఏకామ్=ఒంటరిగా, విహాయ=విడచి, గతః=వెళ్లిపోయినావు.

తా. పరిశుద్ధమైన బలము, బంధుజనము గలవాడా! ప్రియమైన యుద్ధము గలవాడా! గౌరవమును సంరక్షించు నా ప్రియుడా! అనాథరాలనైన నన్ను ఒంటరిగా విడచి నీవు వెళ్లిపోయినావు. 7

మూ. శూరాయ న ప్రదాతవ్యా కన్యా ఖలు విపశ్చితా,
శూరభార్యాం హతాం పశ్య సద్యో మాం విధవాం కృతామ్. 8

ప్ర. అ. విపశ్చితా=బుద్ధిమంతునిచేత, కన్యా=కన్య, శూరాయ= శూరునకు, న ప్రదాతవ్యా ఖలు=ఇవ్వదగినది కాదు కదా! సద్యః= వెంటనే,(హఠాత్తుగా) విధవాం కృతామ్=భర్త లేనిదానినిగా చేయబడిన, హతామ్=దుఃఖపీడితురాలనైన, శూరభార్యామ్=శూరుని భార్యనైన, మామ్=నన్ను, పశ్య=చూడుము.

తా. బుద్ధిమంతు డెవ్వడూ తన కుమార్తెను శూరునకు ఇవ్వకూడదు. శూరుని భార్యనైన నేను హఠాత్తుగా వైధవ్యమును పొంది ఎట్లు దౌర్భాగ్యవంతురాల నైతినో చూడుము. 8

మూ. అవభగ్నశ్చ మే మానో భగ్నా మే శాశ్వతీ గతిః, 9
అగాధే చ నిమగ్నాస్మి విపులే శోకసాగరే.

ప్ర. అ. మే= నాయొక్క, మానః =అహంకారము, (గౌరవము), అవభగ్నశ్చ =భగ్నమైనది. మే =నాయొక్క, శాశ్వతీ =శాశ్వతమైన, గతిః =గతి, భగ్నా =భగ్నమైనది. అగాధే =అగాధమైన, విపులే =విశాలమైన, శోకసాగరే =శోకసముద్రమునందు, నిమగ్నా =మునిగినదానను, అస్మి =అయి ఉన్నాను.

తా. నా మానము భగ్న మైపోయినది. నా శాశ్వత మైన గతి నిరుద్ధమైనది. నేను ఇపుడు చాల లోతైన విశాలమైన శోకసముద్రములో మునిగి ఉన్నాను. 9

మూ. అశ్మసారమయం నూనమిదం మే హృదయం దృఢమ్, 10
భర్తారం నిహతం దృష్ట్వా యన్నాద్య శతధా కృతమ్.

ప్ర. అ. నిహతమ్ =చంపబడిన, భర్తారమ్ =భర్తను, దృష్ట్వా = చూచి, యత్ =ఏది, అద్య =ఇప్పుడు, శతధా =నూరు ముక్కలుగా, న కృతమ్ = చేయబడలేదో అట్టి, మే =నాయొక్క, దృఢమ్ = దృఢమైన, ఇదం హృదయమ్ =

ఈ హృదయము, అశ్మసారమయమ్ = లోహవికారమైనది. నూనమ్ =నిశ్చయము.

తా. దృఢమైన ఈ నా హృదయము లోహముతో చేయబడినది నిజము. అందుచేతనే యిది మరణించి యున్న భర్తను చూచిన తరువాత కూడ నూరు ముక్కలుగా బ్రద్దలై పోలేదు. 10

మూ. సుహృచ్చైవ చ భర్తా చ ప్రకృత్యా చ మమ ప్రియః,
ప్రహారే చ పరాక్రాన్తః శూరః పఞ్చత్వమాగతః. 11

ప్ర. అ. మమ =నాకు, ప్రకృత్యా = స్వభావముచేత, ప్రియః = ప్రియుడవు, సుహృచ్చైవ = మంచి హృదయము కలవాడవు, భర్తా చ =భర్తవు, ప్రహారే = యుద్ధమునందు, పరాక్రాన్తః = పరాక్రమవంతుడవైన, శూరః =శూరుడవు అయిన నీవు, పఞ్చత్వమ్ = మరణమును, ఆగతః = పొందినావు.

తా. నీవు నా భర్తవు. మంచి హృదయము గలవాడవు. స్వభావముచేతనే ప్రియుడవు. యుద్ధములలో పరాక్రమమును చూపించు శూరుడవు. అట్టి నీవు మరణమును పొందినావు. 11

మూ. పతిహీనా తు యా నారీ కామం భవతు పుత్రిణీ,
ధనధాన్యసమృద్ధాఽపి విధవేత్యుచ్యతే బుధైః. 12

ప్ర. అ. యా నారీ =ఏ స్త్రీ, పతిహీనా = భర్త లేనిదో ఆమె , పుత్రిణీ = పుత్రవంతురాలు, భవతు కామమ్ = అయిఉండు గాక! ధనధాన్యసమృద్ధాఽపి = ధనధాన్యములతో సమృద్ధురా లైనా, బుధైః = పండితులచే, విధవేతి = విధవ యని, ఉచ్యతే =చెప్పబడును.

తా. భర్త లేని స్త్రీ ఎంత మంది పుత్రు లున్నను, ధనధాన్యసమృద్ధి కలది యైనను ఆమెను పండితులు విధవ యనియే అందురు. 12

మూ. స్వగాత్రప్రభవే వీర శేషే రుధిరమణ్డలే,
కృమిరాగపరిస్తోమే స్వకీయే శయనే యథా. 13

ప్ర. అ. వీర!= ఓ వీరుడా! స్వగాత్రప్రభవే = నీ గాత్రమునుండి పుట్టిన, రుధిరమణ్డలే = రక్తమండలము మీద, కృమిరాగపరిస్తోమే = ఇంద్రగోపకృమి యొక్క రంగు వంటి రంగు గల ఆస్తరణము గల, స్వకీయే = నీ సంబంధమైన, శయనే యథా = శయనముమీద వలె, శేషే =శయనించి యున్నావు.

తా. ఓ వీరుడా! నీ శరీరమునుండి స్రవించిన రక్తమండలముమీద, ఇంద్రగోపమను కృమి వలె ఎఱ్ఱ నైన ఆస్తరణము గల నీ శయనము మీద శయనించి నట్లు శయనించి యున్నావు. 13

మూ. రేణుశోణితసంవీతం గాత్రం తవ సమన్తతః,
పరిరబ్ధుం న శక్నోమి భుజాభ్యాం ప్లవగర్షభ! 14

ప్ర. అ. ప్లవగర్షభ =ఓ వానరశ్రేష్ఠుడా! సమన్తతః = నలు వైపుల, రేణుశోణితసంవీతమ్ = పరాగముచేత, రక్తము చేత కప్పబడిన, తవ గాత్రమ్ = నీ శరీరమును, భుజాభ్యామ్ = భుజములతో, పరిరబ్ధుమ్ = కౌగలించుకొనుటకు, న శక్నోమి = సమర్థురాలను కాను.

తా. ఓ వానరశ్రేష్ఠుడా! నీ శరీర మంతా పరాగముతోను రక్తముతోను కప్పబడియున్నది. దీనిని నా భుజములతో కౌగలించుకొనలేక పోవుచున్నాను. 14

మూ. కృతకృత్యోఽద్య సుగ్రీవో వైరేఽస్మిన్నతిదారుణే,
యస్య రామవిముక్తేన హృతమేకేషుణా భయమ్. 15

ప్ర.అ. అతిదారుణే = చాల భయంకర మైన, అస్మిన్ వైరే = ఈ వైరమునందు, సుగ్రీవః =సుగ్రీవుడు, అద్య = ఇప్పుడు, కృతకృత్యః = కృతకృత్యుడైనాడు; యస్య = ఎవనియొక్క, భయమ్ = భయము, రామవిముక్తేన = రామునిచే విడవబడిన, ఏకేషుణా = ఒక బాణముచేత, హృతమ్ = హరింపబడినదో.

తా. అతి భయంకరమైన ఈ వైరములో సుగ్రీవు డిప్పుడు కృతకృత్యు డైనాడు. ఎందుచేత ననగా రాముడు విడచిన ఒక్క బాణము ఆతని భయమును తొలగించినది. 15

మూ. శరేణ హృది లగ్నేన గాత్రసంస్పర్శనే తవ,
వార్యామి త్వాం నిరీక్షన్తీ త్వయి పఞ్చత్వమాగతే. 16

ప్ర. అ. త్వయి = నీవు, పఞ్చత్వమ్ = మరణమును, ఆగతే = పొందిన వాడవగుచుండగా, త్వామ్ =నిన్ను, నిరీక్షన్తీ = చూచుచున్న నేను, తవ = నీయొక్క, హృది =హృదయమునందు, లగ్నేన = లగ్నమైన, శరేణ = బాణముచేత, గాత్రసంస్పర్శనే = శరీరమును స్పృశించుటయందు, వార్యామి = నివారింపబడు చున్నాను.

తా. మరణించిన నిన్ను చూచుచున్న నేను నీ హృదయమునందు బాణము గ్రుచ్చుకొని యుండుటచే నీ శరీరమును స్పృశించలే కున్నాను. 16

మూ. ఉద్బబర్హ శరం నీలస్తస్య గాత్రగతం తదా,
గిరిగహ్వారసంలీనం దీప్తమాశీవిషం యథా. 17

ప్ర. అ. తదా =అపుడు, నీలః = నీలుడు, తస్య =ఆతనియొక్క, గాత్రగతమ్= శరీరములో ఉన్న, శరమ్ =బాణమును, గిరిగహ్వారసంలీనమ్ =

పర్వతగుహయందు అణిగిన, దీప్తమ్= ప్రకాశించుచున్న, ఆశీవిషం యథా = సర్పమును వలె, ఉద్బబర్హ = పైకిలాగెను.

తా. అపుడు నీలుడు వాలి శరీరములో ఉన్న ఆ బాణమును పర్వత గుహలో అణిగియున్న ప్రకాశించుచున్న సర్పమును వలె పైకి లాగెను. 17

మూ. తస్య నిష్కృష్యమాణస్య బాణస్యాపి బభౌ ద్యుతిః,
అస్తమస్తకసంరుద్ధో రశ్మిర్దినకరాదివ. 18

ప్ర. అ. నిష్కృష్యమాణస్య =పైకి లాగబడుచున్న, తస్య =ఆ, బాణస్య = బాణముయొక్క, ద్యుతిః =కాంతి, దినకరాత్ =సూర్యుని నుండి లాగబడుచున్న, అస్తమస్తకసంరుద్ధః = అస్తాద్రి శిఖరమునందు నిరుద్ధమైన, రశ్మిః ఇవ =కిరణము వలె , బభౌ = ప్రకాశించెను.

తా. వాలి శరీరమునుండి లాగబడుచున్న ఆ బాణము అస్తాద్రిశిఖరమునందు నిరుద్ధమై సూర్యుని నుండి పైకి లాగబడుచున్న కిరణము వలె ప్రకాశించెను. 18

మూ. పేతుః క్షతజధారాస్తు వ్రణేభ్యస్తస్య సర్వశః,
తామ్రగైరికసమ్పృక్తా ధారా ఇవ ధరాధరాత్. 19

ప్ర.అ. తస్య = అతనియొక్క , వ్రణేభ్యః = గాయములనుండి, క్షతజ ధారాః =రక్తధారలు, ధరాధరాత్ = పర్వతమునుండి, తామ్రగైరికసమ్పృక్తాః =ఎఱ్ఱని గైరికధాతువులతో కలిసిన, ధారాః ఇవ = జలధారలు వలె, సర్వశః =అన్ని వైపుల, పేతుః =పడినవి.

తా. ఆ వాలి గాయములనుండి రక్తధారలు పర్వతమునుండి ఎర్రని గైరిక ధాతువులతో కలసిన జలధారల వలె అన్ని వైపుల పడెను. 19

మూ. అవకీర్ణం విమార్జన్తీ భర్తారం రణరేణునా,
అశ్రైర్నయనజైః శూరం పిషేచాస్త్రసమాహతమ్. 20

ప్ర. అ.రణరేణునా= యుద్ధపరాగముచేత, అవకీర్ణమ్ = వ్యాపింపబడిన, భర్తారమ్ = భర్తను, విమార్జన్తీ = తుడుచుచున్నదై, అస్త్రసమాహతమ్ =అస్త్రముచేత కొట్టబడిన , శూరమ్ = ఆ శూరుణ్ణి, నయనజైః =నేత్రముల నుండి పుట్టిన, అశ్రైః = కన్నీళ్లతో, పిషేచ = తడిపెను.

తా. ఆ తార రణభూమిపరాగముచే కప్పబడిన ఆ భర్త శరీరమును తుడుచుచు బాణముచే చంపబడిన ఆ శూరుని కన్నీళ్లతో తడిపెను. 20

మూ. రుధిరోక్షితసర్వాఙ్గం దృష్ట్వా వినిహతం పతిమ్,
ఉవాచ తారా పిఙ్గాక్షం పుత్రమఙ్గదమఙ్గనా. 21

ప్ర. అ. అఙ్గనా = వాలియొక్క స్త్రీయైన, తారా = తార, వినిహతమ్ =

చంపబడిన, రుధిరోక్షితసర్వాఙ్గమ్ = రక్తముచేత తడపబడిన సమస్త దేహముగల, పతిమ్ = భర్తను, దృష్ట్వా = చూచి, పుత్రమ్ = పుత్రుడైన, పిఙ్గాక్షమ్ =పచ్చని నేత్రములు గల, అఙ్గదమ్ = అంగదుని గూర్చి, ఉవాచ = పలికెను.

తా. వాలి, భార్యయైన తార రక్తముతో తడిసిన దేహముతో మరణించి పడియున్న భర్తను చూచి కుమారుడైన అంగదునితో ఇట్లు పలికెను. 21

మూ. అవస్థాం పశ్చిమాం పశ్య పితుః పుత్ర సుదారుణామ్,
సమ్ప్రసక్తస్య వైరస్య గతోఽన్తః పాపకర్మణామ్. 22

ప్ర.అ. పుత్ర!= ఓ పుత్రుడా! పితుః =తండ్రియొక్క, సుదారుణామ్ = చాల దారుణమైన, పశ్చిమామ్ = చివరిదైన, అవస్థామ్ = అవస్థను, పశ్య =చూడుము. పాపకర్మణా = పాపకర్మ చేత, సమ్ప్రసక్తస్య = ఏర్పడిన, వైరస్య = వైరముయొక్క, అన్తః = అంతము, గతః = పొందబడినది.

తా. ఓ కుమారుడా! చాల దారుణమైన నీ తండ్రి అంత్యావస్థను చూడుము. పూర్వజన్మకృతమైన పాపముచే ఏర్పడిన వైరము ఇపుడు అంత మైనది.

మూ. బాలసూర్యోజ్జ్వలతనుం ప్రయాతం యమసాదనమ్,
అభివాదయ రాజానం పితరం పుత్ర మానదమ్. 23

ప్ర. అ. పుత్ర! = ఓ పుత్రుడా! బాలసూర్యోజ్జ్వలతనుమ్ = బాలసూర్యుడి వలె ప్రకాశించుచున్న శరీరము కలవాడు, యమసాదనమ్ = యమలోకమును గూర్చి, ప్రయాతమ్ = వెళ్ళినవాడు, రాజానమ్ = రాజు, మానదమ్ =గౌరవమును రక్షించువాడు అయిన , పితరమ్ = తండ్రిని, అభివాదయ = నమస్కరించుము.

తా. ఓ పుత్రుడా! బాలసూర్యుని వలె ప్రకాశించుచున్న శరీరము కలవాడు, రాజు, గౌరవమును రక్షించువాడు అయిన మరణించిన నీ తండ్రికి నమస్కారము చేయుము. 23

మూ. ఏవముక్తః సముత్థాయ జగ్రాహ చరణౌ పితుః ,
భుజాభ్యాం పీనవృత్తాభ్యామఙ్గదోఽ హమితి బ్రువన్. 24

ప్ర. అ. ఏవమ్=ఈ విధముగా, ఉక్తః=పలుకబడిన ఆ అంగదుడు, సముత్థాయ=లేచి, అహమ్=నేను, అఙ్గదః=అంగదుడను, ఇతి= అని, బ్రువన్ =పలుకుచు, పీనవృత్తాభ్యామ్=బలిసి గుండ్రముగా ఉన్న, భుజాభ్యామ్=భుజములతో, పితుః=తండ్రియొక్క, చరణౌ=పాదములను, జగ్రాహ=గ్రహించెను.

తా. అంగదుడు ఆ మాటలు విని లేచి నేను అంగదుడను; నమస్కరించుచున్నాను అని పలుకుచు బలిసి గుండ్రముగా ఉన్న భుజములతో తండ్రి పాదములు పట్టుకొనెను. 24

మూ. అభివాదయమానం త్వా మజ్గదం త్వం యథా పురా,
దీర్ఘాయుర్భవ పుత్రేతి కిమర్థం నాభిభాషసే. 25

ప్ర. అ. త్వామ్=నిన్ను, అభివాదయమానమ్=నమస్కరించుచున్న, అజ్గదమ్=అంగదుని, త్వమ్=నీవు, పుత్ర!=కుమారుడా! దీర్ఘాయుఃదీర్ఘాయుర్దాయవంతుడవు, భవ=అగుము. ఇతి=అని, కిమర్థం= ఎందుకు, యథా పురా=పూర్వమునందువలె, నాభిభాషసే=పలుకుట లేదు. (తార ఇట్లు పలికెను.)

తా. నీకు నమస్కరించుచున్న అంగదుని 'పుత్రుడా! దీర్ఘాయుర్దాయవంతుడవు కమ్ము.' అని పూర్వమునందు వలె ఎందుచేత ఆశీర్వదించుట లేదు? 25

మూ. అహం పుత్రసహాయా త్వాముపాసే గతచేతనమ్,
సింహేన పాతితం సద్యో గౌః సవత్సేవ గోవృషమ్. 26

ప్ర. అ. సద్యఃఅపుడే, సింహేన=సింహముచేత, పాతితమ్= పడగొట్టబడిన, గోవృషమ్=వృషభమును, సవత్సా=లేగదూడతో కూడిన, గౌఃఇవ=ఆవు వలె, పుత్రసహాయా=పుత్రుడుసహాయుడుగా గల, అహమ్= నేను, గతచేతనమ్=పోయిన చైతన్యము గల, త్వామ్=, నిన్ను (నీకు) ఉపాసే=దగ్గర కూర్చొని యున్నాను.

తా. అపుడే సింహముచే పడగొట్టబడిన ఆబోతు సమీపమున లేగదూడతో గూడిన ఆవు ఉన్నట్లు పుత్రునితో కూడ నేను మరణించియున్న నీ సమీపమున కూర్చొని యున్నాను. 26

మూ. ఇష్ట్వా సజ్గ్రామయజ్ఞేన రామప్రహరణాహ్వసా,
తస్మిన్నవభృథే స్నాతః కథం పత్న్యా మయా వినా. 27

ప్ర. అ. సజ్గ్రామయజ్ఞేన ఇష్ట్వా=యుద్ధ మనే యజ్ఞము చేసి, పత్న్యా= భార్య నైన, మయా వినా=నేను లేకుండగా, రామప్రహరణాహ్వసా=రాముని ఆయుధ మనే ఉదకముతో, తస్మిన్=ఆ, అవభృథే=అవభృథమునందు, కథమ్= ఎట్లు, స్నాతఃస్నానము చేసినావు?

తా. యుద్ధ మనే యజ్ఞము చేసి నీవు భార్య నైన నేను లేకుండగా రాముని ఆయుధ మనే ఉదకముతో అవభృథస్నానము (యజ్ఞము పూర్తియైన తరువాత చేసే స్నానము) ఎట్లు చేసినావు? 27

మూ. యా దత్తా దేవరాజేన తవ తుష్టేన పంయుగే,
శాతకౌమ్భీం ప్రియాం మాలాం తాం తే పశ్యామి నేహ కిమ్. 28

ప్ర. అ.సంయుగే=యుద్ధమునందు, తుష్టేన=సంతోషించిన, దేవరాజేన= దేవేంద్రునిచేత, యా=ఏది, తవ=నీకు, దత్తా=ఇవ్వబడినదో, తామ్=అట్టి, శాతకౌ

మీఢ్వమ్=బంగారము వికారమైన, తే ప్రియామ్=నీకు ఇష్టమైన, మాలామ్=మాలను, ఇహ=ఇక్కడ, కిమ్=ఎందువలన, న పశ్యామి= చూచుటలేదు?

తా. యుద్ధములో సంతోషించి దేవేంద్రుడు నీ కిచ్చిన నీకు చాలా ప్రియమైన ఆ బంగారు మాల ఇక్కడ కనబడుట లేదేమి? 28

మూ. రాజ్యశ్రీర్న జహాతి త్వాం గతాసుమపి మానద,
సూర్యస్యావర్తమానస్య శైలరాజమివ ప్రభా. 29

ప్ర. అ. మానద=గౌరవము ఇచ్చువాడా! శైలరాజమ్=మేరుపర్వతమును, ఆవర్తమానస్య=ప్రదక్షణము చేయుచున్న, సూర్యస్య=సూర్యునియొక్క, ప్రభా ఇవ=కాంతి వలె, రాజ్యశ్రీఃరాజ్యశోభ, గతాసుమ్ అపి= మరణించినవాడవైనను, త్వామ్=నిన్ను, న జహాతి=విడుచుటలేదు.

తా. గౌరవమును సంరక్షించువాడా! మేరుపర్వతమునకు ప్రదక్షిణము చేయు సూర్యుని ఆతని కాంతి విడువ నట్లు నీవు మరణించినను రాజ్యలక్ష్మి నిన్ను విడుచుటలేదు. 29

మూ. న మే వచః పథ్యమిదం త్వయా కృతం
న చాస్మి శక్తా హి నివారణే తవ,
హతా సపుత్రాఽస్మి హతేన సంయుగే
సహ త్వయా శ్రీర్విజహాతి మామపి. 30

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే కిష్కింధాకాణ్డే
త్రయోవింశః సర్గః.

ప్ర. అ. త్వయా=నీచేత, మే=నాయొక్క, పథ్యమ్=హితమైన, ఇదం వచఃఈ వచనము, న కృతమ్=చేయబడలేదు. తవ= నీయొక్క, నివారణే=నివారణమునందు, శక్తా=సమర్థురాలను, న అస్మి చ హి=కాలేకపోతిని గదా!సంయుగే=యుద్ధమునందు, హతేన=చంపబడిన నీచేత, సపుత్రా=పుత్రునితో కూడిన నేను కూడ, హతాస్మి= చంపబడితిని, శ్రీఃలక్ష్మి, త్వయా సహ=నీతో కూడ, మామపి=నన్ను కూడ, విజహాతి=విడిచిపెట్టుచున్నది.

తా. నేను చెప్పిన హితమైన మాటలను నీవు వినలేదు. నేను అపుడు నిన్ను నివారింపజాలక పోయితిని. యుద్ధములో నీవు చంపబడుటచే పుత్రునితో సహ నేను కూడ చంపబడినదాన్నైతిని. నీతోపాటు నన్ను కూడ లక్ష్మి విడిచిపెట్టివేయుచున్నది. 30

"బాలానందిని"యను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో
ఇరువది మూడవ సర్గ సమాప్తము.

అథ చతుర్వింశః సర్గః

[శోకపీడితుడైన సుగ్రీవుడు ప్రాణములు విడుచుటకు రాముని అనుమతిని కోరుట. నన్ను కూడ చంపివేయ మని తార రాముని ప్రార్థించుట. రాముడు ఆమెకు బోధించుట.]

మూ. తామాశు వేగేన దురాపదేన
త్వభిప్లుతాం శోకమహార్ణవేన,
పశ్యంస్తదా వాల్యనుజస్తరస్వీ
భ్రాతుర్వధేనాప్రతిమేన తేపే. 1

ప్ర.అ.దురాపదేన = సహింప శక్యము గాని, శోకమహార్ణవేన=శోకమహా సముద్రముచే, వేగేన = వేగముతో, ఆశు= శీఘ్రముగా , అభిప్లుతామ్ = ముంచివేయబడిన, తామ్ =ఆమెను, పశ్యన్ = చూచుచు, తదా =అపుడు, తరస్వీ = బలవంతుడైన, వాల్యనుజః =వాలియొక్క తమ్ముడు, అప్రతిమేన = సాటి లేని , భ్రాతుః వధేన =సోదరుని వధచేత, తేపే =దుఃఖించెను.

తా. సహింప శక్యము గాని మహావేగము గల దుఃఖసముద్రములో మునిగిన ఆ తారను చూచి బలశాలియైన సుగ్రీవుడు సాటి లేని సోదరవధకు చాల దుఃఖించెను. 1

మూ. స బాష్పపూర్ణేన ముఖేన పశ్యన్
క్షణేన విర్విణ్ణమనా మనస్వీ,
జగామ రామస్య శనైస్సమీపం
భృత్యైర్వృతః సంపరిదూయమానః. 2

ప్ర. అ. బాష్పపూర్ణేన = కన్నీటితో నిండిన, ముఖేన =ముఖముతో, క్షణేన = క్షణకాలము, పశ్యన్ = చూచుచున్నవాడై, నిర్విణ్ణమనాః = దుఃఖమును పొందిన మనస్సు గల, మనస్వీ = ఉత్తమ మైన మనస్సు గల, సః = ఆ సుగ్రీవుడు, సంపరిదూయమానః = దుఃఖించుచు, భృత్యైః = భృత్యులతో, వృతః = కూడిన వాడై, శనైః =మెల్లగా, రామస్య = రామునియొక్క, సమీపమ్ = సమీపమును, జగామ = వెళ్లెను.

తా. ఉత్తమమైన మనస్సు గల ఆ సుగ్రీవుడు కన్నీటితో నిండిన ముఖముతో క్షణకాలము చూచి, మనస్సు దిగులు చెందగా, దుఃఖించుచు భృత్యులతో కలిసి మెల్లగా రామునివద్దకు వెళ్లెను. 2

మూ. స తం సమాసాద్య గృహీతచాప
ముదాత్తమాశీవిషతుల్యబాణమ్,
యశస్వినం లక్షణలక్షితాఙ్గ
మవస్థితం రాఘవ మిత్యువాచ. 3

ప్ర. అ. సః = అతడు, గృహీతచాపమ్ = గ్రహింపబడిన ధనుస్సు గలవాడు, ఉదాత్తమ్ = ఉత్తముడు, ఆశీవిషతుల్యబాణమ్ = సర్పములతో సమానమైన బాణములు గలవాడు, యశస్వినమ్ = కీర్తి గలవాడు, లక్షణలక్షితాఙ్గమ్ = ఉత్తమలక్షణములతో కూడిన శరీరము కలవాడు, అవస్థితమ్ =అక్కడ నిలిచి ఉన్నవాడు అయిన, తం రాఘవమ్ =ఆ రామున్ని , సమాసాద్య = సమీపించి, ఇతి =ఇట్లు, ఉవాచ = పలికెను.

తా. చాల ఉదాత్తుడైన రాముడు ధనుస్సును, సర్పములతో సమానములైన బాణములను ధరించి నిలిచి యుండెను. యశశ్శాలి, ఉత్తమలక్షణములతో కూడిన శరీరముగలవాడు అయిన ఆ రాముని సమీపించి సుగ్రీవు డిట్లు పలికెను. 3

మూ. యథా ప్రతిజ్ఞాతమిదం నరేన్ద్రై
కృతం త్వయా దృష్టఫలం చ కర్మ,
మమాద్య భోగేషు నరేన్ద్రసూనో
మనో నివృత్తం హతజీవితేన. 4

ప్ర. అ. నరేన్ద్ర! = ఓ రాజా! త్వయా = నీచేత, యథా =ఎట్లు, ప్రతిజ్ఞాతమ్ = ప్రతిజ్ఞ చేయబడినదో అట్లు, ఇదమ్ = ఈ, దృష్టఫలమ్ = చూడబడిన ఫలము గల, కర్మ = పని, కృతమ్ =చేయబడినది. నరేన్ద్రసూనో = ఓ రాజకుమారా! హతజీవితేన = కొట్టబడిన జీవితముచేత, అద్య = ఇపుడు, మమ=నాయొక్క, మనః = మనస్సు, భోగేషు = భోగములయందు, నివృత్తమ్ = మరలినది.

తా. ఓ రాజా! నీవు ప్రతిజ్ఞ చేసిన విధముగా ఫలము ప్రత్యక్షముగా కనబడునట్లు చేయవలసిన పని చేసితివి. కాని నా జీవితము భగ్నమై పోవుటచే ఇపుడు నా మనస్సు భోగములనుండి మరలిపోయినది. 4

మూ. అస్యాం మహిష్యాం తు భృశం రుదత్యాం
పురేఽతి విక్రోశతి దుఃఖతప్తే,
హతే వృపే సంశయితేఽఙ్గదే చ
న రామ రాజ్యే రమతే మనో మే. 5

ప్ర. అ. రామ! =ఓ రామా! అస్యామ్ = ఈ, మహిష్యామ్ = పట్టపురాణి, భృశమ్ = మిక్కిలి, రుదత్యామ్ = ఏడ్చుచుండగా, దుఃఖతప్తే

=దుఃఖముచే పీడింపబడిన, పురే = పట్టణము, అతివిక్రోశతి = ఎక్కువగా ఏడ్చుచుండగా, నృపే = రాజు, హతే =చంపబడినవా డగుచుండగా, అఙ్గదే చ =అంగదుడు, సంశయితే = సంశయింపదగిన స్థితిలో ఉండగా, మే = నాయొక్క, మనః =మనస్సు, రాజ్యే = రాజ్యమునందు, న రమతే = ఆనందించుటలేదు.

తా. ఓ రామా! రాజైన వాలి మరణించినాడు. పట్టపురాణియైన ఈ తార ఎక్కువగా ఏడ్చుచున్నది. నగరమంతా దుఃఖముచేత పీడింపబడి అధికముగా ఏడ్చుచున్నది. అంగదుని స్థితి సంశయాస్పదముగా నున్నది. అందుచేత నా మనస్సునకు రాజ్యము మీద ఆసక్తి లేదు. 5

మూ. క్రోధాదమర్షాదతివిప్రధర్షా
ద్భ్రాతుర్వధో మేఽనుమతః పురస్తాత్,
హతే త్వదానీం హరియూథపేఽస్మిన్
సుతీక్ష్ణమిక్ష్వాకువర ప్రతప్స్యే. 6

ప్ర.అ. పురస్తాత్ = ముందుగా, క్రోధాత్ = కోపమువలన, అమర్షాత్ = సహించకపోవుటవలన, అతివిప్రధర్షాత్ = అధికమైన అవమానమువలన, భ్రాతుః = సోదరునియొక్క, వధః = వధ, మే = నాకు, అనుమతః = ఇష్టమైనది. ఇక్ష్వాకువర = ఇక్ష్వాకువంశీయులలో శ్రేష్ఠుడా! ఇదానీమ్ =ఇపుడు, అస్మిన్ = ఈ, హరియూథపే =వానరనాయకుడు, హతే = చంపబడినవా డగుచుండగా, సుతీక్ష్ణమ్= అత్యధికముగా , ప్రతప్స్యే = దుఃఖము పొందగలను.

తా. రామా! పూర్వము ఇతడు నన్ను ఎక్కువ అవమానించుటచే కలిగిన కోపమువలనను, అమర్షమువలనను ఈ నా సోదరుని చంపవలె నని కోరుకొంటిని. కాని ఇపుడు ఈ వానరనాయకుడు మరణించిన పిమ్మట చాల దుఃఖించుచున్నాను. 6

మూ. శ్రేయోఽద్య మన్యే మమ శైలయూథ్యే
తస్మిన్ హి వాసశ్చిరమృష్యమూకే,
యథా తథా వర్తయతః స్వవృత్త్యా
నేమం నిహత్య త్రిదివస్య లాభః. 7

ప్ర. అ. అద్య =ఇపుడు, స్వవృత్త్యా = నా వృత్తిచేత, యథా తథా = ఏదో విధముగా, వర్తయతః = జీవనము గడుపుచున్న, మమ = నాకు, తస్మిన్ = ఆ, శైలయూథ్యే = పర్వతశ్రేష్ఠమైన, ఋష్యమూకే = ఋష్యమూక పర్వతమునందు, చిరమ్ = చిరకాలము, వాసః =నివాసము, శ్రేయః = మంచిది అని, మన్యే =తలచుచున్నాను. ఇమమ్ = ఈతనిని, నిహత్య = చంపి, త్రిదివస్య = స్వర్గముయొక్క, లాభః =లాభముకూడ, న= మంచిది కాదు.

తా. ఏదో విధముగా జీవనము గడుపుచు పర్వతములలో శ్రేష్ఠమైన ఈ ఋష్యమూకపర్వతమునందు నివసించుటయే మంచిదని ఇపుడు నే ననుకొనుచున్నాను. ఈతనిని చంపి స్వర్గములో నివసించుట కూడ మంచిది కాదు. 7

మూ. వ త్వా జిఘాంసామి చరేతి యన్మా
మయం మహాత్మా మతిమానువాచ,
తస్యేవ తద్రామ వచోఽనురూప
మిదం వచః కర్మ చ మే ఽనురూపమ్. 8

ప్ర. అ. రామ! =ఓ రామా! మహాత్మా =మహాత్ముడు, మతిమాన్ = బుద్ధిమంతుడు అయిన, అయమ్ = ఈ వాలి, త్వా =నిన్ను, న జిఘాంసామి = చంప నిచ్ఛయించను, చర = స్వేచ్ఛగా తిరుగుము, ఇతి = అని, యత్ =ఏ వాక్యమును, మామ్ = నన్ను గూర్చి, ఉవాచ = పలికెనో, తత్ వచః =ఆ వచనము, తస్యైవ =అతనికే, అనురూపమ్=తగినది. ఇదమ్=ఈ, వచః =వచనము, కర్మ చ = పని, మే= నాకు, అనురూపమ్ = తగినది.

తా. రామా! మహాత్ముడు, బుద్ధిమంతుడు అయిన ఆ వాలి "నిన్ను చంపవలె నని నాకు కోరిక లేదు; స్వేచ్ఛగా తిరుగుము" అని నాతో పలికి విడిచిపెట్టిడివాడు. అట్లు పలుకుట అతనికే తగి యుండెను. ఇట్లు మాటలాడుట ఈ విధముగా చేయుట నాకు తగి ఉన్నది. 8

మూ. భ్రాతా కథం నామ మహాగుణస్య
భ్రాతుర్వధం రామ విరోచయేత,
రాజ్యస్య దుఃఖస్య చ వీర సారం
విచిన్తయన్ కామపురస్కృతోఽపి. 9

ప్ర. అ. రామ! = ఓ రామా! వీర! =ఓ వీరుడా! కామపురస్కృతోఽపి =కామముచేత పురస్కృతుడైనను, (కోరికతో కూడినవాడైనను), భ్రాతా = సోదరుడు, రాజ్యస్య = రాజ్యముయొక్క, దుఃఖస్య చ = దుఃఖముయొక్క, సారమ్ = సారమును, విచిన్తయన్=ఆలోచించుచు, మహాగుణస్య=గొప్ప గుణములు గల, భ్రాతుః =సోదరునియొక్క, వధమ్ =వధను, కథమ్ నామ =ఎట్లు, విరోచయేత =ఇష్టపడును?

తా. మహావీరుడ వైన రామా! రాజ్యాదులందు ఎంత కోరిక ఉన్న వాడైనను, సోదరుడు రాజ్యమునకు , తరువాత కలుగు దుఃఖమునకు ఉన్న బలా బలములను తెలిసికొన్నచో గొప్ప గుణములు గల సోదరుని వధకు ఇష్టపడునా!

మూ. వధో హి మే మతో నాసీత్స్వమాహాత్మ్యవ్యతిక్రమాత్,
మమాసీద్బుద్ధిదౌరాత్మ్యాత్ ప్రాణహారీ వ్యతిక్రమః. 10

ప్ర. అ. స్వమాహాత్మ్యవ్యతిక్రమాత్ =తన మాహాత్మ్యమును అతిక్రమించ కపోవుటవలన, మే వధః =నా వధ, మతః = ఆతనికి ఇష్టమైనది, నాసీత్ = కాలేదు. మమ =నాయొక్క, బుద్ధిదౌరాత్మ్యాత్ = బుద్ధియొక్క చెడ్డతనమువలన, ప్రాణహారీ =ప్రాణములను హరించు, వ్యతిక్రమః = మర్యాదోల్లంఘనము, ఆసీత్ =అయినది.

తా. వాలి తన మాహాత్మ్యమునకు అనుగుణముగా నన్ను చంపుటకు ఇష్టపడలేదు. కాని నేను నా బుద్ధి వికటించుటవలన అతని ప్రాణములను తీసి మర్యాదను అతిక్రమించితిని. 10

మూ. ద్రుమశాఖావభగ్నోఽహం ముహూర్తం పరినిష్టనన్,
సాన్త్వయిత్వా త్వనేనోక్తో న పునః కర్తుమర్హసి. 11

ప్ర. అ. ద్రుమశాఖావభగ్నః =వృక్షశాఖచేత కొట్టబడిన, ముహూర్తమ్ = క్షణకాలము, పరినిష్టనన్ = అరుచుచున్న,అహమ్ =నేను, అనేన =ఇతనిచేత, సాన్త్వయిత్వా =ఓదార్చి, పునఃమరల, కర్తుమ్ =ఇట్లు చేయుటకు, న అర్హసి = తగవు అని, ఉక్తః =పలుకబడితిని.

తా. వాలి నన్ను చెట్టుకొమ్మతో కొట్టినపుడు నేను దీనముగా అరచుచుండగా అతడు నన్ను ఓదార్చి "మరల ఎన్నడు ఇట్లు చేయకుము" అని అనుచుండెడివాడు.

మూ. భ్రాతృత్వమార్యభావశ్చ ధర్మశ్చానేన రక్షితః,
మయా క్రోధశ్చ కామశ్చ కపిత్వం చ ప్రదర్శితమ్. 12

ప్ర. అ. అనేన = ఇతనిచేత, భ్రాతృత్వమ్ = సోదరత్వము, ఆర్యభావశ్చ =పూజ్యత్వము, ధర్మశ్చ =ధర్మము, రక్షితః =రక్షింపబడినది. మయా =నాచేత, క్రోధశ్చ =కోపము, కామశ్చ =కామము, కపిత్వం చ =వానరత్వము, ప్రదర్శితమ్ =చూపబడినది.

తా. వాలి సోదరత్వమును, పూజ్యత్వమును, ధర్మమును రక్షించినాడు; కాని నేను క్రోధమును, కామమును, వానరస్వభావమును చూపించినాను. 12

మూ. అచింత్యనీయం పరివర్జనీయ
మనీప్సనీయం ప్యనవేక్షణీయమ్,
ప్రాప్తోఽస్మి పాప్మానమిమం వయస్య
భ్రాతుర్వధాత్త్వాష్ట్రవధాదివేన్ద్రిః. 13

ప్ర. అ. వయస్య =ఓ మిత్రుడా! భ్రాతుః =సోదరునియొక్క, వధాత్

=వధవలన, త్వాష్ట్రవధాత్ =త్వష్ట కుమారుడైన విశ్వరూపుని వధవలన, ఇన్ద్రోఽ ఇవ=ఇంద్రుడు వలె, అచిన్తనీయమ్ = ఊహింప శక్యముగానిది, పరివర్జనీయమ్= విడువ దగినది, అనీప్సనీయమ్ = కోర తగనిది, స్వనవేక్షణీయమ్=ఏమాత్రము చూడదగనిది యైన, ఇమమ్ = ఈ, పాప్మానమ్ =పాపమును, ప్రాప్తఃఽ అస్మి =పొందినాను.

తా. ఓ మిత్రుడా! ఈ సోదరుని చంపుటవలన విశ్వరూపుని చంపుటవలన ఇంద్రునకు వలె నాకు ఊహింపశక్యము గానిది, సత్పురుషులచే పరిహరింపదగినది, కోరతగనిది, ఏమాత్రము చూడదగనిది యైన ఈ పాపము వచ్చినది. 13

మూ. పాప్మానమిన్ద్రస్య మహీ జలం చ
వృక్షాశ్చ కామం జగృహుఃఽ స్త్రియశ్చ,
కో నామ పాప్మానమిమం సహేత
శాఖామృగస్య ప్రతిపత్తుమిచ్ఛేత్. 14

ప్ర. అ. ఇన్ద్రస్య = ఇంద్రునియొక్క, పాప్మానమ్ = పాపమును, మహీ=భూమియు, జలం చ =జలమును, వృక్షాశ్చ= వృక్షములు, స్త్రియశ్చ =స్త్రీలు, జగృహుఃఽ కామమ్=గ్రహించి యుండవచ్చును. శాఖామృగస్య =వానరుడనైన నాయొక్క, ఇమమ్=ఈ, పాప్మానమ్= పాపమును, కో నామ =ఎవడు, సహేత =సహించును. ప్రతిపత్తుమ్ = పొందుటకు, ఇచ్ఛేత్ = ఇచ్ఛయించును.

తా. ఇంద్రుడు విశ్వరూపుని చంపుటవలన కలిగిన బ్రహ్మహత్యాపాపమును భూమి ఊషరక్షేత్ర (చవటిభూమి) రూపములోను, జలము నురుగులోను, వృక్షములు జిగురులోను, స్త్రీలు ఆర్తవములోను గ్రహించి యుండవచ్చును కాని వానరుడనైన నేను చేసిన ఈ పాపమును స్వీకరించుటకు ఎవరు అంగీకరింతురు? ఎవరు సహించగలరు? 14

మూ. నార్హామి సన్మానమిమం ప్రజానాం
న యౌవరాజ్యం కుత ఏవ రాజ్యమ్,
అధర్మయుక్తం కులనాశయుక్త
మేవంవిధం రాఘవ! కర్మ కృత్వా. 15

ప్ర. అ. రాఘవ! =రామా! అధర్మయుక్తమ్ =అధర్మముతో కూడినది, కులనాశయుక్తమ్ =కులమునొక్క నాశముతో కూడినది యైన, ఏవంవిధమ్ =ఇట్టి, కర్మ =కర్మను, కృత్వా =చేసి, ప్రజానామ్ = ప్రజలయొక్క, ఇమమ్ =ఈ, సన్మానమ్ = గౌరవమును, న అర్హామి = తగను. యౌవరాజ్యమ్ = యౌవరాజ్యమును, న =తగను. రాజ్యమ్ =రాజ్యమును, కుత ఏవ =ఎట్లు?

తా. రామా! అధర్మముతో కూడినది, కులనాశమునకు హేతువు అయిన ఇట్టి పనిని చేసిన నేను ప్రజలనుండి ఇట్టి ఆదరమునకు గాని, యౌవరాజ్యమునకు

గాని తగినవాడను గాను. రాజ్యము మాట చెప్ప పనియే లేదు. 15

మూ. పాపస్య కర్తాఽస్మి విగర్హితస్య
క్షుద్రస్య లోకాపకృతస్య లోకే,
శోకో మహాన్మామభివర్తతేఽయం
వృష్టేర్యథా నిమ్నమివామ్బువేగః. 16

ప్ర. అ. లోకే=లోకమునందు, విగర్హితస్య =నిందింపబడినది, క్షుద్రస్య = నీచము, లోకాపకృతస్య =లోకమునకు అపకారము చేయునది యైన, పాపస్య =పాపమునకు, కర్తా =కర్తను, అస్మి =అయినాను. వృష్టేః =వర్షముయొక్క, అమ్బువేగః ఇవ= జలవేగమువలె, మహాన్ =గొప్పదైన, అయం శోకః =ఈ శోకము, మామ్ =నన్ను, నిమ్నమ్ ఇవ =పల్లమును వలె, అభివర్తతే = ఆవరించుచున్నది.

తా. నేను లోకములో నిందిత మైనది, నీచము,లోకమునకు అపకారము చేయునది యైన మహాపాపమును చేసితిని. వర్షమువల్ల కలిగిన జలవేగము పల్లమునకు ప్రవహించినట్లు గొప్పదైన ఈ శోకము నన్ను ఆవరించుచున్నది. 16

మూ. సోదర్యఘాతాపరగాత్రవాలః
సన్తాపహాస్తాక్షిశిరోవిషాణః,
ఏనోమయో మామభిహన్తి హస్తీ
దృప్తో నదీకూలమివ ప్రవృద్ధః. 17

ప్ర. అ. సోదర్యఘాతాపరగాత్రవాలః =సోదరుని చంపుట అను శరీరము యొక్క వెనుకభాగము, వాలము కలది, సన్తాపహాస్తాక్షిశిరోవిషాణః = దుఃఖ మనే తొండము,నేత్రములు, శిరస్సు, దంతములు కలది, ఏనోమయః = పాపవికారమైనది, దృప్తః =గర్వించినది, ప్రవృద్ధః =పెరిగినది యైన, హస్తీ=ఏనుగ, మామ్ =నన్ను, నదీకూలమివ = నదీతీరమును వలె, అభిహన్తి=కొట్టుచున్నది.

తా. పాప మనే ఈ గర్వించిన ఏనుగ గొప్ప బలము కలదై నన్ను నదీతీరమును పొడిచి నట్లు పొడుచుచున్నది. సోదరుని చంపుట యనునదియే దీని శరీరము వెనుకటి భాగము, వాలము అయి ఉన్నవి. దుఃఖమే దీని తొండము. నేత్రములు, శిరస్సు, దంతములు. 17

మూ. అంహో బతేదం నృవరావిషహ్యం
నివర్తతే మే హృది సాధువృత్తమ్,
అగ్నౌ విణ్ణం పరితప్యమానం
కిట్టం యథా రాఘవ జాతరూపమ్. 18

ప్ర. అ. నృవర = మానవులలో శ్రేష్ఠుడా! రాఘవ =రామా! మే =నాయొక్క, హృది =హృదయమునందు, సాధువృత్తమ్ = మంచి నడవడిక,

ఇదమ్ =ఈ, అంహః =దోషమును, అవిషహ్య =సహించక, అగ్నౌ =అగ్నియందు, పరితప్యమానమ్ = కాల్చబడుచున్న, వివర్ణమ్ = చెడ్డ వర్ణము గల, జాతరూపమ్= బంగారము, కిట్టం యథా =మలమును సహించక వలె, నివర్తతే= దూర మగుచున్నది. బత =ఎంత కష్టము.

తా. నరులలో శ్రేష్ఠుడ వైన రామా! పరిశుద్ధము గాని బంగారమును అగ్నిలో కాల్చినపుడు అది ఆ మలమును సహించక దానినుండి వేరు పడినట్లు నా హృదయములో మంచి నడవడిక ఈ పాపమును సహించక దానికి దూర మగుచున్నది. 18

మూ. మహాబలానాం హరియూథపానా
మిదం కులం రాఘవ మన్నిమిత్తమ్,
అస్యాఙ్గదస్యాపి చ శోకతాపా
దర్థస్థితప్రాణమితీవ మన్యే. 19

ప్ర. అ. రాఘవ! =రామా! మన్నిమిత్తమ్ =నా నిమిత్తమై, అస్య =ఈ, అఙ్గదస్య =అంగదునియొక్క, శోకతాపాత్ చ = శోకతాపమువలనను, మహాబలానామ్ =గొప్ప బలము గల, హరియూథపానామ్ =వానరనాయకుల, ఇదం కులమ్ =ఈ కులము, అర్థస్థితప్రాణమ్ =సగమే ఉన్న ప్రాణములు కలది, ఇతీవ =అని, మన్యే = తలచుచున్నాను.

తా. రామా! నా మూలమునను, ఈ అంగదుని దుఃఖమును చూచియు మహాబలవంతులైన ఈ వానరనాయకుల సముదాయము సగము ప్రాణముతో మాత్రమే వున్నదని అనుకొనుచున్నాను. 19

మూ. సుతః సులభ్యః సుజనః సువశ్యః
కుతస్తు పుత్రః సదృశోఽఙ్గదేన,
న చాపి విద్యేత స వీరదేశో
యస్మిన్భవేత్సోదరసన్నికర్షః. 20

ప్ర. అ. అఙ్గదేన =అంగదునితో, సదృశః =సమానుడు, సుజనః =ఉత్తమజనుడు, సువశ్యః సుతః =బాగుగా వశములో నుండు కుమారుడు అయిన, పుత్రః = పుత్రుడు, కుతః =ఎట్లు, సులభ్యః=సులభముగా లభించగలడు. వీర! =ఓ వీరుడా! యస్మిన్ =ఏ దేశమునందు, సోదరసన్నికర్షః =సోదరుని సంబంధము, భవేత్ =ఉందునో, సః దేశః చాపి =ఆ దేశము కూడ, న విద్యేత = ఉండదు.

తా. సుజనుడు, వశములో ఉండేవాడు అయిన అంగదుని వంటి కుమారుడు ఎట్లు లభించును? ఓ రామా! సోదరుడు లభించు దేశము కూడ ఎక్కడ కనపడదు. 20

మూ. అద్యాజ్గదో వీరవరో న జీవే
జ్జీవేత మాతా పరిపాలనార్థమ్,
వినా తు పుత్రం పరితాపదీనా
సా నైవ జీవేదితి నిశ్చితం మే. 21

ప్ర. అ. అద్య = ఇపుడు, వీరవరః =వీరశ్రేష్ఠుడైన, అజ్గదః =అంగదుడు, న జీవేత్ = జీవించడు. మాతా =తల్లి, పరిపాలనార్థమ్ = పుత్రుని పరిపాలించుటకు, జీవేత =జీవించవచ్చును. పుత్రం వినా తు = పుత్రుడు లేకుండగా, పరితాపదీనా = తాపముచేత దీనురాలై, సా =ఆమె, నైవ జీవేత్ =జీవించదు. ఇతి =అని, మే =నాయొక్క, నిశ్చితమ్ =నిశ్చయము.

తా. వీరశ్రేష్ఠుడైన అంగదుడు ఇటుపైన జీవించడు. తల్లియైన తార ఆతనిని రక్షించుటకై జీవించవచ్చును. కాని పుత్రుడు లేకపోయినచో దుఃఖముతో దీనురాలై ఆమె కూడ జీవించ దని నా నిశ్చయము. 21

మూ. సోఽహం ప్రవేక్ష్యామ్యతిదీప్తమగ్నిం
భ్రాత్రా చ పుత్రేణ చ సఖ్యమిచ్ఛన్,
ఇమే విచేష్యన్తి హరిప్రవీరాః
సీతాం నిదేశే పరివర్తమానాః. 22

ప్ర. అ. సః అహమ్ =అట్టి నేను, భ్రాత్రా చ =సోదరునితోను, పుత్రేణ చ =పుత్రునితోను, సఖ్యమ్= కలయికను, ఇచ్ఛన్ = కోరుచున్నవాడనై, అతిదీప్తమ్ =మిక్కిలి ప్రజ్వలించుచున్న, అగ్నిమ్ =అగ్నిని, ప్రవేక్ష్యామి = ప్రవేశించెదను. ఇమే =ఈ, హరిప్రవీరాః =వానరవీరులు, నిదేశే =నీ ఆజ్ఞయందు, పరివర్తమానాః =ప్రవర్తించుచు, సీతామ్ =సీతను, విచేష్యన్తి =వెదకగలరు.

తా. నేను నా సోదరునితోను ఆతని మిత్రునితోను కలియుటకై ప్రజ్వలించుచున్న అగ్నిలో ప్రవేశించెదను. ఈ వానరవీరులు నీ ఆజ్ఞను పాలించి సీతను వెదకగలరు. 22

మూ. కృత్స్నం తు తే సేత్స్యతి కార్యమేత
న్మయ్యప్యతీతే మనుజేన్ద్రపుత్ర!
కులస్య హన్తారమజీవనార్హం
రామానుజానీహి కృతాగసం మామ్. 23

ప్ర. అ. మనుజేన్ద్రపుత్ర ! =రాజకుమారా! రామ! =ఓ రామా! మయి =నేను, అతీతేఽపి =మరణించినను, తే =నీయొక్క, కృత్స్నమ్ = సమస్త మైన, ఏతత్ కార్యమ్=ఈ కార్యము, సేత్స్యతి =సిద్ధించగలదు. కులస్య =కులమునకు, హన్తారమ్ = నాశకుడను, అజీవనార్హమ్ =జీవించుటకు తగని

వాడను, కృతాగసమ్ =చేయబడిన అపరాధము కలవాడను అయిన, మామ్ =నన్ను, అనుజానీహి =అనుజ్ఞ ఇమ్ము.

తా. రాజకుమారుడవైన రామా! నేను మరణించినను నీ కార్య మంతా సిద్ధించును. ఇంత అపరాధము చేసి కులమును నశింప జేసిన నేను జీవించుటకు తగను. నాకు మరణించుటకు అనుమతి ఇమ్ము. 23

మూ. ఇత్యేవమార్తస్య రఘుప్రవీరః
శ్రుత్వా వచో వాలిజఘన్యజస్య,
పఞ్జాతబాష్పః పరవీరహన్తా
రామో ముహూర్తం విమనా బభూవ. 24

ప్ర. అ. రఘుప్రవీరః =రఘువంశీయులలో ఉత్తమవీరుడు, పరవీరహన్తా =శత్రువీరులను చంపేవాడు ఐన, రామః = రాముడు, ఆర్తస్య = పీడితుడైన, వాలిజఘన్యజస్య =వాలి తమ్ముడైన సుగ్రీవునియొక్క, ఇత్యేవమ్ =ఇట్లు, వచః =వచనమును, శ్రుత్వా =విని, పఞ్జాతబాష్పః =పుట్టిన కన్నీరు కలవాడై, ముహూర్తమ్ =ముహూర్తకాలము, విమనాః =వికారము చెందిన మనస్సు కలవాడు, బభూవ =ఆయెను.

తా. రఘువంశీయులలో మహావీరుడు, శత్రువీరులను సంహరించువాడు అయిన రాముడు వాలి తమ్ముడైన సుగ్రీవుడు పలికిన ఈ మాటలు విని కన్నీళ్లతో కూడినవాడై, క్షణకాలము మనస్సులో విషాదము చెందెను. 24

మూ. తస్మిన్ క్షణే ఽభీక్ష్ణ మవేక్షమాణః
క్షితిక్షమావాన్ భువనస్య గోప్తా,
రామో రుదన్తీం వ్యసనే నిమగ్నాం
సముత్సుకః సో ఽథ దదర్శ తారామ్. 25

ప్ర. అ. క్షితిక్షమావాన్ = భూమివంటి ఓర్పు గలవాడు, భువనస్య =లోకమునకు, గోప్తా=రక్షకుడు అయిన, సః రామః = ఆ రాముడు, తస్మిన్ =ఆ, క్షణే =క్షణమునందు, సముత్సుకః = ఔత్సుక్యము కలవాడై, అభీక్ష్ణమ్ =మిక్కిలి, అవేక్షమాణః = చూచుచు, అథ =పిమ్మట, వ్యసనే =దుఃఖమునందు, నిమగ్నామ్ = మునిగి ఉన్న, రుదన్తీమ్ = ఏడ్చుచున్న, తారామ్ = తారను, దదర్శ= చూచెను.

తా. భూమి వంటి ఓర్పు గలవాడు, జగద్రక్షకుడు అయిన ఆ రాముడు, ఆ క్షణమునందు ఔత్సుక్యముతో మాటిమాటికి చూచుచు అపుడు దుఃఖములో మునిగి ఏడ్చుచున్న తారను చూచెను. 25

మూ. తాం చారునేత్రాం కపిసింహనాథాం
పతిం సమాశ్లిష్య తదా శయానామ్,
ఉత్థాపయామాసురదీనసత్త్వాం
మన్త్రిప్రధానాః కపిరాజపత్నీమ్. 26

ప్ర. అ. చారునేత్రామ్ =అందమైన నేత్రములు కలది, కపిసింహనాథామ్ = వానరశ్రేష్ఠుడైన వాలి నాథుడుగా గలది, తదా = అప్పుడు, పతిమ్ =భర్తను, సమాశ్లిష్య =కౌగలించుకొని, శయానామ్ = శయనించియున్నది, అదీనసత్త్వామ్= దీనము కాని బుద్ధి కలది యైన, కపిరాజపత్నీమ్ =వానరరాజు భార్యయైన, తామ్ =ఆమెను, మన్త్రిప్రధానాః =మంత్రిశ్రేష్ఠులు, ఉత్థాపయామాసుః =లేవదీసిరి.

తా. అందమైన నేత్రములు కలది, వానరశ్రేష్ఠుడైన వాలి నాథుడుగా గలది, స్వభావముచే ధైర్యవంతురాలు అయిన వాలి భార్యయైన ఆ తార భర్తను కౌగలించుకొని పడి ఉండగా ఆమెను మంత్రిశ్రేష్ఠులు లేవదీసిరి. 26

మూ. సా విస్ఫురన్తీ పరిరభ్యమాణా
భర్తుస్సమీపాదపనీయమానా,
దదర్శ రామం శరచాపపాణిం,
స్వతేజసా సూర్యమివ జ్వలన్తమ్. 27

ప్ర. అ. పరిరభ్యమాణా =భర్తను కౌగలించుకొని యున్నది, భర్తుః = భర్తయొక్క, సమీపాత్=సమీపమునుండి అపనీయమానా= తొలగించబడుచున్నది యైన, సా =ఆమె, విస్ఫురన్తీ = కొట్టుకొనుచున్నదై, శరచాపపాణిమ్ = బాణములు, ధనస్సు హస్తములందు కలవాడు, స్వతేజసా=తన తేజస్సుతో, సూర్యమివ =సూర్యుడువలె, జ్వలన్తమ్ =ప్రజ్వలించుచున్నవాడు అయిన, రామమ్ =రాముని, దదర్శ =చూచెను.

తా. భర్తను కౌగలించుకొని ఉన్న ఆ తార భర్త దగ్గరనుండి తొలగింప బడుచున్నపుడు కాళ్లు చేతులు కదుపుచు వ్యాకులముగా నుండెను. ఆమె అక్కడ ధనుర్బాణములను ధరించి తన తేజస్సుతో సూర్యుడు వలె ప్రకాశించుచున్న రాముని చూచెను. 27

మూ. సుసంవృతం పార్థివలక్షణైశ్చ
తం చారునేత్రం మృగశావనేత్రా,
అదృష్టపూర్వం పురుషప్రధాన
మయం స కాకుత్స్థ ఇతి ప్రజజ్ఞే. 28

ప్ర. అ. మృగశావనేత్రా =మృగశిశువుయొక్క నేత్రముల వంటి నేత్రములు గల ఆమె, పార్థివలక్షణైః =రాజలక్షణములలో, సుసంవృతమ్ =కూడిన వాడు,

చారునేత్రమ్ = అందమైన నేత్రములు కలవాడు, అదృష్టపూర్వమ్ =పూర్వ మెన్నడు చూడబడనివాడు, పురుషప్రధానమ్ =పురుషులలో శ్రేష్ఠుడు అయిన, తమ్ =ఆ రాముని, అయమ్ =ఇతడే, సః =ఆ, కాకుత్స్థః =రాముడు,ఇతి =అని, ప్రజజ్ఞే =గుర్తించెను.

తా. లేడిపిల్ల వంటి నేత్రములు గల ఆ తార రాజలక్షణములతో కూడిన వాడు, అందమైన నేత్రములు కలవాడు, పురుషులలో శ్రేష్ఠుడు, పూర్వ మెన్నడు చూడబడనివాడు అయిన, ఆ రాముని, "ఇతడే ఆ రాముడు" అని గుర్తించెను.

మూ. తస్యేన్ద్రికల్పస్య దురాసదస్య
మహానుభావస్య సమీపమార్యా,
ఆర్తాతితూర్ణం వ్యసనం ప్రపన్నా
జగామ తారా పరివిహ్వాలన్తీ. 29

ప్ర. అ. ఆర్యా = పూజ్యురాలు, ఆర్తా =ఆర్తురాలు, వ్యసనమ్ = దుఃఖమును, ప్రపన్నా = పొందినది యైన, తారా =తార, పరివిహ్వాలన్తీ = వ్యాకులత్వమును చెందుచున్నదై, ఇన్ద్రికల్పస్య = ఇంద్రునితో సమానుడు, దురాసదస్య =సమీపింప శక్యముగాని వాడు, మహానుభావస్య=గొప్ప సామర్థ్యము కలవాడు అయిన, తస్య =ఆ రామునియొక్క, సమీపమ్ =సమీపమును గూర్చి, అతితూర్ణమ్=చాల శీఘ్రముగా, జగామ =వెళ్లెను.

తా. దుఃఖముచెంది చాల బాధపడుచున్న పూజ్యురాలైన ఆ తార వ్యాకులమైన చిత్తముతో, ఇంద్రునితో సమానుడు, ఎదిరింప శక్యము గానివాడు, గొప్ప సామర్థ్యము గలవాడు అయిన ఆ రాముని వద్దకు శీఘ్రముగా వెళ్ళెను.

మూ. తం సా సమాసాద్య విశుద్ధసత్త్వం
శోకేన సంభ్రాన్తశరీరభావా,
మనస్వినీ వాక్యమువాచ తారా
రామం రణోత్కర్షణలబ్ధలక్ష్యమ్. 30

ప్ర. అ.శోకేన=శోకముచేత, సంభ్రాన్తశరీరభావా=మారిపోయిన శరీరస్వభావము గల, మనస్వినీ=ఆత్మాభిమానవంతురాలైన, సా తారా=ఆ తార, విశుద్ధ సత్త్వమ్=పరిశుద్ధమైన బుద్ధి కలవాడు, రణోత్కర్షణలబ్ధలక్ష్యమ్=యుద్ధమునందు ఆధిక్యముచే పొందబడిన లక్ష్యము కలవాడు అయిన, తం రామమ్=ఆ రాముని, సమాసాద్య=సమీపించి, వాక్యమ్=వాక్యమును, ఉవాచ=పలికెను.

తా. దుఃఖముచేత మారిపోయిన శరీరస్వభావము గల మానవంతురాలైన ఆ తార పరిశుద్ధమైన బుద్ధి కలవాడు, యుద్ధములో లక్ష్యమును వేధించుటకు సమర్థుడు అయిన ఆ రాముని సమీపించి ఇట్లు పలికెను. 30

మూ. త్వమప్రమేయశ్చ దురాసదశ్చ
జితేన్ద్రియశ్చోత్తమధర్మకశ్చ,
అక్షీణకీర్తిశ్చ విచక్షణశ్చ
క్షితిక్షమావాన్ క్షతజోపమాక్షః. 31

ప్ర. అ.త్వమ్=నీవు, అప్రమేయశ్చ=ఊహింప శక్యము గానివాడవు, దురాస దశ్చ=ఎదురింప శక్యముగానివాడవు, జితేన్ద్రియశ్చ=జయించబడిన ఇంద్రియములు గలవాడవు, ఉత్తమధర్మకశ్చ=ఉత్తమమైన ధర్మములు కలవాడవు, అక్షీణకీర్తిశ్చ=క్షీణించని కీర్తి కలవాడవు, విచక్షణశ్చ=నేర్పు కలవాడవు, క్షితిక్షమావాన్=భూమివంటి ఓర్పు గలవాడవు, క్షతజోపమాక్షః= రక్తముతో సమానమైన ఎఱ్ఱని నేత్రములు కలవాడవు.

తా.నీవు ఊహింప శక్యము గాని స్వరూపము గలవాడవు. ఎదురింప శక్యము గానివాడవు. జితేంద్రియుడవు. ఉత్తమమైన ధర్మము, క్షీణించని కీర్తి, భూమివంటి ఓర్పు, రక్తమువలె ఎఱ్ఱనైన నేత్రములు గల నీవు గొప్ప సామర్థ్యము కలవాడవు.

వి. ఈ శ్లోకములో తార శ్రీరాముని సాక్షాత్తు మహావిష్ణువుగా వర్ణించిన దని కొందరు వ్యాఖ్యాతలు అతివిపులముగా వ్రాసియున్నారు. 31

మూ. త్వమాప్తబాణాసనబాణపాణి
ర్మహాబలః సంహననోపపన్నః,
మనుష్యదేహాభ్యుదయం విహాయ
దివ్యేన దేహాభ్యుదయేన యుక్తః. 32

ప్ర. అ.ఆప్తబాణాసనబాణపాణిః=గ్రహించబడిన ధనస్సు బాణము హస్త మునందు గలవాడవు, మహాబలః=గొప్ప బలము కలవాడవు, సంహననోప పన్నః=అందమైన శరీరసంఘటనముతో గూడినవాడవు అయిన, త్వమ్=నీవు, మనుష్యదేహాభ్యుదయమ్=మనుష్యుల దేహముయొక్క గొప్పదనమును, విహాయ= విడచి, దివ్యేన=దివ్యమైన, దేహాభ్యుదయేన=దేహముయొక్క గొప్పదనముతో, యుక్తః=కూడినవాడవు.

తా.అందమైన శరీరసంఘటనముతో మహాబలశాలివై హస్తములందు ధను ర్బాణములు ధరించిన నీవు మనుష్యుల దేహమునందలి గొప్పదనము కంటె భిన్నమైన దివ్యదేహము వైశిష్ట్యముతో కూడి యున్నావు. 32

మూ. యేనైవ బాణేన హతః ప్రియో మే
తేనైవ బాణేన హి మాం జహీహి,

హతా గమిష్యామి సమీపమస్య
న మాం వినా వీర! రమేత వాలీ. 33

ప్ర. అ. వీర!=ఓ వీరుడా! యేనైవ=యే, బాణేన=బాణముచేత, మే ప్రియుఃనా ప్రియుడు, హతఃచంపబడినాడో, తేన=ఆ, బాణేనైవ= బాణముచేతనే, మామ్=నన్ను, జహీహి=విడువుము(చంపుము). హతా= చంపబడినదానన్నై, అస్య= ఈతనియొక్క, సమీపమ్=సమీపము గూర్చి, గమిష్యామి=వెళ్లగలను. మాం వినా=నేను లేకుండగా, వాలీ=వాలి, న రమేత=సుఖముగా ఉండజాలడు.

తా.ఓ వీరుడా! ఏ బాణముతో నా భర్తను చంపినావో ఆ బాణముతోనే నన్ను గూడ చంపుము. నేను ఆతని దగ్గరకు వెళ్ళెదను. నేను లేకున్నచో ఆతడు సుఖముగా ఉండజాలడు. 33

మూ. స్వర్గేఽపి పద్మామలపత్రనేత్ర
సమేత్య సమ్పశ్యతి చ మామపశ్యన్,
న హ్యేష ఉచ్చావచతామ్రచూడా
విచిత్రవేషాప్సరసోఽభజిష్యత్. 34

ప్ర. అ. పద్మామలపత్రనేత్ర=పద్మములయొక్క నిర్మలములైన రేకుల వంటి నేత్రములు గలవాడా! ఏషఃఈ వాలి, స్వర్గే=స్వర్గమునందు, సమేత్యాపి= చేరి కూడ, సమ్పశ్యతి=చూచి, మామ్=నన్ను, అపశ్యన్=చూడనివాడై, ఉచ్చావచతామ్రచూడా=అనేకవిధములైన ఎఱ్ఱని శిరోభూషణములు గల, విచిత్రవేషాప్సరసఃవిచిత్రములైన వేషములు గల అప్సరస్త్రీలను, న అభజిష్యత్=పొందడు.

తా. ఓ పద్మపత్రనేత్రా! నా భర్త స్వర్గమునకు వెళ్ళిన తరువాత కూడ, ఇటు అటు చూచి, నేను కనబడనిచో అక్కడ ఉన్న అనేక విధములైన ఎఱ్ఱని పుష్పాదులు శిరస్సుపై ధరించి విచిత్రములైన వేషములతో కూడిన అప్సరస్త్రీలను స్వీకరించడు. 34

మూ. స్వర్గేఽపి శోకం చ వివర్ణతాం చ
మయా వినా ప్రాప్స్యతి వీర వాలీ,
రమ్యే నగేన్ద్రస్య తటావకాశే
విదేహకన్యారహితో యథా త్వమ్. 35

ప్ర. అ. వీర!=ఓ వీరుడా! విదేహకన్యారహితఃసీతతో శూన్యుడవైన, త్వమ్=నీవు, నగేన్ద్రస్య=పర్వతముయొక్క, రమ్యే=సుందరమైన, తటావకాశే= చరియలయందు, యథా=ఎట్లో అట్లే, వాలీ=వాలి, స్వర్గేఽపి= స్వర్గమునందు, కూడ, మయా వినా=నేను లేక, శోకం చ=దుఃఖమును, వివర్ణతాం చ=వైవర్ణ్యమును, ప్రాప్స్యతి=పొందగలడు.

తా.ఓ వీరుడా! సీత లేకపోవుటచే నీవు అందమైన పర్వతప్రాంతమునందు కూడ ఎట్లు శోకమును, కృశత్వమును పొందుచున్నావో అట్లే వాలి నేను లేకపోవుటచే స్వర్గములో కూడ శోకమును రంగుమారిపోవుటను (కృశత్వమును) పొందును. 35

మూ. త్వం వేత్థ తావద్వనితావిహీనః
ప్రాప్నోతి దుఃఖం పురుషః కుమారః,
తత్త్వం ప్రజానన్ జహి మాం న వాలీ
దుఃఖం మమాదర్శనజం భజేత. 36

ప్ర. అ. కుమారః=యువకుడైన, పురుషః=పురుషుడు, వనితావిహీనః=స్త్రీ లేనివాడై, దుఃఖమ్=దుఃఖమును, ప్రాప్నోతి=పొందును అని, త్వమ్=నీవు, వేత్థ తావత్=ఎరుగుదువు. తత్=ఆ కారణమువలన, ప్రజానన్=ఈ విషయమును ఎరిగిన, త్వమ్=నీవు, మామ్=నన్ను, జహి=చంపుము. వాలీ=వాలి, మమ=నాయొక్క, అదర్శనజమ్=కనబడకపోవుటవలన కలిగిన, దుఃఖమ్=దుఃఖమును, న భజేత=పొందకుండుగాక!

తా.యువకుడైన పురుషుడు స్త్రీవిహీనుడైనచో ఎట్లు దుఃఖమును పొందునో నీకు తెలియును. అందుచే ఈ విషయమును తెలిసిన నీవు నన్ను చంపివేయుము. వాలికి నేను కనబడకపోవుటచే దుఃఖము కలుగకుండుగాక! 36

మూ. యచ్చాపి మన్యేత భవాన్మహాత్మా
స్త్రీఘాతదోషస్తు భవేన్న మహ్యమ్,
ఆత్మేయమస్యేతి హి మాం జహి త్వం
న స్త్రీవధః స్యాన్మనుజేన్ద్రపుత్ర. 37

ప్ర. అ. మనుజేన్ద్రపుత్ర!=ఓ రాజకుమారా! మహాత్మా=మహాత్ముడవైన, భవాన్=నీవు, మహ్యమ్=నాకు, స్త్రీఘాతదోషః=స్త్రీని చంపిన దోషము, న భవేత్=కలుగకుండుగాక! అని మన్యేత యచ్చ=తలచినను, ఇయమ్= ఈమె, అస్య=ఇతనియొక్క, ఆత్మా=ఆత్మయే, ఇతి=అని, మామ్= నన్ను, త్వమ్=నీవు, జహి=చంపుము. స్త్రీవధః=స్త్రీవధ, న స్యాత్=కాదు.

తా. ఓ రాజకుమారా! మహాత్ముడవైన నీవు ఈమెను చంపినచో స్త్రీహత్యాదోషము కలుగు నని అనుకొనచుండవచ్చును; కాని ఈమె కూడ వాలి శరీరమే యని భావించి నన్ను చంపుము. నీకు స్త్రీహత్యాదోషము ఉండదు. 37

మూ. శాస్త్రప్రయోగాద్వివిధాచ్చ వేదా
దనవ్యరూపాః పురుషస్య దారాః,

దారప్రదానాన్న హి దానమన్య
త్పృిదృశ్యతే జ్ఞానవతాం హి లోకే. 38

ప్ర. అ. శాస్త్రప్రయోగాత్=శాస్త్రముయొక్క ప్రయోగమువలన, వివిధాత్= అనేకవిధములైన, వేదాత్=వేదమువలన, దారాఃభార్య, పురుషస్య= పురుషునకు, అనన్యరూపాఃఅన్యరూపము కలది కాదు. లోకేలోకమునందు, దారప్రదానాత్=భార్యాదానముకంటె, అన్యత్=మరి యొక, దానమ్=దానము, జ్ఞానవతామ్=జ్ఞానవంతులకు, న ప్రదృశ్యతే హి=చూడబడుటలేదు కదా!

తా. శాస్త్రానుసారముగాను, అనేకవేదవాక్యముల ప్రకారము భార్య పురుషుని కంటె వేరుకాదు. లోకములో భార్యాదానమును మించిన దానము మరేదియు లేదని బుద్ధిమంతులు చెప్పుదురు. 38

మూ. త్వం చాపి మాం తస్య మమ ప్రియస్య
ప్రదాస్యసే ధర్మమవేక్ష్య వీర!
అనేన దానేన న లప్స్యసే త్వ
మధర్మయోగం మమ వీర ఘాతాత్. 39

ప్ర. అ. వీర=ఓ వీరుడా! త్వం చాపి=నీవు కూడ, ధర్మమ్=ధర్మమును, అవేక్ష్య=చూచి, మామ్=నన్ను, మమ ప్రియస్య=నా భర్తయైన, తస్య=ఆతనికి, ప్రదాస్యసే=ఇవ్వగలవు. వీర!=ఓ వీరుడా! త్వమ్=నీవు, అనేన=ఈ, దానేన=దానముచేత, మమ=నాయొక్క, ఘాతాత్=చంపుటవలన, అధర్మయోగమ్=అధర్మసంబంధమును, న లప్స్యసే=పొందవు.

తా. ఓ వీరుడా! నీవు ఈ ధర్మమును గ్రహించి, నన్ను నా ప్రియుడైన వాలికి ఇమ్ము. ఇట్లు ఇచ్చుటచే నన్ను చంపిన పాపము నీకు రాదు. 39

మూ. ఆర్తామనాథా మపనీయమానా
మేవం గతాం నార్హసి మామహన్తుమ్,
అహం హి మాతఙ్గవిలాసగామినా
ప్లవఙ్గమానామృషభేణ ధీమతా. 40

వినా వరార్హోత్తమ హేమమాలినా
చిరం న శక్ష్యామి నరేన్ద్ర జీవితుమ్,
ఇత్యేవముక్తస్తు విభుర్మహాత్మా
తారాం సమాశ్వాస్య హితం బభాషే. 41

ప్ర. అ. నరేన్ద్ర=ఓ రాజా! ఆర్తామ్=దుఃఖితురాలను, అనాథామ్= అనాథురాలను, అపనీయమానామ్=దూరముగా తీసికొని పోబడుచున్నదానను అయిన, ఏవంగతామ్=ఇట్టి స్థితిలో ఉన్నదానను అయిన, మామ్=నన్ను,

అహన్తుమ్=చంపకుండా ఉండుటకు, నార్హసి=తగవు. అహమ్=నేను, మాతఙ్గవిలాస గామినా=ఏనుగు వలె విలాసగా నడచువాడు, ధీమతా=బుద్ధిమంతుడు, వరార్హోత్తమ హేమమాలినా=అమూల్యమైన ఉత్తమమైన బంగారు మాల కలవాడు అయిన, ప్లవఙ్గమానాం ఋషభేణ వినా=వానరశ్రేష్ఠుడు లేకుండగా, చిరమ్=చిరకాలము, జీవితుమ్=జీవించుటకు, న శక్ష్యామి= సమర్థురాలను కాజాలను. ఇత్యేవమ్=ఇట్లు, ఉక్తః=పలుకబడిన, విభుః=ప్రభువు, మహాత్మా=మహాత్ముడు అయిన రాముడు, తారామ్=తారను, సమాశ్వాస్య=ఓదార్చి, హితమ్=హితమును, బభాషే=పలికెను.

తా. ఓ రాజా! ఆర్తురాలను, అనాథురాలను అయిన నన్ను దూరముగా తీసుకొని పోవుచున్నారు. ఇట్టి స్థితిలో ఉన్న నన్ను నీవు చంపక పోవుట తగదు. ఏనుగు వలె విలాసగా నడచువాడు, బద్ధిమంతుడు, అమూల్యమైన శ్రేష్ఠమైన బంగారు మాల కలవాడు, వానర శ్రేష్ఠుడు అయిన ఆ వాలి లేకుండగా నేను చిరకాలము జీవించజాలను. మహాత్ముడు, ప్రభువు అయిన రాముడు ఈ మాటలు విని తారను ఓదార్చి ఇట్లు హితమైన మాటలు పలికెను. 40,41

మూ. మా వీరభార్యే! విమతిం కురుష్వ
లోకో హి సర్వో విహితో విధాత్రా,
తం చైవ సర్వం సుఖదుఃఖయోగం
లోకోఽబ్రవీత్తేన కృతం విధాత్రా. 42

ప్ర. అ. వీరభార్యే!=వీరుని భార్యవైన ఓ తారా! విమతిమ్=విపరీతమైన బుద్ధిని, మా కురుష్వ=చేయకుము. సర్వః=సమస్తమైన, లోకః=లోకము, విధాత్రా=బ్రహ్మచేత, విహితః హి=నిర్మించబడినది కదా! సర్వమ్=సమస్తమైన, తమ్=ఆ, సుఖదుఃఖయోగం చైవ=సుఖదుఃఖసంబంధము కూడ, తేన విధాత్రా=ఆ బ్రహ్మచేత, కృతమ్=చేయబడిన దానినిగా, లోకః=లోకము, అబ్రవీత్= చెప్పెను.

తా. ఓ వీరభార్యా! ఇట్టి విపరీతపు ఆలోచనలు చేయకుము. ఈ లోకమునంతను బ్రహ్మ సృష్టించినాడు. సుఖదుఃఖముల నన్నింటిని కూడ బ్రహ్మయే విధించినాడని లోకులందఱు చెప్పుదురు. 42

మూ. త్రయోఽపి లోకా విహితం విధానం
నాతిక్రమన్తే వశగా హి తస్య,
ప్రీతిం పరాం ప్రాప్స్యసి తాం తథైవ
పుత్రశ్చ తే ప్రాప్స్యతి యౌవరాజ్యమ్.
ధాత్రా విధానం విహితం తథైవ
న శూరపత్న్యః పరిదేవయన్తి. 43

ప్ర. అ. త్రయః అపి=మూడు, లోకాః=లోకములు, తస్య=ఆ బ్రహ్మకు, వశగాః హి=వశమును పొందినవి కదా! విహితమ్=బ్రహ్మచే విధింపబడిన,

విధానమ్=విధానమును, నాతిక్రమన్తే=అతిక్రమించవు. పరామ్=శ్రేష్ఠమైన, తాం ప్రీతిమ్=ఆ ఆనందమును, తథైవ=అట్లే, పాప్స్యసి=పొందగలవు. తే=నీయొక్క, పుత్రశ్చ=పుత్రుడు కూడ, యౌవరాజ్యమ్= యౌవరాజ్యమును, ప్రాప్స్యతి=పొందగలడు. ధాత్రా=బ్రహ్మచేత, విధానమ్=విధానము, తథైవ=అట్లే, విహితమ్=చేయబడినది. శూరపత్న్యః= శూరుల భార్యలు, న పరిదేవయన్తి=విలపించరు.

తా. ఈ మూడు లోకములు కూడ బ్రహ్మవశమున ఉన్నవి. అవి ఆతడు విధించిన నియమమును అతిక్రమింపజాలవు. నీవు అధికమైన ఆనందమును పూర్వమువలెనే పొందగలవు. నీ కుమారుడు యౌవరాజ్యమును పొందగలడు. బ్రహ్మవిధించిన విధాన మిట్లే ఉన్నది. శూరుల భార్యలు విలపించరు. 43

మూ. ఆశ్వాసితా తేన మహాత్మనా తు
ప్రభావయుక్తేన పరంతపేన,
సా వీరపత్నీ ధ్వనతా ముఖేన
సువేషరూపా విరరామ తారా. 44

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కిన్ధాకాణ్డే
చతుర్వింశస్సర్గః.

ప్ర. అ. ప్రభావయుక్తేన=ప్రభావముతో కూడిన వాడు, పరంతపేన= శత్రుసంహారకుడు, మహాత్మనా=మహాత్ముడు అయిన, తేన=ఆ రామునిచేత, ఆశ్వాసితా=ఓదార్చబడినదై, వీరపత్నీ=వీరుని భార్య, ధ్వనతా= ధ్వనిచేయుచున్న, ముఖేన=ముఖముతో కూడినది, సువేషరూపా=మంచి వేషము, రూపము కలదియైన, సా తారా=ఆ తార, విరరామ=విరమించెను.

తా. వీరుని భార్య అందమైన రూపము, వేషము కలది యైన విలపించుచున్న ఆ తార మహాత్ముడు, ప్రభావశాలి, శత్రుసంహారకుడు అయిన ఆ రాముడు ఇట్లు ఓదార్చగా రోదనమును విడచెను.

వి.సుగ్రీవుడు తార విలపించినట్లు, తార తనను కూడ చంప మని రాముణ్ణి కోరినట్లు రాముడు ఆమెను ఓదార్చినట్లు వర్ణిస్తూ పెద్దవృత్తములతో వ్రాసిన ఈ నలుబదినాలుగు శ్లోకముల సర్గ ప్రాచ్యపాఠములో లేదు. ఈ శ్లోకాల అన్వయము చాల చోట్ల సరిగా కుదురుటలేదు. పదప్రయోగాదులు కూడ సరిగా లేవు. అందుచే ఇది పద్యాలు అల్లడం నేరుస్తున్న ఎవరో సామాన్యకవి రచించిన ప్రక్షిప్తసర్గ యనియే భావించుట యుక్తము.

తార రామునిపై కోపించి "నీ భార్య లభించినను కాలాంతరమునందు నీకు ఆమెతో వియోగము కలుగుగాక"అని శపించినట్లు ప్రాచ్యపాఠములో వున్నది.

"బాలానన్దిని" యను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో ఇరువది నాలుగవ సర్గ సమాప్తము.

అథ పఞ్చవింశః సర్గః

[రాముడు తారాసుగ్రీవాంగదులకు బోధించి వాలికి దాహసంస్కారము చేయ మని వారిని ఆదేశించుట, అంగదుడు వాలికి దాహసంస్కారాదులు చేయుట]

మూ. ప సుగ్రీవం చ తారాం చ పాఙ్గదాం పహలక్ష్మణః,
పమానశోకః కాకుత్స్థః పాన్త్వయన్నిదమబ్రవీత్. 1

ప్ర. ఆ. పహలక్ష్మణః=లక్ష్మణునితో కూడిన, పమానశోకః=పమానమైన శోకము గల, పః కాకుత్స్థః=ఆ రాముడు, సుగ్రీవం చ=సుగ్రీవుని, పాఙ్గదామ్=అంగదునితో కూడిన, తారాం చ=తారను, పాన్త్వయన్=ఓదార్చుచు, ఇదమ్=ఈ వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. సుగ్రీవాదులతో పమానమైన శోకము గల లక్ష్మణపమేతుడైన రాముడు సుగ్రీవుని, తారను, అంగదుని ఓదార్చుచు ఇట్లు పలికెను. 1

మూ. వ శోకపరితాపేన శ్రేయసా యుజ్యతే మృతః,
యదత్రానన్తరం కార్యం తత్పమాధాతుమర్హథ. 2

ప్ర. ఆ. శోకపరితాపేన=శోకమువలన కలిగిన పరితాపముచే, మృతః=మరణించినవాడు, శ్రేయసా=శ్రేయస్సుతో, న యుజ్యతే=కూడడు. అత్ర=ఇచట, యత్=యే, అనన్తరమ్=అనంతరమైన, కార్యమ్=కార్యమున్నదో, తత్=దానిని, పమాధాతుమ్=చేయుటకు, అర్హథ=తగియున్నారు.

తా. మీరు ఈ విధముగా శోకముతో ఏడ్చుటచే మరణించిన వాలికి శ్రేయస్సు లభించదు. ఇపుడు తర్వాత చేయవలసిన కార్య మేది యున్నదో దానిని చేయుడు. 2

మూ. లోకవృత్త మనుష్ఠేయం కృతం వో బాష్పమోక్షణమ్,
వ కాలాదుత్తరం కిఞ్చిత్పరం కర్మ ఉపాసితుమ్. 3

ప్ర. ఆ. లోకవృత్తమ్=లోకవ్యవహారము, అనుష్ఠేయమ్=చేయదగినది. వః=మీయొక్క, బాష్పమోక్షణమ్=కన్నీరు విడుచుట, కృతమ్=చేయబడినది. కాలాత్=మరణకాలముకంటె, ఉత్తరమ్=తర్వాతదైన, పరమ్=అన్యమైన, కిఞ్చిత్ కర్మ=ఏ కర్మయు, ఉపాసితుమ్=చేయుటకు, న=లేదు.

తా. లోకవ్యవహారమును అనుష్ఠించవలెను. మీరింతవరకు ఏడ్చినారు. మరణానంతరము వెంటనే చేయవలసిన మరి యొక మరణదుఃఖమును తొలగించు

కర్మ యేదియు లేదు. 3

మూ. నియతిః కారణం లోకే నియతిః కర్మసాధనమ్,
నియతిః సర్వభూతానాం నియోగేష్విహ కారణమ్. 4

ప్ర. అ. లోకే=లోకమునందు, నియతిః=దైవము, (కాలము) కారణమ్=అన్నింటికిని కారణము. నియతిః=కాలము, కర్మసాధనమ్=కర్మకు సాధనము. ఇహ=ఈ లోకములో, సర్వభూతానామ్=సమస్తభూతములయొక్క, నియోగేషు=ప్రేరణలయందు, నియతిః=కాలమే, కారణమ్=కారణము.

తా. ఈ లోకములో అన్నింటికిని కారణము కాలమే. కాలమే కర్మలకు సాధనము. ఈ లోకములో సమస్తభూతములను ప్రేరేపించు కారణము కాలమే.

మూ. న కర్తా కస్యచిత్కశ్చిన్నియోగే నాపి చేశ్వరః,
స్వభావే వర్తతే లోకస్తస్య కాలః పరాయణమ్. 5

ప్ర. అ. కస్యచిత్=ఏ ఒక్కనియొక్క, నియోగే=ప్రేరణమునందు, కశ్చిత్=ఏ ఒక్కడు, కర్తా=కర్త, న=కాడు. ఈశ్వరః అపి చ=సమర్థుడు కూడ, న=కాడు. లోకః=లోకము, స్వభావే=స్వభావమునందు, వర్తతే= ఉండును. తస్య=ఆ స్వభావమునకు, కాలః=కాలము, పరాయణమ్= ప్రధానమైన ప్రవర్తకము.

తా. ఎవ్వనిని ఎవ్వరు ప్రవర్తింపచేయరు. అట్లు ప్రవర్తింపచేయుటకు సమర్థులు కూడ కారు. లోకము తమ స్వభావమును అనుసరించి ప్రవర్తించుచుండును. ఆ స్వభావమునకు, ఆ లోకమునకు కాలము ప్రధానమైన గతి. 5

మూ. న కాలః కాలమత్యేతి న కాలః పరిహీయతే,
స్వభావం చ సమాసాద్య న కిఞ్చిదతివర్తతే. 6

ప్ర. అ. కాలః=కాలము, కాలమ్=కాలమును, న అత్యేతి=దాటదు. కాలః=కాలము, న పరిహీయతే=అతిక్రమింపబడదు. కిఞ్చిత్=ఏదీ కూడ, స్వభావమ్=స్వభావమును, సమాసాద్య=పొంది, న అతివర్తతే=దానిని దాటదు.

తా. కాలము తనను కూడ అతిక్రమించదు. దానిని ఎవ్వరు మరల్చజాలరు. కాలమువలన లభించు స్వభావములను ఏ వస్తువు కూడ అతిక్రమింపజాలదు. 6

మూ. న కాలస్యాస్తి బన్ధుత్వం న హేతుర్న పరాక్రమః,
న మిత్రజ్ఞాతిసంబన్ధః కారణం నాత్మనో వశః. 7

ప్ర. అ. కాలస్య=కాలమునకు, బన్ధుత్వమ్=బంధుత్వము, నాస్తి=లేదు. హేతుః=కారణము, న=లేదు. పరాక్రమః=దానిని జయించు పరాక్రమము, న=లేదు. మిత్రజ్ఞాతిసంబన్ధః=మిత్రత్వము జ్ఞాతిత్వము అను సంబంధము, కారణమ్=కారణము, న=కాదు.

తా. కాలమునకు పక్షపాతము లేదు. దానిని వశమును చేసికొను సాధనము గాని, దానిని జయించు పరాక్రమము గాని లేదు. మిత్రత్వము, జ్ఞాతిత్వము మొదలైన సంబంధము కాలప్రవృత్తికి కారణము కాదు. ఇది యెవరికిని వశ మైనది కాదు. 7

మూ. కిం తు కాలపరీణామో ద్రష్టవ్యః సాధు పశ్యతా,
ధర్మశ్చార్థశ్చ కామశ్చ కాలక్రమసమాహితాః. 8

ప్ర. అ. కిం తు=కాని, సాధు=బాగుగా, పశ్యతా=చూచుచున్న వానిచేత, కాల పరీణామః=కాలముయొక్క పరిణామము, ద్రష్టవ్యః=చూడదగినది. ధర్మశ్చ=ధర్మము, అర్థశ్చ=అర్థము, కామశ్చ=కామము, కాలక్రమసమాహితాః=కాలముచేత క్రమముగా సమకూర్చబడినవి.

తా. సద్బుద్ధి కలవాడు కాలపరిణామమును బాగుగా పరిశీలించవలెను. కాలము ధర్మార్థకామములను ఒక క్రమము ప్రకారము సమకూర్చుచుండును. 8

మూ. ఇతః స్వాం ప్రకృతిం వాలీ గతః ప్రాప్తః క్రియాఫలమ్,
సామదానార్థసంయోగైః పవిత్రం ప్లవగేశ్వరః. 9

ప్ర. అ. ప్లవగేశ్వరః=వానరరాజైన, వాలీ=వాలి, ఇతః=ఇక్కడినుండి, స్వామ్=తన సంబంధమైన, ప్రకృతిమ్=స్వభావమును, గతః=పొందినాడు. సామ దానార్థసంయోగైః=సామదానఅర్థముల సంబంధములచేత, పవిత్రమ్= పవిత్రమైన, క్రియాఫలమ్=క్రియలకు ఫలమును, ప్రాప్తః=పొందినాడు.

తా. వానరరాజైన వాలి ఈ లోకము విడిచి సహజమైన తన స్వరూపమును పొందినాడు. సామ,దాన, అర్థముల సంబంధముచే ఏర్పడిన పవిత్రమైన పుణ్యఫలమును పొందినాడు. 9

మూ. స్వధర్మస్య చ సంయోగాజ్జితస్తేన మహాత్మనా,
స్వర్గః పరిగృహీతశ్చ ప్రాణానపరిరక్షతా. 10

ప్ర. అ. ప్రాణాన్=ప్రాణములను, అపరిరక్షతా=రక్షించని, తేన మహాత్మనా= ఆ మహాత్మునిచేత, స్వధర్మస్య=స్వధర్మముయొక్క, సంయోగాత్=సంబంధమువలన, స్వర్గః=స్వర్గము, జితః=జయింపబడినది. పరిగృహీతశ్చ=స్వీకరింపబడినది.

తా. మహాత్ముడైన ఆ వాలి తన ప్రాణములను రక్షించుకొనక స్వధర్మమును చేయుటచే స్వర్గమును జయించి దానిని చేరినాడు. 10

మూ. ఏషా వై నియతిః శ్రేష్ఠా యాం గతో హరియూథపః,
తదలం పరితాపేన ప్రాప్తకాలముపాస్యతామ్. 11

ప్ర. అ. హరియూథపః=వానరరాజైన వాలి, యామ్=దేనిని, గతః=పొంది

నాడో, ఏషా=ఈ, నియతిః=గతి, శ్రేష్ఠా వై=శ్రేష్ఠమైనది. తత్=ఆ కారణమువలన, పరితాపేన=తాపముచేత,అలమ్=చాలును. ప్రాప్తకాలమ్= కాలమునకు తగిన పని, ఉపాస్యతామ్=చేయబడుగాక!

తా. వానరరాజైన వాలి శ్రేష్ఠమైన గతిని పొందినాడు. అందుచే దుఃఖించక కాలోచితమైన కార్యమును చేయుడు. 11

మూ. వచనాన్తే తు రామస్య లక్ష్మణః పరవీరహా,
అవదత్ప్రశ్రితం వాక్యం సుగ్రీవం గతచేతసమ్. 12

ప్ర. అ. రామస్య=రామునియొక్క, వచనాన్తే=వచనముయొక్క అంతమునందు, పరవీరహా=శత్రువీరులను సంహరించు, లక్ష్మణః=లక్ష్మణుడు, గతచేతసమ్= పోయిన మనస్సు గల, (ఆలోచనలు చేయజాలని) సుగ్రీవమ్=సుగ్రీవుని గూర్చి, ప్రశ్రితమ్=వినయపూర్వకమైన, వాక్యమ్=వాక్యమును, అవదత్=పలికెను.

తా. రాముని వాక్యము పూర్తియైన పిమ్మట శత్రుసంహారకుడైన లక్ష్మణుడు ఏ ఆలోచనలు చేయజాలని స్థితిలో ఉన్న సుగ్రీవునితో వినయపూర్వకముగా ఇట్లు పలికెను. 12

మూ. కురు త్వమస్య సుగ్రీవ! ప్రేతకార్యమనన్తరమ్,
తారాఙ్గదాభ్యాం సహితో వాలినో దహనం ప్రతి. 13

ప్ర. అ. సుగ్రీవ!=సుగ్రీవుడా! త్వమ్=నీవు, తారాఙ్గదాభ్యామ్=తారుడితోను అంగదునితోను, సహితః=కూడినవాడవై , అస్య=ఈ వాలియొక్క, అనన్తరమ్=తరువాత చేయ దగిన, ప్రేతకార్యమ్=ప్రేతకార్యమును, కురు =చేయుము. వాలినః=వాలియొక్క, దహనం ప్రతి=దహనమును గూర్చి (ప్రయత్నము చేయుము.)

తా. ఓ సుగ్రీవుడా! నీవు తారాంగదులతో కలిసి వాలికి చేయవలసిన, ప్రేతకార్యమును ఈతని దహనమును గూర్చిన ప్రయత్నమును చేయుము. 13

మూ. సమాజ్ఞాపయ కాష్ఠాని శుష్కాణి చ బహూని చ,
చన్దనాని చ దివ్యాని వాలిసంస్కారకారణాత్. 14

ప్ర. అ. శుష్కాని=పండిన, బహూని=అనేకమైన, కాష్ఠాని=కాష్ఠములను, దివ్యాని=శ్రేష్ఠములైన, చన్దనాని చ=చందనకాష్ఠములను, వాలిసంస్కార కారణాత్=వాలియొక్క సంస్కారము చేయుట అనే కారణమువలన, సమాజ్ఞాపయ=ఆజ్ఞాపించుము.

తా. వాలికి సంస్కారము చేయుటకై ఎండిన అనేకములైన కాష్ఠములను, శ్రేష్ఠములైన మంచి గంధపు చెక్కలను తెచ్చుటకై ఆజ్ఞాపించుము. 14

మూ. సమాశ్వాసయ చైనం త్వమఙ్గదం దీనచేతసమ్,
మా భూర్బాలిశబుద్ధిస్త్వం త్వదధీనమిదం పురమ్. 15

ప్ర. అ. త్వమ్=నీవు, దీనచేతసమ్=దీనమైన మనస్సు గల, ఏనమ్=ఈ అఙ్గదమ్=అంగదుని,సమాశ్వాసయ=ఓదార్చుము. త్వమ్=నీవు, బాలిశబుద్ధిః=వికల మైన బుద్ధి కలవాడవు, మా భూఃకాకుము. ఇదం పురమ్= ఈ పట్టణము, త్వదధీనమ్=నీపై ఆధారపడి యున్నది.

తా. నీవు చిత్తములో ధైర్యమును చెదిరియున్న ఈ అంగదుని ఓదార్చుము. నీ మనస్సులోని దౌర్బల్యమును విడిచిపెట్టుము. ఈ నగరము నీపై ఆధారపడి యున్నది. 15

మూ. అఙ్గదస్త్వానయేన్మాల్యం వస్త్రాణి వివిధాని చ,
ఘృతం తైలమథో గన్ధాన్యచ్చాత్ర సమనన్తరమ్. 16

ప్ర. అ. అఙ్గదస్తు=అంగదుడు, మాల్యమ్=పుష్పమాలను, వివిధాని= అనేకవి ధములైన, వస్త్రాణి చ=వస్త్రములను, ఘృతమ్=ఘృతమును, తైలమ్= తైలమును, అథో=ఇంకను, గన్ధాని=గంధములను, అత్ర =ఈ సమయమునందు, యత్=ఏది, సమనన్తరమ్=వెంటనే ఉపయోగించునదో దానిని, ఆనయేత్=తీసుకొనివచ్చుగాక!

తా. అంగదుడు పుష్పమాలలు, అనేకవిధములైన వస్త్రములు, నెయ్యి, తైలము, సుగంధద్రవ్యములు, ఇపుడు కావలసిన ఇతరద్రవ్యములు తీసుకొని వచ్చుగాక! 16

మూ. త్వం తార శిబికాం శీఘ్రమాదాయాగచ్ఛ సమ్భ్రిమాత్,
త్వరా గుణవతీ యుక్తా హ్యస్మిన్కాలే విశేషతః. 17

ప్ర. అ. తార!= ఓ తారుడా! త్వమ్ =నీవు, సమ్భ్రిమాత్ =తొందరగా వెళ్ళి, శీఘ్రమ్ =శీఘ్రముగా, శిబికామ్ =పల్లకిని, ఆదాయ =తీసుకొని, ఆగచ్ఛ =రమ్ము. త్వరా=తొందర, గుణవతీ =గుణము గలది. విశేషతఃవిశేషించి, అస్మిన్కాలే = ఈ కాలమునందు, యుక్తా హి =యుక్తమైనది కదా!

తా. ఓ తారుడా! నీవు వేగముగా వెళ్ళి పల్లకిని శీఘ్రముగా తీసుకొని రమ్ము. పనుల విషయమున తొందర మంచిది. విశేషించి ఈ సమయమునందు యుక్తమైనది. 17

మూ. సజ్జీభవన్తు ప్లవగాః శిబికావాహనోచితాః,
సమర్థా బలినశ్చైవ నిర్హరిష్యన్తి వాలినమ్. 18

ప్ర. అ. శిబికావాహనోచితాః =పల్లకిని మోయుటకు తగినవారు, సమర్థాః = సమర్థులు, బలినశ్చైవ =బలవంతులు అయిన, ప్లవగాఃవానరులు, సజ్జీభవన్తు =సన్నద్ధులగుదురుగాక! వాలినమ్ =వాలిని, నిర్హరిష్యన్తి =తీసికొనివెళ్లగలరు.

తా. ఆ పల్లకిని మోయుటకు తగినవారు సమర్థులు బలవంతులు అయిన వానరులు సిద్ధముగా ఉండెదరు గాక! వారు వాలిని తీసుకొని వెళ్లవలెను. 18

మూ. ఏవముక్త్వా తు సుగ్రీవం సుమిత్రానన్దవర్ధనః,
తస్థౌ భ్రాతృసమీపస్థో లక్ష్మణః పరవీరహా. 19

ప్ర.అ. సుమిత్రానన్దవర్ధనః =సుమిత్రయొక్క ఆనందమును వృద్ధి పొందించువాడు, పరవీరహా = శత్రువీరులను సంహరించువాడు అయిన, లక్ష్మణః =లక్ష్మణుడు, సుగ్రీవమ్ = సుగ్రీవుని గూర్చి, ఏవమ్ =ఇట్లు, ఉక్త్వా =పలికి, భ్రాతృసమీపస్థః =సోదరుని సమీపమునం దున్నవాడై , తస్థౌ =నిలబడెను.

తా. సుమిత్ర ఆనందమును వృద్ధి పొందించువాడు, శత్రుసంహారకుడు, అయిన లక్ష్మణుడు సుగ్రీవునితో ఇట్లు పలికి సోదరుని సమీపమున నిలచెను.19

మూ. లక్ష్మణస్య వచః శ్రుత్వా తారః సమ్భ్రాన్తమానసః,
ప్రవివేశ గుహాం శీఘ్రం శిబికాసక్తమానసః. 20

ప్ర.అ. తారః =తారుడు, లక్ష్మణస్య = లక్ష్మణునియొక్క, వచః = వచనమును, శ్రుత్వా =విని, సమ్భ్రాన్తమానసః =తొందరపడుచున్న మనస్సు గలవాడై, శిబికాసక్తమానసః =పల్లకియందు ఆసక్తి గల మనస్సు కలవాడై, శీఘ్రమ్= శీఘ్రముగా, గుహామ్=గుహను, ప్రవివేశ =ప్రవేశించెను.

తా. లక్ష్మణుని మాటలు విని తొందరపడుచున్న మనస్సు గల తారుడు ఆ పల్లకిని తీసుకొని వచ్చుటకై శీఘ్రముగా కిష్కింధకు వెళ్ళెను. 20

మూ. ఆదాయ శిబికాం తారః స తు పర్యాపతత్పునః,
వానరైరుహ్యమానాం తాం శూరైరుద్వహనోచితైః. 21

ప్ర. అ. సః తారః =ఆ తారుడు, ఉద్వహనోచితైః =మోయుటకు తగిన, శూరైః =శూరులైన, వానరైః =వానరులచేత, ఉహ్యమానామ్ =మోయబడుచున్న, తామ్ =ఆ, శిబికామ్ = పల్లకిని, ఆదాయ =తీసుకొని, పునః = మరల, పర్యాపతత్ = శీఘ్రముగా వచ్చెను.

తా. తారుడు పల్లకిని మోయుటకు తగిన శూరులైన వానరులచేత దానిని పట్టించుకొని తీసుకొని వచ్చెను. 21

మూ. దివ్యాం భద్రాసనయుతాం శిబికాం స్యన్దనోపమామ్,
పక్షికర్మభిరాచిత్రాం ద్రుమకర్మవిభూషితామ్. 22
ఆచితాం చిత్రపత్తీభి స్సునివిష్టాం సమన్తతః,
విమానమివ సిద్ధానాం జాలవాతాయనాయుతామ్. 23
సునియుక్తాం విశాలాం చ సుకృతాం శిల్పిభిః కృతామ్,
దారుపర్వతకోపేతాం చారుకర్మపరిష్కృతామ్. 24

వరాభరణహారైశ్చ చిత్రమాల్యోపశోభితామ్,
గుహాగహనసఞ్ఛన్నాం రక్తచన్దనభూషితామ్. 25
పుష్పౌఘైః సమభిచ్ఛన్నాం పద్మమాలాభిరేవ చ,
తరుణాదిత్యవర్ణాభిర్భ్రాజమానాభిరావృతామ్. 26

ప్ర.అ. దివ్యామ్ =శ్రేష్ఠమైనది, భద్రాసనయుతామ్=రాజాసనముతో కూడినది, స్యన్దనోపమామ్ =రథముతో సమానమైనది, పక్షికర్మభిః = పక్షులయొక్క కర్మలచేత (కృత్రిమమైన పక్షులచేత), ఆచిత్రామ్ =చిత్రమైనది, ద్రుమకర్మవిభూషితామ్ =వృక్షముల యొక్క ప్రతికృతులచేత అలంకరింపబడినది, చిత్రపత్తీభిః=చిత్రరూపములో నున్న కాలిబంటులచేత, ఆచితామ్ =కూర్చబడినది, సమన్తతః =నలువైపుల, సునివిష్టామ్ =బాగుగా కూర్చబడినది, సిద్ధానామ్ =సిద్ధులయొక్క, విమానమివ= విమానము వలె నున్నది, జాలవాతాయనాయుతామ్ =చిన్న రంధ్రములతోను, కిటికీలతోను కూడినది, సునియుక్తామ్ =బాగుగా కట్టబడినది, విశాలాం చ =విశాలమైనది, సుకృతామ్ =చక్కగా నిర్మింపబడినది, శిల్పిభిః =శిల్పులచేత, కృతామ్ = నిర్మించబడినది, దారుపర్వతకోపేతామ్ = కట్టతో చేయబడిన పర్వతములతో కూడినది, చారుకర్మపరిష్కృతామ్ = అందమైన పనులచే అలంకరించబడినది, వరాభరణహారైశ్చ =శ్రేష్ఠమైన ఆభరణములతోను, హారములతోను కూడినది, చిత్రమాల్యోపశోభితామ్ =చిత్రములైన మాలికలచే శోభింపచేయబడినది, గుహాగహనసఞ్ఛన్నామ్ =గుహలతోను, అడవులతోను, కప్పబడినది, రక్తచన్దనభూషితామ్ = ఎఱ్ఱని చందనముచే అలంకరించబడినది, పుష్పౌఘైః =పుష్ప సముదాయములచేత నిండిన, తరుణాదిత్యవర్ణాభిః = లేత సూర్యుని రంగు గల, భ్రాజమానాభిః =ప్రకాశించుచున్న, పద్మమాలాభిః =పద్మములయొక్క మాలలచేత, ఆవృతామ్ =కప్పబడిన, శిబికామ్ =పల్లకిని (తీసుకొనివచ్చెను.)

తా. రథమువలె నున్న శ్రేష్ఠమైన ఆ పల్లకిలో రాజునకు తగిన ఆసనము అమర్చి యుండెను. నలు మూలల చక్కగా నిర్మింపబడిన సిద్ధుల విమానము వలె నున్న ఆ పల్లకిపై కృత్రిమమైన పక్షులు, వృక్షములు, యుద్ధభటులు మొదలగు వాటి చిత్రములు చెక్కబడియుండెను. అక్కడక్కడ సన్నని రంధ్రములు, కిటికీలు ఏర్పరచిన విశాలమైన ఆ పల్లకీలో అక్కడక్కడ కర్రతో చేసిన కొండలు, గుహలు, చెట్లతోపులు నిర్మింపబడియుండెను. ఎర్రని చందనముచే అలంకరింపబడిన దానిపై శ్రేష్ఠమైన అలంకారములు, హారములు, చిత్రములైన మాలికలు, పుష్పములు, బాలసూర్యుని వంటి రంగు గల పద్మమాలలు కప్పబడి యుండెను. అట్టి పల్లకిని తారుడు పట్టించుకొని వచ్చెను. 22-25

మూ. ఈదృశీం శిబికాం దృష్ట్వా రామో లక్ష్మణమబ్రవీత్,
క్షిప్రం వినీయతాం వాలీ ప్రేతకార్యం విధీయతామ్. 26

ప్ర. అ. ఈదృశీమ్=ఇట్టి, శిబికామ్=పల్లకిని, దృష్ట్వా=చూచి, రామః=రాముడు, లక్ష్మణమ్=లక్ష్మణుని గూర్చి, అబ్రవీత్=పలికెను. వాలీ=వాలి, క్షిప్రమ్=శీఘ్రముగా, వినీయతామ్=తీసికొని వెళ్లబడుగాక! ప్రేతకార్యమ్=ప్రేతకార్యము, విధీయతామ్=చేయబడుగాక!

తా. ఇట్టి శిబికను చూచి రాముడు లక్ష్మణునితో "వాలిని శీఘ్రముగా తీసుకొనిపోయి ప్రేతకార్యము చేయుదురు గాక" యని పలికెను.

వి. శిబికను వర్ణించే ఐదు(22-26) శ్లోకములు, ఈ రామవాక్యము ప్రాచ్యప్రతిలో లేవు. 26

మూ. తతో వాలినముద్యమ్య సుగ్రీవః శిబికాం తదా,
ఆరోపయత విక్రోశన్నఙ్గదేన సహైవ తు. 27

ప్ర.అ. తతః=అటుపిమ్మట, అఙ్గదేన సహైవ తు=అంగదునితో కూడిన, సుగ్రీవః=సుగ్రీవుడు, విక్రోశన్=ఏడ్చుచు, వాలినమ్=వాలిని, ఉద్యమ్య=ఎత్తి, తదా=అపుడు, శిబికామ్=శిబికను, ఆరోపయత= ఎక్కించెను.

తా. పిమ్మట సుగ్రీవాంగదులు విలపించుచు వాలిని ఎత్తి ఆ శిబికలోనికి ఎక్కించిరి. 27

మూ. ఆరోప్య శిబికాం చైవ వాలినం గతజీవితమ్,
అలఙ్కారైశ్చ వివిధైర్వస్త్రైశ్చ భూషితమ్. 28
ఆజ్ఞాపయత్తదా రాజా సుగ్రీవః ప్లవగేశ్వరః,
ఔర్ధ్వదైహిక మార్యస్య క్రియతామనురూపతః. 29

ప్ర.అ. తదా=అపుడు, ప్లవగేశ్వరః=వానరాధిపతియైన, రాజా=రాజైన, సుగ్రీవః= సుగ్రీవుడు, వివిధైః=అనేకవిధములైన, అలఙ్కారైశ్చ= అలంకారములచేత, మాల్యైః=మాలికలచేత, వస్త్రైశ్చ=వస్త్రములచేత , భూషితమ్=అలంకరించబడిన, గతజీవితమ్=మరణించిన, వాలినమ్=వాలిని, శిబికామ్=శిబికను, ఆరోప్య=అధిష్ఠింపచేసి, ఆజ్ఞాపయత్=ఇట్లు ఆజ్ఞాపించెను. ఆర్యస్య=పూజ్యుడైన అన్నగారియొక్క, ఔర్ధ్వదైహికమ్= ప్రేతకార్యము, అనురూపతః=తగు విధముగా, క్రియతామ్=చేయబడుగాక!

తా. మరణించిన ఆ వాలిని అలంకారములచేత, అనేకవిధములైన పుష్పమాలలచేత వస్త్రములచేత, అలంకరించి, శిబికపై ఎక్కించి, వానరరాజైన సుగ్రీవుడు తన అనుచరులను ఇట్లు ఆజ్ఞాపించెను. "పూజ్యుడైన అన్నగారికి తగు విధముగా ప్రేతకార్యము చేయవలెను."

మూ. విశ్రాణయన్తో రత్నాని వివిధాని బహూని చ,
అగ్రతః ప్లవగా యాన్తు శిబికా తదనన్తరమ్. 30

ప్ర. అ. ప్లవగాః=వానరులు, వివిధాని=అనేకవిధములైన, బహూని= అనేక మైన, రత్నాని=రత్నములను, విశ్రాణయన్తః=పంచుచున్నవారై, అగ్రతః= ముందు, యాన్తు=వెళ్లుదురుగాక! శిబికా=శిబిక, తదనన్తరమ్=వారి వెనుక, (వెళ్లుగాక!)

తా. "వానరులు అనేకవిధములైన అనేకరత్నములను పంచుచు ముందు నడువవలెను. వారి వెనక ఈ శిబిక వెళ్లవలెను". 30

మూ. రాజ్ఞామృద్ధివిశేషా హి దృశ్యన్తే భువి యాదృశాః,
తాదృశైరిహ కుర్వన్తు వానరా భర్తృసత్క్రియామ్. 31

ప్ర.అ. భువి=భూమియందు, రాజ్ఞామ్=రాజులయొక్క, యాదృశాః= ఎట్టి, ఋద్ధివిశేషాః=ఐశ్వర్యవిశేషములు, దృశ్యన్తే=చూడబడుచున్నవో, తాదృశైః=అట్టి వాటితో, వానరాః=వానరులు, భర్తృసత్క్రియామ్= ప్రభువుకు సత్కారమును, కుర్వన్తు=చేయుదురుగాక!

తా. "భూలోకములో రాజులకు ఎట్టి ఐశ్వర్యవిశేషములు ఉండునో అట్టి ఐశ్వర్యవిశేషములతో వానరు లందరు ప్రభువునకు సత్కారము చేయుదురు గాక." 31

మూ. తాదృశం వాలినః క్షిప్రం ప్రాకుర్వన్నౌర్ధ్వదైహికమ్,
అఙ్గదం పరిరభ్యాశు తారప్రభృతయస్తదా, 32
క్రోశన్తః ప్రయయుస్సర్వే వానరా హతబాన్ధవాః.

ప్ర. అ. వాలినః=వాలికి, తాదృశమ్=అట్టి, ఔర్ధ్వదైహికమ్= ప్రేతకార్యమును, క్షిప్రమ్=శీఘ్రముగా, ప్రాకుర్వన్=చేసిరి. తదా= అపుడు, హతబాన్ధవాః=చంపబ డిన బంధువు గల, తారప్రభృతయః=తారుడు మొదలైన, సర్వే=సమస్తమైన, వానరాః=వానరులు, అఙ్గదమ్=అంగదుని, పరిరభ్య=కౌగలించుకొని, క్రోశన్తః=ఏడ్చు చున్నవారై, ఆశు=శీఘ్రముగా, ప్రయయుః=వెళ్లిరి.

తా. అపుడు శీఘ్రముగా వాలికి తగు విధముగా ప్రేతకార్యము చేసిరి. బంధువైన వాలిని కోల్పోయిన తారుడు మొదలైన వానరు లందరు అంగదుని కౌగలించుకొని ఏడ్చుచు నడిచి వెళ్లిరి. 32

మూ. తతః ప్రనిహితాః సర్వా వానర్యోఽస్య వశానుగాః, 33
చుక్రుశు ర్వీర! వీరేతి భూయః క్రోశన్తి తాః ప్రియమ్.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, అస్య=ఈ వాలియొక్క, వశానుగాః= వశమును పొందిన, సర్వాః=సమస్తమైన, వానర్యః=వానరస్త్రీలు, ప్రనిహితాః=

సమీపించినవారై, వీర! వీర! ఇతి=ఓ, వీరుడా! వీరుడా! యని, చుక్రుశుఃఏడ్చిరి. తాఃఆ స్త్రీలు, ప్రియమ్=ప్రియుని గూర్చి, భూయఃమాటిమాటికి, క్రోశన్తి=ఏడ్చిరి.

తా. పిమ్మట ఆ వాలి వశములో నున్న వానరస్త్రీలందరు వాలి దగ్గరకు చేరి ఓ! వీరుడా! ఓ వీరుడా! యని మాటిమాటికి పలుకుచు, తమ ప్రియుని గూర్చి విలపించిరి . 33

మూ. తారాప్రభృతయఃసర్వా వానర్యో హతబాన్ధవాఃఅనుజగ్ముశ్చ భర్తారం క్రోశన్త్యఃకరుణస్వనాఃం. 34

ప్ర. అ. హతబాన్ధవాఃచంపబడిన బంధువు గల, తారాప్రభృతయఃతార మొదలైన, సర్వాఃసమస్తమైన, వానర్యఃవానరస్త్రీలు, కరుణస్వనాఃదీనమైన ధ్వని కలవారై, క్రోశన్త్యఃఏడ్చుచు, భర్తారమ్భర్తను, అనుజగ్ముశ్చఅనుసరించి వెళ్లిరి.

తా. భర్తను కోల్పోయిన తార మొదలైన వానరస్త్రీ లందరు దీన స్వరములతో ఏడ్చుచు భర్తను అనుసరించి వెళ్లిరి. 34

మూ. తాసాం రుదితశబ్దేన వానరీణాం వనాన్తరేవనాని గిరయశ్చైవ విక్రోశన్తీవ సర్వతఃం. 35

ప్ర. అ. వనాన్తరేవనమధ్యమునందు, తాసామ్ఆ, వానరీణామ్ వానర స్త్రీలయొక్క, రుదితశబ్దేనరోదనధ్వనిచేత, సర్వతఃనలువైపుల, వనానివనములు, గిరయశ్చైవపర్వతములు, విక్రోశన్తీవ ఏడ్చుచున్నట్లుండెను.

తా. ఆ వనమధ్యములో వానరస్త్రీల రోదనధ్వని వ్యాపించుటచే నలువైపుల ఉన్న వనములు, పర్వతములు ఏడ్చుచున్నట్లు అనిపించెను. 35

మూ. పులినే గిరినద్యాస్తు వివిక్తే జలసంవృతే, 36
చితాం చక్రుఃసుబహవో వానరా వనచారిణఃం.

ప్ర. అ. వనచారిణఃవనమునందు సంచరించే, సుబహవఃఅనేకులైన, వానరాఃవానరులు, గిరినద్యాఃపర్వతమునుండి ప్రవహించు నదియొక్క, జల సంవృతేజలముచే చుట్టబడిన, వివిక్తేనిర్జనమైన, పులినేఇసుకతిన్నె మీద, చితామ్చితను, చక్రుఃచేసిరి.

తా. వనములో సంచరించే ఆ వానరులు పర్వతమునుండి ప్రవహించు నదీతీరమున చుట్టూ జలమున్న నిర్జనమైన ఒక ఇసుకతిన్నెపై చితను ఏర్పరచిరి.

మూ. అవరోప్య తతఃస్కన్ధాచ్ఛిబికాం వానరోత్తమాఃతస్థురేకాన్తమాశ్రిత్య సర్వే శోకపరాయణాఃం. 37

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సర్వే=సమస్తమైన, వానరోత్తమాః=వానరశ్రేష్ఠులు, స్కన్ధాత్=భుజమునుండి, శిబికామ్=శిబికను, అవరోప్య= దింపి, శోకపరాయణాః=శోకమునకు అధీనులై, ఏకాన్తమ్=ఏకాంతప్రదేశమును, ఆశ్రిత్య=ఆశ్రయించి, తస్థుః=నిలబడిరి.

తా. పిమ్మట ఆ వానరశ్రేష్ఠులు శిబికను భుజములనుండి క్రిందికి దింపి దుఃఖాక్రాంతులై ఒక ప్రక్కగా నిలబడి యుండిరి. 37

మూ. తతస్తారా పతిం దృష్ట్వా శిబికాతలశాయినమ్, 38
ఆరోప్యాజ్కే శిరస్తస్య విలలాప సుదుఃఖితా.

ప్ర. అ. తతః=పిమ్మట, తారా=తార, శిబికాతలశాయినమ్=శిబికపై శయనించి యున్న, పతిమ్=భర్తను, దృష్ట్వా=చూచి, సుదుఃఖితా=చాల దుఃఖించుచున్నదై, తస్య=అతనియొక్క, శిరః=శిరస్సును, అజ్కే=ఒడిలో, ఆరోప్య=ఉంచుకొని, విలలాప=విలపించెను.

తా. అపుడు తార శిబికపై శయనించి యున్న భర్తను చూచి దుఃఖాక్రాంతురాలై ఆతని తల ఒడిలో ఉంచుకొని విలపించెను. 38

మూ. హా! వానరమహారాజ హా నాథ మమ వత్సల! 39
హా మహార్హ! మహాబాహో! హా మమ ప్రియ పశ్య మామ్.
జనం న పశ్యసీమం త్వం కస్మాచ్ఛోకాభిపీడితమ్. 40

ప్ర. అ. హా వానరమహారాజ!=అయ్యో! ఓ వానరమహారాజా! హా మమ నాథ=అయ్యో! నా నాథుడా!, హా మహార్హ!=ఓ శ్రేష్ఠుడా!, హా మహాబాహో!,=అయ్యో! ఓ మహాబాహూ! మమ=నాయొక్క, ప్రియ!=ప్రియుడా!, మామ్=నన్ను, పశ్య=చూడుము. త్వమ్=నీవు, శోకాభిపీడితమ్=శోకముచే పీడింపబడిన, ఇమం జనమ్=ఈ జనుని, కస్మాత్=ఎందువలన, న పశ్యసి=చూచుటలేదు.

తా. అయ్యో! ఓ వానరరాజా! అయ్యో! నా నాథుడా! ఓ వాత్సల్యవంతుడా! అయ్యో! మహాభోగములకు తగినవాడా! అయ్యో! ఓ మహాబాహూ! ఓ! నా ప్రియుడా! నన్ను చూడుము. శోకముచే పీడింపబడిన నన్ను నీవు చూడవేమి? 39-40

మూ. ప్రహృష్టమిహ తే వక్త్రం గతాసోరపి మానద!
అస్తార్కసమవర్ణం చ దృశ్యతే జీవతో యథా. 41

ప్ర. అ. మానద!=గౌరవము నిచ్చువాడా! గతాసోరపి=మరణించినవాడవైనను, తే=నీయొక్క, అస్తార్కసమవర్ణమ్=అస్తాద్రియందున్న సూర్యునితో సమానమైన వర్ణము గల, వక్త్రమ్=ముఖము, జీవతో యథా=జీవించియున్న వాని ముఖము వలె, ఇహ=ఇపుడు, ప్రహృష్టమ్=వికసించినదై, దృశ్యతే= చూడబడుచున్నది.

తా. ఓ గౌరవము నిచ్చువాడా! నీవు మరణించినను అస్తమించుచున్న సూర్యునితో సమానమైన వర్ణము గల నీ ముఖము జీవించియున్నప్పుడు వలె వికసించి యున్నది . 41

మూ. ఏష త్వాం రామరూపేణ కాలః కర్షతి వానర,
యేన స్మ విధవాః సర్వాః కృతా ఏకేషుణా రణే. 42

ప్ర. అ. వానర!=ఓ వానరుడా! ఏషః కాలఃఈ యముడు, త్వామ్= నిన్ను, రామరూపేణ=రాముని రూపముతో, కర్షతి=లాగుచున్నాడు. యేన=ఏ రామునిచేత, రణే=యుద్ధమునందు, ఏకేషుణా=ఒక్క బాణముచేత, సర్వాఃమేమందరము, విధవాఃభర్త లేనివారముగా, కృతాఃచేయబడినామో!

తా. ఓ వానరరాజా! యముడు రాముని రూపములో వచ్చి నిన్ను లాగికొని పోవుచున్నాడు. అతడు యుద్ధములో ఒక్క బాణము ప్రయోగించి మమ్ముల నందరిని భర్త లేనివారినిగా చేసినాడు. 42

మూ. ఇమాస్తాస్తవ రాజేన్ద్ర! వానర్యోఽప్లవగాస్తవ,
పాదైర్వికృష్టమధ్వానమాగతాః కిం న బుధ్యసే. 43

ప్ర. అ. రాజేన్ద్ర!=ఓ రాజేంద్రుడా! తవ=నీయొక్క, తాఃఆ, ఇమాఃఈ, వానర్యఃవానరస్త్రీలు, అప్లవగాఃదుముకి నడవనివారై, పాదైఃపాదములతో, తవ=నీయొక్క, వికృష్టమ్=దూరమైన, అధ్వానమ్=మార్గమును, ఆగతాఃవచ్చినారు. కిమ్=ఎందువలన, న బుధ్యసే=నీవు గుర్తించుటలేదు.

తా. ఓ రాజేంద్రుడా! నీకు సంబంధించిన ఈ వానరస్త్రీ లందరు దుముకి ప్రయాణించకుండగా పాదములతో నడిచి నీ వెనుక ఇంత దూరము వచ్చినారు. నీవు ఎందువలన తెలిసికొనుటలేదు? 43

మూ. తవేష్టా నను చైవేమా భార్యాశ్చన్ద్రనిభాననాః,
ఇదానీం నేక్షసే కస్మాత్సుగ్రీవం ప్లవగేశ్వర! 44

ప్ర. అ. ప్లవగేశ్వర!=ఓ వానరరాజా! ఇమాఃఈ, చన్ద్రనిభాననాఃచంద్రునితో సమానమైన ముఖములు గల, భార్యాఃభార్యలు, తవ=నీకు, ఇష్టాఃనను=ఇష్టమైన వారు కదా. ఇదానీమ్=ఇపుడు, సుగ్రీవమ్=సుగ్రీవుని, కస్మాత్=ఎందువలన, నేక్షసే= చూచుటలేదు?

తా. ఓ వానరరాజా! చంద్రునితో సమానమైన ముఖములు గల ఈ భార్య లందరు నీకు ఇష్టమైనవారే కదా. వీరిని, సుగ్రీవుని ఇపుడు నీవు ఎందుకు చూచుటలేదు? 44

మూ. ఏతే హి సచివా రాజంస్తారప్రభృతయస్తవ,
పురవాసిజన శ్చాయం పరివార్య విషీదతి. 45

ప్ర. అ. రాజన్=ఓ రాజా! తారప్రభృతయః=తారుడు మొదలైన, ఏతే= ఈ, తవ సచివాః=నీ మంత్రులు, (దుఃఖించుచున్నారు). అయమ్=ఈ, పురవాసిజనః= పురములో నివసించు జనము, పరివార్య=చుట్టి నిలచి, విషీదతి= దుఃఖించుచున్నది.

తా. ఓ రాజా! తారుడు మొదలైన నీ మంత్రులు పురములో నివసించు జనులు నీ చుట్టూ నిలచి దుఃఖించుచున్నారు. 45

మూ. విసర్జయైనావ్ సచివాన్ యథాపురమరిన్దమ,
తతః క్రీడామహే సర్వా వనేషు మదనోత్కటాః. 46

ప్ర. అ. అరిన్దమ=ఓ శత్రుసంహారకుడా! ఏనాన్=ఈ, సచివాన్= మంత్రులను, యథాపురమ్=పూర్వమునందువలెనే, విసర్జయ=విడిచిపెట్టుము (పంపి వేయుము). తతః=అటు పిమ్మట, మదనోత్కటాః=ఉత్కటమైన మన్మథుడు గల, సర్వాః=మేమందరము, వనేషు=వనములలో, క్రీడామహే=క్రీడించెదము.

తా. ఓ శత్రుసంహారకుడా! ఈ మంత్రులను పూర్వమునందు వలె వారి వారి స్థానములకు పంపివేయుము. పిమ్మట ఉత్కటమైన మన్మథుడు గల మేము నీతో వనములలో క్రీడించెదము. 46

మూ. ఏవం విలపతీం తారాం పతిశోకపరీవృతామ్,
ఉత్థాపయన్తి స్మ తదా వానర్యః శోకకర్శితాః. 47

ప్ర. అ. ఏవమ్=ఈ విధముగా, విలపతీమ్=విలపించుచున్న, పతిశోకపరీవృ తామ్ =భర్తృశోకముతో కూడిన, తారామ్=తారను, తదా=అపుడు, శోకకర్శితాః =శోకముచే కృశింపచేయబడిన, వానర్యః=వానరస్త్రీలు, ఉత్థాపయన్తి స్మ= లేవదీసిరి.

తా. భర్తృశోకముతో నిండిన తార ఈ విధముగా విలపించుచుండగా, అపుడు శోకముతో కృశించిన వానరస్త్రీలు ఆమెను లేవదీసిరి. 47

మూ. సుగ్రీవేణ తతః సార్ధం సోఽఙ్గదః పితరం రుదన్,
చితామారోపయామాస శోకేనాభిప్లుతేన్ద్రియః. 48

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సః అఙ్గదః=ఆ అంగదుడు, సుగ్రీవేణ సార్ధమ్ =సుగ్రీవునితో కూడ, రుదన్=ఏడ్చుచు, శోకేన=శోకముచేత, అభిప్లుతే న్ద్రియః =నిండిన ఇంద్రియములు గలవాడై, పితరమ్=తండ్రిని, చితామ్=చితను, ఆరోపయామాస=ఎక్కించెను.

తా. పిమ్మట అంగదుడు సుగ్రీవునితో కలసి యేడ్చుచు, శోకముచే సరిగా

పనిచేయని ఇంద్రియములు కలవాడై తండ్రి శరీరమును చితపై ఎక్కించెను.

మూ. తతోఽగ్నిం విధివద్దత్వా సోఽపసవ్యం చకార హ,
పితరం దీర్ఘమధ్వానం ప్రస్థితం వ్యాకులేన్ద్రియః. 49

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సః=అతడు, వ్యాకులేన్ద్రియః= వ్యాకులమైన ఇంద్రియములు గలవాడై, విధివత్=యథాశాస్త్రముగా, అగ్నిమ్= అగ్నిని, దత్వా=ఇచ్చి, దీర్ఘమ్=దీర్ఘమైన, అధ్వానమ్=మార్గమును గూర్చి, ప్రస్థితమ్=ప్రయాణమైన, పితరమ్=తండ్రిని, అపసవ్యం చకార=అప్రదక్షిణునిగా చుట్టూ తిరిగెను.

తా. వ్యాకులములైన ఇంద్రియములు గల అంగదుడు యథాశాస్త్రముగా చితకు నిప్పు ముట్టించి దీర్ఘప్రయాణమునకై వెళ్లుచున్న తండ్రికి చుట్టూ అప్రదక్షిణముగా తిరిగెను. 49

మూ. సంస్కృత్య వాలినం తం తు విధివత్ప్లవగర్షభాః,
ఆజగ్మురుదకం కర్తుం నదీం శుభజలాం శివామ్. 50

ప్ర. అ. ప్లవగర్షభాః=వానరశ్రేష్ఠులు, తం వాలినమ్=ఆ వాలిని, విధివత్= యథాశాస్త్రముగా, సంస్కృత్య=సంస్కరించి, ఉదకం కర్తుమ్=ఉదకము చేయుటకు (జలతర్పణములు ఇచ్చుటకు), శుభజలామ్=పవిత్రమైన జలము గల, శివామ్ =మంగళకరమైన, నదీమ్=నదిని గూర్చి, ఆజగ్ముఃవచ్చిరి.

తా. వానరశ్రేష్ఠులు వాలికి దహనసంస్కారములు చేసి జలతర్పణము లిచ్చుటకై పవిత్రములైన ఉదకము గల మంగళప్రదమైన నది దగ్గరకు వెళ్లిరి. 50

మూ. తతస్తే సహితాస్తత్ర అఙ్గదం స్థాప్య చాగ్రతః,
సుగ్రీవతారాసహితాః సిషిచుర్వానరా జలమ్. 51

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సుగ్రీవతారాసహితాఃసుగ్రీవునితోను, తార తోను కూడిన, తే వానరాఃఆ వానరులు, తత్ర=అక్కడ, సహితాఃకూడినవారై, అఙ్గదమ్=అంగదుని, అగ్రతఃఎదుట, స్థాప్య=ఉంచుకొని, జలమ్=జలమును సిషిచుఃతడిపిరి (ఇచ్చిరి).

తా. పిమ్మట సుగ్రీవునితోను, తారతోను గూడిన ఆ వానరు లందరు అంగదుని ముందు ఉంచుకొని, ఆ నదిదగ్గర చేరి జలతర్పణములు చేసిరి. 51

మూ. సుగ్రీవేణేవ దీనేన దీనో భూత్వా మహాబలః,
సమానశోకః కాకుత్స్థః ప్రేతకార్యాణ్యకారయత్. 52

ప్ర. అ. మహాబలఃగొప్ప బలము గల, కాకుత్స్థఃరాముడు, దీనేన= దీనుడైన, సుగ్రీవేణ=సుగ్రీవునితో, సమానశోకఃసమానమైన శోకము కలవాడై, దీనఃదీనుడుగా, భూత్వా=అయి, ప్రేతకార్యాణి= ప్రేతకార్యములను, అకారయత్=చేయించెను.

తా. మహాబలశాలియైన రాముడు దీనుడైన సుగ్రీవుని వలెనే శోకాక్రాంతుడై దీనుడై ఆతనిచేత ప్రేతకార్యమును చేయించెను. 52

మూ. తతస్తు తం వాలిన మగ్ర్యపౌరుషం
ప్రకాశమిక్ష్వాకువరేషుణా హతమ్,
ప్రదీప్య దీప్తాగ్నిసమౌజసం తదా
సలక్ష్మణం రామము పేయివాన్ హరిః. 53

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కింధాకాణ్డే
పఞ్చవింశ స్సర్గః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, అగ్ర్యపౌరుషమ్=శ్రేష్ఠమైన పౌరుషము గలవాడు, ప్రకాశమ్=ప్రసిద్ధుడు, ఇక్ష్వాకువరేషుణా=రాముని బాణముచేత, హతమ్=చంపబడినవాడు అయిన, అగ్నిసమౌజసమ్=ప్రజ్వలించుచున్న అగ్నితో సమానమైన, తం వాలినమ్=ఆ వాలిని, ప్రదీప్య=దహనముచే సంస్కరించి, తదా=అప్పుడు, హరిః=వానరుడైన సుగ్రీవుడు, సలక్ష్మణమ్=లక్ష్మణునితో కూడిన, దీప్తాగ్నిసమౌజసమ్=ప్రజ్వలించుచున్న అగ్నితో సమమైన కాంతిగల, రామమ్= రాముని, ఉపేయివాన్=చేరినాడు.

తా. పిమ్మట శ్రేష్ఠమైన పరాక్రమము కలవాడు, ప్రసిద్ధుడు, రాముని బాణముచే చంపబడినవాడు అయిన ఆ వాలికి దహనసంస్కారము చేసి, సుగ్రీవుడు ప్రజ్వలించుచున్న అగ్నితో సమానమైన తేజస్సు గల లక్ష్మణసహితుడైన రాముని వద్దకు వెళ్లెను. 53

"బాలానందిని"యను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో
ఇరువది ఐదవ సర్గ సమాప్తము

అథ షడ్వింశః సర్గః

[సుగ్రీవుని రాజ్యాభిషేకనిమిత్తము కిష్కింధలోనికి రావలెనని హనుమంతుడు రాముని ప్రార్థించుట. నేను నగరములో ప్రవేశించను అని చెప్పి రాముడు సుగ్రీవుని రాజ్యాభిషేకమునకు అనుమతి ఇచ్చుట. సుగ్రీవాంగదుల అభిషేకము]

మూ. **తతః శోకాభిసంతప్తం సుగ్రీవం క్లిన్నవాససమ్,**
శాఖామృగమహామాత్రాః పరివార్యోపతస్థిరే. 1

ప్ర. అ. తతః=అటు పిమ్మట, శోకాభిసంతప్తమ్=శోకముచే తపింపచేయబడినవాడు, క్లిన్నవాససమ్=తడిసిన వస్త్రములు కలవాడు అయిన, సుగ్రీవమ్=సుగ్రీవుని, శాఖామృగమహామాత్రాః=మంత్రులైన వానరులు, పరివార్య= చుట్టుకొని, ఉపతస్థిరే=సేవించిరి.

తా. పిమ్మట మంత్రులైన వానరు లందరు శోకముచే పీడింపబడిన, తడిసిన వస్త్రములు గల సుగ్రీవుని చుట్టు నిలిచి అతనిని సేవించిరి. 1

మూ. **అభిగమ్య మహాబాహుం రామమక్లిష్టకారిణమ్,**
స్థితాః ప్రాఞ్జలయః సర్వే పితామహమివర్షయః. 2

ప్ర. అ. సర్వే=ఆ వానరులందరు, పితామహమ్=బ్రహ్మదేవుని, ఋషయః ఇవ=ఋషులు వలె, మహాబాహుమ్=గొప్ప బాహువులు కలవాడు, అక్లిష్టకారిణమ్=క్లేశము లేకుండగా పనులు చేయువాడు అయిన, రామమ్=రాముని, అభిగమ్య=చేరి, ప్రాఞ్జలయః=కట్టబడిన దోసిళ్లు గలవారై, స్థితాః=నిలబడిరి.

తా. ఆ వానరులందరు ఋషులు బ్రహ్మదేవుని వద్దకు వెళ్లి నట్లు మహాబాహువు, శ్రమ పడకుండ పనిచేయువాడు అయిన రాముని వద్దకు వెళ్లి నమస్కరించుచు నిలబడిరి. 2

మూ. **తతః కాఞ్చనశైలాభ స్తరుణార్కనిభాననః,**
అబ్రవీత్ప్రాఞ్జలిర్వాక్యం హనూమాన్మారుతాత్మజః. 3

ప్ర. అ. తతః=అటు పిమ్మట, కాఞ్చనశైలాభః=మేరుపర్వతము వంటి కాంతి గలవాడు, తరుణార్కనిభాననః=లేత సూర్యునితో సమానమైన ముఖము గల వాడు, మారుతాత్మజః=వాయుకుమారుడు అయిన, హనూమాన్=హనుమంతుడు, ప్రాఞ్జలిః=కట్టబడిన దోసిలి కలవాడై, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్= పలికెను.

తా. పిమ్మట మేరుపర్వతము వంటి కాంతి, బాలసూర్యునితో సమానమైన

ముఖము గల వాయుపుత్రుడైన హనుమంతుడు అంజలి ఘటించి ఇట్లు పలికెను.

మూ. భవత్ప్రసాదాత్కాకుత్స్థ పితృపైతామహం మహత్,
వానరాణాం సుదంష్ట్రాణాం సమ్పన్నబలశాలినామ్,
మహాత్మనాం సుదుష్ప్రాపం ప్రాప్తం రాజ్యమిదం ప్రభో. 4

ప్ర. అ. ప్రభో=ఓ ప్రభూ! కాకుత్స్థ=ఓ రామా! సుదంష్ట్రాణామ్=మంచి కోరలు గలవారు, సమ్పన్నబలశాలినామ్=అధికమైన బలముతో ప్రకాశించుచున్నవారు, మహాత్మనామ్=మహాత్ములు అయిన, వానరాణామ్=వానరులయొక్క, ఇదమ్=ఈ, పితృపైతామహమ్=తండ్రి తాతలకు సంబంధించిన, మహత్=గొప్పదైన, సుదుష్ప్రాపమ్=పొందుటకు చాల కష్టమైన, రాజ్యమ్=రాజ్యము, భవత్ప్రసాదాత్=నీ అనుగ్రహమువలన, ప్రాప్తమ్=పొందబడినది.

తా. ఓ! ప్రభూ! రామా! సుగ్రీవుడు, మంచి కోరలు కలవారు, అధికమైన బలముతో ప్రకాశించుచున్నవారు, బుద్ధిశాలురు అయిన వానరుల రాజ్యమును నీ యనుగ్రహమువలన పొందగలిగినాడు. తండ్రి తాతలకు సంబంధించిన ఈ గొప్ప రాజ్యము పొందుట చాలా కష్టమైన పని. 4

మూ. భవతా సమనుజ్ఞాతః ప్రవిశ్య నగరం శుభమ్, 5
సంవిధాస్యతి కార్యాణి సర్వాణి ససుహృద్గణః,
స్నాతోఽయం వివిధైర్గన్ధైరౌషధైశ్చ యథావిధి. 6

ప్ర. అ. అయమ్=ఈ సుగ్రీవుడు, ససుహృద్గణః=మిత్రగణముతో కూడినవాడై, భవతా=నీచేత, సమనుజ్ఞాతః=అనుజ్ఞ ఇవ్వబడినవాడై, శుభమ్= సుందరమైన, నగరమ్=నగరమును, ప్రవిశ్య=ప్రవేశించి, వివిధైః= అనేకవిధములైన, గన్ధైః=గంధములతోను, ఔషధైశ్చ=ఔషధములతోను, యథావిధి=యథాశాస్త్రముగ, స్నాతః=అభిషిక్తుడై, సర్వాణి=సమస్తమైన, కార్యాణి=కార్యములను, సంవిధాస్యతి=చేయగలడు.

తా. ఈ సుగ్రీవుడు మిత్రగణముతో గూడి నీ యనుజ్ఞచే సుందరమైన కిష్కింధానగరమును ప్రవేశించి, అక్కడ అనేకవిధములైన సుగంధద్రవ్యముల తోను, ఔషధములతోను యథాశాస్త్రముగా రాజ్యాభిషిక్తుడై అన్ని కార్యములను చక్కబెట్టగలడు. 5, 6

మూ. అర్చయిష్యతి మాల్యైశ్చ రత్నైశ్చ త్వాం విశేషతః,
ఇమాం గిరిగుహాం రమ్యామభిగన్తుం త్వమర్హసి. 7
కురుష్వ స్వామిసంబన్ధం వానరాన్ సమ్ప్రహర్షయ.

ప్ర. అ. మాల్యైశ్చ=పుష్పమాలలతోను, రత్నైశ్చ=రత్నములతోను, విశేషతః=విశేషించి, త్వామ్=నిన్ను, అర్చయిష్యతి=పూజించగలడు. త్వమ్=నీవు, రమ్యామ్=సుందరమైన, ఇమామ్=ఈ, గిరిగుహామ్= పర్వతగుహారూపమైన కిష్కిం

ధానగరమును, అభిగన్తుమ్=పొందుటకు, అర్హసి= తగి యున్నావు. వానరాన్=వానరులను, స్వామి సంబన్ధమ్=ప్రభువుతో సంబంధమును, కురుష్వ=చేయుము. సమ్ప్రిహర్షయ=సంతోషింపచేయుము.

తా. అతడు నీకు మాల్యములను రత్నములను (శ్రేష్ఠమైన వస్తువులను) సమర్పించి విశేషించి పూజించగలడు. నీవు సుందరమైన ఈ కిష్కింధానగరమునకు వచ్చి వానరులకు రాజును ఏర్పరచి వారికి ఆనందమును కలుగజేయుము. 7

మూ. ఏవముక్తో హనుమతా రాఘవః పరవీరహా, 8
ప్రత్యువాచ హనూమన్తం బుద్ధిమాన్ వాక్యకోవిదః.

ప్ర. అ. హనుమతా=హనుమంతునిచేత, ఏవమ్=ఇట్లు, ఉక్తః= పలుకబడిన, పరవీరహా=శత్రువీరులను సంహరించు వాడైన, వాక్యకోవిదః= మాటలలో పండితుడైన, బుద్ధిమాన్=బుద్ధిమంతుడైన, రాఘవః= రాముడు, హనూమన్తమ్=హనుమంతుని గూర్చి, ప్రత్యువాచ=తిరిగి పలికెను.

తా. శత్రువీరసంహారకుడు, బుద్ధిమంతుడు, మాటలలో నేర్పరి అయిన రాముడు హనుమంతుని మాటలు విని ఆతనితో యిట్లనెను. 8

మూ. చతుర్దశ సమాః సౌమ్య! గ్రామం వా యది వా పురమ్, 9
న ప్రవేక్ష్యామి హనుమన్ పితుర్నిర్దేశపాలకః.

ప్ర. అ. సౌమ్య=ఓ సౌమ్యుడా! హనుమన్=ఓ హనుమంతుడా! పితుః= తండ్రియొక్క, నిర్దేశపాలకః=ఆజ్ఞను పాలించుచున్నవాడనై, చతుర్దశ= పదునాలుగు, సమాః=సంవత్సరములను, గ్రామం వా=గ్రామమును గాని, యది వా=లేక, పురమ్=పట్టణమును గాని, న ప్రవేక్ష్యామి=ప్రవేశించను.

తా. సౌమ్యుడవైన హనుమంతుడా! నేను నా తండ్రి ఆజ్ఞను పాలించుచు పదునాలుగు సంవత్సరములు గ్రామములోనికి గాని, పట్టణములోనికి గాని ప్రవేశించను. 9

మూ. సుసమృద్ధాం గుహాం దివ్యాం సుగ్రీవో వానరర్షభః, 10
ప్రవిష్టో విధివద్వీరః క్షిప్రం రాజ్యేఽభిషిచ్యతామ్.

ప్ర. అ. సుసమృద్ధామ్=చాల సమృద్ధమైన, దివ్యామ్=శ్రేష్ఠమైన, గుహామ్ = గుహను, (కిష్కింధను) ప్రవిష్టః = ప్రవేశించిన, వీరః= వీరుడైన, వానరర్షభః = వానరశ్రేష్ఠుడైన , సుగ్రీవః = సుగ్రీవుడు, క్షిప్రమ్ = శీఘ్రముగా విధివత్ = యథాశాస్త్రముగా , రాజ్యే = రాజ్యమునందు, అభిషిచ్యతామ్ = అభిషేకింపబడుగాక!

తా. వానరశ్రేష్ఠుడు, వీరుడు అయిన సుగ్రీవుని సర్వసమృద్ధమైన

శ్రేష్ఠమైన కిష్కింధానగరమునకు తీసికొని వెళ్ళి వెంటనే యథాశాస్త్రముగా ఆతనికి రాజ్యాభిషేకము చేయుడు. 10

మూ. ఏవముక్త్వా హనూమన్తం రామః సుగ్రీవమబ్రవీత్, 11
వృత్తజ్ఞో వృత్తసమ్పన్నముదారబలవిక్రమమ్.

ప్ర. అ. వృత్తజ్ఞః = లౌకికప్రవృత్తిని ఎరిగిన, రామః = రాముడు, హనూమన్తమ్ = హనుమంతుని గూర్చి, ఏవమ్ = ఇట్లు, ఉక్త్వా = పలికి, వృత్తసమ్పన్నమ్ = మంచినడవడికతో కూడినవాడు , ఉదారబలవిక్రమమ్ = గొప్ప బలము, పరాక్రమము కలవాడు అయిన, సుగ్రీవమ్ = సుగ్రీవుని గూర్చి, అబ్రవీత్ = పలికెను.

తా. లోకవ్యవహారము బాగుగా తెలిసిన రాముడు హనుమంతునితో ఇట్లు చెప్పి సదాచారసంపన్నుడు, ఉత్తమమైన బలపరాక్రమములు గలవాడు అయిన సుగ్రీవునితో యిట్లు పలికెను. 11

మూ. ఇమమప్యఙ్గదం వీరం యౌవరాజ్యేఽభిషేచయ, 12
జ్యేష్ఠస్య హి సుతో జ్యేష్ఠః సదృశో విక్రమేణ చ,
అఙ్గదోఽయమదీనాత్మా యౌవరాజ్యస్య భాజనమ్. 13

ప్ర. అ. వీరమ్ = వీరుడైన, ఇమమ్ = ఈ, అఙ్గదమపి = అంగదుని కూడ, యౌవరాజ్యే = యౌవరాజ్యమునందు, అభిషేచయ = అభిషిక్తుని చేయుము. జ్యేష్ఠస్య =నీ యన్నగారైన వాలియొక్క, జ్యేష్ఠః సుతః =పెద్ద కుమారుడు, విక్రమేణ=పరాక్రమముచేత, సదృశః = సమానుడు, అదీనాత్మా = దీనము గాని మనస్సు గలవాడైన, అయమ్ అఙ్గదః = ఈ అంగదుడు, యౌవరాజ్యస్య = యౌవరాజ్యమునకు, భాజనమ్ = పాత్రమైనవాడు.

తా. వీరుడైన ఈ అంగదుని యౌవరాజ్యాభిషిక్తుని చేయుము. మీ అన్నగారి పెద్దకుమారుడు పరాక్రమముచేత అతనితో సమానుడు, ఉత్సాహవంతుడు అయిన ఈ అంగదుడు యౌవరాజ్యమునకు తగినవాడు. 12,13

మూ. పూర్వోఽయం వార్షికో మాసః శ్రావణః సలిలాగమః, 14
ప్రవృత్తాః సౌమ్య చత్వారో మాసా వార్షికసంజ్ఞితాః.

ప్ర. అ. సౌమ్య! = ఓ సౌమ్యుడా, వార్షికసంజ్ఞితాః = వర్షమునకు సంబంధించిన వని పేరు గల, చత్వారః మాసాః =నాలుగు మాసములు, ప్రవృత్తాః = ప్రారంభమైనవి. అయమ్ =ఇది, సలిలాగమః = అధికవర్షములు వచ్చు, వార్షికః = వర్షకాలసంబంధమైన , పూర్వః = మొదటిదైన, శ్రావణః మాసః = శ్రావణమాసము.

తా. ఓ సౌమ్యుడా ! వర్షకాల మని చెప్పబడు నాలుగు మాసముల

కాలము ప్రారంభ మైనది . ఆ వర్షకాలములో ఇది ఎక్కువ వర్షములు కురియు శ్రావణమాసము. 14

మూ. వాయముద్యోగసమయః ప్రవిశ త్వం పురీం శుభామ్,
అస్మిన్వత్స్యామ్యహం సౌమ్య పర్వతే సహ లక్ష్మణః. 15

ప్ర. అ. సౌమ్య! = ఓ సౌమ్యుడా! అయమ్ = ఇది, ఉద్యోగసమయః = ప్రయత్నమునకు సమయము, న = కాదు. త్వమ్ = నీవు, శుభామ్ = సుందరమైన, పురీమ్ = పట్టణమును, ప్రవిశ = ప్రవేశించుము. అహమ్ = నేను, సహలక్ష్మణః = లక్ష్మణునితో కూడినవాడనై, అస్మిన్ పర్వతే = ఈ పర్వతమునందు, వత్స్యామి = నివసించగలను.

తా. ఓ సౌమ్యుడా! సీతాన్వేషణప్రయత్నము చేయుటకు తగిన సమయము కాదు. నీవు సుందరమైన కిష్కింధానగరమునకు వెళ్లుము. నేను లక్ష్మణసహితుడనై ఈ పర్వతముమీద నివసించెదను. 15

మూ. ఇయం గిరిగుహా రమ్యా విశాలా యుక్తమారుతా,
ప్రభూతసలిలా సౌమ్య! ప్రభూతకమలోత్పలా. 16

ప్ర. అ. సౌమ్య! = ఓ సౌమ్యుడా ! ఇయమ్ = ఈ, గిరిగుహా = పర్వతగుహ, రమ్యా = సుందరమైనది. విశాలా = విశాలమైనది. యుక్తమారుతా = తగిన వాయువు గలది, ప్రభూతసలిలా = అధికమైన ఉదకము గలది, ప్రభూతకమలోత్పలా = అధికమైన కమలములు కలువలు కలది.

తా. ఓ సౌమ్యుడా! రమ్యమైన ఈ పర్వతగుహ విశాలముగా ఉన్నది. గాలి చక్కగా వీచుచున్నది. ఇచట ఉదకము, పద్మములు, కలువలు సమృద్ధిగా లభించుచున్నవి. 16

మూ. కార్తికే సమనుప్రాప్తే త్వం రావణవధే యత,
ఏష నః సమయః సౌమ్య ప్రవిశ త్వం స్వమాలయమ్. 17
అభిషిఞ్చస్వ రాజ్యే చ సుహృదః సమ్ప్రిహర్షయ.

ప్ర. అ. కార్తికే = కార్తికమాసము, సమనుప్రాప్తే = వచ్చిన దగుచుండగా, త్వమ్ = నీవు, రావణవధే = రావణుని వధ విషయమున, యత = ప్రయత్నించుము. సౌమ్య ! = ఓ సౌమ్యుడా ! ఏషః = ఇది, నః = మనయొక్క, సమయః = ఒడబాటు. త్వమ్ = నీవు, స్వమ్ = నీ సంబంధమైన, ఆలయమ్ = గృహమును, ప్రవిశ = ప్రవేశించుము. రాజ్యే =రాజ్యమునందు, అభిషిఞ్చస్వ=అభిషిక్తుడ వగుము. సుహృదః = మిత్రులను, సమ్ప్రిహర్షయ = సంతోషపెట్టుము.

తా. ఓ సౌమ్యుడా! కార్తికమాసము వచ్చిన పిమ్మట నీవు రావణ

వధవిషయమున ప్రయత్నించుము. ఇదియే మన ఒడంబడిక. ఇప్పుడు నీవు నీ యింటికి వెళ్లుము. నీవు రాజ్యాభిషిక్తుడవై మిత్రులకు సంతోషము కలిగించుము.

మూ. ఇతి రామాభ్యనుజ్ఞాతః సుగ్రీవో వానరర్షభః, 18
ప్రవివేశ పురీం రమ్యాం కిష్కిన్ధాం వాలిపాలితామ్.

ప్ర. అ. ఇతి = ఇట్లు, రామాభ్యనుజ్ఞాతః = రామునిచేత అనుమతింపబడిన, వానరర్షభః= వానరశ్రేష్ఠుడైన, సుగ్రీవః = సుగ్రీవుడు, వాలిపాలితామ్ = వాలిచేత పరిపాలింపబడిన, రమ్యామ్ = సుందరమైన, కిష్కిన్ధాం పురీమ్ = కిష్కింధానగరమును, ప్రవివేశ = ప్రవేశించెను.

తా. వానరశ్రేష్ఠుడైన సుగ్రీవుడు ఈ విధముగా రామునిచే అనుమతింపబడిన వాడై అంతవరకు వాలిచే పరిపాలింపబడిన సుందరమైన కిష్కింధానగరమును ప్రవేశించెను. 18

మూ. తం వానరసహస్రాణి ప్రవిష్టం వానరేశ్వరమ్, 19
అభివాద్య ప్రవిష్టాని సర్వతః పర్యవారయన్.

ప్ర. అ. వానరేశ్వరమ్ = వానరప్రభువైన, ప్రవిష్టమ్ = ప్రవేశించిన, తమ్ = అతనిని, అభివాద్య = నమస్కరించి, వానరసహస్రాణి = వానరులయొక్క సహస్రములు, ప్రవిష్టాని = ప్రవేశించినవై, సర్వతః = నలువైపుల , పర్యవారయన్ = చుట్టుకొని ఉండెను.

తా. వేలకొలది వానరులు నగరములో ప్రవేశించిన వానరరాజైన ఆ సుగ్రీవునకు నమస్కరించి ఆతని వెనుక నగరములో ప్రవేశించి నలువైపుల ఆతనిని చుట్టుకొని ఉండిరి. 19

మూ. తతః ప్రకృతయః సర్వా దృష్ట్వా హరిగణేశ్వరమ్, 20
ప్రణమ్య మూర్ధ్నా పతితా వసుధాయాం సమాహితాః.

ప్ర. అ. తతః = అటు పిమ్మట, సర్వాః = సమస్తమైన, ప్రకృతయః = ప్రకృతులు, హరిగణేశ్వరమ్ =వానరగణములకు ప్రభువైన సుగ్రీవుని, దృష్ట్వా = చూచి, మూర్ధ్నా = శిరస్సుతో, ప్రణమ్య = నమస్కరించి, సమాహితాః = సావధానచిత్తులై, వసుధాయామ్ = నేలమీద, పతితాః = పడిరి.

తా. పిమ్మట మంత్రులు మొదలగు ప్రకృతులు అందరు ఆ సుగ్రీవుని చూచి, శిరస్సు వంచి నమస్కరించుచు సావధానచిత్తులై నేలపై బడి నమస్కరించిరి.

మూ. సుగ్రీవః ప్రకృతీః సర్వాః సమ్భాష్యోత్థాప్య వీర్యవాన్, 21
భ్రాతురన్తఃపురం సౌమ్యం ప్రవివేశ మహాబలః.

ప్ర. అ. వీర్యవాన్=పరాక్రమము కలవాడు, మహాబలః=గొప్ప బలము

కలవాడు అయిన, సుగ్రీవః=సుగ్రీవుడు, సర్వాః=సమస్తమైన, ప్రకృతీః= ప్రకృతులను, ఉత్థాప్య=లేవదీసి, సంభాష్య=పలకరించి, భ్రాతుః= సోదరునియొక్క, సౌమ్యమ్=సుందరమైన, అన్తఃపురమ్=అంతఃపురమును, ప్రవివేశ=ప్రవేశించెను.

తా. పరాక్రమవంతుడు, మహాబలశాలి అయిన సుగ్రీవుడు నేలపై బడి నమస్కరించుచున్న మంత్రులు మొదలగు వారిని లేవదీసి, వారితో మాటలాడి, అన్నగారి సుందరమైన అంతఃపురములో ప్రవేశించెను. 21

మూ. ప్రవిష్టం భీమవిక్రాన్తం సుగ్రీవం వానరర్షభమ్, 22
అభ్యషిఞ్చన్త సుహృదః సహస్రాక్షమివామరాః.

ప్ర. అ. ప్రవిష్టమ్=అంతఃపురములో ప్రవేశించిన, భీమవిక్రాన్తమ్=భయంకరమైన విక్రమముగల, వానరర్షభమ్=వానరశ్రేష్ఠుడైన, సుగ్రీవమ్=సుగ్రీవుని, సుహృదః =స్నేహితులు, అమరాః=దేవతలు, సహస్రాక్షమ్ ఇవ=దేవేంద్రునివలె, అభ్యషిఞ్చన్త =అభిషేకించిరి.

తా. భయంకరమైన పరాక్రమము గలవాడు, వానరశ్రేష్ఠుడు అయిన సుగ్రీవుడు లోపల ప్రవేశించిన పిమ్మట, దేవతలు ఇంద్రునకు వలె, ఆతని మిత్రులు అతనికి రాజ్యాభిషేకము చేసిరి. 22

మూ. తస్య పాణ్డురమాజహ్రుశ్ఛత్రం హేమపరిష్కృతమ్. 23
శుక్లే చ వాలవ్యజనే హేమదణ్డే యశస్కరే,
తథా రత్నాని సర్వాణి సర్వబీజౌషధాని చ. 24
పక్షిరాణాం చ వృక్షాణాం ప్రరోహాన్ కుసుమాని చ.
శుక్లాని చైవ వస్త్రాణి శ్వేతం చైవానులేపనమ్. 25
సుగన్ధీని చ మాల్యాని స్థలజాన్యమ్బుజాని చ,
చన్దనాని చ దివ్యాని గన్ధాంశ్చ వివిధాన్ బహూన్. 26
అక్షతం జాతరూపం చ ప్రియఙ్గుమధుసర్పిషీ,
దధి చర్మ చ వైయాఘ్రం పరార్ధ్యా చాప్యుపానహౌ, 27
సమాలంబనమాదాయ గోరోచనం మనశ్శిలామ్,
ఆజగ్ముస్తత్ర ముదితా వరాః కన్యాశ్చ షోడశ. 28

ప్ర. అ. పాణ్డురమ్=తెల్లనిది, హేమపరిష్కృతమ్=బంగారముచేత అలంకరింపబడినది అయిన, ఛత్రమ్=ఛత్రమును, హేమదణ్డే=బంగారు దండముగల, యశస్కరే=కీర్తిని కలిగించు, శుక్లే=తెల్లని, వాలవ్యజనే చ= వింజామరలను, తస్య=ఆతనికి, ఆజహ్రుః=తీసికొనివచ్చిరి. తథా=మరియు, షోడశ=పదహారు గురు, ముదితాః=ఆనందముతో కూడిన, వరాః= శ్రేష్ఠలైన, కన్యాశ్చ=కన్యలు, సర్వాణి=సమస్తమైన, రత్నాని= రత్నములను, సర్వబీజౌషధాని చ=సమస్తమైన

బీజములను ఔషధములను, సక్షీరాణామ్=పాలతో కూడిన, వృక్షాణామ్=వృక్షములయొక్క, ప్రరోహాన్= అంకురములను,కుసుమాని చ=పుష్పములను, శుక్లాని=తెల్లని, వస్త్రాణి చైవ=వస్త్రములను, శ్వేతమ్=తెల్లని, అనులేపనం చైవ=మైపూతను, సుగన్ధీని=మంచి గంధము గల, మాల్యాని=మాలికలను, స్థలజాని= నేలపై పుట్టిన, అమ్బుజాని చ=పద్మములను, దివ్యాని=శ్రేష్ఠములైన, చన్దనాని చ=చందనములను, వివిధాన్=అనేకవిధములైన, బహూన్= అనేకమైన, గన్ధాంశ్చ=సుగంధద్రవ్యములను, అక్షతమ్=అక్షతలను,జాతరూపం చ=బంగారమును, ప్రియఙ్గుమధుసర్పిషీ=ప్రియంగుధాన్యమును తేనెను నేతిని, దధి=పెరుగును, వైయాఘ్రమ్=వ్యాఘ్రమునకు సంబంధించిన, చర్మ చ= చర్మను, పరార్థ్యా=శ్రేష్ఠములైన, ఉపానహౌ=పాదుకలను, సమాలమ్భనమ్=ఒంటికినలుగు పెట్టుకొను చూర్ణమును, గోరోచనమ్= గోరోచనమును, మనశ్శిలామ్=మనశ్శిలను, ఆదాయ=తీసికొని, తత్ర= అక్కడ, ఆజగ్ముఃవచ్చిరి.

తా. ఆ సుగ్రీవునికొరకై బంగారముచే అలంకరింపబడిన శ్వేతఛత్రమును, బంగారు దండములు గల కీర్తిని కలిగించు తెల్లని వింజామరలను తీసికొని వచ్చిరి. సంతోషించుచున్న పదహారుగురు ఉత్తమకన్యకలు అన్ని రత్నములను, అన్ని ధాన్యములను, ఓషధులను, పాలచెట్ల అంకురములను, పుష్పములను, తెల్లని వస్త్రములను, తెల్లని మైపూతను, సువాసన గల పుష్పములను, మెట్ట తామరపూవులను, శ్రేష్ఠములైన చందనములను, అనేకవిధములైన చాల సుగంధద్రవ్యములను, అక్షతలను, బంగారమును, ప్రియంగుధాన్యమును, తేనెను, నేతిని, పెరుగును, వ్యాఘ్రచర్మను, శ్రేష్ఠములైన పాదుకలను, ఒంటికి నలుగు పెట్టు చూర్ణమును గోరోచనమును మణిశిలను తీసికొని వచ్చిరి. 23-28

మూ. తతస్తే వానరశ్రేష్ఠమభిషేక్తుం యథావిధి,
రత్నైర్వస్త్రైశ్చ భక్ష్యైశ్చ తోషయిత్వా ద్విజర్షభాన్. 29

ప్ర. అ. తతఃఅటు పిమ్మట, రత్నైఃరత్నములచేతను, వస్త్రైశ్చ=వస్త్రములచేతను, భక్ష్యైఃభక్ష్యములచేతను, ద్విజర్షభాన్= బ్రాహ్మణశ్రేష్ఠులను, తోషయిత్వా=సంతోషపెట్టి, తే=వారు, యథావిధి= యథాశాస్త్రముగా, వానరశ్రేష్ఠమ్=వానరశ్రేష్ఠుడైన సుగ్రీవుని, అభిషేక్తుమ్= అభిషేకించుటకు, (ప్రారంభించిరి)

తా. పిమ్మట ఆ వానరులు బ్రాహ్మణశ్రేష్ఠులకు రత్నములు, వస్త్రములు, భక్ష్యములు ఇచ్చి వారిని సంతోషపెట్టి, సుగ్రీవునకు యథావిధిగా అభిషేకము చేయ ప్రారంభించిరి. 29

మూ. తతఃకుశపరిస్తీర్ణం సమిద్ధం జాతవేదసమ్,
మన్త్రిపూతేన హవిషా హుత్వా మన్త్రవిదో జనాఃం. 30

ప్ర. అ. తతః=అటుపిమ్మట, మన్త్రివిదః=మంత్రవేత్తలైన, జనాః= జనులు, కుశపరిస్తీర్ణమ్=చుట్టూ దర్భలు పరిచిన, సమిద్ధమ్= ప్రజ్వలించుచున్న, జాతవేదసమ్=అగ్నిని, మన్త్రిపూతేన=మంత్రముచే పవిత్రమైన, హవిషా=హవిస్సుతో, హుత్వా=హోమముచేసి పూజించిరి.

తా. పిమ్మట మంత్రవేత్తలైన జనులు చుట్టూ దర్భలు పరిచిన ప్రజ్వలించుచున్న అగ్నితో మంత్రములచే పవిత్రమైన హవిస్సును హోమము చేసిరి.

మూ. తతో దేవప్రతిష్ఠానే వరాస్తరణసంవృతే,
ప్రాసాదశిఖరే రమ్యే చిత్రమాల్యోపశోభితే. 31
ప్రాఙ్ముఖం విధివన్మన్త్రైః స్థాపయిత్వా వరాసనే,
నదీనదేభ్యః సంహృత్య తీర్థేభ్యశ్చ సమన్తతః. 32
ఆహృత్య చ సముద్రేభ్యః సర్వేభ్యో వానరర్షభాః.
అపః కనకకుమ్భేషు నిధాయ విమలం జలమ్. 33
శుభై ర్వృషభశృఙ్గైశ్చ కలశైశ్చైవ కాఞ్చనైః,
శాస్త్రదృష్టేన విధినా మహర్షివిహితేన చ. 34
గజో గవాక్షో గవయః శరభో గన్ధమాదనః,
మైన్దశ్చ ద్వివిదశ్చైవ హనుమాన్ జామ్బవాంస్తథా. 35
అభ్యషిఞ్చన్త సుగ్రీవం ప్రసన్నేన సుగన్ధినా,
సలిలేన సహస్రాక్షం వసవో వాసవం యథా. 36

ప్ర. అ. తతః=అటుపిమ్మట, హేమప్రతిష్ఠానే=బంగారు ఆధారభూమికల, వరాస్తరణసంవృతే=శ్రేష్ఠమైన ఆస్తరణములచే కప్పబడిన, చిత్రమాల్యోపశోభితే=చిత్రములైన మాలికలచే ప్రకాశింపచేయబడిన, రమ్యే=సుందరమైన, ప్రాసాదశిఖరే=ప్రాసాదముయొక్క అగ్రభాగమునందు, వరాసనే=శ్రేష్ఠమైన ఆసనమునందు, మన్త్రైః=మంత్రములతో, విధివత్=యథాశాస్త్రముగా, ప్రాఙ్ముఖమ్=తూర్పు వైపు ముఖము కలవానినిగా, స్థాపయిత్వా=కూర్చుండబెట్టి, నదీనదేభ్యః= నదులనుండి, కొండకాలువలనుండి, సమన్తతః=అన్ని ప్రాంతములందు ఉన్న, తీర్థేభ్యశ్చ=తీర్థములనుండి, అపః=ఉదకమును, సంహృత్య= తీసికొనివచ్చి, సర్వేభ్యః=సమస్తమైన, సముద్రేభ్యః చ=సముద్రములనుండి కూడ, విమలమ్=నిర్మలమైన, జలమ్=జలమును, ఆహృత్య=తీసికొని వచ్చి, కనకకుమ్భేషు=బంగారు కుంభములలో, నిధాయ=ఉంచి, వానరర్షభాః= వానరశ్రేష్ఠులైన, గజః=గజుడు, గవాక్షః=గవాక్షుడు, గవయః= గవయుడు, శరభః=శరభుడు, గన్ధమాదనః=గన్ధమాదనుడు, మైన్దశ్చ=మైందుడు, ద్వివిదశ్చైవ=ద్వివిదుడు, హనూమాన్=హనుమంతుడు, తథా= మరియు, జామ్బవాన్=జాంబవంతుడు, ప్రసన్నేన=నిర్మలమైన, సుగంధినా= మంచి సువాసన గల, సలిలేన=ఉదకముతో, శాస్త్రదృష్టేన=శాస్త్రములలో చూడబడిన, మహర్షి

విహితేన చ=మహర్షులచేత చెప్పబడిన, విధినా=విధిచేత, శుభైఃమంగళకరములైన, వృషభశృఙ్గైశ్చ=వృషభముల కొమ్ములచేతను, కాఞ్చనైఃబంగారు వికారమైన, కలశైశ్చైవ=కలశలచేతను, వసవఃవసువులు, సహస్రాక్షమ్=వెయ్యి కన్నులు గల, వాసవం యథా=ఇంద్రుని వలె, అభ్యషిఞ్చన్త=అభిషేకము చేసిరి.

తా. పిమ్మట ఆ వానరశ్రేష్ఠులు పూర్వాభిముఖముగా ప్రవహించు నదుల నుండి, పశ్చిమాభిముఖముగా ప్రవహించు నదములనుండి, దేశములో అంతటా ఉన్న తీర్థములనుండి, సకలసముద్రములనుండి, జలమును తీసికొనివచ్చి దానిని బంగారు కుంభములలో ఉంచిరి. బంగారపు స్తంభములు కలది, చిత్రములైన పుష్పమాలలతో ప్రకాశింపచేయబడినది, శ్రేష్ఠములైన ఆస్తరణములచే కప్పబడినది అయిన, రమ్యమైన ప్రాసాదాగ్రమునందు ఆ సుగ్రీవుని శ్రేష్ఠమైన ఒక ఆసనముపై మంత్రోచ్చారణము చేయుచు తూర్పుగా ముఖము ఉండు నట్లు యథాశాస్త్రముగా కుర్చుండబెట్టిరి. పిమ్మట శాస్త్రములలో చెప్పిన, మహర్షులు విధించిన విధానమును అనుసరించుచు, గజుడు, గవాక్షుడు, గవయుడు, శరభుడు, గన్ధమాదనుడు, మైందుడు, ద్వివిదుడు, హనుమంతుడు, జాంబవంతుడు నిర్మలము, సువాసనతో కూడినది అయిన ఆ ఉదకమును పవిత్రములైన వృషభముల కొమ్ములతోను, బంగారు కలశలతోను గ్రహించి వసువులు దేవేంద్రునికి అభిషేకము చేసినట్లు ఆతనికి అభిషేకము చేసిరి. 31-36

మూ. అభిషిక్తే తు సుగ్రీవే సర్వే వానరపుఙ్గవాఃప్రచుక్రుశుర్మహాత్మానో హృష్టాఃశతసహస్రశఃప్రచుక్రుశుర్మహాత్మానో హృష్టాఃశతసహస్రశః. 37

ప్ర. అ. సుగ్రీవే=సుగ్రీవుడు, అభిషిక్తే=అభిషేకించబడినవాడగుచుండగా, శతసహస్రశఃవందలకొలది వేలకొలది ఉన్న, సర్వే=సమస్తమైన, మహాత్మానఃగొప్ప బుద్ధిగల, వానరపుఙ్గవాఃవానరశ్రేష్ఠులు, హృష్టాఃసంతోషించినవారై, ప్రచుక్రుశుఃఅరిచిరి.

తా. వందలకొలది వేలకొలది ఉన్న మహాత్ములైన ఆ వానరశ్రేష్ఠ లందరు సుగ్రీవుడు రాజ్యాభిషిక్తు డైనందుకు సంతోషించుచు కోలాహలము చేసిరి. 37

మూ. రామస్య తు వచఃకుర్వన్ సుగ్రీవో వానరేశ్వరఃఅఙ్గదం సమ్పరిష్వజ్య యౌవరాజ్యేఽభ్యషేచయత్. 38

ప్ర. అ. వానరేశ్వరఃవానరరాజైన, సుగ్రీవఃసుగ్రీవుడు, రామస్యరాము నియొక్క, వచఃవచనమును, కుర్వన్చేయుచు, అఙ్గదమ్అంగదుని, సమ్పరిష్వజ్యకౌగలించుకొని, యౌవరాజ్యేయౌవరాజ్యమునందు, అభ్యషేచయత్అభిషిక్తుని చేయించెను.

తా. వానరరాజైన సుగ్రీవుడు అంగదుని ప్రేమపూర్వకముగా కౌగలించుకొని

రామాజ్ఞానుసారము ఆతనిని యౌవరాజ్యములో అభిషిక్తుని చేసెను. 38

మూ. అఙ్గదే చాభిషిక్తే తు సానుక్రోశాః ప్లవఙ్గమాః,
సాధు సాధ్వితి సుగ్రీవం మహాత్మానో హ్యపూజయన్. 39

ప్ర. అ. అఙ్గదే చ=అంగదుడు కూడ, అభిషిక్తే తు= అభిషేకింపబడినవాడగు చుండగా, సానుక్రోశాః=అంగదునిపై దయతో కూడిన, మహాత్మానః=మహాత్ములైన, ప్లవఙ్గమాః=వానరులు, సాధు సాధు ఇతి= బాగు బాగు అని, సుగ్రీవమ్=సుగ్రీవుని, అపూజయన్=పూజించిరి.

తా. అంగదునకు కూడ యౌవరాజ్యాభిషేకము జరుగుటచే ఆతని విషయమున జాలి గల మహాత్ములైన వానరులు "మంచి పని చేసితివి; మంచి పని చేసితివి;" అని సుగ్రీవుని కొనియాడిరి. 39

మూ. రామం చైవ మహాత్మానం లక్ష్మణం చ పునః పునః,
ప్రీతాశ్చ తుష్టువుః సర్వే తాదృశే తత్ర వర్తిని. 40

ప్ర. అ. తత్ర=అక్కడ, తాదృశే=అట్టి అభిషేకకార్యము, వర్తిని= జరుగుచుం డగా, సర్వే=అందరు, ప్రీతాశ్చ=సంతోషించినవారై, మహాత్మానమ్=మహాత్ముడైన, రామం చైవ=రాముని, లక్ష్మణం చ= లక్ష్మణుని, పునః పునః=మాటి మాటికి, తుష్టువుః=స్తుతించిరి.

తా.అక్కడ, ఆ రాజ్యాభిషేకకార్యము జరుగుచుండగా అందరు సంతోషించి మహాత్ములైన రామలక్ష్మణులను మాటి మాటికి స్తుతించిరి. 40

మూ. హృష్టపుష్టజనాకీర్ణా పతాకాధ్వజశోభితా,
బభూవ నగరీ రమ్యా కిష్కిన్ధా గిరిగహ్వరే. 41

ప్ర. అ. గిరిగహ్వరే=పర్వతగుహలో ఉన్న, పతాకాధ్వజశోభితా=పతాక లచేతను ధ్వజములచేతను అలంకరింపబడిన, రమ్యా=రమ్యమైన, కిష్కిన్ధా నగరీ= కిష్కింధానగరము, హృష్టపుష్టజనాకీర్ణా=సంతోషించిన పరిపుష్టులైన జనులతో వ్యాప్తము, బభూవ=ఆయెను.

తా. పతాకలతోను ధ్వజములతోను అలంకరింపబడి రెండు పర్వతముల మధ్య నున్న రమ్యమైన ఆ కిష్కింధానగరము సంతోషించుచు ఆరోగ్యవంతులై ఉన్న జనులతో నిండి యుండెను. 41

మూ. నివేద్య రామాయ తదా మహాత్మనే
మహాభిషేకం కపివాహినీపతిః,

రుమాం చ భార్యాముపలభ్య వీర్యవా
నవాప రాజ్యం త్రిదశాధిపో యథా. 42

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కింధాకాణ్డే
షడ్వింశః సర్గః.

ప్ర. అ. తదా=అపుడు, వీర్యవాన్=పరాక్రమవంతుడైన, కపివాహినీపతిః=వానరసేనానాయకుడైన సుగ్రీవుడు, మహాత్మనే=మహాత్ముడైన, రామాయ=రామునకు, మహాభిషేకమ్=ఆ గొప్ప రాజ్యాభిషేకమును, నివేద్య=తెలిపి, భార్యామ్=భార్యయైన, రూమాం చ=రుమను, ఉపలభ్య=పొంది, త్రిదశాధిపో యథా=ఇంద్రుడువలె, రాజ్యమ్=రాజ్యమును, అవాప=పొందెను.

తా. పరాక్రమశాలియైన ఆ సుగ్రీవుడు తనకు రాజ్యాభిషేకము జరిగినదని మహాత్ముడైన రామునకు తెలిపి, భార్యయైన రుమను మరల పొంది, దేవేంద్రుని వలె రాజ్యమును పొందెను. 42

"బాలానందిని"యను శ్రీమద్రామాయణాంధ్ర వ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో
ఇరువది ఆరవ సర్గ సమాప్తము.

అథ సప్తవింశః సర్గః

[ప్రస్రవణగిరిమీద నివసించుచున్న రామలక్ష్మణులు మాటలాడుకొనుట]

మూ. అభిషిక్తే తు సుగ్రీవే ప్రవిష్టే వానరే గుహామ్,
ఆజగామ సహ భ్రాత్రా రామః ప్రస్రవణం గిరిమ్. 1

ప్ర. అ. అభిషిక్తే=రాజ్యాభిషిక్తుడైన, వానరే=వానరుడైన, సుగ్రీవే=సుగ్రీవుడు, గుహామ్=గుహను(కిష్కింధను) ప్రవిష్టే=ప్రవేశించిన వాడగుచుండగా, రామః=రాముడు, భ్రాత్రా సహ=సోదరునితో కూడ, ప్రస్రవణం గిరిమ్=ప్రస్రవణపర్వతమును గూర్చి, ఆజగామ=వచ్చెను.

తా. రాజ్యాభిషిక్తుడైన సుగ్రీవుడు తన అనుమతి చెంది కిష్కింధానగరమునకు వెళ్లిన పిమ్మట రాముడు సోదరునితో కూడ ప్రస్రవణ పర్వతమును చేరెను.1.

మూ. శార్దూలమృగసంఘుష్టం సింహైర్భీమరవైర్వృతమ్,
నానాగుల్మలతాగూఢం బహుపాదపసఙ్కులమ్. 2
ఋక్షవానర గోపుచ్ఛైర్మార్జాలైశ్చ నిషేవితమ్,
మేఘరాశినిభం శైలం నిత్యం శుచికరం శివమ్. 3

ప్ర. అ. శార్దూలమృగసంఘుష్టమ్=పులులచేత, మృగములచేత, ధ్వనింప చేయబడినది, భీమరవైఃభయంకరమైన ధ్వనులు గల, సింహైఃసింహములతో, వృతమ్= కూడినది, నానాగుల్మలతాగూఢమ్=అనేకవిధములైన పొదలతోను, లతలతోను దట్టముగా నున్నది, బహుపాదపసఙ్కులమ్=అనేకవృక్షములతో నిండినది, ఋక్షవానరగోపుచ్ఛైఃఎలుగుబంట్లచేతను, వానరములచేతను, కొండముచ్చులచేతను, మార్జాలైశ్చ=అడవిపిల్లులచేతను, నిషేవితమ్=సేవించబడినది, మేఘరాశినిభమ్=మేఘములయొక్క రాశులతో సమానమైనది, నిత్యమ్=ఎల్లప్పుడు, శుచికరమ్=పవిత్రత్వమును చేయునది, శివమ్=మంగళకరము అయిన, శైలమ్=శైలమును, (చేరెను)

తా. ప్రస్రవణపర్వతముపై పులుల ధ్వనులు మృగముల ధ్వనులు, వ్యాపించియుండెను. భయంకరముగా గర్జించుచున్న సింహములు దానిపై నివసించుచుండెను. అనేక విధములైన పొదలు, లతలు, అనేకవృక్షములు దట్టముగా ఉండెను. నిత్యము పవిత్రము మంగళకరము మేఘరాశి వలె ఉన్నది అయిన ఆ పర్వతముపై ఎలుగుబంట్లు, వానరములు, కొండముచ్చులు నివసించుచుండెను. 2, 3

మూ. తస్య శైలస్య శిఖరే మహతీమాయతాం గుహామ్,
ప్రత్య గృహ్ణాత వాసార్థం రామః సౌమిత్రిణా సహ. 4

ప్ర. అ. రామః=రాముడు, సౌమిత్రిణా సహ=లక్ష్మణునితో కూడ, తస్య శైలస్య=ఆ పర్వతముయొక్క, శిఖరే=శిఖరమునందు, మహతీమ్=గొప్పది, ఆయతామ్=దీర్ఘము అయిన, గుహామ్=గుహను, వాసార్థమ్= నివాసముకొరకు, ప్రత్యగృహ్ణాత=స్వీకరించెను.

తా. ఆ పర్వతముశిఖరమునందున్న ఒక విశాలమైన పెద్ద గుహను లక్ష్మణ సమేతుడైన రాముడు నివాసార్థమై స్వీకరించెను. 4

మూ. కృత్వా చ సమయం రామః సుగ్రీవేణ సహానఘః,
కాలయుక్తం మహద్వాక్యమువాచ రఘునన్దనః. 5
వినీతం భ్రాతరం భ్రాతా లక్ష్మణం లక్ష్మివర్ధనమ్.

ప్ర. అ. అనఘః=దోషములు లేనివాడు, రఘునన్దనః=రఘువంశీయులకు ఆనందము కలిగించువాడు, భ్రాతా=సోదరుడు అయిన, రామః=రాముడు, సుగ్రీవేణ సహ=సుగ్రీవునితో కూడ, సమయమ్=ఒడంబడికను, కృత్వా= చేసికొని, వినీతమ్=వినయవంతుడు, భ్రాతరమ్=సోదరుడు, లక్ష్మివర్ధనమ్=లక్ష్మిని వృద్ధిచేయు వాడు అయిన, లక్ష్మణమ్=లక్ష్మణుని గూర్చి, కాలయుక్తమ్=కాలములకు తగిన, మహత్=గొప్ప, వాక్యమ్=వాక్యమును, ఉవాచ=పలికెను.

తా. దోషములు లేనివాడు, రఘువంశమునకు ఆనందము కలిగించువాడు అయిన రాముడు, సుగ్రీవునితో ఒడంబడిక చేసికొని, సోదరుడు, లక్ష్మిని వృద్ధి పొందించువాడు, వినయవంతుడు అయిన లక్ష్మణునితో ఆ సమయమునందు తగిన మంచి మాటలను ఇట్లు పలికెను. 5

మూ. ఇయం గిరిగుహా రమ్యా విశాలా యుక్తమారుతా,
అస్యాం వత్స్యామ సౌమిత్రే వర్షరాత్రమరిన్దమ. 6

ప్ర. అ. అరిన్దమ=శత్రుసంహారకుడవైన, సౌమిత్రే=లక్ష్మణా! రమ్యా= సుందరమైన, ఇయమ్=ఈ, గిరిగుహా=పర్వతగుహ, విశాలా=విశాలమైనది. యుక్తమా రుతా=తగినవాయువు గలది. వర్షరాత్రమ్=ఈ వర్షకాలమంతా, అస్యామ్=దీనియందు, వత్స్యామ=నివసించెదము.

తా. శత్రుసంహారకుడవైన ఓ లక్ష్మణా! ఈ పర్వతగుహ మంచి గాలి కలదై రమ్యముగాను విశాలముగాను ఉన్నది. ఈ వర్షకాలము దీనిలో నివసించెదము. 6

మూ. గిరిశృఙ్గమిదం రమ్యముత్తమం పార్థివాత్మజ, 7
శ్వేతాభిః కృష్ణతామ్రాభిః శిలాభిరుపశోభితమ్,
నానాధాతుసమాకీర్ణం నదీదర్దురసంయుతమ్. 8
వివిధైర్వృక్షషణ్డైశ్చ చారుచిత్రలతాయుతమ్,
నానావిహగసంఘుష్టం మయూరవరనాదితమ్. 9

మాలతీకున్దగుల్మైశ్చ సిందువారైః శిరీషకైః,
కదమ్బార్జునసర్జైశ్చ పుష్పితైరుపశోభితమ్. 10

ప్ర. అ. పార్థివాత్మజ=ఓ రాజకుమారా! శ్వేతాభిః=తెల్లనివి, కృష్ణతామ్రాభిః=నల్లనివి, ఎఱ్ఱనివి అయిన, శిలాభిః=శిలలచేత, ఉపశోభితమ్=ప్రకాశింపచేయబడినది, నానా ధాతుసమాకీర్ణమ్=అనేక విధములైన ధాతువులచేత వ్యాప్తమైనది, నదీదర్దురసంయుతమ్= నదులతోను, కప్పలతోను కూడినది, వివిధైఃశ్=అనేకవిధములైన, వృక్షషణ్డైశ్చ=వృక్షసముదాయములతో కూడినది, చారుచిత్రలతాయుతమ్=అందమైన చిత్రమైలైన, లతలతో కూడినది, నానావిహగసంఘుష్టమ్=అనేకవిధములైన పక్షులచేత ధ్వనింపచేయబడినది, మయూరవరనాదితమ్=శ్రేష్ఠములైన నెమళ్లచేత ధ్వనింపచేయబడినది, మాలతీకున్దగుల్మైశ్చ=మాలతీ తీగలయొక్క, మల్లెతీగలయొక్క పొదలచేత, సిందువారైఃశ్=సిందువారవృక్షములచేత, శిరీషకైఃశ్=శిరీషవృక్షములచేత, పుష్పితైఃశ్=పుష్పించిన, కదమ్బార్జున సర్జైశ్చ=కదంబ, - అర్జున - సర్జవృక్షములచేత, ఉపశోభితమ్=ప్రకాశింపచేయబడినది, ఉత్తమమ్= ఉత్తమము అయిన, ఇదమ్=ఈ, గిరిశృఙ్గమ్=పర్వతశిఖరము, రమ్యమ్=రమ్యమైనది.

తా. ఓ రాజకుమారా! ఉత్తమమైన ఈ పర్వతశిఖరము చాల రమ్యముగా ఉన్నది. అనేక విధములైన ధాతువులతో నిండిన ఈ పర్వతము తెలుపు నలుపు ఎరుపు రంగులలో ఉన్న శిలలతో ప్రకాశించుచున్నది. ఇక్కడ నదులు, కప్పలు, అనేక విధములైన వృక్షముల సముదాయములు, అందమైన చిత్రవర్ణములు గల లతలు అంతటా వ్యాపించి యున్నవి. ఇక్కడ నెమళ్ల ధ్వనులు అనేకవిధములైన ఇతర పక్షుల కూతలు వినబడుచున్నవి. పుష్పించిన మాలతీ లతల పొదలు, మల్లెతీగల పొదలు సిందువారములు, శిరీష - కదంబ - అర్జున - సర్జ వృక్షములు దీనికి ఎంతో శోభను కూర్చుచున్నవి. 7 - 10

మూ. ఇయం చ నళినీ రమ్యా ఫుల్లపఙ్కజమణ్డితా,
నాతిదూరే గుహాయా నౌ భవిష్యతి నృపాత్మజ. 11

ప్ర. అ. నృపాత్మజ!=ఓ రాజకుమారా! ఫుల్లపఙ్కజమణ్డితా= వికసించిన పద్మములచే అలంకరించబడిన, రమ్యా=రమ్యమైన, ఇయం నళినీ చ=ఈ పద్మసరస్సు కూడ, నౌ=మనయొక్క, గుహాయాఃశ్= గుహకు, నాతిదూరే=సమీపమునందు, భవిష్యతి=ఉండగలదు.

తా. ఓ లక్ష్మణా! వికసించిన పద్మములచే అలంకరింపబడి రమ్యముగా నున్న ఈ పద్మసరస్సు మన గుహకు దగ్గరగా ఉండును. 11

మూ. ప్రాగుదక్ప్రవణే దేశే గుహా సాధు భవిష్యతి,
పశ్చాచ్చైవోన్నతా సౌమ్య! నివాతేయం భవిష్యతి. 12

ప్ర. అ. సౌమ్య!=ఓ సౌమ్యుడా! ప్రాగుదక్ప్రవణే=తూర్పు ఉత్తరముల

వైపు పల్లముగా నున్న, దేశే=ప్రదేశమునందు, గుహా= గుహ, సాధు=బాగుగ, భవిష్యతి=ఉండును. పశ్చాత్=వెనుక భాగమున, ఉన్నతా=ఎత్తైన, ఇయమ్=ఈ గుహ, నివాతా= అధికమైన గాలి లేనిదిగా, భవిష్యతి=ఉండును.

తా. ఓ సౌమ్యుడా! తూర్పువైపు ఉత్తరము వైపు పల్లముగా నున్న ప్రదేశములో ఉన్న ఈ గుహ మనకు అనుకూలముగా ఉండును. ఇది వెనుక భాగమున ఎత్తుగా ఉండుటచే ఎక్కువ గాలి లేకుండగా ఉండును. 12

మూ. గుహాద్వారే చ సౌమిత్రే శిలా సమతలా శివా,
కృష్ణా చైవాయతా చైవ భిన్నాఞ్జనచయోపమా. 13

ప్ర. అ. సౌమిత్రే=ఓ లక్ష్మణా! గుహాద్వారే= గుహద్వారమునందు, సమతలా=సమతలమైనది, శివా= మంగళకరమైనది, కృష్ణా=నల్లనిది, ఆయతా చైవ=పొడవుగా ఉన్నది, భిన్నాఞ్జనచయోపమా=కదిపిన కాటుక రాశితో సమానము అయిన, శిలా=శిల, ఉన్నది.

తా. ఓ లక్ష్మణా! గుహద్వారములో అందమైన, సమతలమైన, విశాలమైన శిల ఉన్నది. ఇది కాటుకరాశివలె నల్లగా ఉన్నది. 13

మూ. గిరిశృఙ్గమిదం తాత! పశ్య చోత్తరతః శుభమ్,
భిన్నాఞ్జనచయాకారమంభోధరమివోదితమ్. 14

ప్ర. అ. తాత!=తండ్రీ, ఉత్తరతః=ఉత్తరము వైపున, భిన్నాఞ్జనచయాకారమ్=కదపబడిన కాటుకరాశి వంటి ఆకారము కలది, ఉదితమ్=పైకి లేచిన, అంభోధరమివ=మేఘము వలె ఉన్నది అయిన, శుభమ్=మంగళకరమైన, ఇదమ్=ఈ,గిరిశృఙ్గమ్ పర్వతశిఖరమును, పశ్య=చూడుము.

తా. నాయనా! ఇక్కడి నుండి ఉత్తరమున అందమైన ఒక పర్వత శిఖర మున్నది; చూడుము. కదిపిన కాటుక రాశి వంటి ఆకారము గల ఈ శిఖరము పైకి లేచిన మేఘము వలె ఉన్నది. 14

మూ. దక్షిణస్యామపి దిశి స్థితం శ్వేతమివామ్బరమ్,
కైలాసశిఖరప్రఖ్యం నానాధాతువిరాజితమ్. 15

ప్ర. అ. దక్షిణస్యాం దిశి=దక్షిణదిక్కు యందు, స్థితమ్=ఉన్నది, శ్వేతమ్=తెల్లని, అమ్బరమివ=వస్త్రము వలె ఉన్నది, కైలాసశిఖర ప్రఖ్యమ్=కైలాసపర్వతశిఖరముతో సమానము, నానాధాతువిరాజితమ్= అనేకవిధములైన ధాతువులచేత ప్రకాశింపచేయబడినది, అయిన (ఆ శిఖరమును చూడుము)

తా. దక్షిణపు దిక్కున అనేక విధములైన ధాతువులతో ప్రకాశించుచున్న మరొక శిఖర మున్నది; చూడుము. తెల్లని వస్త్రము వలె ఉన్న ఈ శిఖరము కైలాసశిఖరము వలె ప్రకాశించుచున్నది. 15

మూ. ప్రాచీనవాహినీం చైవ నదీం భృశమకర్దమామ్,
గుహాయాఃపరతఃపశ్య త్రికూటే జాహ్నవీమివ. 16
చన్దనైస్తిలకైఃసాలైస్తమాలైరతిముక్తకైఃపద్మకైఃసరలైశ్చైవ అశోకైశ్చైవ శోభితామ్. 17

ప్ర. అ. ప్రాచీనవాహినీమ్=తూర్పుగా ప్రవహించుచున్నది, భృశమ్= మిక్కిలి, అకర్దమామ్=బురద లేనిది, చన్దనైఃచన్దన వృక్షములచేత, తిలకైఃతిలకవృక్షములచేత, సాలైఃమద్దిచెట్లచేత, తమాలైఃతమాలవృక్షములచేత, అతిముక్తకైఃఅతిముక్తకవృక్షములచేత, పద్మకైఃపద్మక వృక్షములచేత, సరళైశ్చైవసరళవృక్షములచేత, అశోకైశ్చైవఅశోకవృక్షములచేత, శోభితామ్=ప్రకాశింపచేయబడినది, త్రికూటే=త్రికూటపర్వతమునందు, జాహ్నవీమివ=గంగానది వలె నున్న, నదీమ్=నదిని, గుహాయాఃగుహకు, పరతఃదూరముగా, పశ్య=చూడుము.

తా. గుహకు దూరముగా ఆ నది తూర్పు వైపు ప్రవహించుచున్నది. దీనిని చూడుము. దీనిలో బురద లేదు. ఇది త్రికూట పర్వతమునందు ప్రవహించుచున్న గంగ వలె నున్నది. దీని చుట్టూ ఉన్న చన్దన - తిలక - సాల - తమాల - అతిముక్తక - పద్మక - సరళ - అశోకవృక్షములు దీని శోభను అధికము చేయుచున్నవి. 16,17

మూ. వానీరైస్తిమిదైశ్చైవ వకులైఃకేతకైరపి,
హింతాలైస్తినిశైర్నీపైర్వేతసైఃకృతమాలకైఃం. 18
తీరజైఃశోభితా భాతి నానారూపైస్తతస్తతఃవసనాభరణోపేతా ప్రమదేవాఽభ్యలఙ్కృతా. 19

ప్ర. అ. తీరజైఃతీరములందు మొలచిన, నానారూపైఃఅనేకరూపములుగల, తతస్తతఃఆ యా ప్రదేశములలో ఉన్న, వానీరైఃవానీరములచేత, తిమిదైశ్చైవతిమిదములచేత, వకులైఃవకుల వృక్షములచేత, కేతకైరపిమొగలిడొంకలచేత, హింతాలైఃహింతాల వృక్షములచేత, తినిశైఃతినిశ వృక్షములచేత, నీపవృక్షైఃనీప వృక్షములచేత, కృతమాలకైఃచేయబడిన పంక్తులుగల, వేతసైఃనీటిప్రబ్బలి తీగలచేత, శోభితాశోభింపచేయబడినదై, వసనాభరణోపేతావస్త్రములతోను, అలంకారములతోను కూడిన, అభ్యలఙ్కృతాఅధికముగా అలంకరింపబడిన, ప్రమదేవస్త్రీ వలె, భాతిప్రకాశించుచున్నది.

తా. ఈ నదీ తీరమున అనేకవిధములైన వృక్షములు అక్కడక్కడ పంక్తులు గట్టి ఉన్నవి. అట్టి వానీర - తిమిద - వకుల - కేతక - హింతాల - తినిశ - నీప - వేతసాదివృక్షములతో ఈ నది మంచి వస్త్రములను, అలంకారములను ధరించి చక్కగా అలంకరించుకొన్న యువతి వలె నున్నది.

మూ. శతశః పక్షిసఙ్ఘైశ్చ నానానాదవినాదితా,
ఏకైక మనురక్తైశ్చ చక్రవాకైరలఙ్కృతా. 20
పులినై రతిరమ్యైశ్చ హంససారస సేవితా,
ప్రహసన్తీ భాత్యేషా నారీ సర్వవిభూషితా. 21

ప్ర. అ. శతశః=వందలకొలది, పక్షిసఙ్ఘైశ్చ= పక్షిసముదాయములచేత, నానానాదవినాదితా=అనేకవిధములైన కూతలచే ధ్వనింపచేయబడినది, ఏకైకమ్=పరస్పరము, అనురక్తైశ్చ=ప్రేమతో కూడిన, చక్రవాకైఃచక్రవాక పక్షులచేత, అలఙ్కృతా= అలంకరింపబడినది, అతిరమ్యైఃచాల సుందరములైన, పులినైఃఇసుకతిన్నెలతో కూడినది, హంససారస సేవితాహంసలచేత సారసపక్షులచేత సేవింపబడినది యైన, ఏషా=ఈ నది, సర్వవిభూషితా=అంతటా అలంకరింపబడిన, ప్రహసన్తీ=నవ్వుచున్న, నారీవ=స్త్రీ వలె, భాతి =ప్రకాశించుచున్నది.

తా. ఈ నది సమీపమున వందలకొలది పక్షులు గుంపులుగా చేరి కూయుచున్నవి. పరస్పరము అనురాగముతో కూడిన చక్రవాకములు, హంసలు, సారసపక్షులు ఇక్కడ నివసించుచున్నవి. దీని తీరమునందు చాల సుందరములైన ఇసుకతిన్నెలు ఉన్నవి. ఈ విధముగా ఈ నది పూర్తిగా అలంకరించుకొని నవ్వుచున్న స్త్రీ వలె ఉన్నది. 20,21

మూ. క్వచిన్నీలోత్పలైశ్ఛన్నా భాతి రక్తోత్పలైఃక్వచిత్,
క్వచిదాభాతి శుక్లైశ్చ దివ్యైఃకుముదకుడ్మలైఃక. 22

ప్ర. అ. క్వచిత్=కొన్ని చోట్ల, నీలోత్పలైఃనల్ల కలువలచేతను, క్వచిత్=కొన్ని చోట్ల, రక్తోత్పలైఃఎఱ్ఱకలువలచేతను, ఛన్నా= కప్పబడినదై, భాతి =ప్రకాశించుచున్నది. క్వచిత్=కొన్నిచోట్ల, శుక్లైశ్చ=తెల్లని, దివ్యైఃశ్రేష్ఠములైన, కుముదకుడ్మలైఃకలువల మొగ్గలచేత, ఆభాతిప్రకాశించుచున్నదీ.

తా. ఈ నది కొన్నిచోట్ల నల్లని కలువలతోను, కొన్ని చోట్ల ఎఱ్ఱని కలువలతోను, మరికొన్ని చోట్ల అందమైన తెల్ల కలువల మొగ్గలతోను ప్రకాశించుచున్నది. 22

మూ. పారిప్లవశతైర్జుష్టా బర్హిక్రౌఞ్చవినాదితా,
రమణీయా నదీ సౌమ్యా మునిసఙ్ఘనిషేవితా. 23

ప్ర. అ. పారిప్లవశతైఃవందలకొలది జలపక్షులచేత, జుష్టా= సేవించబడినది, బర్హిక్రౌఞ్చవినాదితా=నెమళ్లచేత, క్రౌంచపక్షులచేత ధ్వనింపచేయబడునది, మునిసఙ్ఘనిషేవితా=మునుల సముదాయముచే సేవింపబడునది, సౌమ్యా=సౌమ్యము ఆయిన, నదీ=నది, రమణీయా=సుందరమైనది.

తా. సౌమ్యమైన ఈ నది అనేక జలపక్షులతో కూడి అందముగా

ఉన్నది. ఇక్కడ నెమళ్ల ధ్వనులు, క్రౌంచపక్షుల రవములు ప్రతిధ్వనించుచున్నవి. ఎందరో మునులు ఈ నదిలో స్నానాదులు చేయుచున్నారు. 23

మూ. పశ్య చన్దనవృక్షాణాం పంక్తీ: సురుచిరా ఇవ,
కకుభానాం చ దృశ్యన్తే మనసేవోదితాః సమమ్. 24

ప్ర. అ. చన్దనవృక్షాణామ్=చందన వృక్షములయొక్క, సురుచిరా ఇవ=చాలా అందముగా వున్న, పంక్తీ:=పంక్తులను, పశ్య= చూడుము. సమమ్=ఒక్కమాటుగా, మనసా=మనస్సుచేత, ఉదితాః ఇవ=పుట్టినవా అన్నట్లున్న, కకుభానాం చ=కకుభవృక్షపంక్తులు కూడ, దృశ్యన్తే=చూడబడుచున్నవి.

తా. చాల అందముగా నున్న ఈ చందనవృక్షపంక్తులను చూడుము. కకుభవృక్షముల పంక్తులు కూడ మనస్సంకల్పముచే ఒకే సమయమునందు మొలచినవా అన్నట్లు ఉన్నవి. 24

మూ. అహో సురమణీయోఽయం దేశ: శత్రునిషూదన,
ధృఢం రంస్యావ సౌమిత్రే సాధ్వత్ర నివసావహై. 25

ప్ర. అ. శత్రునిషూదన!=శత్రుసంహారకుడవైన, సౌమిత్రే=లక్ష్మణా! అయమ్=ఈ, దేశ:=ప్రదేశము, సురమణీయ:=చాల అందమైనది. అహో=ఏమి ఆశ్చర్యము, అత్ర=ఇక్కడ, సాధు= బాగుగా, నివసావహై=నివసించెదము. ధృఢమ్=నిశ్చయముగా, రంస్యావ=క్రీడించెదమ్ము (ఆనందించెదము).

తా. శత్రుసంహారకుడవైన ఓ లక్ష్మణా! ఈ ప్రదేశము ఎంత అందముగా నున్నది! ఇక్కడ మనము ఆనందముతో నివసించెదము. 25

మూ. ఇతశ్చ నాతిదూరే సా కిష్కిన్ధా చిత్రకాననా,
సుగ్రీవస్య పురీ రమ్యా భవిష్యతి నృపాత్మజ. 26

ప్ర. అ. నృపాత్మజ= ఓ రాజకుమారా! చిత్రకాననా= చిత్రములైన ఉద్యానములు కల, రమ్యా=సుందరమైన, సుగ్రీవస్య పురీ=సుగ్రీవుని పట్టణమైన, సా కిష్కిన్ధా=ఆ కిష్కింధ, ఇతఃఇక్కడినుండి, నాతిదూరే=సమీపమునందు, భవిష్యతి=కాగలదు.

తా. ఓ లక్ష్మణా! చిత్రమైన ఉద్యానములతో రమ్యమైన సుగ్రీవనగరమైన ఆ కిష్కింధ ఇక్కడి నుండి దగ్గరలో ఉండును. 26

మూ. గీతవాదిత్రనిర్ఘోషః శ్రూయతే జయతాం వర,
నదతాం వానరాణాం చ మృదఙ్గాడమ్బరైస్సహ. 27

ప్ర. అ. జయతాం వర!=జయించువారిలో శ్రేష్ఠుడా! గీతవాదిత్ర నిర్ఘోషఃగానములయొక్క, వాద్యములయొక్క ధ్వని, నదతామ్=అరచుచున్న, వాన

రాణాం చ=వానరులయొక్క ధ్వని, మృదఙ్గాడమ్బరైః సహ=మృదంగములయొక్క ఆడంబరములతో కూడ, శ్రూయతే= వినబడుచున్నది.

తా. జయించువారిలో శ్రేష్ఠుడ వైన ఓ లక్ష్మణా! సంగీత వాద్యధ్వనులు, మృదంగధ్వనులు వానరులు చేయుధ్వనులు కిష్కింధనుండి వినబడుచున్నవి. 27

మూ. లబ్ధ్వా భార్యాం కపివరః ప్రాప్య రాజ్యం సుహృద్వృతః,
ధ్రువం నన్దతి సుగ్రీవః సమ్ప్రాప్య మహతీం శ్రియమ్. 28

ప్ర. అ. కపివరః=వానరశ్రేష్ఠుడైన, సుగ్రీవః=సుగ్రీవుడు, భార్యామ్=భార్యను, లబ్ధ్వా=పొంది, రాజ్యమ్=రాజ్యమును, ప్రాప్య=పొంది, మహతీమ్=గొప్పదైన, శ్రియమ్=ఐశ్వర్యమును, సుమ్ప్రాప్య=పొంది, సహృద్వృతః=మిత్రులతోకూడినవాడై, నన్దతి=సంతోషించుచున్నాడు. ధ్రువమ్=నిశ్చయము.

తా. వానరశ్రేష్ఠుడైన సుగ్రీవుడు భార్యను, రాజ్యమును, గొప్ప ఐశ్వర్యమును పొంది, స్నేహితులతో కలసి ఆనందించుచున్నాడు; నిశ్చయము.28

మూ. ఇత్యుక్త్వా న్యవసత్తత్ర రాఘవః సహలక్ష్మణః,
బహుదృశ్యదరీకుఞ్జే తస్మిన్ ప్రస్రవణే గిరౌ. 29

ప్ర. అ. రాఘవః =రాముడు, ఇతి = ఇట్లు, ఉక్త్వా =పలికి, బహుదృశ్యదరీకుఞ్జే =అనేకమైన అందమైన గుహలు పొదలు గల, తస్మిన్ = ఆ, ప్రస్రవణే గిరౌ = ప్రస్రవణపర్వతమునందు, తత్ర = అక్కడ, సహలక్ష్మణః =లక్ష్మణసమేతుడై, న్యవసత్ =నివసించెను.

తా. రాముడు ఈ విధముగా పలికి అందమైన అనేకమైన గుహలు, పొదలు గల ఆ ప్రస్రవణపర్వతముపై ఆ ప్రదేశములో లక్ష్మణసహితుడై నివసించెను.

వి. ఈ సర్గలో ఐదవ శ్లోకము మొదలు 29వ శ్లోకము వరకు ఉన్న ఇరువది నాలుగు శ్లోకములు ప్రాచ్యప్రతిలో లేవు. రాముడు పర్వతమును వర్ణించుచు ఇంత దీర్ఘభాషణము చేయుట పర్వతశిఖరముపై మహానద్యాదులున్నట్లు వర్ణించుట అసహజముగానే ఉన్నవి. 29

మూ. సుసుఖే హి బహుద్రవ్యే తస్మిన్ హి ధరణీధరే,
వసతస్తస్య రామస్య రతిరల్పాపి నాऽభవత్. 30

ప్ర. అ. సుసుఖే = చాల సుఖకరము, బహుద్రవ్యే = అనేకమైన వస్తువులు కలది అయిన, తస్మిన్ = ఆ, ధరణీధరే = పర్వతమునందు, వసతః =నివసించుచున్నను, తస్య రామస్య = ఆ రామునకు , అల్పాऽపి = కొంచెము కూడ, రతిః = ఆనందము, నాభవత్ =కలుగలేదు.

తా. సుఖకరము, అనేకవస్తువులతో సమృద్ధము అయిన ఆ పర్వతముపై

నివసించుచున్నను రామునకు కొంచెము కూడ ఆనందము కలుగలేదు. 30

మూ. హృతాం హి భార్యాం స్మరతః ప్రాణేభ్యోఽపి గరీయసీమ్,
ఉదయాఽభ్యుదితం దృష్ట్వా శశాఙ్కం స విశేషతః. 31

ప్ర. అ. సవిశేషతః =విశేషించి, ఉదయాఽభ్యుదితమ్ = ఉదయపర్వత మునందు ఉదయించిన, శశాఙ్కమ్ =చంద్రుని, దృష్ట్వా = చూచి, హృతామ్ =హరింపబడిన, ప్రాణేభ్యోఽపి= ప్రాణములకంటె కూడ, గరీయసీమ్ = గొప్పదైన, భార్యామ్ =భార్యను, స్మరతః =స్మరించుచున్న, (ఆ రామునకు ఆనందము కలుగలేదు).

తా. విశేషించి ఉదయపర్వతముపై ఉన్న చంద్రుని చూడగానే ప్రాణముల కంటె కూడ ఎక్కువ ప్రియురాలైన హరింపబడిన భార్యను స్మరించుటచే రామునకు ఆనందము కలుగలేదు. 31

మూ. ఆవివేశ న తం నిద్రా నిశాసు శయనం గతమ్,
తత్స్మృత్తేన శోకేన బాష్పోపహతచేతసమ్. 32

ప్ర. అ. తత్స్మృత్తేన = ఆ స్మరణముచే కలిగిన, శోకేన =దుఃఖముచేత, బాష్పోపహతచేతసమ్ =కన్నీటిచేత పీడింపబడిన చిత్తము గల, నిశాసు = రాత్రులందు, శయనమ్ =శయనమును, గతమ్ = పొందిన, తమ్ = ఆ రాముని, నిద్రా =నిద్ర, న ఆవివేశ =చేరలేదు.

తా. ఆ రాముడు రాత్రులందు శయనించి నపుడు భార్యాస్మరణముచే కలిగిన దుఃఖముచేత బాష్పములు ప్రవహించి మనస్సు కలుష మగుటచే నిద్ర రాలేదు. 32

మూ. తం శోచమానం కాకుత్స్థం నిత్యం శోకపరాయణమ్,
తుల్యదుఃఖోఽబ్రవీద్భ్రాతా లక్ష్మణోఽనునయన్వచః. 33

ప్ర. అ. శోచమానమ్ = దుఃఖించుచున్న, నిత్యమ్ = ఎల్లపుడు, శోకపరాయణమ్ = దుఃఖమునకు వశుడు అయిన, తమ్ =ఆ, కాకుత్స్థమ్ =రాముని, అనునయన్ = బ్రతిమాలుకొనుచు, తుల్యదుఃఖః = సమానమైన దుఃఖము కలవాడు, భ్రాతా =సోదరుడు అయిన, లక్ష్మణః =లక్ష్మణుడు, వచః =వచనమును, అబ్రవీత్ = పలికెను.

తా. ఈ విధముగా శోకమునకు లొంగిపోయి దుఃఖించుచున్న ఆ రాముని ఓదార్చుచు, ఆతనితో సమానమైన దుఃఖము గల సోదరుడైన లక్ష్మణుడు ఇట్లు పలికెను. 33

మూ. అలం వీర! వ్యథాం గత్వా న త్వం శోచితుమర్హసి,
శోచతో హ్యవసీదన్తి సర్వార్థా విదితం హి తే. 34

ప్ర. అ. వీర! = ఓ వీరుడా! వ్యథామ్ =వ్యథను, గత్వా = పొంది, అలమ్ = చాలును. త్వమ్ =నీవు, శోచితుమ్ = దుఃఖించుటకు, న అర్హసి = తగవు. శోచతః = దుఃఖించువానియొక్క, సర్వార్థాః =అన్ని పనులు, అవసీదన్తి హి =చెడిపోవును కదా! తే = నీకు, విదితం హి = తెలియును కదా!

తా. ఓ వీరుడా! వ్యథ చెందకుము. నీవు దుఃఖించకూడదు. దుఃఖించు వాని పను లన్నీ చెడిపోవు నని నీకు తెలియును కదా! 34

మూ. భవాన్ క్రియాపరో లోకే భవాన్ దేవపరాయణః,
ఆస్తికో ధర్మశీలశ్చ వ్యవసాయీ చ రాఘవ. 35

ప్ర. అ. రాఘవ! = ఓ రామా! లోకే =లోకమునందు, భవాన్ =నీవు, క్రియాపరః = కార్యాచరణమునందు ఆసక్తి కలవాడవు. భవాన్ = నీవు, దేవపరాయణః =దేవతలయందు ఆసక్తి కలవాడవు. ఆస్తికః = ఆస్తికుడవు. ధర్మశీలశ్చ = ధర్మస్వభావము కలవాడవు. వ్యవసాయీ చ =ఉద్యమశీలుడవు.

తా. ఓ రామా! నీవు లోకములో చేయవలసిన కర్తవ్యములను చేయుచు వాటి ఫలము సిద్ధించుటకై దేవతలను కూడ పూజించుచుందువు. ఆస్తికుడవు. ధర్మస్వభావము కలవాడవు. ఎల్లపుడు ఉద్యమము చేయువాడవు. 35

మూ. న హ్యవ్యవసితః శత్రుం రాక్షసం తం విశేషతః,
సమర్థస్త్వం రణే హన్తుం విక్రమై ర్జిహ్మకారిణమ్. 36

ప్ర. అ. అవ్యవసితః = ఉద్యమము చేయని, త్వమ్ =నీవు, విక్రమైః = పరాక్రమములచేత, జిహ్మకారిణమ్ = కపటము చేసిన, శత్రుమ్ = శత్రువును, విశేషతః = విశేషించి, రాక్షసమ్ = రాక్షసుడైన, తమ్ =ఆ రావణుని, రణే = యుద్ధమునందు, హన్తుమ్ = చంపుటకు, సమర్థః న హి = సమర్థుడవు కాజాలవు కదా!

తా. నీవు ఉద్యమము చేయకపోయినచో కపటముగా ప్రవర్తించినవాడు, విశేషించి రాక్షసుడు అయిన ఆ శత్రువును యుద్ధమునందు పరాక్రమమును చూపి సంహరించుటకు సమర్థుడవు కాజాలవు. 36

మూ. సమున్మూలయ శోకం త్వం వ్యవసాయం స్థిరీకురు,
తతః సపరివారం తం రాక్షసం హన్తుమర్హసి. 37

ప్ర. అ. త్వమ్ = నీవు, శోకమ్ =దుఃఖమును, సమున్మూలయ = పెకలించివేయుము. వ్యవసాయమ్ = ఉద్యమమును, స్థిరీకురు = స్థిరముచేయుము.

తతః = అటు పిమ్మట, సపరివారమ్ =పరివారముతో కూడిన, తం రాక్షసమ్ = ఆ రాక్షసుని, హన్తుమ్ =చంపుటకు, అర్హసి = తగి యున్నావు.

తా. నీవు పూర్తిగా దుఃఖమును విడిచిపెట్టి స్థిరమైన ప్రయత్నము చేయుము. అపుడు నీవు ఆ రాక్షసుని సపరివారముగా చంపగలిగెదవు. 37

మూ. పృథివీమపి కాకుత్స్థ ససాగరవనాచలామ్,
పరివర్తయితుం శక్తః కిం పునస్తం హి రావణమ్. 38

ప్ర.అ. కాకుత్స్థ = రామా! ససాగరవనాచలామ్ = సముద్రములతోను, అరణ్యములతోను, పర్వతములతోను కూడిన, పృథివీమపి = భూమిని కూడ, పరివర్తయితుమ్ = తలక్రిందులు చేయుటకు, శక్తః = సమర్థుడవు. తం రావణమ్ = ఆ రావణుని, కిం పునః = చెప్పనేల.

తా. ఓ రామా! నీవు సముద్రములతోను, అరణ్యములతోను, పర్వతములతోను కూడిన భూమిని కూడ తలక్రిందు చేయగలవు. రావణుని మాట చెప్పవలెనా! 38

మూ. శరత్కాలం ప్రతీక్షస్వ ప్రావృట్ కాలోఽయమాగతః,
తతః సరాష్ట్రం సగణం రావణం తం వధిష్యసి. 39

ప్ర.అ. అయమ్=ఈ, ప్రావృట్ కాలః = వర్షకాలము, ఆగతః = వచ్చినది. శరత్కాలమ్ = శరత్కాలమును, ప్రతీక్షస్వ = నిరీక్షించుము. తతః =అటు పిమ్మట, సరాష్ట్రమ్ = రాష్ట్రముతో కూడిన, సగణమ్ = గణముతో కూడిన, తం రావణమ్ = ఆ రావణుని, వధిష్యసి = చంపగలవు.

తా. ఇపుడు వర్షకాలము వచ్చినది. శరత్కాలము వచ్చువరకు వేచి ఉండుము. పిమ్మట రాష్ట్రపరివారములతో సహా ఆ రావణుని చంపగలవు. 39

మూ. అహం తు ఖలు తే వీర్యం ప్రసుప్తం ప్రతిబోధయే,
దీప్తైరాహుతిభిః కాలే భస్మచ్ఛన్నమివానలమ్. 40

ప్ర. అ. అహమ్=నేను, కాలే = హోమసమయమునందు, దీప్తైః = ప్రజ్వలించుచున్న, ఆహుతిభిః = ఆహుతులచేత, భస్మచ్ఛన్నమ్ = భస్మముచేత కప్పబడిన, అనలమ్ ఇవ = అగ్నినివలె, తే =నీయొక్క, ప్రసుప్తమ్ = నిద్రించిన, వీర్యమ్ = పరాక్రమమును, ప్రతిబోధయే ఖలు = లేపుచున్నాను కదా!

తా. బూడిద కప్పి ఉన్న అగ్నిని హోమసమయమునందు ప్రజ్వలించు ఆహుతులచేత ప్రజ్వలింపచేసి నట్లు నేను ఈ మాటలతో నీలో నిద్రించి ఉన్న పరాక్రమమును కేవలము మేల్కొలుపుచున్నాను. 40

మూ. లక్ష్మణస్య హి తద్వాక్యం ప్రతిపూజ్య హితం శుభమ్,
రాఘవః సుహృదం స్నిగ్ధమిదం వచనమబ్రవీత్. 41

ప్ర. అ. రాఘవః = రాముడు, లక్ష్మణస్య = లక్ష్మణునియొక్క, హితమ్ =హితము, శుభమ్ = శుభము అయిన, తత్ వాక్యమ్ =ఆ వాక్యమును, ప్రతిపూజ్య = ఆదరించి, సుహృదమ్ =మంచి హృదయము గలవాడు, స్నిగ్ధం = స్నేహము కలవాడు అయిన ఆ లక్ష్మణుని గూర్చి, ఇదం వచనమ్ = ఈ వచనమును, అబ్రవీత్ = పలికెను.

తా. లక్ష్మణుడు పలికిన హితము, శుభకరము అయిన ఆ మాట విని రాముడు మంచి హృదయము కలవాడు, స్నేహవంతుడు అయిన అతనితో ఇట్లు పలికెను. 41

మూ. వాచ్యం యదనురక్తేన స్నిగ్ధేన చ హితేన చ,
సత్యవిక్రమయుక్తేన తదుక్తం లక్ష్మణ త్వయా. 42

ప్ర. అ. లక్ష్మణ! = ఓ లక్ష్మణా! అనురక్తేన = అనురాగము కలవాడు, స్నిగ్ధేన = స్నేహము కలవాడు, హితేన చ = హితమును కోరువాడు, సత్యవిక్రమయుక్తేన = సత్యమైన పరాక్రమముతో కూడిన వాడు అయిన పురుషునిచే, యత్ = ఏది, వాచ్యమ్ = చెప్పదగినదో, తత్ = అది, త్వయా = నీ చేత, ఉక్తమ్ = చెప్పబడినది.

తా. ఓ లక్ష్మణా! ప్రేమ, స్నేహము గల, హితమును కోరు, సత్యమైన పరాక్రమము కల పురుషుడు ఏ మాటను చెప్పవలెనో ఆ మాటను చెప్పినావు.

మూ. ఏష శోకః పరిత్యక్తః సర్వకార్యావసాదకః,
విక్రమేష్వప్రతిహతం తేజః ప్రోత్సాహయామ్యహమ్. 43

ప్ర. అ. సర్వకార్యావసాదకః = అన్ని పనులు చెడగొట్టు, ఏషః =ఈ, శోకః = శోకము, పరిత్యక్తః = విడువబడినది ; అహమ్ =నేను, విక్రమేషు = పరాక్రమములయందు, అప్రతిహతమ్ = అడ్డులేని, తేజః = తేజస్సును, ప్రోత్సాహయామి = ప్రోత్సహించుచున్నాను.

తా. నేను ఇదిగో అన్ని పనులు చెడగొట్టే ఈ శోకమును విడుచుచున్నాను. పరాక్రమములయందు అడ్డు లేని నా తేజస్సును వృద్ధిపొందించుకొనుచున్నాను.43

మూ. శరత్కాలం ప్రతీక్షిష్యే స్థితోఽస్మి వచనే తవ,
సుగ్రీవస్య నదీనాం చ ప్రసాదమనుపాలయన్. 44

ప్ర. అ. సుగ్రీవస్య = సుగ్రీవునియొక్క, నదీనాం చ= నదులయొక్క, ప్రసాదమ్ = ప్రసాదమును, అనుపాలయన్ = ఎదురుచూచుచు, శరత్కాలమ్

= శరత్కాలమును, ప్రతీక్షిష్యే = నిరీక్షించెదను. తవ = నీయొక్క, వచనే = వచనమునందు, స్థితః అస్మి=ఉన్నాను.

తా. సుగ్రీవుని అనుగ్రహము కొరకు, వర్షాకాలాంతమున నదులు నిర్మలములు అగుటకొరకు ఎదురుచూచుచు శరత్కాలమును నిరీక్షించెదను. నీ మాట ప్రకారము చేసెదను. 44

మూ. ఉపకారేణ వీరస్తు ప్రతికారేణ యుజ్యతే,
అకృతజ్ఞోఽ ప్రతికృతో హన్తి సత్త్వవతాం మనః. 45

ప్ర. అ. ఉపకారేణ = ఉపకారముతో కూడిన, వీరః = వీరుడు, ప్రతికారేణ = ప్రత్యుపకారముతో, యుజ్యతే = కూడును. అకృతజ్ఞః = కృతజ్ఞుడుకాని, అప్రతికృతః = ప్రత్యుపకారము చేయనివాడు, సత్త్వవతామ్ = సత్త్వగుణము కలవారియొక్క, మనః = మనస్సును, హన్తి = బాధించును.

తా. ఇతరులనుండి ఉపకారము పొందిన వీరుడు, తప్పక ప్రత్యుపకారము చేయును. కృతజ్ఞుడు కాక, ప్రత్యుపకారము చేయనివాడు సత్పురుషుల మనస్సుకు బాధ కల్గించును. 45

మూ. తదేవ యుక్తం ప్రణిధాయ లక్ష్మణః
కృతాఞ్జలిస్తత్ప్రతిపూజ్య భాషితమ్,
ఉవాచ రామం స్వభిరామదర్శనం
ప్రదర్శయన్ దర్శనమాత్మనః శుభమ్. 46

ప్ర. అ. లక్ష్మణః =లక్ష్మణుడు, తదేవ = దానినే, యుక్తమ్ = యుక్తమైనదానినిగా, ప్రణిధాయ=ఆలోచించి, కృతాఞ్జలిః =చేయబడిన దోసిలి కలవాడై, తత్ =ఆ, భాషితమ్ = భాషణమును, ప్రతిపూజ్య = మెచ్చుకొని, ఆత్మనః = తనయొక్క, శుభమ్ = శుభమైన, దర్శనమ్ = దృష్టిని, ప్రదర్శయన్ = చూపుచు, స్వభిరామదర్శనమ్= బాగా మనోహరమైన దర్శనము గల, రామమ్ = రామునిగూర్చి, ఉవాచ = పలికెను.

తా. లక్ష్మణుడు అట్లు చేయుటయే యుక్త మని ఆలోచించి రాముని మాటలను మెచ్చుకొనుచు అంజలి ఘటించి తన మంచి ఆలోచనలను ప్రదర్శించుచు చూచుటకు చాల మనోహరుడైన రామునితో ఇట్లనెను. 46

మూ. యథోక్తమేతత్తవ సర్వమీప్సితమ్
నరేన్ద్ర కర్తా నచిరాత్తు వానరః,
శరత్ప్రతీక్షః క్షమతామిమం భవాన్
జలప్రపాతం రిపునిగ్రహే ధృతః. 47

ప్ర. అ. నరేన్ద్ర ! = ఓ రాజా! యథా = ఎట్లు, ఉక్తమ్ =

చెప్పబడినదో, అట్లు, వానరః = సుగ్రీవుడు, నచిరాత్ = అచిరకాలములో, తవ =నీకు, ఈప్సితమ్ = ఇష్టమైన, ఏతత్ సర్వమ్ = ఈకార్యము నంతను, కర్తా = చేయగలడు. రిపునిగ్రహే = శత్రుసంహారమునందు, ధృతః = దృఢమైన నిశ్చయము గల, భవాన్ = నీవు, శరత్ప్రతీక్షః = శరత్కాలమును ఎదురుచూచుచున్నవాడవై, ఇమమ్ = ఈ, జలప్రపాతమ్ = వర్షకాలమును, క్షమతామ్ = సహించెదవు గాక.

తా. ఓ రాజా! నీవు చెప్పినట్లుగా సుగ్రీవుడు అచిరకాలములో నీ కిష్టమైన పని నంతను చేయగలడు. శత్రుసంహారమునకై దృఢముగా నిశ్చయించుకొనిన నీవు శరత్కాలమునకు నిరీక్షించుచు ఈ వర్షకాలము ఓపిక పట్టుము. 47

మూ. నియమ్య కోపం పరిపాల్యతాం శరత్
క్షమస్వ మాసాంశ్చతురో మయా సహ,
వసాచలేఽస్మిన్ మృగరాజసేవితే
సంవర్తయన్ శత్రువధే సమర్థః. 48

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కింధాకాణ్డే
సప్తవింశః సర్గః.

ప్ర. అ. శత్రువధే = శత్రువును చంపుటయందు, సమర్థః = సమర్థుడవైన నీవు, క్షమస్వ = ఓపిక పట్టుము. కోపమ్ = కోపమును, నియమ్య = నియమించుకొని, శరత్ = శరత్కాలము, పరిపాల్యతామ్ = నిరీక్షించబడుగాక! చతురః =నాలుగు, మాసాన్ = మాసములను, సంవర్తయన్ = గడుపుచు, మృగరాజసేవితే = సింహములచేత సేవించబడిన, అస్మిన్ అచలే = ఈ పర్వతమునందు, మయా సహ = నాతో కూడ, వస =నివసించుము.

తా. శత్రువులను సంహరించుటయందు సమర్థుడ వైన నీవు కోపమును అణచుకొని ఓర్పుతో శరత్కాలముకొరకు వేచి యుండుము. నాతో కలిసి సింహములచే సేవించబడిన ఈ పర్వతమునందు నివసించుచు; నాలుగు మాసములు గడుపుము. 48

"బాలానన్దిని" యను శ్రీమద్రామాయణాంధ్ర వ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో
ఇరువదియేడవ సర్గ సమాప్తము.

అథ అష్టావింశః సర్గః

(రాముడు వర్షఋతువును వర్ణించుట)

మూ. స తదా వాలినం హత్వా సుగ్రీవమభిషిచ్య చ,
వసన్ మాల్యవతః పృష్ఠే రామో లక్ష్మణమబ్రవీత్. 1

ప్ర. అ. వాలినమ్= వాలిని, హత్వా = చంపి, సుగ్రీవమ్ = సుగ్రీవుని, అభిషిచ్య చ =అభిషేకించి, తదా = అపుడు, మాల్యవతః = మాల్యవత్పర్వతముయొక్క, పృష్ఠే = పైభాగమునందు, వసన్ = నివసించుచున్న, సః రామః =ఆ రాముడు, లక్ష్మణమ్ = లక్ష్మణుని గూర్చి, అబ్రవీత్ = పలికెను.

తా. వాలిని చంపి సుగ్రీవుని రాజ్యాభిషిక్తుని చేసి మాల్యవత్పర్వతము పై నివసించుచున్న రాముడు లక్ష్మణునితో ఇట్లనెను. 1

మూ. అయం స కాలః సమ్ప్రాప్తః సమయోఽద్య జలాగమః,
సమ్పశ్య త్వం నభో మేఘైః సంవృతం గిరిసన్నిభైః. 2

ప్ర. అ. సః అయమ్ = అట్టి ఈ, కాలః = కాలము, సమ్ప్రాప్తః = వచ్చినది. అద్య = ఇపుడు, జలాగమః సమయః = జలము వచ్చే సమయము. గిరిసన్నిభైః = పర్వతములతో సమానమైన, మేఘైః =మేఘములచేత, సంవృతమ్ = కప్పబడిన, నభః = ఆకాశమును, త్వమ్ = నీవు, సమ్పశ్య = చూడుము.

తా. ఇప్పుడు మన మనుకొనుచున్న ఆ వర్షకాలము వచ్చినది. ఆకాశము పర్వతముల వంటి మేఘములచే ఎట్లు కప్పబడినదో చూడుము. 2

మూ. నవమాసధృతం గర్భం భాస్కరస్య గభస్తిభిః,
పీత్వా రసం సముద్రాణాం ద్యౌః ప్రసూతే రసాయనమ్. 3

ప్ర. అ. ద్యౌః = ఆకాశము, భాస్కరస్య = సూర్యునియొక్క, గభస్తిభిః =కిరణములచేత, సముద్రాణామ్ = సముద్రములయొక్క, రసమ్ = జలమును, పీత్వా = త్రాగి, నవమాసధృతమ్ = తొమ్మిది మాసములు ధరింపబడిన, రసాయనమ్ = షడ్రసములకు మూలమైన, గర్భమ్ = గర్భస్థమైన జలమును, ప్రసూతే = కనుచున్నది.

తా. ఆకాశము సూర్యుని కిరణముల ద్వారా సముద్రజలమును త్రాగి షడ్రసములకు మూలభూతమైన, తొమ్మిది మాసములు ధరింపబడిన గర్భమును (గర్భస్థజలమును) కనుచున్నది. (విడుచుచున్నది.) 3

మూ. శక్యమమ్బరమారుహ్య మేఘసోపానపఙ్క్తిభిః,
కుటజార్జునమాలాభిరలఙ్కర్తుం దివాకరః. 4

ప్ర. అ. మేఘసోపానపఙ్క్తిభిః =మేఘములచే ఏర్పడిన మెట్ల పంక్తులచే, అమ్బరమ్ = ఆకాశమును, ఆరుహ్య =ఎక్కి, దివాకరః =సూర్యుడు, (సూర్యుణ్ణి), కుట జార్జునమాలాభిః =కుటజపుష్పముల మాలలచేతను, అర్జునపుష్పముల మాలలచేతను, అలఙ్కర్తుమ్ = అలంకరించుటకు, శక్యమ్ = శక్యమైనది.

తా. మేఘములచే ఏర్పడిన మెట్ల పంక్తుల మీదుగ ఆకాశముపైకి ఎక్కి కుటజ - అర్జున పుష్పముల మాలలతో సూర్యుని అలంకరించుటకు శక్య మగును అన్నట్లున్నది. 4

మూ. పన్ధ్యారాగోత్థితైస్తామ్రైరన్తేష్వపి చ పాణ్డుభిః,
స్నిగ్ధైరభ్రపటచ్ఛేదైర్బద్ధవ్రణమివామ్బరమ్. 5

ప్ర. అ. పన్ధ్యారాగోత్థితైః =సంధ్యారాగముతో కూడిన, తామ్రైః =ఎఱ్ఱనైన, అన్తేష్వపి చ = చివరలయందు, పాణ్డుభిః = తెల్లగాఉన్న, స్నిగ్ధైః = నున్నని, అభ్రపటచ్ఛేదైః =మేఘము లనే వస్త్రఖండములచే, అమ్బరమ్ = ఆకాశము, బద్ధవ్రణమ్ ఇవ = కట్టబడిన వ్రణములు కలది వలె నున్నది.

తా. వస్త్రఖండముల వలె నున్నగా ఉన్న మేఘములు సంధ్యారాగము ప్రసరించుటచే ఎఱ్ఱగాను, చివరి భాగమునందు తెల్లగాను ఉన్నవి. అట్టి మేఘములతో ఆకాశము వ్రణములకు కట్లు కట్టినట్లున్నది. 5

మూ. మన్దమారుతనిశ్వాసం సన్ధ్యాచన్దనరఞ్జితమ్,
ఆపాణ్డుజలదం భాతి కామాతురమివామ్బరమ్. 6

ప్ర. అ. మన్దమారుతనిఃశ్వాసమ్ =మన్దమారుత మనే నిట్టూర్పు కలది, సన్ధ్యాచన్దనరఞ్జితమ్ = సన్ధ్య అనే చందనముచే పూయబడినది, ఆపాణ్డుజలదమ్ =తెల్లని మేఘము కలది అయిన, అమ్బరమ్ = ఆకాశము, కామాతురమివ =కామముచే బాధపడుచున్నది వలె, భాతి = ప్రకాశించుచున్నది.

తా. మందమారుతమే నిట్టూర్పుగా కలిగి, సంధ్యారాగ మనే చందనముచే పూయబడి తెల్లని మేఘములతో కూడిన ఆకాశము కామాతురమా అన్న ట్లున్నది.

మూ. ఏషా ఘర్మపరిక్లిష్టా నవవారిపరిప్లుతా,
సీతేవ శోకసన్తప్తా మహీ బాష్పం విముఞ్చతి. 7

ప్ర. అ. ఘర్మపరిక్లిష్టా = గ్రీష్మఋతువుచే పీడింపబడినది, నవవారిపరిప్లుతా = క్రొత్త వర్షోదకముచే తడుపబడినది అయిన, ఏషా మహీ = ఈ భూమి, శోకసన్తప్తా = శోకముచే తపింపచేయబడిన, సీతేవ =సీత వలె, బాష్పమ్ =

ఆవిరిని, (సీతపక్షంలో కన్నీటిని), విముఞ్చతి = విడుచుచున్నది.

తా. గ్రీష్మఋతువుచే మిక్కిలి ఎండిపోయిన, క్రొత్త వాననీటికి తడిసిన ఈ భూమి శోకముచే తపింపచేయబడిన సీత వలె, బాష్పమును విడచుచున్నది.

మూ. మేఘోదరవినిర్ముక్తాః కర్పూరదలశీతలాః,
శక్యమఞ్జలిభిః పాతుం వాతాః కేతకగన్ధినః. 8

ప్ర. అ. మేఘోదరవినిర్ముక్తాః =మేఘముల ఉదరములనుండి విడువబడినవి, కర్పూరదళశీతలాః = కర్పూరదళముల వలె చల్లగా ఉన్నవి, కేతకగన్ధినః = మొగిలి పూవు వాసనలు గలవి అయిన, వాతాః =వాయువులు, అఞ్జలిభిః = దోసిళ్ళతో, పాతుమ్ =త్రాగుటకు, శక్యమ్ =శక్యమైనది.

తా. మేఘమధ్యములనుండి బయలువెడలి, కర్పూరదళముల వలె చల్లగా ఉన్న మొగలిపూల సువాసనలతో కూడిన ఈ గాలులు దోసిళ్ళతో త్రాగవచ్చునా అన్నట్లున్నవి. 8

మూ. ఏష ఫుల్లార్జునః శైలః కేతకైరభివాసితః,
సుగ్రీవ ఇవ శాన్తారిర్ధారాభిరభిషిచ్యతే. 9

ప్ర. అ. ఫుల్లార్జునః = వికసించిన అర్జునవృక్షములు కలది, కేతకైః = మొగిలిపూవులచేత, అభివాసితః = సువాసనకలదిగా చేయబడినది అయిన, ఏషః శైలః= ఈ పర్వతము, శాన్తారిః =నశించిన శత్రువు గల, సుగ్రీవ ఇవ = సుగ్రీవుడు వలె, ధారాభిః = జలధారలచేత, అభిషిచ్యతే = తడుపబడుచున్నది.

తా. వికసించిన అర్జునవృక్షములతో నిండి, మొగిలి పూవుల సువాసనలతో కూడిన ఈ పర్వతము శత్రుమరణానంతరము సుగ్రీవుడు వలె జలధారలచేత అభిషేకించబడుచున్నది. 9

మూ. మేఘకృష్ణాజినధరా ధారాయజ్ఞోపవీతినః,
మారుతాపూరితగుహాః ప్రాధీతా ఇవ పర్వతాః. 10

ప్ర. అ. మేఘకృష్ణాజినధరాః =మేఘము లనే కృష్ణాజినములను ధరించినవి, ధారాయజ్ఞోపవీతినః =జలధార లనే యజ్ఞోపవీతములు కలవి, మారుతాపూరిత గుహాః = వాయువుచే నింపబడిన గుహలు కలవి అయిన, పర్వతాః = పర్వతములు, ప్రాధీతా ఇవ= వేదాధ్యయనమునకు ఉపక్రమించుచున్నట్లున్నవి.

తా. గాలిచే నింపబడిన గుహలు గల పర్వతములు మేఘము లనే కృష్ణాజినములను, జలధార లనే యజ్ఞోపవీతములను ధరించి, వేదాధ్యయనమునకు ఉపక్రమించుచున్నవా అన్నట్లున్నవి. 10

మూ. కశాభిరివ హైమీభిర్విద్యుద్భిరభితాడితమ్,
అన్తస్తనితనిర్ఘోషం సవేదనమివామ్బరమ్. 11

ప్ర. అ. హైమీభిః =బంగారమువికారమైన, కశాభిరివ = కొరడాల చేతను వలె, విద్యుద్భిః = మెరుపులచేత, అభితాడితమ్ = కొట్టబడినది, స్తనితనిర్ఘోషమ్ = ఉరుములతో ధ్వనించుచున్నది అయిన, అమ్బరమ్ = ఆకాశము, అన్తః = లోపల, సవేదనమివ = బాధతో కూడినది వలె నున్నది.

తా. బంగారు కొరడాల వలె ఉన్న మెరుపులచేత కొట్టబడుచు ఉరుముల ధ్వనులతో కూడిన ఆకాశము లోపల వేదనతో బాధపడుచున్నట్లు ఉన్నది. 11

మూ. నీలమేఘాశ్రితా విద్యుత్ స్ఫురన్తీ ప్రతిభాతి మే,
స్ఫురన్తీ రావణస్యాఙ్కే వైదేహీవ తపస్వినీ. 12

ప్ర. అ. నీలమేఘాశ్రితా = నీలమేఘమును ఆశ్రయించినదై, స్ఫురన్తీ = ప్రకాశించుచున్న, విద్యుత్ = మెరుపు, రావణస్య = రావణునియొక్క, అఙ్కే = అంకమునందు, స్ఫురన్తీ = కదులుచున్న, తపస్వినీ = దీనురాలైన, వైదేహీవ = సీత వలె, మే = నాకు, ప్రతిభాతి=తోచుచున్నది.

తా. నీలమేఘముపై మెరియుచున్న ఈ మెరుపు నాకు రావణుని ఒడిలో ఇటు అటు కొట్టుకొనుచున్న దీనురాలైన సీత వలె కనబడుచున్నది. 12

మూ. ఇమాస్తా మన్మథవతాం హితాః ప్రతిహతా దిశః,
అమలిప్తా ఇవ ఘనైర్నష్టగ్రహనిశాకరాః. 13

ప్ర. అ. మన్మథవతామ్ =మన్మథుడు కలవారికి, హితాః = హితమైనవి, ప్రతిహతాః =అస్పష్టముగా నున్నవి, నష్టగ్రహనిశాకరాః =నశించిన గ్రహములు చంద్రుడు కలవి అయిన, ఇమాః= ఈ, తాః దిశః = ఆ దిక్కులు, ఘనైః = మేఘములచేత, అమలిప్తా ఇవ = పూయబడినట్లున్నవి.

తా. కాముకులకు ఆనందకరములుగా ఉన్న ఈ దిక్కులు తూర్పు పడమర మొదలగు భేదములు తెలియకుండా ఉన్నవి. గ్రహచంద్రాదులు కనబడుటలేదు. ఇవి మేఘములచేత పూయబడినట్లున్నవి. 13

మూ. క్వచిద్బాష్పాభిసంరుద్ధాన్ వర్షాగమసముత్సుకాన్,
కుటజాన్పశ్య సౌమిత్రే పుష్పితాన్గిరిసానుషు. 14
మమ శోకాభిభూతస్య కామసన్దీపనాన్ స్థితాన్.

ప్ర. అ. సౌమిత్రే! = ఓ! లక్ష్మణా! క్వచిత్ = కొన్ని చోట్ల, బాష్పాభిసంరుద్ధాన్ = ఆవిరిచే కప్పబడినవి, వర్షాగమసముత్సుకాన్ = వర్షాకాలముచేత తృప్తి చెందింపబడినవి, గిరిసానుషు = పర్వతశిఖరములమీద, స్థితాన్ = ఉన్నవి,

పుష్పితాన్ = పుష్పించినవి, శోకాభిభూతస్య= దుఃఖముచేత తిరస్కరించబడిన, మమ =నాకు, కామసన్దీపనాన్ = కామమును వృద్ధిచేయుచున్నవి అయిన, కుటజాన్ = కుటజవృక్షములను, పశ్య = చూడుము.

తా. లక్ష్మణా! పర్వతముల చరియలమీద ఉన్న పుష్పించిన ఈ కుటజవృక్షములను చూడుము. ఇవి కొన్ని చోట్ల ఆవిరిచే కప్పబడి ఉన్నవి. వర్షకాలము వచ్చుటచేత తృప్తి చెంది ఉన్నవి. ఇవి దుఃఖాక్రాంతుడ నైన నాకు కామోద్దీపకములుగా ఉన్నవి. 14

మూ. రజఃప్రశాన్తం సహిమోఽద్య వాయు
ర్నిదాఘదోషప్రసరాఃప్రశాన్తాఃః,
స్థితా హి యాత్రా వసుధాధిపానాం
ప్రవాసినో యాన్తి నరాఃస్వదేశాన్. 15

ప్ర. అ. అద్య = ఇపుడు, రజఃః = పరాగము, ప్రశాన్తమ్ = శాంతించినది. వాయుఃః = వాయువు , సహిమఃః =మంచుతో కూడినది. నిదాఘదోషప్రసరాఃః = గ్రీష్మఋతువునకు సంబంధించిన దోషములయొక్క ప్రసారములు, ప్రశాన్తాఃః = శాంతించినవి. వసుధాధిపానామ్ = రాజులయొక్క, యాత్రా = యాత్ర, స్థితా హి = నిలిచిపోయినది. ప్రవాసినఃః = ప్రవాసము గల, నరాఃః = నరులు, స్వదేశాన్ = తమ దేశములను, యాన్తి = వెళ్లుచున్నారు.

తా. ఇపుడు పరాగము శాంతించినది. వాయువు చల్లగా ఉన్నది. గ్రీష్మఋతువుకు సంబంధించిన తాపాదిదోషములు తగ్గినవి. రాజుల యుద్ధయాత్ర నిలిచిపోయినది. దేశాంతములకు వెళ్లినవారు స్వదేశమునకు తిరిగి వచ్చుచున్నారు.

మూ. సమ్ప్రస్థితా మానసవాసలుబ్ధాఃః ప్రియాన్వితాఃః సమ్ప్రతి చక్రవాకాఃః,
అభీక్ష్ణవర్షోదకవిక్లతేషు యానాని మార్గేషు న సమ్పతన్తి. 16

ప్ర. అ. సమ్ప్రతి = ఇపుడు, మానసవాసలుబ్ధాఃః = మానససరోవరమునందు నివసించుటకు ఆసక్తి గల హంసలు, సమ్ప్రస్థితాఃః =ప్రయాణమైనవి. చక్రవాకాఃః= చక్రవాకపక్షులు, ప్రియాన్వితాఃః =ప్రియురాండ్రతో కూడినవి.అభీక్ష్ణవర్షోదకవిక్లతేషు = వర్షోదకముచేత మిక్కిలి కొట్టబడిన, మార్గేషు = మార్గములయందు, యానాని = వాహనములు, న సమ్పతన్తి = నడచుటలేదు.

తా. ఇపుడు హంసలు మానససరస్సు చేరుటకు బయలుదేరినవి. చక్రవాకపక్షులు ప్రియురాళ్లతో కలిసి ఉన్నవి. మార్గములు వర్షోదకములచేత మిక్కిలి చెడిపోవుటచే వాహనములు తిరుగుటలేదు. 16

మూ. క్వచిత్ప్రకాశం క్వచిదప్రకాశం నభఃప్రకీర్ణామ్బుధరం విభాతి,
క్వచిత్క్వచిత్పర్వతసన్నిరుద్ధం రూపం యథా శాన్తమహార్ణవస్య. 17

ప్ర. అ. ప్రకీర్ణామ్బుధరమ్ = వ్యాపించిన మేఘములు కలది, క్వచిత్ = కొన్నిచోట్ల, ప్రకాశమ్ = ప్రకాశించుచున్నది, క్వచిత్= కొన్ని చోట్ల, అప్రకాశమ్= ప్రకాశించనిది అయిన, నభః = ఆకాశము, క్వచిత్క్వచిత్ = కొన్ని కొన్ని చోట్ల, పర్వతసన్నిరుద్ధమ్ = పర్వతములచేత అడ్డుకొనబడిన, శాన్తమహార్ణవస్య = శాంతమైన మహాసముద్రముయొక్క, రూపం యథా =రూపము వలె, విభాతి = ప్రకాశించుచున్నది.

తా. మేఘములు అక్కడక్కడ వ్యాపించి ఉన్న ఆకాశము కొన్ని చోట్ల ప్రకాశముగాను, కొన్ని చోట్ల ప్రకాశము లేనిది గాను ఉండుటచే అది అక్కడక్కడ పర్వతములు పైకి కనబడుచున్న తరంగములు లేని మహాసముద్రము వలె ప్రకాశించుచున్నది. 17

మూ. వ్యామిశ్రితం పర్జకదమ్బపుష్పై ర్నవం జలం పర్వతధాతుతామ్రమ్,
మయూరకేకాభిరనుప్రయాతం శైలాపగాః శీఘ్రతరం వహన్తి. 18

ప్ర. అ. శైలాపగాః =కొండకాలువలు, పర్జకదమ్బపుష్పైః = పర్జపుష్పముల తోను, కదంబపుష్పములతోను, వ్యామిశ్రితమ్ = కలిసినది, పర్వతధాతుతామ్రమ్ =పర్వతముల ధాతువులచేత ఎఱ్ఱగా ఉన్నది, మయూరకేకాభిః =నెమళ్లయొక్క కేకాధ్వనులచేత, అనుప్రయాతమ్ =అనుసరించబడినది అయిన, నవం జలమ్ =నూతనమైన జలమును, శీఘ్రతరమ్ =మిక్కిలి శీఘ్రముగా, వహన్తి =ప్రవహించుచున్నవి.

తా. కొండకాలువలు క్రొత్త నీటిని అతిశీఘ్రముగా ప్రవహించుచున్నవి. ఆ నీరు పర్జపుష్పములతోను కదంబపుష్పములతోను కలిసి ఉన్నది. పర్వతములపై ఉన్న ధాతువులచేత ఎఱ్ఱగా ఉన్నది. ప్రవహించుచున్న ఆ నీటిని నెమళ్ల కేకాధ్వనులు అనుసరించి వెళ్లుచున్నవి. 18

మూ. రసాకులం షట్పదసన్నికాశం ప్రభుజ్యతే జమ్బుఫలం ప్రకామమ్,
అనేకవర్ణం పవనావధూతం భూమౌ పతత్యామ్రఫలం విపక్వమ్. 19

ప్ర. అ. రసాకులమ్ = రసముతో నిండినది, షట్పదసన్నికాశమ్ = తుమ్మెదతో సమానము అయిన, జమ్బుఫలమ్ = నేరేడుపండు, ప్రకామమ్ = మిక్కిలి, ప్రభుజ్యతే = తినబడుచున్నది. అనేకవర్ణమ్ =అనేకవర్ణములు గల, విపక్వమ్ = ముగ్గిన, ఆమ్రఫలమ్ = మామిడిపండు, పవనావధూతమ్ = గాలిచే కదల్చబడినదై, భూమౌ = నేలమీద, పతతి =పడుచున్నది.

తా. తుమ్మెద వలె నల్లగా ఉన్నవి, రసముతో నిండినవి అయిన నేరేడు పండ్లు అధికముగా తినబడుచున్నవి. అనేకమైన రంగులు గల ముగ్గిన మామిడిపండ్లు గాలికి కదల్చబడి నేలమీద రాలుచున్నవి. 19

మూ. విద్యుత్పతాకాః సబలాకమాలాః శైలేన్ద్రికూటాకృతిసన్నికాశాః,
గర్జన్తి మేఘాః సముదీర్ణనాదా మత్తా గజేన్ద్రా ఇవ సంయుగస్థాః.

ప్ర. అ.విద్యుత్పతాకాః =మెరుపు లనే జండాలు కలవి, సబలాకమాలాః = కొంగ లనే పుష్పమాలలతో కూడినవి, శైలేన్ద్రికూటాకృతిసన్నికాశాః = పెద్ద పర్వతములయొక్క శిఖరముల ఆకారముతో సమానములు అయిన, మేఘాః = మేఘములు, సంయుగస్థాః = యుద్ధమునందున్న, మత్తాః = మదించిన, గజేన్ద్రా ఇవ = ఏనుగులు వలె, సముదీర్ణనాదాః =అధికమైన ధ్వని కలవై, గర్జన్తి= గర్జించుచున్నవి.

తా. మెరుపులనే పతాకలు, కొంగలనే మాలలు ధరించి పర్వతశిఖరముల వలె నున్న మేఘములు యుద్ధములో మదించిన ఏనుగుల వలె అధికమైన ధ్వనితో గర్జించుచున్నవి. 20

మూ. వర్షోదకాప్యాయితశాద్వలాని ప్రవృత్తనృత్తోత్సవబర్హిణాని,
వనాని నిర్వృష్టబలాహకాని పశ్యాపరాహ్ణేష్వధికం విభాన్తి. 21

ప్ర. అ. వర్షోదకాప్యాయితశాద్వలాని = వర్షోదకముచేత తృప్తి పొందింపబడిన పచ్చిక బీళ్లు కలవి, ప్రవృత్తనృత్తోత్సవబర్హిణాని = ప్రారంభమైన నృత్తోత్సవము గల నెమళ్లు గలవి, నిర్వృష్టబలాహకాని = వర్షించిన మేఘములు కలవి అయిన, వనాని = వనములు, అపరాహ్ణేషు = అపరాహ్ణములయందు, అధికమ్ = అధికముగా, విభాన్తి = ప్రకాశించుచున్నవి. పశ్య = చూడుము.

తా. ఈ వనములలో బాగుగా వర్షము కురియుటచేత ఇక్కడ నున్న పచ్చికబయళ్లు వర్షోదకముచేత తృప్తిచెంది యున్నవి. నెమళ్లు నృత్తోత్సవమును ప్రారంభించినవి. అట్టి ఈ వనములు అపరాహ్ణములయందు చూచుటకు చాల అందముగా నున్నవి. 21

మూ. సముద్వహన్తః సలిలాతిభారం బలాకినో వారిధరా వదన్తః,
మహత్సు శృఙ్గేషు మహీధరాణాం విశ్రమ్య విశ్రమ్య పునః ప్రయాన్తి.

ప్ర. అ. సలిలాతిభారమ్ = నీటియొక్క అధికమైన భారమును, సముద్వహన్తః = మోయుచున్నవి, బలాకినః = కొంగలు కలవి అయిన, వారిధరాః = మేఘములు, నదన్తః = ధ్వనిచేయుచున్నవై, మహీధరాణామ్ = పర్వతములయొక్క, మహత్సు = పెద్దవైన, శృఙ్గేషు =శిఖరములయందు, విశ్రమ్య విశ్రమ్య = విశ్రమించి, విశ్రమించి, పునః = మరల, ప్రయాన్తి = వెళ్లుచున్నవి.

తా. కొంగలతో కూడిన ఈ మేఘములు అధికమైన జలభారమును మోయుచు, ధ్వని చేయుచు పర్వతముల ఉన్నతశిఖరములపైన విశ్రమించి, విశ్రమించి, మరల వెళ్లుచున్నవి. 22

మూ. మేఘాభికామా పరిసమ్పతన్తీ సమ్మోదితా భాతి బలాకపఙ్క్తి ౙ:,
వాతావధూతా వరపౌణ్డరీకీ లమ్బేవ మాలా రుచిరామ్బరస్య. 23

ప్ర.అ. మేఘాభికామా = (గర్భధారణమునకై) మేఘమువిషయమున కామము కలదై, పరిసమ్పతన్తీ = అంతట ఎగురుచున్న, సమ్మోదితా = సంతోషముతో కూడిన, బలాకపఙ్క్తి ౙ:=కొంగల పంక్తి, అమ్బరస్య=ఆకాశమునొక్క, వాతావధూతా=వాయువుచేత కదల్చబడిన, వరపౌణ్డరీకీ=శ్రేష్ఠమైన తెల్లని పద్మముల వికారమైన, రుచిరా=అందమైన, లమ్బా=వ్రేలాడుచున్న, మాలా ఇవ= మాల వలె, భాతి=ప్రకాశించుచున్నది.

తా. కోరికతో మేఘము వైపు సంతోషముగా ఎగురుచున్న కొంగల పంక్తి గాలికి కదులుచున్న పొడవైన తెల్లని పద్మములతో ఆకాశములో కట్టిన మాల వలె ప్రకాశించుచున్నది. 23

మూ. బాలేన్ద్రగోపాన్తరచిత్రితేన విభాతి భూమిర్నవశాద్వలేన,
గాత్రానుపృక్తేన శుకప్రభేణ వారీవ లాక్షోక్షితకమ్బలేన. 24

ప్ర. అ. బాలేన్ద్రగోపాన్తరచిత్రితేన=చిన్న ఇంద్రగోపకీటకములచే మధ్య యందు చిత్రింపబడిన, నవశాద్వలేన=క్రొత్త పచ్చికబీడుతో, భూమిఃభూమి, గాత్రానుపృక్తేన=శరీరమునకు లగ్నమైన, శుకప్రభేణ=చిలుక వంటి కాంతి గల, లాక్షోక్షితకమ్బలేన=లత్తుకచేత చల్లబడిన కంబలముతో, నారీవ=స్త్రీ వలె, విభాతి=ప్రకాశించుచున్నది.

తా. చిన్న ఇంద్రగోపకీటకములచేత మధ్య మధ్య చిత్రవర్ణముగా నున్న క్రొత్త పచ్చికబీడులతో భూమి లత్తుక చుక్కలు చల్లిన చిలుకవర్ణము గల కంబళము శరీరముపై కప్పుకొన్న స్త్రీ వలె ప్రకాశించుచున్నది. 24

మూ. నిద్రా శనైః కేశవమభ్యుపైతి ద్రుతం నదీ సాగరమభ్యుపైతి,
హృష్టా బలాకా ఘనమభ్యుపైతి కాన్తా సకామా ప్రియమభ్యుపైతి.

ప్ర. అ. నిద్రా=నిద్ర, శనైఃమెల్లగా, కేశవమ్=కేశవుని, అభ్యుపైతి=చేరుచున్నది. నదీ=నది, ద్రుతమ్=శీఘ్రముగా, సాగరమ్=సముద్రమును, అభ్యుపైతి=చేరుచున్నది. హృష్టా= సంతోషించిన, బలాకా=ఆడకొంగ, ఘనమ్=మేఘమును, అభ్యుపైతి= చేరుచున్నది. సకామా=కామముతో గూడిన, కాన్తా=స్త్రీ, ప్రియమ్= ప్రియుని, అభ్యుపైతి=చేరుచున్నది.

తా. నిద్ర మెల్లగా శ్రీమహావిష్ణువును చేరుచున్నది. నది శీఘ్రముగా సాగరమును చేరుచున్నది. ఆనందించుచున్న ఆడకొంగ మేఘముపైపు ఎగురుచున్నది. కామముతో గూడిన స్త్రీ ప్రియుని దగ్గరకు చేరుచున్నది. 25

మూ. జాతా వనాన్తాః శిఖిసుప్రనృత్తా జాతాః కదమ్బాః పకదమ్బశాఖాః,
జాతా వృషా గోషు పమానకామా జాతా మహీ పస్యవనాభిరామా.

ప్ర. అ. వనాన్తాఃవనమధ్యములు, శిఖిసుప్రనృత్తాఃమంచి నెమళ్ల నృత్యము కలవి, జాతాఃఅయినవి. కదమ్బాఃకదంబవృక్షములు, పకదమ్బశాఖాఃకదంబపుష్పములతో కూడిన శాఖలు గలవి, జాతాఃఅయినవి. వృషాఃవృషభములు, గోషుగోవులవిషయమున, పమానకామాఃసమానమైన కామము గలవి, జాతాఃఅయినవి. మహీభూమి, పస్యవనాభిరామాపస్యములతోను, వనములతోను మనోహరము, జాతాఅయినది.

తా. వనమధ్యములలో, నెమళ్లు చక్కగా నృత్యము చేయుచున్నవి. కదంబవృక్షముల శాఖలు పుష్పములతో నిండి యున్నవి. వృషభములు గోవులు సమానమైన కామముతో నున్నవి. భూమి పస్యములతోను, వనములతోను మనోహరముగా నున్నది. 26

మూ. వహన్తి వర్షన్తి నదన్తి భాన్తి ధ్యాయన్తి నృత్యన్తి పమాశ్వపన్తి,
వద్యో ఘనా మత్తగజా వనాన్తాః ప్రియావిహీనాః శిఖినః ప్లవఙ్గమాః.

ప్ర. అ. నద్యఃనదులు, ఘనాఃమేఘములు, మత్తగజాఃమదించిన ఏనుగులు, వనాన్తాఃవనమధ్యములు, ప్రియావిహీనాఃప్రియురాండ్రు లేనివారు, శిఖినఃనెమళ్లు, ప్లవఙ్గమాఃవానరులు,(వరుపగా) వహన్తిప్రవహించుచున్నవి; వర్షన్తివర్షించుచున్నవి; నదన్తిధ్వనిచేయుచున్నవి; భాన్తిప్రకాశించుచున్నవి; ధ్యాయన్తిధ్యానించుచున్నారు; నృత్యన్తినాట్యముచేయుచున్నవి; పమాశ్వపన్తిఊర డిల్లుచున్నారు.

తా. నదులు ప్రవహించుచున్నవి. మేఘములు వర్షించుచున్నవి. మదించిన గజములు ఘీంకరించుచున్నవి. వనమధ్యములు ప్రకాశించుచున్నవి. ప్రియురాళ్లు దగ్గర లేనివారు ఏమేమో ధ్యానించుచున్నారు. నెమళ్లు నాట్యము చేయుచున్నవి. వానరులు ఊరడిల్లుచున్నారు (సుగ్రీవునకు రాజ్యము లభించుటచే సంతోషించుచున్నారు). 27

మూ. ప్రహర్షితాః కేతకిపుష్పగన్ధమాఘ్రాయ మత్తా వననిర్ఝరేషు,
ప్రపాతశబ్దాకులితా గజేన్ద్రా స్సార్ధం మయూరై స్పమదా వదన్తి.28

ప్ర. అ. కేతకిపుష్పగన్ధమ్మొగలిపూవుల సువాసనను, ఆఘ్రాయవాసనచూచి, ప్రహర్షితాఃసంతోషించిన, గజేన్ద్రాఃఏనుగులు, మత్తాఃమదించినవై, వననిర్ఝరేషువనములయందలి కొండకాలువలయందు, ప్రపాతశబ్దాకులితాఃజలప్రపాతముచేత కలిగిన శబ్దముచే ఆకులములుగా చేయబడుచు, పమదాఃమదముతో కూడినవై, మయూరైఃసార్ధమ్నెమళ్లతో కూడ, నదన్తిధ్వని చేయుచున్నవి.

తా. మొగలిపూవుల సువాసనను వాసన చూచి సంతోషించిన మత్తగజములు వనములలోని కొండకాలువలలో, జలము పడుటచే కలిగిన ధ్వనులచేత వ్యాకులములై మదముతో కూడి నెమళ్లతో పాటు ధ్వని చేయుచున్నవి.

మూ. ధారానిపాతై రభిహన్యమానాః కదమ్బశాఖాసు విలమ్బమానాః,
క్షణార్జితం పుష్పరసావగాఢం శనైర్మదం షట్చరణాస్త్యజన్తి. 29

ప్ర.అ. ధారానిపాతైఃజలధారలు పడుటచేత, అభిహన్యమానాఃకొట్టబడు చున్నవి, కదమ్బశాఖాసుకదమ్బవృక్షశాఖలయందు, విలమ్బమానాఃవ్రేలాడుచున్నవి అయిన, షట్చరణాఃతుమ్మెదలు, క్షణార్జితమ్క్షణకాలములో పంపాదింపబడిన, పుష్పరసావగాఢమ్పుష్పరసముచేత అధికమైన, మదమ్మదమును, శనైఃమెల్లగా, త్యజన్తివిడుచుచున్నవి.

తా. పడుచున్న వర్షధారలచే కొట్టబడి కదంబవృక్షశాఖలయందు వ్రేలాడుచున్న తుమ్మెదలు క్షణకాలములో పంపాదింపబడిన పుష్పరసమును త్రాగుటచే అధికము అయిన మదమును మెల్లగా విడుచుచున్నవి. 29

మూ. అఙ్గారచూర్ణోత్కరసన్నికాశైః ఫలైః సుపర్యాప్తరసైః సమృద్ధైః,
జమ్బ్వాద్రుమాణాం ప్రవిభాన్తి శాఖా నిపీయమానా ఇవ షట్పదౌఘైఃః.

ప్ర. అ. అఙ్గారచూర్ణోత్కరసన్నికాశైఃబొగ్గుపొడి ముద్దతో సమా నమైన, సుపర్యాప్తరసైఃపరిపూర్ణమైన రసము గల, సమృద్ధైఃసమృద్ధములైన, ఫలైఃఫలములతో, జమ్బ్వాద్రుమాణామ్నేరేడుచెట్లయొక్క, శాఖాఃశాఖలు, షట్ప దౌఘైఃతుమ్మెదల సముదాయములచేత, నిపీయమానా ఇవత్రాగబడుచున్నవి వలె, ప్రవిభాన్తిప్రకాశించుచున్నవి.

తా. బొగ్గుపొడి ముద్దల వలె నున్న రసముతో నిండిన పండ్లతో నేరేడు చెట్ల కొమ్మలు తుమ్మెదల సముదాయములతో నిండిన ట్లున్నవి. 30

మూ. తడిత్పతాకాభిరలఙ్కృతానాముదీర్ణగమ్భీరమహారవాణామ్,
విభాన్తి రూపాణి వలాహకానాం రణోత్సుకానామివ వానరాణామ్ .

ప్ర. అ. తడిత్పతాకాభిఃమెరుపు లనే పతాకలచేత, అలఙ్కృ తానామ్అలంకరింపబడిన, ఉదీర్ణగమ్భీరమహారవాణామ్అధికమైన గంభీరమైన మహాధ్వనులు గల, వలాహకానామ్మేఘములయొక్క, రూపాణిరూపములు, రణోత్సుకానామ్యుద్ధమునందు ఆసక్తి గల, వానరాణామ్ ఇవవానరులయొక్క రూపములు వలె, విభాన్తిప్రకాశించుచున్నవి.

తా. మేఘములు మెరుపు లనే పతాకలచేత అలంకరింపబడి గంభీరమైన ధ్వని చేయుచున్నవి. అట్టి ఈ మేఘముల రూపములు రణమునందు ఉత్సాహము గల వానరుల రూపములు వలె ప్రకాశించుచున్నవి. 31

మూ. మార్గానుగః శైలవనానుసారీ పమ్ప్రస్థితో మేఘరవం నిశమ్య,
యుద్ధాభికామః ప్రతినాదశఙ్కీ మత్తో గజేన్ద్రోః ప్రతిసన్నివృత్తః. 32

ప్ర. అ. మేఘరవమ్=మేఘధ్వనిని, నిశమ్య=విని, ప్రతినాదశఙ్కీ=శత్రుగజమునొక్క నాదము అని శంకించినదై, యుద్ధాభికామః=యుద్ధమునందు కోరికకలదై, పమ్ప్రస్థితః=బయలుదేరిన, మార్గానుగః= మార్గమును అనుసరించిన, శైలవనానుసారీ=శైలమును, వనమును అనుసరించి పోవుచున్న, మత్తః= మదించిన, గజేన్ద్రోః=ఏనుగు, ప్రతిసన్నివృత్తః=తిరిగి వచ్చినది.

తా. మదించిన ఈ గజేంద్రము మేఘధ్వని విని శత్రుగజము చేయు ధ్వని అని శంకించి, దానితో యుద్ధము చేయుటకై బయలుదేరి పర్వతమును, వనమును అనుసరించి ఆ మార్గమున కొంతదూరము వెళ్లి తిరిగి వచ్చినది. 32

మూ. క్వచిత్ప్రగీతా ఇవ షట్పదౌఘైః క్వచిత్ప్రనృత్తా ఇవ వీలకణ్ఠైః,
క్వచిత్ప్రమత్తా ఇవవారణేంద్రైర్విభాన్త్యనేకాశ్రయిణో వనాన్తాః. 33

ప్ర. అ. అనేకాశ్రయిణఃఅనేక ప్రాణులకు ఆశ్రయములైన, వనాన్తాః= వనమధ్యప్రదేశములు, క్వచిత్=కొన్నిచోట్ల, షట్పదౌఘైఃతుమ్మెదల సము దాయములచేత, ప్రగీతాఃఇవ=పాటలు పాడుచున్నవి వలె, క్వచిత్=కొన్ని చోట్ల , వీలకణ్ఠైఃనెమళ్లచేత, ప్రనృత్తా ఇవ=నృత్యము చేయుచున్నవి వలె, క్వచిత్=కొన్ని చోట్ల, వారణేన్ద్రోఃగజేంద్రములచేత, ప్రమత్తాఃఇవ= మదించినవి వలె, విభాన్తి=ప్రకాశించుచున్నవి.

తా. ఈ వనమధ్యములలో కొన్ని చోట్ల తుమ్మెద లుండుటచే ఆ వనభాగములు గానము చేయుచున్నట్లున్నవి. కొన్ని చోట్ల నెమళ్లుండుటచే ఆ వనప్రదేశములు నాట్యము చేయుచున్నట్లున్నవి. కొన్ని చోట్ల గజేంద్రము లుండుటచేత ఆ ప్రదేశములు మదించినట్లున్నవి. అనేక ప్రాణుల కాశ్రయమైన ఈ వనప్రదేశములు ఇట్లు ప్రకాశించుచున్నవి. 33

మూ. కదమ్బసర్జార్జునకన్దలాఢ్యా వనాన్తభూమిర్మధువారిపూర్ణా,
మయూరమత్తాభిరుతప్రనృత్తైరాపానభూమిప్రతిమా విభాతి. 34

ప్ర. అ. కదమ్బసర్జార్జునకన్దలాఢ్యా=కదంబ, సర్జ, అర్జున, కందల పుష్పములతో నిండినది, మధువారిపూర్ణా=మకరందజలముతో పూర్ణము అయిన, వనాన్తభూమిఃవనమధ్యప్రదేశము, మయూరమత్తాభిరుతప్రనృత్తైఃనెమళ్లయొక్క మదించిన కూతలచేతను, నృత్యములచేతను, ఆపానభూమిప్రతిమా= ఆపానభూ మితో సమానమై, విభాతి=ప్రకాశించుచున్నది.

తా. ఈ వనమధ్యప్రదేశమునందు కదంబ, సర్జ, అర్జున, కందలపుష్పములు రాశులుగా పడి ఉన్నవి. ఇవి మకరందముతో నిండి యున్నవి. అట్టి ఈ వనమధ్య

ప్రదేశము, నెమళ్లు మదించి ధ్వనిచేయుచు నాట్యమాడుటచే మధుపానస్థానము వలె నున్నది. 34

మూ. ముక్తాసమాభం పలిలం పతద్వై సునిర్మలం పత్రపుటేషు లగ్నమ్,
హృష్టా వివర్ణచ్ఛదనా విహఙ్గాః సురేన్ద్రదత్తం తృషితాః పిబన్తి. 35

ప్ర.అ. సురేన్ద్రదత్తమ్=దేవేంద్రునిచేత ఇవ్వబడినది, ముక్తాసమాభమ్=ముత్యములతో సమానమైన కాంతి గలది, పతత్=పడుచున్నది, సునిర్మలమ్=బాగా నిర్మలము, పత్రపుటేషు=దొన్నెల వంటి ఆకులలో, లగ్నమ్=లగ్నము అయిన, పలిలమ్=ఉదకమును, తృషితాః= దప్పికొన్న, వివర్ణచ్ఛదనాః=తడియుటచే రంగు మారిన రెక్కలు గల, విహఙ్గాః=పక్షులు, హృష్టాః=సంతోషించినవై, పిబన్తి=త్రాగుచున్నవి.

తా. దేవేంద్రుని ప్రేరణచే మేఘములు వర్షించుచున్న ముత్యములతో సమానమైన కాంతి గల పత్రపుటములలో లగ్నమైన నిర్మలమైన ఉదకమును తడియుటచే రంగు మారిన రెక్కలు గల, దప్పిగొన్న పక్షులు సంతోషించుచు త్రాగుచున్నవి. 35

మూ. షట్పాదతన్త్రీమధురాభిధానం ప్లవఙ్గమోదీరితకణ్ఠతాలమ్,
ఆవిష్కృతం మేఘమృదఙ్గనాదైర్వనేషు సఙ్గీతమివ ప్రవృత్తమ్. 36

ప్ర. అ. వనేషు=వనములయందు, షట్పాదతన్త్రీమధురాభిధానమ్=తుమ్మెదలనే వీణయొక్క మధురధ్వని కలది, ప్లవఙ్గమోదీరితకణ్ఠతాళమ్=కప్పలచే చేయబడిన కంఠతాళధ్వని గలది, మేఘమృదఙ్గనాదైః=మేఘములనే మృదఙ్గముల ధ్వనులచేత, ఆవిష్కృతమ్=ఆవిష్కరింపబడినది అయిన, సఙ్గీతమ్=సంగీతము, ప్రవృత్తమ్ ఇవ=ప్రారంభ మైనట్లున్నది.

తా. వనములలో సంగీతము ప్రారంభ మైనట్లున్నది. దీనిలో తుమ్మెదల ధ్వనులే మధురములైన వీణాధ్వనులు. మండూకముల కంఠధ్వనులే కంఠతాళములు. మేఘధ్వనులే మృదఙ్గధ్వనులు. 36

మూ. క్వచిత్ప్రనృత్తైః క్వచిదున్నదద్భిః క్వచిచ్చ వృక్షాగ్రనిషణ్ణకాయైః,
వ్యాలమ్బబర్హాభరణైర్మయూరైర్వనేషు సఙ్గీతమివ ప్రవృత్తమ్. 37

ప్ర. అ. క్వచిత్= కొన్నిచోట్ల, ప్రనృత్తైః= నాట్యముచేయుచున్నవి, క్వచిత్=కొన్నిచోట్ల, ఉన్నదద్భిః=ధ్వని చేయుచున్నవి, క్వచిత్=కొన్నిచోట్ల, వృక్షాగ్రనిషణ్ణకాయైః= వృక్షాగ్రములయం దున్న శరీరములు గలవి, వ్యాలమ్బబర్హాభరణైః= వ్రేలాడుచున్న పింఛములనే ఆభరణములు కలవి అయిన, మయూరైః= నెమళ్ల చేత, వనేషు=వనములయందు, సఙ్గీతమ్=సంగీతము, ప్రవృత్తమ్ ఇవ =ప్రారంభ మైనట్లున్నది.

తా. వ్రేలాడుచున్న పింఛము లనే ఆభరణములు గల నెమళ్లు కొన్ని చోట్ల నాట్యము చేయుచున్నవి. కొన్ని చోట్ల బిగ్గరగా అరచుచున్నవి. కొన్ని చోట్ల వృక్షాగ్రములమీద కూర్చున్నవి. ఈ విధముగా వనములలో సంగీతము ప్రారంభమైనట్లున్నది. (నృత్త గీత వాద్యములకు సంగీతక మని పేరు.) 37

మూ. స్వనైర్ఘనానాం ప్లవగాః ప్రబుద్ధా విహాయ నిద్రాం చిరసన్నిరుద్ధామ్,
అనేకరూపాకృతివర్ణనాదాః నవామ్బుధారాభిహతా నదన్తి. 38

ప్ర.అ. ఘనానామ్= మేఘములయొక్క, స్వనైః= ధ్వనులచేత, ప్రబుద్ధాఃలేచిన, అనేకరూపాకృతివర్ణనాదాఃఅనేకవిధములైన రూపములు, ఆకారములు, వర్ణములు, ధ్వనులు కల, ప్లవగాఃకప్పలు, చిరసన్నిరుద్ధామ్=చాల కాలము గ్రహింపబడిన, నిద్రామ్=నిద్రను, విహాయ=విడచి, నవామ్బుధారాభిహతాఃనూతన జలధారలచేత కొట్టబడినవై, నదన్తి=ధ్వనిచేయుచున్నవి.

తా. చాల కాలమునుండి నిద్రించుచున్న అనేక విధములైన రూపములు, ఆకారములు, వర్ణములు, ధ్వనులు గల కప్పలు మేఘధ్వనులకు లేచి నూతన వర్షజలధారలచేత కొట్టబడుచు ధ్వనిచేయుచున్నవి. 38

మూ. నద్యః పముద్వాహితచక్రవాకాస్తటాని శీర్ణాన్యపవాహయిత్వా,
దృప్తా నవప్రాభృతపూర్ణభోగా ద్రుతం స్వభర్తారముపోపయాన్తి. 39

ప్ర.అ. పముద్వాహితచక్రవాకాఃకొట్టుకొనిపోవు నట్లు చేయబడిన చక్రవాకపక్షులు గల, దృప్తాఃగర్వించిన, నద్యఃనదులు, శీర్ణాని=చీల్చివేయబడిన, తటాని=తటములను, అపవాహయిత్వా=తొలగించి, నవప్రాభృతపూర్ణభోగాఃనూతనములైన కానుకలతో నిండిన శరీరములు కలవై, (పూర్ణమైన భోగములు కలవై), స్వభర్తారమ్=తమ భర్తయైన పముద్రుని, ద్రుతమ్=శీఘ్రముగా, ఉపోపయాన్తి=సమీపించుచున్నవి.

తా. గర్వించిన నదులు తమ ప్రవాహముపై చక్రవాకపక్షులు కొట్టుకొని పోవు నట్లు చేయుచు జీర్ణములైన తటములను తొలగించుచు నూతనములైన కానుకలతో నిండిన శరీరములు గలవై తమ భర్తయైన పముద్రుని సమీపించుచున్నవి.

మూ. నీలేషు నీలా నవవారిపూర్ణా మేఘేషు మేఘాః ప్రతిభాన్తి సక్తాఃా,
దవాగ్నిదగ్ధేషు దవాగ్నిదగ్ధాః శైలేషు శైలా ఇవ బద్ధమూలాఃా. 40

ప్ర. అ. నీలేషు=నల్లని, మేఘేషు=మేఘములయందు, సక్తాఃతగుల్కొనియున్న, నవవారిపూర్ణాఃనూతనమైన ఉదకముతో నిండిన, నీలాఃనల్లని, మేఘాఃమేఘములు, దవాగ్నిదగ్ధేషు= దావాగ్నిచే కాల్చబడిన, శైలేషు=పర్వతములయందు, బద్ధమూలాఃా= కట్టబడిన మూలములు గల, దవాగ్నిదగ్ధాఃదావాగ్నిచే కాల్చబడిన, శైలాఃా ఇవ=పర్వతములు వలె, ప్రతిభాన్తి=కనబడుచున్నవి.

తా. క్రొత్త నీటితో నిండిన నల్లని మేఘములు, నల్లని మేఘముల మీద నిలిచి ఉన్నప్పుడు దావాగ్నిచే కాల్చబడిన పర్వతముల మీద నిలచిన దావాగ్నిచే కాల్చబడిన ఇతర పర్వతముల వలె కనబడుచున్నవి. 40

మూ. ప్రమత్తసంనాదితబర్హిణాని పశక్రగోపాకులశాద్వలాని,
చరన్తి వీపార్జునవాసితాని గజాః సురమ్యాణి వనాన్తరాణి. 41

ప్ర. అ. గజాఃఏనుగులు, ప్రమత్తసంనాదితబర్హిణాని= మదించిన ధ్వనిచే యుచున్న నెమళ్లు కలవి, పశక్రగోపాకులశాద్వలాని= శక్రగోపము లనే పురుగులతో కూడిన వ్యాకులములైన పచ్చికబయళ్లు కలవి, నీపార్జునవాసితాని=నీపవృక్షములచేత, అర్జున వృక్షములచేత సుగంధము కలవిగా చేయబడినవి, సురమ్యాణి=చాల రమ్యములు అయిన, వనాన్తరాణి=వనమధ్యములను, చరన్తి=సంచరించుచున్నవి.

తా. రమ్యములైన వనమధ్యప్రదేశములు మదించి కేకాధ్వనులు చేయుచున్న నెమళ్లతో నిండి యున్నవి. అక్కడ నున్న పచ్చికబీళ్లు ఎఱ్ఱని శక్రగోపకీటములతో అందముగా ఉన్నవి. నీప, అర్జున పుష్పముల సువాసనలు వ్యాపించుచున్నవి. అట్టి వనమధ్యములలో గజములు సంచరించుచున్నవి. 41

మూ. నవామ్బుధారాహతకేసరాణి ద్రుతం పరిత్యజ్య సరోరుహాణి,
కదమ్బపుష్పాణి సకేసరాణి నవాని హృష్టా భ్రమరాః పిబన్తి. 42

ప్ర. అ. హృష్టాఃసంతోషించుచున్న , భ్రమరాఃతుమ్మెదలు, నవామ్బుధారాహతకేసరాణి=నూతనజలధారలచేత కొట్టబడిన కింజల్కములు గల, సరోరుహాణి=పద్మములను, ద్రుతమ్=శీఘ్రముగా, పరిత్యజ్య=విడచి, సకేసరాణి=కింజల్కములతో కూడిన, నవాని= క్రొత్తవైన, కదమ్బపుష్పాణి=కదంబపుష్పములను, పిబన్తి= త్రాగుచున్నవి.

తా. సంతోషించుచున్న తుమ్మెదలు నూతనజలధారలచే కింజల్కములు చెదిరిపోయిన పద్మాలను వెంటనే విడచి కింజల్కములతో కూడిన క్రొత్తకదంబ పుష్పముల మధువును త్రాగుచున్నవి. 42

మూ. మత్తా గజేన్ద్రా ముదితా గవేన్ద్రా వనేషు విక్రాన్తతరా మృగేన్ద్రాః,
రమ్యా నగేన్ద్రా నిభృతా నరేన్ద్రాః ప్రక్రీడితో వారిధరైః సురేన్ద్రాః.

ప్ర. అ. గజేన్ద్రాఃగజేంద్రములు, మత్తాఃమదించినవి. వనేషు= వనములలో, గవేన్ద్రాఃఆబోతులు, ముదితాఃసంతోషించినవి. మృగేన్ద్రాఃసింహములు, విక్రాన్తతరాఃఅధికముగా పరాక్రమించుచున్నవి. నగేన్ద్రాఃపర్వతములు, రమ్యాఃసుందరమైనవి. నరేన్ద్రాఃరాజులు, నిభృతాఃఅణగి ఉన్నారు. సురేన్ద్రాఃదేవేంద్రుడు, వారిధరైఃమేఘములతో, ప్రక్రీడితఃఆడుకొనుచున్నాడు.

తా. వనములలో ఏనుగులు మదించి ఉన్నవి. ఆబోతులు సంతోషించుచు

న్నవి. సింహములు పరాక్రమించుచున్నవి. పర్వతములు సుందరముగా నున్నవి. రాజులు యుద్ధయాత్రలు చేయక నిలిచి ఉన్నారు. దేవేంద్రుడు మేఘములతో ఆడుకొనుచున్నాడు. 43

మూ. మేఘాः పముద్ధూతపముద్రనాదా
మహాజలౌఘైర్గగనావలమ్బాः,
వదీస్తటాకావి పరాంపి వాపీ
ర్మహీం చ కృత్స్నామపవాహయన్తి. 44

ప్ర. అ. మహాజలౌఘైः=గొప్ప జలప్రవాహములచేత, పముద్ధూతపముద్రనాదాः= తిరస్కరించబడిన పముద్రధ్వనులు గల, గగనావలమ్బాः=ఆకాశముపై ప్రేలాడుచున్న, మేఘాः=మేఘములు, నదీः=నదులను, తటాకాని=చెఱువులను, పరాంపి=పరస్సులను, వాపీः=దిగుడుబావులను, కృత్స్నామ్=పమస్తమైన, మహీం చ=భూమిని, అపవాహయన్తి=ప్రవహింపచేయుచున్నవి.

తా. అధికమైన జలముతో నిండి పముద్రధ్వనిని తిరస్కరించుచున్న, ఆకాశముపై ఎగురుచున్న మేఘములు నదులను, చెఱువులను, పరస్సులను, దిగుడుబావులను, భూమి నంతను కూడ నీటితో నింపి వేయుచున్నవి. 44

మూ. వర్షప్రవేగా విపులాः పతన్తి ప్రవాన్తి వాతాः పముదీర్ణవేగాः,
ప్రనష్టకూలాः ప్రవహన్తి శీఘ్రం వద్యో జలం విప్రతిపన్నమార్గాः. 45

ప్ర. అ. విపులాः=అధికమైన, వర్షప్రవేగాः=వర్షవేగములు, పతన్తి= పడుచున్నవి. పముదీర్ణవేగాः=అధికమైన వేగము గల, వాతాः=వాయువులు, ప్రవాన్తి=వీచుచున్నవి. ప్రనష్టకూలాः=కూలిపోయిన ఒడ్లు గలవై, విప్రతిపన్నమార్గాः=విరుద్ధమైన మార్గములు గల, వద్యः=నదులు, శీఘ్రమ్= శీఘ్రముగా, జలమ్=జలమును, ప్రవహన్తి=ప్రవహించుచున్నవి.

తా. అధికమైన వర్షములు వేగముగా పడుచున్నవి. తీవ్రమైన వేగముతో వాయువులు వీచుచున్నవి. నదులు తీరములను పడగొట్టి వేరే మార్గములలో శీఘ్రముగా ప్రవహించుచున్నవి. 45

మూ. నరై ర్నరేన్ద్రా ఇవ పర్వతేన్ద్రాः సురేన్ద్రనీతైः పవనోపనీతైः,
ఘనామ్బుకుమ్భైరభిషిచ్యమానా రూపం శ్రియం స్వామివ దర్శయన్తి.

ప్ర. అ. పర్వతేన్ద్రాः=పర్వతశ్రేష్ఠములు, సురేన్ద్రనీతైः=దేవేంద్రునిచే పంపబడిన, పవనోపనీతైः=వాయువుచే దగ్గరకు తీసుకొనిరాబడిన, ఘనామ్బుకుంభైः=మేఘములనే జలకుంభములచేత, నరైः=నరులచేత, నరేన్ద్రా ఇవ=రాజులు వలె, అభిషిచ్యమానాः=అభిషేకించబడుచున్నవై, రూపమ్= రూపమును, స్వామ్=తమ సంబంధమైన, శ్రియమ్ ఇవ=లక్ష్మిని వలె, దర్శయన్తి=చూపించుచున్నవి.

తా. ఉన్నతములైన పర్వతములు దేవేంద్రుడు పంపిన వాయువు తీసుకొని వచ్చిన మేఘము లనే జలకుంభములచేత రాజులు నరులచేత అభిషేకించబడి నట్లు అభిషేకింపబడుచు ఆ రాజులు తమ శోభను చూపించి నట్లు తమ రూపమును చూపించుచున్నవి. 46

మూ. ఘనోపగూఢం గగనం న తారా న భాస్కరో దర్శనమభ్యుపైతి,
నవైర్జలౌఘైర్ధరణీ వితృప్తా తమో విలిప్తా న దిశః ప్రకాశాః. 47

ప్ర. అ. గగనమ్=ఆకాశము, ఘనోపగూఢమ్=మేఘములచే కప్పబడినది. భాస్కరః=సూర్యుడు, దర్శనమ్=దర్శనమును, న అభ్యుపైతి= పొందుటలేదు. తారాః=నక్షత్రములు, న= పొందుటలేదు. ధరణీ=భూమి, జలౌఘైఃజలసముదాయములచేత, వితృప్తా=తృప్తిచెందినది. తమోవిలిప్తాఃతమస్సుచేత పూయబడిన, దిశఃదిక్కులు, న ప్రకాశాఃప్రకాశించుటలేదు.

తా. ఆకాశము మేఘములతో నిండి యున్నది. నక్షత్రములు కాన్ని సూర్యుడు కాని కనబడుటలేదు. నూతనజలప్రవాహములచేత భూమి తృప్తి చెందినది. చీకటి అలముకొనుటచే దిక్కులు ప్రకాశించుటలేదు. 47

మూ. మహాన్తి కూటాని మహీధరాణాం ధారావిధౌతాన్యధికం విభాన్తి,
మహాప్రమాణైర్విపులైః ప్రపాతైర్ముక్తాకలాపైరివ లమ్బమానైః. 48

ప్ర. అ. మహీధరాణామ్=పర్వతములయొక్క, ధారావిధౌతాని=జలధారలచేత కడిగివేయబడిన, మహాన్తి=గొప్పవైన, కూటాని=శిఖరములు, లమ్బమానైఃవ్రేలాడుచున్న, ముక్తాకలాపైరివ=ముత్యముల సముదాయములవలె నున్న, మహాప్రమాణైఃగొప్ప ప్రమాణము గల, విపులైఃవిశాలములైన, ప్రపాతైఃజలపాతములతో, అధికమ్=అధికముగా, విభాన్తి=ప్రకాశించుచున్నవి.

తా. వర్షజలధారలు కడిగివేయుటచే పెద్దవైన పర్వతశిఖరములు వ్రేలాడుచున్న ముత్యాలహారముల వంటి పెద్ద పెద్ద జలప్రపాతములతో అధికముగా ప్రకాశించుచున్నవి. 48

మూ. శైలోపలప్రస్ఖలమానవేగాః
శైలోత్తమానాం విపులాః ప్రపాతాః,
గుహాసు సంనాదితబర్హిణాసు
హారా వికీర్యన్త ఇవావభాన్తి. 49

ప్ర. అ. శైలోపలప్రస్ఖలమానవేగాఃపర్వతముల రాళ్లపై తొట్రుపడుచున్న వేగము గల, విపులాఃవిశాలములైన, ప్రపాతాఃజలప్రపాతములు, శైలోత్తమానామ్=శ్రేష్ఠమైన పర్వతములయొక్క, సంనాదితబర్హిణాసు= ధ్వనింపచేయబడిన నెమళ్లు గల, గుహాసు=గుహాలయందు, హారాఃహారములు, వికీర్యన్త ఇవ=చిమ్మి

బడుచున్నవా అన్నట్లు, అవభాన్తి=ప్రకాశించుచున్నవి.

తా. విశాలమైన జలప్రపాతముల వేగము పర్వతములమీద నున్న శిలలచే అడ్డుకొనబడి, ఆ జలము పర్వతముల గుహలలో ప్రవేశించుచుండుటచే ధ్వని చేయుచున్న నెమళ్లతో నిండిన ఆ గుహలలో ముత్యాలహారములు చిమ్మబడుచున్నవా అన్నట్లున్నది. 49

మూ. శీఘ్రప్రవేగా విపులాః ప్రపాతా నిర్ధౌతశృఙ్గోపతలా గిరీణామ్,
ముక్తాకలాపప్రతిమాః పతన్తో మహాగుహోత్సఙ్గతలైర్ధ్రియన్తే. 50

ప్ర. అ. శీఘ్రప్రవేగాః=శీఘ్రమైన వేగము కలవి, విపులాః=విశాలమైనవి, గిరీణామ్=పర్వతములయొక్క, నిర్ధౌతశృఙ్గోపతలాః=కడగబడిన శిఖరములు సమీప ప్రదేశములు కలవి, ముక్తాకలాపప్రతిమాః=ముత్యముల హారములతో సమానమైనవి అయిన, పతన్తః=పడుచున్న, ప్రపాతాః=జలపాతములు, మహాగుహోత్సఙ్గతలైః=విశాలములైన గుహాప్రదేశములచేత, ధ్రియన్తే= ధరింపబడుచున్నవి.

తా. పెద్దవైన జలప్రపాతములు ముత్యాలహారముల వలె ప్రకాశించుచు మహావేగముతో పడుచున్నవి. పర్వతశిఖరములను వాటి సమీపప్రాంతములను కడిగివేయుచున్న ఆ జలప్రపాతములను విశాలములైన గుహలు ధరించుచున్నవి.

మూ. సురతామర్దవిచ్ఛిన్నాః స్వర్గస్త్రీహారమౌక్తికాః,
పతన్తి చాతులా దిక్షు తోయధారాః సమన్తతః. 51

ప్ర. అ. సురతామర్దవిచ్ఛిన్నాః=సురతమర్దనముచే తెగిపోయిన, స్వర్గస్త్రీ హారమౌక్తికాః=స్వర్గస్త్రీల హారములయందలి ముత్యములైన, అతులాః=సాటి లేని, తోయధారాః=జలధారలు, సమన్తతః=అంతట, దిక్షు=దిక్కులయందు, పతన్తి=పడు చున్నవి.

తా. సురతమర్దనమునందు తెగిపోయిన స్వర్గస్త్రీలు ధరించిన హారమునందలి ముత్యముల వలె నున్న సాటిలేని జలధారలు దిక్కులయందు నలువైపుల పడుచున్నవి. 51

మూ. విలీయమానైర్విహగైర్నిమీలద్భిశ్చ పఙ్కజైః,
వికసన్త్యా చ మాలత్యా గతోఽస్తం జ్ఞాయతే రవిః. 52

ప్ర. అ. విలీయమానైః=అణగుచున్న, విహగైః=పక్షులచేతను, నిమీలద్భిః=మూసికొనిపోవుచున్న, పఙ్కజైః చ=పద్మములచేతను, వికసన్త్యా=వికసించు చున్న, మాలత్యా చ=మాలతీలతచేతను, రవిః=సూర్యుడు, అస్తంగతః=అస్తమించిన వాడుగా, జ్ఞాయతే=తెలియబడుచున్నాడు.

తా. పక్షులు తమ గూళ్ళు చేరుటచేతను, పద్మములు ముకుళీభ

వించుటచేతను, మాలతీలత వికసించుటచేతను సూర్యాస్తమయము అయినట్లు ఊహించబడుచున్నది. 52

మూ. వృత్తా యాత్రా నరేన్ద్రాణాం సేనా పథ్యేవ వర్తతే,
వైరాణి చైవ మార్గాశ్చ పలిలేవ సమీకృతాః. 53

ప్ర. అ. నరేన్ద్రాణామ్=రాజులయొక్క, యాత్రా=యుద్ధయాత్ర, వృత్తా=నివర్తించినది. సేనా=సేన, పథ్యేవ=మార్గమునందే, వర్తతే= నిలిచిపోవుచున్నది. పలిలేన=ఉదకముచేత, వైరాణి చైవ=వైరములు, మార్గాశ్చ=మార్గములు, సమీకృతాః=సమము చేయబడినవి.

తా. రాజుల యుద్ధయాత్ర నిలిచిపోయినది. వారి సేన మార్గమధ్యములో ఆగిపోయినది. రాజుల మధ్య మున్న వైరమును, మార్గములను కూడ జలము సమము చేసివేసినది. 53

మూ. మాపి ప్రోష్ఠపదే బ్రహ్మ బ్రాహ్మణానాం వివక్షతామ్,
అయమధ్యాయసమయః సామగానాముపస్థితః. 54

ప్ర. అ. ప్రోష్ఠపదే మాపి=భాద్రపదమాసమునందు, బ్రహ్మ=వేదమును, వివక్షతామ్=పఠింప దలచుచున్న, సామగానామ్=సామగులైన, బ్రాహ్మణానామ్=బ్రాహ్మణులయొక్క, అయమ్=ఈ, అధ్యాయసమయః= చదివే సమయము, ఉపస్థితః=వచ్చినది.

తా. భాద్రపదమాసములో వేదాధ్యయనము చేయదలచుచున్న సామవేదశాఖీయులైన బ్రాహ్మణులు అధ్యయనము చేసే సమయము (భాద్రపదశుక్లతృతీయ) వచ్చినది. 54

మూ. నివృత్తకర్మాయతనో నూనం పక్వేష్టపక్వయః,
ఆషాఢీమభ్యుపగతో భరతః కోశలాధిపః. 55

ప్ర. అ. నివృత్తకర్మాయతనః=పూర్తిచేయబడిన కర్మలు గల గృహము గలవాడు, పక్వేష్టపక్వయః=సమకూర్చుకొనబడిన వస్తుసముదాయము గలవాడు, కోశలాధిపః=కోశలదేశ రాజు అయిన, భరతః=భరతుడు, ఆషాఢీమ్= ఆషాఢ పూర్ణిమను, అభ్యుపగతః=పొంది ఉన్నాడు. నూనమ్=నిశ్చయము.

తా. కోసలాధిపతియైన భరతుడు గృహకర్మ లన్నింటిని పూర్తిచేసుకొని వస్తువులను సంపాదించుకొని ఇపుడు ఆషాఢపూర్ణిమకు సంబంధించిన వృత్తమును అవలంబించి ఉండును. 55

మూ. నూనమాపూర్యమాణాయాః సరయ్వా వర్ధతే రయః,
మాం సమీక్ష్య సమాయాన్తమయోధ్యాయా ఇవ స్వనః. 56

ప్ర. అ. ఆపూర్యమాణాయాఃజలప్రవాహములచే నింపబడుచున్న, సరయ్వాఃసరయూనదియొక్క, రయఃవేగము, సమాయాన్తమ్వచ్చుచున్న, మామ్ననున్ను, సమీక్ష్యచూచి, అయోధ్యాయాఃఅయోధ్యయొక్క, స్వనఃఇవధ్వని వలె, వర్ధతేవృద్ధిపొందుచున్నది. నూనమ్నిశ్చయము.

తా. జలముచేత నింపబడుచున్న సరయూనది వేగము తిరిగి వచ్చుచున్న ననున్ను చూచి అయోధ్యానగరము ధ్వని వలె వృద్ధి పొందుచున్నది. నిశ్చయము.

మూ. ఇమాఃస్ఫీతగుణాఃవర్షాఃసుగ్రీవఃసుఖమశ్నుతే ,
విజితారిఃసదారశ్చ రాజ్యే మహతి చ స్థితఃస. 57

ప్ర. అ. విజితారిఃజయింపబడిన శత్రువు గలవాడు, సదారశ్చభార్యతో గూడినవాడు, మహతిగొప్పదైన, రాజ్యేరాజ్యమునందు, స్థితఃచఉన్నవాడు అయిన, సుగ్రీవఃసుగ్రీవుడు, స్ఫీతగుణాఃఅధికములైన గుణములు గల, ఇమాఃవర్షాఃఈ వర్షకాలమును, (నందు) సుఖమ్సుఖమును, అశ్నుతేపొందుచున్నాడు.

తా. శత్రువును జయించిన సుగ్రీవుడు అధికమైన గుణములు గల ఈ వర్షకాలములో భార్యలతో గూడి గొప్ప రాజ్యమును ఏలుచు సుఖము అనుభవించుచున్నాడు. 57

మూ. అహం తు హృతదారశ్చ రాజ్యాచ్చ మహతశ్చ్యుతఃస,
నదీకూలమివ క్లిన్నమవసీదామి లక్ష్మణ. 58

ప్ర. అ. లక్ష్మణఓ లక్ష్మణా! హృతదారశ్చహరింపబడిన భార్య గలవాడను, మహతఃగొప్పదైన, రాజ్యాత్రాజ్యమునుండి, చ్యుతశ్చభ్రష్టుడను అయిన, అహం తునేనైతే, క్లిన్నమ్తడిసిన, నదీకూలమ్ ఇవనదీతీరము వలె, అవసీదామినశించుచున్నాను.

తా. లక్ష్మణా! నేను మాత్రము గొప్ప రాజ్యమునుండి భ్రష్టుడనై భార్యను ఎవరో అపహరింపగా, తడిసిపోయిన నది ఒడ్డువలె నశించుచున్నాను. 58

మూ. శోకశ్చ మమ విస్తీర్ణో వర్షాశ్చ భృశదుర్గమాఃస,
రావణశ్చ మహాన్ శత్రురపారం ప్రతిభాతి మే. 59

ప్ర. అ. మమనాయొక్క, శోకశ్చశోకము, విస్తీర్ణఃఅధికమైనది. వర్షాశ్చవర్షకాలము, భృశదుర్గమాఃప్రయాణము చేయుటకు ఏ మాత్రము వీలు కానిది. రావణశ్చరావణుడు, మహాన్గొప్ప, శత్రుఃశత్రువు. మేనాకు, అపారమ్అంతము లేనిదిగా, ప్రతిభాతితోచుచున్నది.

తా. నా దుఃఖము చాల అధికముగా నున్నది. వర్షకాలమా! ప్రయాణము చేయుటకు ఏ మాత్రము శక్యము కానిది. రావణుడా బలవంతుడైన శత్రువు.

ఈ మూడు దాటుటకు శక్యము కానివిగా నాకు కనబడుచున్నవి. 59

మూ. అయాత్రాం చైవ దృష్ట్వేమాం మార్గాంశ్చ భృశదుర్గమాన్,
ప్రణతే చైవ సుగ్రీవే న మయా కిఞ్చిదీరితమ్. 60

ప్ర. అ. సుగ్రీవే=సుగ్రీవుడు, ప్రణతే చైవ =నమస్కరించుచున్నను, ఇమామ్=ఈ, అయాత్రామ్=యాత్రకు వీలుకాకపోవుటను, భృశదుర్గమాన్= మిక్కిలి దుర్గమములైన, మార్గాంశ్చ=మార్గములను, దృష్ట్వా=చూచి, మయా=నాచేత, కిఞ్చిత్=ఏమియు, న ఈరితమ్=పలుకబడలేదు.

తా. సుగ్రీవుడు వచ్చి సీతాన్వేషణమునకు ఇప్పుడే వానరులను పంపెదము అని పలికినను నేను యాత్రకు అనుకూలము కాకపోవుటను, మార్గములు చాల దుర్గమములుగా ఉండుటను చూచి అప్పుడేమియు చెప్పలేదు. 60

మూ. అపి చాతిపరిక్లిష్టం చిరాద్దారైః సమాగతమ్,
ఆత్మకార్యగరీయస్త్వాద్వక్తుం నేచ్ఛామి వానరమ్. 61

ప్ర. అ. అపిచ=మరియు, అతిపరిక్లిష్టమ్=చాల కష్టపడినవాడు, చిరాత్=చిర కాలమునకు, దారైః=భార్యతో, సమాగతమ్=కూడినవాడు అయిన, వానరమ్=వానరుని గూర్చి, ఆత్మకార్యగరీయస్త్వాత్=తన కార్యము చాల గొప్ప దగుటచే, వక్తుమ్=ఏమీ చెప్పుటకు, నేచ్ఛామి=ఇచ్ఛయించను.

తా. మరొక విషయ మేమనగా ఎన్నో కష్టములు పడిన సుగ్రీవుడు చాల కాలమునకు భార్యను పొందగలిగినాడు. అందుచేతను మన కార్యము చాల గొప్పదగుటచేతను అపుడు నేను అతనితో ఏమీ అనలేదు. 61

మూ. స్వయమేవ హి విశ్రమ్య జ్ఞాత్వా కాలముపాగతమ్,
ఉపకారం చ సుగ్రీవో వేత్స్యతే నాత్ర సంశయః. 62

ప్ర. అ. సుగ్రీవః=సుగ్రీవుడు, విశ్రమ్య=విశ్రమించి, కాలమ్= కాలమును, ఉపాగతమ్=వచ్చినదానినిగా, జ్ఞాత్వా=తెలిసికొని, ఉపకారం చ=ఉపకారమును గూడ, స్వయమేవ=స్వయముగానే, వేత్స్యతే హి= తెలుసుకొనగలడుకదా? అత్ర=ఈ విషయమున, సంశయః=సంశయము, న=లేదు.

తా. సుగ్రీవుడు కొంతకాలము విశ్రమించి తాను పొందిన ఉపకారమును స్మరించుచు, తగు సమయము వచ్చిన దని స్వయముగానే తెలుసుకొనగలడు. ఈ విషయములో సందేహము లేదు. 62

మూ. తస్మాత్కాలప్రతీక్షోఽహం స్థితోఽస్మి శుభలక్షణ,
సుగ్రీవస్య వదీనాం చ ప్రసాదమభికాంక్షయన్ . 63

ప్ర. అ. శుభలక్షణ =శుభములైన లక్షణములు గల ఓ లక్ష్మణా!

తస్మాత్= ఆ కారణమువలన, అహమ్=నేను, సుగ్రీవస్య=సుగ్రీవునియొక్క, నదీనాం చ=నదులయొక్క, ప్రసాదమ్=ప్రసాదమును, అభికాంక్షయన్=కోరుచు, కాలప్రతీక్షః=కాలమునకు వేచియున్నవాడను, అస్మి=అయి ఉన్నాను.

తా. ఓ లక్ష్మణా! అందువలన నేను నదుల జలము నిర్మలము కావలెనని, సుగ్రీవుడు సాహాయ్యము చేయవలె నని కోరుకొనుచు సమయమునకై వేచి ఉన్నాను. 63

మూ. ఉపకారేణ వీరో హి ప్రతికారేణ యుజ్యతే,
అకృతజ్ఞోఽప్రతికృతో హన్తి సత్త్వవతాం మనః. 64

అథైవ ముక్తః ప్రణిధాయ లక్ష్మణః
కృతాఞ్జలిస్తత్ప్రితిపూజ్య భాషితమ్,
ఉవాచ రామం స్వభిరామదర్శనం
ప్రదర్శయన్ దర్శన మాత్మనః శుభమ్. 65

యదుక్తమేతత్తవ సర్వమీప్సితం
నరేన్ద్ర కర్తా న చిరాత్తు వానరః,
శరత్ప్రితీక్షః క్షమతామిమం భవాన్
జలప్రపాతం రిపునిగ్రహే ధృతః. 66

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కింధాకాణ్డే
అష్టావింశః పర్గః.

ప్రతిపదార్థతాత్పర్యములకు ఇరవైఏడవ సర్గలోని 45, 46, 47 శ్లోకములను చూడుడు.

ఈ సర్గలోని వర్షకాలవర్ణనము ముప్పదిఆరు దీర్ఘవృత్తశ్లోకములలో సుదీర్ఘముగా నడిచినది. ఇంత దీర్ఘవర్ణనము ప్రాచ్యపాఠములో లేదు. ఐదారు శ్లోకములలోనే వర్షావర్ణనము చేయబడినది. 64-66

"బాలానందిని"యను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో ఇరువదిఎనిమిదవ సర్గ సమాప్తము.

అథ ఏకోనత్రింశః సర్గః

[హనుమంతుడు బోధించగా సుగ్రీవుడు నీలుని పిలిపించి వానర సైన్యములను సమకూర్చవలె నని ఆదేశించుట.]

మూ. సమీక్ష్య విమలం వ్యోమ గతవిద్యుద్బలాహకమ్,
సారసాకులసఙ్ఘుష్టం రమ్యజ్యోత్స్నానులేపనమ్, 1
సమృద్ధార్థం చ సుగ్రీవం మన్దధర్మార్థసఙ్గ్రహమ్,
అత్యర్థం చాసతాం మార్గమేకాన్తగతమానసమ్, 2
నివృత్తకార్యం సిద్ధార్థం ప్రమదాభిరతం సదా,
ప్రాప్తవన్తమభిప్రేతాన్ పర్వానేవ మనోరథాన్, 3
ప్యాం చ పత్నీమభిప్రేతాం తారాం చాపి సమీప్సితామ్,
విహరన్తమహోరాత్రం కృతార్థం విగతజ్వరమ్, 4
క్రీడన్తమివ దేవేశం గన్ధర్వాప్సరసాం గణైః,
మన్త్రిషు వ్యస్తకార్యం చ మన్త్రిణామనవేక్షకమ్, 5
ఉచ్ఛిన్నరాజ్యసన్దేహం కామవృత్తమివ స్థితమ్,
నిశ్చితార్థోఽర్థతత్త్వజ్ఞః కాలధర్మవిశేషవిత్, 6
ప్రసాద్య వాక్యైర్వివిధైర్హేతుమద్భిర్మనోరమైః,
వాక్యవిద్వాక్య తత్త్వజ్ఞం హరీశం మారుతాత్మజః, 7
హితం తథ్యం చ పథ్యం చ సామధర్మార్థనీతిమత్,
ప్రణయప్రీతిసంయుక్తం విశ్వాసకృతనిశ్చయమ్, 8
హరీశ్వరముపాగమ్య హనూమాన్ వాక్యమబ్రవీత్.

ప్ర. అ. విమలమ్=నిర్మలము, గతవిద్యుద్బలాహకమ్=పోయిన మెరుపులు మేఘములు కలది, సారసాకులసఙ్ఘుష్టమ్=సారసపక్షులచే వ్యాకులముగా ధ్వని చేయుచున్నది, రమ్యజ్యోత్స్నానులేపనమ్=రమ్యమైన వెన్నెల అనులేపనముగా కలది అయిన, వ్యోమ=ఆకాశమును, సమృద్ధార్థమ్=సిద్ధించిన కార్యముగలవాడు, మన్దధర్మార్థసఙ్గ్రహమ్=మందమైన ధర్మార్థముల సంపాదనము కలవాడు, అత్యర్థమ్=మిక్కిలి, అసతామ్=సత్పురుషులు కానివారియొక్క, మార్గమ్= కామప్రవృత్తిరూపమైన మార్గమును పొందినవాడు, ఏకాన్తగతమానసమ్= రహస్యప్రదేశమునం దాసక్తి కల మనస్సు కలవాడు, నివృత్తకార్యమ్=నివర్తించిన ఇతర కార్యములు కలవాడు, సిద్ధార్థమ్=సిద్ధమైన

ప్రయోజనము కలవాడు, సదా= ఎల్లపుడు, ప్రమదాభిరతమ్=స్త్రీలయం దాసక్తుడు, అభిప్రేతాన్=ఇష్టమైన, సర్వానేవ =సమస్తమైన, మనోరథాన్=మనోరథములను, అభిప్రేతామ్=ఇష్టురాలైన, స్వాం పత్నీమ్=తన భార్యను, సమీప్సితామ్=కోరబడిన, తారాం చాపి= తారను, ప్రాప్తవన్తమ్=పొందినవాడు, అహోరాత్రమ్=రాత్రింబవళ్లు, విహరన్తమ్=విహరించుచున్నవాడు, కృతార్థమ్=కృతార్థుడు, విగతజ్వరమ్= పోయిన ఇతర బాధలు కలవాడు, గన్ధర్వాప్సరసామ్=గంధర్వులయొక్క, అప్సరసలయొక్క, గణైఃగణములతో, క్రీడన్తమ్=క్రీడించుచున్న, దేవేశమ్ ఇవ=దేవేంద్రుని వలె ఉన్నవాడు, మన్త్రిషు=మంత్రులయందు, న్యస్తకార్యం చ=ఉంచబడిన కార్యములు గలవాడు, మన్త్రిణామ్=మంత్రులకు, అనవేక్షకమ్=చూడనివాడు, ఉచ్ఛిన్నరాజ్యసన్దేహమ్=తొలగిన రాజ్యమును గూర్చిన సందేహము కలవాడు, కామవృత్తమ్ ఇవ=స్వేచ్ఛగా సంచరించువాడు వలె, స్థితమ్=ఉన్నవాడు, హరీశమ్=వానరుల రాజు అయిన, సుగ్రీవం చ=సుగ్రీవుని, సమీక్ష్య=చూచి, నిశ్చితార్థఃనిశ్చితమైన విషయములు కలవాడు, అర్థతత్త్వజ్ఞఃఅర్థతత్త్వమును తెలిసినవాడు, కాలధర్మవిశేషవిత్=కాలముయొక్క, ధర్మముయొక్క విశేషములను ఎరిగినవాడు, వాక్యవిత్=వాక్యములలో నేర్పరి, మారుతాత్మజఃవాయుకుమారుడు అయిన, హనుమాన్=హనుమంతుడు, వాక్యతత్త్వజ్ఞమ్=వాక్యముయొక్క తత్త్వమును ఎరిగిన, హరీశ్వరమ్=ఆ సుగ్రీవుని, ఉపాగమ్య= సమీపించి, వివిధైఃఅనేకవిధములైన, హేతుమద్భిఃహేతువులుకల, మనోరమైఃమనోహరములైన, వాక్యైఃవాక్యములచేత, ప్రసాద్య= అనుగ్రహింపచేసుకొని,, హితమ్=హితము, తథ్యమ్=సత్యము, పథ్యమ్ చ= లాభకరము, సామధర్మార్థనీతిమత్=సామము, ధర్మము, అర్థము, నీతి కలది, ప్రణయప్రీతిసంయుక్తమ్=ప్రేమతోను సంతోషముతోను కూడినది, విశ్వాసకృతనిశ్చయమ్=విశ్వాసముచేత చేయబడిన నిశ్చయముకలది అయిన, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. ఇంతలో వర్షకాలము గడచిపోవుటచేత మేఘములు మెఱుపులు తొలగిపోయి ఆకాశము నిర్మల మయ్యెను. సారసపక్షులతో వ్యాకులమై, వాటి ధ్వనులతో నిండిన ఆ ఆకాశము అందమైన వెన్నెలచే పూయబడెను. తన పని పూర్తి చేసికొనిన సుగ్రీవుడు ధర్మార్థముల సంపాదనమునందు, ఇతరకార్యములందు శ్రద్ధ చూపక అసత్పురుషు లనుసరించు కామభోగమునందే ఎక్కువ ఆసక్తి కలవాడై ఎల్లప్పుడు రహస్యప్రదేశమునే కోరుచు స్త్రీలతో విహరించుచుండెను. ఇష్టమైన సకల మనోరథములు తన భార్యయైన రుమ, ఇష్టురాలైన తార లభించుటచే కృతార్థుడ నని అనుకొనుచు ఇతరబాధ లేవియు లేక రాత్రింబవళ్లు విహరించుచుండెను. అతడు గంధర్వులతోను, అప్సరస్త్రీలతోను విహరించుచున్న దేవేంద్రుడు వలె ఉండెను. కార్యభారము నంతను మంత్రులపై ఉంచి వారికి కూడ దర్శన మిచ్చుటలేదు. రాజ్యమునకు సంబంధించిన అన్ని సందేహములు తొలగిపోవుటచే ఆ వానరరాజు స్వేచ్ఛాప్రవృత్తి కలవాడు వలె వ్యవహరించుచుండెను. విషయములను నిశ్చయించ

పమర్థుడు వాటి తత్త్వమును ఎరిగినవాడు, కాలవిశేషములను, ధర్మవిశేషములను గుర్తించగలిగినవాడు, మాటలలో నేర్పరి, వాయుకుమారుడు అయిన హనుమంతుడు ఇది చూచి వాక్యముల తత్త్వమును తెలుసుకొనగలిగిన ఆ సుగ్రీవుని వద్దకు వెళ్లి, హితము, పత్యము, లాభకరము, సామ, ధర్మ, అర్థ, నీతులతో ఒప్పుచున్నది, ప్రేమను సంతోషమును తెలుపునది, విశ్వాసముచేత నిశ్చితము అయిన వాక్యమును పలికెను. 1 - 8

మూ. రాజ్యం ప్రాప్తం యశశ్చైవ కౌలీ శ్రీరభివర్ధితా, 9
మిత్రాణాం పజ్గ్రిహః శేషస్తద్భవాన్ కర్తుమర్హతి.

ప్ర. అ. రాజ్యమ్=రాజ్యము, యశశ్చైవ=కీర్తియు, ప్రాప్తమ్= పొందబడినది. కౌలీ=వంశమునకు సంబంధించిన, శ్రీఃలక్ష్మి, అభివర్ధితా= వృద్ధిపొందింపబడినది. మిత్రాణామ్=మిత్రులయొక్క, పజ్గ్రిహఃసంగ్రహము, శేషఃమిగిలినది. తత్=దానిని, భవాన్=నీవు, కర్తుమ్=చేయుటకు, అర్హతి=తగియున్నావు.

తా. నీవు నీ రాజ్యమును, యశస్సును సంపాదించుకొన్నావు. నీ వంశమునకు సంబంధించిన లక్ష్మిని వృద్ధిపొందించినావు. ఇంక మిత్రుల కార్యములు సాధించి వారి స్నేహమును సంపాదించుట మిగిలి ఉన్నది. ఇపుడు నీవు ఆ పని చేయవలెను. 9

మూ. యో హి మిత్రేషు కాలజ్ఞః సతతం సాధు వర్తతే, 10
తస్య రాజ్యం చ కీర్తిశ్చ ప్రతాపశ్చాపి వర్ధతే.

ప్ర. అ. యో హి=ఎవడు, కాలజ్ఞఃకాలమును గుర్తించిన వాడై, సతతమ్=ఎల్ల పుడు, మిత్రేషు=మిత్రులవిషయమునందు, సాధు=బాగుగా, వర్తతే=ప్రవర్తించునో, తస్య=వానియొక్క, రాజ్యం చ=రాజ్యము, కీర్తిశ్చ=కీర్తి, ప్రతాపశ్చ=ప్రతాపము, వర్ధతే=వృద్ధిపొందును.

తా. తగు కాలమును గుర్తించుచు మిత్రుల విషయమున, ఎల్లప్పుడు బాగుగా ప్రవర్తించువాని రాజ్యము, కీర్తి, ప్రతాపము వృద్ధి పొందును. 10

మూ. యస్య కోశశ్చ దణ్డశ్చ మిత్రాణ్యాత్మా చ భూమిప, 11
సమాన్యేతాని పర్వాణి స రాజ్యం మహదశ్నుతే.

ప్ర. అ. భూమిప=రాజా! యస్య=ఎవనియొక్క, కోశశ్చ=కోశము, (ధనము), దణ్డశ్చ=దండము(సైన్యము), మిత్రాణి=మిత్రులు, ఆత్మా చ= తాను (తన ప్రభుశక్తి), ఏతాని=ఈ, పర్వాణి=అన్నీ, సమాని=సమములో, సఃఅతడు, మహత్=గొప్పదైన, రాజ్యమ్=రాజ్యమును, అశ్నుతే= పొందును.

తా. ఓ రాజా! ఎవని కోశము, సైన్యము, మిత్రులు, ప్రభుత్వశక్తి - ఈ నాలుగు సమముగా ఉండునో ఆతడే గొప్ప రాజ్యము పొందగలుగును. 11

మూ. తద్భవాన్ వృత్తసమ్పన్నః స్థితః పథి నిరత్యయే, 12
మిత్రార్థమభినీతార్థం యథావత్కర్తుమర్హతి.

ప్ర. అ. తత్=ఆ కారణమువలన, వృత్తసమ్పన్నః=మంచి నడవడికతో కూడిన, భవాన్=నీవు, నిరత్యయే=అపాయము లేని, పథి=మార్గమునందు, స్థితః=ఉన్నవాడవై, అభినీతార్థమ్=ప్రతిజ్ఞచేయబడిన విషయము గల, మిత్రార్థమ్=మిత్రుని కార్యమును, యథావత్=యథావిధిగా, కర్తుమ్= చేయుటకు, అర్హతి=తగి యున్నావు.

తా. అందువలన మంచి నడవడిక గల నీవు అపాయరహితమైన మార్గమును అవలంబించి ప్రతిజ్ఞ చేసి యున్న మిత్రకార్యమును యథావిధిగా చేయవలెను.12

మూ. సన్త్యజ్య సర్వకార్యాణి మిత్రార్థే యో న వర్తతే, 13
సమ్భ్రిమాద్ధి కృతోత్సాహః సోఽనర్థేనావరుధ్యతే.

ప్ర. అ. యః=ఎవడు, సర్వకార్యాణి=ఇతరములైన సమస్తకార్యములను, సన్త్యజ్య=విడచి, సమ్భ్రిమాత్=తొందరవలన, కృతోత్సాహః=చేయబడిన ఉత్సాహము కలవాడై, మిత్రార్థే=మిత్రుని కార్యమునందు, న వర్తతే= ప్రవర్తించడో, సః=అతడు, అనర్థేన=అనర్థముచేత, అవరుధ్యతే= నిరోధింపబడును.

తా. ఇతరకార్యము లన్నిటిని విడచి ఉత్సాహము చూపుచు, ఎవడు తొందరగా మిత్రుని కార్యమును సాధించుటకు ప్రవర్తించడో ఆతడు అనర్థములను ఎదుర్కొనవలసివచ్చును. 13

మూ. యో హి కాలవ్యతీతేషు మిత్రకార్యేషు వర్తతే, 14
స కృత్వా మహతోఽప్యర్థాన్న మిత్రార్థేన యుజ్యతే.

ప్ర. అ. యః=ఎవడు, కాలవ్యతీతేషు=కాలమును అతిక్రమించిన, మిత్రకార్యేషు=మిత్రుని కార్యములందు, వర్తతే=ప్రవర్తించునో, సః= అతడు, మహతః=గొప్పవైన, అర్థాన్=కార్యములను, కృత్వాఽపి= చేసి కూడ, మిత్రార్థేన=మిత్రుని కార్యముతో, న యుజ్యతే=యుక్తుడు కాడు.

తా. కాలము మించిపోయిన పిమ్మట మిత్రుల కార్యమును చేయుటకు ప్రవర్తించువాడు ఎంత గొప్ప కార్యములను చేసినను మిత్రుని కార్యమును సాధించినవాడు కాజాలడు. 14

మూ. తదిదం మిత్రకార్యం నః కాలాతీతమరిన్దమ, 15
క్రియతాం రాఘవాస్యైతద్వైదేహ్యాః పరిమార్గణమ్.
తదిదం వీర కార్యం తే కాలాతీతమరిన్దమ. 16

ప్ర. అ. అరిన్దమ=ఓ! శత్రుసంహారకుడా! నః=మనయొక్క, తత్=ఆ, ఇదమ్=ఈ మిత్రకార్యమ్=మిత్రకార్యము, కాలాతీతమ్=గడచిపోయిన కాలము

కలది. వైదేహ్యాఃసీతయొక్క, పరిమార్గణమ్=అన్వేషణరూపమైన, రాఘవస్య=రాము నియొక్క, ఏతత్=ఈ కార్యము, క్రియతామ్= చేయబడుగాక! అరిన్దమ=శత్రుసం హారకుడవైన, వీర!=వీరుడా!, తత్=ఆ, ఇదమ్=ఈ, కార్యమ్=కార్యము, తే=నీకు, కాలాతీతమ్= గడిచిపోయిన కాలము కలది.

తా. శత్రుసంహారకుడవైన ఓ వీరుడా! ఇప్పటికే కాలము మించిపోయిన మిత్రుని కార్యము నీవు చేయవలెను. సీతాన్వేషణ మనే రాముని కార్యము చేయుటలో ఇప్పటికే చాల ఆలస్య మైనది. 15,16

మూ. న చ కాలమతీతం తే వివేదయతి కాలవిత్,
త్వరమాణోఽపి స ప్రాజ్ఞస్తవ రాజన్వశానుగః. 17

ప్ర. అ. రాజన్=రాజా! ప్రాజ్ఞఃబుద్ధిమంతుడైన, కాలవిత్=కాలము నెరింగిన, సఃఆ రాముడు, త్వరమాణోఽపి=తొందరపడుచున్నను, తవ=నీకు, వశానుగఃవశుడై ,అతీతమ్=గడచిన, కాలమ్= కాలమును గూర్చి, తే=నీకు, న నివేదయతి=తెలుపుటలేదు.

తా. ఓ రాజా! బుద్ధిమంతుడైన ఆ రాముడు కాలము గడచినట్లు తెలిసి తొందరపడుచున్నను, నిన్ను తొందరచేయుట యుక్తము కాదని భావించి వర్షకాలము గడచిన దని నీకు చెప్పుటలేదు. 17

మూ. కులస్య హేతుఃస్ఫీతస్య దీర్ఘబన్ధుశ్చ రాఘవః,
అప్రమేయప్రభావశ్చ స్వయం చాప్రతిమో గుణైఃః. 18

ప్ర. అ. రాఘవఃరాముడు, స్ఫీతస్య=గొప్పదైన, కులస్య= కులమునకు, హేతుఃకారణమైనవాడు. దీర్ఘబన్ధుశ్చ=చాలకాలము బంధువుగా ఉండువాడు. స్వయమ్=తాను, అప్రమేయప్రభావశ్చ=ఇంత అని చెప్ప శక్యము గాని ప్రభావము కలవాడు. గుణైఃగుణములచేత, అప్రతిమఃసాటిలేనివాడు.

తా. రాముడు కులము అభివృద్ధి చెందుటకు హేతువైనవాడు. (రాముడు అనుగ్రహించిన కులము అభివృద్ధిచెందును). దీర్ఘకాలము మైత్రిని చూపువాడు. ఊహింప శక్యము గాని ప్రభావము గలవాడు. గుణములలో సాటి లేనివాడు.18

మూ. తస్య త్వం కురు వై కార్యం పూర్వం తేన కృతం తవ,
హరీశ్వర కపిశ్రేష్ఠానాజ్ఞాపయితుమర్హసి. 19

ప్ర. అ. హరీశ్వర!=ఓ! వానరరాజా! పూర్వమ్=పూర్వము, తేన= ఆతనిచేత, తవ=నీయొక్క కార్యము, కృతమ్=చేయబడినది. త్వమ్=నీవు, తస్య=ఆతని యొక్క, కార్యమ్=కార్యమును, కురు వై=చేయుము. కపిశ్రేష్ఠాన్=వానరశ్రేష్ఠులను, ఆజ్ఞాపయితుమ్=ఆజ్ఞాపించుటకు, అర్హసి=తగిఉన్నావు.

తా. ఓ వానరరాజా! రాముడు పూర్వము నీ కార్యము చేసి ఉన్నాడు.

ఇపుడు నీవు ఆతని కార్యము చేయవలెను. అందుచే వానరశ్రేష్ఠులను ఆజ్ఞాపించుము. 19

మూ. న హి తావద్భవేత్కాలో వ్యతీతశ్చోదనాదృతే,
చోదితస్య హి కార్యస్య భవేత్కాలవ్యతిక్రమః. 20

ప్ర. అ. చోదనాదృతే=చోదనము లేకుండగ, కాలః=కాలము, వ్యతీతః=గడచిపోయినది, న భవేత్ తావత్=కాదు. చోదితస్య=ప్రేరేపింపబడిన, కార్యస్య=కార్యముయొక్క, కాలవ్యతిక్రమః=కాలాతిక్రమము, భవేత్= అగును.

తా. రాముడు వచ్చి ప్రేరేపించనంతవరకు కాలము మించిపోయినట్లు కాదు. ఆతడు వచ్చి ప్రేరేపించినచో, కాలాతిక్రమము అయినట్లగును. 20

మూ. అకర్తురపి కార్యస్య భవాన్కర్తా హరీశ్వర!
కిం పునః ప్రతికర్తుస్తే రాజ్యేన చ వధేన చ. 21

ప్ర. అ. హరీశ్వర!=ఓ! వానరరాజా! కార్యస్య=కార్యమునకు, అకర్తురపి=చేయనివానికి కూడ, భవాన్=నీవు, కర్తా=చేయువాడవు. వధేన చ=శత్రువధచేతను, రాజ్యేన చ=రాజ్యముచేతను, తే=నీకు, ప్రతికర్తుః=ఉపకారము చేసినవానికి, కిం పునః=చెప్పనేల?

తా. ఓ వానరరాజా! ఏ ఉపకారము చేయని వానికి కూడ నీవు ఉపకారము చేయుదువు. శత్రువును సంహరించి రాజ్యము నిచ్చి నీకు ఉపకారము చేసిన వాని విషయమున చెప్పవలెనా! 21

మూ. శక్తిమానతివిక్రాన్తో వానరర్క్షగణేశ్వర!
కర్తుం దాశరథేః ప్రీతిమాజ్ఞాయాం కిం ను సజ్జసే. 22

ప్ర. అ. వానరర్క్షగణేశ్వర=వానరుల గణములకు, భల్లూకముల గణములకు ప్రభువైనవాడా! శక్తిమాన్=శక్తిమంతుడవు, అతివిక్రాన్తః=మిక్కిలి పరాక్రమవంతుడవు అయిన నీవు, దాశరథేః=రామునకు, ప్రీతిమ్=సంతోషమును, కర్తుమ్=చేయుటకొరకు, ఆజ్ఞాయామ్=ఆజ్ఞయందు, కిం ను సజ్జసే=ఎందుచేత ఆలసించుచున్నావు?

తా. సుగ్రీవా! నీవు శక్తిమంతుడవు; గొప్ప పరాక్రమము కలవాడవు; రామునికి సంతోషమును కల్గించుటకై వానరులను ఆజ్ఞాపించుటలో ఎందుకు ఆలసించుచున్నావు? 22

మూ. కామం ఖలు శరైః శక్తః సురాసురమహోరగాన్,
వశే దాశరథిః కర్తుం త్వత్ప్రతిజ్ఞామవేక్షతే. 23

ప్ర. అ. దాశరథిః=రాముడు, శరైః=బాణములచేత, సురాసురమహోర

గాన్= సురులను, అసురులను, మహోసర్పములను, వశే=వశమునందు, కర్తుమ్= చేపికొనుటకు, కామమ్=పూర్తిగా, శక్తఃఖలు=సమర్థుడే కదా! త్వత్ప్రతిజ్ఞామ్=నీ ప్రతిజ్ఞను, అవేక్షతే=చూచుచున్నాడు

తా. రాముడు బాణములచేత సురులను, అసురులను, మహోసర్పములను తన వశములో ఉంచుకొనుటకు సమర్థుడే అయినను నీవు ప్రతిజ్ఞచేసితివి కదా అని వేచి యున్నాడు. 23

మూ. ప్రాణత్యాగావిశఙ్కేన కృతం తేన మహత్ప్రియమ్,
తస్య మార్గామ వైదేహీం పృథివ్యామపి చామ్బరే. 24

ప్ర. అ. ప్రాణత్యాగావిశఙ్కేన=ప్రాణత్యాగమునందు కూడ శంక లేని, తేన= ఆతనిచేత, మహత్=గొప్ప, ప్రియమ్=ప్రియము, కృతమ్=చేయబడినది. తస్య=ఆతనియొక్క, వైదేహీమ్=సీతను, పృథివ్యామ్=భూమియందు, అమ్బరే2_పి చ=ఆకాశమునందు, మార్గామ=వెదకెదము.

తా. ఆ రాముడు తనకు ప్రాణాపాయము కలుగు నని కూడ భయపడక నీకు గొప్ప ప్రియమును చేసినాడు. ఆ రాముని భార్యయైన సీతను భూమియందు ఆకాశమునందు వెదకెదము. 24

మూ. దేవదానవగన్ధర్వా అసురాఃసమరుద్గణాఃఃః

నీకు ఉపకారము చేసినవాడు అయిన రామునకు నీవు అన్ని విధముల ప్రియము చేయవలెను. 26

మూ. నాధస్తాదవనౌ నాప్సు గతిర్మోపరి చామ్బరే,
కస్యచిత్పజ్జతేఽస్మాకం కపీశ్వర! తవాజ్ఞయా. 27

ప్ర. అ. కపీశ్వర! = ఓ వానరరాజా! తవ = నీయొక్క, ఆజ్ఞయా = ఆజ్ఞచేత, అస్మాకమ్ = మాలో, కస్యచిత్ = ఏ ఒక్కనియొక్క, గతిః =గమనము, అధస్తాత్ = పాతాళలోకమున, న పజ్జతే = మందము కాదు. అవనౌ =భూమియందు, అప్సు = ఉదకమునందు, న =మందము కాదు. ఉపరి =పైన, అమ్బరే చ =ఆకాశమునందు కూడ, న =మందము కాదు.

తా. ఓ వానరరాజా! నీవు ఆజ్ఞాపించినచో మాలో ఏ ఒక్కని గమనమునకు కూడ పాతాళములో కాని భూమిపై కాని, జలములో కాని, ఆకాశమునందు కాని అడ్డు లేదు. 27

మూ. తదాజ్ఞాపయ కః కిం తే కుతో వాపి వ్యవస్యతు,
హరయో హ్యప్రధృష్యాస్తే సన్తి కోట్యగ్రతోఽనఘ. 28

ప్ర. అ. అనఘ = ఓ దోషము లేనివాడా! తత్ =ఆ కారణమువలన, ఆజ్ఞాపయ = ఆజ్ఞాపించుము. కః =ఎవడు, కుతః= ఎటు వైపునుంచి, కిమ్ = ఏ కార్యమును, వ్యవస్యతు =సాధించుగాక! తే =నీకు, కోట్యగ్రతః =కోటికంటే అధికమైన, అప్రధృష్యాః = ఎదిరింప శక్యము గాని, హరయః =వానరులు, సన్తి హి =ఉన్నారు కదా!

తా. అందుచే ఓ దోషరహితుడా! నీ అధీనములో కోటికంటె అధికమైన వానరులు ఉన్నారు కదా! వారిలో ఎవ్వరు ఎక్కడినుండి ఏమి చేయవలెనో ఆజ్ఞాపించుము. 28

మూ. తస్య తద్వచనం శ్రుత్వా కాలే సాధు నిరూపితమ్,
సుగ్రీవః సత్త్వసమ్పన్నశ్చకార మతిముత్తమామ్. 29

ప్ర. అ. తస్య = ఆ హనుమంతునియొక్క, కాలే = తగిన కాలమునందు, సాధు = చక్కగా, నిరూపితమ్ =చెప్పబడిన, తత్ వచనమ్ = ఆ వచనమును, శ్రుత్వా = విని, సత్త్వసమ్పన్నః = బలముతో కూడిన, సుగ్రీవః =సుగ్రీవుడు, ఉత్తమామ్ = ఉత్తమమైన, మతిమ్ =బుద్ధిని, చకార=చేసెను.

తా. హనుమంతుడు తగిన కాలమునందు చక్కగా పలికిన ఆ మాటలు విని బలశాలియైన ఆ సుగ్రీవుడు ఉత్తమమైన నిశ్చయము చేసెను. 29

మూ. సన్దిదేశాతిమతిమాన్నీలం నిత్యకృతోద్యమమ్,
దిక్షు సర్వాసు సర్వేషాం సైన్యానాముపసజ్ఞహే. 30

ప్ర. అ. అతిమతిమాన్ =గొప్ప బుద్ధి గల ఆ సుగ్రీవుడు, సర్వాసు =సమస్తమైన, దిక్షు =దిక్కులయందున్న, సర్వేషామ్ = సమస్తమైన, సైన్యానామ్=సైన్యములయొక్క, ఉపసజ్ఞహే = ఒకచోట చేర్చుటయందు (కొరకు), నిత్యకృతోద్యమమ్ = నిత్యము చేయబడిన ఉద్యమము గల, నీలమ్ = నీలుని, సన్దిదేశ = ఆజ్ఞాపించెను.

తా. బుద్ధిమంతుడైన ఆ సుగ్రీవుడు, ఎల్లప్పుడు ఉద్యమశీలు డైన నీలుని పిలిపించి అన్ని దిక్కులలోను ఉన్న సకలసైన్యములను, చేర్చుటకై ఆజ్ఞాపించెను.30

మూ. యథా సేనా సమగ్రా మే యూథపాలాశ్చ సర్వశః,
సమాగచ్ఛన్త్యసజ్ఞేవ సేనాగ్రాణి తథా కురు. 31

ప్ర. అ. మే =నాయొక్క, సమగ్రా =సమస్తమైన, సేనా = సేన, యూథపాలాశ్చ =సేనానాయకులు, సర్వశః =అన్ని వైపులనుండి, అసజ్ఞేన =ఆలస్యము లేకుండగా, యథా =ఎట్లు, సేనాగ్రాణి = సేనలయొక్క అగ్రభాగములను, సమాగచ్ఛన్తి =పొందుదురో, తథా = అట్లు, కురు =చేయుము.

తా. నా సమస్తసేన, సేనానాయకులు కూడ ఆలస్యము లేకుండగా నలువైపులనుండి వచ్చి సేనాముఖమునందు నిలిచే టట్లు చేయుము. 31

మూ. యే త్వన్తపాలాః ప్లవగాః శీఘ్రగా వ్యవసాయినః,
సమానయన్తు తే శీఘ్రం త్వరితాః శాసనాన్మమ. 32
స్వయం చావన్తరం కార్యం భవానేవానుపశ్యతు.

ప్ర. అ. అన్తపాలాః =సరిహద్దులను రక్షించు, శీఘ్రగాః = శీఘ్రముగా వెళ్లే, వ్యవసాయినః =ఉద్యమశీలులైన, యే ప్లవగాః = ఏ వానరులు కలరో, తే=వారు, మమ =నాయొక్క, శాసనాత్ = శాసనమువలన, త్వరితాః =తొందరపడుచు, శీఘ్రమ్ =శీఘ్రముగా, సమానయన్తు =వచ్చెదరు గాక. అనన్తరం కార్యమ్ =తరువాత చేయవలసిన పనిని, భవాన్ ఏవ = నీవే, స్వయమ్ =స్వయముగా, అనుపశ్యతు =చూచెదవుగాక!

తా. శీఘ్రముగా వెళ్లువారు, ఉద్యమశీలులు అయిన సరిహద్దులను రక్షించు వానరు లందరు నా ఆజ్ఞ ప్రకారము తొందరపడుచు శీఘ్రముగా వచ్చెదరు గాక. మిగిలిన పనులు అన్నింటిని నీవే స్వయముగా చూచుకొనుము.

మూ. త్రిపఞ్చరాత్రాదూర్ధ్వం యః ప్రాప్నుయాదిహ వానరః,
తస్య ప్రాణాన్తికో దణ్డో నాత్ర కార్యా విచారణా. 33

ప్ర. అ. యః వానరః = ఏ వానరుడు, త్రిపఞ్చరాత్రాత్ = పదిహేను దినములకంటె, ఊర్ధ్వమ్ =పైన, ఇహ =ఇక్కడకు, ప్రాప్నుయాత్ =వచ్చునో, తస్య =వానికి, ప్రాణాన్తికః = ప్రాణములను పొగొట్టు, దణ్డః =దండనము పడగలదు. అత్ర =ఈ విషయమున, విచారణా =ఆలోచన, న కార్యా = చేయదగినది కాదు.

తా. పదిహేను దివసముల తరువాత వచ్చు వానరునకు ప్రాణదండనము విధించబడును. ఈ విషయములో సందేహము లేదు. 33

మూ. హరీంశ్చ వృద్ధానుపయాతు సాఙ్గదో
భవాన్మమాజ్ఞామధిక్రుత్య నిశ్చితమ్,
ఇతి వ్యవస్థాం హరిపుఙ్గవేశ్వరో
విధాయ వేశ్మ ప్రవివేశ వీర్యవాన్. 34

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కిన్ధాకాణ్డే
ఏకోనత్రింశః సర్గః.

ప్ర. అ. సాఙ్గదః =అంగదునితో కూడినవాడవై, భవాన్ =నీవు, మమ =నాయొక్క, ఆజ్ఞామ్ =ఆజ్ఞను, అధిక్రుత్య = అనుసరించి, నిశ్చితమ్ = నిశ్చితముగా, వృద్ధాన్ = వృద్ధులైన, హరీన్ =వానరులను, ఉపయాతు =చేరెదవుగాక! వీర్యవాన్ = పరాక్రమవంతుడైన, హరిపుఙ్గవేశ్వరః = వానరశ్రేష్ఠుల రాజైన సుగ్రీవుడు, ఇతి =ఇట్లు, వ్యవస్థామ్ =వ్యవస్థను, విధాయ=చేసి, వేశ్మ =గృహమును, ప్రవివేశ =ప్రవేశించెను.

తా. నీవు నా ఆజ్ఞప్రకారము అంగదసహితుడవై తప్పక పెద్దలైన వానరులను కలువవలెను. పరాక్రమవంతుడైన సుగ్రీవుడు ఈ విధముగా వ్యవస్థ చేసి గృహములో ప్రవేశించెను. 34

'బాలానందిని' యను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో ఇరువదితొమ్మిదవ సర్గ సమాప్తము.

అథ త్రింశః సర్గః

(శరద్ఋతువర్ణనము. సుగ్రీవుని వద్దకు వెళ్లు మని లక్ష్మణుని రాముడు ఆజ్ఞాపించుట.)

మూ. గృహం ప్రవిష్టే సుగ్రీవే విముక్తే గగనే ఘనైః,
వర్షరాత్రే స్థితో రామః కామశోకాభిపీడితః, 1
పాణ్డురం గగనం దృష్ట్వా విమలం చన్ద్రిమణ్డలమ్,
శారదీం రజనీం చైవ దృష్ట్వా జ్యోత్స్నానులేపనామ్, 2
కామవృత్తం చ సుగ్రీవం నష్టాం చ జనకాత్మజామ్
దృష్ట్వా కాలమతీతం చ ముమోహ పరమాతురః. 3

ప్ర. అ. సుగ్రీవే = సుగ్రీవుడు, గృహమ్ = గృహమును, ప్రవిష్టే =ప్రవేశించినవా డగుచుండగా, గగనే =ఆకాశము, ఘనైః = మేఘములచేత, విముక్తే =విడువబడిన దగుచుండగా, వర్షరాత్రే =వర్షకాల రాత్రియందు, కామశోకాభిపీడితః =కామముచేతను, శోకముచేతను పీడితుడై, స్థితః = ఉన్న, రామః =రాముడు, పాణ్డురమ్ =తెల్లని, గగనమ్ = ఆకాశమును, విమలమ్ = నిర్మలమైన, చన్ద్రిమణ్డలమ్ =చంద్రమండలమును, దృష్ట్వా = చూచి, జ్యోత్స్నానులేపనామ్ = వెన్నెల మైపూతగా గల, శారదీమ్ = శరత్కాల సంబంధమైన, రజనీం చైవ =రాత్రిని కూడ, దృష్ట్వా = చూచి, కామవృత్తమ్ =కామప్రవృత్తి గల, సుగ్రీవమ్= సుగ్రీవుని, నష్టామ్= నష్టురాలైన, జనకాత్మజాం చ = సీతను, అతీతమ్ =గడచిపోయిన, కాలమ్ =కాలమును, దృష్ట్వా =చూచి, పరమాతురః =మిక్కిలి బాధపడుచున్నవాడై, ముమోహ చ =మూర్ఛ చెందెను.

తా. ఈ విధముగా ఆజ్ఞాపించి సుగ్రీవుడు గృహములోనికి వెళ్లిపోయెను. ఆకాశము మేఘములచే విడువబడి తెల్లగా ప్రకాశించుచుండెను. చంద్రమండలము నిర్మలముగా కనబడుచుండెను. శరత్కాలరాత్రి వెన్నెలచే పూయబడి ఉండెను. కామశోకములచేత పీడితుడై, వర్షకాలమును గడిపిన రాముడు, సుగ్రీవుడు కామభోగములలో ఆసక్తుడై ఉండుటను గమనించి, జనకాత్మజ నష్ట యగుటను స్మరించుచు కాలము గడచిపోయి నట్లు గుర్తించి చాల దుఃఖితుడై మూర్ఛ చెందెను. 1-3

మూ. స తు సంజ్ఞాముపాగమ్య ముహూర్తా న్మతిమాన్ వృషః,
మనఃస్థామపి వైదేహీం చిన్తయామాస రాఘవః. 4

ప్ర. అ. మతిమాన్ = బుద్ధిమంతుడు, నృపః =రాజు అయిన, సః రాఘవః =ఆ రాముడు, ముహూర్తాత్ =క్షణకాలములో, సంజ్ఞామ్ =సంజ్ఞను, ఉపాగమ్య =పొంది, మనఃస్థామపి = మనస్సులో ఉన్న, వైదేహీమ్ =సీతను గూర్చి, చిన్తయామాస = చింతించెను.

తా. బుద్ధిమంతుడైన ఆ రాముడు క్షణకాలములో మరల స్పృహ చెంది మనస్సులో ఉన్న సీతను గూర్చి చింతించెను. 4

మూ. దృష్ట్వా చ విమలం వ్యోమ గతవిద్యుద్బలాహకమ్,
సారసారావసఙ్ఘుష్టం విలలాపార్తయా గిరా. 5

ప్ర. అ. గతవిద్యుద్బలాహకమ్ =పోయిన మెరుపులు, మేఘములు కలది, సారసారావసఙ్ఘుష్టమ్ =సారసపక్షుల ధ్వనులచేత ధ్వనింపచేయబడినది, విమలమ్ =నిర్మలము అయిన, వ్యోమ = ఆకాశమును, దృష్ట్వా చ =చూచి, ఆర్తయా =దీనమైన, గిరా =వాక్కుతో, విలలాప =విలపించెను.

తా. ఆకాశమునుండి మేఘములు, మెరుపులు తొలగి పోయెను. సారస పక్షుల ధ్వనులతో అది మారుమ్రోగుచుండెను. అట్టి నిర్మలమైన ఆకాశమును చూచి, రాముడు దీనమైన వాక్కుతో విలపించెను. 5

మూ. ఆసీనః పర్వతస్యాగ్రే హేమధాతువిభూషితే,
శారదం గగనం దృష్ట్వా జగామ మనసా ప్రియామ్. 6

ప్ర. అ. పర్వతస్య = పర్వతముయొక్క, హేమధాతువిభూషితే = బంగారముచేతను, ధాతువులచేతను అలంకరింపబడిన, అగ్రే =శిఖరమునందు, ఆసీనః = కూర్చున్న రాముడు, శారదమ్ = శరత్కాల సంబంధమైన, గగనమ్ =ఆకాశమును, దృష్ట్వా =చూచి, మనసా= మనస్సుచేత, ప్రియామ్ = ప్రియురాలిని, జగామ= పొందెను.

తా. బంగారముచేతను, ధాతువులచేతను అలంకృతమైన ఆ పర్వత శిఖరముపై కూర్చుండి రాముడు శరత్కాలమునందలి ఆకాశమును చూచి ప్రియురాలిని గూర్చి ఇట్లు తలచెను. 6

మూ. సారసారావసంనాదైః సారాసారావనాదినీ,
యా౨_౨శ్రమే రమతే బాలా సా౨ద్య మే రమతే కథమ్. 7

ప్ర. అ. సారసారావనాదినీ = సారసపక్షుల ధ్వని వంటి కంఠధ్వనిగల, యా బాలా =బాలయైన ఏ సీత, ఆశ్రమే= ఆశ్రమమునందు, మే= నాకు (నాతో) సారాసారావసంనాదైః =సారసపక్షుల కూతల ధ్వనులచేత, రమతే =క్రీడించుచుండెడిదో, సా =అట్టి సీత, అద్య =ఇపుడు, కథమ్ =ఎట్లు, రమతే = విహరించుచున్నదో.

తా. సారసపక్షుల ధ్వనుల వంటి కంఠధ్వని గల యువతి యైన యే సీత సారసపక్షుల ధ్వనులు వినుచు పూర్వము నాతో ఆశ్రమములో విహరించుచుండెడిదో అట్టి సీత ఇపుడు ఎట్లు విహరించుచున్నదో గదా! (కాలము గడుపుచున్నదో కదా!) 7

మూ. పుష్పితాంశ్చాసనాన్ దృష్ట్వా కాఞ్చనానివ నిర్మలాన్,
కథం సా రమతే బాలా పశ్యన్తీ మాపశ్యతీ. 8

ప్ర. అ. పుష్పితాన్ =పుష్పించిన, కాఞ్చనానివ =బంగారము వికారములైనవి వలె నున్న, నిర్మలాన్ =నిర్మలము లైన, అసనాన్ = అసన వృక్షములను, దృష్ట్వా =చూచి, పశ్యన్తీ =నా కొరకై చూచుచు, మామ్ =నన్ను, అపశ్యతీ =చూడని, సా బాలా = ఆ బాలయైన సీత, కథమ్ =ఎట్లు , రమతే = విహరించుచున్నదో!

తా. పుష్పించి బంగారము వికారములైనవి వలె ఉన్న నిర్మలములైన అసనవృక్షములను చూచి వెంటనే నాకొరకై ఇటు అటు పరికించి నన్ను చూడక ఆ సీత ఎట్లు కాలము గడుపుచున్నదో! 8

మూ. యా పురా కలహంసానాం కలేన కలభాషిణీ,
బుధ్యతే చారుసర్వాఙ్గీ సాఽద్య మే రమతే కథమ్. 9

ప్ర. అ. చారుసర్వాఙ్గీ=అందమైన సకల అవయవములు కలది, కలభాషిణీ= మధురముగా మాట్లాడునది అయిన, యా=ఏ సీత, పురా=పూర్వము, కలహంసానామ్=కలహంసలయొక్క, కలేన=మధురమైన ధ్వనిచేత, బుధ్యతే= మేల్కొనుచుండెడిదో, మే=నాయొక్క, సా=ఆమె, అద్య=ఇపుడు, కథమ్=ఎట్లు, రమతే=విహరించుచున్నదో.

తా. అందమైన సకలావయవములు కలది, మధురముగా మాటలాడునది అయిన ఏ సీత పూర్వము కలహంసల మధురధ్వనులు విని మేల్కొనుచుండెడిదో, నా ప్రియురాలైన ఆ సీత ఇపుడు ఎట్లు కాలము గడుపుచున్నదో? 9

మూ. నిస్వనం చక్రవాకానాం విశమ్య సహచారిణామ్,
పుణ్డరీకవిశాలాక్షీ కథమేషా భవిష్యతి. 10

ప్ర. అ. పుణ్డరీకవిశాలాక్షీ=పద్మముల వలె విశాలములైన నేత్రములు గల, ఏషా=ఈ సీత, సహచారిణామ్=కలిసి తిరుగుచున్న, చక్రవాకానామ్= చక్రవాకపక్షులయొక్క, నిస్వనమ్=ధ్వనిని, నిశమ్య=విని, కథమ్=ఎట్లు, భవిష్యతి=కాగలదో?

తా. పద్మముల వంటి విశాలములైన నేత్రములు గల ఆ సీత కలిసి తిరుగుచున్న చక్రవాకపక్షుల ధ్వనులు విని ఏమైపోవునో గదా! 10

మూ. పరాంపి పరితో వాపీః కాననాని వనాని చ,
తాం వినా మృగశాబాక్షీం చరన్నాద్య సుఖం లభే. 11

ప్ర. అ. పరాంసి=సరస్సులను, సరితః=నదులను, వాపీః= దిగుడుబావులను, కాననాని=అరణ్యములను, వనాని చ=వనములను, చరన్=సంచరించుచున్న నేను, అద్య=ఇపుడు, తామ్=ఆ, మృగశాబాక్షీం వినా=లేడిపిల్ల కన్నుల వంటి కన్నులు గల సీత లేకపోవుటచే, సుఖమ్= సుఖమును, న లభే=పొందుటలేదు.

తా. నేను సరస్సులలోను, నదులలోను, దిగుడుబావులలోను, అరణ్యములలోను, వనములలోను సంచరించుచున్నను లేడికన్నుల వంటి కన్నులు గల ఆ సీత దగ్గర లేకపోవుటచే సుఖమును పొందజాలకున్నాను. 11

మూ. అపి తాం మద్వియోగాచ్చ సౌకుమార్యాచ్చ భామినీమ్,
సుదూరం పీడయేత్కామః శరద్గుణనిరన్తరః. 12

ప్ర.అ. శరద్గుణనిరన్తరః=శరత్కాలమునకు సంబంధించిన గుణములతో నిండి ఉన్న, కామః=మన్మథుడు, సౌకుమార్యాత్=సౌకుమార్యమువలనను, మద్వియోగాచ్చ=నా వియోగమువలనను, తామ్=ఆ, భామినీమ్=సీతను, సుదూరమ్=మిక్కిలి, పీడయేత్ అపి=పీడించునా?

తా. శరత్కాలగుణములతో నిండిన మన్మథుడు ఆ సీతను కూడ నా వియోగమువలనను, సౌకుమార్యమువలనను అధికముగా పీడించుచుండును. 12

మూ. ఏవమాది వరశ్రేష్ఠో విలలాప నృపాత్మజః,
విహఙ్గ ఇవ పారఙ్గః పలిలం త్రిదశేశ్వరాత్. 13

ప్ర. అ. నరశ్రేష్ఠః=నరులలో శ్రేష్ఠుడైన, నృపాత్మజః=ఆ రాజకుమారుడు, త్రిదశేశ్వరాత్=ఇంద్రునినుండి, పలిలమ్=వర్షోదకమును కోరుచున్న, పారఙ్గః=చాతకమనే, విహఙ్గ ఇవ=పక్షి వలె, ఏవమాది=ఈ విధముగా, విలలాప=విలపించెను.

తా. నరులలో శ్రేష్ఠుడైన రాముడు దేవేంద్రుని నుండి, వర్షోదకమును కోరుచున్న చాతకపక్షి వలె ఈ విధముగా విలపించెను. 13

మూ. తతశ్చఞ్చూర్య రమ్యేషు ఫలార్థీ గిరిపానుషు,
దదర్శ పర్యుపావృత్తో లక్ష్మీవాన్ లక్ష్మణోఽగ్రజమ్. 14

ప్ర. అ. తతః=అటుపిమ్మట, ఫలార్థీ=ఫలములను కోరుచు, రమ్యేషు= రమ్యములైన, గిరిసానుషు=పర్వతముల చరియలయందు, చఞ్చూర్య=తిరిగి, పర్యుపావృత్తః=మరలి వచ్చిన, లక్ష్మీవాన్=శోభ గల, లక్ష్మణః= లక్ష్మణుడు, అగ్రజమ్=అన్నను, దదర్శ=చూచెను.

తా. ఫలములకొరకై పర్వతము చరియలయందు తిరిగి వచ్చిన శోభాసంపన్నుడైన లక్ష్మణుడు దుఃఖాక్రాంతుడైన అన్నగారిని చూచెను. 14

మూ. ప చిన్తయా దుస్సహయా పరీతం
విసంజ్ఞమేకం విజనే మనస్వీ,
భ్రాతుర్విషాదాత్త్వరితోఽతిదీనః
సమీక్ష్య సౌమిత్రి రువాచ దీనమ్. 15

ప్ర.అ. మనస్వీ=ఉత్తమమైన మనస్సు కలవాడు అయిన, సః సౌమిత్రిః=ఆ లక్ష్మణుడు, విజనే=జనులు లేని ప్రదేశమునందు, ఏకమ్=ఒంటరిగా ఉన్నవాడు, దుస్సహయా =సహింప శక్యము గాని, చిన్తయా=చిన్తతో, పరీతమ్= కూడినవాడు, విసంజ్ఞమ్=సంజ్ఞ లేని వాడు అయిన రాముని, సమీక్ష్య=చూచి, భ్రాతుః=సోదరునియొక్క, విషాదాత్=దుఃఖమువలన, అతిదీనః=చాల దీనుడై, త్వరితః=తొందరపడుచు, దీనమ్=దీనముగా, ఉవాచ=పలికెను.

తా. ఉత్తమమైన మనస్సు గల ఆ లక్ష్మణుడు జనశూన్యమైన ప్రదేశములో ఒంటరిగా కూర్చుండి సహింప శక్యము గాని చింతతో కూడి సంజ్ఞ కోల్పోయి ఉన్న అన్నగారిని చూచి ఆతని దుఃఖమువలన చాల దీనుడై తొందరపడుచు దీనముగా ఇట్లు పలికెను. 15

మూ. కిమార్య కామస్య వశం గతేన
కిమాత్మపౌరుష్యపరాభవేన,
అయం హ్రియా సంహ్రియతే సమాధిః
కిమత్ర యోగేన నివర్తితేన. 16

ప్ర. అ. ఆర్య!=ఓ పూజ్యుడా! కామస్య=కామమునకు, వశంగతేన= వశమును పొందుటచేత, కిమ్=ఏమి ప్రయోజనము? ఆత్మపౌరుష్యపరాభవేన= తన పౌరుషమును అణగద్రొక్కుటచేత, కిమ్=ఏమి ప్రయోజనము. హ్రియా= లజ్జాహేతువైన ఈ దుఃఖముచేత, అయమ్=ఈ, సమాధిః= చిత్తైకాగ్రత్వము, సంహ్రియతే=తొలగింపబడుచున్నది. అత్ర=ఇపుడు, నివర్తితేన=తోలగించబడిన, యోగేన= యోగముచేత, కిమ్=ఏమి ప్రయోజనము.

తా. ఓ! పూజ్యుడా! ఈ విధముగా కామమునకు వశుడ వగుటచేత ఏమి ప్రయోజనము? తన పురుషకారమును అణచికొనుటచేత ఏమీ ప్రయోజనము ఉండదు. లజ్జాకరమైన ఇట్టి ప్రవృత్తిచేత చిత్తస్థైర్యము నశించును. ఇట్లు చిత్త స్థైర్యమును కోల్పోయిన పిమ్మట ఏ కార్యమూ సిద్ధించదు. 16

మూ. క్రియాభియోగం మనసః ప్రసాదం
సమాధియోగానుగతం చ కాలమ్,

పహాయసామర్థ్యమదీనసత్త్వ:
స్వకర్మ హేతుం చ కురుష్వ హేతుమ్. 17

ప్ర. అ. అదీనసత్త్వ:=దీనము గాని బుద్ధి కలవాడవై, క్రియాభియోగమ్=కార్యమునందు ప్రవృత్తిని, మనస:=మనస్సుయొక్క, ప్రసాదమ్=ప్రసాదమును, సమాధియోగానుగతమ్=ధైర్యోపాయములతో కూడిన, కాలం చ=కాలమును, సహాయసామర్థ్యమ్=సహాయులయొక్క సామర్థ్యమును, హేతుమ్= కార్యసిద్ధికి హేతువైన, స్వకర్మ చ=నీ కర్మను, హేతుమ్=హేతువునుగా, కురుష్వ=చేయుము.

తా. నీవు మనస్సులోని దైన్యమును విడిచి కార్యమునందు శ్రద్ధను చూపుము. మనస్సును నిర్మలము చేసికొనుము. ధైర్యోపాయములచేత కాలమును వశము చేసికొనుము. సుగ్రీవాదుల సాహాయ్యసామర్థ్యమును సంపాదించుము. కార్యసిద్ధికి హేతువైన దేవతోపాసనాదికర్మలు చేయుము. 17

మూ. న జానకీ మానవవంశనాథ
త్వయా సనాథా సులభా పరేణ,
న చాగ్నిచూడాం జ్వలితాముపేత్య
న దహ్యతే వీర! వరార్హ కశ్చిత్. 18

ప్ర.అ. మానవవంశనాథ=మానవవంశమునకు ప్రభువైనవాడా! త్వయా=నీచేత, సనాథా=నాథుడు కలదైన, జానకీ=సీత, పరేణ=ఇతరునిచేత, సులభా=సులభమైనది, న=కాదు. వీర!=వీరుడా! వరార్హ= శ్రేష్ఠమైన పూజ కలవాడా! జ్వలితామ్=ప్రజ్వలించుచున్న, అగ్నిచూడామ్= అగ్నిజ్వాలను, ఉపేత్య=సమీపించి, కశ్చిత్=ఎవడూ, న దహ్యతే ఇతి న=దహింపబడడు అను మాట లేదు.

తా. మానవవంశమునకు ప్రభువైన ఓ రామా! నీవు నాథుడుగా ఉన్న సీతను ఇతరు లెవ్వరును పొందజాలరు. అధికమైన గౌరవమునకు తగిన ఓ వీరుడా! ప్రజ్వలించుచున్న అగ్నిజ్వాలను సమీపించినవాడెవ్వడూ కాల్చబడకుండా ఉండడు. 18

మూ. సలక్షణం లక్ష్మణమప్రధృష్యం
స్వభావజం వాక్యమువాచ రామ:,
హితం చ పథ్యం చ నయప్రసక్తం
ససామ ధర్మార్థసమాహితం చ. 19

ప్ర. అ. రామ:=రాముడు, సలక్షణమ్=ఉత్తమలక్షణములతో కూడిన వాడు, అప్రధృష్యమ్=ఎదిరింప శక్యముగానివాడు అయిన, లక్ష్మణమ్=లక్ష్మణుని గూర్చి, స్వభావజమ్=సహజముగా వచ్చినది, హితమ్=హితము, పథ్యం చ=పథ్యము, నయప్రసక్తమ్=నీతితో కూడినది, ససామ=సామముతో కూడినది, ధర్మార్థసమాహితం చ=ధర్మముతోనూ అర్థముతోను కూడినది అయిన, వాక్యమ్= వాక్యమును,

ఉవాచ=పలికెను.

తా.రాముడు ఎదిరింప శక్యముగానివాడు, ఉత్తమలక్షణములు కలవాడు అయిన లక్ష్మణునితో స్వభావసిద్ధము, హితము (భవిష్యత్తులో మంచిని చేయునది), పథ్యము (ఆ సమయమున మంచిని చేయునది), నీతిసహితము, సామముతో కూడినది, ధర్మార్థసంగతము అయిన వాక్యమును పలికెను. 19

మూ. నిస్సంశయం కార్యమవేక్షితవ్యం
క్రియావిశేషోఽప్యనువర్తితవ్యః,
వను ప్రవృద్ధస్య దురాసదస్య
కుమార కార్యస్య ఫలం చ చిన్త్యమ్. 20

ప్ర.అ. కుమార= ఓ! లక్ష్మణా, నిస్సంశయమ్=సంశయములు లేని, కార్యమ్=కార్యము, అవేక్షితవ్యమ్=చూడదగినది. క్రియావిశేషోఽపి= క్రియావిశేషము కూడ, అనువర్తితవ్యః=చేయదగినది. ప్రవృద్ధస్య=వృద్ధి పొందినది, దురాపదస్య=సంపాదించుటకు శక్యము గానిది అయిన, కార్యస్య= కార్యముయొక్క, ఫలం చ=ఫలము కూడ, చిన్త్యం వను=చింతింప తగినది కదా!

తా. ఓ లక్ష్మణా! తలబెట్టిన కార్యము నెరవేరుటలో ఎట్టి సంశయము లేకుండునట్లు చూచుకొనవలెను. క్రియావిశేషమును అవలంబించవలెను. సాధించుటకు కష్టమైన వృద్ధి పొందిన కార్యమువలన కలుగు ఫలమును కూడ ఆలోచించుకొనవలెను. 20

మూ. అథ పద్మపలాశాక్షీం మైథిలీమనుచిన్తయన్,
ఉవాచ లక్ష్మణం రామో ముఖేన పరిశుష్యతా. 21

ప్ర. అ. అథ=అటు పిమ్మట, రామః=రాముడు, పద్మపలాశాక్షీమ్= పద్మపత్రముల వంటి నేత్రములు గల, మైథిలీమ్=సీతను, అనుచిన్తయన్= స్మరించుచు, పరిశుష్యతా=ఎండుచున్న, ముఖేన=ముఖముతో, లక్ష్మణమ్= లక్ష్మణుని గూర్చి, ఉవాచ=పలికెను.

తా. పిమ్మట రాముడు పద్మపత్రముల వంటి నేత్రములు గల సీతను గూర్చి చింతించుచు, శుష్కించుచున్న ముఖముతో లక్ష్మణునితో ఇట్లు పలికెను.21

మూ. తర్పయిత్వా పహ్రాక్షః పలిలేన వసుంధరామ్,
నిర్వర్తయిత్వా పస్యాని కృతకర్మా వ్యవస్థితః. 22

ప్ర.అ. పహ్రాక్షః=దేవేంద్రుడు, పలిలేన=ఉదకముచేత, వసుంధరామ్= భూమిని, తర్పయిత్వా=తృప్తి పొందించి, పస్యాని=సస్యములను, నిర్వర్తయిత్వా=పుట్టించి, కృతకర్మా=చేయబడిన కర్తవ్యము కలవాడై, వ్యవస్థితః=నిలచి ఉన్నాడు.

తా. దేవేంద్రుడు ఉదకముచేత భూమికి తృప్తి గలిగించి, సస్యములు మొలచునట్లు చేసి, తన కర్తవ్యమును పూర్తిచేసికొనినాడు. 22

మూ. దీర్ఘగమ్భీరనిర్ఘోషాః శైలద్రుమపురోగమాః,
విసృజ్య సలిలం మేఘాః పరిశ్రాన్తా నృపాత్మజ. 23

ప్ర.అ. నృపాత్మజ =లక్ష్మణా! దీర్ఘగమ్భీరనిర్ఘోషాః = దీర్ఘము, గంభీరము అయిన ధ్వని కల, శైలద్రుమపురోగమాః = శైలముల ముందు వృక్షముల ముందు ఎగురుచున్న, మేఘాః =మేఘములు , సలిలమ్ = ఉదకమును, విసృజ్య = విడచి, పరిశాన్తాః = శాంతించినవి.

తా. లక్ష్మణా! దీర్ఘముగాను గంభీరముగాను ధ్వని చేయుచు పర్వతముల ముందు, వృక్షముల ముందు ఎగురుచున్న మేఘములు ఉదకమును విడచి శాంతించినవి. 23

మూ. నీలోత్పలదలశ్యామాః శ్యామీకృత్వా దిశో దశ,
విమదా ఇవ మాతఙ్గాః శాన్తవేగాః పయోధరాః. 24

ప్ర. అ. నీలోత్పలదలశ్యామాః = నల్లకలువల దళముల వలె నీలవర్ణము గల, పయోధరాః =మేఘములు, దశ = పది, దిశః =దిక్కులను, శ్యామీకృత్వా = నల్లగా చేసి, విమదాః = మదము తొలగిన, మాతఙ్గాః ఇవ = ఏనుగులు వలె, శాన్తవేగాః = శాంతించిన వేగము గలవి.

తా. నీలోత్పలముల దళముల వలె నీలవర్ణము గల మేఘములు పది దిక్కులను నల్లగా నుండునట్లు చేసినవి. ఇపుడు మదము తగ్గిన గజముల వేగము వలె వాటి వేగము తగ్గినది. 24

మూ. జలగర్భా మహామేఘాః కుటజార్జునగన్ధినః,
చరిత్వా విరతాః సౌమ్య వృష్టివాతాః సముద్యతాః. 25

ప్ర. అ. సౌమ్య =సౌమ్యుడా! జలగర్భాః = జలము గర్భమునందు గల, మహామేఘాః = గొప్ప మేఘములు, కుటజార్జునగన్ధినః = కుటజ-అర్జున పుష్పముల సువాసన గల, సముద్యతాః = బయలుదేరిన, వృష్టివాతాః = వర్షముతో కూడిన వాయువులు, చరిత్వా = సంచరించి, విరతాః = విరమించినవి.

తా. సౌమ్యుడా! జలముతో నిండిన మేఘములు, కుటజ - అర్జున పుష్పముల సువాసనలతో వీచుచున్న వర్షపు గాలులు, సంచరించి ఇప్పుడు విరమించినవి. 25

మూ. ఘనానాం వారణానాం చ మయూరాణాం చ లక్ష్మణ,
నాదః ప్రస్రవణానాం చ ప్రశాన్తః సహసానఘ. 26

ప్ర. అ. అనఘ = పాపములు లేనివాడా! లక్ష్మణ = లక్ష్మణా! ఘనానామ్ = మేఘములయొక్క, వారణానాం చ = ఏనుగులయొక్క, మయూరాణాం చ =నెమళ్లయొక్క, ప్రస్రవణానాం చ = సెలయేరులయొక్క, నాదః =ధ్వని, సహసా = హటాత్తుగా, ప్రశాన్తః = శాంతించినది.

తా. దోషరహితుడవైన ఓ లక్ష్మణా! మేఘములు, ఏనుగులు, నెమళ్లు, సెలయేరులు - వీటి ధ్వని హటాత్తుగా ఆగిపోయినది. 26

మూ. అభివృష్టా మహామేఘైర్నిర్మలాశ్చిత్రసానవః,
అనులిప్తా ఇవాభాన్తి గిరయశ్చన్ద్రరశ్మిభిః. 27

ప్ర. అ. మహామేఘైఃగొప్ప మేఘములచేత, అభివృష్టాఃవర్షింపబడినవి, నిర్మలాఃనిర్మలములు, చిత్రసానవఃచిత్రములైన చరియలు గలవి అయిన, గిరయఃపర్వతములు, చన్ద్రరశ్మిభిఃచంద్రకిరణములచేత, అనులిప్తాఃఇవపూయబడినవి వలె, ఆభాన్తిప్రకాశించుచున్నవి.

తా. పెద్ద మేఘములు కురిసిన వర్షములచేత తడిసి నిర్మలములైన, చిత్రమైన చరియలు గల పర్వతములు చంద్రకిరణములచేత పూయబడినవా అన్నట్లు ప్రకాశించుచున్నవి.

వి. 28 వ శ్లోకం మొదలు 60 వ శ్లోకం వరకు ఉన్న సుదీర్ఘశరద్వర్ణనము ప్రాచ్యప్రతిలో లేదు. చాలమంది ఉదాహరించే "చంచచ్చంద్ర" ఇత్యాది శ్లోకము కూడ లేదు. 27

మూ. శాఖాసు సప్తచ్ఛదపాదపానాం
ప్రభాసు తారార్కనిశాకరాణామ్,
లీలాసు చైవోత్తమవారణానాం
శ్రియం విభజ్యాద్య శరత్ప్రవృత్తా. 28

ప్ర. అ. అద్యఇప్పుడు, శరత్శరత్కాలము, సప్తచ్ఛదపాదపానామ్= ఏడాకులఅరటిచెట్లయొక్క, శాఖాసుకొమ్మలయందు, తారార్కనిశాకరాణామ్= నక్షత్ర - సూర్య-చంద్రులయొక్క, ప్రభాసుకాంతులయందు, ఉత్తమవారణానామ్= ఉత్తమములైన ఏనుగులయొక్క, లీలాసు చ =విలాసలయందు, శ్రియమ్= శోభను, విభజ్యవిభజించి, ప్రవృత్తాప్రారంభమైనది.

తా. శరత్కాలము, ఇప్పుడు, ఏడాకుల అరటిచెట్ల శాఖలకు, నక్షత్ర - సూర్య-చంద్రుల కాంతులకు ఉత్తమములైన గజముల విలాసలకు శోభను పంచి ఇచ్చుచున్నది. 28

మూ. సంప్రత్యనేకాశ్రయచిత్రశోభా
లక్ష్మీఃశరత్కాలగుణోపపన్నా,

సూర్యాగ్రహస్తప్రతిబోధితేషు
పద్మాకరేష్వభ్యధికం విభాతి. 29

ప్ర. అ.సంప్రతి=ఇప్పుడు, అనేకాశ్రయచిత్రశోభా=అనేకములైన ఆశ్రయముల యందు చిత్రమైన శోభ గల, శరత్కాలగుణోపపన్నా=శరత్కాలముయొక్క గుణములతో కూడిన, లక్ష్మీ=శోభ, సూర్యాగ్రహస్తప్రతిబోధితేషు=సూర్యుని హస్తాగ్రములచేత వికసింపచేయబడిన, పద్మాకరేషు=పద్మసరస్సులయందు, అధికమ్=అధికముగా, విభాతి=ప్రకాశించుచున్నది.

తా. అనేకములైన ఆశ్రయములయందు విచిత్రమైన శోభ గల శరత్కాలగుణములచేత ఏర్పడిన లక్ష్మి ఇప్పుడు సూర్యుని కరాగ్రములచేత వికసింపచేయబడిన పద్మసరస్సులలో అధికముగా ప్రకాశించుచున్నది. 29

మూ. సప్తచ్ఛదానాం కుసుమోపగన్ధః
షట్పాదవృన్దైరనుగీయమానః,
మత్తద్విపానాం పవనానుసారీ
దర్పం వినేష్యన్నధికం విభాతి. 30

ప్ర. అ.షట్పాదవృన్దైః=తుమ్మెదల సముదాయములచేత, అనుగీయమానః= అనుసరించి గానము చేయబడుచున్నదీ, పవనానుసారీ=వాయువును అనుసరించుచు న్నదీ అయిన, సప్తచ్ఛదానామ్=ఏడాకుల అరటిచెట్లయొక్క, కుసుమోపగన్ధః=పుష్పముల సువాసన, మత్తద్విపానామ్=మదించిన గజములయొక్క, దర్పమ్=దర్పమును, వినేష్యన్=తొలగించనున్నదై, అధికమ్=అధికముగా, విభాతి=ప్రకాశించుచున్నది.

తా. ఏడాకుల అరటిచెట్ల పుష్పముల సుగంధమును తుమ్మెదల గుంపులు గానము చేయుచు అనుసరించుచున్నవి. వాయువును అనుసరించి వ్యాపించుచున్న ఆ సుగంధము మత్తగజముల దర్పమును (మదోదకగంధమును గూర్చిన గర్వమును) తొలగించుచు ప్రకాశించుచున్నది. 30

మూ. అభ్యాగతైశ్చారువిశాలపక్షైః
సరఃప్రియైః పద్మరజోవకీర్ణైః,
మహానదీనాం పులినోపయాతైః
క్రీడన్తి హంసాః సహ చక్రవాకైః. 31

ప్ర.అ. హంసాః=హంసలు, అభ్యాగతైః=వచ్చినవి, చారువిశాలపక్షైః= అంద మైన విశాలమైన రెక్కలు గలవి, సరఃప్రియైః=సరస్సు ప్రియముగా గలవి, పద్మరజోవకీర్ణైః=పద్మముల పరాగముచేత చల్లబడినవి, మహానదీనామ్= మహా నదులయొక్క, పులినోపయాతైః=ఇసుకతిన్నెలను పొందినవీ అయిన, చక్రవాకైః సహ=చక్రవాకపక్షులతో గూడ, క్రీడన్తి=ఆడుకొనుచున్నవి.

తా. విశాలములైన రెక్కలు గల చక్రవాకపక్షులు మహానదుల ఇసుక తిన్నెలమీదకు ఎచటినుండియో వచ్చినవి. సరస్సులయందు అధికప్రేమ గల ఆ చక్రవాకముల దేహములు పద్మముల పుప్పొడిచే కప్పబడి ఉన్నవి. అభ్యాగతములైన అట్టి చక్రవాకములతో హంసలు ఆడుకొనుచున్నవి. 31

మూ. మదప్రగల్భేషు చ వారణేషు
గవాం సమూహేషు చ దర్పితేషు,
ప్రసన్నతోయాసు చ నిమ్నగాసు
విభాతి లక్ష్మీర్బహుధా విభక్తా. 32

ప్ర. అ. మదప్రగల్భేషు=మదముచేత ప్రగల్భములైన, వారణేషు= ఏనుగులయందు, దర్పితేషు=గర్వించిన, గవామ్=గోవులయొక్క, సమూహేషు=సమూహములయందు, ప్రసన్నతోయాసు=నిర్మలమైన ఉదకము గల, నిమ్నగాసు చ=నదులయందు, బహుధా=అనేకవిధములుగా, విభక్తా= విభజించబడి ఉన్న, లక్ష్మీ=శరదృతుశోభ, విభాతి=ప్రకాశించుచున్నది.

తా. శరదృతుశోభ మదముచేత ప్రగల్భములైన ఏనుగులయందు, గర్వించిన వృషభముల సముదాయములందు, నిర్మలమైన ఉదకము గల నదులయందు విభజించబడి ప్రకాశించుచున్నది. 32

మూ. నభః సమీక్ష్యాంబుధరైర్విముక్తం
విముక్తబర్హాభరణా వనేషు,
ప్రియాస్వరక్తా వినివృత్తశోభా
గతోత్సవా ధ్యానపరా మయూరాః. 33

ప్ర. అ. వనేషు=వనములయందు, మయూరాః=నెమళ్లు, అంబుధరైః = మేఘములచేత, విముక్తమ్=విడువబడిన, నభః=ఆకాశమును, సమీక్ష్య= చూచి, విముక్తబర్హాభరణాః=విడువబడిన, పింఛము లనే ఆభరణములు గలవై, ప్రియాసు = ప్రియురాండ్రయందు, అరక్తాః=అనురాగము లేనివై, వినివృత్తశోభాః= నివర్తించిన శోభ గలవై, గతోత్సవాః=గడచిన ఉత్సవము గలవై, ధ్యానపరాః= ధ్యానమునందు లగ్నములై ఉన్నవి.

తా. వనములలో ఉన్న నెమళ్లు మేఘములచేత విడువబడిన ఆకాశమును చూచి పింఛము లనే ఆభరణములను విడిచివేసినవి. వాటి శోభ తొలగినది. ఉత్సవము సమాప్తమైనది. ప్రియురాండ్రపై వాటికి ఆసక్తి తగ్గినది. ఈ స్థితిలో అవి ధ్యానించుచున్నవి వలె అయినవి. 33

మూ. నవోజ్జగన్ధైః ప్రియకైరనల్పైః
పుష్పాతిభారావనతాగ్రశాఖైః,

సువర్ణగౌరైర్నయనాభిరామై
రుద్యోతితానీవ వనాన్తరాణి. 34

ప్ర. అ. మనోజ్ఞగన్ధైఃమనోహరమైన సువాసన కలవి, పుష్పాతి భారావనతాగ్రశాఖైఃపుష్పముల అధికమైన భారముచేత వంగిన శాఖాగ్రములు కలవి, సువర్ణగౌరైఃబంగారము వలె పచ్చనివి, నయనాభిరామైఃనేత్రములకు మనోహరములు అయిన, అనల్పైఃఅధికమైన, ప్రియకైఃప్రియకపుష్పములచేత , వనాన్తరాణిఃవనమధ్యములు, ఉద్యోతితానీవఃప్రకాశింపచేయబడుచున్నట్లున్నవి.

తా. మనోహరమైన సుగంధము గల బంగారువర్ణము గల అనేక ప్రియకవృక్షములు వనమధ్యములను ప్రకాశింపచేయుచున్నట్లున్నవి. నేత్రములకు మనోహరములైన ఆ వృక్షముల శాఖాగ్రములు పుష్పముల భారాతిశయముచేత వంగినవి. 34

మూ. ప్రియాన్వితానాం నళినీప్రియాణాం
వనప్రియాణాం కుసుమోద్ధతానామ్,
మదోత్కటానాం మదలాలసానాం
గజోత్తమానాం గతయోఽద్య మన్దాఃఃః

నదీజలములు, కృశప్రవాహాని = కృశించిన ప్రవాహములు కలవి, కహ్లారశీతాః= కలువలచేత శీతముగా నున్న, పవనాః = వాయువులు, ప్రవాన్తి = వీచుచున్నవి. తమోవిముక్తాః = చీకటిచే విడువబడిన, దిశః = దిక్కులు, ప్రకాశాః = స్పష్టముగా నున్నవి.

తా. మేఘములు తొలగిపోవుటచే ఆకాశము శుభమైన ఖడ్గము రంగులో నున్నది. నదీజలముల ప్రవాహములు కృశించినవి. కలువల సువాసనలతో నిండి చల్లగా నున్న వాయువులు వీచుచున్నవి. చీకటి తొలగి దిక్కులు ప్రకాశించుచున్నవి.

మూ. సూర్యాతపక్రామణనష్టపఙ్కా
భూమిశ్చిరోద్ధూటితపాన్ద్రరేణుః,
అన్యోన్యవైరేణ సమాయుతానా
ముద్యోగకాలోఽద్య నరాధిపానామ్. 37

ప్ర.అ. సూర్యాతపక్రామణనష్టపఙ్కా = సూర్యుని ఎండయొక్క ఆక్రమణముచేత నశించిన బురద గల , భూమిః = భూమి, చిరోద్ధూటితసాన్ద్రరేణుః = చాలకాలము తరువాత పైకి ఎగురగొట్టబడిన దట్టమైన పరాగము గలది. అన్యోన్యవైరేణ = పరస్పరవైరముచేత, సమాయుతానామ్ = కలిసిన, నరాధిపానామ్ = రాజులకు, అద్య =ఇప్పుడు, ఉద్యోగకాలః = ప్రయత్నము చేసే సమయము.

తా. సూర్యుని ఎండ ప్రసరించి పంకము ఎండిపోవుటచే చాలా కాలమునకు, భూమినుండి దట్టమైన పరాగము ఎగురుచున్నది. ఇది పరస్పరము వైరముతో ఎదిరించుచున్న రాజులు యుద్ధప్రయత్నము చేసే సమయము. 37

మూ. శరద్గుణాప్యాయితరూపశోభాః
ప్రహర్షితాః పాంశుసముక్షితాఙ్గాః,
మదోత్కటాః సమ్ప్రతి యుద్ధలుబ్ధా
వృషా గవాం మధ్యగతా వదన్తి. 38

ప్ర. అ. శరద్గుణాప్యాయితరూపశోభాః = శరత్కాలముయొక్క గుణములచేత వృద్ధి పొందింపబడిన శరీరశోభ గలవి, ప్రహర్షితాః = సంతోషించుచున్నవి, పాంశుసముక్షితాఙ్గాః = పరాగములచే కప్పబడిన శరీరములు గలవి, మదోత్కటాః =మదముచేత తీవ్రముగా నున్నవి, గవామ్ = గోవులయొక్క, మధ్యగతాః =మధ్యయందు ఉన్నవి అయిన, వృషాః = వృషభములు, సమ్ప్రతి = ఇపుడు, యుద్ధలుబ్ధాః =యుద్ధమునం దాసక్తి కలవై, వదన్తి = ధ్వని చేయుచున్నవి.

తా. వృషభములు ఇపుడు చాల ఉత్సాహముతో, మదముతో నిండినవై గోవుల మధ్య నిలిచి ఇతర వృషభములతో యుద్ధము చేయుటకు ఉద్యుక్తము లగుచున్నవి. వీటి శరీరకాంతి శరత్కాలమునకు సంబంధించిన గుణములచేత చాల అధికముగా నున్నది. వాటి శరీరములు పరాగముచే కప్పబడి యున్నవి.

మూ. సమన్మథా తీవ్రతరానురాగా
కులాన్వితా మన్దగతిః కరేణుః,
మదాన్వితం సమ్పరివార్య యాన్తం
వనేషు భర్తారమనుప్రయాతి. 39

ప్ర.అ. సమన్మథా = మన్మథునితో కూడినది, తీవ్రతరానురాగా = చాల తీవ్రమైన అనురాగము కలది, కులాన్వితా = సజాతీయమైన ఏనుగులతో కూడినది, మన్దగతిః = మందమైన గమనము కలది అయిన, కరేణుః =ఆడ ఏనుగు, వనేషు= వనములయందు, యాన్తమ్ = వెళ్లుచున్న, మదాన్వితమ్ = మదముతో కూడిన, భర్తారమ్ = భర్తను, సమ్పరివార్య =చుట్టి, అనుప్రయాతి =అనుసరించివెళ్లుచున్నది.

తా. తీవ్రమైన అనురాగముతో ఈ ఆడ ఏనుగు ఇతరమైన ఆడ ఏనుగులతో కలసి మందముగా నడచుచు అరణ్యములలో సంచరించుచున్న మదించిన తన భర్తయైన మగ ఏనుగును అనుసరించి వెళ్లుచున్నది. 39

మూ. త్యక్త్వా వరాణ్యాత్మవిభూషణాని
బర్హాణి తీరోపగతా నదీనామ్,
నిర్భర్త్స్యమానా ఇవ సారసౌఘైః
ప్రయాన్తి దీనా విమనా మయూరాః. 40

ప్ర. అ. ఆత్మవిభూషితాని = తమ అలంకారములైన, వరాణి = శ్రేష్ఠములైన, బర్హాణి = పింఛములను, త్యక్త్వా = విడిచి, నదీనామ్ = నదులయొక్క, తీరోపగతాః = తీరములను చేరి యున్న , మయూరాః = నెమళ్లు, సారసౌఘైః =సారసపక్షుల సముదాయములచేత, నిర్భర్త్స్యమానాః ఇవ = భయపెట్టబడుచున్నవి వలె, దీనాః = దీనములై, విమనాః = ఉత్సాహశూన్యములై, ప్రయాన్తి = వెళ్లుచున్నవి.

తా. వర్షకాలాంతమునందు నెమళ్ల ఉత్తమాలంకారములైన పింఛములు రాలిపోయినవి. అవి నదీతీరములను చేరి అక్కడ ఉన్న సారసపక్షుల సముదాయములచే ధిక్కరింపబడుచున్నవా అన్నట్లు దీనములై ఉత్సాహశూన్యములై సంచరించుచున్నవి. 40

మూ. విత్రాస్య కారణ్డవచక్రవాకాన్
మహారవైర్భిన్నకటా గజేన్ద్రాః,
సరస్సు బుద్ధామ్బుజభూషణేషు
విక్షోభ్య విక్షోభ్య జలం పిబన్తి. 41

ప్ర. అ. భిన్నకటాః = స్రవించుచున్న గండస్థలములు గల, గజేన్ద్రాః =

ఏనుగులు, మహారవైః =గొప్ప ధ్వనులచేత, కారణ్డవచక్రవాకాన్ = కారండవములను చక్రవాకములను, విత్రాస్య = భయపెట్టి, బుద్ధామ్బుజభూషణేషు = వికసించిన పద్మములు భూషణముగా గల, సరస్సు = సరస్సులయందు, జలమ్ = జలమును, విక్షోభ్య విక్షోభ్య = ఎక్కువగా కదిలి పోవు నట్లు చేసి, పిబన్తి = త్రాగుచున్నవి.

తా. గండస్థలములనుండి మదోదకము కారుచున్న మహాగజములు, ఘీంకారధ్వనులచేత సరస్సులలో ఉన్న కారండవ చక్రవాకపక్షులను భయపెట్టుచు వికసించిన పద్మములచే అందముగా నున్న ఆ సరస్సులలోని జలమును ఎక్కువగా క్షోభింపచేయుచు త్రాగుచున్నవి. 41

మూ. వ్యపేతపఙ్కాసు సవాలుకాసు
ప్రసన్నతోయాసు సగోకులాసు,
ససారసారావవినాదితాసు
నదీషు హంసా నిపతన్తి హృష్టాః. 42

ప్ర. అ. వ్యపేతపఙ్కాసు = పోయిన బురద గలవి, సవాలుకాసు = ఇసుకతో కూడినవి, ప్రసన్నతోయాసు = ప్రసన్నమైన ఉదకము కలవి, సగోకులాసు = గోవుల సముదాయములతో కూడినవి, ససారసారావవినాదితాసు = సారసపక్షుల ధ్వనులతో కూడినవై వాటిచే మారుమ్రోగింపబడుచున్నవి అయిన, నదీషు =నదులలో, హంసాః = హంసలు, హృష్టాః = సంతోషించుచున్నవై, నిపతన్తి = వ్రాలుచున్నవి.

తా. నదులలోని బురద ఎండిపోయినది. ఇసుక కనబడుచున్నది. నీరు నిర్మలముగా ఉన్నది. ఆవుల గుంపులు వచ్చి చేరుచున్నవి. సారసపక్షుల ధ్వని వ్యాపించుచున్నది. అట్టి నదుల వద్దకు వచ్చి హంసలు సంతోషముతో వ్రాలుచున్నవి. 42

మూ. నదీఘనప్రస్రవణోదకానా
మతిప్రవృద్ధానిలబర్హిణానామ్,
ప్లవఙ్గమానాం చ గతోత్సవానాం
ధ్రువం రవాః సమ్ప్రతి సంప్రణష్టాః. 43

ప్ర. అ. సమ్ప్రతి = ఇప్పుడు, నదీఘనప్రస్రవణోదకానామ్ = నదులయొక్క, మేఘములయొక్క, కొండకాలువల ఉదకముల యొక్క, అతిప్రవృద్ధానిల బర్హిణానామ్ = మిక్కిలి వృద్ధి చెందిన వాయువు యొక్క, నెమళ్ళ యొక్క, గతోత్సవానామ్ = సమాప్తమైన ఉత్సవము గల, ప్లవఙ్గమానాం చ = కప్పలయొక్క, రవాః = ధ్వనులు, సంప్రణష్టాః = నశించినవి. ధ్రువమ్ = నిశ్చయము.

తా. ఇప్పుడు నదులు, మేఘములు, సెలయేళ్లు, తీవ్రమైన గాలులు, నెమళ్లు మంచి రోజులు గడచి పోయిన కప్పలు - వీటి అన్నిటి ధ్వనులు శాంతించినవి. 43

మూ. అనేకవర్ణాః సువినష్టకాయా
నవోదితేష్వమ్బుధరేషు నష్టాః,
క్షుధార్దితా ఘోరవిషా బిలేభ్య
శ్చిరోషితా విప్రసరన్తి సర్పాః. 44

ప్ర. అ. అమ్బుధరేషు = మేఘములు, నవోదితేషు = క్రొత్తగా ఆవిర్భవించగా, నష్టాః = బిలములలో అణగి ఉన్నవి, సువినష్టకాయాః = మిక్కిలి కృశించిన దేహములు కలవి, అనేకవర్ణాః = అనేక వర్ణములు కలవి, క్షుధార్దితాః = ఆకలిచే పీడింపబడినవి, ఘోరవిషాః = భయంకరమైన విషము కలవి, చిరోషితాః = చిరకాలము బిలములలో ఉండిపోయినవి అయిన, సర్పాః = సర్పములు, బిలేభ్యః = బిలములనుండి, విప్రసరన్తి = పైకి వచ్చుచున్నవి.

తా. సర్పములు వర్షకాలప్రారంభమునందు బిలములలో ప్రవేశించి, అక్కడనే ఉండిపోవుటచే వాటి శరీరములు బాగా కృశించినవి. ఆకలిచే పీడింపబడుచున్న అనేకవర్ణములు గల భయంకరమైన విషము గల ఆ సర్పములు బిలములనుండి బయటకు వచ్చుచున్నవి. 44

మూ. చఞ్చచ్చన్ద్రికరస్పర్శ హర్షోన్మీలితతారకా,
అహో రాగవతీ సన్ధ్యా జహాతి స్వయమమ్బరమ్. 45

ప్ర. అ. చఞ్చచ్చన్ద్రికరస్పర్శహర్షోన్మీలితతారకా = ప్రకాశించుచున్న చంద్రుని కిరణముల స్పర్శవలన కలిగిన హర్షముచే ప్రకాశించుచున్న నక్షత్రములు గల, రాగవతీ = ఎరుపు గల, సన్ధ్యా= సంధ్య, స్వయమ్ = స్వయముగా, అమ్బరమ్ = ఆకాశమును, జహాతి = విడచుచున్నది. అహో! = ఏమి ఆశ్చర్యము!

తా. ప్రకాశించుచున్న చంద్రుని కిరణముల స్పర్శవలన కలిగిన హర్షముచేత ప్రకాశించుచున్న నక్షత్రములు గల రాగము గల సంధ్య తానే ఆకాశమును విడచుచున్నది. ఏమి ఆశ్చర్యము!

వి. ఈ శ్లోకములోని కొన్ని పదములకు రెండేసి అర్థములున్నవి. కర = కిరణము, హస్తము; తారకా = నక్షత్రము, కనుపాప; రాగ = ఎరుపు, ప్రేమ; అమ్బర = ఆకాశము, వస్త్రము. ఈ విధముగా రెండర్థముల పదములు ప్రయోగించుటచేత ఇక్కడ మరొక అర్థము స్ఫురించుచున్నది. చంద్రుడనే నాయకుని హస్తస్పర్శవలన కలిగిన ఆనందముచే నేత్రములు వికసింపగా, అనురాగవంతురాలైన సన్ధ్య అనే నాయిక స్వయముగానే వస్త్రమును విడుచుచున్నది.

వెనుక సూచించి నట్లు పెద్ద వృత్తాలలో నడచిన ఈ శరద్వర్ణనము, ఈ శ్లోకము ప్రాచ్యపాఠములో లేవు. వాస్తవమున శరత్కాలమును వర్ణించే సందర్భమున ఈ సంధ్యావర్ణనము అప్రస్తుతము, అసంగతము. అందుచేత

ఇలాంటి వర్ణనలన్నీ ప్రక్షిప్తము లని అనుకొనుట యుక్తము. 45

మూ. రాత్రిః శశాజ్కోదితసౌమ్యవక్త్రా
తారాగణోన్మీలితచారునేత్రా,
జ్యోత్స్నాంశుకప్రావరణా విభాతి
నారీవ శుక్లాంశుకసంవృతాజ్గీ. 46

ప్ర. అ. శశాజ్కోదితసౌమ్యవక్త్రా = చంద్రు డనే ప్రకాశించుచున్న అందమైన ముఖము కలది, తారాగణోన్మీలితచారునేత్రా=నక్షత్రగణము లనే వికసించిన అందమైన నేత్రములు గలది, జ్యోత్స్నాంశుకప్రావరణా= వెన్నెల అనే వస్త్రాచ్ఛాదనము కలది అయిన, రాత్రిః = రాత్రి, శుక్లాంశుకసంవృతాజ్గీ = తెల్లని వస్త్రముచే కట్టబడిన శరీరము గల, నారీవ = స్త్రీ వలె, విభాతి = ప్రకాశించుచున్నది.

తా. రాత్రి తెల్లని వస్త్రము ధరించిన స్త్రీ వలె ప్రకాశించుచున్నది. ఉదయించిన చంద్రుడే దీని అందమైన ముఖము. నక్షత్ర సముదాయములే వికసించిన అందమైన నేత్రములు. వెన్నెలయే వస్త్రాచ్ఛాదనము. 46

మూ. విపక్వశాలిప్రసవాని భుక్త్వా
ప్రహర్షితా పారసచారుపజ్క్తిః,
నభః సమాక్రామతి శీఘ్రవేగా
వాతావధూతా గ్రథితేవ మాలా. 47

ప్ర. అ. విపక్వశాలిప్రసవాని = పండిన వరి గింజలను, భుక్త్వా = తిని, ప్రహర్షితా = సంతోషించుచున్న, పారసచారుపజ్క్తిః = పారస పక్షులయొక్క అందమైన పంక్తి, శీఘ్రవేగా = శీఘ్రమైన వేగము కలదై, వాతావధూతా = వాయువుచేత కదల్చబడిన, గ్రథితా = గ్రుచ్చబడిన, మాలా ఇవ = పుష్పమాల వలె, నభః = ఆకాశమును, సమాక్రామతి = ఆక్రమించుచున్నది.

తా. పండిన వరిగింజలను తిని, ఆనందముతో వేగముగా ఎగురుచున్న పారసపక్షుల అందమైన పంక్తి గాలికి ఎగురుచున్న పుష్పమాల వలె ఆకాశమును ఆక్రమించుచున్నది. 47

మూ. సుప్తైకహంసం కుముదైరుపేతం
మహాహ్రదస్థం పలిలం విభాతి,
ఘనైర్విముక్తం విశి పూర్ణచన్ద్రం
తారాగణాకీర్ణమివాన్తరిక్షమ్. 48

ప్ర. అ. సుప్తైకహంసమ్ = నిద్రించుచున్న ఒక హంస గలది, కుముదైః = తెల్ల కలువలతో, ఉపేతమ్ = కూడినది, మహాహ్రదస్థమ్ = గొప్ప

చెరువులో ఉన్నది అయిన, సలిలమ్ = ఉదకము, నిశి = రాత్రియందు, ఘనైః = మేఘములచేత, విముక్తమ్ = విడువబడిన, తారాగణాకీర్ణమ్ = నక్షత్ర సముదాయములతో వ్యాప్తమైన, పూర్ణచన్ద్రామ్ = పూర్ణుడైన చంద్రుడు గల, అన్తరిక్షమ్ ఇవ= ఆకాశమువలె, విభాతి = ప్రకాశించుచున్నది.

తా. విశాలమైన చెరువులో ఉన్న ఉదకము తెల్లని కలువలతో నిండియున్నది. దీనిలో ఒక హంస నిద్రించుచున్నది. అందుచే అది రాత్రి సమయమున మేఘము లన్నీ తొలగిపోయి పూర్ణచంద్రునితోను నక్షత్రగణములతోను ప్రకాశించుచున్న ఆకాశము వలె నున్నది. 48

మూ. ప్రకీర్ణహంసాకులమేఖలానాం
ప్రబుద్ధపద్మోత్పలమాలినీనామ్,
వాప్యుత్తమానామధికాద్య లక్ష్మీ
ర్వరాఙ్గనానామివ భూషితానామ్. 49

ప్ర. అ. ప్రకీర్ణహంసాకులమేఖలానామ్ = వ్యాపించియున్న హంసలే చంచలమైన వడ్డాణములు కలవి, ప్రబుద్ధపద్మోత్పలమాలినీనామ్ = వికసించిన పద్మములయొక్క, కలువలయొక్క పంక్తులు కలవి అయిన, వాప్యుత్తమానామ్ = శ్రేష్ఠమైన దిగుడుబావులయొక్క, లక్ష్మీః = శోభ, అద్య = ఇప్పుడు, భూషితానామ్ =అలంకరింపబడిన, వరాఙ్గనానామివ = శ్రేష్ఠమైన స్త్రీలయొక్క లక్ష్మి వలె, అధికా =అధికమైనది.

తా. ఇపుడు శ్రేష్ఠమైన దిగుడుబావులు వ్యాపించి యున్న హంస లనే వడ్డాణములతోను, వికసించిన పద్మముల కలువల పంక్తులతోను, అలంకరించుకొని ఉత్తమస్త్రీల వలె అధికశోభతో ప్రకాశించుచున్నవి. 49

మూ. వేణుస్వరవ్యఞ్జితతూర్యమిశ్రః
ప్రత్యూషకాలేఽనిలసమ్ప్రవృత్తః,
సమ్మూర్ఛితో గహ్వరగోవృషాణా
మన్యోన్యమాపూరయతీవ శబ్దః. 50

ప్ర. అ. వేణుస్వరవ్యఞ్జితతూర్యమిశ్రః = వేణుధ్వనులచే ఏర్పరుపబడిన, వాద్యములతో కలిసినది, అనిలసమ్ప్రవృత్తః = వాయువుచేత ప్రపరింపచేయబడినది, సమ్మూర్ఛితః = వ్యాపించినది అయిన, శబ్దః = ధ్వని, ప్రత్యూషకాలే = ప్రాతఃకాలమునందు, గహ్వరగోవృషాణామ్=గుహలయందలి వృషభములయొక్క శబ్దము, అన్యోన్యమ్=పరస్పరము, ఆపూరయతీవ=పూరించుచున్నట్లున్నది.

తా. ప్రాతఃకాలమునందు వేణుధ్వనులచే ప్రకటింపబడిన వాద్యములతో కలసినది, వాయువుచేత వ్యాపింపచేయబడినది, అంతటా వ్యాపించినది అయిన

శబ్దము, గుహలలోని వృషభముల శబ్దము ఒకదాని నొకటి అధికము చేయుచున్నట్లున్నవి. 50

మూ. నవైర్నదీనాం కుసుమప్రహాసై
ర్వ్యాధూయమానైర్మృదుమారుతేన,
ధౌతామలక్షౌమపటప్రకాశైః
కూలాని కాశైరుపశోభితాని. 51

ప్ర. అ. నదీనామ్=నదులయొక్క, కూలాని=తీరములు, కుసుమప్ర హాసైఃపుష్పము లనే నవ్వు కలవి, మృదుమారుతేన=మందమైన వాయువుచేత, వ్యాధూయమానైఃకదల్చబడుచున్నది, ధౌతమలక్షౌమపటప్రకాశైఃఉతకబడిన నిర్మ లమైన తెల్ల పట్టుబట్ట వంటి ప్రకాశము కలవి, అయిన, నవైఃనూతనములైన, కాశైఃరెల్లులచేత, ఉపశోభితాని=ప్రకాశింపచేయబడినవి.

తా. పుష్పము లనే నవ్వులు కలిగినవి, మందమైన వాయువుచేత కదల్చబడుచున్నవి, ఉతికిన తెల్లని పట్టుబట్టల వలె ప్రకాశించుచున్నవి అయిన క్రొత్త రెల్లులచే నదీతీరములు శోభింపచేయబడుచున్నవి. 51

మూ. వనప్రచణ్డా మధుపానశౌణ్డాః
ప్రియాన్వితాః షట్చరణాః ప్రహృష్టాః,
వనేషు మత్తాః పవనానుయాత్రాం
కుర్వన్తి పద్మాసనరేణుగౌరాః. 52

ప్ర. అ. వనప్రచణ్డాఃవనమునందు తీవ్రమైనవి, మధుపానశౌణ్డాఃమధువును త్రాగుటయందు సమర్థములైనవి, ప్రహృష్టాఃసంతోషించుచున్నవి, మత్తాఃమదించి నవి, పద్మాసనరేణుగౌరాఃపద్మములయొక్క అసనపుష్పములయొక్క పుప్పొడులచే పచ్చగా ఉన్నవి అయిన, షట్చరణాఃతుమ్మెదలు, ప్రియాన్వితాఃప్రియురాండ్రతో కూడినవై, వనేషువనములయందు, పవనానుయాత్రామ్వాయువును అనుసరించి యాత్రను, కుర్వన్తిచేయుచున్నవి.

తా. వనములలో నిరంకుశముగా ప్రవర్తించేవి, మధుపానమునందు శౌర్యము కలవి, పద్మముల పరాగములచేతను, అసనపుష్పముల పరాగముచేతను పచ్చగా నున్నవి అయిన మదించిన తుమ్మెదలు ప్రియురాండ్రతో కలసి సంతోషించుచు వనములలో గాలికి అనుకూలముగా ఎగురుచున్నవి. 52

మూ. జలం ప్రసన్నం కుసుమప్రహాసం
క్రౌఞ్చస్వనం శాలివనం విపక్వమ్,
మృదుశ్చ వాయుర్విమలశ్చ చన్ద్రః
శంసన్తి వర్షవ్యపనీతకాలమ్. 53

ప్ర. అ. కుసుమప్రహాసమ్=పుష్పము లనే నవ్వు కలది, క్రౌఞ్చస్వనమ్=క్రౌంచపక్షులయొక్క ధ్వని కలది, ప్రసన్నమ్=నిర్మలము అయిన, జలమ్=జలము, విపక్వమ్=పండిన, శాలివనమ్=వరిచేను, మృదుఃమృదువైన, వాయుఃవాయువు, విమలఃనిర్మలమైన, చన్ద్రశ్చ=చంద్రుడు, వర్షవ్యపనీతకాలమ్=వర్షములు గడచిపోయిన కాలమును, శంసన్తి= చెప్పుచున్నవి.

తా. నిర్మలము, పుష్పము లనే నవ్వు కలది, క్రౌఞ్చపక్షుల ధ్వనితో కూడినది అయిన జలము, పండిన వరిచేను, మందమైన వాయువు, నిర్మలమైన చంద్రబింబము, - ఇవన్నీ వర్షకాలము గడచి నట్లు చెప్పుచున్నవి. 53

మూ. మీనోపసన్దర్శితమేఖలానాం
నదీవధూనాం గతయోఽద్య మన్దాఃా,
కాన్తోపభుక్తాలసగామినీనాం
ప్రభాతకాలేష్వివ కామినీనామ్. 54

ప్ర. అ. మీనోపసన్దర్శితమేఖలానామ్=మీనము లనే కనబడుచున్న వడ్డాణము కలిగిన, నదీవధూనామ్=నదులనే స్త్రీలయొక్క, గతయఃనడకలు, అద్య= ఇప్పుడు, ప్రభాతకాలేషు=ప్రాతఃకాలములయందు, కాన్తోపభుక్తాలసగామినీనామ్= ప్రియులచేత అనుభవింపబడిన మందముగా నడచుచున్న, కామినీనామ్ ఇవ= స్త్రీలయొక్క గమనములు వలె, మన్దాఃమందమైనవి.

తా. పైకి కనబడుచున్న మీనము లనే వడ్డాణములు గల నదు లనే స్త్రీల గమనములు ప్రాతఃకాలములందు, ప్రియులచే అనుభవింపబడిన మందముగా నడచుచున్న స్త్రీల గమనముల వలె ఇప్పుడు మందముగా నున్నవి. 54

మూ. సచక్రవాకాని సశైవలాని
కాశైర్దుకూలైరివ సంవృతాని,
సపత్రరేఖాని సరోచనాని
వధూముఖానీవ నదీముఖాని. 55

ప్ర. అ. సచక్రవాకాని=చక్రవాకములతో కూడినవి, సశైవలాని=నాచుతో కూడినవి, దుకూలైరివ=పట్టుబట్టల వంటి, కాశైఃరెల్లుగడ్డిచేత, సంవృతాని=కప్పబడినవి అయిన, నదీముఖాని=నదుల ముఖములు, సపత్రరేఖాని=పత్రరేఖలతో కూడినవి(స్త్రీల చెక్కిళ్లపై రంగులతో వేసిన ఆకుల వంటి బొమ్మలకు పత్రరేఖలు అని పేరు) సరోచనాని=గోరోచనములతో కూడిన, వధూముఖానీవ=స్త్రీల ముఖములు వలె ఉన్నవి.

తా. చక్రవాకపక్షులతోను, నాచులతోను కూడి పట్టుబట్టల వంటి రెల్లు గడ్డిచే కప్పబడిన నదీముఖములు, పత్రరేఖలు చిత్రించి గోరోచనము పూసుకొనిన

స్త్రీల ముఖముల వలె నున్నవి. 55

మూ. ప్రఫుల్లబాణాసనచిత్రితేషు
ప్రహృష్టషట్పాదనికూజితేషు,
గృహీతచాపోద్యతదణ్డచణ్డః
ప్రచణ్డచారోఽద్య వనేషు కామః. 56

ప్ర. అ. అద్య=ఇప్పుడు, ప్రఫుల్లబాణాసనచిత్రితేషు=వికసించిన బాణ వృక్షములచేతను, ఆసనవృక్షములచేతను, చిత్రవర్ణము కలవిగా చేయబడిన, ప్రహృష్టషట్పాదనికూజితేషు=సంతోషించుచున్న తుమ్మెదలచేత ధ్వనింపచేయబడిన, వనేషు=వనములయందు, గృహీతచాపోద్యతదణ్డచణ్డః=గ్రహింపబడిన ధనస్సు కల వాడు, ప్రయోగింపబడిన దండముచేత తీవ్రముగా ఉన్నవాడు అయిన, కామః= మన్మథుడు, ప్రచణ్డచారః=తీవ్రమైన సంచారము కలవాడు.

తా. ఇపుడు వనములన్నీ వికసించిన బాణవృక్షములచేతను, ఆసనవృక్షముల చేతను చిత్రవర్ణములుగా నున్నవి. సంతోషించిన తుమ్మెదలు ధ్వని చేయుచున్నవి. అట్టి ఈ వనములలో మన్మథుడు ధనస్సు ధరించి దండించుటకు ఉద్యుక్తుడై తీవ్రరూపముతో సంచరించుచున్నాడు. 56

మూ. లోకం సువృష్ట్యా పరితోషయిత్వా
వదీస్తటాకాని చ పూరయిత్వా,
విష్పన్నసస్యాం వసుధాం చ కృత్వా
త్యక్త్వా నభస్తోయధరాః ప్రణష్టాః. 57

ప్ర. అ. తోయధరాః=మేఘములు, సువృష్ట్యా=మంచి వర్షముచేత, లోకమ్=లోకమును, పరితోషయిత్వా=సంతోషపెట్టి, నదీః=నదులను, తటాకాని చ=చెఱువులను, పూరయిత్వా=నింపి, వసుధామ్=భూమిని, నిష్పన్నసస్యామ్=సమృ ద్ధమైన సస్యములు కలదానినిగా, కృత్వా=చేసి, నభః=ఆకాశమును, త్యక్త్వా=విడచి, ప్రణష్టాః=అదృశ్యమైనవి.

తా. మేఘములు మంచి వర్షములచేత లోకమునకు సంతోషమును కలిగించి నదులను చెఱువులను నింపి, భూమిని సస్యసమృద్ధము చేసి, ఆకాశమును విడిచి, కనబడకుండా వెళ్లిపోయినవి. 57

మూ. దర్శయన్తి శరన్నద్యః పులినాని శనైః శనైః,
నవసఙ్గమసవ్రీడా జఘనానీవ యోషితః. 58

ప్ర. అ. నవసఙ్గమసవ్రీడాః=నవసంగమమునందు సిగ్గుతో కూడిన, యోషితః= స్త్రీలు, జఘనానీవ=జఘనములను వలె, శరన్నద్యః=శరత్కాలనదులు, పులినాని=ఇసుకతిన్నెలను, శనైః శనైః=మెల్లమెల్లగా, దర్శయన్తి= చూపుచున్నవి.

తా. నవసంగమసమయమునందు సిగ్గుపడుచున్న స్త్రీలు జఘనములను వలె శరత్కాలనదులు ఇసుకతిన్నెలను మెల్లమెల్లగా చూపుచున్నవి. 58

మూ. ప్రసన్నసలిలాః సౌమ్య కురరాభివినాదితాః,
చక్రవాకగణాకీర్ణా విభాన్తి సలిలాశయాః. 59

ప్ర. అ. సౌమ్య! =ఓ సౌమ్యుడా! ప్రసన్నసలిలాః=నిర్మలములైన ఉదకములు కలవి, కురరాభివినాదితాః=క్రౌంచపక్షులచేత ధ్వనింపచేయబడినవి, చక్రవాకగణా కీర్ణాః= చక్రవాకపక్షుల సముదాయములచే వ్యాప్తములు అయిన, సలిలాశయాః= జలాశయములు, విభాన్తి=ప్రకాశించుచున్నవి.

తా.ఓ! సౌమ్యుడా! నిర్మలములైన జలములతో నిండిన చెరువులు మొదలైన జలాశయములు క్రౌంచపక్షుల ధ్వనులచేత ప్రతిధ్వనించుచు, చక్రవాక పక్షుల గుంపులతో నిండి అందముగా నున్నవి. 59

మూ. అన్యోన్యబద్ధవైరాణాం జిగీషూణాం నృపాత్మజ !
ఉద్యోగసమయః సౌమ్య! పార్థివానాముపస్థితః. 60

ప్ర. అ. నృపాత్మజ=రాజకుమారా! సౌమ్య!=సౌమ్యుడా! అన్యోన్య బద్ధవైరాణామ్ =పరస్పరము కట్టబడిన వైరము కలవారు, జిగీషూనామ్= జయించ కోరుచున్న వారు అయిన, పార్థివానామ్=రాజులయొక్క, ఉద్యోగసమయః= ప్రయత్నమునకు సమయము, ఉపస్థితః=వచ్చినది.

తా. ఓ లక్ష్మణా! పరస్పరము వైరము వహించి జయించవలెనను కోరిక గల, రాజులు ఉద్యమించు సమయము వచ్చినది. 60

మూ. ఇయం సా ప్రథమా యాత్రా పార్థివానాం నృపాత్మజ!
న చ పశ్యామి సుగ్రీవముద్యోగం చ తథావిధమ్. 61

ప్ర. అ. నృపాత్మజ! =రాజకుమారా! ఇయమ్=ఇది, పార్థివానామ్= రాజులయొక్క, సా=ఆ, ప్రథమా యాత్రా=మొదటి యాత్ర. సుగ్రీవమ్=సుగ్రీవుని, తథావిధమ్= అట్టి, ఉద్యోగం చ=ప్రయత్నమును, న చ పశ్యామి=చూడను.

తా. ఓ! లక్ష్మణా! ఇది రాజులు యుద్ధయాత్ర ప్రారంభించు సమయము. కాని సుగ్రీవుడు గాని అట్టి ప్రయత్నము గాని కనబడుట లేదు.61

మూ. అసనాః సప్తపర్ణాశ్చ కోవిదారాశ్చ పుష్పితాః,
దృశ్యన్తే బన్ధుజీవాశ్చ శ్యామాశ్చ గిరిసానుషు. 62

ప్ర. అ. గిరిసానుషు=పర్వతముల చరియలయందు, పుష్పితాః=పుష్పించిన, అసనాః=అసనవృక్షములు, సప్తపర్ణాశ్చ=ఏడాకుల అరటిచెట్లు, కోవిదారాశ్చ=కోవి దారవృక్షములు, బన్ధుజీవాః= బన్ధుజీవ వృక్షములు, శ్యామాశ్చ= శ్యామాలతలు,

దృశ్యన్తే=కనబడుచున్నవి.

తా. పర్వతముల చరియల మీద ఉన్న అసన - పత్తపర్ణ - కోవిదార - బన్ధుజీవ వృక్షములు, శ్యామాలతలు, పుష్పించినవి. 62

మూ. హంసపారపచక్రాహ్వాః కురరైశ్చ పమన్తతః,
పులినాన్యవకీర్ణాని పదీనాం పశ్య లక్ష్మణ. 63

ప్ర. అ. లక్ష్మణ =ఓ లక్ష్మణా! నదీనామ్ = నదులయొక్క, పులినాని = ఇసుకతిన్నెలు, హంసపారసచక్రాహ్వాః = హంసలచేతను, పారసపక్షులచేతను, చక్రవాకపక్షులచేతను, కురరైశ్చ =క్రౌంచపక్షులచేతను, పమన్తతః =అంతట, అవకీర్ణాని = వ్యాప్తమైనవి. పశ్య = చూడుము.

తా. లక్ష్మణా! నదుల ఇసుకతిన్నెలయందు అంతటను హంసలు, పారసపక్షులు, చక్రవాకములు, క్రౌంచపక్షులు వ్యాపించి యున్నవి; చూడుము. 63

వి. ఈ 62, 63 శ్లోకములు కొన్ని ప్రతులలో "అన్యోన్యబద్ధవైరాణామ్" ఇత్యాదిశ్లోకములకు ముందు ఉన్నవి. అట్లు ఉండుటయే యుక్తము.

మూ. చత్వారో వార్షికా మాపా గతా వర్షశతోపమాః,
మమ శోకాభితప్తస్య తథా పీతామపశ్యతః. 64

ప్ర. అ. పీతామ్ = పీతను, అపశ్యతః = చూడనివాడను, తథా = మరియు, శోకాభితప్తస్య =శోకముచేత తపింపచేయబడినవాడను అయిన, మమ = నాకు, వర్షశతోపమాః = నూరు సంవత్సరములతో సమానములైన, వార్షికాః= వర్షకాలసంబంధమైన, చత్వారః=నాలుగు, మాసాః = మాసములు, గతాః = గడచినవి.

తా. ఈ వర్షకాలమాసములు నాలుగు పీత కనబడక దుఃఖముచే పీడింపబడిన నాకు వంద సంవత్సరముల వలె గడచినవి. 64

మూ. చక్రవాకీవ భర్తారం పృష్ఠతోఽనుగతా వనమ్,
విషమం దణ్డకారణ్యముద్యానమివ చాఙ్గనా. 65

ప్ర. అ. అఙ్గనా =పీత, భర్తారమ్ = భర్తనైన నన్ను, విషమమ్ = భయంకరమైన, వనమ్ = వనమైన, దణ్డకారణ్యమ్ = దండకారణ్యమును గూర్చి, ఉద్యానమివ = ఉద్యానవనమును గూర్చి వలె, చక్రవాకీవ = ఆడ చక్రవాకపక్షివలె, పృష్ఠతః =వెనుకనే, అనుగతా = అనుసరించి వచ్చినది.

తా. ఆడ చక్రవాకపక్షి తన భర్తను అనుసరించి నట్లు పీత నా వెనుకనే భయంకరమైన ఆ దండకారణ్యములోనికి ఉద్యానవనములోనికి వలె ప్రవేశించినది.

మూ. ప్రియావిహీనే దుఃఖార్తే హృతరాజ్యే వివాసితే,
కృపాం న కురుతే రాజా సుగ్రీవో మయి లక్ష్మణ. 66

ప్ర. అ. లక్ష్మణ! =ఓ లక్ష్మణా! ప్రియావిహీనే = ప్రియురాలితో శూన్యుడను, దుఃఖార్తే = దుఃఖముచే పీడింపబడినవాడను, హృతరాజ్యే = హరింపబడిన రాజ్యము కలవాడను, వివాసితే = నగరమునుండి వెడలగొట్టబడిన వాడను అయిన, మయి =నాయందు, రాజా సుగ్రీవః = రాజైన సుగ్రీవుడు, కృపామ్ = కృపను, న కురుతే = చేయుటలేదు.

తా. లక్ష్మణా! రాజ్యము నపహరించి నగరమునుండి వెడలగొట్టబడిన నేను ప్రియావిహీనుడనై దుఃఖముతో బాధపడుచున్నాను. అయినను రాజైన సుగ్రీవుడు నాపై దయ చూపుటలేదు. 66

మూ. అనాథో హృతరాజ్యోఽయం రావణేన చ ధర్షితః,
దీనో దూరగృహః కామీ మాం చైవ శరణం గతః, 67
ఇత్యేతైః కారణైః సౌమ్య! సుగ్రీవస్య దురాత్మనః,
అహం వానరరాజస్య పరిభూతః పరంతప! 68

ప్ర. అ. సౌమ్య =ఓ సౌమ్యుడా! పరంతప! = శత్రువులను పీడించువాడా! అయమ్ = ఇతడు, అనాథః =నాథుడు లేనివాడు, హృతరాజ్యః = హరింపబడిన రాజ్యము కలవాడు; రావణేన = రావణునిచేత, ధర్షితః = అవమానించబడినవాడు; దీనః =దీనుడు, దూరగృహః =దూరమైన గృహము కలవాడు, కామీ = కాముకుడు, మాం చైవ =నన్ను, శరణం గతః = శరణు పొందినవాడు, ఇత్యేతైః = ఈ, కారణైః = కారణములచేత, దురాత్మనః = దుష్టబుద్ధి గల, వానరరాజస్య = వానరరాజైన, సుగ్రీవస్య = సుగ్రీవునకు, (సుగ్రీవునిచేత) అహమ్ = నేను, పరిభూతః = తిరస్కరించ బడినాను.

తా. శత్రుసంహారకుడవైన ఓ లక్ష్మణా! "ఇతడు అనాథుడు; రాజ్యమును కోల్పోయినవాడు; రావణునిచేత అవమానించబడినాడు; దీనుడు; ఇంటికి దూరమైనాడు; భార్యావియోగముతో బాధపడుచున్నాడు; నన్ను శరణు పొందినాడు" అని అనుకొనుచు దుర్బుద్ధియైన వానరరాజు సుగ్రీవుడు నన్ను అవమానించుచున్నాడు. 67-68

మూ. స కాలం పరిసఙ్ఖ్యాయ సీతాయాః పరిమార్గణే,
కృతార్థః సమయం కృత్వా దుర్మతిర్నావబుధ్యతే. 69

ప్ర.అ. దుర్మతిః =దుష్టబుద్ధియైన, సః = అతడు, కృతార్థః = కృతార్థుడై, సీతాయాః = సీతయొక్క, పరిమార్గణే = అన్వేషణమునందు, కాలమ్ = కాలమును, పరిసఙ్ఖ్యాయ = చెప్పి, సమయమ్ = ఒడంబడికను, కృత్వా =

చేసి, నావబుధ్యతే = గుర్తించుటలేదు.

తా. దుర్బుద్ధియైన ఆ సుగ్రీవుడు సీతను అన్వేషించుటకు కాలమును చెప్పి నాతో ఒడంబడిక చేసుకొని తన పని పూర్తియగుటచే ఇప్పుడు స్మరించుటలేదు.

మూ. స కిష్కిన్ధాం ప్రవిశ్య త్వం బ్రూహి వానరపుఙ్గవమ్,
మూర్ఖం గ్రామ్యసుఖే సక్తం సుగ్రీవం వచనాన్మమ. 70

ప్ర. అ. సః త్వమ్ = నీవు, కిష్కిన్ధామ్ = కిష్కింధను, ప్రవిశ్య = ప్రవేశించి, వానరపుఙ్గవమ్ = వానరశ్రేష్ఠుడు, మూర్ఖమ్ = మూర్ఖుడు, గ్రామ్యసుఖే = స్త్రీసుఖమునందు, సక్తమ్ = ఆసక్తుడు అయిన, సుగ్రీవమ్ = సుగ్రీవునిగూర్చి, మమ = నాయొక్క, వచనాత్ =వచనమువలన, బ్రూహి = చెప్పుము.

తా. నీవు కిష్కింధానగరములో ప్రవేశించి వానరశ్రేష్ఠుడు, మూర్ఖత్వముతో స్త్రీసుఖమునందు ఆసక్తుడు అయిన సుగ్రీవునితో నా మాటగా చెప్పుము. 70

మూ. అర్థినాముపపన్నానాం పూర్వం చాప్యుపకారిణామ్,
ఆశాం పంశ్రుత్య యో హన్తి స లోకే పురుషాధమః. 71

ప్ర. అ. ఉపపన్నానామ్ = ఆశ్రయించినవారు, పూర్వమ్ = పూర్వము, ఉపకారిణాం చ = ఉపకారము చేసిన వారు అయిన, అర్థినామ్ = కార్యార్థులకు, పంశ్రుత్య = ప్రతిజ్ఞ చేసి, ఆశామ్ = వారి ఆశను, యః = ఎవడు, హన్తి = నశింపచేయునో (పూరించడో) , సః = అతడు, లోకే = లోకమునందు, పురుషాధమః = పురుషాధముడు.

తా. "తనకు పూర్వము ఉపకారము చేసి, కార్యార్థులై తన దగ్గరకు వచ్చిన వారికి మాట ఇచ్చి ఎవడు వారి ఆశను పూరించడో అతడు లోకములో పురుషాధముడు." 71

మూ. శుభం వా యది వా పాపం యో హి వాక్యముదీరితమ్,
పత్యేన పరిగృహ్ణాతి స వీరః పురుషోత్తమః. 72

ప్ర. అ. యః హి =ఎవడు, శుభం వా = శుభమైనను, యది వా =లేక, పాపమ్ =పాపమైనను, ఉదీరితమ్ = పలకబడిన, వాక్యమ్ = వాక్యమును, పత్యేన = పత్యముచేత, పరిగృహ్ణాతి = స్వీకరించునో, సః వీరః =ఆ వీరుడు, పురుషోత్తమః = పురుషులలో శ్రేష్ఠుడు.

తా. "ఎవడు శుభమైనను అశుభమైనను తాను పలికిన మాటను నిలబెట్టుకొనునో ఆ వీరుడు పురుషోత్తముడు." 72

మూ. కృతార్థా హ్యకృతార్థానాం మిత్రాణాం న భవన్తి యే,
తాన్మృతానపి క్రవ్యాదాః కృతఘ్నాన్నోపభుఞ్జతే. 73

ప్ర. అ. కృతార్థాః = తమ పనులు నెరవేర్చుకొన్న, యే =ఎవరు, అకృతార్థానామ్ = పూర్తికాని పనులు గల, మిత్రాణామ్ = మిత్రులకు, న భవన్తి = అవరో (అక్కరకు రారో), మృతాన్=మరణించిన, కృతఘ్నాన్ = కృతఘ్నులైన, తాన్ = వాళ్లను, క్రవ్యాదాః అపి = మాంసము తిను జంతువులు కూడ, న ఉపభుఞ్జతే = తినవు.

తా. "తమ పనులు పూర్తి చేసుకొని, ఇంకా పనులు పూర్తి కాని మిత్రులకు ఎవరు అక్కరకు రారో అట్టి కృతఘ్నులను, మరణించిన పిమ్మట కుక్కలు మొదలైన జంతువులు కూడ తినవు." 73

మూ. మానం కాఞ్చనపృష్ఠస్య వికృష్టస్య మయా రణే,
ద్రష్టుమిచ్ఛసి చాపస్య రూపం విద్యుద్గణోపమమ్. 74

ప్ర.అ. మానమ్ = నిజముగా, కాఞ్చనపృష్ఠస్య = బంగారు పృష్ఠభాగము గలది, రణే = యుద్ధమునందు, మయా = నాచేత, వికృష్టస్య = లాగబడినది అయిన, చాపస్య = ధనస్సుయొక్క, విద్యుద్గణోపమమ్ = మెరపుల గుంపుతో సమానమైన, రూపమ్ = రూపమును, ద్రష్టుమ్ = చూచుటకు, ఇచ్ఛసి = కోరుచున్నావు.

తా. "యుద్ధములో బంగారు పైభాగము గల ధనస్సును నేను లాగుచుండగా మెరపుల సముదాయము వంటి దాని రూపమును చూడగోరుచున్నావు; నిజము!"

మూ. ఘోరం జ్యాతలనిర్ఘోషం క్రుద్ధస్య మమ సంయుగే,
నిర్ఘోషమివ వజ్రస్య పునః సంశ్రోతుమిచ్ఛసి. 75

ప్ర. అ. సంయుగే = యుద్ధమునందు, క్రుద్ధస్య = కోపించిన, మమ = నాయొక్క, వజ్రస్య = వజ్రముయొక్క, నిర్ఘోషమివ = ధ్వని వలె ఉన్న, ఘోరమ్ = భయంకరమైన, జ్యాతలనిర్ఘోషమ్ = నారియొక్క ధ్వనిని, పునః =మరల, సంశ్రోతుమ్ = వినుటకు, ఇచ్ఛసి = కోరుచున్నావు.

తా. "నేను యుద్ధములో కోపించి భయంకరమైన నారి చరచుచు టంకారధ్వని చేయగా వజ్రధ్వనివంటి ఆ భయంకరమైన ధ్వనిని మరల వినవలె నని కోరుచున్నావు." 75

మూ. కామమేవంగతేఽప్యస్య పరిజ్ఞాతే పరాక్రమే,
త్వత్సహాయస్య మే వీర న చిన్తా ప్యాన్నృపాత్మజ. 76

ప్ర. అ. వీర =వీరుడా! నృపాత్మజ =రాజకుమారా! అస్య = ఈతని యొక్క, పరిజ్ఞాతే = తెలియబడిన, పరాక్రమే = పరాక్రమము, కామమ్ ఏవం గతేఽపి = ఇట్లయినను, త్వత్సహాయస్య = నీవు సహాయుడవుగా గల, మే =నాకు, చిన్తా = విచారము, న స్యాత్ = కలగదు.

తా. వీరుడవైన లక్ష్మణా! మనకు తెలిసిన ఈ సుగ్రీవుడు మనకు ఉపయోగించకుండగా ఇట్లు అయిపోయిన అయిపోవుగాక; నీవు సహాయుడవుగా ఉన్నంతవరకు నాకేమీ విచారము లేదు. 76

మూ. యదర్థమయమారమ్భః కృతః పరపురంజయ,
సమయం వాభిజానాతి కృతార్థః ప్లవగేశ్వరః. 77

ప్ర. అ. పరపురంజయ = శత్రుపురములను జయించువాడా! యదర్థమ్ = దేని నిమిత్తమై, అయమ్ = ఈ, ఆరమ్భః = ప్రయత్నము, కృతః = చేయబడినదో, సమయమ్ = దాని సమయమును, కృతార్థః = చేయబడిన తన కార్యము గల, ప్లవగేశ్వరః = సుగ్రీవుడు, నాభిజానాతి = గుర్తించుట లేదు.

తా. శత్రువుల పురములను జయించు ఓ! లక్ష్మణా! తన పని పూర్తిచేసికొనిన సుగ్రీవుడు ఈ ప్రయత్న మంతా దేని నిమిత్తమై చేయబడినదో దానికి తగిన సమయము వచ్చినను గుర్తించకున్నాడు. 77

మూ. వర్షాసమయకాలం తు ప్రతిజ్ఞాయ హరీశ్వరః,
వ్యతీతాంశ్చతురో మాసాన్ విహరన్నావబుధ్యతే. 78

ప్ర. అ. హరీశ్వరః = సుగ్రీవుడు, వర్షాసమయకాలమ్ = వర్షముల సమయ మను కాలమును, ప్రతిజ్ఞాయ = ప్రతిజ్ఞ చేసి, విహరన్ = విహరించుచు, వ్యతీతాన్ = గడచిపోయిన, చతురః = నాలుగు, మాసాన్ = మాసములను, నావబుధ్యతే = తెలిసికొనుటలేదు.

తా. వర్షకాలమును నిరీక్షించవలసిన కాలముగా ప్రతిజ్ఞ చేసిన సుగ్రీవుడు, సుఖముగా విహరించుచు, నాలుగు మాసములు గడచిపోయిన విషయమును గుర్తించుటలేదు. 78

మూ. సామాత్యపరిషత్ క్రీడన్ పానమేవోపసేవతే,
శోకదీనేషు వాస్మాసు సుగ్రీవః కురుతే దయామ్. 79

ప్ర. అ. సుగ్రీవః = సుగ్రీవుడు, సామాత్యపరిషత్ = అమాత్యపరిషత్తుతో కూడినవాడై, క్రీడన్ = క్రీడించుచు, పానమేవ = పానమునే, ఉపసేవతే= సేవించుచున్నాడు. శోకదీనేషు =శోకముచేత దీనులమైన, అస్మాసు = మనయందు, దయామ్ = దయను, న కురుతే =చేయుటలేదు.

తా. సుగ్రీవుడు అమాత్యపరిషత్తుతో కలిసి క్రీడించుచు మద్యపానము చేయుచున్నాడు. శోకముతో దీనులమైన మనపై దయ చూపుటలేదు. 79

మూ. ఉచ్యతాం గచ్ఛ సుగ్రీవస్త్వయా వీర మహాబల,
మమ రోషస్య యద్రూపం బ్రూయాశ్చైవమిదం వచః. 80

ప్ర. అ. మహాబల = గొప్ప బలము గల , వీర =వీరుడా! గచ్ఛ = వెళ్లుము. త్వయా = నీచేత, సుగ్రీవః =సుగ్రీవుడు, మమ: = నాయొక్క, రోషస్య = కోపముయొక్క, యత్ = ఏ, రూపమ్ =రూప ముండునో దానిని, ఉచ్యతామ్ = చెప్పబడుగాక. ఏనమ్ = వీనిని గూర్చి, ఇదమ్ = ఈ, వచః = వచనమును, బ్రూయాశ్చ = చెప్పుము.

తా. మహాబలుడవైన ఓ! వీరుడా! నీవు వెళ్లి నాకు కోపము వచ్చినచో ఎట్లుండునో సుగ్రీవునికి తెలిపి ఆతనికి ఈ మాట కూడ చెప్పుము. 80

మూ. న చ సంకుచితః పన్థా యేన వాలీ హతో గతః,
సమయే తిష్ఠ సుగ్రీవ మా వాలిపథమన్వగాః. 81

ప్ర. అ. సుగ్రీవ=సుగ్రీవుడా! సమయే=ఒడంబడికయందు, తిష్ఠ= ఉండుము. హతః=చంపబడిన, వాలీ=వాలి, యేన=ఏమార్గముచేత, గతః=వెళ్లినాడో, పన్థాః=ఆ మార్గము, న చ సంకుచితః= మూసివేయబడలేదు. వాలిపథమ్=వాలిమార్గమును, మా అన్వగాః= అనుసరించకుము.

తా. "సుగ్రీవా! మాటమీద నిలబడుము. నేను చంపిన వాలి వెళ్లిన మార్గము మూసివేయలేదు. వాలి వెళ్లిన మార్గమున వెళ్లకుము." 81

మూ. ఏక ఏవ రణే వాలీ శరేణ నిహతో మయా,
త్వాం తు సత్యాదతిక్రాన్తం హనిష్యామి సబాన్ధవమ్. 82

ప్ర. అ. మయా=నాచేత, రణే=యుద్ధమునందు, శరేణ=బాణముచేత, ఏకః=ఒక్క, వాలీ ఏవ=వాలిమాత్రమే, హతః=చంపబడినాడు. సత్యాత్=సత్య మునుండి, అతిక్రాన్తమ్=అతిక్రమించిన, త్వాం తు=నిన్నైతే, సబాన్ధవమ్=బంధు సహితముగా, హనిష్యామి=చంపగలను.

తా. "నేను యుద్ధములో బాణముతో ఒక్క వాలిని మాత్రమే చంపినాను. మాట తప్పిన నిన్ను మాత్రము బంధుసహితముగా చంపెదను."

మూ. తదేవం విహితే కార్యే యద్ధితం పురుషర్షభ,
తత్తద్బ్రూహి నరశ్రేష్ఠ త్వర కాలవ్యతిక్రమః. 83

ప్ర. అ. పురుషర్షభ=వృషభము వంటి పురుషుడా! నరశ్రేష్ఠ=నరులలో శ్రేష్ఠుడా! తత్=ఆ కారణమువలన, కార్యే=కార్యము, ఏవమ్=ఇట్లు, విహితే=ఉండగా, యత్=ఏది, హితమ్=హితమో, తత్ తత్=దాని నంతనూ, బ్రూహి=చెప్పుము. త్వర=తొందరపడుము. కాలవ్యతిక్రమః= కాలాతిక్రమము, (కాకుండుగాక).

తా. పురుషశ్రేష్ఠుడవైన లక్ష్మణా! మనకార్యము ఇట్టి స్థితిలో ఉన్నది గాన ఇపుడు ఏది మనకు హితమో ఆ విధముగా ఆతనితో అన్నీ చెప్పుము. ఆలస్యము కాకూడదు; తొందరపడుము. 83

మూ. కురుష్వ పత్యం మమ వానరేశ్వర
ప్రతిశ్రుతం ధర్మమవేక్ష్య శాశ్వతమ్,
మా వాలినం ప్రేత్య గతో యమక్షయం
త్వమద్య పశ్యేర్మమ చోదితః శరైః. 84

ప్ర. అ. వానరేశ్వర=వానరరాజా! శాశ్వతమ్=శాశ్వతమైన, ధర్మమ్=ధర్మమును, అవేక్ష్య=చూచి, మమ=నాకు, ప్రతిశ్రుతమ్= ప్రతిజ్ఞచేయబడిన పనిని, పత్యమ్=పత్యమైనదానినిగా, కురుష్వ=చేయుము. అద్య=ఇప్పుడు, త్వమ్=నీవు, మమ=నాయొక్క, శరైః= బాణములచేత, చోదితః=పంపబడినవాడవై, ప్రేత్య=మరణించి, యమక్షయమ్=యముని గృహమును, గతః=పొందినవాడవై, వాలినమ్=వాలిని, మా పశ్యేః=చూడకుందువుగాక.

తా. "సుగ్రీవుడా! శాశ్వతమైన ధర్మమును దృష్టిలో ఉంచుకొని, నాకు చేసిన ప్రతిజ్ఞను పత్యము చేయుము. నీ విప్పుడు నా బాణములచే కొట్టబడి, మరణించి, యమలోకము చేరి అక్కడ వాలిని చూడకుము." 84

మూ. స పూర్వజం తీవ్రవివృద్ధకోపం
లాలప్యమానం ప్రసమీక్ష్య దీనమ్,
చకార తీవ్రం మతిముగ్రతేజా
హరీశ్వరే మానవవంశవర్ధనః. 85

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కింధాకాణ్డే
త్రింశః సర్గః.

ప్ర.అ. మానవవంశవర్ధనః=మనువుయొక్క వంశమును వృద్ధి పొందించిన, ఉగ్రతేజాః=ఉగ్రమైన తేజస్సు గల, సః=ఆ లక్ష్మణుడు, తీవ్రవివృద్ధకోపమ్= తీవ్రముగా వృద్ధిపొందిన కోపము గల, దీనమ్=దీనముగా, లాలప్యమానమ్= మాటలాడుచున్న, పూర్వజమ్=అన్నను, ప్రసమీక్ష్య=చూచి, హరీశ్వరే= సుగ్రీవుని విషయమునందు, తీవ్రమ్=తీవ్రమైన, మతిమ్=బుద్ధిని, చకార= చేసెను.

తా. మనువంశమును ఉద్ధరించువాడు, భయంకరమైన తేజస్సు కలవాడు అయిన ఆ లక్ష్మణుడు, తీవ్రముగా పెరిగి పోయిన కోపముతో దీనముగా మాటలాడుచున్న అన్నగారిని చూచి సుగ్రీవుని విషయమునందు తీవ్రమైన ఆలోచన చేసెను. 85

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో ముప్పదవ సర్గ సమాప్తము.

అథ ఏకత్రింశః సర్గః

(సుగ్రీవునిపై లక్ష్మణునకు కలిగిన కోపమును రాముడు శాంతింపచేయుట, లక్ష్మణుడు కిష్కింధాద్వారము సమీపించి అంగదుని సుగ్రీవుని వద్దకు పంపుట; వానరులు భయము చెందుట; ప్లక్షుడు, ప్రభావుడు సుగ్రీవునకు కర్తవ్యమును ఉపదేశించుట)

మూ. స కామినం దీనమదీనసత్త్వం
శోకాభిపన్నం సముదీర్ణకోపమ్,
నరేన్ద్రసూనుర్నరదేవపుత్రం
రామానుజః పూర్వజమిత్యువాచ. 1

ప్ర.అ. నరేన్ద్రసూనుః=రాజకుమారుడైన, సః=ఆ, రామానుజః= లక్ష్మణుడు, కామినమ్=కామముతో కూడినవాడు, దీనమ్=దీనుడు, అదీనసత్త్వమ్=దీనముకాని బలముగలవాడు, శోకాభిపన్నమ్=శోకముచేత పొందబడినవాడు, సముదీర్ణకోపమ్=అత్యధికమైన కోపము గలవాడు, నరదేవపుత్రమ్=దశరథకుమారుడు అయిన, అగ్రజమ్=అన్నగారిని గూర్చి, ఇతి=ఇట్లు, ఉవాచ=పలికెను.

తా. రాజకుమారుడైన లక్ష్మణుడు సీతావియోగముతో బాధపడుచున్న వాడు, దీనుడు, గొప్ప బలము గలవాడు, దుఃఖాక్రాంతుడు, అత్యధికమైన కోపము గలవాడు, దశరథపుత్రుడు అయిన అన్నగారితో ఇట్లు పలికెను. 1

మూ. న వానరః స్థాస్యతి సాధువృత్తే
న మన్యతే కర్మఫలానుషఙ్గాన్,
న భోక్ష్యతే వానరరాజలక్ష్మీం
తథా హి నాభిక్రమతేఽస్య బుద్ధిః. 2

ప్ర.అ. వానరః=వానరుడు, సాధువృత్తే=సత్పురుషుల వృత్తమునందు, న స్థాస్యతి=ఉండడు. కర్మఫలానుషఙ్గాన్=కర్మఫలముల సంబంధములను, న మన్యతే=తెలుసుకొనడు. వానరరాజ్యలక్ష్మీమ్=వానరుల రాజ్యలక్ష్మిని, న భోక్ష్యతే=అనుభవింపడు. తథా హి=యుక్తమేకదా! అస్య=వీనియొక్క, బుద్ధిః=బుద్ధి, నాభిక్రమతే=ముందుకు ప్రవర్తించుటలేదు.

తా. వానరుడైన ఈ సుగ్రీవుడు సత్పురుషులు అవలంబించు మార్గమున ప్రవర్తించడు. కర్మలవలన కలుగు ఫలములను గూర్చి తెలుసుకొనుట లేదు. వానరుల రాజ్యలక్ష్మిని ఇటుపై అనుభవించడు. అందుచేతనే వీనికి ముందు

చూపు మందగించినది. 2

మూ. మతిక్షయాద్గ్రామ్యసుఖేషు సక్త
స్తవ ప్రసాదాప్రతికారబుద్ధిః,
హతోఽగ్రజం పశ్యతు వీర వాలినం
వ రాజ్యమేవం విగుణస్య దేయమ్. 3

ప్ర.అ. వీర=ఓ వీరుడా! తవ=నీయొక్క, ప్రసాదాప్రతికారబుద్ధిః= అనుగ్రహమునకు ప్రత్యుపకారము చేయని బుద్ధి కలవాడై, మతిక్షయాత్= బుద్ధియొక్క క్షయమువలన, గ్రామ్యసుఖేషు=స్త్రీసుఖములయందు, సక్తః= ఆసక్తుడైన ఇతడు, హతః=చంపబడినవాడై, అగ్రజమ్=అన్న యైన, వాలినమ్=వాలిని పశ్యతు=చూచుగాక! ఏవమ్=ఇట్లు, విగుణస్య= చెడ్డ గుణము కలవానికి, రాజ్యమ్ రాజ్యము, వ దేయమ్=ఇవ్వదగినది కాదు.

తా. ఓ వీరుడా! నీవు చూపిన అనుగ్రహమునకు ప్రత్యుపకారము చేయవలయుననను ఆలోచన లేక క్షీణించిన బుద్ధి కలవాడై స్త్రీసుఖములలో ఆసక్తుడైన ఈ సుగ్రీవుడు చంపబడి అన్నగారైన వాలిని చూచుగాక! ఇట్టి చెడ్డవానికి రాజ్యమును ఇవ్వకూడదు. 3

మూ. వ ధారయే కోపముదీర్ణవేగం
నిహన్మి సుగ్రీవమసత్యమద్య,
హరిప్రవీరైః సహ వాలిపుత్రో
నరేన్ద్రపుత్ర్యా విచయం కరోతు. 4

ప్ర.అ. ఉదీర్ణవేగమ్=అధికమైన వేగము గల,కోపమ్=కోపమును, వ ధారయే=నిగ్రహించను. అద్య=ఇప్పుడే, అసత్యమ్=అసత్యవాది అయిన, సుగ్రీవమ్=సుగ్రీవుని, నిహన్మి=చంపెదను. వాలిపుత్రః=అంగదుడు, హరిప్రవీరైః సహ=వానరవీరులతో కూడ, నరేన్ద్రపుత్ర్యాః=రాజకుమారియైన సీతయొక్క, విచయమ్=అన్వేషణమును, కరోతు=చేయుగాక!

తా. తీవ్రమైన వేగము గల నా కోపమును అణచుకొనజాలను. అసత్యవాదియైన సుగ్రీవుని ఇపుడే చంపివేసెదను. వాలి పుత్రుడైన అంగదుడు వానరవీరులతో కూడి సీతను అన్వేషించుగాక! 4

మూ. తమాత్తబాణాసనముత్పతన్తం
నివేదితార్థం రణచణ్డకోపమ్,
ఉవాచ రామః పరవీరహన్తా
స్వవేక్షితం సానునయం చ వాక్యమ్. 5

ప్ర.అ. పరవీరహన్తా=శత్రువీరులను సంహరించు, రామః=రాముడు,

నివేదితార్థమ్=తెలుపబడిన విషయము కలవాడు, రణచణ్డకోపమ్= యుద్ధమునందు తీవ్రమైన కోపము కలవాడు, ఆత్తబాణాసనమ్= గ్రహింపబడిన ధనస్సు కలవాడు అయిన, ఉత్పతన్తమ్=తొందరగా లేచుచున్న, తమ్=ఆ లక్ష్మణుని గూర్చి, సువేక్షితమ్=బాగా ఆలోచించబడినది, సానునయం చ=అనునయముతో కూడినది అయిన, వాక్యమ్=వాక్యమును, ఉవాచ= పలికెను.

తా.శత్రువీరులను సంహరించు రాముడు, యుద్ధములో తీవ్రమైన కోపము గల ఆ లక్ష్మణుడు చెప్పదలచిన మాటలు చెప్పి, ధనస్సు ధరించి శీఘ్రముగా లేచుండగా, ఆతనితో అనునయపూర్వకముగా బాగా ఆలోచించిన వాక్యమును పలికెను. 5

మూ. న హి వై త్వద్విధో లోకే పాపమేవం సమాచరేత్,
కోపమార్యేణ యో హన్తి స వీరః పురుషోత్తమః. 6

ప్ర.అ. త్వద్విధః=నీవంటివాడు, లోకే=లోకమునందు, ఏవమ్=ఇట్లు పాపమ్=పాపమును, న సమాచరేత్=ఆచరించడు. యః=ఎవడు, ఆర్యేణ=పూజ్యమైన వివేకముచేత, కోపమ్=కోపమును, హన్తి= అణచుకొనునో, సః వీరః=ఆ వీరుడు, పురుషోత్తమః=పురుషశ్రేష్ఠుడు.

తా. లోకములో నీవంటివాడు ఇట్టి పాపమును చేయకూడదు. కోపమును వివేకముచేత అణచుకొన్న వీరుడే పురుషులలో శ్రేష్ఠుడు. 6

మూ. వేదమత్ర త్వయా గ్రాహ్యం సాధువృత్తేన లక్ష్మణ!
తాం ప్రీతిమనువర్తస్వ పూర్వవృత్తం చ సఙ్గతమ్. 7

ప్ర.అ. లక్ష్మణ!= ఓ లక్ష్మణా! సాధువృత్తేన=మంచి నడవడిక గల, త్వయా= నీచేత, అత్ర=ఈ విషయమున, ఇదమ్=ఇది, న గ్రాహ్యమ్=గ్రహింపదగినది కాదు. తామ్=ఆ, ప్రీతిమ్=ప్రేమను, పూర్వవృత్తమ్=పూర్వమునందు జరిగిన, సఙ్గతం చ=సంబంధమును, అనువర్తస్వ=అనువర్తించుము.

తా. లక్ష్మణా! మంచి నడవడిక గల నీవు ఇపుడు ఆ పాపమును చేయకూడదు. సుగ్రీవునితో పూర్వము మనకు ఏర్పడిన సంబంధమును, స్నేహమును అనుసరించి ప్రవర్తించుము. 7

మూ. సామోపహితయా వాచా రూక్షాణి పరివర్జయన్,
వక్తుమర్హసి సుగ్రీవం వ్యతీతం కాలపర్యయే. 8

ప్ర.అ. కాలపర్యయే=కాలము గడచిపోయిన దగుచుండగా, వ్యతీతమ్= తన మాట తప్పిన, సుగ్రీవమ్=సుగ్రీవుని గూర్చి, రూక్షాణి= పరుషవాక్కులను, పరివర్జయన్=విడచుచు, సామోపహితయా= సామముతో కూడిన, వాచా=వాక్కుతో, వక్తుమ్=చెప్పుటకు, అర్హసి=తగియున్నావు.

తా. కాలము గడచిపోగా, ఆడిన మాట తప్పిన ఆ సుగ్రీవునితో పరుషమైన మాటలు పరిహరించి సామముతో కూడిన మాటను పలుకవలయును.

మూ. సోఽగ్రజేనామశిష్టార్థో యథావత్పురుషర్షభః,
ప్రవివేశ పురీం వీరో లక్ష్మణః పరవీరహా! 9

ప్ర.అ. అగ్రజేన=అన్నగారిచేత, యథావత్=తగువిధముగా, అనుశిష్టార్థః =బోధింపబడిన విషయము గల, పురుషర్షభః= పురుషశ్రేష్ఠుడైన, పరవీరహా=శత్రువీరులను సంహరించు, వీరః= వీరుడైన, సః లక్ష్మణః=ఆ లక్ష్మణుడు, పురీమ్=కిష్కింధను, ప్రవివేశ=ప్రవేశించెను.

తా. ఈ విధముగా అన్నగారిచే తగు విధముగా బోధింపబడి, పురుషశ్రేష్ఠుడు, శత్రువీరులను సంహరించువాడు, వీరుడు అయిన ఆ లక్ష్మణుడు కిష్కింధలో ప్రవేశించెను. 9

మూ. తతః శుభమతిః ప్రాజ్ఞో భ్రాతుః ప్రియహితే రతః,
లక్ష్మణః ప్రతిసంరబ్ధో జగామ భవనం కపేః. 10
శక్రబాణాసనప్రఖ్యం ధనుః కాలాన్తకోపమః,
ప్రగృహ్య గిరిశృఙ్గాభం మన్దరః సానుమానివ. 11

ప్ర.అ. తతః=అటుపిమ్మట, శుభమతిః=శుభమైన బుద్ధి కలవాడు, ప్రాజ్ఞః=ఉత్తమబుద్ధిమంతుడు, భ్రాతుః=సోదరునియొక్క, ప్రియహితే= ప్రియమునందు, హితమునందు, రతః=ఆసక్తి కలవాడు, ప్రతిసంరబ్ధః=తొందరతో కూడినవాడు, కాలాన్తకోపమః= ప్రళయకాలమునందలి యమునితో సమానుడు అయిన, లక్ష్మణః= లక్ష్మణుడు, శక్రబాణాసనప్రఖ్యమ్=ఇంద్రధనస్సుతో సమానమైన, గిరిశృఙ్గాభమ్=పర్వతశిఖరము వంటి కాంతి గల, ధనుః=ధనుస్సును, ప్రగృహ్య=గ్రహించి, మన్దరః=మందర మనే, సానుమానివ= పర్వతము వలె, కపేః=సుగ్రీవునియొక్క, భవనమ్=గృహమును గూర్చి, జగామ=వెళ్లెను.

తా. పిమ్మట శుభమైన బుద్ధి, సామర్థ్యము గలవాడు, అన్నగారి ప్రియమునందు హితమునందు ఆసక్తి కలవాడు అయిన తొందరపడుచున్న లక్ష్మణుడు సుగ్రీవుని గృహమునకు వెళ్లెను. ప్రళయకాలమునందలి యమునితో సమానుడైన అతడు ఇంద్రధనస్సు వలె, పర్వతశిఖరము వలె నున్న ధనుస్సును చేత ధరించి మందరపర్వతము వలె నుండెను. 10,11

మూ. యథోక్తకారీ వచనముత్తరం చైవ సోత్తరమ్,
బృహస్పతిసమో బుద్ధ్యా మత్వా రామానుజస్తదా. 12
కామక్రోధసముత్థేన భ్రాతుః క్రోధాగ్నినా వృతః,
ప్రభఞ్జన ఇవాప్రీతః ప్రయయౌ లక్ష్మణస్తతః. 13

ప్ర.అ. తతః=అటు పిమ్మట, యథోక్తకారీ= రాముడు చెప్పినట్లుగా చేయువాడు, రామానుజః=రాముని తమ్ముడు, భ్రాతుః=సోదరునియొక్క, కామ క్రోధసముత్థేన=కామముచేత, క్రోధముచేత పుట్టిన; క్రోధాగ్నినా=కోపాగ్నిచేత, వృతః= ఆవరింపబడినవాడు, అప్రీతః=సంతోషము లేనివాడు, బుద్ధ్యా= బుద్ధి చేత, బృహస్పతిసమః=బృహస్పతితో సమానుడు అయిన, లక్ష్మణః=లక్ష్మణుడు, సోత్తరమ్=ప్రత్యుత్తరముతో కూడిన, ఉత్తరం వచనమ్=ఉత్తరమైన వాక్యమును, మత్వా=ఆలోచించుకొని, తదా=అప్పుడు, ప్రభఞ్జన ఇవ=వాయువు వలె, ప్రయయౌ= వెళ్ళెను.

తా. రాముడు చెప్పిన విధముగా కార్యములు చేయు బృహస్పతి సమానమైన బుద్ధిగల లక్ష్మణుడు తన మాటలకు సుగ్రీవుడు చెప్పబోవు ఉత్తరమును, దానికి తాను చెప్పవలసిన ప్రత్యుత్తరమును బాగుగా ఆలోచించుకొనెను. సోదరుని కామమును క్రోధమును చూచుటచే ఆతని క్రోధాగ్ని ప్రజ్వరిల్లెను. అట్టి లక్ష్మణుడు వాయువు వలె శీఘ్రముగా వెళ్లెను. 12,13

మూ. పాలతాలాశ్వకర్ణాంశ్చ తరసా పాతయన్బలాత్,
పర్యస్యన్గిరికూటాని ద్రుమానన్యాంశ్చ వేగితః. 14
శిలాశ్చ శకలీకుర్వన్ పద్భ్యాం గజ ఇవాశుగః,
దూరామేకపదీం త్యక్త్వా యయౌ కార్యవశాద్ద్రుతమ్. 15

ప్ర.అ.ఆశుగః=శీఘ్రముగా వెళ్లు, గజ ఇవ=ఏనుగ వలె, వేగితః=వేగము కలవాడై, తరసా=బలముచేత, సాలతాలాశ్వకర్ణాంశ్చ =సాలవృక్షములను, తాలవృ క్షములను, అశ్వకర్ణ వృక్షములను, పాతయన్=పడవేయుచు, అన్యాన్=ఇతరమైన, ద్రుమాంశ్చ= వృక్షములను, గిరికూటాని=పర్వతముల శిఖరములను, బలాత్= బల ముచలన, పర్యస్యన్=క్రింద పడవేయుచు, పద్భ్యామ్= పాదములచేత, శిలాః=రాళ్లను, శకలీకుర్వన్=ముక్కలు చేయుచు, దూరామ్=దూరమైన, ఏకపదీమ్=కాలిబాటను, త్యక్త్వా=విడిచి, కార్యవశాత్=కార్యవశముచలన, ద్రుతమ్=శీఘ్రముగా, యయౌ= వెళ్లెను.

తా. ఆ లక్ష్మణుడు శీఘ్రముగా నడచుచున్న ఏనుగు వలె వేగవంతుడై సాల- తాల-అశ్వకర్ణవృక్షములను బలముచేత క్రింద పడగొట్టుచు, పర్వతశిఖరములను, ఇతరవృక్షములను కూడ ఇటు అటు విసిరివేయుచు పాదములచేత రాళ్లను నలుగకొట్టుచు పనితొందరవలన దూరముగా నున్న కాలిబాటమీద గాక దగ్గరగా నున్న మరొక మార్గమున శీఘ్రముగా వెళ్లెను.

మూ. తామపశ్యద్బలాకీర్ణాం హరిరాజమహాపురీమ్,
దుర్గామిక్ష్వాకుశార్దూలః కిష్కింధాం గిరిసఙ్కటే. 16

ప్ర.అ. ఇక్ష్వాకుశార్దూలః=ఇక్ష్వాకువంశీయులలో శ్రేష్ఠుడైన ఆ లక్ష్మ

ణుడు, గిరిపజ్క్తే=పర్వతముల మధ్యయందు, బలాకీర్ణామ్= సేనలచేత వ్యాప్తము, దుర్గామ్=ప్రవేశింప శక్యముగానిది, హరిరాజమహాపురీమ్ =వానరరాజైన సుగ్రీవుని ప్రధానపురము అయిన, తామ్=ఆ, కిష్కిన్ధామ్ =కిష్కింధను, అపశ్యత్=చూచెను.

తా. లక్ష్మణుడు సుగ్రీవుని రాజధానియైన కిష్కింధను చూచెను. పర్వతముల మధ్య ఉన్న ప్రవేశింపశక్యము గాని ఆ నగరము సేనలతో నిండి యుండెను. 16

మూ. రోషాత్ప్రస్ఫురమాణోష్ఠః సుగ్రీవం ప్రతి లక్ష్మణః,
దదర్శ వానరాన్ భీమాన్ కిష్కిన్ధాయా బహిశ్చరాన్. 17

ప్ర.అ. సుగ్రీవమ్ ప్రతి=సుగ్రీవుని గూర్చి, రోషాత్=కోపమువలన, ప్రస్ఫుర మాణోష్ఠః=కదలుచున్న పెదవులు గల, లక్ష్మణః=లక్ష్మణుడు, కిష్కిన్ధాయాః=కిష్కి న్ధయొక్క, బహిశ్చరాన్=వెలుపల సంచరించుచున్న, భీమాన్=భయంకరులైన, వానరాన్=వానరులను, దదర్శ=చూచెను.

తా. సుగ్రీవుని మీద కోపముతో పెదవులు వణకుచున్న ఆ లక్ష్మణుడు కిష్కింధ వెలుపల సంచరించుచున్న భయంకరులైన వానరులను చూచెను. 17

మూ. తం దృష్ట్వా వానరాః సర్వే లక్ష్మణం పురుషర్షభమ్,
శైలశృఙ్గాణి శతశః ప్రవృద్ధాంశ్చ మహీరుహాన్,
జగృహుః కుఞ్జరప్రఖ్యా వానరాః పర్వతాన్తరే. 18

ప్ర.అ. పర్వతాన్తరే=పర్వతముల మధ్యయం దున్న, కుఞ్జరప్రఖ్యాః=ఏనుగులతో సమానులైన, సర్వే=సమస్తమైన, వానరాః=వానరులు, పురుషర్షభమ్=పురుషశ్రేష్ఠ మైన, తం లక్ష్మణమ్=ఆ లక్ష్మణుని, దృష్ట్వా=చూచి, శతశః= వందలకొలది, శైలశృఙ్గాణి=పర్వతశిఖరములను, ప్రవృద్ధాన్=బాగా పెరిగిన, మహీరుహాన్ చ=వృక్షములను, జగృహుః=గ్రహించిరి.

తా. పర్వతమధ్యమునం దున్న ఏనుగుల వంటి ఆ వానరులు అందరు పురుషశ్రేష్ఠుడైన ఆ లక్ష్మణుని చూచి వందలకొలది పర్వతముల శిఖరములను పెద్ద వృక్షములను గ్రహించిరి. 18

మూ. తాన్గృహీతప్రహరణాన్ పర్వాన్ దృష్ట్వా తు లక్ష్మణః, 19
బభూవ ద్విగుణం క్రుద్ధో బహ్వీన్ధన ఇవానలః.

ప్ర.అ. లక్ష్మణః=లక్ష్మణుడు, గృహీతప్రహరణాన్=గ్రహింపబడిన ఆయుధ ములు గల, తాన్=వారిని, పర్వాన్=అందరిని, దృష్ట్వా= చూచి, బహ్వీన్ధనః=అధికమైన కట్టెలు గల, అనలః ఇవ=అగ్ని వలె, ద్విగుణమ్=రెట్టింపు, క్రుద్ధః బభూవ=కోపించెను.

తా. ఆయుధములు ధరించిన ఆ వానరులందరిని చూచి లక్ష్మణుడు

అనేకములైన కట్టెలు చేర్చిన అగ్ని వలె రెట్టింపు కోపమును వహించెను. 19

మూ. తం తే భయపరీతాఙ్గాః క్రుద్ధం దృష్ట్వా ప్లవఙ్గమాః, 20
కాలమృత్యుయుగాన్తాభం శతశో విద్రుతా దిశః.

ప్ర.అ. శతశః=వందలకొలది ఉన్న, తే=ఆ, ప్లవఙ్గమాః= వానరులు, క్రుద్ధమ్=కోపముతో ఉన్న, కాలమృత్యుయుగాన్తాభమ్= ప్రళయకాలమృత్యువు వంటి ప్రళయకాలము వంటి కాంతి గల, తమ్=ఆ లక్ష్మణుని, దృష్ట్వా=చూచి, భయపరీతాఙ్గాః=భయముతో కూడిన శరీరములు కలవారై, దిశః=దిక్కులను గూర్చి, విద్రుతాః = పారిపోయినారు.

తా. ఆ వానరులు ప్రళయకాలము వలె, ప్రళయకాలమృత్యుదేవత వలె, భయంకరుడుగా ఉన్న, కోపముతో కూడిన ఆ లక్ష్మణుని చూచి భయభ్రాంతులై వందలకొలది గుంపులు గుంపులుగా చేరి దిక్కులకు పారిపోయిరి. 20

మూ. తతః సుగ్రీవభవనం ప్రవిశ్య హరిపుఙ్గవాః, 21
క్రోధమాగమనం చైవ లక్ష్మణస్య న్యవేదయన్.

ప్ర.అ. తతః=అటు పిమ్మట, హరిపుఙ్గవాః=వానరశ్రేష్ఠులు, సుగ్రీవభవనమ్=సుగ్రీవుని గృహమును, ప్రవిశ్య=ప్రవేశించి, లక్ష్మణస్య=లక్ష్మణునియొక్క, ఆగమనమ్=రాకను, క్రోధం చైవ= కోపమును, న్యవేదయన్=తెలిపిరి.

తా. పిమ్మట వానరశ్రేష్ఠులు సుగ్రీవుని భవనమునకు వెళ్లి లక్ష్మణుడు వచ్చినట్లు, ఆతడు కోపముతో ఉన్నట్లు తెలిపిరి. 21

మూ. తారయా సహితః కామీ సక్తః కపివృషో రహః, 22
న తేషాం కపిసింహానాం శుశ్రావ వచనం తదా.

ప్ర.అ. తదా=అపుడు, కామీ=కాముకుడు, తారయా= తారతో, సహితః=కూడినవాడు, రహః =రహస్యమునందు, సక్తః= కామాసక్తుడు అయిన, కపివృషః =ఆ వానరశ్రేష్ఠుడు, తేషామ్=ఆ, కపిసింహానామ్=వానరశ్రేష్ఠుల, వచనమ్=వచనమును, న శుశ్రావ=వినలేదు.

తా. అపుడు తారతో కూడి రహస్యమునందు కామాసక్తుడైన, కాముకుడైన, ఆ సుగ్రీవునకు ఆ వానరశ్రేష్ఠులు చెప్పిన మాటలు వినబడలేదు.

మూ. తతః సచివసన్దిష్టా హరయో రోమహర్షణాః, 23
గిరికుఞ్జరమేఘాభా నగరాన్నిర్యయుస్తదా.

ప్ర.అ. తతః=అటు పిమ్మట, రోమహర్షణాః=రోమాంచము కలిగించేవారు, గిరికుఞ్జరమేఘాభాః=పర్వతముల వంటి, ఏనుగుల వంటి, మేఘముల వంటి కాంతి గలవారు అయిన, హరయః=వానరులు, సచివసన్దిష్టాః=మంత్రులచేత ఆజ్ఞా

పించబడినవారై, తదా=అపుడు, నగరాత్=నగరమునుండి, నిర్యయుఃబయటకు వచ్చిరి.

తా. పిమ్మట మంత్రుల ఆజ్ఞను అనుసరించి పర్వతముల వలె ఏనుగుల వలె, మేఘములవలె ఉన్న వానరులు నగరమునుండి బయటకు వచ్చిరి. 23

మూ. నఖదంష్ట్రాయుధాఃపర్వే వీరా వికృతదర్శనాఃపర్వే శార్దూలదంష్ట్రాశ్చ పర్వే చ వికృతాననాఃపర్వే 24

ప్ర.అ. వీరాఃవీరులైన, నఖదంష్ట్రాయుధాఃగోళ్లు, కోరలు ఆయుధములుగా గల, పర్వేవారందరు, వికృతదర్శనాఃవికారమైన దర్శనము గలవారు, పర్వేఅందరు, శార్దూలదంష్ట్రాశ్చపులుల వంటి కోరలు గలవారు, పర్వే చఅందరు, వికృతాననాఃవికారమైన ముఖము గలవారు.

తా. వీరులైన ఆ వానరులందరికి గోళ్లు, కోరలే ఆయుధములు. వారందరు చూచుటకు వికారముగా ఉండిరి. వాళ్ల కోరలు పులికోరల వలె ఉండెను. వాళ్ల ముఖములు వికారముగా ఉండెను. 24

మూ. దశనాగబలాఃకేచిత్ కేచిద్దశగుణోత్తరాఃకేచిన్నాగసహస్రస్య బభూవుస్తుల్యవర్చసఃపర్వే 25

ప్ర.అ. కేచిత్కొందరు, దశనాగబలాఃపది ఏనుగుల బలము కలవారు, కేచిత్కొందరు, దశగుణోత్తరాఃపది రెట్లకంటె ఎక్కువైన బలము కలవారు, కేచిత్కొందరు, నాగసహస్రస్యవేయి ఏనుగులయొక్క, తుల్యవర్చసఃసమానమైన తేజస్సు కలవారు, బభూవుఃఉండిరి.

తా. వారిలో కొందరు పది ఏనుగుల బలము గలవారు. కొందరు వంద ఏనుగులను మించిన బలము గలవారు. కొందరు వేయి ఏనుగులతో సమానమైన బలము గలవారు. 25

మూ. తతస్తైఃకపిభిర్వ్యాప్తాం ద్రుమహస్తైర్మహాబలైఃఅపశ్యల్లక్ష్మణఃక్రుద్ధఃకిష్కింధాం తాం దురాసదామ్. 26

ప్ర.అ. తతఃఅటు పిమ్మట, క్రుద్ధఃకోపించిన, లక్ష్మణఃలక్ష్మణుడు ద్రుమహస్తైఃవృక్షములు హస్తమునందు గల, మహాబలైఃగొప్ప బలము గల, తైఃకపిభిఃఆ వానరులచేత, వ్యాప్తామ్వ్యాప్తమైన, దురాసదామ్ఎదిరింప శక్యము గాని, తాం కిష్కింధామ్ఆ కిష్కింధను, అపశ్యత్చూచెను.

తా. కోపించిన లక్ష్మణుడు హస్తములలో వృక్షములను ధరించిన మహాబలవంతులైన వానరులచేత వ్యాప్తమై ఎదిరింప శక్యము గాని ఆ కిష్కింధను చూచెను. 26

మూ. తతస్తే హరయః సర్వే ప్రాకారపరిఖాన్తరాత్, 27
నిష్క్రిమ్యోదగ్రసత్త్వాస్తు తస్థురావిష్కృతం తదా.

ప్ర.అ. తతః=అటు పిమ్మట, ఉదగ్రసత్త్వాః=తీవ్రమైన బలము గల, సర్వే=సమస్తమైన, తే హరయః=ఆ వానరులు, ప్రాకారపరిఖాన్తరాత్=ప్రాకారము యొక్క పరిఖయొక్క మధ్యనుండి, నిష్క్రిమ్య=బయటకు వచ్చి, తదా= అపుడు, ఆవిష్కృతమ్ =పైకి కనబడునట్లుగా, తస్థుః=నిలిచిరి.

తా. అపుడు తీవ్రమైన పరాక్రమము గల ఆ వానరు లందరు ప్రాకారపరిఖల మధ్యభాగమునుండి బయటకు వచ్చి కనబడునట్లు నిలబడిరి.27

మూ. సుగ్రీవస్య ప్రమాదం చ పూర్వజస్యార్థమాత్మవాన్, 28
దృష్ట్వా క్రోధవశం వీరః పునరేవ జగామ సః.

ప్ర.అ. ఆత్మవాన్=బుద్ధిమంతుడైన, సః వీరః=ఆ వీరుడు, సుగ్రీవస్య= సుగ్రీవునియొక్క, ప్రమాదమ్=ఏమరుపాటును, పూర్వజస్య=అన్నగారియొక్క, అర్థమ్=కార్యమును, దృష్ట్వా=చూచి, పునరేవ=మరల, క్రోధవశమ్=క్రోధమునకు వశమును, జగామ=పొందెను.

తా. అన్నగారి కార్యమును, తన కర్తవ్యమును చేయుటలో సుగ్రీవుని ఏమరుపాటును గూర్చి ఆలోచించగానే బుద్ధిమంతుడైన, వీరుడైన లక్ష్మణునకు ఇంకను ఎక్కువగా కోపము వచ్చెను. 28

మూ. స దీర్ఘోష్ణమహోచ్ఛ్వాసః కోపసంరక్తలోచనః, 29
బభూవ నరశార్దూలః సధూమ ఇవ పావకః.

ప్ర.అ. దీర్ఘోష్ణమహోచ్ఛ్వాసః=దీర్ఘములు, ఉష్ణములు అయిన గొప్ప నిట్టూర్పులు గలవాడు, కోపసంరక్తలోచనః=కోపముచేత ఎఱ్ఱనైన నేత్రములు గలవాడు అయిన, నరశార్దూలః=నరశ్రేష్ఠుడైన, సః=ఆ లక్ష్మణుడు, సధూమః=ధూమముతో కూడిన, పావకః ఇవ=అగ్ని వలె, బభూవ=ఆయెను.

తా. దీర్ఘముగాను, వేడిగాను నిట్టూర్చుచు, కోపముచేత ఎఱ్ఱనైన నేత్రములతో పురుషశ్రేష్ఠుడైన ఆ లక్ష్మణుడు ధూమముతో కూడిన అగ్ని వలె ఉండెను. 29

మూ. బాణశల్యస్ఫురజ్జిహ్వః పాయకాసనభోగవాన్, 30
స్వతేజోవిషసఙ్ఘాతః పఞ్చాస్య ఇవ పన్నగః.

ప్ర.అ. బాణశల్యస్ఫురజ్జిహ్వాః=కదలుచున్న జిహ్వాల వంటి బాణముల శల్యములు కలవాడు, పాయకాసనభోగవాన్=పడగవంటి ధనస్సు గలవాడు, స్వతేజోవిషసఙ్ఘాతః= విషసముదాయము వంటి తన తేజస్సు గలవాడు అయిన అతడు, పఞ్చాస్యః=ఐదు ముఖములు గల, పన్నగః ఇవ=సర్పము వలె ఉండెను.

తా. ఆ లక్ష్మణుడు కదలుచున్న నాలుకల వంటి బాణశల్యములతో, పడగవంటి ధనస్సుతో, విషము వంటి తన తేజస్సుతో అయిదు ముఖముల పర్వము వలె నుండెను. 30

మూ. తం దీప్తమివ కాలాగ్నిం నాగేన్ద్రమివ కోపితమ్, 31
సమాపాద్యాఙ్గదస్త్రాసాద్విషాదమగమత్పరమ్.

ప్ర.అ. అఙ్గదః=అంగదుడు, దీప్తమ్=ప్రజ్వలించుచున్న, కాలాగ్నిమ్ ఇవ=ప్రళయకాలాగ్ని వలె, కోపితమ్=కోపింపచేయబడిన, నాగేన్ద్రమివ= గజేంద్రము వలె ఉన్న, తమ్=ఆ లక్ష్మణుని, సమాపాద్య=చేరి, త్రాసాత్= భయమువలన, పరమ్=అధికమైన, విషాదమ్=దుఃఖమును, అగమత్= పొందెను.

తా. ప్రజ్వలించుచున్న ప్రళయకాలాగ్ని వలె, కోపము కలిగించిన గజేంద్రము వలె ఉన్న ఆ లక్ష్మణుని చూడగానే అంగదుడు భయముతో చాల దిగులు చెందెను. 31

మూ. పోఽఙ్గదం రోషతామ్రాక్షః సన్దిదేశ మహాయశాః, 32
సుగ్రీవః కథ్యతాం వత్స! మమాగమనమిత్యుత.

ప్ర.అ. రోషతామ్రాక్షః=రోషముచేత ఎఱ్ఱనైన నేత్రములు గల, మహాయశాః= గొప్ప కీర్తి గల, సః=ఆ లక్ష్మణుడు, అఙ్గదమ్=అఙ్గదుని, వత్స!= నాయనా! సుగ్రీవః=సుగ్రీవుడు, మమ=నాయొక్క, ఆగమనమ్=రాకను గూర్చి, కథ్యతామ్=చెప్పబడుగాక! ఇతి ఉత=అని, సన్దిదేశ= కబురుపంపెను.

తా. రోషముచేత ఎఱ్ఱనైన నేత్రములు గల మహాయశశ్శాలి యైన ఆ లక్ష్మణుడు "నాయనా! నీవు వెళ్లి సుగ్రీవునకు నేను వచ్చినా నని చెప్పుము" అని అంగదునితో కబురు పంపెను. 32

మూ. ఏష రామానుజః ప్రాప్తస్త్వత్సకాశమరిన్దమ, 33
భ్రాతుర్వ్యసనసన్తప్తో ద్వారి తిష్ఠతి లక్ష్మణః.
తస్య వాక్యం యది రుచిః క్రియతాం సాధు వానర, 34
ఇత్యుక్త్వా శీఘ్రమాగచ్ఛ వత్స వాక్యమరిన్దమ.

ప్ర.అ. అరిన్దమ=శత్రుసంహారకుడవైన, వత్స!=ఓ! అంగదుడా! అరిన్దమ=ఓ! శత్రుసంహారకుడా! భ్రాతుః=సోదరునియొక్క, వ్యసనసంతప్తః= వ్యసనముచేత దుఃఖితుడైన, రామానుజః=రాముని తమ్ముడైన, ఏషః లక్ష్మణః=ఈ లక్ష్మణుడు, త్వత్సకాశమ్=నీ సమీపమును, ప్రాప్తః= వచ్చినవాడై, ద్వారి=ద్వారమునందు, తిష్ఠతి=నిలిచి ఉన్నాడు. వానర!=ఓ వానరుడా! రుచిః యది=ఇష్ట మున్నట్లే, తస్య=ఆతనియొక్క, వాక్యమ్= వాక్యము, సాధు=బాగుగా, క్రియతామ్=చేయబడు గాక. ఇతి=అని, ఉక్త్వా=పలికి, శీఘ్రమ్=శీఘ్రముగా, ఆగచ్ఛ=రమ్ము.

తా. "శత్రుసంహారకుడవైన ఓ అంగదా! నీవు సుగ్రీవునితో 'శత్రుసంహారకుడవైన ఓ వానరరాజా! సోదరునకు కలిగిన వ్యసనములను చూచి దుఃఖించుచున్న రాముని తమ్ముడైన లక్ష్మణుడు నీ దగ్గరకు వచ్చి ద్వారమునం దున్నాడు. నీకు ఇష్టమైనచో ఆతడు చెప్పినట్లు చేయుము' అని చెప్పి తొందరగా రమ్ము."

మూ. లక్ష్మణస్య వచః శ్రుత్వా శోకావిష్టోఽ జ్గదోఽబ్రవీత్,
పితుః సమీపమాగమ్య సౌమిత్రిరయమాగతః. 35

ప్ర.అ. లక్ష్మణస్య=లక్ష్మణునియొక్క, వచః=వాక్యమును, శ్రుత్వా= విని, శోకావిష్టః=శోకముతో కూడినవాడై, అజ్గదః=అంగదుడు, పితుః= తండ్రియొక్క, సమీపమ్=సమీపమును, ఆగమ్య=పొంది, అయమ్=ఈ, సౌమిత్రిః=లక్ష్మణుడు, ఆగతః=వచ్చినాడు అని, అబ్రవీత్=పలికెను.

తా. లక్ష్మణుని మాటలు విని అంగదుడు శోకాక్రాంతుడై పినతండ్రి దగ్గరకు వచ్చి ఈ లక్ష్మణుడు వచ్చి యున్నాడు అని చెప్పెను. 35

మూ. అథాజ్గదస్తస్య సుతీవ్రవాచా సమ్భ్రాన్తభావః పరదీనవక్త్రిః,
నిర్గత్య పూర్వం నృపతేస్తరస్వీ తతో రుమాయాశ్చరణౌ ववన్దే. 36

ప్ర.అ. అథ= అటు పిమ్మట, తరస్వీ = బలవంతుడైన, అజ్గదః = అంగదుడు, తస్య = ఆ లక్ష్మణునియొక్క, సుతీవ్రవాచా = చాల తీవ్రమైన వాక్యము చేత, సమ్భ్రాన్తభావః = కంగారు చెందిన మనస్సు కలవాడై, పరదీనవక్త్రిః = మిక్కిలి దీనమైన ముఖము కలవాడై, నిర్గత్య = వెళ్లి , పూర్వమ్ = ముందుగా, నృపతేః = రాజుయొక్క పాదములను, తతః = పిమ్మట, రుమాయాః = రుమయొక్క, చరణౌ= పాదములను, ववన్దే = నమస్కరించెను.

తా. పిమ్మట బలశాలియైన అంగదుడు చాల తీవ్రమైన ఆ లక్ష్మణుని మాటలు విని మనస్సులో భయపడుచు చాల దీనమైన ముఖము కలవాడై వెళ్లి ముందుగా సుగ్రీవుని పాదములకు, పిదప రుమ పాదములకు నమస్కరించెను.

మూ. పజ్గృహ్య పాదౌ పితురుగ్రతేజా
జగ్రాహ మాతుః పునరేవ పాదౌ,
పాదౌ రుమాయాశ్చ నిపీడయిత్వా
నివేదయామాస తతస్తదర్థమ్. 37

ప్ర.అ. ఉగ్రతేజాః = ఉగ్రమైన తేజస్సు గల అంగదుడు, పితుః = తండ్రియొక్క, పాదౌ = పాదములను, పజ్గృహ్య = పట్టుకొని, పునరేవ = పిదప, మాతుః = తల్లియొక్క, పాదౌ = పాదములను, జగ్రాహ = పట్టుకొనెను. రుమాయాః = రుమయొక్క, పాదౌ చ =పాదములను కూడ, నిపీడయిత్వా = పీడించి, తదర్థమ్ = ఆ విషయమును, తతః = అటు పిమ్మట, నివేదయామాస

= తెలిపెను.

తా. గొప్ప తేజస్సు గల అంగదుడు తండ్రికి, తల్లికి, రుమకు పాదాభివందనము చేసి పిదప లక్ష్మణుడు వచ్చి నట్లు చెప్పెను. 37

వి. లక్ష్మణుడు అంగదుని చేత కబురు పంపుట, ఆతడు సుగ్రీవునితో చెప్పుట వర్ణించు ఈ ఏడు శ్లోకములు (31-37) ప్రాచ్యప్రతిలో లేవు.

మూ. ప నిద్రామదసంవీతో వానరో న విబుద్ధవాన్,
బభూవ మదమత్తశ్చ మదనేన చ మోహితః. 38

ప్ర.అ. నిద్రామదసంవీతః =నిద్రతోను, మదముతోను కూడిన, సః వానరః = ఆ వానరుడు, న విబుద్ధవాన్= తెలుసుకొనలేదు. మదమత్తశ్చ = మద్యమదముచే మత్తుడైన అతడు, మదనేన చ =మన్మథునిచేత కూడ, మోహితః = మోహింపబడినవాడు, బభూవ = ఆయెను.

తా. నిద్రామదములతో కూడిన ఆ సుగ్రీవుడు తెలుసుకొనలేదు. మద్యమదముచేత మత్తుడైన అతడు మన్మథుని చేత కూడ మోహితుడై ఉండెను.

మూ. తతః కిలకిలాం చక్రుర్లక్ష్మణం ప్రేక్ష్య వానరాః,
ప్రసాదయన్తస్తం క్రుద్ధం భయమోహితచేతసః. 39

ప్ర.అ. తతః=అటుపిమ్మట, క్రుద్ధమ్=కోపగించిన, లక్ష్మణమ్= లక్ష్మణుని, ప్రేక్ష్య=చూచి, వానరాః=వానరులు, భయమోహితచేతసః= భయముచేత మోహము పొందింపబడిన చిత్తము గలవారై, తమ్=ఆతనిని, ప్రసాదయన్తః=అనుగ్రహింపచేసుకొనుచున్నవారై, కిలకిలామ్=కిలకిలధ్వనిని, చక్రుః=చేసిరి.

తా. కోపించిన ఆ లక్ష్మణుని చూచి, భయముతో నిండిన మనస్సులు గల ఆ వానరులు ఆతనిని అనుగ్రహింపచేసికొనుచు కిలకిల ధ్వనులు చేసిరి. 39

మూ. తే మహౌఘనిభం దృష్ట్వా వజ్రాశనిసమస్వనమ్,
సింహనాదం సమం చక్రుర్లక్ష్మణస్య సమీపతః. 40

ప్ర.అ. తే=ఆ వానరులు, దృష్ట్వా=చూచి, మహౌఘనిభమ్= మహాప్రవాహముతో సమానము, వజ్రాశనిసమస్వనమ్=వజ్రముతోను, ఉరుములతోను సమానమైన ధ్వని కలది అయిన, సింహనాదమ్=సింహనాదమును, సమమ్= ఒక్కమారుగా, లక్ష్మణస్య=లక్ష్మణునియొక్క, సమీపతః=సమీపమునందు, చక్రుః=చేసిరి.

తా. ఆ వానరులు లక్ష్మణుని చూచి ఒక్కమారుగా ఆతని దగ్గర సింహనాదము చేసిరి. అది మహాజలప్రవాహధ్వని వలె, వజ్రాయుధధ్వని వలె, పిడుగుల ధ్వనివలె ఉండెను. 40

మూ. తేన శబ్దేన మహతా ప్రత్యబుద్ధ్యత వానరః,
మదవిహ్వలతామ్రాక్షో వ్యాకులస్రగ్విభూషణః. 41

ప్ర.అ. మహతా=గొప్పదైన, తేన శబ్దేన=ఆ ధ్వనిచేత, వానరః= సుగ్రీవుడు, మదవిహ్వలతామ్రాక్షః=మదముచేత వ్యాకులమైన ఎఱ్ఱని నేత్రములు కలవాడై, వ్యాకులస్రగ్విభూషణః=వ్యాకులములైన పుష్పమాలలు అలంకారములు కలవాడై, ప్రత్యబుద్ధ్యత=తెలిసికొనెను.

తా. ఆ గొప్పశబ్దము వినగానే సుగ్రీవుడు తెలివిలోనికి వచ్చెను. ఆతని నేత్రములు మదముచేత వ్యాకులములై ఎఱ్ఱగా ఉండెను. మాలలు అలంకారములు చెదిరి యుండెను. 41

మూ. అథాఙ్గదవచః శ్రుత్వా తేనైవ చ సమాగతౌ,
మన్త్రిణౌ వానరేన్ద్రస్య సంమతౌదారదర్శనౌ. 42
ప్లక్షశ్చైవ ప్రభావశ్చ మన్త్రిణావర్థధర్మయోః,
వక్తుముచ్చావచం ప్రాప్తం లక్ష్మణం తౌ శశంసతుః. 43

ప్ర.అ. అథ=అటుపిమ్మట, అఙ్గదవచః=అంగదుని వాక్యమును, శ్రుత్వా=విని, తేనైవ=ఆతనితో, సమాగతౌ=వచ్చిన, సంమతౌదారదర్శనౌ=ఇష్టమైన, శ్రేష్ఠమైన దర్శనము గలవారు, అర్థధర్మయోః= అర్థధర్మములయందు, మన్త్రిణౌ=మంత్రులు అయిన, ప్లక్షశ్చైవ=ప్లక్షుడు, ప్రభావశ్చ=ప్రభావుడు, అనే, తౌ=ఆ, వానరేన్ద్రస్య=సుగ్రీవుని, మన్త్రిణౌ=మంత్రులు, లక్ష్మణమ్=లక్ష్మణుని, ప్రాప్తమ్=వచ్చినవానినిగా, వక్తుమ్=చెప్పుటకు, ఉచ్చావచమ్=అనేకవిధములుగా, శంసతుః=చెప్పిరి.

తా. పిమ్మట అంగదుని మాటలు విని ఆతనితో కలిసి వచ్చిన ప్లక్షుడు, ప్రభావుడు అనే సుగ్రీవుని మంత్రులు లక్ష్మణుడు వచ్చినట్లు ఆతనికి తెలుపుటకై అనేకవిధములుగా పలికిరి. చూచుటకు ఇష్టముగాను, మధురముగాను ఉండు వారిద్దరు అర్థధర్మముల విషయమున సుగ్రీవుని మంత్రులుగా ఉండిరి. 42,43

మూ. ప్రసాదయిత్వా సుగ్రీవం వచనైః పార్థనిశ్చితైః,
ఆసీనం పర్యుపాసీనౌ యథా శక్రం మరుత్పతిమ్. 44

ప్ర.అ. ఆసీనమ్=కూర్చునియున్న, సుగ్రీవమ్=సుగ్రీవుని, మరుత్పతిమ్=దేవతల ప్రభువైన, శక్రం యథా=దేవేంద్రుని వలె, పర్యుపాసీనౌ=సమీపించి కూర్చున్నవారై, సార్థనిశ్చితైః=అర్థముతో కూడినవి, నిశ్చితములు అయిన, వచనైః= మాటలతో, ప్రసాదయిత్వా=అనుగ్రహింపచేసుకొని, (పలికిరి)

తా. దేవతల ప్రభువైన ఇంద్రుని వలె కూర్చుని యున్న సుగ్రీవుని సమీపమున కూర్చుండి ఉత్తమమైన అర్థము కలవి, నిశ్చితములు అయిన మాటలతో, సుగ్రీవుని అనుగ్రహింపచేసుకొని ఆ వానరు లిద్దరు ఇట్లు పలికిరి.

మూ. పత్యసన్ధౌ మహాభాగౌ భ్రాతరౌ రామలక్ష్మణౌ ,
వయస్యభావం సమ్ప్రాప్తౌ రాజ్యార్హౌ రాజ్యదాయినౌ. 45

ప్ర.అ. పత్యసన్ధౌ =సత్యమైన ప్రతిజ్ఞ కలవారు, మహాభాగౌ = గొప్ప భాగ్యము కలవారు, రాజ్యార్హౌ = రాజ్యమునకు తగినవారు, రాజ్యదాయినౌ = రాజ్యమును ఇచ్చిన వారు అయిన , భ్రాతరౌ = సోదరులైన, రామలక్ష్మణౌ = రామలక్ష్మణులు, వయస్యభావమ్ = మిత్రత్వమును, సమ్ప్రాప్తౌ =పొందినారు.

తా. సత్యసంధులు, మహాభాగ్యశాలులు, రాజ్యమునకు తగినవారు, నీకు రాజ్యమును ఇచ్చిన వారు అయిన రామలక్ష్మణులు నీకు మిత్రు లైనారు. 45

మూ. తయోరేకో ధనుష్పాణిర్ద్వారి తిష్ఠతి లక్ష్మణః,
యస్య భీతాః ప్రవేపన్తో నాదాన్ముఞ్చన్తి వానరాః. 46

ప్ర.అ. తయోః = వారిలో, ఏకః = ఒకడైన, లక్ష్మణః = లక్ష్మణుడు, ధనుష్పాణిః = ధనుస్సు హస్తమునందు కలవాడై, ద్వారి =ద్వారమునందు, తిష్ఠతి = నిలిచి ఉన్నాడు; యస్య = ఎవనికి, భీతాః = భయపడినవారై, ప్రవేపన్తః = వణకుచున్నవారై, వానరాః = వానరులు, నాదాన్ = ధ్వనులను, ముఞ్చన్తి = విడుచుచున్నారో.

తా. వారిలో ఒకడైన లక్ష్మణుడు చేతిలో ధనుస్సు ధరించి ద్వారము వద్ద నిలబడి ఉన్నాడు. వానరులు అతనికి భయపడి వణకుచు అరచుచున్నారు.46

మూ. స ఏష రాఘవభ్రాతా లక్ష్మణో వాక్యసారథిః,
వ్యవసాయరథః ప్రాప్తస్తస్య రామస్య శాసనాత్. 47

ప్ర.అ. తస్య = ఆ, రామస్య = రామునియొక్క, శాసనాత్ = ఆజ్ఞ వలన, రాఘవభ్రాతా =రాముని సోదరుడైన, సః ఏషః లక్ష్మణః = ఆ ఈ లక్ష్మణుడు, వాక్యసారథిః = వాక్యము సారథిగా కలవాడై, వ్యవసాయరథః = కార్యనిశ్చయమే రథముగా కలవాడై, ప్రాప్తః = వచ్చినాడు.

తా. రాముని సోదరుడైన లక్ష్మణుడు రాముని ఆజ్ఞచే ఆతని వాక్యము లనే సారథి తీసుకొని రాగా కార్యనిర్ణయ మనే రథమును ఎక్కి వచ్చినాడు.47

మూ. అయం చ తవయో రాజంస్తారాయా దయితోఽఙ్గదః,
లక్ష్మణేన సకాశం తే ప్రేషితస్త్వరయాఽనఘ. 48

ప్ర.అ. అనఘ= దోషములు లేనివాడా! రాజన్ = రాజా! తారాయాః = తారయొక్క, దయితః = ప్రియుడైన, తనయః = కుమారుడైన, అయం అఙ్గదః = ఈ అంగదుడు, లక్ష్మణేన = లక్ష్మణునిచేత, త్వరయా = తొందరతో, తే సకాశమ్ = నీ సమీపమును, ప్రేషితః = పంపబడినాడు.

తా. దోషరహితుడవైన రాజా! లక్ష్మణుడు తార పుత్రుడైన ఈ అంగదుని తొందరగా నీవద్దకు పంపినాడు. 48

మూ. సోఽయం రోషపరీతాక్షో ద్వారి తిష్ఠతి వీర్యవాన్,
వానరాన్ వానరపతే చక్షుషా నిర్దహన్నివ. 49

ప్ర.అ. వానరపతే = ఓ వానరరాజా! వీర్యవాన్ = పరాక్రమవంతుడైన, సః అయమ్ = అట్టి ఈ లక్ష్మణుడు, రోషపరీతాక్షః =రోషముతో కూడిన నేత్రములు గలవాడై, చక్షుషా = నేత్రములతో, వానరాన్ = వానరులను, నిర్దహన్నివ = కాల్చుచున్నవాడు వలె, ద్వారి = ద్వారమునందు , తిష్ఠతి = నిలిచి ఉన్నాడు.

తా. ఓ! వానరరాజా! పరాక్రమవంతుడైన అట్టి ఈ లక్ష్మణుడు రోషముతో నిండిన నేత్రములు కలవాడై, వానరులను చూపులతో కాల్చివేయుచున్నాడా అన్నట్లు చూచుచు, ద్వారము వద్ద నిలిచి ఉన్నాడు. 49

మూ. తస్య మూర్ధ్నా ప్రణమ్య త్వం సపుత్రః సహబాన్ధవః,
గచ్ఛ శీఘ్రం మహారాజ రోషో హ్యద్య నివర్త్యతామ్. 50

ప్ర.అ. మహారాజ! = ఓ! మహారాజా! త్వమ్ =నీవు, సపుత్రః = పుత్రసహితుడవై, సహబాన్ధవః = బంధుసహితుడవై, శీఘ్రమ్ = శీఘ్రముగా , గచ్ఛ = వెళ్లుము. మూర్ధ్నా = శిరస్సుతో, తస్య = అతనికి, ప్రణమ్య = నమస్కరించి, అద్య = ఇపుడు, రోషః = కోపము, నివర్త్యతామ్ = మరలించబడుగాక!

తా. ఓ! మహారాజా! నీవు పుత్రులతోను, బంధువులతోను కలిసి శీఘ్రముగా వెళ్ళి ఆతనికి శిరస్సు వంచి నమస్కారము చేసి ఇప్పుడే ఆతని కోపమును శమింపచేయుము. 50

మూ. యదాహ రామో ధర్మాత్మా తత్కురుష్వ సమాహితః,
రాజంస్తిష్ఠ స్వసమయే భవ సత్యప్రతిశ్రవః. 51

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కిన్ధాకాండే
ఏకత్రింశః సర్గః.

ప్ర.అ. రాజన్ = రాజా! ధర్మాత్మా = ధర్మాత్ముడైన , రామః రాముడు, యత్ = దేనిని, ఆహ= చెప్పుచున్నాడో, తత్ = దానిని, సమాహితః = ఏకాగ్రచిత్తుడవై, కురుష్వ = చేయుము. సత్యప్రతిశ్రవః= సత్యమైన ప్రతిజ్ఞ కలవాడవై, స్వసమయే = నీవు చేసిన ఒడంబడికపై, భవ = ఉండుము.

తా. ఓ! రాజా! నీవు సావధానమైన చిత్తముతో నీవు చేసిన ప్రతిజ్ఞ

పత్యమగునట్లు చేయుచు, ధర్మాత్ముడైన రాముడు ఏది చెప్పునో అది చేయుము. నీవు చేసిన ఒడంబడిక ప్రకారము నడువుము. 51

"బాలాన్దిని"యను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమున కిష్కింధాకాండలో
ముప్పది ఒకటవ సర్గ సమాప్తము.

అథ ద్వాత్రింశః సర్గః

(హనుమంతుడు చింతతో వ్యాకులుడైన సుగ్రీవునకు బోధించుట)

మూ. అఙ్గదస్య వచః శ్రుత్వా సుగ్రీవః సచివైః సహ,
లక్ష్మణం కుపితం శ్రుత్వా ముమోచాసనమాత్మవాన్. 1

ప్ర.అ. ఆత్మవాన్ = బుద్ధిమంతుడైన, సుగ్రీవః = సుగ్రీవుడు, సచివైః సహ = మంత్రులతో కూడ, అఙ్గదస్య = అంగదునియొక్క, వచః = వచనమును, శ్రుత్వా = విని, లక్ష్మణమ్ = లక్ష్మణుని, కుపితమ్ = కోపించిన వానినిగా, శ్రుత్వా = విని, ఆసనమ్ = ఆసనమును, ముమోచ = విడిచిపెట్టెను.

తా.మంత్రిసహితుడైన, బుద్ధిమంతుడైన సుగ్రీవుడు అంగదుని మాటలు విని, లక్ష్మణుడు కోపించి నట్లు తెలుసుకొని కూర్చున్న ఆసనమునుండి లేచెను.1

మూ. స చ తానబ్రవీద్వాక్యం నిశ్చిత్య గురులాఘవమ్,
మన్త్రిజ్ఞాన్ మన్త్రికుశలో మన్త్రేషు పరినిష్ఠితః. 2

ప్ర.అ. మన్త్రికుశలః = ఆలోచనలయందు నేర్పు గలవాడు, మన్త్రేషు = ఆలోచనలయందు, పరినిష్ఠితః = స్థిరుడూ అయిన, సః = ఆ సుగ్రీవుడు, గురులాఘవమ్ = కార్యమునకు సంబంధించిన గురుత్వమును, లఘుత్వమును, నిశ్చిత్య = నిశ్చయించి, మన్త్రిజ్ఞాన్ = ఆలోచనలను ఎరిగిన, తాన్ = వారిని గూర్చి, వాక్యమ్ = వాక్యమును, అబ్రవీత్ = పలికెను.

తా. ఆలోచనలలో నేర్పు గలవాడు, ఆలోచించిన విధముగ ప్రవర్తించువాడు అయిన సుగ్రీవుడు కార్యమునందలి బరువును తేలికతనమును (మంచిచెడ్డలను) నిశ్చయించి మంత్రమునందు నేర్పుగల ఆ వానరులతో ఇట్లనెను. 2

మూ. న మే దుర్వ్యాహృతం కిఞ్చిన్నాపి మే దురనుష్ఠితమ్,
లక్ష్మణో రాఘవభ్రాతా క్రుద్ధః కిమితి చిన్త్యతే. 3

ప్ర.అ. మే = నాకు (నాచేత), కించిత్ = ఏమీ, న దుర్వ్యాహృతమ్ = చెడ్డగా పలకబడలేదు. మే = నాకు, దురనుష్ఠితమ్ అపి = చెడ్డగా చేయబడినది కూడ, న =లేదు. రాఘవభ్రాతా = రాముని సోదరుడైన, లక్ష్మణః = లక్ష్మణుడు, కిమ్ = ఎందువలన, క్రుద్ధః = కోపించినాడు, ఇతి = అని, చిన్త్యతే = ఆలోచించబడుచున్నది.

తా. నేనేమీ చెడ్డ మాట అనలేదు; చెడ్డ పని ఏదీ చేయలేదు. రాముని

సోదరుడైన లక్ష్మణునకు కోపము ఎందుకు వచ్చినదా అని ఆలోచించుచున్నాను.

మూ. అసుహృద్భిర్మమామిత్రైర్నిత్యమన్తరదర్శిభిః,
మమ దోషానసంభూతాన్ శ్రావితో రాఘవానుజః. 4

ప్ర.అ. రాఘవానుజః = లక్ష్మణుడు, అసుహృద్భిః= మంచి హృదయము కలవారు కాని, నిత్యమ్=ఎల్లప్పుడు, అన్తరదర్శిభిః =అవకాశమునకై చూచుచుండు, మమ అమిత్రైః = నా శత్రువులచేత, మమ= నాయొక్క, అసంభూతాన్ = లేని, దోషాన్ = దోషములను, శ్రావితః = వినిపింపబడినాడు.

తా. నిత్యము అవకాశము కొరకు చూచే చెడ్డ బుద్ధి గల నా శత్రువు లెవరో లక్ష్మణునకు నామీద లేని దోషములను కల్పించి చెప్పి ఉందురు. 4

మూ. తత్ర తావద్యథాబుద్ధి పర్యైరేవ యథావిధి,
భావస్య నిశ్చయస్తావ ద్విజ్ఞేయో విపుణం శనైః. 5

ప్ర.అ. అత్ర= ఈ సమయమునందు, పర్యైరేవ = మీ అందరిచేతను, యథాబుద్ధి = బుద్ధ్యనుసారముగా, యథావిధి = శాస్త్రానుసారముగా, భావస్య = విషయము యొక్క, నిశ్చయః = నిశ్చయము, నిపుణమ్ = నేర్పుగా, శనైః = మెల్లగా, విజ్ఞేయః తావత్ = ముందుగా తెలిసికొనదగినది.

తా. ఈ సమయమునందు మీరందరు యథాశాస్త్రముగా బుద్ధిని ఉపయోగించి, ఈ విషయమునందు ఏమి నిర్ణయము చేయవలెనో నేర్పుగా, మెల్లగా తెలిసికొనవలెను. 5

మూ. న ఖల్వస్తి మమ త్రాసో లక్ష్మణాన్నాపి రాఘవాత్,
మిత్రం త్వస్థానకుపితం జనయత్యేవ సంభ్రమమ్. 6

ప్ర.అ. మమ = నాకు, లక్ష్మణాత్ = లక్ష్మణునివలన, త్రాసః = భయము, నాస్తి ఖలు = లేదు. రాఘవాదపి = రామునివలన కూడ, న = లేదు. అస్థానకోపితమ్ = కారణము లేకుండా కోపించిన, మిత్రమ్ = మిత్రుడు, సంభ్రమమ్ = తొందరను, జనయత్యేవ = తప్పక కలిగించును కదా!

తా. లక్ష్మణునివలన నాకేమీ భయము లేదు. రామునివలన కూడ లేదు. కాని మిత్రుడు అకారణముగా కోపించినా డన్నచో ఎవరైనా కంగారు పడుదురు కదా! 6

మూ. సర్వథా సుకరం మిత్రం దుష్కరం ప్రతిపాలనమ్,
అనిత్యత్వాత్తు చిత్తానాం ప్రీతిరల్పేఽపి భిద్యతే. 7

ప్ర.అ. సర్వథా = అన్ని విధములా, మిత్రమ్ = మిత్రుడు, సుకరమ్ = సులభముగా చేసికొన శక్యమైనవాడు. ప్రతిపాలనమ్ = రక్షించుకొనుట,

దుష్కరమ్ = చేయుటకు కష్టమైనది. చిత్తానామ్ = చిత్తములు, అనిత్యత్వాత్తు = అనిత్యము లగుటవలన, అల్పేఽపి = చిన్న విషయమునందు కూడ, ప్రీతిః = ప్రేమ, భిద్యతే = భిన్నమై పోవును.

తా. అన్ని విధాల స్నేహితుని సంపాదించుట సులభమే కాని ఆ స్నేహమును రక్షించుకొనుట చాల కష్టము. ఎందుచేత ననగా - చిత్తములు మారి పోవుచుండును గాన చిన్న విషయమునకు కూడ స్నేహము చెడిపోవును.

మూ. అతో నిమిత్తం త్రస్తోఽహం రామేణ తు మహాత్మనా,
యన్మయోపకృతం శక్యం ప్రతికర్తుం న తన్మయా. 8

ప్ర.అ. అతః నిమిత్తమ్ = ఆ కారణమువలన, అహమ్ = నేను, మహాత్మనా = మహాత్ముడైన, రామేణ = రామునిచేత, త్రస్తః = భయపడుచున్నాను. మమ = నాకు, యత్ =ఏ, ఉపకృతమ్=ఉపకారము చేయబడినదో, తత్ = అది, మయా = నాచేత, ప్రతికర్తుమ్ = తీర్చుటకు, న శక్యమ్ = శక్యము కాదు.

తా. అందుచేతనే నేను మహాత్ముడైన రామునికి భయపడుచున్నాను. ఆతడు నాకు చేసిన ఉపకారమునకు నేను ప్రత్యుపకారము చేయజాలను. 8

మూ. సుగ్రీవేణైవముక్తే తు హనుమాన్ హరిపుఙ్గవః,
ఉవాచ స్వేన తర్కేణ మధ్యే వానరమన్త్రిణామ్. 9

ప్ర.అ. సుగ్రీవేణ = సుగ్రీవునిచేత, ఏవమ్ = ఇట్లు, ఉక్తే = చెప్పబడగా, హరిపుఙ్గవః = వానరశ్రేష్ఠుడైన, హనుమాన్ = హనుమంతుడు, వానరమన్త్రిణామ్ = సుగ్రీవుని మంత్రులయొక్క, మధ్యే = మధ్యయందు, స్వేన = తన సంబంధమైన, తర్కేణ = ఊహచేత, ఉవాచ= ఇట్లు పలికెను.

తా. సుగ్రీవుని మాటలు విని సుగ్రీవుని మంత్రుల మధ్యయందున్న వానరశ్రేష్ఠుడైన హనుమంతుడు, ఊహను అనుసరించి ఇట్లు పలికెను. 9

మూ. సర్వదా నైతదాశ్చర్యం యత్త్వం హరిగణేశ్వర,
న విస్మరసి సుస్నిగ్ధముపకారం కృతం శుభమ్. 10

ప్ర.అ. హరిగణేశ్వర = వానరరాజా! త్వమ్ = నీవు, సుస్నిగ్ధమ్ = స్నేహపూర్వకముగా, కృతమ్ = చేయబడిన, శుభమ్ = ఉపకారమును, న విస్మరసి ఇతి యత్ = విస్మరించుటలే దను విషయము ఏది కలదో, ఏతత్ = ఇది, సర్వథా = అన్ని విధముల, ఆశ్చర్యమ్ = ఆశ్చర్యకరము, న = కాదు.

తా. వానరరాజా! నీకు రాముడు చేసిన ఉపకారమును, స్నేహ పూర్వకముగా నీవు మరచిపోలే దన్నచో దీనిలో ఆశ్చర్య మేమీ లేదు. 10

మూ. రాఘవేణ తు వీరేణ భయముత్సృజ్య దూరతః,
త్వత్ప్రియార్థం హతో వాలీ శక్రతుల్యపరాక్రమః. 11

ప్ర.అ. వీరేణ = వీరుడైన, రాఘవేణ = రామునిచేత, భయమ్ = భయమును, దూరతః = దూరముగా, ఉత్సృజ్య = విడచి, త్వత్ప్రియార్థమ్ = నీ ప్రియముకొరకు, శక్రతుల్యపరాక్రమః = దేవేంద్రునితో సమానమైన పరాక్రమముగల, వాలీ= వాలి, హతః = చంపబడినాడు.

తా. వీరుడైన రాముడు ఏమాత్రము భయము చెందక నీకు ప్రియము చేయుటకొరకు దేవేంద్రునితో సమానమైన పరాక్రమము గల వాలిని చంపినాడు.

మూ. పర్వథా ప్రణయాత్ క్రుద్ధో రాఘవో నాత్ర సంశయః,
భ్రాతరం సంప్రహితవాన్ లక్ష్మణం లక్ష్మివర్ధనమ్. 12

ప్ర. అ. రాఘవః = రాముడు, పర్వథా = అన్ని విధములా, ప్రణయాత్ = నీమీద నున్న స్నేహమువలననే, క్రుద్ధః = కోపించినాడు. అత్ర = ఈ విషయమునందు, సంశయః = సంశయము, న = లేదు. భ్రాతరమ్ = సోదరుడైన, లక్ష్మివర్ధనమ్ = లక్ష్మిని వృద్ధి పొందించు, లక్ష్మణమ్ = లక్ష్మణుని, ప్రహితవాన్ = పంపినాడు.

తా. రాముడు నీ విషయమున స్నేహము కలిగి యుండియే కోపించినాడు. సందేహము లేదు. అందుచేత తన సోదరుడైన, లక్ష్మిని వృద్ధినొందించే లక్ష్మణుని పంపి ఉన్నాడు. 12

మూ. త్వం ప్రమత్తో న జానీషే కాలం కాలవిదాం వర,
ఫుల్లసప్తచ్ఛదశ్యామా ప్రవృత్తా తు శరచ్ఛుభా. 13

ప్ర. అ. కాలవిదామ్ = యుక్తకాలమును ఎరిగినవారిలో, వర = శ్రేష్ఠుడా! త్వమ్ = నీవు, ప్రమత్తః = ఏమరిపాటులో ఉన్నవాడవై, కాలమ్ = కాలమును, న జానాషే = తెలిసికొనుటలేదు. ఫుల్లసప్తచ్ఛదశ్యామా= వికసించిన ఏడాకుల అరటిచెట్లచేత శ్యామవర్ణము గల, శుభా = సుందరమైన, శరత్ = శరత్కాలము, ప్రవృత్తా = ప్రారంభ మైనది.

తా. యుక్తమైన కాలమును తెలిసికొన గలిగిన ఓ! సుగ్రీవా! నీవు ఏమరిపాటులో ఉండి కాలమును తెలిసికొనలేకుండా ఉన్నావు. వికసించిన ఏడాకుల అరటిచెట్లతో నల్లగా ఉన్న, సుందరమైన శరత్కాలము ప్రారంభ మైనది.

మూ. నిర్మలగ్రహనక్షత్రా ద్యౌః ప్రనష్టబలాహకా,
ప్రసన్నాశ్చ దిశః సర్వాః పరితశ్చ పరాంసి చ. 14

ప్ర. అ. ప్రనష్టబలాహకా = తొలగిన మేఘములు గల, ద్యౌః = ఆకాశము, నిర్మలగ్రహనక్షత్రా = నిర్మలములైన గ్రహములు, నక్షత్రములు కలది.

పర్వాః = సమస్తమైన, దిశః = దిక్కులు, సరితశ్చ = నదులు, సరాంసి చ= సరస్సులు, ప్రసన్నాః= ప్రసన్నమైనవి.

తా. మేఘములు తొలగిపోయిన ఆకాశమునందు గ్రహములు, నక్షత్రములు నిర్మలముగా ప్రకాశించుచున్నవి. అన్ని దిక్కులు, నదులు , సరస్సులు నిర్మలముగా ఉన్నవి. 14

మూ. ప్రాప్తముద్యోగకాలం తు నావైషి హరిపుఙ్గవ,
త్వం ప్రమత్త ఇతి వ్యక్తం లక్ష్మణోఽ యమిహాగతః. 15

ప్ర. అ. హరిపుఙ్గవ = వానరశ్రేష్ఠుడా! ప్రాప్తమ్ = వచ్చిన, ఉద్యోగకాలమ్ =ప్రయత్నము చేసే సమయమును, నావైషి = గుర్తించకున్నావు. త్వమ్ = నీవు, ప్రమత్తః ఇతి = ఏమరిపాటు చెంది ఉన్నావు అని, అయం లక్ష్మణః = ఈ లక్ష్మణుడు, ఇహ= ఇచ్చటికి, ఆగతః = వచ్చినాడు. వ్యక్తమ్ = ఈ విషయము స్పష్టము.

తా. వానరరాజా! మనము ప్రయత్నము చేయుటకు తగిన కాలము వచ్చినట్లు నీవు గుర్తించుట లేదు. నీవు ఏమరిపాటు చెంది ఉన్నా వనే కారణము చేతనే లక్ష్మణు డిక్కడికి వచ్చినా డనే విషయము స్పష్టము. 15

మూ. ఆర్తస్య హృతదారస్య పరుషం పురుషాన్తరాత్,
వచనం మర్షణీయం తే రాఘవస్య మహాత్మనః. 16

ప్ర. అ. ఆర్తస్య = దుఃఖితుడు, హృతదారస్య = హరింపబడిన భార్య కలవాడు, మహాత్మనః =మహాత్ముడు అయిన, రాఘవస్య = రామునియొక్క, పురుషాన్తరాత్ = మరొక పురుషుని ద్వారా పంపబడిన, పరుషమ్ = పరుషమైన, వచనమ్ = వచనము, తే = నీకు, మర్షణీయమ్ = సహింపదగినది.

తా. హరించబడిన భార్య కలవాడైన మహాత్ము డైన రాముడు కష్టములలో ఉన్నాడు. మరొక పురుషుని ద్వారా ఆతడు పంపిన పరుషవచనములను నీవు సహించవలెను. 16

మూ. కృతాపరాధస్య హి తే నాన్యత్పశ్యామ్యహం క్షమమ్,
అన్తరేణాఞ్జలిం బద్ధ్వా లక్ష్మణస్య ప్రసాదనాత్. 17

ప్ర. అ. అఞ్జలిమ్=దోసిలిని, బద్ధ్వా=కట్టి, లక్ష్మణస్య= లక్ష్మణునియొక్క, ప్రసాదనాత్ అన్తరేణ=అనుగ్రహింపచేసికొనుట తప్ప, క్షమమ్=తగిన, అన్యత్=మరొక కార్యమును, కృతాపరాధస్య=చేయబడిన అపరాధము గల, తే=నీకు, అహమ్=నేను, న పశ్యామి=చూడను.

తా. అపరాధము చేసిన నీవు అంజలి ఘటించి లక్ష్మణుని అనుగ్ర హింపచేసికొనుట తప్ప తగిన మరొక ఉపాయ మేదీ నాకు కనబడుట

లేదు. 17

మూ. నియుక్తైర్మన్త్రిభిర్వాచ్యో హ్యవశ్యం పార్థివో హితమ్,
అత ఏవ భయం త్యక్త్వా బ్రవీమ్యవధృతం వచః. 18

ప్ర. అ. నియుక్తైఃనియమితులైన, మన్త్రిభిఃమంత్రులచేత, పార్థివఃరాజు, అవశ్యమ్=తప్పక, హితమ్=హితమును, వాచ్యఃచెప్పదగినవాడు. అతఃఏవ=అందువలననే, భయమ్=భయమును, త్యక్త్వా= విడచి, అవధృతమ్=నిశ్చితమైన, వచఃవచనమును, బ్రవీమి=చెప్పుచున్నాను.

తా. నియమితులైన మంత్రులు తప్పక రాజుకు ఏది హితమో అదే చెప్పవలెను. అందుచేతనే నేను భయము విడచి, నిశ్చితమైన మాట చెప్పుచున్నాను.

మూ. అభిక్రుద్ధఃసమర్థో హి చాపముద్యమ్య రాఘవః,
సదేవాసురగన్ధర్వం వశే స్థాపయితుం జగత్. 19

ప్ర. అ. అభిక్రుద్ధఃకోపించిన, రాఘవఃరాముడు, చాపమ్=ధనస్సును, ఉద్యమ్య=ఎత్తి, సదేవాసురగన్ధర్వమ్=దేవతలతోను, అసురులతోను, గంధర్వులతోను కూడిన, జగత్=జగత్తును, వశే=వశమునందు, స్థాపయితుమ్=ఉంచుటకు, సమర్థో హి=సమర్థుడు కదా!

తా. రాముడు కోపించినచో ధనస్సును ఎక్కు పెట్టి, దేవతలతోను, అసురులతోను, గంధర్వులతోను కూడిన జగత్తును వశములో ఉంచుకొనగలడు. 19

మూ. న పక్షమఃకోపయితుం యఃప్రసాద్యఃపునర్భవేత్,
పూర్వోపకారం స్మరతా కృతజ్ఞేన విశేషతఃన. 20

ప్ర. అ. పూర్వోపకారమ్=పూర్వోపకారమును, స్మరతా= స్మరించుచున్నవాడవు, విశేషతఃవిశేషించి, కృతజ్ఞేన=కృతజ్ఞుడవుగా ఉండవలసినవాడవు అయిన నీ చేత, యఃఏ రాముడు, పునఃమరల, ప్రసాద్యఃఅనుగ్రహింపచేసికొనదగినవాడో, సఃఅతడు, కోపయితుమ్= కోపింపచేయుటకు, న క్షమఃతగినవాడు కాడు.

తా. పూర్వము రాముడు చేసిన ఉపకారమును స్మరించుచు, విశేషించి కృతజ్ఞతాభావముతో ఉండవలసిన నీవు ఆతనిని మాటిమాటికి అనుగ్రహింపచేసుకొనవలెను. అట్టి రామునకు కోపము కలిగించుట మంచిది కాదు.

మూ. తస్య మూర్ధ్నా ప్రణమ్య త్వం సపుత్రఃససుహృజ్జనఃన,
రాజంస్తిష్ఠ ప్రసమయే భర్తుర్భార్యేవ తద్వశే. 21

ప్ర. అ. రాజన్=రాజా! సపుత్రఃపుత్రులతో కూడిన, ససుహృజ్జనఃస్నేహితులతో కూడిన, త్వమ్=నీవు, తస్య=ఆతనికి, మూర్ధ్నా= శిరస్సుతో,

ప్రణమ్య=నమస్కరించి, స్వసమయే=నీప్రతిజ్ఞయందు, భర్తుః= భర్తకు, భార్యేవ=భార్య వలె, తద్వశే=ఆతని వశమునందు, తిష్ఠ= ఉండుము.

తా. పుత్రులతోను, స్నేహితులతోను కూడిన నీవు ఆతనికి శిరస్సు వంచి, నమస్కరించి, నీ ప్రతిజ్ఞను పాలించుచు, భర్తకు భార్య వలె, ఆతనికి వశుడవై ఉండుము. 21

మూ. న రామరామానుజశాసనం త్వయా
కపీన్ద్ర యుక్తం మనసాఽప్యపోహితుమ్,
మనో హి తే జ్ఞాస్యతి మానుషం బలం
ప రాఘవస్యాస్య సురేన్ద్రవర్చసః. 22

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కిన్ధాకాణ్డే
ద్వాత్రింశః సర్గః.

ప్ర. అ. కపీన్ద్ర=వానరరాజా! రామరామానుజశాసనమ్=రాముని యొక్క, లక్ష్మణుని యొక్క శాసనము, త్వయా=నీచేత, మనసాపి=మనస్సుచేత కూడ, అపోహితుమ్=త్రోసిపుచ్చుటకు, న యుక్తమ్=యుక్తము కాదు. సరాఘవస్య=లక్ష్మణునితో కూడిన, సురేన్ద్రవర్చసః=దేవేంద్రుని వంటి పరాక్రమము గల, అస్య=ఈ రాము నియొక్క, మానుషమ్=మనుష్యసంబంధియైన, బలమ్= బలమును, తే మనః=నీ మనస్సు, జ్ఞాస్యతి హి=తెలిసికొనగలదు. (తెలిపికొని ఉన్నది కదా).(లేదా - సరాఘవస్య=రామునితో కూడిన, అస్య=ఈ లక్ష్మణునియొక్క అని అర్థము.)

తా. ఓ! వానరరాజా! నీవు మనసా కూడ రామలక్ష్మణుల శాసనమును త్రోసిపుచ్చుట మంచిది కాదు. లక్ష్మణసమేతుడు, ఇంద్రునితో సమానమైన తేజస్సు కలవాడు అయిన ఈ రాముని మనుష్యబలము ఎంతటిదో నీ మనస్సుకే తెలియును. ఇంక దివ్యాస్త్రాదిబలము మాట చెప్పవలెనా. ("రామునితో కూడిన ఈ లక్ష్మణుని మానుషబలము ఎంతటిదో నీకు తెలియును" అని కొందరు వ్యాఖ్యాతలు). 22

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో ముప్పదిరెండవ సర్గ సమాప్తము.

అథ త్రయస్త్రింశః సర్గః

(లక్ష్మణుడు కిష్కింధ శోభను చూచుచు సుగ్రీవుని గృహములో ప్రవేశించుట. అక్కడ కోపముతో ధనుష్టంకారము చేయుట. భయపడిన సుగ్రీవుడు ఆతని కోపమును శాంతింపచేయుటకై తారను పంపగా ఆమె లక్ష్మణుని అనునయించి అంతఃపురములోనికి తీసికొనివచ్చుట).

మూ. అథ ప్రతిసమాదిష్టో లక్ష్మణః పరవీరహా,
ప్రవివేశ గుహాం రమ్యాం కిష్కిన్ధాం రామశాసనాత్. 1

ప్ర. అ. అథ=అటుపిమ్మట, ప్రతిసమాదిష్టః=లోనికి పిలువబడిన, పర వీరహా=శత్రువీరసంహారకుడైన, లక్ష్మణః= లక్ష్మణుడు, రామశాసనాత్=రాముని ఆజ్ఞవలన, రమ్యామ్=సుందరమైన, గుహామ్=గుహయైన, కిష్కిన్ధామ్= కిష్కింధను, ప్రవివేశ=ప్రవేశించెను.

తా. పిమ్మట అంగదాదులచేత లోనికి ఆహ్వానింపబడిన, శత్రువీరసంహార కుడైన లక్ష్మణుడు రాముని ఆజ్ఞ ప్రకారము, పర్వతముల మధ్యనున్న రమ్యమైన కిష్కింధానగరమును ప్రవేశించెను. 1

మూ. ద్వారస్థా హరయస్తత్ర మహాకాయా మహాబలాః,
బభూవుర్లక్ష్మణం దృష్ట్వా పర్వే ప్రాఞ్జలయః స్థితాః. 2

ప్ర. అ. తత్ర=అక్కడ, ద్వారస్థాః=ద్వారమునం దున్న, మహాకాయాః= పెద్ద శరీరములు గల, మహాబలాః=గొప్ప బలము గల, హరయః=వానరులు, పర్వే=అందరూ, లక్ష్మణమ్=లక్ష్మణుని, దృష్ట్వా=చూచి, ప్రాఞ్జలయః=పైకి ఎత్తబడిన దోపిళ్లు కలవారై, స్థితాః=నిలచినవారుగా, బభూవుః=అయిరి.

తా. అక్కడ ద్వారమునం దున్న, పెద్ద శరీరములు, గొప్ప బలమూ గల వానరు లందరూ, లక్ష్మణుని చూచి చేతులు జోడించి నిలబడిరి. 2

మూ. నిఃశ్వసన్తం తు తం దృష్ట్వా క్రుద్ధం దశరథాత్మజమ్,
బభూవుర్హరయస్త్రస్తా న చైనం పర్యవారయన్. 3

ప్ర. అ. హరయః=వానరులు, నిఃశ్వసన్తమ్=నిట్టూర్చుచున్న, క్రుద్ధమ్= కోపించిన, తం దశరథాత్మజమ్=ఆ లక్ష్మణుని, దృష్ట్వా=చూచి, త్రస్తాః= భయపడినవారు, బభూవుః=అయిరి. ఏనమ్=ఇతనిని, న పర్యవారయన్= చుట్టలేదు.

తా. కోపముతో నిట్టూర్చుచున్న ఆ లక్ష్మణుని చూచి వానరులు

భయపడిరి. ఆతని చుట్టూ చేరలేదు. 3

మూ. స తాం రత్నమయీం దివ్యాం శ్రీమాన్ పుష్పితకాననామ్,
రమ్యాం రత్నసమాకీర్ణాం దదర్శ మహతీం గుహామ్. 4

ప్ర. అ. శ్రీమాన్=శ్రీమంతుడైన, సః=ఆ లక్ష్మణుడు, రత్నమయీమ్=రత్నవికారమూ, దివ్యామ్=శ్రేష్ఠము, పుష్పితకాననామ్=పుష్పించిన అడవులు కలది, రమ్యామ్=సుందరము, రత్నసమాకీర్ణామ్=శ్రేష్ఠములైన వస్తువులతో నిండినది అయిన, తామ్=ఆ, మహతీమ్=గొప్పదైన, గుహామ్=గుహను, దదర్శ=చూచెను.

తా. రత్నములతో నిండి ఉన్న శ్రేష్ఠమైన ఆ కిష్కింధాపురములోని ఉద్యానము లన్నీ పుష్పించి ఉండెను. అట్టి శ్రేష్ఠములైన వస్తువులతో నిండిన ఆ రమ్యమైన పురమును శ్రీమంతుడైన లక్ష్మణుడు చూచెను. 4

మూ. హర్మ్యప్రాసాదసంబాధాం నానారత్నోపశోభితామ్,
సర్వకాలఫలైర్వృక్షైః పుష్పితైరుపశోభితామ్. 5

ప్ర. అ. హర్మ్యప్రాసాదసంబాధామ్=మేడలతోను, ధనికుల భవనములతోను ఇరుకుగా ఉన్నది, నానారత్నోపశోభితామ్=అనేకవిధములైన రత్నములచేత శోభింపచేయబడినది, సర్వకాలఫలైః=అన్ని కాలములందు ఫలములు గల, పుష్పితైః=పుష్పించిన, వృక్షైః=వృక్షములచేత, ఉపశోభితామ్=ప్రకాశింపచేయబడినది అయిన ఆ కిష్కింధను చూచెను.

తా. ఆ కిష్కింధ మేడలతోను, ధనికుల భవనములతోను ఇరుకుగా ఉండెను. అనేకవిధములైన రత్నములతోను, అన్ని కాలములందు ఫలముల నిచ్చు పుష్పించిన వృక్షములతోను ప్రకాశించుచుండెను. 5

మూ. దేవగన్ధర్వపుత్రైశ్చ వానరైః కామరూపిభిః,
దివ్యమాల్యామ్బరధరైః శోభితాం ప్రియదర్శనైః. 6

ప్ర. అ. దేవగన్ధర్వపుత్రైః=దేవతలయొక్క, గంధర్వులయొక్క పుత్రులు, కామరూపిభిః=స్వేచ్ఛారూపము గలవారు, దివ్యమాల్యామ్బరధరైః=దివ్యములైన మాలలను, వస్త్రములను ధరించినవారు, ప్రియదర్శనైః=ప్రియమైన దర్శనము గలవారు అయిన, వానరైః=వానరులచేత, ఉపశోభితామ్=ప్రకాశింపచేయబడిన (కిష్కింధను చూచెను.)

తా. దేవతల పుత్రులు, గంధర్వుల పుత్రులు, ఇచ్ఛానుసారము రూపములను ధరించ గలవారు, దివ్యములైన మాలలను వస్త్రములను ధరించినవారు, చూచుటకు ఆనందము కలిగించువారు అయిన వానరులు ఆ నగరమును శోభింపచేయుచుండిరి.

మూ. చన్దనాగురుపద్మానాం గన్ధైః సురభిగన్ధినామ్,
మైరేయాణాం మధూనాం చ సంమోదితమహాపథామ్. 7

ప్ర. అ. సురభిగన్ధినామ్=ఘ్రాణేంద్రియమునకు తృప్తిని కలిగించు సువాసన గల, చన్దనాగురుపద్మానామ్= చందనములయొక్క, అగురువుయొక్క, పద్మముల యొక్క, మైరేయాణామ్=మద్యములయొక్క, మధూనామ్=ద్రాక్షనుండి తీసిన మద్యములయొక్క, గన్ధైఃవాసనలచేత, సంమోదితమహాపథామ్=సువాసన కలవిగా చేయబడిన రాజమార్గములు గల (కిష్కింధను చూచెను).

తా. ఆ నగరములోని రాజమార్గములు ఘ్రాణేంద్రియమునకు తృప్తిని కలిగించు చందన - అగురు - పద్మముల సువాసనలతోను, మైరేయము, మధువు అను మద్యముల సువాసనలతోను నిండి ఉండెను. 7

మూ. విన్ధ్యమేరుగిరిప్రఖ్యైః ప్రాసాదైర్నైకభూమిభిః,
దదర్శ గిరినద్యశ్చ విమలాస్తత్ర రాఘవః. 8

ప్ర. అ. రాఘవఃలక్ష్మణుడు, తత్ర=అక్కడ, నైకభూమిభిఃఅనేకములైన అంతస్తులు గల, విన్ధ్యమేరుగిరిప్రఖ్యైఃవింధ్యపర్వతముతోను, మేరుపర్వతముతోను సమానములైన, ప్రాసాదైఃప్రాసాదములతో (కూడిన కిష్కింధను చూచెను). విమలాఃస్వచ్ఛమైన, గిరినద్యశ్చ=కొండకాలవలను, దదర్శ= చూచెను.

తా. లక్ష్మణుడు అక్కడ చాలా అంతస్తులు ఉన్న, వింధ్య-మేరు పర్వతముల వలె ఎత్తైన ప్రాసాదములను, నిర్మలములైన కొండకాలవలను చూచెను. 8

మూ. అఙ్గదస్య గృహం రమ్యం మైన్దస్య ద్వివిదస్య చ,
గవయస్య గవాక్షస్య గజస్య శరభస్య చ. 9
విద్యున్మాలేశ్చ సంపాతేఃసూర్యాక్షస్య హనూమతః,
వీరబాహోఃసుబాహోశ్చ నలస్య చ మహాత్మనః. 10
కుముదస్య సుషేణస్య తారజామ్బవతోస్తథా,
దధివక్త్రస్య నీలస్య సుపాటలసునేత్రయోఃమ. 11
ఏతేషాం కపిముఖ్యానాం రాజమార్గే మహాత్మనామ్,
దదర్శ గృహముఖ్యాని మహాసారాణి లక్ష్మణఃమ. 12

ప్ర. అ. లక్ష్మణఃలక్ష్మణుడు, అఙ్గదస్య=అంగదునియొక్క, రమ్యమ్= సుందరమైన, గృహమ్=గృహమును, మైన్దస్య=మైందునియొక్క, ద్వివిదస్య చ=ద్వివిదునియొక్క, గవయస్య=గవయునియొక్క, గవాక్షస్య= గవాక్షునియొక్క, గజస్య=గజునియొక్క, శరభస్య చ=శరభునియొక్క, విద్యున్మాలేశ్చ=విద్యున్మాలియొక్క, సంపాతేః=సంపాతియొక్క, సూర్యాక్షస్య=సూర్యాక్షునియొక్క, హనూమతఃహనుమంతునియొక్క, వీరబాహోఃవీరబాహువుయొక్క, సుబాహోశ్చ=సుబాహువుయొక్క,

మహాత్మనః=మహాత్ముడైన, నలస్య చ=నలునియొక్క, కుముదస్య=కుముదునియొక్క, సుషేణస్య= సుషేణునియొక్క, తథా=మరియు, తారజాంబవతోః=తారునియొక్క, జాంబవంతునియొక్క, దధివక్త్రస్య=దధివక్త్రినియొక్క, నీలస్య=నీలునియొక్క, సుపాటలసునేత్రయోః=సుపాటలసునేత్రులయొక్క, ఏతేషామ్=ఈ, మహాత్మనామ్=గొప్పవారైన, కపిముఖ్యానామ్=వానరనాయకులయొక్క, మహాసారాణి=గొప్ప సారము గల, గృహముఖ్యాని=శ్రేష్ఠములైన గృహములను, రాజమార్గే=రాజమార్గమునందు, దదర్శ=చూచెను.

తా. లక్ష్మణుడు రాజమార్గమునందు రమ్యమైన అంగదుని గృహమును, మహాత్ములు, వానరనాయకులు అయిన మైంద - ద్వివిద- గవయ-గవాక్ష-గజ-శరభ-విద్యున్మాలి-సంపాతి- సూర్యాక్ష-హనుమత్-వీరబాహు-సుబాహు-నల-కుముద-సుషేణ-తార-జాంబవత్-దధివక్త్ర-నీల-సుపాటల-సునేత్రుల గొప్ప సంపద గల శ్రేష్ఠములైన గృహములను చూచెను. 9-12

మూ. పాణ్డురాభ్రప్రకాశాని గన్ధమాల్యయుతాని చ,
ప్రభూతధనధాన్యాని స్త్రీరత్నైః శోభితాని చ. 13

ప్ర. అ. పాణ్డురాభ్రప్రకాశాని=తెల్లని మేఘముల ప్రకాశము గలవి, గన్ధమాల్యయుతాని చ=గంధములతోను మాలికలతోను కూడినవి, ప్రభూతధనధాన్యాని=అధికమైన ధనధాన్యములు కలవి, స్త్రీరత్నైః=శ్రేష్ఠమైన స్త్రీలచేత, శోభితాని చ=శోభింపచేయబడినవి అయిన (ప్రాసాదములను చూచెను).

తా. గంధములతోను, మాలికలతోను, అధికమైన ధనధాన్యములతోను, ఉత్తమస్త్రీలతోను కూడిన ఆ ప్రాసాదములు తెల్లని మేఘముల వలె ప్రకాశించుచుండెను. 13

మూ. పాణ్డురేణ తు శైలేన పరిక్షిప్తం దురాసదమ్,
వానరేన్ద్రిగృహం రమ్యం మహేన్ద్రిసదనోపమమ్. 14
శుక్లైః ప్రాసాదశిఖరైః కైలాసశిఖరోపమైః,
సర్వకామఫలైర్వృక్షైః పుష్పితైరుపశోభితమ్. 15
మహేన్ద్రిదత్తైః శ్రీమద్భిర్నీలజీమూతసన్నిభైః,
దివ్యపుష్పఫలైర్వృక్షైః శీతచ్ఛాయైర్మనోరమైః. 16
హరిభిః సంవృతద్వారం బలిభిః శస్త్రపాణిభిః,
దివ్యమాల్యవృతం శుభ్రం తప్తకాఞ్చనతోరణమ్. 17
సుగ్రీవస్య గృహం రమ్యం ప్రవివేశ మహాబలః,
అవార్యమాణః సౌమిత్రిర్మహాభ్రమివ భాస్కరః. 18

ప్ర. అ. పాణ్డురేణ=తెల్లని, శైలేన=పర్వతముచేత, పరిక్షిప్తమ్= చుట్టబడి

నది, దురాసదమ్=పొంద శక్యము కానిది, మహేన్ద్రసదనోపమమ్= మహేంద్రుని గృహముతో సమానము, రమ్యమ్=రమ్యము అయిన, వానరేన్ద్రగృహమ్=వానరరాజు గృహమును (చూచెను). శుక్లైఃతెల్లని, కైలాసశిఖరోపమైఃకైలాసశిఖరములవంటి, ప్రాసాదశిఖరైఃప్రాసాదముల శిఖరములచేతను, సర్వకామఫలైఃసమస్తమైన కామములనే ఫలములను ఇచ్చునవి, పుష్పితైఃపుష్పించినవి అయిన, వృక్షైఃవృక్షములచేత, ఉపశోభితమ్= ప్రకాశింపచేయబడినది, మహేన్ద్రదత్తైఃమహేంద్రునిచేత ఇవ్వబడినవి, శ్రీమద్భిఃశోభతో కూడినవి, నీలజీమూతసంనిభైఃనల్లని మేఘములతో సమానములు, దివ్యపుష్పఫలైఃదివ్యమైన పుష్పములు ఫలములు గలవి, శీతచ్ఛాయైఃచల్లని నీడ గలవి, మనోరమైఃమనోహరములు, అయిన, వృక్షైఃవృక్షములతో ప్రకాశించుచున్నది, బలిభిఃబలవంతులైన,శస్త్రపాణిభిఃఆయుధములు హస్తములందు గల, హరిభిఃవానరులచేత, సంవృతద్వారమ్=కప్పబడిన ద్వారములు గలది, దివ్యమాల్యావృతమ్ =దివ్యములైన మాలికలచేత కప్పబడినది, శుభ్రమ్= తెల్లగా ఉన్నది, తప్తకాఞ్చనతోరణమ్=శుద్ధమైన బంగారు తోరణము గలది అయిన, రమ్యమ్=రమ్యమైన, సుగ్రీవస్య=సుగ్రీవునియొక్క, గృహమ్=గృహమును, మహాబలఃగొప్ప బలము గల, సౌమిత్రిఃలక్ష్మణుడు, భాస్కరఃసూర్యుడు, మహాభ్రమివ=గొప్ప మేఘమును వలె, అవార్యమాణఃనివారింపబడనివాడై, ప్రవివేశ=ప్రవేశించెను.

తా. అక్కడ దేవేంద్రుని భవనము వలె రమ్యమైన, ఆక్రమింప శక్యము కాని వానరరాజు గృహమును చూచెను. ఆ గృహము చుట్టూ తెల్లని పర్వత ముండెను. కైలాసశిఖరముల వంటి తెల్లని బురుజులతో ప్రకాశించుచుండెను. సమస్తములైన కోరిక లనే ఫలముల నిచ్చు, పుష్పించిన వృక్షములతో శోభించుచుండెను. దాని సమీపమున శోభాయుక్తము లైనవి, నల్లని మేఘములతో సమానములు, దివ్యములైన పుష్పఫలములు గలవి, చల్లని నీడ నిచ్చునవి, మనోహరములు అయిన, దేవేంద్రుడిచ్చిన వృక్షము లుండెను. ఆయుధములు ధరించిన వానరులు దాని ద్వారముల వద్ద నిలచి యుండిరి. తెల్లని ఆ భవనమును శ్రేష్ఠములైన పుష్పమాలలు ప్రేలాడదీసి అలంకరించిరి. దాని ముఖద్వారము పరిశుద్ధమైన బంగారముతో నిర్మించబడెను. మహాబలశాలి యైన లక్ష్మణుడు అట్టి సుగ్రీవభవనములోనికి సూర్యుడు పెద్ద మేఘములోనికి ప్రవేశించి నట్లు ప్రవేశించెను. ఆ లక్ష్మణుని ఎవ్వరూ అడ్డుకొనలేదు. 14-18

మూ. స సప్త కక్ష్యా ధర్మాత్మా యానాసనసమావృతాఃప్రవిశ్య సుమహద్గుప్తం దదర్శాన్తఃపురం మహత్. 19
హైమరాజతపర్యఙ్కైర్బహుభిశ్చ వరాసనైఃమహార్హాస్తరణోపేతైస్తత్ర తత్ర సమావృతమ్. 20

ప్ర. అ. ధర్మాత్మా=ధర్మాత్ముడైన, సఃఆ లక్ష్మణుడు, యానాసనసమావృతాఃయానములతోను, ఆసనములతోను కూడిన, సప్త=ఏడు, కక్ష్యాఃవాకిళ్లను, ప్రవిశ్య=ప్రవేశించి, సుమహత్=చాలా విశాలమైనది, గుప్తమ్=రక్షింపబడినది,

మహత్=గొప్పది, హైమరాజతపర్యఙ్కైఃక= బంగారముతో వెండితో చేయబడిన శయన ములతోను, మహార్హాస్తరణోపేతైఃక= గొప్ప మూల్యములు గల ఆస్తరణములతో కూడిన, బహుభిఃక=అనేకమైన, వరాసనైశ్చ=శ్రేష్ఠమైన ఆసనములతోను, తత్ర తత్ర=అక్కడక్కడ, సమావృతమ్=కప్పబడిన, అన్తఃపురమ్=అంతఃపురమును, దదర్శ=చూచెను.

తా. ధర్మాత్ముడైన ఆ లక్ష్మణుడు అనేకవాహనములతోను, ఆసనములతోను కూడిన ఏడు వాకిళ్లను దాటి వెళ్లి చాల విశాలమైన, బాగుగా రక్షించబడిన అంతఃపురమును చూచెను. ఆ అంతఃపురమునందు అక్కడక్కడ శ్రేష్ఠమైన ఆస్తరణములు పరిచిన ఎన్నో ఉత్తమములైన ఆసనములు, బంగారు పర్యంకములు, వెండి పర్యంకములు (సోఫాలు) అమర్చబడి యుండెను. 19,20

మూ. ప్రవిశన్నేవ సతతం శుశ్రావ మధురస్వనమ్,
తన్త్రీగీతసమాకీర్ణం సమతాళపదాక్షరమ్. 21

ప్ర. అ. ప్రవిశన్నేవ=ప్రవేశించుచునే, తన్త్రీగీతసమాకీర్ణమ్= తన్త్రీధ్వనులతో కూడినది, సమతాలపదాక్షరమ్=సమానమైన తాళము, పదములు, అక్షరములు గలది, సతతమ్=అవిచ్ఛిన్నము అయిన, మధురస్వనమ్=మధురమైన ధ్వనిని, శుశ్రావ=వినెను.

తా. అంతఃపురములో ప్రవేశించగానే లక్ష్మణునకు వీణాతంత్రులనాదముతో కలిసి సమమైన తాళములు, పదములు, అక్షరములు గల అవిచ్ఛిన్నముగా వచ్చుచున్న మధురధ్వని వినబడెను. 21

మూ. బహ్వీశ్చ వివిధాకారా రూపయౌవనగర్వితాః,
స్త్రియః సుగ్రీవభవనే దదర్శ స మహాబలః. 22

ప్ర. అ. మహాబలఃక=గొప్ప బలము గల, సఃక=అతడు, సుగ్రీవభవనే= సుగ్రీవుని గృహమునందు, వివిధాకారాఃక=అనేకవిధములైన ఆకారము గలవారు, రూపయౌవనగర్వితాఃక=రూపముచేత యౌవనముచేత గర్వించినవారు అయిన, బహ్వీఃక= చాలమంది, స్త్రియఃక=స్త్రీలను, దదర్శ=చూచెను.

తా.మహాబలశాలియైన ఆ లక్ష్మణుడు సుగ్రీవుని గృహములో అనేకవిధములైన ఆకారములు గల సౌందర్యయౌవనములచేత గర్వించిన స్త్రీలను చాలమందిని చూచెను. 22

మూ. దృష్ట్వాభిజనసమ్పన్నాస్తత్ర మాల్యకృతస్రజః,
వరమాల్యకృతవ్యగ్రా భూషణోత్తమభూషితాః. 23
వాతృప్తాన్నాతి చ వ్యగ్రాన్నానుదాత్తపరిచ్ఛదాన్,
సుగ్రీవానుచరాంశ్చాపి లక్షయామాస లక్ష్మణః. 24

ప్ర. అ. లక్ష్మణః=లక్ష్మణుడు, తత్ర=అక్కడ, అభిజనసమ్పన్నాః= ఉత్తమవంశముతో కూడినవారు, మాల్యకృతప్రజః=పుష్పములతో కట్టబడిన మాలలు కలవారు, వరమాల్యకృతవ్యగ్రాః=శ్రేష్ఠమైన మాలికల నిర్మాణమునందు ఉద్యుక్తులైనవారు, భూషణోత్తమభూషితాః=ఉత్తమమైన భూషణములచే అలంకరింపబడిన వారు అయిన స్త్రీలను, దృష్ట్వా=చూచి, నాతృప్తాన్=తృప్తిలేనివారు కానివారు, నాతి చ వ్యగ్రాన్=ఎక్కువ వ్యగ్రులు కానివారు, నానుదాత్తపరిచ్ఛదాన్= శ్రేష్ఠవస్త్రములు లేనివారు కానివారు అయిన, సుగ్రీవానుచరాంశ్చాపి=సుగ్రీవుని అనుచరులను కూడ, లక్ష్మయామాస=చూచెను.

తా.లక్ష్మణుడు అక్కడ ఉత్తమమైన అలంకారములు అలంకరించుకొని మాలలకు తగిన పుష్పములతో కట్టిన మాలలు ధరించి, ఉత్తమమైన పుష్పమాలలను నిర్మించుటలో వ్యగ్రలైన స్త్రీలను చూచి పిమ్మట సుగ్రీవుని అనుచరులను కూడ చూచెను. వారిలో తృప్తి లేనివారు కాని, ఎక్కువ కార్యభారముతో ఉన్నవారు కాని, ఉదాత్తమైన వేషము లేనివారు గాని లేకుండిరి. 23,24

మూ. కూజితం నూపురాణాం చ కాఞ్చీనాం నిస్వనం తథా,
ప నిశమ్య తతః శ్రీమాన్ సౌమిత్రిర్లజ్జితోఽభవత్. 25

ప్ర. అ. తతః=అటుపిమ్మట, శ్రీమాన్=శోభ గల, సః సౌమిత్రిః=ఆ లక్ష్మణుడు, నూపురాణామ్=నూపురములయొక్క, కూజితమ్=శబ్దమును, తథా=మరియు, కాఞ్చీనామ్=వడ్డాణములయొక్క, నిస్వనమ్=ధ్వనిని, నిశమ్య=విని, లజ్జితః= సిగ్గుపొందినవాడు, అభవత్=ఆయెను.

తా. శ్రీమంతుడైన ఆ లక్ష్మణుడు, నూపురముల శబ్దములను, వడ్డాణముల ధ్వనిని వినగానే ముందుకు వెళ్లుటకు కొంచెము సందేహించెను. 25

మూ. రోషవేగప్రకుపితః శ్రుత్వా చాభరణస్వనమ్,
చకార జ్యాస్వనం వీరో దిశః శబ్దేన పూరయన్. 26

ప్ర. అ. వీరః=వీరుడైన లక్ష్మణుడు, ఆభరణస్వనమ్=ఆభరణముల ధ్వనిని, శ్రుత్వా=విని, రోషవేగప్రకుపితః=రోషవేగముచేత ఆవేశింపబడి, దిశః= దిక్కులను, శబ్దేన=ధ్వనిచేత, పూరయన్=నింపుచు, జ్యాస్వనమ్= వారియొక్క ధ్వనిని, చకార=చేసెను.

తా. ఆభరణముల ధ్వని వినగానే లక్ష్మణుడు మిక్కిలి కోపావిష్టుడై దిక్కులు ప్రతిధ్వనించు నట్లు టంకారధ్వని చేసెను. 26

మూ. చారిత్రేణ మహాబాహురపకృష్టః ప లక్ష్మణః,
తస్థావేకాన్తమాశ్రిత్య రామశోకసమన్వితః. 27

ప్ర. అ. రామశోకసమన్వితః=రాముని శోకముతో కూడిన, మహా

బాహుః=గొప్ప బాహువులు గల, సః లక్ష్మణః=ఆ లక్ష్మణుడు, చారిత్రేణ=సచ్చరిత్రచేత, అపకృష్టః=దూరముగా లాగబడినవాడై, ఏకాన్తమ్=ఏకాంతప్రదేశమును, ఆశ్రిత్య=ఆశ్రయించి, తస్థౌ=నిలచెను.

తా. రామునకు కలిగిన శోకముతో తాను కూడ బాధపడుచున్న మహాబాహువైన ఆ లక్ష్మణుడు సచ్చరిత్ర కలవా డగుటచే దూరముగా వెళ్లి స్త్రీ సన్నిధి లేని ప్రదేశమునందు నిలచెను. 27

మూ. తేన చాపస్వనేనాథ సుగ్రీవః ప్లవగాధిపః,
విజ్ఞాయాగమనం త్రస్తః స చచాల వరాసనాత్. 28

ప్ర. అ. అథ=అటుపిమ్మట, ప్లవగాధిపః=వానరరాజైన, సః సుగ్రీవః= ఆ సుగ్రీవుడు, తేన=ఆ, చాపస్వనేన=ధనస్సుయొక్క ధ్వనిచేత, ఆగమనమ్=లక్ష్మణుని రాకను, విజ్ఞాయ=తెలుసుకొని, త్రస్తః=భయపడినవాడై, వరాసనాత్=శ్రేష్ఠమైన ఆసనమునుండి, చచాల=చలించెను.

తా. అపుడు వానరరాజైన సుగ్రీవుడు ఆ ధనుష్టంకారముచేత లక్ష్మణుడు వచ్చి నట్లు తెలుసుకొని భయపడి రాజాసనమునుండి లేచెను. 28

మూ. అఙ్గదేన యథా మహ్యం పురస్తాత్ప్రతివేదితమ్,
సువ్యక్తమేష సమ్ప్రాప్తః సౌమిత్రిర్భ్రాతృవత్సలః. 29

ప్ర. అ. పురస్తాత్=ముందుగానే, అఙ్గదేన=అంగదునిచేత, మహ్యమ్=నాకు, యథా=ఎట్లు, ప్రతివేదితమ్=తెలుపబడినదో, అట్లు, భ్రాతృవత్సలః= సోదరుని యందు ప్రేమ గల, ఏషః=ఈ, సౌమిత్రిః=లక్ష్మణుడు, సమ్ప్రాప్తః= వచ్చినాడు; సువ్యక్తమ్=స్పష్టము.

తా. అంగదుడు ముందుగా నాతో చెప్పినట్లే సోదరునియందు ప్రేమ గల ఈ లక్ష్మణుడు వచ్చినాడు. సందేహము లేదు. 29

మూ. అఙ్గదేన సమాఖ్యాతో జ్యాస్వనేన చ వానరః,
బుబుధే లక్ష్మణం ప్రాప్తం ముఖం చాస్యోపశుష్యత. 30

ప్ర. అ. అఙ్గదేన=అంగదునిచేత, జ్యాస్వనేన చ=నారియొక్క ధ్వనిచేత, సమాఖ్యాతః=చెప్పబడిన, వానరః=సుగ్రీవుడు, లక్ష్మణమ్=లక్ష్మణుని, ప్రాప్తమ్=వచ్చినవానినిగా, బుబుధే=తెలుసుకొనెను. అస్య=ఇతనియొక్క, ముఖం చ=ముఖము, ఉపశుష్యత=ఎండిపోయెను.

తా. సుగ్రీవుడు, అంగదుడు చెప్పటచేతను, ధనుష్టంకారధ్వనిచేతను లక్ష్మణుడు వచ్చినట్లుగా తెలిసికొనెను. ఆతని ముఖము వెలవెల పోయెను. 30

మూ. తతస్తారాం హరిశ్రేష్ఠః సుగ్రీవః ప్రియదర్శనామ్,
ఉవాచ హితమవ్యగ్రస్త్రాససమ్భ్రాన్తమానసః. 31

ప్ర. అ. తతః=అటుపిమ్మట, త్రాససమ్భ్రాన్తమానసః=భయముచేత తొంద రపడుచున్న మనస్సు గల, హరిశ్రేష్ఠః=వానరశ్రేష్ఠుడైన, సుగ్రీవః= సుగ్రీవుడు, ప్రియ దర్శనామ్=ప్రియమైన దర్శనము గల, తారామ్=తారను గూర్చి, హితమ్=హితమైన వాక్యమును, అవ్యగ్రమ్=తొందరపాటు లేకుండగా, ఉవాచ=పలికెను.

తా. పిమ్మట భయముతో కంగారుపడుచున్న మనస్సు గల వానరశ్రేష్ఠుడైన సుగ్రీవుడు చూచువారికి ఆనందము కలిగించు తారతో హితమైన వాక్యమును తొందర లేకుండగా ఇట్లు పలికెను.

వి. సుగ్రీవభవనములో స్త్రీలను చూచిన లక్ష్మణుడు ధనుష్టకారము చేసి నట్లు, అది విని సుగ్రీవుడు భయపడి నట్లు వర్ణించు (25 - 30) ఆరు శ్లోకములు, సుగ్రీవుడు తారను పంపగా ఆమె లక్ష్మణుని కోపమును శాంతింప చేసి నట్లు వర్ణించు ఈ శ్లోకము మొదలు ముప్పదియైదు శ్లోకములు ప్రాచ్యప్రతిలో లేవు. 31

మూ. కిం ను రుట్కారణం సుభ్రు ప్రకృత్యా మృదుమానసః,
పరోష ఇవ సమ్ప్రాప్తో యేనాయం రాఘవానుజః. 32

ప్ర. అ. సుభ్రు=అందమైన కనుబొమలు కలదానా! ప్రకృత్యా=స్వభావము చేత, మృదుమానసః=మృదువైన మనస్సు గల, అయమ్=ఈ, రాఘవానుజః= లక్ష్మణుడు, యేన=ఏ కారణముచేత, పరోష ఇవ=కోపముతో కూడినవాడు వలె, సమ్ప్రాప్తః=వచ్చినాడో అట్టి, రుట్కారణమ్=రోషమునకు కారణము, కిం ను=ఏమై ఉండునో!

తా. ఓ! తారా! స్వభావముచే మృదువైన మనస్సు గల ఈ లక్ష్మణుడు కోపముతో వచ్చినట్లున్నది, దీనికి కారణ మేమై ఉండునో? 32

మూ. కిం పశ్యసి కుమారస్య రోషస్థానమనిన్దితే,
న ఖల్వకారణే కోపమాహరేన్నరపుఙ్గవః. 33

ప్ర. అ. అనిన్దితే=నిందింపబడనిదానా! కుమారస్య=లక్ష్మణునకు, రోషస్థానమ్=కోపమునకు కారణమును, కిమ్=దేనినిగా, పశ్యసి= చూచుచున్నావు; నరపుఙ్గవః=నరశ్రేష్ఠుడైన లక్ష్మణుడు, అకారణే=కారణము లేకుండగా, కోపమ్=కోప మును, న ఆహరేత్ ఖలు=చేయడుగదా!

తా. దోషరహితురాలవైన ఓ! తారా! యువకుడైన ఈ లక్ష్మణునకు కోపకారణ మేదై యుండు నని ఊహించుచున్నావు? నరశ్రేష్ఠుడైన ఇతడు కారణము లేకుండగా కోపించడు గదా! 33

మూ. యద్యస్య కృతమస్మాభిర్బుధ్యసే కిఞ్చిదప్రియమ్,
తద్బుద్ధ్యా సమ్ప్రిధార్యాశు క్షిప్రమేవాభిధీయతామ్. 34

ప్ర. అ. అస్మాభిః=మనచేత, అస్య=ఇతనికి, కిఞ్చిత్=ఏదైన, అప్రియమ్=అప్రియము, కృతమ్=చేయబడినదానినిగా, బుధ్యసే యది= నీవు తలచినట్లైతే, తత్=దానిని, ఆశు=శీఘ్రముగా, బుద్ధ్యా=బుద్ధితో, సమ్ప్రిధార్య=నిశ్చయించి, క్షిప్రమేవ=శీఘ్రముగా, అభిధీయతామ్= చెప్పబడుగాక!

తా. మనము ఈతనికి ఏమైన అప్రియము చేసియున్నామా అను విషయమును నీ బుద్ధిచేత శీఘ్రముగా నిశ్చయించి వెంటనే చెప్పము. 34

మూ. అథవా స్వయమేవైనం ద్రష్టుమర్హసి భామిని!
వచనైః సాన్త్వయుక్తైశ్చ ప్రసాదయితుమర్హసి. 35

ప్ర. అ. అథవా=లేదా, భామిని=ఓ! తారా! ఏనమ్=ఇతనిని, స్వయమేవ=స్వయముగా, ద్రష్టుమ్=చూచుటకు, అర్హసి=తగి ఉన్నావు. సాన్త్వయుక్తైః=బ్రతిమాలుకొనుటతో కూడిన, వచనైః=మాటలతో, ప్రసాదయితుమ్=అనుగ్రహింపచేసికొనుటకు, అర్హసి=తగియున్నావు.

తా. లేదా నీవే స్వయముగా వెళ్ళి ఈతనిని చూచి మంచిమాటలతో అనుగ్రహింపచేసికొనుము. 35

మూ. త్వద్దర్శనే విశుద్ధాత్మా వ ప కోపం కరిష్యతి,
వ హి స్త్రీషు మహాత్మానః క్వచిత్కుర్వన్తి దారుణమ్. 36

ప్ర. అ. విశుద్ధాత్మా=పరిశుద్ధమైన మనస్సు గల, సః=అతడు, త్వద్దర్శనే=నీ దర్శనము కలుగగా, కోపమ్=కోపమును, న కరిష్యతి= చేయడు. మహాత్మానః=మహాత్ములు, క్వచిత్=ఎక్కడను, స్త్రీషు= స్త్రీలవిషయమునందు, దారుణమ్=దారుణమును, న కుర్వన్తి హి=చేయరుకదా!

తా. నిన్ను చూడగానే పరిశుద్ధమైన మనస్సు గల ఆతని కోపము శాంతించును. మహాత్ములు ఎక్కడా కూడ స్త్రీలవిషయమున దారుణకృత్యము చేయరు కదా! 36

మూ. త్వయా సాన్త్వైరుపక్రాన్తం ప్రసన్నేన్ద్రియమానసమ్,
తతః కమలపత్రాక్షం ద్రక్ష్యామ్యహమరిన్దమమ్. 37

ప్ర. అ. సాన్త్వైః= సాంత్వవచనములతో, త్వయా=నీచేత, ఉపక్రాన్తమ్=సమీపింపబడిన, ప్రసన్నేంద్రియమానసమ్=ప్రసన్నమైన ఇంద్రియములు మనస్సు గల, కమలపత్రాక్షమ్=పద్మపత్రముల వంటి నేత్రములు గల, అరిన్దమమ్=శత్రుసంహారకుడైన ఆ లక్ష్మణుని, అహమ్=నేను, తతః=అటుపిమ్మట, ద్రక్ష్యామి=చూడగలను.

తా. నీవు మంచి మాటలతో దగ్గరకు వెళ్లిన పిమ్మట కమలపత్రముల వంటి నేత్రములు గల శత్రుసంహారకుడైన ఆ లక్ష్మణుని ఇంద్రియములు, మనస్సు ప్రసన్నము లగును. పిమ్మట నేను అతనిని చూచెదను. 37

మూ. సా ప్రస్ఖలన్తీ మదవిహ్వలాక్షీ
ప్రలమ్బకాఞ్చీగుణహేమసూత్రా,
సలక్షణా లక్ష్మణసన్నిధానం
జగామ తారా నమితాఙ్గయష్టిః. 38

ప్ర. అ. మదవిహ్వలాక్షీ=మదముచేత వ్యాకులమైన నేత్రములు గలది, ప్రలమ్బకాఞ్చీగుణహేమసూత్రా=వ్రేలాడుచున్న వడ్డాణము, బంగారు త్రాడు గలది, సలక్షణా=ఉత్తమలక్షణములు కలది, నమితాఙ్గయష్టిః=వంగిన శరీరము గలది అయిన, సా తారా=ఆ తార, ప్రస్ఖలన్తీ=తొట్రుపడుచు, లక్ష్మణసన్నిధానమ్=లక్ష్మణుని సమీపమును గూర్చి, జగామ=వెళ్లెను.

తా. ఆ తార నేత్రములు మదముచేత వ్యాకులములై ఉండెను. ఆమె శరీరమునందు వడ్డాణము, బంగారు సూత్రములు వ్రేలాడుచుండెను. ఉత్తమలక్షణసంపన్నురాలైన ఆమె శరీరము కొంచెము ముందుకు వంగి యుండెను. అట్టి తార తొట్రుపడుచు (కొంచెము తూలుచు) లక్ష్మణుని దగ్గరకు వెళ్లెను. 38

మూ. స తాం సమీక్ష్యైవ హరీశపత్నీం
తస్థావుదాసీనతయా మహాత్మా,
అవాఙ్ముఖోఽభూన్మనుజేన్ద్రపుత్రః
స్త్రీసన్నికర్షాద్వినివృత్తకోపః. 39

ప్ర. అ. మహాత్మా=మహాత్ముడైన, సః=ఆ, మనుజేన్ద్రపుత్రః= రాజకుమారుడు, హరీశపత్నీమ్=వానరరాజు భార్యయైన, తామ్=ఆమెను, సమీక్ష్యైవ=చూడగానే, ఉదాసీనతయా=ఉదాసీనత్వముతో, తస్థౌ= నిలబడెను. స్త్రీసన్నికర్షాత్=స్త్రీయొక్క సామీప్యమువలన, వినివృత్తకోపః= తొలగిన కోపము కలవాడై, అవాఙ్ముఖః=క్రిందికి ముఖము కలవాడు, అభూత్= ఆయెను.

తా. మహాత్ముడైన ఆ లక్ష్మణుడు తారను చూడగానే ఉదాసీనుడు అయ్యెను. స్త్రీ సమీపమునందు ఉండుటచేత కోపము తొలగి తల వంచుకొనెను.

మూ. సా సాధ్వయోగాచ్చ నివృత్తలజ్జా
దృష్టిప్రసాదాచ్చ వరేన్ద్రసూనోః,
ఉవాచ తారా ప్రణయప్రగల్భం
వాక్యం మహార్థం పరిసాన్త్వరూపమ్. 40

ప్ర. అ. పానయోగాచ్చ=మద్యపానసంబంధమువలనను, నరేంద్రసూనోః=ఆ రాజకుమారునియొక్క, దృష్టిప్రసాదాచ్చ=దృష్టిప్రసాదమువలనను, నివృత్తలజ్జా=నివర్తించిన లజ్జ గల, సా తారా=ఆ తార, మహార్థమ్= గొప్ప అర్థము గలది, పరిసాన్త్వరూపమ్=బ్రతిమాలుకొనుట అను రూపము గలది, ప్రణయప్రగల్భమ్= స్నేహముచేత ప్రగల్భముగా నున్నది అయిన, వాక్యమ్= వాక్యమును, ఉవాచ=పలికెను.

తా. మద్యము సేవించి యుండుటచేతను, లక్ష్మణుని దృష్టి ప్రసన్నముగా నుండుటచేతను ఆ తార పంకోచమును విడచి స్నేహముతో ప్రగల్భముగా మన్న గొప్ప అర్థము గల బ్రతిమాలుకొనున ట్లున్న వాక్యమును పలికెను. 40

మూ. కిం కోపమూలం మనుజేన్ద్రసూనో
కస్తే న పన్తిష్ఠతి వాజ్ఞిదేశే,
కః శుష్కవృక్షం వనమాపతన్తం
దవాగ్నిమాసీదతి నిర్విశఙ్కః. 41

ప్ర. అ. మనుజేన్ద్రసూనో=ఓ! రాజకుమారా! కోపమూలమ్=కోపమునకు కారణము, కిమ్=ఏమి? తే=నీయొక్క, వాజ్ఞిదేశే=ఆజ్ఞావాక్యమునందు, కః=ఎవడు, న పన్తిష్ఠతి=నిలువలేదు. శుష్కవృక్షమ్=ఎండిన వృక్షములు గల, వనమ్=వనమును గూర్చి, ఆపతన్తమ్=వచ్చుచున్న, దవాగ్నిమ్= దావాగ్నిని, కః=ఎవడు, నిర్విశఙ్కః=శంక లేనివాడై, ఆసీదతి= సమీపించుచున్నాడు.

తా. ఓ! రాజకుమారా! నీ కోపమునకు కారణము ఏమి? నీ ఆజ్ఞను పాటించనివాడు ఎవరు? ఎండిన వృక్షములతో నిండిన అడవి వైపు వచ్చుచున్న దావాగ్నిని నిర్భయముగా సమీపించుచున్నవాడు ఎవడు? 41

మూ. ప తస్యా వచనం శ్రుత్వా పాన్త్వపూర్వమశఙ్కితః,
భూయః ప్రణయదృష్టార్థం లక్ష్మణో వాక్యమబ్రవీత్. 42

ప్ర. అ. సః లక్ష్మణః=ఆ లక్ష్మణుడు, పాన్త్వపూర్వమ్=పాన్త్వనము పూర్వమునందు కలది, భూయః ప్రణయదృష్టార్థమ్=అధికమైన స్నేహముచేత చూపబడిన ప్రయోజనము కలది అయిన, తస్యాః వచనమ్=ఆమె మాటలను, శ్రుత్వా=విని, అశఙ్కితః=శంక లేనివాడై, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. ఆ లక్ష్మణుడు తార బ్రతిమాలుకొనుచు అధికమైన స్నేహముతో ప్రయోజనమును చూపుచు పలికిన మాటలు విని శంకలేనివాడై ఇట్లు పలికెను.

మూ. కిమయం కామవృత్తస్తే లుప్తధర్మార్థసఙ్గ్రహః,
భర్తా భర్తృహితే యుక్తే న చైనమవబుద్ధ్యసే. 43

ప్ర. అ. భర్తృహితే=భర్తయొక్క హితమునందు, యుక్తే=ఆసక్తురాలా, తే=నీయొక్క, భర్తా=భర్తయైన, అయమ్=ఇతడు, కామవృత్తః= కామప్రవృత్తి కల

వాడై, లుప్తధర్మార్థసఙ్గ్రహాఃలోపించిన ధర్మార్థముల సంపాదనము కలవాడై, కిమ్=ఎందువలన అట్లున్నాడు. ఏనమ్=ఇతనిని గూర్చి, న అవబుధ్యసే=నీవు తెలుసుకొనుటలేదు.

తా. భర్త హితమును కోరు ఓ తారా! నీ భర్త ధర్మార్థముల సంపాదనమును చేయక కామప్రవృత్తితో మాత్రమే ఎందు కున్నాడు? నీవు ఈతని దోషమును గుర్తించుటలేదు. 43

మూ. న చిన్తయతి రాజ్యార్థం సోఽస్మాన్ శోకపరాయణాన్,
సామాత్యపరిషత్తారే కామమేవోపసేవతే. 44

ప్ర.అ. తారే!=ఓ తారా! సామాత్యపరిషత్=అమాత్యపరిషత్తుతో కూడిన, సఃఆ సుగ్రీవుడు, రాజ్యార్థమ్=రాజ్యప్రయోజనమును, శోకపరాయణాన్= శోకమునకు అధీనులమైన, అస్మాన్=మమ్ములను గూర్చి, న చిన్తయతి= ఆలోచించుటలేదు. కామమేవ=కామమునే, ఉపసేవతే=సేవించుచున్నాడు.

తా. ఓ! తారా! అమాత్యపరిషత్తుతో కూడిన సుగ్రీవుడు భోగములను మాత్రమే సేవించుచు రాజ్యకార్యమును గూర్చి గాని, శోకాక్రాంతులమైన మమ్ములను గూర్చి గాని ఆలోచించుటలేదు. 44

మూ. స మాసాంశ్చతురఃకృత్వా ప్రమాణం ప్లవగేశ్వరఃసు,
వ్యతీతాంస్తావ్ మదోదగ్రో విహరన్నావబుధ్యతే. 45

ప్ర. అ. సఃప్లవగేశ్వరఃసు= ఆ సుగ్రీవుడు, చతురఃసు=నాలుగు, మాసాన్=మాసములను, ప్రమాణమ్=ప్రమాణములుగా, కృత్వా=చేసి, మదోదగ్రఃసు= మదముతో తీవ్రమైనవాడై, విహరన్=విహరించుచు, తాన్=ఆ మాసములను, వ్యతీతాన్=గడచినవాటినిగా, నావబుధ్యతే=తెలిపికొనుటలేదు.

తా. సుగ్రీవుడు నాలుగు మాసములు అవధిగా ఇచ్చి ఇపుడు మదమత్తుడై విహరించుచు ఆ మాసములు గడచిన విషయమును గుర్తించుటలేదు. 45

మూ. న హి ధర్మార్థసిద్ధ్యర్థం పానమేవం ప్రశస్యతే,
పానాదర్థశ్చ కామశ్చ ధర్మశ్చ పరిహీయతే. 46

ప్ర. అ. ధర్మార్థసిద్ధ్యర్థమ్=ధర్మార్థముల సిద్ధికొరకు, ఏవమ్=ఇట్లు, పానమ్=మద్యపానము, న ప్రశస్యతే హి=ప్రశంసించ బడదుకదా! పానాత్=పానమువలన, అర్థశ్చ=అర్థము, కామశ్చ=కామము, ధర్మశ్చ=ధర్మము, పరిహీయతే=తగ్గిపోవును.

తా. ఈ విధముగా మద్యపానము చేయుట ధర్మార్థముల సిద్ధిని కోరువాడు చేయదగినది కాదు. పానమువలన ధర్మ-అర్థ-కామములు మూడు చెడిపోవును.

మూ. ధర్మలోపో మహాంస్తావత్కృతే హ్యప్రతికుర్వతః,
అర్థలోపశ్చ మిత్రస్య నాశే గుణవతో మహాన్. 47

ప్ర. అ. కృతే=ఉపకారము చేయబడినదగుచుండగా, అప్రతికుర్వతః=ప్రత్యుపకారము చేయనివానికి, మహాన్=గొప్పదైన, ధర్మలోపః హి=ధర్మలోపము కలుగును కదా! గుణవతః=గుణవంతుడైన, మిత్రస్య=మిత్రునియొక్క, నాశే=నాశమునందు, మహాన్=గొప్ప, అర్థలోపశ్చ=అర్థలోపము కూడ కలుగును కదా!

తా. ఉపకారమును పొంది, ప్రత్యుపకారము చేయనివానికి గొప్ప ధర్మలోపము కలుగును. గుణవంతుడైన మిత్రుని పోగొట్టుకున్న వానికి గొప్ప అర్థలోపము కలుగును. 47

మూ. మిత్రం హ్యర్థగుణశ్రేష్ఠం సత్యధర్మపరాయణమ్,
తద్ద్వయం తు పరిత్యక్తం న తు ధర్మే వ్యవస్థితమ్. 48

ప్ర. అ. సత్యధర్మపరాయణమ్=సత్యమునందు, ధర్మమునందు ఆసక్తి గల, మిత్రమ్ =మిత్రుడు, అర్థగుణశ్రేష్ఠమ్=అర్థము విషయమున, గుణముల విషయమున శ్రేష్ఠుడు. తత్ ద్వయమ్=ఆ రెండు, పరిత్యక్తమ్=విడువబడిన, ధర్మే=ధర్మమునందు, వ్యవస్థితమ్=స్థితి, న తు=చేయబడలేదు.

తా. సత్యమునందు, ధర్మమునందు ఆసక్తి గల మిత్రుడు అర్థవిషయములందు, గుణవిషయములందు శ్రేష్ఠుడు. కాని నీ భర్త ఆ రెండింటిని విడిచినాడు. ధర్మమునందు నిలిచి ఉండలేదు. 48

మూ. తదేవం ప్రస్తుతే కార్యే కార్యమస్మాభిరుత్తరమ్,
యత్కార్యం కార్యతత్త్వజ్ఞే త్వముదాహర్తుమర్హసి. 49

ప్ర. అ. కార్యతత్త్వజ్ఞే=కార్యతత్త్వము తెలిసినదానా! తత్=ఆ కారణము వలన, ప్రస్తుతే కార్యే=ప్రస్తుతమైన కార్యము, ఏవమ్=ఈ విధముగా ఉండగా, అస్మాభిః=మాచేత, యత్=ఏ, ఉత్తరం కార్యమ్=తరువాతి కార్యము, కార్యమ్ =చేయదగినదో, త్వమ్=నీవు, ఉదాహర్తుమ్=చెప్పుటకు, అర్హసి= తగియున్నావు.

తా. కార్యతత్త్వము తెలిసిన ఓ తారా! ప్రస్తుతమైన మా కార్యము ఈ విధముగా నున్న పరిస్థితిలో, మేము ముందు ఏమి చేయవలెనో నీవే చెప్పుము.

మూ. సా తస్య ధర్మార్థసమాధియుక్తం
విశమ్య వాక్యం మధురస్వభావమ్,
తారా గతార్థే మనుజేన్ద్రకార్యే
విశ్వాసయుక్తం తమువాచ భూయః. 50

ప్ర. అ. సా తారా=ఆ తార, తస్య=లక్ష్మణునియొక్క, ధర్మార్థసమాధియు

క్తమ్ =ధర్మార్థనిశ్చయములతో కూడిన, మధురస్వభావమ్=మధురమైన స్వభావము గల, వాక్యమ్=వాక్యమును, నిశమ్య=విని, గతార్థే=గడచిన ప్రయోజనము గల, మనుజేన్ద్రికార్యే=రాముని కార్యము విషయమున, విశ్వాసయుక్తమ్= విశ్వాసముతో కూడిన, తమ్=ఆతనిని గూర్చి, భూయః=మరల, ఉవాచ= పలికెను.

తా. ధర్మార్థముల నిశ్చయముతో కూడిన, మధురమైన ఆ లక్ష్మణుని మాటలు విని తార కాలము మించిన రాముని కార్యము విషయమున దానిని ఎట్లైనను సాధించగలను అను విశ్వాసముతో కూడిన, లక్ష్మణునితో మరల ఇట్లు పలికెను. (లేదా రాముని కార్యము విషయమున విశ్వాసము కల్గునట్లుగా పలికెను.) 50

మూ. న కోపకాలః క్షితిపాలపుత్ర
న చాపి కోపః స్వజనే విధేయః,
త్వదర్థకామస్య జనస్య తస్య
ప్రమాదమప్యర్హసి వీర! సోఢుమ్. 51

ప్ర. అ. క్షితిపాలపుత్ర!=రాజకుమారా! కోపకాలః=కోపమునకు కాలము, న=కాదు. స్వజనే=స్వజనమునందు, కోపః=కోపము, న చాపి విధేయః= చేయదగినది కాదు. వీర!=వీరుడా! త్వదర్థకామస్య=నీ ప్రయోజనమునందు కోరిక గల, తస్య జనస్య=ఆ సుగ్రీవునియొక్క, ప్రమాదమపి=పొరపాటును కూడ, సోఢుమ్=సహించుటకు, అర్హసి=తగి ఉన్నావు.

తా. వీరుడవైన ఓ! రాజకుమారా! ఇది కోపమునకు కాలము కాదు. స్వజనము విషయమున కోపించకూడదు. నీ ప్రయోజనమును సాధించవలె నని కోరుచున్న ఆ సుగ్రీవుని పొరబాటును నీవు సహించవలెను. 51

మూ. కోపం కథం నామ గుణప్రకృష్టః
కుమార కుర్యాదపకృష్టసత్త్వే,
కస్త్వద్విధః కోపవశం హి గచ్ఛే
త్పత్త్వావరుద్ధస్తపసః ప్రసూతిః. 52

ప్ర. అ. కుమార!=ఓ! లక్ష్మణా! గుణప్రకృష్టః=గుణములచేత అధికమైనవాడు, అపకృష్టసత్త్వే=తక్కువ బలము కలవాని విషయమున, కోపమ్= కోపమును, కథం నామ=ఎట్లు, కుర్యాత్=చేయును. పత్త్వావరుద్ధః=ఉద్యమముతో కూడిన, తపసః=తపస్సునకు, ప్రసూతిః=ఉత్పత్తిస్థానము అయిన, త్వద్విధః= నీవంటి, కః=ఎవరు, కోపవశమ్=కోపమునకు వశమును, గచ్ఛేత్= పొందును?

తా. లక్ష్మణా! అధికమైన గుణములు గలవాడు, అల్పగుణములు కలవాని విషయమున కోపించునా? ఉద్యమశీలుడు, గొప్ప తపస్సు కలవాడు అయిన నీవంటివాడు కోపమునకు వశు డగునా! 52

మూ. జానామి కోపం హరివీరబన్ధో
ర్జానామి కార్యస్య చ కాలసఙ్గమ్,
జానామి కార్యం త్వయి యత్కృతం న
స్తచ్చాపి జానామి యదత్ర కార్యమ్. 53

ప్ర. అ. హరివీరబన్ధోఃసుగ్రీవుని మిత్రుడైన రామునియొక్క, కోపమ్=కోపమును గూర్చి, జానామి=ఎరుగుదును. కార్యస్య=కార్యముయొక్క, కాలసఙ్గమ్=కాలవిలంబనమును, జానామి=ఎరుగుదును. త్వయి=నీవిషయమున, నఃమాకు (మాచేత), యత్ కృతమ్=ఏది చేయబడినదో, కార్యమ్=ఆ కార్యమును, జానామి=ఎరుగుదును. అత్ర=ఈ విషయమున, యత్=ఏది, కార్యమ్=చేయదగినదో, తచ్చాపి=దానినికూడ, జానామి=ఎరుగుదును.

తా. రాముని కోపము ఎట్లు అమోఘమైనదో నాకు తెలియును. కార్యము విషయమున ఆలస్యమైన దని నాకు తెలియును. నీ విషయమున మేము చేసిన అపచారము కూడ నాకు తెలియును. ఇపుడు ఏమి చేయవలయునో ఆ విషయము కూడ నాకు తెలియును. 53

మూ. తచ్చాపి జానామి యథాఽవిషహ్యం
బలం నరశ్రేష్ఠ! శరీరజస్య,
జానామి యస్మింశ్చ జనేఽవబద్ధం
కామేన సుగ్రీవమసక్తమద్య. 54

ప్ర. అ. నరశ్రేష్ఠ=నరులలో శ్రేష్ఠుడవైన లక్ష్మణా! శరీరజస్య=మన్మథునియొక్క, బలమ్=బలము, యథా=ఎట్లు, అవిషహ్యమ్=సహింప శక్యము కానిదో, తచ్చాపి=దానిని కూడ, జానామి=ఎరుగుదును. యస్మిన్=ఏ, జనే=జనమునందు, సుగ్రీవమ్=సుగ్రీవుని, అసక్తమ్= నిర్విరామముగా, అద్య=ఇపుడు, కామేన=కామముచేత, అవబద్ధమ్= బద్ధుడై ఉన్నవానినిగా, జానామి=ఎరుగుదును.

తా. ఓ! లక్ష్మణా! మన్మథుని బలము ఎంత సహింప శక్యము గానిదో నాకు తెలియును. ఇపుడు సుగ్రీవుడు ఏ స్త్రీజనమునందు కామముతో నిరంతరము ఆసక్తుడై ఉన్నాడో వారు కూడ నాకు తెలియును. 54

మూ. వాకామతస్తే తవ బుద్ధిరస్తి
త్వం వై యథా మన్యువశం ప్రపన్నః,
న దేశకాలౌ హి న చార్థధర్మౌ
వవేక్షతే కామరతిర్మనుష్యః. 55

ప్ర. అ. త్వమ్=నీవు, యథా=ఎట్లు, మన్యువశమ్=కోపమునకు వశమును, ప్రపన్నఃపొందినావో, (దానిని బట్టి) తవ=నీయొక్క, బుద్ధిఃబుద్ధి,

కామతన్త్రే=మన్మథతంత్రమువందు, నాస్తి=లేదు. కామరతిః= కామమునందు ఆసక్తి గల, మనుష్యః=మనుష్యుడు, దేశకాలౌ= దేశకాలములను, న అవేక్షతే=చూడడు. అర్థధర్మౌ చ=అర్థధర్మములను కూడ, న =చూడడు.

తా. నీవు ఇట్లు కోపమునకు వశుడవగుట చూడగా నీకు కామతంత్రము నందు ఆసక్తి లేదని తెలియుచున్నది. కామమునందు ఆసక్తుడైన మనుష్యుడు దేశకాలములను కాని అర్థధర్మములను కాని చూడడు కదా! 55

మూ. తం కామవృత్తం మమ పన్నికృష్టం
కామాభియోగాచ్చ విముక్తలజ్జమ్,
క్షమస్వ తావత్పరవీరహన్త
ష్వ్వద్భ్రాతరం వానరవంశనాథమ్. 56

ప్ర. అ. పరవీరహన్తః=శత్రువీరులను సంహరించువాడా! కామవృత్తమ్= కామప్రవృత్తి కలవాడు, మమ=నాకు, పన్నికృష్టమ్=సమీపమునం దున్నవాడు, కామాభియోగాత్=కామావేశమువలన, విముక్తలజ్జమ్=విడువబడిన లజ్జ కలవాడు, త్వద్భ్రాతరమ్=నీ సోదరుడు, వానరవంశనాథమ్=వానరవంశమునకు ప్రభువు అయిన, తమ్=ఆ సుగ్రీవుని, క్షమస్వ=క్షమించుము.

తా. శత్రువీరులను సంహరించువాడా! కామప్రవృత్తి కలవాడై కామావేశ ముచేత పిగ్గు విడచి వా దగ్గరనే ఉన్న నీ సోదరుని వంటివాడైన ఆ సుగ్రీవుని క్షమించుము. 56

మూ. మహర్షయో ధర్మతపోఽభిరామాః
కామానుకామాః ప్రతిబద్ధమోహాః,
అయం ప్రకృత్యా చపలః కపిస్తు
కథం న పజ్జేత సుఖేషు రాజా. 57

ప్ర. అ. ధర్మతపోఽభిరామాః=ధర్మముచేత, తపస్సుచేత మనోహరులైన, మహర్షయః= మహర్షులు, కామానుకామాః=కామమును అనుసరించినవారు, ప్రతిబ ద్ధమోహాః= నిరంతరమైన మోహము కలవారు. కపిః=వానరుడు, ప్రకృత్యా=స్వభావ ముచేత, చపలః=చపలుడు అయిన, అయం రాజా=ఈ వానరరాజు, సుఖేషు= సుఖములయందు, కథమ్=ఎట్లు, న పజ్జేత=సక్తుడు కాకుండును?

తా. ధర్మముచేతను, తపస్సుచేతను పేరు పొందిన మహర్షులు కూడ కామవశులై నిరంతరము మోహముతో ఉందురు. వానరుడు, సహజముగా చపలస్వభావము గలవాడు అయిన సుగ్రీవుడు కామాసక్తుడు కాకుండ ఎట్లు ఉండగలడు? 57

మూ . ఇత్యేవముక్త్వా వచనం మహార్థం
పా వానరీ లక్ష్మణమప్రమేయమ్,
పునః పఖేలం మదవిహ్వలాక్షీ
భర్తుర్హితం వాక్యమిదం బభాషే. 58

ప్ర. అ. మదవిహ్వలాక్షీ=మదముచేత వ్యాకులమైన నేత్రములు గల, పా=ఆ, వానరీ=తార, అప్రమేయమ్=ఊహింప శక్యము గాని ప్రభావము గల, లక్ష్మణమ్=లక్ష్మణుని గూర్చి, ఇత్యేవమ్=ఇట్లు, మహార్థమ్=గొప్ప అర్థము గల, వచనమ్=వచనమును, ఉక్త్వా=పలికి, పునఃమరల, పఖేలమ్=విలాపముతో కూడుకున్నట్లుగా, భర్తుఃభర్తకు, హితమ్= హితమైన, ఇదం వాక్యమ్=ఈ వాక్యమును, బభాషే=పలికెను.

తా. మహాప్రభావశాలి యైన లక్ష్మణునితో ఆ తార ఈ విధముగా గొప్ప అర్థము గల వచనము పలికి మదముచేత వ్యాకులమైన నేత్రములు గలదై విలాసపూర్వకముగా తన భర్తకు హితమైన వాక్యమును మరల ఇట్లు పలికెను.

మూ. ఉద్యోగస్తు చిరాజ్ఞప్తః సుగ్రీవేణ వరోత్తమ,
కామస్యాపి విధేయేన తవార్థప్రతిసాధనే. 59

ప్ర. అ. నరోత్తమ!=నరులలో శ్రేష్ఠుడా! కామస్య=కామునకు, విధేయేనాపి=విధేయుడైనను, సుగ్రీవేణ=సుగ్రీవునిచేత, తవ=నీయొక్క, అర్థప్రతిసాధనే=కార్యమును సాధించుటకై, ఉద్యోగఃప్రయత్నము, చిరాజ్ఞప్తఃచిరకాలముక్రితమే ఆజ్ఞాపించబడినది.

తా. కామమునకు విధేయుడైనను సుగ్రీవుడు నీ కార్యమును సాధించుటకు తగు ప్రయత్నములు జరుగుటకు చాల కాలమునకు పూర్వమే ఆజ్ఞాపించి యున్నాడు. 59

మూ. ఆగతా హి మహావీర్యా హరయః కామరూపిణః,
కోటీశతసహస్రాణి వానానగనివాసినః. 60

ప్ర. అ. మహావీర్యాఃగొప్ప పరాక్రమముగల, కామరూపిణఃస్వేచ్ఛారూపములు గల, నానానగనివాసినఃఅనేక పర్వతములపై నివసించు, కోటీశతసహస్రాణికోట్లకొలది వందలకొలది, వేలకొలది, హరయఃవానరులు, ఆగతాఃహివచ్చినారు కదా?

తా. గొప్ప పరాక్రమము గలవారు, స్వేచ్ఛానుసారముగా రూపములను ధరించ గలవారు, అనేక పర్వతములమీద నివసించువారు అయిన వానరులు కోట్లకొలది, వందలకొలది, వేలకొలది వచ్చి ఉన్నారు కదా? 60

మూ. తదాగచ్ఛ మహాబాహో చారిత్రం రక్షితం త్వయా,
అచ్ఛలం మిత్రభావేన పతాం దారావలోకనమ్. 61

ప్ర.అ. మహాబాహో=గొప్ప బాహువులు కలవాడా! తత్=ఆ కారణము వలన, ఆగచ్ఛ=రమ్ము. త్వయా=నీచేత, చారిత్రమ్=మంచి చరిత్ర, రక్షితమ్=రక్షింపబడినది. పతామ్=పత్పురుషులకు, మిత్రభావేన=స్నేహభావముతో, దారావలోకనమ్=మిత్రుని భార్యలను చూచుట, అచ్ఛలమ్=కపటము కానిది (అధర్మము కానిది).

తా. మహాబాహువులు గలవాడా! అందువలన అంతఃపురమునకు రమ్ము; నీవు చరిత్రను రక్షించినావు. (నీవు మంచి నడవడిక కలవాడవు). సత్పురుషులు మైత్రీపురఃపరముగా మిత్రుల భార్యలను చూచుటలో దోషము లేదు. 61

మూ. తారయా చాప్యనుజ్ఞాతస్త్వరయా చాపి చోదితః,
ప్రవివేశ మహాబాహురభ్యన్తరమరిందమః. 62

ప్ర.అ. మహాబాహుః=గొప్ప బాహువులు కలవాడు, అరిందమః= శత్రుసంహారకుడు అయిన లక్ష్మణుడు, తారయా చాపి=తారచేత కూడ, అనుజ్ఞాతః=అనుమతింపబడినవాడై, త్వరయా చాపి=తొందరచేత కూడ, చోదితః=ప్రేరేపించబడినవాడై, అభ్యన్తరమ్=అంతఃపురమును, ప్రవివేశ= ప్రవేశించెను.

తా. శత్రుసంహారకుడు, మహాబాహువు అయిన లక్ష్మణుడు తార అనుమతించుటచేతను, కార్యమునకు సంబంధించిన తొందర ప్రేరేపించుట చేతను అంతఃపురములోనికి ప్రవేశించెను. 62

మూ. తతః సుగ్రీవమాసీనం కాఞ్చనే పరమాసనే,
మహార్హాస్తరణోపేతే దదర్శాదిత్యసంనిభమ్. 63
దివ్యాభరణచిత్రాఙ్గం దివ్యరూపం యశస్వినమ్,
దివ్యమాల్యామ్బరధరం మహేన్ద్రమివ దుర్జయమ్. 64
దివ్యాభరణమాలాభిః ప్రమదాభిః సమావృతమ్,
సంరబ్ధతరరక్తాక్షో బభూవాన్తకసంనిభః. 65

ప్ర. అ. తతః=అటుపిమ్మట, మహార్హాస్తరణోపేతే=గొప్ప మూల్యము గల ఆస్తరణముతో కూడిన, కాఞ్చనే=బంగారము వికారమైన, పరమాసనే=శ్రేష్ఠమైన ఆసనమునందు,ఆసీనమ్=కూర్చున్నవాడు, ఆదిత్యసంనిభమ్=సూర్యునితో సమానుడు, దివ్యాభరణచిత్రాఙ్గమ్=దివ్యములైన అలంకారములతో చిత్రమైన శరీరము కలవాడు, దివ్యరూపమ్=శ్రేష్ఠమైన రూపము కలవాడు, యశస్వినమ్=కీర్తి గలవాడు, దివ్యమాల్యామ్బరధరమ్=శ్రేష్ఠములైన మాలికలను, వస్త్రములను ధరించినవాడు, మహేన్ద్రమివ=మహేంద్రుడువలె, దుర్జయమ్=జయింప శక్యము కానివాడు, దివ్యా

భరణమాలాభిః=శ్రేష్ఠములైన ఆభరణములు మాలికలు గల, ప్రమదాభిః=స్త్రీలచేత, సమావృతమ్=చుట్టబడి ఉన్నవాడు అయిన, సుగ్రీవమ్=సుగ్రీవుని, దదర్శ=చూచెను. పంరబ్ధతరరక్తాక్షః=ఎక్కువ చలించిన ఎఱ్ఱని నేత్రములు కలవాడై, అన్తకసం నిభః=యమునితో సమానుడు, బభూవ=ఆయెను.

తా. పిమ్మట ఆ లక్ష్మణుడు అమూల్యమైన ఆస్తరణము కప్పిన బంగారు ఉత్తమాసనమునందు కూర్చున్న, సూర్యుని వంటి కాంతి గల సుగ్రీవుని చూచెను. శ్రేష్ఠమైన రూపము గల ఆతని శరీరము శ్రేష్ఠములైన అలంకారములతో చిత్రముగా ఉండెను. శ్రేష్ఠములైన పుష్పమాలలను, వస్త్రములను ధరించిన, యశఃశాలియైన ఆ సుగ్రీవుడు మహేంద్రుడు వలె జయింప శక్యము కానివాడు. ఆతని చుట్టూ దివ్యములైన ఆభరణములు, పుష్పమాలలు ధరించిన స్త్రీలు నిలచి ఉండిరి. ఆతనిని చూడగానే కోపముచేత కదలుచున్న ఎఱ్ఱనైన నేత్రములతో లక్ష్మణుడు యముడు వలె కనబడెను. 63-65

మూ. రుమాం తు వీరః పరిరభ్య గాఢం
వరాసనస్థో వరహేమవర్ణః,
దదర్శ సౌమిత్రిమదీనసత్త్వం
విశాలనేత్రః స విశాలనేత్రమ్. 66

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కింధాకాణ్డే
త్రయస్త్రింశః సర్గః.

ప్ర. అ. రుమామ్=రుమను, గాఢమ్=గాఢముగా, పరిరభ్య= కౌగలించుకొని, వరాసనస్థః=శ్రేష్ఠమైన ఆసనమునందున్న, వరహేమవర్ణః= శ్రేష్ఠమైన బంగారము వంటి వర్ణము గల, విశాలనేత్రః=విశాలములైన నేత్రములు గల, వీరః=వీరుడైన, సః=ఆ సుగ్రీవుడు, అదీనసత్త్వమ్=దీనము కాని బలము గలవాడు, విశాలనేత్రమ్=విశాలములైన నేత్రములు గలవాడు అయిన, సౌమిత్రిమ్= లక్ష్మణుని, దదర్శ=చూచెను.

తా. రుమను గాఢముగా కౌగలించుకొని శ్రేష్ఠమైన ఆసనముపై కూర్చొని యున్న శ్రేష్ఠమైన బంగారము వంటి వర్ణము గల విశాలనేత్రుడైన, వీరుడైన సుగ్రీవుడు, దైన్య మెరుగని బలము గలవాడు, విశాలనేత్రుడు అయిన లక్ష్మణుని చూచెను. 66

"బాలానందిని"అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో ముప్పదిమూడవ సర్గ సమాప్తము.

అథ చతుస్త్రింశః సర్గః

(సుగ్రీవుడు లక్ష్మణుని వద్దకు వెళ్లుట. లక్ష్మణుడు ఆతనిని భయపెట్టుట)

మూ. తమప్రతిహతం క్రుద్ధం ప్రవిష్టం పురుషర్షభమ్,
సుగ్రీవో లక్ష్మణం దృష్ట్వా బభూవ వ్యథితేన్ద్రియః. 1

ప్ర. అ. సుగ్రీవః=సుగ్రీవుడు, అప్రతిహతమ్=అడ్డుకొనబడకుండగా, ప్రవిష్టమ్=లోనికి ప్రవేశించిన, క్రుద్ధమ్=కోపించిన, పురుషర్షభమ్= పురుషశ్రేష్ఠుడైన, తం లక్ష్మణమ్=ఆ లక్ష్మణుని, దృష్ట్వా=చూచి, వ్యథితేన్ద్రియః=వ్యథ చెందిన ఇంద్రియములు కలవాడు, బభూవ=ఆయెను.

తా. ఎవ్వరిచేతను అడ్డగింపబడక లోనికి ప్రవేశించిన కోపావిష్టుడైన ఆ పురుషశ్రేష్ఠుడైన లక్ష్మణుని చూడగానే సుగ్రీవుని మనస్సు, ఇంద్రియములు చాల వ్యథ చెందెను. 1

మూ. క్రుద్ధం నిఃశ్వసమానం తం ప్రదీప్తమివ తేజసా,
భ్రాతుర్వ్యసనసంతప్తం దృష్ట్వా దశరథాత్మజమ్. 2
ఉత్పపాత హరిశ్రేష్ఠో హిత్వా సౌవర్ణమాసనమ్,
మహాన్మహేన్ద్రస్య యథా సుపలంకృత ఇవ ధ్వజః. 3

ప్ర. అ. క్రుద్ధమ్=కోపించినవాడు, నిఃశ్వసమానమ్=నిట్టూర్చుచున్నవాడు, తేజసా=తేజస్సుతో, ప్రదీప్తమివ=మండుచున్నట్లు ఉన్నవాడు, భ్రాతుః= సోదరుని యొక్క, వ్యసనసంతప్తమ్=దుఃఖముచేత తపింపచేయబడినవాడు అయిన, తమ్=ఆ, దశరథాత్మజమ్=లక్ష్మణుని, దృష్ట్వా=చూచి, హరిశ్రేష్ఠః= సుగ్రీవుడు, సౌవర్ణమ్=బంగారము వికారమైన, ఆసనమ్=ఆసనమును, హిత్వా=విడచి, మహేన్ద్రస్య=మహేంద్రునియొక్క, సుపలంకృతః=బాగుగా అలంకరించబడిన, మహాన్=గొప్పదైన, ధ్వజః యథా ఇవ=ధ్వజము వలె, ఉత్పపాత=పైకి ఎగిరి దిగెను.

తా. కోపించిన ఆ లక్ష్మణుడు తేజస్సుతో ప్రజ్వలించుచు నిట్టూర్పులు విడుచుచుండెను. అన్నగారికి కలిగిన కష్టములకు బాధ చెంది ఉన్న ఆతనిని చూడగానే సుగ్రీవుడు బంగారు ఆసనమునుండి బాగా అలంకరింపబడిన పెద్ద ఇంద్రధ్వజము వలె లేచి ఎగిరి క్రిందికి దిగెను. 2,3

మూ. ఉత్పతన్తమమాత్యేతూ రుమాప్రభృతయః స్త్రియః,
సుగ్రీవం గగనే పూర్ణం చన్ద్రం తారాగణా ఇవ. 4

ప్ర. అ. రుమాప్రభృతయః=రుమ మొదలైన, స్త్రియః=స్త్రీలు, ఉత్పత

న్తమ్=ఎగిరి లేచుచున్న, సుగ్రీవమ్=సుగ్రీవుని, గగనే= ఆకాశమునందు, పూర్ణమ్=పూర్ణ మైన, చన్ద్రమ్=చంద్రుని, తారాగణా ఇవ=నక్షత్రగణములు వలె, అనూ త్పేతుః=అనుసరించి లేచిరి.

తా. సుగ్రీవుడు తొందరగా లేచుట చూచి రుమ మొదలైన స్త్రీలు, ఆకాశములో పూర్ణచంద్రుని అనుసరించి నక్షత్రగణములువలె ఆతని అనుసరించి లేచిరి. 4

మూ. పంరక్తనయనః శ్రీమాన్ పంచచార కృతాఞ్జలిః,
బభూవావస్థితస్తత్ర కల్పవృక్షో మహానివ. 5

ప్ర. అ. పంరక్తనయనః=ఎఱ్ఱనైన నేత్రములు గల, శ్రీమాన్=శ్రీమంతుడైన సుగ్రీవుడు, కృతాఞ్జలిః=చేయబడిన దోసిలి కలవాడై, పంచచార=పంచరించెను (లక్ష్మణుని సమీపించెను). మహాన్=గొప్ప, కల్పవృక్షః ఇవ=కల్పవృక్షము వలె, తత్ర=అక్కడ, అవస్థితః=నిలిచినవాడు,, బభూవ=ఆయెను.

తా. మదిరామదముచేత ఎఱ్ఱనైన నేత్రములు గల శ్రీమంతుడైన సుగ్రీవుడు చేతులు జోడించి లక్ష్మణుని సమీపించి, గొప్ప కల్పవృక్షము వలె అక్కడ నిలచెను. 5

మూ. రుమాద్వితీయం సుగ్రీవం వారీమధ్యగతం స్థితమ్,
అబ్రవీల్లక్ష్మణః క్రుద్ధః పతారం శశినం యథా. 6

ప్ర. అ. పతారమ్=నక్షత్రములతో కూడిన, శశినం యథా=చంద్రుడు వలె, రుమాద్వితీయమ్=రుమతో కూడిన, వారీమధ్యగతమ్=స్త్రీల మధ్యయం దున్న, స్థితమ్=నిలచి ఉన్న, సుగ్రీవమ్=సుగ్రీవుని గూర్చి, క్రుద్ధః=కోపించిన, లక్ష్మణః=లక్ష్మణుడు, అబ్రవీత్=పలికెను.

తా. నక్షత్రములతో కూడిన చంద్రుడు వలె రుమతో కూడ స్త్రీల మధ్యయం దున్న సుగ్రీవుని చూచి లక్ష్మణుడు కోపముతో ఇట్లు పలికెను. 6

మూ. పత్త్వాభిజవపంపన్నః పానుక్రోశో జితేన్ద్రియః,
కృతజ్ఞః పత్యవాదీ చ రాజా లోకే మహీయతే. 7

ప్ర. అ. పత్త్వాభిజనసంపన్నః=బలముతోను ఉత్తమబంధుజనముతోనూ కూడినవాడు, పానుక్రోశః=జాలికలవాడు, జితేన్ద్రియః=జయించబడిన ఇంద్రియ ములు కలవాడు, కృతజ్ఞః=కృతజ్ఞుడు, పత్యవాదీ చ=పత్యము పలుకువాడు అయిన, రాజా=రాజు,లోకే=లోకమునందు, మహీయతే=పూజింపబడును.

తా. బలము, ఉత్తమబంధుజనము ఉన్నవాడు, జాలి కలవాడు, ఇంద్రియములను జయించినవాడు, కృతజ్ఞుడు, పత్యమునే పలుకువాడు, అయిన

రాజు లోకములో గౌరవమును పొందును. 7

మూ. యస్తు రాజా స్థితోఽధర్మే మిత్రాణాముపకారిణామ్,
మిథ్యా ప్రతిజ్ఞాం కురుతే కో నృశంసతరస్తతః. 8

ప్ర. అ. యః=ఏ, రాజా=రాజు, అధర్మే=అధర్మమునందు, స్థితః=ఉన్నవాడై, ఉపకారిణామ్=ఉపకారము చేసిన వారికి, మిథ్యా=అసత్యమైన, ప్రతిజ్ఞామ్=ప్రతిజ్ఞను, కురుతే=చేయునో, తతః=వానికంటె, నృశంసతరః=ఎక్కువ క్రూరుడు, కః=ఎవడు?

తా. ఏ రాజు అధర్మాత్ముడై, ఉపకారము చేసిన మిత్రులకు, సహాయము చేసెద నని అసత్యమైన ప్రతిజ్ఞ చేయునో వానికంటె ఎక్కువ క్రూరుడెవ్వడును ఉండడు. 8

మూ. శతమశ్వానృతే హన్తి సహస్రం తు గవానృతే,
ఆత్మానం స్వజనం హన్తి పురుషః పురుషానృతే. 9

ప్ర. అ.పురుషః=పురుషుడు, అశ్వానృతే=అశ్వనిమిత్తము అసత్య మాడినప్పుడు, శతమ్=నూరు అశ్వములను, హన్తి=చంపుచున్నాడు. గవానృతే=గోవు నిమిత్తము అసత్యము పలికి నప్పుడు, సహస్రమ్=వెయ్యి ఆవులను చంపుచున్నాడు. పురుషానృతే=పురుషుని విషయమునందు అసత్యము పలికిప్పుడు, ఆత్మానమ్=తనను, స్వజనమ్=స్వజనమును, హన్తి= చంపుచున్నాడు.

తా. అశ్వము విషయమున (అశ్వమును దానము చేసెదను అని మాట ఇచ్చి తప్పుట వంటి) అసత్యమును పలికినవానికి నూరు అశ్వములను చంపిన పాపము వచ్చును. గోవు విషయమునందు అసత్యము పలికినవానికి వేయి గోవులను చంపిన పాపము వచ్చును. పురుషునకు మాట ఇచ్చి తప్పినవానికి తన బంధువులను చంపి, తనను చంపుకొనిన పాపము వచ్చును. 9

మూ. పూర్వం కృతార్థో మిత్రాణాం న తత్ప్రతికరోతి యః,
కృతఘ్నః సర్వభూతానాం స వధ్యః ప్లవగేశ్వర. 10

ప్ర. అ. ప్లవగేశ్వర=సుగ్రీవుడా! పూర్వమ్=ముందు, కృతార్థః= నెరవేరిన తన పని గల, యః=ఎవడు, మిత్రాణామ్=మిత్రులకు, తత్= దానిని(కి), న ప్రతికరోతి=ప్రత్యుపకారము చేయడో, కృతఘ్నః=కృతఘ్నుడైన, సః=అతడు, సర్వభూతానామ్=సకలజనులకు, వధ్యః=వధ్యుడు.

తా. సుగ్రీవా! తన పని ముందు ముగించుకొని సాహాయ్యము చేసిన మిత్రులకు ప్రత్యుపకారము చేయని కృతఘ్నుని అందరూ చంపివేయుదురు.10

మూ. గీతోఽయం బ్రహ్మణా శ్లోకః సర్వలోకనమస్కృతః,
దృష్ట్వా కృతఘ్నం క్రుద్ధేన తన్నిబోధ ప్లవంగమ. 11

ప్ర. అ. ప్లవఙ్గమ=సుగ్రీవుడా! కృతఘ్నమ్=కృతఘ్నుని, దృష్ట్వా= చూచి, క్రుద్ధేన=కోపించిన, బ్రహ్మణా=బ్రహ్మచేత, సర్వలోకనమస్కృతః= సమస్తలోకము చేత నమస్కరించబడిన, అయమ్=ఈ, శ్లోకః=శ్లోకము, గీతః=చదవబడినది. తత్=దానిని, నిబోధ=తెలిపికొనుము.

తా. సుగ్రీవా! కృతఘ్నుని చూచి కోపించిన బ్రహ్మదేవుడు సకలలోకములచేత ఆదరింపబడిన ఒక శ్లోకమును చదివినాడు. దానిని వినుము.

మూ. గోఘ్నే చైవ సురాపే చ చౌరే భగ్నవ్రతే తథా,
నిష్కృతిర్విహితా సద్భిః కృతఘ్నే నాస్తి నిష్కృతిః. 12

ప్ర. అ. గోఘ్నే=గోవును చంపినవానియందు, సురాపే చ=సుర త్రాగినవానియందు, చౌరే=దొంగయందు, తథా=అట్లే, భగ్నవ్రతే=భగ్నమైన వ్రతము కలవానియందు, సద్భిః=సత్పురుషులచేత, నిష్కృతిః=ప్రాయశ్చిత్తము, విహితా=విధింపబడినది. కృతఘ్నే=కృతఘ్నునియందు, నిష్కృతిః= ప్రాయశ్చిత్తము, నాస్తి=లేదు.

తా. గోహత్య చేసినవానికి, సురాపానము చేసినవానికి, దొంగకు, వ్రతభంగము జరిగినవానికి సత్పురుషులు ప్రాయశ్చిత్తములు చెప్పి ఉన్నారు. కాని కృతఘ్నునికి ప్రాయశ్చితము లేదు. 12

మూ. అనార్యస్త్వం కృతఘ్నశ్చ మిథ్యావాదీ చ వానర,
పూర్వం కృతార్థో రామస్య న తత్ ప్రతికరోషి యత్. 13

ప్ర. అ. వానర=సుగ్రీవా! పూర్వమ్=ముందుగా, కృతార్థః=చేయబడిన కార్యము గల, త్వమ్=నీవు, యత్=ఏ కారణమువలన, రామస్య= రామునకు, న ప్రతికరోషి=ప్రత్యుపకారము చేయుటలేదో, తత్=ఆ కారణమువలన, అనార్యః=చెడ్డవాడవు. కృతఘ్నశ్చ=కృతఘ్నుడవు. మిథ్యావాదీ చ=అసత్యముగా మాటలాడుచున్నవాడవు.

తా. సుగ్రీవా! ముందుగా నీ పని పూర్తి చేసికొనిన నీవు ఇప్పుడు రామునకు ప్రత్యుపకారము చేయుటలేదు; నీవు చెడ్డవాడవు; కృతఘ్నుడవు; అసత్యవాదివి. 13

మూ. నను నామ కృతార్థేన త్వయా రామస్య వానర,
సీతాయా మార్గణే యత్నః కర్తవ్యః కృతమిచ్ఛతా. 14

ప్ర.అ. వానర=సుగ్రీవుడా! కృతార్థేన=కృతార్థుడవైన, రామస్య= రామునియొక్క, కృతమ్=కార్యమును, ఇచ్ఛతా=కోరుచున్న, త్వయా= నీచేత, సీతాయాః=సీతయొక్క, మార్గణే=అన్వేషణమునందు, యత్నః= ప్రయత్నము, ననునామ కర్తవ్యః=చేయదగినది కదా!

తా. సుగ్రీవా! నీ కార్యమును పూర్తి చేసికొనిన నీవు రాముని కార్యమును సాధించుటకొరకు సీతాన్వేషణమునకై ప్రయత్నము చేయవలసి ఉన్నది కదా!14

మూ. స త్వం గ్రామ్యేషు భోగేషు సక్తో మిథ్యాప్రతిశ్రవః,
న త్వాం రామో విజానీతే సర్పం మణ్డూకరావిణమ్. 15

ప్ర. అ. మిథ్యాప్రతిశ్రవః=అసత్యమైన ప్రతిజ్ఞ గల, సః త్వమ్=అట్టి నీవు, గ్రామ్యేషు భోగేషు=స్త్రీలతో విహరించుటయందు, సక్తః=ఆసక్తుడవుగా ఉన్నావు. రామః=రాముడు, త్వామ్=నిన్ను, మణ్డూకరావిణమ్=కప్ప కూత గల, సర్పమ్=సర్పమునుగా, న విజానీతే=ఎరుగడు.

తా. నీవు ప్రతిజ్ఞను నిలుపుకొనక స్త్రీలతో కలిసి భోగములు అనుభవించుచున్నావు. నీవు కప్ప కూతలు కూసే సర్ప మని రాముడు ఎరుగడు. 15

మూ. మహాభాగేన రామేణ పాపః కరుణవేదినా,
హరీణాం ప్రాపితో రాజ్యం త్వం దురాత్మా మహాత్మనా. 16

ప్ర. అ. మహాభాగేన=గొప్ప భాగ్యము కలవాడు, మహాత్మనా=మహాత్ముడు, కరుణవేదినా=దయ కలవాడు అయిన, రామేణ=రామునిచేత, పాపః=పాపివి, దురాత్మా=దుష్టబుద్ధివి అయిన, త్వమ్=నీవు, హరీణామ్= వానరులయొక్క, రాజ్యమ్=రాజ్యమును, ప్రాపితః=పొందింపబడినావు.

తా. మహాభాగ్యశాలి, మహాత్ముడు, కరుణాశీలుడు అయిన రాముడు, పాపాత్ముడవు, దుష్టబుద్ధివీ అయిన నిన్ను వానరులకు రాజునుగా చేసినాడు! 16

మూ. కృతం చేన్నాభిజానీషే రాఘవస్య మహాత్మనః,
పశ్యేస్త్వం విశిఖైర్బాణైర్హతో ద్రక్ష్యసి వాలినమ్. 17

ప్ర. అ. త్వమ్=నీవు, మహాత్మనః=మహాత్ముడైన, రాఘవస్య= రాముని యొక్క, కృతమ్=చేయబడిన ఉపకారమును, నాభిజానీషే యది= గుర్తించ కపోయినట్లయితే, పశ్యః=వెంటనే, విశిఖైః=వాడియైన, బాణైః= బాణములచేత, హతః=చంపబడినవాడవై, వాలినమ్=వాలిని, ద్రక్ష్యసే= చూడగలవు.

తా. మహాత్ముడైన రాముడు నీకు చేసిన ఉపకారమును గుర్తు ఉంచుకొని నీ కర్తవ్యమును చేయకపోయినచో ఇప్పుడే వాడియైన బాణములచేత చంపబడిన వాడవై వాలిని చూడగలవు. 17

మూ. స వ పంకుచితః పన్థా యేన వాలీ హతో గతః,
సమయే తిష్ఠ సుగ్రీవ మా వాలిపథమన్వగాః. 18

ప్రతిపదార్థతాత్పర్యములకు 30 వ సర్గ 81 వ శ్లోకము చూడుడు.

మూ. న మానమిక్ష్వాకువరస్య కార్ముకా
చ్ఛరాంశ్చ తాన్ పశ్యసి వజ్రసంనిభాన్,
తతః సుఖం వామ నిషేవసే సుఖీ
న రామకార్యం మనసాప్యవేక్షసే. 19

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కింధాకాణ్డే
చతుస్త్రింశః సర్గః.

ప్ర. అ. నూనమ్=నిశ్చయముగా, ఇక్ష్వాకువరస్య=రామునియొక్క, కార్ముకాత్=బాణమునుండి, వజ్రసంనిభాన్=వజ్రముతో సమానములైన, తాన్= ఆ, శరాన్=బాణములను, న పశ్యసి=(నీవు)చూచుటలేదు. తతః= అందువలననే, సుఖీ=సుఖవంతుడవై, సుఖమ్=సుఖమును, నిషేవసే నూనం=సేవించుచున్నావు. మనసాపి=మనస్సుచేత కూడ, రామకార్యమ్= రాముని కార్యమును, న అవేక్షసే=చూచుటలేదు.

తా. నీవు నిజముగా రాముని ధనస్సునుండి బయలుదేరిన, వజ్రాయుధమువంటి బాణములను చూడలేదు. అందుచేత నిశ్చింతుడవై సుఖమును అనుభవించుచున్నా మనుకొనుచున్నావు. రాముని కార్యమును గూర్చి మనస్సులో కూడ తలచుటలేదు. 19

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో ముప్పదినాల్గవ సర్గ సమాప్తము.

అథ పఞ్చత్రింశః సర్గః

(తార యుక్తియుక్తములైన మాటలు చెప్పి లక్ష్మణుని శాంతింపచేయుట)

మూ. తథా బ్రువాణం సౌమిత్రిం ప్రదీప్తమివ తేజసా,
అబ్రవీల్లక్ష్మణం తారా తారాధిపనిభాననా. 1

ప్ర. అ. తథా=అట్లు, బ్రువాణమ్=పలుకుచున్నవాడు, తేజసా= తేజస్సుతో, ప్రదీప్తమివ=మండుచున్నట్లు ఉన్నవాడు అయిన, సౌమిత్రిమ్= సుమిత్రాకుమారుడైన, లక్ష్మణమ్=లక్ష్మణుని గూర్చి, తారాధిపనిభాననా= చంద్రుని వంటి ముఖము గల, తారా=తార, అబ్రవీత్=పలికెను.

తా. తేజస్సుతో ప్రజ్వలించుచున్నాడా అన్నట్లున్న సుమిత్రాకుమారుడైన లక్ష్మణుని మాటలు విని చంద్రుని వంటి ముఖము గల తార ఇట్లు పలికెను.1

మూ. నైవం లక్ష్మణ వక్తవ్యో వాయం పరుషమర్హతి,
హరీణామీశ్వరః శ్రోతుం తవ వక్త్రాద్విశేషతః. 2

ప్ర. అ. లక్ష్మణ=లక్ష్మణుడా! అయమ్=ఈ, హరీణామీశ్వరః=వానరరాజు, ఏవమ్=ఇట్లు, న వక్తవ్యః=పలకదగినవాడు కాదు. విశేషతః=విశేషించి, తవ=నీయొక్క, వక్త్రాత్=ముఖమునుండి, పరుషమ్=పరుషవాక్యమును, శ్రోతుమ్=వినుటకు, నార్హతి=తగడు.

తా. లక్ష్మణా! వానరరాజైన ఈ సుగ్రీవునితో నీవు ఇట్లు పలుకుట తగదు. ఇతడు విశేషించి నీ నోటినుండి ఇట్టి పరుషవాక్యములు వినుటకు తగినవాడు కాదు. 2

మూ. నైవాకృతజ్ఞః సుగ్రీవో న శఠో వాపి దారుణః,
నైవానృతకథో వీర న జిహ్మశ్చ కపీశ్వరః. 3

ప్ర. అ. వీర=ఓ! వీరుడా! కపీశ్వరః=వానరప్రభువైన, సుగ్రీవః= సుగ్రీవుడు, అకృతజ్ఞః=కృతజ్ఞుడు కానివాడు, న=కాడు. శఠః= రహస్యముగా అపకారము చేసేవాడు, న=కాడు. దారుణః అపి=క్రూరుడు కూడ, న=కాడు. అనృతకథః=అసత్యము మాటలాడువాడు, నైవ=కాదు. జిహ్మః చ=కుటిలస్వభావము కలవాడు కూడ, న=కాడు.

తా. ఓ! వీరుడా! వానరరాజైన ఈ సుగ్రీవుడు కృతజ్ఞత లేనివాడు కాని, శఠుడుగాని, క్రూరుడు గాని, అసత్యము పలుకువాడు గాని, కుటిలస్వభావము

కలవాడు గాని కాడు. 3

మూ. ఉపకారం కృతం వీరో వాప్యయం విస్మృతః కపిః,
రామేణ వీర సుగ్రీవో యదన్యైర్దుష్కరం రణే. 4

ప్ర. అ. వీర=వీరుడా! కపిః=వానరుడైన, అయం సుగ్రీవః=ఈ సుగ్రీవుడు, రణే=యుద్ధమునందు, యత్=ఏది, అన్యైః=ఇతరులచేత, దుష్కరమ్=చేయ శక్యము కానిదో అట్టి, రామేణ=రామునిచేత, కృతమ్= చేయబడిన, ఉపకారమ్=ఉపకారమును, న విస్మృతః అపి=మరువలేదు కూడా.

తా. యుద్ధములో ఇతరు లెవ్వరూ చేయజాలని ఉపకారము రాముడు చేసి ఉన్నాడు. ఆ ఉపకారమును సుగ్రీవుడు మరచిపోలేదు. 4

మూ. రామప్రసాదాత్కీర్తిం చ కపిరాజ్యం చ శాశ్వతమ్,
ప్రాప్తవానిహ సుగ్రీవో రుమాం మాం చ పరంతప. 5

ప్ర. అ. పరంతప=శత్రువులను బాధించువాడా! సుగ్రీవః=సుగ్రీవుడు, ఇహ=ఇక్కడ, రామప్రసాదాత్=రాముని అనుగ్రహమువలన, కీర్తిం చ= కీర్తిని, శాశ్వతమ్=శాశ్వతమైన, కపిరాజ్యం చ=వానరరాజ్యమును, రుమామ్=రుమను, మాం చ=నన్ను, ప్రాప్తవాన్=పొందినాడు.

తా. శత్రుసంహారకుడవైన లక్ష్మణా! రాముని అనుగ్రహమువల్లనే సుగ్రీవుడు ఇప్పుడు కీర్తిని, శాశ్వతమైన వానరరాజ్యమును, రుమను, నన్ను పొందగలిగినాడు. 5

మూ. సుదుఃఖశయితః పూర్వం ప్రాప్యేదం సుఖముత్తమమ్,
ప్రాప్తకాలం న జానీతే విశ్వామిత్రో యథా మునిః. 6

ప్ర. అ. పూర్వమ్=పూర్వము, సుదుఃఖశయితః=చాల దుఃఖముతో శయనించిన ఇతడు, ఉత్తమమ్=ఉత్తమమైన, ఇదమ్=ఈ, సుఖమ్=సుఖమును, ప్రాప్య=పొంది, విశ్వామిత్రః మునిః యథా=విశ్వామిత్రమని వలె, ప్రాప్తకాలమ్=వచ్చిన సమయమును (సమయోచితమైన కార్యమును) న జానీతే= తెలిసికొనుట లేదు.

తా. పూర్వము సుఖముగా నిద్ర కూడ ఎరుగని ఈ సుగ్రీవుడు ఉత్తమమైన ఈ సుఖము లభించగానే, విశ్వామిత్రముని వలె, సమయము వచ్చిన దని గుర్తించుట లేదు. 6

మూ. ఘృతాచ్యాం కిల సంసక్తో దశ వర్షాణి లక్ష్మణ,
అహోఽమన్యత ధర్మాత్మా విశ్వామిత్రో మహామునిః. 7

ప్ర. అ. లక్ష్మణ=లక్ష్మణా! ధర్మాత్మా=ధర్మాత్ముడైన, మహామునిః= మహామునియైన, విశ్వామిత్రః=విశ్వామిత్రుడు, దశ=పది, వర్షాణి= సంవత్సరము

లను, ఘృతాచ్యామ్=ఘృతాచి అను అప్సరః స్త్రీ యందు, సంసక్తః= ఆసక్తుడై, అహాఃఒక్కరోజునుగా, అమన్యత కిల=తలచెనట.

తా. లక్ష్మణా! ధర్మాత్ముడు, మహామునీ అయిన విశ్వామిత్రుడు పది సంవత్సరములు ఘృతాచియందు ఆసక్తి కలవాడై యుండి ఆ కాలమును ఒక్క రోజుగా తలచెనట.

వి. బాలకాండలోని విశ్వామిత్రోపాఖ్యానములో మేనక అని ఉన్నది గాన ఇక్కడ ఘృతాచి అనగా మేనక అని గ్రహించవలె నని కొందరు వ్యాఖ్యాతలు, విశ్వామిత్రుడు ఘృతాచియందు కూడ సక్తుడైనట్లు దీనిని బట్టి గ్రహించవలె నని మరికొందరు వ్యాఖ్యాతలు వ్రాసినారు. 7

మూ. స హి ప్రాప్తం న జానీతే కాలం కాలవిదాం వరః,
విశ్వామిత్రో మహాతేజాః కిం పునర్యః పృథగ్ జనః. 8

ప్ర. అ. కాలవిదామ్=కాలమును ఎరిగినవారిలో, వరఃశ్రేష్ఠుడు, మహాతేజాఃగొప్ప తేజస్సు కలవాడు అయిన, సఃఆ, విశ్వామిత్రఃవిశ్వామిత్రుడు కూడ, ప్రాప్తకాలమ్=వచ్చిన సమయమును, న జానీతే=ఎరుగలేదు. యఃఎవడు, పృథగ్ జనఃసామాన్యజనుడో అతడు, కిం పునఃచెప్పనేల?

తా. కాలవేత్తలలో శ్రేష్ఠుడు, గొప్ప తేజస్సు కలవాడు అయిన ఆ విశ్వామిత్రుడే కాలమును గుర్తించజాలకపోయినా డనగా సామాన్యుని విషయము చెప్పవలెనా? 8

మూ. దేహధర్మగతస్యాస్య పరిశ్రాన్తస్య లక్ష్మణ,
అవితృప్తస్య కామేషు రామః క్షన్తు మిహార్హతి. 9

ప్ర. అ. లక్ష్మణలక్ష్మణా! దేహధర్మగతస్యదేహధర్మమును అనుసరించుచున్నవాడు, పరిశ్రాన్తస్యఅలసి ఉన్నవాడు, కామేషుకామముల యందు, అవితృప్తస్యతృప్తి చెందనివాడు అయిన, అస్యఈతని విషయమున, రామఃరాముడు, ఇహఇప్పుడు, క్షన్తుమ్క్షమించుటకు, అర్హతితగిఉన్నాడు.

తా. లక్ష్మణా! దేహధర్మమును అనుసరించుచు, కామముల విషయమున తృప్తి చెందక, అలసి ఉన్న ఈతనివి ఇప్పుడు రాముడు క్షమించవలెను. 9

మూ. న చ రోషవశం తాత గన్తుమర్హసి లక్ష్మణ,
నిశ్చయార్థమవిజ్ఞాయ పహసా ప్రాకృతో యథా. 10

ప్ర. అ. తాత = తండ్రీ! లక్ష్మణ =లక్ష్మణా! నిశ్చయార్థమ్=యథార్థమును, అవిజ్ఞాయ =తెలిసికొనకుండగా, ప్రాకృతో యథా =సామాన్యపురుషుడువలె, పహసా = తొందరగా, రోషవశమ్ = రోషవశమును, గన్తుమ్ = పొందుటకు, న అర్హసి = తగవు.

తా. నాయనా! లక్ష్మణా! యథార్థమును తెలిపికొనకుండగా, సామాన్యమానవుడు వలె తొందరపడి రోషమునకు వశుడవు కాకుము. 10

మూ. పత్త్వయుక్తా హి పురుషాస్త్వద్విధాః పురుషర్షభ,
అవిమృశ్య వ రోషస్య పహపా యాన్తి వశ్యతామ్. 11

ప్ర. అ. పురుషర్షభ = పురుషశ్రేష్ఠుడా! పత్త్వయుక్తాః =ఉత్తమమైన బుద్ధి గల, త్వద్విధాః =నీవంటి, పురుషాః= పురుషులు, అవిమృశ్య = అలోచించకుండగా, పహపా =శీఘ్రముగా, రోషస్య = రోషమునకు, వశ్యతామ్ =వశులగుటను, న యాన్తి = పొందరు.

తా. పురుషశ్రేష్ఠుడా! బుద్ధిమంతులైన నీ వంటి పురుషులు విమర్శ లేకుండగా తొందరపడి కోపమునకు వశులు కారు కదా? 11

మూ. ప్రపాదయే త్వాం ధర్మజ్ఞ సుగ్రీవార్థం పమాహితా,
మహోవ్ రోషపముత్పన్నః పంరమ్భస్త్యజ్యతామయమ్. 12

ప్ర. అ. ధర్మజ్ఞ = ధర్మములను ఎరిగినవాడా! పమాహితా = ఏకాగ్రచిత్తము గలదానవై, సుగ్రీవార్థమ్ =సుగ్రీవుని నిమిత్తము, త్వామ్= నిన్ను, ప్రపాదయే = బ్రతిమాలుచున్నాను. రోషపముత్పన్నః =రోషమువలన కలిగిన, మహోవ్ =గొప్పదైన, అయమ్ =ఈ, పంరమ్భః =తొందర, త్యజ్యతామ్ =విడువబడుగాక.

తా. ధర్మములు తెలిసిన ఓ! లక్ష్మణా ! నేను సుగ్రీవునికొరకు ఏకాగ్రచిత్తురాలనై నిన్ను వేడుకొనుచున్నాను. రోషమువలన పుట్టిన ఈ గొప్ప ఆవేశమును విడువుము. 12

మూ. రుమాం మాం చాఙ్గదం రాజ్యం ధనధాన్యవసూని చ,
రామప్రియార్థం సుగ్రీవస్త్యజేదితి మతిర్మమ. 13

ప్ర. అ. సుగ్రీవః =సుగ్రీవుడు, రామప్రియార్థమ్ =రాముని ప్రియముకొరకు, రుమామ్ =రుమను, మాం చ = నన్ను, అఙ్గదమ్ =అంగదుని, రాజ్యమ్ = రాజ్యమును, ధనధాన్యవసూని చ = ధనమును, ధాన్యమును, రత్నములను, త్యజేత్ = విడచును, ఇతి =అని, మమ = నాయొక్క, మతిః =బుద్ధి.

తా. సుగ్రీవుడు రామునకు ప్రియము చేయుటకు రుమను, నన్ను, అంగదుని, రాజ్యమును, ధనధాన్యములను, రత్నములను కూడ త్యజించు నని నా అభిప్రాయము. 13

మూ. పమావేష్యతి సుగ్రీవః పీతయా పహ రాఘవమ్,
శశాఙ్కమివ రోహిణ్యా హత్వా తం రాక్షపాధమమ్. 14

ప్ర. అ. సుగ్రీవః =సుగ్రీవుడు, రాక్షసాధమమ్=రాక్షసులలో అధముడైన, తమ్ = ఆ రావణుని , హత్వా =చంపి, శశాఙ్కమ్ =చంద్రుని, రోహిణ్యా ఇవ =రోహిణితో వలె, రాఘవమ్ =రాముని, సీతయా సహ =సీతతో కూడా, సమావేష్యతి = చేర్చగలడు.

తా. సుగ్రీవుడు రాక్షసాధముడైన రావణుని చంపి చంద్రుని రోహిణితో చేర్చినట్లు రాముని సీతతో చేర్చగలడు. 14

మూ. శతకోటిసహస్రాణి లఙ్కాయాం కిల రక్షసామ్,
అయుతాని చ షట్త్రింశత్సహస్రాణి శతాని చ. 15

ప్ర. అ. లఙ్కాయామ్ = లంకయందు, రక్షసామ్ =రాక్షసులయొక్క, శతకోటిసహస్రాణి = నూరుకోట్ల సహస్రములు, షట్‌త్రింశత్ =ముప్పది ఆరు, అయుతాని చ = అయుతములు (పదివేలు), సహస్రాణి = వేలు, శతాని చ =వందలు, (ఉన్నవట).

తా. లంకలో నూరుకోట్ల వేల రాక్షసులు, ముప్పది ఆరు అయుతముల, వేల, వందల సంఖ్యలో రాక్షసు లున్నారట. 15

మూ. అహత్వా తాంశ్చ దుర్ధర్షాన్ రాక్షసాన్ కామరూపిణః,
అశక్యం రావణం హన్తుం యేన సా మైథిలీ హృతా. 16

ప్ర. అ. దుర్ధర్షాన్ =ఎదిరింప శక్యము కాని, కామరూపిణః = స్వేచ్ఛారూపములు గల, తాన్=ఆ, రాక్షసాన్ = రాక్షసులను, అహత్వా =చంప కుండగా, యేన=ఎవనిచేత, సా =ఆ, మైథిలీ =సీత, హృతా =హరించబడినదో, రావణమ్= అట్టి రావణుని, హన్తుమ్= చంపుటకు, అశక్యమ్ = శక్యము కాదు.

తా. ఇచ్ఛానుసారము రూపములు ధరించగలిగిన, ఎదిరింప శక్యము కానివారైన ఆ రాక్షసులను చంపకుండగా సీతను హరించిన రావణుని చంపుట శక్యముకాదు. 16

మూ. తే వ శక్యా రణే హన్తుమసహాయేన లక్ష్మణ,
రావణః క్రూరకర్మా చ సుగ్రీవేణ విశేషతః. 17

ప్ర. అ. లక్ష్మణ =లక్ష్మణా, తే = ఆ రాక్షసులు, క్రూరకర్మా =క్రూరమైన కర్మ గల, రావణః=రావణుడు, అసహాయేన = సహాయుడు లేని రామునిచేత, రణే = యుద్ధమునందు, హన్తుమ్ = చంపుటకు, న శక్యాః = శక్యమైనవారు కాదు. సుగ్రీవేణ = సుగ్రీవునిచేత, విశేషతః =విశేషించి, (ప్రయోజన మున్నది.)

తా. లక్ష్మణా! ఇతరుల సాహాయ్యము లేకుండా రాముడు ఆ రాక్షసులను, క్రూరకర్మలు చేయు ఆ రావణుని చంపజాలడు. అందుచేత

సుగ్రీవుని సాహాయ్యము ఆవశ్యకము.

వి. దీనికి "ఎవరి సాహాయ్యమూ లేని సుగ్రీవుడు రాక్షసులను, రావణుని చంపజాలడు"అని కొందరు వ్యాఖ్యానించిరి. రామునికి సుగ్రీవుని సాహాయ్యము చాల అవసర మని చెప్పుట తార అభిప్రాయము గాన తిలకవ్యాఖ్యాను సారము పైన అర్థము చూపబడినది. ప్రాచ్యప్రతిలో పాఠము కూడ దానికి అనుగుణముగా ఉన్నది --

"న చ శక్యా రణే హన్తుమసహాయేన రాక్షసాఃా,
రామేణ క్రూరకర్మాణఃా సుగ్రీవసహితేన వై."

కావి 19 వ శ్లోకమును కూడ దృష్టిలో ఉంచుకొని అర్థము చెప్పినచో "సాహాయ్యము లేకుండ రాముడు ఆ రాక్షసులను చంపజాలడు. సుగ్రీవుడు అపలే చంపజాలడు. అందుచే సాహాయ్యము కొరకై సుగ్రీవుడు కోట్లకొలది వానరులను పిలిపించుచున్నాడు" అని భావము చెప్పినచో బాగుండు నని తోచును. 17

మూ. ఏవమాఖ్యాతవాన్ వాలీ ప హ్యభిజ్ఞో హరీశ్వరఃా,
ఆగమస్తు వ మే వ్యక్తఃా శ్రవాత్తస్య బ్రవీమ్యహమ్. 18

ప్ర. అ. వాలీ = వాలి, ఏవమ్=ఇట్లు, ఆఖ్యాతవాన్ = చెప్పినాడు. సఃా = ఆ, హరీశ్వరఃా = వానరరాజు, అభిజ్ఞఃా హి =ఈ విషయములు తెలిసినవాడు కదా. ఆగమఃా = ఇంతమంది రాక్షసుల ప్రాప్తి, మే=నాకు, న వ్యక్తఃా = స్పష్టము కాదు. తస్య = వాలియొక్క, శ్రవాత్ =వినుటవలన, అహమ్ =నేను, బ్రవీమి = చెప్పుచున్నాను.

తా. రావణుని బలమును గూర్చి నాకు వాలి చెప్పి ఉన్నాడు. వానరరాజైన ఆతడు అన్ని విషయములు తెలిసినవాడు కదా? ఇంత రాక్షస బలము రావణునకు ఎట్లు లభించినదో నాకు తెలియదు. నేను వాలినుండి విన్నది మాత్రమే చెప్పుచున్నాను. 18

మూ. త్వత్సహాయనిమిత్తం హి ప్రేషితా హరిపుఙ్గవాఃా,
ఆనేతుం వానరాన్యద్ధే సుబహూన్ హరిపుఙ్గవాన్. 19

ప్ర. అ. ("తత్సహాయ" అను ప్రాచ్యపాఠము బాగున్నది.). తత్ =ఆ కారణమువలన, యుద్ధే= యుద్ధమునందు, సహాయనిమిత్తమ్ = సహాయులుగా ఉండుటకొరకు, హరిపుఙ్గవాన్ = వానరులలో శ్రేష్ఠులైన, సుబహూన్ = చాలమంది, వానరాన్ = వానరులను, ఆనేతుమ్ = తీసికొనివచ్చుటకు, హరిపుఙ్గవాఃా = వానరులు, ప్రేషితాఃా=పంపబడినారు కదా.

తా. అందుచేత యుద్ధములో సాహాయ్యము చేయుటకై చాలమంది

వానరశ్రేష్ఠులను తీసికొని వచ్చుటకు వానరులు పంపబడినారు. 19

మూ. తాంశ్చ ప్రతీక్షమాణోఽయం విక్రాన్తః సుమహాబలాన్,
రాఘవస్యార్థసిద్ధ్యర్థం న నిర్యాతి హరీశ్వరః. 20

ప్ర. అ. విక్రాన్తః = పరాక్రమవంతుడైన, అయమ్= ఈ, హరీశ్వరః = సుగ్రీవుడు, మహాబలాన్ = గొప్ప బలము గల, తాన్ = ఆ వానరులను, రాఘవస్య = రామునియొక్క, అర్థసిద్ధ్యర్థమ్ = కార్యముయొక్క సిద్ధికొరకు, ప్రతీక్షమాణఃనిరీక్షించుచు, న నిర్యాతి = బయలుదేరి వచ్చుట లేదు.

తా. పరాక్రమవంతుడైన ఈ సుగ్రీవుడు రాముని కార్యము సిద్ధించుటకై మహాబలశాలులైన ఆ వానరుల రాకకోసమై నిరీక్షించుచున్నాడు. అందుచేతనే రామునివద్దకు రాలేదు. 20

మూ. కృతా సుసంస్థా సౌమిత్రే సుగ్రీవేణ పురా యథా,
అద్య తైర్వానరైః సర్వైరాగన్తవ్యం మహాబలైః. 21

ప్ర. అ. సౌమిత్రే = లక్ష్మణా! సుగ్రీవేణ = సుగ్రీవునిచేత, పురా =ముందుగానే, సుసంస్థా = మంచి ఏర్పాటు, యథా = ఎట్లు, కృతా = చేయబడినదో, దాని ప్రకారము, మహాబలైః =గొప్పబలము గల, సర్వైః = సమస్తమైన, తైః వానరైః =ఆ వానరులచేత, అద్య =నేడు, ఆగన్తవ్యమ్ = రావలసి ఉన్నది.

తా. లక్ష్మణా! ఇంతకు పూర్వమే సుగ్రీవుడు బాగుగా చేసిన ఏర్పాటు ప్రకారము మహాబలవంతులైన ఆ వానరు లందరు ఈ రోజునే రావలసి ఉన్నది. 21

మూ. ఋక్షకోటిసహస్రాణి గోలాఙ్గూలశతాని చ,
అద్య త్వాముపయాస్యన్తి జహి కోపమరిన్దమ. 22
కోట్యోఽనేకాస్తు కాకుత్స్థ కపీనాం దీప్తతేజసామ్.

ప్ర. అ. అరిన్దమ=శత్రుసంహారకుడా! కాకుత్స్థ = లక్ష్మణా! అద్య =ఈ రోజునే, ఋక్షకోటిసహస్రాణి =భల్లూకముల వేయికోట్లు, గోలాఙ్గూలశతాని =కొండముచ్చుల వందలు లేదా వందకోట్లు, దీప్తతేజసామ్=ప్రకాశించుచున్న తేజస్సు గల, కపీనామ్=వానరులయొక్క, అనేకాఃఅనేకమైన, కోట్యఃకోట్లు, త్వామ్=నిన్ను, ఉపయాస్యన్తి=చేరగలరు. కోపమ్ =కోపమును, జహి =చంపుము (విడువుము).

తా. శత్రుసంహారకుడవైన లక్ష్మణా! కోట్లకొలది భల్లూకములు, కొండముచ్చులు, గొప్పతేజస్సు గల వానరులు ఈ రోజునే నీవద్దకు రాగలరు. కోపమును విడువుము. 22

మూ. తవ హి ముఖమిదం నిరీక్ష్య కోపాత్
క్షతజసమే నయనే నిరీక్షమాణాః,
హరివరవనితా న యాన్తి శాన్తిం
ప్రథమభయస్య హి శఙ్కితాః స్మ సర్వాః. 23

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కింధాకాణ్డే
పఞ్చత్రింశః సర్గః.

ప్ర. అ. హరివరవనితాః = సుగ్రీవుని స్త్రీలు, తవ =నీయొక్క, ఇదమ్ =ఈ , ముఖమ్ =ముఖమును, నిరీక్ష్య = చూచి, కోపాత్ = కోపమువలన, క్షతజసమే = రక్తముతో సమానములైన, నయనే = నేత్రములను, నిరీక్షమాణాః = చూచుచున్నవారై, శాన్తిమ్ = శాంతిని, న యాన్తి = పొందుట లేదు. సర్వాః = మేమందరమూ, ప్రథమభయస్య = మొదటిదైన వాలివధరూపమైన భయమునకు, శఙ్కితాః = శంకించుచున్నవారము, స్మ = అయి ఉన్నాము.

తా. సుగ్రీవుని అంతఃపురస్త్రీ లందరూ నీ ముఖమును, కోపముచేత రక్తము వలె ఎఱ్ఱగా ఉన్న నీ నేత్రములను చూచి మనస్సులో శాంతిని పొందజాలకున్నారు. మేమందరము ఇంతకు పూర్వము వాలికి జరిగిన దానివంటిదే సుగ్రీవునకు జరుగునేమో అని భయపడుచున్నాము. 23

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో ముప్పదియైదవ సర్గ సమాప్తము.

అథ షట్‌త్రింశః సర్గః

[తన అల్పత్వమును, రాముని గొప్పతనమును ప్రతిపాదించుచు సుగ్రీవుడు లక్ష్మణుని క్షమింపు మని వేడుట; లక్ష్మణుడు ఆతనిని ప్రశంసించుచు తనతో రమ్మని ఆతనిని ఆదేశించుట]

మూ. ఇత్యుక్తస్తారయా వాక్యం ప్రశ్రితం ధర్మసంహితమ్,
మృదుస్వభావః సౌమిత్రిః ప్రతిజగ్రాహ తద్వచః. 1

ప్ర. అ. ఇతి = ఈ విధముగా, తారయా =తారచేత, ప్రశ్రితమ్ =వినయముతో కూడినది, ధర్మసంహితమ్ =ధర్మసంమతము అయిన, వాక్యమ్ =వాక్యమును, ఉక్తః =పలకబడిన, మృదుస్వభావః = మెత్తని స్వభావము గల, సౌమిత్రిః = లక్ష్మణుడు, తత్ =ఆ, వచః =వచనమును, ప్రతిజగ్రాహ = అంగీకరించెను.

తా. తార వినయపూర్వకముగా పలికిన ధర్మసంమతమైన ఆ మాటలను మెత్తని స్వభావము గల లక్ష్మణుడు అంగీకరించెను. 1

మూ. తస్మిన్ ప్రతిగృహీతే తు వాక్యే హరిగణేశ్వరః,
లక్ష్మణాత్సుమహత్త్రాసం వస్త్రం క్లిన్నమి వాత్యజత్. 2

ప్ర. అ. తస్మిన్ = ఆ, వాక్యే =వాక్యము, ప్రతిగృహీతే = గ్రహింపబడిన దగుచుండగా, హరిగణేశ్వరః = సుగ్రీవుడు, లక్ష్మణాత్ = లక్ష్మణునినుండి, సుమహత్ = చాల గొప్పదైన, త్రాసమ్ = భయమును, క్లిన్నమ్ = తడిసిన, వస్త్రమివ = వస్త్రమును వలె, అత్యజత్ = విడచెను.

తా. లక్ష్మణుడు తార మాటలను అంగీకరించిన పిమ్మట సుగ్రీవుడు లక్ష్మణునివలన కలిగిన గొప్ప భయమును తడిసిన వస్త్రమును వలె విడచెను.2

మూ. తతః కణ్ఠగతం మాల్యం చిత్రం బహుగుణం మహత్,
చిచ్ఛేద వివదశ్చాసీత్సుగ్రీవో వానరేశ్వరః. 3

ప్ర. అ. తతః = అటుపిమ్మట, వానరేశ్వరః = వానరరాజైన, సుగ్రీవః = సుగ్రీవుడు, కణ్ఠగతమ్ =కంఠమునం ధున్న, చిత్రమ్ = విచిత్రమైన, బహుగుణమ్ = చాలా పేటలు గల, మహత్ =గొప్పదైన, మాల్యమ్ = మాలల సముదాయమును, చిచ్ఛేద = త్రెంపివేసెను. వివదశ్చ = మదము లేనివాడు, ఆసీత్ =ఆయెను.

తా. పిమ్మట సుగ్రీవుడు తన కంఠమునం దున్న చాల పేటలతో విచిత్రమైన, పెద్ద మాలికల సముదాయమును త్రెంపివేసెను. ఆతని మదము తొలగిపోయెను. 3

మూ. ప లక్ష్మణం భీమబలం పర్వవానరసత్తమః,
అబ్రవీత్ప్రశ్రితం వాక్యం సుగ్రీవః సంప్రహర్షయన్. 4

ప్ర. అ. పర్వవానరసత్తమః = సమస్తవానరులలో ఉత్తముడైన, సః సుగ్రీవః = ఆ సుగ్రీవుడు, భీమబలమ్ = భయంకరమైన బలము గల, లక్ష్మణమ్ = లక్ష్మణుని, సంప్రహర్షయన్ = సంతోషపెట్టుచు, ప్రశ్రితమ్ = వినయ పూర్వకమైన, వాక్యమ్ = వాక్యమును, అబ్రవీత్ = పలికెను.

తా. వానరు లందరిలో ఉత్తముడైన ఆ సుగ్రీవుడు భయంకరమైన బలము గల లక్ష్మణుని సంతోషపెట్టుచు వినయపూర్వకముగా ఇట్లు పలికెను.4

మూ. ప్రణష్టా శ్రీశ్చ కీర్తిశ్చ కపిరాజ్యం చ శాశ్వతమ్,
రామప్రసాదాత్సౌమిత్రే పునశ్చాప్తమిదం మయా. 5

ప్ర. అ. సౌమిత్రే = లక్ష్మణా! ప్రణష్టా = నశించిన, శ్రీశ్చ = లక్ష్మియు, కీర్తిశ్చ =కీర్తి, శాశ్వతమ్ = శాశ్వతమైన, కపిరాజ్యం చ =వానరరాజ్యము, ఇదమ్ =ఇదంతా, రామప్రసాదాత్ = రాముని అనుగ్రహమువలన, మయా = నాచేత, పునః = మరల, ఆప్తమ్ = పొందబడినది.

తా. లక్ష్మణా! నేను రాముని అనుగ్రహముచేత శాశ్వతమైన వానరరాజ్యమును, పోయిన ఐశ్వర్యమును, కీర్తిని మరల పొందితిని. 5

మూ. కః శక్తః తస్య దేవస్య ఖ్యాతస్య స్వేన కర్మణా,
తాదృశం ప్రతికుర్వీత అంశేనాపి నృపాత్మజ. 6

ప్ర. అ. నృపాత్మజ = రాజకుమారా! స్వేన = తన సంబంధమైన, కర్మణా = కర్మచేత, ఖ్యాతస్య = ప్రసిద్ధుడైన, దేవస్య = ప్రభువైన, తస్య = ఆ రామునకు, శక్తః =సమర్థుడైన, కః =ఎవడు, అంశేనాపి = కొంచెమైనను, తాదృశమ్ = అట్టి ఉపకారమును, ప్రతికుర్వీత = తిరిగి చేయగలడు?

తా. ఓ! రాజకుమారా! తన పనులచేత ప్రసిద్ధుడైన ప్రభువైన ఆ రామునకు అట్టి ఉపకారమునకు ప్రత్యుపకారముగా కొంచెమైనను ఎవడు చేయగలడు? 6

మూ. పీతాం ప్రాప్స్యతి ధర్మాత్మా వధిష్యతి చ రావణమ్,
సహాయమాత్రేణ మయా రాఘవః స్వేన తేజసా. 7

ప్ర. అ. ధర్మాత్మా రాఘవః =ధర్మాత్ముడైన రాముడు, సహాయమాత్రేణ

= కేవలము సహాయుడుగా ఉన్న, మయా = నాతో, స్వేన తేజసా = తన తేజస్సుచేతనే, సీతామ్ = సీతను, ప్రాప్స్యతి =పొందగలడు. రావణమ్ =రావణుని, వధిష్యతి చ = చంపగలడు.

తా. ధర్మాత్ముడైన రాముడు నేను కేవలము సహాయుడుగా ఉండగా తన తేజస్సుచేతనే సీతను పొందగలడు. రావణుని చంపగలడు. 7

మూ. సహాయకృత్యం కిం తస్య యేన సప్త మహాద్రుమాః,
గిరిశ్చ వసుధా చైవ బాణేనైకేన దారితాః. 8

ప్ర. అ. యేన = ఏ రామునిచేత, సప్త = ఏడు, మహాద్రుమాః = మహావృక్షములు, గిరిశ్చ = పర్వతము, వసుధా చైవ = భూమి, ఏకేన = ఒక, బాణేన = బాణముచేత, దారితాః = చీల్చబడినవో, తస్య = ఆ రామునకు, సహాయకృత్యమ్ = సహాయునివలన పని , కిమ్ = ఏమి?

తా. ఒకే బాణముచేత ఏడు మహావృక్షములను, పర్వతమును, భూమిని చీల్చిన రామునకు ఇతరుల సహాయ మెందుకు? 8

మూ. ధనుర్విస్ఫారయాణస్య యస్య శబ్దేన లక్ష్మణ,
సశైలా కమ్పితా భూమిః సహాయైః కిం ను తస్య వై. 9

ప్ర. అ. లక్ష్మణ = ఓ! లక్ష్మణా! ధనుః = ధనస్సును, విస్ఫా రయాణస్య = చరచుచున్న, యస్య = ఏ రామునియొక్క, శబ్దేన = శబ్దముచేత, సశైలా=పర్వతములతో కూడిన, భూమిః = భూమి, కమ్పితా = కంపింప చేయబడినదో, తస్య = ఆతనికి, సహాయైః = సహాయులచేత, కిం = ఏమి ప్రయోజనము?

తా. ఓ! లక్ష్మణా! ఏ రాముడు ధనుస్సును చరువగా ఆ శబ్దముచేత, పర్వతములతో కూడిన భూమి కూడ కంపించినదో, అట్టి రామునకు సహాయము చేయువారు ఎందుకు? 9

మూ. అనుయాత్రాం నరేన్ద్రస్య కరిష్యేఽహం నరర్షభ,
గచ్ఛతో రావణం హన్తుం వైరిణం సపురస్సరమ్. 10

ప్ర. అ. నరర్షభ = నరులలో శ్రేష్ఠుడవైన ఓ లక్ష్మణా! సపురస్సరమ్ =ముందు నడిచే వారితో కూడిన, వైరిణమ్ = శత్రువైన, రావణమ్ =రావణుని, హన్తుమ్ =చంపుటకొరకు, గచ్ఛతః = వెళ్ళుచున్న, నరేన్ద్రస్య = నరేంద్రుడైన రామునకు, అహమ్ = నేను, అనుయాత్రామ్ = అనుసరించి యాత్రను, కరిష్యే =చేయగలను.

తా. లక్ష్మణా! సైన్యములతో కూడిన శత్రువైన రావణుని సంహరించుటకు, రాముడు వెళ్ళుచుండగా నేను కేవలము అతని వెనుక వెళ్లెదను. 10

మూ. యది కిఞ్చిదతిక్రాన్తం విశ్వాసాత్ప్రణయేన వా,
ప్రేష్యస్య క్షమితవ్యం మే న కశ్చి న్నాపరాధ్యతి. 11

ప్ర. అ. విశ్వాసాత్ = విశ్వాసమువలనగాని, ప్రణయేన వా = ప్రేమచేతగాని, కిఞ్చిత్ = ఏదైన, అతిక్రాన్తం యది = అతిక్రమింపబడినట్లైతే, ప్రేష్యస్య =భృత్యుడనైన, మే = నాయొక్క ఆ కార్యము, క్షమితవ్యమ్ = క్షమింప దగినది. కశ్చిత్ =ఎవడు, నాపరాధ్యతి ఇతి న = అపరాధము చేయడు అన్న మాట లేదు కదా!

తా. విశ్వాసమువలన గాని, స్నేహముచేత గాని నేను ఏదైన అపరాధము చేసినచో భృత్యుడనైన నన్ను క్షమించవలెను. అపరాధమును చేయనివాడు ఎవడూ ఉండడు కదా! 11

మూ. ఇతి తస్య బ్రువాణస్య సుగ్రీవస్య మహాత్మనః,
అభవల్లక్ష్మణః ప్రీతః ప్రేమ్ణా చేదమువాచ హ. 12

ప్ర. అ. మహాత్మనః = మహాత్ముడైన, తస్య =ఆ, సుగ్రీవస్య = సుగ్రీవుడు, ఇతి = ఇట్లు, బ్రువాణస్య = పలుకుచుండగా, లక్ష్మణః = లక్ష్మణుడు, ప్రీతః అభవత్ = సంతోషించెను. ప్రేమ్ణా = ప్రేమతో, ఇదమ్ = ఈ వాక్యమును, ఉవాచ హ = పలికెను.

తా. మహాత్ముడైన సుగ్రీవుడు ఇట్లు పలుకుచుండగా లక్ష్మణుడు సంతోషించి ప్రేమతో ఇట్లు పలికెను. 12

మూ. పర్వథా హి మమ భ్రాతా పనాథో వానరేశ్వర,
త్వయా నాథేన సుగ్రీవ ప్రశ్రితేన విశేషతః. 13

ప్ర. అ. వానరేశ్వర! =ఓ! వానరరాజా! సుగ్రీవ = సుగ్రీవుడా! నాథేన=రక్షకుడవు, విశేషతః=విశేషించి, ప్రశ్రితేన = వినయవంతుడవు అయిన, త్వయా = నీ చేత, మమ = నాయొక్క, భ్రాతా =సోదరుడు, పర్వథా = అన్ని విధముల, పనాథః హి = మంచి రక్షకుడు కలవాడు కదా!

తా. ఓ! వానరరాజా! రక్షకుడవు, విశేషించి వినయవంతుడవు అయిన నీవు ఉండుటచే నా సోదరుడు అన్ని విధముల మంచి రక్షకుడు కలవాడుగా ఉన్నాడు. 13

మూ. యస్తే ప్రభావః సుగ్రీవ యచ్చ తే శౌచమీదృశమ్,
అనాస్త్వాం కపిరాజ్యస్య శ్రియం భోక్తుమనుత్తమామ్. 14

ప్ర. అ. సుగ్రీవ!= ఓ! సుగ్రీవుడా! తే=నీయొక్క, యః =ఏ, ప్రభావః= ప్రభావ మున్నదో, ఈదృశమ్ = ఇట్టి, యత్=ఏ, శౌచం చ =పరిశుద్ధత్వము

ఉన్నదో, వీటిచేత, త్వమ్ =నీవు, కపిరాజ్యస్య = వానరరాజ్యమునకు, అనుత్తమామ్ = శ్రేష్ఠమైన, శ్రియమ్=ఐశ్వర్యమును, భోక్తుమ్ =అనుభవించుటకు, అర్హః =తగినవాడవు.

తా. ఓ! సుగ్రీవా ! నీకు ఇంతటి ప్రభావము, ఇట్టి పరిశుద్ధత్వము ఉన్నవి. అందుచేత నీవు ఈ వానరరాజ్యమునకు, ఉత్తమమైన ఐశ్వర్యమునకు తగినవాడవు. 14

మూ. సహాయేన తు సుగ్రీవ! త్వయా రామః ప్రతాపవాన్,
వధిష్యతి రణే శత్రూనచిరాన్నాత్ర సంశయః. 15

ప్ర. అ. సుగ్రీవ = ఓ! సుగ్రీవుడా! సహాయేన = సహాయుడవైన, త్వయా = నీతో కలిసి, ప్రతాపవాన్ = ప్రతాపవంతుడైన, రామః=రాముడు, శత్రూన్ =శత్రువులను, రణే = యుద్ధమునందు, అచిరాత్ =శీఘ్రముగా, వధిష్యతి = చంపగలడు. అత్ర =ఈ విషయమున, సంశయః=సంశయము, న= లేదు.

తా. సుగ్రీవా! ప్రతాపవంతుడైన రాముడు నీ సహాయముతో శత్రువులను యుద్ధరంగమునందు శీఘ్రముగా చంపగలడు. ఈ విషయమున సంశయము లేదు. 15

మూ. ధర్మజ్ఞస్య కృతజ్ఞస్య సఙ్గ్రామేష్వనివర్తినః,
ఉపపన్నం చ యుక్తం చ సుగ్రీవ తవ భాషితమ్. 16

ప్ర. అ. సుగ్రీవ! = ఓ! సుగ్రీవా! ధర్మజ్ఞస్య =ధర్మమును తెలిసినవాడవు, కృతజ్ఞస్య = కృతజ్ఞుడవు, సఙ్గ్రామేషు = యుద్ధములయందు, అనివర్తినః = వెనుకకు తిరుగనివాడవు అయిన, తవ= నీకు, భాషితమ్ = ఇట్లు పలుకుట, ఉపపన్నమ్ =తగి ఉన్నది. యుక్తం చ = యుక్తముగాను ఉన్నది.

తా. సుగ్రీవా! ధర్మమును తెలిసినవాడవు, కృతజ్ఞుడవు, యుద్ధములో వెనుకకు తిరుగని వాడవు అయిన నీవు ఇట్లు పలుకుట ఉపపన్నము గాను, యుక్తముగాను ఉన్నది. 16

మూ. దోషజ్ఞః సతి సామర్థ్యే కోఽన్యో భాషితుమర్హతి,
వర్జయిత్వా మమ జ్యేష్ఠం త్వాం చ వానరసత్తమ. 17

ప్ర. అ. వానరసత్తమ! = వానరశ్రేష్ఠుడా! మమ =నాయొక్క, జ్యేష్ఠమ్ = అన్నగారిని, త్వాం చ =నిన్ను, వర్జయిత్వా = విడిచి, అన్యః=ఇతరుడు, కః = ఎవడు, సామర్థ్యే సతి = సామర్థ్య ముండగా, దోషజ్ఞః =తన దోషమును తెలుసుకొన్నవాడై, భాషితుమ్ = ఇట్లు పలుకుటకు, అర్హతి = తగి యున్నాడు.

తా. ఓ! వానరరాజా! మా అన్నగారు, నీవు తప్ప మరెవ్వడైన సామర్థ్యము ఉండి కూడ తన తప్పిదమును గ్రహించి ఇట్లు మాట్లాడునా!

మూ. సదృశశ్చాపి రామేణ విక్రమేణ బలేన చ,
సహాయో దైవతైర్దత్తశ్చిరాయ హరిపుఙ్గవ. 18

ప్ర. అ. హరిపుఙ్గవ =వానరశ్రేష్ఠుడా! దైవతైః = దేవతలచేత, చిరాయ = చిరకాలమునకు, దత్తః =ఇవ్వబడిన, సహాయః =సహాయుడవైన నీవు, విక్రమేణ = పరాక్రమముచేత, బలేన చ = బలముచేత, రామేణ = రామునితో, సదృశః = తగినవాడవు, అపి =అయి ఉన్నావు.

తా. ఓ! వానరశ్రేష్ఠుడా! దేవతలు నిన్ను చాల కాలమునకు సహాయునిగా ఇచ్చినారు. నీవు పరాక్రమముచేత, బలముచేత కూడ రామునకు తగినవాడవు.

మూ. కిం తు శీఘ్రమితో వీర నిష్క్రామ త్వం మయా సహ,
సాన్త్వయస్వ వయస్యం చ భార్యాహరణదుఃఖితమ్. 19

ప్ర. అ. కిం తు =కాని, వీర! = ఓ! వీరుడా! త్వమ్ =నీవు, మయా సహ = నాతోకూడ , ఇతః =ఇక్కడనుండి, శీఘ్రమ్ = శీఘ్రముగా, నిష్క్రామ = బయలుదేరుము. భార్యాహరణదుఃఖితమ్ = భార్యను హరించుటచేత దుఃఖించుచున్న, వయస్యమ్ = మిత్రుని, సాన్త్వయస్వ =ఓదార్చుము.

తా. ఓ! వీరుడా! నీ విక్కడినుండి బయలుదేరి నాతో వచ్చి భార్యాహరణముచేత దుఃఖితుడైన నీ మిత్రుని ఓదార్చుము. 19

మూ. యచ్చ శోకాభిభూతస్య శ్రుత్వా రామస్య భాషితమ్,
మయా త్వం పరుషాణ్యుక్తస్తత్ క్షమస్వ సఖే మమ. 20

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కింధాకాణ్డే
షట్‌త్రింశః సర్గః.

ప్ర. అ. సఖే=మిత్రుడా! శోకాభిభూతస్య = దుఃఖాక్రాంతుడైన, రామస్య = రామునియొక్క, భాషితమ్ = మాటను, శ్రుత్వా = విని, మయా = నాచేత, త్వమ్ =నీవు, పరుషాణి =పరుషవాక్యములను, ఉక్తః ఇతి యత్ =పలుకబడితివి అనునది ఏది కలదో, మమ = నాయొక్క, తత్ = దానిని, క్షమస్వ = క్షమించుము.

తా. ఓ! మిత్రుడా! శోకముతో బాధపడుచున్న రాముని మాటలు వినుటచే నేను నిన్ను పరుషవాక్యము లాడి దూషించితిని. అందుకు నన్ను క్షమించుము. 20

"బాలానన్దిని" యను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండములో ముప్పది ఆరవ సర్గ సమాప్తము.

అథ సప్తత్రింశః సర్గః

[వానరసైన్యమును పిలిపించుటకు మరల దూతలను పంపమని సుగ్రీవుడు హనుమంతుని ఆజ్ఞాపించుట; రాజాజ్ఞ విని వానరు లందరు కిష్కింధకు బయలుదేరుట, తిరిగి వచ్చిన దూతలు సుగ్రీవునకు కానుకలు సమర్పించి వానరులు వచ్చినారని తెలుపుట].

మూ. ఏవముక్తస్తు సుగ్రీవో లక్ష్మణేన మహాత్మనా,
హనుమన్తం స్థితం పార్శ్వే వచనం చేదమబ్రవీత్. 1

ప్ర. అ. మహాత్మనా = మహాత్ముడైన, లక్ష్మణేన = లక్ష్మణునిచేత, ఏవమ్ =ఇట్లు, ఉక్తః = పలుకబడిన, సుగ్రీవః =సుగ్రీవుడు, పార్శ్వే =పార్శ్వమునందు, స్థితమ్ =ఉన్న , హనుమన్తమ్ =హనుమంతుని గూర్చి, ఇదం వచనమ్ =ఈ వచనమును, అబ్రవీత్ =పలికెను.

తా. మహాత్ముడైన లక్ష్మణుని మాటలు విని సుగ్రీవుడు తన పక్కనే ఉన్న హనుమంతునితో ఇట్లు పలికెను. 1

మూ. మహేన్ద్రహిమవద్వింధ్యకైలాసశిఖరేషు చ,
మన్దరే పాణ్డుశిఖరే పఞ్చశైలేషు యే స్థితాః. 2
తరుణాదిత్యవర్ణేషు భ్రాజమానేషు నిత్యశః,
పర్వతేషు పముద్రాన్తే పశ్చిమాయాం తు యే దిశి. 3
ఆదిత్యభవవే చైవ గిరౌ పన్ధ్యాభ్రసన్నిభే,
పద్మాచలవనం భీమాః పంశ్రితా హరిపుఙ్గవాః. 4
అఞ్జనామ్బుదపజ్కాశాః కుఞ్జరేన్ద్రమహౌజసః,
అఞ్జవే పర్వతే చైవ యే వసన్తి ప్లవఙ్గమాః. 5
మహాశైలగుహావాపా వానరాః కనకప్రభాః,
మేరుపార్శ్వగతాశ్చైవ యే చ ధూమ్రగిరిం శ్రితాః. 6
తరుణాదిత్యవర్ణాశ్చ పర్వతే యే మహారుణే,
పిబన్తో మధుమైరేయం భీమవేగాః ప్లవఙ్గమాః. 7
వనేషు చ సురమ్యేషు సుగన్ధిషు మహత్సు చ,
తాపసాశ్రమరమ్యేషు వనాన్తేషు పమన్తతః. 8

తాంస్తాంస్త్వమానయ క్షిప్రం పృథివ్యాం పర్వవానరాన్,
సామదానాదిభిః కల్పైః వానరైర్వేగవత్తరైః. 9

ప్ర. అ. మహేన్ద్రహిమవద్వింధ్యకైలాసశిఖరేషు చ=మహేంద్ర - హిమవత్-వింధ్య-కైలాసపర్వతముల శిఖరములందు, పాణ్డుశిఖరే=తెల్లని శిఖరములు గల, మన్దరే=మందర పర్వతమునందు, పఞ్చశైలేషు=ఈ ఐదు పర్వతము లందు, యే=ఎవరు, స్థితాః=ఉన్నారో, సముద్రాన్తే=సముద్రప్రాంతమునందు, నిత్యశః=ఎల్లప్పుడు, భ్రాజమానేషు=ప్రకాశించుచున్న, తరుణాదిత్యవర్ణేషు=బాలసూ ర్యుని వంటి వర్ణము గల, పర్వతేషు =పర్వతములమీద, పశ్చిమాయామ్=పశ్చిమమైన, దిశి=దిక్కు యందు, యే=ఎవరున్నారో, సన్ధ్యాభ్రసన్నిభే=సంధ్యాకాలము మేఘముతో సమానమైన, ఆదిత్యభవనే=ఆదిత్యభవన మనే, గిరౌ చైవ=పర్వతమునందు, భీమాః=భయంకరులైన, హరిపుఙ్గవాః=వానరశ్రేష్ఠులు, పద్మాచలవనమ్=పద్మాచల వనమును, సంశ్రితాః=ఆశ్రయించినారో, అఞ్జనే పర్వతే=అంజనపర్వతమునందు, అఞ్జనామ్బుదసఙ్కాశాః=కాటుకతోను మేఘములతోను సమానమైన, కుఞ్జరేన్ద్ర మహౌజసః=గజేంద్రముల వంటి గొప్ప బలము గల, యే ప్లవఙ్గమాః=ఏ వానరులు, వసన్తి =నివసించుచున్నారో, మహాశైలగుహావాసాః=మహాశైల మను పర్వతముయొక్క గుహలు నివాసముగా గల, కనకప్రభాః=బంగారము వంటి కాంతి గల, వానరాః=వానరులున్నారో, మేరుపార్శ్వగతాశ్చైవ=మేరుపర్వతము యొక్క పార్శ్వమును పొందియున్న ఏ వానరులు గలరో, యే=ఏ వానరులు, ధూమ్రగిరిమ్=ధూమ్రపర్వతమును, శ్రితాః=ఆశ్రయించి ఉన్నారో, మహారుణే= మహారుణమనే, పర్వతే=పర్వతమునందు, మైరేయం మధు=మైరేయమనే మధు వును, పిబన్తః=త్రాగుచుండు, భీమవేగాః=భయంకరమైన వేగము గల, యే=ఏ, తరుణాదిత్యవర్ణాః= బాలసూర్యుని వంటి వర్ణము గల, ప్లవఙ్గమాః=వానరు లున్నారో, సురమ్యేషు=చాల అందమైన, సుగన్ధిషు=మంచి గంధముగల, మహత్సు=గొప్పవైన, వనేషు చ=వనములయందు, తాపసాశ్రమరమ్యేషు=మునుల ఆశ్రమములచేత సుందరములైన, సమన్తతః=చుట్టూ ఉన్న, వనాన్తేషు=వనాంతములందు ఏ వానరు లున్నారో, పృథివ్యామ్=భూమియందున్న, తాంస్తాన్=ఆ యా, పర్వవా నరాన్=సమస్తమైన వానరులను, సామదానాదిభిః=సామము దానము మొదలైన, కల్పైః=ఉపాయములచేత, వేగవత్తరైః=ఎక్కువ వేగము గల, వానరైః=వానరులచేత, క్షిప్రమ్=శీఘ్రముగా, త్వమ్=నీవు, ఆనయ= తీసుకొనిరమ్ము (రప్పించుము).

తా. మహేంద్ర-హిమవత్ - వింధ్య - కైలాసపర్వతముల శిఖరములయందు, తెల్లని శిఖరములు గల మందరపర్వతమునందు, ఈ ఐదు పర్వతములందు నివసించుచున్నవారిని, సముద్రప్రాంతమునందున్న, నిత్యము బాలసూర్యుని కాంతితో ప్రకాశించుచున్న పర్వతములయందు, పశ్చిమ దిక్కునందు సంధ్యామేఘముతో సమానమైన ఆదిత్యభవన మనే పర్వతమునందు ఉన్నవారిని, పద్మాచలములో నివసించు భయంకరమైన వానరశ్రేష్ఠులను, అంజనపర్వతమునందు నివసించు

గజేంద్రములతో సమానమైన బలము గల, కాటుక వలె, మేఘముల వలె, నల్లగా ఉండు వానరులను, మహాపర్వత శిఖరములలో నివసించు బంగారు కాంతి గల, వానరులను, మేరుపర్వతప్రాంతమునందున్న వానరులను, ధూమ్రగిరిని ఆశ్రయించి ఉన్నవారిని, మహారుణపర్వతమునందు నివసించుచు, మైరేయ మను మధువును సేవించుచుండు బాలసూర్యునివర్ణము వంటి వర్ణము గల భయంకరమైన వేగము గల వానరులను, మంచి సువాసన గల అందమైన మహావనమునందు మునుల ఆశ్రమములతో రమ్యములైన అన్నివైపులా ఉన్న వనాంతములందు నివసించువారిని, భూమిపై ఉన్న పర్వవానరులను, నీవు అధికమైన వేగము గల వానరులను పంపి సామదానాది ఉపాయములతో శీఘ్రముగా ఇక్కడికి రప్పింపుము. 2-9

మూ. ప్రేషితాః ప్రథమం యే చ మయాజ్ఞాతా మహాజవాః,
త్వరణార్థం తు భూయస్త్వం సమ్ప్రేషయ హరీశ్వరాన్. 10

ప్ర. అ. మయా=నాచేత, ఆజ్ఞాతాః=ఆజ్ఞాపింపబడిన, మహాజవాః=గొప్ప వేగము గల, యే=ఏ వానరులు, ప్రథమమ్=ముందుగా, ప్రేషితాః=పంపబడినారో, త్వరణార్థమ్ =వారిని తొందరపెట్టుటకై, త్వమ్=నీవు, భూయః=మరల, హరీశ్వరాన్= వానరశ్రేష్ఠులను, సంప్రేషయ=పంపుము.

తా. ఇంతకు పూర్వమే నా ఆజ్ఞ ప్రకారము పంపబడిన మహావేగవంతులైన వానరులను తొందరపెట్టుటకై నీవు మరల మరి కొందరు వానరులను పంపుము.

మూ. యే ప్రసక్తాశ్చ కామేషు దీర్ఘసూత్రాశ్చ వానరాః,
ఇహానయస్వ తాన్ శీఘ్రం సర్వానేవ కపీశ్వరాన్. 11

ప్ర. అ. యే=ఏ, వానరాః=వానరులు, కామేషు=కామములయందు, ప్రసక్తాశ్చ =ఆసక్తులై ఉన్నారో, దీర్ఘసూత్రాశ్చ=పనులలో ఆలస్యము చేయువారో వారిని, సర్వానేవ= సమస్తమైన, తాన్ కపీశ్వరాన్=ఆ వానరులను, శీఘ్రమ్=శీఘ్రముగా, ఇహ=ఇక్కడికి, ఆనయస్వ=తీసుకొనిరమ్ము.

తా. కామోపభోగములందు ఆసక్తులైనవారిని, పనులలో దీర్ఘాలోచన చేయువారిని, సమస్తమైన వానరశ్రేష్ఠులను వెంటనే ఇక్కడికి రప్పించుము.11

మూ. అహోభిర్దశభిర్యే చ నాగచ్ఛన్తి మమాజ్ఞయా,
హన్తవ్యాస్తే దురాత్మానో రాజశాసనదూషకాః. 12

ప్ర. అ. యే=ఏ వానరులు, మమ=నాయొక్క, ఆజ్ఞయా=ఆజ్ఞచేత, దశభిః= పది, అహోభిః=దివసములచేత, నాగచ్ఛన్తి=రారో, రాజశాసనదూషకాః=రాజాజ్ఞను ధిక్కరించిన, తే=ఆ, దురాత్మానః=దురాత్ములు, హన్తవ్యాః=చంపదగినవారు.

తా. నా ఆజ్ఞ ప్రకారము పదిరోజుల లోపుగా రాని, రాజాజ్ఞను ధిక్కరించే దురాత్ములకు మరణదండము విధింపబడును. 12

మూ. శతాన్యథ సహస్రాణి కోట్యశ్చ మమ శాసనాత్,
ప్రయాన్తు కపిసింహానాం నిదేశే మమ యే స్థితాః. 13

ప్ర. అ. మమ=నాయొక్క, నిదేశే=ఆజ్ఞయందు, యే=ఎవరు, స్థితాః=ఉన్నారో అట్టి, కపిసింహానామ్=వానరశ్రేష్ఠులయొక్క, శతాని=శతములు, సహస్రాణి= సహస్రములు, కోట్యశ్చ=కోట్లు, మమ=నాయొక్క, శాసనాత్=ఆజ్ఞవలన, ప్రయాన్తు =వచ్చెదరుగాక!

తా. నా అధికారములో ఉన్న వందలకొలది, వేలకొలది, కోట్లకొలది వానరశ్రేష్ఠులు నా ఆజ్ఞ ప్రకారము ఇక్కడికి రావలెను. 13

మూ. మేఘపర్వతసఙ్కాశాశ్ఛాదయన్త ఇవామ్బరమ్,
ఘోరరూపాః కపిశ్రేష్ఠా యాన్తు మచ్ఛాసనాదితః. 14

ప్ర. అ. మేఘపర్వతసఙ్కాశాః=మేఘములతోను, పర్వతములతోను సమానమైనవారు, ఘోరరూపాః= భయంకరమైన రూపము గలవారు అయిన, కపిశ్రేష్ఠాః=వానరశ్రేష్ఠులు, అమ్బరమ్=ఆకాశమును, ఛాదయన్త ఇవ=కప్పుచున్నవారు వలె, మచ్ఛాసనాత్=నా ఆజ్ఞవలన, ఇతః=ఇటువైపు, యాన్తు=వచ్చెదరుగాక!

తా. భయంకరమైన ఆకారములతో మేఘముల వలె, పర్వతముల వలె ఉన్న వానరులు ఆకాశమును కప్పివేయుచున్నారా అన్నట్లు నా ఆజ్ఞ ప్రకారము ఇక్కడికి వచ్చెదరు గాక! 14

మూ. తే గతిజ్ఞా గతిం గత్వా పృథివ్యాం సర్వవానరాః,
ఆనయన్తు హరీన్సర్వాంస్త్వరితాః శాసనాన్మమ. 15

ప్ర. అ. గతిజ్ఞాః=మార్గమును తెలిసిన, తే=ఆ, సర్వవానరాః=వానరు లందరు, త్వరితాః=తొందరపడుచున్నవారై, గతిం గత్వా=శీఘ్రగమనమున వెళ్లి, పృథివ్యామ్= భూమియందలి, సర్వాన్=సమస్తమైన, హరీన్=వానరులను, మమ=నాయొక్క, శాసనాత్=ఆజ్ఞవలన, ఆనయన్తు=తీసికొనివచ్చెదరుగాక!

తా. మార్గమును తెలిసిన వానరులు వేగముగా వెళ్లి నా ఆజ్ఞ ప్రకారము భూమిపై ఉన్న సమస్తవానరులను తొందరగా తీసికొని వచ్చెదరుగాక! 15

మూ. తస్య వానరరాజస్య శ్రుత్వా వాయుసుతో వచః,
దిక్షు సర్వాసు విక్రాన్తాన్ ప్రేషయామాస వానరాన్. 16

ప్ర. అ. వాయుసుతః=హనుమంతుడు, తస్య వానరరాజస్య=ఆ సుగ్రీవునియొక్క, వచః=వచనమును, శ్రుత్వా=విని, సర్వాసు=సమస్తమైన, దిక్షు=దిక్కులయందు, విక్రాన్తాన్=పరాక్రమవంతులైన, వానరాన్=వానరులను, ప్రేషయామాస=పంపెను.

తా. హనుమంతుడు సుగ్రీవుని ఆజ్ఞ ప్రకారము పరాక్రమవంతులైన వానరులను అన్ని దిక్కులకు పంపెను. 16

మూ. తే పదం విష్ణువిక్రాన్తం పతత్త్రిజ్యోతిరధ్వగాః,
ప్రయాతాః ప్రహితా రాజ్ఞా హరయస్తు క్షణేన వై. 17

ప్ర. అ. రాజ్ఞా=రాజుచేత, ప్రహితాః=పంపబడిన, తే=ఆ, హరయః= వానరులు, పతత్త్రిజ్యోతిరధ్వగాః=పక్షులయొక్క, నక్షత్రములయొక్క మార్గమును పొందినవారై, క్షణేన=క్షణకాలములో, విష్ణువిక్రాన్తమ్=త్రివిక్రమునిచేత ఆక్రమించబడిన, పదమ్= స్థానమును, (ఆకాశమును) ప్రయాతాః=చేరిరి.

తా. పక్షిమార్గమునందు, నక్షత్రమార్గమునందు పంచరించ గలిగిన ఆ వానరులు సుగ్రీవునిచే పంపబడి క్షణకాలములో ఆకాశముపైకి ఎగిరిరి. 17

మూ. తే సముద్రేషు గిరిషు వనేషు చ సరస్సు చ,
వానరా వానరాన్ పర్వాన్ రామహేతోరచోదయన్. 18

ప్ర. అ. తే వానరాః=ఆ వానరులు, సముద్రేషు=సముద్రములయందు, గిరిషు= పర్వతములయందు, వనేషు చ=వనములయందు, సరస్సు చ=సరస్సులయందు ఉన్న, పర్వాన్= సమస్తమైన, వానరాన్=వానరులను, రామహేతోః=రామునికొరకై, అచోదయన్=ప్రేరేపించిరి.

తా. ఆ వానరులు వెళ్లి సముద్రములలోను, పర్వతములమీద, వనము లలోను, సరస్సులలోను నివసించు వానరులను, అందరిని రామకార్యార్థమై రావలె నని ప్రేరేపించిరి. 18

మూ. మృత్యుకాలోపమస్యాజ్ఞాం రాజరాజస్య వానరాః,
సుగ్రీవస్యాయయుః శ్రుత్వా సుగ్రీవభయశఙ్కితాః. 19

ప్ర. అ. వానరాః=వానరులు, మృత్యుకాలోపమస్య=మృత్యుదేవతతోను, యమునితోను సమానుడైన, రాజరాజస్య=వానరరాజులకు రాజైన, సుగ్రీవస్య=సుగ్రీ వునియొక్క, ఆజ్ఞామ్=ఆజ్ఞను, శ్రుత్వా=విని, సుగ్రీవభయశఙ్కితాః=సుగ్రీవునివలన కలుగు భయముచే శంకించుచున్నవారై, ఆయయుః=వచ్చిరి.

తా. ఆ వానరులు మృత్యుదేవతతోను యమునితోనూ సమానుడైన, వానరరాజులకు రాజైన సుగ్రీవుని ఆజ్ఞ విని ఆతనికి భయపడుచు వచ్చిరి.19

మూ. తతస్తే ఽఙ్గనసఙ్కాశా గిరేస్తస్మాన్మహాబలాః,
తిస్రః కోట్యః ప్లవఙ్గానాం నిర్యయుర్యత్ర రాఘవః. 20

ప్ర. అ. తతః=అటుపిమ్మట, తస్మాత్ గిరేః=ఆ పర్వతమునుండి, ప్లవఙ్గమా నామ్= వానరులయొక్క, మహాబలాః=గొప్ప బలము గల, అఙ్గనసఙ్కాశాః=కొటుకతో

సమానమైన, త్రిస్రః=మూడు, కోట్యఃకోటులు, రాఘవఃరాముడు, యత్ర=ఎక్కడున్నాడో అక్కడికి, నిర్యయుఃబయలుదేరి వచ్చిరి.

తా. పిమ్మట ఆ పర్వతమునుండి కాటుక వలె నల్లని కాంతి గల గొప్ప బలము గల మూడు కోట్ల వానరులు రాము డున్న చోటికి వచ్చిరి. 20

మూ. అస్తం గచ్ఛతి యత్రార్క స్తస్మిన్ గిరివరే రతాః,
పన్తప్త హేమవర్ణాభాస్తస్మాత్కోట్యో దశ చ్యుతాః. 21

ప్ర. అ. యత్ర=ఏ పర్వతమునందు, అర్కఃసూర్యుడు, అస్తం గచ్ఛతి=అస్తమించునో, తస్మిన్=ఆ, గిరివరే=పర్వతశ్రేష్ఠమునందు, రతాఃఆసక్తి గల, పంతప్త హేమవర్ణాభాఃపుటము పెట్టిన బంగారము వంటి కాంతి గల, దశ కోట్యఃపది కోట్ల వానరులు, తస్మాత్=ఆ పర్వతమునుండి, చ్యుతాఃబయలుదేరిరి.

తా. సూర్యుడు అస్తమించు పర్వతముపై నివసించు శుద్ధమైన బంగారపు ఛాయ గల పదికోట్ల వానరులు ఆ పర్వతమునుండి బయలుదేరిరి. 21

మూ. కైలాసశిఖరేభ్యశ్చ సింహకేసరవర్చసామ్,
తతః కోటిసహస్రాణి వానరాణాం సమాగమన్. 22

ప్ర. అ. తతఃఅటు పిమ్మట, సింహకేసరవర్చసామ్=సింహము జూలు వంటి రంగు గల, వానరాణామ్ =వానరులయొక్క, కోటి సహస్రాణిఃవెయ్యి కోట్లు, కైలాసశిఖరేభ్యశ్చ= కైలాసపర్వతశిఖరములనుండి, సమాగమన్=వచ్చిరి.

తా. కైలాసశిఖరములనుండి సింహముల జూలు వంటి కాంతిగల వెయ్యి కోట్ల వానరులు వచ్చిరి. 22

మూ. ఫలమూలేన జీవన్తో హిమవన్తముపాశ్రితాః,
తేషాం కోటిసహస్రాణాం సహస్రం సమవర్తత. 23

ప్ర. అ. ఫలమూలేన=ఫలములతోను, దుంపలతోను, జీవన్తఃజీవించుచు, హిమవన్తమ్= హిమవత్పర్వతమును, ఉపాశ్రితాఃఏ వానరులు ఆశ్రయించినారో, తేషామ్=ఆ వానరులయొక్క, కోటిసహస్రాణామ్=వెయ్యి కోట్లయొక్క, సహస్రమ్=సహస్రము, సమవర్తత=వచ్చెను.

తా. ఫలమూలములతో జీవించుచు హిమవత్పర్వతముపై నివసించు వానరుల వెయ్యికోట్ల సహస్రములు వచ్చిరి. 23

మూ. అఙ్గారకసమానానాం భీమానాం భీమకర్మణామ్,
విన్ధ్యాద్వానరకోటీనాం సహస్రాణ్యాపతన్ ద్రుతమ్. 24

ప్ర. అ. విన్ధ్యాత్=వింధ్యపర్వతమునుండి, అఙ్గారకసమానానామ్=కుజునితో

సమానులు, భీమావామ్=భయంకరులు, భీమకర్మణామ్=భయంకరమైన పనులు కలవారు అయిన, వానరకోటీనామ్=వానరుల కోటుల, సహస్రాణి=సహస్రములు, ద్రుతమ్=శీఘ్రముగా, ఆపతన్=వచ్చినవి.

తా. వింధ్యపర్వతమునుండి వేలకొలది కోట్ల సంఖ్యలో అంగారకునితో సమానులు, భయంకరులు, భయంకరమైన పని చేయువారు అయిన వానరులు శీఘ్రముగా వచ్చిరి. 24

మూ. క్షీరోదవేలానిలయాస్తమాలవనవాసినః,
వారికేళాశనాశ్చైవ తేషాం సఙ్ఖ్యా న విద్యతే. 25

ప్ర. అ. క్షీరోదవేలానిలయాః=క్షీరసముద్రతీరమునందు నివసించువారు, తమాలవనవాసినః= తమాలవనమునందు నివసించువారు, నారికేళాశనాశ్చైవ=నారికేళములను భుజించువారు అయిన ఏ వానరులు కలరో, తేషామ్=వారియొక్క, సఙ్ఖ్యా=సంఖ్య, న విద్యతే=లేదు.

తా. క్షీరసముద్రతీరమునందు, తమాలవనములో నివసించుచు నారికేళఫలములను భక్షించు వానరులు ఎందరో వచ్చిరి. వారికి లెక్క లేదు. 25

మూ. వనేభ్యో గహ్వరేభ్యశ్చ పరిదృశ్యశ్చ మహాబలా,
ఆగచ్ఛద్వానరీ సేనా పిబన్తీవ దివాకరమ్. 26

ప్ర. అ. మహాబలా=గొప్ప బలము గల, వానరీ సేనా=వానరుల సంబంధమైన సేన, దివాకరమ్ =సూర్యుని, పిబన్తీవ=త్రాగుచున్నదా అన్నట్లు, వనేభ్యః= వనములనుండి, గహ్వరేభ్యశ్చ=గుహలనుండి, పరిదృశ్యశ్చ=నదులనుండి, ఆగచ్ఛత్=వచ్చెను.

తా. గొప్ప బలము గల వానరసేన సూర్యుని మ్రింగివేయుచున్నదా అన్నట్లు వనములనుండి, గుహలనుండి, నదులనుండి బయలుదేరి వచ్చెను. 26

మూ. యే తు త్వరయితుం యాతా వానరాః సర్వవానరాన్,
తే వీర! హిమవచ్ఛైలే దదృశుస్తం మహాద్రుమమ్. 27

ప్ర. అ. యే=ఏ, వానరాః=వానరులు, సర్వవానరాన్=సమస్తవానరులను, త్వరయితుమ్=తొందర పెట్టుటకు, యాతాః=ముందుగా వెళ్లినారో, తే వీరాః=ఆ వీరులు, హిమవచ్ఛైలే=హిమవత్పర్వతమునందు, తమ్=ఆ, మహాద్రుమమ్=మహా వృక్షమును, దదృశుః=చూచిరి.

తా. సమస్తవానరులను తొందరగా పిలుచుటకు మొదట వెళ్లిన వానరు లందరు హిమవత్పర్వతముమీద ఆ మహావృక్షమును చూచిరి. 27

మూ. తస్మిన్గిరివరే పుణ్యే యజ్ఞో మాహేశ్వరః పురా,
పర్వదేవమనస్తోషో బభూవ సుమనోరమః. 28

ప్ర. అ. పుణ్యే=పవిత్రమైన, తస్మిన్=ఆ, గిరివరే=శ్రేష్ఠమైన పర్వతముమీద, పురా=పూర్వము, పర్వదేవమనస్తోషః=సమస్తదేవతల మనస్సుకు సంతోషమును కలిగించునది, సుమనోరమః=చాల మనోహరము అయిన, మాహేశ్వరః=మహేశ్వరుని ఉద్దేశించి చేయబడిన, యజ్ఞః=యజ్ఞము, బభూవ=జరిగెను.

తా. పవిత్రమైన ఆ హిమవత్పర్వతముమీద పూర్వము సకలదేవతల మనస్సులకు ఆనందమును కలిగించు మనోహరమైన, ఒక యజ్ఞము మహేశ్వరుని ఉద్దేశించి చేయబడెను. 28

మూ. అన్ననిష్పన్నజాతాని మూలాని చ ఫలాని చ,
అమృతస్వాదుకల్పాని దదృశుస్తత్ర వానరాః. 29

ప్ర. అ. తత్ర=అక్కడ, వానరాః=వానరులు, అన్ననిష్పన్నజాతాని=అన్నము చెదిరి పడుటవలన పుట్టిన, అమృతస్వాదుకల్పాని=అమృతము వలె మధురమైన, మూలాని చ=దుంపలను, ఫలాని చ=ఫలములను, దదృశుః=చూచిరి.

తా. అక్కడ ఆ వానరులు ఇటు అటు చెదిరి పడిన యజ్ఞాన్నమునుండి పుట్టిన అమృతము వలె మధురమైన మూలములను ఫలములను చూచిరి.29

మూ. తదన్నసమ్భవం దివ్యం ఫలమూలం మనోహరమ్,
యః కశ్చిత్సకృదశ్నాతి మాసం భవతి తర్పితః. 30

ప్ర. అ. తదన్నసమ్భవమ్=ఆ యజ్ఞాన్నమునుండి పుట్టిన, దివ్యమ్=శ్రేష్ఠము, మనోహరమ్=మనోహరము అయిన, ఫలమూలమ్=ఫలములను, మూలములను, యః కశ్చిత్=ఏ ఒక్కడు, సకృత్=ఒక పర్యాయము, అశ్నాతి=తినునో, మాసమ్=ఒక మాసమ్, తర్పితః= తృప్తి పొందింపబడినవాడు, భవతి=అగును.

తా. ఎవరైన ఆ యజ్ఞాన్నమునుండి పుట్టిన శ్రేష్ఠములు, మనోహరములు అయిన ఫలములను, మూలములను ఒక్క పర్యాయము తిన్నచో ఆతనికి ఒక్క మాసమువరకు ఆకలి ఉండదు. 30

మూ. తాని మూలాని దివ్యాని ఫలాని చ ఫలాశనాః,
ఔషధాని చ దివ్యాని జగృహుర్హరిపుఙ్గవాః. 31

ప్ర. అ. ఫలాశనాః=ఫలములను భుజించు, హరిపుఙ్గవాః=వానరశ్రేష్ఠులు, దివ్యాని= దివ్యములైన, తాని=ఆ, మూలాని=మూలములను, ఫలాని చ=ఫలములను, దివ్యాని= దివ్యములైన, ఔషధాని చ=ఔషధములను, జగృహుః=గ్రహించిరి.

తా. ఫలములను భుజించు ఆ వానరులు శ్రేష్ఠములైన ఆ మూలములను

ఫలములను, కొన్ని దివ్యౌషధులను తీసుకొనిరి. 31

మూ. తస్మాచ్చ యజ్ఞాయతనాత్ పుష్పాణి సురభీణి చ,
ఆనిన్యుర్వానరా గత్వా సుగ్రీవప్రియకారణాత్. 32

ప్ర. అ. వానరాః=వానరులు, గత్వా =వెళ్లి, తస్మాత్ = ఆ, యజ్ఞాయతనాత్ =యజ్ఞము చేసిన స్థానమునుండి, సురభీణి =పరిమళించుచున్న, పుష్పాణి చ = పుష్పములను కూడ, సుగ్రీవప్రియకారణాత్ =సుగ్రీవునికి ప్రియము చేయుట అను కారణమువలన, ఆనిన్యుః =తీసుకొనివచ్చిరి.

తా. అచటకు వెళ్లిన వానరులు సుగ్రీవునికి సంతోషమును కల్గించుటకై ఆ యజ్ఞస్థానమునుండి పరిమళించుచున్న పుష్పములను కూడ తీసికొని వచ్చిరి.

మూ. తే తు సర్వే హరివరాః పృథివ్యాం సర్వవానరాన్,
సంచోదయిత్వా త్వరితం యూథానాం జగ్మురగ్రతః. 33

ప్ర. అ. సర్వే =సమస్తమైన, తే హరివరాః = ఆ వానరశ్రేష్ఠులు, పృథివ్యామ్ = భూమిమీద నున్న, సర్వవానరాన్ = అందరు వానరులను, సంచోదయిత్వా = ప్రేరేపించి, యూథానామ్ = ఆ వానరయూథములయొక్క, అగ్రతః =ముందు, త్వరితమ్ = తొందరగా, జగ్ముః = వెళ్ళిరి.

తా. ఆ వానరు లందరు భూమిమీద నున్న వానరు లందరిని సుగ్రీవాజ్ఞ ప్రకారము ప్రేరేపించి వారి గుంపులు వచ్చుటకు ముందుగానే తొందరగా తిరిగి వచ్చిరి. 33

మూ. తే తు తేన ముహూర్తేన కపయః శీఘ్రచారిణః,
కిష్కింధాం త్వరయా ప్రాప్తాః సుగ్రీవో యత్ర వానరః. 34

ప్ర. అ. శీఘ్రచారిణః = శీఘ్రముగా సంచరించు, తే కపయః = ఆ వానరులు, తేన ముహూర్తేన = ఆ ముహూర్తముచేత (నందు), వానరః = వానరుడైన, సుగ్రీవః = సుగ్రీవుడు, యత్ర = ఎక్కడ ఉన్నాడో (అచ్చటికి), కిష్కింధామ్ = కిష్కింధను గూర్చి, త్వరయా = తొందరతో, ప్రాప్తాః =వచ్చినారు.

తా. శీఘ్రముగా సంచరించు ఆ వానరులు తొందరగా కిష్కింధను చేరి ఆ సమయమునందు సుగ్రీవుడు ఎక్కడ ఉండెనో అచటికి వెళ్లిరి. 34

మూ. తే గృహీత్వౌషధీః సర్వాః ఫలమూలం చ వానరాః,
తం ప్రతిగ్రాహయామాసుర్వచనం చేదమబ్రువన్. 35

ప్ర. అ. తే వానరాః =ఆ వానరులు, సర్వాః = సమస్తమైన, ఓషధీః = ఓషధులను, ఫలమూలం చ = ఫలములను, మూలములను, గృహీత్వా = గ్రహించి, తమ్ = ఆ సుగ్రీవుని, ప్రతిగ్రాహయామాసుః = గ్రహింపచేసిరి.

ఇదమ్ = ఈ, వచనమ్ = వచనమును, అబ్రువన్ చ = పలికిరి కూడ.

తా. ఆ వానరులు ఓషధు లన్నింటిని, ఫలమూలములను తీసికొని వచ్చి సుగ్రీవునకు సమర్పించి ఆతనితో ఇట్లనిరి. 35

మూ. సర్వే పరిస్పృతాః శైలాః సరితశ్చ వనాని చ,
పృథివ్యాం వానరాః సర్వే శాసనాదుపయాన్తి తే. 36

ప్ర. అ. సర్వే = సమస్తమైన, శైలాః = పర్వతములు, సరితశ్చ = నదులు, వనాని చ = వనములు, పరిస్పృతాః = మాచే పొందబడినవి. తే = నీయొక్క, శాసనాత్ = ఆజ్ఞవలన, పృథివ్యామ్ = భూమిపై ఉన్న, సర్వే సమస్తమైన, వానరాః = వానరులు, ఉపయాన్తి = వచ్చుచున్నారు.

తా. మేము అన్ని పర్వతములకు, నదులకు, వనములకు వెళ్లినాము. భూమిమీద వానరు లందరు నీ ఆజ్ఞ ప్రకారము వచ్చుచున్నారు. 36

మూ. ఏవం శ్రుత్వా తతో హృష్టః సుగ్రీవః ప్లవగాధిపః,
ప్రతిజగ్రాహ చ ప్రీతస్తేషాం సర్వముపాయనమ్. 37

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కింధాకాణ్డే
పఞ్చత్రింశః సర్గః.

ప్ర. అ. తతః= అటుపిమ్మట, ప్లవగాధిపః =వానరరాజైన, సుగ్రీవః =సుగ్రీవుడు, ఏవమ్ = ఇట్లు, శ్రుత్వా = విని, హృష్టః = సంతోషించెను. తేషామ్ = వారియొక్క, సర్వమ్ = సమస్తమైన, ఉపాయనమ్ = కానుకను, ప్రీతః = సంతోషించినవాడై, ప్రతిజగ్రాహ చ = స్వీకరించెను కూడ.

తా. వానరరాజైన సుగ్రీవుడు ఆ మాటలు విని సంతోషించి వారు తెచ్చిన కానుకలను అన్నింటిని స్వీకరించెను. 37

'బాలానందిని' యను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో ముప్పది యేడవసర్గ సమాప్తము.

అథ అష్టాత్రింశః సర్గః

(సుగ్రీవుడు లక్ష్మణునితో కలిసి రాముని వద్దకు వెళ్లి ఆతని పాదములకు నమస్కరించుట, రాముడు ఆతనితో మంచి మాటలు పలుకుట, సుగ్రీవుడు సైన్యమును సంపాదించుటకై తన ప్రయత్నమును చెప్పుట, రాముడు అది విని సంతోషించుట)

మూ. ప్రతిగృహ్య చ తత్సర్వముపాయనముపాహృతమ్,
వానరాన్ పాన్త్వయిత్వా చ సర్వానేవ వ్యసర్జయత్. 1

ప్ర. అ. ఉపాహృతమ్ = తీసుకొనిరాబడిన , తత్ =ఆ, సర్వమ్ = సమస్తమైన, ఉపాయనమ్ = కానుకను, ప్రతిగృహ్య = స్వీకరించి, సాన్త్వయిత్వా చ = మంచి మాటలు పలికి, సర్వాన్ ఏవ = సమస్తమైన, వానరాన్ = వానరులను, వ్యసర్జయత్ = పంపివేసెను.

తా. సుగ్రీవుడు వారు తీసుకొని వచ్చిన కానుకలను అన్నింటిని స్వీకరించి మంచి మాటలు పలికి పంపివేసెను. 1

మూ. విసర్జయిత్వా స హరీన్ సహ్రాన్ కృతకర్మణః,
మేనే కృతార్థమాత్మానం రాఘవం చ మహాబలమ్. 2

ప్ర. అ. సః=అతడు, కృతకర్మణః=చేయబడిన పని గల, సహస్రాన్=వేలకొలది, హరీన్=వానరులను, విసర్జయిత్వా=పంపివేసి, ఆత్మానమ్=తనను, మహాబలమ్= గొప్ప బలము గల, రాఘవం చ= రాముని, కృతార్థమ్=కృతార్థునిగా, మేనే=తలచెను.

తా. సుగ్రీవుడు పని పూర్తి చేసికొని వచ్చిన వేలకొలది ఆ వానరులను పంపివేసి తాను మహాబలశాలి యైన రాముడు కూడా కృతార్థులైనట్లు భావించెను.

మూ. స లక్ష్మణో భీమబలం సర్వవానరసత్తమమ్,
అబ్రవీత్ప్రశ్రితం వాక్యం సుగ్రీవం సంప్రహర్షయన్. 3
కిష్కిన్ధాయా వినిష్క్రామ యది తే సౌమ్య రోచతే.

ప్ర. అ. సః లక్ష్మణః=ఆ లక్ష్మణుడు, భీమబలమ్=భయంకరమైన బలము గలవాడు, సర్వవానరసత్తమమ్=సమస్తమైన వానరులలో శ్రేష్ఠుడు అయిన, సుగ్రీవమ్=సుగ్రీవుని, సంప్రహర్షయన్=సంతోషపెట్టుచు, ప్రశ్రితమ్=వినయపూర్వకమైన, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను. సౌమ్య!=ఓ సౌమ్యుడా! తే=నీకు, రోచతే యది=ఇష్టమైనట్లైతే, కిష్కిన్ధాయాః=కిష్కింధనుండి, వినిష్క్రామ=బయలుదేరుము.

తా. లక్ష్మణుడు భయంకరమైన బలము కలవాడు, వానరులందరిలోను శ్రేష్ఠుడు అయిన సుగ్రీవునకు సంతోషము కలిగించుచు వినయపూర్వకముగా "ఓ సౌమ్యుడా! నీకు ఇష్టమైనచో కిష్కింధనుండి బయలుదేరి రాముని వద్దకు రమ్ము" అని పలికెను. 3

మూ. తస్య తద్వచనం శ్రుత్వా లక్ష్మణస్య సుభాషితమ్, 4
సుగ్రీవః పరమప్రీతో వాక్యమేతదువాచ హ,
ఏవం భవతు గచ్ఛామ స్థేయం త్వచ్ఛాసనే మయా. 5

ప్ర. అ. సుగ్రీవః=సుగ్రీవుడు, సుభాషితమ్=బాగుగా పలుకబడిన, తస్య లక్ష్మణస్య=ఆ లక్ష్మణునియొక్క, తత్ వచనమ్=ఆ వచనమును, శ్రుత్వా=విని, పరమప్రీతః=చాల సంతోషించినవాడై, ఏతత్=ఈ, వాక్యమ్=వాక్యమును, ఉవాచ హ=పలికెను. ఏవమ్= ఇట్లు, భవతు=అగుగాక. గచ్ఛామ=వెళ్లుదము. మయా=నాచేత, త్వచ్ఛాసనే=నీ ఆజ్ఞయందు, స్థేయమ్=ఉండదగినది.

తా. సుగ్రీవుడు ప్రేమపూర్వకముగా లక్ష్మణుడు పలికిన ఆ మాట విని చాల సంతోషించి "అట్లే అగుగాక! వెళ్లెదము. నేను నీ ఆజ్ఞను పాలించవలెను" అని పలికెను. 4,5

మూ. తమేవముక్త్వా సుగ్రీవో లక్ష్మణం శుభలక్షణమ్,
విసర్జయామాస తదా తారాద్యాశ్చైవ యోషితః. 6

ప్ర. అ. సుగ్రీవః=సుగ్రీవుడు, శుభలక్షణమ్=శుభమైన లక్షణములు గల, తం లక్ష్మణమ్=ఆ లక్ష్మణుని గూర్చి, ఏవమ్=ఇట్లు, ఉక్త్వా=పలికి, తదా=అపుడు, తారాద్యాః=తార మొదలైన, యోషితశ్చైవ=స్త్రీలను, విసర్జయామాస=పంపివేసెను.

తా. సుగ్రీవుడు శుభలక్షణములు గల లక్ష్మణునితో ఇట్లు పలికి తార మొదలైన స్త్రీలను అంతఃపురములోనికి పంపివేసెను. 6

మూ. ఏహీత్యుచ్చైర్హరివరాన్ సుగ్రీవః సముదాహరత్,
తస్య తద్వచనం శ్రుత్వా హరయః శీఘ్రమాయయుః, 7
బద్ధాఞ్జలిపుటాః పర్వే యే స్యుః స్త్రీదర్శనక్షమాః.

ప్ర. అ. సుగ్రీవః=సుగ్రీవుడు, ఏహి=రమ్ము, ఇతి=అని, ఉచ్చైః=బిగ్గరగా, హరివరాన్=వానరశ్రేష్ఠులను గూర్చి, సముదాహరత్=పలికెను. తస్య=ఆతనియొక్క, తత్=ఆ వచనమును, శ్రుత్వా=విని, యే=ఏ వానరములు, స్త్రీదర్శనక్షమాః=అంతఃపురస్త్రీలను చూచుటకు తగినవారుగా, స్యుః=ఉందురో, పర్వే=సమస్తమైన, హరయః= ఆ వానరులు, బద్ధాఞ్జలిపుటాః=కట్టబడిన దోసిళ్లు కలవారై, శీఘ్రమ్=శీఘ్రముగా, ఆయయుః=వచ్చిరి.

తా. సుగ్రీవుడు "ఇటు రండి" అని వానరులను బిగ్గరగా పిలచెను. ఆతని

మాట విని అంతఃపురస్త్రీలను చూచుటకు తగిన వానరులు అంజలి ఘటించి శీఘ్రముగా వచ్చిరి. 7

మూ. తానువాచ తతః ప్రాప్తాన్ రాజార్కసదృశప్రభః, 8
ఉపస్థాపయత క్షిప్రం శిబికాం మమ వానరాః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, అర్కసదృశప్రభః=సూర్యునితో సమానమైన కాంతి గల, రాజా=రాజు, ప్రాప్తాన్=వచ్చిన, తాన్=వారిని గూర్చి, ఉవాచ=పలికెను. వానరాః=వానరులారా! మమ=నాయొక్క, శిబికామ్=పల్లకిని, క్షిప్రమ్= శీఘ్రముగా, ఉపస్థాపయత=తీసుకొని రండి.

తా. సూర్యునితో సమానమైన కాంతి గల సుగ్రీవుడు వచ్చిన ఆ వానరులను చూచి "నా పల్లకిని వెంటనే తీసుకొని రండి" అని పలికెను. 8

మూ. శ్రుత్వా తు వచనం తస్య హరయః శీఘ్రవిక్రమాః, 9
సముపస్థాపయామాసుః శిబికాం ప్రియదర్శనామ్.

ప్ర. అ. శీఘ్రవిక్రమాః=శీఘ్రమైన గమనము గల, హరయః=వానరులు, తస్య= ఆతనియొక్క, వచనమ్=వచనమును, శ్రుత్వా=విని, ప్రియదర్శనామ్=అందమైన దర్శనము గల, శిబికామ్=పల్లకిని, సముపస్థాపయామాసుః=తెచ్చిరి.

తా. సుగ్రీవుని మాట ప్రకారము శీఘ్రముగా వెళ్లు ఆ వానరులు చూచుటకు అందమైన పల్లకిని తీసుకొని వచ్చిరి. 9

మూ. తామువస్థాపితాం దృష్ట్వా శిబికాం వానరాధిపః, 10
లక్ష్మణారుహ్యతాం శీఘ్రమితి సౌమిత్రిమబ్రవీత్.

ప్ర. అ. వానరాధిపః=సుగ్రీవుడు, ఉపస్థాపితామ్=తీసుకొనిరాబడిన, తాం శిబికామ్= ఆ పల్లకిని, దృష్ట్వా=చూచి, లక్ష్మణ!=ఓ లక్ష్మణా! శీఘ్రమ్=శీఘ్రముగా, ఆరుహ్యతామ్=ఎక్కబడుగాక! ఇతి=అని, సౌమిత్రిమ్=లక్ష్మణుని గూర్చి, అబ్రవీత్= పలికెను.

తా. సుగ్రీవుడు ఆ పల్లకివి చూచి "లక్ష్మణా! శీఘ్రముగా ఎక్కుము" అని లక్ష్మణునితో పలికెను. 10

మూ. ఇత్యుక్త్వా కాఞ్చనం యానం సుగ్రీవః సూర్యసన్నిభమ్, 11
బహుభిర్హరిభిర్యుక్తమారురోహ సలక్ష్మణః.

ప్ర. అ. సుగ్రీవః=సుగ్రీవుడు, ఇతి=ఇట్లు, ఉక్త్వా=పలికి, సూర్యస న్నిభమ్= సూర్యునితో సమానము, బహుభిః=చాలమంది, హరిభిః=వానరులచేత, యుక్తమ్= మోయబడినది అయిన, కాఞ్చనమ్=బంగారము వికారమైన, యానమ్=ఆ వాహనమును, సలక్ష్మణః=లక్ష్మణసహితుడై, ఆరురోహ=ఎక్కెను.

తా. సుగ్రీవుడు లక్ష్మణునితో ఇట్లు పలికి చాలమంది వానరులు మోయుచున్న, సూర్యునితో సమానమైన ఆ బంగారు వాహనమును లక్ష్మణునితో కూడ ఎక్కెను. 11

మూ. పాణ్డురేణాతపత్రేణ ధ్రియమాణేన మూర్ధని, 12
శుక్లైశ్చ వాలవ్యజనైర్ధూయమానైః సమన్తతః,
శఙ్ఖభేరీనినాదైశ్చ వన్దిభిశ్చాభినన్దితః, 13
నిర్యయౌ ప్రాప్య సుగ్రీవో రాజ్యశ్రియమనుత్తమామ్.

ప్ర. అ. సుగ్రీవః=సుగ్రీవుడు, అనుత్తమామ్=శ్రేష్ఠమైన, రాజ్యశ్రియమ్=రాజ్యలక్ష్మిని, ప్రాప్య=పొంది, వన్దిభిః=స్తోత్రపాఠకులచేత, అభినన్దితః=స్తుతింపబడుచున్నవాడై, మూర్ధని=శిరస్సుమీద, ధ్రియమాణేన=ధరింపబడుచున్న, పాణ్డురేణ=తెల్లని, ఆతపత్రేణ=ఛత్రముతోను, సమన్తతః=అంతటా, ధూయమానైః=వీచబడుచున్న, వాలవ్యజనైః=వింజామరలతోను, శఙ్ఖభేరీనినాదైశ్చ=శంఖములయొక్క, భేరీలయొక్క ధ్వనులతోను, నిర్యయౌ=బయలుదేరెను.

తా. శ్రేష్ఠమైన రాజ్యలక్ష్మిని పొందిన ఆ సుగ్రీవుడు వందిమాగధులు స్తుతించుచుండగా బయలుదేరెను. ఆతని శిరస్సుపై తెల్లని ఛత్రము పట్టిరి. తెల్లని వింజామరలు నలుమూలల వీచుచుండిరి. శంఖములు, భేరీలు మ్రోగుచుండెను.

మూ. స వానరశతైస్తీక్ష్ణైర్బహుభిః శస్త్రపాణిభిః, 14
పరికీర్ణో యయౌ తత్ర యత్ర రామో వ్యవస్థితః.

ప్ర. అ. సః=అతడు, శస్త్రపాణిభిః=ఆయుధములు హస్తములందు గల, తీక్ష్ణైః=తీక్ష్ణములైన, బహుభిః=అనేకమైన, వానరశతైః=వానరులయొక్క శతములచేత, పరికీర్ణః= చుట్టువారుకొనబడినవాడై, రామః=రాముడు, యత్ర=ఎక్కడ, వ్యవస్థితః=ఉన్నాడో, తత్ర=అక్కడికి, యయౌ=వెళ్లెను.

తా. ఆయుధములు ధరించిన శూరులైన వానరులు వందలకొలది తన చుట్టూ వచ్చుచుండగా ఆ సుగ్రీవుడు రాముడు నివసించుచున్న ప్రదేశమునకు వెళ్లెను. 14

మూ. స తం దేశమనుప్రాప్య శ్రేష్ఠం రామనిషేవితమ్, 15
అవాతరన్మహాతేజాః శిబికాయాః సలక్ష్మణః.

ప్ర. అ. మహాతేజాః=గొప్ప తేజస్సు గల, సలక్ష్మణః=లక్ష్మణునితో గూడిన, సః=ఆ సుగ్రీవుడు, రామనిషేవితమ్=రామునిచేత సేవించబడిన, శ్రేష్ఠమ్=శ్రేష్ఠమైన, తం దేశమ్= ఆ ప్రదేశమును, అనుప్రాప్య=చేరి, శిబికాయాః=పల్లకినుండి, అవాతరత్=దిగెను.

తా. రాముడు నివసించుచున్న శ్రేష్ఠమైన ఆ ప్రదేశమును చేరి గొప్ప

తేజస్సు గల ఆ సుగ్రీవుడు, లక్ష్మణుడు పల్లకినుండి దిగిరి. 15

మూ. ఆసాద్య చ తతో రామం కృతాఞ్జలిపుటోఽ భవత్, 16
కృతాఞ్జలౌ స్థితే తస్మిన్ వానరాశ్చాభవంస్తథా.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రామమ్=రాముని, ఆసాద్య=సమీపించి, కృతాఞ్జలిపుటః=చేయబడిన దోసిలి కలవాడు, అభవత్ =ఆయెను. తస్మిన్=అతడు, కృతాఞ్జలౌ=చేయబడిన దోసిలి కలవాడై, స్థితే=నిలిచి యుండగా, వానరాశ్చ=వానరులు కూడ, తథా=అట్లు, అభవన్=అయిరి.

తా. పిమ్మట అతడు రాముని సమీపించి దోసిలి కట్టి నిలబడెను. అతడు ఆ విధముగా దోసిలి కట్టి నిలిచి యుండుట చూచి, వానరు లందరు కూడ అట్లే చేసిరి. 16

మూ. తటాకమివ తం దృష్ట్వా రామః కుడ్మలపఙ్కజమ్, 17
వానరాణాం మహత్సైన్యం సుగ్రీవే ప్రీతిమావభూత్.

ప్ర. అ. రామః=రాముడు, కుడ్మలపఙ్కజమ్=మొగ్గలుగా ఉన్న పద్మములు గల, తమ్=ఆ, తటాకమివ=చెరువు వలె ఉన్న, వానరాణామ్=వానరులయొక్క, మహత్= గొప్పదైన, సైన్యమ్=సైన్యమును, దృష్ట్వా=చూచి, సుగ్రీవే=సుగ్రీవుని యందు, ప్రీతిమాన్=ప్రేమ కలవాడు, అభూత్=ఆయెను.

తా. రాముడు పద్మముల మొగ్గలతో నిండిన చెఱువు వలె ఉన్న ఆ పెద్ద వానరసైన్యమును చూచి సుగ్రీవుని విషయమున స్నేహభావమును పొందెను.17

మూ. పాదయోః పతితం మూర్ధ్నా తముత్థాప్య హరీశ్వరమ్, 18
ప్రేమ్ణా చ బహుమానాచ్చ రాఘవః పరిషస్వజే.

ప్ర. అ. రాఘవః=రాముడు, మూర్ధ్నా=శిరస్సుతో, పాదయోః=పాదముల మీద, పతితమ్=పడిన, తమ్=ఆ, హరీశ్వరమ్=సుగ్రీవుని, ఉత్థాప్య=లేపి, ప్రేమ్ణా చ=ప్రేమతోను, బహుమానాచ్చ=గౌరవము వలనను, పరిషస్వజే=కౌగలించుకొనెను.

తా. రాముడు తన పాదములపై శిరస్సు ఉంచి నమస్కరించుచున్న ఆ సుగ్రీవుణ్ణి లేవదీసి ప్రేమతోను, గౌరవభావముతోను కౌగలించుకొనెను. 18

మూ. పరిష్వజ్య చ ధర్మాత్మా నిషీదేతి తతోఽ బ్రవీత్, 19
నిషణ్ణం తం తతో దృష్ట్వా క్షితౌ రామోఽ బ్రవీత్తతః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, ధర్మాత్మా=ధర్మాత్ముడైన, రామః=రాముడు, పరిష్వజ్య=కౌగలించుకొని, తతః=అటుపిమ్మట, నిషీద=కూర్చుండుము, ఇతి=అని, అబ్రవీత్=పలికెను. తతః=అటుపిమ్మట, క్షితౌ=నేలమీద, నిషణ్ణమ్=కూర్చున్న, తమ్=ఆతనిని, దృష్ట్వా=చూచి, అబ్రవీత్=పలికెను.

తా. ధర్మాత్ముడైన రాముడు ఆతనిని కౌగలించుకొని కూర్చుండుము అని పలికెను. ఆతడు కూర్చున్న పిమ్మట ఆతనితో ఇట్లనెను. 19

మూ. ధర్మమర్థం చ కామం చ కాలే యస్తు విషేవతే, 20
విభజ్య పతతం వీర! స రాజా హరిసత్తమ.

ప్ర. అ. వీర=ఓ! వీరుడా!హరిసత్తమ=ఓ! వానరశ్రేష్ఠుడా! యః=ఎవడు, పతతమ్=ఎల్లప్పుడు, ధర్మమ్=ధర్మమును, అర్థం చ=అర్థమును, కామం చ=కామమును, కాలే=కాలమునందు, విభజ్య= విభజించుకొని, విషేవతే=సేవించునో, సః=అతడే, రాజా=రాజు.

తా. వీరుడవైన ఓ సుగ్రీవా! ఎవడు ధర్మార్థకామములను ఆ యా కాలములందు విభజించుకొని సేవించునో ఆతడే రాజు. 20

మూ. హిత్వా ధర్మం తథార్థం చ కామం యస్తు విషేవతే, 21
స వృక్షాగ్రే యథా సుప్తః పతితః ప్రతిబుధ్యతే.

ప్ర. అ. యః=ఎవడు, ధర్మమ్=ధర్మమును, తథా=మరియు, అర్థం చ=అర్థమును, హిత్వా=విడచి, కామమ్=కామమును, విషేవతే=సేవించునో, సః=అతడు, వృక్షాగ్రే=వృక్షము చివర, సుప్తః ఇవ=నిద్రపోయినవాడు వలె, పతితః=క్రిందపడినవాడగుచునే, ప్రతిబుధ్యతే=మేల్కొనును(తెలిసికొనును.)

తా. ధర్మార్థములను విడచి కామమును మాత్రమే సేవించువాడు చెట్టు చివరి కొమ్మపై నిద్రించిన వాడు కింద పడిన తరువాతనే మేల్కొని నట్లు, ఆపదలలో చిక్కుకొనిన పిమ్మటనే తన తప్పిదమును గ్రహించును. 21

మూ. అమిత్రాణాం వధే యుక్తో మిత్రాణాం సంగ్రహే రతః, 22
త్రివర్గఫలభోక్తా చ రాజా ధర్మేణ యుజ్యతే.

ప్ర. అ. అమిత్రాణామ్=శత్రువులయొక్క, వధే=వధయందు, యుక్తః=ఆసక్తుడు, మిత్రాణామ్=మిత్రులయొక్క, సంగ్రహే=సంగ్రహమునందు, రతః=ఆసక్తుడు అయిన, రాజా=రాజు, ధర్మేణ=ధర్మముతో, యుజ్యతే=కూడినవా డగును. త్రివర్గ ఫలభోక్తా చ=ధర్మార్థకామము లనే మూడింటి ఫలమును అనుభవించువాడగును.

తా. అమిత్రులను వధించుచు, మిత్రులను సంపాదించుకొనుచుండు రాజు రాజధర్మమును పాలించినవాడగును. అతడే ధర్మార్థకామముల ఫలమును అనుభవించగలడు. 22

మూ. ఉద్యోగసమయస్త్వేష ప్రాప్తః శత్రువిషూదన, 23
సంచిన్త్యతాం హి పిఙ్గేశ హరిభిః సహ మన్త్రిభిః.

ప్ర. అ. శత్రునిషూదన=శత్రుసంహారకుడవైన, పిఙ్గేశ=వానరరాజా! ఏషః=ఈ,

ఉద్యోగసమయః=ప్రయత్నమునకు సమయము, ప్రాప్తః=వచ్చినది. మన్త్రిభిఃసహ=నీ మంత్రులైన, హరిభిః సహ=వానరులతో కూడ, పంచిన్త్యతామ్=ఆలోచింపబడుగాక.

తా. శత్రుసంహారకుడవైన సుగ్రీవా! మనము ప్రయత్నము చేయవలసిన సమయము వచ్చినది. అందుచేత నీ మంత్రులతో ఆలోచించుము. 23

మూ. ఏవముక్తస్తు సుగ్రీవో రామం వచనమబ్రవీత్. 24

ప్రణష్టా శ్రీశ్చ కీర్తిశ్చ కపిరాజ్యం చ శాశ్వతమ్,
త్వత్ప్రసాదాన్మహాబాహో పునఃప్రాప్తమిదం మయా. 25

ప్ర. అ. ఏవమ్=ఇట్లు, ఉక్తఃపలకబడిన, సుగ్రీవఃసుగ్రీవుడు, రామమ్=రామునిగూర్చి, వచనమ్=వచనమును, అబ్రవీత్=పలికెను. మహాబాహో=గొప్ప బాహువులు గలవాడా! ప్రణష్టా=నశించిన, శ్రీశ్చ=లక్ష్మి, కీర్తిశ్చ=కీర్తి, శాశ్వతమ్=శాశ్వతమైన, ఇదమ్=ఈ, కపిరాజ్యం చ=వానరరాజ్యము, మయా=నాచేత, త్వత్ప్రసాదాత్=నీ అనుగ్రహమువలన, ప్రాప్తమ్=పొందబడినది.

తా. రాముని మాటలు విని సుగ్రీవుడు ఆతనితో ఇట్లు పలికెను. గొప్ప బాహువులు గల ఓ! రామా! పోయిన ఐశ్వర్యమును, కీర్తిని, ఈ శాశ్వతమైన వానరరాజ్యమును నేను నీ అనుగ్రహమువలన పొందితిని. 24,25

మూ. తవ దేవ ప్రసాదాచ్చ భ్రాతుశ్చ జయతాం వర,
కృతం న ప్రతికుర్యాద్యః పురుషాణాం హి దూషకః. 26

ప్ర. అ. దేవ=ఓ! ప్రభూ! జయతాం వర=జయించువారిలో శ్రేష్ఠుడా! తవ=నీయొక్క, భ్రాతుశ్చ=నీ సోదరునియొక్క, ప్రసాదేన=అనుగ్రహముచేత, కృతమ్=చేయబడిన ఉపకారమును, యఃఎవడు, న ప్రతికుర్యాత్=ప్రత్యుపకారము చేయడో అతడు, పురుషాణామ్=పురుషులలో, దూషకఃధర్మనాశకుడు.

తా. జయించువారిలో గొప్పవాడవైన ఓ! ప్రభూ! నీవు, నీ సోదరుడు అనుగ్రహించి చేసిన ఉపకారమునకు ప్రత్యుపకారము చేయకపోయినచో నేను ధర్మమునకు విఘాతము కలిగించిన పురుషుడను అగుదును. 26

మూ. ఏతే వానరముఖ్యాశ్చ శతశఃశత్రుసూదన,
ప్రాప్తాశ్చాదాయ బలినఃపృథివ్యాం సర్వవానరాన్. 27

ప్ర. అ. శత్రుసూదన=శత్రుసంహారకుడా! శతశఃవందలకొలది, ఏతే=ఈ, వానరముఖ్యాఃవానరశ్రేష్ఠులు, పృథివ్యామ్=భూమిమీద ఉన్న, బలినఃబలవంతులైన, సర్వవానరాన్=అందరు వానరులను, ఆదాయ=తీసికొని, ప్రాప్తాఃవచ్చినారు.

తా. శత్రుసంహారకుడవైన రామా! వందలకొలది ఈ వానరులు, భూమిమీద బలశాలులైన వానరు లందరినీ తీసికొని వచ్చినారు. 27

మూ. ఋక్షాశ్చ వానరాః శూరా గోలాఙ్గూలాశ్చ రాఘవ,
కాన్తారవనదుర్గాణామభిజ్ఞా ఘోరదర్శనాః. 28
దేవగన్ధర్వపుత్రాశ్చ వానరాః కామరూపిణః,
స్వైః స్వైః పరివృతాః సైన్యైర్వర్తన్తే పథి రాఘవ. 29

ప్ర. అ. రాఘవ=రఘువంశమునందు జన్మించిన, రాఘవ=రామా! కాన్తార వనదుర్గాణామ్=మహారణ్యములను, వనములను, అక్కడ నున్న దుర్గములను ఎరిగిన, ఘోరదర్శనాః=భయంకరమైన దర్శనము గల, ఋక్షాశ్చ=ఎలుగుబంట్లు, వానరాః=వానరులు, శూరాః=శూరులైన, గోలాఙ్గూలాశ్చ=కొండముచ్చులు, దేవగన్ధర్వపుత్రాః=దేవతలయొక్క గంధర్వులయొక్క పుత్రులైన, కామరూపిణః=స్వేచ్ఛారూపములు గల, వానరాశ్చ= వానరులు, స్వైః స్వైః=తమ తమ, సైన్యైః=సైన్యములతో, పరివృతాః=కూడినవారై, పథి=మార్గమునందు, వర్తన్తే=ఉన్నారు.

తా. రామా! మహారణ్యములతోను, వనములతోను, దుర్గములతోను పరిచయ మున్నవారు, చూచుటకు భయంకరులు అయిన భల్లూకములు, వానరులు, శూరులైన గోలాంగూలములు, దేవగంధర్వుల పుత్రులు స్వేచ్ఛారూపము గలవారు అయిన వానరులు తమ తమ సైన్యములతో వచ్చుచున్నారు; మార్గమధ్యమునందు ఉన్నారు. 28,29

మూ. శతైః శతసహస్రైశ్చ వర్తన్తే కోటిభిస్తథా,
అయుతైశ్చావృతా వీర శఙ్కుభిశ్చ పరంతప. 30
అర్బుదైరర్బుదశతైర్మధ్యైశ్చాన్త్యైశ్చ వానరాః,
సముద్రాశ్చ పరార్ధాశ్చ హరయో హరియూథపాః. 31
ఆగమిష్యన్తి తే రాజన్ మహేన్ద్రసమవిక్రమాః,
మేఘపర్వతసంకాశా మేరువింధ్యకృతాలయాః. 32

ప్ర. అ. పరంతప=శత్రుసంహారకుడవైన, రాజన్=రాజా! వీర=ఓ! వీరుడా!శతైః= (వానరుల)శతములతోను, శతసహస్రైశ్చ=లక్షలతోను, తథా=మరియు, కోటిభిః=కోట్లతోను, అయుతైశ్చ=అయుతములతోను, శఙ్కుభిశ్చ=శంకువుల తోను, అర్బుదైః=అర్బుదములతోను, అర్బుదశతైః=అర్బుదముల శతముల తోను, మధ్యైశ్చ=మధ్యలతోను, అన్త్యైశ్చ=అంత్యములతోను, ఆవృతాః=కూడిన, వానరాః=వానరులు, వర్తన్తే=మార్గములో ఉన్నారు. సముద్రాశ్చ=సముద్రములు, పరార్ధాశ్చ=పరార్ధములు, హరయః=వానరులు, మహేన్ద్రసమవిక్రమాః=మహేంద్రునితో సమానమైన పరాక్రమము గల, మేఘపర్వతసంకాశాః= మేఘములతోను పర్వతము లతోనూ సమానులైన, మేరువింధ్యకృతాలయాః=మేరుపర్వతమునందు వింధ్యపర్వత మునందు చేయబడిన నివాసములు గల, హరియూథపాః=వానరసేనానాయకులు, తే=నీకు, ఆగమిష్యన్తి=రాగలరు.

తా. శత్రుసంహారకుడవు, వీరుడవు అయిన ఓ! రాజా! శతము, లక్ష, కోటి, అయుతము, శంకువు, అర్బుదము, నూరు అర్బుదములు, మధ్య, అంత్యము అను సంఖ్యలలో ఉన్న వానరులతో కూడిన వానరనాయకులు దారిలో ఉన్నారు. సముద్ర పరార్ధసంఖ్యలలో ఉన్న వానరులు, మహేంద్రునితో సమానమైన పరాక్రమము గలవారు, మేరువింధ్యపర్వతములమీద నివసించువారు అయిన వానరసేనానాయకులు నీవద్దకు రాగలరు.

వి. నూరు వేలు లక్ష. నూరులక్షలు కోటి. పదివేలు అయుతము. లక్షకోట్లు శంకువు. వెయ్యి శంకువులు అర్బుదము. పది అర్బుదములు మధ్యము. పది మధ్యములు అంత్యము. ఇరవై అంత్యములు సముద్రము. ముప్పై సముద్రములు పరార్ధము. అసంఖ్యాకులైన వానరులు వచ్చుచున్నారని భావము. (తిలకవ్యాఖ్య.)

గోవిందరాజవ్యాఖ్యానములో జ్యోతిఃశాస్త్రములో చెప్పిన ఈ సంఖ్యాలక్షణము ఉదాహరింపబడినది. ఈ సంఖ్యలు పది రెట్లు చొప్పున పెరుగును:-

"ఏకం దశ శతమస్మాత్సహస్రమయుతం తతః పరం లక్షమ్,
ప్రయుతం కోటిమథార్బుద్వన్ద్వే ఖర్వం నిఖర్వం చ.
తస్మాన్మహాపరోజం శఙ్కుం పరితాం పతిం త్వన్తమ్,
మధ్యం పరార్ధమాహుర్యథోత్తరం దశగుణం తథా జ్ఞేయమ్." 30-32

మూ. తే త్వామభిగమిష్యన్తి రాక్షసం యే సబాన్ధవమ్,
నిహత్య రావణం యుద్ధే హ్యానయిష్యన్తి మైథిలీమ్. 33

ప్ర. అ. యే=ఏ వానరులు, యుద్ధే=యుద్ధమునందు, సబాన్ధవమ్=బంధువులతో గూడిన, రాక్షసమ్=రాక్షసుడైన, రావణమ్=రావణుని, నిహత్య=చంపి, మైథిలీమ్=సీతను, ఆనయిష్యన్తి=తీసికొనిరాగలరో, తే=అట్టి వానరులు, త్వామ్=నిన్ను, అభిగమిష్యన్తి= చేరగలరు.

తా. ఆ వానరు లందరు నీ వద్దకు రాగలరు. వారు రాక్షసుడైన రావణుని, వాని బంధువులను యుద్ధమునందు సంహరించి సీతను తీసికొని రాగలరు. 33

మూ. తతః సముద్యోగమవేక్ష్య వీర్యవాన్
హరిప్రవీరస్య విదేశవర్తినః,
బభూవ హర్షాద్వసుధాధిపాత్మజః
ప్రబుద్ధవీలోత్పలతుల్యదర్శనః. 34

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కిన్ధాకాణ్డే
అష్టాత్రింశః సర్గః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, వీర్యవాన్=పరాక్రమవంతుడైన, వసుధాధిపాత్మజః= రాజకుమారుడైన రాముడు, నిదేశవర్తినః=తన ఆజ్ఞను పాలించుచున్న,

హరిప్రవీరస్య= సుగ్రీవునియొక్క, సముద్యోగమ్=ప్రయత్నమును, అవేక్ష్య=చూచి, హర్షాత్= సంతోషమువలన, ప్రబుద్ధనీలోత్పలతుల్యదర్శనః=వికసించిన నల్లకలువల వంటి నేత్రములు కలవాడు, బభూవ=ఆయెను.

తా. పరాక్రమవంతుడైన రాముడు, సుగ్రీవుడు తన ఆజ్ఞను పాలించి ప్రయత్నము చేయుచున్నందులకు సంతోషించెను. ఆతని నేత్రములు నల్ల కలువలు వికసించి నట్లు ఆనందముతో వికసించెను. 34

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో ముప్పది ఎనిమిదవ సర్గ సమాప్తము.

అథ ఏకోనచత్వారింశః సర్గః

(రాముడు సుగ్రీవునకు తన కృతజ్ఞతను తెలుపుట. వానరసేనానాయకులు తమ తమ సేనలతో వచ్చి చేరుట)

మూ. ఇతి బ్రువాణం సుగ్రీవం రామో ధర్మభృతాం వరః,
బాహుభ్యాం సంపరిష్వజ్య ప్రత్యువాచ కృతాఞ్జలిమ్. 1

ప్ర. అ. ధర్మభృతామ్=ధర్మమును పోషించేవారిలో, వరః=శ్రేష్ఠుడైన, రామః= రాముడు, ఇతి=ఇట్లు, బ్రువాణమ్=పలుకుచున్న, కృతాఞ్జలిమ్=చేయబడిన దోసిలి గల, సుగ్రీవమ్=సుగ్రీవుని, బాహుభ్యామ్=బాహువులచేత, సంపరిష్వజ్య=కౌగలించుకొని, ప్రత్యువాచ=తిరిగి పలికెను.

తా. ధర్మమును పోషించువారిలో శ్రేష్ఠుడైన రాముడు ఇట్లు పలుకుచు చేతులు జోడించి నమస్కరించుచున్న సుగ్రీవుని బాహువులతో కౌగలించుకొని ఇట్లు పలికెను. 1

మూ. యదిన్ద్రో వర్షతే వర్షం న తచ్చిత్రం భవిష్యతి,
ఆదిత్యో2 సౌ సహస్రాంశుః కుర్యాద్వితిమిరం నభః, 2
చన్ద్రిమా రజనీం కుర్యాత్ప్రిభయా సౌమ్య నిర్మలామ్,
త్వద్విధో వా2 పి మిత్రాణాం ప్రీతిం కుర్యాత్పరంతప. 3

ప్ర. అ. పరంతప=శత్రుసంహారకుడా! సౌమ్య=సౌమ్యుడా! ఇన్ద్రిః=ఇంద్రుడు, వర్షమ్=వర్షమును, యత్ వర్షతే=వర్షించుచున్నా డనునది ఏది కలదో, సహస్రాంశుః= వేయి కిరణములు గల, అసౌ=ఈ, ఆదిత్యః=సూర్యుడు, నభః=ఆకాశమును, వితిమిరమ్=చీకటి లేనిదానినిగా, కుర్యాత్=చేయుట ఏది కలదో, చన్ద్రిమాః=చంద్రుడు, ప్రభయా=కాంతిచేత,రజనీమ్=రాత్రిని, నిర్మలామ్=నిర్మలమైన దానినిగా, కుర్యాత్= చేయుట అనునది ఏది కలదో, త్వద్విధః=నీవంటివాడు, మిత్రాణామ్=మిత్రులకు, ప్రీతిమ్= సంతోషమును, కుర్యాత్=చేయుట అనునది ఏది కలదో, తత్=అది, చిత్రమ్=ఆశ్చర్యకరము, న భవిష్యతి=కాదు.

తా. శత్రుసంహారకుడవైన ఓ!సౌమ్యుడా! ఇంద్రుడు వర్షించుచున్నాడనగా, వేయి కిరణములు గల ఈ సూర్యుడు ఆకాశమునుండి చీకటిని తొలగించుచున్నా డనగా, చంద్రుడు తన కాంతిచేత రాత్రిని నిర్మలము చేయుచున్నా డనగా నీవంటి వాడు మిత్రులకు ఆనందము కల్గించుచున్నా డనగా దీనిలో ఆశ్చర్యపడవలసినది లేదు. 2,3

మూ. ఏవం త్వయి వ తచ్చిత్రం భవేద్యత్సౌమ్య శోభనమ్,
జానామ్యహం త్వాం సుగ్రీవ సతతం ప్రియవాదినమ్. 4

ప్ర. అ. సౌమ్య!=ఓ! సౌమ్యుడా! సుగ్రీవ!=సుగ్రీవుడా! ఏవమ్=ఇట్లు, త్వయి=నీయందు, శోభనమ్=శోభనమైన, తత్=ఆ కార్యము, చిత్రమ్=ఆశ్చర్యకరము, న భవేత్=కాదు. త్వామ్=నిన్ను, సతతమ్=ఎల్లప్పుడు, ప్రియవాదినమ్=ప్రియమునే మాట్లాడువానినిగా, అహమ్=నేను, జానామి=ఎరుగుదును.

తా. సౌమ్యుడైన ఓ సుగ్రీవా! నీవు ఈ విధముగా మంచి కార్యమును చేయుట ఆశ్చర్యకరము కాదు. ఎల్లపుడు ప్రియముగా మాటలాడు నిన్నుగూర్చి నాకు బాగుగా తెలియును. 4

మూ. త్వత్సనాథః సఖే సజ్జో జేతా2 స్మి సకలానరీన్,
త్వమేవ మే సుహృన్మిత్రం సాహాయ్యం కర్తుమర్హసి . 5

ప్ర. అ. సఖే=మిత్రుడా! త్వత్సనాథః=నీతో కూడినవాడనై, సజ్జో=యుద్ధమునందు, సకలాన్=సమస్తమైన, అరీన్=శత్రువులను, జేతా2 స్మి=జయించగలను. సుహృత్=మంచి హృదయము గల, మిత్రమ్=మిత్రుడవైన, త్వమేవ=నీవే, మే=నాకు, సాహాయ్యమ్=సాహాయ్యమును, కర్తుమ్=చేయుటకు, అర్హసి=తగియున్నావు.

తా. ఓ! మిత్రుడా! నీతో కలిసి యుద్ధములో శత్రువు లందరిని, జయించగలను. మంచి హృదయము గల మిత్రుడవైన నీవే నాకు సహాయము చేయ దగినవాడవు. 5

మూ. జహారాత్మవినాశాయ మైథిలీం రాక్షసాధమః,
వఞ్చయిత్వా తు పౌలోమీమనుహ్లాదో యథా శచీమ్. 6

ప్ర. అ. రాక్షసాధమః=రాక్షసాధముడైన రావణుడు, వఞ్చయిత్వా=వంచించి, మైథిలీమ్= సీతను, అనుహ్లాదః=అనుహ్లాదుడు, పౌలోమీమ్=పులోముని కుమార్తె యైన, శచీం యథా=శచీదేవిని వలె, ఆత్మవినాశాయ=తన వినాశముకొరకే, జహార=హరించినాడు.

తా. రాక్షసాధముడైన రావణుడు, అనుహ్లాదుడు పులోముని కుమార్తెయైన శచీదేవిని అపహరించి నట్లు సీతను తన వినాశముకొరకే మోసగించి అపహరించినాడు. 6

మూ. న చిరాత్తం వధిష్యామి రావణం నిశితైః శరైః,
పౌలోమ్యాః పితరం దృప్తం శతక్రతురివారిహా. 7

ప్ర. అ. తం రావణమ్=ఆ రావణుని, నచిరాత్=కొంచెము కాలములో, అరిహా= శత్రుసంహారకుడైన, శతక్రతుః=దేవేంద్రుడు, పౌలోమ్యాః=శచీదేవియొక్క,

దృప్తమ్= గర్వించిన, పితరమ్ ఇవ=తండ్రిని వలె, నిశితైఃవాడియైన, శరైఃబాణములచేత, వధిష్యామి=చంపగలను.

తా. శత్రుసంహారకుడైన దేవేంద్రుడు దృప్తుడైన శచీదేవి తండ్రిని వలె ఆ రావణుని వాడియైన బాణములతో కొద్ది కాలములో సంహరించెదను.

వి. పులోముడు శచీదేవి తండ్రి. ఆతని అనుమతిచే అనుహ్లాదుడు ఆమెను అపహరింపగా దేవేంద్రుడు వారినిద్దరిని సంహరించె నని పురాణగాథ. 7

మూ. ఏతస్మిన్నన్తరే చైవ రజః పమభివర్తత,
ఉష్ణతీవ్రాం పహ్రాంశోశ్ఛాదయద్గగనే ప్రభామ్. 8

ప్ర. అ. ఏతస్మిన్నన్తరే=ఈ లోపుగా, గగనే=ఆకాశమునందు, పహ్రాంశోఃసూర్యునియొక్క, ఉష్ణతీవ్రామ్=వేడిగా తీవ్రముగా మున్న, ప్రభామ్=కాంతిని, ఛాదయత్=కప్పుచు,రజఃపరాగము, పమభివర్తత=వ్యాపించెను.

తా. ఇంతలో సూర్యుని ఉష్ణము తీవ్రము అయిన కాంతిని కప్పివేయుచు పరాగము ఆకాశమునందు వ్యాపించెను. 8

మూ. దిశః పర్యాకులాశ్చాసన్ రజపా తేన దూషితాః,
చచాల చ మహీ పర్వా పశైలవనకాననా. 9

ప్ర. అ. తేన=ఆ, రజపా=పరాగముచేత, దూషితాఃదూషింపబడినవై, దిశఃదిక్కులు, పర్యాకులాశ్చ=వ్యాకులములు, ఆపన్=అయినవి. పశైలవనకాననా=పర్వతములతోను, వనములతోను, అరణ్యములతోనూ కూడిన, పర్వా=సమస్తమైన, మహీ చ= భూమి కూడ, చచాల=చలించెను.

తా. ఆ పరాగము వ్యాపించుటచేత దిక్కులు వ్యాకులములు అయ్యెను. పర్వతములతో, వనములతో, అరణ్యములతో కూడిన భూమి యంతయు చలించెను.

మూ. తతో నగేన్ద్రిపజ్కాశైస్తీక్ష్ణదం ష్ట్రైర్మహాబలైఃపి,
కృత్వా పఘ్నాదితా భూమిరపజ్ఘ్యేయైఃప్లవజ్గమైఃపి. 10
నిమేషాన్తరమాత్రేణ తతస్తైర్హరియూథపైఃపి,
కోటీశతపరీవారైర్వానరైఃపి కామరూపిభిఃపి. 11
నాదేయైఃపి పార్వతేయైశ్చ పాముద్రైశ్చ మహాబలైఃపి,
హరిభిర్మేఘనిర్ఘ్రాదైరన్యైశ్చ వనవాపిభిఃపి. 12
తరుణాదిత్యవర్ణైశ్చ శశిగౌరైశ్చ వానరైఃపి,
పద్మకేపరవర్ణైశ్చ శ్వేతైర్హేమకృతాలయైఃపి. 13

ప్ర. అ. తతఃఅటుపిమ్మట, నగేన్ద్రిపజ్కాశైఃపర్వతములతో సమాన

మైన, తీక్ష్ణదంష్ట్రైః= తీక్ష్ణమైన కోరలు గల, మహాబలైః=గొప్పబలము గల, అసఙ్ఖ్యేయైః=లెక్కింప శక్యము గాని, ప్లవఙ్గమైః=వానరులచేత, కృత్స్నా=సమస్తమైన, భూమిః=భూమి, నిమేషాన్తరమాత్రేణ=ఒక్క నిమేషకాలములో, పఞ్చాదితా=కప్పబడినది. తతః=అటుపిమ్మట, హరియూథపైః=వానరసేనానాయకులచేత, కోటీశతపరీవారైః=వందలకొలది కోట్ల పరివారము గల, కామరూపిభిః=స్వేచ్ఛారూపము గల, వానరైః=వానరులచేత, నాదేయైః=నదులకు సంబంధించినవారు, పార్వతేయైశ్చ=పర్వతములకు సంబంధించినవారు, సాముద్రైశ్చ= సముద్రమునకు సంబంధించినవారు, మహాబలైః=గొప్ప బలము గలవారు అయిన, హరిభిః= వానరులచేత, మేఘునిర్ఘ్రాదైః=మేఘముల వంటి ధ్వని గల, అన్యైః=ఇతరులైన, వనవాసిభిః= వానరులచేత, తరుణాదిత్యవర్ణైః=బాలసూర్యుని వంటి రంగు గలవారు, శశిగౌరైశ్చ=చంద్రుని వలె తెల్లగా ఉన్నవారు, పద్మకేసరవర్ణైశ్చ=పద్మకేసరముల వంటి రంగు గలవారు, శ్వేతైః=తెల్లగా ఉన్నవారు, హేమకృతాలయైః=మేరుపర్వతమునందు చేయబడిన నివాసము గలవారు అయిన, వానరైః=వానరులచేత, (ఆ భూమి కప్పబడెను.)

తా. ఇంతలో మరుక్షణమునందే పర్వతముల వలె ఉన్న తీక్ష్ణమైన కోరలు గల అసంఖ్యాకులైన వానరులు వచ్చి ఆ ప్రదేశము నంతను కప్పివేసిరి. మహాబలశాలులైన ఆ వానరసేనానాయకులతో వందలకొలది కోట వానరులు వారి పరివారముతో వచ్చిరి. ఆ వానరులలో కొందరు నదులలోను, కొందరు పర్వతములపైనను, కొందరు సముద్రమునందు నివసించువారు, మేఘము వలె గర్జించు మహాబలవంతులైన కొందరు వానరులు వివిధవర్ణములలో ఉండిరి. కొందరు బాలసూర్యుని వంటి వర్ణముతోను, కొందరు తెల్లని కాంతితోను, కొందరు పద్మముల కింజల్కముల వంటి కాంతితోను, ప్రకాశించుచుండిరి. వారిలో కొందరు మేరుపర్వతముపై నివసించువారు. 10-13

మూ. కోటీసహస్రైర్దశభిః శ్రీమాన్పరివృతస్తదా,
వీరః శతబలిర్నామ వానరః ప్రత్యదృశ్యత. 14

ప్ర. అ. తదా=అపుడు, దశభిః=పది, కోటీసహస్రైః=కోట్ల సహస్రములతో, పరివృతః=కూడిన, శ్రీమాన్=శోభ గల, వీరః=వీరుడైన, శతబలిర్నామ=శతబలి యను పేరు గల, వానరః= వానరుడు, ప్రత్యదృశ్యత=చూడబడెను.

తా. అపుడు లక్షకోట్ల వానరులతో కలిసి వచ్చిన శ్రీమంతుడు, వీరుడు అయిన శతబలి అనే వానరుడు కనబడెను. 14

మూ. తతః కాఞ్చనశైలాభస్తారాయా వీర్యవాన్పితా,
అనేకైర్బహుసాహస్రైః కోటిభిః ప్రత్యదృశ్యత. 15

ప్ర. అ. తతః=అటుపిమ్మట, కాఞ్చనశైలాభః=మేరుపర్వతము వంటి కాంతి గలవాడు, వీర్యవాన్=పరాక్రమవంతుడు అయిన, తారాయాః పితా=తారయొక్క

తండ్రి యైన సుషేణుడు, బహుసాహస్రైః=అనేకమైన వేల, కోటిభిః=కోట్లతో, అనేకైః=అనేకవానరులతో, ప్రత్యదృశ్యత=చూడబడెను.

తా. పిమ్మట మేరుపర్వతమువంటి కాంతి గల పరాక్రమవంతుడైన తార తండ్రి సుషేణుడు చాల వేలకోట్ల వానరులతో కనబడెను. 15

మూ. తథాఽపరేణ కోటీనాం సహస్రేణ సమన్వితః,
పితా రుమాయాః సంప్రాప్తః సుగ్రీవశ్వశురో విభుః. 16

ప్ర.అ. తథా=అట్లే, విభుః=సమర్థుడు, రుమాయాః పితా=రుమయొక్క తండ్రి అయిన, సుగ్రీవశ్వశురః=సుగ్రీవుని మామగారు, అపరేణ=మరియొక, కోటీనామ్= కోటులయొక్క, సహస్రేణ=సహస్రముతో, సమన్వితః=కూడినవాడై, సంప్రాప్తః= వచ్చినాడు.

తా. అట్లే సమర్థుడు, సుగ్రీవుని మామగారు అయిన రుమ తండ్రి వేయి కోట్ల సైన్యముతో కూడి వచ్చెను. 16

మూ. పద్మకేసరసజ్కాశస్తరుణార్కనిభాననః,
బుద్ధిమాన్ వానరశ్రేష్ఠః సర్వవానరసత్తమః. 17
అనేకైర్బహుసాహస్రైర్వానరాణాం సమన్వితః,
పితా హనుమతః శ్రీమాన్ కేసరీ ప్రత్యదృశ్యత. 18

ప్ర. అ. పద్మకేసరసజ్కాశః=పద్మముల కింజల్కములతో సమానమైన వాడు, తరుణార్కనిభాననః=బాలసూర్యునితో సమానమైన ముఖము గలవాడు, బుద్ధిమాన్=బుద్ధిమంతుడు, వానరశ్రేష్ఠః= వానరులలో శ్రేష్ఠుడు, సర్వవానరసత్తమః=అందరి వానరములలో మంచివాడు, హనూమతః= హనుమంతునియొక్క, పితా=తండ్రి అయిన, శ్రీమాన్=శ్రీమంతుడైన, కేసరీ=కేసరి, వానరాణామ్=వానరులయొక్క, అనేకైః=అనేకమైన, బహుసాహస్రైః=అనేకసహస్రములతో, సమన్వితః=కూడినవాడై, ప్రత్యదృశ్యత=చూడబడెను.

తా. పద్మముల కింజల్కముల వంటి శరీరకాంతి, బాలసూర్యునివంటి ముఖము కలిగినవాడు, బుద్ధిమంతుడు, వానరశ్రేష్ఠుడు, వానరులు అందరిలోను మంచి స్వభావము కలవాడు, శ్రీమంతుడు, హనుమంతుని తండ్రి యైన కేసరి అనే వానరనాయకుడు అనేక సహస్రసంఖ్యలో ఉన్న వానరులతో కలిసి వచ్చెను.

మూ. గోలాజ్గూలమహారాజో గవాక్షో భీమవిక్రమః,
వృతః కోటిసహస్రేణ వానరాణామదృశ్యత. 19

ప్ర.అ. వానరాణామ్=వానరులయొక్క, కోటిసహస్రేణ=వెయ్యి కోట్లతో, వృతః= కూడిన, గోలాజ్గూలమహారాజః=గోలాంగూలముల (కొండముచ్చుల) మహా

రాజు అయిన, భీమవిక్రమః=భయంకరమైన పరాక్రమము గల, గవాక్షః=గవాక్షుడు, అదృశ్యత=చూడబడెను.

తా. ఇంతలో వెయ్యి కోట్ల వానరులతో కలిసి వచ్చిన భయంకరమైన పరాక్రమము గల, గోలాంగూలముల మహారాజు అయిన గవాక్షుడు కనబడెను. 19

మూ. ఋక్షాణాం భీమవేగానాం ధూమ్రః శత్రునిబర్హణః,
వృతః కోటిసహస్రాభ్యాం ద్వాభ్యాం సమభివర్తత. 20

ప్ర. అ. శత్రునిబర్హణః=శత్రునాశకుడైన, ధూమ్రః=ధూమ్రుడు, భీమ వేగానామ్= భయంకరమైన వేగము గల, ఋక్షాణామ్=భల్లూకములయొక్క, ద్వాభ్యామ్=రెండు, కోటిసహస్రాభ్యామ్=కోట్ల సహస్రములతో, సమభివర్తత=వచ్చెను.

తా. శత్రువినాశకుడైన ధూమ్రుడు భయంకరమైన వేగము గల రెండు వేల కోట్ల భల్లూకములతో కలసి వచ్చెను. 20

మూ. మహాచలనిభైర్ఘోరైః పనసో నామ యూథపః,
ఆజగామ మహావీర్యస్తిసృభిః కోటిభిర్వృతః. 21

ప్ర. అ. పనసో నామ=పనసు డనే పేరుగల, మహావీర్యః=గొప్ప పరాక్రమముగల, యూథపః=సేనానాయకుడు, తిసృభిః కోటిభిః=మూడు కోట్ల, మహాచలనిభైః= మహాపర్వతములతో సమానులైన, ఘోరైః=భయంకరులైన వానరులతో, వృతః=కూడినవాడై, ఆజగామ=వచ్చెను.

తా. మహాపరాక్రమము గల పనసు డనే సేనానాయకుడు మహాపర్వతములతో సమానులైన భయంకరులైన మూడు కోట్ల వానరులతో కలిసి వచ్చెను. 21

మూ. నీలాఞ్జనచయాకారో నీలో వానరాథ యూథపః,
అదృశ్యత మహాకాయః కోటిభిర్దశభిర్వృతః. 22

ప్ర. అ. అథ=అటు పిమ్మట, దశభిః కోటిభిః=పది కోట్ల వానరులతో, వృతః=కూడినవాడై, నీలాఞ్జనచయాకారః=నల్లటి కాటుకప్రోగు వంటి ఆకారము గల, మహాకాయః =గొప్ప శరీరము గల, నీలో వానరః=నీలు డనే, యూథపః=సేనానాయకుడు, అదృశ్యత=కనబడెను.

తా. పిమ్మట పది కోట్ల వానరులతో కలిసి వచ్చిన నల్లటి కాటుక కుప్ప వంటి పెద్ద శరీరము గల నీలు డనే సేనానాయకుడు కనబడెను. 22

మూ. తతః కాఞ్చనశైలాభో గవయో నామ యూథపః,
ఆజగామ మహావీర్యః కోటిభిః పఞ్చభిర్వృతః. 23

ప్ర. అ. తతః=అటుపిమ్మట, కాఞ్చనశైలాభః=మేరుపర్వతము వంటి కాంతి గల, మహావీర్యః=గొప్ప పరాక్రమము గల, గవయో నామ=గవయుడను పేరు

గల, యూథపః= సేనానాయకుడు, పఞ్చభిః కోటిభిఃఐదు కోట్ల వానరులతో, వృతఃకూడినవాడై, ఆజగామవచ్చెను.

తా. పిమ్మట మేరుపర్వతమువంటి కాంతి గల మహాపరాక్రమవంతుడైన గవయు డను సేనావాయకుడు ఐదు కోట్ల మంది వానరులతో కలిసి వచ్చెను.

మూ. దరీముఖశ్చ బలవాన్ యూథపోఽభ్యాయయౌ తదా,
వృతః కోటిసహస్రేణ సుగ్రీవం పముపస్థితః. 24

ప్ర. అ. తదా=అప్పుడు, బలవాన్=బలవంతుడు అయిన, దరీముఖఃదరీ ముఖు డను, యూథపఃసేనానాయకుడు, కోటిసహస్రేణ=వెయ్యి కోట్ల వానరులతో, వృతఃకూడినవాడై, అభ్యాయయౌ=వచ్చెను. సుగ్రీవమ్=సుగ్రీవుని, పముపస్థితఃసమీపించెను.

తా. బలశాలియైన దరీముఖు డను సేనానాయకుడు వెయ్యి కోట్ల వానరులతో వచ్చి సుగ్రీవునివద్ద నిలబడెను. 24

మూ. మైన్దశ్చ ద్వివిదశ్చోభావశ్విపుత్రౌ మహాబలౌ,
కోటికోటిసహస్రేణ వానరాణామదృశ్యతామ్. 25

ప్ర. అ. మహాబలౌ=గొప్ప బలము గల, అశ్విపుత్రౌ=అశ్వినీదేవతల పుత్రులైన, మైన్దశ్చ=మైందుడు, ద్వివిదశ్చ=ద్వివిదుడు, ఉభౌ=ఇద్దరు, వానరాణామ్= వానరుల యొక్క, కోటికోటిసహస్రేణ=సహస్రకోటి ద్వయముతో, అదృశ్యతామ్=చూడబడిరి.

తా. మహాబలవంతులు, అశ్వనీదేవతల పుత్రులు అయిన మైందద్వివిదులు ఇద్దరు ఒక్కొక్కరు వేయి కోట్ల వానరులతో కలిసి వచ్చి కనబడిరి. 25

మూ. గజశ్చ బలవాన్ వీరస్తిసృభిః కోటిభిర్వృతః,
ఆజగామ మహాతేజా సుగ్రీవస్య పమీపతః. 26

ప్ర. అ. బలవాన్=బలవంతుడు, వీరఃవీరుడు అయిన, మహాతేజాఃగొప్ప తేజస్సు గలవాడు అయిన, గజశ్చ=గజుడు, తిసృభిః కోటిభిఃమూడు కోట్ల వానరులతో, వృతఃకూడినవాడై, సుగ్రీవస్య=సుగ్రీవునకు, పమీపతఃసమీపమువకు, ఆజగామవచ్చెను.

తా. బలవంతుడు, వీరుడు, మహాతేజశ్శాలీ యైన గజుడు మూడు కోట్ల వానరులతో కలిసి సుగ్రీవునివద్దకు వచ్చెను. 26

మూ. ఋక్షరాజో మహాతేజా జామ్బవాన్నామ వామతః,
కోటిభిర్దశభిర్వ్యాప్తః సుగ్రీవస్య వశే స్థితః. 27

ప్ర. అ. మహాతేజాఃగొప్ప తేజస్సు గలవాడు, నామతఃపేరువలన, జామ్బవాన్ నామజాంబవంతు డను ప్రసిద్ధి కలవాడు అయిన, ఋక్షరాజఃభల్లూకముల

రాజు, దశభిః=పది, కోటిభిః=కోట్లతో, వ్యాప్తః=కూడినవాడై, సుగ్రీవస్య=సుగ్రీవుని యొక్క, వశే=వశమునందు, స్థితః=ఉండెను.

తా. మహాతేజశ్శాలియైన జాంబవంతు డనే భల్లూకరాజు పది కోట్ల భల్లూకములతో సుగ్రీవుని వద్దకు వచ్చెను. 27

మూ. రుమణో వామ తేజస్వీ విక్రాన్తైర్వానరైర్వృతః,
ఆగతో బలవాంస్తూర్ణం కోటీశతసమావృతః. 28

ప్ర. అ. విక్రాన్తైః=పరాక్రమవంతులైన, వానరైః=వానరులతో, వృతః=కూడిన, తేజస్వీ=తేజఃశాలి, బలవాన్=బలవంతుడు అయిన, రుమణో నామ=రుమణు డను వానరుడు, కోటీశతసమావృతః=వంద కోటుల వానరులతో కూడినవాడై, తూర్ణమ్=శీఘ్రముగా, సమాగతః=వచ్చినాడు.

తా. పరాక్రమవంతులైన వానరులతో కూడిన తేజఃశాలి, బలవంతుడు అయిన రుమణు డను వానరుడు వంద కోట్లమంది వానరులతో కూడినవాడై శీఘ్రముగా వచ్చెను. 28

మూ. తతః కోటిసహస్రాణాం సహస్రేణ శతేన చ,
పృష్ఠతో ఽనుగతః ప్రాప్తో హరిభిర్గన్ధమాదనః. 29

ప్ర. అ. తతః=అటుపిమ్మట, కోటిసహస్రాణామ్=వేయి కోటుల యొక్క, సహస్రేణ= సహస్రముచేతను, శతేన చ=శతముచేతను, వానరైః=వానరు లచేత, పృష్ఠతః=వెనుకనే, అనుగతః=అనుసరించబడిన, గన్ధమాదనః=గంధమాదనుడు, ప్రాప్తః=వచ్చినాడు.

తా. పిమ్మట, పదివేల కోట్ల వానరులు, లక్షవేల కోట్ల వానరులు వెంటరాగా గంధమాదనుడు వచ్చెను. 29

మూ. తతః పద్మసహస్రేణ వృతః శఙ్కుశతేన చ,
యువరాజో ఽఙ్గదః ప్రాప్తః పితుస్తుల్యపరాక్రమః. 30

ప్ర. అ. తతః=అటుపిమ్మట, పితుః=తండ్రికి, తుల్యపరాక్రమః=తుల్యమైన పరాక్రమము గల, యువరాజః=యువరాజైన, అఙ్గదః=అంగదుడు, పద్మసహ స్రేణ=వేయి పద్మముల వానరులతోను, శఙ్కుశతేన చ= నూరు శంకువులు వానరులతోను, వృతః=కూడినవాడై, ప్రాప్తః=వచ్చినాడు.

తా. పిమ్మట తండ్రి వంటి పరాక్రమము గల యువరాజైన అంగదుడు వేయి పద్మముల, నూరు శంకువుల వానరులతో కూడ వచ్చెను. 30

మూ. తతస్తారాద్యుతిస్తారో హరిర్భీమపరాక్రమః,
పఞ్చభిర్హరికోటీభిర్వారతః పర్యదృశ్యత. 31

ప్ర. అ. తతః=అటుపిమ్మట, తారాద్యుతిః=నక్షత్రమువంటి కాంతి గల, భీమపరాక్రమః=భయంకరమైన పరాక్రమము గల, తారః=తారుడను, హరిః=వానరుడు, పఞ్చభిః=ఐదు, హరికోటీభిః=వానరుల కోటులతో, దూరతః=దూరమునుండి, పర్యదృశ్యత=చూడబడెను.

తా. పిమ్మట నక్షత్రము వంటి కాంతి, భయంకరమైన పరాక్రమము గల తారు డను వానరుడు ఐదు కోట్ల వానరులతో దూరమునుండి కనబడెను. 31

మూ. ఇన్ద్రజానుః కపిర్వీరో యూథపః ప్రత్యదృశ్యత,
ఏకాదశానాం కోటీనామీశ్వరస్తైశ్చ సంవృతః. 32

ప్ర. అ. ఏకాదశానాం కోటీనామ్=పదకొండు కోటులకు, ఈశ్వరః=ప్రభువు, వీరః= వీరుడు, యూథపః=సేనానాయకుడు అయిన, ఇన్ద్రజానుః=ఇంద్రజానువు అను, కపిః= వానరుడు, తైఃఆ వానరులతో, సంవృతఃకూడినవాడై, ప్రత్యదృశ్యత=చూడబడెను.

తా. పదకొండు కోట్ల వానరులకు ప్రభువు, వీరుడు అయిన ఇంద్రజానువు అను సేనానాయకుడు ఆ సైనికులతో కూడ వచ్చెను. 32

మూ. తతో రమ్భస్త్వనుప్రాప్తస్తరుణాదిత్యసంనిభః,
అయుతేన వృతశ్చైవ సహస్రేణ శతేన చ. 33

ప్ర. అ. తతఃఅటుపిమ్మట, తరుణాదిత్యసంనిభఃలేత సూర్యునితో సమానుడైన, రమ్భఃరంభుడు, అయుతేనఅయుతముతోనూ, సహస్రేణసహస్రముతోను, శతేన చ= శతముతోను, వృతఃకూడినవాడై, అనుప్రాప్తఃవచ్చినాడు.

తా. పిమ్మట బాలసూర్యుని వంటి కాంతి గల రంభుడు వానరుల అయుతముతోను, సహస్రముతోను, శతముతోను, కూడినవాడై వచ్చెను. 33

మూ. తతో యూథపతిర్వీరో దుర్ముఖో నామ వానరః,
ప్రత్యదృశ్యత కోటీభ్యాం ద్వాభ్యాం పరివృతో బలీ. 34

ప్ర. అ. తతఃఅటుపిమ్మట, యూథపతిఃసేనానాయకుడు, వీరఃవీరుడు, బలీ= బలవంతుడూ అయిన, దుర్ముఖో నామదుర్ముఖుడను పేరు గల, వానరఃవానరుడు, ద్వాభ్యామ్=రెండు, కోటీభ్యామ్=కోటులతో, పరివృతఃకూడినవాడై, ప్రత్యదృశ్యత= కనబడెను.

తా. పిమ్మట సేనానాయకుడు, వీరుడు, బలవంతుడు అయిన దుర్ముఖుడనే వానరుడు రెండు కోట్ల వానరులతో కలిసి వచ్చెను. 34

మూ. కైలాసశిఖరాకారైర్వానరైర్భీమవిక్రమైః,
వృతః కోటిసహస్రేణ హనుమాన్ ప్రత్యదృశ్యత. 35

ప్ర. అ. హనుమాన్=హనుమంతుడు, కైలాసశిఖరాకారైః=కైలాసపర్వతశిఖరముల వంటి ఆకారములు గల, భీమవిక్రమైఃభయంకరమైన పరాక్రమము గల, కోటిసహస్రేణ=వెయ్యి కోట్ల, వానరైఃవానరులతో, వృతఃకూడినవాడై, ప్రత్యదృశ్యత=కనబడెను.

తా. హనుమంతుడు కైలాసశిఖరముల వంటి ఆకారములు గల, భయంకరమైన పరాక్రమము గల వెయ్యి కోట్ల వానరులతో కూడి వచ్చెను. 35

మూ. వలశ్చాపి మహావీర్యః పంవృతో ద్రుమవాసిభిః,
కోటీశతేవ పంప్రాప్తః సహస్రేణ శతేవ చ. 36

ప్ర. అ. మహావీర్యఃగొప్ప పరాక్రమము గల, నలశ్చాపి=నలుడు కూడ, కోటీశతేన= మూరు కోట్లు, సహస్రేణ=వెయ్యి, శతేన చ=నూరు, ద్రుమవాసిభిఃవానరులతో, పంవృతఃకూడినవాడై, పంప్రాప్తఃవచ్చినాడు.

తా. గొప్ప పరాక్రమము గల నలుడు కూడ వంద కోట్ల ఒక వెయ్యి ఒక వంద వానరులతో కలిసి వచ్చెను. 36

మూ. తతో దరీముఖః శ్రీమాన్ కోటిభిర్దశభిర్వృతః,
పంప్రాప్తో2 భివదంస్తస్య సుగ్రీవస్య మహాత్మనః. 37

ప్ర. అ. తతఃఅటుపిమ్మట, శ్రీమాన్=కాంతి గల, దరీముఖఃదరీముఖుడు, దశభిఃపది, కోటిభిఃకోట్లతో, వృతఃకూడినవాడై, అభివదన్=ధ్వనిచేయుచు, తస్య=ఆ, మహాత్మనఃమహాత్ముడైన, సుగ్రీవస్య=సుగ్రీవుని సమీపమును, పంప్రాప్తఃచేరినాడు.

తా. శ్రీమంతుడైన దరీముఖుడు పది కోట్ల వానరులతో కలిసి, ధ్వని చేయుచు మహాత్ముడైన ఆ సుగ్రీవుని వద్దకు వచ్చెను. 37

మూ. శరభః కుముదో వహ్నిర్వానరో రంహ ఏవ చ,
ఏతే చాన్యే చ బహవో వానరాః కామరూపిణః. 38
ఆవృత్య పృథివీం సర్వాం పర్వతాంశ్చ వనాని చ,
యూథపాః సమనుప్రాప్తా యేషాం పంఖ్యా న విద్యతే. 39
ఆగతాశ్చ వివిష్టాశ్చ పృథివ్యాం పర్వవానరాః.

ప్ర. అ. శరభఃశరభుడు, కుముదఃకుముదుడు, వానరఃవానరుడైన, వహ్నిఃవహ్ని, రంహఃఏవ చ=రంహుడు, ఏతే=వీరు, కామరూపిణఃస్వేచ్ఛారూపము గల, అన్యే చ=ఇతరులైన, బహవఃఅనేకులైన, యేషామ్=ఎవరికి, పంఖ్యా=సంఖ్య, న విద్యతే, లేదో అట్టి, వానరాఃవానరులు, యూథపాఃసేనానాయకులు, సర్వామ్=సమస్తమైన, పృథివీమ్=భూమిని, పర్వతాంశ్చ=పర్వతములను, వనాని చ=వనములను, ఆవృత్య=కప్పివేసి, సమనుప్రాప్తాఃవచ్చినారు. ఆగతాఃవచ్చిన, పర్వవానరాఃవానరులు

పమస్తవానరులు, పృథివ్యామ్=భూమిమీద, నివిష్టాశ్చ=చేరిరి (కూర్చుండిరి).

తా. శరభుడు, కుముదుడు, వహ్ని, రంభుడు, అసంఖ్యాకులైన కామరూపము గల ఇంకా ఎందరో వానరులు, వానరసేనానాయకులు, సకలభూమిని, పర్వతములను, వనములను కప్పివేయుచు వచ్చి నేలమీద వాలిరి. 38,39

మూ. ఆప్లవన్తః ప్లవన్తశ్చ గర్జన్తశ్చ ప్లవఙ్గమాః,
అభ్యవర్తన్త సుగ్రీవం సూర్యమభ్రగణా ఇవ. 40

ప్ర. అ. ప్లవఙ్గమాః=వానరులు, ఆప్లవన్తః=దుముకుచు, ప్లవన్తశ్చ=ఎగురుచు, గర్జన్తశ్చ=గర్జించుచు, సూర్యమ్=సూర్యుని, అభ్రగణా ఇవ=మేఘసముదాయములు వలె, సుగ్రీవమ్=సుగ్రీవుని, అభ్యవర్తన్త=చుట్టూ చేరిరి.

తా. ఆ వానరులు దుముకుచు, ఎగురుచు, గర్జించుచు, మేఘములు సూర్యుని చుట్టూ చేరినట్లు, సుగ్రీవుని చుట్టూ చేరిరి. 40

మూ. కుర్వాణా బహుశబ్దాంశ్చ ప్రకృష్టా బాహుశాలినః,
శిరోభిర్వావరేవ్వార్హియ సుగ్రీవాయ వ్యవేదయన్. 41

ప్ర. అ. ప్రకృష్టాః=శ్రేష్ఠులు, బాహుశాలినః=బాహువులతో ప్రకాశించుచున్న వారు అయిన, ఆ వానరులు, బహుశబ్దాన్=అనేకధ్వనులను, కుర్వాణాః=చేయుచు, శిరోభిః= వంచబడిన శిరస్సులతో, వానరేన్ద్రాయ=వానరశ్రేష్ఠుడైన, సుగ్రీవాయ=సుగ్రీవునకు, న్యవేదయన్=తమ రాకను తెలిపిరి.

తా. శ్రేష్ఠమైనవారు, బలము గల బాహువులు గలవారు అయిన ఆ వానరులు అనేక శబ్దములను చేయుచు వచ్చి చేరి, శిరస్సులు వంచి వానరరాజైన సుగ్రీవునకు తమ రాకను తెలిపిరి. 41

మూ. అపరే వానరశ్రేష్ఠాః సంగమ్య చ యథోచితమ్,
సుగ్రీవేణ సమాగమ్య స్థితాః ప్రాఞ్జలయస్తదా. 42

ప్ర. అ. అపరే=మరికొందరు, వానరశ్రేష్ఠాః=వానరనాయకులు, యథోచితమ్=తగు విధముగా, సంగమ్య=కలిసి, సుగ్రీవేణ=సుగ్రీవునితో, సమాగమ్య=కలిసి, తదా= అప్పుడు, ప్రాఞ్జలయః=కట్టబడిన దోసిళ్లు కలవారై, స్థితాః=ఉండిరి.

తా. మరి కొందరు వానరనాయకులు యథోచితముగా కలిసి వచ్చి, సుగ్రీవునితో కలిసి చేతులు జోడించి నిలబడిరి. 42

మూ. సుగ్రీవస్త్వరితో రామే సర్వాంస్తాంస్త్వరితాంస్తదా,
నివేదయిత్వా ధర్మజ్ఞః స్థితః ప్రాఞ్జలిరబ్రవీత్. 43

ప్ర. అ. ధర్మజ్ఞః=ధర్మము నెరిగిన, సుగ్రీవః=సుగ్రీవుడు, త్వరితః= తొందరపడుచున్నవాడై, ప్రాఞ్జలిః=కట్టబడిన దోసిలి కలవాడై, స్థితః=నిలచినవాడై, తదా=

అప్పుడు, త్వరితాన్=శీఘ్రముగా వచ్చిన, తాన్=ఆ, సర్వాన్=అందరిని, రామే=రామునియందు, నివేదయిత్వా=తెలిపి, అబ్రవీత్=పలికెను.

తా. ధర్మములు తెలిపిన సుగ్రీవుడు తొందరపడుచు చేతులు జోడించి నిలచి శీఘ్రముగా వచ్చిన వారి నందరిని గూర్చి రామునకు తెలిపి వారితో ఇట్లు పలికెను. 43

మూ. యథాసుఖం పర్వతనిర్ఝరేషు
వనేషు సర్వేషు చ వానరేన్ద్రాః,
నివేశయిత్వా విధివద్బలాని
బలం బలజ్ఞః ప్రతిపత్తుమీష్టే. 44

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కింధాకాణ్డే
ఏకోనచత్వారింశః సర్గః.

ప్ర. అ. వానరేన్ద్రాః=వానరేంద్రులారా! పర్వతనిర్ఝరేషు=పర్వతములయందు సెలయేళ్లయందు, సర్వేషు=సమస్తమైన, వనేషు చ=వనములందు, యథాసుఖమ్=సుఖముగా, విధివత్=యథావిధిగా, బలాని=సేనలను, నివేశయిత్వా=నిలిపి, బలజ్ఞః=బలము నెరిగిన రాముడు, బలమ్=బలమును, ప్రతిపత్తుమ్=తెలిసికొనుటకు, ఈష్టే=సమర్థుడగును.

తా. ఓ! వానరనాయకులారా! మీ మీ సైన్యములను సుఖముగా, పద్ధతి ప్రకారము పర్వతములమీద, సెలయేళ్లవద్ద, అన్ని వనములలోను నిలిపినట్లయితే బలమును గూర్చి తెలిసిన రాముడు మీ బలమును తెలిసికొనగలడు. 44

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో ముప్పదితొమ్మిదవ సర్గ సమాప్తము.

అథ చత్వారింశః సర్గః

[రాముని ఆజ్ఞచేత సుగ్రీవుడు వానరులను సీతాన్వేషణార్థము తూర్పు దిక్కుకు పంపుచు అక్కడ ఉన్న ప్రదేశములను వర్ణించి చెప్పుట.]

మూ. అథ రాజా సమృద్ధార్థః సుగ్రీవః ప్లవగేశ్వరః,
ఉవాచ వరశార్దూలం రామం పరబలార్దనమ్. 1

ప్ర. అ. ప్లవగేశ్వరః=వానరుల ప్రభువు, రాజా=రాజు అయిన, సుగ్రీవః=సుగ్రీవుడు, సమృద్ధార్థః=సిద్ధించిన కార్యము కలవాడై, అథ=అటుపిమ్మట, నరశార్దూలమ్=నరులలో శ్రేష్ఠుడు, పరబలార్దనమ్=శత్రుబలమును పీడించువాడు అయిన, రామమ్=రాముని గూర్చి, ఉవాచ=పలికెను.

తా. పిమ్మట కార్యము సిద్ధించిన వానరప్రభువైన సుగ్రీవుడు నరులలో శ్రేష్ఠుడు శత్రుసేనాసంహారకుడు అయిన రామునితో ఇట్లనెను. 1

మూ. ఆగతా వివిధాస్తత్ర బలినః కామచారిణః,
వానరేన్ద్రా మహేన్ద్రాభా యే మద్విషయవాసినః. 2

ప్ర. అ. యే=ఎవరు, మద్విషయవాసినః=నాకు తెలిసిన దేశములలో నివసించువారో అట్టి, బలినః=బలవంతులు, కామచారిణః=స్వేచ్ఛగా సంచరించువారు, మహేన్ద్రాభాః= మహేంద్రుని వంటి కాంతి గలవారు అయిన, వానరేన్ద్రాః=వానరేంద్రులు, ఆగతాః=వచ్చినారు. వివిధాస్తత్ర=తగు స్థానములలో నిలిచియున్నారు.

తా. బలవంతులు, స్వేచ్ఛగా సంచరించువారు, మహేంద్రుని వంటి కాంతి గలవారు, నాకు తెలిసిన దేశములలో నివసించువారు అయిన వానరశ్రేష్ఠులు వచ్చి నిలిచి ఉన్నారు. 2

మూ. త ఇమే బహువిక్రాన్తైర్బలిభిర్భీమవిక్రమైః,
ఆగతా వానరా ఘోరా దైత్యదానవసన్నిభాః. 3

ప్ర. అ. ఘోరాః=భయంకరులు, దైత్యదానవసన్నిభాః=దైత్యులతోను, దానవులతోను సమానులు అయిన, తే=ఆ, ఇమే వానరాః=ఈ వానరులు, బహువిక్రాన్తైః=అధికమైన పరాక్రమము గల, బలిభిః=బలవంతులైన, భీమవిక్రమైః=భయంకరమైన పరాక్రమము గల వానరులతో, ఆగతాః=వచ్చినారు.

తా. దైత్యులతోను, దానవులతోను సమానులు, భయంకరులు అయిన ఆ వానరులు గొప్ప పరాక్రమము గల బలవంతులైన వానరులతో కలిసి వచ్చినారు.3

మూ. ఖ్యాతకర్మాపదానాశ్చ బలవన్తో జితక్లమాః,
పరాక్రమేషు విఖ్యాతా వ్యవసాయేషు చోత్తమాః. 4
పృథివ్యమ్బుచరా రామ నానావగనివాసినః,
కోట్యోఘాశ్చ ఇమే ప్రాప్తా వానరాస్తవ కిఙ్కరాః. 5

ప్ర. అ. రామ!=ఓ రామా! ఖ్యాతకర్మాపదానాశ్చ=ప్రసిద్ధమైన పనులు, పూర్వము చేసిన కార్యములు కలవారు, బలవన్తః=బలవంతులు, జితక్లమాః=జయించబడిన శ్రమ కలవారు, పరాక్రమేషు=పరాక్రమములయందు, విఖ్యాతాః=ప్రసిద్ధులు, వ్యవసాయేషు= ఉద్యమములయందు, ఉత్తమాః=ఉత్తములు, పృథివ్యమ్బుచరాః=భూమిపైన నీటియందు సంచరించువారు, నానానగనివాసినః=అనేక పర్వతములయందు నివసించువారు అయిన, ఇమే=ఈ, వానరాః=వానరులు, కోట్యోఘాః=అనేక కోటులసంఖ్యకలవారై, తవ=నీకు, కిఙ్కరాః= కింకరులుగా, ప్రాప్తాః=వచ్చినవారు.

తా. రామా! భూమిమీద, ఉదకముమీద సంచరించ గలవారు, అనేక పర్వతములలో నివసించువారు అయిన, వానరులు అనేక కోట్లకొలది నీకు కింకరులై వచ్చి యున్నారు. వీరి పనులు, పూర్వము వీరు చేసిన కార్యములు ప్రసిద్ధమైనవి. బలవంతులైన వీరు అలసట లేనివారు. పరాక్రమముచేత ప్రసిద్ధులు. ప్రయత్నము చేయుటలో ఉత్తములు. 4,5

మూ. నిదేశవర్తినః సర్వే సర్వే గురుహితే స్థితాః,
అభిప్రేతమనుష్ఠాతుం తవ శక్ష్యన్త్యరిన్దమ. 6

ప్ర. అ. అరిన్దమ=ఓ! శత్రుసంహారకుడా! సర్వే=వీరందరు, నిదేశవర్తినః= ఆజ్ఞయం దుండువారు, సర్వే=అందరు, గురుహితే=ప్రభువు హితమునందు, స్థితాః= ఉన్నవారు, తవ=నీకు, అభిప్రేతమ్=ఇష్టమైన కార్యమును, అనుష్ఠాతుమ్=చేయుటకు, శక్ష్యన్తి=సమర్థులు కాగలరు.

తా. శత్రుసంహారకుడవైన ఓ! రామా! ప్రభువు హితమునే కోరు ఈ వానరు లందరు ప్రభువు ఆజ్ఞ ప్రకారము నడుచువారు. వీరు నీకు ఇష్టమైన కార్యమును చేయగలరు. 6

మూ. త ఇమే బహుసాహస్రైరనేకైర్బహువిక్రమైః,
ఆగతా వానరా ఘోరా దైత్యదానవసన్నిభాః. 7

ప్రతిపదార్థతాత్పర్యములకు పైన మూడవ శ్లోకము చూడుడు.

మూ. యన్మన్యసే వరవ్యాఘ్ర ప్రాప్తకాలం తదుచ్యతామ్,
తత్సైన్యం త్వద్వశే యుక్తమాజ్ఞాపయితుమర్హసి. 8

ప్ర. అ. నరవ్యాఘ్ర=ఓ! నరశ్రేష్ఠుడా! యత్=దేనిని, ప్రాప్తకాలమ్=కాలమునకు తగిన దానినిగా, మన్యసే=తలచుచున్నావో, తత్=అది, ఉచ్యతామ్=చెప్పబడుగాక.

త్వద్వశే=నీ అధీనమునందు, యుక్తమ్=చేరిఉన్న, త్వత్ సైన్యమ్=నీ సైన్యమును, ఆజ్ఞాపయితుమ్=ఆజ్ఞాపించుటకు, అర్హసి=తగి ఉన్నావు.

తా. రామా! ఈ సమయమున ఏది తగిన కార్యమో అది చెప్పము. నీ వశమును చేరిన నీ సైన్యమును ఆజ్ఞాపించుము. 8

మూ. కామమేవమిదం కార్యం విదితం మమ తత్త్వతః,
తథా2_పి తు యథాయుక్తమాజ్ఞాపయితుమర్హసి. 9

ప్ర. అ. ఇదమ్=ఈ, కార్యమ్=కార్యము, మమ=నాకు, తత్త్వతః=యథార్థముగా, ఏవమ్=ఇట్లు, విదితం కామమ్=తెలియబడినదే. తథా2_ పి=అట్లైనను, యథాయుక్తమ్=తగువిధముగా, ఆజ్ఞాపయితుమ్=ఆజ్ఞాపించుటకు, అర్హసి=తగియున్నావు.

తా. ఈ కార్యమును గూర్చిన అన్ని విషయములు నాకు తెలిసినవే. ఐనను నీవు తగు విధముగా ఆజ్ఞాపించుము. 9

మూ. తథా బ్రువాణం సుగ్రీవం రామో దశరథాత్మజః,
బాహుభ్యాం సంపరిష్వజ్య ఇదం వచనమబ్రవీత్. 10

ప్ర. అ. దశరథాత్మజః=దశరథుని కుమారుడైన, రామః=రాముడు, తథా=అట్లు, బ్రువాణమ్=పలుకుచున్న, సుగ్రీవమ్=సుగ్రీవుని, బాహుభ్యామ్=బాహువులతో, సంపరిష్వజ్య=కౌగలించుకొని, ఇదం వచనమ్=ఈ వచనమును, అబ్రవీత్=పలికెను.

తా. దశరథకుమారుడైన రాముడు ఇట్లు పలుకుచున్న సుగ్రీవుని బాహువులతో కౌగలించుకొని ఇట్లు పలికెను. 10

మూ. జ్ఞాయతాం సౌమ్య వైదేహీ యది జీవతి వా న వా,
స చ దేశో మహాప్రాజ్ఞ యస్మిన్వసతి రావణః. 11

ప్ర.అ. మహాప్రాజ్ఞ=గొప్ప బుద్ధి గల, సౌమ్య=సౌమ్యుడా! వైదేహీ=సీత, యది జీవతి వా=జీవించి యున్నదా, న వా=లేదా; రావణః=రావణుడు, యస్మిన్=ఏ దేశమునందు, వసతి=నివసించుచున్నాడో, సః దేశః చ=ఆ దేశము, జ్ఞాయతామ్= తెలియబడుగాక.

తా. గొప్ప బుద్ధి గల ఓ! సుగ్రీవుడా! సీత జీవించి ఉన్నదా! లేదా? అను విషయమును రావణుడు నివసించు దేశమును తెలుసుకొనవలెను. 11

మూ. అభిగమ్య తు వైదేహీం నిలయం రావణస్య చ,
ప్రాప్తకాలం విధాస్యామి తస్మిన్కాలే పర త్వయా. 12

ప్ర. అ. వైదేహీమ్=సీతను, రావణస్య=రావణునియొక్క, నిలయం

చ=స్థానమును, అభిగమ్య=తెలిసికొని, తస్మిన్కాలే=ఆ కాలమునందు, త్వయా సహ=నీతో కూడ, ప్రాప్తకాలమ్=కాలమునకు తగిన పనిని, విధాస్యామి=చేయగలను.

తా. సీతను గూర్చి, రావణుని నివాసస్థానమును గూర్చి తెలిసికొనిన పిమ్మట నీతో కలిసి నేను ఆ సమయమునకు తగునట్లుగా చేయగలను. 12

మూ. వాహమస్మిన్ ప్రభుః కార్యే వానరేన్ద్ర! వ లక్ష్మణః,
త్వమస్య హేతుః కార్యస్య ప్రభుశ్చ ప్లవగేశ్వర. 13

ప్ర. అ. ప్లవగేశ్వర!=వానరులకు రాజైన, వానరేన్ద్ర!=ఓ! సుగ్రీవా! అహమ్=నేను, అస్మిన్=ఈ, కార్యే=కార్యమునందు, ప్రభుః=సమర్థుడను, న=కాను. లక్ష్మణః=లక్ష్మణుడు, న=సమర్థుడు కాడు. త్వమ్=నీవే, అస్య=ఈ, కార్యస్య=కార్యమునకు, హేతుః=కారణమైనవాడవు. ప్రభుశ్చ=సమర్థుడవు కూడ.

తా. వానరరాజువైన ఓ సుగ్రీవా! ఈ అన్వేషణకార్యము చేయుటకు నాకు కాని, లక్ష్మణునకు కాని సామర్థ్యము లేదు. నీవే ఇందుకు సమర్థుడవు. ఇది సఫల మగుటకు నీవే కారణమైనవాడవు. 13

మూ. త్వమేవాజ్ఞాపయ విభో మమ కార్యవినిశ్చయమ్,
త్వం హి జానాసి యత్కార్యం మమ వీర వ సంశయః. 14

ప్ర. అ. విభో=ఓ! రాజా! మమ=నాయొక్క, కార్యవినిశ్చయమ్=కార్యము యొక్క నిశ్చయమును, త్వమేవ=నీవే, ఆజ్ఞాపయ=ఆజ్ఞాపించుము. వీర!=ఓ! వీరుడా! మమ=నాయొక్క, యత్ కార్యమ్=ఏ కార్య మున్నదో దానిని, త్వమ్=నీవు, జానాసి హి=ఎరుగుదువు కదా! సంశయః=సంశయము, న=లేదు.

తా. వీరుడవైన ఓ! సుగ్రీవా! నా కార్యము విషయమున చేయవలసిన నిశ్చయమును నీవే ఆజ్ఞాపించుము. నా కార్యమును గూర్చి నీకు బాగుగా తెలియును. సందేహము లేదు. 14

మూ. సుహృద్వినీతో విక్రాన్తః ప్రాజ్ఞః కాలవిశేషవిత్,
భవానస్మద్ధితే యుక్తః సుహృదాప్తో ఽర్థవిత్తమః. 15

ప్ర. అ. భవాన్=నీవు, సుహృత్=మంచి హృదయము కలవాడవు; వినీతః=వినయవంతుడవు; విక్రాన్తః=పరాక్రమవంతుడవు, ప్రాజ్ఞః=బుద్ధిమంతుడవు, కాలవిశేషవిత్=కాలవిశేషము తెలిసినవాడవు, అస్మద్ధితే=మా హితమునందు, యుక్తః=శ్రద్ధగల, సుహృత్=స్నేహితుడవు, ఆప్తః=ఆప్తుడవు, అర్థవిత్తమః=విషయములు తెలిసినవారిలో శ్రేష్ఠుడవు.

తా. నీవు మంచి హృదయము కలవాడవు. వినయము, పరాక్రమము బుద్ధిబలము, కలవాడవు. కాలవిశేషములను గుర్తించగలవాడవు. ఆప్తుడవు. విషయములు బాగుగా తెలిసినవాడవు. మా హితమునందు శ్రద్ధగల మిత్రుడవు.

మూ. ఏవముక్తస్తు సుగ్రీవో వినతం నామ యూథపమ్,
అబ్రవీద్రామసాన్నిధ్యే లక్ష్మణస్య చ ధీమతః, 16
శైలాభం మేఘనిర్ఘోషమూర్జితం ప్లవగేశ్వరమ్.

ప్ర. అ. ఏవమ్=ఈ విధముగా, ఉక్తః=పలుకబడిన, సుగ్రీవః=సుగ్రీవుడు, రామసాన్నిధ్యే=రాముని సన్నిధియందు, ధీమతః=బుద్ధిమంతుడైన, లక్ష్మణస్య చ=లక్ష్మణుని సన్నిధియందు, యూథపమ్=సేనానాయకుడు, శైలాభమ్= పర్వతము వంటి కాంతి గలవాడు, మేఘనిర్ఘోషమ్=మేఘము వంటి ధ్వని కలవాడు, ఊర్జితమ్=బలవంతుడు అయిన, వినతం నామ=వినతు డను పేరు గల, ప్లవగేశ్వరమ్= వానరనాయకుని గూర్చి, అబ్రవీత్=పలికెను.

తా. సుగ్రీవుడు ఆ మాటలు విని పర్వతము వలె ఉన్నవాడు, మేఘము వంటి ధ్వని కలవాడు, బలవంతుడు, వానరుల ప్రభువు అయిన వినతు డనే సేనానాయకునితో రామలక్ష్మణుల సమక్షమున ఇట్లు పలికెను. 16

మూ. సోమసూర్యనిభైః సార్ధం వానరైర్వానరోత్తమ, 17
దేశకాలనయైర్యుక్తో విజ్ఞః కార్యవినిశ్చయే,
వృతః శతసహస్రేణ వానరాణాం తరస్వినామ్, 18
అధిగచ్ఛ దిశం పూర్వాం సశైలవనకాననామ్.

ప్ర. అ. వానరోత్తమ=వానరశ్రేష్ఠుడా! దేశకాలనయైఃదేశముతోను, కాలముతోను, నీతితోను; యుక్తఃకూడినవాడవు, కార్యవినిశ్చయేకార్యమును నిశ్చయించుటయందు, విజ్ఞఃతెలిసినవాడవు అయిన నీవు, సోమసూర్యనిభైఃచంద్రసూర్యులతో సమానులైన, వానరైఃసార్ధమ్=వానరులతో కూడ, తరస్వినామ్=బలవంతులైన, వానరాణామ్=వానరులయొక్క, శతసహస్రేణ=లక్షతో, వృతఃకూడినవాడవై, సశైలవనకాననామ్=పర్వతములతోను, వనములతోను, అరణ్యములతోను కూడిన, పూర్వాం దిశమ్=తూర్పు దిక్కును గూర్చి, అధిగచ్ఛ=వెళ్లుము.

తా. ఓ! వానరోత్తమా! నీవు దేశమును, కాలమును, నీతిని గుర్తించి కార్యమును నిర్ణయించుటలో సమర్థుడవు. సూర్యచంద్రులతో సమానులైన, బలవంతులైన లక్షమంది వానరులతో కలిసి నీవు శైలములతోను, వనములతోను, అడవులతోను నిండిన తూర్పు దిక్కునకు వెళ్లుము. 17,18

మూ. తత్ర సీతాం చ వైదేహీం నిలయం రావణస్య చ, 19
మార్గధ్వం గిరిదుర్గేషు వనేషు చ నదీషు చ.

ప్ర.అ. తత్ర=అక్కడ, వైదేహీమ్=విదేహరాజకుమారి యైన, సీతాం చ=సీతను, రావణస్య =రావణునియొక్క, నిలయం చ=స్థానమును, గిరిదుర్గేషు=పర్వతదుర్గములయందు, వనేషు చ=వనములందు, నదీషు చ=నదులయందు,

మార్గధ్వమ్= వెదకుడు.

తా. అక్కడ గిరిదుర్గములయందు, వనములందు, నదులందు సీతను, రావణుని స్థానమును వెదకుడు. 19

మూ. నదీం భాగీరథీం రమ్యాం పరయూం కౌశికీం తథా, 20
కాలిన్దీం యమునాం రమ్యాం యామునం చ మహాగిరిమ్,
పరస్వతీం చ సిన్ధుం చ శోణం మణినిభోదకమ్. 21
మహీం కాలమహీం చాపి శైలకాననశోభితామ్,
బ్రహ్మమాలావ్విదేహాంశ్చ మాలవాన్ కాశికోసలాన్. 22
మాగధాంశ్చ మహాగ్రామాన్ పుణ్డ్రాంస్తథ్వఙ్గాంస్తథైవ చ,
భూమిం చ కోశకారాణాం భూమిం చ రజతాకరామ్. 23

ప్ర. అ. భాగీరథీం నదీమ్=గంగానదిని, రమ్యామ్=సుందరమైన, పరయూమ్= పరయూనదిని, తథా=మరియు, కౌశికీమ్=కౌశికి నదిని, కాలిన్దీమ్=కళింద పర్వతమునుండి పుట్టిన, రమ్యామ్=సుందరమైన, యమునామ్=యమునానదిని, యామునమ్= యామున మను, మహాగిరిం చ= మహాపర్వతమును, పరస్వతీం చ= పరస్వతిని, సిన్ధుం చ=సింధునదిని, మణినిభోదకమ్= మణులవంటి ఉదకము గల, శోణమ్=శోణనదమును, మహీమ్=మహీనదిని, శైలకాననశోభితామ్ =శైలములచేత, కాననములచేత ప్రకాశింపచేయబడిన, కాలమహీం చాపి=కాలమహీనదిని, బ్రహ్మ మాలాన్=బ్రహ్మమాలదేశమును, విదేహాంశ్చ= విదేహదేశమును, మాలవాన్=మాల వదేశమును, కాశికోసలాన్=కాశికోసలదేశములను, మాగధాన్=మగధదేశమునకు సంబంధించిన, మహాగ్రామాన్ చ=పెద్ద గ్రామములను, పుణ్డ్రాన్=పుండ్రదేశమును, తథైవ చ=మరియు, అఙ్గాన్=అంగదేశమును, కోశకారాణామ్=కోశకారులనే రాజు లయొక్క, భూమిమ్=భూమిని, రజతాకరామ్=వెండి గనులు గల, భూమిం చ=భూమిని, (మార్గధ్వమ్=వెదకుడు)

తా. రమ్యములైన గంగా - సరయూ - కౌశికీ - యమునా - సరస్వతీ - సింధు నదులను, మణులవంటి నిర్మలమైన ఉదకము గల శోణనదమును, యామునపర్వతమును, మహీనదిని, శైలములతోను అడవులతోను ప్రకాశించుచున్న కాలమహీనదిని, బ్రహ్మమాల - విదేహ - మాలవ - కాశి - కోసల - పుండ్ర అంగదేశములను, మగధదేశములోని మహాగ్రామములను, కోశకారులనే రాజుల రాజ్యమును, వెండి గనులు గల దేశమును సీతకొరకై వెదకుడు. 20-23

మూ. సర్వం చ తద్విచేతవ్యం మృగయద్భిస్తతస్తతః,
రామస్య దయితాం భార్యాం సీతాం దశరథస్నుషామ్. 24

ప్ర. అ. రామస్య=రామునియొక్క, దయితామ్=ప్రియురాలైన, భార్యామ్=

భార్యయైన, దశరథస్నుషామ్=దశరథుని కోడలైన, సీతామ్=సీతను, తతస్తతఃఆ యా ప్రదేశములయందు, మృగయద్భిఃవెదకుచున్న మీ చేత, తత్ సర్వమ్=ఆ ప్రదేశమంతయు, విచేతవ్యమ్ =అన్వేషింపదగినది.

తా. రాముని భార్య, దశరథుని కోడలు అయిన సీతకొరకై మీరు ఆ ప్రదేశ మంతా వెదకవలెను. 24

మూ. సముద్రమవగాఢాంశ్చ పర్వతాన్పత్తనాని చ,
మన్దరస్య చ యే కోటిం సంశ్రితాః కేచిదాయతామ్. 25
కర్ణప్రావరణాశ్చైవ తథా చాప్యోష్ఠకర్ణకాః,
ఘోరలోహముఖాశ్చైవ జవనాశ్చైకపాదకాః. 26
అక్షయా బలవన్తశ్చ తథైవ పురుషాదకాః,
కిరాతాస్తీక్ష్ణచూడాశ్చ హేమాభాః ప్రియదర్శనాః. 27
ఆమమీనాశనాశ్చాపి కిరాతా ద్వీపవాసినః,
అన్తర్జలచరా ఘోరా నరవ్యాఘ్రా ఇతి స్మృతాః. 28
ఏతేషా మాశ్రయాః పర్వే విచేయాః కాననౌకసః,
గిరిభిర్యే చ గమ్యన్తే ప్లవనేన ప్లవేన చ. 29

ప్ర. అ. కాననౌకసఃఓ! వానరులారా! సముద్రమ్=సముద్రమును, అవగాఢాన్= ప్రవేశించిన, పర్వతాన్=పర్వతములను, పత్తనాని చ=పట్టణములను, మన్దరస్య= మన్దరపర్వతముయొక్క, ఆయతామ్=దీర్ఘమైన, కోటిమ్=అగ్రభాగమును, పంశ్రితాఃఆశ్రయించిన, కేచిత్=కొంతమంది, కర్ణప్రావరణాశ్చైవ=చెవులను కప్పుకొన్నవారు (చెవులులేనివారు) ఓష్ఠకర్ణకాఃపెదవులే కర్ణములుగా గలవారు, ఘోరలోహముఖాశ్చైవ=ఇనుము వంటి భయంకరమైన ముఖములు గలవారు, జవనాఃవేగము గలవారు, ఏకపాదకాఃఒక్క పాదము గలవారు, అక్షయాఃనాశము లేనివారు, బలవన్తశ్చ=బలవంతులు, తథైవ=మరియు, పురుషాదకాఃమనుష్యులను తినేవారు అయిన, కిరాతాఃకిరాతులు, తీక్ష్ణచూడాఃతీక్ష్ణమైన శిరస్సులు గలవారు, ప్రియదర్శనాఃప్రియమైన దర్శనముగల, హేమాభాఃబంగారు కాంతి గలవారు, ఆమమీనాశనాఃపచ్చి చేపలను తిను, ద్వీపవాసినఃద్వీపములో నివసించు, కిరాతాఃకిరాతులు, నరవ్యాఘ్రాఃఇతి =నరవ్యాఘ్రములవి, స్మృతాఃచెప్పబడిన, అన్తర్జలచరాఃనీటిలో సంచరించు, ఘోరాఃభయంకరమైన మానవులు, ఏతేషామ్=వీరియొక్క, పర్వే=సమస్తమైన, ఆశ్రయాఃనివాసములు, విచేయాఃవెదకదగినవి. యే=ఏ నివాసస్థానములు, గిరిభిఃపర్వతములచేతను, ప్లవనేన = ఎగురుటచేతను, ప్లవేన చ=నావచేతను, గమ్యన్తే=చేరబడునో.

తా. ఓ! వానరులారా! సముద్రములో మునిగి యున్న పర్వతాలను, పట్టణములను, దీర్ఘమైన మందరపర్వతాగ్రభాగమును ఆశ్రయించి కొందరు

నివసించుచుందురు. వారిలో కొందరికి చెవులు ఉండవు. కొందరికి పెదవులే చెవులు. కొందరి ముఖములు ఇనుప ముఖముల వలె భయంకరముగా నుండును. వాళ్లు మహావేగము గలవారు. వారికి ఒక పాద ముండును. నాశము లేని (చంపుటకు శక్యము కాని) బలవంతులైన కొందరు మనుష్యులను తినివేయుదురు. కొందరు కిరాతుల శిరస్సులు తీక్ష్ణముగా పొడవుగా ఉండును. బంగారు చాయ గల కొందరు చూచుటకు అందముగా ఉందురు. ద్వీపములలో నివసించు కొందరు కిరాతులు పచ్చి చేపలను తిందురు. నరవ్యాఘ్రములు అను పేరు గల భయంకరులైన కొందరు నీటి మధ్యలో సంచరించుచుందురు. వీరి స్థానముల నన్నింటిని మీరు వెదకవలెను. ఆ స్థానములు చేరుటకు పర్వతముల మీదుగా వెళ్లవలెను. కొన్ని చోట్లకు తెప్పలచేతను, మరికొన్ని చోట్లకు ఎగురుచు వెళ్లవలెను.

మూ. యత్నవన్తో యవద్వీపం సప్తరాజ్యోపశోభితమ్,
సువర్ణరూప్యకద్వీపం సువర్ణాకరమణ్డితమ్, 30
యవద్వీపమతిక్రమ్య శిశిరో నామ పర్వతః,
దివం స్పృశతి శృఙ్గేణ దేవదానవసేవితః. 31
ఏతేషాం గిరిదుర్గేషు ప్రపాతేషు వనేషు చ,
మార్గధ్వం సహితాః సర్వే రామపత్నీం యశస్వినీమ్. 32

ప్ర.అ. సప్తరాజ్యోపశోభితమ్=ఏడు రాజ్యములతో ప్రకాశించుచున్న, యవద్వీపమ్= యవద్వీపమును, సువర్ణాకరమణ్డితమ్=బంగారు గనులచేత అలంకరింపబడిన, సువర్ణరూప్యకద్వీపమ్=సువర్ణద్వీపమును, రజతద్వీపమును, యత్నవన్తః=ప్రయత్నవంతులై (వెదకుడు). యవద్వీపమ్= యవద్వీపమును, అతిక్రమ్య=దాటి, శిశిరో నామ=శిశిరమను పేరుగల, దేవదానవసేవితః= దేవతలచేతను, దానవులచేతను సేవింపబడిన, పర్వతః=పర్వతము, శృఙ్గేణ=శిఖరముచేత, దివమ్= స్వర్గమును, స్పృశతి=స్పృశించుచున్నది. సర్వే=మీరందరు, సహితాః=కూడినవారై, ఏతేషామ్=ఈ ద్వీపములయొక్క, గిరిదుర్గేషు=పర్వతదుర్గములయందు, ప్రపాతేషు= జలపాతములయందు, వనేషు చ=వనములయందు, యశస్వినీమ్=కీర్తిమంతురాలైన, రామపత్నీమ్=రాముని భార్యను, మార్గధ్వమ్=వెదకుడు.

తా. మీరు ప్రయత్నవంతులై అందరు కలిసి ఏడు రాజ్యములతో ప్రకాశించుచున్న యవద్వీపమును, బంగారు గనులతో నిండిన సువర్ణద్వీపమును, రజతద్వీపమును వెదకుడు. యవద్వీపమును దాటి శిశిర మను పర్వత మున్నది. దేవతలకు, దానవులకు నివాసస్థానమైన ఆ పర్వత శిఖరములు స్వర్గమును స్పృశించుచుండును. ఈ ద్వీపములలోని పర్వతదుర్గములయందు, జలప్రపాతములయందు, వనములలోను కీర్తిమంతురాలైన సీతకొరకు వెదకుడు.

మూ. తతో రక్తజలం ప్రాప్య శోణాఖ్యం శీఘ్రవాహినమ్,
గత్వా పారం సముద్రస్య సిద్ధచారణసేవితమ్ . 33
తస్య తీర్థేషు రమ్యేషు విచిత్రేషు వనేషు చ,
రావణః సహ వైదేహ్యా మార్గితవ్యస్తతస్తతః. 34

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రక్తజలమ్=ఎఱ్ఱని జలము గల, శీఘ్రవాహికమ్= శీఘ్రముగా ప్రవహించు, శోణాఖ్యమ్=శోణ మను నదమును, ప్రాప్య=పొంది, సముద్రస్య=సముద్రముయొక్క, సిద్ధచారణసేవితమ్=సిద్ధులచేత, చారణులచేత సేవించబడిన, పారమ్=అవతలి ఒడ్డును, గత్వా=పొంది, తస్య=దానియొక్క, రమ్యేషు=రమ్యములైన, తీర్థేషు=తీర్థములయందు, విచిత్రేషు=విచిత్రములైన, కాననేషు చ=అడవులయందు, తతస్తతః=ఆ అన్ని ప్రాంతములందు, వైదేహ్యా=సీతతో, రావణః= రావణుడు, మార్గితవ్యః=వెదకదగినవాడు.

తా. అక్కడనుండి ఎఱ్ఱని నీరుగల, శీఘ్రముగా ప్రవహించే శోణనదిని చేరి, అక్కడినుండి సిద్ధులు, చారణులు నివసించు సముద్రము అవతలి ఒడ్డు చేరి దాని రమ్యములైన తీర్థములలోను, విచిత్రములైన అడవులలోను సీతను, రావణుని వెదకవలెను. 33, 34.

మూ. తతః సముద్రద్వీపాంశ్చ సుభీమాన్ ద్రష్టుమర్హథ,
ఊర్మిమన్తం మహారౌద్రం క్రోశన్తమనిలోద్ధతమ్. 35

ప్ర.అ. తతః=అటుపిమ్మట, సుభీమాన్=చాల భయంకరములైన, సముద్రద్వీపాంశ్చ= సముద్రమునందలి ద్వీపములను, మహారౌద్రమ్=చాల భయంకరము, అనిలోద్ధతమ్=గాలిచేత కదల్చబడినది, క్రోశన్తమ్=ధ్వనిచేయుచున్నది అయిన, ఊర్మిమన్తమ్=తరంగములు గల సముద్రమును, ద్రష్టుమ్=చూచుటకు, అర్హథ=తగి ఉన్నారు.

తా. పిమ్మట భయంకరములైన సముద్రద్వీపములను, గాలిచే కదల్చబడి ధ్వని చేయుచు చాల భయంకరమైన, తరంగములతో నిండిన సముద్రమును వెదకుడు. 35

మూ. తత్రాసురా మహాకాయాశ్ఛాయాం గృహ్ణన్తి నిత్యశః,
బ్రహ్మణా సమనుజ్ఞాతా దీర్ఘకాలం బుభుక్షితాః. 36

ప్ర.అ. తత్ర=అక్కడ, దీర్ఘకాలమ్=చాలకాలము, బుభుక్షితాః=ఆకలితో కూడిన, మహాకాయాః=పెద్ద శరీరములు గల, అసురాః=అసురులు, బ్రహ్మణా=బ్రహ్మచేత, సమనుజ్ఞాతాః=అనుజ్ఞ ఇవ్వబడినవారై, నిత్యమ్=ఎల్లప్పుడూ, ఛాయామ్=నీడను, గృహ్ణన్తి=గ్రహించుచుందురు.

తా. అక్కడ చాల కాలమునుండి ఆకలితో బాధపడుచున్న పెద్ద పెద్ద

దేహములు గల అసురులు, బ్రహ్మదేవుని అనుజ్ఞచేత, నిత్యము తమ సమీపమునకు వచ్చిన వారిని నీడను పట్టి లాగి తినుచుందురు. 36

మూ. తం కాలమేఘప్రతిమం మహోరగనిషేవితమ్,
అభిగమ్య మహానాదం తీర్థేనైవ మహోదధిమ్. 37
తతో రక్తజలం భీమం రోహితం నామ సాగరమ్,
గత్వా ప్రేక్ష్యథ తాం చైవ బృహతీం కూటశాల్మలీమ్. 38

ప్ర. అ. కాలమేఘప్రతిమమ్=నల్లని మేఘముతో సమానము, మహోరగనిషేవితమ్=గొప్ప ఉరగములచేత సేవింపబడినది, మహానాదమ్=గొప్ప ధ్వని గలది అయిన, తం మహోదధిమ్=ఆ మహాసముద్రమును, తీర్థేనైవ=తీరముచేతనే లేదా ఉపాయముచేత, అభిగమ్య=దాటి, తతః= అటుపిమ్మట, రక్తజలమ్=ఎఱ్ఱని జలము గల, భీమమ్=భయంకరమైన, రోహితం నామ=రోహితమనే, సాగరమ్=సముద్రమును, గత్వా=పొంది, బృహతీమ్=పెద్దదైన, తామ్=ఆ, కూటశాల్మలీమ్=కూటశాల్మలీవృక్షమును, ప్రేక్ష్యథ=చూడగలరు.

తా. మహాసర్పములకు నివాసస్థానమైన, మేఘము వంటి మహాధ్వని గల ఆ మహోదధిని తీరమార్గముననే (లేదా ఉపాయముచేత) దాటి దానితరువాత ఎఱ్ఱని జలము గల లోహిత మను పేరు గల భయంకరమైన సముద్రమును చేరి అక్కడ చాల పెద్దదైన ఆ కూటశాల్మలీవృక్షమును చూడగలరు. 37,38

మూ. గృహం చ వైనతేయస్య నానారత్నవిభూషితమ్,
తత్ర కైలాససంకాశం విహితం విశ్వకర్మణా. 39

ప్ర.అ. తత్ర=అక్కడ, నానారత్నవిభూషితమ్=అనేకరత్నములచేత అలంకరించబడిన, కైలాససంకాశమ్=కైలాసముతో సమానమైన, విశ్వకర్మణా=విశ్వకర్మచేత, విహితమ్= నిర్మించబడిన, వైనతేయస్య=గరుత్మంతుని యొక్క, గృహమ్=గృహమును (చూడగలరు).

తా. అక్కడ కైలాసపర్వతము వలె ఉన్న గరుత్మంతుని గృహము మీకు కనబడును. రత్నములచేత అలంకరించబడిన ఆ గృహమును విశ్వకర్మ నిర్మించెను.

మూ. తత్ర శైలనిభా భీమా మన్దేహా నామ రాక్షసాః,
శైలశృఙ్గేషు లమ్బన్తే నానారూపా మహాబలాః. 40

ప్ర. అ. తత్ర=అక్కడ, శైలశృఙ్గేషు=పర్వతశిఖరములయందు, శైలనిభాః=పర్వతములతో సమానులు, భీమాః=భయంకరులు, నానారూపాః=అనేకవిధములైన రూపములు గలవారు, మహాబలాః=గొప్పబలము గలవారు, భయావహాః=భయమును కలిగించువారు అయిన మన్దేహాః నామ=మందేహులనే, రాక్షసాః=రాక్షసులు, లమ్బన్తే=వ్రేలాడుచుందురు.

తా. అక్కడ పర్వతములవంటి ఆకారములతో భయంకరముగా ఉండు, అనేకవిధములైన రూపములు గల, మహాబలశాలులైన మందేహు లనే రాక్షసులు, చూచువారికి భయము కలిగించుచు పర్వతశిఖరములమీద వ్రేలాడుచుందురు.40

మూ. తే పతన్తి జలే నిత్యం సూర్యస్యోదయనం ప్రతి,
అభితప్తాః స్మ సూర్యేణ లమ్బన్తే స్మ పునః పునః. 41
నిహతా బ్రహ్మతేజోభిరహన్యహని రాక్షసాః.

ప్ర. అ. తే=ఆ, రాక్షసాఃరాక్షసులు, అహన్యహని=ప్రతిదినమునందు, సూర్యోదయనం ప్రతి=సూర్యోదయసమయమునందు, నిత్యమ్=నిత్యమూ, సూర్యేణ=సూర్యునిచేత, అభితప్తాఃతపింపచేయబడిన వారై, బ్రహ్మతేజోభిఃబ్రహ్మతేజస్సులచేత(ఉదయసమయమున సూర్యునకు అర్ఘ్యప్రదానము చేయు త్రైవర్ణికుల బ్రహ్మతేజస్సుచేత), నిహతాఃకొట్టబడినవారై, జలే= జలమునందు, పతన్తి=పడిపోవుచుందురు. పునఃపునఃమాటిమాటికి, లమ్బన్తే స్మ= శిఖరములమీద వ్రేలాడుచుందురు.

తా. ఆ రాక్షసులు, ప్రతిదినము సూర్యోదయసమయమున సూర్యునిచేత తపింపచేయబడి, బ్రహ్మతేజస్సులచేత కొట్టబడినవారై, నిత్యమూ సముద్రజలములో పడిపోవుచుందురు. మరల లేచి పర్వతశిఖరములమీద వ్రేలాడుచుందురు. 41

మూ. తతః పాణ్డురమేఘాభం క్షీరోదం నామ సాగరమ్,
గత్వా ద్రక్ష్యథ దుర్ధర్షా ముక్తాహారమివోర్మిభిః. 42

ప్ర. అ. దుర్ధర్షాఃఎదిరింప శక్యముకాని వానరులారా! తతఃఅక్కడినుండి, గత్వా= వెళ్లి, పాణ్డురమేఘాభమ్=తెల్లని మేఘము వంటి కాంతి గల, ఊర్మిభిఃతరంగములతో, ముక్తాహారమివముత్యాలహారము వలె నున్న, క్షీరోదం నామక్షీరోదము అను పేరు గల, సాగరమ్=సముద్రమును, ద్రక్ష్యథ=చూడగలరు.

తా. ఎదిరింప శక్యము కాని ఓ! వానరులారా! అక్కడినుండి వెళ్ళి మీరు తెల్లని మేఘమువంటి కాంతి గలది, తరంగములతో ముత్యాలహారము వలె ఉన్నదీ అయిన క్షీరసముద్రమును చూడగలరు. 42

మూ. తస్య మధ్యే మహాన్ శ్వేతో ఋషభో నామ పర్వతః, 43
దివ్యగన్ధైః కుసుమితైరాచితైశ్చ నగైర్వృతః,
సరశ్చ రాజతైః పద్మైర్జ్వలితైర్హేమకేసరైః, 44
నామ్నా సుదర్శనం నామ రాజహంసైః సమాకులమ్.

ప్ర.అ. తస్య=ఆ క్షీరసముద్రముయొక్క, మధ్యే=మధ్యయందు, దివ్యగన్ధైఃదివ్యమైన సువాసన గల, కుసుమితైఃపుష్పించిన, ఆచితైఃదగ్గర దగ్గరగా ఉన్న, నగైఃపర్వతములతో, వృతఃకూడిన, ఋషభో నామఋషభ మను, శ్వేతఃతెల్లని, పర్వతఃపర్వతము, జ్వలితైఃప్రకాశించుచున్న, హేమకేసరైఃబంగారు

కింజల్కములు గల, రాజతైః=రజతవికారమైన, పద్మైః=పద్మములతో కూడినది, రాజ హంసైః=రాజహంసలతో, సమాకులమ్=వ్యాకులమూ అయిన, నామ్నా=పేరుచేత, సుదర్శనం నామ=సుదర్శన మను ప్రసిద్ధి గల, సరశ్చ=సరస్సు (ఉన్నవి).

తా. ఆ క్షీరసముద్రమధ్యమునందు ఋషభ మనే తెల్లని పర్వతము న్నది. ఆ పర్వతము మీద దివ్యమైన సువాసన గల పుష్పించిన, వృక్షములు దట్టముగా ఉండును. దాని పైననే బంగారు కింజల్కములు గల ప్రకాశించుచున్న పెద్ద పద్మములతోను, రాజహంసలతోనూ అందముగా ఉన్న సుదర్శన మను ప్రసిద్ధనామము గల సరస్సు ఉన్నది. 43,44

మూ. విబుధాశ్చారణా యక్షాః కింనరాశ్చాప్సరోగణాః, 45
హృష్టాః సమధిగచ్ఛన్తి నలినీం తాం రిరంసవః.

ప్ర.అ. విబుధాః=దేవతలు, చారణాః=చారణులు, యక్షాః =యక్షులు, కిన్నరాశ్చ=కిన్నరులు, అప్సరోగణాః=అప్సరస్త్రీలసముదాయములు, హృష్టాః=సంతో షించినవారై, రిరంసవః= క్రీడింపగోరుచున్నవారై, తాం నలినీమ్=ఆ పద్మసరస్సును, సమధిగచ్ఛన్తి=పొందుచుందురు.

తా. దేవతలు, చారణులు, యక్షులు, కిన్నరులు, వానరులు సంతోషముతో క్రీడింపవలెనను కోరికతో ఆ సుదర్శనసరస్సువద్దకు వెళ్లుచుందురు. 45

మూ. క్షీరోదం సమతిక్రమ్య తదా ద్రక్ష్యథ వానరాః. 46
జలోదం సాగరం శీఘ్రం సర్వభూతభయావహమ్.

ప్ర. అ. వానరాః=వానరులారా! క్షీరోదమ్=క్షీరసముద్రమును, సమతి క్రమ్య=దాటి, సర్వభూతభయావహమ్=సమస్తభూతములకు భయమును కలిగించు, జలోదమ్=జలము ఉదకముగా గల, సాగరమ్=సముద్రమును, తదా=అప్పుడు, శీఘ్రమ్=శీఘ్రముగా, ద్రక్ష్యథ= చూడగలరు.

తా. వానరులారా! అప్పుడు క్షీరసముద్రమును దాటి వెళ్ళి వెంటనే అందరికి భయమును కలిగించు జలసముద్రమును చూడగలరు. 46

మూ. తత్ర తత్కోపజం తేజః కృతం హయముఖం మహత్, 47
అస్యాహుస్తన్మహావేగమోదనం సచరాచరమ్.

ప్ర. అ. తత్ర=అక్కడ, తత్కోపజమ్=ఔర్వుని కోపమువలన కలిగిన, మహత్=గొప్పదైన, హయముఖమ్=అశ్వముఖము గల, తేజః=తేజస్సు, కృతమ్=చేయ బడినది. సచరాచరమ్=చరాచరములతో కూడిన, మహావేగమ్=గొప్ప వేగము గల, తత్=ఆ జలమును, అస్య=దీనికి, ఓదనమ్=అన్నమునుగా, ఆహుః=చెప్పుదురు.

తా. ఆ సముద్రములో ఔర్వఋషి కోపము వలన పుట్టిన అశ్వముఖము

గల గొప్ప తేజస్సు ఉన్నది. స్థావరజంగమములతో కూడి మహావేగము గలిగిన ఆ సముద్రజలము ఆ తేజస్సుకు ఆహారము అని చెప్పుదురు. 47

మూ. తత్ర విక్రోశతాం నాదో భూతానాం సాగరౌకసామ్, 48
శ్రూయతే చాసమర్థానాం దృష్ట్వా తద్వడవాముఖమ్.

ప్ర. అ. తత్ర=అక్కడ, తత్=ఆ, వడవాముఖమ్=వడవాగ్ని ముఖమును, దృష్ట్వా=చూచి, అసమర్థానామ్=సమర్థములు గాని, విక్రోశతామ్=అరచుచున్న, సాగరౌకసామ్=సముద్రములో నివసించుచున్న, భూతానామ్=ప్రాణులయొక్క, నాదః=ధ్వని, శ్రూయతే=వినబడుచున్నది.

తా. అక్కడ వడవాగ్నిని చూచి ఏమీ చేయజాలక సముద్రములోని ప్రాణులు అరచుచుండు ధ్వని వినబడును. 48

మూ. స్వాదూదస్యోత్తరే తీరే యోజనాని త్రయోదశ, 49
జాతరూపశిలో నామ సుమహాన్ కనకప్రభః.

ప్ర. అ. స్వాదూదస్య=మధురమైన ఉదకము గల ఆ సముద్రముయొక్క, ఉత్తరే తీరే= ఉత్తరతీరమునందు, త్రయోదశ=పదమూడు, యోజనాని = యోజనములు, సుమహాన్=చాల పెద్దది, కనకప్రభః=బంగారు కాంతి కలది అయిన, జాతరూపశిలో నామ=జాతరూపశిలము అను పర్వతము ఉన్నది.

తా. మధురమైన ఉదకము గల ఆ సముద్రము ఉత్తరతీరమునందు పదమూడు యోజనములు వ్యాపించి బంగారు కాంతి గల జాతరూపశిలము అను మహాపర్వత మున్నది. 49

మూ. తత్ర చన్ద్రప్రతీకాశం పన్నగం ధరణీధరమ్, 50
పద్మపత్రవిశాలాక్షం తతో ద్రక్ష్యథ వానరాః,
ఆసీనం పర్వతస్యాగ్రే పర్వదేవనమస్కృతమ్, 51
పహ్రశిరసం దేవమనన్తం నీలవాససమ్.

ప్ర. అ. వానరాః=వానరులారా! తతః=అటుపిమ్మట, తత్ర=అక్కడ, పర్వతస్య= పర్వతముయొక్క, అగ్రే=అగ్రమునందు, ఆసీనమ్=కూర్చున్నవాడు, చన్ద్రప్రతీకాశమ్= చంద్రునితో సమానుడు, పద్మపత్రవిశాలాక్షమ్=పద్మపత్రముల వలె విశాలములైన నేత్రములు గలవాడు, పర్వదేవనమస్కృతమ్=సమస్తదేవతలచేత నమస్కరింపబడినవాడు, పహ్రశిరసమ్=వేయి శిరస్సులు గలవాడు, నీలవాససమ్=నల్లని వస్త్రము గలవాడు, దేవమ్=ప్రభువు, ధరణీధరమ్=భూమిని మోయువాడు అయిన, అనన్తమ్=అనంతుడను, పన్నగమ్=సర్పమును, ద్రక్ష్యథ=చూడగలరు.

తా. వానరులారా! మీకు అక్కడ వేయి పడగలు గల, భూభారమును వహించు ఆదిశేషుడు ఆ పర్వతాగ్రముపై కూర్చుండి కనబడును. సమస్తదేవతలచే

నమస్కరింపబడిన ఆ ప్రభువు చంద్రుని కాంతి వంటి కాంతితో ప్రకాశించుచుండును. పద్మపత్రముల వలె విశాలములైన నేత్రములు గల ఆ దేవుడు నల్లటి వస్త్రము ధరించి యుండును. 50,51

మూ. త్రిశిరాః కాఞ్చనః కేతుస్తాలస్తస్య మహాత్మనః, 52
స్థాపితః పర్వతస్యాగ్రే విరాజతి సవేదికః.

ప్ర. అ. మహాత్మనః=గొప్పదైన, తస్య పర్వతస్య=ఆ పర్వతముయొక్క, అగ్రే= అగ్రమునందు, స్థాపితః=స్థాపించబడిన, కేతుః=కేతువైన, త్రిశిరాః=మూడు శిరస్సులు గల, కాఞ్చనః=బంగారు వికారమైన, సవేదికః=వేదికతో కూడిన, తాలః=తాలవృక్షము, విరాజతి=ప్రకాశించుచున్నది.

తా. మూడు తలలు గల చుట్టూ వేదిక కట్టిన ఒక బంగారు తాళవృక్షము ఆ మహాపర్వతము పైభాగమునందు కేతువుగా స్థాపించబడినది. 52

మూ. పూర్వస్యాం దిశి నిర్మాణం కృతం తత్త్రిదశేశ్వరైః, 53
తతః పరం హేమమయః శ్రీమానుదయపర్వతః,
తస్య కోటిర్దివం స్పృష్ట్వా శతయోజనమాయతా. 54
జాతరూపమయీ దివ్యా విరాజతి సవేదికా.

ప్ర. అ. తత్=ఆ, నిర్మాణమ్=నిర్మాణము, పూర్వస్యాం దిశి=తూర్పు దిక్కునందు, త్రిదశేశ్వరైః=దేవతలచేత, కృతమ్=చేయబడినది. తతః పరమ్=దానికవతల, హేమమయః= బంగారు వికారమైన, శ్రీమాన్=శోభాయుక్తమైన, ఉదయపర్వతః=ఉదయపర్వతము ఉన్నది. తస్య=దానియొక్క, జాతరూపమయీ=బంగారు వికారమైనది, దివ్యా=శ్రేష్ఠమైనది, సవేదికా=వేదికలతో కూడినది, శతయోజనమ్=నూరు యోజనములు, ఆయతా=దీర్ఘము అయిన, కోటిః=అగ్రభాగము, దివమ్=ఆకాశమును, స్పృష్ట్వా=స్పృశించి, విరాజతి= ప్రకాశించుచున్నది.

తా. ఈ తాళవృక్షనిర్మాణమును దేవతలు తూర్పు దిక్కున చేసి యున్నారు. దాని తరువాత బంగారు ఉదయపర్వతము శోభతో ప్రకాశించుచుండును. బంగారు వికారము, శ్రేష్ఠము, వేదికలతో కూడినది, నూరుయోజనములు పొడవుగలది అయిన దాని అగ్రభాగము ఆకాశమును స్పృశించుచు ప్రకాశించుచుండును. 53,54

మూ. సాలైస్తాలైస్తమాలైశ్చ కర్ణికారైశ్చ పుష్పితైః, 55
జాతరూపమయైర్దివ్యైః శోభతే సూర్యసంనిభైః.

ప్ర. అ. జాతరూపమయైః=బంగారు వికారమైన, దివ్యైః=దివ్యములైన, సూర్యసన్నిభైః=సూర్యునితో సమానమైన, పుష్పితైః=పుష్పించిన, సాలైః=సాలవృక్షములతోను, తాలైః=తాలవృక్షములతోను, తమాలైశ్చ=తమాలవృక్షములతోను, కర్ణికారైశ్చ=కర్ణికారవృక్షములతోను, శోభతే= ప్రకాశించుచున్నది.

తా. అది బంగారు వికారమైనది; దివ్యములు సూర్యునితో సమానములు అయిన పుష్పించిన సాల - తాల - తమాల - కర్ణికారవృక్షములతో ప్రకాశించుచుండును. 55

మూ. తత్ర యోజనవిస్తారముచ్ఛ్రితం దశయోజనమ్, 56
శృఙ్గం సౌమనసం నామ జాతరూపమయం ధ్రువమ్.

ప్ర. అ. తత్ర=అక్కడ, యోజనవిస్తారమ్=యోజనము వైశాల్యము గలది, దశయోజనమ్= పది యోజనములు, ఉచ్ఛ్రితమ్=ఉన్నతము, జాతరూపమయమ్=బంగారు వికారము, ధ్రువమ్=స్థిరము అయిన, సౌమనసం నామ=సౌమనసము అను పేరు గల, శృఙ్గమ్= శిఖరము, ఉన్నది.

తా. అక్కడ సౌమనస మను పేరు గల బంగారు శిఖరము ఉన్నది. స్థిరమైన ఆ శిఖరము ఒక యోజనము విస్తీర్ణము, పది యోజనములు ఎత్తు గలిగి యున్నది. 56

మూ. తత్ర పూర్వం పదం కృత్వా పురా విష్ణుస్త్రివిక్రమే, 57
ద్వితీయం శిఖరే మేరోశ్చకార పురుషోత్తమః.

ప్ర. అ. పురుషోత్తమః = పురుషోత్తముడైన, విష్ణుః = విష్ణువు, పురా=పూర్వము, త్రివిక్రమే=త్రివిక్రమప్రస్తావమునందు, పూర్వమ్=ముందుగా, తత్ర=ఆ శిఖరమునందు, పదమ్=పాదన్యాసమును, కృత్వా=చేసి, ద్వితీయమ్=రెండవ పాదన్యాసమును, మేరోః=మేరుపర్వతముయొక్క, శిఖరే=శిఖరమునందు, చకార=చేసెను.

తా. పూర్వము త్రివిక్రమరూపసందర్భమునందు పురుషోత్తముడైన విష్ణువు ముందుగా ఆ సౌమనసశిఖరముపై పాదమును ఉంచి, రెండవ పాదన్యాసమును మేరుపర్వతశిఖరము మీద చేసెను. 57

మూ. ఉత్తరేణ పరిక్రమ్య జమ్బూద్వీపం దివాకరః, 58
దృశ్యో భవతి భూయిష్ఠం శిఖరం తన్మహోచ్ఛ్రియమ్.

ప్ర. అ. దివాకరః=సూర్యుడు, జమ్బూద్వీపం ఉత్తరేణ=జంబూద్వీపమునకు ఉత్తరముగా, పరిక్రమ్య=సంచరించి, మహోచ్ఛ్రియమ్=గొప్ప ఔన్నత్యము గల, తత్=ఆ, శిఖరమ్=శిఖరమును (చేరి), భూయిష్ఠమ్=అధికముగా, దృశ్యః=చూడ బడువాడు, భవతి=అగును.

తా. సూర్యుడు జంబూద్వీపమునకు ఉత్తరముగా సంచరించి అత్యున్నతమైన ఆ శిఖరమును చేరి పిమ్మట మేరువుకు దక్షిణముగా నున్న వారికి చాలవరకు కనబడును. 58

మూ. తత్ర వైఖానసా నామ వాలఖిల్యా మహర్షయః, 59
ప్రకాశమానా దృశ్యన్తే సూర్యవర్ణాస్తపస్వినః.

ప్ర. అ. తత్ర=అక్కడ, సూర్యవర్ణాః=సూర్యుని వంటి వర్ణము గలవారు, తపస్వినః= తపస్సు కలవారు, వైఖానసా నామ=వైఖానసు లనే పేరు గలవారు అయిన, వాలఖిల్యాః మహర్షయః= వాలఖిల్యమహర్షులు, ప్రకాశమానాః=ప్రకాశించుచున్నవారై, దృశ్యన్తే=చూడబడుచుందురు.

తా. అక్కడ సూర్యునితో సమానమైన వర్ణము గల, తపశ్శాలులైన వైఖానసు లను వాలఖిల్యమహర్షులు ప్రకాశించుచు కనబడుదురు. 59

మూ. అయం సుదర్శనో ద్వీపః పురో యస్య ప్రకాశతే, 60
యస్మింస్తేజశ్చ చక్షుశ్చ సర్వప్రాణభృతామపి.

ప్ర. అ. యస్య=ఏ తేజస్సుయొక్క, పురః=ఎదుట, సర్వప్రాణభృతామపి= సమస్తప్రాణులయొక్క, చక్షుశ్చ=నేత్రము, ప్రకాశతే=ప్రకాశించునో, తత్=అట్టి తేజః=తేజస్సు, యస్మిన్=దేనియందున్నదో, అయమ్=ఇది, సుదర్శనః ద్వీపః=సుదర్శన మను ద్వీపము.

తా. సూర్యరూపమైన ఏ తేజస్సుకు ఎదుట సమస్తప్రాణుల నేత్రములు ప్రకాశించునో అట్టి తేజస్సు (సూర్యుడు)ఉండు సుదర్శనద్వీపము ఇదే. 60

మూ. శైలస్య తస్య పృష్ఠేషు కన్దరేషు వనేషు చ, 61
రావణః సహ వైదేహ్యా మార్గితవ్యస్తతస్తతః.

ప్ర. అ. తస్య శైలస్య=ఆ ఉదయపర్వతముయొక్క, పృష్ఠేషు=పైభాగముల యందు, కన్దరేషు=గుహలయందు, వనేషు చ=వనములయందు, తతస్తతః=అక్కడ క్కడ, రావణః=రావణుడు, వైదేహ్యా సహ=సీతతో కూడ, మార్గితవ్యః=వెదకదగినవాడు.

తా. ఆ ఉదయపర్వతపైభాగములందు గుహలలోను, అరణ్యములలోను అన్ని చోట్ల కూడ రావణునికొరకు సీతకొరకు వెదకవలెను. 61

మూ. కాఞ్చనస్య చ శైలస్య సూర్యస్య చ మహాత్మనః, 62
ఆవిష్టా తేజసా సన్ధ్యా పూర్వా రక్తా ప్రకాశతే.

ప్ర. అ. కాఞ్చనస్య=బంగారువికారమైన, శైలస్య=ఆ పర్వతముయొక్క, మహాత్మనః= మహాత్ముడైన, సూర్యస్య చ=సూర్యునియొక్క, తేజసా=తేజస్సుతో, ఆవిష్టా=కూడిన, పూర్వా సన్ధ్యా=ప్రాతఃకాలసంధ్య, రక్తా=ఎఱ్ఱనైనదై, ప్రకాశతే=ప్రకాశించుచుండును.

తా. ఆ బంగారు పర్వతము కాంతి మహాత్ముడైన ఆ సూర్యుని కాంతి కలియుటచేత ప్రాతఃకాలసంధ్య ఎఱ్ఱగా ప్రకాశించుచుండును. 62

మూ. పూర్వమేతత్కృతం ద్వారం పృథివ్యా భువనస్య చ, 63
సూర్యస్యోదయనం చైవ పూర్వా హ్యేషా దిగుచ్యతే.

ప్ర. అ. పూర్వమ్=పూర్వము, ఏతత్=ఇది, (ఉదయపర్వతము), పృథివ్యాః=భూమికిని, భువనస్య=జగత్తునకు, ద్వారమ్=ద్వారముగాను, సూర్యస్య=సూర్యునియొక్క, ఉదయనం చ=ఉదయస్థానముగాను, కృతమ్=చేయబడినది. ఏషా=ఇది, పూర్వా దిక్=పూర్వదిక్కు అని, ఉచ్యతే=చెప్పబడుచున్నది.

తా. బ్రహ్మ ఈ పర్వతమును పూర్వము (మొట్టమొదట)భూమికి జగత్తునకు ద్వారముగాను, సూర్యుని ఉదయస్థానముగాను సృష్టించెను. అందువలన ఈ దిక్కు 'పూర్వదిక్' అని చెప్పబడుచున్నది. 63

మూ. తస్య శైలస్య పృష్ఠేషు నిర్ఝరేషు గుహాసు చ, 64
రావణః సహ వైదేహ్యా మార్గితవ్యస్తతస్తతః.

ప్ర. అ.తస్య శైలస్య=ఆ పర్వతముయొక్క, పృష్ఠేషు=పైభాగములయందు, నిర్ఝరేషు=కొండకాలువలయందు, గుహాసు చ=గుహలయందు, వైదేహ్యా సహ=సీతతో కూడ, రావణః=రావణుడు, తతస్తతః=అక్కడ, అక్కడ, మార్గితవ్యః=వెదకతగినవాడు.

తా. మీరు ఆ పర్వతము పైభాగములయందు, కొండకాలువలయందు, గుహలయందు, అన్ని ప్రదేశములందు కూడ రావణుని సీతను వెదకుడు. 64

మూ. తతః పరమగమ్యా స్యాద్దిక్పూర్వా త్రిదశావృతా, 65
రహితా చన్ద్రసూర్యాభ్యామదృశ్యా తమసా వృతా.

ప్ర. అ.తతః పరమ్=ఆ ఉదయపర్వతమునకు అవతల, త్రిదశావృతా=దేవతలతో కూడినది, చన్ద్రసూర్యాభ్యామ్=చంద్రసూర్యులతో, రహితా=శూన్యము, తమసా=చీకటిచేత, ఆవృతా=కప్పబడినది అయిన, పూర్వా దిక్=తూర్పుదిక్కు, అగమ్యా స్యాత్=వెళ్లుటకు శక్యము గానిది. అదృశ్యా=చూచుటకు శక్యము గానిది.

తా. ఆ ఉదయపర్వతము తరువాత దేవతలు నివసించు ఆ తూర్పు దిక్కునకు ఎవ్వరు వెళ్లజాలరు. చన్ద్రసూర్యులు లేకపోవుటచే అంధకారముచే కప్పబడి ఉన్న ఆ ప్రాంతమును ఎవ్వరును చూడజాలరు. 65

మూ. శైలేషు తేషు పర్వేషు కన్దరేషు వదీషు చ, 66
యే చ నోక్తా మయోద్దేశా విచేయా తేషు జానకీ.

ప్ర. అ. తేషు=ఆ, శైలేషు=పర్వతములయందు, పర్వేషు=సమస్తమైన, కన్దరేషు=గుహలయందు, నదీషు చ=నదులయందు, మయా=నాచేత, యే=ఏ, ఉద్దేశాః=ప్రదేశములు, నోక్తాః=చెప్పబడలేదో, తేషు=వాటియందు, జానకీ=జానకి, విచేయా=వెదకదగినది.

తా. ఆ పర్వతములయందు, గుహలలోను, నదులలోను నేను చెప్పని ప్రదేశములు ఉన్నచో వాటిలోను సీతను వెదకవలెను. 66

మూ. ఏతావద్వానరైః శక్యం గన్తుం వానరపుఙ్గవాః, 67
అభాస్కరమమర్యాదం న జానీమస్తతః పరమ్.

ప్ర. అ. వానరపుఙ్గవాః=వానరశ్రేష్ఠులారా! ఏతావత్=ఇంతవరకు, వానరైః=వానరులచేత, గన్తుమ్=వెళ్లుటకు, శక్యమ్=శక్యమైనది. అభాస్కరమ్=సూర్యుడు లేనిది, అమర్యాదం చ=పరిహద్దులు లేనిది అయిన, తతః పరమ్=దానికి అవతల నున్న ప్రదేశమును గూర్చి, న జానీమః=మేము ఎరుగము.

తా. ఓ వానరశ్రేష్ఠులారా! వానరులు అంతవరకే వెళ్లగలరు. అది దాటి సూర్యుడు లేని పరిహద్దులు లేని ఆ ప్రదేశమును గూర్చి నాకు తెలియదు. 67

మూ. అభిగమ్య తు వైదేహీం నిలయం రావణస్య చ, 68
మాసే పూర్ణే నివర్తధ్వముదయం ప్రాప్య పర్వతమ్.

ప్ర. అ. ఉదయం పర్వతమ్=ఉదయపర్వతమును, ప్రాప్య=పొంది, వైదేహీమ్=సీతను, రావణస్య=రావణునియొక్క, నిలయం చ=స్థానమును, అభిగమ్య=తెలుసుకొని, మాసే=మాసము, అపూర్ణే=నిండకుండగానే, నివర్తధ్వమ్=తిరిగి రండి.

తా. మీరు ఉదయపర్వతము వరకు వెళ్లి రావణుని నివాసమును, సీతను తెలుసుకొని మాసములోపుగా తిరిగి రావలెను. 68

మూ. ఊర్ధ్వం మాసాన్న వస్తవ్యం వసన్యధ్యో భవేన్మమ,
సిద్ధార్థాః సన్నివర్తధ్వమధిగమ్య చ మైథిలీమ్. 69

ప్ర. అ. మాసాత్ ఊర్ధ్వమ్=మాసముకంటే పైన, న వస్తవ్యమ్=నివసించకూడదు. వసన్= ఆ విధముగా నివసించువాడు, మమ=నాకు, వధ్యః=వధింపదగినవాడు. సిద్ధార్థాః=సిద్ధమైన కార్యము గలవారై, మైథిలీమ్=సీతను, అధిగమ్య=పొంది, సన్నివర్తధ్వమ్=తిరిగి రండి.

తా. మీరు మాసము మించి ఉండకూడదు. అట్లు ఉన్నవానికి నేను మరణదండమును ఇవ్వగలను. కార్యము పూర్తి చేసుకొని సీత జాడ తెలిసికొని తిరిగి రండి. 69

మూ. మహేన్ద్రికాన్తాం వనషణ్డమణ్డితాం
దిశం చరిత్వా నిపుణేన వానరాః,
అవాప్య సీతాం రఘువంశజప్రియాం
తతో నివృత్తాః సుఖినో భవిష్యథ. 70

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కింధాకాండే
చత్వారింశః సర్గః.

ప్ర. అ. వానరాః=వానరులారా! మహేన్ద్రికాన్తామ్=మహేంద్రునకు ఇష్టమైనది, వనషణ్డమణ్డితామ్=వృక్షసముదాయములచేత అలంకరింపబడినది అయిన, దిశమ్=తూర్పు దిక్కును, నిపుణేన=నేర్పుతో, చరిత్వా=సంచరించి, రఘువంశజప్రియామ్=రాముని ప్రియురాలైన, సీతామ్=సీతను, అవాప్య=పొంది, తతః=అటు పిమ్మట, నివృత్తాః=తిరిగివచ్చినవారై, సుఖినః=సుఖవంతులు, భవిష్యథ=కాగలరు.

తా. ఓ! వానరులారా! వృక్షముల సముదాయములతో అందముగా నున్న మహేంద్రునికి ఇష్టమైన ఆ తూర్పు దిక్కునందు నేర్పుతో సంచరించి, రాముని భార్యయైన సీత జాడ తెలుసుకొని మరలి వచ్చి సుఖముగా ఉండుడు. 70

"బాలానందిని" యను శ్రీమద్రామాయణాంధ్ర వ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో నలుబదవ సర్గ సమాప్తము.

అథ ఏకచత్వారింశః పర్గః

[దక్షిణదిక్కునందున్న ప్రదేశములను వర్ణించి చెప్పి సుగ్రీవుడు వానర వీరులను ఆ దిక్కుకు పంపుట.]

మూ. తతః ప్రస్థాప్య సుగ్రీవస్తన్మహద్వానరం బలమ్,
దక్షిణాం ప్రేషయామాస వానరానభిలక్షితాన్. 1

ప్ర. అ. సుగ్రీవః=సుగ్రీవుడు, మహత్=గొప్పదైన, తత్=ఆ, వానరం బలమ్= వానరసైన్యమును, ప్రస్థాప్య=పంపి, తతః=అటు పిమ్మట, అభిలక్షితాన్=బాగా పరీక్షింపబడిన, వానరాన్=వానరులను, దక్షిణామ్=దక్షిణదిక్కును గూర్చి, ప్రేషయామాస=పంపెను.

తా. సుగ్రీవుడు ఆ వానరసైన్యమును తూర్పుదిక్కుకు పంపిన తరువాత బాగుగా పరీక్షింపబడిన వానరులను దక్షిణదిక్కునకు పంపెను. 1

మూ. నీల మగ్నిసుతం చైవ హనూమన్తం చ వానరమ్,
పితామహసుతం చైవ జామ్బవన్తం మహౌజసమ్. 2
సుహోత్రం చ శరారిం చ శరగుల్మం తథైవ చ,
గజం గవాక్షం గవయం సుషేణం వృషభం తథా. 3
మైన్దం చ ద్వివిదం చైవ విజయం గన్ధమాదనమ్,
ఉల్కాముఖమనఙ్గం చ హుతాశనసుతావుభౌ. 4
అఙ్గదప్రముఖాన్వీరాన్ వీరః కపిగణేశ్వరః,
వేగవిక్రమసమ్పన్నాన్ సన్దిదేశ విశేషవిత్ . 5

ప్ర. అ.వీరః=వీరుడు, విశేషవిత్=విశేషమును తెలిసినవాడు అయిన, కపిగణేశ్వరః =సుగ్రీవుడు, అగ్నిసుతమ్=అగ్నికుమారుడైన, నీలమ్=నీలుని, వానరమ్ =వానరుడైన, హనూమన్తం చ= హనుమంతుని, పితామహసుతమ్=బ్రహ్మదేవుని కుమారుడైన, మహౌజసమ్=గొప్ప తేజస్సు గల, జామ్బవన్తం చైవ=జాంబవంతుని, సుహోత్రం చ =సుహోత్రుని, శరారిం చ=శరారిని, తథైవ చ=మరియు, శరగుల్మమ్= శరగుల్ముని, గజమ్=గజుని, గవాక్షమ్=గవాక్షుని, గవయమ్=గవయుని, సుషేణమ్= సుషేణుణ్ణి, తథా=మరియు, వృషభమ్=వృషభుణ్ణి, మైన్దం చ=మైందుని, ద్వివిదం చైవ=ద్వివిదుని, విజయమ్=విజయుని, గన్ధమాదనమ్=గన్ధమాదనుని, ఉల్కాముఖమ్= ఉల్కాముఖుడు, అనఙ్గం చ=అనంగుడు అను, హుతాశనసుతౌ=అగ్నికుమారులైన, ఉభౌ=ఇద్దరిని, అఙ్గదప్రముఖాన్=అంగదుడు

మొదలైన, వేగవిక్రమసమ్పన్నాన్=వేగముతోను పరాక్రమముతోను కూడిన, వీరాన్=వీరులను, సన్దిదేశ=పంపెను.

తా. విశేషమును గుర్తింప సమర్థుడైన వీరుడైన సుగ్రీవుడు అగ్నికుమారుడైన నీలుని, హనుమంతుని, బ్రహ్మదేవుని కుమారుడు, గొప్ప బలము గలవాడు అయిన జాంబవంతుని, సుహోత్ర - శరారి - శరగుల్మ - గజ - గవాక్ష - గవయ - సుషేణ - వృషభ - మైన్ద - ద్వివిద, విజయ, గంధమాదనులను, అగ్నిపుత్రులైన ఉల్కాముఖ - అనంగులను, వేగముతోను, పరాక్రమముతోను కూడిన అంగదుడు మొదలైన వీరులను పంపెను. 2-5

మూ. తేషామగ్రేసరం చైవ మహాబలమథాఙ్గదమ్,
విధాయ హరివీరాణామాదిశద్దక్షిణాం దిశమ్. 6

అథ=అటు పిమ్మట, తేషామ్=ఆ, హరివీరాణామ్=వానర వీరులకు, మహాబలమ్= గొప్ప బలము గల, అఙ్గదమ్=అంగదుణ్ణి, అగ్రేసరమ్=నాయకునిగా, విధాయ=చేసి, దక్షిణాం దిశమ్=దక్షిణ దిక్కును గూర్చి, ఆదిశత్=పంపెను.

తా. ఆ వానరవీరులకు మహాబలశాలియైన అంగదుని నాయకునిగా చేసి వారిని దక్షిణదిక్కుకు పంపించెను. 6

మూ. యే కేచన పముద్దేశాత్తస్యాం దిశి సుదుర్గమాః
కపీశః కపిముఖ్యానాం స తేషాం సముదాహరత్. 7

ప్ర. అ. తస్యాం దిశి=ఆ దిక్కునందు, దుర్గమాః=ప్రవేశింప శక్యము గాని, యే కే చన= ఏ కొన్ని, సముద్దేశాః=పై దేశము లున్నవో వాటిని, సః కపీశః=ఆ సుగ్రీవుడు, తేషాం కపిముఖ్యానామ్=ఆ వానరశ్రేష్ఠులకు, సముదాహరత్=చెప్పెను.

తా. ఆ సుగ్రీవుడు ఆ దిక్కునందున్న ప్రవేశింప శక్యము గాని, ప్రదేశములను గూర్చి ఆ వానరనాయకులకు చెప్పెను. 7

మూ. పహాప్రశిరసం విన్ధ్యం వానాద్రుమలతాయుతమ్,
వర్మదాం చ నదీం రమ్యాం మహోరగనిషేవితామ్. 8
తతో గోదావరీం రమ్యాం కృష్ణవేణీం మహానదీమ్,
వరదాం చ మహాభాగాం మహోరగనిషేవితామ్. 9
మేఖలాముత్కలాంశ్చైవ దశార్ణనగరాణ్యపి,
అబ్రవన్తీమవన్తీం చ పర్వామేవాముపశ్యత. 10

ప్ర. అ. పహాప్రశిరసమ్=వెయ్యి శిఖరములు గల, నానాద్రుమలతాయుతమ్= అనేకవిధములైన వృక్షములతోను లతలతోను కూడిన, విన్ధ్యమ్=వింధ్యపర్వతమును,

మహోరగనిషేవితామ్= మహాసర్పములచేత సేవింపబడిన, రమ్యామ్=రమ్యమైన, నర్మదాం నదీం చ=నర్మదానదిని, తతః=అటుపిమ్మట, రమ్యామ్=రమ్యమైన, గోదావరీమ్=గోదావరిని, మహానదీమ్=మహానదియైన, కృష్ణవేణీమ్=కృష్ణవేణిని, మహాభాగామ్=చాల సుందరమైన, మహోరగనిషేవితామ్=మహాసర్పములచేత సేవించబడిన, వరదాం చ=వరదానదిని, మేఖలాన్= మేఖలదేశమును, ఉత్కలాంశ్చైవ=ఉత్కలదేశమును, దశార్ణనగరాణ్యపి=దశార్ణనగరములను, ఆభ్రవన్తీమ్=ఆభ్రవంతీనగరమును, అవన్తీమ్=అవంతిని, సర్వమేవ=అంతను, అనుపశ్యత=వెదకండి.

తా. అనేకశిఖరములు, వృక్షములు, లతలు గల వింధ్యపర్వతమును, మహాసర్పములు నివసించు రమ్యమైన నర్మదానదిని, రమ్యమైన గోదావరీనదిని, కృష్ణవేణి అను మహానదిని (కృష్ణవేణిని, మహానదిని) మహాసర్పములు నివసించు సుందరమైన వరదానదిని, మేఖలదేశమును, ఉత్కలదేశమును, దశార్ణనగరములను, ఆభ్రవంతి - అవంతి నగరములను అన్నింటిని వెదకుడు. 8-10

మూ. విదర్భాన్ఋష్టికాంశ్చైవ రమ్యాన్మాహిషకానపి,
తథా మత్స్యకళిఙ్గాంశ్చ కౌశికాంశ్చ సమన్తతః. 11
అన్వీక్ష్య దణ్డకారణ్యం సపర్వతనదీగుహామ్,
వదీం గోదావరీం చైవ సర్వమేవానుపశ్యత, 12
తథైవాన్ధ్రాంశ్చ పుణ్ద్రాంశ్చ చోళాన్ పాణ్డ్యాంశ్చ కేరళాన్.

ప్ర. అ. విదర్భాన్=విదర్భదేశమును, ఋష్టికాంశ్చైవ=ఋష్టికదేశమును, రమ్యాన్= రమ్యమైన, మాహిషకానపి=మహిషదేశమును, తథా=మరియు, మత్స్యకళిఙ్గాంశ్చ= మత్స్యదేశమును కళింగదేశమును, సమన్తతః =ఆ సమీపమునందున్న, కౌశికాంశ్చ=కౌశికదేశమును, సపర్వతనదీగుహామ్=పర్వతములతోను, నదులతోను, గుహలతోను కూడిన, దణ్డకారణ్యామ్=దండకారణ్యమును, అన్వీక్ష్య=చూచి, గోదావరీం నదీం చైవ=గోదావరీనదిని, తథైవ=అట్లే, ఆన్ధ్రాంశ్చ=ఆంధ్రదేశమును, పుణ్ద్రాంశ్చ=పుండ్రదేశమును, చోళాన్=చోళదేశమును, పాణ్డ్యాంశ్చ=పాండ్యదేశమును, కేరళాన్=కేరళదేశమును, సర్వమేవ=అంతను, అనుపశ్యత=అన్వేషించండి.

తా. విదర్భ - ఋష్టిక - మాహిషక - మత్స్య - కళింగ - కౌశిక - ఆంధ్ర - పుండ్ర - చోళ - పాండ్య - కేరళ దేశములను, పర్వతములతోను, నదులతోను, గుహలతోను నిండిన దండకారణ్యమును గోదావరీ నదిని వీటినన్నింటిని అన్వేషించుడు. 11,12

మూ. అయోముఖశ్చ గన్తవ్యః పర్వతో ధాతుమణ్డితః, 13
విచిత్రశిఖరః శ్రీమాంశ్చిత్రపుష్పితకాననః,
సుచన్దనవనోద్దేశో మార్గితవ్యో మహాగిరిః. 14

ప్ర. అ. ధాతుమణ్డితః = ధాతువులచేత అలంకరింపబడినది, విచిత్రశిఖరః

= విచిత్రములైన శిఖరములు కలది, శ్రీమాన్ = శోభాయుక్తమైనది, చిత్ర పుష్పిత కాననః =చిత్రములైన పుష్పించిన అరణ్యములు కలది అయిన, అయోముఖః పర్వతః = మలయపర్వతము, గన్తవ్యః = వెళ్లదగినది. సుచన్దనవనోద్దేశః =అందమైన చందన వన ప్రాంతములు గల, మహాగిరిః = ఆ మహాపర్వతము, మార్గితవ్యః = వెదకతగినది.

తా. ధాతువులచేత అలంకరింపబడినది, విచిత్రమైన శిఖరములు కలది, శోభతో కూడినది, పుష్పించి చిత్రవర్ణములుగా ఉన్న అరణ్యములు కలది అయిన మలయపర్వతమునకు వెళ్లి అందమైన చందనవనములు గల ఆ మహాపర్వతమునందు వెదకుడు. 13,14

మూ. తతస్తామాపగాం దివ్యాం ప్రసన్నసలిలాశయామ్,
తత్ర ద్రక్ష్యథ కావేరీం విహృతామప్సరోగణైః. 15

ప్ర. అ. తతః = అటు పిమ్మట, దివ్యామ్ = శ్రేష్ఠము, ప్రసన్న పలిలాశయామ్ = నిర్మలమైన ఉదకమునకు స్థానము, అప్సరోగణైః = అప్సర స్త్రీల సముదాయములచేత, విహృతామ్ = విహరించబడినది అయిన, తామ్ = ఆ, కావేరీమ్ = కావేరి అను, ఆపగామ్ =నదిని, తత్ర = అక్కడ, ద్రక్ష్యథ = చూడగలరు.

తా. పిమ్మట మీకు అక్కడ నిర్మలమైన జలములతో నిండి అందముగా నున్న కావేరీనది కనబడును. దానిలో అప్సరస్త్రీలు విహరించుచుందురు. 15

మూ. తస్యాసీనం నగస్యాగ్రే మలయస్య మహౌజసః,
ద్రక్ష్యథాదిత్యసజ్కాశమగస్త్యమృషిసత్తమమ్. 16

ప్ర. అ. మహౌజసః = గొప్ప తేజస్సు గల , తస్య= ఆ, మలయస్య నగస్య = మలయపర్వతముయొక్క, అగ్రే = అగ్రమునందు, ఆసీనమ్ = కూర్చున్న, ఆదిత్యసజ్కాశమ్ = సూర్యునితో సమానుడైన, ఋషిసత్తమమ్ = ఋషులలో శ్రేష్ఠుడైన, అగస్త్యమ్ = అగస్త్యుని, ద్రక్ష్యథ = చూడగలరు.

తా. సుందరమైన ఆ మలయపర్వతశిఖరమునందు కూర్చున్న మునిశ్రేష్ఠుడైన సూర్యుని వంటి కాంతి గల అగస్త్యుడు మీకు కనబడును. 16

మూ. తతస్తేనాభ్యనుజ్ఞాతాః ప్రసన్నేన మహాత్మనా,
తామ్రపర్ణీం గ్రాహజుష్టాం తరిష్యథ మహానదీమ్. 17

ప్ర. అ. తతః = అటుపిమ్మట, ప్రసన్నేన = ప్రసన్నుడై, మహాత్మనా = మహాత్ముడైన, తేన =ఆ అగస్త్యుని చేత, అనుజ్ఞాతాః =అనుజ్ఞ ఇవ్వబడినవారై, అథ = అటు పిమ్మట, గ్రాహజుష్టామ్ = మొసళ్ళతో కూడిన, తామ్రపర్ణీమ్ = తామ్రపర్ణి అను, మహానదీమ్ = మహానదిని, తరిష్యథ =దాటగలరు.

తా. పిమ్మట ప్రసన్నుడైన ఆ మహాత్ముని అనుజ్ఞ పొంది మొసళ్ళతో నిండిన తామ్రపర్ణీనదిని దాటి వెళ్లుడు. 17

మూ. సా చందనవనైశ్చిత్రైః ప్రచ్ఛన్నద్వీపవారిణీ,
కాన్తేవ యువతీ కాన్తం సముద్రమవగాహతే. 18

ప్ర. అ. చిత్రైః=చిత్రమైన, చన్దనవనైః=చందనవనములచేత, ప్రచ్ఛన్నద్వీపవారిణీ= కప్పబడిన ద్వీపములు ఉదకములు గల, సా=ఆ తామ్రపర్ణీనది, యువతీ=యువతియైన, కాన్తా=స్త్రీ, కాన్తమ్ ఇవ=భర్తను వలె, సముద్రమ్=సముద్రమును, అవగాహతే=చేరుచున్నది.

తా. చిత్రములైన చందనవనములు ఆవరించి యున్న ద్వీపములు, ఉదకములు గల ఆ తామ్రపర్ణీనది యువతి యైన స్త్రీ ప్రియుని చేరినట్లు సముద్రమును చేరుచున్నది. 18

మూ. తతో హేమమయం దివ్యం ముక్తామణివిభూషితమ్,
యుక్తం కవాటం పాణ్డ్యానాం గతా ద్రక్ష్యథ వానరాః. 19

ప్ర. అ. వానరాః=వానరులారా! తతః=అటుపిమ్మట, యుక్తమ్=కోటకు అమర్చబడిన, హేమమయమ్=బంగారువికారమైనది, దివ్యమ్=శ్రేష్ఠము, ముక్తామణివిభూషితమ్= ముత్యములచేత, మణులచేత అలంకరింపబడినది అయిన, పాణ్డ్యానామ్=పాండ్యదేశముయొక్క, కవాటమ్=కోట తలుపును, గతాః=అక్కడికి వెళ్లినవారై, ద్రక్ష్యథ=చూడగలరు.

తా. ఓ!వానరులారా! మీరు అక్కడకు వెళ్లి పాండ్యదేశము కోటకు అమర్చిన బంగారువికారమైన ముత్యములచేత మణులచేత అలంకరింపబడిన దివ్యమైన తలుపును చూడగలరు. 19

మూ. తతః సముద్రమాసాద్య సమ్ప్రిధార్యార్థనిశ్చయమ్,
అగస్త్యేనాన్తరే తత్ర పాగరే వినివేశితః, 20
చిత్రసానునగః శ్రీమాన్మహేన్ద్రః పర్వతోత్తమః,
జాతరూపమయః శ్రీమానవగాఢో మహార్ణవమ్. 21

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సముద్రమ్=సముద్రమును, ఆసాద్య=చేరి, అర్థనిశ్చయమ్=కార్యక్రమమును, సమ్ప్రిధార్య=నిశ్చయించి, అగస్త్యేన=అగస్త్యుని చేత, తత్ర=అక్కడ, సాగరే=సముద్రమునందు, అన్తరే=మధ్యయందు, వినివేశితః= స్థాపించబడిన, చిత్రసానునగః=చిత్రమైన చరియలు వృక్షములు గల, శ్రీమాన్=సుందరమైన, మహేన్ద్రః=మహేంద్రమను, పర్వతోత్తమః=పర్వతశ్రేష్ఠము ఉన్నది. జాతరూపమయః= బంగారము వికారమైన, శ్రీమాన్=సుందరమైన ఆ పర్వతము, మహార్ణవమ్=మహాసముద్రమును, అవగాఢః=ప్రవేశించియున్నది.

తా. అటు పిమ్మట సముద్రమును సమీపించి చేయవలసిన కార్యమును నిర్ణయించుకొనుడు. అక్కడ అగస్త్యుడు సముద్రమధ్యములో నిలిపిన సుందరమైన మహేంద్రపర్వతము ఉన్నది. దాని చరియలు, వృక్షములు, నానావర్ణములతో ఉండును. బంగారము వికారమైన ఆ పర్వతము మహాసముద్రములోనికి చొచ్చుకొని ఉన్నది. 20,21

మూ. నానావిధైర్నగైః ఫుల్లైర్లతాభిశ్చోపశోభితమ్,
దేవర్షియక్షప్రవరై రప్సరోభిశ్చ సేవితమ్. 22
సిద్ధచారణసఙ్ఘైశ్చ ప్రకీర్ణం సుమనోరమమ్,
తముపైతి సహస్రాక్షః సదా పర్వసు పర్వసు. 23

ప్ర. అ. నానావిధైః=అనేకవిధములైన, ఫుల్లైః=వికసించిన, నగైః=వృక్షములచేత, లతాభిశ్చ=లతలచేత, ఉపశోభితమ్=అలంకరింపబడినది, దేవర్షియక్షప్రవరైః=దేవర్షులచేత, శ్రేష్ఠులైన యక్షులచేత, అప్సరోభిశ్చ=అప్సరస్త్రీలచేత, సేవితమ్=సేవించబడినది, సిద్ధచారణసఙ్ఘైశ్చ=సిద్ధులయొక్క చారణులయొక్క సంఘములచేత, ప్రకీర్ణమ్=వ్యాప్తమైనది, సుమనోరమమ్=చాల మనోహరము అయిన, తమ్=ఆ పర్వతమును, సహస్రాక్షః=దేవేంద్రుడు, పర్వసు పర్వసు= అన్ని పర్వములయందు, సదా=ఎల్లపుడు, ఉపైతి=పొందుచుండును.

తా. ఆ పర్వతము వికసించిన పుష్పములు గల, అనేక విధములైన వృక్షములతోను లతలతోను ప్రకాశించుచుండును. చాలా మనోహరమైన ఆ పర్వతముపై దేవతలు ఋషులు యక్షులు అప్సరస్త్రీలు సిద్ధులు చారణులు నివసించుచుందురు. దేవేంద్రుడు ప్రతిపర్వమునందు ఆ పర్వతమునకు వచ్చుచుండును. 22,23

మూ. ద్వీపస్తస్యాపరే పారే శతయోజనవిస్తృతః,
అగమ్యో మానుషైర్దీప్తస్తం మార్గధ్వం సమన్తతః. 24

ప్ర. అ. తస్య=దానియొక్క, అపరే పారే=అవతలి ఒడ్డున, శతయోజనవిస్తృతః=నూరు యోజనములు విస్తారము గల, మానుషైః=మనుష్యులచేత, అగమ్యః=పొంద శక్యము గాని, దీప్తః=ప్రకాశించుచున్న, ద్వీపః=ద్వీపము ఉన్నది. తమ్=దానిని, సమన్తతః= అంతటను, మార్గధ్వమ్=వెదకండి.

తా. దాని అవతలి ఒడ్డున నూరు యోజనముల వైశాల్యము గల ద్వీపమున్నది. ప్రకాశించుచున్న ఆ ద్వీపమునకు మానవులు వెళ్లజాలరు. ఆ ద్వీపమునం దంతటను మీరు వెదకుడు. 24

మూ. తత్ర పర్యాత్మనా పీతా మార్గితవ్యా విశేషతః,
స హి దేశస్తు వధ్యస్య రావణస్య దురాత్మనః, 25
రాక్షసాధిపతేర్వాసః సహస్రాక్షసమద్యుతేః.

ప్ర. అ. తత్ర=అక్కడ, సీతా=సీత, విశేషతః=విశేషముగా, సర్వాత్మనా=అన్ని విధముల, మార్గితవ్యా=వెదకతగినది. సః=ఆ, దేశః=దేశము, వధ్యస్య= చంపదగినవాడు, దురాత్మనః=దురాత్ముడు, రాక్షసాధిపతేః=రాక్షసరాజు, సహస్రాక్షసమద్యుతేః=ఇంద్రునితో సమానమైన కాంతి గలవాడు అయిన, రావణస్య=రావణునియొక్క, వాసః=నివాసము.

తా. మీరు విశేషించి ఆ ద్వీపమునందు సీతను అన్ని విధముల అన్వేషించవలెను. రాక్షసరాజు దేవేంద్రునితో సమానమైన కాంతి గలవాడు, దురాత్ముడు చంపదగినవాడు అయిన రావణుడు ఆ దేశమునందే నివసించుచుండును. 25

మూ. దక్షిణస్య సముద్రస్య మధ్యే తస్య తు రాక్షసీ, 26
అఙ్గారకేతి విఖ్యాతా ఛాయామాక్షిప్య భోజనీ.

ప్ర. అ. తస్య=ఆ, దక్షిణస్య సముద్రస్య=దక్షిణసముద్రముయొక్క, మధ్యే=మధ్యయందు, ఛాయామ్=నీడను, ఆక్షిప్య=లాగి, భోజనీ=భుజించు, అఙ్గారకేతి=అంగారక అని, విఖ్యాతా=ప్రసిద్ధురాలైన, రాక్షసీ=రాక్షసస్త్రీ ఉన్నది.

తా. ఆ దక్షిణసముద్రమధ్యమునందు అంగారక అను ఒక రాక్షసస్త్రీ నివసించుచుండును. ఆమె నీడను బట్టి లాగి ప్రాణులను భక్షించుచుండును.

మూ. ఏవం నిస్సంశయాన్ కృత్వా సంశయాన్నష్టసంశయాః, 27
మృగయధ్వం నరేన్ద్రస్య పత్నీమమితతేజసః.

ప్ర. అ. ఏవమ్=ఈ విధముగా, సంశయాన్=సంశయాస్పదములైన దేశములను, నిస్సంశయాన్=సంశయము లేనివాటినిగా, కృత్వా=చేసికొని, నష్టసంశయాః=నష్టమైన సంశయము గలవారై, అమితతేజసః=అమితమైన తేజస్సు గల, నరేన్ద్రస్య=నరులకు ప్రభువైన రామునియొక్క, పత్నీమ్=భార్యను, మృగయధ్వమ్=వెదకండి.

తా. ఆ యా దేశములను గూర్చి సంశయములను ఈ విధముగా తొలగించుకొని, మీరు అమితమైన తేజస్సు గల రాముని భార్యకొరకు వెదకండి.

మూ. తమతిక్రమ్య లక్ష్మీవాన్ సముద్రే శతయోజనే, 28
గిరిః పుష్పితకో నామ సిద్ధచారణసేవితః.

ప్ర. అ. తమ్=ఆ ద్వీపమును, అతిక్రమ్య=దాటి, శతయోజనే=నూరు యోజనముల ప్రమాణము గల, సముద్రే=సముద్రమునందు, లక్ష్మీవాన్=శోభకలది, సిద్ధచారణసేవితః= సిద్ధులచేత, చారణులచేత సేవించబడినది అయిన, పుష్పితకో నామ=పుష్పితక మను పేరు గల, గిరిః= పర్వతము ఉన్నది.

తా. ఆ ద్వీపమును దాటిన పిమ్మట నూరు యోజనముల సముద్రములో సిద్ధులకు చారణులకు నివాసమైన పుష్పితక మను అందమైన పర్వతమున్నది.28

మూ. చన్ద్రసూర్యాంశుసజ్కాశః సాగరామ్బుసమాశ్రయః, 29
భ్రాజతే విపులైః శృజ్గైరమ్బరం విలిఖన్నివ.

ప్ర. అ. చన్ద్రసూర్యాంశుసజ్కాశః=చంద్రునియొక్క సూర్యునియొక్క కిరణములతో సమానము, సాగరామ్బుసమాశ్రయః=సముద్రోదకము ఆశ్రయము గలది అయిన ఆ పర్వతము, విపులైః= విశాలములైన, శృజ్గైః=శిఖరములచేత, అమ్బరమ్=ఆకాశమును, విలిఖన్నివ= వ్రాయుచున్నదా అన్నట్లు, భ్రాజతే=ప్రకాశించుచున్నది.

తా. సముద్రజలములో ఉన్న చంద్రకిరణములతోను సూర్యకిరణములతోను సమానమైన ఆ పర్వతము విశాలమైన శిఖరములతో ఆకాశమును ఒరయుచున్నట్లుండును. 29

మూ. తస్యైకం కాఞ్చనం శృజ్గం సేవతే యం దివాకరః, 30
శ్వేతం రాజతమేకం చ సేవతే యన్నిశాకరః,
న తం కృతఘ్నాః పశ్యన్తి న నృశంసా న వాస్తికాః. 31

ప్ర. అ. తస్య=దానియొక్క, ఏకమ్=ఒక, శృజ్గమ్=శిఖరము, కాఞ్చనమ్=బంగారు వికారమైనది. యమ్=దేనిని, దివాకరః=సూర్యుడు, సేవతే=సేవించుచుండునో. ఏకమ్=ఒక, శ్వేతమ్=తెల్లని శిఖరము, రాజతమ్=వెండివికారమైనది, యత్=దేనిని, నిశాకరః=చంద్రుడు, సేవతే=సేవించుచున్నాడో. తమ్=ఆ పర్వతమును, కృతఘ్నాః= కృతఘ్నులు, న పశ్యన్తి=చూడరు; నృశంసాః=క్రూరులు, న=చూడరు. నాస్తికాః= నాస్తికులు, న=చూడరు.

తా. ఆ పర్వతముమీద ఒక శిఖరము బంగారము వికారమైనది. దానిని సూర్యుడు సేవించుచుండును. ఒక శిఖరము వెండిది. తెల్లగా నున్న ఆ శిఖరముపై చంద్రుడు నివసించును. కృతఘ్నులు కాని, క్రూరులు గాని, నాస్తికులు గాని ఆ పర్వతమును చూడజాలరు. 30,31

మూ. ప్రణమ్య శిరసా శైలం తం విమార్గధ వానరాః,
తమతిక్రమ్య దుర్ధర్షం సూర్యవాన్నామ పర్వతః, 32
అధ్వనా దుర్విగాహేన యోజనాని చతుర్దశ.

ప్ర. అ. వానరాః=వానరులారా! తం శైలమ్=ఆ పర్వతమును, శిరసా=శిరస్సుచేత, విమార్గధ=అన్వేషించండి. దుర్ధర్షమ్=ఎదిరింప శక్యము గాని, తమ్=ఆ పర్వతమును, అతిక్రమ్య=దాటి, దుర్విగాహేన=ప్రవేశింపశక్యముగాని, అధ్వనా=మార్గముచేత, చతుర్దశ యోజనాని=పదునాలుగు యోజనములు దూరమునందు, సూర్యవాన్నామ=సూర్యవంత మను, పర్వతః=పర్వత మున్నది.

తా. ఓ! వానరులారా! శిరస్సు వంచి ఆ పుష్పితక పర్వతమునకు

నమస్కరించి దానిపై అన్వేషించుడు. ఎదిరింప శక్యము గాని ఆ పర్వతమును దాటి ప్రవేశింప శక్యము గాని పదునాలుగు యోజనముల దూరము వెళ్లిన పిమ్మట సూర్యవంత మను పర్వత మున్నది. 32

మూ. తతస్తమప్యతిక్రమ్య వైద్యుతో నామ పర్వతః, 33
పర్వకామఫలైర్వృక్షైః పర్వకాలమనోహరైః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, తమపి=దానిని కూడ, అతిక్రమ్య=దాటి, పర్వకామఫలైః=సమస్తమైన కామము లను ఫలములు గల, పర్వకాలమనోహరైః=పర్వకాలములందు మనోహరములైన, వృక్షైఃవృక్షములతో కూడిన, వైద్యుతో నామ=వైద్యుత మను పేరు గల, పర్వతఃపర్వతమున్నది.

తా. ఆ సూర్యవత్పర్వతమును దాటిన తరువాత పర్వకామములను ఫలించు, అన్ని కాలములందు మనోహరములైన వృక్షములతో కూడిన వైద్యుత మనే పర్వతమున్నది. 33

మూ. తత్ర భుక్త్వా వరార్హాణి మూలాని చ ఫలాని చ, 34
మధూని పీత్వా ముఖ్యాని పరం గచ్ఛత వానరాః.

ప్ర. అ. వానరాఃఓ! వానరులారా! తత్ర=అక్కడ, వరార్హాణి=శ్రేష్ఠములైన, మూలాని చ=మూలములను, ఫలాని చ=ఫలములను, భుక్త్వా=తిని, ముఖ్యాని=శ్రేష్ఠమైన, మధూని=మధువులను, పీత్వా=త్రాగి, పరమ్=ముందుకు, గచ్ఛత=వెళ్లండి.

తా. ఓ! వానరులారా! ఆ వైద్యుతపర్వతముపై లభించు శ్రేష్ఠములైన మూలములు, ఫలములు తిని ఉత్తమములైన మధువులను త్రాగి, ముందుకు వెళ్ళుడు. 34

మూ. తత్ర నేత్రమనఃకాన్తః కుఞ్జరో నామ పర్వతః, 35
అగస్త్యభవనం యత్ర నిర్మితం విశ్వకర్మణా.

ప్ర. అ. తత్ర=అక్కడ, నేత్రమనఃకాన్తఃనేత్రములకు మనస్సులకు రమ్యమైన, కుఞ్జరో నామ=కుంజర మను పేరు గల, పర్వతఃపర్వతమున్నది. యత్ర=దేనిమీద, విశ్వకర్మణా=విశ్వకర్మచేత, అగస్త్యభవనమ్=అగస్త్యుని గృహము, నిర్మితమ్=నిర్మించబడినదో.

తా. అక్కడ నేత్రములను మనస్సును ఆకర్షించు కుంజరమను పర్వత మున్నది. దానిమీదనే విశ్వకర్మ అగస్త్యుని గృహమును నిర్మించెను. 35

మూ. తత్ర యోజనవిస్తారముచ్ఛ్రితం దశయోజనమ్, 36
శరణం కాఞ్చనం దివ్యం వావారత్నవిభూషితమ్.

ప్ర. అ. తత్ర = అక్కడ, యోజనవిస్తారమ్ = ఒక యోజనము వైశాల్యము కలది, దశయోజనమ్=పదియోజనములు, ఉచ్ఛ్రితమ్=ఎత్తైనది, దివ్యమ్= దివ్యము, నానారత్న విభూషితమ్ = అనేకవిధములైన రత్నములచేత అలంకరింపబడినది అయిన, కాఞ్చనమ్ = బంగారు వికారమైన, శరణమ్=గృహము ఉన్నది.

తా. దివ్యమైన ఆ అగస్త్యుని బంగారు గృహము అనేకవిధములైన రత్నములచేత అలంకరింపబడినదై యోజనము వైశాల్యముతో పది యోజనముల ఎత్తు ఉన్నది. 36

మూ. తత్ర భోగవతీ నామ పర్వాణామాలయః పురీ, 37
విశాలరథ్యా దుర్ధర్షా పర్వతః పరిరక్షితా,
రక్షితా పన్నగైర్ఘోరై స్తీక్ష్ణదంష్ట్రైర్మహావిషైః, 38
పర్వరాజో మహాఘోరో యస్యాం వసతి వాసుకిః.

ప్ర. అ. తత్ర = అక్కడ, విశాలరథ్యా = విశాలములైన వీథులు కలది, దుర్ధర్షా = ఎదిరింప శక్యము గానిది, పర్వతః = నలువైపుల, పరిరక్షితా = రక్షింపబడినది, ఘోరైః= భయంకరములైన, తీక్ష్ణదంష్ట్రైః= తీక్ష్ణములైన కోరలు గల, మహావిషైః = గొప్ప విషము గల, పన్నగైః =సర్పములచేత, రక్షితా = రక్షింపబడినది, సర్పాణామ్ = సర్పములకు , ఆలయః =నివాసమైన, భోగవతీ నామ = భోగవతి అను పేరు గల , పురీ = పట్టణమున్నది. యస్యామ్ = దేనియందు, పర్వరాజః = పర్వరాజైన, మహాఘోరః = చాల భయంకరుడైన, వాసుకిః = వాసుకి, వసతి =నివసించుచున్నాడో.

తా. అక్కడ సర్పములకు నివాసమైన భోగవతి అను నగరమున్నది. విశాలమైన వీథులతో నలు వైపుల రక్షింపబడుచున్న దానిని ఎవ్వరు ఎదిరింపజాలరు. తీక్ష్ణమైన కోరలు, గొప్ప విషము గల భయంకరములైన సర్పములు దానిని రక్షించుచుండును. ఆ నగరములో సర్పరాజు, చాల భయంకరుడు అయిన వాసుకి నివసించుచుండును. 37,38

మూ. నిర్యాయ మార్గితవ్యా చ సా చ భోగవతీ పురీ, 39
తత్ర చానన్తరోద్దేశే యే కేచన సమావృతాః.

ప్ర. అ. సా = ఆ, భోగవతీ పురీ = భోగవతీ నగరము, మార్గితవ్యా = వెదకతగినది. నిర్యాయ = దానిని దాటి వెళ్లి, తత్ర = అక్కడ, సమావృతాః = ఆవరించియున్న, యే కేచన = ఏ యే, అనన్తరోద్దేశాః = సమీపప్రదేశములు గలవో (అవి కూడ అన్వేషించదగినవి.)

తా. ఆ భోగవతీనగరములో అన్వేషించి దాని బయటకు వచ్చి ఆ నగరమును ఆవరించియున్న సమీపప్రదేశము లన్నింటిని వెదకవలెను. 39

మూ. తం చ దేశమతిక్రమ్య మహావృషభసంస్థితిః, 40
పర్వరత్నమయః శ్రీమాన్వృషభో నామ పర్వతః.

ప్ర. అ. తం దేశమ్ = ఆ దేశమును, అతిక్రమ్య = దాటి , ఋషభసంస్థితిః = వృషభము వంటి ఆకారము గలది, పర్వరత్నమయుః = సమస్తరత్నములతో నిండినది, శ్రీమాన్ = శోభ గలది, అయిన, ఋషభో నామ = ఋషభ మను పేరుగల, మహాన్ = గొప్ప , పర్వతః = పర్వత మున్నది.

తా. ఆ దేశమును దాటిన పిమ్మట సకలరత్నములతో నిండి శోభించుచున్న, ఋషభ మను మహాపర్వత మున్నది. అది వృషభాకారములో ఉండును. 40

మూ. గోశీర్షకం పద్మకం చ హరిశ్యామం చ చన్దనమ్, 41
దివ్యముత్పద్యతే యత్ర తచ్చైవాగ్నిసమప్రభమ్.

ప్ర. అ. యత్ర = ఏ పర్వతముపైన, గోశీర్షకమ్ =గోశీర్షకము, పద్మకం చ = పద్మకము, హరిశ్యామం చ = హరిశ్యామము అను, చన్దనమ్ = చందనము, అగ్ని సమప్రభమ్ = అగ్నితో సమానమైన కాంతి గల, దివ్యమ్ = దివ్యమైన, తచ్చైవ = ఆ చన్దనము, ఉత్పద్యతే = పుట్టునో.

తా. ఆ పర్వతముమీద గోశీర్షకము, పద్మకము, హరిశ్యామము అను చందనము, అగ్నితో సమానమైన కాంతి గల శ్రేష్ఠమైన చందనము పుట్టును.41

మూ. న తు తచ్చన్దనం దృష్ట్వా స్పృష్టవ్యం తు కదాచన, 42
రోహితా నామ గన్ధర్వా ఘోరం రక్షన్తి తద్వనమ్.

ప్ర. అ. తత్ =ఆ, చన్దనమ్ =చందనమును, దృష్ట్వా = చూచి, కదాచన = ఎపుడూ, న స్పృష్టవ్యం తు =స్పృశింపదగినది కాదు. ఘోరమ్ = భయంకరమైన, తత్ వనమ్ =ఆ వనమును, రోహితా నామ = రోహితు లను పేరు గల, గన్ధర్వాః = గంధర్వులు, రక్షన్తి = రక్షించుచున్నారు.

తా. ఆ చందనమును చూచి దానిని ఎన్నడును స్పృశించరాదు. భయంకరమైన ఆ వనమును రోహితులు అను గంధర్వులు రక్షించుచున్నారు.

మూ. తత్ర గన్ధర్వపతయుః పఞ్చ సూర్యసమప్రభాుః, 43
శైలూషో గ్రామణీుః శిక్షుః శుకో బభ్రుస్తథైవ చ,
రవిసోమాగ్నివపుషాం విశాపుః పుణ్యకర్మణామ్. 44

ప్ర. అ. తత్ర=అక్కడ, శైలూషుః=శైలూషుడు, గ్రామణీుః= గ్రామణి, శిక్షుః= శిక్షుడు, శుకుః =శుకుడు, తథైవ=మరియు, బభ్రుుః=బభ్రువు అను,

సూర్యసమప్రభాః= సూర్యునితో సమానమైన కాంతి గల, పఞ్చ=ఐదుగురు, గన్ధర్వపతయః=గంధర్వరాజులు, ఉందురు. రవిసోమాగ్నివపుషామ్=సూర్యచంద్రాగ్నుల వంటి దేహములు గల, పుణ్యకర్మణామ్= పుణ్యకర్మ కలవారికి, నివాసః=నివాసము.

తా. ఆ ఋషభపర్వతముమీద సూర్యునితో సమానమైన కాంతి గల శైలూషుడు, గ్రామణి, శిక్షుడు, శుకుడు, బభ్రువు అను ఐదుగురు గంధర్వరాజులు నివసించుచుందురు. అది సూర్యచంద్రఅగ్నులతో సమానమైన దేహములు గల పుణ్యాత్ములకు నివాసస్థానము. 43,44

మూ. అన్తే పృథివ్యా దుర్ధర్షాస్తతః స్వర్గజితః స్థితాః,
తతః పరం వ వః సేవ్యః పితృలోకః సుదారుణః. 45

ప్ర. అ. తతః=అటుపిమ్మట, పృథివ్యాః=భూమియొక్క, అన్తే=అంతమునందు, దుర్ధర్షాః=ఎదిరింప శక్యము గాని, స్వర్గజితః=స్వర్గమును జయించిన వారు, స్థితాః= ఉన్నారు. తతః పరమ్=దాని కవతల, సుదారుణః=చాల భయంకరమైన, పితృలోకః= పితృలోకము, వః=మీకు, సేవ్యః=సేవింపదగినది, న=కాదు.

తా. దాని తరువాత భూమి చివరిభాగమునందు స్వర్గమును సంపాదించిన పుణ్యాత్ము లుందురు. దాని తరువాత వచ్చు భయంకరమైన పితృలోకమునకు మీరు వెళ్లగూడదు. 45

మూ. రాజధానీ యమస్యైషా కష్టేన తమసా వృతా,
ఏతావదేవ యుష్మాభిర్వీరవానరపుఙ్గవాః, 46
శక్యం విచేతుం గన్తుం వా వాతో గతిమతాం గతిః.

ప్ర. అ. వీరవానరపుఙ్గవాః=వీరులైన వానరశ్రేష్ఠులారా! ఏషా=ఈ, యమస్య రాజధానీ =యముని పట్టణము, కష్టేన=కష్టమైన, తమసా=చీకటిచేత, ఆవృతా= కప్పబడియున్నది. యుష్మాభిః=మీచేత, ఏతావదేవ=ఇంతవరకు మాత్రమే, విచేతుమ్= వెదకుటకు గాని, గన్తుం వా=వెళ్లుటకు గాని, శక్యమ్=శక్యము. అతః=అటుపైన, గతిమతామ్=ప్రాణులకు, గతిః=గతి, న=లేదు.

తా. వీరులైన ఓ వానరశ్రేష్ఠులారా! ఆ యముని రాజధాని భయంకరమైన చీకటిచేత ఆవరింపబడియుండును. మీరు అంతవరకే వెళ్లుటకు గాని, వెదకుటకు గాని శక్య మగును. ప్రాణు లెవ్వరు అది దాటి వెళ్లజాలరు.

మూ. సర్వ మేతత్సమాలోక్య యచ్చాన్యదపి దృశ్యతే, 47
గతిం విదిత్వా వైదేహ్యాః సంనివర్తితుమర్హథ.

ప్ర. అ. ఏతత్=దీనిని, సర్వమ్=అంతను, అన్యత్=ఇతరమైన, యచ్చ=ఏది, దృశ్యతే=చూడబడునో, దానిని, సమాలోక్య=వెదకి, వైదేహ్యాః=సీతయొక్క, గతిమ్= గతిని, విదిత్వా=తెలిపికొని, సంనివర్తితుమ్=మరలి వచ్చుటకు, అర్హథ=తగి ఉన్నారు.

తా. ఈ అన్ని ప్రదేశములను ఇంకను అక్కడ కనబడిన ఇతర ప్రదేశములను వెదకి సీత జాడను తెలుసుకొని తిరిగి రండు. 47

మూ. యశ్చ మాపాన్నివృత్తోఽగ్రే దృష్టా సీతేతి వక్ష్యతి, 48
మత్తుల్యవిభవో భోగైః సుఖం స విహరిష్యతి.

ప్ర. అ. యః=ఎవడు, మాసాత్=మాపముకంటె, అగ్రే=ముందుగా, నివృత్తః= మరలి వచ్చినవాడై, సీతా=సీత, దృష్టా=చూడబడినది, ఇతి=అని, వక్ష్యతి=చెప్పగలడో, సః= అతడు, మత్తుల్యవిభవః=నాతో సమానమైన వైభవము కలవాడై, భోగైః=భోగములతో, సుఖమ్ =సుఖముగా, విహరిష్యతి=విహరించగలడు.

తా. మాపము లోపుగా వచ్చి సీత కనబడిన దని చెప్పువాడు వాతో సమానమైన వైభవము పొంది సుఖముగా భోగములు అనుభవించగలడు. 48

మూ. తతః ప్రియతరో వాస్తి మమ ప్రాణాద్విశేషతః, 49
కృతాపరాధో బహుశో మమ బన్ధుర్భవిష్యతి.

ప్ర. అ. తతః=వానికంటే, ప్రియతరః=ఎక్కువ ప్రియమైనవాడు, నాస్తి లేడు. మమ= నాయొక్క, ప్రాణాత్=ప్రాణములకంటె, విశేషతః=అధికముగా, (ప్రియుడు). బహుశః=అనేక పర్యాయములు, కృతాపరాధః=చేయబడిన అపరాధములు కలవాడు కూడ, మమ=నాకు, బన్ధుః =బంధువు, భవిష్యతి=కాగలడు.

తా. నాకు వానికంటె ఎక్కువ ఇష్టమైనవాడు ఉండడు. నా ప్రాణములకంటె కూడ ఎక్కువ ఇష్టు డగును. అనేకపర్యాయములు అపరాధములు చేసినవాడు కూడ నాకు బంధు వగును. 49

మూ. అమితబలపరాక్రమా భవన్తో
విపులగుణేషు కులేషు చ ప్రసూతాః,
మనుజపతిసుతాం యథా లభధ్వం
తదధిగుణం పురుషార్థమారభధ్వమ్. 50

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కింధాకాణ్డే
ఏకచత్వారింశః సర్గః.

ప్ర. అ. భవన్తః=మీరు, అమితబలపరాక్రమాః=అమితమైన బలము పరాక్రమము గలవారు. విపులగుణేషు=అధికమైన గుణములు గల, కులేషు=కుల ములందు, ప్రసూతాః= పుట్టినారు. మనుజపతిసుతామ్= మహారాజు కుమార్తెయైన సీతను, యథా=ఎట్లు, లభధ్వమ్=పొందెదరో, తదధిగుణమ్= దానికి తగిన, పురుషార్థమ్=పురుషప్రయత్నమును, ఆరభధ్వమ్=ప్రారంభించండి.

తా. మీరు ఉత్తమగుణములు గల కులములలో పుట్టినవారు. అమితమైన

బలపరాక్రమములు కలవారు. సీతాదేవి లభించు విధముగా తగిన పురుష ప్రయత్నమును ప్రారంభించుడు. 50

"బాలానందిని" యను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో నలుబది ఒకటవ సర్గ సమాప్తము.

అథ ద్విచత్వారింశః సర్గః

(సుగ్రీవుడు, సుషేణుడు మొదలగువారిని పశ్చిమదిక్కునకు పంపుట)

మూ. అథ ప్రస్థాప్య స హరీన్ సుగ్రీవో దక్షిణాం దిశమ్,
అబ్రవీన్మేఘసజ్కాశం సుషేణం నామ వానరమ్. 1

ప్ర. అ. సుగ్రీవః=సుగ్రీవుడు, హరీన్=వానరులను, దక్షిణాం దిశమ్=దక్షిణదిక్కును గూర్చి , ప్రస్థాప్య=పంపి, అథ=అటుపిమ్మట, మేఘసజ్కాశమ్=మేఘముతో సమానుడైన, సుషేణం నామ=సుషేణుడనే పేరు గల, వానరమ్=వానరుని గూర్చి, అబ్రవీత్= పలికెను.

తా. ఆ వానరులను దక్షిణదిక్కునకు పంపించిన పిమ్మట సుగ్రీవుడు మేఘముతో సమానుడైన సుషేణునితో పలికెను. 1

మూ. తారాయాః పితరం రాజా శ్వశురం భీమవిక్రమమ్,
అబ్రవీత్ప్రాఞ్జలిర్వాక్యమభిగమ్య ప్రణమ్య చ. 2

ప్ర. అ. రాజా=సుగ్రీవుడు, తారాయాః=తారయొక్క, పితరమ్=తండ్రి, శ్వశురమ్ =మామగారు అయిన, భీమవిక్రమమ్=భయంకరమైన పరాక్రమము గల ఆ సుషేణుని, అభిగమ్య =సమీపించి. ప్రాఞ్జలిః=కట్టబడిన దోసిలి గలవాడై, ప్రణమ్య చ=నమస్కరించి, వాక్యమ్= వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. సుగ్రీవుడు తారకు తండ్రి, తనకు మామగారు అయిన భయంకరమైన పరాక్రమము గల సుషేణుని దగ్గరకు వెళ్లి చేతులు జోడించి నమస్కరించి పలికెను. 2

మూ. మహర్షిపుత్రం మారీచమర్చిష్మన్తం మహాకపిమ్,
వృతం కపివరైః శూరైర్మహేన్ద్రసదృశద్యుతిమ్. 3
బుద్ధివిక్రమసమ్పన్నం వైనతేయసమద్యుతిమ్,
మరీచిపుత్రాన్మారీచానర్చిర్మాల్యాన్ మహాబలాన్, 4
ఋషిపుత్రాంశ్చ తాన్సర్వాన్ ప్రతీచీమాదిశద్దిశమ్.

ప్ర. అ. మహర్షిపుత్రమ్=మహర్షిపుత్రుడు, మారీచమ్=మరీచమహరి కుమారుడు, మహాకపిమ్=గొప్పవానరుడు, శూరైః=శూరులైన, కపివరైః=వానరశ్రేష్ఠులతో, వృతమ్ =కూడినవాడు, మహేన్ద్రసదృశద్యుతిమ్=మహేంద్రునితో సమానమైన కాంతి గలవాడు, బుద్ధివిక్రమసంపన్నమ్=బుద్ధిపరాక్రమములతో కూడినవాడు,

వైనతేయసమద్యుతిమ్=గరుత్మంతునితో సమానమైన కాంతి గలవాడు అయిన, అర్చిష్మన్తమ్=అర్చిష్మంతుని, మరీచిపుత్రాన్=మరీచి మహర్షి పుత్రులు, అర్చిర్మాల్యాన్=అర్చిర్మాల్యులనే పేరు గలవారు, మహాబలాన్=గొప్ప బలము గలవారు, ఋషిపుత్రాంశ్చ=ఋషిపుత్రులు అయిన, తాన్=ఆ, సర్వాన్=సమస్తమైన, మారీచాన్=మారీచులను, ప్రతీచీం దిశమ్=పశ్చిమదిక్కును గూర్చి, ఆదిశత్=పంపెను.

తా. మరీచిమహర్షి కుమారుడు, శూరులైన వానరశ్రేష్ఠులతో కూడినవాడు, మహేంద్రునితోను, గరుత్మంతునితోను సమానమైన కాంతి గలవాడు, బుద్ధి పరాక్రమములతో కూడినవాడు అయిన అర్చిష్మంతు డనే వానరుని మరీచి మహర్షి పుత్రులు, మహాబలశాలులు అయిన అర్చిమాల్యులను, ఆతని తమ్ములైన సమస్తవానరులను పశ్చిమదిక్కునకు పంపెను. 3-4

మూ. ద్వాభ్యాం శతసహస్రాభ్యాం కపీనాం కపిసత్తమాః, 5
సుషేణప్రముఖా యూయం వైదేహీం పరిమార్గథ.

ప్ర. అ. కపిసత్తమాః=ఓ! వానరశ్రేష్ఠులారా! యూయమ్=మీరు, సుషేణ ప్రముఖాః= సుషేణుడు నాయకుడుగా కలవారై, కపీనామ్=వానరుల యొక్క, ద్వాభ్యామ్=రెండు, శతసహస్రాభ్యామ్ =లక్షలతోగూడి, వైదేహీమ్=సీతను, పరిమార్గథ=వెదకుడు.

తా. ఓ! వానరశ్రేష్ఠులారా! మీరు రెండులక్షల వానరులతో కలసి వెళ్లి, సీతకొరకు వెదకుడు. సుషేణుడు మీకు నాయకుడుగా ఉండును. 5

మూ. సౌరాష్ట్రాన్ సహబాహ్లీకాంశ్చన్ద్రచిత్రాంస్తథైవ చ, 6
స్ఫీతాన్ జనపదాన్రమ్యాన్ విపులాని పురాణి చ,
పుంనాగగహనం కుక్షిం బకులోద్దాళకాకులమ్, 7
తథా కేతకఖణ్డాంశ్చ మార్గధ్వం హరిపుఙ్గవాః.

ప్ర. అ. హరిపుఙ్గవాః=వానరశ్రేష్ఠులారా! సౌరాష్ట్రాన్=సౌరాష్ట్ర దేశమును, తథైవ చ =మరియు, సహబాహ్లీకాన్=బాహ్లీకదేశముతో కూడిన, చన్ద్రచిత్రాన్ = చంద్రచిత్రదేశమును, స్ఫీతాన్=విశాలమైన, రమ్యాన్=సుందరమైన, జనపదాన్ =గ్రామములను, విపులాని=విశాలములైన, పురాణి చ=పట్టణములను, పుంనాగగహనమ్ =పుంనాగవనమును, బకులోద్దాలకాకులమ్=వకుళవృక్షములతోను, ఉద్దాలక వృక్షములతోను నిండిన, కుక్షిమ్=మధ్యప్రదేశమును, తథా=మరియు, కేతకఖణ్డాంశ్చ= కేతక వనములను, మార్గధ్వమ్=వెదకుడు.

తా. ఓ! వానరశ్రేష్ఠులారా! సౌరాష్ట్ర - బాహ్లీక - చంద్ర చిత్ర దేశములను, విశాలములు, సుందరములు అయిన గ్రామములను, విశాలములైన నగరములను, పున్నాగవనమును, వకుళవృక్షములతోను, ఉద్దాలకవృక్షములతోను

నిండిన మధ్యదేశమును, కేతకవనములను వెదకుడు. 6,7

మూ. ప్రత్యక్స్రోతోవహాశ్చైవ నద్యః శీతజలాః శివాః, 8
తాపసానామరణ్యాని కాన్తారగిరయశ్చ యే,
తత్ర స్థలీర్మరుప్రాయా అత్యుచ్చశిరాః శిలాః. 9
గిరిజాలావృతాం దుర్గాం మార్గిత్వా పశ్చిమాం దిశమ్,
తతః పశ్చిమమాగమ్య సముద్రం ద్రష్టుమర్హథ. 10
తిమినక్రాకులజలం గత్వా ద్రక్ష్యథ వానరాః.

ప్ర. అ. వానరాః= ఓ! వానరులారా! ప్రత్యక్స్రోతోవహాః=పశ్చిమముగా ప్రవహించు, శీతజలాః =చల్లని జలము గల, శివాఃపుణ్యమైన, నద్యశ్చైవ=నదులు, తాపసానామ్= మహర్షులయొక్క, అరణ్యాని=అరణ్యములు, యే=ఏ, కాన్తారగిర యశ్చ=అరణ్యములలోని పర్వతములు ఉన్నవో, వాటిని, తత్ర=అక్కడ, మరుప్రాయాః =అధికముగా మరువులు గల, స్థలీఃభూములను, అత్యుచ్చశిరాఃచాలా ఎత్తైన చల్లని, శిలాఃశిలలను, గిరిజాలావృతామ్=పర్వతసముదాయములచేత ఆవరింపబడి యున్న, దుర్గామ్= ప్రవేశింప శక్యము కాని, పశ్చిమాం దిశమ్=పశ్చిమది క్కును, మార్గిత్వా=వెదకి, తతఃఅటుపిమ్మట, పశ్చిమం సముద్రమ్=పశ్చిమ సముద్రమును, ఆగమ్య=చేరి, ద్రష్టుమ్= చూచుటకు, అర్హథ=తగి యున్నారు. గత్వా=వెళ్లి, తిమినక్రాకులజలమ్=తిములతోను, మొసళ్లతోను వ్యాకులమైన జలము గల సముద్రమును, ద్రక్ష్యథ=చూడగలరు.

తా. వానరులారా! చల్లని మంగళకరమైన జలముతో పశ్చిమదిశగా ప్రవహించు నదులను, మునుల ఆశ్రమములను, అరణ్యములలోని పర్వతములను, అక్కడ ఉన్న మరుభూములను, చాల ఎత్తుగా చల్లగా ఉన్న శిలలను, పర్వతసముదాయముచే ఆవృతమై ఉన్న ప్రవేశించుటకు కష్టమైన పశ్చిమదిక్కును వెదకి తిములతోను, మొసళ్లతోను నిండియున్న పశ్చిమసముద్రమునకు వెళ్లుడు.

మూ. తతః కేతకఖణ్డేషు తమాలగహనేషు చ, 11
కపయో విహరిష్యన్తి వారికేళవనేషు చ.

ప్ర. అ. తతఃఅటుపిమ్మట, కపయఃవానరులు, కేతకఖణ్డేషు= మొగ లిచెట్లగుంపులయందు, తమాలగహనేషు చ=తమాలవనములందు, వారికేళవనేషు చ=కొబ్బరి తోటలలోను, విహరిష్యన్తి=విహరించగలరు.

తా. పిమ్మట మీరు మొగలితోపులలోను, తమాలవనములలోను, కొబ్బరితోటలలోను విహరింపుడు. 11

మూ. తత్ర సీతాం చ మార్గధ్వం నిలయం రావణస్య చ, 12
వేలాతలనివిష్టేషు పర్వతేషు వనేషు చ,
మురచీపత్తనం చైవ రమ్యం చైవ జటాపురమ్. 13

అవన్తీమఙ్గలేపాం చ తథా చాలక్షితం వనమ్,
రాష్ట్రాని చ విశాలాని పత్తనాని తతస్తతః. 14

ప్ర. అ. తత్ర=అక్కడ, వేలాతలనివిష్టేషు=సముద్రతీరమునందున్న, పర్వతేషు= పర్వతములయందు, వనేషు చ=వనములయందు, సీతాం చ=సీతను, రావణస్య=రావణునియొక్క, నిలయం చ=స్థానమును, మార్గధ్వమ్=వెదకుడు. మురచీపత్తనం చైవ=మురచీపత్తనమును, రమ్యమ్=సుందరమైన, జటాపురం చైవ=జటాపురమును, అవన్తీమ్=అవంతిని, అఙ్గలేపాం చ=అంగలేపను, తథా=మరియు, అలక్షితమ్=అలక్షిత మను, వనమ్=వనమును, తతస్తతః=అక్కడక్కడ ఉన్న, రాష్ట్రాని చ=రాష్ట్రములను, విశాలాని=విశాలములైన, పత్తనాని=పట్టణములను వెదకుడు.

తా. అక్కడ సముద్రతీరమునందున్న పర్వతములయందు, వనములయందు, రమ్యమైన మురచీపత్తన - జటాపుర - అవంతీ - అంగలేపాపురములలోను, అలక్షితవనములోను, అక్కడ విశాలములైన రాష్ట్రములలోను, పట్టణములలోను సీతను, రావణుని స్థానమును వెదకుడు. 12-14

మూ. సిన్ధుసాగరయోశ్చైవ సఙ్గమే తత్ర పర్వతః,
మహాన్ సోమగిరిర్నామ శతశృఙ్గో మహాద్రుమః. 15

ప్ర. అ. సిన్ధుసాగరయోః=సింధునదీసముద్రములయొక్క, సఙ్గమే=సంగమమునందు, తత్ర=అక్కడ, సోమగిరిర్నామ=సోమగిరి అను పేరు గల, శతశృఙ్గః=వంద శిఖరములు గల, మహాద్రుమః=పెద్ద చెట్లు గల, మహాన్ పర్వతః=పెద్ద పర్వతము,(ఉన్నది).

తా. అక్కడ సింధుసాగరముల సంగమస్థానమునందు నూరు శిఖరములు గల మహావృక్షములతో నిండిన సోమగిరి అను ఒక పెద్ద పర్వత మున్నది.15

మూ. తత్ర ప్రస్థేషు రమ్యేషు సింహాః పక్షగమాః స్థితాః,
తిమిమత్స్యగజాంశ్చైవ వీడావ్యారోపయన్తి తే. 16

ప్ర. అ. తత్ర=అక్కడ, రమ్యేషు=సుందరములైన, ప్రస్థేషు=చరియలయందు, పక్షగమాః=రెక్కలతో ఎగురు, సింహాః=సింహములు, స్థితాః=ఉన్నవి. తే=అవి, తిమిమత్స్యగజాంశ్చైవ=తిములను, మత్స్యములను, గజములను, వీడాని=తమగూళ్లను, ఆరోపయన్తి=పొందించుచున్నవి.

తా. అక్కడ రమ్యములైన చరియలమీద రెక్కలతో ఎగురు సింహములుండును. అవి తిములను, మత్స్యములను, గజములను పట్టి తమ గూళ్లకు చేర్చుచుండును. 16

మూ. తాని నీడాని సింహానాం గిరిశృఙ్గగతాశ్చ యే,
దృప్తాస్తృప్తాశ్చ మాతఙ్గాస్తోయదస్వననిస్వనాః, 17
విచరన్తి విశాలేఽస్మింస్తోయపూర్ణే సమన్తతః

ప్ర. అ. గిరిశృఙ్గగతాః=పర్వతశిఖరములయందున్న, తోయదస్వనని స్వనాః=మేఘధ్వని వంటి ధ్వని గల, దృప్తాః=గర్వించినవి, తృప్తాశ్చ=తృప్తిచెందినవి అయిన, యే=ఏ, మాతఙ్గాః= ఏనుగులు కలవో అవి, సమన్తతః=నలువైపుల, తోయపూర్ణే=నీటితో నిండిన, అస్మిన్=ఈ, విశాలే=విశాలమైనప్రదేశమునందు, తాని=ఆ, సింహానామ్=సింహములయొక్క, నీడాని=నివాసస్థానములను,(స్థానముల సమీపమునందు) విచరన్తి=సంచరించుచుండును.

తా. నలువైపుల నీటితో నిండిన ఈ విశాలప్రదేశములో ఉన్న సింహ ముల నివాసస్థానముల దగ్గర పర్వతశిఖరములందు నివసించునవి, ఉరుముల వంటి ఘీంకారములు గలవి, తృప్తిచెంది గర్వించి ఉన్నవి అయిన ఏనుగులు సంచరించుచుండును. 17

మూ. తత్ర శృఙ్గం దివస్పర్శం కాఞ్చనం చిత్రపాదపమ్, 18
సర్వమాశు విచేతవ్యం కపిభిః కామరూపిభిః.

ప్ర. అ. తత్ర= అక్కడ, దివస్పర్శమ్ = ఆకాశమును స్పృశించునది, చిత్రపాదపమ్ =చిత్రమైన వృక్షములు గలది, కాఞ్చనమ్ = బంగారము వికారము అయిన, శృఙ్గమ్ = శిఖరము, సర్వమ్ =అంతయు, కామరూపిభిః = స్వేచ్ఛారూపము గల, కపిభిః = వానరులచేత, ఆశు =శీఘ్రముగా, విచేతవ్యమ్ =వెదకతగినది.

తా. కామరూపులైన వానరులు ఆకాశమును స్పృశించుచున్న చిత్రమైన వృక్షములు గల దాని బంగారు శిఖరమును అంతను శీఘ్రముగా వెదకవలెను.18

మూ. కోటిం తత్ర సముద్రే తు కాఞ్చనీం శతయోజనామ్, 19
దుర్దర్షాం పారియాత్రస్య గత్వా ద్రక్ష్యథ వానరాః.

ప్ర. అ. వానరాః= వానరులారా! తత్ర = అచటికి , గత్వా = వెళ్లి, సముద్రే తు =సముద్రమునందు , పారియాత్రస్య = పారియాత్ర పర్వతముయొక్క, శతయోజనామ్ = నూరుయోజనములు గల, కాఞ్చనీమ్ = బంగారు వికారమైన, దుర్దర్షామ్ = చూచుటకు శక్యము గాని, కోటిమ్ =అగ్రభాగమును, ద్రక్ష్యథ = చూడగలరు.

తా. వానరులారా! మీరు అచటికి వెళ్లి సముద్రములో ఉన్న పారియాత్ర పర్వతముయొక్క, నూరు యోజనముల బంగారు అగ్రభాగమును చూడగలరు. అది మిరిమిట్లు గొల్పుచు చూచుటకు కష్టముగా నుండును. 19

మూ. కోట్యస్తత్ర చతుర్వింశద్గన్ధర్వాణాం తపస్వినామ్, 20
వసన్త్యగ్నినికాశానాం ఘోరాణాం కామరూపిణామ్.

ప్ర. అ. తత్ర = అక్కడ, తపస్వినామ్ = తపశ్శాలులు, అగ్నినికాశానామ్ = అగ్నితో సమానులు; ఘోరాణామ్ = భయంకరులు, కామరూపిణామ్ = స్వేచ్ఛారూపవంతులు అయిన, గన్ధర్వాణామ్ = గంధర్వులయొక్క, చతుర్వింశత్ = ఇరువదినాలుగు, కోట్యః =కోటులు, నివసన్తి = నివసించుచున్నారు.

తా. ఆ పారియాత్రపర్వతశిఖరమునందు, అగ్నితో సమానులు, భయంకరులు, స్వేచ్ఛారూపము గలవారు, తపశ్శాలులు అయిన ఇరువదినాలుగు కోట్ల గంధర్వులు నివసించుచున్నారు. 20

మూ. పావకార్చిఃప్రతీకాశాః సమవేతాః సమన్తతః, 21
నాత్యాసాదయితవ్యాస్తే వానరైర్భీమవిక్రమైః.

ప్ర. అ. సమన్తతః = నలువైపుల, సమవేతాః = కలసియున్న, పావకార్చిః ప్రతీకాశాః= అగ్నిజ్వాలలతో సమానులైన, తే = వారు, భీమవిక్రమైః = భయంకరమైన పరాక్రమము గల, వానరైః = వానరులచేత, నాత్యాసాదయితవ్యాః = సమీపింప దగినవారు కారు.

తా. నలు మూలల వ్యాపించి ఉన్న అగ్నిజ్వాలలతో సమానులైన వారి దగ్గరకు భయంకరమైన పరాక్రమము గలవారైనను మీరు ఎవ్వరూ వెళ్లకూడదు.21

మూ. నాదేయం చ ఫలం తస్మాద్దేశాత్కిఞ్చిత్ప్లవఙ్గమైః, 22
దురాసదా హి తే వీరాః సత్త్వవన్తో మహాబలాః,
ఫలమూలాని తే తత్ర రక్షన్తే భీమవిక్రమాః. 23

ప్ర. అ. తస్మాత్ దేశాత్=ఆ ప్రదేశమునుండి, ప్లవఙ్గమైః=వానరులచేత, ఫలమ్= ఫలము, కిఞ్చిత్=ఏదియు, నాదేయమ్=గ్రహింపదగినది కాదు. సత్త్వ వన్తః=బుద్ధిబలము కలవారు, మహాబలాః=గొప్ప బలము కలవారు అయిన, తే వీరాః=ఆ వీరులు, దురాసదాః హి=ఎదిరింప శక్యము గానివారు కదా! భీమవిక్రమాః=భయంకరమైన పరాక్రమము గల, తే=వారు, తత్ర=అక్కడ, ఫలమూలాని=ఫలములను, మూలములను, రక్షన్తే=రక్షించుచున్నారు.

తా. వానరు లెవ్వరు ఆ ప్రదేశమునందు ఏ ఫలములను గ్రహించకూడదు. మహాబలవంతులైన ఆ వీరులు ఎదిరింప శక్యము గానివారు. భయంకరమైన పరాక్రమము గలవారు. అక్కడ ఉన్న ఫలములను రక్షించుచుందురు. 22,23

మూ. తత్ర యత్నశ్చ కర్తవ్యో మార్గితవ్యా చ జానకీ,
న హి తేభ్యో భయం కిఞ్చిత్కపిత్వమనువర్తతామ్. 24

ప్ర. అ. తత్ర=అక్కడ, యత్నశ్చ=ప్రయత్నము, కర్తవ్యః=చేయదగినది. జానకీ= జానకి, మార్గితవ్యా చ=వెదకతగినది. కపిత్వమ్=వానరత్వమును, అనువర్తతామ్= అనుసరించువారికి, తేభ్యః=వారివలన, భయమ్=భయము, కిఞ్చిత్=కొంచెము కూడ, న హి=లేదుకదా.

తా. అక్కడ మీరు ప్రయత్నపూర్వకముగా సీతను వెదకవలెను. వానరులుగా ప్రవర్తించువారికి అక్కడ గంధర్వులనుండి ఏ మాత్రము భయము లేదు. 24

మూ. తత్ర వైదూర్యవర్ణాభో వజ్రసంస్థానసంస్థితః,
వానాద్రుమలతాకీర్ణో వజ్రో నామ మహాగిరిః. 25
శ్రీమాన్ సముదితస్తత్ర యోజనానాం శతం సమమ్,
గుహాస్తత్ర విచేతవ్యాః ప్రయత్నేన ప్లవఙ్గమాః. 26

ప్ర. అ. ప్లవఙ్గమాః=వానరులారా! తత్ర=అక్కడ, వైదూర్యవర్ణాభః=వైదూర్యమణుల వంటి వర్ణము కాంతి గల, వజ్రసంస్థానసంస్థితః=వజ్రముయొక్క ఆకారముతో ఉన్న, నానాద్రుమలతాకీర్ణః=అనేకవిధములైన వృక్షములతోను,లత లతోను వ్యాప్తమైన,శ్రీమాన్=శోభ గల, వజ్రో నామ=వజ్ర మను పేరుగల, మహాగిరిః=మహాపర్వతము,తత్ర=అక్కడ, యోజనానాం శతమ్=నూరుయోజనములు, సమమ్=సమానముగా, సముదితః=ఎత్తైనది. తత్ర=దానియందు, గుహాః=గుహలు, ప్రయత్నేన=ప్రయత్నముచేత, విచేతవ్యాః= అన్వేషింపదగినవి.

తా. ఓ! వానరులారా! అక్కడ వైదూర్యమణివంటి కాంతి గల వజ్రము ఆకారములో నున్న నూరు యోజనముల ఎత్తు గల, వజ్ర మను, శోభాయుక్తమైన మహాపర్వత మున్నది. అది అనేకవిధములైన వృక్షములతోను, లతలతోను నిండి ఉండును. దాని గుహలను ప్రయత్నపూర్వకముగా అన్వేషించవలెను. 25,26

మూ. చతుర్భాగే సముద్రస్య చక్రవాన్నామ పర్వతః,
తత్ర చక్రం సహస్రారం నిర్మితం విశ్వకర్మణా. 27

ప్ర. అ. సముద్రస్య=సముద్రముయొక్క, చతుర్భాగే=నాలుగవ భాగము నందు, చక్రవాన్ నామ=చక్రవంత మను పేరు గల, పర్వతః=పర్వత మున్నది. తత్ర=దానిమీద, విశ్వకర్మణా=విశ్వకర్మచేత, సహస్రారమ్=వేయి అంచులు గల, చక్రమ్=చక్రము, నిర్మితమ్=నిర్మించబడినది.

తా. సముద్రము నాల్గవ వంతు భాగములో చక్రవంత మను పర్వత మున్నది. దానిమీద విశ్వకర్మ వేయి అంచులు గల చక్రమును నిర్మించెను. 27

మూ. తత్ర పఞ్చజనం హత్వా హయగ్రీవం చ దానవమ్,
ఆజహార తతశ్చక్రం శఙ్ఖం చ పురుషోత్తమః. 28

ప్ర. అ. తత్ర=అక్కడ, పురుషోత్తమః=విష్ణువు, హయగ్రీవమ్=హయగ్రీవు

డను, దానవమ్=దానవుని, హత్వా=చంపి, తతః=వానినుండి, చక్రమ్=చక్రమును, పఞ్చజనమ్=పఞ్చజనుని చంపి, శఙ్ఖం చ=శంఖమును, ఆజహార=గ్రహించెను.

తా. అక్కడ శ్రీమహావిష్ణువు ఆ చక్రమును రక్షించుచున్న హయగ్రీవుడు అను దానవుని చంపి వానినుండి చక్రమును, పంచజనుని చంపి వానినుండి శంఖమును గ్రహించెను. 28

మూ. తత్ర పానుషు రమ్యేషు విశాలాసు గుహాసు చ,
రావణః పహ వైదేహ్యా మార్గితవ్యస్తతస్తతః. 29

ప్ర. అ. తత్ర=అక్కడ, రమ్యేషు=రమ్యములైన, పానుషు=చరియలయందు, విశాలాసు=విశాలములైన, గుహాసు చ=గుహలలోను, రావణః=రావణుడు, వైదేహ్యా పహా=సీతతో కూడ, తతస్తతః=అక్కడక్కడ, మార్గితవ్యః=వెదకతగినవాడు.

తా. అక్కడ అందమైన చరియలయందు, విశాలములైన గుహలయందు, అన్ని ప్రదేశములయందు, రావణుణ్ణి సీతను వెదకుడు. 29

మూ. యోజనాని చతుష్షష్టిర్వరాహో నామ పర్వతః,
సువర్ణశృఙ్గైః సమహావగాధే వరుణాలయే. 30

ప్ర. అ. అగాధే=చాల లోతైన, వరుణాలయే=సముద్రమునందు, చతుష్షష్టిః=అరువదినాలుగు, యోజనాని=యోజనములు, సువర్ణశృఙ్గైః=బంగారు శిఖరములు గల, వరాహో నామ= వరాహ మను పేరు గల, పర్వతః=పర్వత మున్నది.

తా. చాల లోతైన సముద్రములో అరువదినాలుగు యోజనముల దూరము వ్యాపించి బంగారు శిఖరములు గల వరాహ మను పర్వత మున్నది. 30

మూ. తత్ర ప్రాగ్జ్యోతిషం నామ జాతరూపమయం పురమ్,
తస్మిన్వసతి దుష్టాత్మా వరకో నామ దానవః. 31

ప్ర. అ. తత్ర=అక్కడ, ప్రాగ్జ్యోతిషం నామ=ప్రాగ్జ్యోతిష మను, జాత రూపమయమ్= బంగారువికారమైన, పురమ్=పట్టణమున్నది. తస్మిన్=దానియందు, దుష్టాత్మా= దుష్టాత్ముడైన, నరకో నామ=నరకు డను పేరు గల, దానవః=దానవుడు, వసతి= నివసించుచున్నాడు.

తా. అక్కడ ప్రాగ్జ్యోతిష మను బంగారు పట్టణ మున్నది. ఆ పట్టణములో నరకు డను దుష్టబుద్ధి గల దానవుడు నివసించుచున్నాడు. 31

మూ. తత్ర పానుషు రమ్యేషు విశాలాసు గుహాసు చ,
రావణః పహ వైదేహ్యా మార్గితవ్యస్తతస్తతః. 32

ప్ర. అ. చూ. 29వ శ్లోకం.

మూ. తమతిక్రమ్య శైలేన్ద్రం కాఞ్చనాన్తరనిర్ఝరమ్,
పర్వతః పర్వసావర్ణో ధారాప్రస్రవణాయుతః. 33

ప్ర. అ. తమ్=ఆ, కాఞ్చనాన్తరనిర్ఝరమ్=బంగారు లోపలి గుహలు గల, తం శైలేన్ద్రమ్= ఆ వరాహ పర్వతమును, అతిక్రమ్య=దాటి, ధారాప్రస్రవణాయుతః=జలధారలతోను, సెలయెళ్లతోను కూడిన, పర్వసావర్ణః=పర్వసావర్ణ మను, పర్వతః=పర్వత మున్నది.

తా. బంగారు గుహామధ్యప్రదేశములు గల ఆ వరాహపర్వతమును దాటిన పిమ్మట జలపాతములతోను, సెలయేళ్లతోను నిండిన పర్వసావర్ణ మను పర్వత మున్నది. 33

మూ. తం గజాశ్చ వరాహాశ్చ సింహా వ్యాఘ్రాశ్చ పర్వతః,
అభిగర్జన్తి పతతం తేన శబ్దేన దర్పితాః. 34

ప్ర. అ. పర్వతః=నలు వైపుల, గజాశ్చ=ఏనుగులు, వరాహాశ్చ=వరాహములు, సింహాః=సింహములు, వ్యాఘ్రాశ్చ=వ్యాఘ్రములు, తేన=ఆ, శబ్దేన=ప్రతిధ్వనిచేత,దర్పితాః=గర్వించినవై, తమ్=ఆ పర్వతమును, పతతమ్=ఎల్లప్పుడు, అభిగర్జన్తి=అభిముఖముగా గర్జించుచుండును.

తా. గజములు, వరాహములు, సింహములు, పెద్దపులులు, ఆ పర్వత మునకు అభిముఖముగా నలువైపులా నిలిచి ప్రతిధ్వనిచేత గర్వించినవై ఎల్లప్పుడు గర్జించుచుండును. 34

మూ. యస్మిన్హరిహయః శ్రీమాన్మహేన్ద్రః పాకశాసనః,
అభిషిక్తః సురైర్ రాజా మేఘో నామ స పర్వతః. 35

ప్ర. అ. హరిహయః=ఆకుపచ్చని గుఱ్ఱములు గల, శ్రీమాన్=ఐశ్వర్యసంపన్నుడైన, పాకశాసనః=పాకాసురుని చంపిన, మహేన్ద్రః=మహేంద్రుడు, యస్మిన్=ఏ పర్వతము మీద, సురైః=దేవతలచేత, రాజా=రాజుగా, అభిషిక్తః=అభిషేకించబడినాడో, సః=అట్టి, మేఘో నామ=మేఘు మను పేరు గల, పర్వతః=పర్వతమున్నది.

తా. అక్కడ మేఘు మను పర్వతమున్నది. దానిపైననే ఆకుపచ్చని గుఱ్ఱములు గలవాడు, శ్రీమంతుడు, పాకాసురుని సంహరించినవాడు, అయిన మహేంద్రునకు దేవతలు రాజ్యాభిషేకము చేసిరి. 35

మూ. తమతిక్రమ్య శైలేన్ద్రం మహేన్ద్రపరిపాలితమ్,
షష్టిం గిరిసహస్రాణి కాఞ్చనాని గమిష్యథ. 36
తరుణాదిత్యవర్ణాని భ్రాజమానాని సర్వతః,
జాతరూపమయైర్వృక్షైః శోభితాని సుపుష్పితైః. 37

ప్ర. అ. మహేన్ద్రపరిపాలితమ్=మహేంద్రునిచేత పాలింపబడిన, తమ్=ఆ, శైలేన్ద్రమ్= పర్వతమును, అతిక్రమ్య=దాటి, తరుణాదిత్యవర్ణాని=బాలసూర్యుని వంటి కాంతి గలవి, పర్వతాః=నలువైపుల, భ్రాజమానాని=ప్రకాశించుచున్నవి, సుపుష్పితైః=బాగా పుష్పించిన, జాతరూపమయైః=బంగారు వికారమైన, వృక్షైః=వృక్షములచేత, శోభితాని=ప్రకాశింపచేయబడినవి, కాఞ్చనాని=బంగారువికారమైన, షష్టిమ్=అరువది, గిరిసహస్రాణి=పర్వతముల సహస్రములను గూర్చి, గమిష్యథ=వెళ్లగలరు.

తా. మీరు మహేంద్రుడు పాలించుచున్న ఆ మేఘపర్వతము దాటి అరువదివేల బంగారు పర్వతములకు వెళ్లుడు. అన్ని వైపుల ఆ పర్వతములు బాలసూర్యుని వంటి కాంతితో ప్రకాశించుచుండును. బాగుగా పుష్పించిన బంగారు వృక్షములతో శోభించుచుండును. 36,37

మూ. తేషాం మధ్యే స్థితో రాజా మేరురుత్తమపర్వతః,
ఆదిత్యేన ప్రసన్నేన శైలో దత్తవరః పురా. 38

ప్ర. అ. తేషామ్ = ఆ పర్వతముల యొక్క, మధ్యే = మధ్యయందు, రాజా = రాజైన, మేరుః =మేరువు అను, ఉత్తమపర్వతః = శ్రేష్ఠమైన పర్వతము, స్థితః = ఉన్నది. పురా = పూర్వమునందు, శైలః = ఆ పర్వతము, ప్రసన్నేన = ప్రసన్నుడైన, ఆదిత్యేన = సూర్యునిచేత, దత్తవరః =ఇవ్వబడిన వరములు గలది.

తా. ఆ పర్వతముల మధ్య పర్వతరాజైన మేరుపర్వత మను ఉత్తమమైన పర్వత మున్నది. పూర్వము సూర్యుడు ప్రసన్నుడై ఆ పర్వతమునకు వరమును ఇచ్చెను. 38

మూ. తేనైవముక్తః శైలేన్ద్రః సర్వ ఏవ త్వదాశ్రయాః,
మత్ప్రసాదాద్భవిష్యన్తి దివా రాత్రౌ చ కాఞ్చనాః. 39
త్వయి యే చాపి వత్స్యన్తి దేవగన్ధర్వదానవాః,
తే భవిష్యన్తి రక్తాశ్చ ప్రభయా కాఞ్చనప్రభాః. 40

ప్ర. అ. శైలేన్ద్రః = ఆ పర్వతరాజు, తేన = ఆ సూర్యునిచేత, ఏవమ్ =ఇట్లు, ఉక్తః =పలుకబడెను. త్వదాశ్రయాః =నీవు ఆశ్రయముగా గల, సర్వే ఏవ = అందరు, దివా = పగలు, రాత్రౌ చ=రాత్రియందు, మత్ప్రసాదాత్ = నా అనుగ్రహమువలన, కాఞ్చనాః = బంగారు వికారమైనవి, భవిష్యన్తి = కాగలవు. యే =ఏ, దేవగన్ధర్వదానవాః = దేవతలు, గంధర్వులు, దానవులు, త్వయి = నీపై, వత్స్యన్తి =నివసించగలరో, తే చాపి = వారు కూడ, ప్రభయా= కాంతిచేత, రక్తాశ్చ = ఎఱ్ఱనివారుగాను, కాఞ్చనప్రభాః =బంగారు కాంతి గలవారుగాను, భవిష్యన్తి = కాగలరు.

తా. సూర్యుడు మేరు పర్వతముతో ఇట్లు చెప్పెను. "నీమీద ఉన్న ప్రతి వస్తువు నా అనుగ్రహమువలన రాత్రింబవళ్లు బంగారు వర్ణము గలది

అగును. నీపై నివసించు దేవగంధర్వదానవుల వర్ణము ఎఱ్ఱగాను, బంగారము వర్ణము వలెను ఉండును." 39,40

మూ. విశ్వే దేవాశ్చ వసవో మరుతశ్చ దివౌకసః,
ఆగత్య పశ్చిమాం సన్ధ్యాం మేరుముత్తమపర్వతమ్. 41
ఆదిత్యముపతిష్ఠన్తి తైశ్చ సూర్యోఽభిపూజితః,
అదృశ్యః సర్వభూతానామస్తం గచ్ఛతి పర్వతమ్. 42

ప్ర. అ. విశ్వేదేవాశ్చ = విశ్వేదేవతలు, వసవః =వసువులు, మరుతశ్చ = మరుత్తులు, దివౌకసః = ఇతరదేవతలు, పశ్చిమాం సన్ధ్యామ్ = పశ్చిమ సంధ్యాకాలమునందు, ఉత్తమపర్వతమ్ = ఉత్తమపర్వతమైన, మేరుమ్ = ఆ మేరువును, ఆగత్య = చేరి, ఆదిత్యమ్ = సూర్యుని, ఉపతిష్ఠన్తి = సేవింతురు. సూర్యః = సూర్యుడు, తైః = వారిచేత, అభిపూజితః = పూజింపబడినవాడై , సర్వభూతానామ్= సమస్తప్రాణులకు, అదృశ్యః= కనబడనివాడై, అస్తం పర్వతమ్ = అస్తాద్రినిగూర్చి, గచ్ఛతి =వెళ్లును.

తా. విశ్వేదేవతలు, అష్టవస్తువులు, సప్తమరుత్తులు, ఇతరదేవతలు, పశ్చిమసంధ్యాసమయమునందు ఉత్తమపర్వతమైన ఆ మేరువును చేరి సూర్యుని సేవింతురు. సూర్యుడు వారిచేత పూజింపబడి సకలప్రాణులకు కనబడకుండు నట్లు అస్తాద్రికి వెళ్లును. 41,42

మూ. యోజనానాం సహస్రాణి దశ తాని దివాకరః,
ముహూర్తార్ధేన తం శీఘ్రమభియాతి శిలోచ్చయమ్. 43

ప్ర. అ. దివాకరః = సూర్యుడు, ముహూర్తార్ధేన = అర్ధముహూర్త కాలములో, యోజనానామ్ = యోజనములయొక్క, తాని = ఆ, దశసహస్రాణి = పదివేలు, శిలోచ్చయమ్ =ఆ పర్వతమునుగూర్చి, శీఘ్రమ్ = శీఘ్రముగా, అభియాతి =వెళ్లును.

తా. సూర్యుడు ఆ మేరువునుండి పదివేలయోజనముల దూరములో ఉన్న ఆ అస్తాద్రిని అర్ధముహూర్తకాలములో శీఘ్రముగా చేరును. 43

మూ. శృఙ్గే తస్య మహద్దివ్యం భవనం సూర్యసన్నిభమ్,
ప్రాసాదగణసంబాధం విహితం విశ్వకర్మణా. 44

ప్ర. అ. తస్య = ఆ అస్తాద్రియొక్క, శృఙ్గే = శిఖరమునందు, ప్రాసాదగణసంబాధమ్ = మేడల సముదాయముల చేత ఇరుకుగా ఉన్న, సూర్యసన్నిభమ్ = సూర్యునితో సమానమైన, మహత్ = గొప్పదైన, దివ్యమ్ = శ్రేష్ఠమైన, భవనమ్ = భవనము, విశ్వకర్మణా = విశ్వకర్మచేత, విహితమ్ = నిర్మింపబడినది.

తా. విశ్వకర్మ దాని శిఖరము మీద సూర్యుని వలె ప్రకాశించుచున్న దివ్యమైన మహాభవనమును నిర్మించెను. అది ప్రాసాదముల సముదాయములతో నిండి యుండును. 44

మూ. శోభితం తరుభిశ్చిత్రైర్నానాపక్షిసమాకులైః,
నికేతం పాశహస్తస్య వరుణస్య మహాత్మనః. 45

ప్ర. అ. చిత్రైః =చిత్రములైన, నానాపక్షిసమాకులైః = అనేక పక్షులతో వ్యాకులముగా నున్న, తరుభిః = వృక్షములచేత, శోభితమ్ = ప్రకాశింపచేయబడిన, మహాత్మనః = మహాత్ముడైన , పాశహస్తస్య = పాశము హస్తమునందు గల, వరుణస్య =వరుణునియొక్క, నికేతమ్ = నివాసము.

తా. అనేకవిధములైన పక్షులతో నిండిన విచిత్రములైన వృక్షములతో ప్రకాశించుచున్న ఆ దివ్యభవనము పాశము హస్తమునందు గల మహాత్ముడైన వరుణుని నివాసము. 45

మూ. అన్తరా మేరుమస్తం చ తాలో దశశిరా మహాన్,
జాతరూపమయః శ్రీమాన్భ్రాజతే చిత్రవేదికః. 46

ప్ర. అ. మేరుమ్ = మేరుపర్వతమునకు, అస్తం చ = అస్తాద్రికి , అన్తరా = మధ్య, దశశిరాః = పది తలలు కలది, జాతరూపమయః = బంగారు వికారము, శ్రీమాన్ = శోభాయుక్తము, చిత్రవేదికః = చిత్రమైన వేదికలు గలది, అయిన, మహాన్ = గొప్ప, తాలః = తాళవృక్షము, భ్రాజతే = ప్రకాశించుచున్నది.

తా. ఆ మేరుఅస్తాద్రుల మధ్య పది తలలు గల పెద్ద బంగారు తాటి చెట్టు ఉన్నది. దాని చుట్టూ ఉన్న వేదిక చిత్రముగా నుండును. 46

మూ. తేషు సర్వేషు దుర్గేషు సరస్సు చ సరిత్సు చ,
రావణః సహ వైదేహ్యా మార్గితవ్యస్తత స్తతః. 47

ప్ర. అ. సర్వేషు = సమస్తమైన, తేషు దుర్గేషు = ఆ దుర్గములయందు, సరస్సు చ = సరస్సులయందు, సరిత్సు చ = నదులయందు, తతస్తతః = ఆ యా ప్రదేశములందు, వైదేహ్యా సహ = సీతతో కూడ, రావణః = రావణుడు, మార్గితవ్యః = వెదకతగినవాడు.

తా. మీరు ఆ అన్ని దుర్గములలోను, సరస్సులలోను, నదులలోను, ఆ యా స్థలములలో రావణుని కోసము సీతకోసము వెదకుడు. 47

మూ. యత్ర తిష్ఠతి ధర్మజ్ఞస్తపసా స్వేన భావితః,
మేరుసావర్ణిరిత్యేవ ఖ్యాతో వై బ్రహ్మణా సమః. 48

ప్ర. అ. ధర్మజ్ఞః = ధర్మమును తెలిసినవాడు, స్వేన = తనసంబంధమైన, తపసా = తపస్సుచేత, భావితః= పవిత్రము చేయబడినవాడు, బ్రహ్మణా = బ్రహ్మతో, సమః = సమానుడు, మేరుసావర్ణిః ఇత్యేవ = మేరుసావర్ణి అని, ఖ్యాతః = ప్రసిద్ధుడైన మహర్షి, యత్ర =ఎచట, తిష్ఠతి = ఉన్నాడో.

తా. ఆ ప్రాంతమునందు ధర్మమును తెలిసినవాడు, తపస్సుచేత పవిత్రమైనవాడు, బ్రహ్మదేవునితో సమానుడు అయిన, మేరుసావర్ణి నివసించుచున్నాడు.

మూ. ప్రష్టవ్యో మేరుసావర్ణిర్మహర్షిః సూర్యసన్నిభః,
ప్రణమ్య శిరసా భూమౌ ప్రవృత్తిం మైథిలీం ప్రతి. 49

ప్ర. అ. సూర్యసన్నిభః = సూర్యునితో సమానుడైన, మహర్షిః = మహర్షియైన, మేరుసావర్ణిః = మేరుసావర్ణి, శిరసా = శిరస్సుతో, భూమౌ = భూమిపై బడి, ప్రణమ్య = నమస్కరించి, మైథిలీం ప్రతి = సీతను గూర్చి , ప్రవృత్తిమ్ =వార్తను, ప్రష్టవ్యః = అడగదగినవాడు.

తా. మీరు సూర్యునితో సమానుడైన ఆ మేరుసావర్ణిమహర్షికి సాష్టాంగప్రణామము చేసి సీతను గూర్చిన వార్తను ప్రశ్నించుడు. 49

మూ. ఏతావజ్జీవలోకస్య భాస్కరో రజనీక్షయే,
కృత్వా వితిమిరం సర్వమస్తం గచ్ఛతి పర్వతమ్. 50

ప్ర. అ. భాస్కరః=సూర్యుడు, జీవలోకస్య=ప్రాణిలోకమునకు, ఏతావత్=ఇంతవరకు, సర్వమ్=సమస్తప్రదేశమును, రజనీక్షయే=పగటియందు, వితిమిరమ్=చీకటి లేనిదానినిగా, కృత్వా=చేసి, అస్తం పర్వతమ్=అస్తాద్రిని, గచ్ఛతి=చేరును.

తా. సూర్యుడు పగటిభాగమునందు ఇంతవరకు ఉన్న ప్రదేశమునందు ప్రాణులకు చీకటి లేకుండునట్లు చేసి అస్తాద్రిని చేరును. 50

మూ. ఏతావద్వానరైః శక్యం గన్తుం వానరపుఙ్గవాః,
అభాస్కరమమర్యాదం న జానీమస్తతః పరమ్. 51

ప్ర. అ. తా. చూ. 40వ సర్గలో 68వ శ్లోకము.

మూ. అవగమ్య తు వైదేహీం నిలయం రావణస్య చ,
అస్తం పర్వతమాసాద్య పూర్ణే మాసే నివర్తత. 52

ప్ర. అ. వైదేహీమ్=సీతను, రావణస్య=రావణునియొక్క, నిలయం చ=స్థానమును, అవగమ్య=తెలుసుకొని, అస్తం పర్వతమ్=అస్తాద్రిని, ఆసాద్య=సమీపించి, మాసే= మాసము, పూర్ణే=నిండిన దగుచుండగా, నివర్తత=తిరిగిరండి.

తా. సీతను, రావణుని నివాసమును గూర్చి తెలుసుకొని అస్తాద్రివరకు

వెళ్లి మాసము నిండగానే తిరిగి రండి. 52

మూ. ఊర్ధ్వం మాసాన్న వస్తవ్యం వసన్వధ్యో భవేన్మమ,
సహైవ శూరో యుష్మాభిః శ్వశురో మే గమిష్యతి. 53

ప్ర. అ. మాసాత్=మాసముకంటె, ఊర్ధ్వమ్=పైన, న వస్తవ్యమ్=నివసించ కూడదు. వసన్=నివసించువాడు, మమ=నాకు, వధ్యఃవధ్యుడు, భవేత్=అగును. యుష్మాభిః సహైవ=మీతో కూడ, మే=నాయొక్క, శూరఃశూరుడైన, శ్వశురఃమామగారు, గమిష్యతి=వెళ్లగలడు.

తా. మాసము దాటి ఉండకూడదు. అట్లున్నవానికి మరణదండము విధింపబడును. శూరుడైన మా మామగారు మీతో వచ్చును. 53

మూ. శ్రోతవ్యం సర్వమేతస్య భవద్భిర్దిష్టకారిభిః,
గురురేష మహాబాహుః శ్వశురో మే మహాబలః. 54

ప్ర. అ. దిష్టకారిభిఃఆజ్ఞాపించబడినదానిని చేయు, భవద్భిఃమీచేత, ఏతస్యఇతనియొక్క, సర్వమ్=సమస్తము, శ్రోతవ్యమ్=వినదగినది. మహాబాహుఃగొప్ప బాహువులు గల, మహాబలఃగొప్ప బలము గల, ఏషఃఇతడు, మే=నాకు, శ్వశురఃమామగారు, గురుఃపూజ్యుడు.

తా. మీరు ఇతడు చెప్పిన దంతా విని ఇతని ఆజ్ఞ ప్రకారము చేయవలయును. మహాబాహువు, మహాబలశాలి యైన ఈ సుషేణుడు నాకు మామ అగుటచే పూజ్యుడు. 54

మూ. భవన్తశ్చాపి విక్రాన్తాః ప్రమాణం సర్వ ఏవ హి,
ప్రమాణమేనం సంస్థాప్య పశ్యధ్వం పశ్చిమాం దిశమ్. 55

ప్ర. అ. విక్రాన్తాఃపరాక్రమవంతులైన, సర్వేసమస్తమైన, భవన్తశ్చాపిమీరు కూడ, ప్రమాణమ్ ఏవ హి=ప్రమాణమే కదా! ఏనమ్=ఇతనిని, ప్రమాణమ్=ప్రమాణముగా, సంస్థాప్య=ఉంచుకొని, పశ్చిమాం దిశమ్= పశ్చిమదిక్కును, పశ్యధ్వమ్=చూడండి.

తా. పరాక్రమవంతులైన మీరందరు కూడ కార్యవ్యవస్థలో సమర్థులే. అయినను ఈ సుషేణుని వ్యవస్థాపకునిగా ఉంచుకొని, పశ్చిమదిక్కు వెదకుడు.

మూ. దృష్టాయాం తు నరేన్ద్రస్య పత్న్యామమితతేజసః,
కృతకృత్యా భవిష్యామః కృతస్య ప్రతికర్మణా. 56

ప్ర. అ. అమితతేజసఃఅమితమైన తేజస్సు గల, నరేన్ద్రస్యరామునియొక్క, పత్న్యామ్=భార్య, దృష్టాయామ్=చూడబడినదగుచుండగా, కృతస్య=చేయబడినదానికి, ప్రతికర్మణా= తిరిగి చేయుటచేత, కృతకృత్యాఃకృతకృత్యులము, భవిష్యామఃకాగ

లము.

తా. అమితమైన తేజస్సు గల ఈ రాముని భార్యను చూడగలిగినచో ఆతడు చేసిన ఉపకారమునకు ప్రత్యుపకారము చేసి, కృతకృత్యులము కాగలము.

మూ. అతోఽన్యదపి యత్కార్యం కార్యస్యాస్య హితం భవేత్,
సమ్ప్రధార్య భవద్భిశ్చ దేశకాలార్థసంహితమ్. 57

ప్ర. అ. అస్య=ఈ, కార్యస్య=కార్యమునకు, అతః=దీనికంటె, అన్యదపి=అన్యమైన, యత్=ఏది, హితమ్=లాభకరము, భవేత్=అగునో, దేశకాలార్థసంహితమ్=దేశమునకు, కాలమునకు, ప్రయోజనమునకు, అనుకూలమైన అది, భవద్భిః=మీచేత, సమ్ప్రధార్య= నిశ్చయించి, కార్యమ్=చేయదగినది.

తా. నేను చెప్పినది కాక ఈ కార్యమునకు లాభకరమైన ఇతరమైన దేదైనా ఉన్నచో దేశకాలప్రయోజనముల కనుగుణముగా మీరే నిర్ణయించి ఆ కార్యమును చేయుడు. 57

మూ. తతః సుషేణప్రముఖాః ప్లవఙ్గమాః
సుగ్రీవవాక్యం నిపుణం నిశమ్య,
ఆమన్త్ర్య సర్వే ప్లవగాధిపం తే
జగ్ముర్దిశం తాం వరుణాభిగుప్తామ్. 58

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కింధాకాణ్డే
ద్విచత్వారింశః సర్గః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సుషేణప్రముఖాః=సుషేణుడు మొదలైన, తే ప్లవఙ్గమాః= ఆ వానరులు, సుగ్రీవవాక్యమ్=సుగ్రీవుని మాటను, నిపుణమ్=నేర్పుగా, నిశమ్య=విని, సర్వే=వారందరు, ప్లవగాధిపమ్= సుగ్రీవుని, ఆమన్త్ర్య=అనుజ్ఞ గైకొని, వరుణాభిగుప్తామ్ = వరుణునిచేత రక్షించబడిన, తాం దిశమ్=ఆ దిక్కును గూర్చి, జగ్ముః=వెళ్లిరి.

తా. పిమ్మట సుషేణుడు మొదలైన ఆ వానరు లందరు సుగ్రీవుని మాటలు శ్రద్ధతో విని ఆతని అనుజ్ఞ గైకొని పశ్చిమ దిక్కునకు వెళ్లిరి. 58

"బాలానందిని" యను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో
నలుబదిరెండవ సర్గ సమాప్తము.

అథ త్రిచత్వారింశః సర్గః

[సుగ్రీవుడు సీతాన్వేషణముకొరకు శతబలుడు మొదలగు వానరులను ఉత్తరదిక్కునకు పంపుట].

మూ. తతః సన్దిశ్య సుగ్రీవః శ్వశురం పశ్చిమాం దిశమ్,
వీరం శతబలం నామ వానరం వానరేశ్వరః. 1

ప్ర. అ. వానరేశ్వరః=వానరరాజైన, సుగ్రీవః=సుగ్రీవుడు, శ్వశురమ్=మామగారిని, పశ్చిమాం దిశమ్=పశ్చిమదిక్కును గూర్చి, సన్దిశ్య=పంపి, తతః=అటుపిమ్మట, శతబలం నామ=శతబలుడను పేరు గల, వీరమ్=వీరుడైన, వానరమ్=వానరుని గూర్చి (పలికెను.).

తా. వానరరాజైన సుగ్రీవుడు మామగారైన సుషేణుని పశ్చిమదిక్కునకు పంపి వీరుడైన శతబలుడను వానరునితో పలికెను. 1

మూ. ఉవాచ రాజా సర్వజ్ఞః సర్వవానరసత్తమః,
వాక్యమాత్మహితం చైవ రామస్య చ హితం తదా. 2

ప్ర. అ. రాజా=రాజు, సర్వజ్ఞః=అన్నియు తెలిసినవాడు, సర్వవానరసత్తమః=సమస్తవానరులలో శ్రేష్ఠుడు అయిన సుగ్రీవుడు, తదా=అపుడు, ఆత్మహితం చైవ=తనకు హితము, రామస్య చ=రామునకు కూడ, హితమ్=హితము అయిన, వాక్యమ్= వాక్యమును, ఉవాచ=పలికెను.

తా. అప్పుడు సకలవానరులలో శ్రేష్ఠుడైన, అన్నియు తెలిసిన సుగ్రీవుడు తనకు, రామునకు కూడ హితకరమైన వాక్యమును పలికెను. 2

మూ. వృతః శతసహస్రేణ త్వద్విధానాం వనౌకసామ్,
వైవస్వతసుతైః సార్ధం ప్రతిష్ఠస్వ స్వమన్త్రిభిః. 3

ప్ర. అ. త్వద్విధానామ్=నీవంటి, వనౌకసామ్=వానరులయొక్క, శతసహస్రేణ=నూరు సహస్రములతో, వృతః=కూడినవాడవై, స్వమన్త్రిభిః=నీ మంత్రులైన, వైవస్వతసుతైః సార్ధమ్= యముని కుమారులతో కూడ, ప్రతిష్ఠస్వ=బయలుదేరుము.

తా. నీ వంటి లక్షమంది వానరులతోను, . యముని పుత్రులైన నీ మంత్రులతోను, కలిసి బయలుదేరుము. 3

మూ. దిశాముదీచీం విక్రాన్త హిమశైలావతంసికామ్,
సర్వతః పరిమార్గధ్వం రామపత్నీం యశస్వినీమ్. 4

ప్ర. అ. విక్రాన్త!=ఓ! పరాక్రమవంతుడా! హిమశైలావతంసికామ్=హిమవత్పర్వతము శిరోభూషణముగా గల, ఉదీచీం దిశమ్=ఉత్తరపుదిక్కును, యశస్వినీమ్=కీర్తిమంతురాలైన, రామపత్నీమ్=సీతను, సర్వతః=అంతటను, పరిమార్గధ్వమ్=వెదకుడు.

తా. ఓ! పరాక్రమవంతుడా! మీరు హిమవత్పర్వతము శిరోభూషణముగా గల ఉత్తరపు దిక్కుకు వెళ్లి అక్కడ అంతటను కీర్తిమంతురాలైన సీతను వెదకుడు.

మూ. అస్మిన్కార్యే వినిర్వృత్తే కృతే దాశరథేః ప్రియే,
ఋణాన్ముక్తా భవిష్యామః కృతార్థార్థవిదాంవర. 5

ప్ర. అ. అర్థవిదాం వర=కార్యవేత్తలలో శ్రేష్ఠుడా! అస్మిన్=ఈ, కార్యే=కార్యము, వినిర్వృత్తే=జరిగిన దగుచుండగా, దాశరథేః=రామునకు, ప్రియే=ప్రియము, కృతే= చేయబడినదగుచుండగా, ఋణాత్=ఋణమునుండి, ముక్తాః=ముక్తులమై, కృతార్థాః= కృతార్థులము, భవిష్యామః=కాగలము.

తా. కార్యములు తెలిసిన వారిలో శ్రేష్ఠుడా! ఈ కార్యము సాధించి రామునకు ప్రియమును చేసినచో మేము ఋణవిముక్తులమై కృతార్థులము కాగలము.

మూ. కృతం హి ప్రియమస్మాకం రాఘవేణ మహాత్మనా,
తస్య చేత్ప్రతికారోఽస్తి సఫలం జీవితం భవేత్. 6

ప్ర. అ. మహాత్మనా=మహాత్ముడైన, రాఘవేణ=రామునిచేత, అస్మాకమ్=మాకు, ప్రియమ్=ప్రియము, కృతం హి=చేయబడినది కదా? తస్య=దానికి, ప్రతికారః= ప్రత్యుపకారము, అస్తి చేత్=ఉన్నట్లైతే, జీవితమ్=జీవితము, సఫలమ్=సఫలము, భవేత్=అగును.

తా. మహాత్ముడైన రాముడు మాకు ఉపకారము చేసి యున్నాడు. దానికి ప్రత్యుపకారము చేసినచో మా జీవితము సఫలమగును. 6

మూ. అర్థినః కార్యనిర్వృత్తిమకర్తురపి యశ్చరేత్,
తస్య స్యాత్సఫలం జన్మ కిం పునః పూర్వకారిణః. 7

ప్ర. అ. యః=ఎవడు, అకర్తురపి=ఉపకారము చేయనివాడైనను, అర్థినః= కార్యార్థియొక్క, కార్యనిర్వృత్తిమ్=కార్యసమాప్తిని, చరేత్=చేయునో, తస్య=వాని యొక్క, జన్మ=జన్మ, సఫలం స్యాత్=సఫలమగును. పూర్వకారిణః=ముందు ఉపకారము చేసినవానికి చేసినచో, కిం పునః=చెప్పనేల.

తా. తనకు ఉపకారము చేయనివాడైనను ఎవరైన కార్యమును కోరి వచ్చినపుడు ఆతని కార్యమును పూర్తి చేసినవాని జన్మ సఫల మగును. ముందు ఉపకారము చేసినవాని కార్యమును చేసినపుడు చెప్పవలెనా? 7

మూ. ఏతాం బుద్ధిం సమాస్థాయ దృశ్యతే జానకీ యథా,
తథా భవద్భిః కర్తవ్యమస్మత్ప్రియహితైషిభిః. 8

ప్ర. అ. ఏతామ్= ఈ, బుద్ధిమ్ = బుద్ధిని, సమాస్థాయ = అవలంబించి, అస్మత్ప్రియహితైషిభిః = మాయొక్క హితమును ప్రియమును కోరుచున్న, భవద్భిః =మీచేత, జానకీ=జానకి, యథా = ఎట్లు, దృశ్యతే = చూడబడునో, తథా = అట్లు , కర్తవ్యమ్ = చేయదగినది.

తా. మా ప్రియమును, హితమును కోరు మీరు ఈ ఆలోచనతో సీతను వెదకుటకు ప్రయత్నము చేయుడు. 8

మూ. అయం హి సర్వభూతానాం మాన్యస్తు నరసత్తమః,
అస్మాసు చ గతః ప్రీతిం రామః పరపురంజయః. 9

ప్ర. అ. అయమ్=ఈ , నరసత్తమః = నరులలో శ్రేష్ఠుడు, పరపురంజయః = శత్రుపురములను జయించువాడు అయిన, రామః = రాముడు, సర్వభూతానామ్ = సకలభూతములకు, మాన్యః = పూజింపదగినవాడు. అస్మాసు = మాయందు, ప్రీతిమ్ = స్నేహమును, గతః = పొందినాడు.

తా. నరులలో శ్రేష్ఠుడు, శత్రుపురములను జయించువాడు అయిన ఈ రాముడు అందరికి పూజనీయుడు. మా విషయమున స్నేహభావముతో ఉన్నవాడు. 9

మూ. ఇమాని వనదుర్గాణి నద్యః శైలాన్తరాణి చ,
భవన్తః పరిమార్గన్తు బుద్ధివిక్రమసమ్పదా. 10

ప్ర. అ. భవన్తః=మీరు, బుద్ధివిక్రమసమ్పదా=బుద్ధిపరాక్రమములయొక్క సంపదతో, ఇమాని=ఈ, వనదుర్గాణి=వనదుర్గములను, నద్యః=నదులను, శైలాన్తరాణి చ= పర్వతమధ్యభాగములను, పరిమార్గన్తు=అన్వేషించెదరుగాక!

తా. బుద్ధిపరాక్రమముల సంపద గల మీరు ఈ వనదుర్గములలోను, నదులలోను, పర్వతమధ్యములలోను అన్వేషించుడు. 10

మూ. తత్ర మ్లేచ్ఛాన్ పులిన్దాంశ్చ శూరసేనాంస్తథైవ చ,
ప్రస్థలాన్ భరతాంశ్చైవ కురూంశ్చ సహ మద్రకైః. 11
కామ్బోజయవనాంశ్చైవ శకానాం పత్తనాని చ,
బాహ్లీకాన్ హృషికాంశ్చైవ పౌరవానథ టఙ్కణాన్. 12
చీనాన్ పరమచీనాంశ్చ వీహారాంశ్చ పునః పునః,
అన్వీక్ష్య వరదాంశ్చైవ హిమవన్తం విచిన్వథ. 13

ప్ర. అ. తత్ర=అక్కడ, మ్లేచ్ఛాన్=మ్లేచ్ఛదేశమును, పులిందాంశ్చ=పులిం

దదేశమును, తథైవ చ=మరియు, శూరసేనాన్=శూరసేనదేశమును, ప్రస్థలాన్=ప్రస్థలదేశమును, భరతాంశ్చైవ=భరతదేశమును, మద్రకైః సహ=మద్రకదేశముతో, కురూంశ్చ=కురుదేశమును, కాంబోజయవనాంశ్చైవ=కాంబోజ - యవన దేశములను, శకానామ్=శకదేశముయొక్క, పత్తనాని చ=పట్టణములను, బాహ్లీకాన్=బాహ్లీకదేశమును, ఋషికాంశ్చైవ=ఋషికదేశమును, పౌరవాన్=పౌరవదేశమును, అథ=మరియు, టఙ్కణాన్=టంకణదేశమును, చీనాన్=చీనదేశమును, పరమచీనాంశ్చ=పరమచీనదేశమును, నీహారాంశ్చ=నీహారదేశమును, వరదాంశ్చైవ=వరదదేశమును, పునఃపునఃమాటి మాటికి, అన్వీక్ష్య=వెదకి, హిమవన్తమ్=హిమవత్పర్వతమును, విచిన్వథ=అన్వేషింపుడు.

తా. అక్కడ మ్లేచ్ఛ - పులింద - శూరసేన - ప్రస్థల - భరత - కురు - మద్రక - కాంబోజ - యవన - శక - బాహ్లీక - ఋషిక - పౌరవ - టంకణ - చీన - పరమచీన - నీహార - వరద దేశములలో బాగుగా వెదకి హిమవత్పర్వతమునందు కూడ సీతకై అన్వేషించుడు. 11 - 13

మూ. లోధ్రపద్మకఖణ్డేషు దేవదారువనేషు చ,
రావణః సహ వైదేహ్యా మార్గితవ్యస్తతస్తతః. 14

ప్ర. అ. లోధ్రపద్మకఖణ్డేషు=లోధ్రపద్మకవృక్షముల సముదాయములయందు, దేవదారువనేషు చ=దేవదారువనములయందు, రావణఃరావణుడు, తతస్తతఃఅక్కడక్కడ, వైదేహ్యా సహ=సీతతో కూడ, మార్గితవ్యఃవెదకతగినవాడు.

తా. లోధ్ర - పద్మక వృక్షముల సముదాయములయందు, దేవదారువనమునందు అన్ని ప్రదేశములలోను రావణునికొరకు, సీతకొరకు వెదకుడు. 14

మూ. తతః సోమాశ్రమం గత్వా దేవగన్ధర్వసేవితమ్,
కాలం నామ మహాసానుం పర్వతం తం గమిష్యథ. 15

ప్ర. అ. తతఃఅటుపిమ్మట, దేవగన్ధర్వసేవితమ్=దేవతలచేత గంధర్వులచేత సేవింపబడిన, సోమాశ్రమమ్=సోమాశ్రమమును గూర్చి, గత్వా=వెళ్లి, మహాసానుమ్=విశాలమైన చరియలు గల, కాలం నామ=కాల మను పేరు గల, తం పర్వతమ్=ఆ పర్వతమును గూర్చి, గమిష్యథ=వెళ్లగలరు.

తా. పిమ్మట దేవతలు, గంధర్వులు నివసించు సోమాశ్రమమునకు వెళ్లి అక్కడినుండి విశాలమైన చరియలు గల కాలపర్వతమునకు వెళ్లుడు. 15

మూ. మహత్సు తస్య శైలేషు పర్వతేషు గుహాసు చ,
విచిన్వత మహాభాగాం రామపత్నీమనిన్దితామ్. 16

ప్ర. అ. తస్యదానియొక్క, మహత్సుపెద్దవైన, శైలేషుశిలాసముదాయములయందు, పర్వతేషుపర్వతభాగములయందు, గుహాసు చ=గుహలయందు,

మహాభాగామ్=గొప్ప భాగ్యము కలది, అనిన్దితామ్=దోషములు లేనిది అయిన, రామపత్నీమ్=సీతను, విచిన్వత= వెదకుడు.

తా. ఆ నీలపర్వతమునకు సంబంధించిన శిలాసముదాయములపైన, పెద్ద పర్వతభాగములపైన, గుహలలోను మహాభాగ్యవంతురాలు, దోషములు లేనిది అయిన సీతను వెదకుడు. 16

మూ. తమతిక్రమ్య శైలేన్ద్రం హేమగర్భం మహాగిరిమ్,
తతః సుదర్శనం నామ పర్వతం గన్తుమర్హథ. 17

ప్ర. అ. హేమగర్భమ్=బంగారు గర్భము గలది, శైలేన్ద్రమ్=పర్వతశ్రేష్ఠము అయిన, తమ్=ఆ, మహాగిరిమ్=మహాపర్వతమును, అతిక్రమ్య=దాటి, తతః=అటు పిమ్మట, సుదర్శనం నామ=సుదర్శన మను పేరు గల, పర్వతమ్=పర్వతమును గూర్చి, గన్తుమ్= వెళ్లుటకు, అర్హథ=తగియున్నారు.

తా. పర్వతశ్రేష్ఠమైన బంగారముతో నిండిన ఆ కాలపర్వతమును దాటి సుదర్శనపర్వతమునకు వెళ్లుడు. 17

మూ. తతో దేవసఖో నామ పర్వతః పతగాలయః,
నానాపక్షిసమాకీర్ణో వివిధద్రుమభూషితః. 18

ప్ర. అ. తతః=అటుపిమ్మట, పతగాలయః=పక్షులకు నివాసము, నానాపక్షిసమాకీర్ణః= అనేకవిధములైన పక్షులతో వ్యాప్తము, వివిధద్రుమభూషితః=అనేకవిధములైన వృక్షములచేత అలంకరింపబడినది అయిన, దేవసఖో నామ=దేవసఖము అను పేరు గల, పర్వతః=పర్వతము ఉన్నది.

తా. ఆ సుదర్శనము తరువాత పక్షులకు నివాసమైన దేవసఖ మను పర్వతమున్నది. అనేకవృక్షములచేత అలంకరింపబడిన ఆ పర్వతమునందు అనేక విధములైన పక్షులు ఉండును. 18

మూ. తస్య కాననషణ్డేషు నిర్దరేషు గుహాసు చ,
రావణః సహ వైదేహ్యా మార్గితవ్యస్తతస్తతః. 19

ప్ర. అ. తస్య=దానియొక్క, కాననషణ్డేషు=వనసముదాయములయందు, నిర్దరేషు= లోయలయందు, గుహాసు చ=గుహలయందు, రావణః=రావణుడు, వైదేహ్యా సహ=సీతతో కూడ, తతస్తతః=అక్కడక్కడ, మార్గితవ్యః=వెదకతగినవాడు.

తా. ఆ పర్వతముపైన వనములందు, లోయలలోను, గుహలలోను, అన్ని స్థలములయందు రావణునికొరకు సీతకొరకు వెదకుడు. 19

మూ. తమతిక్రమ్య చాకాశం పర్వతః శతయోజనమ్,
అపర్వతనదీవృక్షం పర్వసత్త్వవివర్జితమ్. 20

ప్ర. అ. తమ్=దేవసఖపర్వతమును, అతిక్రమ్య=దాటి, అపర్వతనదీవృక్షమ్=పర్వతములు గాని, నదులు గాని, వృక్షములు గాని లేని, సర్వసత్త్వావివర్జితమ్=సకలప్రాణులతో శూన్యమైన, సర్వతః=నలు వైపుల, శతయోజనమ్=నూరు యోజనములు గల, ఆకాశమ్=ఆకాశమున్నది.

తా. ఆ దేవసఖపర్వతము దాటిన తరువాత, అంతటా వంద యోజనముల వైశాల్యము గల శూన్యప్రదేశ ముండును. అక్కడ పర్వతములు గాని, నదులుగాని, వృక్షములు గాని, ఏ ప్రాణులు గాని ఉండవు. 20

మూ. తత్తు శీఘ్రమతిక్రమ్య కాన్తారం రోమహర్షణమ్,
కైలాసం పాణ్డురం ప్రాప్య హృష్టా యూయం భవిష్యథ. 21

ప్ర. అ. కాన్తారమ్=భయంకరము, రోమహర్షణమ్=రోమాంచజనకము అయిన, తత్= దానిని, శీఘ్రమ్=శీఘ్రముగా, అతిక్రమ్య=దాటి, పాణ్డురమ్=తెల్లని, కైలాసమ్= కైలాసమును, ప్రాప్య=పొంది, యూయమ్=మీరు, హృష్టాః=సంతోషించినవారు, భవిష్యథ=కాగలరు.

తా. భయంకరమై, రోమాంచమును కల్గించు ఆ శూన్యదేశమును దాటి వెళ్లి తెల్లని కైలాసపర్వతమును చూడగానే మీకు ఆనందము కలుగును. 21

మూ. తత్ర పాణ్డురమేఘాభం జామ్బూనదపరిష్కృతమ్,
కుబేరభవనం రమ్యం నిర్మితం విశ్వకర్మణా. 22

ప్ర. అ. తత్ర=అక్కడ, విశ్వకర్మణా=విశ్వకర్మచేత, నిర్మితమ్=నిర్మింపబడిన, పాణ్డురమేఘాభమ్=తెల్లని మేఘము వంటి కాంతి గల, జామ్బూనదపరిష్కృతమ్=బంగారముచేత అలంకరించబడిన, రమ్యమ్=రమ్యమైన, కుబేరభవనమ్=కుబేరుని భవనమున్నది.

తా. అక్కడ విశ్వకర్మ నిర్మించిన రమ్యమైన కుబేరుని భవనమున్నది. తెల్లని మేఘము వలె ఎత్తుగా ఉండు ఆ భవనము బంగారముచే అలంకరించబడినది.22

మూ. విశాలా వలినీ యత్ర ప్రభూతకమలోత్పలా,
హంసకారణ్డవాకీర్ణా అప్సరోగణసేవితా. 23

ప్ర. అ. యత్ర=ఎక్కడ, ప్రభూతకమలోత్పలా=అధికమైన కమలములు, కలువలు గలది, హంసకారణ్డవాకీర్ణా=హంసలచేత, కారండవపక్షులచేత వ్యాప్తమైనది, అప్సరోగణసేవితా=అప్సరస్త్రీల సముదాయముచేత సేవించబడినది అయిన, విశాలా=విశాలమైన, నలినీ=పద్మసరస్సు ఉన్నదో?

తా. అక్కడ అధికమైన పద్మములు, కలువలు గల ఒక విశాలమైన పద్మసరస్సు ఉన్నది. హంసలతోను, కారండవపక్షులతోను నిండిన ఆ సరస్సును

అప్సరస్త్రీలు సేవించుచుందురు. 23

మూ. తత్ర వైశ్రవణో రాజా పర్వలోకనమస్కృతః,
ధనదో రమతే శ్రీమాన్ గుహ్యకైః సహ యక్షరాట్. 24

ప్ర. అ. తత్ర=ఆ పర్వతమునందు, వైశ్రవణః=విశ్రవణుని కుమారుడు, రాజా=రాజు, పర్వలోకనమస్కృతః=సమస్తలోకములచేత నమస్కరింపబడినవాడు, యక్షరాట్=యక్షుల రాజు అయిన, శ్రీమాన్=శ్రీమంతుడైన, ధనదః=కుబేరుడు, గుహ్యకైః సహ=యక్షులతో కూడ, రమతే=క్రీడించుచుండును.

తా. ఆ భవనములో విశ్రవణుని కుమారుడు సర్వలోకములచే నమస్కరింపబడు వాడు, యక్షుల రాజు, శ్రీమంతుడు అయిన కుబేరుడు యక్షులతో సంతోషముగా నివసించుచుండును. 24

మూ. తస్య చన్ద్రనికాశేషు పర్వతేషు గుహాసు చ,
రావణః సహ వైదేహ్యా మార్గితవ్యస్తతస్తతః. 25

ప్ర. అ. తస్య=ఆ కైలాసపర్వతముయొక్క, చన్ద్రనికాశేషు=చంద్రునితో సమానములైన, పర్వతేషు=సమీపపర్వతములయందు, గుహాసు చ=గుహలయందు, తతస్తతః=అక్కడక్కడ, వైదేహ్యా సహ=సీతతో కూడ, రావణః=రావణుడు, మార్గితవ్యః=వెదక తగినవాడు.

తా. ఆ కైలాసముదగ్గర ఉన్న చంద్రుని వంటి కాంతి గల పర్వతముల మీద, గుహలలోను, అన్ని ప్రదేశములలోను కూడ సీతను రావణుని వెదకుడు.

మూ. క్రౌఞ్చం తు గిరిమాసాద్య బిలం తస్య సుదుర్గమమ్,
అప్రమత్తైః ప్రవేష్టవ్యం దుష్ప్రవేశం హి తత్స్మృతమ్. 26

ప్ర. అ. క్రౌఞ్చం గిరిమ్=క్రౌంచపర్వతమును, ఆసాద్య=పొంది, సుదుర్గమమ్=ప్రవేశించుటకు చాల కష్టమైన, తస్య బిలమ్=దాని రంధ్రము, అప్రమత్తైః=ఏమరుపాటు లేని మీచేత, ప్రవేష్టవ్యమ్=ప్రవేశింప దగినది. తత్=అది, దుష్ప్రవేశమ్=ప్రవేశింప శక్యము గానిదిగా, స్మృతమ్ హి=చెప్పబడినది కదా?

తా. మీరు క్రౌంచపర్వతమును చేరి ప్రవేశించుటకు చాల కష్టమైన దాని రంధ్రములోనికి చాల జాగరూకతతో ప్రవేశించవలెను. అది ప్రవేశింప శక్యము గానిది అని అందరు చెప్పుదురు. 26

మూ. వసన్తి హి మహాత్మానస్తత్ర సూర్యసమప్రభాః,
దేవైరభ్యర్థితాః సమ్యగ్దేవరూపా మహర్షయః. 27

ప్ర. అ. తత్ర=ఆ కైలాసపర్వతమునందు, సూర్యసమప్రభాః=సూర్యునితో సమానమైన కాంతి గలవారు, దేవైః=దేవతలచేత, అభ్యర్థితాః=ప్రార్థింపబడినవారు,

దేవరూపాఃదేవస్వరూపులు, మహాత్మానఃమహాత్ములు అయిన, మహర్షయఃమహర్షులు, సమ్యక్=బాగుగా, వసన్తి హి=నివసించుచున్నారు.

తా. సూర్యునితో సమానమైన కాంతి గలవారు, దేవతాస్వరూపులు, మహాత్ములు అయిన మహర్షులు, దేవతలు ప్రార్థింపగా ఆ కైలాసపర్వతముమీద నివసించుచున్నారు. 27

మూ. క్రౌఞ్చస్య తు గుహాశ్చాన్యాఃసానూని శిఖరాణి చ,
దర్దరాశ్చ నితమ్బాశ్చ విచేత్తవ్యా స్తతస్తతఃం. 28
క్రౌఞ్చస్య శిఖరం చాపి నిరీక్ష్య చ తతస్తతఃం.

ప్ర. అ. క్రౌఞ్చస్య=క్రౌఞ్చపర్వతముయొక్క, శిఖరం చాపి=శిఖరమును కూడ, తతస్తతఃం అక్కడక్కడ, నిరీక్ష్య=చూచి, క్రౌఞ్చస్య=క్రౌంచపర్వతము యొక్క, అన్యాఃఇతరమైన, గుహాశ్చ=గుహలు, సానూని=చరియలు, శిఖరాణి చ=శిఖరములు, దర్దరాశ్చ= పర్వతరంధ్రములు, నితమ్బాశ్చ=పర్వతమధ్యప్రదేశములు, తతస్తతఃంఅంతటా, విచేతవ్యాఃం వెదకతగినవి.

తా. క్రౌంచపర్వతమునకు సంబంధించిన పెద్ద శిఖరమును, ఇతరమైన గుహలను, చరియలను, శిఖరములను, రంధ్రములను, మధ్యప్రదేశమును పూర్తిగా అన్వేషించవలెను. 28

మూ. అవృక్షం కామశైలం చ మానసం విహగాలయమ్ 29
న గతిస్తత్ర భూతానాం దేవానాం న చ రక్షసామ్.

ప్ర. అ. అవృక్షమ్ = వృక్షములు లేని, విహగాలయమ్ = పక్షులకు స్థానమైన, మానసమ్ =మానసమును, కామశైలమ్ = కోరికలను తీర్చు పర్వతమును, (వెదకవలెను). తత్ర = అక్కడ, భూతానామ్ = ప్రాణులకు, గతిఃం గమనము, న =లేదు. దేవానామ్ =దేవతలకు, రక్షసాం చ= రాక్షసులకు, న =లేదు.

తా. క్రౌంచపర్వతమునకు సంబంధించి మానస మను కోరికలను తీర్చు ఒక పర్వత మున్నది. దానిపై వృక్షము లుండవు. పక్షులు నివసించుచుండును. ప్రాణులు, దేవతలు, రాక్షసులు కూడ అక్కడికి వెళ్లజాలరు. 29

మూ. స చ సర్వైర్విచేతవ్యఃసానుప్రస్థభూధరఃం. 30
క్రౌఞ్చం గిరి మతిక్రమ్య మైనాకో నామ పర్వతఃం.

ప్ర. అ. ససానుప్రస్థభూధరఃం = చరియలు, ప్రాంతభూములు, పర్యంత పర్వతములు వీటితో కూడి, సఃం = ఆ క్రౌంచపర్వతము, సర్వైఃం = అందరిచే, విచేతవ్యఃం =వెదకదగినది. క్రౌఞ్చం గిరిమ్= క్రౌంచపర్వతమును, అతిక్రమ్య =దాటి, మైనాకో నామ =మైనాక మను పేరుగల, పర్వతఃం = పర్వతమున్నది.

తా. ఆ క్రౌంచ పర్వతమునకు సంబంధించిన చరియలను, ప్రాంతభూము లను, చిన్న పర్వతములను మీరందరు వెదకవలెను. క్రౌంచపర్వతమును దాటిన తరువాత మైనాకపర్వతము వచ్చును. 30

మూ. మయస్య భవనం తత్ర దానవస్య స్వయం కృతమ్. 31
మైనాకస్తు విచేతవ్యః సపానప్రస్థకన్దరః,
స్త్రీణామశ్వముఖానాం తు నికేతస్తత్ర తత్ర తు. 32

ప్ర. అ. తత్ర = దానిమీద, దానవస్య = దానవుడైన, మయస్య =మయునియొక్క, స్వయం కృతమ్ = స్వయముగా నిర్మింపబడిన, భవనమ్ = భవనమున్నది. పసానుప్రస్థకన్దరః =చరియలతోను, సమీపభూములతోను, గుహలతోను కూడిన, మైనాకః =మైనాకపర్వతము, విచేతవ్యః =వెదకతగినది. తత్ర తత్ర = అక్కడక్కడ, అశ్వముఖీనాం స్త్రీణామ్ = కింపురుషస్త్రీలయొక్క, నికేతః = స్థానము ఉన్నది.

తా. ఆ మైనాకపర్వతముమీద మయుడనే దానవుడు స్వయముగా నిర్మించుకొనిన భవన మున్నది. అక్కడక్కడ కింపురుషస్త్రీల నివాసము లున్నవి. ఆ మైనాకము చరియలను, సమీపభూములను, గుహలను వెదకవలెను. 31,32

మూ. తం దేశం సమతిక్రమ్య ఆశ్రమం సిద్ధసేవితమ్,
సిద్ధా వైఖానసాస్తత్ర వాలఖిల్యాశ్చ తాపసాః. 33

ప్ర. అ. తం దేశమ్=ఆ ప్రదేశమును, సమతిక్రమ్య=దాటి, సిద్ధసేవితమ్=సిద్ధులచేత సేవించబడిన, ఆశ్రమమ్=ఆశ్రమ మున్నది. తత్ర=అక్కడ, సిద్ధాః=సిద్ధులు, వైఖానసాః=వైఖానసులు, తాపసాః=మునులైన, వాలఖిల్యాశ్చ=వాలఖిల్యులు ఉందురు.

తా. ఆ ప్రదేశమును దాటిన పిమ్మట సిద్ధులు నివసించు ఆశ్రమము వచ్చును. దానియందు సిద్ధులు, వైఖానసులు, వాలఖిల్యులు నివసించుచుందురు.

మూ. వన్దితవ్యాస్తతః సిద్ధాస్తపసా వీతకల్మషాః,
ప్రష్టవ్యా చాపి సీతాయాః ప్రవృత్తిర్వినయాన్వితైః. 34

ప్ర. అ. తతః=అటుపిమ్మట, తపసా=తపస్సుచేత, వీతకల్మషాః=నశించిన పాపములు గల, సిద్ధాః=సిద్ధులు, వన్దితవ్యాః=నమస్కరించదగినవారు. వినయాన్వితైః=వినయముతో కూడిన మీచేత, సీతాయాః=సీతయొక్క, ప్రవృత్తిః=వార్త, ప్రష్టవ్యా చాపి=అడగదగినది.

తా. మీరు తపస్సుచేత పాపము లన్నీ నశించిన సిద్ధులకు నమస్కరించి సీత వృత్తాంతమును గూర్చి వారిని సవినయముగా ప్రశ్నించుడు. 34

మూ. హేమపుష్కరసంఛన్నం తత్ర వైఖానసం సరః,
తరుణాదిత్యసఙ్కాశైర్హంసైర్విచరితం శుభైః. 35

ప్ర. అ. తత్ర=అక్కడ, హేమపుష్కరసఞ్ఛన్నమ్=బంగారు పద్మములచేత కప్పబడిన, తరుణాదిత్యసఙ్కాశైః=లేతసూర్యునితో సమానమైన, శుభైఃసుందరమైన, హంసైః =హంసలచేత, విచరితమ్=సంచరించబడిన, వైఖానసమ్=వైఖానసులకు సంబంధించిన, సరఃసరస్సు ఉన్నది.

తా. అక్కడ వైఖానసులకు సంబంధించిన సరస్సు ఉన్నది. బంగారు పద్మములతో నిండిన ఆ సరస్సులో లేత సూర్యునివంటి కాంతి గల సుందరములైన హంసలు సంచరించుచుండును. 35

మూ. ఔపవాహ్యః కుబేరస్య సార్వభౌమ ఇతి స్మృతః,
గజః పర్యేతి తం దేశం సదా సహ కరేణుభిః. 36

ప్ర. అ. సార్వభౌమఃఇతి=సార్వభౌమము అని, స్మృతఃచెప్పబడిన, కుబేరస్యకుబేరునియొక్క, ఔపవాహ్యఃవాహనమైన, గజఃగజము, కరేణుభిఃసహఆడ ఏనుగులతో కూడ, సదాఎల్లప్పుడు, తం దేశమ్=ఆ ప్రదేశమును గూర్చి, పర్యేతివచ్చుచుండును.

తా. కుబేరుని వాహనమైన సార్వభౌమము అను పేరు గల గజము ఆడ ఏనుగులతో కలిసి నిత్యము ఆ ప్రదేశమునకు వచ్చుచుండును. 36

మూ. తత్పరః పమతిక్రమ్య వష్టచన్ద్రదివాకరమ్,
అనక్షత్రగణం వ్యోమ నిష్పయోదమనాదితమ్. 37

ప్ర. అ. తత్ పరఃఆ పరస్సును, పమతిక్రమ్యదాటి, వష్టచన్ద్రదివాకరమ్కనబడని చంద్రసూర్యులు కలది, అనక్షత్రగణమ్=నక్షత్రగణము లేనిది, నిష్పయోదమ్=మేఘములు లేనిది, అనాదితమ్=ధ్వని చేయించబడనిది అయిన, వ్యోమ=ఆకాశ ముండును.

తా. ఆ పరస్సు దాటిన తర్వాత చంద్రసూర్యులు గాని, నక్షత్రగణములు గాని, మేఘములు గాని, లేని ఎట్టి ధ్వనులు వినబడని ఆకాశము మాత్రము ఉండును. 37

మూ. గభస్తిభిరివార్కస్య స తు దేశః ప్రకాశ్యతే,
విశ్రామ్యద్భిస్తపస్సిద్ధైర్దేవకల్పైః స్వయంప్రభైః. 38

ప్ర. అ. దేవకల్పైఃదేవతలతో సమానులు, స్వయంప్రభైఃస్వయముగా కాంతి గలవారు, విశ్రామ్యద్భిఃవిశ్రమించుచున్నవారు అయిన, తపస్సిద్ధైఃతపస్సు వలన సిద్ధి పొందినవారిచేత, సఃదేశఃఆ ప్రదేశము, అర్కస్యసూర్యునియొక్క, గభస్తిభిరివకిరణములచేత వలె, ప్రకాశ్యతేప్రకాశింపచేయబడుచుండును.

తా. దేవతలతో సమానులై సహజమైన కాంతి గల అక్కడ విశ్రమించుచున్న తపస్సిద్ధులచేత ఆ ప్రదేశము సూర్యకిరణములచేత వలె ప్రకాశింపచేయబడుచుండును.

మూ. తం తు దేశమతిక్రమ్య శైలోదా నామ నిమ్నగా,
ఉభయోస్తీరయోస్తస్యాః కీచకా వామ వేణవః. 39
తే వయన్తి పరం తీరం సిద్ధాన్ప్రత్యానయన్తి చ.

ప్ర. అ. తం దేశమ్=ఆ ప్రదేశమును, అతిక్రమ్య=దాటి, శైలోదా నామ=శైలోద అను పేరు గల, నిమ్నగా =నది ఉన్నది. తస్యాః=దానియొక్క, ఉభయోఃరెండు, తీరయోః =తీరములయందు, కీచకాః నామ=కీచకము లను, వేణవఃవెదుళ్ళు ఉండును. తే= అవి, సిద్ధాన్=సిద్ధులను, పరం తీరమ్=అవ తలి ఒడ్డును, నయన్తి=తీసుకొనివెళ్లును. ప్రత్యానయన్తి చ=తిరిగి తీసుకొని వచ్చుచుండును.

తా. ఆ ప్రదేశమును దాటిన తరువాత శైలోద అను నది వచ్చును. దాని రెండు తీరములయందు కీచకములు అను వెదుళ్లు ఉండును. అవి సిద్ధులను నది ఆవలి ఒడ్డునకు తీసుకొని వెళ్లి వెనుకకు తీసుకొని వచ్చుచుండును. 39

మూ. ఉత్తరాః కురవస్తత్ర కృతపుణ్యప్రతిశ్రయాః, 40
తతః కాఞ్చనపద్మాభిః పద్మినీభిః కృతోదకాః,
నీలవైడూర్యపత్రాఢ్యా వద్యస్తత్ర సహస్రశః, 41
రక్తోత్పలవనైశ్చిత్ర మణ్డితాశ్చ హిరణ్మయైః.

ప్ర. అ. తత్ర=అక్కడ, కృతపుణ్యప్రతిశ్రయాఃపుణ్యాత్ములకు నివాస మైన, ఉత్తరాః కురవఃఉత్తరకురుదేశ మున్నది. తతఃఅటు పిమ్మట, తత్ర =అక్కడ, కాఞ్చనపద్మాభిఃబంగారు పద్మములు గల, పద్మినీభిఃపద్మలతలతో, కృతోదకాఃకలిసిన ఉదకములుగల, నీలవైడూర్యపత్రాఢ్యాఃనీలవైడూర్యముల వంటి పత్రములతో నిండిన, నద్యఃనదులు, సహస్రశఃవేలకొలది ఉన్నవి. అత్ర=ఇక్కడ, హిరణ్మయైఃబంగారు వికారమైన, రక్తోత్పలవనైఃఎఱ్ఱని కలువల వనముల చేత, మణ్డితాఃఅలంకరింపబడినవి.

తా. అక్కడ పుణ్యాత్ములకు నివాసమైన ఉత్తరకురుదేశ మున్నది. అక్కడ బంగారు పద్మములు గల పద్మలతలు వ్యాపించిన ఉదకములతో నీలవైడూర్యముల వంటి ఆకులతో నిండి బంగారు వికారమైన ఎఱ్ఱని కలువల చేత అలంకరింపబడిన వేలకొలది నదులు ఉండును. 40,41

మూ. తరుణాదిత్యసఙ్కాశా భాన్తి తత్ర జలాశయాః. 42
మహార్హమణిరత్నైశ్చ కాఞ్చనప్రభకేసరైః,
నీలోత్పలవనైశ్చిత్రైః ష దేశః సర్వతో వృతః. 43

ప్ర. అ. సః దేశః=ఆ ప్రదేశము, సర్వతః = అంతటా, మహార్హమణిరత్నైశ్చ =గొప్ప విలువ గల మణులతోను, రత్నములతోను, కాఞ్చనప్రభకేసరైః = బంగారు కాంతి గల కింజల్కములు గల, చిత్రైః =చిత్రములైన, నీలోత్పలవనైః =నల్ల కలువల వనములచేతను, నిస్తులాభిః = సాటిలేని, ముక్తాభిః=ముత్యములచేతను, మహాధనైః =గొప్ప ధనము గల, మణిభిశ్చ =మణులచేతను, వృతః = ఆవరింపబడి యుండును.

తా. ఆ ప్రదేశమునందు అంతట చాల విలువైన మణులు, రత్నములు, బంగారువర్ణము కింజల్కములు గల చిత్రములైన నల్లకలువల వనములు, సాటి లేని ముత్యములు వ్యాపించి ఉండును. 42,43

మూ. ఉద్ధూతపులినాస్తత్ర జాతరూపైశ్చ నిమ్నగాః,
సర్వరత్నమయైశ్చిత్రైరవగాఢా నగోత్తమైః. 44
జాతరూపమయైశ్చాపి హుతాశనసమప్రభైః.

ప్ర. అ. తత్ర= అక్కడ, నిమ్నగాః = నదులు, జాతరూపైః =బంగారముతో, ఉద్ధూతపులినాః =కలిసిన ఇసుక తిన్నెలు గలవి. సర్వరత్నమయైః =అన్ని రత్నములతో నిండిన, చిత్రైః =చిత్రవర్ణములైన, జాతరూపమయైః=బంగారు వికారమైన, హుతాశనసమప్రభైః = అగ్నితో సమానమైన కాంతి గల, నగోత్తమైః = పర్వతశ్రేష్ఠములచేత, అవగాఢాః =ప్రవేశింపబడినవి.

తా. ఇక్కడ నదుల ఇసుక తిన్నెలు బంగారము కలిసి యుండును. అనేకరత్నములతో నిండి చిత్రవర్ణములై అగ్నితో సమానమైన కాంతి గల బంగారు పర్వతములు ఈ నదులలోనికి చొచ్చుకొని ఉండును. 44

మూ. నిత్యపుష్పఫలాస్తత్ర నగాః పత్రరథాకులాః. 45
దివ్యగన్ధరసస్పర్శాః సర్వకామాన్ ప్రవన్తి చ,
నానాకారాణి వాసాంసి ఫలన్త్యన్యే నగోత్తమాః. 46

ప్ర. అ. తత్ర= అక్కడ, నగాః =వృక్షములు, నిత్యపుష్పఫలాః= నిత్యములైన పుష్పఫలములు గలవి. పత్రరథాకులాః =పక్షులచేత వ్యాకులమైనవి. దివ్యగన్ధరసస్పర్శాః = దివ్యమైన వాసన, రుచి, స్పర్శ కలవి. సర్వకామాన్ =అన్ని కోరికలను, ప్రవన్తి చ = ఇచ్చును. అన్యే =మరికొన్ని , నగోత్తమాః =వృక్షశ్రేష్ఠములు, నానాకారాణి = అనేక ఆకారములు గల, వాసాంసి =వస్త్రములు, ఫలన్తి =ఇచ్చును.

తా. అక్కడ ఉన్న వృక్షములు నిత్యము పుష్పఫలములతో నిండి ఉండును. పక్షులు వాటిపై నివసించుచుండును. దివ్యములైన గంధరసస్పర్శలు గల ఆ వృక్షములు అన్ని కోరికలను ఇచ్చును. కొన్ని వృక్షములు అనేక ఆకారములు గల వస్త్రములను ఫలించును. 45,46

మూ. ముక్తా వైదూర్యచిత్రాణి భూషణాని తథైవ చ,
స్త్రీణాం యాన్యనురూపాణి పురుషాణాం తథైవ చ. 47
పర్వర్తుసుఖసేవ్యాని ఫలన్త్యన్యే నగోత్తమాః,
మహార్హమణిచిత్రాణి ఫలన్త్యన్యే నగోత్తమాః. 48

ప్ర. అ. అన్యే =ఇతరమైన, నగోత్తమాః =శ్రేష్ఠమైన వృక్షములు, యాని = ఏవి, స్త్రీణామ్=స్త్రీలకు, తథైవ చ = మరియు, పురుషాణామ్ = పురుషులకు, అనురూపాణి = తగినవో, అట్టి, ముక్తావైదూర్యచిత్రాణి =ముత్యములచేత వైదూర్యములచేత చిత్రములైన, తథైవ చ = మరియు, సర్వర్తుసుఖసేవ్యాని = సమస్త ఋతువులయందు సుఖముగా సేవింపదగిన, భూషణాని = అలంకారములను, ఫలన్తి = ఫలించును. అన్యే = ఇతరమైన, నగోత్తమాః = శ్రేష్ఠమైన వృక్షములు, మహార్హమణిచిత్రాణి = అధికమైన మూల్యము గల మాణిక్యములతో చిత్రములైన వస్తువులను, ఫలన్తి = ఫలించును.

తా. కొన్ని వృక్షములు ముత్యములతోను వైదూర్యమాణిక్యములతోను, విచిత్రములైన, స్త్రీలకు, పురుషులకు కూడ అనురూపమైన, అన్ని ఋతువులయందు సుఖముగా సేవింపదగిన అలంకారములను, కొన్ని వృక్షములు అమూల్యములైన మణులతో విచిత్రములైన వస్తువులను ఫలించుచుండును. 47,48

మూ. శయనాని ప్రసూయన్తే చిత్రాస్తరణవన్తి చ,
మనఃకాన్తాని మాల్యాని ఫలన్త్యత్రాపరే ద్రుమాః. 49

ప్ర. అ. అత్ర = ఇక్కడ, అపరే = ఇతరమైన , ద్రుమాః = వృక్షములు, చిత్రాస్తరణవన్తి = చిత్రమైన ఆస్తరణములు గల, శయనాని = శయనములను, ప్రసూయన్తే = పుష్టించును. మనఃకాన్తాని = మనస్సుకు సుందరమైన, మాల్యాని = పుష్పమాలలను, ఫలన్తి = ఫలించును.

తా. ఇక్కడ మరి కొన్ని వృక్షములు చిత్రములైన ఆస్తరణములు గల శయనములను మనస్సును ఆకర్షించు పుష్పమాలలను ఫలించును. 49

మూ. పానాని చ మహార్హాణి భక్ష్యాణి వివిధాని చ,
స్త్రియశ్చ గుణసమ్పన్నా రూపయౌవనలక్షితాః. 50

ప్ర. అ. మహార్హాణి = అధికమైన మూల్యము గల, పానాని = పానములను, వివిధాని = అనేక విధములైన, భక్ష్యాణి చ = భక్ష్యములను, గుణసమ్పన్నాః = గుణములతో కూడిన, రూపయౌవనలక్షితాః = రూపముతోను యౌవనముతోను కూడిన, స్త్రియశ్చ= స్త్రీలను (ఇచ్చును.)

తా. కొన్ని వృక్షములు, చాల విలువ గల పానములను, అనేకవిధములైన భక్ష్యములను, రూపయౌవనములతో ప్రకాశించు సద్గుణవతులైన స్త్రీలను ఇచ్చును.

మూ. గన్ధర్వాః కింనరాః సిద్ధా నాగా విద్యాధరాస్తథా,
రమన్తే సతతం తత్ర నారీభిర్భాస్వరప్రభాః. 51

ప్ర. అ. భాస్వరప్రభాః = ప్రకాశించుచున్న కాంతులు గల, గన్ధర్వాః = గంధర్వులు, కింనరాః = కిన్నరులు, సిద్ధాః = సిద్ధులు, నాగాః = నాగులు, తథా = మరియు, విద్యాధరాః = విద్యాధరులు, తత్ర = అక్కడ, సతతమ్ = ఎల్లప్పుడు, నారీభిః = స్త్రీలతో, రమన్తే = క్రీడించుచుందురు.

తా. కాంతితో ప్రకాశించుచున్న గంధర్వ - కింనర - సిద్ధ - నాగ - విద్యాధరులు అక్కడ స్త్రీలతో కూడి ఎల్లప్పుడు విహరించుచుందురు. 51

మూ. సర్వే సుకృతకర్మాణః సర్వే రతిపరాయణాః,
సర్వే కామార్థసహితా వసన్తి సహయోషితః. 52

ప్ర. అ. సర్వే = అందరు, సుకృతకర్మాణః-మంచి కర్మలు గలవారు; సర్వే = అందరు, రతిపరాయణాః = రతియం దాసక్తి కలవారు; సర్వే = అందరు, కామార్థసహితాః = కామార్థములతో కూడినవారై, సహయోషితః = స్త్రీలతో కూడినవారై, వసన్తి = నివసించుచున్నారు.

తా. అక్కడ ఉన్నవా రందరు పుణ్యాత్ములు. రతియందు ఆసక్తి కలవారు. కామార్థములందు ప్రీతికలవారై స్త్రీలతో కలిసి నివసించుచుందురు. 52

మూ. గీతవాదిత్రనిర్ఘోషః సోత్కృష్టహసితస్వనః,
శ్రూయతే సతతం తత్ర సర్వభూతమనోరమః. 53

ప్ర. అ. సోత్కృష్టహసితస్వనః = అధికమైన నవ్వుల ధ్వనితో కలిసిన, సర్వభూతమనోరమః = సకలభూతములకు మనోహరమైన, గీతవాదిత్రనిర్ఘోషః = గీతములయొక్క, వాద్యములయొక్క ధ్వని, తత్ర = అక్కడ, సతతమ్ = ఎల్లపుడు, శ్రూయతే = వినబడుచుండును.

తా. అక్కడ అధికమైన నవ్వుల ధ్వనులతో కలిసి సకలభూతములకు మనోహరమైన గీతవాద్యముల ధ్వని ఎల్లపుడు వినబడుచుండును. 53

మూ. తత్ర నాముదితః కశ్చిన్నాత్ర కశ్చిదసత్ప్రియః,
అహన్యహని వర్ధన్తే గుణాస్తత్ర మనోరమాః. 54

ప్ర. అ. తత్ర = అక్కడ, అముదితః = సంతోషించనివాడు, కశ్చిత్ = ఎవడును, న = ఉండడు. అసత్ప్రియః = చెడ్డవారికి ఇష్టమైనవాడు, కశ్చిత్ = ఎవ్వడూ, న = ఉండడు; తత్ర = అక్కడ, అహన్యహని = ప్రతిదినమునందు, మనోరమాః = మనోహరములైన, గుణాః = గుణములు, వర్ధన్తే = వృద్ధిపొందుచుండును.

తా. అక్కడ సంతోషించనివాడు కాని, చెడ్డవారికి ఇష్టుడు గాని ఎవ్వడూ ఉండడు. అక్కడ మనోహరమైన గుణములు రోజు రోజుకు వృద్ధి పొందుచుండును. 54

మూ. తమతిక్రమ్య శైలేన్ద్రమిత్తరః పయసాం నిధిః,
తత్ర సోమగిరిర్నామ మధ్యే హేమమయో మహాన్. 55

ప్ర. అ. తమ్ = ఆ, శైలేన్ద్రమ్ = పర్వతమును, అతిక్రమ్య = దాటి, ఉత్తరః= ఉత్తరమైన, పయసాం నిధిః= సముద్రము ఉన్నది. తత్ర= అక్కడ, మధ్యే= మధ్యయందు, హేమమయః= బంగారువికారమైన, మహాన్= గొప్పదైన, సోమగిరిర్నామ= సోమగిరి యను పర్వతము ఉన్నది.

తా. ఆ పర్వతమును దాటిన పిమ్మట ఉత్తరసముద్రము వచ్చును. దాని మధ్యయందు సోమగిరి అను గొప్ప బంగారు పర్వత ముండును. 55

మూ. ఇన్ద్రలోకగతా యే చ బ్రహ్మలోకగతాశ్చ యే,
దేవాస్తం సమవేక్షన్తే గిరిరాజం దివం గతాః. 56

ప్ర. అ. యే = ఎవరు, ఇన్ద్రలోకగతాః = ఇంద్రలోకములో ఉన్నారో, యే = ఎవరు, బ్రహ్మలోకగతాశ్చ = బ్రహ్మలోకములో ఉన్నారో, దేవాః = అట్టి దేవతలు, దివమ్ = ఆకాశమును, గతాః = పొందినవారై, తమ్ = ఆ, గిరిరాజమ్ = పర్వతరాజును, సమవేక్షన్తే= చూచుచుందురు.

తా. ఇంద్రలోకములోను, బ్రహ్మలోకములోను ఉన్న దేవతలు ఆకాశములో నిలచి ఆ పర్వతరాజు సౌందర్యమును చూచుచుందురు. 56

మూ. స తు దేశో విసూర్యోఽపి తస్య భాసా ప్రకాశతే,
సూర్యలక్ష్మ్యాభివిజ్ఞేయస్తపతేవ వివస్వతా. 57

ప్ర. అ. సః దేశః = ఆ ప్రదేశము, విసూర్యోఽపి = సూర్యుడు లేనిదైనను, సూర్యలక్ష్మ్యా = సూర్యునియొక్క శోభచేత, అభివిజ్ఞేయః = తెలియదగిన పదార్థములు గలదై, తపతా = ప్రకాశించుచున్న, వివస్వతా ఇవ = సూర్యునిచేత వలె, తస్య = ఆ పర్వతముయొక్క, భాసా=కాంతిచేత, ప్రకాశతే=ప్రకాశించుచున్నది.

తా. ఆ ప్రదేశములో సూర్యుడు లేకపోయినను సూర్యుడు ప్రకాశించుచున్నాడా అన్నట్లు అది సూర్యుని కాంతి వంటి కాంతితో కూడినదై ఆ పర్వతము కాంతిచేత ప్రకాశించుచున్నది. 57

మూ. భగవాంస్తత్ర విశ్వాత్మా శమ్భురేకాదశాత్మకః,
బ్రహ్మా వసతి దేవేశో బ్రహ్మర్షిపరివారితః. 58

ప్ర. అ. తత్ర = అక్కడ, విశ్వాత్మా = ప్రపంచస్వరూపుడు, ఏకాదశాత్మకః = ఏకాదశమూర్తులు గల, శమ్భుః = శివుడు, బ్రహ్మర్షిపరివారితః = బ్రహ్మర్షులతో కూడిన, దేవేశః = దేవతల ప్రభువైన, బ్రహ్మా = బ్రహ్మయు, వసతి = నివసించుచున్నాడు.

తా. అక్కడ ప్రపంచస్వరూపుడు పదకొండు మూర్తులు కలవాడు అయిన భగవంతుడైన శివుడు, బ్రహ్మర్షులతో కూడిన దేవతాప్రభువైన బ్రహ్మదేవుడును నివసించుచుందురు. 58

మూ. న కథంచన గన్తవ్యం కురూణాముత్తరేణ వః,
అన్యేషామపి భూతానాం నానుక్రామతి వై గతిః. 59

ప్ర. అ. కురూణాముత్తరేణ = కురుదేశమున కుత్తరముగా, కథంచన = ఏ విధముగాను, వః = మీకు, న గన్తవ్యమ్ = వెళ్ళదగినది కాదు. అన్యేషామ్ = ఇతరములైన, భూతానామ్ అపి = భూతములకు కూడ, గతిః = గమనము, నానుక్రామతి = ప్రసరించదు.

తా. మీరు కురుదేశమునకు ఉత్తరముగా ఎట్టి పరిస్థితిలోను వెళ్ళకూడదు. ఇతర ప్రాణులు కూడ అచటికి వెళ్లజాలరు. 59

మూ. స హి సోమగిరిర్నామ దేవానామపి దుర్గమః,
తమాలోక్య తతః క్షిప్రముపావర్తితుమర్హథ. 60

ప్ర. అ. సోమగిరిర్నామ = సోమగిరి అను పేరు గల, సః = ఆ పర్వతము, దేవానామపి = దేవతలకు కూడ, దుర్గమః = వెళ్లుటకు శక్యము గానిది. తమ్ = ఆ పర్వతమును, ఆలోక్య = చూచి, తతః = అక్కడి నుండి, క్షిప్రమ్ = శీఘ్రముగా, ఉపావర్తితుమ్ = తిరిగి వచ్చుటకు, అర్హథ=తగి యున్నారు.

తా. ఈ సోమగిరికి దేవతలు కూడ వెళ్ళజాలరు. మీరు దానిని చూచి వెంటనే తిరిగి రండు. 60

మూ. ఏతావద్భానరైః శక్యం గన్తుం వానరపుఙ్గవాః,
అభాస్కరమమర్యాదం న జానీమస్తతః పరమ్. 61

ప్ర. అ., తా. చూ. 51వ శ్లోకము 42వ సర్గ.

మూ. సర్వమేతద్విచేతవ్యం యన్మయా పరికీర్తితమ్,
యదన్యదపి వోక్తం చ తత్రాపి క్రియతాం మతిః. 62

ప్ర. అ. మయా=నాచేత, యత్=ఏది, పరికీర్తితమ్=చెప్పబడినదో, ఏతత్=ఇది, సర్వమ్=సమస్తము, విచేతవ్యమ్=వెదకదగినది. అన్యదపి=ఇతరమైనది,

యత్=ఏది, నోక్తమ్=చెప్పబడలేదో, తత్రాపి చ=దాని విషయమునందు కూడ, మతిః=బుద్ధి, క్రియతామ్=చేయబడుగాక!

తా. నేను చెప్పిన ప్రదేశము లన్నీ వెదకుడు. నేను చెప్పనిది ఏదైన ఉన్నచో అక్కడ కూడ మీరు ఆలోచించి అన్వేషించుడు. 62

మూ. తతః కృతం దాశరథేర్మహత్ప్రియం
మహత్తరం చాపి తతో మమ ప్రియమ్,
కృతం భవిష్యత్యనిలానలోపమా
విదేహజాదర్శనజేన కర్మణా. 63

ప్ర. అ. అనిలానలోపమాః=వాయువుతోను అగ్నితోను సమానులైన వానరులారా! తతః= అటు పిమ్మట, విదేహజాదర్శనజేన=సీతయొక్క దర్శనమువలన కలిగిన, కర్మణా=కర్మచేత, దాశరథేః=రామునకు, మహత్=గొప్ప, ప్రియమ్=ప్రియము, కృతమ్=చేయబడినది, (కాగలదు). తతః అపి=అంత కంటె కూడ, మమ=నాకు, మహత్తరమ్=అధికమైన, ప్రియమ్=ప్రియము, కృతమ్=చేయబడినది, భవిష్యతి=కాగలదు.

తా. వాయువుతోను, అగ్నితోను సమానులైన ఓ! వానరులారా! మీరు సీతను అన్వేషించి ఆమెను చూచినచో రామునకు చాల ప్రియము చేసినట్లగును. నాకు అంతకంటె అధికముగా ప్రియము చేసినట్లగును. 63

మూ. తతః కృతార్థాః సహితాః సబాన్ధవాః
మయార్చితాః సర్వగుణైర్మనోరమైః,
చరిష్యథోర్వీం ప్రతి శాన్తశాత్రవాః
సహప్రియా భూతధరాః ప్లవఙ్గమాః. 64

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కిన్ధాకాణ్డే
త్రిచత్వారింశః పర్గః.

ప్ర. అ. ప్లవఙ్గమాః=వానరులారా! తతః=అటుపిమ్మట, కృతార్థాః=కృతార్థులై, సహితాః=కలిసినవారై, సబాన్ధవాః=బంధువులతో కూడినవారై, మయా=నాచేత, మనోరమైః=మనోహరములైన, సర్వగుణైః=అన్ని గుణములచేత, అర్చితాః=పూజింపబడినవారై, శాన్తశాత్రవాః=నశించిన శత్రువులు కలవారై, సహప్రియాః=ప్రియురాండ్రతో కూడినవారై, భూతధరాః=ఇతరప్రాణులను పోషించువారై, ఉర్వీమ్=భూమిని, ప్రతిచరిష్యథ=సంచరించగలరు.

తా. వానరులారా! మీరు అందరు కలిసి కార్యము సాధించి, నేను ఇచ్చిన

మనోహరములైన ఉత్తమపదార్థములను స్వీకరించి, భార్యాబంధుసమేతులై శత్రువులు లేనివారై, ఇతరప్రాణులను కూడ పోషించుచు, భూమిపై సంచరించగలరు. 64

"బాలానందిని" యను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో నలుబది మూడవ సర్గ సమాప్తము.

అథ చతుశ్చత్వారింశః సర్గః

[రాముడు దక్షిణదిక్కుకు వెళ్లుచున్న హనుమంతునికి ముద్రికను ఇచ్చుట].

మూ. విశేషేణ తు సుగ్రీవో హనూమత్యర్థముక్తవాన్,
స హి తస్మిన్ హరిశ్రేష్ఠే నిశ్చితార్థోఽర్థసాధనే. 1

ప్ర. అ. సుగ్రీవః=సుగ్రీవుడు, విశేషేణ=విశేషముచేత, హనూమతి=హనుమంతుని విషయమున, అర్థమ్=ఈ విషయమును, ఉక్తవాన్=చెప్పినాడు. సః=సుగ్రీవుడు, అర్థసాధనే=కార్యసాధనవిషయమున, తస్మిన్ హరిశ్రేష్ఠే=ఆ వానరశ్రేష్ఠుడైన హనుమంతునియందు, నిశ్చితార్థః హి=నిశ్చితమైన అర్థము కలవాడు కదా?

తా. సుగ్రీవుడు విశేషించి హనుమంతునితో ఇట్లు చెప్పెను. ఎందుచేత ననగా కార్యమును సాధించు విషయమున సుగ్రీవునకు హనుమంతునియందు నమ్మిక ఉండెను. 1

మూ. అబ్రవీచ్చ హనూమన్తం విక్రాన్తమనిలాత్మజమ్,
సుగ్రీవః పరమప్రీతః ప్రభుః సర్వవనౌకసామ్. 2

ప్ర. అ. సర్వవనౌకసామ్=సకలవానరులకు, ప్రభుః=ప్రభువైన, సుగ్రీవః=సుగ్రీవుడు, పరమప్రీతః=చాల సంతోషించినవాడై, విక్రాన్తమ్=పరాక్రమవంతుడు, అనిలాత్మజమ్=వాయుపుత్రుడు అయిన, హనూమన్తమ్=హనుమంతుని గూర్చి, అబ్రవీచ్చ= ఇట్లు పలికెను.

తా. సకలవానరుల ప్రభువైన సుగ్రీవుడు సంతోషించుచు పరాక్రమవంతుడు, వాయుపుత్రుడు అయిన హనుమంతునితో ఇట్లనెను. 2

మూ. న భూమౌ నాన్తరిక్షే వా నామ్బరే నామరాలయే,
నాప్సు వా గతిసఙ్గం తే పశ్యామి హరిపుఙ్గవ!. 3

ప్ర. అ. హరిపుఙ్గవ=ఓ! వానరశ్రేష్ఠుడా! భూమౌ=భూమియందు, తే=నీయొక్క, గతిసఙ్గమ్=గమనమునకు అడ్డును, న పశ్యామి=చూడను. అన్తరిక్షే వా = అంతరిక్షమునందు, న = చూడను. అమ్బరే=ఎత్తైన ఆకాశమునందు, న=చూడను. అమరాలయే=స్వర్గమునందు, న=చూడను. అప్సు వా= ఉదకమునందైనా, న=చూడను.

తా. వానరశ్రేష్ఠుడవైన హనుమంతుడా! భూమి యందుగాని, భూమికి

దగ్గరగా నున్న పక్షులు ఎగిరే అంతరిక్షమునందు గాని, సుదూరాకాశమునందు గాని, స్వర్గలోకములో గాని, నీటిలో కాని నీ గమనమునకు అడ్డు లేదు. 3

మూ. సాసురాః సహగన్ధర్వాః సనాగనరదేవతాః,
విదితాః సర్వలోకాస్తే ససాగరధరాధరాః. 4

ప్ర. అ. సాసురాః=అసురులతో గూడిన, సహగన్ధర్వాః=గంధర్వులతో కూడిన, సనాగనరదేవతాః=నాగులతోను, నరులతోను,దేవతలతోను కూడిన, ససాగరధరాధరాః= సముద్రములతోను, పర్వతములతోను కూడిన, సర్వలోకాః=సమస్తలోకములు, తే=నీకు, విదితాః=తెలిసినవి.

తా. అసురులతోను, గంధర్వులతోను నాగ - నర - దేవతలతోను, సముద్రములతోను, పర్వతములతోను కూడిన సర్వలోకములు నీకు తెలియును. 4

మూ. గతిర్వేగశ్చ తేజశ్చ లాఘవం చ మహాకపే,
పితుస్తే సదృశం వీర మారుతస్య మహౌజసః. 5

ప్ర. అ. వీర!=ఓ! వీరుడా, మహాకపే=హనుమంతుడా! తే=నీయొక్క, గతిః= గతి, వేగశ్చ=వేగము, తేజశ్చ=తేజస్సు, లాఘవం చ=శీఘ్రత్వము, పితుః= తండ్రియైన, మహౌజసః=గొప్ప తేజస్సు గల, మారుతస్య=వాయువునకు, సదృశమ్= సమానమైనది(వి).

తా. వీరుడవైన హనుమంతుడా! గమనములోను, వేగములోను, తేజస్సు లోను, శీఘ్రత్వములోను నీవు మహాతేజశ్శాలియైన నీ తండ్రియైన వాయువుతో సమానుడవు. 5

మూ. తేజసా వాపి తే భూతం న సమం భువి విద్యతే,
తదృథా లభ్యతే సీతా తత్త్వమేవానుచిన్తయ. 6

ప్ర. అ. తేజసా వాపి=తేజస్సుచేత కూడ, తే=నీకు, సమమ్=సమానమైన, భూతమ్=ప్రాణి, భువి=భూలోకములో, న విద్యతే=లేదు. తత్=ఆ కారణమువలన, సీతా=సీత, యథా=ఎట్లు, లభ్యతే=పొందబడునో, తత్=దానిని, త్వమేవ=నీవే, అనుచిన్తయ=ఆలోచించుము.

తా. తేజస్సుచేత నీకు సమానమైన ప్రాణి ఏదీ ఈ భూలోకములో లేదు. అందువలన సీత లభించు ఉపాయమును నీవే ఆలోచించుము. 6

మూ. త్వయ్యేవ హనుమన్నస్తి బలం బుద్ధిః పరాక్రమః,
దేశకాలానువృత్తిశ్చ నయశ్చ నయపణ్డిత. 7

ప్ర. అ. నయపణ్డిత=నీతియందు పండితుడవైన, హనుమన్=హనుమంతుడా! బలమ్= బలము, బుద్ధిః=బుద్ధి, పరాక్రమః=పరాక్రమము, దేశకాలానువృత్తిశ్చ= దేశ

కాలములను అనువర్తించుట, నయశ్చ=నీతి, త్వయ్యేవ=నీయందే, అస్తి=ఉన్నది.(వి)

తా. నీతియందు పండితుడవైన ఓ! హనుమంతుడా! బలము, బుద్ధి, పరాక్రమము, దేశకాలానుగుణముగా ప్రవర్తించుట, నీతి-ఇవన్నీ నీయందే ఉన్నవి.

మూ. తతః కార్యసమాసజ్గమవగమ్య హనూమతి,
విదిత్వా హనుమన్తం చ చిన్తయామాస రాఘవః. 8

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రాఘవః=రాముడు, హనూమతి=హనుమంతు నియందు, కార్యసమాసజ్గమ్=కార్యముయొక్క సంబంధమును, అవగమ్య=తెలిసికొని, హనుమన్తం చ=హనుమంతుని గూర్చి, విదిత్వా=తెలిసికొని, చిన్తయామాస=ఆలోచించెను.

తా. రాముడు హనుమంతునిలో ఉన్న కార్యమును సాధించు శక్తిని తెలిసికొని, ఆతని విషయమును పూర్తిగా గ్రహించి ఈ విధముగా ఆలోచించెను.

మూ. సర్వథా నిశ్చితార్థోఽయం హనూమతి హరీశ్వరః,
నిశ్చితార్థతరశ్చాపి హనూమాన్కార్యసాధనే. 9

ప్ర. అ. అయమ్=ఈ, హరీశ్వరః=సుగ్రీవుడు, సర్వథా=అన్ని విధముల, హనూమతి = హనుమంతునియందు, నిశ్చితార్థః=నిశ్చితమైన కార్యము గల వాడు. కార్యసాధనే= కార్యమును సాధించుటయందు, హనుమాన్=హనుమంతుడు, నిశ్చితార్థతరశ్చాపి=ఎక్కువ కార్యనిశ్చయము కలవాడు.

తా. ఈ సుగ్రీవునకు హనుమంతునిపై కార్యమును సాధించు విషయమున అన్ని విధముల విశ్వాస మున్నది. కార్యమును సాధించుటలో హనుమంతుడు మిక్కిలి కార్యనిశ్చయము కలవాడు. 9

మూ. తదేవం ప్రస్థితస్యాస్య పరిజ్ఞాతస్య కర్మభిః,
భర్త్రా పరిగృహీతస్య ధ్రువః కార్యఫలోదయః. 10

ప్ర. అ. తత్=ఆ కారణమువలన, ఏవమ్=ఇట్లు, ప్రస్థితస్య=ప్రయాణమై నవాడు, కర్మభిః=పనులచేత, పరిజ్ఞాతస్య=తెలియబడినవాడు, భర్త్రా=ప్రభువుచేత, పరిగృహీతస్య=స్వీకరింపబడినవాడు అయిన, అస్య=ఇతనియొక్క, కార్యఫలోదయః= కార్యముయొక్క ఫలముయొక్క లాభము, ధ్రువః=నిశ్చితము.

తా. ఇతడు పూర్వము చేసిన పనులచేత ప్రసిద్ధి పొందినాడు. ప్రభువు విశ్వాసమును చూరగొనినాడు. ఇపుడు బయలుదేరి వెళ్ళుచున్న ఇతడు కార్యమును సఫలము చేయుట నిశ్చితము. 10

మూ. తం సమీక్ష్య మహాతేజా వ్యవసాయోత్తరం హరిమ్,
కృతార్థ ఇవ సంవృత్తః ప్రహృష్టేన్ద్రియమానసః. 11

ప్ర. అ. మహాతేజాఃగొప్ప తేజస్సు గల ఆ రాముడు, వ్యవసాయోత్తరమ్=ఉద్యమము చేత శ్రేష్ఠుడైన, తమ్=ఆ, హరిమ్=హనుమంతుని, సమీక్ష్య=చూచి, ప్రహృష్టేన్ద్రియమానసఃసంతోషించిన ఇంద్రియములు, మనస్సు కలవాడై, కృతార్థ ఇవ= కృతార్థుడు వలె, సంవృత్తఃఆయెను.

తా. మహాతేజశ్శాలియైన ఆ రాముడు, ఉద్యమము చేయుటలో చాల సమర్థుడైన ఆ హనుమంతుని చూచి, ఇంద్రియములు మనస్సు ఆనందముతో నిండగా తన పని పూర్తి యైనట్లు భావించెను. 11

మూ. దదౌ తస్య తతః ప్రీతః స్వనామాఙ్కోపశోభితమ్,
అఙ్గులీయమభిజ్ఞానం రాజపుత్ర్యాఃపరంతపః. 12

ప్ర. అ. తతఃఅటుపిమ్మట, పరంతపఃశత్రుసంహారకుడైన ఆ రాముడు, ప్రీతఃసంతోషించినవాడై, స్వనామాఙ్కోపశోభితమ్=తన నామముయొక్క చిహ్నాముచేత ప్రకాశింపచేయబడిన, అఙ్గులీయమ్=ఉంగరమును, రాజపుత్ర్యాఃపీతకు, అభిజ్ఞానమ్=ఆనవాలుగా, తస్య= అతనికి, దదౌ=ఇచ్చెను.

తా. పిమ్మట ఆ రాముడు సంతోషించుచు, పీతకు ఆనవాలుకొరకై తన నామధేయము చెక్కిన ఉంగరమును హనుమంతునకు ఇచ్చెను. 12

మూ. అనేన త్వాం హరిశ్రేష్ఠ చిహ్నేన జనకాత్మజా,
మత్సకాశాదనుప్రాప్తమనుద్విగ్నానుపశ్యతి. 13

ప్ర. అ. హరిశ్రేష్ఠ=ఓ! వానరశ్రేష్ఠుడా! అనేన=ఈ, చిహ్నేన=చిహ్నాముచేత, జనకాత్మజా=సీత, త్వామ్=నిన్ను, మత్సకాశాత్=నా సమీపమునుండి, అనుప్రాప్తమ్=వచ్చినవానినిగా, అనుద్విగ్నా=భయపడనిదై, అనుపశ్యతి=ఊహించును.

తా. హనుమంతుడా! ఈ చిహ్నామును చూచి సీత నీవు నా దగ్గరనుండియే వచ్చితి వని ఊహించి భయపడకుండా ఉండును. 13

మూ. వ్యవసాయశ్చ తే వీర పత్త్వ్యయుక్తశ్చ విక్రమః,
సుగ్రీవస్య చ సన్దేశఃసిద్ధిం కథయతీవ మే. 14

ప్ర. అ. వీర!=ఓ వీరుడా! తే=నీయొక్క, వ్యవసాయఃఉత్సాహము, పత్త్వ యుక్తఃబలముతో కూడిన, విక్రమశ్చ=పరాక్రమము, సుగ్రీవస్య= సుగ్రీవునియొక్క, సన్దేశశ్చ=సందేశము, మే=నాకు, సిద్ధిమ్=సిద్ధిని, కథయతీవ= చెప్పుచున్నట్లున్నవి.

తా. ఓ వీరుడా! నీ ఉత్సాహము, బలము, పరాక్రమము, సుగ్రీవుడు నీతో చెప్పిన మాటలు కార్యము సిద్ధించునని నాకు చెప్పుచున్నట్లున్నవి. 14

మూ. స తద్గృహ్య హరిశ్రేష్ఠఃకృత్వా మూర్ధ్ని కృతాఞ్జలిః,
వన్దిత్వా చరణౌ చైవ ప్రస్థితఃప్లవగర్షభః. 15

ప్ర.అ. ప్లవగర్షభః=వానరశ్రేష్ఠుడైన, సః=ఆ, హరిశ్రేష్ఠః=హనుమంతుడు, తత్=దానిని, గృహ్య=గ్రహించి, మూర్ధ్ని=శిరస్సునందు, కృత్వా=ఉంచుకొని, కృతాఞ్జలిః=చేయబడిన దోసిలి కలవాడై, చరణౌ చైవ=పాదములను కూడ, వన్దిత్వా=నమస్కరించి, ప్రస్థితః=ప్రయాణమాయెను.

తా. వానరశ్రేష్ఠుడైన ఆ హనుమంతుడు ఆ ఉంగరమును గ్రహించి, శిరస్సుపై ఉంచుకొని, చేతులు జోడించి నమస్కరించి, పాదాభివందనము కూడ చేసి ప్రయాణమయ్యెను. 15

మూ. స తత్ప్రకర్షన్ హరిణాం మహద్బలం
బభూవ వీరః పవనాత్మజః కపిః,
గతామ్బుదే వ్యోమ్ని విశుద్ధమణ్డలః
శశీవ నక్షత్రగణోపశోభితః. 16

ప్ర. అ. హరిణామ్=వానరులయొక్క, మహత్=గొప్పదైన, తత్ బలమ్=ఆ సైన్యమును, ప్రకర్షన్=లాగికొనివెళ్ళుచున్న, వీరః=వీరుడైన, పవనాత్మజః=వాయు పుత్రుడైన, సః కపిః=ఆ హనుమంతుడు,గతామ్బుదే=పోయిన మేఘములు గల, వ్యోమ్ని= ఆకాశమునందు, నక్షత్రగణోపశోభితః=నక్షత్రముల గణములచేత శోభింపచేయబడిన, శశీవ=చంద్రుడు వలె, బభూవ=ఉండెను.

తా. విశాలమైన ఆ వానరసైన్యమును తీసుకొని వెళ్లుచున్న వీరుడైన ఆ వాయుకుమారుడు మేఘములు లేని ఆకాశమునందు నక్షత్రగణములతో ప్రకాశించుచున్న పరిశుద్ధమైన చంద్రమండలము వలె నుండెను. 16

మూ. అతిబల బలమాశ్రితస్తవాహం
హరివరవిక్రమ విక్రమైరనల్పైః,
పవనసుత యథాధిగమ్యతే సా
జనకసుతా హనుమంస్తథా కురుష్వ. 17

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కిన్ధాకాణ్డే
చతుశ్చత్వారింశః పర్గః

ప్ర. అ. అతిబల=అధికమైన బలము కలవాడా! హరివరవిక్రమ=శ్రేష్ఠమైన సింహము వంటి పరాక్రమము కలవాడా! పవనసుత!=వాయుపుత్రుడా! హనుమన్=హనుమంతుడా! అహమ్=నేను, తవ=నీయొక్క, బలమ్ = బలమును, ఆశ్రితః=ఆశ్రయించి ఉన్నాను. అనల్పైః=అధికములైన, విక్రమైః= పరాక్రమములచేత, సా=ఆ, జనకసుతా=సీత, యథా=ఎట్లు, అధిగమ్యతే= పొందబడునో, తథా=అట్లు, కురుష్వ=చేయుము.

తా. సింహము వంటి పరాక్రమము గల మహాబలశాలివైన ఓ! వాయుకు

మారా! నేను నీ బలముపై ఆధారపడి ఉన్నాను. అత్యధికమైన పరాక్రమమును చూపి ఆ సీత లభించు నట్లు చేయుము. 17

"బాలానందిని" యను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో నలుబదినాల్గవసర్గ సమాప్తము.

అథ పఞ్చచత్వారింశః సర్గః

[ఆ యా దిక్కులకు వెళ్లుచున్న వానరులు సుగ్రీవుని సమక్షమున తమ ఉత్సాహమును ప్రదర్శించు మాటలు చెప్పుట]

మూ. పర్యాంశ్చాహూయ సుగ్రీవః ప్లవగాన్ ప్లవగర్షభః,
సమస్తాంశ్చాబ్రవీద్రాజా రామకార్యార్థసిద్ధయే. 1
ఏవమేతద్విచేతవ్యం భవద్భిర్వానరోత్తమైః.

ప్ర. అ. ప్లవగర్షభః=వానరశ్రేష్ఠుడు, రాజా=రాజు అయిన, సుగ్రీవః=సుగ్రీవుడు, పర్యాన్=సమస్తమైన, ప్లవగాన్=వానరులను, ఆహూయ=పిలచి, రామకార్యార్థసిద్ధయే=రాముని కార్యముయొక్క ప్రయోజనము సిద్ధించుటకొరకు, సమస్తాన్=సమస్తమైన వారిని గూర్చి, అబ్రవీత్=పలికెను. వానరోత్తమైః=వానరశ్రేష్ఠులైన, భవద్భిః= మీచేత, ఏవమ్=ఇట్లు, ఏతత్=ఇది, విచేతవ్యమ్=వెదకదగినది.

తా. వానరశ్రేష్ఠుడు రాజు అయిన సుగ్రీవుడు, ఆ వానరులందరిని పిలచి, రాముని కార్యమును సాధించుటకై వారితో ఇట్లనెను. వానరశ్రేష్ఠులైన మీరు నేను చెప్పిన విధముగా అన్వేషణము చేయవలెను. 1

మూ. తదుగ్రశాసనం భర్తుర్విజ్ఞాయ హరిపుఙ్గవాః, 2
శలభా ఇవ పఞ్ఛాద్య మేదినీం సమ్ప్రతస్థిరే.

ప్ర. అ._ హరిపుఙ్గవాః=వానరశ్రేష్ఠులు, భర్తుః=ప్రభువుయొక్క, తత్=ఆ, ఉగ్రశాసనమ్=ఉగ్రమైన ఆజ్ఞను, విజ్ఞాయ=తెలిసికొని, మేదినీమ్=భూమిని, శలభా ఇవ=మిడతల వలె, పఞ్ఛాద్య=కప్పి; సమ్ప్రతస్థిరే=బయలుదేరిరి.

తా. ఆ వానరశ్రేష్ఠులు ప్రభువైన సుగ్రీవుని ఉగ్రమైన శాసనమును విని భూమిని మిడతల దండు వలె కప్పి వేయుచు ప్రయాణమైరి. 2

మూ. రామః ప్రస్రవణే తస్మిన్న్యవసత్సహలక్ష్మణః, 3
ప్రతీక్షమాణస్తం మాసం యః సీతాధిగమే కృతః.

ప్ర. అ. రామః=రాముడు, సహలక్ష్మణః=లక్ష్మణసహితుడై, యః=ఏది, సీతాధిగమే=సీతను చూచుటకు, కృతః=విధింపబడినదో, తం మాసమ్=ఆ మాసమును, ప్రతీక్షమాణః=నిరీక్షించుచు, తస్మిన్ ప్రస్రవణే=ఆ ప్రస్రవణ పర్వతముమీద, న్యవసత్=నివసించెను.

తా. రాముడు లక్ష్మణసహితుడై సీతను చూచుటకు సుగ్రీవుడు వానరులకు

విధించిన ఆ మాపము ఆ ప్రస్రవణపర్వతముమీద నివసించెను. 3

మూ. ఉత్తరాం తు దిశం రమ్యాం గిరిరాజసమావృతామ్, 4
ప్రతస్థే సహసా వీరో హరిః శతబలస్తదా.

ప్ర. అ. తదా=అపుడు, శతబలః=శతబలు డను, వీరః=వీరుడైన, హరిః= వానరుడు, గిరిరాజసమావృతామ్=పర్వతరాజైన హిమవంతునితో కూడిన, రమ్యామ్=సుందరమైన, ఉత్తరాం దిశమ్=ఉత్తరదిక్కును గూర్చి, సహసా=వెంటనే, ప్రతస్థే=ప్రయాణమాయెను.

తా. అపుడు శతబలుడు అను వీరుడైన వానరుడు, హిమవంతునితో కూడిన సుందరమైన ఉత్తరదిక్కునకు వెంటనే బయలుదేరి వెళ్లెను. 4

మూ. పూర్వాం దిశం ప్రతియయౌ వినతో హరియూథపః, 5
తారాజ్గదాదిసహితః ప్లవగః పవనాత్మజః,
అగస్త్యాచరితామాశాం దక్షిణాం హరియూథపః. 6

ప్ర. అ. హరియూథపః=వానరసేనానాయకుడైన, వినతః=వినతుడు, పూర్వాం దిశం ప్రతి= తూర్పు దిక్కును గూర్చి, యయౌ=వెళ్లెను. హరియూథపః=వానరసే నానాయకుడు, పవనాత్మజః=వాయుకుమారుడు అయిన, ప్లవగః=హనుమంతుడు, తారాజ్గదాదిసహితః= తారుడు, అంగదుడు మొదలైన వారితో కూడినవాడై, అగస్త్యాచరితామ్=అగస్త్యునిచేత సంచరించబడిన, దక్షిణామ్ ఆశామ్=దక్షిణదిక్కును గూర్చి వెళ్లెను.

తా. వానరనాయకుడైన వినతుడు తూర్పు దిక్కుకు వెళ్లెను. వానరనా యకుడైన హనుమంతుడు తారాంగదాదులతో కలిసి అగస్త్యుని సంచారస్థానమైన దక్షిణదిక్కునకు వెళ్లెను. 5,6

మూ. పశ్చిమాం చ దిశం ఘోరాం సుషేణః ప్లవగోత్తమః,
ప్రతస్థే హరిశార్దూలో దిశం వరుణపాలితామ్. 7

ప్ర. అ. ప్లవగేశ్వరః=వానరప్రభువైన, హరిశార్దూలః=వానరశ్రేష్ఠుడైన, సుషేణః= సుషేణుడు, వరుణపాలితామ్ దిశమ్=వరుణునిచేత పాలింపబడిన దిక్కైన, ఘోరామ్=భయంకరమైన, పశ్చిమాం దిశమ్=పశ్చిమదిక్కును గూర్చి, ప్రతస్థే=ప్రయాణ మాయెను.

తా. వానరశ్రేష్ఠుడు, వానరనాయకుడు అయిన సుషేణుడు వరుణునిచేత పాలింపబడిన భయంకరమైన పశ్చిమదిక్కునకు వెళ్లెను. 7

మూ. తతః పర్వా దిశో రాజా చోదయిత్వా యథాతథమ్,
కపిసేనాపతీస్వీరో ముమోద సుఖితః సుఖమ్. 8

ప్ర. అ. తతః=అటుపిమ్మట, వీరః=వీరుడైన, రాజా=సుగ్రీవుడు, కపి సేనాపతీన్= వానరసేనానాయకులను, యథాతథమ్=తగు విధముగా, సర్వాః దిశః=అన్ని దిక్కులను గూర్చి, చోదయిత్వా=పంపి, సుఖితః=సుఖముగలవాడై, సుఖమ్=సుఖముగా, ముమోద= ఆనందించెను.

తా. వీరుడైన సుగ్రీవుడు వానరసేనానాయకులను తగు విధముగా పలు దిక్కులకు పంపి సుఖవంతుడై ఆనందించెను. 8

మూ. ఏవం పఞ్చోదితాః సర్వే రాజ్ఞా వానరయూథపాః,
స్వాం స్వాం దిశమభిప్రేత్య త్వరితాః సమ్ప్రతస్థిరే. 9

ప్ర. అ. రాజ్ఞా=రాజుచేత, ఏవమ్=ఇట్లు, పఞ్చోదితాః=పంపబడిన, సర్వే= సమస్తమైన, వానరయూథపాః=వానరనాయకులు, స్వాం స్వామ్=తమ తమ, దిశమ్= దిక్కును, అభిప్రేత్య=ఉద్దేశించి, త్వరితాః=తొందరపడుచున్నవారై, సమ్ప్రతస్థిరే= ప్రయాణమైరి.

తా. సుగ్రీవునిచే పంపబడిన ఆ వానరసేనానాయకు లందరు తొందరపడుచు తమ తమ దిక్కులకు ప్రయాణ మైరి. 9

మూ. నదన్తశ్చోన్నదన్తశ్చ గర్జన్తశ్చ ప్లవఙ్గమాః,
క్ష్వేడన్తో ధావమానాశ్చ వినదన్తో మహాబలాః. 10

ప్ర. అ. మహాబలాః=గొప్ప బలము గల, ప్లవఙ్గమాః=వానరులు, నదన్తః=ధ్వని చేయుచున్నవారై, ఉన్నదన్తశ్చ=అరచుచున్నవారై, గర్జన్తశ్చ=గర్జించు చున్నవారై, క్ష్వేడన్తః= సింహనాదము చేయుచున్నవారై, వినదన్తః=వికృతనాదములు చేయుచున్నవారై, ధావమానాశ్చ= పరుగెత్తుచున్నవారై, వెళ్లిరి.

తా. గొప్ప బలము గల ఆ వానరులు ధ్వని చేయుచు, అరచుచు, గర్జించుచు, సింహనాదము చేయుచు, వికృతముగా అరచుచు, పరుగెత్తుచు వెళ్లిరి.

మూ. ఏవం పఞ్చోదితాః సర్వే రాజ్ఞా వానరయూథపాః,
ఆనయిష్యామహే సీతాం హనిష్యామశ్చ రావణమ్. 11

ప్ర. అ. రాజ్ఞా=సుగ్రీవునిచేత, ఏవమ్=ఇట్లు, పఞ్చోదితాః=పంపబడిన, సర్వే=సమస్తమైన, వానరయూథపాః=వానరసేనానాయకులు, సీతామ్=సీతను, ఆనయిష్యామహే=తీసుకొని వచ్చెదము. రావణమ్=రావణుని, హనిష్యామశ్చ=చంపెదము.

తా. సుగ్రీవునిచే పంపబడిన ఆ వానరు లందరు "రావణుని చంపి సీతను తీసుకొనివచ్చెదము" అని పలికిరి. 11

మూ. అహమేకో వధిష్యామి ప్రాప్తం రావణమాహవే,
తతశ్చోన్మథ్య సహసా హరిష్యే జనకాత్మజామ్. 12

ప్ర. అ. అహమ్=నేను, ఏకః=ఒక్కడనే, ఆహవే=యుద్ధమునందు, ప్రాప్తమ్= వచ్చిన, రావణమ్=రావణుని, వధిష్యామి=చంపగలను. తతశ్చ=అటుపిమ్మట, ఉన్మథ్య= రాక్షసులను పీడించి, సహసా=శీఘ్రముగా, జనకాత్మజామ్=సీతను, ఆహరిష్యే=తీసుకొని వచ్చెదను.

తా. "యుద్ధమునకు వచ్చిన రావణుని నేను ఒక్కడినే చంపెదను. పిమ్మట రాక్షసులను జయించి సీతను శీఘ్రముగా తీసుకొని వచ్చెదను" అని ఒకడనెను. 12

మూ. వేపమానాం శ్రమేణాద్య భవద్భిః స్థీయతామితి,
ఏక ఏవాహరిష్యామి పాతాలాదపి జానకీమ్. 13

ప్ర. అ. శ్రమేణ=శ్రమచేత, వేపమానామ్=వణకుచున్న, జానకీమ్=సీతను, పాతాలాదపి=పాతాళమునుండైనా, ఏక ఏవ=నేనొక్కడనే, ఆహరిష్యామి=తీసుకొని వచ్చెదను. అద్య=ఇపుడు, భవద్భిఃమీరు, స్థీయతామ్=ఉందురుగాక, ఇతి=అని, (ఒకడు పలికెను).

తా. "శ్రమచేత వణకుచున్న సీతను పాతాళమునుంచియైన నే నొక్కడనే తీసుకొని వచ్చెదను. మీరందరు ఇక్కడనే ఉందుడు." అని మరొకడు పలికెను.

మూ. విధమిష్యామ్యహం వృక్షాన్ దారయిష్యామ్యహం గిరీన్,
ధరణీం దారయిష్యామి క్షోభయిష్యామి సాగరాన్. 14

ప్ర. అ. అహమ్=నేను, వృక్షాన్=వృక్షములను, విధమిష్యామి=దూరముగా విసిరివేసెదను. గిరీన్=పర్వతములను, దారయిష్యామి=చీల్చెదను. ధరణీమ్=భూమిని, దారయిష్యామి=చీల్చెదను. సాగరాన్=సముద్రములను, క్షోభయిష్యామి=క్షోభింపచేసెదను.

తా. "నేను వృక్షములను విసిరివేసెదను. పర్వతములను భూమిని చీల్చివేసెదను. సాగరములను క్షోభింపచేసెదను" అని మరొకడు పలికెను. 14

మూ. అహం యోజనసఙ్ఖ్యాయాః ప్లవేయం వాత్ర సంశయః,
శతయోజనసఙ్ఖ్యాయాః శతం సమధికం హ్యహమ్. 15

ప్ర. అ. అహమ్=నేను, యోజనసఙ్ఖ్యాయాఃయోజనసంఖ్యయొక్క, శతమ్=శతమును, ప్లవేయమ్=ఎగిరెదను. అహమ్=నేను, శతయోజనసఙ్ఖ్యాయాఃనూరు యోజనముల సంఖ్యకంటె, సమధికమ్=అధికముగా, ఎగిరెదను. అత్ర=దీనియందు, సంశయఃసంశయము, న=లేదు.

తా. "నేను నూరు యోజనముల దూరము ఎగురగలను" అని ఒకడు, "నేను నూరు యోజనములకంటె ఎక్కువ దూరము ఎగురగలను; సందేహము లేదు" అని మరొకడు పలికెను. 15

మూ. భూతలే సాగరే వాఽపి శైలేషు చ వనేషు చ,
పాతాళస్యాపి వా మధ్యే న మమాచ్ఛిద్యతే గతిః. 16

ప్ర. అ. భూతలే=భూతలమునందు గాని, సాగరే వాఽపి=సముద్రము నందుగాని, శైలేషు చ=పర్వతములయందుగాని, వనేషు చ=వనములందు గాని, పాతాళస్య= పాతాళముయొక్క, మధ్యే వాపి=మధ్యయందు గాని, మమ=నాయొక్క, గతిః= గమనము, న ఆచ్ఛిద్యతే=అడ్డుకొనబడదు.

తా. భూతలమునందు కాని, సముద్రమునందుగాని, పర్వతములందు గాని, వనములందు గాని, పాతాళమధ్యమునందు గాని, నా గమనమునకు అడ్డు లేదని మరొక వానరుడు చెప్పెను. 16

మూ. ఇత్యేకైకస్తదా తత్ర వానరా బలదర్పితాః,
ఊచుశ్చ వచనం తస్య హరిరాజస్య సంనిధౌ. 17

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కింధాకాణ్డే
పఞ్చచత్వారింశః సర్గః.

ప్ర. అ. తదా=అపుడు, బలదర్పితాః=బలముచేత గర్వించిన, వానరాః=వాన రులు, తత్ర=అక్కడ, తస్య=ఆ, హరిరాజస్య=సుగ్రీవునియొక్క, సంనిధౌ=సన్నిధి యందు, ఏకైకః=ఒక్కొక్కడు, ఇతి=ఇట్లు, వచనమ్=వచనమును, ఊచుః=పలికిరి.

తా. అపుడు బలముచేత గర్వించిన ఆ వానరులు ఒక్కరొక్కరుగా ఆ సుగ్రీవుని సమక్షమున ఈ విధముగా పలికిరి. 17

"బాలానందిని" యను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో నలుబదిఐదవ సర్గ సమాప్తము.

అథ షట్‌చత్వారింశః సర్గః

[సుగ్రీవుడు తాను భూమండలము నంతను తిరిగినట్లు రామునితో చెప్పుట]

మూ. గతేషు వానరేన్ద్రేషు రామః సుగ్రీవమబ్రవీత్,
కథం భవాన్విజానీతే సర్వం వై మణ్డలం భువః. 1

ప్ర. అ. వానరేన్ద్రేషు=వానరనాయకులు, గతేషు=వెళ్లినవారగుచుండగా, రామః= రాముడు, సుగ్రీవమ్=సుగ్రీవుని గూర్చి, అబ్రవీత్=పలికెను. భవాన్=నీవు, భువః= భూమియొక్క, సర్వమ్=సమస్తమైన, మణ్డలమ్=మండలమును, కథమ్=ఎట్లు, విజానీతే=ఎరుగుదువు.

తా. ఆ వానరనాయకు లందరు వెళ్లిన పిమ్మట "నీకు ఈ భూమండలము అంతను గూర్చి ఎట్లు తెలియును" అని రాముడు సుగ్రీవుని ప్రశ్నించెను. 1

మూ. సుగ్రీవశ్చ తతో రామమువాచ ప్రణతాత్మవాన్,
శ్రూయతాం సర్వమాఖ్యాస్యే విస్తరేణ వచో మమ. 2

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సుగ్రీవః=సుగ్రీవుడు, ప్రణతాత్మవాన్=వంచబడిన దేహము కలవాడై, రామమ్=రాముని గూర్చి, ఉవాచ=పలికెను. సర్వమ్=సమస్తమును, విస్తరేణ=విస్తారముతో, ఆఖ్యాస్యే=చెప్పగలను. మమ=నాయొక్క, వచః=వచనము, శ్రూయతామ్=వినబడుగాక.

తా. అపుడు సుగ్రీవుడు సవినయముగా వంగి రామునితో ఇట్లనెను. అంతను సవిస్తరముగా చెప్పెదను. వినుము. 2

మూ. యదా తు దున్దుభిం నామ దానవం మహిషాకృతిమ్,
ప్రతికాలయతే వాలీ మలయం ప్రతి పర్వతమ్. 3
తదా వివేశ మహిషో మలయస్య గుహాం ప్రతి,
వివేశ వాలీ తత్రాపి మలయం తజ్జిఘాంసయా. 4

ప్ర. అ. వాలీ=వాలి, మహిషాకృతిమ్=మహిషరూపము గల, దున్దుభిం నామ= దుందుభి అను, దానవమ్=దానవుని, యదా=ఎపుడు, మలయం పర్వతం ప్రతి= మలయపర్వతమును గూర్చి, ప్రతికాలయతే=తరిమెనో, తదా=అపుడు, మహిషః=ఆ మహిషము, మలయస్య=మలయపర్వతముయొక్క, గుహాం ప్రతి=గుహను గూర్చి, వివేశ= ప్రవేశించెను. వాలీ=వాలి, తజ్జిఘాంసయా=వానిని చంపవలె ననుఇచ్ఛచేత, తత్రాపి=అక్కడ కూడ, మలయమ్=మలయపర్వతమును, వివేశ=ప్రవేశించెను.

తా. మహిషరూపములో వచ్చిన దుందుభి అను దానవుని వాలి మలయ పర్వతము వైపు తరుమగా, ఆ మహిషము మలయపర్వతగుహలో ప్రవేశించెను. వాలి అక్కడ కూడ వానిని చంపవలెనను కోరికతో ఆ గుహలో ప్రవేశించెను. 3,4

మూ. తతోఽహం తత్ర నిక్షిప్తో గుహాద్వారి వినీతవత్ ,
న చ నిష్క్రామతే వాలీ తదా సంవత్సరే గతే. 5

ప్ర. అ. తతః=అటుపిమ్మట, వినీతవత్=వినయవంతుడనైన, అహమ్=నేను, తత్ర= అక్కడ, గుహాద్వారి=గుహాద్వారమునందు, నిక్షిప్తః= ఉంచబడితిని. తదా = అప్పుడు, సంవత్సరే = సంవత్సరము, గతే = గడిచినను, వాలీ = వాలి, న నిష్క్రామతే = బయటకు రాలేదు.

తా. పిమ్మట వినయవంతుడనైన నన్ను గుహాద్వారమునందు ఉంచెను. సంవత్సరము గడిచినను వాలి బయటకు రాలేదు. 5

మూ. తతః క్షతజవేగేన ఆపుపూరే తదా బిలమ్,
తదహం విస్మితో దృష్ట్వా భ్రాతుః శోకవిషార్దితః. 6

ప్ర. అ. తతః = అటుపిమ్మట, బిలమ్ = ఆ బిలము, క్షతజవేగేన = రక్తవేగముచేత, ఆపుపూరే = నింపబడెను. తదా = అపుడు, అహమ్ = నేను, తత్ =దానిని, దృష్ట్వా = చూచి, విస్మితః = ఆశ్చర్యము చెందినవాడనై, భ్రాతుః = సోదరునియొక్క, శోకవిషార్దితః = శోక మను విషముచేత పీడింపబడితిని.

తా. పిమ్మట ఆ గుహ రక్తప్రవాహముచేత నింపబడెను. నేను అది చూచి ఆశ్చర్యపడుచు సోదరునికొరకై కలిగిన శోకమను విషముచేత పీడింపబడితిని. 6

మూ. అథాఽహం గతబుద్ధిస్తు సువ్యక్తం నిహతో గురుః,
శిలా పర్వతసజ్కాశా బిలద్వారి మయా కృతా. 7
అశక్నువన్ నిష్క్రమితుం మహిషో వినశిష్యతి.

ప్ర. అ. అథ = అటు పిమ్మట, గురుః = అన్న, సువ్యక్తమ్ =నిశితముగా, నిహతః = చంపబడినాడు అని, అహమ్ =నేను, గతబుద్ధిః = పొందబడిన బుద్ధి కలవాడను అయితిని. మహిషః = ఆ మహిషము, నిష్క్రమితుమ్ = బయటకి వచ్చుటకు, అశక్నువన్ = సమర్థముకానిదై, వినశిష్యతి = నశించగలదు, (అని తలచి) మయా = నాచేత, పర్వతసజ్కాశా = పర్వతముతో సమానమైన, శిలా = శిల, బిలద్వారి = బిలముయొక్క ద్వారమునందు, కృతా = చేయబడినది.

తా. పిమ్మట నేను "నిశితముగా అన్న చంపబడినాడు" అని తలచితిని. బయటికి రాజాలక మహిషము మరణించును అను అభిప్రాయముతో నేను పర్వతము వంటి ఒక శిలను గుహాద్వారమునందు ఉంచితిని. 7

మూ. తతోఽ హమాగాం కిష్కిన్ధాం విరాశస్తస్య జీవితే. 8
రాజ్యం చ సుమహత్ప్రాప్య తారాం చ రుమయా సహ,
మిత్రైశ్చ సహితస్తస్య వసామి విగతజ్వరః. 9

ప్ర. అ. తతః = అటు పిమ్మట, అహమ్ =నేను, తస్య = ఆతని యొక్క, జీవితే = జీవితమునందు, నిరాశః = ఆశ లేనివాడనై, కిష్కిన్ధామ్ = కిష్కింధను గూర్చి , ఆగామ్ = వచ్చితిని. సుమహత్ = చాల గొప్పదైన, రాజ్యం చ = రాజ్యమును, రుమయా సహ = రుమతో కూడ, తారాం చ = తారను, ప్రాప్య = పొంది, తస్య = వానియొక్క, మిత్రైః = మిత్రులతో, సహితః = కూడినవాడనై, విగతజ్వరః = పోయిన దుఃఖము కలవాడనై, వసామి = నివసించుచున్నాను.

తా. పిమ్మట నేను వాలి జీవితము విషయమున నిరాశుడనై కిష్కింధకు తిరిగి వచ్చి, విశాలమైన రాజ్యమును, తారను, రుమను పొంది ఆతని మిత్రులతో కలిసి ఏ బాధలు లేక సుఖముగా నివసించుచుంటిని. 8, 9

మూ. ఆజగామ తతో వాలీ హత్వా తం వానరర్షభః,
తతోఽ హమదదాం రాజ్యం గౌరవాద్భయయన్త్రితః. 10

ప్ర. అ. తతః = అటు పిమ్మట, వానరర్షభః = వానరశ్రేష్ఠుడైన, వాలీ = వాలి, తమ్ = వానిని, హత్వా= చంపి, ఆజగామ = వచ్చెను. తతః = అటుపిమ్మట, అహమ్ = నేను, భయయన్త్రితః = భయముచేత పీడింపబడినవాడనై, గౌరవాత్ =గౌరవమువలన, రాజ్యమ్ =రాజ్యమును, అదదామ్ = ఇచ్చితిని.

తా. ఇంతలో వానరశ్రేష్ఠుడైన వాలి ఆ మహిషమును చంపి తిరిగి వచ్చెను. అపుడు నేను భయపడుచు గౌరవపూర్వకముగా రాజ్యమును ఆతని కిచ్చితిని. 10

మూ. స మాం జిఘాంసుర్దుష్టాత్మా వాలీ ప్రవ్యథితేన్ద్రియః,
పరికాలయతే క్రోధాద్ధావన్తం సచివైః సహ. 11

ప్ర. అ. దుష్టాత్మా = దుష్టబుద్ధి గల, సః వాలీ = ఆ వాలి, ప్రవ్యథితేన్ద్రియః = వ్యథ చెందిన ఇంద్రియములు గలవాడై, సచివైః సహ= మంత్రులతో కూడ, ధావన్తమ్ = పరుగెత్తుచున్న, మామ్ = నన్ను, జిఘాంసుః = చంప దలచినవాడై, క్రోధాత్ = కోపమువలన, పరికాలయతే = తరిమెను.

తా. దుష్టబుద్ధి కల ఆ వాలి వ్యథ చెందిన ఇంద్రియములు గలవాడై, నన్ను చంపవలె ననుకోరికతో కోపావిష్టుడై మంత్రులతో కలిసి పారిపోవుచున్న నన్ను తరుముకొని వచ్చెను. 11

మూ. తతోఽహం వాలినా తేన సోఽనుబద్ధః ప్రధావితః,
నదీశ్చ వివిధాః పశ్యన్ వనాని నగరాణి చ. 12

ప్ర. అ. తతః = అటుపిమ్మట, తేన = ఆ, వాలినా = వాలిచేత, అనుబద్ధః = అనుసరించబడిన, సః అహమ్ = నేను, వివిధాః = వివిధములైన, నదీః = నదులను, వనాని = వనములను, నగరాణి చ = నగరములను, పశ్యన్ = చూచుచు, ప్రధావితః = పరుగెత్తినాను.

తా. వాలి తరుమగా నేను అనేక నదులను, వనములను, నగరములను చూచుచు పరుగెత్తితిని. 12

మూ. ఆదర్శతలసఙ్కాశా తతో వై పృథివీ మయా,
అలాతచక్రప్రతిమా దృష్టా గోష్పదవత్కృతా. 13

ప్ర. అ. తతః = అటు పిమ్మట, మయా = నాచేత, పృథివీ = భూమి, ఆదర్శతలసఙ్కాశా = అద్దము పైభాగముతో సమానముగాను, అలాతచక్రప్రతిమా = అలాతచక్రముతో సమానము గాను, (చివర ఎర్రని నిప్పు గల కట్టను గుండ్రముగా వేగముగా త్రిప్పినపుడు అది అగ్నిచక్రము వలె కనబడును. అదే అలాతచక్రము) దృష్టా = చూడబడినది. గోష్పదవత్ = గోష్పదము వలె, (ఎద్దు అడుగు గుర్తు వలె) కృతా = చేయబడినది.

తా. నాకు అప్పుడు భూమి అద్దము పైభాగము వలె, అలాతచక్రము వలె కనబడినది. దానిని గోష్పదమును దాటినట్లు దాటితిని. 13

మూ. పూర్వాం దిశం తతో గత్వా పశ్యామి వివిధాన్ ద్రుమాన్,
పర్వతాన్ సదరీన్ రమ్యాన్ సరాంసి వివిధాని చ. 14

ప్ర. అ. తతః = అక్కడినుండి, పూర్వాం దిశమ్ = తూర్పుదిక్కును గూర్చి, గత్వా = వెళ్లి, వివిధాన్ = అనేకవిధములైన, ద్రుమాన్ = వృక్షములను, సదరీన్ = గుహలతో కూడిన, రమ్యాన్ = రమ్యములైన, పర్వతాన్ = పర్వతములను, వివిధాని = అనేక విధములైన, సరాంసి చ = సరస్సులను, పశ్యామి = చూచితిని.

తా. పిమ్మట నేను తూర్పు దిక్కునకు వెళ్ళి అనేకవృక్షములను, గుహలతో కూడిన రమ్యములైన పర్వతములను, అనేకవిధములైన సరస్సులను చూచితిని. 14

మూ. ఉదయం తత్ర పశ్యామి పర్వతం ధాతుమణ్డితమ్,
క్షీరోదం సాగరం చైవ నిత్యమప్సరసాలయమ్. 15

ప్ర. అ. తత్ర = అక్కడ, ధాతుమణ్డితమ్ = ధాతువులచేత

అలంకరించబడిన, ఉదయం పర్వతమ్ = ఉదయపర్వతమును, నిత్యమ్ = ఎల్లప్పుడు, అప్సరసాలయమ్ = అప్సరసలకు నివాసమైన, క్షీరోదం సాగరం చైవ =క్షీరము ఉదకముగా గల సముద్రమును, పశ్యామి = చూచితిని.

తా. అక్కడ ధాతువులచే అలంకరింపబడిన ఉదయపర్వతమును, నిత్యము అప్సరసలు నివసించు క్షీరసాగరమును చూచితిని. 15

మూ. పరికాల్యమానస్తం తదా వాలినా౽భిద్రుతో హ్యహమ్,
పునరావృత్య సహసా ప్రస్థితో౽హం తదా విభో. 16

ప్ర. అ. విభో=ఓ! ప్రభూ! వాలినా=వాలిచేత, పరికాల్యమానః=తరుమబడుచున్న, అహమ్=నేను, తదా=అపుడు, అభిద్రుతః=పరుగెత్తితిని. తదా=అపుడు, పునః=తిరిగి, ఆవృత్య=వెనుకకు వచ్చి, సహసా=వెంటనే, ప్రస్థితః=ప్రయాణ మైతిని.

తా. ప్రభువైన రామా! వాలి తరుముచుండగా నేను పరుగెత్తుచూ తిరిగి వెనుకకు వచ్చి మరల వెంటనే బయలుదేరితిని. 16

మూ. దిశస్తస్యాస్తతో భూయః ప్రస్థితో దక్షిణాం దిశమ్,
విన్ధ్యపాదపసఙ్కీర్ణాం చన్దనద్రుమశోభితామ్. 17

ప్ర. అ. తతః=అటుపిమ్మట, తస్యాః=ఆ, దిశః=దిక్కునుండి, భూయః=మరల, విన్ధ్యపాదపసఙ్కీర్ణామ్=వింధ్యపర్వతమునందలి వృక్షములతో నిండిన, చన్దనద్రుమశోభితామ్= చందనవృక్షములచేత ప్రకాశింపచేయబడిన, దక్షిణాం దిశమ్=దక్షిణదిక్కును గూర్చి, ప్రస్థితః=ప్రయాణ మైతిని.

తా. పిమ్మట ఆ దిక్కునుండి వింధ్యపర్వత-వృక్షములతో నిండిన చందనవృక్షములతో ప్రకాశించుచున్న దక్షిణదిక్కునకు ప్రయాణ మైతిని. 17

మూ. ద్రుమశైలాన్తరే పశ్యన్ భూయో దక్షిణతో౽పరామ్,
అపరాం చ దిశం ప్రాప్తో వాలినా సమభిద్రుతః. 18

ప్ర. అ. ద్రుమశైలాన్తరే=వృక్షములయొక్క పర్వతములయొక్క మధ్యయందు, దక్షిణతః= దక్షిణదిక్కునుండి, అపరామ్=మరియొక దిక్కును, పశ్యన్=చూచుచు, భూయః=మరల, వాలినా=వాలిచేత, సమభిద్రుతః=తరుమబడినవాడనై, అపరాం దిశమ్=పశ్చిమదిక్కును, ప్రాప్తః=పొందితిని.

తా. అక్కడ వృక్షముల మధ్యనుండి పర్వతముల మధ్యనుండి మరొక దిక్కు వైపునకు చూచుకొనుచు, వాలి తరుముచుండగా పశ్చిమదిక్కునకు వెళ్లితిని.

మూ. స పశ్యన్ వివిధాన్ దేశానస్తం చ గిరిసత్తమమ్,
ప్రాప్య చాస్తం గిరిశ్రేష్ఠముత్తరం సమ్ప్రిధావితః. 19

ప్ర. అ. పః=అట్టి నేను, వివిధాన్=అనేకవిధములైన, దేశాన్=దేశములను, గిరిసత్తమమ్=పర్వతశ్రేష్ఠమైన, అస్తం చ=అస్తాద్రిని, పశ్యన్=చూచుచు, గిరిశ్రేష్ఠమ్=పర్వతశ్రేష్ఠమైన, అస్తమ్=అస్తాద్రిని, ప్రాప్య=పొంది, ఉత్తరమ్=ఉత్తరదిక్కును గూర్చి, సమ్ప్రధావితః=పరుగెత్తితిని.

తా. నేను అక్కడ అనేకప్రదేశములను పర్వతశ్రేష్ఠమైన అస్తాద్రిని చూచుచు, ఆ అస్తాద్రిని చేరి, అక్కడినుండి ఉత్తరము వైపు పరుగెత్తితిని. 19

మూ. హిమవన్తం చ మేరుం చ సముద్రం చ తథోత్తరమ్,
యదా న విన్దే శరణం వాలినా సమభిద్రుతః, 20
తదా మాం బుద్ధిసమ్పన్నో హనుమాన్ వాక్యమబ్రవీత్.

ప్ర. అ. హిమవన్తం చ=హిమవత్పర్వతమును, మేరుం చ=మేరు పర్వతమును, తథా=మరియు, ఉత్తరం సముద్రం చ=ఉత్తరసముద్రమును, (గూర్చి పరుగెత్తితిని). వాలినా=వాలిచేత, సమభిద్రుతః=తరుమబడిన నేను, యదా=ఎప్పుడు, శరణమ్=శరణమును, న విన్దే= పొందలేదో, తదా=అపుడు, బుద్ధిసమ్పన్నః=బుద్ధిమంతుడైన, హనుమాన్= హనుమంతుడు, మామ్=నన్ను గూర్చి, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. నేను హిమవత్పర్వతమునకు, మేరుపర్వతమునకు ఉత్తరసముద్రమువరకు వెళ్లితిని. ఈ విధముగా వాలి తరుముచుండగా రక్షణ మేమియు లభించని నన్ను చూచి బుద్ధిసంపన్నుడైన హనుమంతుడు ఇట్లు పలికెను. 20

మూ. ఇదానీం మే స్మృతం రాజన్ యథా వాలీ హరీశ్వరః. 21
మతఙ్గేన తదా శప్తో హ్యస్మిన్నాశ్రమమణ్డలే.
ప్రవిశేద్యది వా వాలీ మూర్ధా2స్య శతధా భవేత్. 22
తత్ర వాసః సుఖో2స్మాకం నిరుద్విగ్నో భవిష్యతి.

ప్ర. అ. రాజన్=రాజా, హరీశ్వరః=వానరరాజైన, వాలీ=వాలి, తదా=అపుడు, మతఙ్గేన=మతంగమునిచేత, యథా=ఎట్లు, శప్తః=శపించబడినాడో, (అది) మే=నాకు, ఇదానీమ్=ఇపుడు, స్మృతమ్=స్మరింపబడినది. వాలీ=వాలి, అస్మిన్=ఈ, ఆశ్రమమణ్డలే=ఆశ్రమమండలమునందు, ప్రవిశేద్యది=ప్రవేశించినట్లైతే, అస్య=వీనియొక్క, మూర్ధా=శిరస్సు, శతధా=నూరు ముక్కలుగా, భవేత్=అగును. తత్ర=అక్కడ, అస్మాకమ్=మనకు, వాసః=నివాసము, సుఖః=సుఖకరము గాను, నిరుద్విగ్నః=నిర్భయముగాను, భవిష్యతి=కాగలదు.

తా. రాజా! పూర్వము మతంగముని వానరరాజైన వాలిని శపించిన విషయము ఇపుడు నాకు స్మృతికి వచ్చినది. వాలి ఆ ఆశ్రమములో ప్రవేశించినచో, వాని శిరస్సు వంద ముక్కలు అగును. అక్కడ మనకు నివాసము సుఖకరముగాను,

నిర్భయము గాను ఉండును. 21,22

మూ. తత్ర పర్వతమాపాద్య ఋష్యమూకం నృపాత్మజ, 23
వ వివేశ తదా వాలీ మతఙ్గస్య భయాత్తదా.

ప్ర. అ.నృపాత్మజ=రాజకుమారా! తత్ర=అక్కడ, ఋష్యమూకం పర్వతమ్= ఋష్యమూకపర్వతమును, తదా=అపుడు, ఆసాద్య=సమీపించి, వాలీ=వాలి, మతఙ్గస్య =మతంగునియొక్క, భయాత్=భయము వలన, తదా=అపుడు, న వివేశ=ప్రవేశించలేదు.

తా. ఓ! రామా! అపుడు వాలి ఋష్యమూకపర్వతమువరకు వచ్చి, అక్కడ మతంగుని శాపమునకు భయపడి ఆ పర్వతముమీదకు రాలేదు. 23

మూ. ఏవం మయా తదా రాజన్ ప్రత్యక్షముపలక్షితమ్,
పృథివీమణ్డలం సర్వం గుహామస్మ్యాగతస్తతః. 24

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కింధాకాణ్డే
షట్‌చత్వారింశః సర్గః.

ప్ర. అ. రాజన్=ఓ! రాజా! ఏవమ్=ఈ విధముగా, తదా=అపుడు, సర్వమ్= సమస్తమైన, పృథివీమణ్డలమ్=భూమండలము, ప్రత్యక్షమ్=ప్రత్యక్షముగా, మయా= నాచేత, ఉపలక్షితమ్=చూడబడినది. గుహామ్=గుహను గూర్చి, తతః=అటుపిమ్మట, ఆగతః అస్మి=వచ్చి ఉన్నాను.

తా. రామా! అపుడు నేను ఈ విధముగా భూమండల మంతను ప్రత్యక్షముగా చూచి ఈ పర్వతగుహ చేరినాను. 24

"బాలానందిని" యను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో
నలుబది ఆరవ సర్గ సమాప్తము.

అథ పఞ్చచత్వారింశః సర్గః

[తూర్పు, ఉత్తరము, పడమర దిక్కులకు వెళ్లిన వానరులు నిరాశతో తిరిగివచ్చుట]

మూ. దర్శనార్థం తు వైదేహ్యాః పర్వతః కపికుఞ్జరాః,
వ్యాదిష్టాః కపిరాజేన యథోక్తం జగ్ముర్ఞ్జసా. 1

ప్ర. అ.కపిరాజేన=సుగ్రీవునిచేత, వ్యాదిష్టాఃఆజ్ఞాపించబడిన, కపికుఞ్జరాఃవానరశ్రేష్ఠులు, యథోక్తమ్=చెప్పిన విధముగా, వైదేహ్యాఃసీతయొక్క, దర్శనార్థమ్=దర్శనము కొరకు, అఞ్జసాశీఘ్రముగా, పర్వతాఃఅన్ని వైపుల, జగ్ముఃవెళ్లిరి.

తా. సుగ్రీవునిచే ఆజ్ఞాపించబడిన ఆ వానరశ్రేష్ఠులు సీతను వెదకుటకై ఆతడు చెప్పిన విధముగా శీఘ్రముగా అన్ని వైపులకు వెళ్లిరి. 1

మూ. తే పరాంపి పరిత్క్రష్టానాకాశం నగరాణి చ,
నదీదుర్గాంస్తథా దేశాన్ విచిన్వన్తి సమన్తతః. 2

ప్ర. అ. తేవారు, పరాంసిపరస్సులను, పరిత్క్రష్టాన్నదులను, డొంకలను, ఆకాశమ్ఆకాశమును, నగరాణి చనగరములను, తథామరియు, నదీదుర్గాన్=నదులచేత ప్రవేశింప శక్యము గాకున్న, దేశాన్దేశములను, సమన్తతఃఅంతట, విచిన్వన్తి= అన్వేషించిరి.

తా. ఆ వానరులు సరస్సులు, నదులు, డొంకలు, వృక్షాదులు లేని ప్రదేశములు, నగరములు, నదులచేత దుర్గమముగా ఉన్న ప్రదేశములు - వీటి నన్నిటిని అంతటా వెదకిరి. 2

మూ. సుగ్రీవేణ సమాఖ్యాతాః సర్వే వానరయూథపాః,
తత్ర దేశాన్విచిన్వన్తి సశైలవనకాననాన్. 3

ప్ర. అ. సుగ్రీవేణ=సుగ్రీవునిచేత, సమాఖ్యాతాఃబోధింపబడిన, సర్వేసమస్తమైన, వానరయూథపాఃవానరసేనానాయకులు, తత్రఅక్కడ, సశైలవనకాననాన్=పర్వతములతోను, వనములతోను, అరణ్యములతోను కూడిన, దేశాన్దేశములను, విచిన్వన్తి=వెదకిరి.

తా. సుగ్రీవునిచేత ఆజ్ఞాపింపబడిన ఆ వానరనాయకు లందరు అక్కడ పర్వతములు, వనములు, అరణ్యములు - వీటితో కూడిన దేశములను అన్వేషించిరి.

మూ. విచిత్య దివసం సర్వే సీతాధిగమనే ధృతాః,
సమాయాన్తి స్మ మేదిన్యాం నిశాకాలేషు వానరాః. 4

ప్ర. అ. సర్వే=సమస్తమైన, వానరాః=వానరులు, సీతాధిగమనే=సీతను పొందుటయందు, ధృతాః=ఉద్యుక్తులై, దివసమ్=పగటి భాగమంతా, విచిత్య=వెదకి, నిశాకాలేషు=రాత్రిసమయములయందు, మేదిన్యామ్=భూమియందు, సమాయాన్తి స్మ= కలిసికొనుచుండిరి.

తా. సీతను పొందవలెనను దృఢసంకల్పముతో ఆ వానరు లందరు పగలంతా వెదకి, రాత్రి సమయములయందు భూమిపై వచ్చి కలుసుకొనుచుండిరి.

మూ. సర్వర్తుకాంశ్చ దేశేషు వానరాః సఫలద్రుమాన్,
ఆసాద్య రజనీం శయ్యాం చక్రుః సర్వేష్వహస్సు తే. 5

ప్ర. అ. తే వానరాః=ఆ వానరులు, సర్వేషు=సమస్తమైన, అహస్సు= దినములయందు, సర్వర్తుకాన్=సమస్త ఋతువులకు సంబంధించిన, సఫలద్రు మాన్=ఫలములతో కూడిన వృక్షములను, దేశేషు=ఆ యా ప్రదేశములయందు, ఆసాద్య=పొంది, రజనీమ్= రాత్రిని (రాత్రియందు) శయ్యామ్=శయ్యను, చక్రుః=చేసిరి.

తా. ఆ వానరులు అన్ని దినములయందు రాత్రి యగుపరికి ఆ యా ప్రదేశములలో, అన్ని ఋతువులకు సంబంధించిన ఫలవృక్షములను చేరి శయనించుచుండిరి. 5

మూ. తదహః ప్రథమం కృత్వా మాసే ప్రస్రవణం గతాః,
కపిరాజేన సఙ్గమ్య నిరాశాః కపికుఞ్జరాః. 6

ప్ర. అ. తత్ అహః=ఆ దివసమును, ప్రథమమ్=మొదటిదాని నిగా, కృత్వా=చేసికొని, మాసే=ఒక మాసములో, కపికుఞ్జరాః=వానరశ్రేష్ఠులు, నిరాశాః=నిరాశులై, ప్రస్రవణమ్=ప్రస్రవణపర్వతమును గూర్చి, గతాః=వెళ్లినవారై, కపిరాజేన=సుగ్రీవునితో, సఙ్గమ్య=కలిసి (చెప్పిరి).

తా. బయలుదేరిన రోజు మొదలు ఒక మాసమునందు వానరశ్రేష్ఠులు సీత జాడ తెలియక నిరాశులై ప్రస్రవణపర్వతమునందు ఉన్న సుగ్రీవుని వద్దకు తిరిగి వచ్చిరి. 6

మూ. విచిత్య తు దిశం పూర్వాం యథోక్తాం పతివైః సహ,
అదృష్ట్వా వినతః సీతామాజగామ మహాబలః. 7

ప్ర. అ. మహాబలః=గొప్ప బలము గల, వినతః=వినతుడు, పతివైః సహ= సహాయులతో కూడ, యథోక్తామ్=చెప్పబడిన విధముగా ఉన్న, పూర్వాం దిశమ్=తూర్పు దిక్కును, విచిత్య=అన్వేషించి, సీతామ్=సీతను, అదృష్ట్వా=చూడక, ఆజగామ=

తిరిగి వచ్చెను.

తా. మహాబలశాలియైన వినతుడు సహాయులతో కూడి సుగ్రీవుడు చెప్పిన విధముగా ఉన్న తూర్పుదిక్కును అన్వేషించి సీతను కానక తిరిగి వచ్చెను. 7

మూ. దిశమప్యుత్తరాం సర్వాం విచిత్య స మహాకపిః,
ఆగతః సహ సైన్యేన వీరః శతబలస్తదా. 8

ప్ర. అ. తదా=అపుడు, వీరః=వీరుడైన, మహాకపిః=వానరనాయకుడైన, శతబలః=శతబలుడు, సైన్యేన సహ=సైన్యముతో కూడ, సర్వామ్=సమస్తమైన, ఉత్తరాం దిశమ్= ఉత్తరదిక్కును, విచిత్య=వెదకి, ఆగతః=వచ్చినాడు.

తా. వీరుడైన శతబలు డను మహావానరుడు సైన్యముతో వెళ్లి ఉత్తరదిక్కును అన్వేషించి తిరిగి వచ్చెను. 8

మూ. సుషేణః పశ్చిమామాశాం విచిత్య సహ వానరైః,
సమేత్య మాసే పూర్ణే తు సుగ్రీవముపచక్రమే. 9

ప్ర. అ. సుషేణః=సుషేణుడు, వానరైః సహ=వానరులతో కూడ, పశ్చిమామ్ ఆశామ్= పశ్చిమదిక్కును, విచిత్య=వెదకి, మాసే=మాసము, పూర్ణే తు=పూర్ణమైనది అగుచుండగా, సమేత్య=తిరిగి వచ్చి, సుగ్రీవమ్=సుగ్రీవుని, ఉపచక్రమే=సమీపించెను.

తా. సుషేణుడు వానరులతో కలిసి పశ్చిమదిక్కునకు వెళ్లి అక్కడ వెదకి ఒక మాసము నిండగానే తిరిగి వచ్చి సుగ్రీవుని కలిసెను. 9

మూ. తం ప్రస్రవణపృష్ఠస్థం సమాసాద్యాభివాద్య చ,
ఆసీనం సహ రామేణ సుగ్రీవమిదమబ్రువన్. 10

ప్ర. అ. రామేణ సహ=రామునితో కూడ, ఆసీనమ్=కూర్చున్న, ప్రస్రవణపృష్ఠస్థమ్= ప్రస్రవణపర్వతము పైభాగమునం దున్న, తం సుగ్రీవమ్=ఆ సుగ్రీవుని, ఆసాద్య=పొంది, అభివాద్య చ=నమస్కరించి, ఇదమ్=ఈ వాక్యమును అబ్రువన్=పలికిరి.

తా. ప్రస్రవణపర్వతము పైన రామునితో కలిసి కూర్చున్న ఆ సుగ్రీవుని వద్దకు వెళ్లి నమస్కరించి ఇట్లు పలికిరి. 10

మూ. విచితాః పర్వతాః సర్వే వనాని గహనాని చ,
నిమ్నగాః సాగరాన్తాశ్చ సర్వే జనపదాశ్చ యే. 11

ప్ర. అ. సర్వే=సమస్తమైన, పర్వతాః=పర్వతములు, విచితాః=వెదకబడినవి, గహనాని=దట్టమైన, వనాని చ=వనములు, నిమ్నగాః=నదులు, సాగరాన్తాశ్చ= సముద్రప్రాంతప్రదేశములు, యే=ఏ, జనపదాశ్చ= గ్రామములున్నవో, సర్వే=అవన్నీ (వెదకబడినవి).

తా. అన్ని పర్వతములు, దట్టమైన వనములు, నదులు, సముద్రప్రాంత భూములు, అన్ని గ్రామములు వెదకినాము. 11

మూ. గుహాశ్చ విచితాః సర్వా యాశ్చ తే పరికీర్తితాః,
విచితాశ్చ మహాగుల్మా లతావితతసన్తతాః. 12

ప్ర. అ. సర్వాః=సమస్తమైన, తే=నీచేత, పరికీర్తితాః=చెప్పబడిన, యాః=ఏ, గుహాః=గుహ లున్నవో అవి, విచితాః=వెదకబడినవి. లతావితతసన్తతాః=లతలు దట్టముగా అల్లుకొనిన, మహాగుల్మాః=పెద్ద పొదలు, విచితాః=వెదకబడినవి.

తా. నీవు చెప్పిన అన్ని గుహలను వెదకితిమి. లతలు దట్టముగా అల్లుకొనిన పెద్ద పొదలను వెదకితిమి. 12

మూ. గహనేషు చ దేశేషు దుర్గేషు విషమేషు చ,
సత్త్వాన్యతిప్రమాణాని విచితాని హతాని చ, 13
యే చైవ గహనా దేశా విచితాస్తే పునః పునః.

ప్ర. అ. గహనేషు=దట్టముగా ఉన్నవి, దుర్గేషు=ప్రవేశింపశక్యము గానివి, విషమేషు చ=ఎగుడు దిగుడుగా ఉన్నవి అయిన, దేశేషు=ప్రదేశములయందు, అతిప్రమాణాని=పెద్ద ప్రమాణము గల, సత్త్వాని=జంతువులు, విచితాని=వెదకబడినవి. హతాని చ=చంపబడినవి కూడ. గహనాః=ప్రవేశింప శక్యము గాని, యే=ఏ, దేశాః=దేశము లున్నవో, తే=అవి, పునః పునః=మాటిమాటికి, విచితాః=వెదకబడినవి.

తా. దట్టముగా ప్రవేశింపశక్యముగాక విషమముగా ఉన్న ప్రదేశములలో పెద్ద ప్రమాణము గల ప్రాణులను వెదకి చంపి వేసితిమి. ప్రవేశింప శక్యము గాని ప్రదేశములలో చాలా సార్లు అన్వేషించితిమి. 13

మూ. ఉదారసత్త్వాభిజనో హనూమాన్
స మైథిలీం జ్ఞాస్యతి వానరేన్ద్ర!
దిశం తు యామేవ గతా తు సీతా
తామాస్థితో వాయుసుతో హనూమాన్. 14

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కింధాకాణ్డే
పఞ్చచత్వారింశః సర్గః.

ప్ర. అ. వానరేన్ద్ర=ఓ! వానరరాజా! ఉదారసత్త్వాభిజనః=ఉత్తమమైన బలము, కులము గల, సః=ఆ, హనూమాన్=హనుమంతుడు, మైథిలీమ్=సీతను, జ్ఞాస్యతి=తెలిసికొనగలడు. సీతా=సీత, యామ్ ఏవ=ఏ, దిశమ్=దిక్కును గూర్చి, గతా=వెళ్లినదో, తామ్=ఆ దిక్కునే, వాయుసుతః=వాయుపుత్రుడైన, హనుమాన్=హనుమంతుడు, ఆస్థితః=అవలంబించినాడు.

తా. ఓ! వానరరాజా! అధికమైన బలము, ఉత్తమమైన వంశము గల, ఆ హనుమంతుడు సీతను గూర్చి తెలుసుకొనగలడు. వాయుకుమారుడైన హనుమంతుడు సీత వెళ్లిన దిక్కునకే వెళ్లి ఉన్నాడు కదా! 14

"బాలానన్దిని"యను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో నలుబదియేడవ సర్గ సమాప్తము.

అథ అష్టచత్వారింశః పర్గః

[దక్షిణదిక్కునకు వెళ్లిన వానరులు సీతాన్వేషణమును ప్రారంభించుట]

మూ. పహ తారాజ్గదాభ్యాం తు పహపా హనుమాన్ కపిః,
సుగ్రీవేణ యథోద్దిష్టం గన్తుం దేశం ప్రచక్రమే. 1

ప్ర. అ. కపిః=వానరుడైన, హనుమాన్=హనుమంతుడు, తారాజ్గదాభ్యాం పహ= తారునితోను, అంగదునితోను కలిసి, పహసా=వెంటనే, సుగ్రీవేణ=సుగ్రీవుని చేత, యథోద్దిష్టమ్=ఆదేశింపబడిన విధముగా, దేశమ్=ఆ దేశమును గూర్చి, గన్తుమ్=వెళ్లుటకు, ప్రచక్రమే=ప్రారంభించెను.

తా. హనుమంతుడు తారునితోను, అంగదునితోను కలిసి, వెంటనే సుగ్రీవుడు చెప్పిన విధముగా దక్షిణదిక్కునకు బయలుదేరెను. 1

మూ. స తు దూరముపాగమ్య పర్వైస్తైః కపిపత్తమైః,
తతో విచిత్య విన్ధ్యస్య గుహాశ్చ గహనాని చ. 2
పర్వతాగ్రనదీదుర్గాన్ సరాంసి విపులద్రుమాన్,
వృక్షఖణ్డాంశ్చ వివిధాన్ పర్వతాన్ వనపాదపాన్. 3

ప్ర. అ. సః=అతడు, పర్వైః=సమస్తమైన, తైః=ఆ, కపిపత్తమైః= వానరశ్రేష్ఠులతో, దూరమ్=దూరము, ఉపాగమ్య=వెళ్లి, తతః=అటుపిమ్మట, విన్ధ్యస్య=వింధ్యపర్వతముయొక్క, గుహాశ్చ=గుహలను, గహనాని చ=అరణ్యములను, విచిత్య=వెదకి, పర్వతాగ్రనదీదుర్గాన్=పర్వతశిఖరములను, నదుల దుర్గమప్రదేశము లను, సరాంసి=సరస్సులను, విపులద్రుమాన్=పెద్ద వృక్షములుగల, వృక్షఖణ్డాంశ్చ= వృక్షసముదాయములను, వివిధాన్=అనేక విధములైన, పర్వతాన్=పర్వతములను, వనపాదపాన్=వనములను, వృక్షములను,(వెదకెను)

తా. ఆ హనుమంతుడు చాల దూరము వెళ్లి ఆ వానరు లందరితో కలిసి వింధ్యపర్వతగుహలను, అరణ్యములను, దుర్గమప్రదేశములను, సరస్సులను, పెద్ద వృక్షములతో నిండిన వృక్షసముదాయములను, అనేక పర్వతములను, అడవులను, వృక్షములను వెదకెను. 2,3

మూ. అన్వేషమాణాస్తే సర్వే వానరాః సర్వతో దిశమ్,
న సీతాం దదృశుర్వీరా మైథిలీం జనకాత్మజామ్. 4

ప్ర. అ. వీరాః=వీరులైన, తే వానరాః=ఆ వానరులు, సర్వే= అందరు,

సర్వతోదిశమ్=అన్నిదిక్కులయందు, అన్వేషమాణాః=వెదకుచున్నవారై, మైథిలీమ్=మిథిలానగరరాజకుమారి, జనకాత్మజామ్=జనకుని కూతురు అయిన, సీతామ్=సీతను, న దదృశుః=చూడలేదు.

తా. ఆ వానరు లందరు అన్ని దిక్కులయందు వెదకినను వీరులైన వారికి జనకాత్మజయైన సీత కనబడలేదు. 4

మూ. తే భక్షయన్తో మూలాని ఫలాని వివిధాన్యపి,
అన్వేషమాణా దుర్ధర్షా వ్యవసంస్తత్ర తత్ర హ. 5

ప్ర. అ. దుర్ధర్షాః=ఎదిరింప శక్యముగాని, తే=ఆ వానరులు, వివిధాని=అనేకవిధములైన, మూలాని=మూలములను, ఫలాన్యపి=ఫలములను, భక్షయన్తః=భక్షించుచు, అన్వేషమాణాః=వెదకుచు, తత్ర తత్ర=ఆ యా ప్రదేశములయందు, న్యవసన్= నివసించిరి.

తా. ఎదిరింప శక్యము గాని ఆ వానరులు అనేక విధములైన మూలములను, ఫలములను తినుచు సీతకొరకై అన్వేషించుచు, అక్కడక్కడ నివసించిరి. 5

మూ. స తు దేశో దురన్వేషో గుహాగహనవాన్మహాన్,
నిర్జలం నిర్జనం శూన్యం గహనం ఘోరదర్శనమ్. 6

ప్ర. అ. గుహాగహనవాన్=గుహలు అరణ్యములు గల, మహాన్=గొప్పదైన, సః దేశః= ఆ దేశము, దురన్వేషః=వెదకుటకు కష్టముగా ఉండెను. నిర్జలమ్=జలములేని, నిర్జనమ్= జనులులేని, శూన్యమ్=శూన్యమైన, గహనమ్=అరణ్యము, ఘోరదర్శనమ్=భయంకరమైన దర్శనము కలదై ఉండెను.

తా. గుహలతోను, అరణ్యములతోను నిండిన, ఆ విశాలమైన ప్రదేశమునందు అన్వేషించుటకు చాల కష్టముగా ఉండెను. జలము లేక, నిర్జనమై శూన్యముగా ఉన్న ఆ అరణ్యము చూచుటకు భయంకరముగా ఉండెను. 6

మూ. తాదృశాన్యప్యరణ్యాని విచిత్య భృశపీడితాః,
స దేశశ్చ దురన్వేష్యో గుహాగహనవాన్మహాన్. 7

ప్ర. అ. తాదృశాని=అట్టి, అరణ్యాన్యపి=అరణ్యములను కూడ, విచిత్య=వెదకి, భృశపీడితాః=మిక్కిలి పీడింపబడిరి. గుహాగహనవాన్=గుహలు అరణ్యములు గల, మహాన్= గొప్పదైన, సః దేశశ్చ=ఆ దేశము, దురన్వేష్యః=వెదకుటకు కష్టముగా ఉండెను.

తా. అట్టి అరణ్యములను కూడ వెదకి ఆ వానరులు చాల పీడితులైరి. గుహలతోను, అరణ్యములతోను నిండిన ఆ విశాలమైన ప్రదేశము వెదకుటకు కష్టముగా నుండెను. 7

మూ. త్యక్త్వా తు తం తతో దేశం సర్వే వై హరియూథపాః,
దేశమన్యం దురాధర్షం వివిశు శ్చాకుతోభయాః. 8

ప్ర. అ. సర్వే=సమస్తమైన, హరియూథపాః=వానరనాయకులు, తతః=అటు పిమ్మట, తం దేశమ్=ఆ ప్రదేశమును, త్యక్త్వా=విడచి, అకుతోభయాః=ఎటునుండి భయము లేనివారై, దురాధర్షమ్=ఎదిరింప శక్యము గాని, అన్యం దేశమ్=మరియొక ప్రదేశమును, వివిశుః=ప్రవేశించిరి.

తా. ఆ వానరు లందరు ఆ ప్రదేశమును విడిచి ఏ మాత్రము భయము లేనివారై, ప్రవేశించుటకు శక్యము కాని మరొక ప్రదేశమునకు వెళ్ళిరి. 8

మూ. యత్ర వన్యఫలా వృక్షా విపుష్పాః పర్ణవర్జితాః,
నిస్తోయాః సరితో యత్ర మూలం యత్ర సుదుర్లభమ్. 9

ప్ర. అ. యత్ర=ఎక్కడ, వృక్షాః=వృక్షములు, వన్యఫలాః=పుట్టని ఫలములు కలవో, విపుష్పాః=పుష్పములు లేనివో, పర్ణవర్జితాః=ఆకులతో శూన్యమైనవో, యత్ర=ఎక్కడ, సరితః=నదులు, నిస్తోయాః=ఉదకము లేనివో, యత్ర=ఎక్కడ, మూలమ్=మూలము, సుదుర్లభమ్=చాల దుర్లభమైనదో.

తా. ఆ ప్రదేశములోని చెట్లకు, పుష్పములు గాని, ఫలములు గాని, ఆకులు గాని లేవు. నదులలో ఉదకము లేదు. అక్కడ మూలములు ఏ మాత్రము లభించవు. 9

మూ. న సన్తి మహిషా యత్ర న మృగా న చ హస్తినః,
శార్దూలాః పక్షిణో వాపి యే చాన్యే వనగోచరాః. 10

ప్ర. అ. యత్ర=ఏ ప్రదేశమునందు, మహిషాః=దున్నపోతులు, న సన్తి=లేవో, మృగాః=మృగములు, న=లేవో, హస్తినః=ఏనుగులు, శార్దూలాః= పెద్దపులులు, పక్షిణో వాపి=పక్షులు, వనగోచరాః=వనమునందు నివసించు, యే=ఏ, అన్యే చ=ఇతర మృగములున్నవో అవి, న=లేవో.

తా. ఆ ప్రదేశమునందు దున్నపోతులు గాని, లేళ్లు గాని, ఏనుగులు గాని, పెద్దపులులు గాని, పక్షులు గాని, వనములో సంచరించు ఇతరప్రాణులు గాని లేవు. 10

మూ. న యత్ర వృక్షా నౌషధ్యో న వల్ల్యో వాపి వీరుధః,
స్నిగ్ధపత్రాః స్థలే యత్ర పద్మిన్యః ఫుల్లపఙ్కజాః.
ప్రేక్షణీయాః సుగన్ధాశ్చ భ్రమరైశ్చ వివర్జితాః. 11

ప్ర. అ. యత్ర=ఎక్కడ, వృక్షాః=వృక్షములు, న=లేవో, ఓషధ్యః=ఓషధులు, న=లేవో, వల్ల్యః=లతలు, న=లేవో, వీరుధః=నేలపై పాకు తీగలు,

న=లేవో, యత్ర=ఎక్కడ, స్నిగ్ధపత్రాః=నున్నని ఆకులు గల, స్థలే=స్థలమునందు మొలుచు, పద్మిన్యః=పద్మలతలు, ఫుల్లపద్మాజాః=వికసించిన పద్మములు గల, ప్రేక్షణీయాః=చూచుటకు అందమైన, సుగన్ధాశ్చ=మంచిసువాసనగల పద్మలతలు లేవో, భ్రమరైశ్చ=తుమ్మెదలచేత, వివర్జితాః=విడువబడినవో, (అట్టి దేశమునకు వెళ్లిరి.)

తా. అక్కడ వృక్షములు గాని, ఓషధులు గాని, చెట్లపై పాకు లతలు గాని, నేలమీద పాకు తీగెలు గాని, అందమైన ఆకులు గల మెట్టతామరలు గాని, చూచుటకు అందమైన సువాసన గల, వికసించిన, పద్మములు గల పద్మలతలు గాని లేవు. అక్కడ తుమ్మెదలు కూడ లేకుండెను. 11

మూ. కణ్డుర్నామ మహాభాగః సత్యవాదీ తపోధనః, 12
మహర్షిః పరమామర్షీ నియమైర్దుష్ప్రధర్షణః.

ప్ర. అ. సత్యవాదీ=సత్యమునే పలుకువాడు, మహాభాగః=గొప్ప భాగ్యము కలవాడు, తపోధనః=తపస్సే ధనముగా గలవాడు, పరమామర్షీ=ఎక్కువ కోపము గలవాడు, నియమైః=నియమములచేత, దుష్ప్రధర్షణః=ఎదిరింప శక్యముగానివాడు అయిన, కణ్డుర్నామ=కండు అను పేరు గల, మహర్షిః=మహర్షి ఉండెను.

తా. మహాభాగ్యవంతుడు, సత్యము పలుకువాడు, తపస్సు ధనముగా గలవాడు, ఎక్కువ కోపము గలవాడు, నియమములచేత ఎదిరింప శక్యము గానివాడు అయిన కండుమహర్షి ఉండెను. 12

మూ. తస్య తస్మిన్వనే పుత్రో బాలకో దశవార్షికః, 13
ప్రణష్టో జీవితాన్తాయ క్రుద్ధస్తేన మహామునిః.

ప్ర. అ. తస్మిన్ వనే =ఆ వనమునందు, తస్య = ఆమునియొక్క, దశవార్షికః = పది సంవత్సరములు గల, పుత్రః = పుత్రుడైన, బాలకః =పిల్లవాడు, జీవితాన్తాయ = జీవితము అంతమగుటకొరకు, ప్రణష్టః =నశించెను. తేన = దానిచేత, మహామునిః = ఆ మహాముని, క్రుద్ధః =కోపగించెను.

తా. ఆతని పుత్రుడైన పది సంవత్సరముల బాలుడు ఆ వనములో మరణించెను. అందుచేత ఆ మహాముని కోపించెను. 13

మూ. తేన ధర్మాత్మనా శప్తం కృత్స్నం తత్ర మహద్వనమ్. 14
అశరణ్యం దురాధర్షం మృగపక్షివివర్జితమ్.

ప్ర. అ. తత్ర = అక్కడ, మహత్ = గొప్పదైన, కృత్స్నమ్ = సమస్తమైన, వనమ్ = వనము, అశరణ్యమ్ = దేనికి ఆశ్రయము కాకుండునది గాను, దురాధర్షమ్ = ఎదిరింప శక్యముగానిదిగాను, మృగపక్షివివర్జితమ్ = మృగములతోను, పక్షులతోను శూన్య మగునట్లుగాను, తేన = ఆ, ధర్మాత్మనా

= ధర్మాత్ముడైన మునిచేత, శప్తమ్ = శపించబడినది.

తా. ఆ మహారణ్యమును ధర్మాత్ముడైన ఆ ముని ఏ ప్రాణులకు ఆశ్రయము కాకుండునట్లు, ప్రవేశింప శక్యము కాకుండునట్లు, మృగములు పక్షులు లేకుండునట్లు శపించెను. 14

మూ. తస్య తే కాననాన్తాంస్తు గిరీణాం కన్దరాణి చ, 15
ప్రభవాని నదీనాం చ విచిన్వన్తి సమాహితాః.

ప్ర. అ. తే = ఆ వానరులు, సమాహితాః =సావధానచిత్తులై, తస్య = ఆ ప్రదేశముయొక్క, కాననాన్తాన్ = అడవుల చివరి భాగములను, గిరీణామ్ = పర్వతములయొక్క, కన్దరాణి చ = గుహలను, నదీనామ్ =నదులయొక్క, ప్రభవాణి చ = ఉత్పత్తి స్థానములను, విచిన్వన్తి = అన్వేషించిరి.

తా. ఆ వానరులు, అరణ్యప్రాంతములందు, పర్వతముల గుహలలోను, నదులు పుట్టిన స్థలములలోను, సావధానచిత్తముతో వెదకిరి. 15

మూ. తత్ర చాపి మహాత్మానో నాపశ్యన్ జనకాత్మజామ్, 16
హర్తారం రావణం వాపి సుగ్రీవప్రియకారిణః.

ప్ర. అ. మహాత్మానః = మహాత్ములు అయిన ఆ వానరులు, సుగ్రీవప్రియకారిణః= సుగ్రీవునకు ప్రియమును చేయువారై, తత్ర చాపి=అక్కడ కూడ, జనకాత్మజామ్=సీతనుగాని, హర్తారమ్=ఆమెను హరించిన, రావణం వాపి=రావణునిగాని, నాపశ్యన్=చూడలేదు.

తా. సుగ్రీవునకు ప్రియమును జేయగోరుచున్న మహాత్ములైన ఆ వానరులకు అక్కడ సీత గాని, సీతను హరించిన రావణుడు గాని కనబడలేదు.

మూ. తే ప్రవిశ్య తు తం భీమం లతాగుల్మసమావృతమ్, 17
దదృశుర్భీమకర్మాణమసురం సురనిర్భయమ్.

ప్ర. అ. తే=వారు, లతాగుల్మసమావృతమ్=లతలచేత, పొదలచేత కప్పబడిన, భీమమ్= భయంకరమైన, తమ్=ఆ ప్రదేశమును, ప్రవిశ్య=ప్రవేశించి, భీమకర్మాణమ్=భయంకరమైన కర్మ గల, సురనిర్భయమ్=దేవతలనుండి కూడ భయములేని, అసురమ్=ఒక అసురుణ్ణి, దదృశుః=చూచిరి.

తా. లతలచేతను, పొదలచేతను కప్పబడిన భయంకరమైన ఆ ప్రదేశమును చేరిన ఆ వానరులకు భయంకరమైన కర్మలు చేయువాడు, దేవతలకు కూడ భయపడని వాడు అయిన ఒక అసురుడు కనబడెను. 17

మూ. తం దృష్ట్వా వానరా ఘోరం స్థితం శైలమివాసురమ్, 18
గాఢం పరిహితాః సర్వే దృష్ట్వా తం పర్వతోపమమ్.

ప్ర. అ. సర్వే=సమస్తమైన, వానరాః=వానరులు, శైలమ్ ఇవ=పర్వతము వలె, స్థితమ్=ఉన్న, ఘోరమ్=భయంకరుడు అయిన, తమ్=ఆ, అసురమ్=అసురుని, దృష్ట్వా=చూచి, ఆశ్చర్యపడిరి. పర్వతోపమమ్=పర్వతముతో సమానుడు అయిన, తమ్=వానిని, దృష్ట్వా=చూచి, గాఢమ్=గట్టిగా, పరిహితాః=నడుము బిగించినవారైరి.

తా. ఆ వానరులందరు పర్వతము వలె ఉన్న భయంకరుడైన ఆ అసురుని చూచి వానితో యుద్ధము చేయుటకు పూర్తిగా సన్నద్ధులైరి. 18

మూ. సోఽపి తాన్వానరాన్ సర్వాన్ నష్టాఃస్థేత్యబ్రవీద్బలీ. 19
అభ్యధావత సంక్రుద్ధో ముష్టిముద్యమ్య సజ్వరమ్.

ప్ర. అ. బలీ=బలవంతుడైన, సోఽపి=ఆ అసురుడు కూడ, నష్టాఃనశించినవారు, స్థ=అయినారు, ఇతి=అని, తాన్=ఆ, సర్వాన్=సమస్తమైన, వానరాన్=వానరులను గూర్చి, అబ్రవీత్=పలికెను. సంక్రుద్ధఃకోపించినవాడై, సజ్వరతమ్=బిగపట్టిన, ముష్టిమ్=పిడికిలిని, ఉద్యమ్య=ఎత్తి, అభ్యధావత=వారి కెదురుగా పరుగెత్తెను.

తా. బలవంతుడైన ఆ అసురుడు ఆ వానరులను చూచి "మీరు చచ్చినారు" అని పలుకుచు కోపముతో, బిగియపట్టిన పిడికిలి ఎత్తి వారివైపు పరుగెత్తెను. 19

మూ. తమాపతన్తం సహసా వాలిపుత్రోఽజ్గదస్తదా, 20
రావణోఽయమితి జ్ఞాత్వా తలేనాభిజఘాన హ.

ప్ర. అ. తదా=అపుడు, వాలిపుత్రఃవాలికుమారుడైన, అజ్గదఃఅంగదుడు, ఆపతన్తమ్=మీదికి వచ్చుచున్న, తమ్=వానిని, అయమ్=ఇతడే, రావణఃరావణుడు, ఇతి=అని, జ్ఞాత్వా=తలచి, సహసా=వెంటనే, తలేన=అరచేతితో, అభిజఘాన హ=కొట్టెను.

తా. అపుడు మీదికి వచ్చుచున్న వానిని చూచి ఇతడే రావణుడు అని అనుకొని వాలిపుత్రుడైన అంగదుడు వెంటనే వానిని అరచేతితో కొట్టెను. 20

మూ. స వాలిపుత్రాభిహతో వక్త్రాచ్ఛోణితముద్వమన్, 21
అసురో వ్యపతద్భూమౌ పర్యస్త ఇవ పర్వతః.

ప్ర. అ. వాలిపుత్రాభిహతఃఅంగదునిచేత కొట్టబడిన, సఃఅసురఃఆ అసురుడు, వక్త్రాత్=ముఖమునుండి, శోణితమ్=రక్తమును, ఉద్వమన్=కక్కుచూ, పర్యస్తఃతలక్రిందులు చేయబడిన, పర్వతఃఇవ=పర్వతము వలె, భూమౌ=నేలపై, వ్యపతత్=పడెను.

తా. అంగదునిచేత కొట్టబడిన ఆ అసురుడు ముఖము నుండి రక్తమును

గ్రక్కుకొనుచు తలక్రిందులైన పర్వతము వలె నేలపై పడెను. 21

మూ. తే తు తస్మిన్నిరుచ్ఛ్వాసే వానరా జితకాశినః, 22
విచిన్వన్ ప్రాయశస్తత్ర పర్వం తద్గిరిగహ్వరమ్.

ప్ర. అ. తస్మిన్=అతడు, నిరుచ్ఛ్వాసే=ప్రాణములు పోయినవాడగుచుండగా, జితకాశినః=జయముచేత ప్రకాశించుచున్న, తే=ఆ వానరులు, తత్ర=అక్కడ, ప్రాయశః=చాలవరకు, పర్వమ్=సమస్తమైన, తత్=ఆ, గిరిగహ్వరమ్=పర్వతగుహను, విచిన్వన్= వెదకిరి.

తా. ఆ అసురుడు మరణించిన పిదప విజయముతో ప్రకాశించుచున్న ఆ వానరులు ఆ పర్వతగుహను అంతను పూర్తిగా వెదకిరి. 22

మూ. విచితం తు తతః కృత్వా పర్వే తే కాననౌకసః, 23
అన్యదేవాపరం ఘోరం వివిశుర్గిరిగహ్వరమ్.

ప్ర. అ. పర్వే=సమస్తమైన, తే=ఆ, కాననౌకసః=అరణ్యములలో నివసించు వానరులు, విచితమ్=వెదకబడినదానినిగా, కృత్వా=చేసి, తతః=అటు పిమ్మట, అన్యదేవ=మరియొక, ఘోరమ్=భయంకరమైన, అపరమ్=రెండవ, గిరిగహ్వరమ్=పర్వతగుహను, వివిశుః= ప్రవేశించిరి.

తా. ఆ గుహను పూర్తిగా వెదకిన పిమ్మట వానరు లందరు భయంకరమైన మరి యొక గుహలో ప్రవేశించిరి. 23

మూ. తే విచిత్య పునః ఖిన్నా వినిష్పత్య సమాగతాః. 24
ఏకాన్తే వృక్షమూలే తు నిషేదుర్దీనమానసాః.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కింధాకాణ్డే
అష్టాచత్వారింశః సర్గః.

ప్ర. అ. తే=వారు, పునః=మరల, విచిత్య=వెదకి, ఖిన్నాః=అలసినవారై, వినిష్పత్య=బయటకు వచ్చి, సమాగతాః=కలసినవారై, దీనమానసాః=దీనమైన మనస్సులు గలవారై, ఏకాన్తే=ఒక ప్రదేశమునందు, వృక్షమూలే=వృక్షముయొక్క మూలమునందు, నిషేదుః=కూర్చుండిరి.

తా. వారు ఆ గుహలో వెదకి అలసిపోయి బయటకు వచ్చి అందరు కలిసికొని దీనమైన మనస్సులతో ఒక ప్రదేశమునందు చెట్టు మొదట కూర్చుండిరి.

"బాలానందిని" యను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో నలుబదిఎనిమిదవ సర్గ సమాప్తము.

అథ ఏకోనపఞ్చాశః సర్గః

[అంగదుడు, గంధమాదనుడు ఓదార్చగా వానరులు మరల ఉత్సాహముతో సీతాన్వేషణము ప్రారంభించుట]

మూ. అథాఙ్గదస్తదా సర్వాన్వానరానిదమబ్రవీత్,
పరిశ్రాన్తో మహాప్రాజ్ఞః సమాశ్వాస్య శనైర్వచః. 1

ప్ర. అ. అథ=అటుపిమ్మట, పరిశ్రాన్తః=అలసిపోయిన, మహాప్రాజ్ఞః=చాల బుద్ధిమంతుడైన, అఙ్గదః=అంగదుడు, తదా=అపుడు, సర్వాన్=సమస్తమైన, వానరాన్= వానరులను, సమాశ్వాస్య=ఓదార్చి, శనైః=మెల్లగా, ఇదమ్=ఈ, వచః=వచనమును, అబ్రవీత్=పలికెను.

తా. పిమ్మట చాల అలసి ఉన్న మహాబుద్ధిమంతుడైన అంగదుడు, ఆ వానరులందరిని ఓదార్చుచు మెల్లగా ఇట్లు పలికెను. 1

మూ. వనాని గిరయో నద్యో దుర్గాణి గహనాని చ,
దర్యో గిరిగుహాశ్చైవ విచితాః సర్వమన్తతః. 2
తత్ర తత్ర సహాస్మాభిర్జానకీ న చ దృశ్యతే,
తథా రక్షోపహర్తా చ సీతాయాశ్చైవ దుష్కృతీ. 3

ప్ర. అ. అస్మాభిః=మనచేత, సహ=కలిసి, వనాని=వనములు, గిరయః=పర్వతములు, నద్యః=నదులు, దుర్గాణి=ప్రవేశింప శక్యముగాని, గహనాని చ=అడవులు, దర్యః=పొదలు, గిరిగుహాశ్చైవ=పర్వతగుహలు, అన్తతః=ప్రాంతములందున్న, సర్వమ్=సమస్తప్రదేశము, తత్ర తత్ర=అక్కడక్కడ, విచితాః=వెదకబడినవి. జానకీ=జానకి, న దృశ్యతే=చూడబడుటలేదు. తథా=అట్లే, సీతాయాః=సీతయొక్క, అపహర్తా=అపహారకుడైన, దుష్కృతీ=పాపాత్ముడైన, రక్షః చ=ఆ రాక్షసుడు కూడ, కనబడుటలేదు.

తా. మన మందరము కలిసి వనములు, పర్వతములు, నదులు, ప్రవేశింప శక్యము కాని అరణ్యములు, పొదలు, పర్వతగుహలు, ఆ యా ప్రాంత ప్రదేశములు, అన్నీ వెదికినాము. కాని సీత గాని, సీతను అపహరించిన దురాత్ముడైన ఆ రాక్షసుడు గాని కనబడలేదు. 2,3

మూ. కాలశ్చ వో మహాన్వ్యాతః సుగ్రీవశ్చోగ్రశాసనః,
తస్మాద్భవన్తః సహితా విచిన్వన్తు సమన్తతః. 4

ప్ర. అ. నః=మనకు, మహాన్=గొప్ప, కాలః=కాలము, యాతః=గడచినది. సుగ్రీవశ్చ=సుగ్రీవుడు కూడ, ఉగ్రశాసనః=ఉగ్రమైన ఆజ్ఞ కలవాడు. తస్మాత్=ఆ కారణమువలన, భవన్తః=మీరు, సహితాః=కలిసినవారై, సమన్తతః=అంతటను, విచిన్వన్తు=వెదకెదరు గాక!

తా. మనము బయలుదేరి చాల కాల మైనది. సుగ్రీవుడా చండశాసనుడు. అందుచేత మీరందరు కలిసి అంతటా వెదకుడు. 4

మూ. విహాయ తన్ద్రీం శోకం చ నిద్రాం చైవ సముత్థితామ్,
విచినుధ్వం తథా సీతాం పశ్యామో జనకాత్మజామ్. 5

ప్ర. అ. సముత్థితామ్=పుట్టిన, తన్ద్రీమ్=అలసత్వమును, శోకం చ=శోకమును, నిద్రాం చైవ=నిద్రను, విహాయ=విడచి, జనకాత్మజామ్=జనకుని కుమార్తెయైన, సీతామ్=సీతను, (యథా=ఎట్లు) పశ్యామః=చూచెదమో, తథా=అట్లు, విచినుధ్వమ్=వెదకుడు.

తా. మీరందరు అలసత్వమును, శోకమును, నిద్రను విడచి, జనకుని కుమార్తె యైన సీత కనబడువరకు అన్వేషించుడు. 5

మూ. అనిర్వేదం చ దాక్ష్యం చ మనసశ్చాపరాజయమ్,
కార్యసిద్ధికరాణ్యాహుస్తస్మాదేతద్బ్రవీమ్యహమ్. 6

ప్ర. అ. అనిర్వేదమ్=దిగులు చెందకుండుటను, దాక్ష్యం చ=నేర్పును, మనసః= మనసుయొక్క, అపరాజయం చ=పరాజయము పొందకుండుటను, కార్య సిద్ధికరాణి= కార్యసిద్ధిని చేయువాటినిగా, ఆహుః=చెప్పుచున్నారు. తస్మాత్=ఆ కారణమువలన, అహమ్=నేను, ఏతత్=ఈ వాక్యమును, బ్రవీమి= చెప్పుచున్నాను.

తా. దిగులు చెందకుండుట, నేర్పు, మనస్సు ఉత్సాహముగా ఉండుట అనునవి కార్యసిద్ధిని కలిగించు నని చెప్పుదురు. అందువలననే నే నిట్లు చెప్పుచున్నాను. 6

మూ. అద్యాపీదం వనం దుర్గం విచిన్వన్తు వనౌకసః,
ఖేదం త్యక్త్వా పునః పర్వైర్వనమేవ విచీయతామ్. 7

ప్ర. అ. అద్యాపి=ఇపుడు కూడ, వనౌకసః=వానరులు, దుర్గమ్=ప్రవేశింప శక్యము గాని, ఇదం వనమ్=ఈ వనమును, విచిన్వన్తు=అన్వేషించెదరుగాక! పర్వైః=మీ అందరిచేత, ఖేదమ్=దుఃఖమును, త్యక్త్వా=విడచి, పునఃమరల, వనమేవ =ఈ వనమే, విచీయతామ్=అన్వేషింపబడుగాక!

తా. మీరందరు ఇపుడు కూడ ప్రవేశింప శక్యము కాని ఈ వనమునే వెదకుడు. దుఃఖమును విడచి మరల వెదకుట ప్రారంభించుడు. 7

మూ. అవశ్యం కుర్వతాం తస్య దృశ్యతే కర్మణః ఫలమ్.
పరం నిర్వేదమాగమ్య న హి నో మీలనం క్షమమ్. 8

ప్ర. అ. కుర్వతామ్=కార్యము చేయువారికి, తస్య కర్మణః=ఆ కర్మయొక్క, ఫలమ్= ఫలము, అవశ్యమ్=తప్పక, దృశ్యతే=చూడబడును. పరమ్=అట్లుగాక, నిర్వేదమ్= దిగులును, ఆగమ్య=పొంది, నః=మనకు, మీలనమ్=కండ్లు మూయుటకూడ, న క్షమమ్ హి=శక్యము కాదు గదా!

తా. కార్యమును చేయువానికి దాని ఫలము తప్పక లభించును. అట్లుగాక మనము దిగులుచెంది ఉన్నచో కండ్లు మూయుట కూడ కష్ట మగును. 8

మూ. సుగ్రీవః క్రోధనో రాజా తీక్ష్ణదణ్డశ్చ వానరాః,
భేతవ్యం తస్య సతతం రామస్య చ మహాత్మనః. 9

ప్ర. అ. వానరాః=వానరులారా! రాజా=రాజైన, సుగ్రీవః=సుగ్రీవుడు, క్రోధనః=కోపస్వభావము గలవాడు, తీక్ష్ణదణ్డశ్చ=తీక్ష్ణమైన దండనము గలవాడు. తస్య= ఆతనికి, మహాత్మనః= మహాత్ముడైన, రామస్య చ=రామునకు, సతతమ్=ఎల్లపుడు, భేతవ్యమ్=భయపడవలసి యున్నది.

తా. వానరులారా! మన రాజైన సుగ్రీవుడు కోపస్వభావము కలవాడు. తీక్ష్ణముగా దండించువాడు. మనము ఎల్లపుడు ఆతనికి మహాత్ముడైన రామునకు భయపడవలసి ఉన్నది. 9

మూ. హితార్థమేతదుక్తం వః క్రియతాం యది రోచతే,
ఉచ్యతాం హి క్షమం యత్తత్సర్వేషామేవ వానరాః. 10

ప్ర. అ. వానరాః=ఓ! వానరులారా! వః=మీయొక్క, హితార్థమ్= హితముకొరకు, ఏతత్=ఇది, ఉక్తమ్=చెప్పబడినది. రోచతే యది=ఇష్టమైనట్లైతే, క్రియతామ్=చేయబడుగాక. యత్=ఏది, సర్వేషామేవ=మన అందరికి, క్షమమ్= తగినదో, తత్=అది, ఉచ్యతామ్=చెప్పబడుగాక!

తా. ఓ! వానరులారా! మీ హితమునే కోరి నే నిట్లు చెప్పుచున్నాను. మీకు ఇష్టమైనచో అట్లు చేయుడు. మన అందరికి తగినది ఏమైన ఉన్నచో చెప్పుడు. 10

మూ. అఙ్గదస్య వచః శ్రుత్వా వచనం గన్ధమాదనః,
ఉవాచావ్యక్తయా వాచా పిపాసాశ్రమఖిన్నయా. 11

ప్ర. అ. అఙ్గదస్య=అంగదునియొక్క, వచః=వచనమును, శ్రుత్వా=విని, గన్ధమాదనః=గంధమాదనుడు, పిపాసాశ్రమఖిన్నయా=దప్పికచేతను, శ్రమచేతను అలసిన, అవ్యక్తయా=అస్పష్టమైన, వాచా=వాక్కుతో, వచనమ్=వచనమును, ఉవాచ=పలికెను.

తా. గన్ధమాదనుడు అంగదుని మాటలు విని దప్పికచేత, అంపటచేత, మందమైన, అస్పష్టమైన మాటలు ఇట్లు పలికెను. 11

మూ. సదృశం ఖలు వో వాక్యమఙ్గదో యదువాచ హ,
హితం చైవానుకూలం చ క్రియాతామస్య భాషితమ్. 12

ప్ర. అ. అఙ్గదః=అంగదుడు, యత్ వాక్యమ్=ఏ వాక్యమును, ఉవాచ హ=పలికెనో అది, వః=మీకు, సదృశం ఖలు=తగినది కదా? హితం చైవ=హితము, అనుకూలం చ= అనుకూలము అయిన, అస్య=వానియొక్క, భాషితమ్=వచనము, క్రియతామ్=చేయబడుగాక!

తా. అంగదుడు మీతో చెప్పిన మాట తగినదిగా ఉన్నది. హితము, అనుకూలము అయిన ఇతడు చెప్పిన మాటను మీరు చేయవలెను. 12

మూ. పునర్మార్గామహే శైలాన్కన్దరాంశ్చ శిలాస్తథా,
కాననాని చ శూన్యాని గిరిప్రస్రవణాని చ. 13

ప్ర. అ. పునః=మరల, శైలాన్=పర్వతములను, కన్దరాంశ్చ=గుహలను, తథా=మరియు, శిలాః=శిలలను, శూన్యాని=శూన్యములైన, కాననాని చ=అడవులను, గిరిప్రస్రవణాని చ=పర్వతములను పెలయేళ్లను, మార్గామహే=వెదకుదుము.

తా. పర్వతములు, గుహలు, శిలలు, శూన్యములైన అడవులు, పర్వతములు, పెలయేళ్లు, వీటిని మరల వెదకుదము. 13

మూ. యథోద్దిష్టాని పర్వాణి సుగ్రీవేణ మహాత్మనా,
విచిన్వన్తు వనం సర్వే గిరిదుర్గాణి సఙ్గతాః. 14

ప్ర. అ. సర్వే=మీరందరు, సఙ్గతాః=కలిసినవారై, మహాత్మనా=మహాత్ముడైన, సుగ్రీవేణ=సుగ్రీవునిచేత, యథోద్దిష్టాని=చెప్పబడిన విధముగా మున్న, పర్వాణి= పమస్తమైన, గిరిదుర్గాణి=పర్వతదుర్గములను, విచిన్వన్తు=ఆన్వేషించెదరు గాక.

తా. మీరందరు కలిసి మహాత్ముడైన సుగ్రీవుడు చెప్పిన పర్వతదుర్గములను అన్నింటిని వెదకుడు. 14

మూ. తతః పముత్థాయ పునర్వానరాస్తే మహాబలాః,
విన్ధ్యకాననపర్యన్తం విచేరుర్దక్షిణాం దిశమ్. 15

ప్ర. అ. తతః=అటుపిమ్మట, మహాబలాః=గొప్ప బలము గల, తే వానరాః=ఆ వానరులు, పునః=మరల, పముత్థాయ=లేచి, విన్ధ్యకాననపర్యన్తమ్=వింధ్యారణ్యము చేత వ్యాప్తమైన, దక్షిణాం దిశమ్=దక్షిణదిక్కును, విచేరుః=పంచరించిరి.

తా. మరల మహాబలవంతులైన ఆ వానరు లందరు లేచి విన్ధ్యారణ్యముతో విండిన దక్షిణదిక్కునందు పంచరించిరి. 15

మూ. తే శారదాభ్రప్రతిమం శ్రీమద్రజతపర్వతమ్,
శృఙ్గవన్తం దరీవన్తమధిరుహ్య చ వానరాః. 16
తత్ర లోధ్రవనం రమ్యం సప్తపర్ణవనాని చ,
విచిన్వన్తో హరివరాః సీతాదర్శనకాంక్షిణః. 17

ప్ర.అ. సీతాదర్శనకాంక్షిణఃసీతయొక్క దర్శనమును కోరుచున్న, హరివరాఃవానరశ్రేష్ఠులైన, తే వానరాఃఆ వానరులు, శారదాభ్రప్రతిమమ్శరత్కాలమేఘముతో సమానమైన, శ్రీమత్శోభాయుక్త మైన, శృఙ్గవన్తమ్శిఖరములు గల, దరీవన్తమ్ గుహలు గల, రజతపర్వతమ్రజతపర్వతమును, అధిరుహ్యఎక్కి, తత్రదానిపై, రమ్యమ్సుందరమైన, లోధ్రవనమ్లోధ్రవృక్షముల వనమును, సప్తపర్ణవనాని చ సప్తపర్ణవృక్షముల వనములను, విచిన్వన్తఃవెదకుచు ఉండిరి.

తా. వానరులలో శ్రేష్ఠులైన ఆ వానరులు సీతాదర్శనమును కోరుచు శరత్కాలమేఘము వలె నున్న శోభాయుక్తమైన శిఖరములతోను, గుహలతోను కూడిన రజతపర్వత మను పర్వతమును ఎక్కి దానిమీద నున్న రమ్యమైన లోధ్రవృక్షవనమును, సప్తపర్ణవృక్షవనములను వెదికిరి. 16, 17

మూ. తస్యాగ్రమధిరూఢాస్తే శ్రాన్తా విపులవిక్రమాః,
న పశ్యన్తి స్మ వైదేహీం రామస్య మహిషీం ప్రియామ్. 18

ప్ర. అ. తస్యదానియొక్క, అగ్రమ్అగ్రభాగమును, అధిరూఢాఃఎక్కిన, విపులవిక్రమాఃఅధికమైన పరాక్రమము గల, తేవారు, శ్రాన్తాఃఅలసినవారై, రామస్యరామునియొక్క, ప్రియాం మహిషీమ్ప్రియురాలైన భార్యయైన, వైదేహీమ్ సీతను, న పశ్యన్తి స్మచూడలేదు.

తా. అధికమైన పరాక్రమము గల ఆ వానరులు, ఆ పర్వతము పై భాగమును ఎక్కి రాముని భార్యయైన సీతను వెదకి అలసిపోయిరి. ఆమె మాత్రము కనబడలేదు. 18

మూ. తే తు దృష్టిగతం దృష్ట్వా తం శైలం బహుకన్దరమ్,
అవారోహన్త హరయో వీక్షమాణాః సమన్తతః. 19

ప్ర. అ. తే హరయఃఆ వానరులు, దృష్టిగతమ్దృష్టిని పొందిన, బహుకన్దరమ్ అనేకగుహలు గల, తం శైలమ్ఆ పర్వతమును, దృష్ట్వాచూచి, సమన్తతఃనలు వైపుల, వీక్షమాణాఃచూచుచు, అవారోహన్తదిగిరి.

తా. ఆ వానరులు అనేకగుహలు గల ఎదురుగా ఉన్న ఆ పర్వతమును చూచి, అన్ని వైపులా పరీక్షించి క్రిందికి దిగిరి. 19

మూ. అవరుహ్య తతో భూమిం శ్రాన్తా విగతచేతసః,
స్థిత్వా ముహూర్తం తత్రాథ వృక్షమూలముపాశ్రితాః. 20

ప్ర. అ. తతః=ఆ పర్వతమునుండి, భూమిమ్=భూమిని గూర్చి, అవరుహ్య=దిగి, శ్రాన్తాః=అలసినవారై, విగతచేతసః=పోయిన చిత్తములు గలవారై, తత్ర=అక్కడ, ముహూర్తమ్=క్షణకాలము, స్థిత్వా=ఉండి, అథ=అటుపిమ్మట, వృక్షమూలమ్= వృక్షమూలమును, ఉపాశ్రితాః=ఆశ్రయించినారు.

తా. ఆ వానరులు ఆ పర్వతమునుండి నేలమీదికి దిగి అలసి, ఆలోచన చేయజాలని మనస్సులతో అక్కడ క్షణకాలము ఉండి, వృక్షముల మూలములను ఆశ్రయించిరి. 20

మూ. తే ముహూర్తం సమాశ్వస్తాః కిఞ్చిద్భగ్నపరిశ్రమాః,
పునరేవోద్యతాః కృత్స్నాం మార్గితుం దక్షిణాం దిశమ్. 21

ప్ర. అ. తే=వారు, ముహూర్తమ్=క్షణకాలము, సమాశ్వస్తాః= సేదతీర్చుకొన్నవారై, కిఞ్చిత్=కొంచెము, భగ్నపరిశ్రమాః=తొలగిన అలసట గలవారై, పునరేవ= మరల, కృత్స్నామ్=సమస్తమైన, దక్షిణాం దిశమ్=దక్షిణదిక్కును, మార్గితుమ్= అన్వేషించుటకు, ఉద్యతాః=ఉద్యమించిరి.

తా. వారు కొంచెము సేపు సేదతీర్చుకొని, కొంచెము అలసట తగ్గిన పిమ్మట, మరల ఆ దక్షిణదిక్కు నంతను వెదకుటకు ఉద్యమించిరి. 21

మూ. హనుమత్ప్రముఖాస్తావత్ప్రస్థితాః ప్లవగర్షభాః,
విన్ధ్యమేవాదితః కృత్వా విచేరుశ్చ సమన్తతః. 22

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కిన్ధాకాణ్డే
ఏకోనపఞ్చాశః సర్గః

ప్ర. అ. హనుమత్ప్రముఖాః=హనుమంతుడు మొదలైన, ప్లవగర్షభాః=వానరులు, ప్రస్థితాః=అన్వేషణమునకు ప్రారంభించినవారై, ఆదితః=మొదటినుంచి, కృత్వా=చేసి, విన్ధ్యమేవ=వింధ్యపర్వతమునే, సమన్తతః=అన్ని వైపుల, విచేరుః=అన్వేషించిరి.

తా. హనుమంతుడు మొదలైన ఆ వానరశ్రేష్ఠులు అన్వేషణమును మరల ప్రారంభించి ఆ విన్ధ్యపర్వతమునందే దాని మొదటినుండి అన్ని వైపుల అన్వేషించిరి.

"బాలానందిని" యను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో
నలుబదితొమ్మిదవ సర్గ సమాప్తము.

అథ పఞ్చాశః పర్గః

[ఆకలిదప్పులతో బాధపడుచున్న వానరులు ఒక గుహలో ప్రవేశించుట. అక్కడ వారు దివ్యములైన వృక్షములను, సరోవరమును, భవనములను, ఒక వృద్ధురాలగు తాపసిని చూచుట. హనుమంతుడు ఆమెను గూర్చి ప్రశ్నించుట]

మూ. పహ తారాఙ్గదాభ్యాం తు పఙ్గమ్య హనుమాన్ కపిః,
విచినోతి స్మ విన్ధ్యస్య గుహాశ్చ గహనాని చ. 1

ప్ర. అ. కపిః=వానరుడైన, హనుమాన్=హనుమంతుడు, తారాఙ్గదాభ్యాం పహ= తారునితోను, అంగదునితోను, పఙ్గమ్య=కలిసి, విన్ధ్యస్య=వింధ్యపర్వతము యొక్క, గుహాశ్చ=గుహలను, గహనాని చ=అరణ్యములను, విచినోతి స్మ=అన్వేషించెను.

తా. హనుమంతుడు తారాంగదులతో కలిసి వింధ్యపర్వతగుహలను, అరణ్యములను అన్వేషించెను. 1

మూ. సింహశార్దూలజుష్టాశ్చ గుహాశ్చ పరితస్తదా,
విషమేషు వగేన్ద్రస్య మహాప్రస్రవణేషు చ. 2

ప్ర. అ. తదా =అపుడు, పరితః = నలు వైపుల, సింహశార్దూలజుష్టాః = సింహములతోను, శార్దూలములతోను కూడిన, గుహాశ్చ = గుహలను, నగేన్ద్రస్య = పర్వతముయొక్క, విషమేషు = విషమప్రదేశములయందు, మహాప్రస్రవణేషు చ=గొప్ప జలపాతప్రదేశములయందు వెదకెను.

తా. సింహములతోను, పులులతోను నిండిన ఆ పర్వతము గుహలలోను, ఎగుడుదిగుడుగా ఉండు ప్రదేశములలోను, పెద్ద జలప్రపాతము లున్న ప్రదేశములలోను వెదకెను. 2

మూ. ఆసేదుస్తస్య శైలస్య కోటిం దక్షిణపశ్చిమామ్,
తేషాం తత్రైవ వసతాం స కాలో వ్యత్యవర్తత. 3

ప్ర. అ. తస్య శైలస్య = ఆ పర్వతముయొక్క, దక్షిణపశ్చిమామ్ = నైఋతి దిక్కునందున్న, కోటిమ్ = అగ్రభాగమును, ఆసేదుః = పొందిరి. తేషామ్ = వారు, తత్రైవ =అక్కడనే, వసతామ్ = నివసించుచుండగా, సః కాలః = ఆ కాలము, వ్యత్యవర్తత = గడచిపోయెను.

తా. ఆ వానరులు ఆ పర్వతము నైఋతి మూలనున్న అగ్రభాగమును

చేరిరి. వారు అక్కడనే నివసించుచుండగా ఆ కాలము గడచిపోయెను. 3

మూ. స హి దేశో దురన్వేష్యో గుహాగహనవాన్మహాన్,
తత్ర వాయుసుతః సర్వం విచినోతి స్మ పర్వతమ్. 4

ప్ర. అ. గుహాగహనవాన్ = గుహలు అరణ్యములు గల, మహాన్ = గొప్ప దైన, సః దేశః =ఆ దేశము, దురన్వేష్యః = వెదకుటకు కష్టమైనది. వాయుసుతః = హనుమంతుడు, తత్ర = అక్కడ, సర్వమ్ = సమస్తమైన, పర్వతమ్ = పర్వతమును, విచినోతి స్మ = అన్వేషించెను.

తా. గుహలతోనూ, అరణ్యములతోను నిండిన, విశాలమైన ఆ ప్రదేశము వెదకుటకు చాల కష్టముగా ఉండెను. హనుమంతుడు అక్కడ ఆ ప్రదేశము నంతను వెదకెను. 4

మూ. పరస్పరేణ రహితా అన్యోన్యస్యావిదూరతః,
గజో గవాక్షో గవయః శరభో గన్ధమాదనః. 5
మైన్దశ్చ ద్వివిదశ్చైవ హనుమాన్ జామ్బవానపి,
అఙ్గదో యువరాజశ్చ తారశ్చ వనగోచరః. 6
గిరిజాలావృతాన్ దేశాన్మార్గిత్వా దక్షిణాం దిశమ్,
విచిన్వన్తస్తతస్తత్ర దదృశుర్వివృతం బిలమ్, 7
దుర్గమృక్షబిలం నామ దానవేనాభిరక్షితమ్.

ప్ర. అ. గజః = గజుడు, గవాక్షః = గవాక్షుడు, గవయః = గవయుడు, శరభః = శరభుడు, గన్ధమాదనః = గంధమాదనుడు, మైన్దశ్చ=మైందుడు, ద్వివిదశ్చైవ= ద్వివిదుడు, హనుమాన్ = హనుమంతుడు, జామ్బవానపి = జాంబవంతుడు, యువరాజః= యువరాజైన, అఙ్గదశ్చ = అంగదుడు, వనగోచరః = వానరుడైన, తారశ్చ = తారుడు, పరస్పరేణ = ఒకరితో ఒకరు, రహితాః=వేరుపడినవారై, అన్యోన్యస్య= పరస్పరమునకు, అవిదూరతః = సమీపమునందే ఉన్నవారై, గిరిజాలావృతాన్ = పర్వతసముదాయములచేత కప్పబడిన, దేశాన్ = దేశములను, మార్గిత్వా = వెదకి, దక్షిణాం దిశమ్ = దక్షిణదిక్కును, తతః = అటుపిమ్మట, విచిన్వన్తః = వెదకుచు, తత్ర = అక్కడ, దానవేన = దానవునిచేత, అభిరక్షితమ్ = రక్షింపబడిన, దుర్గమ్ = ప్రవేశింప శక్యముగాని, ఋక్షబిలం నామ = ఋక్షబిల మను పేరు గల, వివృతమ్ = తెరచి ఉన్న, బిలమ్ = బిలమును, దదృశుః =చూచిరి.

తా. గజ - గవాక్ష - గవయ - శరభ - గన్ధమాదన - మైన్ద - ద్వివిదులు, హనుమంతుడు, జాంబవంతుడు, యువరాజైన అంగదుడు, తారుడు, వీరందరు విడివిడిగా ఒకరి కొకరు దగ్గరగానే ఉంటూ, పర్వతములతో నిండిన ఆ ప్రదేశములను వెదకి పిమ్మట దక్షిణదిక్కును వెదకుచు అక్కడ దానవునిచే

రక్షింపబడుచున్న ప్రవేశింప శక్యము గాని తెరచి ఉన్న బుక్షబిల మనే బిలమును చూచిరి. 5-7

మూ. క్షుత్పిపాసాపరీతాస్తు శ్రాన్తాస్తు సలిలార్థినః, 8
అవకీర్ణం లతావృక్షై ర్దదృశుస్తే మహాబిలమ్.

ప్ర. అ. క్షుత్పిపాసాపరీతాః = ఆకలిదప్పులతో కూడిన, శ్రాన్తాః = అలసిన, సలిలార్థినః = ఉదకమును కోరుచున్న, తే = వారు, లతావృక్షైః = లతలతోను, వృక్షములతోను, అవకీర్ణమ్ = వ్యాప్తమైన, మహాబిలమ్ = గొప్ప బిలమును, దదృశుః =చూచిరి.

తా. ఆకలిదప్పికలతో బాధపడుచు, అలసినవారై నీటికోసమై చూచుచున్న ఆ వానరులు లతావృక్షములతో నిండిన ఆ మహాబిలమును చూచిరి. 8

మూ. తత్ర క్రౌఞ్చాశ్చ హంసాశ్చ సారసాశ్చాపి నిష్క్రమన్, 9
జలార్ద్రాశ్చక్రవాకాశ్చ రక్తాక్షాః పద్మరేణుభిః.

ప్ర. అ. తత్ర = అక్కడ, క్రౌఞ్చాశ్చ = క్రౌంచపక్షులు, హంసాశ్చ = హంసలు, సారసాశ్చ = సారసపక్షులు, జలార్ద్రాః = నీటితో తడిసిన, పద్మరేణుభిః = పద్మపరాగములచేత, రక్తాఙ్గాః = రంగు పూయబడిన దేహములు గల, చక్రవాకాశ్చ = చక్రవాకపక్షులు, నిష్క్రమన్ = బయటకు వచ్చినవి.

తా. అక్కడ క్రౌంచపక్షులు, హంసలు, సారసములు, పద్మపరాగముల చేత పూయబడిన నీటికి తడిసిన చక్రవాకపక్షులు ఆ బిలమునుండి బయటికి వచ్చుచుండెను. 9

మూ. తతస్తద్బిలమాసాద్య సుగన్ధి దురతిక్రమమ్, 10
విస్మయవ్యగ్రమనసో బభూవుర్వానరర్షభాః.

ప్ర. అ. తతః = అటుపిమ్మట, వానరర్షభాః = వానరశ్రేష్ఠులు, సుగన్ధి = సువాసనగలది, దురతిక్రమమ్ = దాట శక్యము గానిది అయిన, తత్ బిలమ్ =ఆ బిలమును, ఆసాద్య = సమీపించి, విస్మయవ్యగ్రమనసః =ఆశ్చర్యముచేత వ్యగ్రమైన మనస్సు గలవారుగా, బభూవుః = అయిరి.

తా. ఆ వానరశ్రేష్ఠులు సువాసనగల, దాట శక్యము గాని ఆ బిలమును సమీపించగానే వారి మనస్సులు ఆశ్చర్యముతో వ్యగ్రము లయ్యెను. 10

మూ. సఞ్జాతపరిశఙ్కాస్తే తద్బిలం ప్లవగోత్తమాః, 11
అభ్యపద్యన్త సంహృష్టాస్తేజోవన్తో మహాబలాః.

ప్ర. అ. తేజోవన్తః = తేజస్సు గలవారు, మహాబలాః = గొప్ప బలము గలవారు అయిన, తే = ఆ, ప్లవగోత్తమాః = వానరశ్రేష్ఠులు, సఞ్జాతపరిశఙ్కాః

= పుట్టిన శంక గలవారై, సంహృష్టాః = సంతోషించినవారై, తత్ బిలమ్ = ఆ బిలమును, అభ్యపద్యన్త = సమీపించిరి.

తా. తేజశ్శాలులు, మహాబలవంతులు అయిన ఆ వానరశ్రేష్ఠులకు ఆ బిలమును చూడగానే సందేహము గలిగెను. వారు సంతోషించుచు దానిని సమీపించిరి. 11

మూ. నానాసత్త్వసమాకీర్ణం దైత్యేన్ద్రనిలయోపమమ్, 12
దుర్దర్శమివ ఘోరం చ దుర్విగాహ్యం చ సర్వశః.

ప్ర. అ. నానాసత్త్వసమాకీర్ణమ్ = అనేక జంతువులతో నిండినది, దైత్యేన్ద్రనిలయోపమమ్ = బలిచక్రవర్తి స్థానముతో సమానము, దుర్దర్శమివ = చూచుటకు శక్యము కానిది, ఘోరమ్ = భయంకరము, సర్వశః = అన్ని వైపుల, దుర్విగాహ్యం చ = ప్రవేశింప శక్యము గానిది అయిన ఆ బిలమును సమీపించిరి.

తా. అనేక జంతువులతో నిండిన భయంకరమైన ఆ బిలము పాతాళము వలె ఉండెను. చూచుటకు కూడ శక్యము గాని ఆ బిలము ఎటువైపునుండి కూడ ప్రవేశించుటకు శక్యము గానిదై ఉండెను. 12

మూ. తతః పర్వతకూటాభో హనూమాన్మారుతాత్మజః, 13
అబ్రవీద్వానరాన్ సర్వాన్కాన్తారవనకోవిదః.

ప్ర. అ. తతః = అటుపిమ్మట, పర్వతకూటాభః = పర్వతశిఖరము వంటి కాంతి గల, కాన్తారవనకోవిదః = మహారణ్యములను, వనములను గూర్చి తెలిసిన, మారుతాత్మజః = వాయుపుత్రుడైన, హనూమాన్ = హనుమంతుడు, సర్వాన్ = సమస్తమైన, వానరాన్ = వానరులను గూర్చి , అబ్రవీత్ =పలికెను.

తా. పిమ్మట అరణ్యములను గూర్చి వనములను గూర్చి బాగుగా తెలిసిన పర్వతశిఖరము వంటి దేహము గల వాయుపుత్రుడైన హనుమంతుడు ఆ వానరులందరితో ఇట్లు పలికెను. 13

మూ. గిరిజాలావృతాన్ దేశాన్మార్గిత్వా దక్షిణాం దిశమ్, 14
వయం సర్వే పరిశ్రాన్తా న చ పశ్యామ మైథిలీమ్.

ప్ర. అ. వయమ్ = మనము, సర్వే = అందరము, గిరిజాలావృతాన్ = పర్వతసముదాయములచేత కప్పబడిన, దేశాన్ = దేశములను, మార్గిత్వా = అన్వేషించి, దక్షిణాం దిశమ్ = దక్షిణదిక్కును అన్వేషించి, పరిశ్రాన్తాః = అలసితిమి. మైథిలీమ్ = సీతను, న చ పశ్యామ = చూడము.

తా. మనము అందరము పర్వతములతో నిండిన ప్రదేశములను దక్షిణదిక్కును వెదకి అలసిపోయినాము. కాని సీత కనబడలేదు. 14

మూ. అస్మాచ్చాపి బిలాద్ధంసాः క్రౌఞ్చాశ్చ సహ సారసైः, 15
జలార్ద్రాశ్చక్రవాకాశ్చ నిష్పతన్తి స్మ సర్వశः.
నూనం సలిలవానత్ర కూపో వా యది వా హ్రదः, 16
తథా చేమే బిలద్వారే స్నిగ్ధాస్తిష్ఠన్తి పాదపాः.

ప్ర. అ. అస్మాత్ = ఈ, బిలాత్ = బిలమునుండి , హంసాः = హంసలు, సారసైः సహ = సారసపక్షులతో కూడ, క్రౌఞ్చాశ్చ = క్రౌంచపక్షులు, జలార్ద్రాः = నీటితో తడిసిన, చక్రవాకాశ్చ =చక్రవాకపక్షులు, పర్వశः = అన్ని వైపులనుండి, నిష్పతన్తి స్మ = బయటికి వచ్చుచున్నవి. అత్ర = ఇక్కడ, సలిలవాన్ = నీరు గల, కూపో వా=నుయ్యి గాని, యది వా =లేక, హ్రదः = చెఱువు గాని ఉన్నది. నూనమ్ = నిశ్చయము. తథా =అట్లే, ఇమే = ఈ, బిలద్వారే = బిలద్వారమునందలి, పాదపాः = వృక్షములు, స్నిగ్ధాः = మెరియుచు, తిష్ఠన్తి = ఉన్నవి.

తా. ఈ బిలము అన్ని వైపులనుండి హంసలు, క్రౌంచపక్షులు, సారసపక్షులు, నీటితో తడసిన చక్రవాకములు, బయటకు వచ్చుచున్నవి. ఇక్కడ ఉదకముతో నిండిన కూపము గాని, నుయ్యి గాని, చెఱువు గాని తప్పక ఉండును. అందుచేతనే ఈ బిలద్వారమునందున్న వృక్షములు పచ్చగా ప్రకాశించుచున్నవి.15,16

మూ. ఇత్యుక్తాస్తద్బిలం సర్వే వివిశుస్తమిరావృతమ్, 17
అచన్ద్రసూర్యం హరయో దదృశూ రోమహర్షణమ్.

ప్ర. అ. ఇతి = ఈ విధముగా, ఉక్తాः = పలుకబడిన, సర్వే= సమస్తమైన వానరులు, తిమిరావృతమ్ = చీకటిచే కప్పబడిన, తత్ బిలమ్ =ఆ బిలమును, వివిశుः = ప్రవేశించిరి. హరయుः = వానరులు, అచన్ద్రసూర్యమ్ = చంద్రసూర్యులు లేని, రోమహర్షణమ్ = రోమాంచమును కలిగించు ఆ బిలమును, దదృశుः = చూచిరి.

తా. ఆ వానరు లందరు హనుమంతుని మాటలు విని చీకటిచే ఆవరింపబడిన ఆ బిలములో ప్రవేశించి చంద్రసూర్యులు లేని, రోమాంచమును కలిగించు ఆ బిలమును చూచిరి. 17

మూ. నిశామ్య తస్మాత్సింహాంశ్చ తాంస్తాంశ్చ మృగపక్షిణः, 18
ప్రవిష్టా హరిశార్దూలా బిలం తిమిరసంవృతమ్.

ప్ర. అ. హరిశార్దూలాः = వానరశ్రేష్ఠులు, తస్మాత్ = ఆ బిలమునుండి వచ్చుచున్న, సింహాంశ్చ = సింహములను, తాంస్తాన్ = ఆ యా, మృగపక్షిణः = మృగములను పక్షులను, నిశామ్య = చూచి, తిమిరసంవృతమ్ = చీకటిచే కప్పబడిన, బిలమ్ = బిలమును, ప్రవిష్టాः = ప్రవేశించిరి.

తా. ఆ వానరశ్రేష్ఠులు ఆ బిలమునుండి వచ్చుచున్న సింహములను, ఆ యా మృగములను పక్షులను చూచి చీకటితో నిండిన ఆ బిలములో ప్రవేశించిరి.

మూ. న తేషాం సజ్జతే దృష్టిర్న తేజో న పరాక్రమః, 19
వాయోరివ గతిస్తేషాం దృష్టిస్తమసి వర్తతే.

ప్ర. అ. తేషామ్ = వారియొక్క, దృష్టిః =దృష్టి, న సజ్జతే = అడ్డుకొనబడుటలేదు. తేజః = తేజస్సు, న = అడ్డుకొనబడుటలేదు. పరాక్రమః = పరాక్రమము, న = అడ్డుకొనబడుటలేదు. తేషామ్ = వారి యొక్క, గతిః =గమనము, వాయోరివ =వాయువు గమనము వలె ఉండెను. దృష్టిః = దృష్టి, తమసి = అంధకారములో కూడ, వర్తతే = ప్రవర్తించుచుండెను.

తా. వారి దృష్టికి కాని, తేజస్సుకు గాని, పరాక్రమమునకు గాని, అడ్డు లేకుండెను. వారి గమనము వాయుగమనము వలె అంతటా ఉండెను. వారి దృష్టి అంధకారములో కూడ ప్రసరించు చుండెను. 19

మూ. తే ప్రవిష్టాస్తు వేగేన తద్బిలం కపికుఞ్జరాః, 20
ప్రకాశం చాభిరామం చ దదృశుర్దేశముత్తమమ్.

ప్ర. అ. తత్ బిలమ్ = ఆ బిలమును, వేగేన = వేగముతో, ప్రవిష్టాః = ప్రవేశించిన, తే కపికుఞ్జరాః = ఆ వానరశ్రేష్ఠులు, ప్రకాశం చ = ప్రకాశించుచున్నది, అభిరామం చ = మనోహరము అయిన, ఉత్తమమ్ = ఉత్తమమైన, దేశమ్ = దేశమును, దదృశుః = చూచిరి.

తా. వేగముగా ఆ బిలములో ప్రవేశించిన ఆ వానరవీరులు అక్కడ ప్రకాశముతో కూడి మనోహరముగా ఉన్న ప్రదేశమును చూచిరి. 20

మూ. తతస్తస్మిన్బిలే భీమే నానాపాదపసఙ్కులే, 21
అన్యోన్యం పరిష్వజ్య జగ్ముర్యోజనమన్తరమ్.

ప్ర. అ. తతః = అటుపిమ్మట, అన్యోన్యమ్ = పరస్పరము, పరిష్వజ్య = దగ్గరగా పట్టుకొని, భీమే =భయంకరము, నానాపాదపసఙ్కులే = అనేక విధములైన వృక్షములతో నిండినది అయిన, తస్మిన్ బిలే = ఆ బిలమునందు, యోజనమ్ = ఒక యోజనము, అన్తరమ్ = దూరమును, జగ్ముః = వెళ్ళిరి.

తా. పిమ్మట వారు ఒకరి నొకరు గట్టిగా పట్టుకొని అనేకవృక్షములతో నిండి భయంకరముగా నున్న ఆ బిలముతో ఒక యోజనము దూరము వెళ్ళిరి.21

మూ. తే నష్టసంజ్ఞాస్తృషితాః సమ్భ్రాన్తాః సలిలార్థినః, 22
పరిపేతుర్బిలే తస్మిన్కశ్చిత్కాలమతన్ద్రితాః.

ప్ర. అ. నష్టసంజ్ఞాః = నష్టమైన పంజ్ఞ గలవారు, తృషితాః =

దప్పికొన్నవారు, సమ్భ్రాన్తాః = భ్రాంతి చెందినవారు, సలిలార్థినః = ఉదకమును కోరుచున్నవారు అయిన, తే = వారు, అతన్ద్రితాః = అలసత్వము లేనివారై, తస్మిన్ = ఆ, బిలే = బిలమునందు, కఞ్చిత్కాలమ్ = కొంచెము సమయము, పరిపేతుః = పడిరి.

తా. దప్పికతో జలమును కోరుచు, సంజ్ఞ కోల్పోయి భ్రాంతి చెందిన చిత్తములతో కూడిన ఆ వానరులు ఆ బిలములో కొంతసేపు అలసత్వము లేకుండగా దుమికిరి. 22

మూ. తే కృశా దీనవదనాః పరిశ్రాన్తాః ప్లవఙ్గమాః, 23
ఆలోకం దదృశుర్వీరా నిరాశా జీవితే యదా.

ప్ర. అ. కృశాః = కృశించినవారు, దీనవదనాః = దీనములైన ముఖములు కలవారు, పరిశ్రాన్తాః = అలిసిపోయినవారు అయిన , తే = ఆ, వీరాః = వీరులైన, ప్లవఙ్గమాః = వానరులు, యదా = ఎపుడు, జీవితే = జీవితమునందు, నిరాశాః = ఆశ లేనివారైనారో, అపుడు, ఆలోకమ్ = వెలుతురును, దదృశుః = చూచిరి.

తా. అలసి, కృశించి, దైన్యముతో కూడిన ముఖములతో ఆ వానరులు జీవితముపై నిరాశ చెందిన సమయమున వారి కొక వెలుతురు కనబడెను.23

మూ. తతస్తం దేశమాగమ్య సౌమ్యా వితిమిరం వనమ్, 24
దదృశుః కాఞ్చనాన్ వృక్షాన్ దీప్తవైశ్వానరప్రభాన్.
సాలాంస్తాలాంస్తమాలాంశ్చ పున్నాగాన్ వఞ్జులాన్ ధవాన్, 25
చమ్పకాన్ వాగవృక్షాంశ్చ కర్ణికారాంశ్చ పుష్పితాన్,
స్తబకైః కాఞ్చనైశ్చిత్రై రక్తైః కిసలయైస్తథా. 26
ఆపీడైశ్చ లతాభిశ్చ హేమాభరణభూషితాన్,
తరుణాదిత్యసఙ్కాశాన్ వైదూర్యమయవేదికాన్. 27
విభ్రాజమానాన్వపుషా పాదపాంశ్చ హిరణ్మయాన్,
నీలవైదూర్యవర్ణాశ్చ పద్మినీః పతగైర్వృతాః, 28
మహద్భిః కాఞ్చనైః పద్మైర్వృతా బాలార్కసన్నిభైః.

ప్ర. అ. సౌమ్యాః = సౌమ్యులైన ఆ వానరులు, తతః = అటుపిమ్మట, తం దేశమ్ = ఆ ప్రదేశమును, ఆగమ్య = పొంది, వితిమిరమ్ = చీకటి లేని, వనమ్ = వనమును, దీప్తవైశ్వానరప్రభాన్ = మండుచున్న అగ్ని వంటి కాంతి గల, కాఞ్చనాన్ = బంగారు వికారమైన, వృక్షాన్ = వృక్షములను, సాలాన్ = సాలవృక్షములను, తాలాన్ = తాలవృక్షములను, తమాలాంశ్చ = తమాల వృక్షములను, పున్నాగాన్=పున్నాగవృక్షములను, వఞ్జులాన్= వంజుల వృక్షములను, ధవాన్ = ధవవృక్షములను, చమ్పకాన్ = చంపక వృక్షములను,

నాగవృక్షాంశ్చ = నాగ వృక్షములను, పుష్పితాన్ = పుష్పించిన, కర్ణికారాంశ్చ = కర్ణికార వృక్షములను, కాఞ్చనైః = బంగారువికారమైన, చిత్రైః = చిత్రములైన, స్తబకైః = పూలగుత్తులతోను, తథా = మరియు, రక్తైః = ఎఱ్ఱనైన, కిసలయైః = చిగుళ్ళతోను, ఆపీడైః = ఉన్నతమైన పైభాగములతోను, లతాభిశ్చ = లతలతోను కూడినవి, హేమాభరణభూషితాన్ = బంగారు అలంకారములచేత అలంకరింపబడినవి, తరుణాదిత్యసఙ్కాశాన్ = బాలసూర్యునితో సమానమైనవి, వైదూర్యమయవేదికాన్ = వైదూర్యమాణిక్య వికారమైన తిన్నెలు కలవి అయిన, వపుషా = దేహముచేత, విభ్రాజమానాన్ = ప్రకాశించుచున్న, హిరణ్మయాన్ = బంగారు వికారమైన, పాదపాంశ్చ = వృక్షములను, నీలవైదూర్యవర్ణాః = నల్లని వైదూర్యమాణిక్యమువంటి వర్ణము గలవి, పతగైః = పక్షులతో, వృతాః = కూడినవి, బాలార్కసన్నిభైః = బాలసూర్యునితో సమానములైన, కాఞ్చనైః = బంగారు వికారమైన, మహద్భిః = పెద్దవైన, పద్మైః = పద్మములతో, వృతాః = కూడినవి అయిన, పద్మినీః = పద్మలతలను, దదృశుః = చూచిరి.

తా. సౌమ్యులైన ఆ వానరులు ఆ ప్రదేశమును చేరి, చీకటి లేని వనమును, మండుచున్న అగ్ని వంటి కాంతి గల బంగారు వృక్షములను, పుష్పించిన సాల - తాల -తమాల - పున్నాగ - వంజుల - ధవ - చంపక - నాగ - కర్ణికార వృక్షములను చూచిరి. అక్కడ నున్న బంగారు వృక్షములు చిత్రములైన బంగారు పువ్వుల గుర్తులతోను, ఎఱ్ఱని చిగుళ్ళతోను, ఉన్నతములైన భాగములతోను, చుట్టిన లతలతోను, ప్రకాశించుచుండెను. అవి బంగారు అలంకారములతో అలంకరింపబడి , బాలసూర్యుని వలె ప్రకాశించుచుండెను. వాటి అగ్రమూలమునందు వైదూర్యమణుల వేదికలు అమర్చబడి ఉండెను. వారు అక్కడ నల్లని వైదూర్యముల వంటి రంగు గల పద్మలతలను చూచిరి. వాటి చుట్టు పక్షులు ఎగురుచుండెను. అవి బాల సూర్యుని వంటి కాంతి గల బంగారు పెద్దపద్మములతో నిండియుండెను.24-28

మూ. జాతరూపమయైర్మత్స్యైర్మహద్భిశ్చాథ పఙ్కజైః, 29
నళినీస్తత్ర దదృశుః ప్రసన్నసలిలాయుతాః.

ప్ర. అ. అథ = అటు పిమ్మట, జాతరూపమయైః = బంగారు వికారమైన, మత్స్యైః = మత్స్యములతోను, మహద్భిః = పెద్దవైన, పఙ్కజైః = పద్మములతోను కూడిన, ప్రసన్నసలిలాయుతాః = నిర్మలమైన ఉదకముతో కూడిన, నళినీః = పద్మసరస్సులను, తత్ర = అక్కడ, దదృశుః = చూచిరి.

తా. పిమ్మట ఆ వానరులు అక్కడ నిర్మలమైన జలము గల పద్మ సరస్సులను చూచిరి. అవి బంగారు మత్స్యములతోను, పెద్ద పద్మములతోను ప్రకాశించుచుండెను. 29

మూ. కాఞ్చనాని విమానాని రాజతాని తథైవ చ, 30
తపనీయగవాక్షాణి ముక్తాజాలావృతాని చ,

హైమరాజతభౌమాని వైదూర్యమణిమన్తి చ, 31
దదృశుస్తత్ర హరయో గృహముఖ్యాని సర్వశః.

ప్ర. అ. హరయః= వానరులు, తత్ర = అక్కడ, కాఞ్చనాని = బంగారు వికారమైన, తథైవ = మరియు, రాజతాని = వెండి వికారమైన, విమానాని = విమానములను, తపనీయగవాక్షాణి = బంగారు కిటికీలు గలవి, ముక్తాజాలావృతాని చ = ముత్యముల చేత కప్పబడినవి, హైమరాజతభౌమాని = బంగారు అంతస్తులు, వెండి అంతస్తులు కలవి, వైదుర్యమణిమన్తి చ= వైదుర్యమణులు గలవి అయిన, గృహముఖ్యాని = శ్రేష్ఠమైన గృహములను, సర్వశః = అన్నివైపుల, దదృశుః = చూచిరి.

తా. వారి కక్కడ అన్ని వైపుల బంగారు గృహములు, వెండి గృహములు కనబడెను. శ్రేష్ఠములైన ఆ గృహములలో, బంగారు కిటికీలు ఉండెను. అవి ముత్యములలో నిర్మించిన వలల చేత కప్పబడెను. వైదూర్యమణులతో నిండిన ఆ గృహములలో కొన్ని అంతస్థులు బంగారముతోను, కొన్ని వెండితోను నిర్మించబడెను. 30,31

మూ. పుష్పితాన్ ఫలినో వృక్షాన్ ప్రవాళమణిసన్నిభాన్, 32
కాఞ్చనభ్రమరాంశ్చైవ మధూని చ సమన్తతః.

ప్ర. అ. పుష్పితాన్= పుష్పించిన, ఫలినః = ఫలములు గల, ప్రవాళమణిసన్నిభాన్ = పొగడములతో సమానమైన, వృక్షాన్ = వృక్షములను, కాఞ్చనభ్రమరాంశ్చైవ = బంగారు తుమ్మెదలను, మధూని చ = మధువులను, సమన్తతః = అన్నివైపుల (చూచిరి).

తా. వారికి ఆ ప్రాంతమునం దంతటను పుష్పఫలములతో నిండిన పగడముల వంటి కాంతి గల వృక్షములు, బంగారు తుమ్మెదలు, మధువులు కనబడెను. 32

మూ. మణికాఞ్చనచిత్రాణి శయనాన్యాసనాని చ, 33
వివిధాని విశాలాని దదృశుస్తే సమన్తతః,
హైమరాజతకాంస్యానాం భాజనానాం చ సఞ్చయాన్. 34

ప్ర. అ. తే = వారు, మణికాఞ్చనచిత్రాణి = మణులచేత, బంగారముచేత, చిత్రవర్ణములై ఉన్న, వివిధాని = అనేక విధములైన, విశాలాని = విశాలములైన, శయనాని = శయనములను, ఆసనాని చ = ఆసనములను, హైమరాజతకాంస్యానామ్ = బంగారము, వెండి, కంచు - వీటి వికారమైన, భాజనానామ్ = పాత్రలయొక్క, సఞ్చయాన్ చ = సముదాయములను, సమన్తతః= అంతట, దదృశుః = చూచిరి.

తా. వారికి అక్కడ మణులచేతను బంగారముచేతను విచిత్రములుగా

నున్న విశాలములైన అనేకవిధములైన శయనములు, ఆసనములు; బంగారముతోను, వెండితోను, కంచుతోను చేపిన పాత్రల సముదాయములు కనబడెను. 33,34

మూ. అగురూణాం చ దివ్యానాం చన్దనానాం చ పఞ్చయూన్,
శుచీన్యభ్యవహార్యాణి మూలాని చ ఫలాని చ. 35

ప్ర. అ. దివ్యానామ్=దివ్యములైన, అగురూణామ్=అగురువులయొక్క, చన్దనానామ్= చన్దనములయొక్క, పఞ్చయూన్=ప్రోగులను, శుచీని=పరిశుద్ధమైన, అభ్యవహార్యాణి= తినదగిన, మూలాని చ=మూలములను, ఫలాని చ=ఫలములను, (చూచిరి)

తా. వారు అక్కడ శ్రేష్ఠములైన అగురువుల ప్రోగులను, చందనముల ప్రోగులను, పరిశుద్ధములైన తినదగిన మూలములను, ఫలములను చూచిరి. 35

మూ. మహార్హాణి చ పానాని మధూని రసవన్తి చ,
దివ్యానామమ్బరాణాం చ మహార్హాణాం చ పఞ్చయూన్, 36
కమ్బలానాం చ చిత్రాణామజినానాం చ పఞ్చయూన్.

ప్ర. అ. మహార్హాణి=గొప్ప విలువ గల, పానాని=పానములను, రసవన్తి=మంచి రుచి గల, మధూని=మధువులను, దివ్యానామ్=శ్రేష్ఠములైన, మహార్హాణామ్=గొప్ప మూల్యము గల, అమ్బరాణామ్=వస్త్రములయొక్క, పఞ్చయూన్ చ=సముదాయము లను, చిత్రాణామ్=చిత్రములైన, కమ్బలానాం చ=కంబలములయొక్క, అజినానాం చ= చర్మములయొక్క, పఞ్చయూన్=సముదాయములను (చూచిరి).

తా. మంచి విలువ గల పానీయములను, రుచి గల మధువులను, శ్రేష్ఠములైన అమూల్యములైన వస్త్రముల సముదాయములను, విచిత్రములైన కంబళ్లను, చర్మములను చూచిరి. 36

మూ. తత్ర తత్ర చ విన్యస్తాన్ దీప్తాన్ వైశ్వానరప్రభాన్, 37
దదృశుర్వానరాః శుభ్రాన్ జాతరూపస్య పఞ్చయూన్.

ప్ర. అ. వానరాః=వానరులు, తత్ర తత్ర=ఆక్కడక్కడ, విన్యస్తాన్=ఉంచ బడిన, దీప్తాన్=ప్రకాశించుచున్న, వైశ్వానరప్రభాన్=అగ్ని వంటి కాంతి గల, శుభ్రాన్=శుభ్రములైన, జాతరూపస్య=బంగారముయొక్క, పఞ్చయూన్=ప్రోగులను, దదృశుః=చూచిరి.

తా. అక్కడక్కడ అగ్ని వంటి కాంతి గల పరిశుద్ధమైన బంగారపు రాసులు ఉంచబడెను. వానరులు వాటిని కూడ చూచిరి. 37

మూ. తత్ర తత్ర విచిన్వన్తో బిలే తత్ర మహాప్రభాః, 38
దదృశుర్వానరాః శూరాః ప్రియం కాంచి దదూరతః.

ప్ర. అ. మహాప్రభాఃగొప్ప కాంతి గల, శూరాఃశూరులైన, వానరాఃవాన రులు, తత్ర బిలే=ఆ బిలమునందు, తత్ర తత్ర=అక్కడక్కడ, విచిన్వన్తఃవెదకుచు, అదూరతఃసమీపమునందు, కాఃచిత్=ఒకానొక, స్త్రియమ్=స్త్రీని, దదృశుఃచూచిరి.

తా. గొప్ప కాంతి గల శూరులైన ఆ వానరులు ఆ బిలమునందు అక్కడక్కడ వెదకుచుండగా సమీపమునందే వారికి ఒక స్త్రీ కనబడెను. 38

మూ. తాం చ తే దదృశుస్తత్ర చీరకృష్ణాజినామ్బరామ్, 39
తాపసీం నియతాహారాం జ్వలన్తీమివ తేజసా.

ప్ర. అ. తే=వారు, తత్ర=అక్కడ, చీరకృష్ణాజినామ్బరామ్=నార చీరలు, కృష్ణాజినము వస్త్రముగా గలది, నియతాహారామ్=నియతమైన ఆహారము కలది, తేజసా=తేజస్సుచేత, జ్వలన్తీమివ=మండుచున్నట్లు కనబడుచున్నది, తాపసీమ్=తపస్సు చేయునది అయిన, తామ్= ఆ స్త్రీని, దదృశుఃచూచిరి.

తా. నియతముగా ఆహారమును భుజించుచు, నారచీరలను, కృష్ణాజినమును ధరించిన ఆ తాపసి కాంతితో ప్రజ్వలించు చున్నట్లుండెను. 39

మూ. విస్మితా హరయస్తత్ర వ్యవతిష్ఠన్త సర్వశః 40
పప్రచ్ఛ హనుమాంస్తత్ర కాసి త్వం కస్య వా బిలమ్.

ప్ర. అ. హరయఃవానరులు, విస్మితాఃఆశ్చర్యమును చెందినవారై, తత్ర=అక్కడ, సర్వశఃఅన్ని వైపుల, వ్యవతిష్ఠన్త=నిలచిరి. తత్ర=అపుడు, హను మాన్= హనుమంతుడు, పప్రచ్ఛ=అడిగెను. త్వమ్=నీవు, కా అసి=ఎవ్వరవు? బిలమ్=ఈ బిలము, కస్య వా=ఎవనిది?

తా. ఆ వానరులు ఆశ్చర్యము చెంది అక్కడ నలువైపుల నిలచిరి. హనుమంతు డప్పుడు ఆమెను "నీవు ఎవ్వరవు? ఈ బిలము ఎవ్వరిది?" అని ప్రశ్నించెను. 40

మూ. తతో హనూమాన్గిరిసన్నికాశః
కృతాఞ్జలిస్తామభివాద్య వృద్ధామ్,
పప్రచ్ఛ కా త్వం భవనం బిలం చ,
రత్నాని చేమాని వదస్వ కస్య. 41

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కిన్ధాకాణ్డే
పఞ్చాశః సర్గఃసర్గఃసర్గఃస

కా=ఎవరవు. భవనమ్=ఈ భవనము, బిలం చ=ఈ బిలము, ఇమాని=ఈ రత్నాని చ=రత్నములు, కస్య=ఎవరివి, వదస్వ=చెప్పుము.

తా. పిమ్మట పర్వతమువంటి శరీరము గల హనుమంతుడు ఆ వృద్ధురాలికి చేతులు జోడించి నమస్కరించి, "నీవు ఎవరవు? ఈ భవనము, బిలము, రత్నములు ఎవరివి?" అని ఆమెను ప్రశ్నించెను. 41

"బాలానందిని"యను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో యేబదవ సర్గ సమాప్తము.

అథ ఏకపఞ్చాశః సర్గః

[హనుమంతుడు ప్రశ్నించగా ఆ తాపసి తనను గూర్చి ఆ ప్రదేశమును గూర్చి చెప్పి వానరులను భోజనమునకు నిమంత్రించుట]

మూ. ఇత్యుక్త్వా హనుమాంస్తత్ర చీరకృష్ణాజినామ్బరామ్,
అబ్రవీత్తాం మహాభాగాం తాపసీం ధర్మచారిణీమ్. 1

ప్ర. అ. తత్ర=అక్కడ, హనుమాన్=హనుమంతుడు, ఇతి=ఇట్లు, ఉక్త్వా=పలికి, చీరకృష్ణాజినామ్బరామ్=నారచీరలు కృష్ణాజినము వస్త్రముగా గల, మహాభాగామ్= మహాభాగ్యవంతురాలైన, ధర్మచారిణీమ్=ధర్మమును ఆచరించుచున్న, తాం తాపసీమ్=ఆ తాపసిని గూర్చి, అబ్రవీత్=పలికెను.

తా. హనుమంతుడు ఈ విధముగా ప్రశ్నించి, నారచీరలను కృష్ణాజినమును ధరించి ఉన్న ధర్మమును ఆచరించు పూజ్యురాలైన ఆ తాపసితో మరల ఇట్లు అనెను. 1

మూ. ఇదం ప్రవిష్టాః సహసా బిలం తిమిరసంవృతమ్,
క్షుత్పిపాసాపరిశ్రాన్తాః పరిఖిన్నాశ్చ సర్వశః. 2

ప్ర. అ. క్షుత్పిపాసాపరిశ్రాన్తాః=ఆకలిచేతను దప్పికచేతను అలసిన, సర్వశః=అన్ని విధముల, పరిఖిన్నాశ్చ=ఖిన్నులమైన మేము, తిమిరసంవృతమ్=చీకటి చేత కప్పబడిన, ఇదమ్=ఈ, బిలమ్=బిలమును, సహసా=శీఘ్రముగా, ప్రవిష్టాః=ప్రవేశించినాము.

తా. పూర్తిగా అలసిపోయి ఆకలిదప్పికలతో బాధపడుచున్న మేము హఠాత్తుగా చీకటితో నిండిన ఈ బిలములో ప్రవేశించినాము. 2

మూ. మహద్ధరణ్యా వివరం ప్రవిష్టాః స్మ పిపాసితాః,
ఇమాంస్త్వేవంవిధాన్భావాన్వివిధానద్భుతోపమాన్, 3
దృష్ట్వా వయం ప్రవ్యథితాః సమ్భ్రాన్తా నష్టచేతసః.

ప్ర. అ. పిపాసితాః=దప్పికొన్నవారమై, ధరణ్యాః=భూమియొక్క, మహత్=గొప్పదైన, వివరమ్=ఈ బిలమును, ప్రవిష్టాః స్మ=ప్రవేశించినాము. ఏవంవిధాన్=ఈ విధములైన, వివిధాన్=అనేకవిధములైన, అద్భుతోపమాన్=అద్భుతములవలె ఉన్న, ఇమాన్=ఈ, భావాన్=పదార్థములను, దృష్ట్వా=చూచి, వయమ్=మేము, నష్ట చేతసః=నష్టమైన చిత్తములు కలవారమై, సమ్భ్రాన్తాః=భ్రాంతి చెందినవారమై,

ప్రవ్యథితాఃవ్యథ చెందినాము.

తా. మేము దప్పికతో భూమిపై నున్న ఈ బిలములోనికి ప్రవేశించినాము. ఇక్కడ ఆశ్చర్యకరములైన అనేకవిధములైన ఇట్టి ఈ పదార్థములను చూడగానే మా మనస్సులు ఆశ్చర్యచకితములై భ్రాంతి చెంది మేము కంగారుపడుచున్నాము.

మూ. కస్యేతే కాఞ్చనా వృక్షాస్తరుణాదిత్యసన్నిభాః, 4
శుచీన్యభ్యవహార్యాణి మూలాని చ ఫలాని చ,
కాఞ్చనాని విమానాని రాజతాని గృహాణి చ. 5
తపనీయగవాక్షాణి మణిజాలావృతాని చ.

ప్ర. అ. ఏతే=ఈ, తరుణాదిత్యసన్నిభాఃబాలసూర్యునితో సమానమైన, కాఞ్చనాఃబంగారు వికారమైన, వృక్షాఃవృక్షములు, శుచీని=పరిశుద్ధమైన, అభ్యవహార్యాణి= తినతగిన, మూలాని చ=మూలములు, ఫలాని చ=ఫలములు, కాఞ్చనాని= బంగారువికారమైన, విమానాని=మేడలు, రాజతాని=వెండివికారమైన, తపనీయగవాక్షాని= బంగారు కిటికీలు గల, మణిజాలావృతాని=మాణిక్యవికారమైన చిన్న రంధ్రములు గల కిటికీలతో కూడిన, గృహాణి చ=గృహములు, కస్య=ఎవనివి?

తా. బాలసూర్యునితో సమానమైన ఈ బంగారు వృక్షములు, భుజించుటకు తగిన పరిశుద్ధమైన ఈ ఫలమూలములు, బంగారు విమానములు, బంగారు పెద్ద కిటికీలతోను, మాణిక్యవికారమైన చిన్న కిటికీలతోను కూడిన ఈ వెండి యిళ్లు ఎవరివి? 4,5

మూ. పుష్పితాః ఫలవన్తశ్చ పుణ్యాః సురభిగన్ధయః, 6
ఏతే జామ్బూనదమయాః పాదపాః కస్య తేజసా.
కాఞ్చనాని చ పద్మాని జాతాని విమలే జలే, 7
కథం మత్స్యాశ్చ సౌవర్ణా దృశ్యన్తే సహ కచ్ఛపైః.
ఆత్మనస్త్వనుభావాద్వా కస్య వైతత్తపోబలమ్, 8
అజానతాం నః సర్వేషాం సర్వమాఖ్యాతుమర్హసి.

ప్ర. అ. పుష్పితాఃపుష్పించినవి, ఫలవన్తశ్చ=ఫలములు గలవి, పుణ్యాఃపుణ్యమైనవి, సురభిగన్ధయఃపరిమళముగలవి అయిన, ఇమే=ఈ, జామ్బూనదమయాఃబంగారు వికారమైన, పాదపాఃవృక్షములు, విమలే=నిర్మలమైన, జలే జలమునందు, కాఞ్చనాని=బంగారువికారమైన, పద్మాని చ=పద్మములు, కస్య=ఎవనియొక్క, తేజసా= తేజస్సుచేత, జాతాని=పుట్టినవి. కచ్ఛపైఃసహ=తాబేళ్లతో కూడ, సౌవర్ణాఃబంగారు వికారమైన, మత్స్యాశ్చ=మత్స్యములు, కథమ్=ఎట్లు, దృశ్యన్తే=చూడబడుచున్నవి? ఆత్మనఃనీయొక్క, అనుభావాత్ వాప్రభావమువలన చూడబడుచున్నవా? ఏతత్=ఈ, తపోబలమ్=తపోబలము, కస్య వాఎవనిది? అజానతామ్=తెలియని, నఃమాకు, సర్వేషామ్=అందరికి, సర్వమ్=అంతా,

ఆఖ్యాతుమ్=చెప్పుటకు, అర్హసి=తగి యున్నావు.

తా. పుష్పఫలములతో కూడి, మంచి సువాసన గల, పవిత్రములైన ఈ బంగారు వృక్షములు, నిర్మలమైన జలములో ఉన్న ఈ బంగారు పద్మములు ఎవని తేజస్సుచేత పుట్టినవి? ఈ బంగారు మత్స్యములు, తాబేళ్లు ఎట్లు వచ్చినవి? ఇది అంతా నీ ప్రభావమువలననా? లేదా మరి ఎవ్వరిదైన తపోబలము వలననా? తెలియని మా అందరికి ఈ విషయము నంతను తెలుపుము. 6-8

మూ. ఏవముక్తా హనుమతా తాపసీ ధర్మచారిణీ, 9
ప్రత్యువాచ హనూమన్తం సర్వభూతహితే రతా.

ప్ర. అ. హనుమతా=హనుమంతునిచేత, ఏవమ్=ఇట్లు, ఉక్తా=పలుకబడిన, సర్వభూతహితే=సమస్తప్రాణుల హితమునందు, రతా=ఆసక్తి గల, ధర్మచారిణీ=ధర్మమును ఆచరించు, తాపసీ=తాపసి, హనూమన్తమ్=హనుమంతుని గూర్చి, ప్రత్యువాచ=తిరిగి పలికెను.

తా. సకల ప్రాణుల హితమును కోరునది, ధర్మమును ఆచరించునది అయిన ఆ తాపసి హనుమంతుని మాటలు విని ఆతనితో ఇట్లు పలికెను. 9

మూ. మయో వామ మహాతేజా మాయావీ వానరర్షభ, 10
తేవేదం నిర్మితం సర్వం మాయయా కాఞ్చనం వనమ్.

ప్ర. అ. వానరర్షభ=ఓ! వానరశ్రేష్ఠుడా! మహాతేజాః=గొప్ప తేజస్సు గల, మాయావీ= మాయావి అయిన, మయో నామ=మయు డనువాడు, ఉండెను. ఇదమ్=ఈ, సర్వమ్= సమస్తమైన, కాఞ్చనం వనమ్=బంగారు వనము, తేన=వానిచేత, మాయయా=మాయచేత, నిర్మితమ్=నిర్మించబడినది.

తా. ఓ! వానరశ్రేష్ఠుడా! మాయలు ఎరింగిన మహాతేజశ్శాలియైన మయు డను వాడు ఉండెను. ఆతడు మాయాబలముచేత ఈ బంగారు వనము నంతను నిర్మించెను. 10

మూ. పురా దానవముఖ్యానాం విశ్వకర్మా బభూవ హ, 11
యేనేదం కాఞ్చనం దివ్యం నిర్మితం భవనోత్తమమ్.

ప్ర. అ. యేన=ఎవనిచేత, కాఞ్చనమ్=బంగారు వికారమైన, దివ్యమ్=శ్రేష్ఠమైన, ఇదమ్=ఈ, భవనోత్తమమ్=ఉత్తమమైన భవనము, నిర్మితమ్=నిర్మించబడినదో అతడు, పురా=పూర్వము, దానవముఖ్యానామ్=దానవప్రభువులయొక్క, విశ్వకర్మా=విశ్వకర్మగా, బభూవ=ఉండెను.

తా. దివ్యమైన ఈ బంగారు భవనమును నిర్మించిన ఆ మయుడు పూర్వము దానవరాజుల శిల్పిగా ఉండెను. 11

మూ. స తు వర్షసహస్రాణి తపస్తప్త్వా మహద్వనే, 12
పితామహాద్వరం లేభే సర్వమౌశనసం ధనమ్.

ప్ర. అ. సః=అతడు, వనే=వనమునందు, వర్షసహస్రాణి=వేలకొలది సంవత్సరములు, మహత్=గొప్పదైన, తపః=తపస్సు, తప్త్వా=చేసి, పితామహాత్=బ్రహ్మదేవునినుండి, వరమ్=వరమును, ఔశనసమ్=శుక్రాచార్యునకు సంబంధించిన, సర్వమ్=సమస్తమైన, ధనమ్=ధనమును, లేభే=పొందెను.

తా. అతడు వనములో వేలకొలది సంవత్సరములు గొప్ప తపస్సు చేసి బ్రహ్మదేవునినుండి వరమును, శుక్రాచార్యుని సమస్తధనమును పొందెను. 12

మూ. విధాయ సర్వం బలవాన్ సర్వకామేశ్వరస్తదా, 13
ఉవాస సుఖితః కాలం కం చిదస్మిన్మహావనే.

ప్ర. అ. తదా=అపుడు, బలవాన్=బలవంతుడైన, సర్వకామేశ్వరః=సమస్తమైన కోరికలకు సమర్థుడైన అతడు, సుఖితః=సుఖవంతుడై, అస్మిన్=ఈ, మహావనే=మహావనమందు, కం చిత్ కాలమ్=కొంత కాలము, ఉవాస=నివసించెను.

తా. బలవంతుడు, అన్ని కోరికలను సంపాదింప సమర్థుడు అయిన ఆ మయుడు దీని నంతను నిర్మించి ఈ మహావనములో కొంత కాలము సుఖముగా ఉండెను. 13

మూ. తమప్సరసి హేమాయాం సక్తం దానవపుఙ్గవమ్, 14
విక్రమ్యైవాశనిం గృహ్య జఘానైష పురన్దరః.

ప్ర. అ. హేమాయామ్=హేమ అనే, అప్సరసి=అప్సరస్త్రీయందు, సక్తమ్=ఆసక్తుడైన, తమ్=ఆ, దానవపుఙ్గవమ్=దానవశ్రేష్ఠుడైన మయుణ్ణి, ఈశః=ప్రభువైన, పురన్దరః= దేవేంద్రుడు, అశనిమ్=వజ్రమును, గృహ్య=గ్రహించి, విక్రమ్యైవ=పరాక్రమించి, జఘాన=చంపెను.

తా. ఆ మయుడు హేమ అను అప్సరస్త్రీయందు ఆసక్తుడై ఉండుట చూచి త్రిలోకప్రభువైన దేవేంద్రుడు తన పరాక్రమము చూపుచు, వజ్రాయుధముతో ఆతనిని చంపెను. 14

మూ. ఇదం చ బ్రహ్మణా దత్తం హేమాయై వనముత్తమమ్, 15
శాశ్వతః కామభోగశ్చ గృహం చేదం హిరణ్మయమ్.

ప్ర. అ. ఇదమ్=ఈ, ఉత్తమమ్=ఉత్తమమైన, వనమ్=వనము, శాశ్వతః=శాశ్వతమైన, కామభోగశ్చ=కామముల భోగము, హిరణ్మయమ్=బంగారు వికారమైన, ఇదమ్=ఈ, గృహమ్=గృహము, బ్రహ్మణా=బ్రహ్మచేత, హేమాయై=హేమకొరకు, దత్తమ్=ఇవ్వబడినది.

తా. బ్రహ్మ ఈ ఉత్తమమైన వనమును, శాశ్వతములైన కామభోగములను, ఈ బంగారు గృహమును, హేమకు ఇచ్చెను. 15

మూ. దుహితా మేరుసావర్ణేరహం తస్యాః స్వయంప్రభా, 16
ఇదం రక్షామి భవనం హేమాయా వానరోత్తమ.

ప్ర. అ. వానరోత్తమ=ఓ! వానరశ్రేష్ఠుడా! మేరుసావర్ణేః=మేరుసావర్ణియొక్క, దుహితా=కుమార్తెనైన, స్వయంప్రభా=స్వయంప్రభ యను పేరుగల, అహమ్=నేను, తస్యాః=ఆ, హేమాయాః=హేమయొక్క, ఇదమ్=ఈ, భవనమ్=భవనమును, రక్షామి=రక్షించుచున్నాను.

తా. ఓ! వానరోత్తమా! నేను మేరుసావర్ణి కుమార్తెను. నా పేరు స్వయంప్రభ. హేమయొక్క ఈ భవనమును రక్షించుచు ఇక్కడ ఉన్నాను. 16

మూ. మమ ప్రియసఖీ హేమా నృత్తగీతవిశారదా, 17
తయా దత్తవరా చాస్మి రక్షామి భవనం మహత్.

ప్ర. అ. నృత్తగీతవిశారదా=నృత్తమునందు, గీతమునందు నేర్పు గల, హేమా=హేమ, మమ=నాయొక్క, ప్రియసఖీ=ప్రియసఖి. తయా=ఆమెచేత, దత్తవరా=ఇవ్వబడిన వరము కలదానను, అస్మి=అయితిని. మహత్=గొప్పదైన, భవనమ్=ఈ భవనమును, రక్షామి=రక్షించుచున్నాను.

తా. నా ప్రియసఖురాలైన హేమ నృత్తగీతములందు మంచి నేర్పు గలది. ఆమె వరమును ఇచ్చినది. నేను ఈ గొప్ప భవనమును రక్షించుచున్నాను. 17

మూ. కిం కార్యం కస్య వా హేతోః కాన్తారాణి ప్రపద్యథ, 18
కథం చేదం వనం దుర్గం యుష్మాభిరుపలక్షితమ్.

ప్ర. అ. కార్యమ్=కార్యము, కిమ్=ఏమి? కస్య వా=ఏ, హేతోః=హేతువునకు, కాన్తారాణి=అడవులను, ప్రపద్యథ=పొందుచున్నారు? దుర్గమ్=ప్రవేశింప శక్యము కాని, ఇదమ్ వనమ్=ఈ వనము, యుష్మాభిః=మీచేత, కథమ్=ఎట్లు, ఉపలక్షితమ్=చూడబడినది.

తా. మీరు ఏ పనిమీద వచ్చినారు? ఈ అడవులలో ఎందుకు సంచరించుచున్నారు? ప్రవేశింప శక్యము గాని ఈ వనమును ఎట్లు చూచినారు?

మూ. శుచీన్యభ్యవహార్యాణి మూలాని చ ఫలాని చ, 19
భుక్త్వా పీత్వా చ పానీయం సర్వం మే వక్తుమర్హసి.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కింధాకాణ్డే
ఏకపఞ్చాశః సర్గః.

ప్ర. అ. శుచీని=పరిశుద్ధమైన, అభ్యవహార్యాణి=తినదగిన, మూలాని

చ=మూలములను, ఫలాని చ=ఫలములను, భుక్త్వా=తిని, పానీయమ్=జలమును, పీత్వా చ=త్రాగి, మే=నాకు, సర్వమ్=సమస్తమును, వక్తుమ్=చెప్పుటకు, అర్హసి=తగి ఉన్నావు.

తా. పరిశుద్ధములైన తినదగిన ఈ ఫలములను, మూలములను తిని ఉదకము త్రాగి ఆ విషయ మంతయు మాకు చెప్పుము. 19

"బాలానందిని"యను శ్రీ మద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో యేబది ఒకటవ సర్గ సమాప్తము.

అథ ద్విపఞ్చాశః సర్గః

[స్వయంప్రభ ప్రశ్నించగా వానరులు తమ వృత్తాంతము ఆమెకు తెలుపుట. ఆమె ప్రభావముచేత వారు గుహానుండి బయటకు వచ్చి సముద్రతీరము చేరుట.]

మూ. అథ తానబ్రవీత్పర్వాన్విశ్రాన్తాన్ హరియూథపాన్,
ఇదం వచనమేకాగ్రా తాపసీ ధర్మచారిణీ. 1

ప్ర. అ. అథ=అటుపిమ్మట, ధర్మచారిణీ=ధర్మమును ఆచరించునది, ఏకాగ్రా= ఏకాగ్రచిత్తము కలది అయిన, తాపసీ=ఆ తాపసి, విశ్రాన్తాన్=విశ్రమించిన, తాన్=ఆ, పర్వాన్=సమస్తమైన, హరియూథపాన్=వానరనాయకులను గూర్చి, ఇదం వచనమ్=ఈ వచనమును, అబ్రవీత్=పలికెను.

తా. ఏకాగ్రచిత్తురాలై ధర్మమును ఆచరించుచున్న ఆ తాపసి విశ్రమించిన ఆ వానరనాయకులతో ఇట్లు పలికెను. 1

మూ. వానరా యది వః ఖేదః ప్రనష్టః ఫలభక్షణాత్,
యది చైతన్మయా శ్రావ్యం శ్రోతుమిచ్ఛామి తాం కథామ్. 2

ప్ర. అ. వానరాః=వానరులారా! ఫలభక్షణాత్=ఫలములను భక్షించుట వలన, వః= మీయొక్క, ఖేదః=అలసట, ప్రనష్టః యది=నశించినట్లైతే, ఏతత్=ఇది, మయా=నాచేత, శ్రావ్యం చ యది=వినదగినట్లైతే, తాం కథామ్=ఆ కథను, శ్రోతుమ్=వినుటకు, ఇచ్ఛామి=కోరుచున్నాను.

తా. ఓ! వానరులారా! ఫలములను భక్షించుటవలన మీ అలసట తీరినచో నేను మీ వృత్తాంతమును తెలుసుకొనవచ్చు నన్నచో దానిని వినగోరుచున్నాను.2

మూ. తస్యాస్తద్వచనం శ్రుత్వా హనూమాన్మారుతాత్మజః,
ఆర్జవేన యథాతత్త్వమాఖ్యాతుముపచక్రమే. 3

ప్ర. అ. మారుతాత్మజః=వాయుపుత్రుడైన, హనూమాన్=హనుమంతుడు, తస్యాః= ఆమెయొక్క, తత్ వచనమ్=ఆ వచనమును, శ్రుత్వా=విని, ఆర్జవేన=ఋజుత్వముతో, యథాతత్త్వమ్=యథార్థముగా, ఆఖ్యాతుమ్=చెప్పుటకు, ఉపచక్రమే=ప్రారంభించెను.

తా. వాయుపుత్రుడైన హనుమంతుడు ఆమె మాటలు విని నిష్కపటముగా, ఉన్న దున్నట్లు చెప్పుటకు ప్రారంభించెను. 3

మూ. రాజా సర్వస్య లోకస్య మహేన్ద్రవరుణోపమః,
రామో దాశరథిః శ్రీమాన్ ప్రవిష్టో దణ్డకావనమ్. 4
లక్ష్మణేన సహ భ్రాత్రా వైదేహ్యా సహ భార్యయా,
తస్య భార్యా జనస్థానాద్రావణేన హృతా బలాత్. 5

ప్ర. అ. సర్వస్య=సమస్తమైన, లోకస్య=లోకమునకు, రాజా=రాజు, మహేన్ద్రవరుణోపమః=మహేన్ద్రవరుణులతో సమానుడు, దాశరథిః=దశరథకుమారుడు అయిన, శ్రీమాన్=శ్రీమంతుడు అయిన, రామః=రాముడు, భ్రాత్రా=సోదరుడైన, లక్ష్మణేన సహ=లక్ష్మణునితోను, భార్యయా=భార్యయైన, వైదేహ్యా సహ=సీతతోను, దణ్డకావనమ్=దండకారణ్యమును, ప్రవిష్టః=ప్రవేశించినాడు. తస్య=అతని యొక్క, భార్యా=భార్య, రావణేన=రావణునిచేత, జనస్థానాత్=జనస్థానమునుండి, బలాత్=బలాత్కారముగా, హృతా=హరింపబడినది.

తా. సమస్తలోకములకు ప్రభువు, మహేన్ద్రవరుణులతో సమానుడు, దశరథకుమారుడు, శ్రీమంతుడు అయిన రాముడు సోదరుడైన లక్ష్మణునితోను, భార్యయైన సీతతోను కలిసి, దండకావనములో ప్రవేశించినాడు. ఆతని భార్యను రావణుడు జనస్థానమునుండి బలాత్కారముగా అపహరించినాడు. 4,5

మూ. వీరస్తస్య సభా రాజ్ఞః సుగ్రీవో నామ వానరః,
రాజా వానరముఖ్యానాం యేన ప్రస్థాపితా వయమ్. 6

ప్ర. అ. వీరః=వీరుడు, వానరముఖ్యానామ్=వానరశ్రేష్ఠులయొక్క, రాజా=రాజు అయిన, సుగ్రీవో నామ=సుగ్రీవుడు అను పేరు గల, వానరః=వానరుడు, తస్య=ఆ, రాజ్ఞః=రాజైన రామునియొక్క, సభా=స్నేహితుడు. యేన=ఎవనిచేత, వయమ్= మేము, ప్రస్థాపితాః=పంపబడితిమో.

తా. వీరుడు, వానరనాయకుల రాజు అయిన సుగ్రీవు డను వానరుడు ఆ రామునకు మిత్రుడు. ఆతడే మమ్ములను పంపినాడు. 6

మూ. అగస్త్యచరితామాశాం దక్షిణాం యమరక్షితామ్,
సహైభిర్వానరైర్ముఖ్యైరంగదప్రముఖైర్వయమ్. 7
రావణం సహితాః సర్వే రాక్షసం కామరూపిణమ్,
సీతయా సహ వైదేహ్యా మార్గధ్వమితి చోదితాః. 8

ప్ర. అ. సర్వే=మీరందరు, సహితాః=కూడినవారై, వైదేహ్యా=విదేహరాజపుత్రియైన, సీతయా సహ=సీతతో కూడ, కామరూపిణమ్=స్వేచ్ఛారూపము గల, రాక్షసమ్=రాక్షసుడైన, రావణమ్=రావణుని, మార్గధ్వమ్=వెదకుడు; ఇతి=అని, వయమ్=మేము, అఙ్గదప్రముఖైః=అంగదుడు మొదలైన, ఏభిః=ఈ, ముఖ్యైః=ముఖ్యులైన, వానరైః సహ=వానరులతో కూడ, అగస్త్యచరితామ్=అగ

స్త్యునిచేత సంచరించబడిన, యమరక్షితామ్= యమునిచేత రక్షించబడిన, దక్షిణామ్ ఆశామ్=దక్షిణదిక్కును గూర్చి, చోదితాః=పంపబడితిమి.

తా. అంగదుడు నాయకుడుగా గల ఈ వానరశ్రేష్ఠులతో మమ్ములను పిలిచి ఆ సుగ్రీవుడు "మీరందరు కలిసి స్వేచ్ఛానుసారము రూపములను ధరించు రాక్షసుడైన రావణుని, విదేహరాజు కుమారియైన సీతను, వెదకుడు." అని ఆజ్ఞాపించి, అగస్త్యుని పంచారస్థానమైన, యమునిచే రక్షించబడుచున్న ఈ దక్షిణదిక్కునకు పంపినాడు. 7, 8

మూ. విచిత్య తు వనం పర్వం సముద్రం దక్షిణాం దిశమ్,
వయం బుభుక్షితాః సర్వే వృక్షమూలముపాశ్రితాః. 9

ప్ర. అ. వయమ్=మేము, సర్వే=అందరము, పర్వమ్=సమస్తమైన, వనమ్= వనమును, సముద్రమ్=సముద్రమును, దక్షిణాం దిశమ్=దక్షిణదిక్కును, విచిత్య= అన్వేషించి, బుభుక్షితాః=ఆకలిగొన్నవారమై, వృక్షమూలమ్=వృక్షముయొక్క మూలమును, ఉపాశ్రితాః=ఆశ్రయించినాము.

తా. మే మందరము ఆ అరణ్యము నంతను, సముద్రమునంతను, దక్షిణదిక్కును వెదకి, ఆకలిగొన్నవారమై చెట్టు మొదట చేరితిమి. 9

మూ. వివర్ణవదనాః సర్వే సర్వే ధ్యానపరాయణాః,
నాధిగచ్ఛామహే పారం మగ్నాశ్చిన్తామహార్ణవే. 10

ప్ర. అ. సర్వే=మేమందరము, వివర్ణవదనాః=వివర్ణమైన ముఖములు గలవార మైతిమి. సర్వే=అందరము, ధ్యానపరాయణాః=ధ్యానమునందు లగ్నుల మైతిమి. చిన్తామహార్ణవే= చింత అను మహాసముద్రమునందు, మగ్నాః=మునిగినవారమై, పారమ్=అవతలి ఒడ్డును, నాధిగచ్ఛామహే=పొందజాలకపోతిమి.

తా. మే మందరము వాడిపోయిన ముఖములతో ఆలోచనలో పడి చింత యను మహాసముద్రములో మునిగి గట్టు చేరలేకపోతిమి. 10

మూ. చారయన్తస్తతశ్చక్షుర్దృష్టవన్తో మహద్బిలమ్,
లతాపాదపసమ్పన్నం తిమిరేణ సమావృతమ్. 11

ప్ర. అ. తతః=అటుపిమ్మట, చక్షుః=నేత్రమును, చారయన్తః=ప్రసరిం పచేయుచు, లతాపాదపసమ్పన్నమ్=లతలతోను, వృక్షములతోను కూడిన, తిమి రేణ=చీకటిచేత, సమావృతమ్= కప్పబడిన, మహత్=గొప్పదైన, బిలమ్=బిలమును, దృష్టవన్తః=చూచినాము.

తా. అటుపిమ్మట దృష్టిని ప్రసరింపచేయగా లతలతోను, వృక్షములతోను నిండిన చీకటిచేత కప్పబడిన ఈ మహాబిలము కనబడినది. 11

మూ. అస్మాద్ధంసా జలక్లిన్నాః పక్షైః సలిలరేణుభిః,
కురరాః సారసాశ్చైవ విష్పతన్తి పతత్త్రిణః. 12

ప్ర. అ. అస్మాత్=ఈ బిలమునుండి, సలిలరేణుభిః=ఉదకబిందువులతో కూడిన, పక్షైః= రెక్కలతో, జలక్లిన్నాః=జలములో తడపిన, హంసాః=హంసలు, కురరాః=కుర్రపక్షులు, సారసాశ్చైవ=సారసము లను, పతత్త్రిణః=పక్షులు, నిష్ప తన్తి=బయటకు వచ్చుచున్నవి.

తా. నీటిలో తడిసి జలబిందువులతో కూడిన రెక్కలతో హంసలు, కుర్రములు, సారసపక్షులు ఈ బిలమునుండి బయటకు వచ్చుచుండెను. 12

మూ. సాధ్వత్ర ప్రవిశామేతి మయా తూక్తాః ప్లవఙ్గమాః,
తేషామపి హి సర్వేషామనుమానముపాగతమ్. 13

ప్ర. అ. అత్ర=దీనిలో, సాధు=బాగుగా, ప్రవిశామ=ప్రవేశించెదము, ఇతి= అని, మయా=నాచేత, ప్లవఙ్గమాః=వానరులు, ఉక్తాః=పలుకబడినవారు. తేషామ్=ఆ సర్వేషామపి=అందరికి కూడ, అనుమానమ్=జలమున్న దను ఊహ, ఉపాగతమ్= వచ్చినది.

తా. "ఈ బిలములో ప్రవేశించెదము" అని నేను ఆ వానరులతో పలికితిని. అక్కడ జల ముండవచ్చును అని వారందరికి కూడ ఊహ కలిగెను. 13

మూ. అస్మిన్నిపతితాః సర్వే2ప్యథ కార్యత్వరాన్వితాః,
తతో గాఢం నిపతితా గృహ్య హస్తైః పరస్పరమ్. 14

ప్ర. అ. అథ=అటుపిమ్మట, కార్యత్వరాన్వితాః=కార్యముయొక్క తొందరతో కూడిన, సర్వే2పి=అందరును, అస్మిన్=ఈ కార్యమునందు, నిపతితాః=ఉద్యు క్తులైరి. తతః=అటుపిమ్మట, పరస్పరమ్=పరస్పరము, హస్తైః=హస్తములచేత, గాఢమ్= గట్టిగా, గృహ్య=గ్రహించి, నిపతితాః=బిలములో పడిరి.

తా. కార్యము విషయమున తొందరతో కూడిన వానరు లందరు అట్లు చేయుటకు ఉద్యుక్తులైరి. పిమ్మట పరస్పరము చేతులు గట్టిగా పట్టుకొని గుహలో దుమికిరి. 14

మూ. ఇదం ప్రవిష్టాః సహసా బిలం తిమిరసంవృతమ్,
ఏతన్నః కార్యమేతేన కృత్యేన వయమాగతాః. 15
త్వాం చైవోపగతాః సర్వే పరిద్యూనా బుభుక్షితాః.

ప్ర. అ. తిమిరసంవృతమ్=చీకటిచేత కప్పబడిన, ఇదం బిలమ్=ఈ బిలమును, సహసా= శీఘ్రముగా, ప్రవిష్టాః=ప్రవేశించినాము. ఏతత్=ఇది, నః=మాయొక్క, కార్యమ్=కార్యము. ఏతేన=ఈ, కృత్యేన=కృత్యముచేత, వయమ్=మేము, ఆగతాః=

వచ్చినాము. బుభుక్షితాఃఆకలితో ఉన్నవారమై, పరిద్యూనాఃక్షీణించిన, సర్వేఅందరము, త్వామ్నిన్ను, ఉపగతాశ్చైవచేరితిమి.

తా. చీకటిచేత ఆవరింపబడిన ఈ బిలములోనికి శీఘ్రముగా ప్రవేశించితిమి. ఇదే మా కార్యము. ఈ కార్యముమీదనే మేము వచ్చితిమి. ఆకలిగొని క్షీణించిన వారమై మేమందరము నిన్ను చేరితిమి. 15

మూ. ఆతిథ్యధర్మదత్తాని మూలాని చ ఫలాని చ, 16
అస్మాభిరుపయుక్తాని బుభుక్షాపరిపీడితైఃl

ప్ర. అ. బుభుక్షాపరిపీడితైఃఆకలిచేత పీడించబడిన, అస్మాభిఃమాచేత, ఆతిథ్యధర్మదత్తాని= ఆతిథ్యధర్మానుసారము ఇవ్వబడిన, మూలాని చ=మూలములు, ఫలాని చ=ఫలములు, ఉపయుక్తాని=ఉపయోగించబడినవి.

తా. నీవు ఆతిథ్యధర్మమును అనుసరించి ఇచ్చిన మూలములను, ఫలములను ఆకలితో బాధపడుచున్న మేము భుజించితిమి. 16

మూ. యత్త్వయా రక్షితాఃసర్వే మ్రియమాణా బుభుక్షయా, 17
బ్రూహి ప్రత్యుపకారార్థం కిం తే కుర్వన్తు వానరాఃl

ప్ర. అ. బుభుక్షయాఆకలిచేత, మ్రియమాణాఃమరణించుచున్న, సర్వేఅందరు, యత్ఏ కారణమువలన, త్వయానీచేత, రక్షితాఃరక్షించబడినారో, అందువలన, వానరాఃవానరులు, తేనీకు, ప్రత్యుపకారార్థమ్ప్రత్యుపకారముకొరకు, కిం కుర్వన్తుఏమి చేయుదురు? బ్రూహిచెప్పుము.

తా. నీవు ఆకలిచే మరణించుచున్న మమ్ములనందరిని రక్షించితివి. అందుచే నీకు ప్రత్యుపకారముగా ఏమి చేయవలెనో చెప్పుము. 17

మూ. ఏవముక్తా తు సర్వజ్ఞా వానరైస్తైఃస్వయంప్రభా, 18
ప్రత్యువాచ తతఃసర్వానిదం వానరయూథపాన్l

ప్ర. అ. తైఃవానరైఃఆ వానరులచేత, ఏవమ్ఇట్లు, ఉక్తాపలుకబడిన, సర్వజ్ఞాఅన్నియు తెలిసిన, స్వయంప్రభాస్వయంప్రభ, తతఃఅటుపిమ్మట, సర్వాన్సమస్తమైన, వానరయూథపాన్వానరనాయకులను, ఇదమ్ఈ వాక్యమును, ప్రత్యువాచతిరిగి పలికెను.

తా. వానరుల మాట విని సర్వజ్ఞురాలైన ఆ స్వయంప్రభ వారితో మరల ఇట్లనెను. 18

మూ. సర్వేషాం పరితుష్టాస్మి వానరాణాం తరస్వినామ్, 19
చరన్త్యా మమ ధర్మేణ న కార్యమిహ కేన చిత్l

ప్ర. అ. తరస్వినామ్బలవంతులైన, సర్వేషామ్సమస్తమైన, వానరాణామ్=

వానరులకు, పరితుష్టా=సంతోషించినదానను, అస్మి=అయితిని. ధర్మేణ=ధర్మము చేత, చరన్త్యాః=సంచరించుచున్న, మమ=నాకు, ఇహ=ఇక్కడ, కేనచిత్=దేనిచేతను, కార్యమ్=కార్యము, న=లేదు.

తా. బలవంతులైన మీ అందరి విషయమున సంతోషించుచున్నాను. ధర్మమును ఆచరించుచున్న నాకు కావలసిన దేదియు లేదు. 19

మూ. ఏవముక్తః శుభం వాక్యం తాపస్యా ధర్మసంహితమ్, 20
ఉవాచ హనుమాన్ వాక్యం తామనిన్దితచేష్టితామ్.

ప్ర. అ. తాపస్యా=ఆ తాపసిచేత, ఏవమ్=ఇట్లు, ధర్మసంహితమ్=ధర్మముతో కూడిన, శుభమ్=శుభమైన, వాక్యమ్=వాక్యమును, ఉక్తః=పలుకబడిన, హనుమాన్=హనుమంతుడు, అనిన్దితచేష్టితామ్=నిందింపబడని కార్యములు గల, తామ్=ఆమెను గూర్చి, వాక్యమ్=వాక్యమును, ఉవాచ=పలికెను.

తా. ఆ తాపసి పలికిన ధర్మసమ్మతమైన మాటలు విని హనుమంతుడు ఉత్తమమైన కార్యములు చేయు ఆమెతో ఇట్లు పలికెను. 20

మూ. శరణం త్వాం ప్రపన్నాః స్మః సర్వే వై ధర్మచారిణీమ్, 21
యుః కృతుః సమయోఽస్మాసు సుగ్రీవేణ మహాత్మనా,
స తు కాలో వ్యతిక్రాన్తో బిలే చ పరివర్తతామ్. 22

ప్ర. అ. ధర్మచారిణీమ్=ధర్మమును ఆచరించుచున్న, త్వామ్=నిన్ను, సర్వే= మేమందరము, శరణం ప్రపన్నాః స్మః=శరణు పొందినాము. మహాత్మనా=మహాత్ముడైన, సుగ్రీవేణ=సుగ్రీవునిచేత, అస్మాసు=మాయందు, యుః=ఏ, సమయుః=కాలము, కృతుః=చేయబడినదో, సుః=ఆ, కాలుః=కాలము, బిలే=బిలము నందు, పరివర్తతామ్=తిరుగుచున్న మాకు, వ్యతిక్రాన్తుః=గడచిపోయినది.

తా. ధర్మమును ఆచరించు నిన్ను మేమందరము శరణు జొచ్చినాము. మహాత్ముడైన సుగ్రీవుడు ఇచ్చిన గడువు మేము ఈ బిలములో తిరుగుచుండగా గడచిపోయినది. 21, 22

మూ. సా త్వమస్మాద్బిలాదస్మానుత్తారయితుమర్హసి,
తస్మాత్సుగ్రీవవచనాదతిక్రాన్తాన్గతాయుషః. 23

ప్ర. అ. సా=అట్టి, త్వమ్=నీవు, తస్మాత్=ఆ, సుగ్రీవవచనాత్=సుగ్రీవుని వచనమునుండి, అతిక్రాన్తాన్=దూరమైన, గతాయుషుః=గడచిన ఆయుర్దాయము గల, అస్మాన్=మమ్ములను, అస్మాత్=ఈ, బిలాత్=బిలమునుండి, ఉత్తారయితుమ్=దాటించుటకు, అర్హసి=తగి ఉన్నావు.

తా. సుగ్రీవుడు ఇచ్చిన గడువును దాటి ప్రాణములను విడువవలసిన మమ్ము నీవు ఈ బిలమునుండి దాటించవలెను. 23

మూ. త్రాతుమర్హసి నః సర్వాన్ సుగ్రీవభయశఙ్కితాన్,
మహచ్చ కార్యమస్మాభిః కర్తవ్యం ధర్మచారిణీ. 24
తచ్చాపి న కృతం కార్యమస్మాభిరిహ వాసిభిః.

ప్ర. అ. ధర్మచారిణీ=ఓ! ధర్మమును ఆచరించుదానా! సుగ్రీవ భయశఙ్కితాన్=సుగ్రీవునినుండి రాబోవు అపాయమునకు భయపడుచున్న, నః సర్వాన్=మమ్ముల నందరిని, త్రాతుమ్= రక్షించుటకు, అర్హసి=తగిఉన్నావు. అస్మాభిః=మాచేత, మహత్=గొప్పదైన, కార్యం చ=కార్యము కూడ, కర్తవ్యమ్=చేయ దగి ఉన్నది. ఇహ=ఇక్కడ, వాసిభిః= నివసించుచున్న, అస్మాభిః=మాచేత, తత్=ఆ, కార్యం చాపి=కార్యము కూడ, న కృతమ్=చేయబడలేదు.

తా. ధర్మాత్ములాలవై నీవు సుగ్రీవునివలన రాబోవు అపాయమునకు భయపడుచున్న మమ్ములను రక్షింపవలెను. మేము గొప్ప కార్య మొకటి చేయవలసి ఉన్నది. ఇక్కడనే ఉండిపోవుటచే మేము ఆ కార్యమును చేయజాలకపోతిమి.24

మూ. ఏవముక్తా హనుమతా తాపసీ వాక్యమబ్రవీత్. 25
జీవతా దుష్కరం మన్యే ప్రవిష్టేన నివర్తితుమ్.

ప్ర. అ. హనుమతా=హనుమంతునిచేత, ఏవమ్=ఇట్లు, ఉక్తా= పలుకబడిన, తాపసీ=తాపసి, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను. ప్రవిష్టేన=ప్రవేశించిన వానిచేత, జీవతా=జీవించియుండగా, నివర్తితుమ్= తిరిగి వెళ్లుటకు, దుష్కరమ్=చేయశక్యము గానిది అని, మన్యే=తలచెదను.

తా. హనుమంతుని మాటలు విని ఆ తాపసి ఇట్లు పలికెను. ఈ బిలములో ప్రవేశించినవాడు మరల ప్రాణములతో బయటకు వెళ్లజాలడు. 25

మూ. తపసః సుప్రభావేణ నియమోపార్జితేన చ, 26
సర్వానేవ బిలాదస్మాత్తారయిష్యామి వానరాన్.

ప్ర. అ నియమోపార్జితేన=నియమముచేత సంపాదించబడిన, తపసః= తపస్సుయొక్క, సుప్రభావేణ=మంచి ప్రభావముచేత, సర్వానేవ=సమస్తమైన, వానరాన్=వానరులను, అస్మాత్=ఈ, బిలాత్=బిలమునుండి, తారయిష్యామి= దాటించెదను.

తా. నియమములచే సంపాదించిన తపఃప్రభావముచేత వానరుల నందరిని ఈ బిలము నుండి దాటించెదను. 26

మూ. నిమీలయత చక్షూంషి సర్వే వానరపుఙ్గవాః, 27
న హి నిష్క్రమితుం శక్యమనిమీలితలోచనైః.

ప్ర.అ. సర్వే=సమస్తమైన, వానరపుఙ్గవాః=వానరశ్రేష్ఠులైన మీరు, చక్షూంషి=నేత్రములను, నిమీలయత=మూసుకొనండి. అనిమీలితలోచనైః= మూసుకొనబడని నేత్రములు కలవారిచేత, నిష్క్రమితుమ్=బయటకు వెళ్లుటకు, న శక్యం హి=శక్యము గాదు కదా!

తా. ఓ! వానరశ్రేష్ఠులారా! మీరందరు కళ్లు మూసుకొనుడు. కళ్లు మూసుకొననిచో బయటకు వెళ్లుటకు శక్యము గాదు. 27

మూ. తతో నిమీలితాః సర్వే సుకుమారాఙ్గులైః కరైః, 28
సహసా పిదధుర్దృష్టిం హృష్టా గమనకాఙ్క్షయా.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, గమనకాఙ్క్షయా=వెళ్లుటయందు కోరికచేత, హృష్టాః=సంతోషించిన, సర్వే=వానరు లందరు, నిమీలితాః=కళ్లు మూసుకొన్నవారై, సహసా=వెంటనే, సుకుమారాఙ్గులైః=సుకుమారములైన వ్రేళ్లు గల, కరైః=హస్తములతో, దృష్టిమ్=దృష్టిని, పిదధుః= కప్పుకొనిరి.

తా. పిమ్మట, వెళ్లవలె ననుకోరికతో ఆ వానరు లందరు సంతోషించుచు, కండ్లు మూసుకొని సుకుమారమైన వేళ్లు గల చేతులతో వెంటనే కళ్లు కప్పుకొనిరి.

మూ. వానరాస్తు మహాత్మానో హస్తరుద్ధముఖాస్తదా, 29
నిమేషాన్తరమాత్రేణ బిలాదుత్తారితాస్తయా.

ప్ర. అ తదా=అపుడు, హస్తరుద్ధముఖాః=చేతులతో కప్పబడిన ముఖములు గల, మహాత్మానః=మహాత్ములైన, వానరాః=వానరులు, తయా= ఆమెచేత, నిమేషాన్తరమాత్రేణ=కనురెప్పపాటు కాలములో, బిలాత్= బిలమునుండి, ఉత్తారితాః= దాటింపబడిరి.

తా. అపుడు హస్తములతో ముఖములను కప్పుకొని ఉన్న మహాత్ములైన ఆ వానరులను ఆమె రెప్పపాటు కాలములో ఆ బిలమునుండి బయటకు తీసుకొని వచ్చెను. 29

మూ. ఉవాచ సర్వాంస్తాంస్తత్ర తాపసీ ధర్మచారిణీ, 30
నిఃసృతాన్విషమాత్తస్మాత్సమాశ్వాస్యేదమబ్రవీత్.

ప్ర. అ ధర్మచారిణీ=ధర్మమును ఆచరించు, తాపసీ=ఆ తాపసి, తత్ర= అక్కడ, తాన్ సర్వాన్=వారి నందరిని గూర్చి, ఉవాచ=పలికెను. విషమాత్= భయంకరమైన, తస్మాత్=ఆ బిలమునుండి, నిఃసృతాన్=బయటకు వచ్చిన వారిని, సమాశ్వాస్య=ఓదార్చి, ఇదమ్=ఈ వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. ధర్మాత్ములలాలైన ఆ తాపసి భయంకరమైన ఆ బిలమునుండి బయటకు వచ్చిన ఆ వానరులకు అందరికి ధైర్యము చెప్పుచు ఇట్లు పలికెను.30

మూ. ఏష విన్ధ్యో గిరిః శ్రీమాన్నానాద్రుమలతాయుతః, 31
ఏష ప్రస్రవణః శైలః సాగరోఽయం మహోదధిః,
స్వస్తి వోఽస్తు గమిష్యామి భవనం వానరర్షభాః, 32
ఇత్యుక్త్వా తద్బిలం శ్రీమత్ప్రావివేశ స్వయంప్రభా.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కిన్ధాకాణ్డే
ద్విపఞ్చాశః సర్గః.

ప్ర. అ ఏషః=ఇది, శ్రీమాన్=శోభాయుక్తము, నానాద్రుమలతాయుతః= అనేకవిధములైన వృక్షములతోను, లతలతోను కూడిన, విన్ధ్యః గిరిః=వింధ్య పర్వతము. ఏషః=ఇది, ప్రస్రవణః=ప్రస్రవణ మను, శైలః=పర్వతము. అయమ్= ఈ, సాగరః=సాగరము, మహోదధిః=దక్షిణమహాసముద్రము. వానరర్షభాః=వాన రశ్రేష్ఠులారా! వః=మీకు, స్వస్తి=క్షేమము, అస్తు=అగుగాక! భవనమ్=నా భవనమును గూర్చి, గమిష్యామి= వెళ్లగలను. ఇతి=ఇట్లు, ఉక్త్వా=పలికి, స్వయం ప్రభా=స్వయంప్రభ, శ్రీమత్=శోభాయుక్తమైన, తత్ బిలమ్=ఆ బిలమును, ప్రవివేశ= ప్రవేశించెను.

తా. "ఇది అనేకవిధములైన వృక్షములతోను, లతలతోను నిండిన శోభాయుక్తమైన వింధ్యపర్వతము. ఇది ప్రస్రవణపర్వతము. ఇది మహాసముద్రము. ఓ! వానరశ్రేష్ఠులారా! మీకు క్షేమ మగుగాక! నేను నా స్థానమునకు వెళ్లెదను" అని పలికి స్వయంప్రభ శోభాయుక్తమైన ఆ బిలములో ప్రవేశించెను. 31,32

"బాలానందిని" యను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో
ఏబది రెండవ సర్గ సమాప్తము.

అథ త్రిపఞ్చాశః సర్గః

[సుగ్రీవు డిచ్చిన గడువు పూర్తి యైనను తాము కార్యము సాధించలేకపోవుటచే సుగ్రీవునకు భయపడుచు అంగదుడు మొదలైన వానరులు ప్రాయోపవేశము చేసి ప్రాణములను విడచుటకు నిశ్చయించుకొనుట]

మూ. తతస్తే దదృశుర్ఘోరం సాగరం వరుణాలయమ్,
అపారమభిగర్జన్తం ఘోరైరూర్మిభిరాకులమ్. 1

ప్ర. అ. తతః=అటుపిమ్మట, తే=వారు, ఘోరమ్=భయంకరము, వరుణాలయమ్=వరుణుని స్థానము, అపారమ్=అవతలి ఒడ్డు లేనిది, అభిగర్జన్తమ్=గర్జించుచున్నది, ఘోరైః=భయంకరములైన, ఊర్మిభిః= తరంగములచేత, ఆకులమ్=వ్యాకులము అయిన, సాగరమ్=సముద్రమును, దదృశుః=చూచిరి.

తా. పిమ్మట ఆ వానరులు వరుణుని నివాసమైన భయంకరమైన సముద్రమును చూచిరి. అపారమైన ఆ సముద్రము భయంకరములైన తరంగములతో వ్యాకులమై గర్జించుచుండెను. 1

మూ. మయస్య మాయావిహితం గిరిదుర్గం విచిన్వతామ్,
తేషాం మాసో వ్యతిక్రాన్తో యో రాజ్ఞా సమయః కృతః. 2

ప్ర. అ. తేషామ్=ఆ వానరులు, మయస్య=మయునియొక్క, మాయావిహితమ్=మాయచేత నిర్మింపబడిన, గిరిదుర్గమ్=పర్వతదుర్గమును, విచిన్వతామ్=వెదకుచుండగా, యః=ఏది, రాజ్ఞా=రాజుచేత, సమయః=సమయముగా, కృతః=నిశ్చయింపబడినదో, మాసః=ఆ మాసము, వ్యతిక్రాన్తః=గడచినది.

తా. మయుడు మాయచే నిర్మించిన ఆ పర్వతదుర్గమును వెదకుచుండగానే ఆ వానరులకు సుగ్రీవుడు నిర్ణయించిన మాసము గడువు దాటిపోయెను. 2

మూ. విన్ధ్యస్య తు గిరేః పాదే సమ్పుష్పితపాదపే,
ఉపవిశ్య మహాత్మానశ్చిన్తామాపేదిరే తదా. 3

ప్ర. అ. తదా=అపుడు, మహాత్మానః=మహాత్ములైన వానరులు, సమ్పుష్పితపాదపే=పుష్పించిన వృక్షములు గల, విన్ధ్యస్య గిరేః=వింధ్యపర్వతముయొక్క, పాదే=క్రింది ప్రాంతమునందు, ఉపవిశ్య=కూర్చొని, చిన్తామ్=చింతను, ఆపేదిరే=పొందిరి.

తా. అపుడు మహాత్ములైన వానరులు, పుష్పించిన వృక్షములతో నిండిన

వింధ్యపర్వత ప్రాంతభూమియందు కూర్చుండి చింతను పొందిరి. 3

మూ. తతః పుష్పాతిభారాగ్రాన్ లతాశతసమావృతాన్,
ద్రుమాన్వాసన్తికాన్ దృష్ట్వా బభూవుర్భయశఙ్కితాః. 4

ప్ర. అ. తతః=అటుపిమ్మట, పుష్పాతిభారాగ్రాన్=పుష్పములచేత చాల బరువెక్కిన, లతాశతసమావృతాన్=వందలకొలది లతలచేత కప్పబడిన, వాసన్తికాన్= వసంతఋతువుకు సంబంధించిన, ద్రుమాన్=వృక్షములను, దృష్ట్వా=చూచి, భయశఙ్కితాః=భయముచేత శంకితులు, బభూవుః=అయిరి.

తా. పిమ్మట ఆ వానరులు, పుష్పభారములతో నిండిన అగ్రభాగములు గల అనేకలతలచేత కప్పబడిన వసంతఋతువునందు పుష్పించిన వృక్షములను చూచి భయముచే శంకితులైరి. 4

మూ. తే వసన్త మనుప్రాప్తం ప్రతివేద్య పరస్పరమ్,
నష్టసన్దేశకాలార్థా నిపేతుర్ధరణీతలే. 5

ప్ర. అ. తే=వారు, వసన్తమ్=వసంతఋతువును, అనుప్రాప్తమ్=వచ్చిన దానినిగా, పరస్పరమ్=పరస్పరము, ప్రతివేద్య=తెలుపుకొని, నష్టసన్దేశకాలార్థాః=నశించిన సందేశకాల మను ప్రయోజనము కలవారై, ధరణీతలే= భూమిమీద, నిపేతుః=పడిరి.

తా. ఆ వానరులు వసంతఋతువు వచ్చిన దని, ఒకరితో ఒకరు చెప్పుకొనుచు, సందేశకాలము అను ప్రయోజనము నష్ట మగుటచే దుఃఖించుచు నేలపై బడిరి. 5

మూ. తతస్తాన్ కపివృద్ధాంశ్చ శిష్టాంశ్చైవ వనౌకసః,
వాచా మధురయా భాష్య యథావదనుమాన్య చ, 6
స తు సింహవృషస్కన్ధః పీనాయతభుజః కపిః,
యువరాజో మహాప్రాజ్ఞ అఙ్గదో వాక్యమబ్రవీత్. 7

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సింహవృషస్కన్ధః=సింహవృషభముల వంటి మూపు గల, పీనాయతభుజః=బలిసిన పొడవైన భుజములు గల, యువరాజః=యువరాజు, మహాప్రాజ్ఞః=గొప్ప బుద్ధి గలవాడు అయిన, కపిః=వానరుడైన, అంగదః=అంగదుడు, తాన్=ఆ, కపివృద్ధాంశ్చ=వృద్ధులైన వానరులను, శిష్టాన్=ఇతరులైన, వనౌకసశ్చైవ=వానరులను, మధురయా=మధురమైన, వాచా=వాక్కుచేత, ఆభాష్య=పలకరించి, యథావత్=తగు విధముగా, అనుమాన్య చ=గౌరవించి, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. పిమ్మట సింహవృషభముల వంటి మూపు, బలిసిన పొడవైన భుజములు గల యువరాజు, మహాబుద్ధిమంతుడు అయిన అంగదుడు వృద్ధులైన వానరులను, ఇతరులైన వానరులను, మధురమైన మాటలతో పలుకరించుచు

తగు విధముగా సత్కరించి ఇట్లు పలికెను. 6,7

మూ. శాసనాత్కపిరాజస్య వయం సర్వే వినిర్గతాః,
మాసః పూర్ణో బిలస్థానాం హరయః కిం న బుద్ధ్యత. 8

ప్ర.అ. హరయః=ఓ! వానరులారా! వయం సర్వే=మన మందరము, కపిరాజస్య=సుగ్రీవునియొక్క, శాసనాత్=ఆజ్ఞవలన, వినిర్గతాః= బయలుదేరితిమి. బిలస్థానామ్=బిలములో ఉన్న మనకు, మాసః=మాసము, పూర్ణః=నిండినది. కిమ్=ఎందువలన, న బుద్ధ్యత=తెలుసుకొనరు?

తా. ఓ! వానరులారా! మన మందరము సుగ్రీవుని ఆజ్ఞచేత బయలుదేరినాము. మనము బిలములో ఉండగానే మాసము గడచిపోయినది. మీకు తెలియుటలేదా! 8

మూ. వయమాశ్వయుజే మాసి కాలసఙ్ఖ్యావ్యవస్థితాః,
ప్రస్థితాః సోఽపి చాతీతః కిమతః కార్యముత్తరమ్. 9

ప్ర.అ. వయమ్=మనము, కాలసఙ్ఖ్యావ్యవస్థితాః=కాలసంఖ్యచేత నియమింపబడినవారమై, ఆశ్వయుజే మాసి=ఆశ్వయుజమాసమునందు, ప్రస్థితాః= బయలుదేరితిమి. సోఽపి=ఆ కాలము కూడ, అతీతః=గడచిపోయినది. అతః=ఆ కారణమువలన, ఉత్తరం కార్యమ్=తరువాత చేయదగిన కార్యము, కిమ్=ఏమి?

తా. మనము కాలసంఖ్యానియమమును అనుసరించి ఆశ్వయుజ మాసములో బయలుదేరితిమి. ఆ కాలము గడచిపోయినది. ఇటుపైన మనము ఏమి చేయవలెను? 9

మూ. భవన్తః ప్రత్యయం ప్రాప్తాః నీతిమార్గవిశారదాః,
హితేష్వభిరతా భర్తుర్నిసృష్టాః సర్వకర్మసు. 10

ప్ర.అ. భవన్తః=మీరు, ప్రత్యయమ్=విశ్వాసమును, ప్రాప్తాః= పొందినవారు. నీతిమార్గవిశారదాః=నీతిమార్గమునందు నేర్పు గలవారు. భర్తుః= ప్రభువుయొక్క, హితేషు=హితములయందు, అభిరతాః=ఆసక్తి కలవారు. సర్వకర్మసు=అన్ని పనులయందు, నిసృష్టాః=సఫలత్వమును పొందినవారు.

తా. మీరందరు ప్రభువు విశ్వాసమునకు పాత్రులు. నీతిమార్గమునందు సమర్థులు. ప్రభువు హితమునందు ఆసక్తి కలవారు. అన్ని కార్యములయందు ఫలమును సాధించినవారు. 10

మూ. కర్మస్వప్రతిమాః సర్వే దిక్షు విశ్రుతపౌరుషాః,
మాం పురస్కృత్య నిర్యాతాః పిఙ్గాక్షప్రతిచోదితాః. 11

ప్ర. అ. సర్వే=మీరందరు, కర్మసు=కర్మలయందు, అప్రతిమాః=సాటి

లేనివారు. దిక్షు=దిక్కులయందు, విశ్రుతపౌరుషాః=ప్రసిద్ధమైన పౌరుషము కలవారు, సుగ్రీవప్రతిచోదితాః=సుగ్రీవునిచేత ప్రేరేపింపబడినవారై, మామ్=నన్ను, పురస్కృత్య=ఎదుట ఉంచుకొని, నిర్యాతాః=బయలుదేరినారు.

తా. మీరందరు పనులలో సాటిలేనివారు. మీ పౌరుషము అన్ని దిక్కులయందు ప్రసిద్ధమైనది. సుగ్రీవుడు ఆజ్ఞాపించగా నన్ను నాయకునిగా చేసుకొని బయలుదేరినారు. 11

మూ. ఇదానీమకృతార్థానాం మర్తవ్యం నాత్ర సంశయః,
హరిరాజస్య సన్దేశమకృత్వా కః సుఖీ భవేత్. 12

ప్ర. అ. ఇదానీమ్=ఇపుడు, అకృతార్థానామ్=చేయబడిన కార్యము గలవారము కాని మనకు, మర్తవ్యమ్=మరణింపవలసి యున్నది. అత్ర=ఈ విషయమున, సంశయః=సంశయము, న=లేదు. హరిరాజస్య= సుగ్రీవునియొక్క, సన్దేశమ్=ఆజ్ఞను, అకృత్వా=చేయకుండగా, కః= ఎవడు, సుఖీ=సుఖవంతుడై, భవేత్=ఉండును?

తా. ఇపుడు కార్యము పూర్తిచేయజాలని మన మందరము మరణించవలసి యుండును; సందేహము లేదు. సుగ్రీవుని ఆజ్ఞ నిర్వర్తించనివాడు, ఎవడు సుఖముగా ఉండగలడు? 12

మూ. అస్మిన్నతీతే కాలే తు సుగ్రీవేణ కృతే స్వయమ్,
ప్రాయోపవేశనం యుక్తం సర్వేషాం చ వనౌకసామ్. 13

ప్ర. అ. సుగ్రీవేణ=సుగ్రీవునిచేత, కృతే=నిర్ణయించబడిన, అస్మిన్ కాలే=ఈ కాలము, అతీతే=గడచిపోయినదగుచుండగా, సర్వేషామ్= సమస్తమైన, వనౌకసామ్=వానరులకు, స్వయమ్=స్వయముగా, ప్రాయోపవేశనమ్=ప్రాయోపవేశము, యుక్తమ్=తగినది.

తా. సుగ్రీవుడు నిర్ణయించిన ఈ కాలము గడచిపోయినది గాన మన మందరము స్వయముగానే ప్రాయోపవేశము చేయుట మంచిది. 13

మూ. తీక్ష్ణః ప్రకృత్యా సుగ్రీవః స్వామిభావే వ్యవస్థితః,
న క్షమిష్యతి నః సర్వానపరాధకృతో గతాన్. 14

ప్ర. అ. సుగ్రీవః=సుగ్రీవుడు, ప్రకృత్యా=స్వభావముచేత, తీక్ష్ణః= తీక్ష్ణమైనవాడు, స్వామిభావే=రాజత్వమునందు, వ్యవస్థితః=ఉన్నవాడు. గతాన్=తిరిగి వెళ్లిన, అపరాధకృతః=అపరాధము చేసిన, నః=మనలను, సర్వాన్=అందరిని, న క్షమిష్యతి=క్షమించడు.

తా. సుగ్రీవుడు సహజముగా తీక్ష్ణస్వభావము గలవాడు. రాజుగా కూడ ఉన్నాడు. తిరిగి వెళ్లిన, అపరాధము చేసిన మనలను క్షమించడు. 14

మూ. అప్రవృత్తౌ చ సీతాయాః పాపమేవ కరిష్యతి,
తస్మాత్క్షమమిహాద్యైవ గన్తుం ప్రాయోపవేశనమ్. 15
త్యక్త్వా పుత్రాంశ్చ దారాంశ్చ ధనాని చ గృహాణి చ.

ప్ర. అ. సీతాయాః=సీతయొక్క, అప్రవృత్తౌ=వార్త తెలియని దగు చుండగా, పాపమేవ=పాపమునే, కరిష్యతి=చేయగలడు. తస్మాత్=అందువలన, పుత్రాంశ్చ=పుత్రులను, దారాంశ్చ=భార్యలను, ధనాని చ=ధనములను, గృహాణి చ=గృహములను, త్యక్త్వా=విడిచి, ఇహ=ఇక్కడ, అద్యైవ= ఇపుడే, ప్రాయోపవేశనమ్=ప్రాయోపవేశనమును, గన్తుమ్=పొందుటకు, క్షమమ్=తగినది.

తా. సీత వార్త తెలియకనే మనము పోయినచో అతడు మనలను చంపగలడు. అందువలన మనము పుత్రులను, భార్యలను, ధనములను, గృహములను విడచి ఇపుడే ఇక్కడ, ప్రాయోపవేశము చేయుట మంచిది. 15

మూ. ధ్రువం నో హింసతే రాజా సర్వాన్ప్రతిగతానితః, 16
వధేనాప్రతిరూపేణ శ్రేయాన్మృత్యురిహైవ నః.

ప్ర. అ. రాజా=రాజు, ఇతః=ఇక్కడినుండి, ప్రతిగతాన్=తిరిగి వెళ్ళిన, నః=మనలను, సర్వాన్=అందరిని, అప్రతిరూపేణ=సాటి లేని, వధేన= వధచేత, ధ్రువమ్=నిశ్చయముగా, హింసతే=హింసించును. నః=మనకు, ఇహైవ=ఇక్కడనే, మృత్యుః=మృత్యువు, శ్రేయాన్=శ్రేయస్కరమైనది.

తా. మన మిక్కడి నుండి తిరిగి వెళ్ళిన పిమ్మట సుగ్రీవుడు మనలను అందరిని తప్పక చిత్రవధ చేసి హింసించును. అందుచేత మనకు ఇక్కడనే మరణము శ్రేయస్కరము. 16

మూ. న చాహం యౌవరాజ్యేన సుగ్రీవేణాభిషేచితః, 17
నరేన్ద్రేణాభిషిక్తోఽస్మి రామేణాక్లిష్టకర్మణా.

ప్ర. అ. అహమ్=నేను, సుగ్రీవేణ=సుగ్రీవునిచేత, యౌవరాజ్యేన= యౌవరాజ్యముచే, న అభిషేచితః=అభిషేకింపబడలేదు. అక్లిష్టకర్మణా= శ్రమ పడకుండగా పనులు చేయు, నరేన్ద్రేణ=మహారాజైన, రామేణ=రామునిచేత, అభిషిక్తః=అభిషేకింపబడినవాడను, అస్మి=అయి ఉన్నాను.

తా. నన్ను సుగ్రీవుడు యౌవరాజ్యములో అభిషిక్తుని చేయలేదు. శ్రమపడకుండగా పనులు చేయువాడు, మహారాజు అయిన రాముడు నాకు అభిషేకము చేసినాడు. 17

మూ. స పూర్వం బద్ధవైరో మాం రాజా దృష్ట్వా వ్యతిక్రమమ్. 18
ఘాతయిష్యతి దణ్డేన తీక్ష్ణేన కృతనిశ్చయః,

ప్ర. అ. పూర్వమ్=పూర్వము, బద్ధవైరః=కట్టబడిన, వైరము గల, సః రాజా=ఆ సుగ్రీవుడు, వ్యతిక్రమమ్=పొరబాటును, దృష్ట్వా=చూచి, కృతనిశ్చయః=చేయబడిన నిశ్చయము గలవాడై, మామ్=నన్ను, తీక్ష్ణేన= తీక్ష్ణమైన, దణ్డేన=దండముచేత, ఘాతయిష్యతి=చంపించగలడు.

తా. పూర్వమునుండి నాపై వైరబుద్ధి గల ఆ సుగ్రీవుడు ఈ పొరబాటును చూచి దృఢముగా నిశ్చయము చేసుకొని తీక్ష్ణమైన దండము విధించి నన్ను చంపించగలడు. 18

మూ. కిం మే సుహృద్భిర్వ్యసనం పశ్యద్భిర్జీవితాన్తరే, 19
ఇహైవ ప్రాయమాపిష్యే పుణ్యే సాగరరోధసి.

ప్ర. అ. జీవితాన్తరే=జీవితమధ్యమునందు, మే వ్యసనమ్=నా వ్యసనమును, పశ్యద్భిః=చూచుచున్న, సుహృద్భిః=స్నేహితులచేత, కిమ్=ఏమి ప్రయోజనము. ఇహైవ=ఇక్కడనే, పుణ్యే=పవిత్రమైన, సాగరరోధసి= సముద్రతీరమునందు, ప్రాయమ్ ఆపిష్యే=ప్రాయోపవేశము చేసెదను.

తా. నాకు జీవితమధ్యమునందే వచ్చిన వ్యసనమును నా స్నేహితులు చూచుట ఎందుకు? ఇక్కడనే పవిత్రమైన ఈ సముద్రతీరమునందు ప్రాయోపవేశము చేసెదను. 19

మూ. ఏతచ్ఛ్రుత్వా కుమారేణ యువరాజేన భాషితమ్, 20
సర్వే తే వానరశ్రేష్ఠాః కరుణం వాక్యమబ్రువన్.

ప్ర. అ. యువరాజేన=యువరాజైన, కుమారేణ=అంగదునిచేత, భాషితమ్=పలుకబడిన, ఏతత్=ఈ వాక్యమును, శ్రుత్వా=విని, సర్వే= సమస్తమైన, తే=ఆ, వానరశ్రేష్ఠాః=వానరశ్రేష్ఠులు, కరుణమ్=దీనమైన, వాక్యమ్=వాక్యమును, అబ్రువన్=పలికిరి.

తా. యువరాజైన అంగదుని మాటలు విని ఆ వానరశ్రేష్ఠ లందరు దీనముగా ఇట్లు పలికిరి. 20

మూ. తీక్ష్ణః ప్రకృత్యా సుగ్రీవః ప్రియారక్తశ్చ రాఘవః, 21
సమీక్ష్యాకృతకార్యాంస్తు తస్మింశ్చ సమయే గతే,
అదృష్టాయాం చ వైదేహ్యాం దృష్ట్వా చైవ సమాగతాన్, 22
రాఘవప్రియకామాయ ఘాతయిష్యత్యసంశయమ్.

ప్ర. అ.సుగ్రీవః=సుగ్రీవుడు, ప్రకృత్యా=స్వభావముచేత, తీక్ష్ణః= తీక్ష్ణమైనవాడు, రాఘవశ్చ=రాముడు, ప్రియారక్తః=ప్రియురాలియం దాసక్తి కలవాడు. వైదేహ్యామ్=సీత, అదృష్టాయామ్=చూడబడనిదగుచుండగా, తస్మిన్=ఆ, సమయే=కాలము, గతే=గడచిపోయిన దగుచుండగా, సమాగతాన్=వచ్చిన, అకృతకార్యాన్= చేయబడని కార్యము

గల మనలను, సమీక్ష్య= చూచి, దృష్ట్వా=ఆలోచించి, రాఘవప్రియకామాయ=రాము నకు ప్రియమును చేయు కోరికకొరకు(చేత) అసంశయమ్=నిస్సంశయముగా, ప్రాతయిష్యతి= చంపించగలడు.

తా. సుగ్రీవుడు స్వభావముచేత, తీక్ష్ణమైనవాడు. రాముడు భార్యను పొందవలెనని కోరికతో ఉన్నవాడు. మనము సీతను చూడకుండగా కార్యమును పూర్తిచేయక గడువు దాటిన పిమ్మట తిరిగి వెళ్లగా చూచి ఆ సుగ్రీవుడు రామునకు ప్రియము చేయవలయు ననే కోరికతో మనలను తప్పక చంపించును.

మూ. న క్షమం చాపరాద్ధానాం గమనం స్వామిపార్శ్వతః, 23
ప్రధానభూతాశ్చ వయం సుగ్రీవస్య సమాగతాః.

ప్ర. అ. అపరాద్ధానామ్=అపరాధము చేసిన మనకు, స్వామిపార్శ్వతః= ప్రభువు దగ్గరకు, గమనమ్=వెళ్లుట, న క్షమమ్=తగినది కాదు. సుగ్రీవస్య=సుగ్రీవునకు, ప్రధానభూతాః=ప్రధానులమైన, వయమ్= మనము, సమాగతాః=వచ్చినాము.

తా. మనము అపరాధము చేసిన పిమ్మట ప్రభువు దగ్గరకు వెళ్లుట మంచిది కాదు. సుగ్రీవుడు ప్రధానులమైన మనలను అందరిని చేర్చి ఇక్కడికి పంపినాడు. 23

మూ. ఇహైవ సీతామన్విష్య ప్రవృత్తిముపలభ్య వా, 24
వో చేద్గచ్ఛామ తం వీరం గమిష్యామో యమక్షయమ్.

ప్ర. అ. ఇహైవ=ఇక్కడనే, సీతామ్=సీతను, అన్విష్య=వెదకి, ప్రవృత్తిమ్=వృత్తాంతమును, ఉపలభ్య వా=పొంది, తం వీరమ్=వీరుడైన ఆ సుగ్రీవుని గూర్చి, నో గచ్ఛామ చేత్=వెళ్లకపోయినచో, యమక్షయమ్= యమలోకమును గూర్చి, గమిష్యామః=వెళ్లగలము.

తా. సీతను ఇక్కడనే వెదకి లేదా ఆమె వృత్తాంతమును తెలుసుకొని ఆ సుగ్రీవునివద్దకు వెళ్లకపోయినచో మనము యమలోకమునకు వెళ్లెదము. 24

మూ. ప్లవఙ్గమానాం తు భయార్దితానాం
శ్రుత్వా వచస్తార ఇదం బభాషే,
అలం విషాదేన బిలం ప్రవిశ్య
వసామ సర్వే యది రోచతే వః. 25

ప్ర. అ. తారః=తారుడు, భయార్దితానామ్=భయముచేత పీడింపబడిన, ప్లవఙ్గమానామ్=వానరులయొక్క, వచః=వాక్యమును, శ్రుత్వా=విని, ఇదమ్=ఈ మాటను, బభాషే=పలికెను. విషాదేన=దుఃఖముచేత, అలమ్=చాలును. వః=మీకు, రోచతే యది=ఇష్టమైనట్లైతే, సర్వే= మన మందరము, బిలమ్=బిలమును, ప్రవిశ్య=ప్రవేశించి, వసామ= నివసించెదము.

తా. భయపీడితులైన ఆ వానరుల మాటలు విని తారుడు ఇట్లు పలికెను. మీ రెవ్వరు దుఃఖించవద్దు. మీరు అంగీకరించినచో మన మందరము ఈ బిలములో ప్రవేశించి అక్కడ నివసించెదము. 25

మూ. ఇదం హి మాయావిహితం సుదుర్గమం
ప్రభూతపుష్పోదకభోజ్యపేయమ్,
ఇహాస్తి వో నైవ భయం పురన్దరా
న్న రాఘవాద్వానరరాజతో2పి వా. 26

ప్ర. అ. మాయావిహితమ్=మాయచేత నిర్మించబడిన, ప్రభూతపుష్పోదక భోజ్యపేయమ్=అధికమైన పుష్పములు, ఉదకము, భోజ్యములు, పానీయములు గల, ఇదమ్=ఈ బిలము, సుదుర్గమం హి=ప్రవేశించుటకు చాల కష్టమైనది కదా! ఇహ=ఇక్కడ, నః=మనకు, పురన్దరాత్=దేవేంద్రునివలన, భయమ్= భయము, నైవ=లేదు. రాఘవాత్=రాముని వలన గాని, వానరరాజతో2పి వా=సుగ్రీవుని వలన గాని, న=భయము లేదు.

తా. మాయచేత నిర్మించబడినది, అధికమైన పుష్పములు, ఉదకము, భోజ్యములు, పానీయములు కలది, అయిన ఈ బిలము ప్రవేశించుటకు చాల కష్ట మైనది. ఇక్కడ నున్నచో మనకు దేవేంద్రునివల్ల కూడ భయ ముండదు. రాముని వలన గాని, సుగ్రీవుని వలన గాని ఏ మాత్రము భయము ఉండదు. 26

మూ. శ్రుత్వాఙ్గదస్యాపి వచోఽనుకూల
మూచుశ్చ సర్వే హరయః ప్రతీతాః,
యథా వ హన్యేమ తథా విధాన
మపక్తమద్యైవ విధీయతాం నః. 27

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కిన్ధాకాణ్డే
త్రిపఞ్చాశః సర్గః.

ప్ర. అ. అఙ్గదస్య=అంగదునియొక్క, వచః=వచనమును, శ్రుత్వా= విని, సర్వే=సమస్తమైన, హరయః=వానరులు, ప్రతీతాః=విశ్వాసము కలవారై, అనుకూలమ్=అనుకూలముగా, ఊచుః=పలికిరి. యథా=ఎట్లు, న హన్యేమ=చంప బడమో, తథా=అట్లు, నః=మనకు, అద్యైవ= ఇప్పుడే, విధానమ్=ఉపాయము, అపక్తమ్=ఆలస్యము లేకుండగా, విధీయతామ్=చేయబడుగాక!

తా. అంగదుని మాటలు విని ఆ వానరు లందరు విశ్వాసము గలవారై ఆతని కనుకూలముగా ఇట్లు పలికిరి. "మనము చంపబడకుండు నట్లు ఏదైన ఉపాయము ఇపుడే ఆలస్యము లేకుండగా చూడవలెను." 27

"బాలానందిని" యను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో ఏబదిమూడవ సర్గ సమాప్తము.

అథ చతుఃపఞ్చాశః సర్గః

[హనుమంతుడు వానరులను భేదోపాయముచేత తన వైపు తిప్పుకొని తనతో రావలసినదిగా అంగదునికి బోధించుట]

మూ. తథా బ్రువతి తారే తు తారాధిపతివర్చసి,
అథ మేనే హృతం రాజ్యం హనూమానఙ్గదేన తత్. 1

ప్ర. అ. తారాధిపతివర్చసి=చంద్రుని వంటి కాంతి గల, తారే=తారుడు, తథా=అట్లు, బ్రువతి=పలుకుచుండగా, అథ=అటుపిమ్మట, హనూమాన్=హనుమంతుడు, అఙ్గదేన=అంగదునిచేత, తత్=ఆ, రాజ్యమ్=రాజ్యమును, హృతమ్=హరింపబడినదానినిగా, మేనే=తలచెను.

తా. చంద్రుని వంటి కాంతి గల తారుడు అట్లు పలుకుచుండగా హనుమంతుడు ఈ కపిరాజ్యమును అంగదుడు హరింపనున్నాడు అని తలచెను.1

మూ. బుద్ధ్యా హ్యష్టాఙ్గయా యుక్తం చతుర్బలసమన్వితమ్,
చతుర్దశగుణం మేనే హనూమాన్ వాలినః సుతమ్. 2

ప్ర.అ హనూమాన్=హనుమంతుడు, వాలినఃవాలియొక్క, సుతమ్=కుమారుని, అష్టాఙ్గయా=ఎనిమిది అంగములు గల, బుద్ధ్యా=బుద్ధితో, యుక్తమ్=కూడినవానినిగాను, చతుర్బలసమన్వితమ్=నాలుగు బలములతో కూడిన వానినిగాను, చతుర్దశగుణమ్=పదునాలుగు గుణములు గలవానినిగాను, మేనే= తలచెను.

తా. "ఈ అంగదునియందు ఎనిమిది అంగములు గల బుద్ధి, నాలుగు బలములు, పదునాలుగు గుణములు ఉన్నవి" అని హనుమంతుడు తలచెను. 2

వి|| బుద్ధియొక్క ఎనిమిది అంగములు : శుశ్రూష (ఇతరులనుండి విని విషయములను తెలుసుకొనవలెను అను కోరిక), వినుట, గ్రహించుట, ధారణము, ఊహ, అపోహ, విషయజ్ఞానము, యథార్థజ్ఞానము - ఇవి ఎనిమిది బుద్ధిగుణములు.

"శుశ్రూషాశ్రవణం చైవ గ్రహణం ధారణం తథా,
ఉహాపోహార్థవిజ్ఞానం తత్త్వజ్ఞానం చ ధీగుణాః.

ఊహ అనగా విషయములను ఆలోచించి గ్రహించుట. అపోహ అనగా ఆలోచించి అయుక్తమైనవాటిని విడచుట.

వాలుగు బలములు -- సామ - దాన - భేద - విగ్రహములు అను నాలుగు ఉపాయములవలన కలిగిన బలములు లేదా బాహుబల, మనోబల,

ఉపాయబల, బంధుబలములు.

చతుర్దశగుణములు -- దేశకాలములను గుర్తించుట, దృఢత్వము, క్లేశములను సహించుట, అన్నియు తెలుసుకొనుట, నేర్పు, బలము, ఆలోచన రహస్యముగా ఉంచుట, వాదమునకు దిగకుండుట, శౌర్యము, ఇతరులు చూపు భక్తిని గుర్తించుట, కృతజ్ఞత్వము, శరణాగతవాత్సల్యము, తగుసమయములో కోపము చూపుట, చపలత్వము లేకుండుట ఇవి పదునాలుగు గుణములు.

"దేశకాలజ్ఞతా దార్ఢ్యం పర్వక్లేశసహిష్ణుతా,
పర్వవిజ్ఞానతా దాక్ష్యమూర్జః సంవృతమన్త్రితా,
అవిసంవాదితా శౌర్యం భక్తిజ్ఞత్వం కృతజ్ఞతా,
శరణాగతవాత్సల్యమమర్షిత్వ మచాపలమ్." 2

మూ. ఆపూర్యమాణం శశ్వచ్చ తేజోబలపరాక్రమైః,
శశినం శుక్లపక్షాదౌ వర్ధమానమివ శ్రియా. 3
బృహస్పతిసమం బుద్ధ్యా విక్రమే సదృశం పితుః,
శుశ్రూషమాణం తారస్య శుక్రస్యేవ పురన్దరమ్. 4
భర్తురర్థే పరిశ్రాన్తం సర్వశాస్త్రవిశారదః,
అభిసన్ధాతుమారేభే హనూమానఙ్గదం తతః. 5

ప్ర. అ. శశ్వత్=ఎల్లప్పుడు, తేజోబలపరాక్రమైఃతేజస్సుచేత, బలము చేత, పరాక్రమముచేత, ఆపూర్యమాణమ్=నింపబడుచున్నవాడు, శుక్లపక్షాదౌ= శుక్లపక్షప్రారంభమున, శశినమివ=చంద్రుడు వలె, శ్రియా=శోభతో, వర్ధమానమ్=వృద్ధిపొందుచున్నవాడు, బుద్ధ్యా=బుద్ధిచేత, బృహస్పతిసమమ్= బృహస్పతితో సమానుడు, విక్రమే=పరాక్రమమునందు, పితుఃతండ్రికి, సదృశమ్=తగినవాడు, శుక్రస్య=శుక్రునకు, పురన్దరమ్ ఇవ= దేవేంద్రుడు వలె, తారస్య=తారునకు, శుశ్రూషమాణమ్=వినదలుచుకొన్నవాడు, భర్తుఃప్రభువుయొక్క, అర్థే=కార్యమునందు, పరిశ్రాన్తమ్=అలసినవాడు, అయిన, అఙ్గదమ్=అంగదుని, సర్వశాస్త్రవిశారదఃసమస్తశాస్త్రములలో పండితుడైన, హనూమాన్=హనుమంతుడు, తతఃఅటుపిమ్మట, అభిసన్ధాతుమ్= కార్యమునందు కూర్చుటకై, ఆరేభే=ప్రారంభించెను.

తా. అటుపిమ్మట సకలశాస్త్రములందు పండితుడైన హనుమంతుడు నిత్యము తేజస్సుచేత, బలముచేత, పరాక్రమముచేత నింపబడుచున్నవాడు, శుక్లపక్ష ప్రారంభ చంద్రుడు వలె శోభతో ప్రకాశించుచున్నవాడు, బుద్ధిచేత బృహస్పతితో సమానుడు, పరాక్రమమునందు తండ్రితో సమానుడు, రాక్షసగురువైన శుక్రుని మాటలు దేవేంద్రుడు వినదలచినట్లు తనకు హితము కాని మాటలు చెప్పుచున్న తారుని మాటలు వినదలచుచున్నవాడు, ప్రభువు కార్యమునకు అలసి ఉన్నవాడు అయిన అంగదుని తన కర్తవ్యము విషయమున అభిముఖునిగా చేయుటకు

ప్రారంభించెను. 3-5

మూ. స చతుర్ణాముపాయానాం తృతీయముపవర్ణయన్,
భేదయామాస తాన్ పర్వాన్ వానరాన్వాక్యసమ్పదా. 6

ప్ర. అ. సః=అతడు, చతుర్ణామ్=నాలుగు, ఉపాయానామ్= ఉపాయములలో, తృతీయమ్=మూడవదానిని, ఉపవర్ణయన్=వర్ణించుచు, తాన్=ఆ, వానరాన్=వానరులను, వాక్యసమ్పదా=వాక్యముల సంపదచేత, భేదయామాస=విడదీసెను.

తా. హనుమంతుడు, సామ - దాన - భేద - దండము లను నాలుగు ఉపాయములలో, మూడవదైన భేదోపాయమును అవలంబించి తన మాటల శక్తితో ఆ వానరు లందరిని విడదీసెను. 6

మూ. తేషు సర్వేషు భిన్నేషు తతోఽభీషయదఙ్గదమ్,
భీషణైర్వివిధైర్వాక్యైః కోపోపాయసమన్వితైః. 7

ప్ర. అ. తేషు=ఆ, సర్వేషు=అందరు, భిన్నేషు=భేదింపబడినవారగుచుండగా, తతః=అటుపిమ్మట, కోపోపాయసమన్వితైః=కోపరూపమైన ఉపాయముతో కూడిన, భీషణైః=భయంకరములైన, వివిధైః=అనేకవిధములైన, వాక్యైః= వాక్యములచేత, అఙ్గదమ్=అంగదుని, అభీషయత్=భయపెట్టెను.

తా. ఆ వానరు లందరు భేదింపబడిన తరువాత, కోపరూపమైన ఉపాయముతో (దండముతో) కూడిన, భయంకరములైన అనేకవిధములైన వాక్యములచేత, అంగదుని భయపెట్టెను. 7

మూ. త్వం సమర్థతరః పిత్రా యుద్ధే తారేయ వై ధ్రువమ్,
దృఢం ధారయితుం శక్తః కపిరాజ్యం యథా పితా. 8

ప్ర. అ. తారేయ=ఓ! అంగదుడా! త్వమ్=నీవు, యుద్ధే= యుద్ధమునందు, పిత్రా=తండ్రితో, సమర్థతరః=ఎక్కువ సమర్థుడవు, ధ్రువమ్=నిశ్చయము. పితా యథా=మీ తండ్రివలె, కపిరాజ్యమ్= వానరరాజ్యమును, దృఢమ్=దృఢముగా, ధారయితుమ్=ధరించుటకు, శక్తః= సమర్థుడవు.

తా. ఓ! అంగదుడా! నీవు యుద్ధములో తండ్రికంటె కూడ సమర్థుడవు. తండ్రి వలె ఈ వానరరాజ్యమును దృఢముగా ధరించుటకు సమర్థుడవు. సందేహము లేదు. 8

మూ. నిత్యమస్థిరచిత్తా హి కపయో హరిపుఙ్గవ !
నాజ్ఞాప్యం విసహిష్యన్తి పుత్రదారం వినా త్వయా. 9

ప్ర. అ. హరిపుఙ్గవ=ఓ! వానరశ్రేష్ఠుడా! కపయః=వానరులు, నిత్యమ్= నిత్యము, అస్థిరచిత్తాః హి=అస్థిరమైన చిత్తము కలవారు కదా ! పుత్రదారం

వినా= పుత్రులు భార్యలు లేకుండగా, త్వయా=నీచేత, ఆజ్ఞాప్యమ్=ఆజ్ఞాపనమును, న విసహిష్యన్తి=సహించరు.

తా. ఓ! వానరశ్రేష్ఠుడా! ఈ వానరులందరు ఎల్లపుడు చపలచిత్తులు. పుత్రులకు భార్యలకు దూరముగా ఉన్న వీరు నీ యాజ్ఞకు లొంగి ఉండరు. 9

మూ. త్వాం వ తే హ్యానుయుఞ్జేయుః ప్రత్యక్షం ప్రవదామి తే,
యథాఽయం జామ్బవాన్నీలః సుహోత్రశ్చ మహాకపిః. 10
వ హ్యహం తే ఇమే సర్వే సామదానాదిభిర్గుణైః,
దండేన వ త్వయా శక్యాః సుగ్రీవాదపకర్షితమ్. 11

ప్ర. అ. ప్రత్యక్షమ్=ప్రత్యక్షముగా, తే=నీకు, యథా=ఎట్లు, ప్రవదామి=చెప్పుచున్నానో, అయమ్=ఈ, జామ్బవాన్=జాంబవంతుడు, నీలః=నీలుడు, మహాకపిః=గొప్ప వానరుడైన, సుహోత్రశ్చ=సుహోత్రుడు, ఏతే=వీరు, త్వామ్=నిన్ను, నానుయుఞ్జేయుః హి=అనుసరించరు కదా ! అహమ్=నేనుకూడ, నహి=అనుసరించను కదా. తే=ఆ, ఇమే=ఈ, సర్వే= అందరము, సామదానాదిభిః=సామము, దానము మొదలైన, గుణైః=గుణములచేత, దణ్డేన=దండముచేత, త్వయా= నీచేత, సుగ్రీవాత్=సుగ్రీవునినుండి, అపకర్షితుమ్=లాగుటకు, న శక్యాః= శక్యమైనవారము కాము.

తా. నేను నీకు ప్రత్యక్షముగా చెప్పుచున్నాను. ఈ జాంబవంతుడు, నీలుడు, గొప్ప వానరుడైన సుహోత్రుడు నీతో కలిసి ఉండరు. నేను కూడ నీ పక్షమున ఉండను. మమ్ములనెవరిని నీవు సామదానాదిగుణములచేత దండముచేత సుగ్రీవునినుండి దూరము చేయ జాలవు. 10,11

మూ. విగృహ్యాసనమప్యాహుర్దుర్బలేన బలీయసా,
ఆత్మరక్షాకరాత్తస్మాన్న విగృహ్ణీత దుర్బలః. 12

ప్ర.అ బలీయసా=అధికబలవంతునిచేత, దుర్బలేన=దుర్బలునితో, విగృహ్య=విరోధమును పొంది, ఆసనమ్ అపి=ఉండుటను కూడ, ఆహుః= యుక్తము అని చెప్పుదురు. తస్మాత్=ఆ కారణమువలన, ఆత్మరక్షాకరః= ఆత్మరక్ష చేసుకొను, దుర్బలః=దుర్బలుడు, న విగృహ్ణీత=విరోధము పెట్టుకొనకూడదు.

తా. బలవంతుడు దుర్బలునితో విరోధము చేసి ఒకచోట ఉండవచ్చును. అందుచేత దుర్బలుడు తన రక్షణను కోరుకున్నచో బలవంతునితో విరోధము పెట్టుకొనకూడదు. 12

మూ. యాం చేమాం మన్యసే ధాత్రీమేతద్బిలమితి శ్రుతమ్,
ఏతల్లక్ష్మణబాణానామీషత్కార్యం విదారణమ్. 13

ప్ర. అ. యామ్=ఏ, ఇమామ్=ఈ, ధాత్రీమ్=భూమిని గూర్చి, మన్యే=తల చుచున్నావో, ఏతత్=ఈ, బిలమ్=బిలము, ఇతి=అని, శ్రుతమ్=వినబడినదో, లక్ష్మణబాణానామ్=లక్ష్మణుని బాణములకు, ఏతత్= ఈ, విదారణమ్=చీల్చుట, ఈషత్కార్యమ్=అనాయాసముగా చేయదగినది.

తా. నీవు ఈ భూమి రక్షించగల దని తలచుచున్నావు. ఈ బిలము రక్షించు నని తారుడు చెప్పగా వినుచున్నావు. కాని దీనిని చీల్చుట లక్ష్మణుని బాణములకు చాల చిన్న పని. 13

మూ. స్వల్పం హి కృత మిన్ద్రేణ క్షిపతా హ్యశనిం పురా,
లక్ష్మణో నిశితైర్బాణైర్భిన్ద్యాత్పత్రపుటం యథా. 14

ప్ర. అ. పురా=పూర్వమునందు, అశనిమ్=వజ్రాయుధమును, క్షిపతా= విసరిన, ఇన్ద్రేణ=ఇంద్రునిచేత, స్వల్పమ్=చాల చిన్న పని, కృతం హి = చేయబడినది కదా! లక్ష్మణః=లక్ష్మణుడు, నిశితైః=వాడియైన, బాణైః = బాణములచేత, పత్రపుటమ్ యథా=ఆకు దొప్పను వలె, భిన్ద్యాత్=బ్రద్దలు కొట్టును.

తా. పూర్వము మయుణ్ణి చంపుటకై ఇంద్రుడు వజ్రాయుధమును విసిరినాడు అనునది చాల చిన్న పని. లక్ష్మణుడు వాడియైన బాణములచేత ఈ బిలమును ఆకుల దొప్పను బ్రద్దలు కొట్టినట్లు బ్రద్దలు కొట్టును. 14

మూ. లక్ష్మణస్య చ వారాచా బహవః సన్తి తద్విధాః,
వజ్రాశనిసమస్పర్శా గిరీణామపి దారకాః. 15

ప్ర. అ. వజ్రాశనిసమస్పర్శాః=వజ్రముతోను, పిడుగుతోను సమానమైన స్పర్శ గలవి, గిరీణామపి=పర్వతములకు కూడ, దారకాః=చీల్చునవి అయిన, తద్విధాః=అట్టి, బహవః=అనేకమైన, లక్ష్మణస్య=లక్ష్మణునియొక్క, వారాచాః=నారాచములు, సన్తి=ఉన్నవి.

తా. లక్ష్మణుని వద్ద, వజ్రాయుధముతోను, పిడుగుతోను సమానమైన, పర్వతములను కూడ చీల్చగలిగిన అట్టి నారాచ బాణములు అనేకము లున్నవి.15

మూ. అవస్థానే యదైవ త్వమాసిష్యసి పరంతప,
తదైవ హరయః సర్వే త్యక్ష్యన్తి కృతనిశ్చయాః. 16

ప్ర. అ. పరంతప =శత్రువులను పీడించువాడా ! త్వమ్=నీవు, యదైవ= ఎప్పుడు, అవస్థానే=ఈ బిలమునందు, ఆసిష్యసి=కూర్చుందువో, తదైవ= అప్పుడే, సర్వే=సమస్తమైన, హరయః=వానరులు, కృతనిశ్చయాః= చేయబడిన నిశ్చయము గలవారై, త్యక్ష్యన్తి=విడువగలరు.

తా. ఓ ! శత్రుసంహారకుడా ! నీవు ఈ బిలములో ప్రవేశించగానే ఈ వానరులందరు నిశ్చయించుకొని నిన్ను విడిచి పెట్టెదరు. 16

మూ. స్మరన్తః పుత్రదారాణాం నిత్యోద్విగ్నా బుభుక్షితాః,
ఖేదితా దుఃఖశయ్యాభిస్త్వాం కరిష్యన్తి పృష్ఠతః. 17

ప్ర. అ. పుత్రదారాణామ్=పుత్రులకు, భార్యలకు, స్మరన్తఃస్మరించుచు, నిత్యోద్విగ్నాఃఎల్లపుడు దిగులుచెందినవారై, బుభుక్షితాఃఆకలిగొన్నవారై, దుఃఖశయ్యాభిఃదుఃఖముతో కూడిన శయ్యలచేత, ఖేదితాఃఖేదము పొందింపబడినవారై, త్వామ్=నిన్ను, పృష్ఠతః కరిష్యన్తి=వెనుకకు చేయగలరు.

తా. వీరందరు భార్యాపుత్రులను స్మరించుచు, నిత్యము భయపడుచు, ఆకలిగొన్నవారై, శయనముల మీద నిద్ర పోక దుఃఖపడుచు నిన్ను నిర్లక్ష్యము చేసి విడిచివేయుదురు. 17

మూ. స త్వం హీనః సుహృద్భిశ్చ హితకామైశ్చ బన్ధుభిః,
తృణాదపి భృశోద్విగ్నః స్పందమానాద్భవిష్యసి. 18

ప్ర. అ. సుహృద్భిశ్చ=స్నేహితులతోను, హితకామైఃహితమును కోరు, బన్ధుభిశ్చ=బంధువులతోను, హీనఃశూన్యుడవై, సఃత్వమ్=అట్టి నీవు, స్పన్దమానాత్=కదులుచున్న, తృణాదపి=తృణమునుండి కూడ, భృశోద్విగ్నఃచాల భయపడినవాడవు, భవిష్యసి=కాగలవు.

తా. స్నేహితుడు గాని, నీ హితమును గోరు బంధువులు గాని లేక నీవు గడ్డి పరక కదలినను మిక్కిలి భయపడుచుండెదవు. 18

మూ. అత్యుగ్రవేగా నిశితా ఘోరా లక్ష్మణసాయకాఃఅపావృత్తం జిఘాంసన్తో మహావేగా దురాసద

సుగ్రీవః=సుగ్రీవుడు, రాజ్యే=రాజ్యమునందు, ఆనుపూర్వ్యాత్= క్రమమువలన, స్థాపయిష్యతి=స్థాపించగలడు.

తా. కాని నీవు మాతో కలిసి తిరిగి వెళ్లి వినయముతో పనిపించినచో, సుగ్రీవుడు నిన్ను క్రమానుసారముగా రాజ్యమునందు స్థాపించగలడు. 20

మూ. ధర్మరాజః పితృవ్యస్తే ప్రీతికామో దృఢవ్రతః,
శుచిః సత్యప్రతిజ్ఞశ్చ స త్వాం జాతు న నాశయేత్. 21

ప్ర. అ. తే=నీయొక్క, పితృవ్యః=పినతండ్రి, ధర్మరాజః=ధర్మముతో ప్రకాశించువాడు. ప్రీతికామః=ప్రేమయందు కోరిక కలవాడు. దృఢవ్రతః= దృఢమైన వ్రతము కలవాడు. శుచిః=పరిశుద్ధుడు. సత్యప్రతిజ్ఞశ్చ=సత్యమైన ప్రతిజ్ఞ గలవాడు. సః=అతడు, త్వామ్=నిన్ను, జాతు=ఎన్నడును, న నాశయేత్=నశింపచేయడు.

తా. నీ పినతండ్రి యైన సుగ్రీవుడు ధర్మముతో ప్రకాశించువాడు. ప్రేమయందు కోరిక కలవాడు. దృఢమైన నియమము కలవాడు. పరిశుద్ధుడు. సత్యమైన ప్రతిజ్ఞ కలవాడు. ఆతడు నిన్ను ఎన్నటికి నశింపచేయడు. 21

మూ. ప్రియకామశ్చ తే మాతుస్తదర్థం చాస్య జీవితమ్,
తస్యాపత్యం చ నాప్త్యన్యత్తస్మాదజ్ఞద గమ్యతామ్. 22

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కింధాకాణ్డే
చతుష్పఞ్చాశః పర్గః.

ప్ర. అ. తే=నీయొక్క, మాతుః=తల్లియొక్క, ప్రియకామశ్చ= ప్రియమును కోరువాడు. అస్య=వీనియొక్క, జీవితమ్=జీవితము, తదర్థం చ=ఆమెకొరకై ఉన్నది. తస్య=వానికి, అన్యత్=మరియొక్క, అపత్యం చ=సంతానము కూడ, నాస్తి=లేదు. అజ్ఞద=ఓ ! అంగదుడా ! తస్మాత్=ఆ కారణమువలన, గమ్యతామ్=వెళ్లెదవుగాక !

తా. అతడు నీ తల్లికి ప్రియము చేయవలె ననుకోరిక కలవాడు. ఆతని జీవితము ఆమె కొరకే. అతనికి మరొక సంతానము కూడ లేదు. అంగదుడా! అందువలన మనము తిరిగి వెళ్లెదము. 22

"బాలానందిని" యను శ్రీమద్రామాయణాంధ్ర వ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో ఏబది నాలుగవ సర్గ సమాప్తము.

అథ పఞ్చపఞ్చాశః సర్గః

[అంగదాది వానరులు ప్రాయోపవేశము చేయుట.]

మూ. శ్రుత్వా హనుమతో వాక్యం ప్రశ్రితం ధర్మసంహితమ్,
స్వామిసత్కారసంయుక్తమఙ్గదో వాక్యమబ్రవీత్. 1

ప్ర. అ. హనుమతః=హనుమంతునియొక్క, ప్రశ్రితమ్=వినయముతో కూడినది, ధర్మసంహితమ్=ధర్మముతో కూడినది, స్వామిసత్కారసంయుక్తమ్=ప్రభువు గౌరవముతో కూడినది అయిన, వాక్యమ్=వాక్యమును, శ్రుత్వా=విని, అఙ్గదః=అంగదుడు, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. ధర్మసమ్మతము, ప్రభుభక్తితో కూడినది, వినయసంపన్నము అయిన, హనుమంతుని వాక్యము విని అంగదు డిట్లు పలికెను. 1

మూ. స్థైర్యమాత్మమనశ్శౌచమానృశంస్యమథార్జవమ్,
విక్రమశ్చైవ ధైర్యం చ సుగ్రీవే నోపపద్యతే. 2

ప్ర. అ. స్థైర్యమ్=స్థిరత్వము, ఆత్మమనశ్శౌచమ్=ఆత్మమనస్సుల పరిశుద్ధత్వము, ఆనృశంస్యమ్=క్రూరత్వము లేకపోవుట, అథ=మరియు, ఆర్జవమ్=ఋజుత్వము, విక్రమశ్చైవ=పరాక్రమము, ధైర్యం చ=ధైర్యము, సుగ్రీవే=సుగ్రీవునియందు, నోపపద్యతే=ఉపపన్నము కాదు.

తా. సుగ్రీవునిలో స్థైర్యము, ఆత్మమనస్సుల పరిశుద్ధత్వము, సాధుత్వము, ఋజుత్వము, పరాక్రమము, ధైర్యము ఇవి యేవియు లేవు. 2

మూ. భ్రాతుర్జ్యేష్ఠస్య యో భార్యాం జీవతో మహిషీం ప్రియామ్,
ధర్మేణ మాతరం యస్తు స్వీకరోతి జుగుప్సితః, 3
కథం స ధర్మం జానీతే యేన భ్రాత్రా దురాత్మనా,
యుద్ధాయాభినియుక్తేన బిలస్య పిహితం ముఖమ్. 4

ప్ర. అ. జుగుప్సితః=నిందితుడైన, యః=ఏ సుగ్రీవుడు, జ్యేష్ఠస్య=పెద్దవాడైన, భ్రాతుః=సోదరుడు, జీవతః= జీవించియుండగా, ధర్మేణ=ధర్మముచేత, మాతరం=తన తల్లి, భార్యామ్=ఆతని భార్యయు, ప్రియామ్=ప్రియురాలూఅయిన, మహిషీమ్=పట్టపురాణిని, స్వీకరోతి= స్వీకరించినాడో, దురాత్మనా=దుష్టబుద్ధి గల, భ్రాత్రా=సోదరుడైన, యుద్ధాయ=యుద్ధముకొరకు, అభినియుక్తేన=నియమింపబడిన, యేన= ఎవనిచేత, బిలస్య=బిలముయొక్క, ముఖమ్=ముఖము, పిహితమ్=

కప్పబడినదో, సః=అతడు, ధర్మమ్=ధర్మమును, కథమ్=ఎట్లు, జానీతే=తెలుసుకొనును.

తా. నిందితుడైన ఏ సుగ్రీవుడు అన్న జీవించి యుండగానే ధర్మానుసారముగా తనకు తల్లి వంటిది, అన్నగారి ప్రియురాలూ, భార్యా అయిన, పట్టమహిషిని స్వీకరించినాడో, ఏ దురాత్ముడు దుందుభి బయటకు వచ్చినచో వానితో యుద్ధము చేయుటకు నియమించబడినను ఆ బిలము ముఖమును కప్పివేసినాడో, ఆతడు ధర్మమును తెలిసినవాడు ఎట్లగును ? 3,4

మూ. పత్యాత్వాణిగృహీతశ్చ కృతకర్మా మహాయశాః,
విస్మృతో రాఘవో యేన న కస్య సుకృతం స్మరేత్. 5

ప్ర. అ. పత్యాత్=పత్యమువలన, పాణిగృహీతశ్చ=హస్తముచే గ్రహింపబడినవాడు, కృతకర్మా=చేయబడిన పని గలవాడు, మహాయశాఃగొప్ప కీర్తికలవాడు అయిన, రాఘవఃరాముడు, యేన=ఎవనిచేత, విస్మృతఃమరువబడినాడో, సఃఅతడు, కస్య=ఎవనియొక్క, సుకృతమ్= ఉపకారమును, స్మరేత్=స్మరించును.

తా. ఏ సుగ్రీవుడు శపథపూర్వకముగా చేతులు కలిపి, ఉపకారము చేసిన మహాకీర్తిశాలి యైన రాముని కూడ మరచినాడో అట్టివాడు ఎవరి ఉపకారమును గుర్తు ఉంచుకొనును? 5

మూ. లక్ష్మణస్య భయేనేహ నాధర్మభయభీరుణా,
ఆదిష్టా మార్గితుం పీతాం ధర్మస్తస్మిన్ కథం భవేత్. 6

ప్ర. అ. ఇహ=ఇక్కడ, లక్ష్మణస్య=లక్ష్మణునియొక్క, భయేన=భయముచేతనే, పీతామ్=సీతను, మార్గితుమ్=వెదకుటకు, ఆదిష్టాఃఆజ్ఞాపించబడితిమి. అధర్మభయభీరుణా=అధర్మభయముచేత భయపడిన ఆతనిచేత, న=కాదు. తస్మిన్=అట్టివానియందు, ధర్మఃధర్మము, కథమ్= ఎట్లు, భవేత్=ఉండును.

తా. అతడు లక్ష్మణునికి భయపడి సీతాన్వేషణమునకై మనలను పంపినాడు కాని అధర్మభయముచేత కాదు. అట్టివానిలో ధర్మ మెట్లుండును ?6

మూ. తస్మిన్ పాపే కృతఘ్నే తు స్మృతిహీనే చలాత్మని,
ఆర్యః కో విశ్వసేజ్జాతు తత్కులీనో విశేషతః. 7

ప్ర. అ. పాపేపాపాత్ముడు, కృతఘ్నేకృతఘ్నుడు, స్మృతిహీనేఉపకారస్మరణము లేనివాడు, చలాత్మనిచంచలబుద్ధి గలవాడు అయిన, తస్మిన్=ఆతనియందు, జాతుఎన్నడైన, ఆర్యఃపూజ్యుడైన, కఃఎవడు, విశ్వసేత్=విశ్వసించును. విశేషతఃవిశేషించి, తత్కులీనఃఆతని కులమునకు చెందినవాడు ఎవడు విశ్వసించును ?

తా. ఆ సుగ్రీవుడు పాపాత్ముడు, కృతఘ్నుడు, ఉపకారమును స్మరించని వాడు, చంచలమైన మనస్సు కలవాడు. అట్టి వానిని పూజ్యు డెవ్వడైన ఎన్నడైన విశ్వసించునా ? విశేషించి ఆతని వంశములో పుట్టినవాడు విశ్వసించునా ? 7

మూ. రాజ్యే పుత్రః ప్రతిష్ఠాప్యః సగుణో విగుణోఽపి వా,
కథం శత్రుకులీనం మాం సుగ్రీవో జీవయిష్యతి. 8

ప్ర. అ. సగుణః=గుణములు కలవాడైనను, విగుణోఽపి వా= గుణములు లేనివాడైనను, పుత్రః=పుత్రుడు, రాజ్యే=రాజ్యమునందు, ప్రతిష్ఠాప్యః=స్థాపించదగినవాడు. సుగ్రీవః=సుగ్రీవుడు, శత్రుకులీనమ్= శత్రుకులమునకు సంబంధించిన, మామ్=నన్ను, కథమ్=ఎట్లు, జీవయిష్యతి=జీవింపచేయగలడు ?

తా. గుణవంతు డైనను, గుణవంతుడు కాకపోయినను పుత్రుడే రాజ్యమునందు స్థాపింపదగినవాడు. అందుచేత తన పుత్రుని కాదని సుగ్రీవుడు శత్రుకులమునకు చెందిన నన్ను చంపకుండ ఉండునా ? 8

మూ. భిన్నమన్త్రోఽపరాద్ధశ్చ భిన్నశక్తిః కథం హ్యహమ్,
కిష్కిన్ధాం ప్రాప్య జీవేయమనాథ ఇవ దుర్బలః. 9

ప్ర. అ. భిన్నమన్త్రిః=భేదింపబడిన ఆలోచన కలవాడను, అపరాద్ధశ్చ= అపరాధము చేసినవాడను, భిన్నశక్తిః=భేదింపబడిన శక్తి కలవాడను అయిన, అహమ్=నేను, కిష్కిన్ధామ్=కిష్కింధను, ప్రాప్య=పొంది, దుర్బలః= దుర్బలుడైన, అనాథ ఇవ=అనాథుడు వలె, కథమ్=ఎట్లు, జీవేయమ్= జీవించెదను ?

తా. నా ఆలోచనలు భగ్న మైనవి. నావలన అపరాధము జరిగినది. నా శక్తి కూడ భగ్న మైనది. అట్టి నేను కిష్కింధ చేరి దుర్బలుడైన అనాథుడు వలె ఎట్లు జీవించగలను ? 9

మూ. ఉపాంశుదణ్డేన హి మాం బన్ధనేనోపపాదయేత్,
శఠః క్రూరో నృశంసశ్చ సుగ్రీవో రాజ్యకారణాత్. 10

ప్ర. అ. శఠః=శఠుడు, క్రూరః=క్రూరుడు, నృశంసః=ఘాతకుడు అయిన, సుగ్రీవః=సుగ్రీవుడు, రాజ్యకారణాత్=రాజ్యముకొరకై, మామ్= నన్ను, ఉపాంశుదణ్డేన=రహస్యమైన దండనముచేతను, బన్ధనేన= బంధనముచేతను, ఉపపాదయేత్=కూర్చును.

తా. శఠుడు, క్రూరుడు, ఘాతకుడు అయిన సుగ్రీవుడు రాజ్యముకొరకై నన్ను రహస్యముగా దండించి బంధించును. 10

మూ. బన్ధనాచ్చావపాదాన్మే శ్రేయః ప్రాయోపవేశనమ్,
అనుజానన్తు మాం సర్వే గృహం గచ్ఛన్తు వానరాః. 11

ప్ర. అ. బన్ధనాత్=బంధనముకంటెను, అవసాదాత్=దుఃఖముకంటెను, మే=నాకు, ప్రాయోపవేశనమ్=ప్రాయోపవేశము, శ్రేయః=మంచిది. సర్వే=సమస్తమైన, వానరాః=వానరులు, మామ్=నన్ను, అనుజానన్తు=అనుమతించెదరుగాక ! గృహమ్=గృహమునుగూర్చి, గచ్ఛన్తు=వెళ్లెదరు గాక !

తా. బంధింపబడి దుఃఖమును అనుభవించుట కంటె నాకు ప్రాయోపవేశమే మంచిది. మీరందరు నాకు అనుమతి ఇవ్వండి. ఇంటికి తిరిగి వెళ్లండి. 11

మూ. అహం వః ప్రతిజానామి న గమిష్యామ్యహం పురీమ్,
ఇహైవ ప్రాయమాసిష్యే శ్రేయో మరణమేవ మే. 12

ప్ర. అ. అహమ్=నేను, వః=మీకు, ప్రతిజానామి=ప్రతిజ్ఞ చేయుచున్నాను. అహమ్=నేను, పురీమ్=పట్టణమును గూర్చి, న గమిష్యామి=వెళ్లను. ఇహైవ=ఇక్కడనే, ప్రాయమ్ ఆసిష్యే= ప్రాయోపవేశము చేసెదను. మే=నాకు, మరణమేవ=మరణమే, శ్రేయః= మంచిది.

తా. నేను మీకు ప్రతిజ్ఞ చేసి చెప్పుచున్నాను. నేను కిష్కింధకు రాను. ఇక్కడనే ప్రాయోపవేశము చేసెదను. నాకు మరణమే మంచిది. 12

మూ. అభివాదనపూర్వం తు రాఘవౌ బలశాలినౌ,
అభివాదనపూర్వం తు రాజా కుశలమేవ చ. 13
వాచ్యస్తాతో యవీయాన్మే సుగ్రీవో వానరేశ్వరః.

ప్ర. అ. బలశాలినౌ=బలముతో ప్రకాశించుచున్న, రాఘవౌ=రామలక్ష్మణులు, అభివాదనపూర్వమ్=నమస్కారపూర్వకముగా, (కుశలము అడుగదగినవారు). వానరేశ్వరః=వానరప్రభువు, మే=నాయొక్క, యవీయాన్ తాతః=పినతండ్రి, రాజా=రాజు అయిన, సుగ్రీవః=సుగ్రీవుడు, అభివాదనపూర్వమ్= నమస్కారపూర్వకముగా, కుశలమ్=క్షేమమును, వాచ్యః=చెప్పదగినవాడు.

తా. బలవంతులైన రామలక్ష్మణులకు, నా పినతండ్రి వానరరాజు అయిన సుగ్రీవునకు నమస్కారపూర్వకముగా నేను కుశలమడిగితి నని చెప్పవలెను. 13

మూ. ఆరోగ్యపూర్వం కుశలం వాచ్యా మాతా రుమా చ మే. 14
మాతరం చైవ మే తారామాశ్వాసయితుమ్మర్హథ.

ప్ర. అ. మే=నాయొక్క, మాతా=తల్లియైన, రుమా చ=రుమకూడ, ఆరోగ్యపూర్వమ్=ఆరోగ్యపూర్వకముగా, కుశలమ్=కుశలమును, వాచ్యా= చెప్పదగినది. మే=నాయొక్క, మాతరమ్=తల్లియైన, తారామ్=తారను, ఆశ్వాసయితుం చైవ=ఓదార్చుటకు, అర్హథ=తగి యున్నారు.

తా. నా తల్లియైన రుమకు ఆరోగ్యపూర్వకముగా కుశల మడిగితి నని

చెప్పవలెను. నా తల్లియైన తారను మీరు ఓదార్చవలెను. 14

మూ. ప్రకృత్యా ప్రియపుత్రా సా సానుక్రోశా తపస్వినీ, 15
వినష్టమిహ మాం శ్రుత్వా వ్యక్తం హాస్యతి జీవితమ్.

ప్ర. అ. ప్రకృత్యా=స్వభావముచేత, సానుక్రోశా=దయతో కూడినది, ప్రియపుత్రా=ప్రియమైన పుత్రుడు కలది, తపస్వినీ=దీనురాలు అయిన, సా= ఆ నా తల్లి, ఇహ=ఇక్కడ, మామ్=నన్ను, వినష్టమ్=మరణించిన వానినిగా, శ్రుత్వా=విని, వ్యక్తమ్=తప్పక, జీవితమ్=జీవితమును, హాస్యతి=విడువగలదు.

తా. నా తల్లి స్వభావముచేతనే జాలికలది. పుత్రప్రేమ గలది. దీనురాలైన ఆమె, నేను ఇక్కడ మరణించినట్లు విని తప్పక ప్రాణములు విడుచును. 15

మూ. ఏతావదుక్త్వా వచనం వృద్ధాంస్తానభివాద్య చ, 16
వివేశ చాఙ్గదో భూమౌ రుదన్దర్భేషు దుర్మ్మఖః.

ప్ర. అ. ఏతావత్=ఇంత, వచనమ్=వచనమును, ఉక్త్వా=పలికి, తాన్=ఆ, వృద్ధాన్=వృద్ధులను, అభివాద్య చ=నమస్కరించి, అఙ్గదః= అంగదుడు, రుదన్=ఏడ్చుచు, దుర్మ్మఖః=కాంతి విహీనమైన ముఖము కలవాడై, భూమౌ=నేలమీద, దర్భేషు=దర్భలపై, వివేశ=శయనించెను.

తా. అంగదుడు ఈ మాటలను పలికి వృద్ధులకు నమస్కరించి ఏడ్చుచు దుఃఖముచే కాంతివిహీనమైన ముఖముతో భూమిపై దర్భలు పరచుకొని శయనించెను. 16

మూ. తస్య సంవిశతస్తత్ర రుదన్తో వానరర్షభాః, 17
నయనేభ్యః ప్రముముచురుష్ణం వై వారి దుఃఖితాః.

ప్ర. అ. తస్య=అతడు, తత్ర=అక్కడ, సంవిశతః=శయనించుచుండగా, వానరర్షభాః=వానరశ్రేష్ఠులు, దుఃఖితాః=దుఃఖితులై, రుదన్తః= ఏడ్చుచున్నవారై, నయనేభ్యః=నేత్రములనుండి, ఉష్ణమ్=వేడియైన, వారి= ఉదకమును, ప్రముముచుః=విడచిరి.

తా. అంగదుడు అక్కడ శయనించుట చూచి వానరశ్రేష్ఠులు దుఃఖితులై ఏడ్చుచు నేత్రములనుండి వెచ్చని కన్నీళ్లు కార్చిరి. 17

మూ. సుగ్రీవం చైవ నిన్దన్తః ప్రశంసన్తశ్చ వాలినమ్, 18
పరివార్యాఙ్గదం సర్వే వ్యవస్యన్ ప్రాయమాసితుమ్.

ప్ర. అ. సర్వే=అందరు, సుగ్రీవమ్=సుగ్రీవుని, నిన్దన్తః= నిందించుచు, వాలినమ్=వాలిని, ప్రశంసన్తశ్చ=పొగడుచు, అఙ్గదమ్= అంగదుని, పరివార్య=చుట్టి, ప్రాయమ్ ఆసితుమ్=ప్రాయోపవేశము చేయుటకు, వ్యవస్యన్=నిశ్చయించిరి.

తా. ఆ వానరు లందరు అంగదుని చుట్టూ చేరి సుగ్రీవుని నిందించుచు వాలిని పొగడుచు ప్రాయోపవేశము చేయుటకు నిశ్చయించిరి. 18

మూ. తద్వాక్యం వాలిపుత్రస్య విజ్ఞాయ ప్లవగర్షభాః, 19
ఉపస్పృశ్యోదకం పర్వే ప్రాఙ్ముఖాః సముపావిశన్.
దక్షిణాగ్రేషు దర్భేషు ఉదక్తీరం సమాశ్రితాః, 20
ముమూర్షవో హరిశ్రేష్ఠా ఏతత్ క్షమమితి స్మ హ.

ప్ర. అ. వాలిపుత్రస్య=అంగదునియొక్క, తత్ వాక్యమ్=ఆ వాక్యమును, విజ్ఞాయ=తెలుసుకొని, ప్లవగర్షభాః=వానరులలో ఉత్తములైన, పర్వే= సమస్తమైన, హరిశ్రేష్ఠాః=వానరనాయకులు, ఏతత్=ఇదియే, క్షమమ్ ఇతి= తగినది అని, తలచి, ముమూర్షవః=మరణింప నిచ్ఛ గలవారై, ఉదకమ్= ఉదకమును, ఉప స్పృశ్య=ఆచమనముచేసి, ఉదక్తీరమ్=ఉత్తరతీరమును, సమాశ్రితాః=ఆశ్రయించిన వారై, ప్రాఙ్ముఖాః=తూర్పు దిక్కునకు అభిముఖులై, దక్షిణాగ్రేషు=దక్షిణమునకు అగ్రభాగములు గల, దర్భేషు= దర్భలమీద, సముపావిశన్=కూర్చుండిరి.

తా. వానరులలో ఉత్తములైన ఆ వానరనాయకు లందరు అంగదుని మాటలు విని ఇదే తగిన దని నిశ్చయించుకొని, మరణించ వలె నను కోరికతో సముద్రము ఉత్తరతీరమునందు దర్భలను దక్షిణాగ్రముగా పరచుకొని ఆచమనము చేసి తూర్పు దిక్కునకు అభిముఖులై కూర్చుండిరి. 19,20

మూ. రామస్య వనవాసం చ క్షయం దశరథస్య చ, 21
జనస్థానవధం చైవ వధం చైవ జటాయుషః,
హరణం చైవ వైదేహ్యా వాలినశ్చ వధం తథా, 22
రామకోపం చ వదతాం హరీణాం భయమాగతమ్.

ప్ర. అ. రామస్య=రామునియొక్క, వనవాసం చ=వనవాసమును, దశరథస్య=దశరథునియొక్క, క్షయం చ=మరణమును, జనస్థానవధం చైవ=జన స్థానమునందు వధను, జటాయుషః=జటాయువుయొక్క, వధం చైవ=వధను, వైదేహ్యాః=సీతయొక్క, హరణం చైవ=హరణమును, తథా=మరియు, వాలినః=వాలి యొక్క, వధం చ=వధను, రామకోపం చ=రామునియొక్క కోపమును గూర్చి, వదతామ్=చెప్పుకొనుచున్న, హరీణామ్=వానరులకు, భయమ్=భయము, ఆగతమ్=వచ్చినది.

తా. రాముని వనవాసము, దశరథుని మరణము, జనస్థానములో రాముడు చేసిన రాక్షసవధము, జటాయుమరణము, సీతాపహరణము, వాలిసంహారము, రాముని కోపము - వీటిని గూర్చి మాటలాడుకొనుచు ఆ వానరులు చాల, భయముతో నుండిరి. 21,22

మూ. ప పంవిశద్భిర్బహుభిర్మ హీధరో మహాద్రికూటప్రతిమైః ప్లవఙ్గమైః,
బభూవ పన్నాదితవిర్దరాన్తరో భృశం వదద్భిర్జలదైరివామ్బరమ్. 23

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కిన్ధాకాణ్డే
పఞ్చపఞ్చాశః పర్గః.

ప్ర. అ. పంవిశద్భిఃశయనించుచున్న, మహాద్రికూటప్రతిమైఃపెద్ద పర్వతశిఖరములతో పమానులైన, బహుభిఃఅనేకులైన, ప్లవఙ్గమైఃవానరులచేత, భృశమ్=మిక్కిలి, పన్నాదితనిర్దరాన్తరఃధ్వనింపచేయబడిన గుహల మధ్య భాగములు గల, సఃఆ, మహీధరఃపర్వతము, వదద్భిఃఉరుముచున్న, జలదైఃమేఘములతో కూడిన, అమ్బరమ్ ఇవఆకాశము వలె, బభూవ= ఉండెను.

తా. పెద్ద పర్వతశిఖరముల వంటి అనేకులైన ఆ వానరులు శయనించుచుండగా వారి ధ్వనితో గుహలు నిండుటచే ఆ పర్వతము ఉరుముతున్న మేఘములతో కూడిన ఆకాశమువలె ఉండెను. 23

"బాలానందిని" యను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో
ఏబదిఐదవ సర్గ సమాప్తము.

అథ షట్‌పఞ్చాశః సర్గః

[సంపాతిని చూచి వానరులు భయపడుట; జటాయువు మరణించినట్లు వానరులనుండి విని సంపాతి దుఃఖించుట. తనను క్రిందికి దింపు డని అతడు వానరులను ప్రార్థించుట.]

మూ. ఉపవిష్టాస్తు తే సర్వే యస్మిన్ ప్రాయం గిరిస్థలే,
హరయో గృధ్రరాజశ్చ తం దేశముపచక్రమే. 1
సంపాతిర్నామ నామ్నా తు చిరజీవీ విహఙ్గమః,
భ్రాతా జటాయుషః శ్రీమాన్విఖ్యాతబలపౌరుషః. 2

ప్ర. అ. తే=ఆ, సర్వే=సమస్తమైన, హరయః=వానరులు, యస్మిన్=ఏ, గిరిస్థలే=పర్వతప్రదేశమునందు, ప్రాయమ్ ఉపవిష్టాః= ప్రాయోపవేశము చేసినారో, తం దేశమ్= ఆ దేశమును గూర్చి, గృధ్రరాజః= గృధ్రములయొక్క రాజు, నామ్నా=పేరుచేత, సమ్పాతిర్నామ=సంపాతి అను ప్రసిద్ధి కలవాడు, జటాయుషః=జటాయువుయొక్క, భ్రాతా=సోదరుడు, శ్రీమాన్=శోభ కలవాడు, విఖ్యాతబలపౌరుషః=ప్రసిద్ధమైన బలము పౌరుషము కలవాడు అయిన, విహఙ్గమః=పక్షి, ఉపచక్రమే=సమీపించెను.

తా. జటాయువు సోదరుడు, చిరంజీవి, ప్రసిద్ధమైన బలపౌరుషములు గలవాడు, శ్రీమంతుడు అయిన సంపాతి అను గృధ్రరాజు ఆ వానరు లందరు ప్రాయోపవేశము చేయుచున్న ప్రదేశమునకు వచ్చెను. 1,2

మూ. కన్దరాదభినిష్క్రిమ్య స విన్ధ్యస్య మహాగిరేః,
ఉపవిష్టాన్ హరీన్ దృష్ట్వా హృష్టాత్మా గిరమబ్రవీత్. 3

ప్ర. అ. సః=అతడు, మహాగిరేః=మహాపర్వతమైన, విన్ధ్యస్య= విన్ధ్యముయొక్క, కన్దరాత్=గుహనుండి, అభినిష్క్రిమ్య=బయటకు వచ్చి, ఉపవిష్టాన్=కూర్చొనియున్న, హరీన్=వానరులను, దృష్ట్వా=చూచి, హృష్టాత్మా=సంతోషించుచున్న మనస్సు కల వాడై గిరమ్=వాక్కును, అబ్రవీత్=పలికెను.

తా. ఆ సంపాతి విధ్యపర్వతగుహనుండి బయటకు వచ్చి అక్కడ ప్రాయోపవిష్టులైన వానరులను చూచి సంతోషించుచు ఇట్లు పలికెను. 3

మూ. విధిః కిల నరం లోకే విధానేనానువర్తతే,
యథాఽయం విహితో భక్ష్యశ్చిరాన్మహ్యముపాగతః. 4

ప్ర. అ. లోకే=లోకమునందు, విధిః=దైవము, విధానేన=కర్మచేత,

నరమ్=ప్రాణిని, అనువర్తతే కిల=అనువర్తించుచుండును గదా ! యథా= ఎందుచేత ననగా, చిరాత్=చిరకాలమునకు, మహ్యమ్=నాకొరకై, విహితః= ఏర్పరచబడిన, అయమ్=ఈ, భక్ష్యః=ఆహారము, ఉపాగతః=వచ్చినది.

తా. "లోకములో దైవము ప్రతిప్రాణికి పూర్వకర్మానుసారముగా ఫలములు ఇచ్చుచుండును. ఎందుచేత ననగా ఇంత కాలమునకు ఈ ఆహారము నాకొరకై లభించినది." 4

మూ. పరమ్పరాణాం భక్షిష్యే వానరాణాం మృతం మృతమ్,
ఉవాచైతద్వచః పక్షీ తాన్నిరీక్ష్య ప్లవఙ్గమాన్. 5

ప్ర. అ. వానరాణామ్=వానరులయొక్క, పరమ్పరాణామ్=పంక్తులలో, మృతం మృతమ్=ఎవ డెవడు మరణించెనో వానిని, భక్షిష్యే=భక్షించెదను. తాన్= ఆ, ప్లవఙ్గమాన్=వానరులను, నిరీక్ష్య=చూచి, పక్షీ=పక్షి, ఏతత్= ఈ, వచః=వచనమును, ఉవాచ=పలికెను.

తా. "వానరుల ఈ పంక్తులలో ఎవ డెవడు మరణించునో వానిని భక్షించెదను". ఆ వానరులను చూచిన పక్షి పై విధముగా పలికెను. 5

మూ. తస్య తద్వచనం శ్రుత్వా భక్ష్యలుబ్ధస్య పక్షిణః,
అఙ్గదః పరమాయస్తో హనూమన్తమథాబ్రవీత్. 6

ప్ర. అ. భక్ష్యలుబ్ధస్య=ఆహారమునందు ఆసక్తి గల, తస్య పక్షిణః=ఆ పక్షియొక్క, తత్ వచనమ్=ఆ వచనమును, శ్రుత్వా=విని, అథ= అటుపిమ్మట, అఙ్గదః=అంగదుడు, పరమాయస్తః=మిక్కిలి దుఃఖించుచు, హనూమన్తమ్=హనుమంతుని గూర్చి, అబ్రవీత్=పలికెను.

తా. ఆహారమునం దాసక్తి గల ఆ పక్షి మాటలు విని అంగదుడు చాల దుఃఖించుచు హనుమంతునితో ఇట్లు పలికెను. 6

మూ. పశ్య గృధ్రాపదేశేన పాక్షాద్వైవస్వతో యమః,
ఇమం దేశమనుప్రాప్తో వానరాణాం విపత్తయే. 7

ప్ర. అ. గృధ్రాపదేశేన= ఈ గృధ్ర మనే మిషచేత, వైవస్వతః=సూర్యుని కుమారుడైన, యమః=యముడు, సాక్షాత్=సాక్షాత్తు, వానరాణామ్= వానరుల యొక్క, విపత్తయే=ఆపదకొరకు, ఇమం దేశమ్=ఈ ప్రదేశమును గూర్చి, అనుప్రాప్తః=వచ్చినాడు, పశ్య=చూడుము.

తా. సాక్షాత్తు యముడు ఈ గృధ్రమనే వంకతో వానరులను చంపుటకై ఇక్కడకు వచ్చినాడు, చూడుము. 7

మూ. రామస్య న కృతం కార్యం న కృతం రాజశాసనమ్,
హరీణామియమజ్ఞాతా విపత్తిః సహసాగతా. 8

ప్ర. అ. రామస్య=రామునియొక్క, కార్యమ్=కార్యము, న కృతమ్=చేయబడలేదు. రాజశాసనమ్=రాజాజ్ఞ, న కృతమ్=చేయబడలేదు. హరీణామ్=వానరులకు, ఇయమ్=ఈ, అజ్ఞాతా=తెలియబడని, విపత్తిః=ఆపద, సహసా=హఠాత్తుగా, ఆగతా=వచ్చినది.

తా. మనము రాముని కార్యము సాధించలేకపోతిమి. రాజాజ్ఞను చేయలేకపోతిమి. మనకు ఈ ఆపద తెలియకుండగా హఠాత్తుగా వచ్చి పడినది.

మూ. వైదేహ్యాః ప్రియకామేన కృతం కర్మ జటాయుషా,
గృధ్రరాజేన యత్తత్ర శ్రుతం వస్తదశేషతః. 9

ప్ర. అ. వైదేహ్యాః=సీతకు, ప్రియకామేన=ప్రియమునందు కోరిక గల, గృధ్రరాజేన=గృధ్రరాజైన, జటాయుషా=జటాయువుచేత, తత్ర=అక్కడ, యత్ కర్మ=ఏ పని, కృతమ్=చేయబడినదో, తత్=అది, అశేషతః= పూర్తిగా, వః=మీకు, శ్రుతమ్=వినబడినది.

తా. సీతకు ప్రియమును చేయ గోరిన గృధ్రరాజైన జటాయువు అక్కడ ఏ పని చేసెనో అది మీకు పూర్తిగా తెలియును. 9

మూ. తథా సర్వాణి భూతాని తిర్యగ్యోనిగతాన్యపి,
ప్రియం కుర్వన్తి రామస్య త్యక్త్వా ప్రాణాన్ యథా వయమ్. 10

ప్ర. అ. తథా=మరియు, తిర్యగ్యోనిగతాన్యపి=తిర్యగ్యోనులకు చెందినవి అయినను, సర్వాణి=సమస్తమైన, భూతాని=భూతములు, ప్రాణాన్= ప్రాణములను, త్యక్త్వా=విడచి, వయం యథా=మనము వలెనే, రామస్య= రామునకు, ప్రియమ్=ప్రియమును, కుర్వన్తి=చేయుచున్నవి.

తా. సమస్తమైన తిర్యగ్జంతువులు కూడ ప్రాణములను కూడ విడచి మనవలెనే రామునకు ప్రియమును చేయుచున్నవి. 10

మూ. అన్యోన్యముపకుర్వన్తి స్నేహకారుణ్యయన్త్రితాః,
తతస్తస్యోపకారార్థం త్యజతాత్మానమాత్మనా. 11

ప్ర. అ. స్నేహకారుణ్యయన్త్రితాః=స్నేహముచేతను, కారుణ్యముచేతను, నియంత్రితములై, అన్యోన్యమ్=పరస్పరము, ఉపకుర్వన్తి=ఉపకారము చేసుకొనుచున్నవి. తతః=ఆ కారణమువలన, తస్య=ఆ రాముని యొక్క, ఉపకారార్థమ్=ఉపకారముకొరకై, ఆత్మానమ్=తనను, ఆత్మనా= స్వయముగా, త్యజత=విడవండి.

తా. తిర్యగ్జంతువులు స్నేహముతోను, కారుణ్యముతోను నిండినవై

పరస్పరము ఉపకారము చేసుకొనుచున్నవి. అందుచే ఆ రాముని ఉపకారముకొరకై మీ ప్రాణములను స్వయముగా త్యజించుడు. 11

మూ. ప్రియం కృతం హి రామస్య ధర్మజ్ఞేన జటాయుషా,
రాఘవార్థే పరిశ్రాన్తా వయం సంత్యక్తజీవితాః, 12
కాన్తారాణి ప్రపన్నాః స్మ న చ పశ్యామ మైథిలీమ్.

ప్ర. అ. ధర్మజ్ఞేన =ధర్మమును తెలిసిన, జటాయుషా=జటాయువుచేత, రామస్య=రామునకు, ప్రియమ్=ప్రియము, కృతం హి=చేయబడినది కదా! వయమ్=మనము, రాఘవార్థే=రామునికొరకై, పరిశ్రాన్తాః=అలసినవారమై, సంత్యక్తజీవితాః=విడువబడిన జీవితము కలవారమై, కాన్తారాణి=అరణ్యములను, ప్రపన్నాః=పొందినవారము, స్మ=అయితిమి. మైథిలీమ్=సీతను, న చ పశ్యామ=చూడజాలమైతిమి.

తా. ధర్మమును ఎరిగిన జటాయువు రామునకు ప్రియము చేసినాడు. మనము ప్రాణములకు కూడ తెగించి రామునికొరకు శ్రమపడి అరణ్యమును చేరితిమి; కాని సీత కనబడలేదు. 12

మూ. స సుఖీ గృధ్రరాజస్తు రావణేన హతో రణే, 13
ముక్తశ్చ సుగ్రీవభయాద్గతశ్చ పరమాం గతిమ్.

ప్ర. అ. రణే=యుద్ధమునందు, రావణేన=రావణునిచేత, హతః=చంపబడిన, సః=ఆ, గృధ్రరాజస్తు=జటాయువు అయితే, సుఖీ= సుఖవంతుడు. సుగ్రీవభయాత్=సుగ్రీవ భయమునుండి, ముక్తశ్చ= విడువబడినవాడు, పరమామ్=ఉత్తమమైన, గతిమ్=గతిని, గతశ్చ= పొందినాడు.

తా. యుద్ధములో రావణునిచేత చంపబడిన ఆ జటాయువు చాల అదృష్టవంతుడు. అతనికి సుగ్రీవునివలన భయము లేదు. ఉత్తమగతిని కూడ పొందినాడు. 13

మూ. జటాయుషో వినాశేన రాజ్ఞో దశరథస్య చ, 14
హరణేన చ వైదేహ్యాః సంశయం హరయో గతాః.

ప్ర. అ. జటాయుషః=జటాయువుయొక్క, వినాశేన=మరణముచేతను, రాజ్ఞః=రాజైన, దశరథస్య చ=దశరథుని మరణముచేతను, వైదేహ్యాః= సీతయొక్క, హరణేన చ=హరణముచేతను, హరయః=వానరులు, సంశయం గతాః=సంశయమును పొందినారు.

తా. జటాయువు, దశరథమహారాజు మరణించుటచేతను, సీతాహరణము [illegible]ను, ఇపుడు వానరులు సంశయస్థితిలో ఉన్నారు. 14

మూ. రామలక్ష్మణయోర్వాసశ్చారణ్యే సహ సీతయా, 15
రాఘవస్య చ బాణేన వాలినశ్చ తథా వధః,
రామకోపాదశేషాణాం రక్షసాం చ తథా వధః, 16
కైకేయ్యా వరదానేన ఇదం చ వికృతం కృతమ్.

ప్ర. అ. కైకేయ్యాః= కైకేయికి, వరదానేన=వరదానముచేత, సీతయా సహ= సీతతో కూడ, అరణ్యే=అరణ్యమునందు, రామలక్ష్మణయోః=రామలక్ష్మణులయొక్క, వాసః=నివాసము, తథా=మరియు, రాఘవస్య=రామునియొక్క, బాణేన=బాణముచేత, వాలినః=వాలియొక్క, వధశ్చ=వధయు, తథా= మరియు, రామకోపాత్=రాముని కోపమువలన, అశేషాణామ్=సమస్తమైన, రక్షసామ్=రాక్షసుల యొక్క, వధశ్చ=వధయు, ఇదమ్=ఈ, వికృతం చ= వికారము, కృతమ్=చేయబడినది.

తా. సీతతో కూడ రామలక్ష్మణులు అరణ్యములో నివసించుట, రాముని బాణముచేత వాలి వధ, రాముని కోపమువలన జనస్థానములోని సమస్తరాక్షసుల సంహారము, మనకు ఇపుడు వచ్చిపడిన ఈ మరణము, ఇవన్నీ కైకేయికి దశరథుడు వరమును ఇచ్చుట చేత కలిగినవి. 15,16

మూ. తదసుఖమనుకీర్తితం వచో
భువి పతితాంశ్చ నిరీక్ష్య వానరాన్,
భృశచకితమతిర్మహామతిః
కృపణముదాహృతవాన్ స గృధ్రరాజః. 17

ప్ర. అ. అనుకీర్తితమ్=పలుకబడిన, అసుఖమ్=సుఖకరము కాని, తత్=వచః=ఆ వచనమును (విని), భువి=నేలపై, పతితాన్=పడిన, వానరాన్=వానరులను, నిరీక్ష్య=చూచి, మహామతిః=గొప్ప బుద్ధి గల, సః=ఆ, గృధ్రరాజః=గృధ్రరాజైన సంపాతి, భృశచకితమతిః=మిక్కిలి భయపడిన బుద్ధి గలవాడై, కృపణమ్=దీనముగా, ఉదాహృతవాన్=పలికెను.

తా. నేలపై పడి ఉన్న ఆ వానరులను చూచి, వారు పలికిన విషాదకరములైన మాటలు విని, గొప్ప బుద్ధి గల ఆ సంపాతి చాల భయపడిన మనస్సుతో దీనముగా ఇట్లు పలికెను. 17

మూ. తత్తు శ్రుత్వా తథా వాక్యమజ్ఞదస్య ముఖోద్గతమ్,
అబ్రవీద్వచనం గృధ్రస్తీక్ష్ణతుణ్డో మహాస్వనః. 18

ప్ర. అ. తీక్ష్ణతుణ్డః=తీక్ష్ణమైన ముట్టి గల, మహాస్వనః=గొప్ప ధ్వని గల, గృధ్రః=సంపాతి, తథా=అట్లు, అజ్ఞదస్య=అంగదునియొక్క, ముఖోద్గతమ్=ముఖమునుండి బయలుదేరిన, తత్ వాక్యమ్=ఆ వాక్యము, శ్రుత్వా=విని, వచనమ్=వచనమును, అబ్రవీత్=పలికెను.

తా. తీక్ష్ణమైన ముట్టీ గొప్ప ధ్వనీ గల ఆ సంపాతి, ఆ విధముగా అంగదుడు పలికిన మాటలు విని ఇట్లు పలికెను. 18

మూ. కోఽయం గిరా ఘోషయతి ప్రాణైః ప్రియతరస్య మే,
జటాయుషో వధం భ్రాతుః కమ్పయన్నివ మే మనః. 19

ప్ర. అ. మే=నాకు, ప్రాణైఃప్రాణములతో, (కంటె), ప్రియతరస్య= మిక్కిలి ఇష్టుడైన, భ్రాతుఃసోదరుడైన, జటాయుషఃజటాయువుయొక్క, వధమ్=వధను గూర్చి, మే=నాయొక్క, మనఃమనస్సును, కమ్పయన్నివ=కంపింపచేయుచున్న వాడు వలె, గిరా=వాక్కుతో, ఘోషయతి= ఘోషించుచున్నాడు; అయమ్=ఇతడు, కఃఎవడు ?

తా. నా మనస్సు కంపించునట్లు, నా ప్రాణముల కంటె అధికముగా ఇష్టుడైన నా సోదరుడైన జటాయువు మరణమును గూర్చి చెప్పుచున్నవాడు, ఇత డెవడు ? 19

మూ. కథమాసీజ్జనస్థానే యుద్ధం రాక్షసగృధ్రయోః,
నామధేయమిదం భ్రాతుశ్చిరస్యాద్య మయా శ్రుతమ్. 20

ప్ర. అ. జనస్థానేజనస్థానమునందు, రాక్షసగృధ్రయోఃరాక్షసునకు, జటాయువునకు, యుద్ధమ్=యుద్ధము, కథమ్=ఎట్లు, ఆసీత్=ఆయెను ? భ్రాతుఃసోదరునియొక్క, ఇదం నామధేయమ్=ఈ పేరు, మయా=నాచేత, అద్య=నేడు, చిరస్య=చిరకాలమునకు, శ్రుతమ్=వినబడినది.

తా. జనస్థానములో రాక్షసునకు, జటాయువునకు యుద్ధము ఎట్లు జరిగినది ? నా సోదరుని పేరు నేను చాల కాలమునకు ఈ రోజు వినుచున్నాను. 20

మూ. ఇచ్ఛేయం గిరిదుర్గాచ్చ భవద్భిరవతారితుమ్,
యవీయసో గుణజ్ఞస్య శ్లాఘనీయస్య విక్రమైః. 21
అతిదీర్ఘస్య కాలస్య పరితుష్టోఽస్మి కీర్తనాత్.

ప్ర.అ. గిరిదుర్గాత్=ఈ పర్వతదుర్గమునుండి, భవద్భిఃమీచేత, అవతారితుమ్=దింపుటకు, ఇచ్ఛేయమ్=కోరుదును. గుణజ్ఞస్య= గుణములను ఎరిగినవాడు, విక్రమైఃపరాక్రమములచేత, శ్లాఘనీయస్య= శ్లాఘింపదగినవాడు అయిన, యవీయసఃనా తమ్మునియొక్క, అతిదీర్ఘస్య=చాల దీర్ఘమైన, కాలస్య=కాలమునకు, కీర్తనాత్=కీర్తించుటవలన, పరితుష్టఃఅస్మి=సంతోషించినాను.

తా. మీరు నన్ను ఈ పర్వతదుర్గమునుండి క్రిందకు దింపవలె నని కోరుచున్నాను. చాల కాలము తరువాత, గుణములు తెలిసినవాడు, పరాక్రమములచేత శ్లాఘింపదగినవాడు అయిన నా తమ్ముని గూర్చి మీరు

మాట్లాడుటచేత సంతోషించుచున్నాను. 21

మూ. తదిచ్ఛేయమహం శ్రోతుం వినాశం వానరర్షభాః, 22
భ్రాతుర్జటాయుషస్తస్య జనస్థాననివాసినః.

ప్ర.అ. వానరర్షభాః=ఓ ! వానరశ్రేష్ఠులారా ! తత్=ఆకారణమువలన, అహమ్=నేను, జనస్థాననివాసినః=జనస్థానమునందు నివసించుచున్న, భ్రాతుః=సోదరుడైన, తస్య=ఆ, జటాయుషః=జటాయువుయొక్క, వినాశమ్=మరణమును గూర్చి, శ్రోతుమ్=వినుటకు, ఇచ్ఛేయమ్= ఇచ్ఛయింతును.

తా. వానరశ్రేష్ఠులారా ! జనస్థానమునందు నివసించిన నా సోదరుడైన ఆ జటాయువు ఎట్లు మరణించినాడో వినుటకు కోరుచున్నాను. 22

మూ. తస్యైవ చ మమ భ్రాతుః సఖా దశరథః కథమ్, 23
యస్యై రామః ప్రియః పుత్రో జ్యేష్ఠో గురుజనప్రియః.

ప్ర. అ. గురుజనప్రియః=గురుజనుల ఇష్టుడైన, రామః =రాముడు, యస్య=ఎవనియొక్క, ప్రియః=ప్రియుడైన, జ్యేష్ఠః పుత్రః=జ్యేష్ఠపుత్రుడో, అట్టి, మమ భ్రాతుః=నా సోదరుడైన, తస్యైవ=ఆ జటాయువుయొక్క, సఖా= స్నేహితుడైన, దశరథః=దశరథుడు, కథమ్=ఏట్లు మరణించినాడు ?

తా. గురుజనులకు ఇష్టుడైన రాముడు, ఏ దశరథునకు ప్రియుడైన జ్యేష్ఠపుత్రుడో నా సోదరుని మిత్రుడైన ఆ దశరథుడు ఎట్లు మరణించినాడు? 23

మూ. సూర్యాంశుదగ్ధపక్షత్వాన్న శక్నోమి విసర్పితుమ్, 24
ఇచ్ఛేయం పర్వతాదస్మాదవతర్తు మరిన్దమాః.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కింధాకాణ్డే
షట్పఞ్చాశః సర్గః.

ప్ర. అ. అరిన్దమాః=శత్రువులను పీడించు ఓ వానరులారా ! సూర్యాంశు దగ్ధపక్షత్వాత్=సూర్యకిరణములచేత కాల్చివేయబడిన రెక్కలు గలవాడనగుటవలన, విసర్పితుమ్=చలించుటకు, న శక్నోమి=సమర్థుడను కాను. అస్మాత్=ఈ, పర్వతాత్=పర్వతమునుండి, అవతర్తుమ్=దిగుటకు, ఇచ్ఛేయమ్=కోరుదును.

తా. ఓ ! శత్రుసంహారకులారా ! సూర్యకిరణములచే నా రెక్కలు కాలి పోవుటచేత, నేను కదలజాలను. ఈ పర్వతమునుండి క్రిందకు దింపవలె నని కోరుచున్నాను. 24

"బాలానందిని" యను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో ఏబదిఆరవ సర్గ సమాప్తము.

అథ సప్తపఞ్చాశః సర్గః

[అంగదుడు సంపాతిని పర్వతమునుండి క్రిందికి దింపి రాముని వనప్రవేశము మొదలు తమ ప్రాయోపవేశము వరకు జరిగిన వృత్తాంతమును తెలుపుట.]

మూ. శోకాదభ్రిష్టస్వరమపి శ్రుత్వా వానరయూథపాః,
శ్రద్దధుర్నైవ తద్వాక్యం కర్మణా తస్య శఙ్కితాః. 1

ప్ర. అ. వానరయూథపాః=వానరసేనానాయకులు, శోకాత్=శోకమువలన, భ్రష్టస్వరమపి=భ్రష్టమైన స్వరము కలదైనను, తద్వాక్యమ్=ఆతని వాక్యమును, శ్రుత్వా=విని, తస్య=వానియొక్క, కర్మణా=కర్మచేత, శఙ్కితాః= శంకించినవారై, నైవ శ్రద్దధుః=నమ్మలేదు.

తా. వానరసేనానాయకులు, ఆతని కంఠధ్వని శోకము వలన కలుషమై యున్నను ఆతడు ఏమి చేయునో అని శంకించుచు నమ్మలేదు. 1

మూ. తే ప్రాయమువిష్టాస్తు దృష్ట్వా గృధ్రం ప్లవఙ్గమాః,
చక్రుర్బుద్ధిం తదా రౌద్రాం సర్వాన్నో భక్షయిష్యతి. 2

ప్ర. అ. ప్రాయమ్ ఉపవిష్టాః=ప్రాయోపవేశము చేసిన, తే ప్లవఙ్గమాః=ఆ వానరులు, గృధ్రమ్=సంపాతిని, దృష్ట్వా=చూచి, తదా=అపుడు, నః= మనలను, సర్వాన్=అందరిని, భక్షయిష్యతి=భక్షించగలడు అని, రౌద్రామ్= భయంకరమైన, బుద్ధిమ్=బుద్ధిని, చక్రుః=చేసిరి.

తా. అపుడు ప్రాయోపవేశము చేయుచున్న వానరులు సంపాతిని చూచి, ఇతడు మనలను అందరిని భక్షించగలడు అని భయంకరమైన ఆలోచన చేసిరి.2

మూ. సర్వథా ప్రాయమాసీనాన్యది నో భక్షయిష్యతి,
కృతకృత్యా భవిష్యామః క్షిప్రం సిద్ధిమితో గతాః. 3

ప్ర. అ. ప్రాయమ్ ఆసీనాన్=ప్రాయోపవేశము చేయుచున్న, నః=మనలను, భక్షయిష్యతి యది=భక్షించినట్లైతే, ఇతః=ఇక్కడినుండి, క్షిప్రమ్= శీఘ్రముగా, సిద్ధిమ్=కార్యసిద్ధిని, గతాః=పొందినవారమై, సర్వథా=అన్ని విధముల, కృత కృత్యాః=కృతకృత్యులము, భవిష్యామః=కాగలము.

తా. ప్రాయోపవేశము చేయుచున్న మనలను ఇతడు భక్షించినచో మనము అన్ని విధముల కృతకృత్యుల మగుదుము. మన కోరిక శీఘ్రముగా తీరును.3

మూ. ఏతాం బుద్ధిం తతశ్చక్రుః సర్వే తే హరియూథపాః,
అవతార్య గిరేః శృఙ్గాద్గృధ్రమాహాఙ్గదస్తదా. 4

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సర్వే=సమస్తమైన, తే హరియూథపాః=ఆ వానర సేనానాయకులు, ఏతామ్=ఈ, బుద్ధిమ్=ఆలోచనను, చక్రుః=చేసిరి. తదా=అపుడు, అఙ్గదః=అంగదుడు, గృధ్రమ్=సంపాతిని, గిరేః= పర్వతముయొక్క, శృఙ్గాత్=శిఖరమునుండి, అవతార్య=దింపి, ఆహ= పలికెను.

తా. ఆ వానరనాయకు లందరు ఈ విధముగా ఆలోచించుకొనిరి. అపుడు అంగదుడు సంపాతిని పర్వతశిఖరమునుండి దింపి ఇట్లు పలికెను. 4

మూ. బభూవర్క్షరజో నామ వానరేన్ద్రోః ప్రతాపవాన్,
మమార్యః పార్థివః పక్షిన్ ధార్మికో తస్య చాత్మజౌ. 5
సుగ్రీవశ్చైవ వాలీ చ పుత్రౌ ఘనబలావుభౌ,
లోకావిశ్రుతకర్మాభూద్రాజా వాలీ పితా మమ. 6

ప్ర. అ. పక్షిన్=ఓ ! పక్షీ ! ప్రతాపవాన్=ప్రతాపవంతుడు, వానరేన్ద్రోః= వానరప్రభువు, మమ=నాకు, ఆర్యః=పితామహుడు అయిన, ఋక్షరజో నామ= ఋక్షరజుడు అను పేరు గల, పార్థివః=రాజు, బభూవ=ఉండెను. ఘన బలౌ=అధికమైన బలము గల, ఉభౌ=ఇద్దరైన, సుగ్రీవశ్చైవ= సుగ్రీవుడు, వాలీ చ=వాలియు, తస్య=అతనియొక్క, ధార్మికౌ= ధార్మికులైన, ఆత్మజౌ= ఔరసులైన, పుత్రౌ=పుత్రులు. మమ=నాయొక్క, పితా=తండ్రియైన, వాలీ=వాలి, లోకే=లోకమునందు, విశ్రుతకర్మా= ప్రసిద్ధమైన పనులు గల, రాజా=వానరరాజుగా, అభూత్=ఆయెను.

తా. ఓ ! పక్షీ ! ప్రతాపవంతుడు, వానరప్రభువు అయిన ఋక్షరజుడను ఒక రాజు ఉండెను. ఆతడు నా పితామహుడు. ధార్మికులు, గొప్ప బలము గలవారు అయిన వాలిసుగ్రీవులు ఆతని ఔరస పుత్రులు. వానరరాజైన నా తండ్రి వాలి లోకములో పరాక్రమాదులచే ప్రసిద్ధి పొందినవాడు. 5,6

మూ. రాజా కృత్స్నస్య జగతః ఇక్ష్వాకూణాం మహారథః,
రామో దాశరథిః శ్రీమాన్ప్రవిష్టో దణ్డకావనమ్. 7
లక్ష్మణేన సహ భ్రాత్రా వైదేహ్యా సహ భార్యయా
పితుర్నిదేశనిరతో ధర్మ్యం పన్థానమాశ్రితః. 8

ప్ర. అ. ఇక్ష్వాకూణామ్=ఇక్ష్వాకువంశీయులలో, మహారథః=మహారథుడు, కృత్స్నస్య=సమస్తమైన, జగతః=జగత్తునకు, రాజా=రాజు, శ్రీమాన్=శ్రీమంతుడు, దాశరథిః=దశరథకుమారుడు అయిన, రామః= రాముడు, పితుః=తండ్రియొక్క, నిదేశనిరతః=ఆజ్ఞయందు ఆసక్తి కలవాడై, ధర్మ్యమ్=ధర్మసమ్మతమైన, పన్థా

నమ్=మార్గమును, ఆశ్రితః= ఆశ్రయించినవాడై, భ్రాత్రా=సోదరుడైన, లక్ష్మణేన సహ=లక్ష్మణునితోను, భార్యయా=భార్యయైన, వైదేహ్యా సహ=సీతతోను, దణ్డకావనమ్= దండకావనమును, ప్రవిష్టః=ప్రవేశించినాడు.

తా. ఇక్ష్వాకువంశీయులలో మహారథుడు, సకలజగత్తునకు రాజు, శ్రీమంతుడు, దశరథకుమారుడు అయిన రాముడు ధర్మమార్గమును అవలంబించి తండ్రి ఆజ్ఞను పాలించుచు, సోదరుడైన లక్ష్మణునితోను భార్యయైన సీతతోను కలిసి దండకారణ్యములో ప్రవేశించినాడు. 7,8

మూ. తస్య భార్యా జనస్థానాద్రావణేన హృతా బలాత్,
రామస్య తు పితుర్మిత్రం జటాయుర్నామ గృధ్రరాట్, 9
దదర్శ సీతాం వైదేహీం హ్రియమాణాం విహాయసా.

ప్ర. అ. తస్య=అతనియొక్క, భార్యా=భార్య, జనస్థానాత్= జనస్థానము నుండి, రావణేన=రావణునిచేత, బలాత్=బలాత్కారముగా, హృతా=హరింపబడినది. రామస్య=రాముని యొక్క, పితుః=తండ్రియొక్క, మిత్రమ్=మిత్రుడైన, జటాయు ర్నామ=జటాయు వను పేరు గల, గృధ్రరాట్= గృధ్రరాజు, విహాయసా=ఆకాశము చేత, హ్రియమాణామ్=హరించబడుచున్న, వైదేహీమ్=విదేహరాజకుమారి యైన, సీతామ్=సీతను, దదర్శ=చూచెను.

తా. ఆ రాముని భార్యను రావణుడు జనస్థానమునుండి బలాత్కారముగా అపహరించెను. రాముని తండ్రి మిత్రుడైన జటాయు వను గృధ్రరాజు ఆకాశ మార్గమునందు అపహరింపబడుచున్న ఆ సీతను చూచెను. 9

మూ. రావణం విరథం కృత్వా స్థాపయిత్వా చ మైథిలీమ్, 10
పరిశ్రాన్తశ్చ వృద్ధశ్చ రావణేన హతో రణే.

ప్ర. అ. రావణమ్=రావణుని, విరథమ్=రథము లేనివానినిగా, కృత్వా= చేసి, మైథిలీం చ=సీతను, స్థాపయిత్వా=నిలిపి, పరిశ్రాన్తశ్చ= అలసిపోయిన, వృద్ధశ్చ=వృద్ధుడైన, జటాయువు, రణే=రణమునందు, రావణేన=రావణునిచేత, హతః=చంపబడినాడు.

తా. వృద్ధుడైన జటాయువు రావణుని రథము లేనివానినిగా చేసి సీతను నిలిపి అలసిపోయెను. అపుడు ఆతనిని యుద్ధములో రావణుడు చంపివేసెను.10

మూ. ఏవం గృధ్రో హతస్తేన రావణేన బలీయసా, 11
సంస్కృతశ్చాపి రామేణ జగామ గతిముత్తమామ్.

ప్ర. అ. గృధ్రః=జటాయువు, ఏవమ్=ఈ విధముగా, బలీయసా= బలవంతుడైన, తేన రావణేన=ఆ రావణునిచేత, హతః=చంపబడినాడు. రామేణ=రాము నిచేత, సంస్కృతశ్చాపి=సంస్కరింపబడినవాడై, ఉత్తమాం గతిమ్=ఉత్తమగతిని,

జగామ=పొందెను.

తా. బలశాలియైన ఆ రావణుడు జటాయువును ఈ విధముగా చంపెను. ఆ జటాయువు రామునిచేత సంస్కరింపబడి ఉత్తమగతిని పొందెను. 11

మూ. తతో మమ పితృవ్యేణ సుగ్రీవేణ మహాత్మనా, 12
చకార రాఘవః సఖ్యం సోఽవధీత్ పితరం మమ.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రాఘవః=రాముడు, మమ=నాయొక్క, పితృవ్యేణ=పినతండ్రియైన, మహాత్మనా=మహాత్ముడైన, సుగ్రీవేణ= సుగ్రీవునితో, సఖ్యమ్=స్నేహమును, చకార=చేసెను. సః=అతడు, మమ=నాయొక్క, పితరమ్=తండ్రిని, అవధీత్=చంపెను.

తా. పిమ్మట రాముడు నా పినతండ్రియైన, బుద్ధిశాలియైన సుగ్రీవునితో స్నేహము చేసెను. రాముడు నా తండ్రిని చంపెను. 12

మూ. మమ పిత్రా విరుద్ధో హి సుగ్రీవః సచివైః సహ, 13
నిహత్య వాలినం రామస్తతస్తమభిషేచయత్.

ప్ర. అ. సుగ్రీవః=సుగ్రీవుడు, సచివైః సహ=తన మంత్రులతో కూడ, మమ=నాయొక్క, పిత్రా=తండ్రితో, విరుద్ధః=విరోధము పొందినాడు. రామః=రాముడు, వాలినమ్=వాలిని, నిహత్య=చంపి, తతః= అటుపిమ్మట, తమ్=వానిని, అభిషేచయత్=అభిషిక్తుని చేసెను.

తా. మంత్రులతో కూడిన సుగ్రీవుడు నా తండ్రితో విరోధము చేసెను. రాముడు వాలిని చంపి ఆ సుగ్రీవుని రాజ్యాభిషిక్తుని చేసెను. 13

మూ. స రాజ్యే స్థాపితస్తేన సుగ్రీవో వానరేశ్వరః, 14
రాజా వానరముఖ్యానాం తేన ప్రస్థాపితా వయమ్.

ప్ర. అ. తేన=ఆ రామునిచేత, రాజ్యే=రాజ్యమునందు, స్థాపితః= స్థాపించబడిన, వానరేశ్వరః=వానరనాయకుడైన, సః సుగ్రీవః=ఆ సుగ్రీవుడు, వానర ముఖ్యానామ్=వానరశ్రేష్ఠులకు, రాజా=రాజు. తేన=అతనిచేత, వయమ్=మేము, ప్రస్థాపితాః=పంపబడితిమి.

తా. వానరనాయకుడైన ఆ సుగ్రీవుడు రామునిచే రాజ్యమునందు స్థాపింపబడి ఇపుడు వానరశ్రేష్ఠుల రాజుగా ఉన్నాడు. ఆతడు మమ్ములను పంపినాడు. 14

మూ. ఏవం రామప్రయుక్తాస్తు మార్గమాణాస్తతస్తతః, 15
వైదేహీం నాధిగచ్ఛామో రాత్రౌ సూర్యప్రభామివ.

ప్ర. అ. ఏవమ్=ఈ విధముగా, రామప్రయుక్తాః=రామునిచేత ప్రేరేపిం

పబడిన వారమై, తతస్తతః=అక్కడక్కడ, మార్గమాణాః=వెదకుచు, రాత్రౌ=రాత్రియందు, సూర్యప్రభామివ=సూర్యకాంతిని వలె, వైదేహీమ్=సీతను, నాధిగచ్ఛామః=పొందలేకపోతిమి.

తా. రామునిచేత పంపబడిన మేము అక్కడక్కడ వెదకినను రాత్రియందు సూర్యకాంతివలె సీత మాకు ఎక్కడా కనబడలేదు. 15

మూ. తే వయం దణ్డకారణ్యం విచిత్య సుసమాహితాః, 16
అజ్ఞానాత్తు ప్రవిష్టాః స్మ ధరణ్యా వివృతం బిలమ్.

ప్ర. అ. తే వయమ్=అట్టి మేము, సుసమాహితాః=బాగుగా సావధానచిత్తులమై, దండకారణ్యమ్=దండకారణ్యమును, విచిత్య=వెదకి, అజ్ఞానాత్=అజ్ఞానమువలన, ధరణ్యాః=భూమియొక్క, వివృతమ్=తెరచి యున్న, బిలమ్=బిలమును, ప్రవిష్టాః స్మ=ప్రవేశించితిమి.

తా. మేము సావధానమైన మనస్సుతో దండకారణ్యమును వెదకి భూమిపై ఒక బిలము తెరచి ఉండగా తెలియక దానిలో ప్రవేశించితిమి. 16

మూ. మయస్య మాయావిహితం తద్బిలం చ విచిన్వతామ్, 17
వ్యతీతస్తత్ర నో మాసో యో రాజ్ఞా సమయః కృతః.

ప్ర. అ. మయస్య=మయునియొక్క, మాయావిహితమ్=మాయచేత నిర్మింపబడిన, తత్=ఆ, బిలమ్=బిలమును, విచిన్వతామ్=వెదకుచున్న, నః=మాకు, యః=ఏది, రాజ్ఞా=రాజుచేత, సమయః=సమయముగా, కృతః=నిర్ణయింపబడినదో, మాసః=ఆ మాసము, తత్ర=అక్కడ, వ్యతీతః=గడచిపోయినది.

తా. మేము మయుని మాయచే నిర్మింపబడిన ఆ బిలమును వెదకుచుండగా రాజు గడువుగా ఇచ్చిన మాసము అక్కడనే గడచిపోయినది. 17

మూ. తే వయం కపిరాజస్య సర్వే వచనకారిణః, 18
కృతాం సంస్థామతిక్రాన్తా భయాత్ప్రాయముపాసితాః.

ప్ర. అ. కపిరాజస్య=సుగ్రీవునియొక్క, వచనకారిణః=వచనమును చేయు, సర్వే=సమస్తమైన, తే వయమ్=అట్టి మేము, కృతామ్=చేయబడిన, సంస్థామ్=నియమమును, అతిక్రాన్తాః=అతిక్రమించినవారమై, భయాత్=భయమువలన, ప్రాయమ్ ఉపాసితాః=ప్రాయోపవేశము చేయుచున్నాము.

తా. సుగ్రీవుని ఆజ్ఞను పాలించు మేమందరము ఆతడు చేసిన నియమమును అతిక్రమించుటచే భయపడి ప్రాయోపవేశము చేయుచున్నాము.

మూ. క్రుద్ధే తస్మింస్తు కాకుత్స్థే సుగ్రీవే చ సలక్ష్మణే, 19
గతానామపి సర్వేషాం తత్ర వో నాస్తి జీవితమ్.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కింధాకాణ్డే
పఞ్చాశః పర్గః.

ప్ర. అ. తస్మిన్=ఆ, కాకుత్స్థే=రాముడు, సలక్ష్మణే=లక్ష్మణునితో కూడిన, సుగ్రీవే చ=సుగ్రీవుడు, క్రుద్ధే=కోపగించినవా డగుచుండగా, తత్ర=అక్కడకు, గతానామపి= వెళ్లినవారమైనను, నః=మాకు, సర్వేషామ్=అందరికి, జీవితమ్=జీవితము, నాస్తి= లేదు.

తా. రామునకు, సుగ్రీవునకు, లక్ష్మణునకు కోపము కలిగించిన పిమ్మట మేమందరము అక్కడకు వెళ్లినను మాకు జీవితము ఉండదు.

"బాలానందిని" యను శ్రీమద్రామాయణాంధ్ర వ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో
ఏబది ఏడవ సర్గ సమాప్తము.

అథ అష్టపఞ్చాశః పర్గః

[సంపాతి తన రెక్కలు కాలిపోయిన వృత్తాంతమును చెప్పుట. రావణుని నివాసస్థానమును గూర్చి తెలుపుట. వానరుల సహాయముతో సముద్రతీరమునకు వెళ్ళి సోదరునకు తర్పణము లిచ్చుట.]

మూ. ఇత్యుక్తః కరుణం వాక్యం వానరైస్త్యక్తజీవితైః,
పబాష్పో వానరాన్గృధ్రః ప్రత్యువాచ మహాస్వనః. 1

ప్ర. అ. త్యక్తజీవితైః= విడువబడిన ప్రాణములు గల, వానరైః= వానరులచేత, ఇతి= ఇట్లు, కరుణమ్= జాలిగొలుపు, వాక్యమ్= వాక్యమును, ఉక్తః= పలుకబడిన, మహాస్వనః= గొప్ప ధ్వని గల, గృధ్రః= సంపాతి, పబాష్పః= కన్నీటితో కూడిన వాడై, వానరాన్= వానరులను గూర్చి, ప్రత్యువాచ= తిరిగి పలికెను.

తా. ప్రాణములు విడచుటకు సిద్ధమైన ఆ వానరులు పలికిన జాలిగొలుపు మాటలు విని సంపాతి కన్నీళ్లు కార్చుచు ఉచ్చైఃస్వరముతో వారితో ఇట్లనెను. 1

మూ. యవీయాన్ స మమ భ్రాతా జటాయుర్నామ వానరాః,
యమాఖ్యాత హతం యుద్ధే రావణేన బలీయసా. 2

ప్ర. అ. వానరాః= వానరులారా ! యమ్= ఎవనిని, బలీయసా= బలవంతుడైన, రావణేన= రావణునిచేత, యుద్ధే= యుద్ధమునందు, హతమ్= చంపబడినవానినిగా, ఆఖ్యాత= చెప్పుచున్నారో, జటాయుః నామ= జటాయు వను పేరు గల, సః= అతడు, మమ= నాయొక్క, యవీయాన్= చిన్నవాడైన, భ్రాతా= సోదరుడు.

తా. వానరులారా ! బలవంతుడైన రావణునిచేత యుద్ధములో చంపబడినట్లు మీరు చెప్పుచున్న ఆ జటాయువు నా తమ్ముడు. 2

మూ. వృద్ధభావాదపక్షత్వాచ్ఛ్రుణ్వం స్తదపి మర్షయే,
న హి మే శక్తిరస్త్యద్య భ్రాతుర్వైరవిమోక్షణే. 3

ప్ర. అ. తత్= దానిని, శ్రుణ్వన్ అపి= వినుచున్నవాడ నైనను, వృద్ధభావాత్= ముసలివాడ నగుటవలనను, అపక్షత్వాత్= రెక్కలు లేనివాడనగుటవలనను, మే= నాకు, అద్య= ఇపుడు, భ్రాతుః= సోదరునియొక్క, వైరవిమోక్షణే= వైరమును విడిపించుటయందు, (వైరమునకు ప్రతీకారము చేయుటయందు) శక్తిః= శక్తి, నాస్తి హి= లేదు కదా !

తా. నేను ఈ విషయము విన్నను వార్ధక్యముచేతను, నాకు రెక్కలు లేకపోవుటచేతను సహించి ఉన్నాను. నా సోదరుని వైరమునకు ప్రతీకారము చేయుటకు నాకు ఇపుడు శక్తి లేదు. 3

మూ. పురా వృత్రవధే వృత్తే స చాహం చ జయైషిణౌ,
ఆదిత్యముపయాతౌ స్వో జ్వలన్తం రశ్మిమాలినమ్. 4

ప్ర. అ. పురా= పూర్వము, వృత్రవధే= వృత్రాసురవధ, వృత్తే= జరిగినదగుచుండగా, స చ= అతడు, అహం చ= నేను, జయైషిణౌ= జయమును కోరుచున్నవారమై, జ్వలన్తమ్= ప్రజ్వలించుచున్న, రశ్మిమాలినమ్= కిరణముల పంక్తి గల, ఆదిత్యమ్= సూర్యుని గూర్చి, ఉపయాతౌ= వెళ్ళినవారము, స్వః= అగుచున్నాము(అయితిమి).

తా. పూర్వము వృత్రాసురవధ జరిగిన కాలములో ఆ జటాయువు, నేను జయమును కోరుచు (పోటీ పడుచు) కిరణముల పంక్తులతో ప్రజ్వలించుచున్న సూర్యమండలము వైపు ఎగిరితిమి. 4

మూ. ఆవృత్యాకాశమార్గేణ జవేన స్మ గతౌ భృశమ్,
మధ్యం ప్రాప్తే తు సూర్యే తు జటాయురవసీదతి. 5

ప్ర. అ. ఆకాశమార్గేణ= ఆకాశమార్గముచేత, ఆవృత్య= ఆవరించి, భృశమ్= మిక్కిలి, జవేన= వేగముతో, గతౌ స్మ= వెళ్లితిమి. సూర్యే= సూర్యుడు, మధ్యమ్= ఆకాశమధ్యమును, ప్రాప్తే తు= పొందగానే, జటాయుస్తు= జటాయువైతే, అవసీదతి= క్షీణించెను.

తా. మేమిద్దరము మహావేగముతో ఆకాశమార్గమును ఆవరించి వెళ్ళితిమి. సూర్యుడు ఆకాశమధ్యమును చేరగానే జటాయువు క్షీణించెను. 5

మూ. తమహం భ్రాతరం దృష్ట్వా సూర్యరశ్మిభిరర్దితమ్,
పక్షాభ్యాం ఛాదయామాస స్నేహాత్పరమవిహ్వలమ్. 6

ప్ర. అ. భ్రాతరమ్= సోదరుడైన, తమ్= అతనిని, సూర్యరశ్మిభిః= సూర్యకిరణములచేత, అర్దితమ్= పీడింపబడినవానినిగా, దృష్ట్వా= చూచి, పరమవిహ్వలమ్= చాల వ్యాకులుడైన అతనిని, అహమ్= నేను, స్నేహాత్= స్నేహమువలన, పక్షాభ్యామ్= రెక్కలతో, ఛాదయామాస= కప్పితిని.

తా. నా సోదరుడైన జటాయువు సూర్యకిరణములచేత పీడింపబడుట చూచి నేను చాల వ్యాకులుడైన అతనిని స్నేహమువలన రెక్కలతో కప్పితిని. 6

మూ. విద్ధ్యపత్రః పతితో విద్ధ్యేఽహం వానరర్షభాః,
అహమస్మిన్ వసన్ భ్రాతుః ప్రవృత్తిం నోపలక్షయే. 7

ప్ర. అ. వానరర్షభాః= ఓ ! వానరశ్రేష్ఠులారా ! అహమ్= నేను,

నిర్లగపత్రః= కాల్చివేయబడిన రెక్కలు గలవాడనై, విన్ధ్యే= వింధ్యపర్వతమునందు, పతితః= పడితిని. అస్మిన్= దీనియందు, వసన్= నివసించుచున్న, అహమ్= నేను, భ్రాతుః= సోదరునియొక్క, ప్రవృత్తిమ్= వార్తను, నోపలక్షయే= తెలుసుకొనను.

తా. ఓ ! వానరశ్రేష్ఠులారా ! రెక్కలు కాలిపోవుటచే నేను ఈ వింధ్యపర్వతముపై పడిపోయితిని. ఇక్కడ నివసించుచున్న నాకు నా సోదరుని వృత్తాంతము తెలియలేదు. 7

మూ. జటాయుషస్త్వేవముక్తో భ్రాత్రా సమ్పాతినా తదా,
యువరాజో మహాప్రాజ్ఞః ప్రత్యువాచాఙ్గదస్తదా. 8

ప్ర. అ. తదా= అపుడు, జటాయుషః= జటాయువుయొక్క, భ్రాత్రా= సోదరుడైన, సంపాతినా= సంపాతిచేత, ఏవమ్= ఇట్లు, ఉక్తః= పలుకబడిన, మహాప్రాజ్ఞః= మహాబుద్ధిమంతుడు, యువరాజః= యువరాజు అయిన, అఙ్గదః= అంగదుడు, తదా= అపుడు, ప్రత్యువాచ= తిరిగి పలికెను.

తా. జటాయువు సోదరుడైన సంపాతి మాటలు విని, అపుడు యువరాజు, మహాబుద్ధిమంతుడు అయిన అంగదుడు మరల ఇట్లు పలికెను. 8

మూ. జటాయుషో యది భ్రాతా శ్రుతం తే గదితం మయా,
ఆఖ్యాహి యది జానాపి నిలయం తస్య రక్షసః. 9

ప్ర.అ. తే= నీయొక్క, గదితమ్= వచనమును, మయా= నాచేత, శ్రుతమ్= వినబడినది. జటాయుషః= జటాయువుయొక్క, భ్రాతా యది= సోదరుడ వైనచో, జానాపి యది= ఎరిగున్నచో, తస్య= ఆ, రక్షసః= రాక్షసునియొక్క, నిలయమ్= స్థానమును గూర్చి, ఆఖ్యాహి= చెప్పుము.

తా. నీ మాట లన్నింటిని వింటిని. నీవు జటాయువు సోదరుడి వైనచో ఆ రాక్షసుని స్థానమును గూర్చి నీకు తెలిసినచో చెప్పుము. 9

మూ. అదీర్ఘదర్శినం తం వై రావణం రాక్షసాధమమ్,
అన్తికే యది వా దూరే యది జానాపి శంస నః. 10

ప్ర. ఆ. అదీర్ఘదర్శినమ్= దీర్ఘదృష్టి లేని, రాక్షసాధమమ్= రాక్షసాధముడైన, తం రావణమ్= ఆ రావణుని గూర్చి, అన్తికే= సమీపమునందు గాని, దూరే యది వా= దూరమునందు గాని, జానాసి యది= ఎరిగి ఉన్నట్లైతే, నః= మాకు, శంస= చెప్పుము.

తా. దీర్ఘదృష్టి లేని ఆ రాక్షసాధముడైన రావణుడు ఇక్కడకు సమీపమునందు గాని, దూరమునందు కాని ఎక్కడ ఉన్నాడో నీకు తెలిసినచో చెప్పుము. 10

మూ. తతో ఽబ్రవీన్మహాతేజా భ్రాతా జ్యేష్ఠో జటాయుషః,
ఆత్మానురూపం వచనం వానరాన్సమ్ప్రహర్షయన్. 11

ప్ర. అ. తతః= అటుపిమ్మట, జటాయుషః= జటాయువుయొక్క, జ్యేష్ఠః భ్రాతా= జ్యేష్ఠసోదరుడు, మహాతేజాః= గొప్ప తేజస్సు కలవాడు అయిన సంపాతి, వానరాన్= వానరులను, ఆత్మానురూపమ్= తనకు తగిన, వచనమ్= వచనమును, అబ్రవీత్= పలికెను.

తా. పిమ్మట మహాతేజశ్శాలి, జటాయువు జ్యేష్ఠసోదరుడు అయిన సంపాతి వానరులకు సంతోషము కలిగించుచు తనకు తగిన మాటను ఇట్లు పలికెను. 11

మూ. నిర్లూనపక్షో గృధ్రో ఽహం గతవీర్యః ప్లవఙ్గమాః,
వాఙ్మాత్రేణాపి రామస్య కరిష్యే సాహ్యముత్తమమ్. 12

ప్ర. అ. ప్లవఙ్గమాః= వానరులారా ! నిర్లూనపక్షః= కాల్చివేయబడిన రెక్కలు గల, గతవీర్యః= పోయిన పరాక్రమముగల, గృధ్రః= గృధ్రమునైన, అహమ్= నేను, వాఙ్మాత్రేణాపి= మాట మాత్రము చేతనైనా, రామస్య= రామునకు, ఉత్తమమ్= ఉత్తమమైన, సాహ్యమ్= సహాయమును, కరిష్యే= చేయగలను.

తా. ఓ వానరులారా ! రెక్కలు కాలిపోయి, పరాక్రమము నశించిన గ్రద్ద నైన నేను మాటమాత్రముచేతనైన రామునకు ఉత్తమమైన సహాయము చేసెదను.

మూ. జానామి వారుణాన్లోకాన్ విష్ణోస్త్రైవిక్రమానపి,
దేవాసురవిమర్దాంశ్చ హ్యమృతస్య విమన్థనమ్. 13

ప్ర. అ. వారుణాన్=వరుణునకు సంబంధించిన, లోకాన్=లోకములను, త్రైవిక్రమాన్=మూడుపాదన్యాసములకు సంబంధించిన, విష్ణోః=విష్ణువుయొక్క, లోకాన్=లోకములను, దేవాసురవిమర్దాంశ్చ=దేవాసురయుద్ధములను, అమృతస్య=అమృతముయొక్క, విమన్థనమ్=మథనమును, జానామి= ఎరుగుదును.

తా. జలము అధికముగా ఉండు వరుణలోకములను, విష్ణువు మూడు అడుగులచేత ఆక్రమించిన భూమ్యాదిలోకములను, దేవాసురయుద్ధములను, అమృతమథనమును నేను ఎరుగుదును. 13

మూ. రామస్య యదిదం కార్యం కర్తవ్యం ప్రథమం మయా,
జరయా చ హృతం తేజః ప్రాణాశ్చ శిథిలా మమ. 14

ప్ర. అ. రామస్య=రామునియొక్క, యత్=ఏ, ఇదం కార్యమ్=ఈ కార్య మున్నదో అది, మయా=నాచేత, ప్రథమమ్=ముందుగా, కర్తవ్యమ్= చేయదగినది. జరయా=ముసలితనముచేత, మమ=నాయొక్క, తేజః= తేజస్సు, హృతమ్=హరింపబడినది. ప్రాణాశ్చ=ప్రాణములు కూడ, శిథిలాః= శిథిలమైనవి.

తా. నేను ఈ రాముని కార్యమును ముందుగా చేయవలయును. ముసలితనము నా తేజస్సును హరించివేసినది. ప్రాణములు శిథిలము లైనవి.14

మూ. తరుణీ రూపసమ్పన్నా సర్వాభరణభూషితా,
హ్రియమాణా మయా దృష్టా రావణేన దురాత్మనా. 15
క్రోశన్తీ రామ రామేతి లక్ష్మణేతి చ భామినీ,
భూషణావ్యపవిధ్యన్తీ గాత్రాణి చ విధున్వతీ. 16

ప్ర. అ. దురాత్మనా=దురాత్ముడైన, రావణేన=రావణునిచేత, హ్రియమాణా=హరించబడుచున్నది, తరుణీ=యౌవనవంతురాలు, రూపసమ్పన్నా=సౌందర్యముతో కూడినది, సర్వాభరణభూషితా=సమస్త అలంకారములచేత అలంకరింపబడినది, రామరామేతి=రామా ! రామా అని, లక్ష్మణేతి చ=లక్ష్మణా ! అని, క్రోశన్తీ=అరచుచున్నదీ, భూషణాని=అలంకారములను, అపవిధ్యన్తీ=విసిరి వేయుచున్నది, గాత్రాణి=అవయవములను, విధున్వతీ= కదల్చుచున్నది అయిన, భామినీ=స్త్రీ, మయా=నాచేత, దృష్టా= చూడబడినది.

తా. రూపసంపన్నురాలు, సమస్తమైన అలంకారములు అలంకరించుకొన్నది అయిన ఒక యువతిని, దుర్బుద్ధియైన రావణుడు హరించికొనిపోవుచుండగా నేను చూచితిని. ఆమె అలంకారములను క్రిందపడవేయుచు అవయవములు కొట్టుకొనుచు, రామా ! రామా ! లక్ష్మణా ! అని అరచుచుండెను. 15,16

మూ. సూర్యప్రభేవ శైలాగ్రే తస్యాః కౌశేయముత్తమమ్,
అపితే రాక్షసే భాతి యథా విద్యుదివామ్బరే. 17

ప్ర. అ. అపితే=నల్లనైన, రాక్షసే=రాక్షసునియందు, తస్యాః=ఆమెయొక్క, ఉత్తమమ్=ఉత్తమమైన, కౌశేయమ్=పట్టువస్త్రము, శైలాగ్రే=పర్వతాగ్రమునందు, సూర్యప్రభేవ =సూర్యకాంతి వలె, అమ్బరే=ఆకాశమునందు, యథా= ఎట్లు, విద్యుదివ=మెరుపు వలె, భాతి=ప్రకాశించుచున్నది.

తా. నల్లనైన ఆ రాక్షసుని శరీరముమీద ఉత్తమమైన ఆమె పట్టు వస్త్రము పర్వతాగ్రము మీద సూర్యకాంతి వలె, ఆకాశము మీద మెరుపు వలె ప్రకాశించుచుండెను. 17

మూ. తాం తు పీతామహం మన్యే రామస్య పరికీర్తనాత్,
శ్రూయతాం మే కథయతో విలయం తస్య రక్షసః. 18

ప్ర. అ. రామస్య=రామునియొక్క, పరికీర్తనాత్=కీర్తనమువలన, తామ్=ఆమెను, పీతామ్=పీతనుగా, అహమ్=నేను, మన్యే= తలచుచున్నాను. తస్య=ఆ, రక్షసః=రాక్షసునియొక్క, విలయమ్= నివాసమును గూర్చి, కథయతః=చెప్పుచున్న, మే=నాకు, శ్రూయతామ్= వినబడుగాక !

తా. ఆమె రాముని పేరు కీర్తించుచుండెను గాన ఆమె సీతయే అని తలచెదను. ఆ రాక్షసుని నివాసమును గూర్చి చెప్పెదను; వినుడు. 18

మూ. పుత్రో విశ్రవసః సాక్షాద్భ్రాతా వైశ్రవణస్య చ,
అధ్యాస్తే నగరీం లఙ్కాం రావణో నామ రాక్షసః. 19

ప్ర. అ. విశ్రవసః=విశ్రవసునియొక్క, పుత్రః=పుత్రుడు, సాక్షాత్= సాక్షాత్తు, వైశ్రవణస్య=వైశ్రవణునియొక్క, భ్రాతా=సోదరుడు అయిన, రావణో నామ=రావణు డను పేరు గల, రాక్షసః=రాక్షసుడు, లఙ్కాం నగరీమ్= లంకానగరమును, అధ్యాస్తే=అధిష్ఠించి ఉన్నాడు.

తా. విశ్రవసుని పుత్రుడు, సాక్షాత్తు కుబేరుని సోదరుడు అయిన రావణుడను రాక్షసుడు, లంకానగరములో నివసించుచున్నాడు. 19

మూ. ఇతో ద్వీపః సముద్రస్య సమ్పూర్ణే శతయోజనే,
తస్మిన్లఙ్కాపురీ రమ్యా నిర్మితా విశ్వకర్మణా. 20

ప్ర. అ. ఇతః=ఇక్కడినుండి, సమ్పూర్ణే=పూర్ణమైన, శతయోజనే= నూరు యోజనముల దూరమునందు, ద్వీపః=ద్వీప మున్నది. తస్మిన్=దానియందు, విశ్వకర్మణా=విశ్వకర్మచేత, నిర్మితా=నిర్మింపబడిన, రమ్యా=సుందరమైన, లఙ్కా పురీ=లంక అను పట్టణము ఉన్నది.

తా. ఇక్కడినుండి పూర్తి నూరు యోజనముల దూరమునందు సముద్రములో ఒక ద్వీపము ఉన్నది. ఆ ద్వీపమునందు విశ్వకర్మ నిర్మించిన రమ్యమైన లంక యను పట్టణ మున్నది. 20

మూ. జామ్బూనదమయైర్ద్వారైశ్చిత్రైః కాఞ్చనవేదికైః,
ప్రాసాదైర్హేమవర్ణైశ్చ మహద్భిః సుసమా కృతా, 21
ప్రాకారేణార్కవర్ణేన మహతా చ సమన్వితా.

ప్ర. అ. జామ్బూనదమయైః=బంగారు వికారమైన, చిత్రైః=చిత్రములైన, ద్వారైః=ద్వారములతోను, కాఞ్చనవేదికైః=బంగారు వేదికలు గల, హేమవ ర్ణైశ్చ=బంగారు వర్ణములు గల, మహద్భిః=గొప్పవైన, ప్రాసాదైః= మేడలచేతను, సుసమా=చాల అందమైనదిగా, కృతా=చేయబడినది. అర్కవర్ణేన=సూర్యుని వంటి వర్ణము గల, మహతా=గొప్పదైన, ప్రాకారేణ= ప్రాకారముతో, సమన్వితా=కూడినది.

తా. ఆ లంకాపట్టణమునందు చిత్రములైన బంగారు వికారములైన ద్వారములు, బంగారు వేదికలు గల, సువర్ణచ్ఛాయ గల, పెద్ద ప్రాసాదములు ఉన్నవి. దాని చుట్టూ సూర్యుని వంటి వర్ణము గల గొప్ప ప్రాకార మున్నది.21

మూ. తస్యాం వసతి వైదేహీ దీనా కౌశేయవాసినీ, 22
రావణాన్తఃపురే రుద్ధా రాక్షసీభిః సురక్షితా,
జనకస్యాత్మజాం రాజ్ఞస్తస్యాం ద్రక్ష్యథ మైథిలీమ్. 23

ప్ర. అ. దీనా=దీనురాలు, కౌశేయవాసినీ=పట్టు వస్త్రమును ధరించి నది అయిన, వైదేహీ=సీత, తస్యామ్=ఆ లంకయందు, రావణాన్తఃపురే= రావణుని అంతఃపురమునందు, రుద్ధా=అడ్డుకొన బడినదై, రాక్షసీభిః= రాక్షసస్త్రీల చేత, సురక్షితా=బాగుగా రక్షింపబడినదై, వసతి=నివసించుచున్నది. తస్యామ్=ఆ లంకయందు, రాజ్ఞః=రాజైన, జనకస్య=జనకునియొక్క, ఆత్మజామ్=కుమార్తె యైన, మైథిలీమ్=సీతను, ద్రక్ష్యథ=చూడగలరు.

తా. ఆ లంకాపట్టణములో, రావణుని అంతఃపురమునందు నిరోధింపబడి, దీనురాలైన సీత పట్టువస్త్రమును ధరించి నివసించియున్నది. రాక్షసస్త్రీలు ఆమెను బాగుగా రక్షించుచున్నారు. మహారాజైన జనకుని కుమార్తె యైన సీతను మీరు అక్కడ చూడగలరు. 22,23

మూ. లఙ్కాయామథ గుప్తాయాం సాగరేణ సమన్తతః,
సమ్ప్రాప్య సాగరస్యాన్తం సమూర్ణం శతయోజనమ్. 24
ఆసాద్య దక్షిణం తీరం తతో ద్రక్ష్యథ రావణమ్,
తత్రైవ త్వరితాః క్షిప్రం విక్రమధ్వం ప్లవఙ్గమాః. 25

ప్ర. అ. ప్లవఙ్గమాః=వానరులారా ! సమూర్ణమ్=పూర్ణమైన, శత యోజనమ్=నూరు యోజనముల, సాగరస్య=సాగరముయొక్క, అన్తమ్= అంత మును, సమ్ప్రాప్య=పొంది, అథ=పిమ్మట, దక్షిణం తీరమ్= దక్షిణతీరమును, ఆసాద్య=చేరి, తతః=అటు పిమ్మట, సమన్తతః=నలు వైపుల, సాగరేణ=సముద్ర ముచేత, గుప్తాయామ్=రక్షించబడిన, లఙ్కాయామ్= లంకయందు, రావణమ్=రావ ణుని, ద్రక్ష్యథ=చూడగలరు. త్వరితాః= తొందరపడుచున్నవారై, తత్రైవ=అక్కడనే, క్షిప్రమ్=శీఘ్రముగా, విక్రమధ్వమ్=పరాక్రమమును చూపుడు.

తా. ఓ ! వానరులారా ! పూర్తి శతయోజనముల దూరమున్న సాగరము అంతమును పొంది దక్షిణతీరము చేరి నాలుగు పక్కల సముద్రముచేత రక్షించబడుచున్న లంకలో మీరు రావణుని చూడవచ్చును. మీరు శీఘ్రముగా వెళ్లి అక్కడనే మీ పరాక్రమమును చూపుడు. 24,25

మూ. జ్ఞానేన ఖలు పశ్యామి దృష్ట్వా ప్రత్యాగమిష్యథ,
ఆర్యాః పన్థాః కులిఙ్గానాం యే చాన్యే ధాన్యజీవినః. 26
ద్వితీయో బలిభోజానాం యే చ వృక్షఫలాశనాః,

భాపాస్తృతీయం గచ్ఛన్తి క్రౌఞ్చాశ్చ కురరైః సహ, 27
శ్యేనాశ్చతుర్థం గచ్ఛన్తి గృధ్రా గచ్ఛన్తి పఞ్చమమ్.

ప్ర. అ. జ్ఞానేన=జ్ఞానముచేత, పశ్యామి ఖలు=చూచుచున్నాను కదా ! దృష్ట్వా=చూచి, ప్రత్యాగమిష్యథ=తిరిగి వచ్చెదరు. కులిఙ్గానామ్= కులింగపక్షులకు, అన్యే=ఇతరమైన, ధాన్యజీవినః=ధాన్యమును తిని జీవించు, యే=ఏపక్షులున్నవో వాటికి, ఆద్యః=మొదటి, పన్థాః=ఆకాశమార్గము. బలిభోజానామ్=కాకులకు, వృక్షఫలాశనాః=వృక్షముల ఫలములను భుజించు, యే=ఏ పక్షులు గలవో వాటికి, ద్వితీయః=రెండవ మార్గమును, భాసాః= భాసపక్షులు, కురరైస్సహ=కుररములతో కూడ, క్రౌఞ్చాశ్చ=క్రౌంచపక్షులు, తృతీయమ్=మూడవ మార్గమును, గచ్ఛన్తి=వెళ్లుచున్నవి. శ్యేనాః= డేగలు, చతుర్థమ్=నాల్గవ మార్గమును, గచ్ఛన్తి=పొందుచున్నవి. గృధ్రాః=గ్రద్దలు, పఞ్చమమ్=ఐదవ మార్గమును, గచ్ఛన్తి= పొందుచున్నవి.

తా. నేను దివ్యదృష్టితో చూచుచున్నాను. మీరు సీతను చూచి తిరిగి రాగలరు. కులింగపక్షులు, ధాన్యమును తిని జీవించు ఇతర పక్షులు, ఆకాశమునందు భూమికి దగ్గరగా వున్న మొదటి మార్గమునందు ఎగురగలవు. కాకులు, వృక్షముల ఫలములను తిను ఇతర పక్షులు రెండవ మార్గమునందు ఎగురగలవు. భాప పక్షులు, క్రౌంచ పక్షులు, గోరెంకలు, మూడవ మార్గమునందు ఎగురగలవు. డేగలు నాల్గవ మార్గమునందు, గ్రద్దలు ఐదవ మార్గమునందు ఎగురగలవు.

మూ. బలవీర్యోపపన్నానాం రూపయౌవనశాలినామ్, 28
షష్ఠస్తు పన్థా హంసానాం వైనతేయగతిః పరా,
వైనతేయాచ్చ నో జన్మ సర్వేషాం వానరర్షభాః. 29

ప్ర. అ. వానరర్షభాః=ఓ ! వానరశ్రేష్ఠులారా ! బలవీర్యోపపన్నానామ్= బలముతోను పరాక్రమముతోను కూడిన, రూపయౌవనశాలినామ్=రూపయౌవనము లతో ప్రకాశించుచున్న, హంసానామ్=హంసలకు, షష్ఠః=ఆరవదైన, పన్థాః= మార్గము. వైనతేయగతిః=వినతాపుత్రుడైన గరుత్మంతునియొక్క అరుణిని యొక్క గతి, పరా=దానికంటె ఉన్నతమైనది. సర్వేషామ్=సమస్తమైన, నః= మాయొక్క, జన్మ=జన్మ, వైనతేయాత్=అరుణుని వలన జరిగినది.

తా. ఓ ! వానరశ్రేష్ఠులారా ! గొప్ప బలము, పరాక్రమము, రూపము, యౌవనము గల హంసలు ఆరవ మార్గమునందు ఎగురగలవు. గరుత్మంతుని గతి, అరుణుని గతి దానికంటె ఉన్నత మైనది. మేమందరము వినతాపుత్రుడైన అరుణుని సంతతివారము. 28,29

మూ. గర్హితం తు కృతం కర్మ యేన స్మ పిశితాశినః,
ప్రతికార్యం చ మే తస్య వైరం భ్రాతృకృతం భవేత్. 30

ప్ర. అ. యేన=ఏ రావణునిచే, గర్హితమ్=నిందితమైన, కర్మ=పని, కృతమ్=చేయబడినదో, తస్య=ఆ, పిశితాశినః=పచ్చిమాంసమును తిను రావణు నియొక్క, భ్రాతృకృతమ్=నా సోదరుని విషయమున చేయబడిన, వైరం చ= వైరము కూడ, ప్రతికార్యమ్=ప్రతిక్రియ చేయదగినది, భవేత్=అగును.

తా. క్రూరుడైన ఆ రావణుడు సీతాహరణ మను నింద్యమైన పని చేసినాడు. అతడు నా సోదరుని చంపినందుకు నేను ప్రతిక్రియ కూడ చేయవలసి యున్నది. 30

మూ. ఇహస్థోఽహం ప్రపశ్యామి రావణం జానకీం తథా,
అస్మాకమపి సౌపర్ణం దివ్యం చక్షుర్బలం తథా. 31

ప్ర. అ. ఇహస్థః=ఇక్కడ ఉన్నవాడ నగుచునే, అహమ్=నేను, రావణమ్= రావణుని, తథా=మరియు, జానకీమ్=సీతను, ప్రపశ్యామి= చూచుచున్నాను. అస్మా కమపి=మాకు కూడ, సౌపర్ణమ్=గరుత్మంతునకు సంబంధించిన, దివ్యమ్=దివ్యమైన, చక్షుః=నేత్రము, తథా=మరియు, బలమ్=బలము, ఉన్నవి.

తా. నేను ఇక్కడినుండియే రావణుని, జానకిని కూడ చూడ గలుగుచున్నాను. గరుత్మంతునకు ఎట్టి దివ్యమైన నేత్రము, బలము ఉన్నవో, అట్టి వే మాకు కూడ ఉన్నవి. 31

మూ. తస్మాదాహారవీర్యేణ నిసర్గేణ చ వానరాః,
ఆయోజనశతాత్సాగ్రాద్వయం పశ్యామ నిత్యశః. 32

ప్ర. అ. వానరాః=వానరులారా ! తస్మాత్=ఆ కారణమువలన, వయమ్= మేము, ఆహారవీర్యేణ=ఆహారముయొక్క బలముచేతను, నిసర్గేణ చ=స్వభావము చేతను, సాగ్రాత్=అగ్రముతో కూడిన, ఆయోజనశతాత్=యోజనశతమువరకు, నిత్యశః=ఎల్లపుడు, పశ్యామ=చూచెదము.

తా. అందుచే, ఓ ! వానరులారా ! ఆహారబలముచేతను, జాతి స్వభావముచేతను మేము నిత్యము యోజనశతమును మించి చూచుచుందుము.

మూ. అస్మాకం విహితా వృత్తిర్నిసర్గేణ చ దూరతః,
విహితా పాదమూలే తు వృత్తిశ్చరణయోధినామ్. 33

ప్ర. అ. అస్మాకమ్=మాకు, వృత్తిః=జీవనోపాయము, నిసర్గేణ= స్వభావము చేత, దూరతః=దూరముగా, విహితా=విధించబడినది. చరణయోధినామ్= కోళ్లకు, పాదమూలే=వాటి పాదముల క్రింద, వృత్తిః=వృత్తి, విహితా= విధింపబడినది.

తా. స్వభావము చేతనే మాకు ఆహారము చాల దూరమునందు విధింపబడినది. కోళ్లకు వాటి పాదముల క్రిందనే ఆహారము ఏర్పరపబడినది.33

మూ. ఉపాయో దృశ్యతాం కశ్చిల్లజ్జనే లవణామ్భసః,
అభిగమ్య తు వైదేహీం సమృద్ధార్థా గమిష్యథ. 34

ప్ర. అ. లవణామ్భసః=లవణసముద్రముయొక్క, లజ్జనే=దాటుటయందు, కశ్చిత్=ఏదైన, ఉపాయః=ఉపాయము, దృశ్యతామ్=చూడబడుగాక ! వైదేహీమ్=సీతను, అభిగమ్య=పొంది, సమృద్ధార్థాః=సిద్ధించిన కార్యము గలవారై, గమిష్యథ=వెళ్లగలరు.

తా. ఈ లవణసముద్రమును దాటుటకు ఏదైన ఉపాయమును ఆలోచించుడు. సీతను చూచి కార్యసిద్ధిని పొంది తిరిగి వెళ్లగలరు. 34

మూ. సముద్రం నేతుమిచ్ఛామి భవద్భిర్వరుణాలయమ్,
ప్రదాస్యామ్యుదకం భ్రాతుః స్వర్గతస్య మహాత్మనః. 35

ప్ర. అ. భవద్భిః=మీచేత, వరుణాలయమ్=వరుణుని నివాసమైన, సముద్రమ్=సముద్రమును, నేతుమ్=పొందించుటకు, ఇచ్ఛామి= కోరుచున్నాను. స్వర్గతస్య=స్వర్గమునకు వెళ్లిన, మహాత్మనః=మహాత్ముడైన, భ్రాతుః=సోదరునకు, ఉదకమ్=ఉదకమును, ప్రదాస్యామి=ఇచ్చెదను.

తా. మీరు నన్ను సముద్రము దగ్గరకు తీసుకొని వెళ్ళవలె నని కోరుచున్నాను. స్వర్గస్థుడైన ఉత్తమబుద్ధి గల నా సోదరునకు తర్పణమును ఇచ్చెదను. 35

మూ. తతో వీత్వా తు తం దేశం తీరే వదనదీపతేః,
విధ్వస్తపక్షం సమ్పాతిం వానరాః సుమహౌజసః. 36
తం పునః ప్రాపయిత్వా చ తం దేశం పతగేశ్వరమ్,
బభూవుర్వానరా హృష్టాః ప్రవృత్తిముపలభ్య తే. 37

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కిన్ధాకాణ్డే
అష్టపఞ్చాశః సర్గః.

ప్ర. అ. సుమహౌజసః=గొప్ప తేజస్సు గల, వానరాః=వానరులు, విధ్వస్తపక్షమ్= కాల్చబడిన రెక్కలు గల, సమ్పాతిమ్=సంపాతిని, తతః=అటుపిమ్మట, నదనదీపతేః=సముద్రముయొక్క, తీరే=తీరమునందు, తం దేశమ్=ఆ ప్రదేశమును గూర్చి, వీత్వా=తీసుకొని వెళ్లి, తమ్=ఆ, పతగేశ్వరమ్=పక్షిరాజును, పునఃమరల, తం దేశమ్=ఆ ప్రదేశమును, ప్రాపయిత్వా=పొందించి, (నిలిచిరి). తే వానరాః=ఆ వానరులు, ప్రవృత్తిమ్= వృత్తాంతమును, ఉపలభ్య=పొంది, హృష్టాఃసంతోషించినవారు, బభూవుఃఅయిరి.

తా. పిమ్మట గొప్ప తేజస్సు గల ఆ వానరులు రెక్కలు కాలిపోయిన ఆ సంపాతిని సముద్రతీరము నందు సముద్రమునకు దగ్గరగా ఉన్న ప్రదేశమునకు

తీసుకొనివెళ్లి, మరల ఆతనిని వెనుకటి ప్రదేశమునకు చేర్చిరి. సీతావృత్తాంతము తెలియుటచే ఆ వానరు లందరు సంతోషించిరి. 36,37

"బాలానందిని" యను శ్రీమద్రామాయణాంధ్ర వ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో ఏబది ఎనిమిదవ సర్గ సమాప్తము.

అథ ఏకోనషష్టితమః పర్గః

[సంపాతి తన పుత్రుడైన సుపార్శ్వుడు చెప్పగా వినిన సీతారావణులను ఆతడు చూచిన సంఘటనను చెప్పుట]

మూ. తతస్తదమృతాస్వాదం గృధ్రరాజేన భాషితమ్,
విశమ్య ముదితా హృష్టాస్తే వచః ప్లవగర్షభాః. 1

ప్ర. అ. తతః=అటుపిమ్మట, అమృతాస్వాదమ్=అమృతము వంటి రుచి గల, గృధ్రరాజేన=సంపాతిచేత, భాషితమ్=పలుకబడిన, తత్ వచః=ఆ వచనమును, విశమ్య=విని, తే=ఆ, ప్లవగర్షభాః=వానరశ్రేష్ఠులు, ముదితాః=సంతోషించిరి. హృష్టాః=రోమాంచము కలవారైరి.

తా. అమృతము వలె మధురముగా ఉన్న సంపాతి పలికిన ఆ మాటలు విని ఆ వానరశ్రేష్ఠ లందరు చాల సంతోషించిరి. 1

మూ. జామ్బవాన్ వానరశ్రేష్ఠః సహ సర్వైః ప్లవఙ్గమైః,
భూతలాత్సహసోత్థాయ గృధ్రరాజానమబ్రవీత్. 2

ప్ర. అ. వానరశ్రేష్ఠః=వానరశ్రేష్ఠుడైన, జామ్బవాన్=జాంబవంతుడును, సర్వైః=సమస్తమైన, ప్లవఙ్గమైః సహ=వానరులతో కూడ, సహసా=వెంటనే, భూతలాత్=నేలపైనుండి, ఉత్థాయ=లేచి, గృధ్రరాజానమ్=సంపాతిని గూర్చి, అబ్రవీత్=పలికెను.

తా. ఆ వానరు లందరితో కూడిన వానరశ్రేష్ఠుడైన జాంబవంతుడు నేలపై నుండి వెంటనే లేచి సంపాతితో ఇట్లు పలికెను. 2

మూ. క్వ సీతా కేన వా దృష్టా కో వా హరతి మైథిలీమ్,
తదాఖ్యాతు భవాన్ సర్వం గతిర్భవ వనౌకసామ్. 3

ప్ర. అ. సీతా=సీత, క్వ=ఎక్కడ ఉన్నది ? కేన వా=ఎవనిచేత, దృష్టా=చూడబడినది ? మైథిలీమ్ =సీతను, కో వా=ఎవడు, హరతి=హరించుచున్నాడు ? భవాన్=నీవు, తత్ సర్వమ్=దానినంతను, ఆఖ్యాతు=చెప్పెదవుగాక, వనౌకసామ్=వానరులకు, గతిః=గతిగా, భవ=అగుము.

తా. సీత ఎక్కడ ఉన్నది ? ఆమెను ఎవరు చూచినారు ? ఆమెను హరించిన వాడెవరు ? నీవు దీని నంతను చెప్పుము. వానరులకు సాహాయ్యము చేయుము. 3

మూ. కో దాశరథిబాణానాం వజ్రవేగనిపాతినామ్,
స్వయం లక్ష్మణముక్తానాం వ చిన్తయతి విక్రమమ్. 4

ప్ర. అ. వజ్రవేగనిపాతినామ్=వజ్రవేగముతో పడు, దాశరథిబాణానామ్= రాముని బాణములయొక్క, స్వయమ్=స్వయముగా, లక్ష్మణముక్తానామ్= లక్ష్మణు నిచేత విడువబడిన బాణములయొక్క, విక్రమమ్=పరాక్రమమును, కః= ఎవడు, న చిన్తయతి=ఆలోచించుటలేదు.

తా. వజ్రము వంటి వేగముతో పడు రామబాణముల శక్తిని, లక్ష్మణుడు ప్రయోగించిన బాణముల శక్తిని గూర్చి ఆలోచించని ఆతడు ఎవడు ? 4

మూ. స హరీన్ ప్రతిసంయుక్తాన్ సీతాశ్రుతిసమాహితాన్,
పునరాశ్వాసయన్ప్రీతః ఇదం వచనమబ్రవీత్. 5

ప్ర. అ. సః=ఆతడు, ప్రీతః=సంతోషించినవాడై, ప్రతిసంయుక్తాన్= ప్రాయోపవేశమును విడచినవారు, సీతాశ్రుతిసమాహితాన్=సీతను గూర్చి వినుట యందు సావధానచిత్తులు అయిన, హరీన్=వానరులను, ఆశ్వాసయన్=ఓదార్చుచు, పునః=మరల, ఇదం వచనమ్=ఈ వచనమును, అబ్రవీత్=పలికెను.

తా. ప్రాయోపవేశమును విడచి సీతావృత్తాంతమును వినవలెనని ఉత్కంఠతో ఉన్న ఆ వానరులను ఓదార్చుచు సంపాతి సంతోషించుచు ఇట్లు పలికెను. 5

మూ. శ్రూయతామిహ వైదేహ్యా యథా మే హరణం శ్రుతమ్,
యేన చాపి మమాఖ్యాతం యత్ర చాయతలోచనా. 6

ప్ర. అ. వైదేహ్యాః=సీతయొక్క, హరణమ్=హరణము, మే=నాకు, యథా=ఎట్లు, శ్రుతమ్=వినబడినదో, యేన చ=ఎవనిచేత, మమ= నాకు, ఆఖ్యాతమ్=చెప్పబడినదో, ఆయతలోచనా=విశాలమైన నేత్రములు గల ఆ సీత, యత్ర చ=ఎక్కడ ఉన్నదో, ఇహ=ఇపుడు, శ్రూయతామ్=వినబడుగాక !

తా. సీతాహరణమును గూర్చి నేను ఎట్లు విన్నానో, నాకు ఎవరు చెప్పినారో, విశాలములైన నేత్రములు గల ఆ సీత ఎక్కడ ఉన్నదో, చెప్పెదను వినుడు. 6

మూ. అహమస్మిన్ గిరౌ దుర్గే బహుయోజనమాయతే,
చిరాన్నిపతితో వృద్ధః క్షీణప్రాణపరాక్రమః. 7

ప్ర. అ. బహుయోజనమ్=అనేకయోజనములు, ఆయతే=పొడవైన, దుర్గే=ప్రవేశింప శక్యము కాని, అస్మిన్ గిరౌ=ఈ పర్వతముపై, చిరాత్= చిరకాలమునకు ముందు, నిపతితః=పడిన, అహమ్=నేను, వృద్ధః= వృద్ధుడనై, క్షీణప్రాణపరాక్రమః=క్షీణమైన ప్రాణములు, పరాక్రమము కలవాడను అయితిని.

తా. చాల కాలము క్రితము అనేకయోజనముల వైశాల్యము గల ప్రవేశింప శక్యము గాని ఈ పర్వతము మీద పడిపోయిన నేను వృద్ధుడ నైతిని. నా బలపరాక్రమములు క్షీణించినవి. 7

మూ. తం మామేవంగతం పుత్రః సుపార్శ్వో నామ వామతః,
ఆహారేణ యథాకాలం బిభర్తి పతతాం వరః. 8

ప్ర. అ. ఏవంగతమ్=ఈ విధముగా అయిన, తమ్=అట్టి, మామ్ = నన్ను, పతతామ్=పక్షులలో, వరః=శ్రేష్ఠుడు, నామతః=పేరుచేత, సుపార్శ్వో నామ=సుపార్శ్వ డను ప్రసిద్ధి గల, పుత్రః=పుత్రుడు, యథాకాలమ్=కాలానుసారముగా, ఆహారేణ=ఆహారముచేత, బిభర్తి= పోషించుచున్నాడు.

తా. ఇట్టి స్థితిలో నున్న నన్ను పక్షులలో శ్రేష్ఠుడైన, సుపార్శ్వ డను పేరు గల నా పుత్రుడు కాలానుసారముగా, ఆహారము తెచ్చి ఇచ్చుచు పోషించుచున్నాడు. 8

మూ. తీక్ష్ణకామాస్తు గన్ధర్వాస్తీక్ష్ణకోపా భుజఙ్గమాః,
మృగాణాం తు భయం తీక్ష్ణం తతస్తీక్ష్ణక్షుధా వయమ్. 9

ప్ర. అ. గన్ధర్వాః=గంధర్వులు, తీక్ష్ణకామాః=తీక్ష్ణమైన కామము గలవారు; భుజఙ్గమాః=సర్పములు, తీక్ష్ణకోపాః=తీక్ష్ణమైన కోపము గలవి; మృగాణామ్=మృగములకు, భయమ్=భయము, తీక్ష్ణమ్=తీక్ష్ణమైనది, తతః=అట్లే, వయమ్=మేము తీక్ష్ణక్షుధాః=తీక్ష్ణమైన ఆకలి గలవారము.

తా. గంధర్వులకు కామము అధికము. సర్పములకు కోపము అధికము. లేళ్లకు భయము అధికము. అట్లే మాకు ఆకలి అధికము. 9

మూ. స కదాచిత్ క్షుధార్తస్య మమాహారాభికాఙ్క్షిణః,
గతసూర్యేఽహని ప్రాప్తో మమ పుత్రో హ్యనామిషః. 10

ప్ర. అ. కదాచిత్=ఒకనాడు, మమ పుత్రః=నా కుమారుడైన, సః=ఆ సుపార్శ్వుడు, ఆహారాభికాఙ్క్షిణః=ఆహారమును కోరుచున్న, మమ=నేను, క్షుధార్తస్య=ఆకలిచేత పీడింపబడినవాడనై ఉండగా, అహని=పగలు, గతసూర్యే=గడచిన సూర్యుడు గల దగుచుండగా, అనామిషః=ఆహారము లేనివాడై, ప్రాప్తః=వచ్చినాడు.

తా. ఒకరోజున నేను ఆహారమును కోరుచు ఆకలితో బాధపడుచుండగా, నా కుమారుడు మాంస మేమియు లేకుండగా, సూర్యాస్తమయ సమయమునందు వచ్చినాడు. 10

మూ. స మయాహారసంరోధాత్పీడితః ప్రీతివర్ధనః,
అనుమాన్య యథాతత్త్వమిదం వచనమబ్రవీత్. 11

ప్ర. అ. ఆహారసంరోధాత్=ఆహారము లేకపోవుటవలన, మయా=నాచేత, పీడితః=నిందింపబడిన, సః=ఆ, ప్రీతివర్ధనః=ఆనందమును వృద్ధిపొందింపచేయు నా కుమారుడు, అనుమాన్య=నన్ను బ్రతిమిలాడి, యథాతత్త్వమ్=యథార్థముగా, ఇదం వచనమ్=ఈ వచనమును, అబ్రవీత్= పలికెను.

తా. నాకు ఆనందమును వృద్ధిపొందించు నా కుమారుని నేను ఆహారము లభించకపోవుటచే నిందించి పీడించితిని. అపుడు ఆతడు నన్ను బ్రతిమిలాడు కొనుచు జరిగినది జరిగినట్లు ఇట్లు చెప్పెను. 11

మూ. అహం తాత యథాకాలమామిషార్థీ ఖమాప్లుతః,
మహేన్ద్రస్య గిరేర్ద్వారమావృత్య సుసమాశ్రితః. 12

ప్ర. అ. తాత=తండ్రీ, అహమ్=నేను, ఆమిషార్థీ=మాంసమును కోరుచున్న వాడనై, యథాకాలమ్=కాలానుసారముగా, మహేన్ద్రస్య గిరేః= మహేంద్రపర్వతము యొక్క, ద్వారమ్=ద్వారమును, ఆవృత్య=కప్పి, సుసమాశ్రితః=బాగుగా ఆశ్రయించి ఉంటిని.

తా. తండ్రీ! నేను ప్రతిదినమునందు వలె మాంసముకొరకై ఆకాశమునకు ఎగిరి, మహేంద్రపర్వతద్వారమును ఆవరించి స్థిరముగా నిలచితిని. 12

మూ. తత్ర సత్త్వసహస్రాణాం సాగరాన్తరచారిణామ్,
పన్థానమేకోఽధ్యవసం సంనిరోద్ధుమవాఙ్ముఖః. 13

ప్ర. అ. తత్ర=అక్కడ, సాగరాన్తరచారిణామ్=సాగరమధ్యమునందు సంచరించు, సత్త్వసహస్రాణామ్=వేలకొలది జంతువులయొక్క, పన్థానమ్= మార్గమును, సంనిరోద్ధుమ్=అడ్డుకొనుటకు, ఏకః=నేనొక్కడను, అవాఙ్ముఖః=క్రిందికి ముఖము గలవాడనై, అధ్యవసమ్=నిలచితిని.

తా. అక్కడ నేనొక్కడనే తల క్రిందికి వంచి సముద్రములో సంచరించు వేలకొలది జంతువుల మార్గమును అడ్డుకొనుటకై నిలచితిని. 13

మూ. తత్ర కశ్చిన్మయా దృష్టః సూర్యోదయసమప్రభామ్,
స్త్రియమాదాయ గచ్ఛన్వై భిన్నాఞ్జనచయోపమః. 14

ప్ర. అ. సూర్యోదయసమప్రభామ్=సూర్యోదయముతో సమానమైన కాంతిగల, స్త్రియమ్=స్త్రీని, ఆదాయ=గ్రహించి, గచ్ఛన్=వెళ్లుచున్న, భిన్నాఞ్జన చయోపమః=భిన్నమైన కాటుకరాశి వంటి, కశ్చిత్=ఒకానొకడు, మయా=నాచేత, తత్ర=అక్కడ, దృష్టః=చూడబడినాడు.

తా. అక్కడ కదల్చిన కాటుకరాశివలె ఉన్న ఒకడు సూర్యోదయముతో సమానమైన కాంతి గల ఒక స్త్రీని తీసుకొని పోవుచు నాకు కనబడినాడు.14

మూ. సోఽహమభ్యవహారార్థం తౌ దృష్ట్వా కృతనిశ్చయః,
తేన సామ్నా వినీతేన పన్థానమనుయాచితః. 15

ప్ర. అ.సః అహమ్=అట్టి నేను, తౌ=వారిద్దరిని, దృష్ట్వా=చూచి, అభ్యవ హారార్థమ్=ఆహారముకొరకు, కృతనిశ్చయః=చేయబడిన నిశ్చయము కలవాడను అయితిని. వినీతేన=వినయవంతుడైన, తేన=వానిచేత, సామ్నా= సామముతో, పన్థానమ్=మార్గమును, అనుయాచితః=యాచింపబడితిని.

తా. నేను వారిద్దరిని చూచి ఆహారముగా గ్రహింపవలెనని నిశ్చయము చేసుకొని ఉండగా ఆతడు వినయపూర్వకముగా బ్రతిమాలుచు మార్గమును ఇమ్మని నన్ను ప్రార్థించెను. 15

మూ. న హి సామోపపన్నానాం ప్రహర్తా విద్యతే భువి,
నీచేష్వపి జనః కశ్చిత్కిమఙ్గ బత మద్విధః. 16

ప్ర. అ. సామోపపన్నానామ్=సామముతో కూడిన వారికి, (ని), ప్రహర్తా= కొట్టెడు, జనః=జనుడు, నీచేష్వపి=నీచులలో కూడ, కశ్చిత్=ఎవ్వడు, భువి=భూమి యందు, న హి=ఉండడు కదా ! మద్విధః=నావంటివాడు, కిమఙ్గ=ఏమి చెప్పవలెను. బత !=ఆహా !

తా. బ్రతిమాలుకొనుచున్న వారిని చంపువా డెవ్వడు ఈ భూమియందు నీచులలో కూడ ఉండడు. ఇక నావంటి వాని మాట చెప్పవలెనా ? 16

మూ. స యాతస్తేజసా వ్యోమ సంక్షిపన్నివ వేగితః,
అథాఽహం ఖేచరైర్భూతైరభిగమ్య సభాజితః. 17

ప్ర. అ.సః=అతడు, వేగితః=వేగము గలవాడై, తేజసా=తేజస్సుచేత, వ్యోమ=ఆకాశమును, సంక్షిపన్నివ=చిన్నదిగా చేయుచున్న వాడు వలె, యాతః=వెళ్లి పోయినాడు. అథ=అటు పిమ్మట, అహమ్=నేను, ఖేచరైః= ఆకాశమునందు సంచరిం చుచున్న, భూతైః=ప్రాణులచేత, అభిగమ్య=సమీపించి, సభాజితః=గౌరవించబడితిని.

తా. అతడు తేజస్సుచేత ఆకాశమును చిన్నదిగా చేయుచున్నాడా అన్నట్లు వేగముగా వెళ్లిపోయెను. అపుడు అక్కడ నున్న ఆకాశములో సంచరించు భూతములు నా దగ్గరకు వచ్చి నన్ను ప్రశంసించినవి. 17

మూ. దిష్ట్యా జీవతి సీతేతి అబ్రువన్మాం మహర్షయః,
కథఞ్చిత్సకళత్రోఽసౌ గతస్తే స్వస్త్యసంశయమ్. 18

ప్ర. అ. సీతా=సీత, దిష్ట్యా=దైవవశముచేత, జీవతి=జీవించి యున్నది. అసౌ=ఇతడు, సకళత్రః=రక్షింపదగిన వ్యక్తితో కూడినవాడై, కథఞ్చిత్= ఎట్లో, గతః=వెళ్లినాడు. తే=నీకు, అసంశయమ్=నిస్సంశయముగా, స్వస్తి=క్షేమము,

ఇతి=అని, మహర్షయఃమహర్షులు, మామ్= నన్ను గూర్చి, అబ్రువన్=పలికిరి.

తా. "దైవవశముచేత సీత జీవించి యున్నది. రక్షింపదగిన వ్యక్తితో కూడ ఈతడు ఎట్లో తప్పించుకొని వెళ్లినాడు. నిస్సంశయముగా నీకు క్షేమ మగును" అని ఆ మహర్షులు నాతో పలికిరి. 18

మూ. ఏవ ముక్తస్తతోఽహం తైః సిద్ధైః పరమశోభనైఃపరమశోభనైఃపరమశోభనైఃప

మూ. తచ్ఛ్రుత్వాపి హి మే బుద్ధిర్నాసీత్కాచిత్పరాక్రమే,
అపక్షో హి కథం పక్షీ కర్మ కిఞ్చిత్సమారభేత్. 22

ప్ర. అ. తత్=దానిని, శ్రుత్వా2_పి=విని కూడ, మే=నాకు, పరాక్రమే=పరాక్రమము విషయమున, కాచిత్=ఏమియు, బుద్ధిః=బుద్ధి, నాసీత్=కలుగలేదు. అపక్షః=రెక్కలు లేని, పక్షీ=పక్షి, కిఞ్చిత్ కర్మ=ఏ కర్మ యైనను, కథమ్=ఎట్లు, సమారభేత్=ఆరంభించును ?

తా. ఆ విషయము విన్న పిమ్మట కూడ నాకు పరాక్రమము చూపవలెనను ఆలోచన కలుగలేదు. రెక్కలు లేని పక్షి ఏమి చేయగలదు ? 22

మూ. యత్తు శక్యం మయా కర్తుం వాగ్బుద్ధిగుణవర్తినా,
శ్రూయతాం తత్ర వక్ష్యామి భవతాం పౌరుషాశ్రయమ్. 23

ప్ర. అ. వాగ్బుద్ధిగుణవర్తినా=వాక్కునందు, బుద్ధిగుణమునందు ఉన్న, మయా=నాచేత, యత్=ఏది, కర్తుమ్=చేయుటకు, శక్యమ్= శక్యమైనదో, భవతామ్=మీయొక్క, పౌరుషాశ్రయమ్=పౌరుషము ఆశ్రయముగా గల విషయమును, తత్ర=ఆ కార్యమునందు, వక్ష్యామి=చెప్పెదను. శ్రూయతామ్=వినబడుగాక !

తా. నేను నా బుద్ధిబలముచేతను, మాటచేతను చేయదగిన ఉపకారము చేసెదను. అది మీ పౌరుషముపై ఆధారపడి ఉన్నది. దానిని చెప్పెదను వినుడు. 23

మూ. వాఙ్మతిభ్యాం హి సర్వేషాం కరిష్యామి ప్రియం హి వః,
యద్ధి దాశరథేః కార్యం మమ తన్నాత్ర సంశయః. 24

ప్ర. అ. సర్వేషామ్=సమస్తమైన, వః=మీకు, వాఙ్మతిభ్యామ్= మాటచేతను, బుద్ధిచేతను, ప్రియమ్=ప్రియమును, కరిష్యామి=చేసెదను. యత్=ఏది, దాశరథేః=రామునియొక్క, కార్యమ్=కార్యమో, తత్= అది, మమ=నాదే. అత్ర=దీనియందు, సంశయః=సంశయము, న= లేదు.

తా. మీ అందరికి నేను నా మాటచేతను, నా బుద్ధిచేతను, ప్రియము చేసెదను. రాముని కార్యము నా కార్యమే; సందేహము లేదు. 24

మూ. తద్భవన్తో మతిశ్రేష్ఠా బలవన్తో మనస్వినః,
ప్రహితాః కపిరాజేన దేవైరపి దురాసదాః. 25

ప్ర. అ. తత్=ఆ కారణమువలన, మతిశ్రేష్ఠాః=బుద్ధిచేత శ్రేష్ఠులు, మనస్వినః=మానవంతులు, బలవన్తః=బలవంతులు, దేవైరపి=దేవతలచేత కూడ, దురాసదాః=ఎదిరింప శక్యము గానివారు అయిన, భవన్తః=మీరు, కపిరాజేన=సుగ్రీవునిచేత, ప్రహితాః=పంపబడినారు.

తా. గొప్ప బుద్ధి గలవారు, బలవంతులు, ఉత్తమమైన మనస్సు గలవారు, దేవతలచేత కూడ ఎదిరింప శక్యము గానివారు అయిన మిమ్ములను సుగ్రీవుడు పంపినాడు. 25

మూ. రామలక్ష్మణబాణాశ్చ నిశితాః కఙ్కపత్రిణః,
త్రయాణామపి లోకానాం పర్యాప్తాస్త్రాణనిగ్రహే. 26

ప్ర. అ. కఙ్కపత్రిణః=గ్రద్దరెక్కలు గలవి, నిశితాః=వాడిగా ఉన్నవి అయిన, రామలక్ష్మణబాణాశ్చ=రామలక్ష్మణుల బాణములు, త్రయాణామ్=మూడు, లోకానామ్=లోకములయొక్క, త్రాణనిగ్రహే=రక్షణమునందు, నిగ్రహించుటయందు, పర్యాప్తాః=చాలునవి.

తా. వాడియై గ్రద్దరెక్కలు గట్టిన రామలక్ష్మణుల బాణములు మూడు లోకములను రక్షించుటకు, నిగ్రహించుటకు సమర్థమైనవి. 26

మూ. కామం ఖలు దశగ్రీవస్తేజోబలసమన్వితః,
భవతాం తు సమర్థానాం న కిఞ్చిదపి దుష్కరమ్. 27

ప్ర. అ. దశగ్రీవః=రావణుడు, తేజోబలసమన్వితః ఖలు కామమ్= తేజో బలములతో కూడినవాడే. తు=కాని, సమర్థానామ్=సమర్థులైన, భవతామ్=మీకు, దుష్కరమ్=చేయ శక్యముగానిది, కిఞ్చిదపి=ఏదియు, న=లేదు.

తా. రావణుడు తేజోబలములు గలవాడే కావచ్చును ; అయినను సమర్థులైన మీరు చేయజాలని పని లేదు. 27

మూ. తదలం కాలసజ్జేన క్రియతాం బుద్ధినిశ్చయః,
న హి కర్మసు సజ్జన్తే బుద్ధిమన్తో భవద్విధాః. 28

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కిన్ధాకాణ్డే
ఏకోనషష్టితమః పర్గః.

ప్ర. అ.తత్=ఆ కారణమువలన, కాలసజ్జేన=విలంబముచేత, అలమ్= చాలును. బుద్ధినిశ్చయః=బుద్ధియొక్క నిశ్చయము, క్రియతామ్=చేయబడుగాక! భవద్విధాః=మీవంటి, బుద్ధిమన్తః=బుద్ధిమంతులు, కర్మసు= పనులయందు, న సజ్జన్తే హి=ఆలస్యము చేయరు కదా !

తా. అందుచే ఇంక ఆలస్యము చేయవద్దు. మీ బుద్ధితో కార్యమును నిశ్చయింపుడు. మీవంటి బుద్ధిమంతులు పనులలో ఆలస్యము చేయరు కదా !28

"బాలానందిని" యను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో
యేబదితొమ్మిదవ సర్గ సమాప్తము.

అథ షష్టితమః సర్గః

[సంపాతి తన వృత్తాంతమును చెప్పుట]

మూ. తతః కృతోదకం స్నాతం తం గృధ్రం హరియూథపాః,
ఉపవిష్టా గిరౌ రమ్యే పరివార్య సమన్తతః. 1

ప్ర. అ. తతః=అటుపిమ్మట, హరియూథపాః=వానరసేనానాయకులు, కృతోదకమ్=చేయబడిన జలతర్పణములు గల, స్నాతమ్=స్నానముచేసిన, తం గృధ్రమ్=ఆ సంపాతిని, సమన్తతః=అన్ని వైపుల, పరివార్య=చుట్టి, రమ్యే=సుందరమైన, గిరౌ=పర్వతమునందు, ఉపవిష్టాః=కూర్చుండిరి.

తా. పిమ్మట ఆ వానరనాయకులందరు జటాయువునకు జలతర్పణములు చేసి, స్నానము చేసిన ఆ సంపాతి చుట్టూ రమ్యమైన ఆ పర్వతము మీద కూర్చుండిరి. 1

మూ. తమజ్గదముపాసీనం తైః సర్వైర్హరిభి ర్వృతమ్,
జనితప్రత్యయో హర్షాత్సమ్పాతిః పునరబ్రవీత్. 2

ప్ర. అ. తైః=ఆ, సర్వైః=సమస్తమైన, హరిభిః=వానరులతో, వృతమ్=కూడిన, ఉపాసీనమ్=కూర్చొనియున్న, తమ్ అజ్గదమ్= ఆ అంగదుని గూర్చి, జనితప్రత్యయః=పుట్టిన నమ్మకము గల, సమ్పాతిః=సంపాతి, హర్షాత్=సంతోషమువలన, పునః=తిరిగి, అబ్రవీత్=పలికెను.

తా. నమ్మకము ఏర్పడిన ఆ సంపాతి సంతోషించుచు, ఆ వానరులందరితో కూడి కూర్చొని ఉన్న అంగదునితో మరల ఇట్లు పలికెను. 2

మూ. కృత్వా నిశ్శబ్దమేకాగ్రాః శ్రుణ్వన్తు హరయో మమ,
తథ్యం సజ్కీర్తయిష్యామి యథా జానామి మైథిలీమ్. 3

ప్ర. అ. హరయః=వానరులారా ! మైథిలీమ్=సీతను గూర్చి, యథా=ఎట్లు, జానామి=ఎరుగుదునో, తథ్యమ్=యథార్థమును, సంకీర్తయిష్యామి= చెప్పెదను. నిశ్శబ్దమ్=నిశ్శబ్దమును, కృత్వా=చేసి, ఏకాగ్రాః= ఏకాగ్రచిత్తులై, మమ=నాకు, శ్రుణ్వన్తు=వినెదరుగాక !

తా. వానరులారా ! సీతను గూర్చి నాకు ఎట్లు తెలియునో, యథార్థముగా చెప్పెదను. మీరు నిశ్శబ్దముగా ఉండి ఏకాగ్రచిత్తముతో వినుడు. 3

మూ. అస్య విన్ధ్యస్య శిఖరే పతితోఽస్మి పురానఘ,
సూర్యతాపపరీతాఙ్గో నిర్దగ్ధః సూర్యరశ్మిభిః. 4

ప్ర. అ. అనఘ =దోషములు లేనివాడా ! పురా=పూర్వము, సూర్యరశ్మిభిః=సూర్యకిరణములచేత, నిర్దగ్ధః=కాల్చబడినవాడనై, సూర్యతాపపరీతాఙ్గః=సూర్యుని వలన ఏర్పడిన తాపముతో నిండిన శరీరము కలవాడనై, అస్య=ఈ, విన్ధ్యస్య=వింధ్యపర్వతముయొక్క, శిఖరే=శిఖరమునందు, పతితః అస్మి=పడితిని.

తా. ఓ ! దోషములు లేనివాడా ! పూర్వము నేను సూర్యకిరణములచేత దహింపబడి, సూర్యుని వేడితో నిండిన శరీరము కలవాడనై ఈ వింధ్య శిఖరముమీద పడితిని. 4

మూ. లబ్ధసంజ్ఞస్తు షడ్రాత్రాద్వివశో విహ్వలన్నివ,
వీక్షమాణో దిశః సర్వా నాభిజానామి కిఞ్చన. 5

ప్ర. అ. షడ్రాత్రాత్=ఆరు రోజులపిమ్మట, లబ్ధసంజ్ఞః=పొందబడిన సంజ్ఞ కలవాడనై, విహ్వలన్నివ=వ్యాకులుడనై, సర్వాః=సమస్తమైన, దిశః= దిక్కులను, వీక్షమాణః=చూచుచున్నవాడనై, కిఞ్చన=దేనిని, నాభిజానామి= గుర్తించలేదు.

తా. నాకు ఆరు దినముల పిమ్మట సంజ్ఞ వచ్చినది. నేను వివశుడనై వ్యాకులత్వము చెంది, ప్రతిదిక్కును చూచుచు, దేనినీ గుర్తింపజాలకపోతిని. 5

మూ. తతస్తు సాగరాన్ శైలాన్నదీః సర్వాః సరాంసి చ,
వనాని చ ప్రదేశాంశ్చ నిరీక్ష్య మతిరాగతా. 6

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సాగరాన్=సముద్రములను, శైలాన్= పర్వతములను, సర్వాః నదీః=సమస్తమైన నదులను, సరాంసి చ=సరస్సులను, వనాని చ=వనములను, ప్రదేశాంశ్చ=ప్రదేశములను, నిరీక్ష్య=చూచి, మతిః=బుద్ధి, ఆగతా=వచ్చినది.

తా. సముద్రములు, పర్వతములు, నదులు, సరస్సులు, వనములు చుట్టుప్రక్కన ఉన్న ప్రదేశములు చూచిన పిమ్మట నాకు తెలివి వచ్చినది. 6

మూ. హృష్టపక్షిగణాకీర్ణః కన్దరోదరకూటవాన్,
దక్షిణస్యోదధేస్తీరే విన్ధ్యోఽయమితి నిశ్చితః. 7

ప్ర. అ. హృష్టపక్షిగణాకీర్ణః=సంతోషించిన పక్షిగణములతో కూడినది, కన్దరోదరకూటవాన్= గుహామధ్యములు, శిఖరములు కలది అయిన, అయమ్=ఇది, దక్షిణస్య=దక్షిణమైన, ఉదధేః=సముద్రముయొక్క, తీరే=తీరమునందున్న, విన్ధ్యః ఇతి=వింధ్యపర్వతము అని, నిశ్చితః=నిశ్చయించుకుంటిని.

తా. సంతోషించుచున్న పక్షిగణములతో వ్యాప్తమై గుహామధ్యములు,

శిఖరములు గల ఈ పర్వతము దక్షిణసముద్రతీరమందలి వింధ్య పర్వతము అని నిశ్చయించుకుంటిని. 7

మూ. ఆసీచ్ఛాత్రాశ్రమం పుణ్యం సురైరపి సుపూజితమ్,
ఋషిర్నిశాకరో నామ యస్మిన్నుగ్రతపాభవత్. 8

ప్ర. అ. అత్ర=ఇక్కడ, సురైరపి=దేవతలచేత కూడ, సుపూజితమ్= బాగా పూజింపబడిన, ఆశ్రమమ్=ఆశ్రమము, ఆసీత్=ఉండెను. యస్మిన్= దేనియందు, నిశాకరో నామ=నిశాకరు డను పేరు గల, ఉగ్రతపాఃఉగ్రమైన తపస్సు గల, ఋషిఃఋషి, అభవత్=ఉండెనో.

తా. ఆ పర్వతము మీద దేవతలచేత కూడ పూజింపబడిన, పుణ్యమైన ఆశ్రమము ఉండెను. ఆ ఆశ్రమములో ఉగ్రమైన తపస్సు గల, నిశాకరుడు అను ఋషి ఉండెను. 8

మూ. అష్టౌ వర్షసహస్రాణి తేనాస్మిన్నృషిణా వినా,
వసతో మమ ధర్మజ్ఞే స్వర్గతే తు నిశాకరే. 9

ప్ర. అ. ధర్మజ్ఞే=ధర్మములను ఎరిగిన, నిశాకరే=నిశాకరుడు, స్వర్గతే= స్వర్గస్థు డగుచుండగా, తేన=ఆ, ఋషిణా వినా=ఋషి లేకుండగా, అస్మిన్= ఈ పర్వతమునందు, వసతఃనివసించుచున్న, మమ=నాకు, అష్టౌ= ఎనిమిది, వర్షసహస్రాణి=సంవత్సరముల సహస్రములు గడచినవి.

తా. ధర్మములు తెలిసిన ఆ నిశాకరుడు స్వర్గస్థుడైన పిమ్మట నేను ఈ పర్వతముపై ఎనిమిది వేల సంవత్సరములనుండి నివసించుచున్నాను. 9

మూ. అవతీర్య చ వింధ్యాగ్రాత్కృచ్ఛ్రేణ విషమాచ్ఛనైః,
తీక్ష్ణదర్భాం వసుమతీం దుఃఖేన పునరాగతః. 10

ప్ర. అ. విషమాత్=విషమముగానున్న, వింధ్యాగ్రాత్=వింధ్యపర్వతశిఖరము నుండి, శనైఃమెల్లగా, కృచ్ఛ్రేణ=కష్టముతో, అవతీర్య=దిగి, తీక్ష్ణదర్భామ్=తీక్ష్ణమైన దర్భలు గల, వసుమతీమ్=భూమిని, దుఃఖేన= దుఃఖముతో, పునఃమరల, ఆగతఃపొందితిని.

తా. విషమమైన ఆ వింధ్యపర్వతశిఖరమునుండి అతికష్టముగా మెల్లగా దిగి, తీక్ష్ణమైన దర్భలతో నిండి ఉన్న భూమిని మిక్కిలి శ్రమతో చేరితిని. 10

మూ. తమృషిం ద్రష్టుకామోఽస్మి దుఃఖేనాభ్యాగతో భృశమ్,
జటాయుషా మయా చైవ బహుశోఽధిగతో హి సః. 11

ప్ర. అ.భృశమ్=మిక్కిలి, దుఃఖేన=దుఃఖముచేత, అభ్యాగతఃపొందబడిన నేను, తమ్ ఋషిమ్=ఆ ఋషిని, ద్రష్టుకామఃచూడవలెనను కోరిక కలవా

డను, అస్మి=అయితిని. సః=అతడు, జటాయుషా=జటాయువుచేతను, మయా చైవ=నాచేతను, బహుశః= అనేకపర్యాయములు, అధిగతో హి=పొందబడెను గదా !

తా. మిక్కిలి దుఃఖముతో కూడిన నాకు ఆ ఋషిని చూడవలె ననుకోరిక పుట్టెను. పూర్వము నేను, జటాయువు అనేక పర్యాయములు ఆయన దర్శనము చేసి యుంటిమి. 11

మూ. తస్యాశ్రమపదాభ్యాశే వవుర్వాతాః సుగన్ధినః,
వృక్షో వాపుష్పితః కశ్చిదఫలో వా న దృశ్యతే. 12

ప్ర. అ. తస్య=ఆ ఋషియొక్క, ఆశ్రమపదాభ్యాశే=ఆశ్రమసమీపమునందు, సుగన్ధినః=సువాసన గల, వాతాః=వాయువులు, వవుః=వీచినవి. అపుష్పితః=పుష్పించని, వృక్షః=వృక్షము, కశ్చిత్=ఏదియు, న దృశ్యతే=కనబడుటలేదు. అఫలో వా=ఫలము లేనిది గాని, న= కనబడుటలేదు.

తా. ఆ ఋషీశ్వరుని ఆశ్రమసమీపమునందు, సుగంధముతో కూడిన వాయువులు వీచుచుండెను. పుష్పములు లేని వృక్షముగాని, ఫలములు లేని వృక్షము గాని ఏదీ కనబడకుండెను. 12

మూ. ఉపేత్య చాశ్రమం పుణ్యం వృక్షమూలమువాశ్రితః,
ద్రష్టుకామః ప్రతీక్షే చ భగవన్తం నిశాకరమ్. 13

ప్ర. అ. పుణ్యమ్=పవిత్రమైన, ఆశ్రమమ్=ఆశ్రమమును, ఉపేత్య=చేరి, వృక్షమూలమ్=వృక్షముయొక్క మూలమును, ఉపాశ్రితః=ఆశ్రయించినవాడనై, భగవన్తమ్=భగవంతుడైన, నిశాకరమ్=నిశాకరుణ్ణి, ద్రష్టుకామః= చూడవలె నను కోరిక కలవాడనై, ప్రతీక్షే చ=నిరీక్షించుచున్నాను. (నిరీక్షించితిని.)

తా. ఆ పవిత్రమైన ఆశ్రమమును చేరి, పూజ్యుడైన నిశాకరుని చూడవలె నను కోరికతో, ఒక వృక్షమూలమునందు కూర్చొని నిరీక్షించితిని. 13

మూ. అథ పశ్యామి దూరస్థమృషిం జ్వలితతేజసమ్,
కృతాభిషేకం దుర్ధర్షముపావృత్తముదఙ్ముఖమ్. 14

ప్ర. అ. అథ=అటుపిమ్మట, కృతాభిషేకమ్=చేయబడిన స్నానము గలవాడు, ఉపావృత్తమ్=తిరిగి వచ్చినవాడు, దుర్ధర్షమ్=ఎదిరింప శక్యము గానివాడు, ఉదఙ్ముఖమ్=ఉత్తరాభిముఖుడు, జ్వలితతేజసమ్=ప్రజ్వలించుచున్న తేజస్సు గలవాడు అయిన, దూరస్థమ్=దూరమునందున్న, ఋషిమ్=ఋషిని, పశ్యామి= చూచుచున్నాను. (చూచితిని)

తా. పిమ్మట ప్రజ్వలించుచున్న తేజస్సు గల ఎదిరింప శక్యముకాని ఆ ఋషీశ్వరుడు స్నానము చేసి ఉత్తరాభిముఖుడై వచ్చుచుండగా దూరమునందు

చూచితిని. 14

మూ. తమృక్షాః సృమరా వ్యాఘ్రాః సింహా వానాసరీసృపాః,
పరివార్యోపగచ్ఛన్తి ధాతారం ప్రాణినో యథా. 15

ప్ర. అ. ప్రాణినః=ప్రాణులు, ధాతారం యథా=బ్రహ్మదేవునివలె, తమ్=ఆతనిని, పరివార్య=చుట్టిన, ఋక్షాః=భల్లూకములు, సృమరాః= సృమరములు, వ్యాఘ్రాః=పెద్దపులులు, సింహాః=సింహములు, వానాసరీసృపాః=అనేకవిధములైన సర్పాదులు, ఉపగచ్ఛన్తి=అనుసరించి వచ్చుచుండెను.

తా. ఎలుగుబంట్లు, సృమరములు, పెద్దపులులు, సింహములు, అనేకవిధములైన సర్పాదులు, ఆతని చుట్టూ చేరి బ్రహ్మను ప్రాణులు అనుసరించి వచ్చినట్లు అనుసరించి వచ్చుచుండెను. 15

మూ. తతః ప్రాప్తమృషిం జ్ఞాత్వా తాని పత్త్వాని వై యయుః,
ప్రవిష్టే రాజని యథా సర్వం సామాత్యకం బలమ్. 16

ప్ర. అ. రాజని=రాజు, ప్రవిష్టే=లోనికి ప్రవేశించినవా డగుచుండగా, సర్వమ్=సమస్తమైన, సామాత్యకమ్=మంత్రులతో కూడిన, బలమ్=సేన, యథా=ఎట్లో, అట్లే, ఋషిమ్=ఆ ఋషిని, ప్రాప్తమ్=ఆశ్రమము చేరిన వానినిగా, జ్ఞాత్వా=తెలిసికొని, తతః=అటుపిమ్మట, తాని=ఆ, పత్త్వానిం=జంతువులు, యయుః వై=తిరిగి వెళ్లిపోయినవి.

తా. రాజు లోనికి వెళ్లిన పిమ్మట ఆతని వెంట వచ్చిన అమాత్యాదులతో కూడిన సైన్యము మరలి వెళ్లిపోయినట్లు ఆ ఋషీశ్వరుడు ఆశ్రమములో ప్రవేశించుట చూచి ఆ జంతువులన్నీ వెనుకకు మరలి వెళ్లిపోయెను. 16

మూ. ఋషిస్తు దృష్ట్వా మాం తుష్టః ప్రవిష్టశ్చాశ్రమం పునః,
ముహూర్తమాత్రాన్నిర్గమ్య తతః కార్యమపృచ్ఛత. 17

ప్ర. అ. ఋషిస్తు=ఋషియైతే, మామ్=నన్ను, దృష్ట్వా=చూచి, తుష్టః=సంతోషించినవాడై, ఆశ్రమమ్=ఆశ్రమమును, ప్రవిష్టః= ప్రవేశించినవాడై, తతః=అటుపిమ్మట, ముహూర్తమాత్రాత్= ముహూర్తమాత్రములో, పునః=మరల, నిర్గమ్య=బయటకు వచ్చి, కార్యమ్= కార్యమును, అపృచ్ఛత=అడిగెను.

తా. ఆ ఋషీశ్వరుడు నన్ను చూచి సంతోషించి, ఆశ్రమములోనికి వెళ్లి ముహూర్తమాత్రములో తిరిగి వచ్చి, కార్యమును గూర్చి నన్ను ప్రశ్నించెను. 17

మూ. సౌమ్య వైకల్యతాం దృష్ట్వా రోమ్ణాం తే వావగమ్యతే,
అగ్నిదగ్ధావిమౌ పక్షౌ ప్రాణాశ్చాపి శరీరకే. 18

ప్ర. అ. సౌమ్య=ఓ ! సౌమ్యుడా, తే=నీయొక్క, రోమ్ణామ్= రోమ

ములయొక్క, వైకల్యతామ్=వికలత్వమును, దృష్ట్వా=చూచి, నావగమ్యతే=గుర్తింపబడుటలేదు. ఇమౌ=ఈ, పక్షౌ=రెక్కలు, అగ్నిదగ్ధౌ=అగ్నిచేత కాల్చబడినవి. ప్రాణాశ్చాపి=ప్రాణములు కూడ, శరీరకే=శరీరమునందు మాత్రమే ఉన్నవి.

తా. ఓ ! సౌమ్యుడా ! నీ శరీరముపై రోమములు వికారముగా ఉండుటచే నిన్ను గుర్తించుటకు శక్యము కాకున్నది. నీ రెండు రెక్కలు అగ్నికి కాలిపోయినవి. ప్రాణములు శరీరమునందు మాత్రమే ఉన్నవి. 18

మూ. గృధ్రౌ ద్వౌ దృష్టపూర్వౌ మే మాతరిశ్వసమౌ జవే,
గృధ్రాణాం చైవ రాజానౌ భ్రాతరౌ కామరూపిణౌ. 19

ప్ర. అ. గృధ్రాణామ్=గృధ్రములకు, రాజానౌ=రాజులు, జవే=వేగమునందు, మాతరిశ్వసమౌ=అగ్నితో సమానులు, కామరూపిణౌ= స్వేచ్ఛారూపము గలవారు, భ్రాతరౌ=సోదరులు, అయిన, ద్వౌ=ఇద్దరు, గృధ్రౌ=గృధ్రములు అయిన మీరు, మే=నాకు, దృష్టపూర్వౌ= పూర్వమునందు చూడబడినవారు.

తా. వేగములో వాయువుతో సమానులు, గృధ్రములకు రాజులు, ఇచ్ఛానుసారము రూపములు ధరింపదగినవారు, సోదరులు, అయిన మిమ్ములను ఇద్దరిని నేను పూర్వము చూచి యున్నాను. 19

మూ. జ్యేష్ఠో హి త్వం తు సమ్పాతే జటాయురనుజస్తవ,
మానుషం రూపమాస్థాయ గృహ్ణీతాం చరణౌ మమ. 20

ప్ర. అ. సమ్పాతే=ఓ ! సంపాతీ ! త్వమ్=నీవు, జ్యేష్ఠో హి=పెద్దవాడవు కదా. జటాయుః=జటాయువు, తవ=నీయొక్క, అనుజః=తమ్ముడు. మానుషమ్=మనుష్యసంబంధమైన, రూపమ్=రూపమును, ఆస్థాయ= గ్రహించి, మమ=నాయొక్క, చరణౌ=పాదములను, గృహ్ణీతామ్=గ్రహించిరి.

తా. ఓ ! సంపాతీ ! నీవు పెద్దవాడవు కదా ! జటాయువు నీ తమ్ముడు. మీ రిద్దరు మనుష్యరూపము ధరించి నా పాదములకు నమస్కరించితిరి. 20

మూ. కిం తే వ్యాధిసముత్థానం పక్షయోః పతనం కథమ్,
దణ్డోవా2యం ధృతః కేన సర్వమాఖ్యాహి పృచ్ఛతః. 21

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కిన్ధాకాణ్డే
షష్టితమః సర్గః.

ప్ర. అ. తే=నీకు, వ్యాధిసముత్థానం కిమ్=వ్యాధియొక్క ఆవిర్భావమా? పక్షయోః=రెక్కలయొక్క, పతనమ్=పతనము, కథమ్=ఎట్లు జరిగినది ? కేన= ఎవనిచేత, అయమ్=ఈ, దణ్డః=దండనము, ధృతః వా=విధింపబడినది? పృచ్ఛతః=ప్రశ్నించుచున్న నాకు, సర్వమ్=సమస్తమును, ఆఖ్యాహి= చెప్పుము.

తా. నీ రెక్కలు ఎందువలన పోయినవి ? ఏదైన రోగము వచ్చినదా? లేదా ఎవరైన ఈ విధముగా దండించినారా ? అడుగుచున్న నాకు ఈ విషయము లన్నీ చెప్పుము. 21

"బాలానందిని"యను శ్రీమద్రామాయణాంధ్ర వ్యాఖ్యానమున కిష్కింధాకాండలో అరువదవ సర్గ సమాప్తము.

అథ ఏకషష్టితమః సర్గః

[సంపాతి తన రెక్కలు కాలిపోవుటకు కారణమును నిశాకరునకు చెప్పుట]

మూ. తతస్తద్దారుణం కర్మ దుష్కరం పహపా కృతమ్,
ఆచచక్షే మునేః పర్వం సూర్యానుగమనం తథా. 1

ప్ర. అ. తతః=అటుపిమ్మట, పహసా=అనాలోచితముగా, కృతమ్= చేయ బడిన, దుష్కరమ్=చేయశక్యముకాని, దారుణమ్=దారుణమైన, తత్ కర్మ=ఆ పనిని, తథా=మరియు, సూర్యానుగమనమ్=సూర్యుని అనుసరించి వెళ్లుటను, పర్వమ్=అంతను, మునేఃమునికి, ఆచచక్షే=చెప్పితిని.

తా. పిమ్మట నేను సాహసపూర్వకముగా చేసిన దారుణమైన చేయ శక్యము గాని ఆ పనిని గూర్చి, సూర్యుని అనుసరించి వెళ్లుటను గూర్చి అన్ని విషయములను ఆ మునికి చెప్పితిని. 1

మూ. భగవన్ వ్రణయుక్తత్వాల్లజ్జయా చాకులేన్ద్రియః,
పరిశ్రాన్తో వ శక్నోమి వచనం పరిభాషితమ్. 2

ప్ర. అ. భగవన్=పూజ్యుడా! వ్రణయుక్తత్వాత్=వ్రణములతో కూడిన వాడ నగుటవలనను, లజ్జయా చ=లజ్జచేతను, ఆకులేన్ద్రియఃవ్యాకులములైన ఇంద్రియములు గల, పరిశ్రాన్తఃఅలసి ఉన్న నేను, వచనమ్=వచనమును, పరిభాషితుమ్=పలుకుటకు, న శక్నోమి=సమర్థుడను కాను.

తా. ఓ ! మహామునీ ! వ్రణములచేతను, లజ్జచేతను నా ఇంద్రియములు వ్యాకులమై పోయినవి. చాల అలసి యున్నాను. మాటలాడుటకు కూడ శక్తి లేదు. 2

మూ. అహం చైవ జటాయుశ్చ పక్షుర్వాద్గర్వమోహితౌ,
ఆకాశం పతితౌ దూరాజ్జిజ్ఞాసన్తౌ పరాక్రమమ్. 3

ప్ర. అ. అహం చైవ=నేను, జటాయుశ్చ=జటాయువు, గర్వమోహితౌ= గర్వముచేత మోహింపబడినవారమై, పరాక్రమమ్=పరాక్రమమును, జిజ్ఞాసన్తౌ= తెలియగోరుచున్నవారమై, పక్షుర్వాత్=పోటీవలన, దూరాత్=దూరముగా, ఆకాశమ్=ఆకాశమును గూర్చి, పతితౌ=ఎగిరితిమి.

తా. నేను, జటాయువు గర్వముచేత ఒళ్లు తెలియక, మా బలమును తెలుసుకొనవలె నని కోరుచు, పోటీపడుచు సుదూరమైన ఆకాశము మీదికి

ఎగిరితిమి. 3

మూ. కైలాసశిఖరే బద్ధ్వా మునీనామగ్రతః పణమ్,
రవిః స్యాదనుయాతవ్యో యావదస్తం మహాగిరిమ్. 4

ప్ర. అ. కైలాసశిఖరే=కైలాసశిఖరమునందు, మునీనామ్=మునులయొక్క, అగ్రతః=ఎదుట, మహాగిరిమ్=మహాపర్వతమైన, అస్తం యావత్= అస్తాద్రివరకు, రవిః=సూర్యుడు, అనుయాతవ్యః=అనుసరింపదగినవాడు, స్యాత్=అగును అని, పణమ్=పందెమును, బద్ధ్వా=కట్టి, ఆకాశముపై ఎగిరితిమి.

తా. "అస్తాద్రివరకు సూర్యుని అనుసరించి వెళ్లవలెను" అని మేమిద్దరము కైలాసశిఖరముమీద మునుల సమక్షమున పందెము వేసికొని ఆకాశము మీదికి ఎగిరితిమి. 4

మూ. అథావాం యుగపత్ప్రాప్తావపశ్యావ మహీతలే,
రథచక్రప్రమాణాని నగరాణి పృథక్పృథక్. 5

ప్ర. అ. అథ=పిమ్మట, ఆవామ్=మేమిద్దరము, యుగపత్=ఒక్కమారుగా, ప్రాప్తౌ=ఆకాశమును పొందినవారమై, మహీతలే=భూమియందు, రథచక్రప్రమాణాని=రథచక్రము వంటి ప్రమాణము గల, నగరాణి=నగరములను, పృథక్ పృథక్=వేరు వేరుగా, అపశ్యావ=చూచితిమి.

తా. మేమిద్దరము ఒకే సమయమున ఆకాశమునకు ఎగిరి వేలపై చూడగా నగరము లన్నీ వేరు వేరుగా రథచక్రప్రమాణములో కనబడినవి. 5

మూ. క్వ చిద్వాదిత్రఘోషశ్చ క్వ చిద్భూషణనిస్వనః,
గాయన్తీః స్మాజ్ఞనా బహ్వీః పశ్యావో రక్తవాససః. 6

ప్ర. అ. క్వచిత్=కొన్నిచోట్ల, వాదిత్రఘోషశ్చ=వాద్యముల ధ్వనిక్వచిత్=కొన్ని చోట్ల, భూషణనిస్వనః=భూషణముల ధ్వని వినబడెను. గాయన్తీః=గానము చేయుచున్న, రక్తవాసనః=ఎఱని వస్త్రములు గల, బహ్వీః=చాలామంది, అజ్ఞనాః=స్త్రీలను, పశ్యావః స్మ=చూచితిమి.

తా. కొన్ని చోట్ల వాద్యధ్వని, కొన్ని చోట్ల అలంకారముల ధ్వని వినబడెను. ఎఱ్ఱని వస్త్రములు ధరించి గానము చేయుచున్న చాలమంది స్త్రీలు కనబడిరి.6

మూ. తూర్ణముత్పత్య చాకాశమాదిత్యపదమాస్థితౌ,
ఆవామాలోకయావస్తద్వనం శాద్వలసంస్థితమ్. 7

ప్ర. అ. ఆకాశమ్=ఆకాశమును గూర్చి, తూర్ణమ్=శీఘ్రముగా, ఉత్పత్య=ఎగిరి, ఆదిత్యపదమ్=సూర్యస్థానమును, ఆస్థితౌ= పొందినవారమై, ఆవామ్=మేము, తత్ వనమ్=ఆ వనమును, శాద్వలసంస్థితమ్=బీడు వలె నున్న దానినిగా, ఆలోక

యావఃచూచితిమి.

తా. శీఘ్రముగా ఆకాశముపైకి ఎగిరి సూర్యుని సమీపమును చేరిన మాకు అరణ్యము పచ్చిక బీడు వలె కనబడెను. 7

మూ. ఉపలైరివ సఞ్ఛన్నా దృశ్యతే భూఃశిలోచ్చయైఃఆపగాభిశ్చ సంవీతా సూత్రైరివ వసున్ధరా. 8

ప్ర. అ. భూఃభూమి, శిలోచ్చయైఃపర్వతములతో, ఉపలైఃరాళ్లచేత, సఞ్ఛన్నా ఇవకప్పబడినది వలె, దృశ్యతేకనబడెను. ఆపగాభిఃనదులతో కూడిన, వసున్ధరాభూమి, సూత్రైఃత్రాళ్లచేత, సంవీతా ఇవగ్రుచ్చబడినది వలె కనబడెను.

తా. పర్వతములతో కూడిన భూమి రాళ్లు కప్పినట్లుండెను. నదులతో కూడిన భూమి దారములు పరచి నట్లు కనబడెను. 8

మూ. హిమవాంశ్చైవ విన్ధ్యశ్చ మేరుశ్చ సుమహాగిరిఃభూతలే సమ్ప్రకాశన్తే నాగా ఇవ జలాశయే. 9

ప్ర. అ. హిమవాంశ్చైవహిమవత్పర్వతము, విన్ధ్యశ్చవింధ్యపర్వతము, సుమహాగిరిఃమహాపర్వతమైన, మేరుశ్చమేరుపర్వతము, భూతలేభూమిమీద, జలాశయేపరస్పరంనందు, నాగా ఇవఏనుగులు వలె, సమ్ప్రకాశన్తేప్రకాశించుచుండెను.

తా. మహాపర్వతములైన హిమవత్పర్వతము, వింధ్యపర్వతము, మేరుపర్వతము, భూమిమీద పరస్పరంలోని ఏనుగులు వలె ప్రకాశించుచుండెను. 9

మూ. తీవ్రఃస్వేదశ్చ ఖేదశ్చ భయం చాపీత్తదావయోఃసమావిశత మోహశ్చ తతో మూర్ఛా చ దారుణా. 10

ప్ర. అ. తదాఅపుడు, ఆవయోఃమా ఇద్దరికి, తీవ్రఃతీవ్రమైన, స్వేదశ్చచెమట, ఖేదశ్చదుఃఖము, భయం చభయము, ఆసీత్ఆయెను. మోహఃమోహము, దారుణాభయంకరమైన, మూర్ఛా చమూర్ఛయు, సమావిశతకలిగెను.

తా. అపుడు మా ఇద్దరికి తీవ్రమైన చెమట, దుఃఖము, భయము కలిగెను. చిత్తమునకు భ్రాన్తి, దారుణమైన మూర్ఛ కూడ కలిగెను. 10

మూ. న చ దిగ్ జ్ఞాయతే యామ్యా న చాగ్నేయీ న వారుణీ,యుగాన్తే నియతో లోకో హతో దగ్ధ ఇవాగ్నినా. 11

ప్ర. అ. యామ్యా దిక్దక్షిణదిక్కు, న చ జ్ఞాయతేతెలియబడలేదు. ఆగ్నేయీఆగ్నేయదిక్కు, నతెలియబడలేదు. వారుణీపశ్చిమదిక్కు, నతెలియబడలేదు. లోకఃలోకము, యుగాన్తేయుగాన్తమునందు, అగ్నినాఅగ్నిచేత,

దగ్ధః=కాల్చబడినదై, హత ఇవ=నశింపచేయబడినది వలె, నియతః=నిలిచి యుండెను.

తా. మాకు అప్పుడు దక్షిణదిక్కు గాని, ఆగ్నేయము గాని, పశ్చిమము గాని తెలియలేదు. లోకమంతా ప్రళయకాలమునందు అగ్నిచే కాల్చబడి నశింపచేయబడినట్లు కనిపించెను. 11

మూ. మనశ్చ మే హతం భూయశ్చక్షుః ప్రాప్య తు పంశ్రయమ్,
యత్నేన మహతా హ్యస్మిన్మనః పన్ధాయ చక్షుషీ. 12
యత్నేన మహతా భూయో భాస్కరః ప్రతిలోకితః,
తుల్యః పృథ్వీప్రమాణేన భాస్కరః ప్రతిభాతి వౌ. 13

ప్ర. అ. మే=నాయొక్క, మనః=మనస్సు, హతమ్=పీడింపబడినది, చక్షుః=నేత్రమును, పంశ్రయమ్=ఆశ్రయముగా, ప్రాప్య=పొంది, మహతా=గొప్ప దైన, యత్నేన=ప్రయత్నముచేత, అస్మిన్=సూర్యునియందు, మనః=మనస్సును, చక్షుషీ=నేత్రములను, పన్ధాయ=నిలిపి, భూయః=మరల, మహతా=గొప్పదైన, యత్నేన=ప్రయత్నముచేత, భాస్కరః=సూర్యుడు, ప్రతిలోకితః=చూడబడినాడు. భాస్కరః=సూర్యుడు, పృథ్వీప్రమాణేన=భూమియొక్క ప్రమాణముతో, తుల్యః=సమానమందుగా, నౌ= మాకు, ప్రతిభాతి=కనబడినాడు.

తా. నా మనస్సు కూడ పనిచేయలేదు. నేత్రమునే ఆధారముగా తీసుకొని, గొప్ప ప్రయత్నముతో మనస్సును, నేత్రములను, సూర్యునిపై నిలిపితిమి. మరల ఎక్కువ ప్రయత్నము చేసి, సూర్యుని వైపు చూచితిమి. అపుడు మాకు సూర్యుడు భూమి ప్రమాణము వంటి ప్రమాణములో కనబడెను. 12,13

మూ. జటాయుర్మామనాపృచ్ఛ్య నిపపాత మహీం తతః,
తం దృష్ట్వా తూర్ణమాకాశాదాత్మానం ముక్తవానహమ్. 14

ప్ర. అ. జటాయుః=జటాయువు, మామ్=నన్ను, అనాపృచ్ఛ్య=అడగకుండగానే, మహీమ్=భూమిని గూర్చి, నిపపాత=పడెను. తతః= అటుపిమ్మట, అహమ్=నేను, తమ్=ఆతనిని, దృష్ట్వా=చూచి, తూర్ణమ్=శీఘ్రముగా, ఆత్మానమ్=నన్ను, ఆకాశాత్=ఆకాశమునుండి, ముక్తవాన్=క్రిందికి విడిచితిని.

తా. జటాయువు నాతో చెప్పకుండగానే భూమి వైపు పడిపోయెను. అపుడు నేను ఆతనిని చూచి వెంటనే ఆకాశమునుండి నా శరీరమును క్రిందకు దింపితిని. 14

మూ. పక్షాభ్యాం చ మయా గుప్తో జటాయుర్న ప్రదహ్యత,
ప్రమాదాత్తత్ర నిర్దగ్ధః పతన్వాయుపథాదహమ్. 15

ప్ర. అ. మయా=నాచేత, పక్షాభ్యామ్=రెక్కలచేత, గుప్తః= రక్షింపబడిన, జటాయుః=జటాయువు, న ప్రదహ్యత=కాల్చబడలేదు. తత్ర=అక్కడ, ప్రమా

దాత్=పొరబాటువలన, వాయుపథాత్= వాయుమార్గమునుండి, పతన్=దిగుచున్న, అహమ్=నేను, నిర్దగ్ధః= కాల్చబడితిని.

తా. నేను రెక్కలతో రక్షించుటచేత జటాయువు కాలిపోలేదు. నేను మాత్రము ఆకాశమార్గమునందు దిగుచున్నపుడు సావధానచిత్తుడను కాకపోవుటచేత నా రెక్కలు కాలిపోయినవి. 15

మూ. ఆశఙ్కే తం నిపతితం జనస్థానే జటాయుషమ్,
అహం తు పతితో విన్ధ్యే దగ్ధపక్షో జడీకృతః. 16

ప్ర. అ. తం జటాయుషమ్=ఆ జటాయువును, జనస్థానే =జనస్థానము నందు, నిపతితమ్=పడినవానినిగా, ఆశఙ్కే=శంకించుచున్నాను. అహం తు=నేనైతే, దగ్ధపక్షః=కాల్చబడిన రెక్కలు గలవాడనై, జడీకృతః=జడుడుగా చేయబడినవాడనై, విన్ధ్యే=వింధ్యపర్వతమునందు, పతితః=పడితిని.

తా. జటాయువు జనస్థానములో పడి ఉండె నని ఊహించుచున్నాను. నేను మాత్రము రెక్కలు కాలిపోయి స్పృహ తప్పి వింధ్యపర్వతముమీద పడితిని.

మూ. రాజ్యాచ్చ హీనో భ్రాత్రా చ పక్షాభ్యాం విక్రమేణ చ,
సర్వథా మర్తుమేవేచ్ఛన్ పతిష్యే శిఖరాద్గిరేః. 17

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కిన్ధాకాణ్డే
ఏకషష్టితమః సర్గః.

ప్ర. అ. రాజ్యాత్=రాజ్యమునుండి, భ్రాత్రా చ=సోదరునితోను, పక్షాభ్యామ్=రెక్కలతోను, విక్రమేణ చ=పరాక్రమముతోను, హీనః= హీనుడనైన నేను, సర్వథా=అన్ని విధముల, మర్తుమేవ=మరణించుటకే, ఇచ్ఛన్=కోరుచు, గిరేః=పర్వతమునొక్క, శిఖరాత్=శిఖరమునుండి, పతిష్యే=పడగలను.

తా. రాజ్యము, సోదరుడు, రెక్కలు, పరాక్రమము, ఇవన్నీ పోయిన నేను అన్ని విధముల మరణించవలె నని కోరుచున్నాను. అందువలన పర్వత శిఖరమునుండి పడెదను. 17

"బాలానందిని"యను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమున కిష్కింధాకాండలో
అరువదిఒకటవ సర్గ సమాప్తము.

అథ ద్విషష్టితమః సర్గః

[నిశాకరుడు సంపాతిని ఓదార్చి భవిష్యత్తులో రామునకు సాహాయ్యము చేయుటకు ప్రాణములు ధరించి యుండుము అని ఆదేశించుట]

మూ. ఏవముక్త్వా మునిశ్రేష్ఠమరుదం భృశదుఃఖితః,
అథ ధ్యాత్వా ముహూర్తం చ భగవానిదమబ్రవీత్. 1

ప్ర. అ. ఏవమ్=ఇట్లు, మునిశ్రేష్ఠమ్=ఆ మునిశ్రేష్ఠుని గూర్చి, ఉక్త్వా=పలికి, భృశదుఃఖితః=మిక్కిలి దుఃఖించిన వాడనై, అరుదమ్= ఏడ్చితిని. అథ=అటు పిమ్మట, భగవాన్=పూజ్యుడైన ఆ ముని, ముహూర్తమ్=ముహూర్తకాలము, ధ్యాత్వా=ఆలోచించి, ఇదమ్=ఈ వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. నేను ఆ మహాముునితో ఇట్లు పలికి చాల దుఃఖించుచు ఏడ్చితిని. అపుడు పూజ్యుడైన ఆ ముని కొంచెము సేపు ఆలోచించి ఇట్లు పలికెను. 1

మూ. పక్షౌ చ తే ప్రపక్షౌ చ పునరన్యౌ భవిష్యతః,
చక్షుషీ చైవ ప్రాణాశ్చ విక్రమశ్చ బలం చ తే. 2

ప్ర. అ. తే=నీకు, పునఃమరల, అన్యౌ=ఇతరమైన, పక్షౌ చ= రెక్కలు, ప్రపక్షౌ చ=చిన్న రెక్కలు, భవిష్యతఃపుట్టగలవు. తే=నీకు, చక్షుషీ చ=నేత్రములు, ప్రాణాశ్చ=ప్రాణములు, విక్రమశ్చ= పరాక్రమము, బలం చ=బలము, కలుగగలవు.

తా. నీకు క్రొత్త రెక్కలు చిన్న రెక్కలు పుట్టగలవు. అట్లే దృష్టి, ప్రాణశక్తి, పరాక్రమము, బలము కూడ కలుగగలవు. 2

మూ. పురాణే సుమహత్కార్యం భవిష్యం హి మయా శ్రుతమ్,
దృష్టం మే తపసా చైవ శ్రుత్వా చ విదితం మమ. 3

ప్ర. అ. సుమహత్కార్యమ్=చాల గొప్పదైన కార్యము, భవిష్యమ్=కానున్నదిగా, పురాణే=పూర్వమునందు, మయా=నాచేత, శ్రుతమ్= వినబడినది. మే=నాయొక్క, తపసా చైవ=తపస్సుచేత, దృష్టమ్= చూడబడినది. శ్రుత్వా=విని, మమ=నాకు, విదితం చ=తెలియబడినది.

తా. ఒక మహాకార్యము జరుగనున్నది అని నేను పూర్వము వింటిని. నా తపస్సుచేత గూడ ఆ విషయమును తెలుసుకొంటిని. ముందుగా విని తరువాత తపోబలముచేత చూచితిని. 3

మూ. రాజా దశరథో నామ కశ్చిదిక్ష్వాకువర్ధనః,
తస్య పుత్రో మహాతేజా రామో నామ భవిష్యతి. 4

ప్ర. అ. దశరథో నామ=దశరథుడను పేరు గల, ఇక్ష్వాకువర్ధనః= ఇక్ష్వాకువంశమును వృద్ధిపొందించు, కశ్చిత్=ఒకానొక, రాజా=రాజు, ఉన్నాడు. తస్య=అతనికి, రామో నామ=రాము డను పేరు గల, మహాతేజాః=గొప్ప తేజస్సు గల, పుత్రః=పుత్రుడు, భవిష్యతి= పుట్టగలడు.

తా. ఇక్ష్వాకువంశమునకు వృద్ధిని కల్గించు దశరథుడనే ఒక రాజు ఉన్నాడు. అతనికి మహాతేజశ్శాలియైన రాముడను పుత్రుడు కలుగును. 4

మూ. అరణ్యం చ సహ భ్రాత్రా లక్ష్మణేన గమిష్యతి,
తస్మిన్నర్థే నియుక్తః సన్ పిత్రా సత్యపరాక్రమః. 5

ప్ర. అ. సత్యపరాక్రమః=సత్యమైన పరాక్రమము గల ఆ రాముడు, పిత్రా= తండ్రిచేత, తస్మిన్=ఆ, అర్థే=కార్యమునందు, నియుక్తః సన్= నియమించబడినవాడై, భ్రాత్రా=సోదరుడైన, లక్ష్మణేన సహ=లక్ష్మణునితో కూడ, అరణ్యమ్=అరణ్యమును గూర్చి, గమిష్యతి=వెళ్లగలడు.

తా. సత్యమైన పరాక్రమము గల ఆ రాముడు ఆ విధముగా చేయవలె నని తండ్రి ఆజ్ఞాపించుటచే సోదరుడైన లక్ష్మణునితో కలిసి అరణ్యమునకు వెళ్ల గలడు. 5

మూ. నైర్ఋతో రావణో నామ తస్య భార్యాం హరిష్యతి,
రాక్షసేన్ద్రో జనస్థానే అవధ్యః సురదానవైః. 6

ప్ర.అ. జనస్థానే=జనస్థానమునందు, తస్య=ఆ రామునియొక్క, భార్యామ్=భార్యను, రాక్షసేన్ద్రః=రాక్షసరాజు, సురదానవైః=దేవతలచేతను దాన వులచేతను, అవధ్యః=చంప శక్యము కానివాడు అయిన, రావణో నామ= రావణు డను పేరు గల, నైర్ఋతః=రాక్షసుడు, హరిష్యతి=హరించగలడు.

తా. రాక్షసరాజు, దేవతలచేతను దానవులచేతను గూడ వధింప శక్యము కానివాడు అయిన రావణుడు అను రాక్షసుడు జనస్థానములో ఆతని భార్యను హరింపగలడు. 6

మూ. సా చ కామైః ప్రలోభ్యన్తీ భక్ష్యైర్భోజ్యైశ్చ మైథిలీ,
న భోక్ష్యతి మహాభాగా దుఃఖమగ్నా యశస్వినీ. 7

ప్ర. అ. మహాభాగా=మహాభాగ్యవంతురాలు, దుఃఖమగ్నా=దుఃఖమునందు మగ్నయైనది, యశస్వినీ=కీర్తిగలదియైన, సా మైథిలీ=ఆ సీత, కామైః= కామములచేత, భక్ష్యైః=భక్ష్యములచేత, భోజ్యైశ్చ=భోజ్యములచేత, ప్రలోభ్యన్తీ=లోభపెట్టబడుచున్నదై, న భోక్ష్యతి=భుజించదు.

తా. దుఃఖములో మునిగి యున్న మహాభాగ్యవంతురాలు, కీర్తిమంతురాలు అయిన ఆ సీత కామములను, భక్ష్యములను, భోజ్యములను, చూపి లోభపెట్టబడినను భుజింపదు. 7

మూ. పరమాన్నం చ వైదేహ్యో జ్ఞాత్వా దాస్యతి వాసవః,
యదన్నమమృతప్రఖ్యం సురాణామపి దుర్లభమ్. 8

ప్ర. అ. వాసవః=దేవేంద్రుడు, జ్ఞాత్వా=తెలుసుకొని, సురాణామపి=దేవతలకు కూడ, దుర్లభమ్=దుర్లభమైన, అమృతప్రఖ్యమ్=అమృతముతో సమానమైన, యత్ అన్నమ్=ఏ అన్న మున్నదో, పరమాన్నమ్=అట్టి పరమాన్నమును, వైదేహ్యాః=సీతకు, దాస్యతి=ఇవ్వగలడు.

తా. ఆ విషయమును తెలిసికొనిన దేవేంద్రుడు అమృతముతో సమానము, దేవతలకు కూడ దుర్లభము అయిన పరమాన్నమును సీతకు ఇవ్వగలడు. 8

మూ. తదన్నం మైథిలీ ప్రాప్య విజ్ఞాయేన్ద్రాదిదం త్వితి,
అగ్ర ముద్ధృత్య రామాయ భూ-తలే విర్వపిష్యతి. 9

ప్ర. అ. మైథిలీ=సీత, తత్ అన్నమ్=ఆ అన్నమును, ప్రాప్య=పొంది, ఇదమ్=ఇది, ఇన్ద్రాత్ ఇతి =ఇంద్రుని నుండి వచ్చినది అని, విజ్ఞాయ= తెలిసికొని, అగ్రమ్=మొదటి భాగమును, ఉద్ధృత్య=ఎత్తి తీసి, రామాయ= రామునికొరకై, భూతలే=భూమిమీద, విర్వపిష్యతి=ఉంచగలదు.

తా. సీత ఆ అన్నము ఇంద్రునినుండి వచ్చిన దని తెలుసుకొని దాని పై భాగమును పైకి తీసి రాముని కొరకై నేలమీద ఉంచగలదు. 9

మూ. యది జీవతి మే భర్తా లక్ష్మణో వాఽపి దేవరః,
దేవత్వం గచ్ఛతోర్వాపి తయోరన్నమిదం త్వితి. 10

ప్ర. అ. మే భర్తా=నా భర్త, జీవతి యది=జీవించి యున్నట్లైతే, దేవరః=మరదియైన, లక్ష్మణో వాఽపి=లక్ష్మణుడు, జీవతి యది=జీవించి యున్నట్లైతే, దేవత్వమ్=దేవత్వమును, గచ్ఛతోర్వాపి=పొందినవారైనను, తయోః=వారిద్దరికి, ఇదమ్=ఇది, అన్నమ్=అన్నము, ఇతి=అని (ఇవ్వగలదు.)

తా. "నా భర్తయైన రాముడు, మరిది యైన లక్ష్మణుడు జీవించి యున్నను, స్వర్గస్థులైనను ఈ అన్నము వారిద్దరికి చెందుగాక" అని పలికి నేలపై ఉంచగలదు. 10

మూ. ఏష్యన్తి ప్రేషితాస్తత్ర రామదూతాః ప్లవఙ్గమాః,
ఆఖ్యేయా రామమహిషీ త్వయా తేభ్యో విహఙ్గమ. 11

ప్ర. అ. విహఙ్గమ=ఓ ! పంపాతీ ! రామదూతాః=రాముని

దూతలైన, ప్లవఙ్గమాఃవానరులు, ప్రేషితాఃపంపబడినవారై, తత్రఅక్కడకు, ఏష్యన్తిరాగలరు. త్వయానీచేత, తేభ్యఃవారికి, రామమహిషీరాముని భార్య, ఆఖ్యేయాచెప్పదగినది.

తా. ఓ ! పక్షిరాజా ! రాముని దూతలైన వానరులు రాముడు పంపగా అక్కడికి రాగలరు. నీవు రాముని భార్యను గూర్చి వారికి చెప్పవలెను. 11

మూ. సర్వథా చ న గన్తవ్యమీదృశైః క్వ గమిష్యసి,
దేశకాలౌ ప్రతీక్షస్వ పక్షౌ త్వం ప్రతిపత్స్యసే. 12

ప్ర. అ. సర్వథాఅన్ని విధముల, న గన్తవ్యమ్వెళ్లదగినది కాదు, ఈదృశైఃఇట్టి వాడవు, క్వఎక్కడికి, గమిష్యసివెళ్లగలవు. దేశకాలౌ= దేశకాలములను, ప్రతీక్షస్వనిరీక్షించుము. త్వమ్నీవు, పక్షౌ= రెక్కలను, ప్రతిపత్స్యసేపొందగలవు.

తా. నీవు అన్ని విధముల ఎక్కడికీ వెళ్లకూడదు. ఇట్టి స్థితిలో ఎక్కడికి వెళ్లెదవు ? దేశమును కాలమును నిరీక్షించుము. నీకు మరల రెక్కలు రాగలవు.12

మూ. ఉత్సహేయమహం కర్తుమద్యైవ త్వాం సపక్షకమ్,
ఇహస్థస్త్వం హి లోకానాం హితం కార్యం కరిష్యసి. 13

ప్ర. అ. అహమ్నేను, త్వామ్నిన్ను, అద్యైవఇపుడే, సపక్షకమ్=రెక్కలతో కూడిన వానినిగా, కర్తుమ్చేయుటకు, ఉత్సహేయమ్= సమర్థుడనగుదును. త్వమ్నీవు, ఇహస్థఃఇక్కడ ఉన్నవాడవై, లోకానామ్=లోకములకు, హితమ్=హితమైన, కార్యమ్=కార్యమును, కరిష్యసిచేయగలవు.

తా. నేను ఇప్పుడే నీకు రెక్కలు పుట్టించుటకు నా సామర్థ్యమును చూపగలను. కాని నీవు ఇక్కడనే ఉండి లోకములకు హితమైన కార్యమును చేయగలవు కదా ! 13

మూ. త్వయాఽపి ఖలు తత్కార్యం తయోశ్చ నృపపుత్రయోః,
బ్రాహ్మణానాం గురుణాం చ మునీనాం వాసవస్య చ. 14

ప్ర. అ. త్వయాఽపినీచేత కూడ, తయోఃఆ, నృపపుత్రయోఃరాజకుమారులయొక్క, బ్రాహ్మణానామ్బ్రాహ్మణులయొక్క, గురూణామ్= పూజ్యులైన, మునీనాం చమునులయొక్క, వాసవస్య చదేవేంద్రునియొక్క, తత్ఆ హితము, కార్యం ఖలుచేయదగి యున్నది కదా !

తా. నీవు కూడ ఆ రాజకుమారులకు, బ్రాహ్మణులకు, పూజ్యులైన గురువులకు, దేవేంద్రునకు హితమైన ఆ కార్యమును చేయవలెను కదా ! 14

మూ. ఇచ్ఛామ్యహమపి ద్రష్టుం భ్రాతరౌ రామలక్ష్మణౌ,
వేచ్ఛే చిరం ధారయితుం ప్రాణాంస్త్యక్ష్యే కలేవరమ్. 15

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కింధాకాణ్డే
ద్విషష్టితమః పర్గః.

ప్ర. అ. అహమపి=నేనుకూడ, భ్రాతరౌ=సోదరులైన, రామలక్ష్మణౌ= రామ లక్ష్మణులను, ద్రష్టుమ్=చూచుటకు, ఇచ్ఛామి=కోరుచున్నాను. చిరమ్=చిరకాలము, ప్రాణాన్=ప్రాణములను, ధారయితుమ్=ధరించుటకు, నేచ్ఛే=యిచ్ఛయించను. కలేవరమ్=శరీరమును, త్యక్ష్యే=విడచెదను. దృష్టతత్త్వార్థదర్శనః=చూడబడిన యథార్థ దర్శనము గల, మహర్షిః=మహర్షి, ఏవమ్=ఇట్లు, అబ్రవీత్= పలికెను.

తా. "సోదరులైన ఆ రామలక్ష్మణులను చూడవలె నని నాకు కూడ కోరిక ఉన్నది. కాని చిరకాలము ప్రాణములు ధరించుటకు నాకు ఇష్టము లేదు. అందుచే ఈ శరీరమును విడచి వేసెదను." యథార్థమును చూచిన ఆ మహర్షి ఈ విధముగా పలికెను. 15

"బాలానందిని" యను శ్రీమద్రామాయణాంధ్ర వ్యాఖ్యానమున కిష్కింధాకాండములో
అరువదిరెండవ సర్గ సమాప్తము.

అథ త్రిషష్టితమః సర్గః

[సంపాతికి కొత్త రెక్కలు పుట్టుట, అతడు వానరులను ప్రోత్సహించి ఎగిరి వెళ్లిపోవుట; వానరులు అక్కడినుండి దక్షిణము వైపు ప్రయాణమగుట.]

మూ. ఏతైరన్యైశ్చ బహుభిర్వాక్యైర్వాక్యవిశారదః,
మాం ప్రశస్యాభ్యనుజ్ఞాయ ప్రవిష్టః స స్వమాలయమ్. 1

ప్ర. అ. వాక్యవిశారదః=మాటలయందు నేర్పు గల, సః=ఆ ముని, ఏతైః= ఈ మాటలచేతను, అన్యైశ్చ=ఇతరమైన, బహుభిః=అనేకమైన, వాక్యైః= వాక్యముల చేతను, మామ్=నన్ను, ప్రశస్య=బోధించి, అభ్యనుజ్ఞాప్య= అనుజ్ఞను పొందింపచేసి, స్వమ్=తన సంబంధమైన, ఆలయమ్=నివాసమును, ప్రవిష్టః=ప్రవేశించినాడు.

తా. మాటలలో నేర్పరి యైన ఆ ముని ఈ మాటలు, ఇంకా ఎన్నో మాటలు చెప్పి, నాకు బోధించి, అనుజ్ఞ ఇచ్చి తన ఆశ్రమములో ప్రవేశించెను.1

మూ. కన్దరాత్తు విసర్పిత్వా పర్వతస్య శనైః శనైః,
అహం విన్ధ్యం సమారుహ్య భవతః ప్రతిపాలయే. 2

ప్ర. అ. అహమ్=నేను, పర్వతస్య=పర్వతముయొక్క, కన్దరాత్= గుహ నుండి, శనైః శనైః=మెల్లమెల్లగా, విసర్పిత్వా=నడిచి, విన్ధ్యమ్= వింధ్యపర్వతమును, సమారుహ్య=ఎక్కి, భవతః=మిమ్ములను, ప్రతిపాలయే=నిరీక్షించుచున్నాను.

తా. నేను ఆ పర్వతగుహనుండి మెల్లమెల్లగా పాకుతూ, వచ్చి, వింధ్య పర్వతమును ఎక్కి మీ రాకకై ఎదురుచూచుచున్నాను. 2

మూ. అద్య త్వేతస్య కాలస్య పాగ్రం వర్షశతం గతమ్,
దేశకాలప్రతీక్షోऽస్మి హృది కృత్వా మునేర్వచః. 3

ప్ర. అ. అద్య=ఇపుడు, ఏతస్య కాలస్య=ఈ కాలముయొక్క, సాగ్రమ్= కొంచెము అగ్రముతో కూడిన, వర్షశతమ్=సంవత్సరముల శతము, గతమ్= గడచినది. మునేః=మునియొక్క, వచః=వచనమును, హృది= హృదయమునందు, కృత్వా=చేసి, దేశకాలప్రతీక్షః=దేశమును కాలమును ఎదురు చూచుచున్నవాడనై, అస్మి=ఉన్నాను.

తా. ఇప్పటికి కొంచెము అధికముగా నూరు సంవత్సరముల కాలము గడచినది. నేను ఆ ముని మాటలను స్మరించుచు దేశకాలములకై వేచి యున్నాను.

వి.మనం అనుసరిస్తూన్న దాక్షిణాత్యపాఠం ప్రకారం సంపాతి మాటలలో కొంత పూర్వాపరవిరోధం కనబడుతున్నది. ప్రాచ్యపాఠం ప్రకారం ఆవిరోధాన్ని కొంతవరకు తగ్గించవచ్చును. అరవైయవసర్గలోని తొమ్మిదవ శ్లోకంలో నిశాకరముని స్వర్గస్థుడైన పిమ్మట సంపాతి ఎనిమిది వేల సంవత్సరాలపాటు అక్కడనే ఉండిపోయినట్లు చెప్పబడింది. 63వ సర్గ రెండవశ్లోకంలో వానరుల రాకకై సుమారు నూరు సంవత్సరాలు సంపాతి నిరీక్షించినట్లు చెప్పబడింది. అక్కడ చెప్పిన ఎనిమిది వేల సంవత్సరాలకీ దీనికీ సంబంధం కుదరడం లేదు. కాని ప్రాచ్యపాఠంలో "అష్టౌవర్ష సహస్రాణి"(60-9) ఇత్యాదిశ్లోకానికి బదులు-

"అష్టౌ వర్షసహస్రాణి తేనాస్మిన్నుషితం గిరా,
స్వర్గతస్య శతం త్వేకం ద్వేశతే వసతో మమ"

అని ఉన్నది. "ఆ ముని ఈ పర్వతంమీద మొత్తం 8000 సంవత్సరాలు నివసించాడు. ఆయన స్వర్గస్థుడైన పిమ్మట నేను ఇక్కడ మూడు వందల సంవత్సరాల నుండి నివసిస్తున్నాను" అని అర్థం. (స్వర్గతస్య=ఆతడు స్వర్గస్థుడుకాగా, వసతః=నివసించుచున్న, మమ=నాకు, ఏకం శతమ్=నూరు సంవత్సరములు, ద్వే శతే=రెండువందల సంవత్సరాలు గడచినది అని అర్థం) "ఆ ముని స్వర్గస్థుడై నూరు సంవత్సరాలైనది. నేను రెండు వందల సంవత్సరాలనుండి ఇక్కడ ఉంటున్నాను" అనీ అర్థం కూడా చెప్పవచ్చును. కాని ఆ అర్థం కుదరదు. వృత్రాసురసంహారావంతరం తాము పందెం వేసికొని ఆకాశమార్గంలో ఎగిరినట్లు చెప్పినాడు. అనగా చాలాకాలంక్రితమే అది జరిగినదని చెప్పాలి. పడిపోయిన వెంటనే కొద్దిరోజులలో సంపాతి ఆ మునిని కలుసుకున్నాడు. అందుచేత ఆయన సంనిధిలో కొన్నివేల సంవత్సరాలు ఉన్నట్లు, ఆయన స్వర్గస్థుడైన పిమ్మట మూడువందల సంవత్సరాలపాటు ఆయన చెప్పిన ప్రకారం వానరులకోసం నిరీక్షిస్తున్నట్లూ చెప్పాలి. 63వసర్గలోని మూడవశ్లోకానికి బదులు ప్రాచ్యపాఠంలో ఉన్న-

"అద్య త్వేతస్య కాలస్య సాగ్రం వర్షశతత్రయమ్
దేశకాలప్రతీక్షోఽస్మి హృది కృత్వా మునేర్వచః"

అనే శ్లోకం ఈ భావానికి అనుగుణంగా ఉన్నది. 3

మూ. మహాప్రస్థానమాసాద్య స్వర్గతే తు నిశాకరే,
మాం నిర్దహతి సన్తాపో వితర్కైర్బహుభిర్వృతమ్. 4

ప్ర. అ. నిశాకరే=నిశాకరుడు, మహాప్రస్థానమ్=మహాప్రస్థానమును, ఆసాద్య=పొంది, స్వర్గతే=స్వర్గమునకు వెళ్లినవా డగుచుండగా, బహుభిః= అనేక మైన, వితర్కైఃఊహలతో, వృతమ్=కూడిన, మామ్=నన్ను, సన్తాపఃసంతాపము, నిర్దహతి=కాల్చివేయుచున్నది.

తా. నిశాకరముని మహాప్రస్థానము చేసి స్వర్గమునకు వెళ్లిపోయినాడు. అప్పటి నుండి అనేకమైన ఊహలతో నిండిన నన్ను మనస్తాపము కాల్చివేయుచున్నది.

మూ. ఉదితాం మరణే బుద్ధిం మునివాక్యైర్నివర్తయే,
బుద్ధిర్యా తేన మే దత్తా ప్రాణానాం రక్షణే మమ. 5
సా మేఽపనయతే దుఃఖం దీప్తేవాగ్నిశిఖా తమః.

ప్ర. అ. మరణే=మరణమునందు, ఉదితామ్=పుట్టిన, బుద్ధిమ్= బుద్ధిని, మునివాక్యైఃమునియొక్క వాక్యములచేత, నివర్తయే= నివర్తింపచేయుచున్నాను. మమ=నాయొక్క, ప్రాణానామ్=ప్రాణములయొక్క, రక్షణే=రక్షణము విషయము నందు, తేన=ఆ మునిచేత, మే=నాకు, యా=ఏ, బుద్ధిఃబుద్ధి, దత్తా=ఇవ్వబడినదో, సా=అది, దీప్తా=ప్రజ్వలించుచున్న, అగ్నిశిఖా=అగ్నిజ్వాల, తమఃఇవ=చీకటిని వలె, మే దుఃఖమ్=నా దుఃఖమును, అపనయతే=తొలగించుచున్నది.

తా. మరణించవలె నని నాకు కలిగిన ఆలోచనను ముని వాక్యముల చేత ఆణచుకొనుచున్నాను. నీ ప్రాణములను రక్షించుకొనుము అని ముని నాకు ఇచ్చిన ఉపదేశము ప్రజ్వలించుచున్న అగ్నిజ్వాల చీకటిని పోగొట్టినట్లు నా దుఃఖమును పోగొట్టుచున్నది. 4,5

మూ. బుద్ధ్యతా చ మయా వీర్యం రావణస్య దురాత్మనః, 6
పుత్రః పంక్తిర్జితో వాగ్భిర్న త్రాతా మైథిలీ కథమ్.

ప్ర. అ. దురాత్మనఃదురాత్ముడైన, రావణస్య=రావణునియొక్క, వీర్యం= పరాక్రమమును, బుద్ధ్యతా=ఎరిగిన, మయా=నాచేత, మైథిలీ=సీత, కథమ్=ఎట్లు, న త్రాతా=రక్షింపబడలేదు, అని, వాగ్భిఃమాటలతో, పుత్రఃపుత్రుడు, పంక్తిర్జితఃనిందింపబడినాడు.

తా. దురాత్ముడైన ఆ రావణుని పరాక్రమమును గూర్చి నాకు తెలియును. నీవు సీతను ఎందుకు రక్షించలేదు అని నేను నా పుత్రుణ్ణి నిందించితిని. 6

మూ. తస్యా విలపితం శ్రుత్వా తౌ చ సీతావియోజితౌ, 7
న మే దశరథస్నేహాత్పుత్రేణోత్పాదితం ప్రియమ్.

ప్ర. అ. తస్యాఃఆమెయొక్క, విలపితమ్=విలాపమును, శ్రుత్వా=విని, తౌ=రామలక్ష్మణులను, సీతావియోజితౌ=సీతనుండి వియోగమును పొందింపబడిన వారినిగా విని, మే=నాయొక్క, దశరథస్నేహాత్=దశరథునియందు స్నేహమువలనను, పుత్రేణ=నా పుత్రునిచేత, ప్రియమ్=ప్రియము, న ఉత్పాదితమ్= చేయబడలేదు.

తా. సీత విలాపమును విని రామలక్ష్మణులకు ఆమె దూరము చేయబడిన దని తెలిసికొని, దశరథునిపై నా కున్న నా స్నేహమును గూర్చి తెలిసికూడ నా పుత్రుడు నాకు ప్రియము చేయలేదు. 7

మూ. తస్య త్వేవం బువాణస్య సంహతైర్వానరైః సహ, 8
ఉత్పేతతుస్తదా పక్షౌ సమక్షం వనచారిణామ్.

ప్ర. అ. తదా=అపుడు, సంహతైః=గుమిగూడిన, వానరైః సహ=వానరులతో కూడ, తస్య=అతడు, ఏవమ్=ఇట్లు, బ్రువాణస్య= పలుకుచుండగా, వనచారిణామ్=వానరులయొక్క, సమక్షమ్=ఎదుటనే, పక్షౌ=రెక్కలు, ఉత్పేతతుః=పైకి ఎగిరినవి (మొలచినవి.)

తా. అక్కడ గుమిగూడిన వానరులతో సంపాతి ఇట్లు పలుకుచుండగానే ఆ వానరుల సమక్షమునందు ఆతని రెక్కలు మొలచెను. 8

మూ. స దృష్ట్వా స్వాం తనుం పక్షైరుద్గతైరరుణచ్ఛదైః, 9
ప్రహర్షమతులం లేభే వానరాంశ్చేదమబ్రవీత్.

ప్ర. అ. సః=అతడు, అరుణచ్ఛదైః=ఎఱ్ఱని ఈకలు గల, ఉద్గతైః= మొలిచిన, పక్షైః=రెక్కలతో కూడిన, స్వామ్=తన సంబంధమైన, తనుమ్= శరీరమును, దృష్ట్వా=చూచి, అతులమ్=సాటి లేని, ప్రహర్షమ్= సంతోషమును, లేభే=పొందెను. వానరాన్=వానరులను గూర్చి, ఇదమ్= ఈ వాక్యమును, అబ్రవీత్ చ =పలికెను.

తా. అతడు ఎఱ్ఱని ఈకలతో, రెక్కలు మొలచిన తన శరీరమును చూచుకొని చాల సంతోషించెను. వానరులతో ఇట్లు పలికెను. 9

మూ. నిశాకరస్య రాజర్షేః ప్రసాదాదమితౌజసః, 10
ఆదిత్యరశ్మినిర్దగ్ధౌ పక్షౌ పునరుపస్థితౌ.

ప్ర. అ.అమితౌజసః=గొప్ప తేజస్సు గల, రాజర్షేః=రాజర్షియైన, నిశాకరస్య=నిశాకరునియొక్క, ప్రసాదాత్=అనుగ్రహమువలన, ఆదిత్యరశ్మినిర్దగ్ధౌ=సూర్యుని కిరణములచే కాల్చివేయబడిన, పక్షౌ=రెక్కలు, పునః= మరల, ఉపస్థితౌ=వచ్చినవి.

తా. గొప్ప తేజస్సు గల రాజర్షియైన నిశాకరముని అనుగ్రహమువలన సూర్యకిరణముల చేత కాలిపోయిన నా రెక్కలు మరల పుట్టినవి. 10

మూ. యౌవనే వర్తమానస్య మమాసీద్యః పరాక్రమః, 11
తమేవాద్యావగచ్ఛామి బలం పౌరుషమేవ చ.

ప్ర. అ. యౌవనే=యౌవనమునందు, వర్తమానస్య=ఉన్న, మమ= నాకు, యః=ఏ, పరాక్రమః=పరాక్రమము, ఆసీత్=ఉండెనో, తమేవ= దానినే, అద్య=ఇపుడు, అవగచ్ఛామి=అనుభవించుచున్నాను. బలమ్= బలమును, పౌరుషమేవ చ=పౌరుషమును అనుభవించుచున్నాను.

తా. నేను యౌవనములో ఉన్నప్పుడు ఎట్టి పరాక్రమము, బలము పౌరుషము ఉండెనో వాటినే ఇపుడు నాయందు అనుభవించుచున్నాను. 11

మూ. సర్వథా క్రియతాం యత్నః సీతామధిగమిష్యథ, 12
పక్షలాభో మమాయం వః సిద్ధిప్రత్యయకారకః.

ప్ర. అ. సర్వథా=అన్ని విధముల, యత్నః=ప్రయత్నము, క్రియతామ్= చేయబడుగాక! సీతామ్=సీతను, అధిగమిష్యథ=పొందగలరు. మమ= నాయొక్క, అయమ్=ఈ, పక్షలాభః=రెక్కలయొక్క లాభము, వః= మీయొక్క, సిద్ధిప్రత్యయకారకః=కార్యసిద్ధియందు నమ్మకమును కల్గించునది.

తా. అన్ని విధముల ప్రయత్నము చేయుడు. సీత లభించగలదు. నాకు రెక్కలు మొలచుటను బట్టి మీ కార్యము కూడ సిద్ధించు వని నమ్మవచ్చును.12

మూ. ఇత్యుక్త్వా తాన్ హరీన్ పర్వాన్ సమ్పాతిః పతగోత్తమః, 13
ఉత్పపాత గిరేః శృఙ్గాజ్జిజ్ఞాసుః ఖగమో గతిమ్.

ప్ర. అ. పతగోత్తమః=పక్షులలో శ్రేష్ఠుడైన, సమ్పాతిః=సంపాతి, పర్వాన్=సమస్తమైన, తాన్=ఆ, హరీన్=వానరులను గూర్చి, ఇతి= ఇట్లు, ఉక్త్వా=పలికి, ఖగమః=ఆకాశమునందు సంచరించు పక్షియొక్క, గతిమ్=గమనమును, జిజ్ఞాసుః=తెలియగోరుచున్నవాడై, గిరేః= పర్వతముయొక్క, శృఙ్గాత్=శిఖరమునుండి, ఉత్పపాత=ఎగిరెను.

తా. పక్షులలో శ్రేష్ఠుడైన ఆ సంపాతి ఆ వానరు లందరితో ఇట్లు చెప్పి, తనకు ఆకాశమునందు ఎగిరే శక్తి ఉన్నదో లేదో యని పరీక్షించుకొనుటకై ఆ పర్వతశిఖరమునుండి పైకి ఎగిరెను. 13

మూ. తస్య తద్వచనం శ్రుత్వా ప్రతిసంహృష్టమానసాః, 14
బభూవుర్హరిశార్దూలా విక్రమాభ్యుదయోన్ముఖాః.

ప్ర. అ. హరిశార్దూలాః=వానరశ్రేష్ఠులు, తస్య=ఆ సంపాతియొక్క, తత్ వచనమ్=ఆ వచనమును, శ్రుత్వా=విని, ప్రతిసంహృష్టమానసాః= సంతోషించిన మనస్సు గలవారై, విక్రమాభ్యుదయోన్ముఖాః=పరాక్రమముయొక్క అభివృద్ధికి ఉన్ముఖులుగా, బభూవుః=అయిరి.

తా. ఆ వానరశ్రేష్ఠులు సంపాతి మాటలు విని, సంతోషించుచున్న మనస్సులతో పరాక్రమాభివృద్ధికి అభిముఖులు అయిరి. 14

మూ. అథ పవనసమానవిక్రమాః
ప్లవగవరాః ప్రతిలబ్ధపౌరుషాః, 15
అభిజిదభిముఖా దిశం యయు
ర్జనకసుతాపరిమార్గణోన్ముఖాః.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కిన్ధాకాండే
త్రిషష్టితమః సర్గః.

ప్ర. అ. అథ=అటు పిమ్మట, పవనసమానవిక్రమాఃవాయువుతో సమానమైన పరాక్రమము గల, ప్రతిలబ్ధపౌరుషాఃతిరిగి పొందబడిన పౌరుషము గల, ప్లవగవరాఃవానరశ్రేష్ఠులు, అభిజిదభిముఖాఃఅభిజిన్ముహూర్తమునకు అభిముఖులై, జనకసుతాపరిమార్గణోన్ముఖాఃసీతయొక్క అన్వేషణమునందు అభిముఖులై, దిశమ్=దక్షిణదిక్కును గూర్చి, యయుఃవెళ్లిరి.

తా. పిమ్మట వాయువుతో సమానమైన పరాక్రమము గల ఆ వానరశ్రేష్ఠులు మరల పౌరుషమును పొంది, అభిజిన్ముహూర్తమునకు నిరీక్షించి సీతను అన్వేషించుటకై దక్షిణదిక్కునకు వెళ్లిరి. 15

"బాలానందిని"యను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమున కిష్కింధాకాండలో
అరువదిమూడవ సర్గ సమాప్తము.

అథ చతుఃషష్టితమః సర్గః

[సముద్రవైశాల్యమును చూచి దిగులు చెందిన వానరులకు ధైర్యము చెప్పుచు అంగదుడు సముద్రమును దాటుటకై ఎవరికి ఎంత శక్తి యున్నదో ప్రశ్నించుట.]

మూ. ఆఖ్యాతా గృధ్రరాజేన సముత్ప్లుత్య ప్లవఙ్గమాః,
సఙ్గతాః ప్రీతిసంయుక్తా వినేదుః సింహవిక్రమాః. 1

ప్ర. అ. గృధ్రరాజేన=సంపాతిచేత, ఆఖ్యాతాః=ఇట్లు చెప్పబడిన, సింహ విక్రమాః=సింహమువంటి పరాక్రమముగల, ప్లవఙ్గమాః=వానరులు, సంగతాః=కలిసినవారై, ప్రీతిసంయుక్తాః=ఆనందముతో కూడినవారై, సముత్ప్లుత్య=ఎగిరి, వినేదుః=ధ్వనిచేసిరి.

తా. సంపాతి మాటలు విని సింహము వంటి పరాక్రమము గల ఆ వానరు లందరు కలిసి, ఆనందముతో ఎగిరిరి. 1

మూ. సంపాతేర్వచనం శ్రుత్వా హరయో రావణక్షయమ్,
హృష్టాః సాగరమాజగ్ముః సీతాదర్శనకాఙ్క్షిణః. 2

ప్ర. అ. హరయః=వానరులు, సంపాతేః=సంపాతియొక్క, వచనమ్=వచనమును, శ్రుత్వా=విని, హృష్టాః=సంతోషించినవారై, సీతాదర్శనకాఙ్క్షిణః= సీత దర్శనమును కోరుచున్న వారై, రావణక్షయమ్=రావణుని నివాసమును గూర్చి, సాగరమ్=సముద్రమును, ఆజగ్ముః=పొందిరి.

తా. వానరులు సంపాతి మాటలు విని సంతోషించి, సీతను చూడవలెనను కోరికతో రావణుని నివాసమును గూర్చి వెళ్లుటకై సముద్రమును చేరిరి.2

మూ. అభిగమ్య తు తం దేశం దదృశుర్భీమవిక్రమాః,
కృత్స్నం లోకస్య మహతః ప్రతిబిమ్బమివ స్థితమ్. 3

ప్ర. అ. భీమవిక్రమాః=భయంకరమైన పరాక్రమము గల ఆ వానరులు, తమ్=ఆ, దేశమ్=ప్రదేశమును, అభిగమ్య=చేరి, మహతః=గొప్పదైన, లోకస్య=లోకముయొక్క, కృత్స్నమ్=సమస్తమైన, ప్రతిబిమ్బమివ= ప్రతిబింబము వలె, స్థితమ్=ఉన్న ఆ సముద్రమును, దదృశుః=చూచిరి.

తా. భయంకరమైన పరాక్రమము గల ఆ వానరులు ఆ ప్రదేశమును చేరి అక్కడ గొప్పదైన లోకముయొక్క పూర్తి ప్రతిబింబమా అన్నట్లున్న సముద్రమును చూచిరి. 3

మూ. దక్షిణస్య సముద్రస్య సమాపాద్యోత్తరాం దిశమ్,
సంనివేశం తతశ్చక్రుర్హరివీరా మహాబలాః. 4

ప్ర. అ. మహాబలాః=గొప్ప బలము గల, హరివీరాః=వానరవీరులు, దక్షిణస్య సముద్రస్య=దక్షిణసముద్రముయొక్క, ఉత్తరాం దిశమ్= ఉత్తరదిక్కును, సమాసాద్య=చేరి, తతః=అటుపిమ్మట, సంనివేశమ్= విడిదిని (ఒక పద్ధతిలో స్థితిని), చక్రుః=చేసిరి.

తా. మహాబలవంతులైన ఆ వానరవీరులు దక్షిణసముద్రము ఉత్తర తీరమును చేరి అక్కడ ఒక పద్ధతి ప్రకారము నిలిచిరి. 4

మూ. సత్త్వైర్మహద్భిర్వికృతైః క్రీడద్భిర్వివిధైర్జలే,
వ్యత్యస్తైః సుమహాకాయైరూర్మిభిశ్చ సమాకులమ్. 5
ప్రసుప్తమివ చాన్యత్ర క్రీడన్తమివ చాన్యతః,
క్వచిత్పర్వతమాత్రైశ్చ జలరాశిభిరావృతమ్. 6
సంకులం దానవేన్ద్రైశ్చ పాతాలతలవాసిభిః.
రోమహర్షకరం దృష్ట్వా విషేదుః కపికుఞ్జరాః. 7

ప్ర. అ. జలే=జలమునందు, క్రీడద్భిః=క్రీడించుచున్న, మహద్భిః= పెద్దవైన, వికృతైః=వికారముగా ఉన్న, వివిధైః=అనేకవిధములైన, సత్త్వైః= జంతువులతోను, వ్యత్యస్తైః=తలక్రిందులగుచున్న, సుమహాకాయైః=చాల పెద్ద శరీరము గల, ఊర్మిభిశ్చ=తరంగములతోను, సమాకులమ్=వ్యాకులమైనది, అన్యత్ర=మరొక చోట, ప్రసుప్తమివ=నిద్రించుచున్నది వలె ఉన్నది, అన్యతః= మరియొక వైపున, క్రీడన్తమివ=ఆడుకొనుచున్నది వలె ఉన్నది, క్వచిత్= కొన్నిచోట్ల, పర్వతమాత్రైః=పర్వతప్రమాణముగల, జలరాశిభిః=తరంగములచేత, ఆవృతమ్=కప్పబడినది, పాతాలతలవాసిభిః=పాతాలమునందు నివసించుచున్న, దానవేన్ద్రైశ్చ=దానవేంద్రులతో, సంకులమ్=వ్యాకులమైనదీ, రోమహర్షకరమ్=రోమాంచమును కలిగించునది అయిన సముద్రమును, దృష్ట్వా= చూచి, కపికుఞ్జరాః=వానరశ్రేష్ఠులు, విషేదుః=విషాదము చెందిరి.

తా. ఆ సముద్రములో పెద్ద శరీరములతో వికృతముగా ఉన్న అనేకవిధములైన జంతువులు క్రీడించుచుండెను. పెద్ద ఆకారములు గల తరంగములు ఎత్తుగా పైకి లేచి క్రిందికి పడుచుండెను. కొన్ని చోట్ల ఆ సముద్రము నిద్రించుచున్నట్లు, మరి కొన్ని చోట్ల ఆడుకొనుచున్నట్లు ఉండెను. కొన్ని చోట్ల పర్వతముల వంటి తరంగములచేత కప్పబడి ఉండెను. పాతాలములో నివసించు దానవేంద్రులతో అది వ్యాకులముగా ఉండెను. రోమాంచమును పుట్టించు అట్టి సముద్రమును చూచి ఆ వానరశ్రేష్ఠులు దిగులు చెందిరి. 5-7

మూ. ఆకాశమివ దుష్పారం సాగరం ప్రేక్ష్య వానరాః,
విషేదుః సహితాః సర్వే కథం కార్యమితి బ్రువన్. 8

ప్ర. అ. సహితాః=కలిసి ఉన్న, సర్వే=సమస్తమైన, వానరాః=వానరులు, ఆకాశమివ=ఆకాశము వలె, దుష్పారమ్=దాటశక్యము కాని, సాగరమ్=సముద్రమును, ప్రేక్ష్య=చూచి, విషేదుః=విషాదము చెందిరి. కథమ్=ఎట్లు, కార్యమ్=చేయదగినది, ఇతి=అని, బ్రువన్=పలికిరి.

తా. అక్కడ కలిసి నిలిచిన ఆ వానరు లందరు ఆకాశము వలె దాటుటకు శక్యము కాని సముద్రమును చూచి దిగులుచెందిరి. "ఇప్పుడు ఏమి చేయవలెను?" అని అనుకొనిరి. 8

మూ. విషణ్ణాం వాహినీం దృష్ట్వా సాగరస్య నిరీక్షణాత్,
ఆశ్వాసయామాస హరీన్ భయార్తాన్ హరిసత్తమః. 9

ప్ర. అ.హరిసత్తమః=వానరశ్రేష్ఠుడైన అంగదుడు, సాగరస్య=సముద్రము యొక్క, నిరీక్షణాత్=చూచుటవలన, విషణ్ణామ్=దిగులుచెందిన, వాహినీమ్= సేనను, దృష్ట్వా=చూచి, భయార్తాన్=భయముచేత పీడితులైన, హరీన్= వానరులను, ఆశ్వాసయామాస=ఓదార్చెను.

తా. సముద్రమును చూచుటచేత దిగులు చెందిన ఆ సేనను చూచి వానరనాయకుడైన అంగదుడు భయపీడితులైన ఆ వానరులతో ఇట్లు పలికెను.9

మూ. తాన్విషాదేన మహతా విషణ్ణాన్వానరర్షభాన్,
ఉవాచ మతిమాన్ కాలే వాలిసూనుర్మహాబలః. 10

ప్ర. అ.మతిమాన్=బుద్ధిమంతుడైన, మహాబలః=గొప్ప బలము గల, వాలిసూనుః=వాలికుమారుడైన అంగదుడు, మహతా=గొప్పదైన, విషాదేన= దుఃఖముచేత, విషణ్ణాన్=దిగులుచెందిన, తాన్ వానరర్షభాన్=ఆ వానరశ్రేష్ఠులను గూర్చి, కాలే=ఆ కాలమునందు (తగునట్లుగా), ఉవాచ=పలికెను.

తా. బుద్ధిమంతుడు, మహాబలశాలీ అయిన ఆ అంగదుడు గొప్ప దుఃఖముతో దిగులు చెంది ఉన్న ఆ వానరశ్రేష్ఠులతో ఆ సమయమునకు తగు విధముగ ఇట్లు పలికెను. 10

మూ. న విషాదే మనః కార్యం విషాదో దోషవత్తరః,
విషాదో హన్తి పురుషం బాలం క్రుద్ధ ఇవోరగః. 11

ప్ర. అ. విషాదే=విషాదమునందు (దిగులు చెందుటయందు), మనః= మనస్సు, న కార్యమ్=చేయదగినదికాదు. విషాదః=విషాదము, దోషవత్తరః= చాల దోషము కలది. క్రుద్ధః=కోపించిన, ఉరగః=సర్పము, బాలమ్ ఇవ= బాలుణ్ణి వలె,

పురుషమ్=పురుషుణ్ణి, విషాదః=విషాదము, హన్తి= చంపివేయును.

తా. మనస్సులో విషాదము రానీయకూడదు. విషాదము చాల చెడ్డది. కోపించిన సర్పము బాలుణ్ణి చంపి నట్లు విషాదము పురుషుని చంపివేయును.11

మూ. యో విషాదం ప్రసహతే విక్రమే సముపస్థితే,
తేజసా తస్య హీనస్య పురుషార్థో న సిధ్యతి. 12

ప్ర. అ. విక్రమే=పరాక్రమసమయము, సముపస్థితే=వచ్చినదగుచుండగా, యః=ఎవడు, విషాదమ్=విషాదమును, ప్రసహతే=సహించునో (ఆశ్రయించునో), తేజసా=తేజస్సుతో, హీనస్య=శూన్యుడైన, తస్య= ఆతనియొక్క, పురుషార్థః=పురుష ప్రయోజనము, న సిధ్యతి=సిద్ధించదు.

తా. పరాక్రమము చూపవలసిన సమయములో విషాదమునకు అవకాశమును ఇచ్చు తేజోవిహీనుని కార్యములు ఏవీ సిద్ధించవు. 12

మూ. తస్యాం రాత్రౌ వ్యతీతాయామజ్గదో వానరైః సహ,
హరివృద్ధైః సమాగమ్య పునర్మన్త్రిమమన్త్రియత్. 13

ప్ర. అ. తస్యామ్=ఆ, రాత్రౌ=రాత్రి, వ్యతీతాయామ్= గడచినదగుచుండగా, అజ్గదః=అంగదుడు, హరివృద్ధైః=వానరులలో వృద్ధులైన, వానరైః సహ=వానరులతో కూడ, సమాగమ్య=కలిసి, పునః= మరల, మన్త్రిమ్=మంత్రమును (ఆలోచనను) అమన్త్రియత్=మంత్రించెను (చేసెను).

తా. ఆ రాత్రి గడచిన పిమ్మట మరునాడు అంగదుడు వానరులలో వృద్ధులైన వానరులతో కలిసి మరల ఆలోచన చేసెను. 13

మూ. సా వానరాణాం ధ్వజినీ పరివార్యాజ్గదం బభౌ,
వాసవం పరివార్యేవ మరుతాం వాహినీ స్థితమ్. 14

ప్ర. అ. వానరాణామ్=వానరులయొక్క, సా=ఆ, ధ్వజినీ=సేన, అజ్గదమ్=అంగదుని, పరివార్య=చుట్టి, నిలచి, స్థితమ్=నిలచిన, వాసవమ్=ఇంద్రుని, పరివార్య=చుట్టి, మరుతామ్=దేవతలయొక్క, వాహినీవ=సేన వలె, బభౌ=ప్రకాశించెను.

తా. అంగదుని చుట్టూ నిలచిన ఆ వానరసేన నిలచి ఉన్న దేవేంద్రుని చుట్టూ ఉన్న దేవసేన వలె ప్రకాశించెను. 14

మూ. కోఽన్యస్తాం వానరీం సేనాం శక్తః స్తమ్భయితుం భవేత్,
అన్యత్ర వాలితనయాదన్యత్ర చ హనూమతః. 15

ప్ర. అ. వాలితనయాత్=వాలికుమారుడైన అంగదునికంటె, అన్యత్ర=వేరుగా, హనూమతః=హనుమంతునికంటె, అన్యత్ర=వేరుగా, అన్యః=ఇతరుడు, కః=ఎవడు,

తామ్=ఆ, వానరీమ్=వానరులసంబంధమైన, సేనామ్=సేనను, స్తమ్భయితుమ్=నిలుపుటకు, శక్తఃసమర్థుడు, భవేత్=అగును ?

తా. అంగదుడు తప్ప, హనుమంతుడు తప్ప, మరి ఎవడు ఆ వానరసేనను వశములో ఉంచుకొన గలడు ? 15

మూ. తతస్తాన్ హరివృద్ధాంశ్చ తచ్చ సైన్యమరిందమః,
అనుమాన్యాఙ్గదః శ్రీమాన్ వాక్యమర్థవదబ్రవీత్. 16

ప్ర. అ. తతఃఅటుపిమ్మట, అరిందమఃశత్రుసంహారకుడు, శ్రీమాన్=శ్రీమంతుడు అయిన, అఙ్గదఃఅంగదుడు, తాన్=ఆ, హరివృద్ధాన్= వానరవృద్ధులను, తత్=ఆ, సైన్యం చ=సైన్యమును, అనుమాన్య= గౌరవించి, అర్థవత్=అర్థయుక్తమైన, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్= పలికెను.

తా. శత్రుసంహారకుడు, శ్రీమంతుడు అయిన ఆ అంగదుడు వృద్ధులైన వానరులతోను, ఆ వానరసైన్యముతోను గౌరవపూర్వకముగా, అర్థయుక్తమైన మాటలు ఇట్లు పలికెను. 16

మూ. క ఇదానీం మహాతేజా లఙ్ఘయిష్యతి సాగరమ్,
కఃకరిష్యతి సుగ్రీవం సత్యసన్ధ మరిందమమ్. 17

ప్ర. అ. ఇదానీమ్=ఇప్పుడు, మహాతేజాఃగొప్ప తేజస్సు గల, కఃఎవడు, సాగరమ్=సముద్రమును, లఙ్ఘయిష్యతి=లంఘించగలడు? కఃఎవడు, అరిందమమ్=శత్రుసంహారకుడైన, సుగ్రీవమ్=సుగ్రీవుని, సత్యసన్ధమ్=సత్యప్రతిజ్ఞ కలవానినిగా, కరిష్యతి=చేయగలడు?

తా. ఇప్పుడు గొప్ప తేజస్సు గల ఎవడు ఈ సముద్రమును దాటి, శత్రుసంహారకుడైన సుగ్రీవుని ప్రతిజ్ఞను నిలబెట్టగలడు ? 17

మూ. కో వీరో యోజనశతం లఙ్ఘయేత ప్లవఙ్గమఃఇమాంశ్చ యూథపాన్ సర్వాన్ మోచయేత మహాభయాత్. 18

ప్ర. అ. వీరఃవీరుడైన, కఃఏ, ప్లవఙ్గమఃవానరుడు, యోజనశతమ్=నూరు యోజనములు, లఙ్ఘయేత=దాటును? ఇమాన్=ఈ, యూథపాన్=సేనానాయకులను, సర్వాన్=అందరినీ, మహాభయాత్= మహాభయమునుండి, మోచయేత=విడిపించును?

తా. వీరుడైన ఏ వానరుడు నూరు యోజనముల దూరము లంఘించి, ఈ సేనానాయకు లందరి మహాభయమును తొలగించగలడు ? 18

మూ. కస్య ప్రసాదాద్దారాంశ్చ పుత్రాంశ్చైవ గృహాణి చ,
ఇతో నివృత్తాఃపశ్యేమ సిద్ధార్థాఃసుఖినో వయమ్. 19

ప్ర. అ. వయమ్=మనము, కస్య=ఎవనియొక్క, ప్రసాదాత్= అనుగ్రహమువ

లన, సిద్ధార్థాః=సిద్ధించిన కార్యము కలవారమై, సుఖినః= సుఖవంతులమై, ఇతః=ఇక్కడి నుండి, నివృత్తాఃమరలినవారమై, దారాంశ్చ= భార్యలను, పుత్రాంశ్చైవ=పుత్రులను, గృహాణి చ=గృహములను, పశ్యేమ= చూచెదము ?

తా. మనము ఎవని అనుగ్రహముచేత కార్యమును సాధించి సుఖముగా ఇక్కడినుండి తిరిగి వెళ్లి మన భార్యలను, పుత్రులను, గృహములను చూడగలము?

మూ. కస్య ప్రసాదాద్రామం చ లక్ష్మణం చ మహాబలమ్,
అభిగచ్ఛేమ సంహృష్టాః సుగ్రీవం చ వనౌకసమ్. 20

ప్ర. అ. కస్య=ఎవనియొక్క, ప్రసాదాత్=అనుగ్రహమువలన, సంహృష్టాఃసంతోషించుచున్నవారమై, రామం చ=రాముణ్ణి, మహాబలమ్= గొప్ప బలము గల, లక్ష్మణం చ=లక్ష్మణుణ్ణి, వనౌకసమ్=వానరుడైన, సుగ్రీవం చ=సుగ్రీవుణ్ణి, అభిగచ్ఛేమ=చేరగలము ?

తా. ఎవని అనుగ్రహముచేత మనము సంతోషించుచు, రాముణ్ణి, మహాబలశాలియైన లక్ష్మణుణ్ణి, వానరరాజైన సుగ్రీవుణ్ణి చేరగలము ? 20

మూ. యది కశ్చిత్సమర్థో వః పాగరప్లవనే హరిః,
స దదాత్విహ నః శీఘ్రం పుణ్యామభయదక్షిణామ్. 21

ప్ర. అ. వఃమీలో, కశ్చిత్=ఎవ్వడైనా, హరిఃవానరుడు, సాగరప్లవనే=సాగరమును దాటుటయందు, సమర్థఃయది=సమర్థుడైనచో, సఃఅతడు, ఇహ=ఇక్కడ, నఃమాకు, శీఘ్రమ్=శీఘ్రముగా, పుణ్యామ్=పుణ్యమైన, అభయదక్షిణామ్=అభయదక్షిణను, దదాతు= ఇచ్చుగాక.

తా. మీలో ఏ వానరునకైన ఈ సముద్రమును దాటుటకు సామర్థ్యమున్నచో ఆతడు శీఘ్రముగా మాకు ఇప్పుడు పుణ్యమైన అభయమను దక్షిణను ఇచ్చుగాక. 21

మూ. అఙ్గదస్య వచః శ్రుత్వా న కశ్చిత్ కిం చిదబ్రవీత్,
స్తిమితేవాభవత్సర్వా సా తత్ర హరివాహినీ. 22

ప్ర. అ. అఙ్గదస్య=అంగదునియొక్క, వచఃవచనమును, శ్రుత్వా= విని, కశ్చిత్=ఎవ్వడును, కించిత్=ఏమీ, న అబ్రవీత్=పలుకలేదు. తత్ర=అక్కడ, సర్వా=సమస్తమైన, సా=ఆ, హరివాహినీ=వానరసేన, స్తిమితేవ=నిశ్చలమైనది వలె, అభవత్=ఆయెను.

తా. అంగదుని మాటలు విని ఏ ఒక్క వానరుడు కూడ ఏమీ మాటలాడలేదు. అప్పుడు ఆ వానరసేన అంతా నిశ్చలమైపోయి నట్లు ఉండెను.

మూ. పునరేవాఙ్గదః ప్రాహ తాన్ హరీన్ హరిసత్తమః,
పర్వే బలవతాం శ్రేష్ఠా భవన్తో దృఢవిక్రమాః, 23
వ్యపదేశకులే జాతాః పూజితాశ్చాప్యభీక్ష్ణశః.

ప్ర. అ. హరిసత్తమః=వానరశ్రేష్ఠుడైన, అఙ్గదః=అంగదుడు, తాన్ హరీన్=ఆ వానరులను గూర్చి, పునరేవ=మరల, ప్రాహ=పలికెను. భవన్తః=మీరు, పర్వే=అందరూ, బలవతామ్=బలము కలవారిలో, శ్రేష్ఠాః=శ్రేష్ఠమైనవారు. దృఢవిక్రమాః=దృఢమైన పరాక్రమము కలవారు. వ్యపదేశకులే=కలంకములేని కులమునందు, జాతాః=పుట్టినవారు. అభీక్ష్ణశః=మిక్కిలి, పూజితాశ్చ=పూజింపబడినారు కూడ.

తా. వానరనాయకుడైన అంగదుడు వారితో మరల ఇట్లు పలికెను. "మీరందరూ బలవంతులలో శ్రేష్ఠులు, దృఢమైన పరాక్రమము గలవారు. కలంకము లేని కులములో పుట్టినవారు. ఎన్నో సత్కారములు అందుకొన్నవారు." 23

మూ. న హి వో గమనే సంగః కదాచిత్కస్యచిద్భవేత్, 24
బ్రువధ్వం యస్య యా శక్తిః ప్లవనే ప్లవగర్షభాః.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కిన్ధాకాణ్డే
చతుఃషష్టితమః పర్గః.

ప్ర. అ. వః=మీలో, కస్యచిత్=ఎవ్వనికి, కదాచిత్=ఎన్నడూ, గమనే=గమన మునందు, సంగః=అడ్డు, న భవేత్ హి =ఉండదు కదా ! ప్లవగర్షభాః=వానరశ్రేష్ఠులారా! ప్లవనే=ఎగురుటయందు, యస్య=ఎవనికి, యా=ఏ, శక్తిః=శక్తి ఉన్నదో, బ్రువధ్వమ్=చెప్పుడు.

తా. ఓ ! వానరశ్రేష్ఠులారా ! మీలో ఏ ఒక్కరికి, ఎక్కడికి వెళ్లవలె నన్నను ఎన్నడూ అడ్డు లేదు. అందుచేత, ఎగురుటకు ఎవరికి ఎంత శక్తి ఉన్నదో చెప్పుడు. 24

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో అరువదినాల్గవ సర్గ సమాప్తము.

అథ పఞ్చషష్టితమః సర్గః

[వానరులు వరుసగా తమకు ఎగురుటకు ఉన్న శక్తిని గూర్చి చెప్పుట. జాంబవదంగదులు మాటలాడుకొనుట. జాంబవంతుడు హనుమంతుని ప్రేరేపించుటకై ఆతని దగ్గరకు వెళ్లుట.]

మూ. అథాఙ్గదవచః శ్రుత్వా తే సర్వే వానరర్షభాః,
స్వం స్వం గతౌ సముత్సాహమూచుస్తత్ర యథాక్రమమ్. 1
గజో గవాక్షో గవయః శరభో గన్ధమాదనః,
మైన్దశ్చ ద్వివిదశ్చైవ సుషేణో జామ్బవాంస్తథా. 2

ప్ర. అ. అథ=అటుపిమ్మట, అఙ్గదవచః=అంగదుని వచనమును, శ్రుత్వా=విని, గజః=గజుడు, గవాక్షః=గవాక్షుడు, గవయః= గవయుడు, శరభః=శరభుడు, గన్ధమాదనః=గంధమాదనుడు, మైన్దశ్చ= మైందుడు, ద్వివిదశ్చైవ=ద్వివిదుడు, సుషేణః=సుషేణుడు, తథా= మరియు, జామ్బవాన్=జాంబవంతుడు, సర్వే=సమస్తమైన, తే=ఆ, వానరర్షభాః=వానరశ్రేష్ఠులు, యథాక్రమమ్=క్రమముగా, తత్ర=అక్కడ, గతౌ=గమనమునందు, స్వం స్వమ్=తన తన, సముత్సాహమ్=శక్తిని గూర్చి, ఊచుః=చెప్పిరి.

తా. పిమ్మట గజుడు, గవాక్షుడు, గవయుడు, శరభుడు, గంధమాదనుడు, మైందుడు, ద్వివిదుడు, సుషేణుడు, జాంబవంతుడు, ఆ వానరశ్రేష్ఠులందరు ఎగురుటకు తమ తమ శక్తిని గూర్చి క్రమముగా అక్కడ చెప్పిరి. 1,2

మూ. ఆబభాషే గజస్తత్ర ప్లవేయం దశయోజనమ్,
గవాక్షో యోజనాన్యాహ గమిష్యామీతి వింశతిమ్. 3

ప్ర. అ. తత్ర=అక్కడ, గజః=గజుడు, దశయోజనమ్=పది యోజనములు, ప్లవేయమ్=ఎగురుదును అని, ఆబభాషే=పలికెను. గవాక్షః= గవాక్షుడు, వింశతిమ్=ఇరువది, యోజనాని=యోజనములను, గమిష్యామి= వెళ్లగలను, ఇతి=అని, ఆహ=పలికెను.

తా. అపుడు "నేను పది యోజనముల దూరము ఎగురగలను" అని గజుడు చెప్పెను. "నేను ఇరువది యోజనములు వెళ్లగలను" అని గవాక్షుడు చెప్పెను. 3

మూ. శరభో వానరస్తత్ర వానరాంస్తానువాచ హ,
త్రింశతం తు గమిష్యామి యోజనానాం ప్లవఙ్గమాః. 4

ఋషభో వానరస్తత్ర వానరాంస్తానువాచ హ,
చత్వారింశద్గమిష్యామి యోజనానాం న సంశయః. 5
వానరాంస్తు మహాతేజా అబ్రవీద్గన్ధమాదనః,
యోజనానాం గమిష్యామి పఞ్చాశత్తు న సంశయః. 6
మైన్దస్తు వానరస్తత్ర వానరాంస్తానువాచ హ,
యోజనానాం పరం షష్టిమహం ప్లవితుముత్సహే. 7
తతస్తత్ర మహాతేజా ద్వివిదః ప్రత్యభాషత,
గమిష్యామి న సన్దేహః సప్తతిం యోజనాన్యహమ్. 8
సుషేణస్తు మహాతేజాః సత్త్వవాన్ కపిసత్తమః,
అశీతిం ప్రతిజానే ఽహం యోజనానాం పరాక్రమే. 9

ప్ర. అ. తత్ర=అక్కడ, శరభః=శరభు డను, వానరః=వానరుడు, తాన్ వానరాన్=ఆ వానరులను గూర్చి, ఉవాచ హ=పలికెను. ప్లవఙ్గమాః= వానరులారా ! యోజనానామ్=యోజనముల యొక్క, త్రింశతమ్=ముప్పదిని, గమిష్యామి=వెళ్లగలను. తత్ర=అక్కడ, ఋషభః=ఋషభుడను, వానరః=వానరుడు, తాన్ వానరాన్=ఆ వానరులను గూర్చి, ఉవాచ హ= పలికెను. యోజనానామ్=యోజనములయొక్క, చత్వారింశత్=నలుబది, గమిష్యామి=వెళ్లగలను. సంశయః=సంశయము, న=లేదు. మహాతేజాః= గొప్ప తేజస్సు గల, గన్ధమాదనః=గంధమాదనుడు, వానరాన్=వాన రులను గూర్చి, అబ్రవీత్=పలికెను. యోజనానామ్=యోజనములయొక్క, పఞ్చాశత్= ఏబదిని, గమిష్యామి=వెళ్లగలను. సంశయః=సంశయము, న=లేదు. తత్ర=అక్కడ, మైన్దః=మైందు డను, వానరస్తు=వానరుడైతే, తాన్ వానరాన్=ఆ వానరులను గూర్చి, ఉవాచ హ=పలికెను. అహమ్=నేను, యోజనానామ్=యోజ నములయొక్క, షష్టిం పరమ్=అరువది మాత్రమే, ప్లవితుమ్= ఎగురుటకు, ఉత్సహే=సమర్థుడ నగుచున్నాను. తతః=అటుపిమ్మట, మహాతేజాః=గొప్ప తేజస్సు గల, ద్వివిదః=ద్వివిదుడు, తత్ర=అక్కడ, ప్రత్యభాషత=పలికెను. అహమ్=నేను, సప్తతిమ్=డెబ్బది, యోజనాని=యోజనములను, గమిష్యామి=వెళ్లగలను. సన్దేహః= సందేహము, న=లేదు. మహాతేజాః=గొప్ప తేజస్సు గలవాడు, సత్త్వవాన్= బలవం తుడు అయిన, సుషేణః=సుషేణుడు అను, కపిసత్తమః=వానరశ్రేష్ఠుడు పలికెను, అహమ్=నేను, పరాక్రమే=దాటుటయందు, యోజనానామ్=యోజనములయొక్క, అశీతిమ్=ఎనుబదిని, ప్రతిజానే= ప్రతిజ్ఞ చేయుచున్నాను.

తా. ఓ ! వానరులారా ! నేను ముప్పదియోజనములు వెళ్లగలను అని శరభుడు, నలుబది యోజనములు వెళ్లగల నని ఋషభుడు, నేను నిస్సంశయముగా యేబది యోజనములు వెళ్లగలను అని మహాతేజశ్శాలియైన గంధమాదనుడు, నేను అరువది యోజనములు ఎగురగలను అని మైందుడు, నేను నిస్సంశయముగా డెబ్బది యోజనములు ఎగురగల నని మహాతేజశ్శాలియైన ద్వివిదుడు, నేను

ఎనుబది యోజనములు దాటగల నని ప్రతిజ్ఞ చేయుచున్నాను అని గొప్పతేజస్సు, బలము గల వానరశ్రేష్ఠుడైన సుషేణుడు చెప్పిరి. 4 - 9

మూ. తేషాం కథయతాం తత్ర సర్వాంస్తాననుమాన్య చ,
తతో వృద్ధతమస్తేషాం జామ్బవాన్ ప్రత్యభాషత. 10

ప్ర. అ. తతః=అటుపిమ్మట, తేషామ్=వారిలో, వృద్ధతమః=చాల వృద్ధుడైన, జామ్బవాన్=జాంబవంతుడు, తేషామ్=వారు, తత్ర=అక్కడ, కథయతామ్=అట్లు చెప్పుచుండగా, తాన్ సర్వాన్=వారి నందరిని, అనుమాన్య చ=సత్కరించి, ప్రత్యభాషత=పలికెను.

తా. అక్కడ వానరు లందరు అట్లు పలుకుచుండగా, వారి అందరిలోకి పెద్దవాడైన జాంబవంతుడు, వాళ్లతో ఆదరపూర్వకముగా ఇట్లు పలికెను. 10

మూ. పూర్వమస్మాకమప్యాసీత్కశ్చిద్గతిపరాక్రమః,
తే వయం వయసః పార మనుప్రాప్తాః స్మ సామ్ప్రతమ్. 11

ప్ర. అ. పూర్వమ్=పూర్వమునందు, అస్మాకమపి=మాకు కూడ, కశ్చిత్, =ఒకనొక, గతిపరాక్రమః=గమనమునందు పరాక్రమము, ఆసీత్=ఉండెను. తే వయమ్=అట్టి మేము, సామ్ప్రతమ్=ఇపుడు, వయసః=వయస్సుయొక్క, పారమ్=అంతమును, అనుప్రాప్తాః స్మ=పొందితిమి.

తా. పూర్వము మాకు కూడ ఎగురుటకు ఏదో కొంత పరాక్రమము ఉండెడిది. కాని ఇపుడు మేము చివరి వయస్సులో ఉన్నాము. 11

మూ. కింతు వైవం గతే శక్యమిదం కార్యముపేక్షితుమ్,
యదర్థం కపిరాజశ్చ రామశ్చ కృతనిశ్చయౌ. 12

ప్ర. అ. కిం తు=కాని, ఏవంగతే=ఇట్లుండగా, యదర్థమ్=దేనికొరకై, కపిరాజశ్చ=సుగ్రీవుడు, రామశ్చ=రాముడు, కృతనిశ్చయౌ=చేయబడిన నిశ్చయము గలవారో, ఇదమ్=ఈ, కార్యమ్=కార్యము, ఉపేక్షితుమ్= ఉపేక్షించుటకు, న శక్యమ్=శక్యము గాదు.

తా. కాని ఇట్టి పరిస్థితులలో ఏ కార్యమును సుగ్రీవుడు, రాముడు తప్పక చేయవలయు నని నిశ్చయించుకొని ఉన్నారో, దానిని మనము ఉపేక్షించుట తగదు. 12

మూ. సామ్ప్రతం కాలమస్మాకం యా గతిస్తాం నిబోధత,
నవతిం యోజనానాం తు గమిష్యామి న సంశయః. 13

ప్ర. అ. సామ్ప్రతమ్=ఇపుడు, కాలమ్=ఈ కాలమును, (ఈ సమయము నందు), అస్మాకమ్=మాకు, యా=ఏ, గతిః=గమనము ఉన్నదో, తామ్= దానిని,

నిబోధత=తెలుసుకొనండి. యోజనానామ్=యోజనములయొక్క, నవతిమ్=తొంబదిని, గమిష్యామి=వెళ్లగలను. సంశయః=సంశయము, న=లేదు.

తా. ఇపుడు మాకు ఎంత గమనశక్తి ఉన్నదో వినండి. నేను నిస్సంశయముగా తొంబది యోజనముల దూరము వెళ్లగలను. 13

మూ. తాం శ్చ పర్వాన్ హరిశ్రేష్ఠాన్ జామ్బవానిదమబ్రవీత్,
వ ఖల్వేతావదేవాసీద్గమనే మే పరాక్రమః. 14

ప్ర. అ. పర్వాన్=సమస్తమైన, తాన్=ఆ, హరిశ్రేష్ఠాన్=వానరుల నాయకులను గూర్చి, జామ్బవాన్=జాంబవంతుడు, ఇదం చ=ఈ మాటను కూడ, అబ్రవీత్=పలికెను. మే=నాకు, గమనే=గమనమునందు, పరాక్రమః= పరాక్రమము, ఏతావదేవ=ఇంత మాత్రమే, వ ఆసీత్ ఖలు=ఉండలేదు.

తా. జాంబవంతుడు ఆ వానరశ్రేష్ఠ లందరితో ఇంకా ఇట్లు పలికెను. పూర్వము నాకు గమన విషయమునందున్న శక్తి ఇంత మాత్రమే కాదు.14

మూ. మయా వైరోచనే యజ్ఞే ప్రభవిష్ణుః సనాతనః,
ప్రదక్షిణీకృతః పూర్వం క్రమమాణస్త్రివిక్రమః. 15

ప్ర. అ. మయా=నాచేత, పూర్వమ్=పూర్వము, వైరోచనే= బలిచక్రవర్తికి సంబంధించిన, యజ్ఞే=యజ్ఞమునందు, క్రమమాణః= ఆక్రమించుచున్నవాడు, ప్రభవిష్ణుః=సమర్థుడు, సనాతనః=నిత్యుడు అయిన, త్రివిక్రమః=త్రివిక్రముడు, ప్రదక్షిణీకృతః=ప్రదక్షిణము చేయబడినాడు.

తా. పూర్వము బలిచక్రవర్తి చేసిన యజ్ఞమునందు మూడులోకములను ఆక్రమించుచున్న సర్వసమర్థుడు, నిత్యుడు అయిన, త్రివిక్రమునకు నేను ప్రదక్షిణము చేసియుంటిని. 15

మూ. స ఇదానీమహం వృద్ధః ప్లవనే మన్దవిక్రమః,
యౌవనే చ తదాసీన్మే బలమప్రతిమం పరమ్. 16

ప్ర. అ. ఇదానీమ్=ఇప్పుడు, వృద్ధః=వృద్ధుడనైన, సః అహమ్=అట్టి నేను, ప్లవనే=ఎగురుటయందు, మన్దవిక్రమః=మందమైన పరాక్రమము కలవాడను. తదా=అపుడు, యౌవనే=యౌవనమునందు, మే బలమ్= నా బలము, అప్రతిమమ్=సాటిలేనిదై, పరమ్=అధికమైనదిగా, ఆసీత్=ఉండెను.

తా. అట్టి నేను ఇపుడు వృద్ధుడ నగుటచే ఎగురుటకు నా శక్తి తగ్గిపోయినది. పూర్వము నేను యౌవనములో ఉన్నపుడు నాకు సాటిలేని గొప్ప బలము ఉండెడిది. 16

మూ. పమ్పాయేతావదేవాద్య శక్యం మే గమనే స్వతః,
నైతావతా చ పంసిద్ధిః కార్యస్యాస్య భవిష్యతి. 17

ప్ర. అ. పమ్పాయితి=ఈ వయస్సులో, అద్య=ఇపుడు, మే=నాకు, స్వతః=స్వయముగా, గమనే=వెళ్లుటకు, ఏతావదేవ=ఇంతమాత్రమే, శక్యమ్=శక్యమైనది. ఏతావతా=ఇంతమాత్రముచేత, అస్య=ఈ, కార్యస్య=కార్యముయొక్క, పంసిద్ధిః=సిద్ధి, న భవిష్యతి=కలుగదు.

తా. ఇపుడు నా కీ వయస్సులో స్వయముగా వెళ్లే శక్తి ఇంత మాత్రమే ఉన్నది. కాని దీనిచేత ఈ కార్యము సిద్ధించదు. 17

మూ. అథోత్తరముదారార్థమబ్రవీదఙ్గదస్తదా,
అనుమాన్య తదా ప్రాజ్ఞో జామ్బవన్తం మహాకపిమ్. 18

ప్ర. అ. అథ=అటుపిమ్మట, తదా=అపుడు, ప్రాజ్ఞః= బుద్ధిమంతుడైన, అఙ్గదః=అంగదుడు, మహాకపిమ్=గొప్ప వానరుడైన, జామ్బవన్తమ్=జాంబవంతుణ్ణి, అనుమాన్య=గౌరవించి, ఉదారార్థమ్= ఉత్తమమైన అర్థము గల, ఉత్తరమ్=ప్రత్యుత్తరమును, తదా=అపుడు, అబ్రవీత్=పలికెను.

తా. పిమ్మట బుద్ధిమంతుడైన అంగదుడు వానరులలో శ్రేష్ఠుడైన ఆ జాంబవంతునితో ఉదారమైన అర్థము గల ఈ వాక్యమును ఆదరపూర్వకముగా పలికెను. 18

మూ. అహమేతద్గమిష్యామి యోజనానాం శతం మహత్,
నివర్తనే తు మే శక్తిః స్యాన్న వేతి వ నిశ్చితమ్. 19

ప్ర. అ. అహమ్=నేను, మహత్=గొప్పదైన, ఏతత్=ఈ, యోజనానామ్=యోజనములయొక్క, శతమ్=శతమును, గమిష్యామి= వెళ్లగలను. నివర్తనే=తిరిగి వచ్చుటయందు, మే=నాకు, శక్తిః=శక్తి, స్యాత్=ఉండునా ? న వా=ఉండదా, ఇతి=అని, నిశ్చితమ్= నిశ్చయము, న=లేదు.

తా. నేను ఈ సుదీర్ఘమైన నూరు యోజనముల దూరము వెళ్లగలను. కాని తిరిగి వచ్చుటకు నాకు శక్తి ఉన్నదో లేదో నిశ్చితముగా చెప్పజాలను. 19

మూ. తమువాచ హరిశ్రేష్ఠం జామ్బవాన్ వాక్యకోవిదః,
జ్ఞాయతే గమనే శక్తిస్తవ హర్యృక్షసత్తమ. 20

ప్ర. అ. వాక్యకోవిదః=మాటలలో నేర్పరియైన, జామ్బవాన్=జాంబవంతుడు, తమ్=ఆ, హరిశ్రేష్ఠమ్=అంగదుని గూర్చి, ఉవాచ=పలికెను. హర్యృక్షసత్తమ=వానరులలోను భల్లూకములలోను శ్రేష్ఠుడా! గమనే= గమనమునందు, తవ=నీయొక్క, శక్తిః=శక్తి, జ్ఞాయతే= తెలియబడుచున్నది.

తా. మాటలలో నేర్పరియైన జాంబవంతుడు అంగదునితో ఇట్లు పలికెను. "వానరులకు, భల్లూకములకు నాయకుడవైన ఓ ! అంగదా ! నీకు ఎగురుటకు ఎంత శక్తి ఉన్నదో నాకు తెలియును." 20

మూ. కామం శతసహస్రం వా న హ్యేష విధిరుచ్యతే,
యోజనానాం భవాన్ శక్తో గన్తుం ప్రతినివర్తితుమ్. 21

ప్ర. అ. భవాన్=నీవు, యోజనానామ్=యోజనములయొక్క, శతసహస్రం వా=నూరు సహస్రములైనా, గన్తుమ్=వెళ్లుటకు, ప్రతినివర్తితుమ్= తిరిగి వచ్చుటకు, శక్తః కామమ్=సమర్థుడవే. ఏషః=ఈ, విధిః= విధానము, న ఉచ్యతే హి=చెప్పబడదు కదా !

తా. "నీవు లక్ష యోజనముల దూరము కూడా వెళ్లి తిరిగి వచ్చుటకు సమర్థుడవే. అయినను చేయవలసిన విధానము ఇది కాదు." 21

మూ. న హి ప్రేషయితా తాత స్వామీ ప్రేష్యః కథం చన,
భవతాయం జనః సర్వః ప్రేష్యః ప్లవగసత్తమ. 22

ప్ర. అ. తాత=ఓ ! తండ్రీ ! ప్రేషయితా=ఇతరులను పంపించువాడైన, స్వామీ=ప్రభువు, కథం చన =ఏ విధముగాను కూడ, ప్రేష్యః= పంపదగినవాడు, న హి=కాడు కదా ! ప్లవగసత్తమ =ఓ ! వానరశ్రేష్ఠుడా ! సర్వః=సమస్తమైన, అయం జనః=ఈ జనము, భవతా=నీచేత, ప్రేష్యః= పంపదగినది.

తా. తండ్రీ ! ఇతరులను ఆజ్ఞాపించి పంపవలసిన ప్రభువును ఎన్నటికిని పంపకూడదు కదా! ఓ ! వానరశ్రేష్ఠుడా ! వీరందరు నీవు పంపదగినవారు. 22

మూ. భవాన్ కళత్రమస్మాకం స్వామిభావే వ్యవస్థితః,
స్వామీ కళత్రం సైన్యస్య గతిరేషా పరంతప. 23

ప్ర. అ. పరంతప=శత్రువులను పీడించువాడా ! స్వామిభావే= ప్రభుత్వము నందు, వ్యవస్థితః=ఉన్న, భవాన్=నీవు, అస్మాకమ్=మాకు, కళత్రమ్=రక్షింపదగిన వాడవు. స్వామీ=ప్రభువు, సైన్యస్య= సైన్యమునకు, కళత్రమ్=రక్షింపదగినవాడు. ఏషా=ఇది, గతిః=పద్ధతి.

తా. ఓ ! శత్రుసంహారకుడా ! మాకు అధిపతిగా ఉన్న నిన్ను మేము రక్షించుకొనవలెను. సైన్యము తన స్వామిని రక్షించుకొనవలెను. ఇదియే విధింపబడిన మార్గము. 23

మూ. అపి వై తస్య కార్యస్య భవాన్మూలమరిన్దమ,
తస్మాత్కళత్రవత్తాత ప్రతిపాల్యః సదా భవాన్. 24

ప్ర. అ. తాత=తండ్రీ ! అరిన్దమ=శత్రుసంహారకుడా ! తస్య=ఆ,

కార్యస్య=కార్యమునకు, భవాన్=నీవు, మూలమ్ అపి వై=మూలముగా కూడ అయి ఉన్నావు. తస్మాత్=ఆ కారణము వలన, భవాన్=నీవు, కళత్రవత్=రక్షించుకొనదగిన వస్తువు వలె, సదా=ఎల్లపుడు, ప్రతిపాల్యః=రక్షింపదగినవాడవు.

తా. శత్రుసంహారకుడా ! ఓ ! తండ్రీ ! ఈ కార్యమునకు అంతకు నీవు మూలమైన వాడవు. అందుచేత నిన్ను రక్షింపదగిన వస్తువును వలె మేము ఎల్లపుడు రక్షించుకొనుచుండవలెను. 24

మూ. మూలమర్థస్య సంరక్ష్యమేష కార్యవిదాం నయః,
మూలే హి సతి సిద్ధ్యన్తి గుణాః సర్వే ఫలోదయాః. 25

ప్ర. అ. అర్థస్య=కార్యముయొక్క, మూలమ్=మూలము, సంరక్ష్యమ్=రక్షించుకొనదగినది. ఏషః=ఇది, కార్యవిదామ్=కార్యవేత్తలయొక్క, నయః= నీతి. మూలే=మూలము, సతి=ఉండగా, ఫలోదయాః=ఫలమును ఇచ్చు, సర్వే=సమస్తమైన, గుణాః=గుణములు, సిద్ధ్యన్తి హి=సిద్ధించును కదా !

తా. కార్యము యొక్క మూలమును సంరక్షించుకొనవలెను. కార్యమును ఎట్లు సాధించవలెనో తెలిసినవాడు చెప్ప నీతి ఇదే. మూలము స్థిరముగా ఉన్నపుడు మంచి ఫలముల నిచ్చు అన్ని గుణములు వాటి అంతట అవే సిద్ధించును. 25

మూ. తద్భవానస్య కార్యస్య సాధనం సత్యవిక్రమ,
బుద్ధివిక్రమసమ్పన్నో హేతురత్ర పరంతప. 26

ప్ర. అ. సత్యవిక్రమ=సత్యమైన పరాక్రమము గలవాడా ! తత్=ఆ కారణమువలన, భవాన్=నీవు, అస్య కార్యస్య=ఈ కార్యమునకు, సాధనమ్=సాధనమైనవాడవు. పరంతప=శత్రువులను సంహరించువాడా ! అత్ర=ఈ విషయమునందు, బుద్ధివిక్రమసమ్పన్నః=బుద్ధితోను పరాక్రమముతోను కూడిన నీవు, హేతుః=కారణమైనవాడవు.

తా. సత్యమైన పరాక్రమము కలవాడవైన ఓ ! అంగదుడా ! ఈ కార్యమునకు నీవే సాధనము. ఓ ! శత్రుసంహారకుడా ! బుద్ధిపరాక్రమములు గల నీవే ఈ కార్యమును సాధించుటకు కారణమైనవాడవు. 26

మూ. గురుశ్చ గురుపుత్రశ్చ త్వం హి నః కపిసత్తమ !
భవన్తమాశ్రిత్య వయం సమర్థా హ్యర్థసాధనే. 27

ప్ర. అ. కపిసత్తమ =ఓ ! వానరశ్రేష్ఠుడా ! నః=మాయొక్క, గురుపుత్రః= పూజ్యుడైన వాలి కుమారుడ వైన, త్వమ్=నీవు, గురుశ్చ=పూజ్యుడవు. వయమ్=మేము, భవన్తమ్=నిన్ను, ఆశ్రిత్య=ఆశ్రయించి, అర్థసాధనే= కార్యమును సాధించుటయందు, సమర్థాః హి=సమర్థులము కదా !

తా. ఓ ! వానరశ్రేష్ఠుడా ! నీవు మాకు రాజగుటచే పూజ్యుడైన వాలి కుమారుడవు. యువరాజు వగుటచే నీవు కూడ పూజ్యుడవు. మేము నీ సాహాయ్యముచేతనే కార్యమును సాధించుటకు సమర్థుల మగుచున్నాము. 27

మూ. ఉక్తవాక్యం మహాప్రాజ్ఞం జామ్బవన్తం మహాకపిః,
ప్రత్యువాచోత్తరం వాక్యం వాలిసూనురథాఙ్గదః. 28

ప్ర. అ. అథ=అటుపిమ్మట, మహాకపిః=గొప్ప వానరుడు, వాలిసూనుః= వాలి కుమారుడు అయిన, అఙ్గదః=అంగదుడు, ఉక్తవాక్యమ్=పలుకబడిన వాక్యము గల, మహాప్రాజ్ఞమ్=చాల బుద్ధిమంతుడైన, జామ్బవన్తమ్= జాంబవంతుని గూర్చి, ఉత్తరం వాక్యమ్=ప్రత్యుత్తరరూపమైన వాక్యమును, ప్రత్యువాచ=తిరిగి పలికెను.

తా. మహాబుద్ధిమంతుడైన ఆ జాంబవంతుడు పలికిన మాటలు విని వానర నాయకుడు, వాలి కుమారుడు అయిన అంగదుడు మరల ఇట్లు పలికెను.

మూ. యది వాహం గమిష్యామి వాన్యో వానరపుఙ్గవః,
పునః ఖల్విదమస్మాభిః కార్యం ప్రాయోపవేశనమ్. 29

ప్ర. అ. అహమ్=నేను, న గమిష్యామి యది=వెళ్లకపోయినచో, అన్యః= మరియొక, వానరపుఙ్గవః=వానరశ్రేష్ఠుడు, న=వెళ్లకపోయినచో, అస్మాభిః= మన చేత, పునః=మరల, ఇదమ్=ఈ, ప్రాయోపవేశనమ్=ప్రాయోపవేశనము, కార్యం ఖలు=చేయదగినది కదా !

తా. మరొక వానరశ్రేష్ఠుడు వెళ్లక, నేను వెళ్లక పోయినచో మరల మనము ప్రాయోపవేశనమే చేయవలసి యుండును కదా ! 29

మూ. న హ్యకృత్వా హరిపతేః పన్థేశం తస్య ధీమతః,
తత్రాపి గత్వా ప్రాణానాం పశ్యామి పరిరక్షణమ్. 30

ప్ర. అ. ధీమతః=బుద్ధిమంతుడైన, తస్య హరిపతేః=ఆ సుగ్రీవునియొక్క, పన్థేశమ్=ఆజ్ఞను, అకృత్వా=చేయకుండగా, తత్ర=అక్కడికి, గత్వాపి=వెళ్లికూడ, ప్రాణానామ్=ప్రాణములయొక్క, పరిరక్షణమ్= రక్షణము, న పశ్యామి=చూడను.

తా. బుద్ధిశాలియైన సుగ్రీవుని ఆజ్ఞను నిర్వర్తించకుండగా తిరిగి అక్కడికి వెళ్లినను మనము ప్రాణములను రక్షించుకొనగల మని నేను భావించను. 30

మూ. స హి ప్రసాదే చాత్యర్థం కోపే చ హరిరీశ్వరః,
అతీత్య తస్య పన్థేశం వినాశో గమనే భవేత్. 31

ప్ర. అ. సః=ఆ, హరిః=సుగ్రీవుడు, ప్రసాదే చ=అనుగ్రహమునందు, కోపే చ=కోపమునందు, అత్యర్థమ్=మిక్కిలి, ఈశ్వరః=సమర్థుడు. తస్య=ఆతని యొక్క, పన్థేశమ్=ఆజ్ఞను, అతీత్య=దాటి, గమనే= వెళ్లుటలో, వినాశః=వినాశము,

భవేత్=అగును.

తా. ఆ సుగ్రీవుడు మిక్కిలి అనుగ్రహము చూపుటకు, కోపము చూపుటకు కూడ సమర్థుడు. ఆతని ఆజ్ఞను నెరవేర్చకుండగా తిరిగి వెళ్ళినచో మనకు వినాశము కలుగును. 31

మూ. తత్తథా హ్యస్య కార్యస్య న భవత్యన్యథా గతిః,
తద్భవానేవ దృష్టార్థః పంచిన్తయితు మర్హతి. 32

ప్ర. అ. తత్=అది, తథాహి=అట్లే జరుగును కదా ! అస్య=ఈ, కార్యస్య=కార్యమునకు, గతిః=గతి, అన్యథా=మరియొక విధముగా, న భవతి=కాదు. తత్=ఆ కారణమువలన, దృష్టార్థః=చూడబడిన విషయములు గల, భవానేవ=నీవే, పంచిన్తయితుమ్=ఆలోచించుటకు, అర్హతి=తగి ఉన్నావు.

తా. ఇది అట్లే జరుగును. ఈ కార్యమునకు మరొక మార్గము లేదు. అందుచే అన్ని విషయములు తెలిసిన నీవే ఆలోచించవలెను. 32

మూ. పోఽఙ్గదేన తదా వీరః ప్రత్యుక్తః ప్లవగర్షభః,
జామ్బవానుత్తమం వాక్యం ప్రోవాచేదం తతోఽఙ్గదమ్. 33

ప్ర. అ. అఙ్గదేన=అంగదునిచేత, తదా=అపుడు, ప్రత్యుక్తః= పలుకబడిన, వీరః=వీరుడైన, ప్లవగర్షభః=వానరశ్రేష్ఠుడైన, సః జామ్బవాన్=ఆ జాంబవంతుడు, తతః=అటుపిమ్మట, అఙ్గదమ్= అంగదుని గూర్చి, ఉత్తమమ్=ఉత్తమమైన, ఇదం వాక్యమ్=ఈ వాక్యమును, ప్రోవాచ=పలికెను.

తా. వీరుడు వానరశ్రేష్ఠుడు అయిన జాంబవంతుడు, అంగదుని మాటలు విని, ఆతనితో ఉత్తమమైన వాక్యమును ఇట్లు పలికెను. 33

మూ. తస్య తే వీర కార్యస్య న కిఞ్చిత్పరిహాస్యతే,
ఏష సఞ్చోదయామ్యేనం యః కార్యం సాధయిష్యతి. 34

ప్ర.అ వీర=ఓ ! వీరుడా ! తే=నీయొక్క, తస్య కార్యస్య=ఆ కార్యముయొక్క, కిఞ్చిత్=ఏమీ కూడ, న పరిహాస్యతే=లోపించదు. ఏషః= ఈ నేను, కార్యమ్=కార్యమును, యః=ఎవడు, సాధయిష్యతి= సాధించగలడో, ఏనమ్=వీనిని, సఞ్చోదయామి=ప్రేరేపించెదను.

తా. ఓ ! వీరుడా ! ఈ కార్యమునకు (ఎట్టి) లోపము కలుగదు. ఈ కార్యమును సాధించగలవానిని నేను ప్రేరేపించెదను. 34

మూ. తతః ప్రతీతం ప్లవతాం వరిష్ఠ
మేకాన్తమాశ్రిత్య సుఖోపవిష్టమ్,

పంచోదయామాస హరిప్రవీరో
హరిప్రవీరం హనుమన్తమేవ. 35

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కిన్ధాకాణ్డే
పఞ్చషష్టితమః పర్గః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, హరిప్రవీరః=వానరులలో మహావీరుడైన జాంబవంతుడు, ప్రతీతమ్=ప్రసిద్ధుడు, ప్లవతామ్=వానరులలో, వరిష్ఠమ్= శ్రేష్ఠుడు, ఏకాన్తమ్=నిర్జనప్రదేశమును, ఆశ్రిత్య=ఆశ్రయించి, సుఖోపవిష్టమ్=సుఖముగా కూర్చున్నవాడు, హరిప్రవీరమ్=వానరవీరుడు అయిన, హనుమన్తమేవ=హనుమంతునే, పంచోదయామాస=ప్రేరేపించెను.

తా. పిమ్మట వానరులలో మహావీరుడైన జాంబవంతుడు ప్రసిద్ధుడు, వానరశ్రేష్ఠుడు, వానరులలో మహావీరుడు అయిన ఏకాంత ప్రదేశములో సుఖముగా కూర్చొని ఉన్న హనుమంతుని ప్రేరేపించెను. 35

"బాలానందిని"యను శ్రీమద్రామాయణాంధ్ర వ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో
అరువదిఐదవ సర్గ సమాప్తము.

అథ షట్‌షష్టితమః సర్గః

[జాంబవంతుడు హనుమంతునకు ఆతని జన్మవృత్తాంతమును తెలిపి సముద్రమును లంఘించుటకై ప్రోత్సహించుట.]

మూ. అనేకశతసాహస్రీం విషణ్ణాం హరివాహినీమ్,
జామ్బవాన్ సముదీక్ష్యైవం హనూమన్తమథాబ్రవీత్. 1

ప్ర. అ. జామ్బవాన్=జాంబవంతుడు, విషణ్ణామ్=దిగులుచెందిన, అనేక శతసాహస్రీమ్=అనేకలక్షల సంఖ్య గల, హరివాహినీమ్=వానరసేనను, సముదీక్ష్య=చూచి, అథ=అటుపిమ్మట, హనూమన్తమ్=హనుమంతుని గూర్చి, ఏవమ్=ఇట్లు, అబ్రవీత్=పలికెను.

తా. లక్షల సంఖ్యలో ఉన్న వానరసైన్యము దిగులు చెంది యుండుట చూచి జాంబవంతుడు హనుమంతునితో ఇట్లు పలికెను. 1

మూ. వీర వానరలోకస్య సర్వశాస్త్రవిదాం వర !
తూష్ణీమేకాన్తమాశ్రిత్య హనూమన్ కిం న జల్పసి. 2

ప్ర. అ. వానరలోకస్య=వానరసముదాయముయొక్క, వీర !=వీరుడా! సర్వశాస్త్రవిదామ్=సమస్తమైన శాస్త్రములు తెలిసినవారిలో, వర=శ్రేష్ఠుడా ! హనూమన్=హనుమంతుడా ! తూష్ణీమ్=మౌనముగా, ఏకాన్తమ్= ఏకాన్తమును, ఆశ్రిత్య=ఆశ్రయించి, కిమ్=ఎందువలన, న జల్పసి= మాటలాడుటలేదు.

తా. వానరులలో వీరుడవు, సమస్తశాస్త్రములు తెలిసినవారిలో శ్రేష్ఠుడవు అయిన ఓ ! హనుమంతుడా ! ఏకాంతప్రదేశములో మౌనముగా కూర్చుండి ఏమీ మాటలాడ వేమి ? 2

మూ. హనూమన్ హరిరాజస్య సుగ్రీవస్య సమో హ్యసి,
రామలక్ష్మణయోశ్చాపి తేజసా చ బలేన చ. 3

ప్ర. అ. హనూమన్=హనుమంతుడా! తేజసా చ=తేజస్సుచేతను, బలేన చ=బలముచేతను, హరిరాజస్య=వానరరాజైన, సుగ్రీవస్య=సుగ్రీవునకు, రామలక్ష్మణయోశ్చాపి=రామలక్ష్మణులకు, సమః=సమానుడవు, అసి హి= అయి ఉన్నావు కదా !

తా. ఓ ! హనుమంతుడా ! నీవు తేజస్సుచేత, బలముచేత, వానరరాజైన సుగ్రీవునితోను, రామలక్ష్మణులతోను సమానుడవు కదా ! 3

మూ. అరిష్టనేమినః పుత్రో వైనతేయో మహాబలః,
గరుత్మానితి విఖ్యాత ఉత్తమః సర్వపక్షిణామ్. 4

ప్ర. అ. అరిష్టనేమినః=కాశ్యపునియొక్క, పుత్రః=పుత్రుడు, సర్వపక్షిణామ్=సమస్తపక్షులలో, ఉత్తమః=ఉత్తముడు, వైనతేయః= వినతాకుమారుడు, మహాబలః=గొప్ప బలము గలవాడు, గరుత్మానితి= గరుత్మంతుడు అని, విఖ్యాతః=ప్రసిద్ధుడు అయిన పక్షిరాజు ఉన్నాడు.

తా. వినతాకాశ్యపుల పుత్రుడు, మహాబలశాలి, సర్వపక్షులలో ఉత్తముడు అయిన గరుత్మంతుడు ప్రసిద్ధుడు. 4

మూ. బహుశో హి మయా దృష్టః సాగరే స మహాబలః,
భుజజ్గానుద్ధరన్ పక్షీ మహావేగో మహాయశాః. 5

ప్ర. అ. మహాబలః=గొప్ప బలము గల, మహావేగః=గొప్ప వేగము గల, మహాయశాః=గొప్ప కీర్తి గల, సః=ఆ, పక్షీ=పక్షి, సాగరే= సాగరమునందు, భుజజ్గాన్=సర్పములను, ఉద్ధరన్=పైకిలాగుచు, మయా=నాచేత, బహుశః=అనేక పర్యాయములు, దృష్టః హి= చూడబడినాడు కదా !

తా. గొప్ప బలము, వేగము, యశస్సు గల ఆ గరుత్మంతుడు సముద్రములో నున్న సర్పములను పైకి లాగుచుండగా నేను అనేకపర్యాయములు చూచితిని. 5

మూ. పక్షయోర్యద్బలం తస్య తావద్భుజబలం తవ,
విక్రమశ్చాపి తేజశ్చ న తే తేనాపహీయతే. 6

ప్ర. అ. తస్య=అతనియొక్క, పక్షయోః=రెక్కలయొక్క, యత్=ఏ, బలమ్=బలమున్నదో, తవ=నీయొక్క, భుజబలమ్=భుజముల బలము, తావత్=అంతే ఉన్నది. తే=నీయొక్క, విక్రమశ్చాపి=పరాక్రమము, తేజశ్చ=తేజస్సు, తేన=వానిచే(తో), న అపహీయతే=తీసిపోదు.

తా. ఆతని రెక్కలకు ఎంత బలము ఉన్నదో నీ భుజములకు అంత బలము ఉన్నది. పరాక్రమముచేతను, తేజస్సుచేతను నీవు ఆతనికి ఏ మాత్రము తీసిపోవు. 6

మూ. బలం బుద్ధిశ్చ తేజశ్చ సత్త్వం చ హరిపుజ్గవ!
విశిష్టం సర్వభూతేషు కిమాత్మానం న సజ్జసే. 7

ప్ర. అ. హరిపుజ్గవ=ఓ ! వానరశ్రేష్ఠుడా ! బలమ్=బలము, బుద్ధిశ్చ బుద్ధి, తేజశ్చ=తేజస్సు, సత్త్వమ్=ధైర్యము, సర్వభూతేషు=అన్ని ప్రాణులయందు, విశిష్టమ్=అధికమైనది. ఆత్మానమ్=నిన్ను, కిమ్= ఎందువలన, న సజ్జసే=సన్నద్ధుని

చేయకున్నావు.

తా. ఓ ! వానరశ్రేష్ఠుడా ! నీ బలము, బుద్ధి, తేజస్సు, ధైర్యము ఇతరప్రాణులలో ఉన్నవాటికంటె అధికమైనవి. నీవు ఈ కార్యమునకై ఎందుకు సిద్ధము అగుట లేదు. 7

మూ. అప్సరాప్సరపాం శ్రేష్ఠా విఖ్యాతా పుఞ్జికస్థలా,
అఞ్జనేతి పరిఖ్యాతా పత్నీ కేసరిణో హరేః. 8

ప్ర. అ. పుఞ్జికస్థలా=పుంజికస్థల యను, అప్సరసామ్=అప్సరస్త్రీలలో, శ్రేష్ఠా=శ్రేష్ఠురాలు, విఖ్యాతా=ప్రసిద్ధురాలు, అఞ్జనేతి=అంజన అని, పరిఖ్యాతా=తెలియబడినది అయిన, అప్సరా=అప్సరస్త్రీ, హరేః= వానరుడైన, కేసరిణః= కేసరియొక్క, పత్నీ=భార్య.

తా. అప్సరస్త్రీలలో శ్రేష్ఠురాలు, ప్రసిద్ధురాలు, అంజన అను నామాంతరము గలది అయిన పుంజికస్థల అను అప్సరస్త్రీ వానరుడైన కేసరియొక్క భార్య. 8

మూ. విఖ్యాతా త్రిషు లోకేషు రూపేణాప్రతిమా భువి,
అభిశాపాదభూత్తాత వానరీ కామరూపిణీ. 9

ప్ర. అ. తాత=ఓ ! తండ్రీ ! రూపేణ=రూపముచేత, అప్రతిమా=సాటిలేనిదిగా, త్రిషు=మూడు, లోకేషు=లోకములయందు, విఖ్యాతా= ప్రసిద్ధురాలైన ఆమె, అభిశాపాత్=శాపమువలన, భువి=భూలోకమునందు, కామరూపిణీ= స్వేచ్ఛారూపము గల, వానరీ=వానరస్త్రీగా, అభూత్=ఆయెను.

తా. నాయనా ! సౌందర్యమునందు సాటిలేనిదిగా మూడు లోకములలోను ప్రసిద్ధురాలైన ఆమె శాపవశము చేత, స్వేచ్ఛానుసారముగా రూపము ధరించగల వానరస్త్రీగా భూలోకమునందు పుట్టినది. 9

మూ. దుహితా వానరేన్ద్రస్య కుఞ్జరస్య మహాత్మనః,
మానుషం విగ్రహం కృత్వా రూపయౌవనశాలినీ. 10
విచిత్రమాల్యాభరణా కదాచిత్క్షౌమధారిణీ,
అచరత్పర్వతస్యాగ్రే ప్రావృడమ్బుదసన్నిభే. 11

ప్ర. అ. వానరేన్ద్రస్య=వానరప్రభువైన, మహాత్మనః=మహాత్ముడైన, కుఞ్జరస్య=కుంజరునియొక్క, దుహితా=కుమార్తెయైన, రూపయౌవనశాలినీ=రూపయౌవనములతో ప్రకాశించుచున్న ఆమె, కదాచిత్= ఒకప్పుడు, మానుషమ్=మనుష్యసంబంధమైన, విగ్రహమ్=శరీరమును, కృత్వా=చేసి, విచిత్రమాల్యాభరణా=విచిత్రమైన మాల్యములు అలంకారములు కలదై, క్షౌమధారిణీ=పట్టువస్త్రమును ధరించినట్టిదై, ప్రావృడమ్బుదసన్నిభే= వర్షకాలమేఘముతో సమానమైన, పర్వతస్య అగ్రే=పర్వతము

యొక్క శిఖరమునందు, అచరత్=సంచరించెను.

తా. వానరప్రభువైన, మహాత్ముడైన కుంజరుని కుమార్తెగా పుట్టిన ఆ పుంజికస్థల రూపముతోను, యౌవనముతోను ప్రకాశించుచున్న మనుష్యశరీరము దాల్చి, విచిత్రములైన పుష్పమాలలు, అలంకారములు ధరించి, తెల్లని పట్టు వస్త్రమును కట్టుకొని ఒకనాడు వర్షకాలమేఘమువలె ఉన్న పర్వతశిఖరమునందు సంచరించెను. 10,11

మూ. తస్యా వస్త్రం విశాలాక్ష్యాః పీతరక్తదశం శుభమ్,
స్థితాయాః పర్వతస్యాగ్రే మారుతోఽపాహరచ్ఛనైః. 12

ప్ర. అ. పర్వతస్య=పర్వతముయొక్క, అగ్రే=అగ్రమునందు, స్థితాయాః=ఉన్న, విశాలాక్ష్యాః=విశాలములయిన నేత్రములు గల, తస్యాః= ఆమెయొక్క, పీతరక్తదశమ్=పచ్చని, ఎఱ్ఱని అగ్రభాగములు గల, శుభమ్= సుందరమైన, వస్త్రమ్=వస్త్రమును, మారుతః=వాయువు, శనైః= మెల్లగా, అపాహరత్=తొలగించెను.

తా. విశాలము లగు నేత్రములు గల ఆమె పర్వతశిఖరముమీద ఉండగా, పచ్చని ఎఱ్ఱని అంచులు గల ఆమె వస్త్రమును వాయుదేవుడు మెల్లగా తొలగించెను.

మూ. స దదర్శ తతస్తస్యా వృత్తావూరూ సుసంహతౌ,
స్తనౌ చ పీనౌ సహితౌ సుజాతం చారు చాననమ్. 13

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సః=ఆ వాయుదేవుడు, తస్యాః= ఆమెయొక్క, వృత్తౌ=గుండ్రముగా ఉన్న, సుసంహతౌ=బాగా దగ్గరగా ఉన్న, ఊరూ=తొడలను, పీనౌ=బలిసిన, సహితౌ=కలిసి ఉన్న, స్తనౌ చ= స్తనములను, సుజాతమ్=చక్కని ఆకారము గల, చారు=అందమైన, ఆననం చ=ముఖమును, దదర్శ=చూచెను.

తా. అపుడు ఆ వాయుదేవుడు ఆమెయొక్క గుండ్రని కలిసి ఉన్న తొడలను, బలిసి దగ్గరగా ఉన్న స్తనములను, చాల అందమైన ముఖమును చూచెను. 13

మూ. తాం విశాలాయతశ్రోణీం తనుమధ్యాం యశస్వినీమ్,
దృష్ట్వైవ శుభసర్వాఙ్గీం పవనః కామమోహితః. 14

ప్ర. అ. విశాలాయతశ్రోణీమ్=విశాలమైన, దీర్ఘమైన కటిస్థలము గలది, తనుమధ్యామ్=సన్నని నడుము గలది, యశస్వినీమ్=కీర్తి గలది, శుభసర్వాఙ్గీమ్=సుందరమైన సమస్త అవయవములు గలది అయిన, తామ్= ఆమెను, దృష్ట్వైవ=చూడగానే, పవనః=వాయువు, కామమోహితః= కామముచేత మోహితు డయ్యెను.

తా. విశాలమైన కటిప్రదేశము, సన్నని నడుము, అందమైన సకల అవయవములు గల, కీర్తిమంతురాలైన ఆమెను చూడగానే వాయుదేవుడు కామముచేత మోహితు డయ్యెను. 14

మూ. స తాం భుజాభ్యాం దీర్ఘాభ్యాం పర్యష్వజత మారుతః,
మన్మథావిష్టసర్వాఙ్గో గతాత్మా తామనిన్దితామ్. 15

ప్ర. అ. అనిన్దితామ్=నిందింపబడని, తామ్=ఆమెను గూర్చి, గతాత్మా=వెళ్లిన మనస్సుగల, సః మారుతః=ఆ వాయుదేవుడు, మన్మథావిష్టసర్వాఙ్గః=మన్మథునిచేత ఆవేశింపబడిన సమస్త శరీరము గలవాడై, దీర్ఘాభ్యామ్=పొడవైన, భుజాభ్యామ్=భుజములతో, తామ్=ఆమెను, పర్యష్వజత=కౌగలించుకొనెను.

తా. దోషములు లేని ఆమెయందు మనస్సు ప్రవర్తించుటచేత మన్మథుడా వేశించిన సకలశరీరము గల వాయుదేవుడు పొడవైన భుజములతో ఆమెను కౌగలించుకొనెను. 15

మూ. సా తు తత్రైవ సమ్భ్రాన్తా సువ్రతా వాక్యమబ్రవీత్,
ఏకపత్నీవ్రతమిదం కో నాశయితుమిచ్ఛతి. 16

ప్ర. అ. తత్రైవ=అక్కడ, సమ్భ్రాన్తా=భయపడిన, సువ్రతా=మంచి నియమములు గల, సా తు=ఆమె యైతే, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను. ఇదమ్=ఈ, ఏకపత్నీవ్రతమ్=ఒకే భర్త కలిగిఉండుట అను వ్రతమును, కః=ఎవడు, నాశయితుమ్=నశింపచేయుటకు, ఇచ్ఛతి= కోరుచున్నాడు.

తా. ఉత్తమమైన నియమములు గల ఆమె అప్పుడు భయపడుచు ఇట్లు పలికెను. "నా ఏకపత్నీవ్రతమును నశింప చేయుచున్నవాడు ఎవడు ?" 16

మూ. అఞ్జనాయా వచః శ్రుత్వా మారుతః ప్రత్యభాషత,
న త్వాం హింసామి సుశ్రోణి మా భూత్తే మనసో భయమ్. 17

ప్ర. అ. అఞ్జనాయాః=అంజనయొక్క, వచః=మాటను, శ్రుత్వా=విని, మారుతః=వాయువు, ప్రత్యభాషత=తిరిగి పలికెను. సుశ్రోణి=మంచి కటి స్థలము గలదానా, త్వామ్=నిన్ను, న హింసామి=హింసించను. తే=నీయొక్క, మనసః=మనస్సునకు, భయమ్=భయము, మా భూత్= లేకపోవుగాక!

తా. అంజన మాటలు విని, వాయుదేవుడు ఇట్లు పలికెను. "అందమైన శ్రోణులు గల ఓ ! అంజనా ! నిన్ను నేను హింసించను. భయపడకుము." 17

మూ. మనసాఽస్మి గతో యత్త్వాం పరిష్వజ్య యశస్విని,
వీర్యవాన్ బుద్ధిసమ్పన్నస్తవ పుత్రో భవిష్యతి. 18

ప్ర. అ. యశస్విని=కీర్తికలదానా ! యత్=ఏ కారణమువలన, త్వామ్= నిన్ను, పరిష్వజ్య=కౌగలించుకొని, మనసా=మనస్సుచేత మాత్రమే, గతః అస్మి=పొందినానో, (అందువలన భయపడకుము). తవ=నీకు, వీర్యవాన్= పరాక్రమవంతుడు, బుద్ధిసమ్పన్నః=బుద్ధితో కూడినవాడు అయిన, పుత్రః= పుత్రుడు, భవిష్యతి=పుట్టగలడు.

తా. ఓ! కీర్తిమంతురాలా! నిన్ను నేను కౌగలించుకొని మనస్సుచేతనే నిన్ను అనుభవించితిని. అందుచేత నీకు వ్రతభంగము లేదు. నీకు పరాక్రమవంతుడు, బుద్ధిమంతుడు అయిన పుత్రుడు కలుగును. 18

మూ. మహాసత్త్వో మహాతేజా మహాబలపరాక్రమః,
లఙ్ఘనే ప్లవనే చైవ భవిష్యతి మయా సమః. 19

ప్ర. అ. మహాసత్త్వః=గొప్ప ధైర్యము కల, మహాతేజాఃగొప్ప తేజస్సు గల, మహాబలపరాక్రమఃగొప్ప బలము పరాక్రమము గల అతడు, లఙ్ఘనే= దుము కుటయందు, ప్లవనే చైవ=ఎగురుటయందు, మయా=నాతో, సమఃసమానుడు, భవిష్యతి=కాగలడు.

తా. గొప్ప ధైర్యము, తేజస్సు, బలము, పరాక్రమము గల నీ కుమారుడు ఎగురుటయందు, దుముకుటయందు నాతో సమానుడై ఉండును. 19

మూ. ఏవముక్తా తతస్తుష్టా జననీ తే మహాకపే,
గుహాయాం త్వాం మహాబాహో ప్రజజ్ఞే ప్లవగర్షభమ్. 20

ప్ర. అ. మహాబాహో=గొప్ప బాహువులు గల, మహాకపే=ఓ ! మహావానరుడా ! ఏవమ్=ఇట్లు, ఉక్తా=పలుకబడిన, తే జననీ=నీ తల్లి, తుష్టా= సంతోషించినదై, తతఃఅటుపిమ్మట, ప్లవగర్షభమ్=వానరశ్రేష్ఠుడవైన, త్వామ్=నిన్ను, గుహాయామ్=గుహయందు, ప్రజజ్ఞే=కనెను.

తా. గొప్ప బాహువులు గల ఓ ! వానరశ్రేష్ఠుడా ! నీ తల్లి ఆ మాటలు విని సంతోషించి ఒక గుహలో వానరశ్రేష్ఠుడ వైన నిన్ను కనెను. 20

మూ. అభ్యుత్థితం తతఃసూర్యం బాలో దృష్ట్వా మహావనే,
ఫలం చేతి జిఘృక్షుస్త్వముత్ప్లత్యాభ్యుదితో దివమ్. 21

ప్ర. అ. తతఃఅటుపిమ్మట, బాలఃబాలుడవైన, త్వమ్=నీవు, మహా వనే=మహావనమునందు, అభ్యుత్థితమ్=లేచిన, సూర్యమ్=సూర్యుణ్ణి, దృష్ట్వా=చూచి, ఫలం చేతి=ఫలము అని, జిఘృక్షుఃగ్రహింప దలచినవాడవై, ఉత్ప్లత్య=ఎగిరి, దివమ్=ఆకాశమును గూర్చి, అభ్యుద్గతఃవెళ్లితివి.

తా. బాలుడవైన నీవు ఆ మహావనములో ఉదయించుచున్న సూర్యుని చూచి, ఫల మని తలచి, దానిని పట్టుకొనవలె ననుకోరికతో ఆకాశము వైపు ఎగిరితివి. 21

మూ. శతాని త్రీణి గత్వాథ యోజనానాం మహాకపే,
తేజసా తస్య నిర్ధూతో న విషాదం గతస్తతః. 22

ప్ర. అ.మహాకపే !=ఓ మహావానరుడా ! అథ=అటుపిమ్మట, యోజ

నానామ్= యోజనములయొక్క, త్రీణీ=మూడు, శతాని=శతములను, గత్వా=వెళ్లి, తస్య=ఆ సూర్యునియొక్క, తేజసా=తేజస్సుచేత, నిర్ధూతః= ఆక్రమించబడిన వాడవై నను, తతః=దానివలన, విషాదమ్=దుఃఖమును (భయము), న గతః=పొందలేదు.

తా. ఓ ! వానరశ్రేష్ఠుడా ! నీవు మూడు వందల యోజనముల దూరము ఎగిరి, సూర్యుని తేజస్సు ఆక్రమించుచున్నను దానివలన భయపడలేదు. 22

మూ. త్వామప్యుపగతం తూర్ణ మన్తరిక్షం మహాకపే,
క్షిప్తమిన్ద్రేణ తే వజ్రం కోపావిష్టేన ధీమతా. 23

ప్ర. అ. మహాకపే=ఓ! వానరశ్రేష్ఠుడా! తూర్ణమ్=శీఘ్రముగా, అన్తరిక్షమ్=ఆకాశమును, ఉపగతమ్=పొందిన, త్వామ్ అపి=నిన్ను (చూచి), కోపావిష్టేన=కోపముతో కూడిన, ధీమతా=బుద్ధిమంతుడైన, ఇన్ద్రేణ= ఇంద్రునిచేత, వజ్రమ్=వజ్రము, తే=నీకు, క్షిప్తమ్=విసరబడినది.

తా. ఓ ! వానరశ్రేష్ఠుడా ! వేగముగా ఆకాశము మీదికి వచ్చిన నిన్ను చూచి బుద్ధిమంతుడైన ఇంద్రుడు కోపావిష్టుడై నీపై వజ్రమును ప్రయోగించెను.

మూ. తదా శైలాగ్రశిఖరే వామో హనురభజ్యత,
తతో హి వామధేయం తే హనుమానితి కీర్తితమ్. 24

ప్ర. అ. తదా=అప్పుడు, శైలాగ్రశిఖరే=శైలాగ్రమునందలి శిఖరమునందు, వామః=ఎడమదైన, హనుః=గడ్డము, అభజ్యత=విరిగెను. తతః=ఆ కారణమువ లననే, తే=నీయొక్క, నామధేయమ్=పేరు, హనుమానితి= హనుమంతుడు అని, కీర్తితమ్=చెప్పబడినది.

తా. అప్పుడు నీవు పర్వతశిఖరముమీద పడుటచే వీ ఎడమ గడ్డము విరిగిపోయెను. అందువలననే నీకు "హనుమంతుడు" అను పేరు వచ్చినది. 24

మూ. తతస్త్వాం నిహతం దృష్ట్వా వాయుర్గన్ధవహః స్వయమ్,
త్రైలోక్యే భృశసంక్రుద్ధో న ववౌ వై ప్రభఞ్జనః. 25

ప్ర. అ. తతః=అటుపిమ్మట, గన్ధవహః=గంధమును మోయువాడు, ప్రభఞ్జనః=వృక్షాదులను విరచు శక్తి కలవాడు అయిన, వాయుః=వాయువు, త్వామ్=నిన్ను, నిహతమ్=కొట్టబడినవానినిగా, దృష్ట్వా=చూచి, స్వయమ్=తాను, భృశసంక్రుద్ధః=చాల కోపించినవాడై, త్రైలోక్యమ్= మూడు లోకములను, న ववౌ వై=వీచలేదు.

తా. గంధమును మోయువాడు, వృక్షాదులను విరచివేయు శక్తి కలవాడు అయిన వాయుదేవుడు నిన్ను ఆ విధముగా దేవేంద్రుడు కొట్టుట చూచి, చాల కోపించినవాడై మూడు లోకములలోను వీచలేదు. 25

మూ. సంభ్రాన్తాశ్చ సురాః సర్వే త్రైలోక్యే క్షోభితే సతి,
ప్రసాదయన్తి సంక్రుద్ధం మారుతం భువనేశ్వరాః. 26

ప్ర. అ. త్రైలోక్యే=మూడులోకములు, క్షోభితే సతి=క్షోభ పెట్టబడిన వగుచుండగా, భువనేశ్వరాః=లోకములకు ప్రభువులైన, సర్వే=సమస్తమైన, సురాః=దేవతలు, సంభ్రాన్తాః=భయపడినవారై, సంక్రుద్ధమ్=కోపించిన, మారుతమ్=వాయువును, ప్రసాదయన్తి=అనుగ్రహింపచేసికొనిరి.

తా. మూడు లోకములు క్షోభ చెందుట చూచి లోకపాలులైన దేవతలందరూ, కోపించిన ఆ వాయుదేవుణ్ణి ప్రార్థించిరి. 26

మూ. ప్రసాదితే చ పవనే బ్రహ్మా తుభ్యం వరం దదౌ,
అశస్త్రవధ్యతాం తాత సమరే సత్యవిక్రమ. 27

ప్ర. అ. సమరే=యుద్ధమునందు, సత్యవిక్రమ=సత్యమైన పరాక్రమము గల వాడా ! తాత=నాయనా ! పవనే=వాయువు, ప్రసాదితే= అనుగ్రహింపచేసికొనబడి వవా డగుచుండగా, బ్రహ్మా=బ్రహ్మ, తుభ్యమ్=నీకు, అశస్త్రవధ్యతామ్=శస్త్రములచేత చంప శక్యముకాకుండుటను, వరమ్= వరమునుగా, దదౌ=ఇచ్చెను.

తా. యుద్ధమునందు సత్యమైన పరాక్రమము గల నాయనా ! వాయుదేవుడు ఆ విధముగా బ్రతిమాలికొనబడు సమయమునందు బ్రహ్మదేవుడు నీకు శస్త్రములచేత చావులేకపోవుట అను వరమును ఇచ్చెను. 27

మూ. వజ్రస్య చ నిపాతేన విరుజం త్వాం సమీక్ష్య చ,
సహస్రనేత్రః ప్రీతాత్మా దదౌ తే వరముత్తమమ్, 28
స్వచ్ఛన్దతశ్చ మరణం తవ స్యాదితి వై ప్రభో.

ప్ర. అ. ప్రభో=ఓ ! సర్వసమర్థుడా ! సహస్రనేత్రః=దేవేంద్రుడు, వజ్రస్య= వజ్రముయొక్క, నిపాతేన=పడుటచేత, త్వామ్=నిన్ను, విరుజమ్=పీడ లేనివానినిగా, సమీక్ష్య చ=చూచి, ప్రీతాత్మా=సంతోషించిన మనస్సు గలవాడై, తవ=నీకు, స్వచ్ఛన్దతః=స్వేచ్ఛగా, మరణమ్=మరణము, స్యాత్= అగుగాక, ఇతి=అని, ఉత్తమమ్=ఉత్తమమైన, వరమ్=వరమును, దదౌ=ఇచ్చెను.

తా. ఓ ! సర్వసమర్థుడవైన హనుమంతుడా ! వజ్రాయుధము ప్రయోగించినను నీకు ఎట్టి పీడా కలుగకుండుటను చూచి, దేవేంద్రుడు సంతోషించుచు, నీవు కోరినప్పుడు మాత్రమే నీకు మరణము వచ్చునని ఒక గొప్పవరమును నీ కిచ్చెను. 28

మూ. స త్వం కేసరిణః పుత్రః క్షేత్రజో భీమవిక్రమః, 29
మారుతస్యౌరసః పుత్రస్తేజసా చాపి తత్సమః.
త్వం హి వాయుసుతో వత్స ప్లవనే చాపి తత్సమః. 30

ప్ర. అ. భీమవిక్రమః=భయంకరమైన పరాక్రమము గల, పుః త్వమ్= అట్టి నీవు, కేసరిణః=కేసరియొక్క, క్షేత్రజః=క్షేత్రజుడవైన (ఆతని భార్యకు ఇతరుని వలన పుట్టిన) , పుత్రః=పుత్రుడవు. మారుతస్య=వాయుదేవునియొక్క, ఔరసః పుత్రః=ఔరస(సాక్షాత్) పుత్రుడవు. తేజసా=తేజస్సుచేత, తత్సమశ్చ=ఆతనితో సమానుడవు. వత్స=నాయనా ! వాయుసుతః= వాయుపుత్రుడవైన, త్వమ్=నీవు, ప్లవనే=ఎగురుటయందు, తత్సమః హి= ఆతనితో సమానుడవు కదా ?

తా. భయంకరమైన పరాక్రమము గల అట్టి నీపు కేసరికి క్షేత్రజపుత్రుడవు. వాయువునకు ఔరసపుత్రుడవు. తేజస్సుచేత ఆతనితో సమానుడవు. వాయవా! వాయుపుత్రుడవైన నీవు ఎగురుటలో కూడ ఆతనితో తుల్యుడవు. 29,30

మూ. వయమద్య గతప్రాణా భవానస్మాసు సాంప్రతమ్,
దాక్ష్యవిక్రమసంపన్నః కపిరాజ ఇవాపరః. 31

ప్ర. అ. అద్య=ఇప్పుడు, వయమ్=మేము, గతప్రాణాః=పోయిన ప్రాణములు గలవారము. భవాన్=నీవు, సాంప్రతమ్=ఇప్పుడు, అస్మాసు= మాలో, దాక్ష్యవిక్రమ సంపన్నః=సామర్థ్యముతోను, పరాక్రమముతోను కూడినవాడవు; అపరః=మరియొక, కపిరాజః ఇవ=సుగ్రీవుడు వంటివాడవు.

తా. ఇప్పుడు మా ప్రాణములు పోవుచున్నవి. ఇప్పుడు మాలో సామర్థ్యము, పరాక్రమము గల వాడవు నీవే. రెండవ సుగ్రీవునివంటివాడవు. 31

మూ. త్రివిక్రమే మయా తాత పశైలవనకాననా,
త్రిఃసప్తకృత్వః పృథివీ పరిక్రాన్తా ప్రదక్షిణమ్. 32

ప్ర. అ. తాత=నాయనా ! త్రివిక్రమే=త్రివిక్రమావతార సమయమునందు, సశైలవనకాననా=పర్వతములతోను, వనములతోను, మహారణ్యములతోను కూడిన, పృథివీ=భూమి, మయా=నాచేత, త్రిఃసప్తకృత్వః=ఇరువది ఒక్క పర్యాయములు, ప్రదక్షిణమ్=ప్రదక్షిణముగా, పరిక్రాన్తా=చుట్టూతిరగబడినది.

తా. నాయనా ! మహావిష్ణువు త్రివిక్రమరూపము ధరించినప్పుడు నేను ఈ పర్వతారణ్యాదులతో కూడిన భూమికి ఇరవది ఒక్క పర్యాయములు ప్రదక్షిణము చేసితిని. 32

మూ. తదా చౌషధయోఽస్మాభిః సంచితా దేవశాసనాత్,
నిర్మథ్యమమృతం యాభిస్తదానీం నో మహద్బలమ్. 33

ప్ర. అ. తదా=అప్పుడు, దేవశాసనాత్=దేవతల యొక్క ఆజ్ఞవలన, యాభిః=వేటిచేత, అమృతమ్=అమృతము, నిర్మథ్యమ్=మథింప దగినదో, ఓషధయః=అట్టి ఓషధులు, అస్మాభిః=మాచేత, సంచితాః= ప్రోగుచేయబడినవి. తదానీమ్=అప్పుడు, నః=మాయొక్క, బలమ్= బలము, మహత్=చాల గొప్పది.

తా. అప్పుడు దేవతల ఆజ్ఞచేత మేము, సముద్రములో వేసి అమృతమును మథించుటకు ఉపయోగించు ఓషధులను సంపాదించుకొని వచ్చితిమి. ఆ కాలములో మాకు చాల బలము ఉండెడిది. 33

మూ. ప ఇదానీమహం వృద్ధః పరిహీనపరాక్రమః,
సాంప్రతం కాలమస్మాకం భవాన్సర్వగుణాన్వితః. 34

ప్ర. అ. ఇదానీమ్=ఇప్పుడు, వృద్ధః=వృద్ధుడనై, సః అహమ్=అట్టి నేను, పరిహీనపరాక్రమః=తగ్గిపోయిన పరాక్రమము కలవాడను. సాంప్రతం కాలమ్= ఈ కాలమునందు, భవాన్=నీవు, అస్మాకమ్=మాలో, సర్వగుణాన్వితః= సమస్తగుణములతో కూడినవాడవు.

తా. ఇప్పుడు నేను వృద్ధుడ నైపోవుటచే నా బలపరాక్రమములు క్షీణించినవి. ఈ సమయమునందు మాలో సమస్తగుణములు ఉన్నవాడవు నీవే. 34

మూ. తద్విజృమ్భస్వ విక్రాన్త ప్లవతాముత్తమో హ్యసి,
త్వద్వీర్యం దృష్టుకామా హి సర్వా వానరవాహినీ. 35

ప్ర. అ. విక్రాన్త=పరాక్రమవంతుడా ! తత్=ఆ కారణమువలన, విజృమ్భస్వ=విజృంభించుము. ప్లవతామ్=వానరులలో, ఉత్తమః= ఉత్తముడవు, అసి హి=అయి ఉన్నావు కదా ! సర్వా=సమస్తమైన, వానరవాహినీ=వానరసేన, త్వద్వీర్యమ్=నీ పరాక్రమమును, దృష్టుకామా హి=చూడవలెనను కోరికగలది.

తా. ఓ ! పరాక్రమవంతుడా ! అందుచేత విజృంభించుము. నీవు వానరులలో శ్రేష్ఠుడవు కదా ? ఈ వానరసేన అంతా నీ పరాక్రమమును చూడవలె నని కోరుచున్నది. 35

మూ. ఉత్తిష్ఠ హరిశార్దూల లఙ్ఘయస్వ మహార్ణవమ్,
పరా హి సర్వభూతానాం హనుమన్యా గతిస్తవ. 36

ప్ర. అ. హరిశార్దూల=వానరశ్రేష్ఠుడా ! హనుమన్=హనుమంతుడా! ఉత్తిష్ఠ=లెమ్ము. మహార్ణవమ్=మహాసముద్రమును, లఙ్ఘయస్వ= దాటుము. తవ=నీయొక్క, యా=ఏ, గతిః=గమన మున్నదో అది, సర్వభూతానామ్=సకల భూతములలో, పరా హి=శ్రేష్ఠ మైనది కదా !

తా. వానరశ్రేష్ఠుడవైన ఓ ! హనుమంతుడా ! లెమ్ము. మహాసముద్రమును దాటుము. నీ గమనశక్తి జగత్తులోని అన్ని ప్రాణుల గమనశక్తికంటె చాల గొప్పది కదా ! 36

మూ. విషణ్ణా హరయః సర్వే హనుమన్ కిముపేక్షసే,
విక్రమస్వ మహావేగ విష్ణుస్త్రీన్ విక్రమానివ. 37

ప్ర. అ. హనుమన్=హనుమంతుడా ! సర్వే=సమస్తమైన, హరయః=వానరులు, విషణ్ణాః=దిగులు చెంది ఉన్నారు. కిమ్=ఎందువలన, ఉపేక్షసే=ఉపేక్షించుచున్నావు ? మహావేగ=గొప్ప వేగము గలవాడా ! విష్ణుః=విష్ణువు, త్రీన్=మూడు, విక్రమానివ=పాదన్యాసములను వలె, విక్రమస్వ= ఆక్రమించుము.

తా. హనుమంతుడా ! వానరు లందరూ దిగులు చెంది ఉన్నారు. నీవు ఉపేక్షించుచున్నా వేమి ? మహావేగము గలవాడా ! విష్ణువు మూడు పాదన్యాసములచేత లోకములను ఆక్రమించి నట్లు నీవు నీ శక్తిని చూపుము.37

మూ. తతః కపీనామృషభేణ చోదితః
ప్రతీతవేగః పవనాత్మజః కపిః,
ప్రహర్షయంస్తాం హరివీరవాహినీం
చకార రూపం మహదాత్మనస్తదా. 38

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కింధాకాణ్డే
షట్‌షష్టితమః సర్గః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, కపీనామ్ ఋషభేణ=వానరులలో శ్రేష్ఠుడైన జాంబవంతునిచేత, చోదితః=ప్రేరేపింపబడిన, ప్రతీతవేగః=ప్రసిద్ధమైన వేగము గల, పవనాత్మజః=వాయుపుత్రుడైన, కపిః=హనుమంతుడు, తామ్=ఆ, హరివీరవాహినీమ్=వానరవీరుల సేనను, ప్రహర్షయన్=సంతోషింపచేయుచు, తదా=అప్పుడు, ఆత్మనః=తనయొక్క, రూపమ్=రూపమును, మహత్=పెద్దదానినిగా, చకార=చేసెను.

తా. ప్రసిద్ధమైన వేగము గల వాయుపుత్రుడైన ఆ హనుమంతుడు, వానర శ్రేష్ఠుడైన జాంబవంతు డీ విధముగా ప్రేరేపించగా, ఆ వానరవీర సైన్యమువకు సంతోషము కలుగునట్లు తన శరీరమును చాల పెద్దదిగా చేసెను. 38

"బాలనందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో
అరువదిఆరవ సర్గ సమాప్తము.

అథ పప్తషష్టితమః పర్గః

[సముద్రమును దాటుటకు హనుమంతుడు ఉత్సాహమును చూపుట. జాంబవంతుడు ఆతనిని ప్రశంసించుట. వేగముగా ఎగురుటకై హనుమంతుడు మహేంద్రపర్వతమును ఎక్కుట.]

మూ. తం దృష్ట్వా జృమ్భమాణం తే క్రమితుం శతయోజనమ్,
వేగేవాపూర్యమాణం చ పహపా వానరోత్తమమ్. 1
పహపా శోకముత్పృజ్య ప్రహర్షేణ పమన్వితాః,
వినేదుస్తుష్టువుశ్చాపి హనూమన్తం మహాబలమ్. 2

ప్ర.అ. శతయోజనమ్=నూరు యోజనముల దూరమును, క్రమితుమ్=ఆక్రమించుటకు, జృమ్భమాణమ్=విజృంభించుచున్నవాడు, పహపా= శీఘ్రముగా, వేగేన=వేగముచేత, ఆపూర్యమాణం చ=నింపబడుచున్నవాడు, వానరోత్తమమ్=వానరులలో శ్రేష్ఠుడు అయిన, మహాబలమ్=గొప్పబలము గల, తం హనూమన్తమ్=ఆ హనుమంతుని, దృష్ట్వా=చూచి, తే=ఆ వానరులు, పహపా=వెంటనే, శోకమ్=శోకమును, ఉత్పృజ్య=విడచి, ప్రహర్షేణ= గొప్ప ఆనందముతో, పమన్వితాః=కూడినవారై, వినేదుః=ధ్వని చేసిరి. తుష్టువుశ్చాపి=ఆతనిని స్తుతించిరి కూడ.

తా. వానరోత్తముడు, మహాబలశాలీ అయిన ఆ హనుమంతుడు నూరు యోజనముల దూరము దాటుటకు విజృంభించుచు వేగమును పూర్తిగా చూపుటకు ఉద్యుక్తుడవగా ఆతనిని చూచి వానరులు వెంటనే తమ శోకమును విడచి, చాల పంతోషించుచు బిగ్గరగా అరచిరి; ఆతనిని స్తుతించిరి కూడ. 1,2

మూ. ప్రహృష్టా విస్మితాశ్చాపి తే వీక్షన్తే పమన్తతః,
త్రివిక్రమకృతోత్సాహం నారాయణ మివ ప్రజాః. 3

ప్ర. అ. పమన్తతః=అన్ని పక్కలా ఉన్న, తే=ఆ వానరులు, ప్రహృష్టాః=పంతోషించినవారై, విస్మితాశ్చాపి=ఆశ్చర్యపడుచున్నవారై, ప్రజాః=ప్రజలు, త్రివిక్రమకృతోత్సాహమ్=మూడు పాదన్యాసములు చేయుటయందు చూపబడిన ఉత్సాహముగల, నారాయణమివ=శ్రీమహావిష్ణువును వలె, వీక్షన్తే=చూచుచుండిరి.

తా. ఆ వానరులు ఆతని చుట్టూ నిలచి, పంతోషించుచు, మూడు అడుగులు వేయుటలో ఉత్సాహము చూపుచున్న శ్రీమహావిష్ణువును ప్రజలు చూచి నట్లు ఆశ్చర్యముతో చూచిరి. 3

మూ. పంస్తూయమానో హనుమాన్ వ్యవర్ధత మహాబలః,
పమావిధ్య చ లాజ్గూలం హర్షాద్బలము పేయివాన్. 4

ప్ర. అ. మహాబలః=గొప్ప బలము గల, హనుమాన్=హనుమంతుడు, పంస్తూయమానః=స్తుతింపబడుచున్నవాడై, హర్షాత్=సంతోషమువలన, బలమ్=బలమును, ఉపేయివాన్=పొందినవాడై, లాజ్గూలమ్=తోకను, పమావిధ్య=గట్టిగా విదిపి, వ్యవర్ధత=వృద్ధిపొందెను.

తా. మహాబలశాలియైన హనుమంతుడు వానరులచే స్తుతింపబడుచు, పంతోషమువలన బలమును పొంది, తోకను గట్టిగా విదిపి పెరిగెను. 4

మూ. తస్య పంస్తూయమానస్య వృద్ధైర్వానరపుజ్గవైః,
తేజసా2పూర్వమాణస్య రూపమాసీదనుత్తమమ్. 5

ప్ర. అ. వృద్ధైః=వృద్ధులైన, వానరపుజ్గవైః=వానరశ్రేష్ఠులచేత, పంస్తూయమానస్య=స్తుతింపబడుచున్న, తేజసా=తేజస్సుచేత, ఆపూర్యమాణస్య=నింపబడుచున్న, తస్య=ఆతనియొక్క, రూపమ్=రూపము, అనుత్తమమ్=చాల శ్రేష్ఠముగా, ఆసీత్=ఉండెను.

తా. పెద్దవారైన వానరశ్రేష్ఠు లందరూ స్తుతించుచుండగా, తేజస్సుతో నిండుచున్న ఆతని ఆకారము చాల ఉత్తమముగా ఉండెను. 5

మూ. యథా విజృమ్భతే పింహో వివృతే గిరిగహ్వరే,
మారుత స్యౌరసః పుత్రస్తథా పంప్రతి జృమ్భతే. 6

ప్ర. అ. వివృతే=తెరవబడిన (లేదా విశాలమైన,)గిరిగహ్వరే= పర్వత గుహయందు, పింహః=పింహము, యథా=ఎట్లు, విజృమ్భతే= విజృంభించునో, మారుతస్య=వాయువుయొక్క, ఔరసః పుత్రః=ఔరసపుత్రుడైన హనుమంతుడు, పంప్రతి=ఇప్పుడు, తథా=అట్లు, జృమ్భతే= విజృంభించుచున్నాడు.

తా. తెరవబడిన విశాలమైన పర్వతగుహలో పింహము ఎట్లు విజృంభించునో, వాయుపుత్రుడైన హనుమంతుడు ఇప్పుడు అట్లు విజృంభించుచున్నాడు. 6

మూ. అశోభత ముఖం తస్య జృమ్భమాణస్య ధీమతః,
అమ్బరీషమివాదీప్తం విధూమ ఇవ పావకః. 7

ప్ర. అ. జృమ్భమాణస్య=ఆవలించుచున్న, ధీమతః=బుద్ధిమంతుడైన, తస్య=ఆతనియొక్క, ముఖమ్=ముఖము, ఆదీప్తమ్=మండుచున్న, అమ్బరీష మివ=పెనము వలె, విధూమః=ధూమము లేని, పావకః ఇవ= అగ్నివలె, అశోభత=ప్రకాశించెను.

తా. ధీమంతుడైన ఆ హనుమంతుడు ఆవులించి నప్పుడు, ఆతని

ముఖము ఎట్టగా కాలిన పెనము వలె, ధూమము లేని అగ్నివలె ప్రకాశించెను.7

మూ. హరీణాముత్థితో మధ్యాత్సంప్రహృష్టతనూరుహః,
అభివాద్య హరీన్ వృద్ధాన్ హనుమానిదమబ్రవీత్. 8

ప్ర. అ. హరీణామ్=వానరులయొక్క, మధ్యాత్=మధ్యమునుండి, ఉత్థితః= లేచిన, సంప్రహృష్టతనూరుహః =వికసించిన(లేచిన) రోమములు గల, హనుమాన్= హనుమంతుడు, వృద్ధాన్=వృద్ధులైన, హరీన్=వానరులను, అభివాద్య= నమస్కరించి, ఇదమ్=ఈ వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. హనుమంతుడు వానరులమధ్య నుండి లేచెను. ఆతని శరీరము గగుర్పొడిచెను. పెద్దలైన వానరులందరికి నమస్కరించి ఆత డిట్లు పలికెను. 8

మూ. అరుజత్పర్వతాగ్రాణి హుతాశనసఖో ఽ నిలః,
బలవానప్రమేయశ్చ వాయురాకాశగోచరః. 9

ప్ర. అ. హుతాశనసఖః=అగ్నికి స్నేహితుడు, బలవాన్=బలవంతుడు, అప్రమేయః చ=ఇంతటి వాడని చెప్ప శక్యము కానివాడు, ఆకాశగోచరః= ఆకాశమునందు సంచరించువాడు, అనిలః=వేగము గలవాడు అయిన, వాయుః= వాయువు, పర్వతాగ్రాణి=పర్వతాగ్రములను, అరుజత్=పీడించెను.

తా. అగ్నికి స్నేహితుడు, వేగముగా సంచరించువాడు, ఊహింప శక్యము కాని బలము కలవాడు, ఆకాశమునందు సంచరించువాడు అయిన వాయుదేవుడు పర్వతశిఖరములను కూడ ఎగురగొట్టగలడు. 9

మూ. తస్యాహం శీఘ్రవేగస్య శీఘ్రగస్య మహాత్మనః,
మారుతస్యౌరసః పుత్రః ప్లవనేనాస్మి తత్సమః. 10

ప్ర. అ. శీఘ్రవేగస్య=శీఘ్రమైన వేగము గల, శీఘ్రగస్య=శీఘ్రముగా నడచు, మహాత్మనః=మహాత్ముడైన, తస్య=ఆ, మారుతస్య=వాయుదేవునియొక్క, ఔరసః పుత్రః=ఔరసపుత్రుడనైన, అహమ్=నేను, ప్లవనేన=ఎగురుటచేత, తత్సమః=ఆతనితో సమానుడను, అస్మి=అయి ఉన్నాను.

తా. శీఘ్రముగా నడచేవాడు, మహావేగవంతుడు, మహాత్ముడు అయిన ఆ వాయుదేవుని ఔరసపుత్రుడనైన నేను ఎగురుటలో ఆతనితో సమానుడను.10

మూ. ఉత్సహేయం హి విస్తీర్ణమాలిఖన్తమివామ్బరమ్,
మేరుం గిరిమసఙ్గేన పరిగన్తుం సహస్రశః. 11

ప్ర. అ. విస్తీర్ణమ్=విశాలమైన, అమ్బరమ్=ఆకాశమును, ఆలిఖన్తమివ= ఒరయుచున్నట్లున్న, మేరుం గిరిమ్=మేరుపర్వతమును, అసంగేన= ఆయాసము లేకుండగా, సహస్రశః=వేలకొలది పర్యాయములు, పరిగన్తుమ్= ప్రదక్షిణము చేయుటకు,

ఉత్సహేయం హి=సమర్థుడను అగుదును కదా!

తా. ఆకాశమును ఒరయుచున్నదా అన్నట్లున్న అతివిశాలమైన మేరు పర్వతము చుట్టూ వేలకొలది పర్యాయములు ప్రదక్షిణము చేయగలను. 11

మూ. బాహువేగప్రణున్నేవ సాగరేణాహముత్సహే,
సమాప్లావయితుం లోకం సపర్వతవదీహ్రదమ్. 12

ప్ర. అ. అహమ్=నేను, బాహువేగప్రణున్నేన=బాహువుల వేగముచేత ప్రేరేపింపబడిన, సాగరేణ=సముద్రముచేత, సపర్వతనదీహ్రదమ్=పర్వతములతోను, నదులతోను, హ్రదములతోను కూడిన, లోకమ్=లోకమును, ప్లావయితుమ్=ముంచుటకు, ఉత్సహే=సమర్థుడను అగుదును.

తా. సముద్రమును నా బాహువుల వేగముచేత కదిపివేసి పర్వతములతోను, నదులతోను, చెరువులతోను కూడిన ఈ లోకమునంతను ముంచెత్తగలను. 12

మూ. మమోరుజఙ్ఘావేగేన భవిష్యతి సముత్థితః,
సముత్థితమహాగ్రాహః సముద్రో వరుణాలయః. 13

ప్ర. అ. వరుణాలయః=వరుణుని నివాసమైన, సముద్రః=సముద్రము, మమ=నాయొక్క, ఊరుజఙ్ఘావేగేన=తొడలయొక్క పిక్కలయొక్క వేగముచేత, సముత్థితః=లేచినదై, సముత్థితమహాగ్రాహః=పైకి లేచిన పెద్ద మొసళ్ళు కలది, భవిష్యతి=కాగలదు.

తా. వరుణుని నివాసస్థాన మైన సముద్రము వా తొడల, పిక్కల వేగముచేత పైకి లేచిపోగా దానిలోని జలజంతువులు బైటకు లేచిపోవును. 13

మూ. పన్నగాశనమాకాశే పతన్తం పక్షిసేవితమ్,
వైనతేయమహం శక్తః పరిగన్తుం సహాప్రశః. 14

ప్ర. అ. పన్నగాశనమ్=సర్పములు ఆహారముగా కలవాడు, పక్షిసేవితమ్=పక్షులచేత సేవింపబడినవాడు, ఆకాశే=ఆకాశమునందు, పతన్తమ్= ఎగురుచున్న వాడు అయిన, వైనతేయమ్=గరుత్మంతుని, సహాప్రశః=వేలకొలది పర్యాయములు, పరిగన్తుమ్=ప్రదక్షిణము చేయుటకు, అహమ్=నేను, శక్తః=సమర్థుడను.

తా. పక్షిరాజు, సర్పములను భుజించువాడు అయిన గరుత్మంతుడు ఆకాశమునీద ఎగురుచున్నప్పుడు నే నాతనికి అనేకవేల పర్యాయములు ప్రదక్షిణము చేయ సమర్థుడను. 14

మూ. ఉదయాత్ప్రస్థితం వాపి జ్వలన్తం రశ్మిమాలినమ్,
అనస్తమితమాదిత్యమహం గన్తుం సముత్సహే. 15

తతో భూమిమపంప్ర్ష్ట్వా పునరాగన్తుముత్సహే,
ప్రవేగేనైవ మహతా భీమేన ప్లవగర్షభాః. 16

ప్ర. అ. ప్లవగర్షభాః=వానరశ్రేష్ఠులారా ! ఉదయాత్=ఉదయపర్వత మునుండి, ప్రస్థితమ్=ప్రయాణమైన, జ్వన్తమ్=ప్రజ్వలించుచున్న, రశ్మిమాలినమ్= కిరణముల పంక్తి గల, ఆదిత్యమ్=సూర్యుణ్ణి, అనస్తమితమ్= అస్తమించకుండగా, గన్తుమ్=చేరుటకు, అహమ్=నేను, ఉత్సహే= సమర్థుడ నగుచున్నాను. తతః=అటుపి మ్మట, భూమిమ్=భూమిని, అప్ర్ష్ట్వా=ప్ర్శించకుండా, భీమేన=భయంకరమైన, మహతా=గొప్పదైన, ప్రవేగేనైవ=వేగముతో, పునః=తిరిగి, ఆగన్తుమ్=సూర్యున కభిముఖముగా వెళ్లుటకు, ఉత్సహే=సమర్థుడ నగుచున్నాను.

తా. కిరణముల పంక్తులతో ప్రజ్వలించుచున్న సూర్యుడు ఉదయ పర్వతమునుండి ప్రయాణమై అస్తాద్రి చేరుటకు పూర్వము నేనాతని సమీపించి తిరిగి వచ్చి భూమిమీద దిగకుండా మరల ఆతనికి ఎదురుగా వెళ్లగలను.15, 16

మూ. ఉత్సహేయమతిక్రాన్తుం పర్వానాకాశగోచరాన్,
సాగరాన్ శోషయిష్యామి దారయిష్యామి మేదినీమ్. 17

ప్ర. అ. ఆకాశగోచరాన్=ఆకాశమునందు సంచరించు, సర్వాన్=అంద రిని, అతిక్రాన్తుమ్=దాటుటకు, ఉత్సహేయమ్=సమర్థుడను అగుదును. సాగ రాన్=సముద్రములను, శోషయిష్యామి=ఎండింపచేసెదను. మేదినీమ్= భూమిని, దారయిష్యామి=చీల్చెదను.

తా. ఆకాశమునందు సంచరించు అందరినీ అతిక్రమించగలను. సాగరములను ఎండింపచేయగలను. భూమిని చీల్చివేయగలను. 17

మూ. పర్వతాంశ్చూర్ణయిష్యామి ప్లవమానః ప్లవఙ్గమాః,
హరిష్యామ్యూరువేగేన ప్లవమానో మహార్ణవమ్. 18

ప్ర. అ. ప్లవఙ్గమాః=వానరులారా ! ప్లవమానః=ఎగురుచున్నవాడనై, పర్వతాన్=పర్వతములను, చూర్ణయిష్యామి=చూర్ణము చేసెదను. ప్లవమానః=ఎగు రుచున్నవాడనై, ఊరువేగేన=తొడల వేగముచేత, మహార్ణవమ్=మహాసముద్రమును, హరిష్యామి=హరించెదను.

తా. వానరులారా ! నేను ఎగురుచు పర్వతములను చూర్ణము చేయగలను. తొడల వేగముచేత మహాసముద్రమును హరించగలను. 18

మూ. లతానాం వివిధం పుష్పం పాదపానాం చ పర్వశః,
అనుయాస్యతి మామద్య ప్లవమానం విహాయసా. 19

ప్ర. అ. అద్య=ఇప్పుడు, విహాయసా=ఆకాశముచేత, ప్లవమానమ్= ఎగురుచున్న, మామ్=నన్ను, లతానామ్=లతలయొక్క, పాదపానాం చ= వృక్షము

లయొక్క, వివిధమ్=అనేకవిధములైన, పుష్పమ్=పుష్పము, పర్వశః=అన్ని వైపులా, అనుయాస్యతి=అనుసరించగలదు.

తా. వే నిప్పుడు ఎగురుచుండగా అనేకవిధములైన లతావృక్షపుష్పములు నా వెనకనే రాగలవు. 19

మూ. భవిష్యతి హి మే పన్థాః స్వాతేః పన్థా ఇవామ్బరే,
చరన్తం ఘోరమాకాశముత్పతిష్యన్తమేవ చ, 20
ద్రక్ష్యన్తి విపతన్తం చ పర్వభూతాని వానరాః.

ప్ర. అ. వానరాః=వానరులారా ! అమ్బరే=ఆకాశమునందు, మే=నాయొక్క, పన్థాః=మార్గము, స్వాతేః=స్వాతియొక్క, పన్థాః ఇవ= మార్గము వలె, భవిష్యతి=కాగలదు. ఘోరమ్=భయంకరమైన, ఆకాశమ్= ఆకాశమును, ఉత్పతిష్యన్తమేవ చ=ఎగురనున్న, చరన్తమ్=సంచరించుచున్న, నిపతన్తమ్=క్రిందికి దిగుచున్న నన్ను, పర్వభూతాని=సమస్తభూతములు, ద్రక్ష్యన్తి=చూడగలవు.

తా. వానరులారా ! ఆకాశమునందు పుష్పములతో నిండిన నా మార్గము, అనేకనక్షత్రములు గల స్వాతీనక్షత్రమార్గము వలె ఉండును. ఆకాశములోనికి ఎగురుటకై ఇటు అటు తిరుగుచున్నప్పుడు, ఎగిరి మరల కొంచెము క్రిందికి దిగినప్పుడు నన్ను అన్ని భూతములు చూడగలవు. 20

మూ. మహామేరుప్రతీకాశం మాం ద్రక్ష్యధ్వం ప్లవఙ్గమాః, 21
దివమావృత్య గచ్ఛన్తం గ్రసమానమివామ్బరమ్.

ప్ర. అ. ప్లవఙ్గమాః=వానరులారా ! మహామేరుప్రతీకాశమ్= మహామేరుపర్వతముతో సమానుడను, దివమ్=ఆకాశమును, ఆవృత్య=కప్పి, గచ్ఛన్తమ్=వెళ్లుచున్నవాడను, అమ్బరమ్=ఆకాశమును, గ్రసమానమ్ ఇవ=మ్రింగుచున్నట్లు ఉన్న, మామ్=నన్ను, ద్రక్ష్యధ్వమ్=చూడగలరు.

తా. వానరులారా ! మహామేరువుతో సమానమైన దేహముతో ఆకాశమును ఆవరించి, ఆకాశమును మ్రింగివేయుచున్నానా అన్నట్లు ఎగురుచున్న నన్ను (మీరు) చూడగలరు. 21

మూ. విధమిష్యామి జీమూతాన్ కమ్పయిష్యామి పర్వతాన్,
సాగరం శోషయిష్యామి ప్లవమానః సమాహితః. 22

ప్ర. అ. సమాహితః=సావధానచిత్తుడనై, ప్లవమానః=ఎగురుచున్న నేను, జీమూతాన్=మేఘములను, విధమిష్యామి=ఎగురగొట్టగలను. పర్వతాన్= పర్వతములను, కమ్పయిష్యామి=కదల్చి వేయగలను. సాగరమ్=సముద్రమును, శోషయిష్యామి=ఎండింపచేసెదను.

తా. నేను సావధానచిత్తముతో ఎగురుచు మేఘములను ఎగురగొట్టగలను.

పర్వతములను కదల్చివేయుదును. సాగరమును ఎండింప చేయుదును. 22

మూ. వైనతేయస్య పా శక్తిర్మమ యా మారుతస్య వా,
ఋతే సుపర్ణరాజానం మారుతం వా మహాబలమ్. 23
న తద్భూతం ప్రపశ్యామి యన్మాం ప్లుతమనువ్రజేత్.

ప్ర. అ. వైనతేయస్య=గరుత్మంతునకు, మారుతస్య వా=వాయువునకు, యా=ఏ, శక్తిః=శక్తి ఉన్నదో, సా=అది, మమ=నా కున్నది. ప్లుతమ్=ఎగురుచున్న, మామ్=నన్ను, యత్=ఏ, భూతమ్= భూతము(ప్రాణి), అనువ్రజేత్=అనుసరించునో, తత్=అట్టి భూతమును, సుపర్ణరాజానమ్=గరుత్మంతుని, మహాబలమ్=గొప్ప బలము గల, మారుతం వా ఋతే=వాయుదేవుని విడచి మరి దేనినీ, న ప్రపశ్యామి=చూడను.

తా. నేను ఆకాశమునందు ఎగురుచున్నప్పుడు నన్ను అనుసరించగలవారు, గరుత్మంతుడు, మహాబలశాలియైన వాయువు తప్ప మరెవ్వరూ నాకు కనబడుటలేదు.

మూ. నిమేషాన్తరమాత్రేణ నిరాలమ్బనమమ్బరమ్,
సహసా నిష్పతిష్యామి ఘనాద్విద్యుదివోత్థితా. 24

ప్ర. అ. ఘనాత్=మేఘమునుండి, ఉత్థితా=లేచిన, విద్యుదివ=మెరుపు వలె, నిమేషాన్తరమాత్రేణ=నిమేషవ్యవధానము మాత్రములో, సహసా=వెంటనే, నిరాలమ్బనమ్=ఆలంబనము లేని, అమ్బరమ్=ఆకాశమును, నిష్పతిష్యామి= పొందగలను.

తా. మేఘమునుండి బయలుదేరిన మెరుపు వలె ఒక్క నిమిషములో (కనురెప్పపాటులో) ఆధారము లేని ఆకాశములోనికి వెంటనే ఎగురగలను. 24

మూ. భవిష్యతి హి మే రూపం ప్లవమానస్య సాగరమ్,
విష్ణోః ప్రక్రమమాణస్య తదా త్రీన్విక్రమానివ. 25

ప్ర. అ. సాగరమ్=సాగరమును, ప్లవమానస్య=ఎగిరి దాటుచున్న, మే= నాయొక్క, రూపమ్=రూపము, తదా=ఆ కాలమునందు, త్రీన్=మూడు, విక్రమాన్=పదన్యాసములను, ప్రక్రమమాణస్య=చేయుచున్న, విష్ణోః ఇవ= విష్ణువుయొక్క రూపము వలె, భవిష్యతి=ఉండగలదు.

తా. నేను సముద్రమును దాటుచున్నప్పుడు నా రూపము మూడు పాదన్యాసములు చేయుచున్న విష్ణువు రూపము వలె ఉండును. 25

మూ. బుద్ధ్యా చాహం ప్రపశ్యామి మనశ్చేష్టా చ మే తథా,
అహం ద్రక్ష్యామి వైదేహీం ప్రమోదధ్వం ప్లవఙ్గమాః. 26

ప్ర. అ. ప్లవఙ్గమాః=వానరులారా ! అహమ్=నేను, బుద్ధ్యా= బుద్ధిచేత, ప్రపశ్యామి=ఊహించుచున్నాను. మే=నాయొక్క, మనశ్చేష్టా చ=

మనోవ్యాపారము కూడ, తథా=అట్లే ఉన్నది. అహమ్=నేను, వైదేహీమ్= సీతను, ద్రక్ష్యామి=చూడగలను. ప్రమోదధ్వమ్=సంతోషించండి.

తా. వానరులారా ! నా బుద్ధిచేత నేను చూచుచున్నాను. నా మనస్సు కూడ చెప్పుచున్నది నేను సీతను చూడగలను; మీరందరు సంతోషించండి. 26

మూ. మారుతస్య సమో వేగే గరుడస్య సమో జవే,
అయుతం యోజనానాం తు గమిష్యామీతి మే మతిః. 27

ప్ర. అ. వేగే=వేగమునందు, మారుతస్య=వాయువునకు, సమః= సముడను. జవే=వేగమునందు, గరుడస్య=గరుత్మంతునకు, సమః= సముడను. యోజనానామ్=యోజనములయొక్క, అయుతమ్=అయుతమును, గమిష్యామీతి=వెళ్లగలను అని, మే=నాయొక్క, మతిః=ఆలోచన.

తా. వేగములో వాయుదేవునితోను, గరుత్మంతునితోను, సమానుడ నైన నేను పదివేల యోజనముల దూరము కూడ వెళ్లగల నని అనుకొనుచున్నాను. 27

మూ. వాసవస్య సవజ్రస్య బ్రహ్మణో వా స్వయంభువః,
విక్రమ్య సహసా హస్తాదమృతం తదిహానయే, 28
లఙ్కాం వాపి సముత్క్షిప్య గచ్ఛేయమితి మే మతిః.

ప్ర. అ. విక్రమ్య=పరాక్రమించి, సవజ్రస్య=వజ్రాయుధముతో కూడిన, వాసవస్య=దేవేంద్రునియొక్క గాని, స్వయంభువః=స్వయముగా జన్మించిన, బ్రహ్మణో వా=బ్రహ్మదేవునియొక్క గాని, హస్తాత్=హస్తమునుండి, సహసా=హటాత్తుగా, అమృతమ్=అమృతమును, ఇహ=ఇక్కడికి, ఆనయే=తీసికొనివచ్చెదను. లఙ్కామ్=లంకను, సముత్క్షిప్య వాపి= ఎత్తియైనా, గచ్ఛేయమ్=వెళ్లుదను, ఇతి=అని, మే=నాయొక్క, మతిః=బుద్ధి.

తా. నేను పరాక్రమము చూపి వజ్రాయుధమును ధరించిన దేవేంద్రుని చేతినుండి గాని, సాక్షాత్తు బ్రహ్మదేవుని చేతిలోనుండి గాని శీఘ్రముగా అమృతమును ఇక్కడికి తీసికొని రాగలను. లంకాపట్టణమునే ఎత్తికొని వెళ్లగలను అని తలచుచున్నాను. 28

మూ. తమేవం వానరశ్రేష్ఠం గర్జన్తమమితప్రభమ్, 29
ప్రహృష్టా హరయస్తత్ర సముదైక్షన్త విస్మితాః.

ప్ర. అ. తత్ర=అక్కడ, ఏవమ్=ఇట్లు, గర్జన్తమ్=గర్జించుచున్న, అమితప్రభమ్=సాటి లేని కాంతి గల, తమ్= ఆ, వానరశ్రేష్ఠమ్= వానరులలో శ్రేష్ఠుడైన హనుమంతుని, హరయః=వానరులు, ప్రహృష్టాః= సంతోషించినవారై, విస్మితాః=ఆశ్చర్యపడుచున్నవారై, సముదైక్షన్త=చూచిరి.

తా. సాటి లేని కాంతి గల ఆ వానరశ్రేష్ఠుడైన హనుమంతుడు ఇట్లు

గర్జించుచుండగా ఆ వానరులు సంతోషాశ్చర్యములతో ఆతనినే చూచుచుండిరి.29

మూ. తచ్చాస్య వచనం శ్రుత్వా జ్ఞాతీనాం శోకనాశనమ్, 30
ఉవాచ పరిసంహృష్టో జామ్బవాన్ ప్లవగేశ్వరః.

ప్ర. అ. అస్య=ఈతనియొక్క, తత్=ఆ, జ్ఞాతీనామ్= జ్ఞాతులయొక్క, శోకనాశనమ్=శోకమును నశింపచేయు, వచనమ్=వచనమును, శ్రుత్వా=విని, ప్లవగేశ్వరః=వానరప్రభువైన, జామ్బవాన్= జాంబవంతుడు, పరిసంహృష్టః=సంతోషించినవాడై, ఉవాచ=పలికెను.

తా. మిత్రుల శోకమును నశింపచేయు ఆ హనుమంతుని వచనమును విని, వానరనాయకుడైన జాంబవంతుడు సంతోషించి ఇట్లు పలికెను. 30

మూ. వీర కేసరిణః పుత్ర వేగవన్ మారుతాత్మజ, 31
జ్ఞాతీనాం విపులః శోకస్త్వయా తాత ప్రణాశితః.

ప్ర. అ. వీర=వీరుడా ! కేసరిణః=కేసరియొక్క, పుత్ర=పుత్రుడా ! వేగవన్=వేగము గలవాడా ! మారుతాత్మజ=వాయుపుత్రుడా ! తాత=తండ్రీ! త్వయా=నీచేత, జ్ఞాతీనామ్=జ్ఞాతులయొక్క, విపులః=అధికమైన, శోకః=శోకము, ప్రణాశితః=నశింపచేయబడినది.

తా. వీరుడా ! కేసరిపుత్రుడా ! వేగవంతుడా ! నాయనా ! హనుమంతుడా ! నీవు మిత్రుల అత్యధికమైన శోకమును నశింపచేసినావు. 31

మూ. తవ కల్యాణరుచయః కపిముఖ్యాః సమాగతాః, 32
మఙ్గలాన్యర్థసిద్ధ్యర్థం కరిష్యన్తి సమాహితాః.

ప్ర. అ. తవ=నీయొక్క, కల్యాణరుచయః=కల్యాణమునందు ఆసక్తి గల, సమాగతాః=ఇక్కడికి వచ్చి ఉన్న, కపిముఖ్యాః=వానరశ్రేష్ఠులు, సమాహితాః=సావధానచిత్తులై, అర్థసిద్ధ్యర్థమ్=కార్యసిద్ధికొరకు, మఙ్గలాని=మంగళములను, కరిష్యన్తి=చేయగలరు.

తా. నీ కల్యాణమును కోరు వానరశ్రేష్ఠులు కలిసి సావధానచిత్తులై, కార్యసిద్ధికొరకై మంగళములైన కర్మలు చేయగలరు. 32

మూ. ఋషీణాం చ ప్రసాదేన కపివృద్ధమతేన చ, 33
గురూణాం చ ప్రసాదేన సంప్లవ త్వం మహార్ణవమ్.

ప్ర. అ. ఋషీణామ్=ఋషులయొక్క, ప్రసాదేన=అనుగ్రహముచేతను, కపివృద్ధమతేన చ=వానరవృద్ధుల అభిప్రాయము(కోరిక) చేతను, గురూణామ్= గురువులయొక్క, ప్రసాదేన చ=అనుగ్రహముచేతను, త్వమ్=నీవు, మహార్ణవమ్=మహా సముద్రమును, సంప్లవ=దాటుము.

తా. ఋషుల అనుగ్రహముచేతను, పెద్దలైన వానరుల ఆశీస్సుచేతను, గురువుల అనుగ్రహముచేతను నీవు మహాసముద్రమును దాటుము. 33

మూ. స్థాస్యామశ్చైకపాదేన యావదాగమనం తవ, 34
త్వద్గతాని చ పర్వేషాం జీవనాని వనౌకసామ్.

ప్ర. అ. తవ=నీయొక్క, ఆగమనం యావత్=రాకవరకు, ఏకపాదేన= ఒక్క పాదముమీద, స్థాస్యామః=నిలచెదము. పర్వేషామ్=సమస్తమైన, వనౌకసామ్=వానరులయొక్క, జీవనాని=జీవితములు, త్వద్గతాని=నిన్ను పొందినవి.

తా. నీవు వచ్చువరకు మేము ఒంటి పాదము మీద నిలచి ఉందుము. సమస్తమైన వానరుల ప్రాణములు నీమీద ఆధారపడి యున్నవి. 34

మూ. తతశ్చ హరిశార్దూలస్తామువాచ వనౌకసః, 35
కోఽపి లోకే న మే వేగం ప్లవనే ధారయిష్యతి.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, హరిశార్దూలః=వానరశ్రేష్ఠుడు, తామ్=ఆ, వనౌకసః=వానరులను, ఉవాచ=పలికెను. లోకే=ఈ లోకమునందు, ప్లవనే=ఎగురుటయందు, మే=నాయొక్క, వేగమ్=వేగము, కోఽపి=ఎవ్వడూ, న ధారయిష్యతి=ధరించడు (ధరింపజాలడు).

తా. పిమ్మట వానరశ్రేష్ఠుడైన హనుమంతుడు వానరులతో ఇట్లనెను - నేను ఎగురునప్పుడు నా వేగమును ఈ లోకములో ఎవ్వడూ సహించజాలడు.35

మూ. ఏతానీహ నగస్యాస్య శిలాసంకటశాలినః, 36
శిఖరాణి మహేన్ద్రస్య స్థిరాణి చ మహాన్తి చ.

ప్ర. అ. శిలాసంకటశాలినః=శిలలచేత ఎత్తైన ప్రదేశముతో ప్రకాశించుచున్న, అస్య=ఈ, మహేన్ద్రస్య నగస్య=మహేంద్రపర్వతముయొక్క, ఏతాని=ఈ, శిఖరాణి=శిఖరములు, స్థిరాణి=స్థిరమైనవి; మహాన్తి చ=పెద్దవి.

తా. శిలలచేత ఎత్తైన ప్రదేశములతో ప్రకాశించుచున్న ఈ మహేంద్రపర్వతము శిఖరములు స్థిరమైనవి; పెద్దవీ కూడ. 36

మూ. ఏషు వేగం గమిష్యామి మహేన్ద్రశిఖరేష్వహమ్, 37
నానాద్రుమవికీర్ణేషు ధాతునిష్పన్దశోభిషు.

ప్ర. అ. నానాద్రుమవికీర్ణేషు=అనేకవిధములైన వృక్షములతో వ్యాప్తములు, ధాతునిష్పన్దశోభిషు=ధాతువులచేత ప్రకాశించుచున్నవి అయిన, ఏషు=ఈ, మహేన్ద్రశిఖరేషు=మహేంద్ర పర్వత శిఖరములమీద, అహమ్=నేను, వేగమ్= వేగమును, గమిష్యామి=పొందగలను.

తా. అనేక వృక్షములతో నిండిన, ధాతువుల సముదాయములతో

ప్రకాశించుచున్న, ఈ మహేంద్రశిఖరములపైన నేను నా వేగమును అందు కొనెదను. 37

మూ. ఏతావి మమ వేగం హి శిఖరాణీ మహాన్తి చ, 38
ప్లవతో ధారయిష్యన్తి యోజనానామితః శతమ్.

ప్ర. అ. ఇతః=ఇక్కడినుండి, యోజనానామ్=యోజనములయొక్క, శతమ్= శతమును, ప్లవతః=ఎగురుచున్న, మమ=నాయొక్క, వేగమ్=వేగమును, మహాన్తి=గొప్పవైన, ఏతాని=ఈ, శిఖరాణీ=శిఖరములు, ధారయిష్యన్తి=ధరించగలవు.

తా. ఇక్కడినుండి నూరు యోజనముల దూరము ఎగురబోవు నా వేగానికి గొప్పవైన ఈ శిఖరములు తట్టుకొనగలవు. 38

మూ. తతస్తు మారుతప్రఖ్యః స హరిర్మారుతాత్మజః, 39
ఆరురోహ వగశ్రేష్ఠం మహేన్ద్రమరిమర్దనః,
వృతం నానావిధైః పుష్పైర్మృగసేవితశాద్వలమ్. 40
లతాకుసుమసంబాధం నిత్యపుష్పఫలద్రుమమ్,
సింహశార్దూలసహితం మత్తమాతఙ్గసేవితమ్, 41
మత్తద్విజగణోద్ఘుష్టం సలిలోత్పీడసంకులమ్.

ప్ర. అ. తతః=అటు పిమ్మట, మారుతప్రఖ్యః=వాయువుతో సమానుడు, మారుతాత్మజః=వాయుపుత్రుడు, అరిమర్దనః=శత్రుసంహారకుడు అయిన, సః హరిః=ఆ హనుమంతుడు, నానావిధైః=అనేకవిధములైన, పుష్పైః= పుష్పములతో, వృతమ్=కూడినది, మృగసేవితశాద్వలమ్=లేళ్లచే సేవింపబడిన పచ్చి కబీళ్లు గలది, లతాకుసుమసంబాధమ్=లతలతోను, పుష్పములతోను ఇరుకుగా ఉన్నది. నిత్యపుష్పఫలద్రుమమ్=నిత్యము పుష్పఫలములు గల వృక్షములు గలది, సింహశార్దూలసహితమ్=సింహములతోను పెద్దపులులతోను కూడినది, మత్తమాతఙ్గసేవితమ్=మదించిన ఏనుగులచేత సేవింపబడినది, మత్తద్విజగణోద్ఘుష్టమ్= మదించిన పక్షుల సముదాయములచేత ధ్వనింప చేయబడినది, సలిలోత్పీడసంకులమ్= జలప్రవాహములతో వ్యాకులము అయిన, నగశ్రేష్ఠమ్=పర్వతశ్రేష్ఠమైన, మహేన్ద్రమ్= మహేంద్ర పర్వతమును, ఆరురోహ=ఎక్కెను.

తా. పిమ్మట వాయుదేవునితో సమానుడు, వాయుదేవుని పుత్రుడు, శత్రుసంహారకుడు అయిన హనుమంతుడు పర్వతశ్రేష్ఠమైన మహేంద్రపర్వతమును ఎక్కెను. ఆ పర్వతము అనేకవిధములైన పుష్పములతో నిండి యుండెను. దాని పచ్చికమైదానములలో లేళ్లు మేయుచుండెను. లతలతోను, పుష్పములతోను, ఇరుకుగా (దట్టముగా) ఉన్న ఆ పర్వతముపై నున్న వృక్షములు నిత్యము ఫలపుష్పములతో నిండి యుండెను. జలప్రవాహములతో నిండిన ఆ పర్వతము మీద సింహములు, పెద్దపులులు, మదించిన ఏనుగులు నివసించుచుండెను. అది

మదించిన పక్షుల కలకలధ్వనులతో నిండి యుండెను. 39-41

మూ. మహద్భిరుచ్ఛ్రితం శృఙ్గైర్మ హేన్ద్రం తం మహాబలః,
విచచార హరిశ్రేష్ఠో మ హేన్ద్రసమవిక్రమః. 42

ప్ర. అ. మ హేన్ద్రసమవిక్రమః=మ హేంద్రునితో సమానమైన పరాక్రమము గల, మహాబలః=గొప్ప బలము గల, హరిశ్రేష్ఠః=హనుమంతుడు, మహద్భిః=పెద్దవైన, శృఙ్గైః=శిఖరములతో, ఉచ్ఛ్రితమ్=ఎత్తైన, తమ్=ఆ, మ హేన్ద్రమ్=మ హేంద్రపర్వతమునన్, విచచార=పంచరించెను.

తా. మ హేంద్రునితో సమానమైన పరాక్రమము, గొప్ప బలమూ గల వానరశ్రేష్ఠుడైన ఆ హనుమంతుడు, పెద్ద శిఖరములతో ఎత్తుగా ఉన్న మ హేంద్రపర్వతమును ఎక్కెను. 42

మూ. బాహుభ్యాం పీడితస్తేన మహాశైలో మహాత్మనా,
రరాస సింహాభిహతో మహాన్మత్త ఇవ ద్విపః. 43

ప్ర. అ. మహాత్మనా=మహాత్ముడైన, తేన=ఆ హనుమంతునిచేత, బాహుభ్యామ్=బాహువులచేత, పీడితః=పీడింపబడిన, మహాశైలః=ఆ మ హేంద్రపర్వతము, సింహాభిహతః=సింహముచేత కొట్టబడిన, మత్తః=మదించిన, మహాన్=గొప్పదైన, ద్విపః ఇవ=ఏనుగు వలె, రరాస=ధ్వనిచేసెను.

తా. మహాత్ముడైన ఆ హనుమంతుడు బాహువులచేత పీడించగా ఆ మ హేంద్రపర్వతము సింహముచేత కొట్టబడిన, మదించిన పెద్ద గజము వలె ధ్వని చేసెను. 43

మూ. ముమోచ పలిలోత్పీడాన్ విప్రకీర్ణశిలోచ్చయః,
విత్రస్తమృగమాతఙ్గః ప్రకమ్పితమహాద్రుమః. 44

ప్ర. అ. విప్రకీర్ణశిలోచ్చయః=చెదరగొట్టబడిన శిలాసముదాయములు గలది, విత్రస్తమృగమాతఙ్గః=భయపడిన లేళ్లు, ఏనుగులు కలది, ప్రకమ్పితమహాద్రుమః=కదల్చబడిన మహావృక్షములు కలది అయిన ఆ పర్వతము, పలిలోత్పీడాన్=జలప్రవాహములను, ముమోచ=విడచెను.

తా. ఆ పర్వతముమీద నున్న రాళ్లన్నీ చెల్లాచెదరయ్యెను. లేళ్లు, ఏనుగులు భయపడెను. మహావృక్షములు చలించెను. అట్టి ఆ పర్వతము నుండి జలప్రవాహము పిండి నట్లు స్రవించెను. 44

మూ. వానాగన్ధర్వమిథునైః పానసంపర్గకర్కశైః,
ఉత్పతద్భిర్విహఙ్గైశ్చ విద్యాధరగణైరపి. 45

త్యజ్యమానమహాపానుఃపంనిలీనమహోరగఃు,
శైలశృఙ్గశిలోత్పాతస్తదాఽభూత్ప మహాగిరిఃు. 46

ప్ర. అ. తదా=అప్పుడు, సఃు మహాగిరిఃు=ఆ మహాపర్వతము, పానసంసర్గకర్కశైఃు= మద్యపానపంబంధముచేత తీవ్రములైన చిత్తములు గల, నానాగన్ధర్వమిథునైఃు=అనేక గంధర్వమిథునములచేతను, ఉత్పతద్భిఃు= ఎగిరిపోవుచున్న, విహఙ్గైశ్చ=పక్షులచేతను, విద్యాధరగణైరపి=విద్యాధర పముదాయములచేతను, త్యజ్యమానమహాపానుఃు=విడవబ డుచున్న గొప్ప చరియలు గలది, పంనిలీనమహోరగఃు=అణగిన మహాపర్వములు గలది, శైలశృఙ్గశిలోత్పాతఃు= శైలశృంగములనుండి శిలల ఎగురుట కలది, అభూత్=ఆయెను.

తా. మద్యపానముచేత తీవ్రములైన చిత్తములు గల అనేక గంధర్వ మిథునములు, విద్యాధరులు, పక్షులు, ఆ పర్వతము చరియలమ విడచి పైకి ఎగిరి పోయెను. మహాపర్వములు అణగిపోయెను. శిఖరములపై నున్న శిలలు ఎగురుచుండెను. 46

మూ. నిఃశ్వసద్భిస్తదా తైస్తు భుజగైర్దర్పనిఃసృతైఃు,
పపతాక ఇవాభాతి ప తదా ధరణీధరఃు. 47

ప్ర. అ. తదా=అప్పుడు, సఃు ధరణీధరఃు=ఆ మహేంద్రపర్వతము, నిఃశ్వసద్భిఃు=బుసలుకొట్టుచున్న, అర్దనిఃసృతైఃు=పగము పైకి వచ్చిన, భుజగైఃు=సర్ప ములతో, పపతాకఃు ఇవ=పతాకలతో (చిన్న జెండాలతో) కూడినది వలె, ఆభాతి=ప్రకాశించుచుండెను.

తా. బుసలు కొట్టుచు పగము శరీరములతో పైకి వచ్చిన పర్వములతో ఆ పర్వతము పతాకలచేత అలంకరింపబడి నట్లుండెను. 47

మూ. ఋషిభిస్త్రాసపంభ్రాన్తైస్త్యజ్యమానఃు శిలోచ్చయఃు,
పీదన్ మహతి కాన్తారే పార్థహీన ఇవాధ్వగఃు. 48

ప్ర. అ. త్రాసపంభ్రాన్తైఃు=భయముతో కంగారుపడుచున్న, ఋషిభిఃు= ఋషు లచేత, త్యజ్యమానఃు=విడువబడుచున్న, శిలోచ్చయఃు=ఆ పర్వతము, పార్థహీనఃు=సాటి జనుల గుంపుతో శూన్యుడైన వాడు, మహతి=గొప్ప, కాన్తారే=అరణ్యమునందు, పీదన్=నశించుచున్న, అధ్వగఃు ఇవ=బాటసారి వలె ఉండెను.

తా. భయముతో కంగారుపడుచు ఋషులు విడచి వెళ్లిపోవుచుండగా ఆ మహేంద్రపర్వతము, తోటి బాటసారుల గుంపునుండి విడిపోయి మహారణ్యములో వశించుచున్న బాటసారి వలె ఉండెను. 48

మూ. పవేగవాన్ వేగసమాహితాత్మా
హరిప్రవీరఃు పరవీరహన్తా,

మనః సమాధాయ మహానుభావో
జగామ లఙ్కాం మనసా మనస్వీ. 49

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే కిష్కిన్ధాకాణ్డే
షష్టషష్టితమః సర్గః.

ప్ర. అ. వేగవాన్=వేగము గలవాడు, వేగసమాహితాత్మా=వేగము విషయమున సావధానము చేయబడిన చిత్తము గలవాడు, పరవీరహన్తా=శత్రువీరులను సంహరించేవాడు, మనస్వీ=ఉత్తమమైన మనస్సు కలవాడు, మహానుభావః=గొప్ప సామర్థ్యము గలవాడు అయిన, సః=ఆ, హరిప్రవీరః=వానరులలో మహావీరుడైన హనుమంతుడు, మనః=మనస్సును, సమాధాయ=ఏకాగ్రముచేసి, మనసా=మనస్సుచేత, లఙ్కామ్=లంకనుగూర్చి, జగామ=వెళ్లెను.

తా. వేగము గలవాడు, వేగము విషయమున మనస్సును నిలిపినవాడు, శత్రువీరులను సంహరించువాడు, గొప్ప సామర్థ్యము కలవాడు, ఉత్తమమైన మనస్సు కలవాడు, వానరులలో మహావీరుడు అయిన ఆ హనుమంతుడు మనస్సును ఏకాగ్రము చేసి, మనస్సుచేత లంకకు వెళ్లెను. 49

"బాలానందిని"యను శ్రీమద్రామాయణాంధ్ర వ్యాఖ్యానమునందు కిష్కింధాకాండలో అరువదిఏడవసర్గ సమాప్తము.

యత్కృపాలేశ సంపర్కాద్వ్యాఖ్యాన్వాక్యం రచితా మయా,
తస్యైవ జానకీజానేః పదయోరియమర్ప్యతే.
దేవతానుగ్రహః పిత్రోష్టపశ్చాచార్యపత్కృపా,
కర్తాస్మద్గిన్ధజాతస్య కరణం కేవలం వయమ్.

శ్రీః శ్రీః శ్రీః